Acc. No. 14913

తెలుగు వ్యుత్పత్తి కోశం

(చ - ణ)

మూడో సంపుటం

ప్రధాన సంపాదకుడు

డా॥ లకంసాని చక్రధరరావు, ఎమ్.ఏ., పిఎచ్.డి.

సహాయకులు

డాక్టర్ అత్తలూరి నరసింహారావు, ఎమ్.ఏ., పిఎచ్.డి.
డాక్టర్ బాల అరుణకుమారి, ఎమ్.ఏ., పిఎచ్.డి.
శ్రీ ఎలవర్తి విశ్వనాథరెడ్డి, ఎమ్.ఏ.
శ్రీ లక్కింశెట్టి కోట మల్లేశ్వరరావు, ఎమ్.ఏ.
శ్రీమతి తాడేపల్లి కనకమహాలక్ష్మి, ఎమ్.ఏ.
కుమారి కందాళ వెంకటరమణ, ఎమ్.ఏ.
శ్రీమతి శ్రీపాద సీతామహాలక్ష్మి, ఎమ్.ఏ.
శ్రీ ముచ్చు సీతారామయ్య, ఎమ్.ఏ.

216
ఇం

1981

ఆంధ్రా యూనివర్సిటీ ప్రెస్సు
వాల్తేరు, విశాఖపట్టణం 530 003

కాపీలు : 1,500 నవంబరు, 1981

© ఆంధ్రా యూనివర్సిటీ

సీరీస్ నెం. 171

494.813
CHA
V.3

వెల : రు. 50/-

ప్రతులకు :

డిప్యూటీ డైరెక్టరు
ఆంధ్రా యూనివర్సిటీ ప్రెస్సు
వాల్తేరు, విశాఖపట్టణం 530 003

ముద్రణ–ప్రచురణ : జి. మదనరాజ్, డిప్యూటీ డైరెక్టరు, ఆంధ్రా యూనివర్సిటీ ప్రెస్సు, వాల్తేరు, విశాఖపట్టణం 530 003

ముందుమాట

తెలుగు వ్యుత్పత్తి కోశం తరంగ పంక్తిలో ఇది మూడవ సంపుటం. అక్షర క్రమం దీని క్రమం కూడాను – 'అ' నుండి 'ఔ' వరకు పదజాలం తొలి సంపుటంలో ఇమిడి ఉండగా, 'క' నుండి 'ఘ' వరకు మలి సంపుటంలో పొందుపరచబడ్డవి. ఇందులో 'చ' నుండి 'ణ' వరకు ఉన్న పదకొండు వేల పదాలు సమీకరించబడ్డవి. నాలుగోదానినికూడా త్వరలో ప్రచురించగలం.

ఈ వ్యుత్పత్తి కోశాన్ని తెలుగువారికి అందించగలగడం ఆంధ్ర విశ్వకళాపరిషత్తుకు గర్వ కారణం. తెలుగు భాషకు, సాహిత్యానికి ఇది ఒక విలువైన కానుకగా మేము భావిస్తున్నాం. ప్రతి పదం యొక్క అనుపానులు తెలియజేయడమేకాక, దాని వర్ణన, చరిత్రకూడా వివరించబడ్డవి. నిఘంటు నిర్మాణంలో ఇది ఒక ప్రయోగం. విలక్షణమైన ప్రయోజనం.

ఎనిమిది సంపుటాల స్వరూపంతో ఇది విస్తరించినా, దీని కృషి జాగు కాకూడదని నా సంకల్పం. ఈ సంకల్పానికి చేయూతనిచ్చినవారు మా సలహాసంఘ సభ్యులు. వారి అండదండలతోనే ఈ కార్యాన్ని, భారాన్ని త్వరితగతిని నడిపించగలుగుతున్నాం.

సంకల్పబలమైతే ఉందికాని, కార్యనిర్వహణ బాధ్యత మా డాక్టర్ లకంసాని చక్రధరరావుగారు మోస్తున్నారు. ఎంతశ్రమైనా, చిరునవ్వుతో కార్యక్రమాన్ని నడపగల శక్తిసామర్థ్యాలు ఆయనకున్నాయి.

ఆయన నాయకుడు కాగా, వారితోటి శ్రామికులు పండితులనుండి పనివారివరకు ఉన్నారు. ప్రతి పుటలోను, ప్రతి పదంలోను వారి శ్రమ ఫలితం కనిపిస్తూనే ఉంటుంది.

ముద్రణ ఆలస్యం కాకుండాను, ముచ్చటగా ఉండేటట్లుగాను జరిపించినవారు మా విశ్వకళా పరిషత్తు ముద్రణాలయం డిప్యూటీడైరెక్టర్ శ్రీ మదన్‌రాజ్, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ నరసింహారావు, తదితర సిబ్బంది.

అన్ని విధాలా చేయూతనిచ్చినవారు మా రిజిష్ట్రారు గోపాలకృష్ణారెడ్డిగారు.

ఈ మహాశయుల కందరకు మనసార కృతజ్ఞతలు అందజేస్తున్నాను.

కొద్దికాలంలోనే నాలుగవ సంపుటి మీముందు ఉంచగలమని మాట యిస్తూ,

సెలవు తీసుకొంటాను.

మీ



వాల్తేరు
1-11-1981

ఉపాధ్యక్షులు, ఆంధ్ర విశ్వకళాపరిషత్తు

పీఠిక

ఆంధ్ర విశ్వకళాపరిషదాదేశానుసారం 1-6-1976 న డైరెక్టరు, ప్రధాన సంపాదకుడుగా తెలుగు వ్యుత్పత్తి కోశ నిర్మాణ బాధ్యతలను స్వీకరించిన నేను తెలుగు వ్యుత్పత్తి కోశ సలహా సంఘాధ్యక్షుల, సభ్యుల విలువైన సలహాలవల్ల, ఈ పథకం సిబ్బంది నిర్విరామ కృషివల్ల 1984 మార్చి 31 నాటికి మొత్తం నిఘంటు నిర్మాణం పూర్తికాగలదని పేర్కొన్నాను. మొట్టమొదట మూడు సంపుటాలలో 35 వేల పదాలతో పూర్తికాగలదని భావించబడ్డ ఈ కోశం ముమారు లక్ష పదాలతో ఎనిమిది సంపుటాలుగా తీర్చిదిద్దబడటం పరిమాణాన్నిబట్టి గుణాన్నిబట్టి మంచిదని తలచబడింది.

తెలుగు వ్యుత్పత్తి కోశం మొదటి సంపుటం (అ-ఔ) ఆంధ్ర విశ్వకళాపరిషత్ స్వర్ణోత్సవ సందర్భంగా డా॥ పి.సి. బందర్ గారిచే 10-7-78 న ఆవిష్కరించబడింది. రెండో సంపుటం (క-ఘ) 16-3-81 నాటికి ముద్రణ పూర్తికావించబడి డా॥ కట్టమంచి రామలింగారెడ్డిగారి శతజయంత్యుత్సవ సందర్భంగా వారి దివ్యస్మృతికి అంకితం కావించబడింది. 11,000 ఆరోపాలతోకూడిన ఈ మూడో సంపుటం (చ-ణ) ముద్రణ పూర్తికావించబడి ఆంధ్రావళికి అందిస్తున్నందుకు ఆనందిస్తున్నాను. ఈ సందర్భంగా 15,717 ఆరోపాలతోకూడిన నాలుగో సంపుటం (త-న) 1,140 పుటల ప్రాతప్రతిని ఆంధ్ర విశ్వకళాపరిషదుపాధ్యక్షులయిన శ్రీ ఆవుల సాంబశివరావుగారి సమ్ముఖానికి సమర్పించగలిగినందుకు సంతోషిస్తున్నాను. ప్రస్తుతం ఈ కోశపు ఐదు (ప-భ), ఆరు (మ-ళ) సంపుటాల పని చురుకుగా సాగుతోంది. ఈ రెండు సంపుటాలు 1982 లో పూర్తికాగలవు. ఏడో సంపుటం (వ-శ), ఎనిమిదో సంపుటం (ష-హ) 1983 లో పూర్తికావించబడి ముద్రణతోసహా మొత్తం కార్యక్రమం నిర్ణీత వ్యవధిలో పూర్తి కాగలదనటంలో ఎట్టి సందేహం లేదు. అంచెలు అంచెలుగా జరిగే ఈ తెలుగు వ్యుత్పత్తి కోశ నిర్మాణంలో అన్ని సంపుటాల కొన్ని దశల కార్యక్రమం ఇప్పటికే పూర్తి ఐంది.

తెలుగులో �ఁ, ఞ లు ప్రత్యేక వర్ణాలు కాని కారణంగా వాటి వివరణ ఈ కోశంలో ఇవ్వబడలేదు. వర్ణనాత్మక చరిత్రాత్మక లక్షణాలనుకూడా సంతరించుకొన్న ఈ తెలుగు వ్యుత్పత్తి కోశం ప్రపంచ నిఘంటు చరిత్ర పుటలలో నూతనాధ్యాయాన్ని ఆవిష్కరించగలదని నా అభిప్రాయం.

ఈ మూడో సంపుటం కృషిలో భాగస్వాములు : డా॥ లకంసాని చక్రధరరావు, డా॥ అత్తలూరి నరసింహారావు, డా॥ బాల అరుణకుమారి, శ్రీ ఎలవర్తి విశ్వనాథరెడ్డి, శ్రీ లక్కింశెట్టి కోట మల్లేశ్వరరావు, శ్రీమతి తాడేపల్లి కనకమహాలక్ష్మి, కుమారి కందాళ వెంకట రమణ, శ్రీమతి శ్రీపాద సీతామహాలక్ష్మి, శ్రీ ముచ్చు సీతారామయ్య, శ్రీ గోనెళ్ళ వెంకట

సీతారాం (టైపిస్టు), శ్రీ బోర వెంకటరమణారెడ్డి (ప్యూన్). ప్రస్తుతం నిఘంటు నిర్మాణంలో కృషిచేస్తున్నవారు : డా॥ లకంసాని చక్రధరరావు, డా॥ బాల అరుణకుమారి, శ్రీ ఎలవర్తి విశ్వనాథరెడ్డి, శ్రీ లక్కింశెట్టి కోట మల్లేశ్వరరావు, శ్రీమతి తాడేపల్లి కనకమహాలక్ష్మి, కుమారి కందాళ వెంకటరమణ, శ్రీమతి శ్రీపాద సీతామహాలక్ష్మి, శ్రీమతి వెలువోలు నాగరాజ్యలక్ష్మి, శ్రీ సజ్జా మోహనరావు, శ్రీ గోనెళ్ళ వెంకటసీతారాం (టైపిస్టు), శ్రీ బోర వెంకటరమణారెడ్డి (ప్యూన్).

తెలుగు వ్యుత్పత్తి కోశ పథకానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి, ఆంధ్ర విశ్వకళాపరిషత్తుకు కృతజ్ఞతలు.

న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, ప్రధాన న్యాయమూర్తిగా వివిధ విధులను శ్లాఘా పాత్రంగా నిర్వహించిన సరసులు సహృదయులు సద్గ్రంథ కర్తలు సాహితీ సద్విమర్శకులు గుణగ్రహణ పారీణులు తెలుగు వ్యుత్పత్తి కోశ పథక సలహా సంఘాధ్యక్షులు ఆంధ్ర విశ్వకళా పరిషదుపాధ్యక్షులు అయిన శ్రీ ఆవుల సాంబశివరావుగారికి చేతలద్వారా మాటలద్వారా మనఃస్ఫూర్తిగా తెలుగు వ్యుత్పత్తి కోశ పథకానికి సహాయాన్ని అందిస్తున్నందుకు హృదయ పూర్వక కృతజ్ఞతా కుసుమాంజలులు.

తమ అమూల్యాలైన సలహాలద్వారా పథక విజయానికి కారకులయిన, అనుభవజ్ఞులైన తెలుగు వ్యుత్పత్తి కోశ పథక సలహా సంఘ సభ్యులు : డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, డాక్టర్ వడ్లమూడి గోపాలకృష్ణయ్య, డాక్టర్ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీమతి టి. ఎన్. అనసూయాదేవి, ఆచార్య జి. ఎన్. రెడ్డి, డాక్టర్ కొర్లపాటి శ్రీరామమూర్తి, ఆచార్య చేకూరి రామారావు గార్లకు—

ఈ వ్యుత్పత్తి కోశ పథకాభివృద్ధికి సర్వదా, సర్వథా సహకారాన్నందిస్తున్న ఆంధ్ర విశ్వ విద్యాలయ కార్యనిర్వహణదక్షులు, సహృదయులు రిజిస్ట్రార్ శ్రీ ఎమ్. గోపాలకృష్ణారెడ్డి, ఎమ్.ఏ. (ఆనర్స్), బి.యల్. గారికి—

ఈ కోశాన్ని సర్వాంగసుందరంగా ముద్రించడంలో పూర్తిగా సహకరించిన సన్ముద్రణ దీక్షాపరతంత్రులు ఆంధ్ర విశ్వకళాపరిషన్ముద్రణాలయం డిప్యూటీ డైరెక్టరు శ్రీ జి. మదనరాజ్ గారికి, అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ యమ్.ఆర్.బి. నరసింహారావుగారికి, ముద్రణాలయ సిబ్బందికి

హార్దిక కృతజ్ఞతలు.

తమ నిరంతర కృషివల్ల కోశ సంపూర్తికి కారకులయిన మా వ్యుత్పత్తి కోశ పథక సిబ్బందికి

మనఃపూర్వకమైన అభినందనలు.

వాల్తేరు
12-10-1981

లకంసాని చక్రధరరావు
డైరెక్టరు, ప్రధాన సంపాదకుడు
తెలుగు వ్యుత్పత్తి కోశ పథకం

ఆంధ్రరాష్ట్ర అవతరణకు
అసువులను అర్పించిన

అమరజీవి

శ్రీ పొట్టి శ్రీరాములు

తెలుగు వ్యుత్పత్తికోశ సలహా

అధ్యక్షులు:

శ్రీ ఆవుల సాంబశివరావు, ఎ
ఉపాధ్యక్షులు, ఆంధ్రవిశ్వకళాప

సభ్యులు:

డాక్టర్ బెజవాడ గోపాలరె
గౌరవాచార్యులు, రవీంద్ర సా
ఆంధ్రవిశ్వకళాపరిష

వాజ్ఞ్మయ మహోధ్యక్ష

డాక్టర్ వడ్లమూడి గోపాలకృ
కళా-ప్రపూర్ణ
హైదరాబాదు

శ్రీమతి టి. ఎన్. అనసూయ
మదనపల్లి

డాక్టర్ వావిలాల గోపాలకృ
కళా-ప్రపూర్ణ
సత్తెనపల్లి

ఆచార్య జి. ఎన్. రెడ్డి, ఎమ్. ఏ
తెలుగుశాఖ, శ్రీవేంకటేశ్వర వి

డాక్టర్ కొర్లపాటి శ్రీరామమూర్
తెలుగుశాఖ, ఆంధ్రవిశ్వక

ఆచార్య చేకూరి రామారా

భాషా శాస్త్రశాఖ, ఉస్మానియా

డాక్టర్ ఎన్. చక్రధరరావు
కార్యదర్శి
డైరెక్టర్, ప్రధాన సం
తెలుగువ్యుత్పత్తికోశ

తెలుగు వ్యుత్పత్తికోశ సలహా సంఘం

అధ్యక్షులు:

శ్రీ ఆవుల సాంబశివరావు, బి.వి., బి. యల్.

ఉపాధ్యక్షులు, ఆంధ్ర విశ్వకళా పరిషత్తు

సభ్యులు:

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, డి.విట్.

గౌరవాచార్యులు, రవీంద్ర సాహిత్యం

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు

వాఙ్మయ మహోపాధ్యాయ

డాక్టర్ వడ్లమూడి గోపాలకృష్ణయ్య

కళా-ప్రపూర్ణ

హైదరాబాదు

శ్రీమతి టి.ఎన్. అనసూయాదేవి

మదనపల్లి

డాక్టర్ వావిలాల గోపాలకృష్ణయ్య

కళా-ప్రపూర్ణ

సత్తెనపల్లి

ఆచార్య జి.ఎన్. రెడ్డి, ఎమ్.ఏ., పిహెచ్.డి.

తెలుగుశాఖ, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం

డాక్టర్ కొర్లపాటి శ్రీరామమూర్తి, ఎమ్.ఏ., పిహెచ్.డి., డి.విట్.

తెలుగు శాఖ, ఆంధ్ర విశ్వకళాపరిషత్తు

ఆచార్య బేకూరి రామారావు, ఎమ్.ఏ., పిఎచ్.డి.

భాషా శాస్త్ర శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం

డాక్టర్ ఎవి.చక్రధరరావు, ఎమ్.ఏ., పిహెచ్.డి.

కార్యదర్శి

డైరెక్టర్, ప్రధాన సంపాదకుడు

తెలుగువ్యుత్పత్తికోశ పథకం

తెలుగు వ్యుత్పత్తి కోశం

(చ – ణ)

చ

చ వి. ఇ, ఈ, ఎ, ఏలతో కూడినప్పుడు తాలవ్యస్పృష్టోష్మ మైన అల్పప్రాణ శ్వాసంగానూ ఇతరాచ్చులతో కూడినప్పుడు దంత్యస్పృష్టోష్మమైన అల్పప్రాణ శ్వాసంగానూ ఉచ్చరించబడుతుంది. దంత్యతాలవ్యాలైన ఇట్టిచవర్ణాలు సవర్ణాలు.

క. చ-, స-; తు. స-; త. చ-; మ. చ-; కొడ. చ-; తో. త-; టో. చ-; కొలా. నా. స-; పర్జి. చ-; గ. స-; గోం. స-, హ-, ం-; కొండ. స-; పెం. మండా. హ-; కుఇ. స-; కువి. హ-; కురు. మాల్తో. ద్రా. చ-.

తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, తుళు, తొద, కొడగు, కోత భాషల్లోని పదాది చకారం కొన్నిచోట్ల లోపిస్తుంది.

<మూ.ద్రా. చ-.

మూలద్రావిడ భాషలోని పదాది కకారం తర్వాత తాలవ్యాచ్చులు (ఇ, ఈ, ఎ, ఏ) పరంగాఉంటే ఆంధ్ర తమిళ మలయాళాల్లో ఆ *కకారం చ- కారంగా మారుతుంది.

<మూ.ద్రా. *కి-*కీ-*కె-*కే-

ప్రాకృతంలోని థ-కారం త-కారంగామారి తెలుగులో కొన్నిచోట్ల చ-కారంగా మారింది.

<*త- <ప్రా*థ-.

చకచక రూ. చకచకా, చెకచెక. క్రి.విణ.ద్రు. వేగంగా (పరుగెత్తడం మొ. వాటిలో అయ్యే అనుకరణం.) భల్లా. 2.

క. చకచక.

చకచకచేయు స.క్రి. తొందరగా చేయు. **చకచకనడుచు** స.క్రి. తొందరగా నడచు. **చకచకలాడు** అ.క్రి. చురుకుగా ఉండు. <చకచక + -లు + ఆడు.

హిం. చకాచక్. బాగా, పూర్తిగా; ఉ. చకాచక్. బాగా, పూర్తిగా. వేగంగా; పార. చకాచక్. కత్తులధ్వని.

<ఉ. చకాచక్.

చకచకా రూ.చూ. చకచక; క్రి.విణ. వేగంగా. పద్మ. యు. 115.

చకడా వి. తెలివిగల వ్యక్తి.

హిం. ఛక్‌డా. బరువుమోసే ఎద్దు బండి.

<హిం. చక్‌డా (అర్థవిపరి.).

చకణ్ణాలు రూ. చక్కణాలు, చక్కండాలు. వి. బ. వ. పరిహాసాలు.

చకలు వి.బ.వ. పరిహాసాలు.

చకాపికి అవ్య. చురుకుగా.

చకారపుగుడులు రూ. చకారపుగుళ్లు. వి.బ.వ. చీవాట్లు.

చకారపుగుళ్లు రూ.చూ. చకారపుగుడులు. వి.బ.వ. చీచీలు, చీవాట్లు.

చకుముకి రూ. చక్కుముక్కి, చెకముకి, చెకుముకి, చెక్కుముక్కి. వి. 1. ఫిరంగి. పద్మ.యు. 117; 2. నిప్పుచేయటానికి ఒక జాతి రాతితో తాకించే ఉక్కుముక్క. కువ.చ. 1.126. ఆం.భా. 1.172.

హిం. చక్‌ముక్. నిప్పుకోసం ఉపయోగించే రాయి; ఉ. చక్‌ముక్, చక్మాక్. నిప్పునిచ్చేరాయి; టర్కీ. చక్‌ముక్. నిప్పుచేసే సాధన విశేషం.

మ. చక్‌ముక్. నిప్పుకోసం ఉపయోగించే ఉక్కుతునక.

<ఉ. చక్‌ముక్.

చకోరపండ్లు వి.బ.వ. పంపరపనస పళ్ళు.

చక్క విణ. 1. రుజువైన, తిన్నైన. భార.ఆది. 7.202; 2. సుందరమైన. శృం.నై. 5.114, 2.179; క్రి.విణ.ద్రు. 1. రుజువుగా, తిన్నగా, సరిగా. భార.విరా. 5.208; 2. పూర్తిగా. హర. 2.119; 3. సుందరంగా, అందంగా. మను. 2.61; 4. సందర్భాన్ని బట్టి 'శీఘ్రంగా,' గట్టిగా, దయతో, బాగా అనే అర్థాల్నిస్తుంది.

సం. చంగ-; ప్రా. సక్కఅ. సంస్కారయుక్తం; పై. మహా. సక్కయ; శౌ. సక్కద. సంస్కారయుక్తం.

క. సక్కద. చంగ శబ్ద భవమని. పై.దీ. 47.

<ప్రా. సక్కఅ. సంస్కారయుక్తం.

చక్కఁగఁజేయు స.క్రి. 1. నిర్మూలం చేయు. భార. ఉద్యో. 2.11; 2. చంపు. ఆము. 5.150. <చక్క + -ను + అగు + -అ⁷ + చేయు. **చక్కఁజూచు** స.క్రి. 1. సరిగా చూచు, బాగాచూచు. కు.సం. 9.44; 2. దయతో చూచు. భార. కర్ణ. 3.389; 3. బాగాచూచుకొను, ఆదరించు. శుక. 1.526. <చక్క + ను + చూచు.

చక్కఁజేయు స.క్రి. 1. బాగుచేయు. భార.విరా. 3.91; 2. చక్కబరుచు, కుదురుపరుచు. భార.విరా. 4.174; 3. సమాప్తంచేయు, ముగించు. భార. భీష్మ. 2.153; 4. అణచు, పోగొట్టు. భాగ. 6.306; 5. సంస్కరించు. ఉ.రా. 1.199; 6. చంపు. <చక్క + -ను + చేయు. **చక్కఁజేర్చు** స.క్రి. సవరించు. శుక. 1.293. <చక్క + -ను + చేర్చు. **చక్కఁదము** చూ. చక్కఁదనము. వి. 1. విధం. కావ్యా. 2.63, 3.48; 2. చక్కదనం, అందం; విణ. యుక్తమైన, తగిన, మంచి. సిం.ద్వా. 9.32. **చక్కనికొమ్మ** వి. అందమైన స్త్రీ. హంస. 1.149. **చక్కనిది** విణ. సౌందర్యవతి. **చక్కనిమిన్ను** వి. గగన మధ్యం.

భార. భీష్మ. 3.346. చక్కనియెదురు వి. ఎట్టఎదురు. చక్కబుగిడి వి. ఒకరకం బుగిడి. చక్కఁబడు అ.క్రి. 1. తిన్నగాఅగు, మంచిదారికివచ్చు. భార. ఉద్యో. 1.27; 2. కుదురు, పొనగు. భార. ఉద్యో. 1.312; 3. తీరు, పరిష్కృతం అగు. భార. ఆరణ్య. 4.202; 4. తనియు, తృప్తిపడు. భాగ. 8.574; 5. నెరవేరు, సిద్ధించు. రామా. 7.27. <చక్క+-ను+పడు. చక్కఁబఱుచు స.క్రి. సవరించు. రుక్మా.చ. 4.82. చక్కఁబెట్టు స.క్రి. 1. పరిపాలించు, ఏలు. పండి.చ. 1.72; భార.విరా. 1.282; 2. అణచు, పోగొట్టు, చంపు. భార. ఉద్యో. 2.280; 3. నిర్వహించు. భాగ. ఉ. 1286; 4. మానుచు. జైమినీ భా. 1.124; వరాహ. 2.115; 5. సవరించు, సరిచేయు. మను. 5.64; 6. బాగుచేయు. కువ.చ. 4.184. <చక్క+-ను+పెట్టు. చక్కఁబోవు స.క్రి. సరిగా పెడలిపోవు. హంస. 3.156. చక్కనగము వి. సరిగ్గా నగం. ఉ.హరి. 5.56. చక్కనమము వి. సరిగ్గా సగం. దశా. 2.343. చక్కాను అ.క్రి. సరియగు. <చక్క+కొను. చక్కాలుపు స.క్రి. సరిచేయు, నిలుపు.

చక్కం వి. సవ్యం.

చక్కటి[1] వి. 1. ప్రదేశం, చోటు. భార. విరా. 1.156; 2. ఎదురు. భార. భీష్మ. 3.190; 3. దగ్గర, సమీపం. రాజవా. 2.81, వేమన. 1.167; 4. దిక్కు, వైపు. పరమ. వి. 2.125; విణ. అభిముఖమైన, ఎదురుగాఉన్న. భార. భీష్మ. 1.234.

చక్కటి[2] వి. 1. వీలు, అనుకూల్యం. పండి.చ. 5.350; 2. ఆర్జవం, తిన్నదనం. భార. ఉద్యో. 2.317; 3. న్యాయం, ధర్మం. భార. శల్య. 2.321; 4. విధానం; ఏర్పాటు. బాస్క.రా. యు. 808; 5. తగవు, జగడం. జైఉ. 3.69.

చక్కటికిదిద్దు స.క్రి. సమర్థించుకొను. శుక. 1.55. చక్కటికిఁదెచ్చు స.క్రి. సమర్థించుకొను. హంస. 1.102. చక్కటితల వి. నిలువు కొమ్ములున్న తల. చక్కటిమాటలు వి.బ.వ. నీతివాక్యాలు. బాస్క.రా. యు. 157. చక్కటియని వి. ధర్మ యుద్ధం. భార. శల్య. 2.331. <చక్కటి[2]+అని; చక్కటినుడి వి. మూపురం దిగువ భాగంలో ఉండే నుడి; చక్కటులుదిద్దు స.క్రి. చక్కదిద్దు. చక్కట్లుదిద్దు రూ. చక్కటులుదిద్దు. స.క్రి. 1. సవరించు. విజయ. 2.16; 2. చెడ్డదానిని మంచిదని సమర్థించు. సారంగ. 3.55.

చక్కటులుదిద్దు చూ. చక్కటి[2].

చక్కట్లుదిద్దు చూ. చక్కటి[2].

చక్కడఁగు చూ. చక్కు[2].

చక్కడఁచు చూ. చక్కు[1].

చక్కడుచు రూ. చక్కు[2].

చక్కఁదాలు రూ.చూ. చకణ్డాలు. వి.బ.వ. పొంకం మాటలు.

చక్కండాలు రూ.చూ. చకణ్డాలు. వి.బ.వ. ఎకసక్కాలు.

చక్కవ చూ. చక్క. విణ. 1. సన్నద్ధమైన, సిద్ధమైన. భార. ఆది. 6.203; 2. సుందరమైన, మనోజ్ఞమైన. కు.సం. 7.7; 3. యుక్తమైన, మంచి. భార. ఉద్యో. 3.102; 4. తిన్ననైన, వంకరలేని. హరి. ఉ. 5.174; 5. స్పష్టమైన. సీతారా. 3.55; 6. అందం, చక్కదనం; వి. ఎదురు.

చక్కనగు అ.క్రి. 1. తీరు, సమాప్తం అగు. భార. ఆది. 6.205; 2. సిద్ధమగు, సన్నద్ధమగు. బాస్క.రా.యు. 1028; 3. పోవు, నశించు. కేయూర. 4.159; 4. తగు, యుక్తమగు, అర్హమగు, న్యాయమగు. నిరం. 3.27; 5. చక్కబడు, నెరవేరు. వసు. 3.116. <చక్కన+అగు. చక్కనయ్య వి. 1. అందగాడు. గంధ. 23; 2. మన్మథుడు. దశా. 2.304, ఆం.భా. 1.85.

చక్కఁదనము (చక్కన+తనము). వి. 1. రుజుభావం, తిన్నదనం. విక్ర. 4.17; 2. సౌందర్యం. నరస. 3.10.

చక్కఁదనము చూ. చక్కన.

చక్కరవతి వి. సార్వభౌముడు. వేంక. ఆం.

సం. చక్రవర్తిన్. సార్వభౌముడు; ప్రా. చక్కవట్టి, చక్కవత్తి; శౌ. చక్కవటి: అమా. చక్కవట్టి, చక్కి. చక్రవర్తి; జై.మహా. చక్కవట్టి.

<సం. చక్రవర్తిన్.

చక్కరాయి వి. సున్నం మన్నురాయి (Callerous sedimentary rock).

చక్కాట చూ. చక్కు[2].

చక్కాడు చూ. చక్కు[2].

చక్కి[1] రూ.చూ. చక్కియ. వి. 1. ప్రదేశం, చోటు. శృం.నై. 5.16, పాండు. 2.189; 2. పార్శ్వం, పక్క. నైష. విక్ర. 8.19; 3. విధం, పద్ధతి, రీతి. విక్ర. 7.14, ఆము. 2.78; 4. విషయం, వట్టు. ఆము. 4.204; 5. సమీపం. పారి. 3.51, ఆం.భా. 3.21; 6. మార్గం, తోవ. నీలా. 1.32. ఇది 'చక్కిన్' అనే రూపంలో 'విషయంలో', 'లోపల ఉండి' అనే అర్థాల్నిస్తుంది.

చక్కి[2] వి. వాద్య విశేషం. కాశీ. 1.56.

చక్కి[3] వి. బొద్దబ్బాసిరుమాలు, నేతలో నల్లదరంగా పచ్చిన డిజైను.

చక్కియ రూ. చక్కి[1]. వి. పార్శ్వం. భార. ఆరణ్య. 1.300, హర. 2.20.

సం. చక్రికా. మోకాలు; ప్రా. చక్కియా. సీమ, గుంపు, సమూహం; అప. చక్క. గుండ్రనిది, విస్తరించినది.

<ప్రా. చక్కియా-.

చక్కిలము వి. పిండిమెలిపెట్టి చేసే గుండ్రని భక్ష్యవిశేషం. భీమ. 6.57, కాశీ. 7.84.

సం. శష్కులి-, శష్కులి, శస్కులి; ప్రా. సక్కులి. ఒక మధుర పదార్థం; అ.మా. సక్కులి, సంకులి; పా. సక్ఖలి;

క. చక్కలి, చుక్కులి, చక్కుళి. చల్లి; తు. చక్కులి; త. అక్కులి, అంకులి, చంకులి, చక్కుళి.

<ప్రా. సక్కులి-.

చక్కిలమువలెనగు అ.క్రి. మిక్కిలి చిక్కిపోవు.

చక్కిలి రూ.చూ. చంక. వి. కక్షం, బాహుమూలం.

చక్కిలిగింత వి. చంకలు మొ. చోట్ల ఇతరుల చేతి స్పర్శవల్ల కలిగే చలనం, స్పందనం, అదురు. కళా. 3.45, పారి. 240, రాధా. 4.71. **చక్కిలిగింతలు గొను (-కొను)** అ.క్రి. చక్కిలిగింతలు కలదగు. పి.శకు. 2.140, విజయ. 2.33. **చక్కిలిగింతలుపోవు (-పోవు)** అ.క్రి. చక్కిలిగింతలు కలదగు. కళా. 1.27. **చక్కిలిగింతవెట్టు (-పెట్టు)** స.క్రి. చక్కిలిగింత కల దానినిగా చేయు, చక్కిలిగింతగొలుపు. ద్వి.పరమ. 4.316. పు. 5. **చక్కిలిగిలి** రూ.చూ. చక్కిలిగిలిగిలి. వి. చక్కిలిగింత. **చక్కిలిగిలిగిలి** రూ. చక్కిలిగిలి. వి. గిలిగింత. పండి.చ. ప్రథ. 1.457 పు. **చక్కిలింతలుపుచ్చు** స.క్రి. గిలిగింతలు పెట్టు. పండి.చ. ప్రథ. 1 పు. 457.

చక్కి[1] రూ. సక్కి. వి. **1.** పల్లకీ మొ. వాటిలో వేయడానికి వీలయ్యేట్టు పేము పట్టెడ మొ. వాటితో నేసే చట్టం; **2.** ఇరుసుమోపే చోట రాట్నం నిలువుకు బిగించిన ఇనప కట్టు.

చక్కిమంచము వి. చక్కికలిగిన మంచం.

చక్కి[2] వి. ఒకానొక పంచదార.

చక్కిపంచదార వి. గడ్డకట్టిన తెల్ల చక్కెర, ఐద్ధి చేసిన చక్కెర.

చక్కు[1] వి. ఆరు. అచ్చ.రా.బాల. 127.

సం. షట్క-. ఆరు; ప్రాం. ఛక్క-ఛగ్గ-. ఆరు; అ.మా. చక్క-. ఆరు; దుచక్క. ఈరారు, పన్నెండు.

క.త. చట్టె. ఆరు; కుఇ. సోటు; కువి. సో. చెంబు; <ప్రా. ఛక్క-.

చక్కుపగడ వి. సప్తసంఖ్య, ఆరున్నొకటి, ఏడు. సాంబ. మాన. 27.

చక్కు[2] వి. ఖండం, శకలం. వరాహా. 4.136.

క. చక్కె, చెక్కె, సక్కె, సెసెక్కె. కొయ్యముక్క, రాతిముక్క; త. చక్కై.

సం. శల్క-. ముక్క.

చక్కడ(గు అ.క్రి. చచ్చు. ఆం. భా. 2.225. <చక్కు[2]+అడ(గు. **చక్కడ(చు** రూ. చక్కడుచు. స.క్రి. **1.** ముక్కలు చేయ, ఖండించు. భార. భీష్మ. 2.71, భీమ. 6.99; **2.** చంపు. భార. భీష్మ. 3.99, ప్రభా. 1.108. <చక్కు[2]+అడ(చు. **చక్కడుచు** రూ.చూ. చక్కడ(చు. స.క్రి. **1.** చంపు. భార. భీష్మ. 3.307; **2.** ఖండించు, నరకు. భార. ద్రోణ. 3.132. <చక్కు[2]+అడుచు. **చక్కాట** వి. చంపటం. <చక్కు[2]+ఆట. **చక్కాడు** స.క్రి. **1.** ఖండించు, నరకు. భాస్క.రా.బాల. 576, కాశీ. 6.245; **2.** చంపు. భాస్క.రా.అయోధ్య. 201, నీలా. 2.41. <చక్కు[2]+ఆడు; **చక్కుగా(జేయు** స.క్రి. చక్కు సేయు. ద్వి. భాగ. 175. **చక్కుగావించు (-కావించు)** స.క్రి. **1.** నరుకు. పారి. 3.34. **2.** ముక్కలు చేయు; **చక్కుచేయు** స.క్రి. **1.** ముక్కలుచేయు. భాస్క.రా.యు. 42; **2.** అణచు. ఉ.హరి. 6.131; **3.** ఖండించు, నరకు. వాల్మీ. 1.106; **చక్కువడు (-పడు)** అ.క్రి. ముక్కలు ముక్కలగు. జైమినీభా. 5.20. **చక్కుసేసివచ్చడిగలుపు** స.క్రి. తుత్తునియలుచేయు భార.విరా. 5.186.

చక్కు[3] వి. ఆడటంలో అయ్యేధ్వనికి అనుకరణం. కు.సం. 11. 155.

చక్కున క్రి.విణ. ఒక్క ఉదుటున, గబాల్న.

చక్కుముక్కి రూ.చూ. చకుముకి. వి. నిప్పు చేయడానికి ఒక జాతిరాతితో తాకించే ఉక్కుతునక.

చక్కుముక్కుచేయు చూ. చక్కుముక్కి. స.క్రి. చిందరవందర చేయు. తాళ్ల. సం. 6.105.

చక్కులాకు వి. ఒకరకం ఆకెరువు మొక్క.

చక్కెర వి. పంచదార. నుద. 2.125, నీలా. 2.36.

సం. శర్కరా; ప్రా. సక్కర, సక్కరా. పంచదార; అమా. సక్కరా; పా. సక్ఖరా. కంకరరాయి, పటిక బెల్లం.

క.తు. సక్కెర; త. చక్కెర, అక్కారం; మ. చక్కర; పర్షీ. చక్కర్, చిరియాన్, సక్కర్. తీపి.

<ప్రా. సక్కర-.

చక్కెరకేళి రూ. చక్రకేళి, సెక్కరకేళి. వి. ఎక్కువ తియ్యగాఉండే అరటిభేదం. **చక్కెరగుండ్లు** వి.బ.వ. భక్ష్య విశేషం. **చక్కెరతిండి** వి. చిలుక. ఉ.రా. 4.171. **చక్కెర తిండిపులుగు** వి. చిలుక. వేంక.ఆం.తిర్య. 101. **చక్కెరతిన్న నోరవేపాకువేసినవిధం** వి. మంచిపని చేసిన తర్వాత చెడుపని చేయరాదన్నప్పుడుపయోగించే సామెత. ద్వి. హరిశ్చ. 1281. **చక్కెరనుము** వి. తెల్లగింజరకం అనుము. <చక్కెర+అనుము. **చక్కెరపెట్టు** స.క్రి. తీపి తిను బండారం పెట్టు. పారి. 1.106. **చక్కెరబుగడ** వి. భక్ష్య విశేషం. హంస. 1.105. **చక్కెరబెట్టిలాలించు (-పెట్టి లాలించు)** స.క్రి. ప్రేమతో పెంచు. ఉషా. 2.47. **చక్కెరబొమ్మ** వి. **1.** చక్కెరబొమ్మలా ఇష్టమైంది, భార్య. భోజను. 5.28; **2.** మనోజ్ఞురాలు. పె.శకుం. 2.141. **చక్కెరముద్దుగుమ్మ** వి. మనోజ్ఞురాలు. వేంక.పంచ. 3.288. **చక్కెరలప్పలు** వి.బ.వ. చక్కెరరానులు. కాళ. 1.43. **చక్కెరలొల్కు** అ.క్రి. మిక్కిలి మధురమగు. ఉషా. 3.3. <చక్కెర+-లు+ఒల్కు. **చక్కెరవంటి** విణ. మధుర మైన. భక. 3.376. **చక్కెరవింటివాడు** వి. మన్మథుడు. ఆం.నా.సం.దేవ. 14. **చక్కెరవిలుకాడు** రూ. చక్కెర విల్కాడు. వి. మన్మథుడు. ఆం.భా. 1.45. **చక్కెరవిల్కాడు** రూ.చూ. చక్కెర విలుకాడు. వి. మన్మథుడు. మృత్యు. 2.78. **చక్కెరవిల్తుడు** వి. మన్మథుడు. చంద్రికా. 2.79.

చక్కొను చూ. చక్క.

చక్కొలుపు చూ. చక్క.

చక్రం వి. **1.** మట్టిపాత్రలు చేయడానికి కుమ్మరి ఉపయోగించే చక్రం; **2.** మోటబావిగిలక; **3.** బండికుండలో బిగించిన ఆకుల్ని పట్టి ఉండే గుండ్రటి కొయ్య చట్రం.

చక్రంనూల గుండ్రంగా ఉండే నున్నంబట్టీ. **చక్రంకాళ్ళు** వి.బ.వ. సారె చక్రంలోని ఆకులు. **చక్రంమెత్తు** వి. సారె తయారీలో చక్రానికి లోపల బద్దలుకట్టి పైన చుట్టూ జానెడు పెడల్పుతో గుండ్రంగా మందంగా మెత్తిన మట్టి. **చక్రంమొళ** వి. సారెతిరగడానికి ఆధారంగా సారె పలక కింది భాగంలో బిగించిన ఇనపమేకు.

చక్రకేళి రూ.చూ. చక్కెరకేళి. వి. కదళీభేదం, ఒకరకం

అరటి.

చక్రపుఱాలు వి.బ.వ. చక్రలాంఛనం రాళ్ళు. ద.హిం.శా. 1290. క్రీ.శ. 1230

సం. చక్ర-. చక్రం.

చక్రబిరుసు వి. ఒకరకం బాణసంచా. హంస. 3.28.

సం. చక్ర-. చక్రం.

చక్రమేయు అ.క్రి. సారెను గుబ్బమీదేసి మొదట చేత్తోతిప్పు.

చక్రలాంఛనపుఱాలు వి.బ.వ. చక్ర చిహ్నితమైన సరిహద్దు రాళ్ళు. ద.హిం.శా. 1203, క్రీ.శ. 1226 సం.

సం. చక్రలాంఛన-. చక్రం గుర్తు.

చక్రవరహ వి. విజయనగర సామ్రాజ్యాధీశులు వెలయించిన బంగారు నాణెం (గుండ్రమైన వరహా నాణెం). ఉదయగిరి. శాసనం. క్రీ.శ. 1552 సం.

సం. చక్ర-. చక్రం ; వరాహ-. కిటి, పంది.

<సం. చక్రవరాహ-.

చక్రశిలలు వి.బ.వ. చక్రలాంఛనం సరిహద్దురాళ్ళు. ద.హిం.శా. సం.శా.స. 6. 1200, క్రీ.శ. 1177 సం.

చక్రాలత్రివ్వుడు వి. బాలక్రీడా విశేషం. హంస. 3.147.

చగ రూ. చగడు, చగుడు, చవడు, చవుడు. వి. చవితినేల.

చగడు రూ.చూ. చగ. వి. చవుడు.

చగుడు రూ.చూ. చగ. వి. చవుడు.

చంక రూ. చక్కిలి, చంకిలి. వి. **1.** బాహుమూలం, కక్షం. ధార.ఆరణ్య. 3.182 ; **2.** కళాస్థానం ; **3.** ఆర్చికి పక్కన ఉన్న రాతిపేర్పు ; **4.** పక్కగది ముందున్న అరుగు ; **5.** పణతకూ ఆరుకూ మధ్యనున్న వంపు లోపలివైపు ; **6.** మొక్కజొన్నదంటు కణుపు.

క. అకళ. చక్కిలిగింతకు వాడే పదం ; చకళ, సకళ ; త. అకుక్కళ, చరికయ. కక్ష ; అకుక్కళు (-వ్ట్-ట్ట్-). చక్కిలిగిలిపెట్టు ; మ. కకుక్కళమ్. చంక, చక్కిలిగిలి ; ఇకిక్కళి, కికిక్కళి. చక్కిలగిల ; కికిక్కళిక్క. చక్కిలిగిలిపెట్టు ; కొలా. సంకా ; నా. సక్క. చంక ; కురు. కంక్గావ్. దురదపెట్టు, చక్కిలిగిలిపెట్టే కోటు ; కంక్గటానా. చక్కిలిగిలిపెట్టు, చక్కిలిగిలి ; మాల్తో. చెక్క్-కుండె. చక్కిలిగిలిపెట్టు.

పో.చూ. సం. కక్ష-. చంక.

చంకకట్టలు వి.బ.వ. కుంటివాడు నడవటానికి చంకల కింద ఉంచుకొనే కర్రలు. **చంకకాళ్ళు** వి.బ.వ. చంక కర్రలు, కుంటివాడు నడవటానికి చంకల కింద ఉంచుకొనే కర్రలు. **చంకకెక్కికూర్చుండు** అ.క్రి. ఎక్కువ చనువు తీసుకొను. <చంక + - కు + ఎక్కికూర్చుండు. **చంకకెక్కు** అ.క్రి. ఎక్కువ చనువుతీసుకొను. <చంక + -కు + ఎక్కు. **చంకకొయ్య** వి. మరమగ్గం చట్రంలో పక్కగా బిగించిన పొడుగు పట్టె. **చంకగోడ** వి. **1.** ఇంటి పక్కగోడ ; **2.** బట్టికి నాలుగు వైపులా కట్టేగోడ. **చంకచెక్క** వి. ఒడ్డె బండి చక్రాని కిరువైపుల అమర్చిన కొయ్య పలక. **చంకచేతులుకట్టుకొను** అ.క్రి. వినయంతో ఉండు. **చంకచేతులు పెట్టుకొను** అ.క్రి. వినయంతో ఉండు. **చంకచేయు** అ.క్రి. ఈనబోయే పశువు పొదుగు చేయు. **చంకటివాడు** విణ. చంటివాడు, చంకలోని బిడ్డ. ద్వి.హరిశ్చ. 1055. **చంకతాడు** వి. **1.** పట్టుదారం వడికే పెద్ద రాట్నం ఇరుసును, డొలకను కలిపికట్టే దారం ; **2.** కుచ్చు తాళ్ళలో, డైమను తాడుకు ఒక వైపు కట్టిన దారం. **చంకతాళి** వి. చంకకు తగిలించుకొనే మూట. ఇందు. 2.115. **చంకదుడ్డుశరణార్థి** వి. చంకలో దుడ్డుకర్ర పెట్టుకొని శరణు అనేవాడు, మనసులో భూర్తత్వం, మాటల్లో వినయం కలవాడు. హర. 7.17. **చంకనాకిపోవు** అ.క్రి. చెడిపోవు. **చంకనాటు** వి. ఏడి కోలను పణతలో దూర్చే చోట అవసరాన్ని బట్టి ఎలువు సలువులకు కొట్టేపేడు. **చంకపట్టె** వి. **1.** తొట్టి అల్లకానికి ఆధారంగా చట్రం నుంచి తొట్టి పీట వరకు రెండువైపులా నిలిపిన పొడుగాటి కర్ర ; **2.** బండి వరం నుండి నీగమాను మీదకి బిగించిన పట్టె. **చంకపంటె** వి. చంకనపెట్టుకొని నిలబడి నూలు చుట్టే పంటె. **చంకపాప** వి. ఎత్తుకో తగ్గ చిన్నపాప. **చంకపాపపొట్టు** వి. మొక్కజొన్నదంటు కణుపు దగ్గర పెట్టే పొట్ట. **చంకపిల్ల** వి. చంకపాప. **చంకపీచు** వి. చంకపాప. **చంకబాటు (-పాటు)** వి. బిడ్డా పాప కలగటం. **చంకబిడ్డ లూడిపడినట్లుమాటలాడు** స.క్రి. చమత్కారంగా, హాస్యంగా, గడుసరిగా మాట్లాడు. విటచే. 3.34. **చంకబింది** రూ. సంకబింది. వి. అడుగు బిర్రపాటుగా మూతి దగ్గర పొడుగ్గా పైభాగంలో మూడు ఉండే బిందె లాంటి మట్టికడవ. **చంకమడత** వి. పశువులకు మోకాళ్ళకు పైన ఉండే సుడి. **చంకలబంటిగాతిను** స.క్రి. ఎక్కువగా తిను. **చంకలబంటిగా మెసవు** స.క్రి. ఎక్కువగా తిను. క్రీడా. 56. **చంకలుఎగుర వేయు** అ.క్రి. సంతోషించు, సంబరపడు. **చంకలుకొట్టుకొను** అ.క్రి. మిక్కిలి సంతోషించు, సంబరపడు. **చంకలుగుద్దుకొను** అ.క్రి. చంకలు కొట్టుకొను. **చంకలుగొట్టుకొను (-కొట్టుకొను)** అ.క్రి. సంతోషించు. నలచ. 3.230. **చంకలుతట్టుకొను** అ.క్రి. సంబరపడు. **చంకలుతాటించు** అ.క్రి. మిక్కిలి సంతోషపడు, సంబరపడు, సంతోషించు. పాండు. 3.67. **చంకలోపెట్టుకొనిపోవు** స.క్రి. సంగ్రహించుకొనిపోవు. **చంకవైచుకొను** అ.క్రి. చంకలు కొట్టుకొను. ప్రభా. 3.134. **చంకపన్నము** వి. **1.** బక్క ప్రాణి ; **2.** పేదవ్యక్తి. **చంకసుడి** వి. జబ్బమడతలో ఉండే సుడి.

చంకనం వి. పొగమొక్క తల చెండు గిల్లిన తరవాత పుట్టే చిగురు.

చంకిలి రూ.చూ. చంక. వి. బాహుమూలం, కక్షం. నిర్వ. 7.83.

చంగలించు చూ. చంగు.

చంగు వి. వేగంగా దాటడం, నడవడం. మొ. వాటిలో అయ్యే ధ్వనికి అనుకరణం. రాజ.చ. 2.149.

చంగలించు అ.క్రి. చలించు, తొలగు. మైరా. 1.160, అటుమటించు.

చంగోబిళ్ళ వి. చెప్పకుండా పరిగెత్తిపోవటం.

చచ్చదరము వి. **1.** సరైన చదరం. కాళింది. 2.164 ; **2.** నాలుగు భుజాలూ సమానంగా పరిమాణంలో ఉన్న చతురస్రం.

చచ్చన రూ. తచ్చన. వి. పరిహాసం. ద్వి. పరమ. 4.311.

చచ్చవుకము రూ. చచ్చౌకము, చత్తోకం. వి. సరైన చౌకం.

కాశీయూ. 304.

క.తు. చచ్చౌక- ; త. సచ్చుప్రక్కం.

< చౌ + చవుకము.

చచ్చికడుపునపుట్టు చూ. చచ్చు.
చచ్చిచావనివాడు చూ. చచ్చు.
చచ్చిచెడిచేయంగలవిన్నపములు చూ. చచ్చు.
చచ్చిచెడిసున్నమగు చూ. చచ్చు.
చచ్చిచెడు చూ. చచ్చు.
చచ్చినచావగు చూ. చచ్చు.
చచ్చినచావుగా చూ. చచ్చు.
చచ్చినట్లుచేయు చూ. చచ్చు.
చచ్చినపాముగాచంపు చూ. చచ్చు.
చచ్చినపామునుచంపు చూ. చచ్చు.
చచ్చినవానికన్నులుచారెఁడేసి చూ. చచ్చు.
చచ్చినవానినిచదువవేయు చూ. చచ్చు.
చచ్చినవానిపెండ్లికివచ్చినదేకట్నము చూ. చచ్చు.
చచ్చిపుట్టనేర్చు చూ. చచ్చు.
చచ్చిపోవు చూ. చచ్చు.
చచ్చిబ్రతుకు చూ. చచ్చు.
చచ్చిపగమగు చూ. చచ్చు.
చచ్చిసాధించు చూ. చచ్చు.
చచ్చిసున్నమగు చూ. చచ్చు.

చచ్చు అ.క్రి. **1.** మృతినొందు. భార.ఆది. 8.308 ; **2.** సారహీనమగు ; వి. **1.** రాతిలోని మెత్తగా తిరిగేభాగం ; **2.** ఏవస్తువులోనైనా నిస్సారమైన భాగం.

క. సాయు (సత్-). చచ్చు ; సాఫ్ర. చావు, శవం ; కొడ. చల్-(చవ్-, చట్-), చచ్ర. శవం ; తు. సయిపిని. చచ్చు, ఆహారంలేక చచ్చు ; సైలె. దయ్యం ; సాఫ్ర. చావు, ఉదయపు విందు ; త. చా- (చెట్ట్-). చచ్చు, పాడగు, లేదా నాశనమగు (శవంలాగ), ఏమీ లేకుండాఅగు ; చాఫ్ర. చావు, దెయ్యం, చెట్టుల్. చావటం ; చెకు (-ప్ట్-, -ట్ట్-). నాశనంచేయు, చంపు ; మ. చాక (చట్ట్-). చచ్చు ; చాక్కు. చావు, మర్త్యత్వం ; చాఫ్ర. చావు, దినంభోజనం ; చట్టు. చచ్చిన ; సైయ్‌నా (సాస్-). (స్త్రీ). సాయనా, హానా, ఇట్, హావ. చచ్చిన ; కో. క.ట్ ; క.వ్. శవంకూడా కనపడకుండా ఎక్కడో చచ్చిపోయినవ్యక్తి. (క.ట్.) తొ. సొయ్-, (సొత్-). చచ్చు; సొ.ప్. బడగవారి అంత్యక్రియలు ; సొ. చచ్చు ; గోం. సైయానా (సాన్-). చచ్చిన ; కొండ. సొ. చచ్చు ; కుయి. సావ (సాత్-). చచ్చు, అనారోగ్యమగు, బాధపడు, చావు, అనారోగ్యం, బాధ ; కువి. హైయలి (హాత్-). ఏ.వ. హానై. చచ్చు ; గ. ఒల్లా. సయ్-(సద్-, సన్-), (ఏ.వ.) చయ్. చచ్చు; కురు. ఖేఎనా (కెచ్చన్). చచ్చు, పనికిరాకుండాపోవు ; మాల్తో. కెయఃమొర్‌తల్, క్కైత్తె. చదవడానికివిడిచిపెట్టు, మరణించారనుకొను ; కంగ్లె. చచ్చు. బ్రా. కహింగ్. చచ్చు, చచ్చిన (మంటలతో).

చూ. సం. శవ-. శవం.

చచ్చు కడుపునపుట్టు అ.క్రి. అనగా న్నింపు, కృతజ్ఞత తెలియచేసే సందర్భంలో ఉపగియోంచే పలుకుబడి. **చచ్చి చావనివాడు** వి. అటుఇటుకానివాడు, ఎందుకూపనికిరానివాడు. **చచ్చిచెడి చేయంగల విన్నపములు** వి.బ.వ. అతికష్టం మీద చేసేపనులు. **చచ్చిచెడిసున్నమగు** అ.క్రి. నానాశ్రమపడు. **చచ్చిచెడు** అ.క్రి. నానాశ్రమపడు. **చచ్చినచావను** అ.క్రి. **1.** మిక్కిలి బాధకులోనగు ; **2.** మిక్కిలి అవమానకరమగు. **చచ్చినచావుగా** క్రి.విణ. నానాబాధగా. నల.ద్వి. 5.61. **చచ్చినట్లుచేయు** స.క్రి. ఎదురుచెప్పక తప్పకచేయు. **చచ్చినపాముగాచంపు** స.క్రి. అసలేదెబ్బతిన్నదానిని బాధించు. **చచ్చినపామునుచంపు** స.క్రి. మొదలే దెబ్బతిన్నవాణ్ణి ఇంకా బాధించు. **చచ్చినవానికన్నులు చేరెఁడేసి** అవ్య. గతించింది చాలాగొప్పగా కనబడటం సహజంఅన్నప్పుడు వినవచ్చే పలుకుబడి. **చచ్చినవానినిచదువవేయు** స.క్రి. శక్తిహీనునికి బరువైన పనిని అప్పగించు. **చచ్చినవానిపెండ్లికివచ్చినదేకట్నము** వి. ఎంతవరకూదక్కితే (లభిస్తే) అంతేచాలు అని చెప్పేటప్పటి పలుకులడి. **చచ్చిపుట్టనేర్చు** అ.క్రి. ప్రావీణ్యం సంపాదించు. పండి.చ. 2.36 వ. **చచ్చిపోవు** అ.క్రి. **1.** మరణించు ; **2.** రుచిలేక మెత్తబడు. **చచ్చిబ్రతుకు** అ.క్రి. **1.** చావవలసినంత ప్రమాదానికి గురై ఎలాగోబ్రతికి బయటపడు. శృం.నై. 2.138 ; **2.** కష్టాలనుండి బయటపడు. **చచ్చిపగమగు** అ.క్రి. నానాబాధపడు. **చచ్చిసాధించు** స.క్రి. చనిపోయికూడా అనుకున్నది సాధించు. **చచ్చిసున్నమగు** అ.క్రి. విపరీతంగా శ్రమించు. **చచ్చుకంకి** వి. కళ్ళంలో గింజలు రాలినకంకి. **చచ్చుకట్టె** వి. కళ్ళంలో మెదిగిన గడ్డి **చచ్చుకాల్పు** వి. ఆములో సరిగా కాలనిస్థితి. **చచ్చుగడ్డి** వి. కళ్ళంలో మెదిగినగడ్డి, గింజలురాలిన గడ్డి. **చచ్చుగుడ్లు** వి.బ.వ. తేలవేసినకళ్ళు. **చచ్చుగూడ** వి. ఒకరకం పక్షవాతం. **చచ్చుడు** విణ. చచ్చిన. **చచ్చుడుబాకి** వి. వసూలుకానిబాకి. **చచ్చుదద్దమ్మ** వి. ఎందుకూపనికిరానివాడు. **చచ్చుదవడ** వి. దవడలకు వచ్చేవాతరోగం. **చచ్చుదాడు** వి. కట్టుబడికి పనికివచ్చేరాళ్ళుసమృద్ధిగాదొరికే మంద పాటి రాతిపొరల సమూహం. **చచ్చునాగమ్మ** వి. ఎందుకూపనికిరానివాడు. **చచ్చునూలు** వి. మెత్తటినూలు. **చచ్చుపడుగు** వి. ఒకబంతి ఎడ్లతో గింజలురాల్చిన తర్వాత రెండోసారి తొక్కించేపడుగు. **చచ్చుపీనుగు** వి. **1.** వెధవ, ఒకతిట్టు ; **2.** ఏమీచేతకానివాడు. **చచ్చుపుచ్చు** వి. పనికిరానిది. **చచ్చుపెద్దమ్మ** వి. ఎందుకూపనికిరానివాడు. **చచ్చుబాకి** వి. రానిబాకి, వసూలుకానిరుణం. **చచ్చులేకుండా మాట్లాడు** స.క్రి. కచ్చితంగామాట్లాడు. **చచ్చుల్లిపాయ** వి. చెడిపోయిన ఉల్లిపాయ. **చచ్చువాయువు** వి. పక్షవాయువు, తిమురువాయువు. **చచ్చెడివానికిసముద్రముమోఁకాలిబంటి** వి. చావటానికి సిద్ధపడ్డవాడు సముద్రాన్ని మోకాలులోతుగా చూస్తాడు. అంటే చచ్చేవాడు దేనికైనా సిద్ధపడతాడు అనే టప్పుడు ఉపయోగించే సామెత.

చచ్చుడి చూ. చచ్చు. వి. చండాలజాతిభేదం.

చచ్చుడివాండ్లు వి.బ.వ. చచ్చరజాతిలో ఒకరాఖ.

చచ్చెడివానికి సముద్రము మోఁకాలిబంటి చూ. చచ్చు.

చచ్చొకము దూ.చూ. చచ్చవకము. వి. నాల్గుపైపులా చదరంగా ఉండేది. పల్నా.పు. 33.

చంచకరువు దూ.చూ. సంచకడువు. వి. బజాన, సంచకరువు.

చంచకారము చూ. సంచకడువు. వి. బజాన.

చంచడము దూ.చూ. చెంచడము. వి. ఒకజాతిడేగ, శ్యేన భేదం. ప్రబంధ. 191.

చటకారి వి. 1. ఈదేశంలోపుట్టిన ఆంగ్లేయసంతతివాడు; 2. సంకరజాతి ఆంగ్లేయుడు.

సం. చటుక-. ఆదజాతిపిచ్చుక.

చటచట వి. 1. మంటలో కపాలాదులు పగలడంలో ధ్వనికి ననుకరణం. మార్క. 2.33; 2. మంటలు మండటంలో ధ్వన్యనుకరణం. ప్రబు. 3.86. పు 18 పం.

చటచటలు వి.బ.ప. వస్తువులు మండి పగలటంలోని ధ్వన్యనుకరణం.

చటాకు వి. పేరులో పదహారోపంతు.

హిం. చటాక్. పేరులో పదహారోవంతు తూకం.

చటాయింపు వి. 1. కినుక, రోత, విసుగు; 2. లేచిపోవటం.

చటాలు దూ. చటిల్లు, చటీలు. వి. కొట్టడం మొ. వాటిలో ధ్వనికి అనుకరణం. వరాహ. 2.134.

క. చటుల్.

చటిల్లు దూ.చూ. చటాలు. వి. చరచడంలో అయ్యేధ్వనికి అనుకరణం. ఉ. హరి. 6.85.

చటీలు దూ.చూ. చటాలు. వి. కొట్టడంలో అయ్యేధ్వనికి అనుకరణం. చంద్రాంగ. 3.56.

చటుక్కున అవ్య.ద్రు. వేగంతో కూడిన కదలికను తెలిపేపదం, వేగంగా.

చటుడు వి. మండలాధికారి. శా. శ. కో. పు. 104.

చటులుపడు అ.క్రి. మొక్కపోవు, కుంటుపడు. కాశీ. 2.105.

సం. చటుల-. చంచలం, మనోహరమైన.

<సం. చటుల- + పడు.

చట్కారి వి. మోసగాడు, తుంటరి.

హిం. చట్ కారా. చంచలమైన, వేగమైన.

చట్ట[1] వి. 1. చర్మం, తోలు. శ్రీరం. మా. 4.80, ప్రబంధ. 153; 2. ధాన్యంపోసే చిన్నగోనె.

చట్ట[2] వి. 1. భుజం. దశకు. 4.48; 2. తొడ చెలుపలి భాగం. రం. రా. యు. 4.77 పు. 5పం; 3. చేతితో చరచబడినసున్నం మొ. వాటిరేఖ. హరి. పూ. 9.144, పారి. 2.38; 4. గదవాపు.

క. చట్టె. చొక్కా.

చట్టలుచీరు దూ. చట్టల్చీరు. స. క్రి. చట్టలుచీల్చు, వధించు, చంపు. రామా. 7.265; సారంగ. 1.90. **చట్టలు దూయు** స.క్రి. వధించు, చంపు, చట్టలు చీల్చు. వరాహ. 6.22. **చట్టలుద్రుంచు** స.క్రి. చట్టకుచీరు, వధించు, చంపు. మొల్ల. 5.86. **చట్టలువట్టుకొను** స.క్రి. ఒకరి చేతులొకరు పరస్పరం పట్టుకొను. భీమ. 2.197. **చట్టలువడిపోవు** అ.క్రి. పిరుదుకు కిందభాగం పడిపోవు. **చట్టలువాపు** స.క్రి. 1. వాశనం చేయు. ఉ. హరి. 4.87; 2. వధించు. **చట్టల్చీరు** దూ.చూ. చట్టలుచీరు. స.క్రి. చట్టలుచీల్చు, వధించు, చంపు. రామా. 3.54.

చట్ట[3] విణ. వ్యర్థమైన. ప్రబు. 4.117.

చట్ట[4] చూ. చట్టున. క్రి.విణ.ద్రు. శీఘ్రంగా, తొందరగా. భార. ఆది. 8.118.

చట్ట[5] వి. 1. చిన్నకోటు. ప్రబంధ. 153, ఆం. భా. 2.131; 2. కవచం.

క. చట్టె. పాశ్చాత్యుల నాగరికతా ప్రభావం వల్ల అలవాటు చేసుకొన్న ఉడుపు; తు. చట్టెగార. పాశ్చాత్య పద్ధతి ఉడుపుల్ని ధరించిన దేశీయుడు; త. చట్టె, చొక్కా, కోటు, గౌను, పాముకుబునం; మ. చట్టు. చొక్కా. జాకెట్టు, కవచం;

సం. కాట-. కాటిక; ప్రా. సాడ, సాడగ, సాడిఅ; అమా. సాడ, సాడగ, సాడఅ. ఉత్తరీయం; పా. గోడు. గుడ్డ; సౌటుక. మీదుగుడ్డ; అప. చట్టు. చాప; మరా. చాటీ. కావిరంగు గుడ్డ.

<త. చట్టె.

చట్టం దూ.చూ. చట్టము[4]. వి. 1. అడ్డగుమ్మి అమర్చేకొయ్య చట్రం; 2. మర మగ్గంలో పన్నెపలక మొ. బిగించిన నాలుగు పట్టెల చట్రం; 3. మరమగ్గంలో పన్నె బిగించిన కిందికొయ్య; 4. పోతపోయవలసిన సిమెంటు మొ. వాటికి ఆకారమిచ్చే విడిభాగాల కలయిక; 5. బండి ఇరుసుమీద నిలిచేనిలువు అడ్డపట్టెలు; 6. కిటికీల తలుపుల రెక్కల్ని బిగించడానికి వీలుగాతయారు చేసిన కొయ్యల కూర్పు; 7. పునాదిగా తవ్విన గుంటఅడుగు భాగం; 8. ఇటుక తారసరాళ్ళను, వాటి మందంమీద పడుకోబెట్టడం.

చట్టంగాడి వి. మరమగ్గం పలకకు పన్నె బిగించటానికి చేసిననందు. **చట్టంపట్టె** వి. బండి చక్రానికి బిగించిన చెక్కపట్టె. **చట్టంమేకు** వి. మగ్గం కుచ్చుతాడు కట్టడానికి ఆధారంగా చట్రం విలువపట్టెకు బిగించిన కొయ్యపుల్ల.

చట్టతెవులు వి. కాయపైర్ల తెగులు.

చట్టన క్రి.విణ.ద్రు. శీఘ్రంగా, తొందరగా. భార.ఆరణ్య. 3.284.

క. చటుక్కనె. అకస్మాత్తుగా, లేవడానికి గాని, తుమ్మడానికి గాని ఉపయోగించే పదం; చట్టనె. హఠాత్తుగా, వేగంగా, తుమ్మడానికి కూడా; కొడ. దడ్న; తు. చట్టనె. హఠాత్తుగా; త. చటుక్క-. ఎనల్. వేగాన్ని వ్యక్తం చేసేది. చట్టెనల్. త్వరితాన్ని వ్యక్తంచేసేది.

చట్టందాక వి. కూరవండుకోడానికి వాడే మట్టిపాత్ర.

చట్టపుకొయ్య చూ. చట్టము[4].

చట్టపుదబ్బ చూ. చట్టము[4].

చట్టపుబద్ద చూ. చట్టము[4].

చట్టపుమెకము చూ. చట్టము[1].

చట్టపువాసం చూ. చట్టము[4].

చట్టబోవు అ.క్రి. అనుము, కంది, పెనర మొ. పైర్లుకాపుకు వచ్చినప్పుడు మబ్బులు పడితే కాయల్లో గింజపట్టక పోవు. వి. ఒకరకం గొంగలి పురుగు.

చట్టబ్బద్ద చూ. చట్టము[4].

చట్టము[1] దూ.చూ. తట్టము[2]. వి. పునుగుపిల్లి శరీరంలో పునుగు ఉండేతిత్తి. హంస. 1.81, శుక. 1.157.

చట్టపుమెకము వి. పునుగుపిల్లి. సాంబ. తిర్య. 82.

చట్టము[2] వి. న్యాయశాస్త్రం, శాసనం.

సం. శాస్త్ర-.

చట్టము[3] వి. తగడు, రేకు. నెల్లూరుశాసనాలు. కావలి. క్రీ. శ. 1188.

చట్టము[4] రూ. చట్టం, చట్రం, చట్రము. వి. **1.** పట్టెలతో అమర్చిన మంచం మొ. వాటిభాగం. వసు. 1.144 ; **2.** చట్రం.

క. చట్టు. బండిచట్రం (మంచం, కుర్చీ లేదా బొమ్మ క్రిందిభాగం లేదా బండిచట్రం), పీనుగు బండి. పద్ధతి, క్రమం, నియమం, పరిశుభ్రత, నాజూకు; చట్టు. బండియొక్క చట్రం లేదా కిందిభాగం ; తు. చట్టు. డోలి, పల్ల, ఒకరకం పల్లకి, పీనుగు బండి, టిటికీచట్రం ; త. చట్రమ్. కర్ర చట్రం, చట్టం, నమూనా, పద్ధతి, క్రమం, కచ్చితమైనది, సన్నితం ; మ. చట్రమ్. కిటికీ, ద్వారం, మంచం మొ. వానిచట్రం, ఆకారం, సమూన, పద్ధతి, శాస్త్రం ; కో. చబో. రకరకాల సామానులుంచుకొనే కొయ్యచట్రం, ఇంటిపైన పెంకులు మొ. వేయటానికి నిలువుగా వేయబడిన వాసాలు. చకోమ్. కొండజాతివారి ఆచారం.

చట్టపుకొయ్య వి. దూలాలకు అడ్డంగా ఇంటిచట్రంలో భాగంగా వేసేవాసం. చట్టపుదబ్బ వి. ఆకుకప్ప మీది మిట్ట పల్లాలు సరిచూసే చెక్కసాధనం. చట్టపుబద్ద వి. దూలాలకు అడ్డంగా ఇంటిచట్రంలో భాగంగా వేసేవాసం. చట్టపువాసం వి. కొమ్మల్లమీది నిలిపిన చట్టం, పిల్లదూలం మొ. వాటిని మోసేదూలం. చట్టబ్బద్ద వి. ఇంటికప్ప వేయడంలో వాడే పలమని మొర్క.

చట్టి వి. నోరు వెడల్పుగా ఉండే చిన్నమట్టి పాత్ర, అటిక, చిన్నరుండ. ఆము. 1.82.

క. చట్టి, బట్టి. మట్టికుండ లేదా పెనం. చటిగ, చట్టిగె. నోరువెడల్పుగా ఉన్న చిన్న మట్టికుండ ; తు. చట్టి. వెడల్పుగా ఉన్న చిన్న మట్టికుండ ; త. చట్టి. మట్టిపాత్ర, పెనం ; మ. చట్టి. కుండ, పెనం.

చట్టితోఁజట్టిపగులఁగొట్టు వ.క్రి. ఇంటిలో రుండలు పగల గొట్టు. శుక. 3.275. చట్టిపిడత వి. చిన్న మట్టిపాత్ర. చట్టిముంత వి. పొలాలకు నీళ్ళి తీసుకుపోవడానికి ఉపయోగించే చట్టిలాంటి మట్టి ముంత.

చట్టిగము చూ. చట్టి. వి. కొంచెం ధాన్యం పోసిన చిన్నగిన్నె. ద.హిం.శా. సంపు. 10, శా.సం. 66. క్రీ.శ. 1111.

చట్టు[1] వి. **1.** రాయి. భోజ.రా. 2.47 ; **2.** శైలం, కొండ. పసు. 1.36, నిరంకు. 3.30 ; **3.** భూమిగ్నశిల. ఆం.భా. 2.29 ; **4.** గట్టిగా ఉండే నేల ; **5.** దొన్నరాని తూర్పార పట్టగా పచ్చిన నస్సని పొట్టు.

పర్షి. చబో. (బ.ప. చట్టుల్). రాయి.

చట్టుతనము వి. మితిమీరిన మూర్ఖత్వం. చట్టు (నేల) వి. రాతినేల, గట్టినేల. చట్టుపడు రూ. చట్టువడు. అ.క్రి. నశించు, అణగు. భాగ. 6.135. చట్టుపైబోఁకలగు అ.క్రి. చట్రాతిపై పోకలగు, చెల్లాచెదరగు. పారి. 5.37. చట్టు బండలగు అ.క్రి. పాడగు. చట్టుబావి వి. పైన పనిపించే చట్టునుండే చుట్టుగోడలు కట్టిన బావి. చట్టుమోపు (చట్టు[1] + మోపు) స.క్రి. దండనంగా రాయి మోసేట్లు చేయు. దశా. 2.197. చట్టువడు (-వడు) రూ.చూ. చట్టుపడు. అ.క్రి. నశించు, అణగు. వరాహ. 7.52. చట్రాతిపైఁగ్రుంకఁగలుగు అ.క్రి. **1.** రాతిలో మునగ గలుగు. కు.సం. 8.135 ; **2.** నెరజాణ అగు. చట్రాతిపైఁగ్రుంకవేర్చు స.క్రి. అసాధ్యప్పనులు చేయ కలుగు. పండి.చ. పురా. పు. 359. చట్రాతిపైఁబోఁగలుగు అ.క్రి. చెల్లా చెదరగు. ఉ.హరి. 3.30. చట్రాయి వి. చాపరాయి. నిర్వ.రా. 3.63. < చట్టు[1] + రాయి. చట్రాళ్ళు వి.బ.వ. కటికవారు, కతినులు. శుక. 3.184 (అర్థవిపరి.). చట్రోలు వి. రాతిరోలు. పారి. 3.38. < చట్టు[1] + ఓలు. చట్లరుగు వి. పొయ్యికి పక్కన ఎత్తు తక్కువగా కట్టిన చిన్న అరుగు.

చట్టు[2] వి. శిష్యుడు. కాశీ. 6.74, యయా. 7.180.

సం. భ్రాత-. విద్యార్థి, పండితుడు ; ప్రా. భత్త-. విద్యార్థి, అభ్యాసి ; దే.ప్రా. చట్టు-. విద్యార్థి ; చట్టుశాలా. పాఠశాల, బడి ; పా. భత్త. విద్యార్థి ; అప. చట్టు. శిష్యుడు.

< ప్రా. భత్త-.

చట్టువ రూ.చూ. చెట్టుప. వి. రెక్క, పక్షం. పాండు. 5.249.

చట్టువ రూ.చూ చట్టువము. వి. కలపడానికి ఉపయోగించే కర్రగరిటె. ఆం.భా. 2.244.

చట్టువము రూ. చట్టువ, చట్వము. వి. గరిటె, తెడ్డు. భార. విరా. 1.211.

క. సట్టుగ. గరిటె. తెడ్డు ; చట్టిగె ; కొడ. చట్టువ. కొయ్యగరిట ; తు. సట్టె, సట్టుగ ; త. చట్టుకం, చట్టువం, చట్టి ; మ. చట్టుకం.

సం. చటుక-. కొయ్యపాత్ర ; దే.ప్రా. చటుఅ, చట్టు, చట్టుఅ, చట్టుల. గరిటె ; అప. చట్టుయ.

చట్రం రూ.చూ. చట్టము[4]. వి. చుట్టూ ఉన్న ఇనుం మొ. వాటి కట్టు.

చట్రంతలుపు వి. ముఖ్యభాగం ఉబ్బెత్తుగాచేసి చట్రంలో బిగించిన చెక్కల తలుపు. చట్రంతాడు వి. మరమగ్గం నాడెను నడపటానికి ఆధారంగా కుచ్చుకట్టిన దారం. చట్రంవట్టె వి. దూలాలకు అడ్డంగా ఇంటిచట్రంలో భాగంగా వేసే వాసం.

చట్రపుపేడు చూ. చట్రము.

చట్రము రూ.చూ. చట్టము[4]. వి. చట్రం.

చట్రపుపేడు వి. అలమరను అరలుగా విభజించే చెక్క.

చట్రాతిపైఁగుంకఁగలుగు చూ. చట్టు[1].

చట్రాతిపైఁగ్రుంకవేర్చు చూ. చట్టు[1].

చట్రాతిపైఁబోఁగలుగు చూ. చట్టు[1].

చట్రాయి చూ. చట్టు[1].

చట్రాళ్ళు చూ. చట్టు[1].

చట్రోలు చూ. చట్టు[1].

చట్లరుగు చూ. చట్టు[1].

చట్వము రూ.చూ. చట్టువము. వి. చట్టుపం గరిటె, కర్రూరం వెలిగించడానికుపయోగపడే గరిటె. ద.హిం.శా. సంపు. 5. శా.సం. 125. క్రీ.శ. 1296.

చఠాలు వి. పేల్చే ఆయుధ విశేషం యొక్క ధ్వనికి అనుకరణం. ప్రబంధ. 788. ధ్వన్యను.

చడావు వి. 1. ఎగుగడ్డ, మిూట ; 2. ఎక్కుడు.

హిం. చఢావ్. ఎక్కటం.

<హిం. చఢావ్.

చడి వి. అలజడి, సడి. ధ్వన్యను.

చడిజాడలు వి.బ.వ. దారితెన్నులు. **చడిసను (-చను)** అ.క్రి. పేరందు, ఖ్యాతివహించు. బసవ. 1.5. **చడిసప్పు లేకుండ (-చప్పులేకుండ)** అవ్య.ద్రు. ఎవరికీ తెలియకుండా. గప్పుచిప్పు మనకుండా. కాశీ. 5.289. **చడీచప్పుడూ** వి. సవ్వడి.

చడికి రూ.చూ. చలికి. వి. మల్లబంధ విశేషం.

చడీచప్పుడూ చూ. చడి.

చడ్డీ వి. నిక్కరు, లాగు.

చంటితనము చూ. చన్ను.

చంటిది చూ. చన్ను.

చంటిపాప చూ. చన్ను.

చంటిపాపఁడు చూ. చన్ను.

చంటిపిల్ల చూ. చన్ను.

చంటిబిడ్డ చూ. చన్ను.

చంటివాఁడు చూ. చన్ను.

చంటోడు చూ. చన్ను.

చండరబండ వి. ఎంచామించా.

చండవాళము వి. చేసిన అపరాధాలకు అపరాధంగా ఇచ్చేడబ్బు.

చండాలం వి. చాల చెడ్డది.

సం. చండాల-. మాలలు.

చండాలము వి. అపరాధంగా యిచ్చేడబ్బు.

సం. చండాల-. క్రూరకర్మ.

<సం. చండాల - (అర్థవిపరి.).

చండాలవాటిలో బ్రాహ్మణగృహము వెదకు అ. క్రి. వ్యర్థ ప్రయత్నంచేయు. ప్రభా. 4.160.

చండి[1] వి. పార్వతి. ఆం.భా. 1.40. దంత్యచకారాది పదంగా ఇది తద్భవం.

సం. ప్రా. చండీ. పార్వతి ;

క.త. చండీ.

<ప్రా. చండీ.

చండి[2] విణ. 1. మొండితనంగల. భార. శల్య. 1.31 ; 2. మూలుగుదోతు, సోమరి. ఆం.భా. 3.6 ; 3. లోభత్వంకల, సిగ్గుమాలిన ; 4. మూర్ఖుడు.

చండించు అ.క్రి. 1. చలపట్టు, మచ్చరించు. రం.రా. బాల. 5 ; 2. మందగించు, అలసమగు. విజయ. 2.36.

చండితనము వి. 1. మూర్ఖపుపట్టు, మొండితనం. భార. విరా. 5.186 ; 2. క్రూరత్వం. **చండిపోతు** రూ. చెండిపోతు. వి. 1. మూర్ఖం పట్టుదల గలవాడు. ద్వి.హరిశ్చ. ఉ. 1500 పం.; 2. కూళ, కుజనుడు. ఆం.నా.సం. మాన. 11 ; 3. సోమరి. **చండివడు (-పడు)** అ.క్రి. మొండికెత్తు, మొండితనం వహించు. పారి. 5.13. **చండిసేయు (-చేయు)** అ.క్రి. మొండికెత్తు.

చండ్ర వి. ముళ్ళున్న ఒకానొక ఎడారి చెట్టు, ఖదిరం. హంస. 4.9. (Acacia tree, Acacia sundra).

చండ్రనిప్పులు వి.బ.వ. ఖదిరం కాల్చిన నిప్పులు. ద్వి. హరిశ్చ. 3.91. **చండ్రమల్లెలు** వి.బ.వ. చండ్రనిప్పులు. ఎర్రని నిప్పులు. క్రీడా. 48. **చండ్రమాను** వి. వృక్ష విశేషం. శా.శ.కో.వ. 103. క్రీ.శ. 1102 (Mimosa catechu). **చండ్రలాటలు** వి.బ.వ. బాలక్రీడా విశేషం. హంస. 3.146.

చండ్రము వి. ఒకరకం చెట్టు (Cinnamomum camphora).

చతికిలఁబడు చూ. చతికిలు.

చతికిలు రూ.చూ. చదికిలు. అ.క్రి. పిర్రలు నేలమీద ఆను.

చతికిలఁబడు రూ.చూ. చదికిలఁబడు. అ.క్రి. కూలబడు. హర. 7.13.

చతుకు స.క్రి. సరిచేసేటప్పుడు, పడుగుమీద అంబలిపోసి చేత్తో చరచు.

చతుకువడు అ.క్రి. చతికిలపడు, పిర్రలు నేలమీద ఆనేట్లుగా కూర్చొను.

చతురంగొయ్యి వి. శంకుక్రీడకు పాతడానికి తవ్విన నల్చదరపు గుంట.

సం. చతుర-. గుండ్రటి దిండు.

<సం. చతుర + గొయ్యి.

చతుర్దశిపిండివంట వి. నరకచతుర్దశి దినాన చేసే పిండి వంట. ద.హిం.శా. సంపు. 10, శా.సం. 560. క్రీ.శ. 1342.

సం. చతుర్దశీ-. ఒకతిథి.

<సం. చతుర్దశీ- + పిండివంట.

చతుర్భవంతి వి. మధ్యనున్న ఖాళీస్థలానికి నాలుగువైపులా గదులున్న ఇల్లు.

సం. చతుర్. నాలుగు.

<సం. చతుర్ + భవంతి.

చతుర్ముఖకోహళి వి చతుర్ముఖాకారంకల శిరోభూషణం. ద. హిం. శా. సంపు. 10. శా. సం. 474. క్రీ.శ. 1292.

సం. చతుర్ముఖ-. నాలుగుముఖాలు.

<సం. చతుర్ముఖ- + కోహళి.

చతుర్వేదిమంగలము వి. బ్రాహ్మణాగ్రహారం.

సం. చతుర్వేదిన్. నాలుగువేదాలు తెలిసినవారు.

మంగల-. శుభం.

సం. చతుర్వేదిమంగల- (అర్థవిపరి.).

చత్త[1] రూ.చూ. చెత్త. వి. చెత్తాచెదారం.

చత్త[2] రూ. చత్తరి. వి. నాలుగువేళ్ళకొలత.

చత్తరి రూ.చూ. చత్త[2]. వి. తర్జని మొ. నాలుగు వేళ్ళకొలత.

చత్తోకం రూ.చూ. చచ్చవుకము. వి. సరైన చౌకం.

చత్రశాల వి. చతుశ్శాల.

సం. చతుశ్శాల-. నాలుగిళ్ళభవంతి.

<సం. చతుశ్శాల-.

చత్రిఆవేదనలు వి.బ.వ. ముప్పైఆరు విధాలైన పన్నులు.

చత్రికడ్డి వి. వాటల్ని కోయడానికి వాడే గొడుగుకమ్మి.

చత్రిపుల్ల వి. వాటల్ని కోయడానికి వాడే సన్నని గొడుగుకమ్మి.

చత్వారము వి. నలభైఏళ్ళ వయస్సులో వచ్చేదృష్టిదోషం,

మాంద్యం. చంద్రరే. 2.21.

సం. చత్వారింశత్-. నలభైలో ఉండే అంకె.

<సం. చత్వారింశత్- (అర్థవిపరి.).

చత్వారంవచ్చు చూ. చత్వారము. అ.క్రి. నలభైయేళ్ళుపైబడ్డ తర్వాత కళ్ళుచూపుతగ్గు.

చదనం రూ.చూ. చదరం[2]. వి. కొయ్యవాసం.

చదమి వి. తెలుపు, పసుపుపూలు పూసే ఒకరకం పెద్దచెట్టు (Eriodendrouan fractuosum).

చదర చూ. చదును. రూ.చూ. చదరము. వి. **1.** సమ చతురస్రంగా ఉండి కూర్చోడానికి ఉపయోగించే చిన్న చాప ; **2.** చిన్నవిస్తరాకు ; **3.** సమ ప్రదేశం, మట్టం.

చదరం[1] రూ.చూ. చదరము. వి. **1.** ఎగుడు దిగుళ్ళులేకుండా ఉన్నది ; **2.** చతురస్రం.

చదరపడు అ.క్రి. ఎత్తుపల్లాలు లేకుండా చదునుగాఉండు. చదరంపెంకు వి. పాలాస్త్రీ పెంకు, అచ్చుమీదసాపుగాపల్చగా నల్చదరంగా తీసికాల్చిన పెంకు. చదరంపెల్ల వి. పాలాస్త్రీ, నల్చదరంగా పలచగా ఉండేపెంకు. చదరంమెట్టు వి. నలు పలకలుగా, వంపూ, వాలూలేకుండా కట్టినమెట్టు.

చదరం[2] రూ. చదనం. వి. **1.** కొయ్యవాసం ; **2.** అడ్డబెలుగు, అడ్డంగా పరిచే వాసం.

చదరంపట్టి వి. గుజ్జుల మీదబిగించే అడ్డకర్ర.

చదరంగపుబలక చూ. చదరంగము.

చదరంగము వి. చతురంగం. ఒకవిధమైన ఆట. చంద్రరే. 2.61.

సం. చతురంగ-. నాలుగు అవయవాలు (రథగజ తురగపదాతులు) కల ఒకరకపు ఆట.

క. చదరంగ.

<సం. చతురంగ-.

చదరంగపుబలక (-పలక) వి. అష్టాపదం, నెత్తపుపలక. ఆం.భా. 2.305.

చదరపడు చూ. చదరం[1].

చదరపిటిక చూ. చదరము.

చదరపిల్లు చూ. చదరము.

చదరపుగూడు చూ. చదరము.

చదరపుపెంకు చూ. చదరము.

చదరపుపెండి చూ. చదరము.

చదరపుబట్టీ చూ. చదరం[2]. వి. గుజ్జుల మీద బిగించే అడ్డ కర్ర.

చదరపుబావి చూ. చదరము.

చదరపురాయి చూ. చదరము.

చదరము రూ. చదర, చదడం[1], చదిరె. విణ. **1.** సమానమైన. ఉ.హరి. 3.128 ; **2.** సులువైన, సుకరమైన, సులభమైన. పాండు. 5.214 ; **3.** నిమ్మోన్నతంకాని, చదునైన. పంరిశ్చ. 3.15 ; **4.** చతురస్రమైన, చౌకగాఉన్న.

క. చదర. చతురస్రంగా ఉన్న.

సం. చతుర్శ-. నాలుగు మూలలు కలది.

చదరపిటిక వి. చిన్నసైజు ఇటుక. చదరపిల్లు వి. పొడుగు వెడల్పులు సమానంగా ఉన్న నిట్రాడిల్లు. చదర పుగూడు వి. నలుపలకలుగా ఉండేగూడు. చదరపుపెంకు వి. నల్చదరంగా పలచగాఉండే పెంకు. చదరపుపెండి వి. వెడురు బద్దలతో చదరంగా కట్టిన పూతపెండె. చదరపు బొవి వి. నల్చదరంగా ఉండే చుట్టుగోడ ఉన్నబావి. చదరపురాయి వి. చదరంగా నాలుగు పలకలుగా ఉన్న రాయి.

చదరములు వి.బ.వ. ఇంటికుదుఱుల మీదిపట్టెలు.

చదరలు వి.బ.వ. పూర్వోత్తరా భాద్ర నక్షత్రాలు, మొత్తం నాలుగు చుక్కలు.

చదరు[1] వి. కొలువుకూటం, సభ.

చదరు[2] వి. ప్రచ్ఛాదనం.

హిం. చాదర్ ; మరా. చాదర్. వస్త్రవిశేషం ; ఉ. చాదర్. ప్రచ్ఛాదనం, వస్త్రవిశేషం, శాలువ ; పార. చాదర్. గుడారం, బల్లలు మొ. వాటిమీద వేసే గుడ్డ.

<ఉ. చాదర్.

చదలము వి. **1.** సైన్యం, కాల్బలం. జై మినీ భా. 2.106, ఆం. భా. 2.194.

చదలయేనుఁగు చూ. చదలు[1].

చదలు[1] వి. ఔ. **1.** ఆకాశం, మిన్ను. భార. ఆది. 8.10 ; **2.** స్వర్గం.

చదలయేనుఁగు వి. ఇంద్రుని ఏనుగు, ఐరావతం. చదలు కానుపుఁదిండి వి. పవనాశనం, పాము. అచ్చ. రా. బాల. 150. చదలుకాఁపు వి. దివౌకసుడు, వేల్పు. చదలుకుఱ్ఱఁడు వి. నభస్వంతుడు, వాయువు. అచ్చ. రా. యు. 496. చదలుకెంపు వి. సూర్యుడు, ద్యుమణి. రాజవా. 3.49. చదలుకోడి వి. పక్షి విశేషం. హంస. 3.13. చదలుచూలి వి. నభస్వంతుడు, వాయువు. అచ్చ. రా. కిష్కిం. 100. <చదలు + చూలు + -ఇ. చదలుతొడుకు వి. స్వర్గంలో ఉండేఆవు, కామధేనువు. సాంబ. దేవ. 19. చదలుమాని కము వి. సూర్యుడు, ద్యుమణి. సీలా. 3.45. చదలు మోయు అ.క్రి. మిన్నంటు. వర. రా. కిష్కిం. పు. 465పం. 17. చదలుమ్రాను వి. స్వర్గద్రుమం, వేల్పుమ్రాను. చంద్ర భా. 1.41. చదలువాక వి. ఆకాశంలో ప్రవహించేనది, గంగానది. అచ్చ. రా. కిష్కిం. 62. చదలేటిపట్టి వి. గంగా నుతుడు, భీష్ముడు. యయా. 1.85. చదలేఱు వి. స్వర్ణనది, మందాకిని. శృం.నై. 2.49.

చదలు[2] వి. అశ్రద్ధ.

చదలేటిపట్టి చూ. చదలు[1].

చదలేఱు చూ. చదలు[1].

చదాటు విణ. మొత్తన, నున్నన, ఎగుడు దిగుళ్ళు లేకుండా ఉన్న.

చదికిలఁ(ఱ)దెళ్లు చూ. చదికిలు.

చదికిలబడు చూ. చదికిలు.

చదికిలఁబడు చూ. చదికిలు.

చదికిలు రూ. చతికిలు. అ.క్రి. పిర్రలు నేలమీద ఆనేట్లుగా కూర్చుండు.

చదికిలఁ(ఱ)దెళ్లు అ.క్రి. చదికిలబడు. ఉ. హరి. 3.53. చదికిలబడు రూ.చూ. చదికిలఁబడు. అ.క్రి. **1.** కూలబడు ; **2.** డీలా పడిపోవు. చదికిలఁబడు రూ. చతికిలఁబడు. చదిలి

బడు. అ. క్రి. 1. పిర్రలు నేలమీద ఆనేట్లు కూలబడు. భార. భీష్మ. 2.110; 2. నిర్వ్యాపారంగా ఉండు, కదలకుండాఉండు. భీమ. 5.15.

చదియ చూ. చదియు.

చదియఁగొట్టు చూ. చదియు.

చదియఁబడు చూ. చదియు.

చదియించు చూ. చదియు.

చదియు అ. క్రి. 1. నలుగు. భార. ఆది. 6.160, కు. సం. 4.79; 2. చచ్చు, నశించు. భార. ద్రోణ. 4.150.

క. సదె. నలగగొట్టు, అణగదొక్కు, కొట్టు, పంటచేయ; తు. సదెపుని. చినిగిపోవు; సది. కొట్టటం; చడె. జీవితం నాశనం చేయటం; త. చత్తై. అణగదొక్కు, నలగగొట్టు, చతి. నాశనంచేయు; మ. చతయుక్. నలగగొట్టు; చత. నలగగొట్టు; కో. చచ్. దెబ్బలుకొట్టు; పర్జి. చచిప్-(చచిత్). తొక్కు, తొక్కివేయు; చతిప్-. (చచిత్). తొక్కు, తొక్కివేయు.

మూ. ద. ద్రా. *చత్/-*తత్-.

<మూ. ద్రా. *చచ్/-*చత్.

చదియ వి. నలుగుడు. ద్వి.హరిశ్చ.పూ. 1976. చదియఁగొట్టు. న.క్రి. ఉతుకు. రుక్మాం. 5.82. చదియఁబడు అ.క్రి. నలుగు. పారి. 2.72. చదియించు స.క్రి. నశింపచేయు. నార. పంచ. 1.25.

చదరిక వి. కటాసనం, చదర. ఆం. భా. 2.165.

చదిరించు స.క్రి. ఎత్తుపల్లాలు సరిచేయు, చదునుచేయు.

చదిరె రూ.చూ. చదరము. వి. చదర.

చదివించు చూ. చదువు.

చదివింపు చూ. చదువు.

చదుకము వి. నాలుగు మార్గాలు కలిసేచోటు, చతుష్పథం. భార. సభా. 1.146.

నం. చతుష్క-. శృంగాటకం; ప్రా. చదుక్క-.

త. చతుక్క.

<ప్రా. చదుక్క-.

చదుకు వి. 1. పంకం, బంక. ఆం. భా. 1.155; 2. జారడం.

త. చతవల్. బురద, చతుక్కల్.

చదుకుపడు అ. క్రి. ఊడిపోవు. వరాహ. 9.78; 2. చతికిలపడు. ఆం.భా. 3.78. చదుకెక్కు. అ.క్రి. 1. ఊడిపోవు, రాలు. పాండు. 4.14; 2. చదికిలపడు.

చదుకెక్కు చూ. చదుకు.

చదును చూ. చదరము. విణ. సమమైన, మిట్టపల్లాలులేని. రం. రా. ఉ. 7.70పు. 12పం. వి. 1. సమమైన ప్రదేశం, సమప్రదేశం. అని. 4.40.; 2. చదరం.

చదునుపట్టె వి. దున్నిన పొలం చదునుచెయ్యటానికి ఉపయోగించే అడ్డపట్టె.

చదుపు చూ. చదియు. న.క్రి. 1. చదియచేయు, నలగగొట్టు. భార. ద్రోణ. 1.328; 2. కొట్టు. భాస్క. రా. ఆరణ్య. 1.128; 3. భగ్నంచేయు, విరగగొట్టు. ఉ. హరి. 4.246; 4. చంపు, నశింప జేయు. ప్రబోధ. 4.27.

చదుము[1] చూ. చదియు. న.క్రి. 1. నలగగొట్టు. రం. రా. ఆరణ్య. 159పు. 19పం; 2. చంపు, కొట్టు; 3. గుద్దు. వి. సమప్రదేశం. వరాహ. 10.50.

చదుము[2] వి. పలచగా మెత్తగాఉన్న అడుగు.

చదుము[3] వి. దోనెమలుపు తర్వాత ఉన్నభాగం, దోనెసన్నగిల్లే భాగం.

చదుర విణ. చాతుర్యంకల. కళా. 1.77.

సం. చతురా-. నేర్పరి ఐనస్త్రీ.

<సం. చతురా.

చదురాలు వి. చాతుర్యంకల స్త్రీ. కు.సం. 9.88.

చదురడుచు చూ. చదురు[3].

చదురాలు చూ. చదుర.

చదురు[1] వి. 1. నట, గద్దె. సింహాసనం. విక్ర. 2.44. రసిక. 1.68; 2. కొలువు, ఆస్థానం; 3. వివాహాది ఉత్సవాల్లో జరిపించే ఆటకచేరి.

సం. సదస్-. కొలువు.

చదురు[2] చూ. చదరము. వి. చదరం.

చదురు[3] వి. 1. చాతుర్యం, నేర్పు. నిర్వ.రా. 1.7; భార. ఉద్యో. 1.306; 2. చతురోక్తి. భాగ. 10 పూ. 1072; 3. విధం, రీతి. అష్ట. మ. క. 3.144. పు. 4పం. విణ. నిపుణమైన, చతురమైన, సరసమైన. భార. ఆను. 3.178; దశకు. 5.14. అ.క్రి. హాస్యమాడు.

సం. చతుర-. నేర్పరి, నిపుణమైన.

క. చదురు, చెదురు, తెలివి; తు. చదుపు. నేర్పు; మోసం; త. చతుర. నేర్పు, ఉపాయం, చతిర్. నేర్పు, గొప్పతనం మొ. అందం; మ. చతురమ్. తెలివి. సొంపు.

<సం. చతుర-.

చదురడుచు అ. క్రి. హాస్యమాడు. భార. ఉద్యో. 1.312. చదురుచేయు స.క్రి. చదురడుచు. చదురఁడు వి. చతురుడు, నేర్పరి. పండి. చ. 2.113. చదురఁదనము వి. చతురత్వం. దశకు. 6.81. చదురుమాఱు అ.క్రి. చతురత మీరు. రాజ గో. 1.32. చదురుమొన వి. పన్నెండు మొనల్లో ఒకటి, మల్లబంధ విశేషం. ప్రబంధ. 78. చదురుం బదురులు వి.బ.వ. సల్లాపాలు. తాళ్ళ. సం. 3.582. చదురువాఁడు వి. నేర్పరి. భోజ సుతా. 25.

చదువఁబెట్టు చూ. చదువు.

చదువయ్య చూ. చదువు.

చదువరి చూ. చదువు.

చదువు రూ. చద్వు. స.క్రి. 1. పఠించు, పలుకు. భార. ఆది. 4.23. కు. సం. 7.3.; 2. శుభకార్యాల్లో పురోహితుడు కానుకలను ఇచ్చేవారి పేరుతోనూ, పుచ్చుకొనే వారిపేరుతోనూ ప్రకటించు. వేంక. పంచ. 4.370; 3. పోగొట్టు. కళా. 6.96. వి. 1. బ్రహ్మయజ్ఞం, వేదపాఠం, వేదం. భాస్క. రా. యు. 6.15; 2. విద్య. ఉ. హరి. 4.55.

చదివించు స.క్రి. 1. కట్నాలు కానుకలు పురోహితుడిచేత శుభకార్యాల్లో చెప్పించు. వేంక. పంచ. 4.370; 2. చదువచేయు, చదివేట్లుచేయు. భాగ. 7.130; 3. పలికించు. పారి. 1.108. చదివింపు వి. 1. కట్నాలు పురోహితుల చేత చదివించడం; 2. కట్నం. కానుక. చదువఁబెట్టు

న.క్రి. **1.** చదివించు. బసవ. 4పు. 339పం ; **2.** పోగొట్టు. నిరంకు. 2.116 ; కళా. 6.66 ; **చదువయ్య** వి. పండితుడు, విద్వాంసుడు. వేమన. 3.197. **చదువరి** వి. **1.** విద్యావంతుడు, పండితుడు. హరి. ఉ. 10.244 ; **2.** బట్టువాడు, వంది. సాంబ. మాన. 6. **చదువుఅంటు** అ.క్రి. చదువవచ్చు. **చదువుకొను** న. క్రి. విద్యనేర్చుకొను. **చదువుచట్టు** బండలు వి.బ.వ. చదువు సంధ్యలు. **చదువుచెప్పు** స.క్రి. బోధించు. **చదువుతొయ్యలి** వి. సరస్వతి. చిత్ర భా. 5.10. **చదువుపిట్ట** వి. చిలక, వేంక. తిర్య. 105. **చదువులజవరాలు** వి. సరస్వతి. ఉ. రా. 2.202. **చదువులదేవర** వి. బ్రహ్మ దేవుడు. అచ్చ.రా. బాల. 182. **చదువులపడతి** వి. వాణి, సరస్వతి. **చదువులపులుఁగు** వి. కీరం, చిలక. ఆం. నా. నం. తిర్య. 14. **చదువులముదుకఁడు** వి. నలువ, బ్రహ్మ. అచ్చ. రా. బాల. 67. **చదువులమ్మ** వి. సరస్వతి. కాళ. 2.71. **చదువులయ్య** వి. ఉపాధ్యాయుడు. **చదువులవెలఁది** వి. సరస్వతి. **చదువులవేలుపు** రూ. చూ. చదువులవేల్పు. వి. బ్రహ్మ. సీలా. 1.111. **చదువులొజ్జల కొప్పగించు** అ.క్రి. చదువమరచిపోవు. మను. 3.129. **చదువుసంత** వి.బ.వ. చదువు సంధ్యలు. పాండు. 3.28. **చదువుసంధ్యలు** వి.బ.వ. జ్ఞానమూ, విహిత, కార్యాచరణమూ. పాండు. 2.55. **చదువుసాములు** వి.బ.వ. చదువు సంతలు.

చద్దలించు చూ. అద్దలించు. స.క్రి. **1.** తట్టు ; **2.** కొట్టు ; **3.** లాగు ; **4.** సర్దు.

చద్ది రూ.చూ. చలిది. వి. శీతగ్రాసం, చద్దిఅన్నం. విణ. చల్లని.

చద్దిఅన్నము వి. చద్దిబువ్వ. **చద్దికివేడికివచ్చు** అ.క్రి. పొద్దున్నా మధ్యాన్నమూ వచ్చు. తాళ్ళ. సం. 11.3. **చద్దిబువ్వ** వి. శీతగ్రాసం, పర్యుషితాన్నం. చెన్న. 3.143. **చద్దిమూటయగు** అ.క్రి. అనుభవింపక తప్పనిదగు, అవసరానికి పనికివచ్చు. తాళ్ళ. సం. 8.216. **చద్దివడు (-వడు)** అ.క్రి.ఆలస్యమై మూలపడు. **చద్దివలపుబేరము** వి. వేడితగ్గిపోయిన ప్రేమ. తాళ్ళ. సం. 12.145.

చద్వించు చూ. చద్వు.

చద్వు రూ.చూ. చదువు. స. క్రి. పఠించు, పలుకు. పండి. చ. 5.350 పు.

చద్వించు స.క్రి. కట్నాలు కానుకలు మొదలైనవి సమర్పించేటప్పుడు వాటిపేర్లను ఇచ్చిపుచ్చుకొనేవారి పేర్లను చెప్పి ప్రకటించు. ద.హిం.శా. సంపు. 4. శా.సం. 975. క్రీ. శ. 1353.

చన రూ.చూ. జన. వి. **1.** చేపలగుడ్లు ఒకటిగా కలసిఉండే కోవు ; **2.** కంటి గుడ్డులోని పదార్థం ; **3.** కోడి గుడ్డులోని పాగు.

చనవరి చూ. చనవు.

చనవిచ్చు చూ. చనవు.

చనవు రూ. చనువు. వి. **1.** అర్హత, ఉచితత్వం. కు. సం. 10. 183 ; **2.** అవకాశం. హరి. పూ. 9.124 ; **3.** అధికారం, పెత్తనం, ధార్ష్ట్యం. హర. 4.67 ; **4.** పరిచయం. శృం. నై. 2.55 ; **5.** కోరిక, ప్రార్థన. జైమినీ. భా. 4.117 ; **6.** అనురాగం, ప్రేమ. మను. 3.28.

చనవరి వి. చనువుగలవాడు, ఆప్తుడు. దశా. 2.219. **చనవిచ్చు** న.క్రి. **1.** ప్రేమతోకూడిన స్వేచ్ఛనిచ్చు. పారి. 1.97; **2.** అలుసిచ్చు. **చనవుచెల్లించు** న.క్రి. ప్రియమొనర్చు. వర.రా. బాల. 161పు. 9పం. **చనవుచెల్లు** అ.క్రి. ప్రేమతోకూడిన స్వాతంత్ర్యంసాగు. ఉ. హరి. 1.69. **చనవుతీరు** అ.క్రి. కోరికతీరు. జైమినీ భా. 6.117. **చనవురాలు** వి. చనువుగల స్త్రీ, ఇష్టురాలు. రం. రా. అయోధ్య. 99పు. 5పం. **చనవులిచ్చు** స.క్రి. ప్రేమతో కూడిన స్వాతంత్ర్యమిచ్చు. పారి. 1.150. **చనవెఱుఁగు** అ.క్రి. సమయం తెలిసికొను. కు. సం. 10.182. < చనవు + ఎఱుఁగు.

చనవెఱుఁగు చూ. చనవు.

చని వి. ముళ్ళుఎక్కువగా ఉండే ఒకరకం చెట్టు (Prosopis Spicigera).

చనిక వి. మట్టితో చేసిన లోతైనపాత్ర.

చనిపోవు చూ. చను².

చను¹ రూ. చన్ను. వి. స్తనం, వక్షోజం. ధార. సదా. 1.145. సం. స్తన- ; ప్రా. థణ- ; శౌ. థణ ; పా. ధన-. < ప్రా. థణ-.

చిక్కు(జేయు[2] న.క్రి. కనుబ్రాము, చిక్కునట్లు చేయు. <చిక్కు[2]+-అ[7]+చేయు. **చిక్కట్టు**[1] రూ.చూ. చిక్కంటి. వి. తలచిక్కు తీసుకొనే పెద్దసందులుగల దువ్వెన. **చిక్కంటి** రూ. చిక్కట్టు[1], చిక్కంటు, చిక్కంటె. వి. తలచిక్కుతీను కొనే పెద్దసందులు గల దువ్వెన. ఆం.భా. 2.168. వాల్మీ. 3.85. క. సిక్కటి, సిక్కటిగె, సిక్కణిగె ; త. చిక్క ; మ. చిక్కఱుక్కి, చిక్కుక. **చిక్కంటు** రూ.చూ. చిక్కంటి. వి. తలచిక్కుతీసుకొనేదువ్వెన. చమ. 2.31. **చిక్కంటె** రూ.చూ. చిక్కంటి. వి. తలచిక్కు తీసు కొనే దువ్వెన. ఋక. 2.368. **చిక్కని**[2] విణ. **1.** దట్ట మైన, గట్టి. భార. విరా. 2.20 ; **2.** దొరకని. **చిక్కు(బట్టు** స.క్రి. **1.** దృఢంగాపట్టుకొను, గట్టిగాపట్టుకొను, గట్టిగా అంటుకొను. భార. ఆది. 6.215 ; **2.** నిరోధించు, అరికట్టు. భార.విరా. 4.69 ; **3.** నిలువుకొను. భాస్క.రా. బాల. 225, హరి. ఉ. 10.80. <చిక్కు[2]+-అ[7]+ పట్టు. **చిక్కాళ** వి. చిక్కంటి, పెంట్రుకలు చిక్కుతీసేదువ్వెన. **చిక్కించు** స.క్రి. **1.** చిక్కజేయు, తగులపడచేయు. జైమిని భా. 5.107 ; **2.** పట్టుకొను. రా.వి. 3.66. <చిక్కు[2]+-ఇంచు[3]. **చిక్కించుకొను** రూ. చిక్కుంచుకొను. స.క్రి. పొందు, లోబర్చుకొను. **చిక్కుకంపు** వి. కాళ్ళ కంపు. **చిక్కుకొండి** రూ. చిక్కుకొండు. వి. నేతలో డిజైన్లు పడటానికి కట్టిన వడిదారాలను కదిపే కుచ్చు. **చిక్కుకొండు** రూ.చూ. చిక్కుకొండి. వి. నేతలో డిజైన్లు పడటానికి కట్టిన వడిదారాలను కదిపేకుచ్చు. **చిక్కుకొను** రూ. చిక్కొను. అ.క్రి. చిక్కులోపడు. **చిక్కుగడ్డి** వి. కళ్ళం నుంచి తీసిన మట్టిగడ్డి. **చిక్కుచేయు** రూ. చిక్కు(జేయు. స.క్రి. **1.** మోసగించు ; **2.** చిక్కులుకలిగించు ; **3.** ఇబ్బందిపెట్టు. **చిక్కుజడలు** వి.బ.వ. చిక్కులుపడిన జడలు. **చిక్కుజీరు** వి. తుత్తుమురు. పి.శకు. 2.12, వి.పు. 1.139 ; విణ. **1.** జీరు వారే స్వభావంకల. పి.శకు. 3.105 ; **2.** చుట్టబడిన. ప్రబోధ. 5.32 ; **3.** పొదుగబడిన. **చిక్కుజీరుపడు** రూ.చూ. చిక్కుజీరుపడు. అ.క్రి. **1.** చిక్కుపడు ప్రభా. 5.49 ; **2.** తుత్తుమురగ ; **3.** చిక్కులుపడు. **చిక్కుజీరువడు** రూ. చిక్కుజీరుపడు. అ.క్రి. **1.** తుత్తు మురగు, నలి అగు. హరి. ఉ. 3.130 ; **2.** చిక్కుపడు ; **3.** చిక్కులుపడు. **చిక్కుంచుకొను** రూ.చూ. చిక్కించుకొను. స.క్రి. అధీనంలోకి తెచ్చుకొను. **చిక్కు(జేయు** రూ.చూ. చిక్కుచేయు. అ.క్రి. వంచించు, మోసగించు ; **2.** చిక్కు పడేట్లుచేయు. **చిక్కుతాడు** వి. పటకంఠాభరణం, సిగమోర. **చిక్కుతాలము** వి. పెక్కు మరలుండటంవల్ల తెలియనివారు తీయలేని తాళం. **చిక్కుత్రిక్కులు** వి.బ.వ. తికమకలు, మిక్కిలి చిక్కులు. సిం.ద్వా. 5.261. **చిక్కుపడు** రూ.చూ. చిక్కువడు. అ.క్రి. **1.** పట్టుపడు, దొరకు. కళా. 3.96 ; **2.** శ్రమపడు, బాధపడు ; **3.** నిరుద్ధమగు ; **4.** మెలిపడు ; **5.** లొంగు. **చిక్కుపఱుచు** రూ. చూ. చిక్కువఱుచు. స.క్రి. **1.** చిక్కు పెట్టు, బాధించు. జైమిని భా. 8.22 ; **2.** పట్టుపడజేయు, చిక్కుకొనేటట్లు చేయు. పాండు. 5.304 ; 3. మెలిపెట్టు. ఉ.రా. 4.227. **చిక్కుపాటు** వి. చిక్కుపడటం, సంకటం, ఇక్కట్టుపడటం. వేం. మా. 5.101. **చిక్కువురువు** వి. ఒకవిధమైన పురుగు. ప్రబంధ. 130. **చిక్కుబాకీలు** వి. గొంతు మీదికి వచ్చిన బాకీలు, తగాదాలో పడిన బాకీలు. రుక్మా.చ. 2.116. **చిక్కుబీగములు** వి.బ.వ. కొత్తవారు సులువుగా తీయటానికి వీలులేని తాళాలు. ఉషా. 3.106. **చిక్కురాత** వి. జిలుగురాత. **చిక్కురొక్కరుగా** క్రి.విణ. చిందరవందరగా. **చిక్కులమారి** వి. చిక్కులు పెట్టేవాడు. హంస. 5.48. **చిక్కులుగొను**

(-కొను) అ.క్రి. చిక్కుపడు. పారి. 4.18. చిక్కులుదీర్చు (-తీర్చు) స.క్రి. 1. చిక్కులువాపు, చక్కబరచు. దశా. 2.316; 2. బాధలు తొలగించు. చిక్కులుపెట్టు స.క్రి. ఇబ్బందులు పెట్టు. చిక్కులువాపు (-పాపు) స.క్రి. చిక్కు తీయు. పారి. 2.12. చిక్కువడు (-పడు) రూ. చిక్కుపడు. అ.క్రి. 1. సంకటపడు. భార. భీష్మ. 3.319; 2. చిక్కుకొను. జైమిని భా. 5.12; 3. విరుద్ధమగు. ఉ.రా. 3.216; 4. మెలిపడు. దశా. 4.67; 5. లొంగు. రా.వి. 3.65; 6. పట్టుపడు, దొరకు. ఆం.భా. 3.115. చిక్కువరస రూ. చిక్కొరస. వి.సాణ, సారవపడుగు పేకలుగా పేర్చిన ఇటిక పేర్పు. చిక్కువఱుచు రూ. చిక్కుపఱుచు. స.క్రి. బాధపెట్టు. భార.ఉద్యో. 4.226. చిక్కువాపు(-పాపు) స.క్రి. చిక్కుదీయు, చక్కబరచు. శృం.నై. 6.51. చిక్కువ్రాత వి. గొలుసు కట్టురాత. చిక్కుసీరైపోవు అ.క్రి. చెదిరిపోవు. తాళ్ల. సం. 315. చిక్కొమ్ము రూ.చూ. చిక్కుకొను. అ.క్రి. చిక్కులలోపడు. <చిక్కు^{2}+కొను. చిక్కొరస రూ.చూ. చిక్కువరస. వి. సాణ, సారవపడుగు పేకలుగా పేర్చిన ఇటిక పేర్పు. <చిక్కు^{2}+వరస. చిక్కోల వి. చిక్కంటి, తలచిక్కు తీసుకునే దువ్వెన. <చిక్కు^{2}+కోల.

చిక్కు^{3} రూ.చూ. చెక్కు^{2}. వి. ఒకదాని మధ్యవరకు మరొకటి దూర్చి పేర్చిన ఇటికరాళ్ళవరస.

చిక్కుకొట్టు రూ.చూ. చిక్కొట్టు. స.క్రి. చీచీయను.

చిక్కుడు చూ. చిక్కు^{2}. వి. ఒకనొక తీగ. ఆం. భా. 2.72 (Ougenia dalbergoides).

త. చిక్కటి. చిక్కుడుగాయ.

చిక్కుడుకాయఎసళ్ళు వి.బ.వ. సంక్రాంతి నోముకి ముత్తయిదువుల కిచ్చే ఒకరకం పాత్రలు.

చిక్కెం రూ.చూ. చిక్కము. వి. తాడుతో అల్లిన చిక్కం.

చిక్కెంతాడు రూ. సిక్కెంతాడు. వి. ఉన్నిచిక్కం బిగించిన తాడు.

చిక్కొట్టు రూ. చిక్కుకొట్టు, చీకొట్టు. స.క్రి. చీచీలను, గర్హించు. ఉ. హరి. 5.152.

చిక్కొను చూ. చిక్కు^{2}.

చిక్కొరస చూ. చిక్కు^{2}.

చిక్కోల చూ. చిక్కు^{2}.

చిక్లెంత (Chiklenta) వి. ఒకరకం మొక్కగింజలను కొందరు తింటారు (Setaria verticillata).

చిగరపువక్క వి. మేలైన వక్క. పీటివక్క.

చిగరుగోరు వి. జుట్టుముడి బిగించటాని కుపయోగించే సాధన విశేషం. మల్లా. 3.9.

చిగలం వి. కలశం బుడ్డి. దేవాలయాలమీద, మేడలమీద అలంకారానికిపెట్టే మట్టికలశం.

చిగిరాకావు వి. తెల్లని జాతి పశువు.

చిగిరికుండ రూ.చూ. చికిలికుండ. వి. వాటనట్టి, కుండలు వాడేటప్పుడు సారేపక్కన పెట్టుకొనే సీళ్ళకుండ.

చిగిరించు చూ. చిగురు^{1}.

చిగిరింత రూ. చిగిలింత. వి. 1. తృణవిశేషం, వాడిగాఉండే ఆకులు కలిగి త్వరగా పెరిగే గడ్డి. ఆము. 6.13; 2. అంటింతగడ్డి, మెట్ట నేలల్లో ఎక్కువగా మొలిచే చికిలింత గడ్డి; 3. పెడల్పుపరకలుగడ్డి; 4. పెంట్రుకలు సంస్కార రహితంగా ఉండటం.

చిగిరింతగడ్డి వి. ఒకరకం గడ్డి. చిగిరింతపదవి వి. కొద్ది కాలంలో అంతమయ్యే భోగానుభవం. చిగిరింత యైశ్వర్యము వి. చిగిరింత గడ్డిలాగ స్వల్పకాలంలో పోయే ఐశ్వర్యం.

చిగిరెపుటెముక (-ఎముక) వి. పక్క ఎముకలలోని మెత్తని భాగం.

చిగిలి వి. మెత్తగా నానిన మట్టి.

చిగిలికాఁడు రూ.చూ. చికిలికాఁడు. వి. సౌందర్యవంతుడు, అందగాడు.

చిగిలించు స.క్రి. డుల్లు, ఏకేముందు దూదిని చీపురు పుల్లలతో విదిలించి దుమ్ముదులుపు.

చిగిలింత రూ.చూ. చిగిరింత. వి. 1. ఒకరకం బీటిగడ్డి; 2. నూనె రాయక చింపిరిగా ఉన్న కేశాలు.

చిగురంచు చూ. చిగురు^{3}.

చిగురంచుదోతి చూ. చిగురు^{3}.

చిగురంచుధోతి చూ. చిగురు^{3}.

చిగురాకు చూ. చిగురు^{1}.

చిగురాకుకటారి చూ. చిగురు^{1}.

చిగురాకుఁదిండి చూ. చిగురు^{1}.

చిగురాకుంబోఁడి చూ. చిగురు^{1}.

చిగురాకుఁబోణి చూ. చిగురు^{1}.

చిగురాకుఁబోఁడి చూ. చిగురు^{1}

చిగురాకువిలుకాఁడు చూ. చిగురు^{1}.

చిగురాకువిలుతుఁడు చూ. చిగురు^{1}.

చిగురాకువిల్కాఁడు చూ. చిగురు^{1}.

చిగురాకువిల్తుఁడు చూ. చిగురు^{1}.

చిగురు^{1} రూ. ఇగురు^{1}, ఇవురు^{1}, చివురు. వి. 1. పల్లవం, కిసలయం. కు.సం. 4.89; 2. గడప, అరుగు మొ.వాటికి ముగ్గుతో పెట్టే అలంకార విశేషం; 3. దంతాల చుట్టూ ఉండే ఎర్రని, మెత్తని మాంసం; 4. గోళ్ళకింద మెత్తగా ఉండే భాగం; విణ. చిగురువంటి, లేత. భీమ. 2.128.

క. ఇగరు, చిగుర్, చిగరు, చిగురు, ఈఱు; తు. ఇగరుని, ఇగురుని, ఇగురు, చిగురు, చిగురుని, నిగురుని, తిగురుని, త్రిగుని, తిగులిని; త. ఇమిర్, ఈఱు, ఎయిఱు; మ. ఏరి, ఎకిఱు; కొ. ఇర్; కురు. చిగా, చిగి, చిగ్యార్నా;

పో.చూ. మరా. శిగి.

<మూ.ద్రా. *చిక్-.

చిగిరించు అ.క్రి. 1. పల్లవించు, చిగురుతొడుగు. ఆము. 2.35; 2. వర్ధిల్లు. ఆము. 4.228. చిగురాకు రూ. చిగురుటాకు, చివురాకు, చివురుటాకు. వి. లేతాకు, పల్లవం. నిర్వ.రా. 8.38. చిగురాకుకటారి వి. మన్మథుడు. చిగురాకుఁదిండి రూ.చూ. చివురాకుఁదిండి. వి. పికం, కోయిల. వ్యు. చిగురాకుల్ని తిండిగా కలది. చిగురాకుంబోఁడి రూ.చూ. చిగురుటాకుంబోడి. వి. సుందర స్త్రీ. వ్యు. చిగురులాగ

మనోజ్ఞమైన స్త్రీ. **చిగురాకుబోణి** రూ.చూ. చిగురుటాకుంబోఁడి. వి. చిగురువలె మనోజ్ఞురాలైన స్త్రీ, ఆడది. వసు. 2.57. **చిగురాకుబోఁడి** రూ.చూ. చిగురుటాకుంబోఁడి. వి. చిగురులాగ మనోజ్ఞమైన స్త్రీ, ఆడది. శృం.నై. 3.129. **చిగురాకువిలుకాఁడు** రూ. చిగురాకు విల్కాఁడు. వి. మన్మథుడు. శకా. 3.20. **చిగురాకువిలుతుఁడు** రూ.చూ. చిగురాకువిల్తుఁడు. వి. మన్మథుడు. **చిగురాకువిల్కాఁడు** రూ.చూ. చిగురాకువిలుకాఁడు. వి. మన్మథుడు. **చిగురాకువిల్తుఁడు** రూ. చిగురాకువిలుతుఁడు. వి. మన్మథుడు. వ్యు. చిగురు విల్లుగా కలవాడు. **చిగురుకొను** రూ.చూ. చిగురొక్కాను. అ.క్రి. **1.** చిగిరించు, చిగుర్చు, పల్లవించు. వాల్మీ. 1.41 ; **2.** అంకురించు, పుట్టు, కలుగు. చంద్రాంగ. 3.98, చెన్న. 2.196; **3.** చిగురులుగ ఉండు, ఎర్రగాఅగు ; **4.** ఉద్రేకించు, అతిశయించు ; **5.** వ్యాపించు. **చిగురుగొలుపు (-కొలుపు)** న.క్రి. చిగురెత్తించు, చిగుర్పచేయు. **చిగురుగైదువుజోదు (-కైదువుజోదు)** రూ. చూ. చివురుగైదువుజోదు. వి. చిగురు ఆయుధంగా గలవాడు, మన్మథుడు. అచ్చ.రా.యు. 64.. **చిగురుగొమ్మ (-కొమ్మ)** వి. చిగిరించిన లేతకొమ్మ. **చిగురుచు** రూ. చిగుర్చు, చివురుచు, చివుర్చు. అ.క్రి. **1.** చిగురుకాయ మొ. పుట్టు, బయలుదేరు. ఇందు. 2.38 ; **2.** పల్లవించు, చిగురొత్తు. ఆం.భా. 2.35. **3.** చిగురులాగ అగు, ఎర్రవారు, ఎర్రగా అగు. న.క్రి. అంకురింపఁజేయు, పుట్టించు, వెలయించు. దశా. 2.66. **చిగురుజొంపము** వి. చిగురుటాకుల సమూహం. భార. ద్రోణ. 5 275. **చిగురుటల్లె** వి. కురువేరుదంటనారి. <చిగురు + అల్లె. **చిగురుటాకు** రూ.చూ. చిగురాకు. వి. లేతాకు, పల్లవం. భార. ఆను. 1.50. **చిగురుటాకుంబోఁడి (-పోఁడి)** రూ. చిగురాకుంబోఁడి, చిగురాకుఁబోణి, చిగురాకుఁబోఁడి, చిగురుటాకుఁబోణి. వి. చిగురువలె మనోజ్ఞురాలైన స్త్రీ, ఆడది. శృం.నై. 3.165. **చిగురుటాకుఁబోణి** రూ.చూ. చిగురుటాకుంబోఁడి. వి. చిగురువలె మనోజ్ఞురాలైన స్త్రీ, ఆడది. వసు. 2.57. **చిగురునేల** వి. మెత్తని మన్నుకలమనరనేల. **చిగురుపచ్చ** వి. **1.** పచ్చలో లేతరంగు ; **2.** లేతచిగురు రంగు. **చిగురుపాట్ట** వి. పంటచేలలో పైరుకు గింజ ఏర్పడటానికి ముందు పొట్టయొక్క లేతస్థితి, లేతపొట్ట. కాశీ. 7.26. **చిగురుబొత్తంచు** వి. **1.** చిన్న మొగ్గల వరసలో, డిజైను పడేట్టు నేసిన ఒకరకం అంచు ; **2.** చిన్నఅంచు. **చిగురుబొత్తంచుచాపు** వి. ఒకరకం అంచు పెట్టి నేసిన రెండు పంచెలు. **చిగురుబొత్తు** వి. ధాన్యం తూర్పార బట్టినప్పుడు వచ్చే పొల్లు. **చిగురుమేపరిపుల్గు** వి. పికం, కోయిల. నమిూర. 3.19. **చిగురుంబోఁడి** రూ.చూ. చిగురుఁబోఁడి. వి. చిగురువలె మనోజ్ఞమైన ఆడది, స్త్రీ. భీమ. 3.6. **చిగురుఁబోఁడి** రూ. చిగురుంబోఁడి, చిగురుఁబోణి, చివురుఁబోఁడి, చివురుఁబోణి. వి. చిగురువలె మనోజ్ఞురాలైన స్త్రీ, ఆడది. భార.ఆను. 5.167, నిర్వ.రా. 2.128. **చిగురుఁబోణి** రూ.చూ. చిగురుఁబోఁడి. వి. చిగురులాగ మనోజ్ఞమైన స్త్రీ, ఆడది. శృం.నై. 3.195. **చిగురురంగు** రూ. చివురురంగు. వి. **1.** నలుపులో ఎరుపువన్నె కలిసింది ; **2.** లేత చిగురురంగు. **చిగురులమేపరి** వి. కోయిల, పికం. చంపూ. రా. 3.69. **చిగురులొత్తు** అ.క్రి. **1.** చిగుర్చు, పల్లవించు. భార. శాంతి. 5.542 ; **2.** అంకురించు, మొలకెత్తు; పుట్టు, కలుగు ; **3.** వికాశంపొందు ; **4.** అతిశయించు, **5.** అనురక్తమగు. **చిగురులోచేగయగు** అ.క్రి. మొలకలోనే చేవదేరు, సారవంతమగు. తాళ్ల.నం. 8.165. **చిగురువిలుకాఁడు** రూ. చిగురువిల్కాఁడు, చివురువిలుకాఁడు, చివురువిల్కాఁడు. వి. చిగురు విల్లుగా గలవాడు, మన్మథుడు. శకా. 3.20, అచ్చ.రా.అయోధ్య. 40. **చిగురువిల్కాఁడు** రూ.చూ. చిగురువిలుకాఁడు. వి. చిగురు విల్లుగా గలవాడు, మన్మథుడు. పెశకుం. 1.62. **చిగురువిలుతుఁడు** రూ. చిగురువిల్తుఁడు, చివురువిలుతుఁడు, చివురువిల్తుఁడు. వి. మన్మథుడు. వ్యు. చిగురు విల్లుగా కలవాఁడు. **చిగురువిల్తుఁడు** రూ.చూ. చిగురువిలుతుఁడు. వి. మన్మథుడు. **చిగురువిల్లు** వి. మన్మథుని (మూడో) వింటి నారి. **చిగురెక్కు** అ.క్రి. వాసికెక్కు. ద్వి.భల్లా. 2.24 వ. <చిగురు[1] + ఎక్కు. **చిగురొత్తు** రూ. చివురొత్తు. అ.క్రి. **1.** అంకురించు, మొలకెత్తు, పుట్టు, కలుగు. భార.ద్రోణ. 1.55 ; **2.** అనురక్తమగు. ఇందు. 3.102 ; **3.** చిగుర్చు, పల్లవించు ; **4.** అతిశయించు ; **5.** వికానంపొందు. **చిగుర్కొను** రూ. చిగురుకొను. అ.క్రి. **1.** ఉద్రేకించు, అతిశయించు. ఆము. 1.82 ; **2.** వ్యాపించు, ప్రసరించు. ఇందు. 5.182 ; **3.** అంకురించు, పుట్టు, కలుగు. దశా. 7.15 ; **4.** చిగురులాగ ఉండు, ఎర్రగా అగు. గంధ. 160 ; **5.** చిగురించు, చిగుర్చు, పల్లవించు. **చిగుర్చు** రూ.చూ. చిగురుచు. అ.క్రి. **1.** ఎర్రనగు. జైమిని భా. 4.101 ; **2.** పల్లవించు.

చిగురు[2] వి. వృక్షవిశేషం. మను. 1.50, వసు. 3.173. చింతాకువంటి ఆకులుగల బొండుమాను కలిగిన మునగచెట్టు వంటి చెట్టు.

సం. శిగ్రు-, శిగ్రుక-. వృక్షవిశేషం ; ప్రా. సిగ్గో ; పా. సిగ్గు.

<సం. శిగ్రు-.

చిగురు[3] విణ. చివర. వి. మట్టిపాత్రల అంచు, ఇటికకు అతుకున్న మట్టి పెళుసు.

చిగురంచు వి. కడంచు, బట్ట చివర వదిలిన సన్నటి అంచు. <చిగురు[3] + అంచు. **చిగురంచుధోతి** రూ.చూ. చిగురంచుధోతి. వి. చివర సన్నటి అంచు పెట్టి నేసిన అంచు. **చిగురంచుధోతి** రూ. చిగురంచుదోతి. వి. చివర సన్నటి అంచు పెట్టి నేసిన అంచు. **చిగురుజమంర్లు** రూ.చూ. చిగురుజముళ్ళు. వి. కడజముళ్ళు, అంచులో చిట్టచివరివైపు నేతకు వాడే జమిలిపోగులు. **చిగురుజముళ్ళు** రూ. చిగురుజమంర్లు. వి. కడజముళ్ళు, అంచులో చిట్టచివరివైపు నేతకు వాడే జమిలిపోగులు. **చిగురుబొద్దంచు** వి. చివర కొంత వదిలి, పైన పట్టె మాదిరిగా నేసిన అంచు. <చిగురు బొద్దు + అంచు.

చిగురెక్కు చూ. చిగురు[1].

చిగురొత్తు చూ. చిగురు[1].

చిగుర్కొను చూ. చిగురు[1].

చిగుర్చు చూ. చిగురు[1].

చింక[1] వి. **1.** తుషయుక్తమైన స్వల్ప ధాన్యం. ఆం.భా. 2.238; **2.** రెల్లలో ఉండే జొన్నలు; **3.** పలుకులేని గింజ; **4.** కంకి పట్టువదలని గింజలు.

చింక[2] రూ. చింకు. వి. చిన్నకాలవ, బోదెకాలవ.

కొడ. చిర్గొఱ్. చినుకులుగా వర్షం పడు; త. చిలుచిలు. నెమ్మదిగా వర్షం పడటం; చిలు-నీర్. ఆకుల నుండి వర్షపు చినుకులు కారటం; చిలుంపు. బయటకి ప్రవహించటం, వేగంతో బయటకు పోవటం; గోం. సిల్క. చిన్ననది; పర్జి. చిల్వా. చిన్నపరు; కొలా. సిల్క. ఏరు; నా. శిల్క. చిన్న ఏరు, నది.

చింకకాయ వి. **1.** చింతకాయ; **2.** గానుగ దూలానికి చివర బిగించే 'S' ఆకారం ఇనప కొక్కెం.

చింకబాతు వి. బూడిద రంగు బాతు.

చింకబెల్లించి వి. పెద్ద కరీటిగాడు (The Indian Grey Shrike, Lamins Lahtora).

చింకలిక్క రూ.చూ. చింకిలీకము. వి. ఎర్రని ముఖంగల కోతి.

చింకలు వి.బ.వ. పొట్టుతో ఉన్న అపరాలు.

చింకిపోవు రూ. చీకిపోవు. అ.క్రి. చివికిపోవు, చీకిపోవు.

చింకిబొంత వి. చిరుగు గుడ్డల్తో కుట్టిన దళసరి పక్క.

చింకిలీకము రూ. చింకలిక్క. వి. ఎర్రని ముఖంగల కోతి. యయా. 2.51.

సం. శ్వింక-.

చింకు రూ.చూ. చింక[2]. వి. చిన్న కాలవ.

చింగితము వి. చేపలు పట్టే సాధనం.

చింగిబింగియాడు అ.క్రి. ఎగిసిపడు.

చింగిలిమాగిలి వి. గందరగోళం.

చింగు రూ. చుంగు. వి. వస్త్రం కుచ్చె, రింగు, కుచ్చె వంటి మడత, తలపాగ చివరి అంచు. ఆం.భా. 2.153.

చింగులువాటు (-పాటు) అ.క్రి. మడతలుగా ఉండు. యయా. 4.100.

చింగుడు రూ. చుంగుడి. విణ. చిన్న, స్వల్పమైన. వి. పెద్ద మొత్తంలో చిన్న సంఖ్య.

చింగురు వి. నల్లరెంగ చెట్టు, శీకరేణి.

చింగోటి వి. ఆయుధ విశేషం, చికటారి, చిన్న కత్తి.

చిచ్చమ్ము చూ. చిచ్చు.

చిచ్చర రూ.చూ. చిచ్చఱ. వి. నిప్పు.

చిచ్చరకంటి రూ.చూ. చిచ్చఱకంటి. వి. శివుడు.

చిచ్చఱ రూ. చిచ్చర, చిచ్చుర, చిచ్చుఱ. వి. అగ్ని, నిప్పు. భాగ. 8.246. విణ. అగ్నిమయమైన.

చిచ్చఱకంటి రూ. చిచ్చరకంటి, చిచ్చుఱకంటి. వి. అగ్నినేత్రుడు, శివుడు. రామాభ్యు. 7.180. చిచ్చఱకంటి దేవర వి. శివుడు. నీలా. 1.60. వ్యు. అగ్నికన్నులుగా కల దేవుడు. చిచ్చఱకను రూ.చూ. చిచ్చఱకన్ను. వి. శివుని మూడో నేత్రం, అగ్నినేత్రం, చిచ్చుకన్ను. భార. భీష్మ. 3.30. చిచ్చఱకనుదేవర వి. శివుడు, అగ్నినేత్రుడు. దశా. 2.17. చిచ్చఱకన్ను రూ. చిచ్చఱకను, చిచ్చుఱకను, చిచ్చుఱకన్ను. వి. శివుని మూడో నేత్రం, అగ్నినేత్రం, చిచ్చుకన్ను. భార. భీష్మ. 3.30. చిచ్చఱకోల వి. ఆగ్నేయాస్త్రం. రాజ. చ. 3.85. చిచ్చఱతూపు వి. ఆగ్నేయాస్త్రం. పారి. 5.3. చిచ్చఱపిడుగు రూ. చిచ్చుఱపిడుగు. వి. అగ్గిపిడుగు. భార. విరా. 5.143. చిచ్చఱమ్ము రూ. చిచ్చుఱమ్ము. వి. ఆగ్నేయాస్త్రం. భాస్క. రా. సుందర. 52. <చిచ్చఱ+అమ్ము.

చిచ్చి రూ. చిచ్చీ[2]. అవ్య. శిశువులు నిద్రపోవడానికి పాడే జోలపాటలో ఉపయోగించే మాట, పీడ పరిహారార్థం చెప్పబడే మాట.

చిచ్చికొట్టు స.క్రి. జోకొట్టు, బుజ్జగించు.

చిచ్చిబుడ్డి రూ.చూ. చిచ్చుబుడ్డి. వి. ఒక విధమైన బాణాసంచా.

చిచ్చీ[1] అవ్య. ధిగర్థకం. కవిజనా. అవ. 4.

చిచ్చీ[2] రూ.చూ. చిచ్చి. అవ్య. శిశువులు నిద్రపోవటానికి పాడే జోలపాటలో ఉపయోగించే మాట.

చిచ్చు వి. **1.** అగ్ని, నిప్పు. భార. ఆరణ్య. 2.126; **2.** తాపం, ఉడుకు. భార. ఉద్యో. 3.117.

సం. శుచి-. అగ్ని, నిప్పు; ప్రా. చిచ్చి.

క. చిచ్చు, కిచ్చు, కిర్చు. నిప్పు; కొడ. తిత్తు. కిత్తు, కిచ్చు, కిచ్చి, కిచ్చె; త. కిచ్చు; తొ. తిత్, కిచ్; గోం. కిస్; కొండ. సిసు; కుయి. సిసొవడి, కువి. హిచూ, హిజ్జు; పర్జి. కిచ్; కొలా. కిస్; నా. కిచ్చ్; ఒల్లా. కిస్, కిచ్చు; కురు. చిచ్; మాల్తో. చిచు.

<ప్రా. చిచ్చీ.

చిచ్చమ్ము రూ. చిచ్చుటమ్ము. వి. ఆగ్నేయాస్త్రం. <చిచ్చు+అమ్ము. చిచ్చుకన్ను వి. అగ్నినేత్రం, శివుని మూడో కన్ను. వీర. 2.107. చిచ్చుచీర(గట్టు (-కట్టు) స.క్రి. స్వనాశనకరమైన పనిచేయు. మార్క. 151. చిచ్చుటమ్ము రూ.చూ. చిచ్చమ్ము. వి. ఆగ్నేయాస్త్రం. చిచ్చుపిడుగు వి. అగ్గిపిడుగు, నిప్పుపిడుగు. ప్రబంధ. 794. చిచ్చుపెట్టు స.క్రి. **1.** నిప్పుపెట్టు; **2.** చాడీలు చెప్పు. చిచ్చుబిరుసు వి. చిచ్చుబుడ్డి, బొంగరం ఆకారంలో మూతి చిన్నదిగా పొడుగ్గా పైన రంధ్రం పెట్టి లోపల బోలుగా ఉండేట్లు చేసిన మట్టి బుడ్డి. చిచ్చుబుడ్డి రూ. చిచ్చిబుడ్డి, చించుబుడ్డి, చుచ్చుబుడ్డి, చుంచాబుడ్డి, చుంచిబుడ్డి, చుంచుబుడ్డి, సిచ్చుబుడ్డి. వి. ఒక విధమైన బాణసంచు, చిచ్చుబిరుసు, దీపాలమాళబుడ్డి, పూలబాణాలు, బిరుసుబుడ్డి, బురుసు, మందుకాయ, మందుబుడ్డి. చిచ్చుఱుకు అ.క్రి. **1.** అగ్నిప్రవేశం చేయు. కాశీ. 2.86; **2.** సహగమనంచేయు. రుక్మాం. 4.94. <చిచ్చు+ఉఱుకు చిచ్చులేకచిముడు అ.క్రి. **1.** కారణం లేకుండ తుళ్ళిపడు; **2.** మండిపడు. ప్రభా. 1.134. చిచ్చొడి(గట్టు స.క్రి. స్వనాశనకరమైన పనిచేయు. భార. ఉద్యో. 3.118. <చిచ్చు+ఒడిన్+కట్టు. చించుబుడ్డి రూ.చూ. చిచ్చుబుడ్డి. వి. ఒక విధమైన బాణసంచు, చిచ్చుబిరుసు, దీపాలమాళ బుడ్డి, పూలబాణాలు, బిరుసుబుడ్డి, బురుసు, మందుకాయ, మందుబుడ్డి.

చిచ్చుర రూ.చూ. చిచ్చుఱ. వి. నిప్పు.

చిచ్చుఱ రూ.చూ. చిచ్చఱ. వి. అగ్ని, నిప్పు. భీమ. 3.25 ; విణ. అగ్నిమయమైన.

చిచ్చుఱకంటి రూ.చూ. చిచ్చఱకంటి. వి. శివుడు.

చిచ్చుఱకను రూ.చూ. చిచ్చఱకన్ను. వి. శివుని మూడో నేత్రం, అగ్ననేత్రం, చిచ్చుకన్ను. భార. భీష్మ. 3.30.

చిచ్చుఱకన్ను రూ.చూ. చిచ్చఱకన్ను. వి. శివుని మూడో కన్ను, అగ్ననేత్రం, చిచ్చుకన్ను. చంద్ర. 2.75.

చిచ్చుఱపిడుగు రూ.చూ. చిచ్చఱపిడుగు. వి. **1.** అగ్గిపిడుగు. భార. విరా. 4.83, 5.143 ; **2.** నిప్పుగక్కు పిడుగు.

చిచ్చుఱమ్మ రూ.చూ. చిచ్చఱమ్మ. వి. ఆగ్నేయాస్త్రం. < చిచ్చుఱ + అమ్మ.

చిచ్చొడి(గట్టు చూ. చిచ్చు.

చించ రూ.చూ. చింత. వి. చింతచెట్టు.

చించలము వి. **1.** ఒకానొక ఓషధి ; **2.** ఎర్ర తోటకూర.

చించాకల వి. చెంచలి కూర.

చించిచిందఱేగు చూ. చించు[1].

చించిప్ప వి. చిప్ప, సన్నని అంచుతో కొంచెం లోతుగా ఉండే మట్టి కంచం.

చించు[1] చూ. చినుగు. స.క్రి. **1.** సంహరించు, చంపు. భార. ద్రోణ. 5.285 ; **2.** చీల్చు, విదారించు, భేదించు. శృం. నై. 1.80 ; **3.** పగలగొట్టు. శివరా. 1.97 ; **4** నరుకు, ఖండించు. రాజ.వి. 3.61 ; **5.** విరియగొట్టు, పోగొట్టు. పాండు. 4.126 ; **6.** చిరిగేటట్లు చేయు.

చించిచిందఱేగు స.క్రి. చించి చెండాడు. రుక్మాం. 3.10.

చించుకొను స.క్రి. చీరుకొను, ముక్కలు చేసుకొను.

చించు[2] వి. అంచు, ఒరం.

చించుబుడ్డి చూ. చిచ్చు.

చిటకము రూ.చూ. చిట్టకము. వి. వేడుక, ఒయ్యారం.

చిటచిట వి. **1.** దీపం, కాగిన నూనె మొదలగునవి నీటిబొట్లు పడినప్పుడయ్యే ధ్వనికి అనుకరణం. ఆము. 5.60 ; **2.** బ్వాలలు లేచేటప్పుడూ, చెట్లూ కాయలు మొదలగునవి కాలేటప్పుడూ అయ్యే ధ్వనికి అనుకరణం. నమోర. 1.168, రా.వి. 5.98 ; **3.** మిణుగురులు చెదరటం మొ. వాటిలో అయ్యే ధ్వనికి అనుకరణం. రాజవా. 5.17. ఉ.రా. 3.342.

క. చిటుచిటు. కాగిన నూనెలో నీళ్ళు పడినప్పుడయ్యే ధ్వనికి అనుకరణం ; చిఱుచిఱు. మండేటప్పుడు, పేలేటప్పుడు అయ్యే ధ్వనికి అనుకరణం ; తు. చిటిచిటి. పేలటంలో అయ్యే ధ్వనికి అనుకరణం ; త. చిటుచిటుప్పు. చెమ్మకలిగిన వత్తి కాలేటప్పుడు చేసే ధ్వని.

చిటచిటలాడు అ.క్రి. **1.** మండి పడు, మిక్కిలి కోపగించు. పారి. 3.32 ; **2.** చిటచిటమను. < చిటచిట + - లు + ఆడు. చిటచిటమను అ.క్రి. చిటచిటలాడు, మండిపడు. < చిటచిట + అను. చిటచిటమండు వి. మండటంలోని అనుకరణం. చిటచిటలు వి.బ.వ. చిటచిట మనటం, చిరాకు, వేడి, మంట.

చిటపటా వి. ఒక రకం టపాసు.

చిటపెట వి. తాళాన్ని తెలపడానికి పీట పక్క తీగలు మీటినపుడు కలిగే ధ్వనికి అనుకరణం. వైజ. 1.118.

చిటపొట రూ. చిటబొట. వి. **1.** ప్రణయకోపం, పొలయలుక. శృం.నై. 8.42 ; **2.** చినుకులు, కాయలు మొ. వి. పడటంతో అయ్యేధ్వనికి అనుకరణం. ద్వి. హరిశ్చ. పూ. 2236 పం ; **3.** ఆకులు తినటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. ఆము. 4.115. **4.** ఈర్ష్యచే కలిగే స్త్రీ కోపం ; **5.** కోపం.

చిటపొటవోపు(-పోవు) అ. క్రి. చిటచిటలాడు. క్రీడా. 244.

చిటబొట రూ. చూ. చిటపొట. వి. చినుకులు పడటంలోని ధ్వన్యనుకరణం కళా. 4.90.

చిటమట వి. పొదగా పెరిగే చెట్టు (Gardenia gummifera).

చిటారము వి. సొంపు, ఒయ్యారం.

చిటారించు అ.క్రి. కోపించు, మండిపడు.

చిటాలు వి. **1.** కత్తిని రుళిపించడంలో అయ్యే ధ్వనికి అనుకరణం. అచ్చ. రా. యు. 364 ; **2.** చిటపట ధ్వనికి అనుకరణం.

చిటాలుచిటాలు వి. చిటాలు శబ్దపు ఆమ్రేడిత రూపం. ధ్వన్యను. చిటాలుమోకు రూ. చూ. చెటాల్‌మోకు. వి. ఈరదాడు.

చిటి రూ. చిట్టి[1]. విణ. **1.** చిన్న. శృం. నై. 1.22, భక. 2.396 ; **2.** సుందరమైన, మనోజ్ఞమైన అచ్చ.రా. ఆరణ్య. 32 ; **3.** సన్ననైన.

క. చిటి ; త. చిట్టి.

చిటికాడు వి. **1.** చిన్న వయసులోగల సేవకుడు, పిల్లబంటు. రాజవా. 3.55 ; **2.** పొట్టిగా ఉండటంచేత కుక్కకియ్యబడినపేరు. చిటిగార వి. చిన్నగార, చిన్నజాతి ఇంగుది మొక్క. హంస. 4.9. చిటిగుమ్మడి వి. ఒక రకంగుమ్మడి. చిటిగొట్టె వి. చిన్నజాతి గొట్టె చెట్టు. హంస. 4.11. చిటిగొఱుకు(-కొఱుకు) వి. చిరుతిండి. చిటిచాప వి. పట్టులాగ మెత్తగా ఉండే జమ్ముతో అల్లిన చాప. రసిక. 1.61. చిటితాళము వి. వాయించడానికుపయోగించే చిన్న తాళం, కర్రతోచేసిన తాళం. ఆము. 6.6. చిటిపొటి రూ.చూ. చిటిపొట్టి. విణ. అల్పమైన, అత్యల్పమైన. చిటిపొట్టి రూ. చిటిపొటి. విణ. అల్పమైన, క్షుద్రమైన. చిటిబొట్టు రూ. చిట్టిబొట్టు, వి. **1.** చిన్నబొట్టు. ముత్తైదువలు అక్షింతలు మొ. వాటితో దరించే చిన్నబొట్టు. కాశీ. 3.212 ; **2.** దృష్టిదోష పరిహారార్థం పెట్టేచిన్న బొట్టు. రాజ. చ. 2.114. చిటిబొద్దు వి. స్త్రీలు కాలి చిటికెనవేలుకు పెట్టుకొనే అలంకారం. ఆం.భా. 2.151. చిటిముత్తెములు రూ.చూ. చిట్టిముత్యాలు. వి.బ.వ. ఒకజాతి సన్నధాన్యం. చిటిముత్యాలు రూ.చూ. చిట్టిముత్యాలు. వి.బ.వ. పొట్టిగా సన్నంగా ఉండే ఒకరకం ధాన్యం. చిటిమూరతాడు రూ. చిటిమూరుతాడు, చిట్టిమూరతాడు,చిట్టిమోరతాడు. వి. చిక్కుతాడు, పశువుల్ని లొంగతీసుకోటానికి మూతికి కట్టేతాడు. చిటిమూరతాడు రూ.చూ. చిట్టిమూరతాడు. వి. పశువుల్ని లొంగదీసుకోటానికి మూతికి కట్టేతాడు. చిటిలింగడు వి. కుక్క. వ్యు. చిన్నలింగంలా

ఉండటంచేత కుక్కుకియ్యబడ్డపేరు. చిటిత్రేలు రూ. చిటికెన త్రేలు. వి. కనిష్ఠిక, చిన్నవేలు. ఆము. 6.80.

చిటిక రూ. చిటికె, చిటుకు, చిటుక్కు, చిట్కు, చిట్కె. వి. 1. చేతినడిమి వేలును బొటన వేలుతో చేర్చి చేసే ధ్వని. ప్రభు. 10.67. పు. 7పం. వేంక. పంచ. 2.192; 2. చిటిక వేసేటంతటి కాలం, త్రుటికాలం, అత్యల్పకాలం. ఆం. భా. 3.30.

క. చిటుకు, చిటుకు, చిటుంకు. చేతివేళ్ళ శబ్దం : చిటికె, చిటుకి, చిటుకె. బొటనవేలు నడిమి వేలుతో చేసిన శబ్దం; కొడ. చెడి(చెడివ్-, చెడిజ్జ్-). చిటచిట మనేధ్వనితో దానంతట అది పగలటం; తు. చిటుకు, చిటికి, చిట్కు. వేళ్ళశబ్దం. చిటిచిటి. ఫెళఫెళ మనే శబ్దం.

పో.చూ. సం. ఛోటికా. చిటిక్; మరా. చిట్కి, చుటికి, చుటిక్కి, చుటిక్కి.

చిటికరించు అ.క్రి. చిటిక వేయు. క. చిటింకిసు. చిటిక వేయు; త. చిటిచిటుప్పు; మాల్తో. చొడ్రె. **చిటికరింత** చూ. చిటికరించు. వి. 1. త్రుటికాలం. ఆం. భా. 3.30; 2. చిటిక. **చిటికరింపు** వి. చిటిక, చిట్టమిడి. **చిటికలపందిరి వేయు** న.క్రి. మాటలతో మభ్యపెట్టు. **చిటికలాట** వి. బాల్య క్రీడ. **చిటికలిడు** రూ.చూ. చిటికెలిడు. అ.క్రి. చిటికలు వేయు. చిటిక + -లు + ఇడు. **చిటికలో** క్రి. విణ. ద్రు. శీఘ్రముగా. **చిటికవేయు** అ.క్రి. బొటనవేలూ, నడిమివేలూ చేర్చి జార్చి చిటుక్కని శబ్దం కలిగించు. హంస. 3.216.

చిటికన రూ. చూ. చిటికెన. వి. కనిష్ఠిక, చిన్నవేలు. **చిటికనబొద్దులు** రూ. చిటికెనబొద్దులు. వి.బ.వ. కాలిచిటికెన వేలినగలు. **చిటికనత్రేలు** వి. చిన్నవేలు. ద్వి. పరమ. 7.547పు. **చిటికల రౌతు** వి. చిన్నపాత్రల్ని సర్వేరాయి. **చిటికాలు** వి. కాలుసాచి నడవలేని పశువ్యాధి, మంద గుది, ఈ వ్యాధిఉన్న పశువు నడుస్తుంటే చిటిక వేసిన చప్పుడు బొతుంది. <చిటిక + కాలు.

చిటికాయించు స. క్రి. తొలగించు.

చిటికాలు చూ. చిటిక.

చిటికి చూ. చిటిక. వి. చిట్టిగర్ర.

చిటికిచీర రూ.చూ. చిటికెచీర. వి. కొన్నిచోట్ల అద్దకం ఉండి కొన్ని చోట్ల తెల్లగా ఉన్ననూలుతో నేసినచీర.

చిటికీ వి. చిన్న సైజు కూరసట్టిలాగ ఉండేమట్టిపాత్ర.

చిటికె రూ.చూ. చిటిక. వి. 1. చేతినడిమి వేలును బొటన వేలుతో చేర్చి చేసేధ్వని. ఘటికా. 2.116; 2. బాలక్రీడా విశేషం. హంస. 3.146.

చిటికెఅద్దకం వి. ఒకరకం అద్దకం. **చిటికెకట్టు** వి. చుక్కకట్టు, నూలుకురంగు అద్దేటప్పుడు కొన్నిచోట్లరంగు పట్టకుండా ఉండేటట్లు కట్టేకట్టు. **చిటికెచీర** రూ. చిటికిచీర, సిటికెసీర, సిట్కెసీర. వి. అక్కడక్కడ రంగు అద్దిన నూలుతో నేసినచీర. **చిటికెపని** చూ. చిటుకునేత. వి. నూలు చిలపకు కొన్నిచోట్ల రంగు అంటకుండా ఉండేట్టు, డిజైను లెక్కప్రకారం, కట్టుకట్టి రంగులో ముంచిన నూలుతో నేసిననేత. **చిటికెపీట** వి. చిటికె అద్దకానికి వాడేనూలు తోడే కొయ్యపనిముట్టు. **చిటికెపేక** వి. చిటికినేతలో అడ్డానికి వాడేనూలు చీలప. **చిటికెమూకంచు** వి. చిటికెనేతలో నేసిన ఒకరకం అంచు. **చిటికెలరోగం** వి. పొగాకు తెగులు. **చిటికెలవాడు** వి. వీథుల్లో తిరుగుతూ చిల్లర వస్తువులమ్మేవాడు. **చిటికెలిడు** రూ. చిటికలిడు. అ.క్రి. చిటికెలువేయు. <చిటికె + -లు + ఇడు. **చిటికెలు** వి.బ.వ. ఒకరకమైన పిండివంట.

చిటికెన రూ. చిటికన. వి. కనిష్ఠిక, చిన్నవేలు. భార. ఆను. 4.118, కాశీ. 5.205.

చిటికెనబొద్దులు రూ.చూ. చిటికన బొద్దులు. వి. కాలి చిటికెన వేళ్ళకు ఉంచుకొనే అలంకార విశేషం. **చిటికెనవట్టు** (-పట్టు) స.క్రి. పాణిగ్రహణం చేయు. భోజ. 4.223. **చిటికెనత్రేలికెక్కు** అ.క్రి. ప్రథమ గణ్యుడగు. **చిటికెనత్రేలు** రూ.చూ. చిటిత్రేలు. వి. కనిష్ఠిక, కాలు చేతులకుండే చిన్న వేలు. విజ్ఞా.ఆచా. 51, ఆం.భా. 2.140.

చిటిగాడు వి. గమళ్ళవాడు. ఈండ్రవాడు.

చిటిగిలు అ.క్రి. చీలు, చిట్లు.

చిటిముటి వి. వృక్ష విశేషం. కాళ. 3.69.

చిటిముడి వి. ఎత్తు, మోసం, వంచన.

చిటిలించు చూ. చిటులు.

చిటిలిపడు చూ. చిటులు.

చిటిలు రూ.చూ. చిటులు. అ.క్రి. చీలు. పగులు.

చిటుకను చూ. చిటుకు.

చిటుకు రూ.చూ. చిటిక. వి. 1. అల్పధ్వనికి అనుకరణం. విప్ర. 4.57; 2. చేతిమధ్య వేలును బొటనవేలు తో చేర్చి చేసేధ్వని. అ.క్రి. చిటికలు వేయు. ఆం. భా. 3.138.

చిటుకను రూ. చిటుకుమను, చిటుక్కను, చిటుక్కుమను. న.క్రి. ఏమాత్రమేని మాటఅను. క్రీడా. 230. అ.క్రి. ఏమాత్రమేని చప్పుడగు. <చిటుకు + అను. **చిటుకునేత** చూ. చిటికెపని. వి. నూలు చిలపకు కొన్ని చోట్ల రంగు అంటకుండా ఉండేట్టు డిజైన్ లెక్కప్రకారం కట్టి రంగులో ముంచిన నూలుతో నేసిన నేత. **చిటుకుపాటుకు** వి. వానవెలిసిన తర్వాత చెట్లు మొ. వాటినుంచి నీళ్ళు పడేటప్పుడు కలిగే ధ్వనికి అనుకరణం. **చిటుకుపాటుకుమను** స.క్రి. పలుకు. **చిటుకుమను** రూ.చూ. చిటుకను. అ.క్రి. ఏమాత్రమేని చప్పుడగు. స.క్రి. ఏమాత్రమేని మాటఅను. <చిటుకు + అను. **చిటుకురను** అ.క్రి. చిటుక్కుమను. <చిటుకు + అను. **చిటుకులాడి** రూ. చిట్కులాడి. వి. మిటుకులాడి, వగలాడి.

చిటుక్కను చూ. చిటుక్కు.

చిటుక్కు రూ.చూ. చిటిక. వి. అల్పధ్వనికి అనుకరణం.

చిటుక్కను రూ.చూ. చిటుకను. అ.క్రి. ఏమాత్రమైనా చప్పుడగు. హరి. ఉ. 5.20; స.క్రి. ఏమాత్రమైనా మాట అను. **చిటుక్కుమను** రూ. చూ. చిటుకను. అ. క్రి. 1. ఏమాత్రమేని చప్పుడగు. సారంగ. 3.7; 2. పగిలిపోవు; స.క్రి. ఏమాత్రమేని మాట అను. భోజ. 6.142.

చిటులు రూ. చిటిలు, చిట్లు. అ.క్రి. 1. పగులు, బీటలువారు.

భీమ. 4.61 ; **2.** చెదరు. శివరా. 1.96 ; **3.** మిక్కిలి. కోపించు ; వి. వృత్తాంతం, సమాచారం.

క. సిడిలో. నాలుగుపక్కలకు చెదరు, వదులగు : సిటిలో. శబ్దానుకరణం ; చిట్లిను ; పర్జి. సిట్ట్. చెదరు, కోయు.

<మూ.ద్రా.* చిట్-.

చిటిలించు రూ. చిట్లించు. స.క్రి. **1.** చెదరజేయు, విచ్ఛేపించు. ఆము. 1.70 ; **2.** చిటులజేయు, చెడగొట్టు, పోగొట్టు. చంద్రాంగ. 3.83 ; **3.** విరుచు, ముడతలుపడజేయు. వేంక.మా. 1.230. క. చిట్లిను. పగులు, విరిగిపోవు, పేలిపోవు ; పర్జి. చిట్ట్. కోయు, చెదరు ; గ. ఒల్లా. సిట్. చిటిలిపడు అ.క్రి. **1.** (కోపంచే) ఎగిరిపడు. భాస్క.రా. ఆరణ్య. 1.266 ; **2.** చెదరిపడు, విక్షిప్తమగు. చంపూ.రా. 3.25. **చిటులుచు** రూ. చిట్లుచు. స.క్రి. **1.** పోగొట్టు. కకుత్స్థ. 1.173 ; **2.** చెడగొట్టు ; **3.** చిట్లజేయు.

చిటేలుమోకు రూ.చూ. చెటాల్‌మోకు. వి. ఈరదాడు.

చిట్కా[1] విణ. చిన్న. వి. ఉపాయం, ఎత్తు.

మరా. చిటూక్. చిన్న, నీచమైన.

<మరా. చిటూక్.

చిట్కా[2] వి. నూలులెక్క, లడీలో డబ్బయ్యోవంతునూలు.

చిట్కు రూ.చూ. చిటిక. వి. **1.** చిన్నచప్పుడు ; **2.** పావలా.

చిట్కులాడి రూ.చూ. చిటుకులాడి. వి. వగలాడి, సరసురాలు.

చిట్టె రూ.చూ. చిటిక. వి. **1.** చేతినడిమివేలిని బొటనలువేలుతో చేర్చి చేసేధ్వని. హంస. 3.216 ; **2.** బాలక్రీడావిశేషం.

చిట్ట[1] వి. చిటిక. హర. 1.4.

సం. చేష్టా. నడవడి, పని.

చిట్టమిడి వి. చిటికవేయటం, అంగుళిస్ఫోటనం. హర. 1.3. **చిట్టమిడుచు** అ.క్రి. చిటికవేయు. హర. 1.7. **చిట్టలుమిడుచు** అ.క్రి. చిటికవేయు. దశకు.4.48.

చిట్ట[2] వి. చిట్టిపొద, చిన్నపొద. మను. 4.37.

చిట్టతుమికి వి. రావణవృక్షం, ఒకజాతితుమికి.

చిట్ట[3] వి. పనసలోని వాక్యాలక్రమం, జ్ఞప్తికి చేర్చబడినదానిలోని పదాలవరస.

సం. శిష్ట-. ఉపదిష్టం ; ప్రా. సిట్ఠ-. కథితం, ఉక్తం ఉపదిష్టం.

<ప్రా. సిట్ట-.

చిట్ట[4] వి. కల్పితం, పురుషోత్తమకవీయము. 50.

సం. సృష్ట-. నృష్టించబడ్డది ; ప్రా. సిట్ఠ-.

<ప్రా. సిట్ట-.

చిట్ట[5] వి. ఆశ్చర్యం, అద్భుతం. పండి.చ. 5.398, నిర్వ.రా. 7.99.

సం. చిత్ర-. చిత్రం, విస్మయం; ప్రా. చిత్త-.; అ.మా. చిత్తం ; పో.చూ. సం. చేష్టా. పని.

<ప్రా. చిత్త-.

చిట్టలు వి.బ.వ. ఆశ్చర్యకరమైన, అద్భుతమైన. నిర్వ. రా. 7.99, భార. ఆరణ్య. 5.223.

చిట్ట[6] వి. చైత్రమాసం.

సం. చైత్ర-. నెలల్లోఒకటి ; ప్రా. చెత్త-.

చిట్ట[7] వి. జేబందుపిడి.

చిట్టం రూ. చిట్నం, చిట్లెం. వి. అరకాయిటికె, కంటికె, కర్రిరాయి, నల్లముట్టు, పొగకాల్పు, పొగచూరిటిక.

చిట్టకపుఁదనము చూ. చిట్టకము.

చిట్టకంపుతనము చూ. చిట్టకము.

చిట్టకము రూ. చిటకము, చీటకము, చీటము. వి. **1.** లీల, క్రీడ. ఉ.హరి. 2.184 ; **2.** గేలి, పరిహాసం. మను. 3.28 ; **3.** శృంగార చేష్ట. యయా. 5.147 ; **4.** కపటం, బూటకం, మాయ. ఆం. నా. శే. 70, పె.శకు. 1.50.

నం. చేష్టక-. ఉద్యమించటం, ప్రయత్నించటం ; ప్రా. చిట్ఠ-, చిట్ఠణం, చిట్ఠా. చేష్ట, యత్నం ; అ.మా. చిట్ఠా. హస్తవిన్యాసం.

<ప్రా. చిట్ఠ-.

చిట్టకపుఁదనము రూ. చిట్టకంపుతనము. వి. పరిహాసం. రామాభ్యు. 4.167. **చిట్టకంపుతనము** రూ.చూ. చిట్టకపుఁదనము. వి. దుర్మార్గం.

చిట్టచివర వి. తుట్టతుద, కట్టకడపట, కట్టకడ మొ. శబ్దరూపాలసామ్యంవల్ల ఏర్పడ్డరూపం. మిక్కిలిచివర.

చిట్టచీఁకటి వి. మిక్కిలిచీకటి. కట్టకడ మొ. శబ్దరూపాలసామ్యంవల్ల ఏర్పడ్డరూపాలు.

చిట్టచెంగు వి. కట్టుచెంగు. కట్టకడ మొ. శబ్దరూపాలసామ్యంవల్ల ఏర్పడ్డరూపాలు.

చిట్టటుక చూ. చిట్టి[1].

చిట్టటుకు చూ. చిట్టి[1].

చిట్టటుచేఁతలు వి.బ.వ. హొయలు, ఒయ్యారం.

చిట్టట్టు క్రి. విణ.ద్రు. సున్నితంగా, మృదువుగా.

చిట్టడవి చూ. చిఱు.

చిట్టడుగు చూ. చిఱు.

చిట్టడుగుకత్తెర చూ. చిట్టి[1].

చిట్టడుగుదూలం చూ. చిట్టి[1].

చిట్టడుగులు చూ. చిట్టి[1].

చిట్టంటుచేఁతలు చూ. చిఱు.

చిట్టంటులు చూ. చిఱు.

చిట్టంట్లు చూ. చిఱు.

చిట్టము రూ.చూ. చిట్టెము. వి. ఇనుము కాచేటప్పుడు వచ్చేమురికి, శింఘాణం.

చిట్టా రూ. చిఠా. వి. దినసరిలెక్క, పట్టిక.

ఒ. చిఠా ; హిం. చిట్ఠా. ఖాతాలపుస్తకం, పద్దు ; మరా. చిట్ఠా.

<మరా. చిట్ఠా.

చిట్టాడించు చూ. చిట్టి[1].

చిట్టాడు చూ. చిట్టి[1].

చిట్టాముట్టి చూ. చిట్టి. వి. చిన్నముత్తవ పులగం.

క. చిట్టు. చిన్న ; చిటి, చిటి. చిన్నది ; త. చిట్టి. గిద్ద ; చిట్టు. చిన్నది.

చిట్టాముదపు(డెట్టు చూ. చిట్టి¹.
చిట్టాముదము చూ. చిట్టి¹.
చిట్టాసి వి. పొడమాటు.
చిట్టి¹ చూ.చూ. చిన. వి. **1.** కలశం. ద్వి. పరమ. 3.182 ఘ. 20 పం ; **2.** సోలలో నాలుగోభాగమైన కొలత. ఆం.భా. 2.270, శుక. 351 ; **3.** గిద్ద ; **4.** చిన్నకొల మాత్ర ; పిణ. చిన్న. కా. 6.201.

చిట్టటుక చూ. చిట్టటుకు, చిట్టిఅటుక. వి. చిన్నఅటుక. <చిట్టి¹+అటుక. **చిట్టటుకు** చూ.చూ. చిట్టటుక. పెద్దటుకకు దించివేసిన చిన్నటుకు. <చిట్టి¹+అటుకు. **చిట్టడుగు కత్తెర** చూ. చిటు. వి. సామువో అడుగులువేసే ఒకక్రమం. ప్రబంధ. 78. **చిట్టడుగుమాలం** వి. తర్జదూలం. ఇంటి ఛ్రాన్నిమూసే చెక్కదూలం. **చిట్టడుగులు** చూ. చిటు. వి.బ.వ. చిన్నఅడుగులు. **చిట్టాడించు** స.క్రి. పిల్లలకు నడక నేర్పు. <-చిట్టాటు +-ఇంచు³. **చిట్టాడు** చూ. చిటు. అ.క్రి. **1.** సోకు, ప్రసరించు, లతిళయించు. భార. ఉద్యో. 2.265 ; **2.** సంచరించు, తిరుగు. పి.శకు. 2.8 ; **3.** తప్పటడుగులువేయు. సారంగ. 3.246 ; **4.** చలించు. సారంగ. 3.15. స.క్రి. చలింపజేయు. భార.ద్రోణ. 3.167. <చిట్టి¹+ఆడు. **చిట్టాముదపు(డెట్టు** వి. చిన్న ముత్తవ పలగం. చిట్టాముట్టి. వ్యక్ష విశేషం. <చిట్టాముదము+చెట్టు. **చిట్టాముదము** వి.బ.వ. **1.** చిన్న ఆముదంగింజల చమురు. కా. 4.11, ఇంపు. 2.15 ; **2.** చిన్నగింజలు కాసే ఆముదంచెట్టు. <చిట్టి¹+ఆముదము. **చిట్టిఈత** వి. తియ్యని పళ్ళుకాసే ఒకరకంచెట్టు. దీని ఆకులతో చాపలు, బుట్టలు అల్లుతారు (Phoenix humilis). **చిట్టిఅటక** చూ.చూ. చిట్టటుక. వి. చిన్నఅటక. **చిట్టికట్టె** వి. బురద మడక (నాగలి) కట్టేటప్పుడు మోకు బదులు వారిబెకు పట్టి తిప్పి బిగించే కర్ర. **చిట్టికల్మ** వి. రాతిగనిలోని పదకొండో పొర. **చిట్టిగర్ర (-కర్ర)** వి. దొంగగొడ్డు పడుగెత్తకుండా ముందుకాలు కొనను కట్టే పంగలకర్ర. **చిట్టిగుమ్మడు** వి. పచ్చనిపూలుపూసే ఒకరకంతీగ (Vitis linnaei). **చిట్టిగూబ** వి. ఒకరకం గూబ **చిట్టిచన్ను** వి. పొదుగు నంటి చిన్నదిగా ఉండేచన్ను. **చిట్టిచిరతాపక్షి** వి. భారత దేశంలోని చిన్నచిరతపక్షి. **చిట్టింట** చూ. చిట్టింత. వి. మెట్టనేలల్లో ఎక్కువగా మొలిచేకలుపుమొక్క. **చిట్టితాళము** చూ. చిటితాళము. వి. వాయించడాని కుపయోగించే చిన్న తాళం. పండి.చ. 4.289. **చిట్టింత** చూ.చూ. చిట్టింట. వి. మెట్టనేలల్లో ఎక్కువగా మొలిచే కలుపు మొక్క. **చిట్టిపొట్టి** వి.బ.వ. పిల్లరిసొమ్ములు. పాండు. 3.74 ; విణ. చిన్నచిన్న. **చిట్టిపొట్లకాయ** వి. బాలక్రీడా విశేషం. **చిట్టిబీర** వి. చిన్నబీర. **చిట్టిబారె** వి. భక్ష్యవిశేషం. **చిట్టిబెండ** వి. చిన్నబెండ. **చిట్టిబొట్టు** చూ.చూ. చిటిబొట్టు. వి. **1.** చిన్న బొట్టు, ముత్తయిదువలు అక్షింతలు మొ.వాటితో ధరించే చిన్నబొట్టు. పాండు. 3.74 ; **2.** దృష్టిదోష పరిహారార్థం పెట్టే చిన్న బొట్టు. **చిట్టిమట్ట** వి. చిన్న తాటిమొక్క. **చిట్టిమట్టాకు** వి. చిన్న తాటిమొక్క ఆకు. <చిట్టిమట్ట+ఆకు. **చిట్టిముత్యాలు** చూ. చిటిముత్తెములు, చిటిముత్యాలు, సిటిముత్తెలు. వి.బ.వ. పొట్టిగా సన్నంగా ఉండే ఒకరకం ధాన్యం. **చిట్టిములగ** వి. ఒకరకం చెట్టు (Solanum indicum). **చిట్టిమూరతాడు** చూ.చూ. చిటిమూరతాడు, చిట్టిమోరతాడు .వి. పశువుల్ని లొంగతీసుకోటానికి మూతికి కట్టే తాడు. **చిట్టిమోరతాడు** చూ.చూ. చిట్టిమూరతాడు. వి. పశువుల్ని లొంగతీసుకోటానికి మూతికి కట్టే తాడు. **చిట్టివది** వి. తెల్లని పూలు పూసే ఒకరకం చెట్టు (Dolichandrone falcata). **చిట్టివెదుళులకదుపు** వి. పొట్టివెదుళ్ళు. కు.సం. 12.121. **చిట్టివేలు** వి. చిటికెనవ్రేలు, కనిష్ఠిక. **చిట్టిసిత** వి. ఒకరకం పెద్దచెట్టు, దీని పళ్ళు తింటారు, దీని ఆకులతో చాపలు, బుట్టలు అల్లుతారు (Phoenix farinifera). **చిట్టీడ** వి. క్షుద్రనారంగం, చిన్నజాతి ఈడ. <చిట్టి+ఈడ. **చిట్టీత** వి. చిట్టీదు, చిన్నజాతి ఈత. **చిట్టుడుకు** విణ. కొంచెం వేడిగల. **చిట్టుడుకుగంజి** వి. పొంగునీళ్ళు. **చిట్టుడుకునీళ్ళు** వి.బ.వ. పొంగునీళ్ళు, బియ్యం ఉడుకు తుండగా పైనున్న నీళ్ళు. **చిట్టుడుకుపట్టు** అ.క్రి. కొద్దిగా ఉడుకు. పి.శకు. 3.174. **చిట్టుములు** వి.బ.వ. **1.** గర్భిణీకి తగిలే ఒకానొక లక్షణం, వేవిళ్ళు. మను. 3.120 ; **2.** గర్భిణులకు కలిగే అరుచి. ఆం.భా. 2.109. <చిట్టి¹+ఉములు. **చిట్టులవ** వి. ఒకరకం ఉలవ (పప్పు దినుసు). <చిట్టి¹+ఉలవ. **చిట్టూట** వి. చెమ్మ, తడి, తేమ. <చిట్టి¹+ఊట. **చిట్టూటచోటు** వి. సీరూరే తావు. విప్ర. 2.18. **చిట్టూడి** వి. ఒకరకమైన కూరాకు. <చిట్టి¹+ఊడి. **చిట్టూదర** వి. మాగాణిపైరులో పెరిగే కలుపుమొక్కల్లో ఒకరకం (Gragrostis Unioloides). <చిట్టి¹+ఊదర. **చిట్టెడుపంట** వి. రెండవపంట. <చిట్టి¹+ఎడు+పంట. **చిట్టెడుపొట్ట** వి. చిన్నపొట్ట. శరభాంక. 95. <చిట్టి¹+-ఎడు+పొట్ట. **చిట్టెడువేస్తే పుట్టెడగు** అ.క్రి. **1.** ముఖం మటమటలాడు ; **2.** అధికమగు. **చిట్టేప** వి. పొగచూరిన ఇటుక, ముదర కాలి నల్లబడిన ఇటుక. **చిట్టేపపేర్పు** వి. నిలువు వరసన రాతిపై రాతిని పొయ్యి మీద పేర్చడం. **చిట్టేలకి** వి. చిన్నజాతి ఏలకి, ఉపకుంచిక. **చిట్టాయి** వి. చిన్నగులకరాయి <చిట్టి¹+రాయి.

చిట్టి² వి. గంజాయి పీల్చడానికి ఉపయోగించే మట్టిగొట్టం.

చిట్టి³ వి. సారె మీద వాటకు కదురుతోగాని నోటితోగాని అలంకారంగా పెట్టే బొట్టు.

చిట్టి¹ అంచులో రెండురకాల డిజైన్లలో నేసిన భాగాలకు మధ మామూలుగా నేసిన భాగం.

చిట్టిగము వి. గిద్ద. సోలలో నాలుగో భాగమైన కొలమాన విశేషం. ద.హిం.శా. సంపు. 10. శా.నం. 16 క్రీ.శ. 1111.

చిట్టిపాయ్యి చూ.చూ. చిట్టుపొయ్యి. వి. పొట్టుపొయ్యి.

చిట్టియ చూ.చూ. చిట్టె¹. వి. **1.** వస్త్రాల అంచుల్లో నేసే చిన్న కమ్మి, బట్ట అంచు ; **2.** వెదురుగనువు ; **3.** నుదుటిబొట్టు ; **4.** కావడిబద్ద.

చిట్టియము చూ.చూ. చిట్టెము. వి. ఇనుము కాల్చడంలో రాయిగా కట్టుకొన్న మనటు.

చిట్టీడ చూ. చిట్టి¹.

చిట్టీత చూ. చిట్టి[1].
చిట్టీదు చూ. చిఱు.
చిట్టు[1] వి. దూగర కలిసిన నన్ననూక.
చిట్టుపొయ్యి రూ. చిట్టిపొయ్యి. వి. పొట్టుపొయ్యి.
చిట్టు[2] అ.క్రి. బీటవారు, పగులుచూపు.
చిట్టుడుకు చూ. చిట్టి[1].
చిట్టుడుకుగంజి చూ. చిట్టి[1].
చిట్టుడుకునీళ్ళు చూ. చిట్టి[1].
చిట్టుడుకుపట్టు చూ. చిట్టి[1].
చిట్టుముట్టాడు అ.క్రి. ప్రసరించు.
చిట్టుములు చూ. చిట్టి[1].
చిట్టులవ చూ. చిట్టి[1].
చిట్టూట చూ. చిట్టి[1].
చిట్టూటచోటు చూ. చిట్టూట.
చిట్టూడి చూ. చిట్టి[1].
చిట్టూదర చూ. చిట్టి[1].
చిట్టె[1] రూ. చిట్టియ. వి. **1.** నుదుటిబొట్టు. ప్రబంధ. 78; **2.** కావడిబద్ద. ద్వి. పరమ. 516 పు. 8 పం.; **3.** ఒకవిధమైన బట్ట అంచు. ఆం.భా. 2.153; **4.** వెదురుకనువు; **5.** వెదురువాసం.

త. చిట్టె. చిన్న చారలున్న బట్ట అంచు.

< త. చిట్టె.

చిట్టె[2] వి. **1.** వడంబం గుండును మోసే దారాన్ని పట్టుకొని ఉండే రేకుబిళ్ళ, దీని మధ్యలో రంధ్రం ఉంటుంది; **2.** బండిమీద వేసిన చొప్పను సులువుగా బిగించటానికి బిగితాడుకు వేసిన బిళ్ళ; **3.** తలుపులు గాలికి పడకుండా దర్వాజా కమ్మికి బిగించిన కొయ్య ముక్క; **4.** కిటికీ రెక్కల్ని బంధిస్తూ గుండ్రంగా తిరగటానికి వీలుగా అమర్చబడే చిన్న గడియ.

చిట్టె[3] వి. **1.** నూలు లెక్క లడీలో పదోవంతు, పదో నంబరు లడీలు అయిదోవంతు; **2.** ఆకు; **3.** చేతిమగ్గం పలకనూ గుండునూ కలిపి బిగించిన కొయ్య; **4.** పట్టుదారం చుట్టే పంటె.

చిట్టెకట్టు వి. కమ్మిలో పట్టెలు నెయ్యటం. చిట్టెకమ్మి వి. **1.** అయిదేసి కొలుకుల దారం; **2.** ఐదుగాని ఏడుకాని ఒకేరకం పట్టెలు వరసగా మూడు వేళ్ళ వెడల్పులో నేసిన కమ్మి. చిట్టెకొయ్య వి. నేత నేసేటప్పుడు అచ్చుకర్రలు సులువుగా లేపటానికి మగ్గంమీద దారంతో అడ్డంగా వేలాడదీసిన కొయ్యపుల్ల. చిట్టెలకమ్మి వి. **1.** అయిదేసి కొలుకుల దారం, ఎరుపు తెలుపు వన్నెల్లో పెట్టి నేసిన కమ్మి; **2.** అయిదుగాని, ఏడుగాని ఒకేరకం పట్టెలు వరసగా మూడువేళ్ళ వెడల్పులో నేసిన కమ్మి. చిట్టెలబరాటి వి. గుమ్మటంలాంటి పనిముట్టు. చిట్టెలమొద్దు వి. పంటెకు నూలు చుట్టేటప్పుడు పంటె కామకు ఊనికగా పెట్టే కొయ్య. చిట్టెలరాటం రూ.చూ. చిట్టెలరాట్నం. వి. డబ్బాలకు నూలు చిలపలు తోడే రాట్నం. చిట్టెలరాట్నం రూ. చిట్టెలరాటం. వి. డబ్బాలకు నూలు చిలపలు తోడే రాట్నం. చిట్టెసూత్రం వి. అచ్చును పైనుంచి వేలాడదీసే పొడుగుతాడు – దీనికి కొన్నిచోట్ల కోతిపుల్ల కడతారు. ఇటువంటివి రెండుంటాయి.

చిట్టెంరాయి చూ. చిట్టెము. వి. విపరీతంగా కాలిన సున్నం రాయి.
చిట్టెంకంకర చూ. చిట్టెము. వి. నల్లగా గట్టిగా ఉండే రాతి ముక్క.
చిట్టెంగాల్పు చూ. చిట్టెము. రూ. చిట్నింగాల్పు, చిట్లింగాల్పు. వి. ఇటుక మొ. ఎక్కువగా కాలటం.
చిట్టెంగి వి. జల్లించిన సున్నప్పొడి.
చిట్టెడుపంట చూ. చిట్టి[1].
చిట్టెడుపొట్ట చూ. చిట్టి[1].
చిట్టెడువేస్తేపుట్టెడగు చూ. చిట్టి[1].
చిట్టెము రూ. చిట్టము, చిట్టియము. వి. ఇనుం కాచటంలో రాయిగా కట్టుకొన్న మసటు. ఆం.భా. 2.280.
చిట్టెలుక చూ. చిఱు.
చిట్టెల్క చూ. చిఱు.
చిట్టెవ చూ. చిట్టి[1].
చిట్టేపుపేర్పు చూ. చిట్టి[1].
చిట్టేలకి చూ. చిట్టి[1].
చిట్నిం రూ.చూ. చిట్టం. వి. పొగచూరిన ఇటిక.
చిట్నింగాల్పు రూ.చూ. చిట్టెంగాల్పు. వి. ముదరకాల్పు, ఇటుక మొ. ఎక్కువ కాలడం.
చిత్రాయి చూ. చిట్టి[1].
చిట్లకట్టియ రూ.చూ. చిట్లుకట్టె. వి. **1.** మిక్కిలి కోపం కలవాడు; **2.** శఠుడు.
చిట్లకొరవి చూ. చిట్లు. వి. **1.** తుంటరి; **2.** చెడ్డవాడు.
చిట్లుగవడచు చూ. చిట్లు.
చిట్లపొట్లులు వి.బ.వ. ఒకరకమైన బాలక్రీడ. భోజనుతా. 2.9.
చిట్లపొట్లకాయ రూ.చూ. చిట్లపొట్లాకాయ. వి. బాలక్రీడా విశేషం. ప్రబంధ. 613.
చిట్లపొట్లాకాయ రూ. చిట్లపొట్లకాయ. బాలక్రీడా విశేషం. కాళ. 3.33.
చిట్లపొట్లాలు వి.బ.వ. బాలక్రీడ. **1.** పండి.చ.ప్రధ. పు. 160.
చిట్లాకుప్ప వి. కనుము పండుగనాడు కాటమరాజుకు పొంగళ్ళు పెట్టిన వెనుక కాలిచే పెద్దముండ్లకంచెల తుప్ప.
చిట్లించు చూ. చిట్లు.
చిట్లింతకూర వి. కూర చేసుకునే ఒకరకం ఆకుకూర (Marselia minuta).
చిట్లింపాడి వి. రంగు తయారీలో వాడే ఇనపరజను.
చిట్లిసున్నమగు చూ. చిట్లు.
చిట్లు రూ.చూ. చిటులు. వి. వృత్తాంతం, సమాచారం, భోజ. 3.209; అ.క్రి. **1.** పగులు. శుక. 3.277; **2.** చెదరు; **3.** మిక్కిలి కోపించు.

చిట్లంగనడుచు స.క్రి. చెదరగొట్టు. భార. శాంతి. 5.600.
చిట్లించు రూ.చూ. చిటిలించు. స.క్రి. పగలకొట్టు, ముక్కలు చేయు. చిట్లిసున్నమగు అ.క్రి. పెటిలిపొడి అగు. రాధి. 3.76. చిట్లుకట్టియ రూ.చూ. చిట్లు కట్టె. వి. **1.** శఠుడు; **2.** మిక్కిలి కోపం కలవాడు. చిట్లుకట్టె రూ. చిట్ల కట్టియ, చిట్లు కట్టియ, చెట్టుకట్టె. వి. **1.** శఠుడు. ఆం.భా. 3.13;

2. మిర్చిలి కోపంగలవాడు. చిట్టుకొఱవి వి. 1. తాపకారి, బాధపడు. కలు. శ. 55 ; 2. చిటపటలాడే కొరివి. చిట్టుచు రూ.చూ. చిటులుచు. న.క్రి. 1. చెదగొట్టు ; 2. పోగొట్టు ; 3. చిట్లజేయు. చిట్లుజిట్ట వి. ఒకరకం చెట్టు (Dicaeum concolor).

చిట్టెం రూ.చూ. చిట్టం. వి. కంటికికె, కర్రిదాయి, పొగచూరిటిక.

చిటా రూ.చూ. చిట్టా. వి. దినసరిలెక్క, పట్టిక.

చిడత రూ.చూ. చిరత. వి. 1. పంటిఆకుల బిగింపుకు వేసే ఒడ్డబద్ద ; 2. అనికొయ్య, ఆసుపోసేటప్పుడు పడుగులో అనులు పడటానికి కచ్చిపీటకు బిగించిన వుల్ల ; 3. కోతివుల్ల, నేతనేసేటప్పుడుఅచ్చు కర్రలు నులువుగా లేవటానికి మగ్గంమీద దారంతో అడ్డంగా వేలాడదీసిన కొయ్యవుల్ల ; 4. ఉడత, మరమగ్గం నాడెను ఒక సొరుగు లోకి వచ్చిన నాడెను నిలపటానికి కింద రోలు ఉంగరం బిగించిన కొయ్యబిళ్ళ ; 5. జడ్డిగపు పిడత కదలకుండ కట్టేతాడు, తీవుతాడు, పలువు ; 6. అడ్డకర్ర, నిచ్చెన నిలువు కర్రలను కలుపుతూ, మెట్టులాగా ఉపకరించే చిన్నకొయ్య ; 7. చెండు, వడంబం గుండును మోసేదారాన్ని పట్టుకొని ఉండేరేకుబిళ్ళ ; 8. దొంగ గొడ్డు పరుగెత్తకుండా ముందుకాలు కొనన కట్టే పంగల కర్ర ; 9. పలువు.

చిడతకట్టె రూ.చూ. చిరతకట్టె. వి. బెలుగు, పంచడించటానికి గుర్రపు కొయ్యల మీద వేసిన అడ్డవాసం. చిడతకర్ర వి. బెలుగు, పంచడించటానికి గుర్రపుకొయ్యల మీద వేసినఅడ్డవాసం. చిడతతాడు రూ.చూ. చిరతతాడు. వి. ఉడతతాడు ; మగ్గంఉడతకు పైనకట్టిన దారం. చిడతతోలు రూ. చూ. చిరతతోలు. వి. ఉడతతోలు, మరమగ్గంలో ఉడతకు కిందవేలాడే తోలుముక్క. చిడతవుల్ల వి. అనికొయ్య, ఆసుపోసేటప్పుడు పడుగులో అనులు పడటానికి కచ్చిపీటకు బిగించినవుల్ల.

చిడి రూ. సిడి. వి. 1. గోరుముక్కు, పూజలు, సారెమీద వాటకు రకుదుతోగాని గోటితోగాని అలంకారంగా చెక్కే బొట్టు ; 2. నిచ్చెన, ఎత్తుగాఉన్న వస్తువుల్ని, తావులను అందుకోటానికి వనికివచ్చే పరికరం.

చిడిదబ్బ రూ. సిడిదబ్బ. వి. చిట్లుకట్టి, బొట్లుదబ్బి, పంచి కుండలకు చిట్లుచెట్టటానికి ఉపయోగించే ఇనపరేకు లేక చెముడుదబ్బ.

చిడిగిరింత వి. 1. అయిష్టం ; 2. విరుగు ; 3. తొందర ; 4. ఉపద్రవం.

చిడిగొట్టు (-కొట్టు) వి. కొడ్డివాడు, అల్పుడు.

చిడిగోలు రూ. చెడేగోలు. వి. గడ్డలుండేటట్లు తీసిన గోలు.

చిడిపి రూ. చిపిలి, చిలిపి. విణ. 1. అల్పమైన, క్షుద్రమైన. భార. ఆది. 7.101 ; 2. పరుషమైన. శృం.నై. 3.140.

చిడిపిఱాయి వి. చిన్నకదురురాయి.

చిడిపోతు వి. మగమేక, పింపోతు.

చిడిముడి వి. 1. కోపం. భార. ఆది. 7.144 ; 2. ఈర్ష్య. ప్రబో. 2.69 ; 3. సంభ్రమం, తొందర. ద్వి.శ.సా. 1.24 వ.4 పం. ; 4. వ్యాకులత.ద్వి. పార. చ. 3.100 వ. 1 పం

చిడిముడిపడు రూ. చిడిముడివడు. అ.క్రి. 1. కలతనొందు. కళవళపడు, భయపీడితుడగు. భార.విరా. 2.306 : 2. వేగిరపడు, సంభ్రమించు, త్వరపడు, తొట్రుపడు. మార్క. 4.122 ; 3. తోపు పడు. సమార. 7.127. చిడిముడిపాటు వి. 1. కలత, కంగారు. భార. విరా. 2.295 ; 2. తొట్రుపాటు, సంభ్రమం. ఉ.హరి. 6.143 ; 3. చిరాకు, కోపం. మను. 2.61. చిడిముడివడు (-వడు) రూ.చూ. చిడిముడిపడు. అ.క్రి. 1. త్వరపడు, వేగిరపడు. భార. భీష్మ. 1.151 ; 2. కలతనొందు, కళవళపడు. భార. భీష్మ. 3.59 ; 3. కోపపడు. చిడిముళ్ళు వి.బ.వ. అడ్డంకులు, ఇడిముళ్ళు.

చిడియు అ.క్రి. కందు, చిరాకుపడు.

చిడీ వి. అడ్డకర్ర, నిచ్చెన నిలువు కర్రలను కలుపుతూ మెట్టులాగా ఉపకరించే చిన్నకొయ్య.

హిం. సీఢీ. మెట్టు.

<హిం. సీడీ.

చిడీరాయి వి. తంతెబండ, మెట్టుబండ, మెట్టుకట్టటానికి వాడినరాయి.

చిడుగు విణ. అల్పమైన. చంద్రాంగ. 3.35.

చిడుగుడు రూ. చెడుగుడు. వి. బాలక్రీడా విశేషం. కాళ. 3.33.

చిడుగుడుపరువులు వి.బ.వ. బాలక్రీడావిశేషం. ఇందు. 2.18.

చిడుచుకొనిపోవు అ.క్రి. తన అంత వాడులేడని గర్వించు.

చిడుప వి. మర్మస్థలం. దశ. కు. 6.157.

చిడుము వి. గజ్జి, ఖర్జువు. ద్వి. హరిశ్చ. ఉ. 1253పం.

కొలా. బెబ్బో. చర్మరోగ విశేషం.

చిడ్డ రూ.చూ. చిరత. వి. 1. పంటెఆకుల బిగింపువేసే అడ్డబద్ద ; 2. అనికొయ్య, ఆసుపోసేటప్పుడు పడుగులో అనులుపడటానికి కచ్చి పీటకు బిగించిన వుల్ల ; 3. కోతివుల్ల, నేతనేసేటప్పుడు అచ్చుకర్రలు నులువుగా లేవటానికి మగ్గంమీద దారంతో అడ్డంగా వేలాడదీసిన కొయ్యవుల్ల ; 4. చిడత, మరమగ్గంలో ఒకసొరుగు లోకి వచ్చిన నాడెను నిలపటానికి కింద తోలుఉంగరం బిగించిన కొయ్య బిళ్ళ ; 5. జడ్డిగవు పిడత కదలకుండ కట్టేతాడు, తీవుతాడు, పలువు ; 6. అడ్డకర్ర, నిచ్చెన నిలువుకర్రలను కలుపుతూ మెట్టులాగా ఉపకరించే చిన్న కొయ్య ; 7. చెండు, వడంబంగుండును మోసేదారాన్ని పట్టుకొనిఉండే రేకుబిళ్ళ ; 8. దొంగగొడ్డు పరుగె త్తకుండా ముందుకాలు కొనన కట్టేపంగల కర్ర ; 9. పలువు.

చిడ్డతాడు రూ.చూ. చిరతతాడు. వి. ఉడతతాడు, మగ్గం ఉడతకు పైన కట్టిన దారం.

చింటా రూ.చూ. చిమట[3]. వి. తంటసం.

చిండ రూ. సిండ. వి. 1. ఆడుగురి ; 2. (పరిహాసంగా) చీర.

చిండారాబొగ్గు వి. ఒకసారి కాలినబొగ్గు.

ఇం. *Cinder*. చిన్న బొగ్గు.

<ఇం. Cinder + బొగ్గు.

చితక వి. చిన్నది.

చితకకొట్టు చూ. చితుకు.

చితకఁగొట్టు చూ. చితుకు.

చితకలు వి.బ.వ. దుమ్ములు కలిసిన మాంసం కూర.

చితచిత రూ.చూ. చిదచిద. వి. చెమ్మనేలపైనడిచేటప్పుడు అయ్యే చప్పుడుకి అనుకరణం.

చితచితలాడు అ.క్రి. తడిసి బురద అగు.

చితనాపి వి. చిలిపి చేష్టలు చేసేవాడు.

చితారు రూ.చూ. సితారు. వి. వాద్యవిశేషం.

చితికిపోవు చూ. చితుకు.

చితుకఁగొట్టు చూ. చితుకు.

చితుకు రూ. చూ. చిదుకు[1]. అ.క్రి. 1. నలుగు, పగులు ; 2. కురుపు మొ. పగులు ; వి. తొక్కుడు, కొట్లంలో గొడ్లకాళ్ళ కిందనలిగినగడ్డి.

చితకకొట్టు రూ.చూ. చితుకఁగొట్టు. స.క్రి. బాగామర్దించు. చితకఁగొట్టు రూ.చూ. చితుకఁగొట్టు. స.క్రి. చితకకొట్టు, బాగామర్దించు. చితికిపోవు అ.క్రి. పగిలిపోవు. చితుకఁగొట్టు రూ. చితకకొట్టు, చితకఁగొట్టు. స.క్రి. బాగామర్దించు.

చిత్త రూ. సిత. వి. 1. చిత్రానక్షత్రం ; 2. చిత్తకార్తె, ఆశ్వయుజమాసం (అక్టోబరు నెలమొదటి భాగం) లోవచ్చే కార్తె; 3. నుంకు, కంకి మీద నూగునూగుగా పట్టిన పూత, వరి జొన్న పెసర మొ. వాటి తెగులు.

సం. చిత్రా. ఒకనక్షత్రం ; ప్రా. చిత్తా ; ఆ.మా. చిత్త ; పా. చిత్త ; అప. చిత్తా ;

క. చిత్తిరై ; త. చితిరె ; మ. చిత్తిర.

< ప్రా. చిత్తా.

చిత్తఎండ రూ. చిత్తెండ. వి. చిత్తకార్తెలో వానవెలిసిపోయిన వెంటనే చుర్రుమనేట్లు కాసే ఎండ. చిత్తకార్తెకుక్క వి. 1. కుక్కలకు చిత్తకార్తెకట్టుడు అదను, వ్యభిచారి (అర్థవిపరి.). చిత్తజల్లు వి. చిత్రకార్తెలో కురిసే డబ్బాటు వాన. చిత్తజల్లుగ క్రి.విణ. ద్రు. 1. అధికంగా. జైమిని భా. 7.39 ; 2. చిత్తకార్తెలోని వానవలె. కళా. 5.8. చిత్తజల్లుగతిగాన్ క్రి.వి.ణ. ద్రు. దట్టంగా, సాంద్రంగా. భాస్క.రా. యు. 1052. చిత్తజొన్న వి. చిత్తకార్తెలో వేసే పచ్చజొన్న. చిత్తడి రూ.చూ. చిత్తటి. వి. 1. కొంచెం తడి. రం.రా.ఉ. 92పు. 27పం, కాశీ. 1.90 ; 2. చిత్తకార్తెవాన. అహల్యా. 3.105. చిత్తడినెల రూ. చిత్తడ్నెల. వి. వానాకాలం. చిత్తడ్నెల రూ.చూ. చిత్తడినెల వి. వానాకాలం. చిత్తవచ్చజొన్న వి. చిత్తకార్తెలోవేసే పచ్చజొన్న. చిత్తపట్టు వి. పైరులకు తగిలే ఒకవ్యాధి. చిత్తపురుగు వి. వరిదంటు తొలిచే పురుగు. చిత్తపొలి వి. పండిన పొలానికి చిత్తకార్తెలో ఇచ్చే బలి. చిత్తబలి వి. పండిన పొలానికి చిత్తకార్తెలో ఇచ్చే బలి. చిత్తమోదు వి. చిత్తకార్తెలో ఆగుతూ కురుస్తూ ఉండే వానజల్లు. చిత్తటి రూ. చిత్తడి. వి. వర్షాకాలం. ఆం.భా. 1.86. < చిత్త[1] + తటి. చిత్తవాన వి. చిత్తజల్లు. విప్ర. 4.19. చిత్తాట వి. ఒకరకం ఆట. < చిత్త + ఆట. చిత్తెండ రూ.చూ. చిత్తఎండ. వి. చిత్తకార్తెలో వాన వెలిసిపోయిన వెంటనే చుర్రుమనేట్లు కాసే ఎండ. < చిత్త[1] + ఎండ.

చిత్తం అవ్య. ఎవరైనా పెద్దవారు, గౌరవనీయులు చెప్తున్నప్పుడు వినటంలో అనే ఉపస్కారక పదం.

సం. చిత్త-. మనస్సు, అంతఃకరణం.

< సం. చిత్త- (అర్థవిపరి.).

చిత్తగించు చూ. చిత్తము.

చిత్తగు చూ. చిత్తు.

చిత్తమిడు చూ. చిత్తము.

చిత్తము వి. 1. దయ. దశా. 2 340 ; 2. అంగీకారం ; 3. వినయాన్ని సూచించే పదం.

సం. చిత్త-. అంతఃకరణం, మనస్సు, అంతఃకరణవృత్తి విశేషం.

< సం. చిత్త- (అర్థవిపరి.).

చిత్తగించు స.క్రి. 1. స్మరించు, తలచు. భార. విరా. 1.181 ; 2. ఆలోచించు. కృష్ణ. 2.139 ; 3. దయతోగాని, అవధానంతోగాని వినుచూచు మొ. భాగ. 10. ఉ. 830 ; అ.క్రి. మనసు ఉంచు, అవధరించు. భాగ. 5.216. క. చిత్తయిసు. చిత్తమిడు స.క్రి. సంకల్పించు, తలచు. < చిత్తము + ఇడు. చిత్తముచీకటిగొల్పు (-కొల్పు) స.క్రి. కలతపరుచు. శివరా. 3.44. చిత్తమునకువచ్చు స.క్రి. ఇష్టపడు, మననుపడు, నచ్చు. భార. కర్ణ. 1.285. చిత్తమునకిక్కు అ.క్రి. మనసునకు నచ్చు. భార. విరా. 1.74. చిత్తమునీరగు అ.క్రి. గుండె నీరగు, భయభ్రాంతి జనించు. ఉ.హరి. 2.132. చిత్తమువచ్చినట్లు క్రి.విణ. స్వేచ్ఛగా, యథేచ్ఛగా. చిత్తమువచ్చు అ.క్రి. ఇష్టపడు. కాళ. 3.72. చిత్తమువిడుచు అ.క్రి. మనసు ఒప్పకుండు. చిత్తానఁబెట్టు స.క్రి. మనసులో పెట్టుకొను.

చిత్తయిపోవు చూ. చిత్తు.

చిత్తర[1] చూ. చిత్త. వి. ఆశ్వయుజ మాసం (అక్టోబరు మొదటి భాగం)లో వచ్చే కార్తె, తెల్లజొన్న పైరు వేసే అదను.

సం. చిత్రా. ఒక నక్షత్రం.

< సం. చిత్రా.

చిత్తర[2] వి. మత్స్య విశేషం. హంస. 4.187.

సం. చిత్ర-. విచిత్రమైన, అద్భుతమైన.

< సం. చిత్ర- (అర్థవిపరి.).

చిత్తరము రూ. చిత్తరువు[2]. విణ. ఆశ్చర్యకరం, అద్భుతకరం. ఇందు. 5 20. వి. ఆశ్చర్యం, అద్భుతం.

సం. చిత్ర-. ఆశ్చర్యకరమైనది ; అ.మా.పా. చిత్ర-. విస్మయం.

క. చిత్తర. అద్భుతం, ఆశ్చర్యం ; తు. చిత్తిర, చిత్ర. కుతూహలం.

< సం. చిత్ర-.

చిత్తరించు చూ. చిత్తరు.

చిత్తరు రూ.చూ. చిత్తరువు[1]. వి. 1. పటాదుల్లో రాసిన రూపం, చిత్రిత ప్రతిమ. చంద్రభా. 3.124 ; 2. బొమ్మలు వేయటానికి ఉపయోగించే పటం మొ.

చిత్తరించు స.క్రి. చిత్రించు, చిత్తరువువేయు. పండి.చ. 1.60.

చిత్తరువు[1] రూ. చిత్తరు, చిత్తర్వు, చిత్తారు. వి. **1.** బొమ్మలు వేయటానికి ఉపయోగించే పటం. భాస్క.రా. ఆరణ్య. 2.33 ; **2.** పటాదుల్లో రాసిన రూపం, చిత్రిత ప్రతిమ. ఉ.హరి. 1.60.

నం. చిత్ర-. చిత్తరువు ; ప్రా. చిత్త-. పటం ; అ.మా. చిత్తం. చిత్రం, బొమ్మ ; మరా. చితరణే, చితారణే. చిత్తరువులు గీయు.

< నం. చిత్ర-.

చిత్తరువొత్తు అ.క్రి. ముద్రితమగు.

< చిత్తరువు[1] + ఒత్తు.

చిత్తరువు[2] రూ.చూ. చిత్తరము. విణ. ఆశ్చర్యకరం, చిత్రమైన. సారంగ. 1.78.

చిత్తరువొత్తు చూ. చిత్తరువు[1].

చిత్తర్వు రూ.చూ. చిత్తరువు[1]. వి. **1.** బొమ్మలు వేయటానికి ఉపయోగించే పటాదికం ; **2.** చిత్రిత ప్రతిమ.

చిత్తాట చూ. చిత్త.

చిత్తానఁబెట్టు చూ. చిత్తము.

చిత్తారి వి. రెండు కిటకీల జంట.

చిత్తారిపని వి. **1.** బచ్చెన పని, కర్రతో బొమ్మలు అపీ చేసి వాటికి రంగు వేసే పని ; **2.** ఒకానొక దేవత. **చిత్తారి వాండ్రు** విణ.బ.వ. జీనిగిరి వాండ్రు.

చిత్తారిబొట్లు వి.బ.వ. ధాన్య విశేషం, ఒక రకం వడ్లు.

చిత్తారు రూ.చూ. చిత్తరువు[1]. వి. **1.** చిత్ర లేఖనం ; **2.** చిత్తరువు.

చిత్తి రూ.చూ. తిత్తి. వి. **1.** ఉడత తోలు, మర మగ్గంలో ఉడతకు కింద వేలాడే చుట్టు ; **2.** పంకా బట్టి దగ్గరి కొలిమిని పంకాకు కలిపే తోలుతో కుట్టిన సంచి.

చిత్తికట్టు రూ.చూ. చిత్తుకఱె. వి. గోనెపట్ట, కుమ్మరి కూర్చోటానికి లేదా పాకం మన్ను ఆరిపోకుండా కప్పటానికి వాడే గోతాం.

చిత్తిని వి. చిత్రిణీ జాతి స్త్రీ. సిం.ద్వా. 1.216.

నం. చిత్రిణీ. స్త్రీ జాతుల్లో ఒకటి ; ప్రా. చిత్తిణీ.

క. చిత్తిని.

< ప్రా. చిత్తిణీ.

చిత్తు వి. **1.** చిడుకు, సమిద. శ్రీరం. మూ. 8.28 ; **2.** దిద్ది చక్కపరచని మొదట రాసిన రాత ప్రతి ; **3.** మొదట గుణించుకొనే లెక్క.

చిత్తగు అ.క్రి. ఓడిపోవు, వమ్మగు. **చిత్తయిపోవు** అ.క్రి. బాగా దెబ్బతిను. **చిత్తుచట్టము** వి. కాననంగా రూపొందని చట్టం బిల్లు. **చిత్తుచేయు** స.క్రి. ఓడించు, వమ్ముచేయు. **చిత్తుప్రతి** వి. సాపు రాయకముందు రాసుకున్న ప్రతి. **చిత్తుబొత్తు** వి. కాయా పండా అనటం.

చిత్తుకఱె రూ. చిత్తికట్టు. వి. గోనెపట్ట, కుమ్మరి కూర్చోటానికి లేక పాకం మన్ను ఆరిపోకుండా కప్పటానికి వాడే గోతాం.

చిత్తుళిపని వి. చిత్తారి పని.

చిత్తూరుమామిడి వి. ఒక రకం మామిడి, ఆమ్ర విశేషం.

చిత్తెండ చూ. చిత్త.

చిత్రబుగిడి వి. సిద్ధిపేటు, రెండు బుగిడుల వరసలో బొమ్మ పడేట్టు నేసిన డిజైను.

చిత్రాన్నము వి. భక్ష్య విశేషం, పులిహోర.

నం. చిత్ర + అన్న-, చిత్ర-. నానా వర్ణం.

< నం. చిత్రాన్న-.

చిత్రాలుపోవు అ.క్రి. వింతగా ప్రవర్తించు.

< నం. చిత్ర-. అద్భుతం.

చిత్రి వి. చైత్ర మాసం.

నం. చిత్రా. ఒకానొక నక్షత్రం.

< నం. చిత్రా.

చిత్రిక వి. వడ్రంగులు కర్రసామగ్రిని నునుపు చేయటానికి ఉపయోగించే సాధన విశేషం.

క. చిత్రికె.

చిత్రికగుల్ల వి. వడ్రంగులు కర్ర సామానును నునుపు చేయటానికి ఉపయోగించే సాధనం. **చిత్రికపల్లు** వి. వడ్రంగులు కర్ర సామానును నునుపు చేయటానికి ఉపయోగించే సాధనం. కకుత్స్థ. 2.23.

చిత్రెకె వి. చిన్న చిన్న పూలు పూసే ఒక రకం పెద్ద చెట్టు (Protium serratum).

చిదక రూ. చిదుక. విణ. చప్పి, లోపలకు అణగిన.

చిదకముక్కు విణ. చప్పిడి ముక్కు, అవటీట. బసవ. 3.1114. **చిదకముక్కువాఁడు** రూ. చిదుకముక్కువాఁడు. విణ. చప్పిడి ముక్కువాడు.

చిదగుదలు వి.బ.వ. అలజడులు, విభేదాలు.

చిదగొడ వి. **1.** వ్యత్యాసం, తారుమారు. వేంక. పంచ. 1.738 ; **2.** గృహ కలహం, కలహం.

చిదచిద రూ. చితచిత. వి. చెమ్మనేలమీద నడిచేటప్పుడు అయ్యే చప్పుడుకు అనుకరణం.

చిదచిదలు వి.బ.వ. ముక్క ముక్కలు.

చిదమ వి. ఒక రకం చేప.

చిదమిద చూ. సదమదము. విణ. సదమదమైన, నలిగిన. చిత్ర.భా. 6.68.

చిదంబరరహస్యము వి. అగోచరం, అనవగతం.

సం. చిదంబరరహస్య-. చిదంబరంలోని రహస్యం. చిదంబరంలో ఒక కోట తెర ఉంటుంది. తెరతీసి దేవుణ్ణి చూడమంటారు. చిదాకాశం. (ఏమీ లేకపోవటం, శూన్యం) కనిపిస్తుంది.

< నం. చిదంబరరహస్య - (అర్థవిపరి.).

చిదర వి. **1.** ముక్క, తునక ; **2.** పలచన.

చిదిమితీయు చూ. చిదుము.

చిదిమిదీవముపెట్టినట్లుండు చూ. చిదుము.

చిదిమిపెట్టినబంటు చూ. చిదుము.

చిదిమిపెట్టినబంటుతనము చూ. చిదుము.

చిదిమిపెట్టు చూ. చిదుము.

చిదిమివైచు చూ. చిదుము.

చిదియు చూ. చితుకు. అ.క్రి. **1.** నలుగు. హరి. ఉ. 5.20, భాస్క.రా.యు. 1960 ; **2.** ఇరియు, ముక్కలగు.

త. చిదై. నలుగు.

చిదుం వి. ఎండిన పుల్ల, సమిధ.

చిదుక రూ.చూ. చిదక. వి. ముక్క, తునుక. పల్నా. 109. విణ. చప్పి, లోపలకు అణగిన.

చిదుకముక్కువాఁడు రూ.చూ. చిదకముక్కువాఁడు. వి. చప్పిముక్కువాడు.

చిదుకు[1] రూ. చితుకు, చిదుగు. అ.క్రి. 1. నలుగు, చిప్పిలు. భార. ఆను. 5.28; 2. (ద్రవం) లోపల నుండి పైకి ఉబుకు, చిప్పిలు, ఉద్గతమగు. పాండు. 5.236; 3. చిందు.

క. కెదఱో, కెదఱు, చదఱు, చెదఱు. చెదరగొట్టు, ఎగజల్లు; తు. చదరుని. ఎగజల్లు; చదరావుని, చదరిపుని. ఎగజల్లు, చెదరగొట్టు; త. చితర్(-వ్,-న్ర్). చెదరగొట్టు; చితఱు. చెదరుగొట్టు; మ. చితర్. దుమ్ము, మసి, చితఱుక. చెదరగొట్టు, వెదజల్లు; చితఱిక్క. చిందపోయు; కో. కిద్. చేతివేళ్ళకొనలతో చల్లటం; తో. కిద్. వెదజల్లు.

చిదుకు[2] వి. రొంపిలో అడుగు చేసినప్పుడు కలిగే ధ్వనికి అనుకరణం.

చిదుకుచిదుకు వి. రొంపిలో అడుగులు వేసినప్పుడు కలిగే ధ్వనికి అనుకరణం. ధ్వన్యను. భాగ. 10 పూ. 756.

చిదుగ వి. అల్లరి, చిలిపితనం, కొంటెతనం.

చిదుగు రూ.చూ. చిదుకు[1]. వి. ఎండినపుల్ల, సమిధ. ఉ.రా. 2.289.

సం. ఛిద్. నరుకు, కోయు.

చిదుగొదలు వి.బ.వ. అడ్డంకులు, ఆపదలు.

చిదుప చూ. చితుకు. వి. ముక్క.

చిదుపు చూ. చిదుకు[1]. స.క్రి. చిదియజేయు, నలగగొట్టు. శృం.నై. 8.148.

చిదుము చూ. చితుకు. స.క్రి. 1. (వుప్పాదులు) కోయు, తుంచు. కు.సం. 5.139; 2. నరుకు, ఖండించు. భార. సౌప్తి. 1.53; 3. తీయు. కాశీ. 5.53; 4. గిల్లు. మను. 2.61; 5. గుచ్చు, పొడుచు. శుక. 1.272; 6. వధించు, చంపు. అచ్చ.రా.బాల. 151; 7. సంగ్రహించు, సేకరించు; వి. 1. మొత్తం. ప్రబంధ. 7.88; 2. చిదుమబడేది, చిగురు, పల్లవం. చంద్రాంగ. 4.233.

క. కిత్తు. గిల్లు.

<మూ.ద్రా. *కిత్-/*కిచ్.

చిదిమితీయు స.క్రి. 1. సారం తీయు; 2. రూపొందించు. చిదిమిదీపముపెట్టినట్లుండు అ.క్రి. అందంగా ఉండు. చిదిమిపెట్టినబంటు వి. 1. సేకరించి ఉంచిన శూరుడు. విజయ. 1.10; 2. అతిసమర్థుడు. పరమ. 5.12. చిదిమిపెట్టినబంటుతనము వి. మహాశూరత్వం. చిత్రభా. 8.11. చిదిమిపెట్టు స.క్రి. 1. పంచిపెట్టు. కు.సం. 11.180; 2. ఆరితేరు. వి. పరమ. 5.12, చిత్రభా. 7.11; 3. చక్కనిరూప మేర్పరచు. శుక. 1.527; చిదిమివైచు స.క్రి. 1. చిన్నాభిన్నం చేయు. వరరా.ఆరణ్య. 237 పు. 1 పం; 2. చితకకొట్టు. చిదుముట వి. 1. హింస. ఆం.భా. 2.221; 2. గిల్లటం.

రం.రా.ఉ. 110 పు. 11 పం. చిఱుతనాఁడు వి. చిన్నవయసు. బాల్యం. భార.ఉద్యో. 2.157. చిఱుతపడు అ.క్రి. కురచగు, పొట్టిఅగు. చిఱుతపఱుచు స.క్రి. చిన్నవిగా చేయు. కాశీ. 2.163. చిఱుతపాయము వి. చిన్నవయసు, బాల్యం. నీలా. 1.3. చిఱుతపిప్పలి మిశ్ర.న. వి. చిన్న పిప్పలి, చిన్నజాతిపిప్పలి. అప్ప. 2.431. చిఱుతపులి రూ. చిరుతపులి, చిఱుపులి. వి. చిత్రకం, చిన్నిజాతిపులి. దశా. 2.200. చిఱుతలు వి.బ.వ. చిటికాళాలు, పాడేటప్పుడు లయ వేయటానికి వాయించే కర్రతాళాలు. చిఱుతలువేయు స.క్రి. కాలుసేతులు బంధించు. చిఱుతవోవు (-పోవు) అ.క్రి. 1. మొక్కపోవు. కాశీ. 1.138; 2. క్షీణించు; 3. వన్నెతగ్గు. చిఱుతుక (చిఱుత + ఉక) వి. చిన్నవయసు వాడు, చిన్నవయసుది. భార.ఆది. 4.46. చిఱుతుకతేఁడు వి. యువరాజు. సారంగ. 3.168.

చిఱుతుక చూ. చిఱుత.

చిఱుతుకతేఁడు చూ. చిఱుత.

చిఱునామ రూ.చూ. చిరునామ. వి. జాబులపై రాసే విలాసం, అడ్రెస్సు.

చిఱుము స.క్రి. 1. చిమ్ము. భార.ఆరణ్య. 2.49; 2. కోరాడు. ఆం.భా. 3.132. అ.క్రి. చెలరేగు. ద్వి. హరిశ్చ. పూ. 418 పం.

క. సీఱు. చిమ్ము. ఎగురు; తొ. సీడ్. చిమ్ము; గోం. జిరిఆ. ఊట, చెలము. రూ.చూ. చిందు, చియ్యు; కుయి. సిర్ప, సిర్ర్. కదల్చు, వెదజల్లు.

చిఱ్ఱి[1] రూ. పిఱ్రు, చిఱి, చిఱ్ఱు. వి. 1. కోపం, కినుక. కు.సం. 10.66; 2. చింపిరితనం. విణ. చింపిరైనది. చంద్రరే. 374.

క. కిరు. కోపించు, కోపంతో మండిపడు; కెరళో. కోపించు; త. చీఱల్. కోపం; చిఱుకుక్క(చిఱుకిక్క). కోపించు, (చెరు(-వ్-,-ంట్-). అనహ్యించుకొను, కోపించు; బెఱ్ఱార్, బెఱ్ఱుమ. అనహ్యం, లక్ష్యంలేని కోపం, ప్రణయకలహం; కో. చిర్వ్(చిర్ర్); తొ. కిర్క్. తీవ్రమైన కోపం, వెర్రి.

చిఱ్ఱిగొట్టు వి. చిర్రుబుర్రులాడేవాడు, విసుగుకొనేవాడు.

చిఱ్ఱిచిఱ్ఱి వి. సంభ్రమం, తొందర. విష్ణుపు. 7.147.

చిఱ్ఱితల వి. చింపిరితల. ద్వి. భల్లా. 2.309.

చిఱ్ఱి[2] రూ. చిర్ర. వి. 1. గూడకాడు చివరనుండే అడ్డుపుల్ల; 2. చిన్న కర్రముక్క; 3. కోలుతో కొట్టిన దెబ్బ.

చిఱ్ఱికూర రూ. చిట్టికూర. వి. తండులీయం.

చిఱ్ఱిగోనె వి. ఒకరకం దాలక్రీడ.

చిఱ్ఱిపోతు వి. మానిన గుడ్డల్లో ఉండే క్రిమి, చీరపోతు.

చిఱ్ఱులవొడుచు అ.క్రి. సంభ్రమించు, తడబడు. భార.విరా. 4.265. < చిఱ్ఱు[1] + -లు + పొడుచు.

చిఱ్ఱీ రూ. చిఱి[1]. వి. 1. ఒకజాతి కూరాకు, తండులీయం. ఆం.భా. 2.67; 2. బిరుసుపొట్టి దెంట్రుకలు.

చిఱ్ఱీకూర రూ.చూ. చిఱ్ఱికూర. వి. ఒకజాతి కూరాకు.

చిఱ్ఱీపట్టె వి. బాలక్రీడా విశేషం.

చిఱ్ఱు రూ.చూ. చిఱ్ఱు[1]. వి. 1. కోపంలో చేసేధ్వనికి అనుకరణం. కు.సం. 12.115; 2. కోపం. ధ్వన్యను.

క. త. చీఱు.

చిఱ్ఱుకొట్టు రూ. చిఱుకొట్టు. అ.క్రి. 1. ఎగిరిపడు; 2. చీదరించు. చిఱ్ఱుద్ది వి. చిన్నఉద్ది, చిన్న జత. భాగ. 10 పూ. 730. < చిఱ్ఱు + ఉద్ది. చిఱ్ఱుబుఱ్ఱలు వి.బ.వ. బాలక్రీడావిశేషం. హంస. 3.146. చిఱ్ఱుబుఱ్ఱు వి. 1. కోపభయాదుల్లో అయ్యేధ్వనికి అనుకరణం. హర. 5.16; 2. శ్లేష్మం గొంతుకకు అడ్డుపడి నపుడయ్యే ధ్వనికి అనుకరణం. ధ్వన్యను. శుక. 3.30. చిఱ్ఱుబుఱ్ఱుమను అ.క్రి. బునకొట్టు, కోపించు. చిఱ్ఱుబుర్ర వి. కోపంలో అయ్యేధ్వనికి అనుకరణం. శుక. 3.277. చిఱ్ఱుబుర్రుమను అ.క్రి. 1. చిరాపుపడు; 2. బుసకొట్టు; 3. కొరకొరలాడు. చిఱ్ఱుబుర్రులాడు అ.క్రి. 1. చిరాకుపడు; 2. బుసకొట్టు; 3. కొరకొరలాడు. చిఱ్ఱుమను అ.క్రి. 1. బుసకొట్టు. అచ్చరా. బాల. 106; 2. కొరకొరలాడు; 3. చిరాకుపడు. < చిఱ్ఱు + అను. చిఱ్ఱుముఱ్ఱాడు అ.క్రి. 1. పెనుగులాడు, దొమ్మిలాడు. కు.సం. 9.30; 2. చిడిముడిపడు, సంభ్రమించు. భార.విరా. 2.85; 3. సంచడించు, అతిశయించు, వ్యాపించు, ప్రసరించు. భార. విరా. 2.292; 4. తొట్రుపడు. భాగ. 10ఉ. 1172; స.క్రి. 1. చీల్చు, బేడించు. రం. రా. చు. 537 పు. 13పం.; 2. ఖండించు, నిరాకరించు. బసవ. 5పు. 182 పం. < చిఱ్ఱుముఱ్ఱు + అడు. చిఱ్ఱుముఱ్ఱు వి. కోపంలో అయ్యేధ్వనికి అనుకరణం. కు.సం. 11.192. ధ్వన్యను. చిఱ్ఱుముఱ్ఱుమను అ.క్రి. కోపపడు. ప్రబోధ. 3.22. < చిఱ్ఱుముఱ్ఱు + అను.

చిల రూ.చూ. చీల. వి. 1. మేరు. శా.శ. కో. పు. 108. ఉదయగిరి కాననం; 2. ఆకు పెంపు కప్పులున్న ఇళ్ళచూరు జారకుండావాసాల చివర వేసిన బెజ్జంలో బిగించిన కొయ్యముక్క.

చిలక[1] రూ.చూ. చిల్క. వి. 1. రామచిలక, శుకం; 2. బీడా, కిళ్ళి, నాగవల్లి సామానుల్లో ఒకటి; 3. స్త్రీ; 4. తోటకూరలో ఒకరకం (Amarantus viridis); 5. కొట్లో నిలవచేసేధాన్యం తినేపురుగు (Siloraga cerealella), పల్ల చిలుకల్నే చిలకలని అంటారు.

చిలకకర్ర వి. నేతనేసేటప్పుడు అచ్చుకర్రలు నులువుగా లేవడానికి మగ్గంమీద దారంతో అడ్డంగా వేలాడ దీసిన కొయ్యముక్క. చిలకకొయ్య రూ.చూ. చిలుకకొయ్య. వి. 1. వంకె, నాగదండం; 2. పడుగును ఊడ్తెకు కలిపే లాడు చివర కట్టినపుల్ల; 3. అటుకలమర్చేందుకు గోడలో నాటిన కొయ్యముక్క. చిలకగడి రూ. చిలకగడె. వి. కిటికీ రెక్కల్ని బంధిస్తూ గుండ్రంగా తిరగడానికి వీలుగా అమర్చబడే చిన్నగడియ. చిలకగడె రూ.చూ. చిలకగడి. వి. కిటికీరెక్కల్ని బంధిస్తూ గుండ్రంగా తిరగడానికి వీలుగా అమర్చబడే చిన్నగడియ. చిలకగుది వి. మగ్గం అడ్డ కర్రలకు వైనకట్టినలాడు. చిలకంచు చూ. చిలకలంచు. వి. చిలకలమాదిరి డిజైన్లు పడేట్టు నేసిన అంచు. చిలకడ్డకర్ర వి. కోతిపుల్లలుగాని, గిలకలుగాని

వేలాడ దీయటానికి మగ్గానికి పైన దారాలు కట్టినకర్ర. <చిలక[2] + అడ్డకర్ర. **చిలకతోటకూర** రూ.చూ. చిలుక తోటకూర. వి. తోటకూరలో ఒకరకం (Amarantus viridis). **చిలకదుడ్డి** వి. ఒకరకం పొద (Casearia tomentosa). **చిలకపచ్చ** వి. ఒకరకం పచ్చరంగు, రామచిలక రెక్కలరంగు. **చిలకపచ్చకడ్డీచీర** వి. చివర మూకంయు పెట్టి చిలక పచ్చ నలుపు వన్నెల్లో సన్నగడి పడేట్టు నేసినచీర. **చిలకపలుకు** రూ. చిలుకపలుకు. వి. **1.** ముద్దుపలుకు; **2** నేర్చినమాట. **చిలకపుల్ల** వి. **1.** నేతనేసేటప్పుడు, అచ్చుకర్రలు నులువుగా లేవటానికి మగ్గంమీద దారంతో అడ్డంగా వేలాడ దీసిన కొయ్యపుల్ల; **2.** ఒకరకం పావుచెక్క. **చిలకపీట** వి. పైనుంచి వేలాడ దీసిన పొడుగాటి కర్ర. **చిలకపేటు** చూ. చిలకలపేటు. వి. అంచులో చిలక ఆకారంలో వరసగా బొమ్మలు పడ్డ ఒకరకం డిజైను. **చిలకముక్కు** వి. బెజ్జమడతలో కాని, మోకాలి మడతలో కాని చిలకముక్కు ఆకారంలో ఉండేనుడి. **చిలకముక్కాకు** వి. చిలకతోటకూర. <చిలకముక్కు + ఆకు. **చిలకలకర్ర** వి. కోణిపుల్లలుగాని, గిలకలు గాని వేలాడ దియ్యటానికి మగ్గానికి పైన దారాలు కట్టిన కర్ర. **చిలకలకుండ** రూ. సిలకలకుండ. వి. అమ్మవారి కొలువుకు బోనం వండడానికి ఉపయోగించే మట్టికుండ. **చిలకలకొలికి** రూ.చూ. చిలుకల కొలికి వి. సుందరి, అతివ. **చిలకలంచు** చూ. చిలకలంచు. వి. చిలకల్లాగ డిజైను పడేట్టు నేసిన అంచు. **చిలకలతోరణం** వి. ఒంటి ఆకుల్ని మడిచి కుట్టికట్టే తోరణం. **చిలకలపేటు** చూ. చిలకపేటు. వి. అంచులో చిలక ఆకారంలో వరసగా బొమ్మలు పడ్డ ఒకరకం డిజైను. **చిలకలబారు** వి. అంచులో చిలకల ఆకారంలో వరసగా బొమ్మలుపడ్డ ఒకరకం డిజైను. **చిలకలబోనం** రూ. సిలకలబోనం. వి. చిలకల కుండలో అమ్మ వారికి వండిన పొంగలి. **చిలకలమందిరము** వి. ఉయ్యల చక్కి. **చిలకలవేట** వి. ఆడవాళ్ళకోసం తిరగటం. **చిలకలార్చి** వి. పక్కభాగాలు వంపు ఉండే ఆర్చి. <చిలకల + ఆర్చి. **చిలకలనుడి** వి. బెజ్జమడతలో కాని మోకాలి మడతలో కాని ఉండే నుడి. **చిలకాడి** వి. గోడలో బిగించిన కొయ్యముక్క. <చిలక[2] + కాడి. **చిలకొట్టు** రూ.చూ. చిలుకకొట్టు. వి. **1.** ఉంపుడు గత్తె, తనస్వాధీనంలో ఉన్నస్త్రీ. **2.** చిలక తినిమిగిల్చిన పండు లేక కాయ. **చిలకొట్లు** వి.బ.వ. **1.** పైపై తిరుగుళ్ళు; **2.** చిలక తిని మిగిల్చిన పళ్ళు లేక కాయలు. **చిలకొయ్య** రూ.చూ. చిలుక కొయ్య. వి. **1.** చేతిమగ్గం పలకగుది తగిలించే కొయ్యపుల్ల; **2.** మగ్గం రుచ్చుతాడుకట్టటానికి ఆధారంగా చట్రం నిలువు పట్టెకు బిగించిన కొయ్యపుల్ల; **3.** ఇంటికప్పు వేయడంలో వాడే పల్చని చెక్క, దంతులకు మధ్యబిగించే చెక్క.

చిలక[2] వి. **1.** కప్పతాళం; **2.** చేడు బద్దలు రెంటినీ కలిపి బిగించే కొయ్య చిడత; **3.** గానుగ కర్రను కాడికి కలిపి కట్టేతాడు.

క. చిలక, చిలుకు. గొళ్ళెం లేదా తలుపులు వేసేచిన్న గొలుసు; తు. చిళుకు, చిల్కు. కొక్కి లేదా కిటికీ గడియ.

చిలకకట్టు రూ. చిలకట్టు. వి. మగులు కొయ్య, మదురు వెయ్యడానికి గోడలో పాతిన కొయ్యముక్క. **చిలకట** రూ. చిలకడ, చిలుకడ, చిల్కడ. వి. **1.** చిలకతాడు కట్టేకొయ్య కొలికి, గొళ్ళెం; **2.** నాగలి మోకు మొదటి కొన మెలితిప్పి వేసినముడి; **3.** గుర్రం జీనుకు తగిలించే గొళ్ళెం. <చిలక + కట్టు. **చిలకట్టు** రూ.చూ. చిలకకట్టు. వి. **1.** పలుపు ముడిని దూర్చటానికి ఇంకొక చివర్న అమర్చిన తాటి ఉంగరం; **2.** పంచకట్టు. **చిలకడ** రూ.చూ. చిలకట వి. **1.** చిలక తాడుకట్టేకొయ్య, గొళ్ళెం, చిలకొయ్య; **2.** సరి చేయటానికిగాని నేతనేయటానికిగాని దాపిన ఉన్నిపడుగు బిగింపుకు తలకోలకు తగిలించిన తాడు. **చిలకతాడు** రూ.చూ. చిలుకత్రాడు. వి. **1.** పడుగు చాపేటప్పుడు ఊడ్తె అడ్డపట్టెనూ పడుగేరే కర్రనూ కలిపేతాడు; **2.** మరమగ్గం నిలువు పట్టెను మెరువు పలకకు బిగించిన నన్నపుల్లతో వడిపెట్టినదారం. **చిలకత్రాడు** రూ.చూ. చిలుకత్రాడు. వి. **1.** చిలుక కాలతాడు; **2.** నూలుపోగు. **చిలకన్నె** వి. సరిచేయడానికిగాని, నేత నెయ్యటానికి గాని, చాపిన ఉన్నిపడుగు బిగింపుకు తలకోలకు తగిలించిన తాడు.

చిలక[3] రూ.చూ. చెలిక. వి. కట్టుబడికి పనికివచ్చేరాళ్ళు గాని సున్నపురాళ్ళుగాని దొరికే పొలం.

చిలకకూర రూ.చూ. చిలుకకూర. వి. చిల్కదూర. హిలమోచిక, గ్రహణిని మూలవ్యాధిని పోగొడు తుంది.

చిలకపార రూ. చెలకపార. వి. మట్టిపని చేయడానికి వడ్రంగాళ్ళు వాడేపార.

చిలకమట్ట వి. కంచర గాడిద.

చిలకరించు రూ.చూ. చిలుకరించు. స.క్రి. **1.** మట్టిమూద నీళ్ళు కొద్ది కొద్దిగా చల్లు; **2.** సరి చేసేటప్పుడు, పడుగు బాగా బిరుసెక్కటానికి గంజిచిలుకు.

చిలకాడి చూ. చిలక[1].

చిలకొట్టు స.క్రి. మజ్జిగ మొ॥ వానిని గిలకొట్టు.

చిలక్కొట్టు చూ. చిలక[1].

చిలక్కొట్లు చూ. చిలక[1].

చిలక్కొయ్య చూ. చిలక[1].

చిలగడతాడు వి. పడుగు చాపేటప్పుడు, ఊడ్తె అడ్డపట్టెనూ పడుగేరే కర్రనూ కలిపేతాడు.

చిలగడదుంప రూ.చూ. చిరుగడదుంప. వి. చిరుగడదుంప, ఎర్రదుంప, గెనుసుగడ్డ (Iponaea batatas).

చిలగ్రత్తాడు వి. ఎద్దు మూతి గంతబిగించేతాడు.

చిలచిల వి. **1.** ద్రవపదార్థాలు చిలకడం మొ॥ వాటికి అనుకరణం. వరాహ. 4.34; **2.** ఎండటానికి అనుకరణం. **3.** నట్టడానికి అనుకరణం.

త. చిలుచిలు (-ప్పు-,-ట్టు-). నెమ్మదిగా వర్షం కురియు; కొం. చిల్కడ్. వర్షంపడు; పర్తి. చిల్లు. చిన్నయేరు; కొలా. సిల్క. నది.

చిలచిలమను అ.క్రి. (గందంపూత మొదలైనవి) ఎండిపోవు. కళా. 6.254. ధన్యను. <చిలచిల + అను.

చిలప[1] రూ.చూ. చెలప[1]. వి. చెడిన పైరుతుట్టె.

చిలప[2] రూ.చూ. చెడిప. వి. బుర్ర.

చిలప[3] వి. లడీలో పదోపంతునూలు.

చిలపలబండి వి. గుమ్మటం లాంటి పనిముట్టు. **చిలపల రాట్నం** వి. డబ్బాలకు చిలపలు నూలు తోడేరాట్నం.

చిలమరక వి. తాడుతోగాని, **తోలు**తోగాని, అల్లి మూతికి తగిలించే అలంకారం.

చిలముకుదాడు వి. తాడుతోగాని, తోలుతోగాని అల్లి మూతికి తగిలించే అలంకారం.

చిలమోర రూ.చూ. చింబోర. వి. తాడుతోగాని, తోలుతోగాని అల్లిమూతికి తగిలించే అలంకారం.

చిలవ[1] వి. **1**. జారిణి; **2**. కొంటెపనులు చేసేది.

చిలవమాటలు వి.బ.వ. వచ్చీరాని ఇంపుగూర్చే పసిబిడ్డల మాటలు.

చిలవ[2] వి. నీటికోడి.

చిలవలుపలవలుచేయు చూ. చిలప[3]. స.క్రి. ఒకటుంటే నూరు కల్పించు.

చిలాట వి. కిరాట జాతి, ఒక అనార్యజాతి. కిరాటశబ్దం తాలవ్యీకరణం చెందగా ఏర్పడ్డ శబ్దరూపం.

చిలాత వి. వేటగాడు, కిరాతుడు, నాగార్జునకొండ శాసనం. క్రీ.శ. 3వ శతాబ్దం.

సం. కిరాత-. వేటకాడు, అనాగరక జాతికి చెందిన వాడు; ప్రా. చిరాత-.

<ప్రా. చిరాత-.

చిలాయి వి. చాదు, పిల్లలకు బొట్టు పెట్టడాని కుపయోగించే నల్లని పదార్థం.

చిలికించు చూ. చిలుకు[1].

చిలిపి రూ.చూ. చిడిపి. విణ. **1**. అల్పమైన, చిన్న. జైమిని భా. 8.140; **2**. నికృష్టమైన, నీచమైన; **3**. దుష్టుడైన. వి. **1**. పిల్లలుచేసే తెలివైన కొంటెపని; **2**. నేర్పు, క్రమం, అలంకారం.

క. కెల. కొద్ది, కొన్ని; తు. కిన్ఫ్. కొద్దిగా; త. చిల్. కొద్దిగా, చిన్న; మ. చిల. కొద్దిగ, కొన్ని; కిల్‌గట్-(గచ్-). వయసుకన్న చిన్నగాఉండు; తొ. కిన్ఫ్. కొద్దిగా; కొలా. చిల్-, ఎలక్క. ఎలక.

చిలిపిచేష్టలు వి.బ.వ. అల్లరిపనులు. **చిలిపిజాడ్యము** వి. సుఖరోగం. **చిలిపిడత** రూ.చూ. చిలిపిపిడత. వి. దిష్టికుంత. <చిలిపి+పిడత. **చిలిపిపిడత** రూ. చిలిపిడత. వి. దిష్టిపిడత, గడ్డిబొమ్మ. **చిలిపిబట్ట** వి. శిలిబ్బట్ట, ఎరువు తెలుపు వన్నెల మచ్చ. **చిలిపిబొమ్మ** వి. దిష్టిపిడత, గడ్డిబొమ్మ. **చిలిపివన్నె** వి. గోధుమరంగు.

చిలిమి రూ.చూ. చిలుము[2]. వి. గంజాయి పీల్చడానికి వాడే గొట్టం.

చిలిమిడి రూ. చిలిమిద. వి. అక్షోళం, వృక్షవిశేషం. ఆం. భా. 2.36.

చిలిమిద రూ.చూ. చిలిమిడి. వి. ఒకరకం చెట్టు, అక్షోళం.

చిలివిలి వి. దట్టం, గట్టం.

చిలివిలివోవు(-పోవు) అ.క్రి. **1**. చప్పుడు చేయు; **2**. అతిశయించు; **3**. కందు; **4**. అల్లరిని అడగు; **5**. దట్టమగు, మమ్మరించు, సందడించు.

చిలివిసము చూ. చిలిపి. వి. **1**. పనికిమాలిన పని. ద్వి. పరమ. 5.361; **2**. అనూయ.

చిలుం రూ.చూ. చిలుము[2]. వి. గంజాయి పీల్చడానికి వాడే మట్టిగొట్టం.

చిలుక రూ.చూ. చిల్క. వి. **1**. శుకం, కీరం. కు. సం. 3.74, భార. శాంతి. 6.250; **2**. ఇరుసుతుదిచీల, ఆటి. ఆం. భా. 2.203; **3**. చిలుకలోటకూర, హిలమోచిక; **4**. కొన్ని రెక్కల పురుగుల పేర్లలో తుది పదం. ఉ. గడ్డిచిలుక; **5**. తలుపు బిగించే ఒకానొక గడియ; **6**. మిడత; **7**. అటక లమర్చేందుకు గోడలో నాటిన కొయ్యముక్క.

చిలుకకూర రూ. చిలకకూర. వి. చిలకతోటకూర, హిలమోచిక. **చిలుకకొట్టు** రూ. చిలక్కొట్టు. వి. **1**. చిలుకకొట్టిన, లోనిసారం పీల్చివేయ బడిన కాయ; **2**. ఉంపుడుకత్తె. **చిలుకకొట్టుడు** వి. పిల్లలు తాము తింటున్నది మరొకరికి పంచిపెట్టేటప్పుడు ఎంగిలి కాకూడదని తినేపదార్థం మీద బట్టవేసి కొరికి ఇచ్చే ముక్క. **చిలుకకొయ్య** రూ. చిలకకొయ్య, చిలక్కొయ్య, చిలుకొయ్య, చిలుక్కొయ్య, చిల్లకొయ్య. వి. వస్త్రాదులుంచడానికి గోడలో కొట్టిన చిలకవంటి ఆకారం గల కొయ్య, నాగదంతకం. పండి. చ. 1.41 పు. **చిలుకొయ్య** రూ.చూ. చిలుకకొయ్య. వి. ఏరకట్ట సామాను. తగిలించే కొంకికర్ర. **చిలుకగోణము** రూ. చిల్కగోణము. వి. అతుకు గుడ్డవేసిన గోచి. **చిలుకగోరువంకవలెనుండు** అ.క్రి. అన్యోన్యంగా ఉండు. **చిలుకచదువు** రూ. చిల్కచదువు. వి. చెప్పినమాట మాత్రమే చెప్పడం, అర్థంచేసుకోకుండా చదివే చదువు. కళా. 6.270. **చిలుకతత్తడిరవుతు** రూ.చూ. చిలుకతత్తడి రౌతు. వి. మన్మథుడు. **చిలుకతత్తడిరౌతు** రూ. చిలుక తత్తడిరవుతు, చిల్కతత్తడిరవుతు, చిల్కతత్తడిరౌతు. వి. మన్మథుడు- చంద్రికా. 2.68. వ్యు. చిలుకే గుర్రంగా కల్గి స్వారీ చేసేవాడు. **చిలుకతాళి** రూ. చిలుకతాళీ, చిల్కతాళి, చిల్కతాళీ. వి. పైభాగంలో రెండు పక్కల చిలకరూపం కలిగిన పతకం. శుక. 1.160. **చిలుకతాళీ** రూ. చూ. చిలుకతాళి. వి. పైభాగంలో రెండుపైవుల చిలక రూపం కలిగిన పతకపు బిళ్ళ. రసిక. 1.75. **చిలుకతోటకూర** రూ. చిలకతోటకూర, చిల్కతోటకూర. వి. హిలమోచిక. **చిలుక నక్కున(బెట్ట(డెక్కు సెమర్చు** (-చెమర్చు) అ.క్రి. సుతు మారంగా ఉండు. గౌ. హరి. ప్ర. 1597.98. **చిలుకనాలుక** రూ. చిల్కనాలుక. వి. శుకనాళం, వృక్ష విశేషం. **చిలుకనాలుకకూర** రూ. చిల్కనాలుకకూర. వి. శుకనాళం. **చిలుకపలుకు** రూ. చిలకపలుకు. వి. **1**. ముద్దుపలుకు, ఇంపైనమాట. విక్ర. 1.79; **2**. నేర్చిన మాట. **చిలుకపిట్ట** వి. చిలక, పక్షివిశేషం. **చిలుకపిండు** వి. చిలుకల గుంపు. కు. సం. 7.92. **చిలుకపోయినపంజరము** వి. వ్యర్థం. ఉ. హరి. 1.72. **చిలుకముక్కు** వి. శుకనాసం, చిలకముక్కులాగ ఉండే పువ్వులు పూసే చెట్టు. ఆం. భా. 2.66. **చిలుకముక్కులు** వి.బ.వ. ఒకరకం వడ్లు. ప్రబంధ. 112. **చిలుకమెట్టనిఫలములు** వి.బ.వ. చిలుకకొట్టని పళ్ళు. శివరా. 3.55. **చిలుకయారె(-ఆరె)** రూ. చిల్కయారె.

వి. చర్మకారుడు ఉపయోగించే ఒకరకం నూది, చెప్పులుకుట్టే నూది. చిలుకరవుతు రూ. చిలుకరౌతు. వి. శుకరాహుత్తు, మన్మథుడు. చిలుకరౌతు రూ. చూ. చిలుకరవుతు. వి. మన్మథుడు. చిలుకలకొలికి రూ. చిలకలకొలికి, చిలుకలకొల్కి, చిల్కలకొలికి, చిల్కల కొల్కి. వి. చిలుకలకొలుకుల వంటి చిల్కల కొలుకులుగల స్త్రీ. శృం.నై. 8.50. చిలుకలకొల్కి రూ.చూ. చిలుకల కొలికి. వి. చిలుకల కొలుకుల వంటి కొలుకులుగల స్త్రీ. ఆం. భా. 2.105. చిలుకలచదువు రూ. చిల్కల చదువు. వి. అర్థం చేసుకోకుండా చదివేచదువు. పల్నా. 75. చిలుకలు వి.బ.వ. ఈతిబాధలు. చిలుకవార్వపుజోదు రూ. చిల్కవార్వపుజోదు. వి. మన్మథుడు. వ్య. చిలుక గుర్రంగాకల యోధుడు. చిలుకవార్వంపుమేటివజీరుఁడు రూ. చిల్కవార్వంపు మేటి వజీరుఁడు. వి. మన్మథుడు. వ్య. చిలక గుర్రంగాకల శ్రేష్ఠుడైన యోధుడు.

చిలుకడ రూ.చూ. చిలకట. వి. **1.** పగ్గం మొ. వాటికి వేసే కొలికిముడి ; **2.** ఎద్దుగంతను బిగించటానికి ఉపయోగించే తాడుకొసన వేసే ముడి ; **3.** కోశ బంధ గుణం, కత్తిఒరకు కట్టేతాడు.

క. చిలక, చిలుక. గొళ్ళెం లేదా తలుపుకువేసే చిన్న గొలుసు ; తు. చిళుకు, చిల్కు. కిటికీ కొళ్కెం లేదా గొళ్ళెం.

చిలుకత్తు చూ. చిలుకు[2].

చిలుకత్రాడు రూ. చిలకతాడు, చిలకత్రాడు. వి. **1.** చిలకకాలితాడు ; **2.** నూలిపోగు.

చిలుకమ్ము చూ. చిలుకు[2].

చిలుకరించు చూ. చిలుకు[1].

చిలుకరింపు చూ. చిలుకు[1].

చిలుకు[1] రూ. చిల్కు[1]. అ.క్రి. **1.** చిందు, చెదరిపడు, రాలు, పడు. భార. శాంతి. 6.121 ; **2.** ప్రకటితమగు. మార్క. 3.128 ; **3.** ప్రవేశించు. భాగ. 10ఉ. 1333 ; **4.** మీరు, చెలరేగు. మను. 3.109 ; **5.** (ద్రవం) ఊరు. కళాకా. 1.45 ; **6.** కురియు, వర్షించు. వసు. 2.12 ; **7.** ప్రసరించు, వ్యాపించు. దశా. 2.66. స.క్రి. **1.** కురియు. కాశీ. 2.53 ; **2.** మథించు, త్రచ్చు. పి. శకు. 1.39 ; **3.** చల్లుకొను. ఆము. 4.147 ; **4.** ప్రసరింపచేయు, వ్యాపింపచేయు. పాండు. 4.77 ; **5.** వెలువరించు, ప్రకటించు. సారంగ. 3.117. వి. **1.** జలక్రీడా విశేషం. నిర్వ. రా. 8.49 ; **2.** మిగులు, శేషం ; **3.** చిలుకు (మజ్జిగ చిలకటం) ; **4.** నిట్టాడి పీటమీదనుంచి పైకి పొడుచుకొని వచ్చిన మేకు ; **5.** మట్టిపాత్రలకు పక్కమీద పెట్టేపూజ ; **6.** గోడ అడుగు భాగాన పెట్టే చుక్కలు బొట్లు, వేళ్ళతో నున్నం తీసి ఈతాకుల్లాగ కనపడేట్లు వేసిన ముగ్గు.

క. చిలుకు. పాలు చిలికినపుడైన శబ్దం ; త. చిలుప్పు. చిలుకు, కలుపు, ఆందోళన పరచు.

చిలికించు స.క్రి. **1.** చిలకజేయు. భీమ. 3.62. ; **2.** ప్రసరింపజేయు. విక్ర. 1.158. **చిలుకరించు** రూ. చిలకరించు, చిల్కరించు. స.క్రి. చల్లు, చిమ్ము, చిలుకు. **చిలుకరింపు** రూ. చిల్కరింపు. వి. చిలకరించడం, చల్లడం. **చిలుకుగోలెం** వి. పూలమొక్కలు వేయడానికి కొంపులు పెట్టిన అంచులుండే మట్టితొట్టి. **చిలుకుచెక్క** వి. ఇంటికప్పు వేయడంలో వాడే పల్చని చెక్క, దంతుల మధ్య బిగించే చెక్క. **చిలుకుడు** రూ. చిల్కుడు. వి. చిలకటం. **చిలుకుడుగుంజ** రూ. చిల్కుడుగుంజ. వి. పెరుగు మొ. వాటిని చిలకటానికి ఉపయోగించేగుంజ. **చిలుకుతాడు** రూ. చిల్కుతాడు. వి. జమిలిపగ్గాలతాడు. **చిలుకుపెట్టు[1]** న.క్రి. మట్టిపాత్రలకు అలంకారంగా పూజలుపెట్టు. **చిలుకువాటం** వి. అటక నిర్మించడానికి గోడలో పాతినకొయ్య.

చిలుకు[2] రూ. చిల్కు[2]. వి. **1.** బాణం. ఇందు. 2.58 ; **2.** అలుగు, బాణాగ్రం. ఆం.భా. 2.213.

త. చిలై. బాణం ; మ. చిల.

చిలుకత్తు వి. కవచవిశేషం. ఆం.భా. 2.204. <చిలుకు[2]+అత్తు. **చిలుకమ్ము** రూ.చూ. చిలుకుటమ్ము. వి. బాణ విశేషం. <చిలుకు[2]+అమ్ము. **చిలుకుటమ్ము** రూ. చిలుకమ్ము, చిల్కుటమ్ము. వి. **1.** రెండుఅలుగులు గల బాణం. దశా. 5.115 ; **2.** అలుగు కలిగిన బాణం. <చిలుకు[2]+అమ్ము. **చిలుకుతూపు** వి. అలుగుతో కూడిన బాణం, రెండడుగులబాణం. ఘటికా. 2.86. **చిలుకుమార్చు** రూ. చిల్కుమార్చు. న.క్రి. చంపు. **చిలుకొత్తు** రూ. చిల్కొత్తు. వి. కవచవిశేషం. ప్రబంధ. 5.14. <చిలుకు[2]+ఒత్తు.

చిలుకు[3] వి. **1.** కొలికి, ముడి. పాండు. 5.136 ; **2.** గొళ్ళెం ; **3.** తాళంవేయడానికి వీలుగా అమర్చిన పరికరం.

చిలుకుపెట్టు[2] వి. గొళ్ళెంపెట్టు. **చిలుకుముద్రించు** అ.క్రి. తాళంవేయు. శుక. 3.348.

చిలుకొత్తు చూ. చిలుకు[2].

చిలుక్కొయ్య రూ.చూ. చిలుకకొయ్య. వి. మగ్గం గుంటలో పావు చెక్కల బిగింపుకు పాతిన కొయ్య.

చిలుగు రూ. చిల్గు. వి. దీర్ఘయష్టిక, వృక్షవిశేషం.

చిలుప రూ. చిల్ప. విణ. అల్పమైన, కొద్దిపాటి. శృం.నై. 1.19. వి. **1.** కొంచెంగాచేరి నిలిచేనీరు. మను. 3.136 ; **2.** ముక్క, ఖండం. చంద్రభా. 2.9 ; **3.** కమానుచిరతతాడు బిగింపుకు మెలిపెట్టే చిన్నపుల్ల.

చిలుపచిలుప రూ.చూ. చిలుపచిలుపని. విణ. అత్యల్పమైన, మిక్కిలికొలదియైన. శివరా. 1.50. **చిలుపచిలుపచీకటి** వి. కొద్దికొద్దిగాఉన్న చీకటి. శివరా. 3.96. **చిలుపచిలుపని** రూ. చిలుపచిలుప. విణ. అత్యల్పమైన, మిక్కిలికొలదియైన. భీమ. 4.123, మను. 4.17.

చిలుపచిలుపన్ క్రి.విణ.ద్రు. కొళకొళమనేట్లుగా. ఉ.హరి. 3.27. ధ్వన్యను.

చిలుము[1] రూ. కిలుము, చిల్ము[1]. వి. **1.** విషం. శృం.నై. 8.154 ; **2.** లోహాదుల మలం, రాగిపాత్రలు మొ. వాటిలో కలిగేమురికి. శుక. 2.451 ; విణ. చిలుముకల.

క. కిలుబు. కిలుంపట్టు, కిలుముతో కప్పబడు ; తు. కిలింబు, కిలుబు, కిలుము. కిలిం, రాగిమీద చిలుము

హరింపచేయటం; త. చిలుంపు, చిలింపు. రాగిమోద చిలుం; కళింపు. తుప్పు, కళంకం; మ. కిళర్‌కక్క. కిలుంపట్టు; కిళర్‌ప్పు, కిళాప్ర, కిళింపు. రాగిమోద చిలుం, హరింపచేయటం; కుయి. కిల్ము. తుప్పు.

చిలుముగులియ రూ.చూ. చిల్ముగులియ. వి. ఒకజాతి పాము. **చిలుమువడులు** అ.క్రి. బాగా నష్టం వచ్చు, బాగా ఖర్చగు. **చిలుమువాలు** వి. తుప్పుపట్టిన కత్తి. ఆం. భా. 3.52. విణ. ఉలిపికట్టె, తులుప. ఆం. బా. 3.52. **చిలుమూచీర్రం** వి. శని, దరిద్రం మొ. వాటిని తెలిపే పలుకుబడి. **చిలుమూరు** అ.క్రి. రాగి మొ. పాత్రలలో మురికిపట్టు. హరి.హా 5.142.

చిలుము[2] రూ. చిలిమి, చిలుం, చిల్ము[2], చిల్లము. వి. గంజాయి గొట్టం. పార్వ. 2.98.

చిలుమూచీర్రం చూ. చిలుము[1].

చిలుమూరు చూ. చిలుము[1].

చిలువ[1] రూ. చిల్వ[1]. చూ. చిలుము1. వి. పాము. భార.విరా. 4.118.

చిలువకన్నియ రూ. చిల్వకన్నియ. వి. నాగకన్య. **చిలువగట్టు** రూ. చిల్వగట్టు. వి. తిరపతికొండ. (వేంకటేశ్వరస్వామిని ధరించడానికి) ఆదిశేషుడు తాల్చినకొండ. **చిలువగట్టుదొర** రూ. చిల్వగట్టుదొర. వి. శ్రీవేంకటేశ్వరస్వామి, ఏడుకొండలరాయడు. ప్రబంధ. 25. వ్య. శేషశైలాధిపతి. **చిలువజగము** రూ. చిల్వజగము. వి. నాగలోకం, పాతాళం. అచ్చ.రా.యు. 4.29. **చిలువజందెపుమేటి** రూ. చిల్వజందెపు మేటి. వి. 1. శివుడు; 2. గణపతి. వ్య. పాములను జందెంగా కలశ్రేష్ఠుడు. **చిలువటెంకి** రూ. చిల్వటెంకి. వి. పుట్ట, వల్మీకం. యయా. 4.39. వ్య. పాముల నివాసం. **చిలువతాలుపు** రూ. చిలువతాల్పు, చిల్వతాలుపు, చిల్వతాల్పు. వి. శివుడు, నాగభూషణుడు. వ్య. పాములన్నిధరించేవాడు. **చిలువతాల్పు** రూ.చూ. చిలువతాలుపు. వి. శివుడు. **చిలువతాలుపుబత్తళిక** రూ. చిల్వతాలుపులత్తళిక. వి. సముద్రం. వ్య. శివుడి ఇమ్ములపొది. **చిలువతాల్పువేల్పువలవుటింతి** రూ. చిల్వతాల్పువేల్పువలవుటింతి. వి. పార్వతి. వ్య. శివుడి ప్రియురాలు. **చిలువతిండి** రూ. చిల్వతిండి. వి. 1. గరుత్మంతుడు. ఉ.రా. 5.192; 2. నెమలి. అచ్చ.రా. కిష్కిం. 67. వ్య. పాములన్ని తిండిగాకలది. **చిలువదొర** రూ. చిల్వదొర. వి. నర్వరాజు, వాసుకి. **చిలువపట్టు** రూ. చిల్వపట్టు. వి. వల్మీకం, పుట్టు. అచ్చ.రా.బాల. 28. **చిలువపానుపుదంట** రూ. చిల్వపానుపుదంట. వి. విష్ణువు. **చిలువపేరు** వి. నాగాభరణం. హర. 4.28. **చిలువమన్నడు** వి. నర్వరాజు, శేషుడు. ఉ.రా. 204. **చిలువమల** రూ. చిల్వమల. వి. తిరుపతికొండ. **చిలువమలతేఁడు** రూ. చిల్వమలతేఁడు. వి. వేంకటేశ్వరస్వామి. ప్రబంధ. 186. **చిలువమలవాఁడు** వి. శేషాచలపతి, వేంకటేశ్వరుడు. ప్రబంధ. 161. **చిలువమేఁత** రూ. చిల్వమేఁత. వి. గాలి, వాయువు. వ్య. పాముల ఆహారం. ఆం.భా. 1 59. **చిలువమేఁతరి** రూ. చిల్వమేఁతరి. వి. గరుడుడు. వ్య. పాములన్ని మేతగాకలవాడు. **చిలువమేపరి** రూ. చిల్వమేపరి. వి. పాములు ఆహారంగా గలవాడు, గరుడుడు. నమిర. 6.141. **చిలువమేపరిపచ్చ** రూ. చిల్వమేపరిపచ్చ. వి. గరుడపచ్చ, మణివిశేషం. ప్రబంధ. 5.66. **చిలువయిల్లాండ్రు** వి.బ.వ. నాగులభార్యలు. కాశీ. 1.130. **చిలువరాయఁడు** రూ. చిల్వరాయఁడు. వి. సర్పరాజు, శేషుడు. రామ. 241. **చిలువతేఁడు** రూ. చిల్వతేఁడు. వి. సర్పరాజు. **చిలువలగమికాఁడు** రూ. చిల్వలగమికాఁడు. వి. శేషుడు, పణిరాజు. **చిలువలదొర** రూ. చిల్వలదొర. వి. శేషుడు, పణిరాజు. **చిలువలేమలు** వి.బ.వ. నాగస్త్రీలు. భీమ. 1.98. **చిలువసొమ్ము** రూ. చిల్వసొమ్ము. వి. సర్పభూషణుడు, శివుడు.

చిలువ[2] రూ. చిల్వ[2]. వి. అడవిపొట్టిబాతు.

చిలువ[3] రూ. చిల్వ[3]. విణ. కొద్ది.

చిలువానపుమిద్దె చూ. చిలువానము.

చిలువానము రూ. చిల్వానము. వి. 1. ఇంటి ఖర్చుకు వేరుగా ఉంచే చిల్లర. శుక. 3.348; 2. కూడబెట్టిన ధనం.

క. చిలవాన. చిల్లర; తు. చిలవాన, చిల్వాన; త. చిల్వానమ్, చిలువాణమ్. సంచితం, మిగిలినది, ఇంటి ఖర్చులో మిగిలినది. చిల్లరద్రవ్యం; మ. చిలవానమ్.

<త. చిలువాణమ్.

చిలువానపుమిద్దె వి. చిల్లర వంటసామానుంచేగది. **చిలువాయనము**[1] రూ. చిల్వాయనము. విణ. క్షుద్రమైన. పాండు. 2.85, 4.77. వి. చిల్లర.

చిలువాయనము[2] వి. నక్క.

చిలువాలపాయసము చూ. చిలువాలు.

చిలువాలు రూ. చిఱువాలు, చిల్వాలు. వి. ఇగరకాచినపాలు, కర్దమీకృతదుగ్ధం. రం.రా.బాల. 53 వ. 21 పం.

చిలువాలపాయసము వి. పాలపరమాన్నం. చంద్రభా. 4.77.

చిల్క రూ. చిలక, చిలుక. వి. 1. శుకం. పక్షివిశేషం. కు.సం. 3.36; 2. చిలకతోటకూర. ఆం.భా. 2.73; 3. ఇరుసు తుది చీల, ఆణి. ఆం.భా. 2.203; 4. కొన్ని రెక్కల పురుగుల పేర్లలో తుదిపదం; 5. తలుపు బిగించే ఒకానొక గడియ.

క. తు. గిళి, గిణి. చిలుక; త. కళి, కిళ్ళై. చిలక; మ. కిళి; కో. కిళివక్రై; గోం. కిళ్; పర్జి. కిళ్; గ. కిరిణీ.

పో.చూ. నం. శుక-. చిలుక.

మూ.ద్రా. *కిళ్.

చిల్కకుచక్కెరవెట్టు (-పెట్టు) స.క్రి. చిలకకు ఆహార మిచ్చు. రాజగో. 2.10. **చిల్కకొయ్య** రూ.చూ. చిలుకకొయ్య. వి. వస్త్రాదులుంచడానికి గోడలో కట్టిన చిలుకలవంటి ఆకారంగల కొయ్య. నాగదంతకం. పండి. చ. 1. 42 వ. **చిల్కగోణము** రూ.చూ. చిలుకగోణము. వి. అతుకులు వేసిన గోచి. **చిల్కచదువు** రూ.చూ. చిలుకచదువు. వి. అర్థం చేసుకోకుండా చదివే చదువు. పల్నా. 37. **చిల్కతత్తడిరవుతు** రూ.చూ. చిలుకతత్తడిరౌతు. వి. మన్మథుడు. **చిల్కతత్తడిరౌతు** రూ.చూ. చిలుకతత్తడిరౌతు.

వి. మన్మథుడు. చిల్కతాళి రూ.చూ. చిలుకతాళి. వి. పైభాగంలో రెండువైపులా చిలుకరూపం కలిగిన పతకం. ద్వి.శ.సా. 1.13 పు. 17 పం. చిల్కతాళీ రూ.చూ. చిలుకతాళి. వి. పైభాగంలో రెండుపక్కల చిలకరూపం కల్గిన పతకం. చిల్కతేరు వి. చిలకలు నడిపేరథం. శృం.నై. 7.41. చిల్కతోటకూర రూ.చూ. చిలుకతోటకూర, ఒకరకం తోటకూర. వి. హిలమోచిక. చిల్కనాలుక రూ.చూ. చిలుకనాలుక. వి. శుకనాళం, వృక్షవిశేషం. చిల్కనాలుకకూర రూ.చూ. చిలుకనాలుకకూర. వి. శుకనాళం, వృక్షవిశేషం. చిల్కబోధ వి. చిలక్కి చెప్పినట్లు బోధపరచడం. భార. విరా. 5.105. చిల్కయారె (-ఆరె) రూ.చూ. చిలుకయారె. వి. చర్మకారుడు ఉపయోగించే చెప్పులుకుట్టే నూది. చిల్కలకొలికి రూ.చూ. చిలుకల కొలికి. వి. స్త్రీ. చిల్కల కొల్కి రూ.చూ. చిలుకల కొలికి. వి. 1. చిలకలకొలుకుల వంటి కొలుకులు గల స్త్రీ. ఉ.రా. 6.27; 2. అందగత్తె. శుక. 1.493. చిల్కలచదువు రూ.చూ. చిలుకల చదువు. వి. అర్ధజ్ఞానం లేని చదువు. పాండు. 3.36. చిల్కమోట వి. ఇంటి కప్పు వేయడంలో వాడే పల్చని చెక్క. చిల్కవార్వపుజోడు రూ.చూ. చిలుకవార్వపుజోడు. వి. మన్మథుడు. చిల్కవార్వంపుమేటివజీరుఁడు రూ.చూ. చిలుకవార్వంపు మేటి వజీరుఁడు. వి. మన్మథుడు. చిల్కసముద్రము వి. ఒక సరస్సు. కాశీ. 1. 60.

చిల్కగుల్ల రూ.చూ. చెలకగుల్ల. వి. పొలాల్లో దొరికే గవ్వ.

చిల్కడ రూ.చూ. చిలకట. వి. 1. కోశబంధ గుణం, కత్తి ఒరకు కట్టేతాడు. ఆం.భా. 2.215; 2. పగ్గం మొ. వాటి కొసకు వేసే కొలికి ముడి; 3. ఎద్దు గంతను బిగించటానికి తాడుకొసకువేసే గుండ్రని ముడి.

చిల్కరించు చూ. చిల్కు[1].

చిల్కరింపు చూ. చిల్కు[1].

చిల్కావరిడిజైను వి. తివాసీ నేతలో వచ్చే ఒకరకం డిజైను.

చిల్కు[1] రూ.చూ. చిలుకు[1]. అ.క్రి. (ద్రవం) ఊరు. హంస. 1.34. విణ. కురిసే, వర్షించే. పాండు. 4.112.

చిల్కరించు రూ.చూ. చిలుకరించు. స.క్రి. చల్లు, చిమ్ము. చిలుకు. చిల్కరింపు రూ.చూ. చిలుకరింపు. వి. చల్లడం, చిలకరించడం. చిల్కుడు రూ.చూ. చిలుకుడు. వి. చిలకటం. చిల్కుడుగుంజ రూ.చూ. చిలుకుడుగుంజ. వి. పెరుగు మొ. వాటిని చిలకటానికి ఉపయోగించే గుంజ. చిల్కుతాడు రూ.చూ. చిలుకుతాడు. వి. జమిలిపగ్గాల తాడు.

చిల్కు[2] రూ.చూ. చిలుకు[2]. వి. 1. బాణం; 2. అలుగు, బాణాగ్రం.

చిల్కుటమ్ము రూ.చూ. చిలుకుటమ్ము. వి. అలుగుతో కూడిన బాణం, రెండలుగులుగల బాణం. చంద్రికా. 4.125. చిల్కుమార్చు రూ.చూ. చిలుకుమార్చు. స.క్రి. చంపు. చిల్కులకోల వి. అలుగు గలిగిన బాణం, రెండలుగుల బాణం. ప్రబంధ. 182. చిల్కొత్తు రూ.చూ. చిలుకొత్తు. వి. కవచవిశేషం. < చిల్కు[2] + ఒత్తు.

చిల్కొత్తు చూ. చిల్కు[2].

చిల్గు రూ.చూ. చిలుగు. వి. దీర్ఘయష్టిక, వృక్షవిశేషం.

చిల్డ్రిన్‌వార్డు వి. పిల్లల ప్రత్యేకమైన గది లేదా విభాగం.
ఇం. *Children Ward.* పిల్లల విభాగం.
< ఇం. Children Ward.

చిల్ప రూ.చూ. చిలుప. వి. 1. నిల్వనీరు; 2. ముక్క; 3. కమానును. విణ. చిన్న.

చిల్పి చూ. చిప్పి[1]. వి. ఆచార్యుడు, కంసాలి. ద. హిం. శా. సంపు. 10 శా. సం. 396. క్రీ.శ. 1261.
సం. శిల్పిన్. శిల్పి.
< సం. శిల్పిన్.

చిల్మి వి. కూజానుంచి నీరు బైటికిపోయే భాగం.

చిల్ము[1] రూ.చూ. చిలుము[1]. విణ. చిలుముకల. ఆము. 1.61. వి. 1. లోహాదుల మలం, రాగి చెంబు మొ. వాటిలో కలిగే మురికి; 2. విషం.

చిల్ముగులియ రూ. చిలుముగులియ. వి. సర్పవిశేషం. సిం. ద్వా. 8.98.

చిల్ము[2] రూ.చూ. చిలుము[2]. వి. గంజాయిగొట్టం.

చిల్ల[1] రూ. చీల[1], చీళ, జిల్ల[1], సీల. వి. 1. బాణాగ్రంలో చెవివలె వంకరగా ఉండే ములికి. భార. శాంతి. 2.421; 2. మోటబొక్కెన తూములోదూర్చి మోకుజారకుండా వేసిన కొయ్యముక్క; 3. కట్టెమేకు; 4. పండ్లమాను, కార్లపొలిక మొ. వాటి దిండుకు వేసిన కొయ్యముక్క; 5. పిల్లుల్ని, పందుల్ని పొడిచే ఈటె; 6. మొన ఉన్న ఇనప లేక కొయ్యముక్క; 7. బండి చక్రం జారిపోకుండా కుండ పక్కన ఇరుసులోకి దించిన మేకు; 8. పంటి ఆకుల బిగింపుకు వేసే అడ్డబద్ద; 9. ఆసుపీటకు దిగ్గొట్టిన నిలువు పుల్ల; 10. పడుగును ఊడ్తెకు కలిపేతాడు, చివరకట్టిన పుల్ల; 11. అచ్చు కట్టేటప్పుడు వడిదారాలు ఒకే పొడుగులో రావటానికి అచ్చువడులలో బిర్రుపెట్టే కొయ్యచెక్క; 12. పన్నెకట్టుబడిలో ఈనెపుల్లల వరసకు చివరబిగించిన వెదల్పు బద్ద; 13. అరమగ్గం నిలువు పట్టెకు మేరువు పలకకు బిగించి తాడువడి బిర్రుపెట్టే పుల్ల; 14. కుచ్చు తాడుపుల్ల; 15. నేతమోకును చుట్టే పళ్ళచక్రం తిప్పటానికి చేతిగూటానికి బిగించిన పుల్ల.

నం. శల్య-. ఈటె, బాణం, ముల్లు; ప్రా. చిల్ల-, సల్ల-, సిల్ల. అస్త్ర విశేషం.
< ప్రా. చిల్ల-.

చిల్లకట్టె వి. 1. బాలక్రీడా విశేషం. హంస. 3.146; 2. చివరన ఇనపమొన ఉన్న కట్టె; 3. కళ్ళంలో గడ్డిలాగే కర్ర. చిల్లకఱ్ఱ వి. 1. బాలక్రీడా విశేషం; 2. కళ్ళంలో గడ్డిలాగే కర్ర, కొంకి కర్ర. చిల్లకొయ్య వి. అటక లమర్చేందుకు గోడలో నాటిన కొయ్యముక్క. చిల్లకోల వి. 1. చిల్లలుగల బాణం, కర్ణిశరం; పి. శకు. 1.113; 2. బిందిపాలం, విడిచివాటు గుదియ, ఆయుధ విశేషం. ఆం.భా. 2.216; 3. కొరడా, ఐదారు తాళ్ళు విడివిడిగా కల కొరడా. చిల్లగొండి(-కొండి) వి. తోమరం (చిన్నయాటె). చిల్లచీరుకులాడు అ.క్రి. నయ్యాటలాడు. చిల్లజీర్కులు వి.బ.వ. బాలక్రీడా విశేషం. చిల్లపుల్ల వి. పంటె ఆకులు

బిగింపుకు వేసే అడ్డబద్ద. చిల్లపూట వి. కొయ్య చిల్లలు పెట్టి వేసిన పూట. చిల్లలకాడు వి. పడుగు చాపేటప్పుడు, ఈడ్తె అడ్డపట్టెనూ, పడుగేరే కర్రనూ కలిపేతాడు.

చిల్ల[2] వి. **1.** పాయ, చీలిక; **2.** ఖండం, ముక్క. విణ. శూన్యమైన, వట్టి.

పో.చూ. నం. శిలా. రాయి;

క. కెల్లె. చీలిక, చిన్నముక్కలైపోవు; తు. కెలు. చీలిక; త. చిల్లి. రాయి మొ. వాటి చిన్న తునకలు.

చిల్లకుండ వి. చచ్చినప్పుడు శిలలదగ్గర కొట్టడానికి వాడేకుండ. **చిల్లచెవులు** వి.బ.వ. వట్టిచెవులు, ఆభరణాలు లేని చెవులు. **చిల్లజగడము** వి. పనికిమాలిన జగడము. **చిల్లజడ** వి. పాయజడ. కకుత్స్థ. 1.120. **చిల్లతర్కములు** వి.బ.వ. చిల్లరవాదాలు. కు.సం. 8.136. **చిల్లపాయ** వి. నాలుగైదు పాయలు కలిసి ఒకటిగా ఉండేరకం. **చిల్లపెంకు** రూ.చూ. చిల్లపెంచు. వి. **1.** పగిలిన కుండ మొ. వాటి ముక్క; **2.** మట్టిపాత్రల మీద అలంకారంగా గుర్తులు వేయడానికి సారెమీద మన్ను గోకడానికి ఉపయోగించే చిన్న పెంకుముక్క. **చిల్లపెంకుమాత్రము** వి. విలువలేనిది. శుక. 1.431. **చిల్లపెంచు** రూ. చిల్లపెంకు. వి. పగిలిన కుండముక్క మొ. వాటి చిన్నముక్క. బసవ. 3.499. పం. చిల్లపెంచాదిగా క్రి.విణ. పూర్తిగా. బసవ. 3.64. <చిల్లపెంచు + ఆది + కా (అగు[7]). **చిల్లాకు** వి. ఎంగిలాకు, చిన్న ఆకు.

చిల్ల[3] వి. **1.** కతకం, ఇందుగ, వృక్షవిశేషం. ఆం.భా. 2.63; **2.** సిద్రకం, వృక్షవిశేషం. ఆం.భా. 2.66; **3.** నేలల్లో పేరునంటుకొని పెరిగే పసుపుకొమ్ము; **4.** కేళికంప. ఒక రకం కంచె మొక్క (Comniphora beroyi).

సం. సిద్రక-. వృక్షవిశేషం; ప్రా. సిల్లయ-.

క. చిల్ల, చిల్లు, చిత్తు, చలి; త. ఇత్, ఇల్లమ్, ఇల్లి, ఇల్వ, చిల్లమ్. ఇందుగు చెట్టు, చిల్ల చెట్టు (Strychnos polatarum).

<ప్రా. సిల్లయ-.

చిల్లకంప వి. అందుగు, వేసవిలో పూసే సువాసనగల పసుపుపచ్చ పూలు, మెరిసే నల్లటి పళ్ళుగల ఒక కంచె మొక్క (Comniphora beroyi). **చిల్లగింజ** వి. ఇందుగు గింజ. వరాహ. 7.29.

చిల్ల[4] వి. ఆడు గద్ద.

ఒ. చిల్లో. గద్ద.

<ఒ. చిల్లో.

చిల్ల[5] వి. పిల్లకాలవ.

చిల్లతుంగ వి. చెమ్మనేలల్లో బాగా పెరిగే తుంగ (Cyperus haspan). **చిల్లయిడు** స.క్రి. చేలో గండి ఏర్పరచు.

చిల్ల[6] వి. ధూపద్రవ్య విశేషం.

సం. సిల్లా. ధూపద్రవ్య విశేషం.

చిల్లమడ్డి వి. అందుగు బంకతో చేసిన ధూప ద్రవ్య విశేషం.

చిల్లగొండి రూ.చూ. చిల్లంగిగొండి. వి. కలహశీలుడు, జగడాల మారి.

చిల్లంగి రూ. చిళ్ళంగి. వి. **1.** మూలికాదులచేత చేసే ఉచ్చాటనాది క్రియ, కార్మణం; **2.** కలహం, కొంటెతనం; **3.** చేతబడి లాంటిది.

చిల్లంగిగొండి రూ. చిల్లగొండి. వి. కలహశీలుడు, జగడాలమారి. **చిల్లంగిచేత** వి. **1.** మోసం; **2.** కొంటె పని; **3.** చేతబడి. **చిల్లంగిచేతలు** వి.బ.వ. కొంటె పనులు. సిం. ద్వా. 4.22. **చిల్లంగిపొత్తు** రూ.చూ. చిల్లంగిపోతు. వి. దయ్యాలు పెట్టేవాడు, దయ్యాలపోతు. **చిల్లంగిపోతు** రూ. చిల్లంగిపొత్తు. వి. దయ్యాలపోతు, దయ్యాలను పెట్టే స్త్రీ, దయ్యాలను పెట్టే పురుషుడు.

చిల్లము రూ.చూ. చిలుము[2]. వి. గంజాయి గొట్టం.

చిల్లర వి. **1.** చిలుకు, అల్పవిశేషం, శేషం. పల్నా. 106; **2.** చింతపండు, మిరపకాయ మొ. అల్ప సంభారం, సామాన్యపు నరుకు. రాజవా. 2.69; **3.** దుష్ట కృత్యం, చెడ్డపని. కువ.చ. 3.7; **4.** చిన్న నాణేల మొత్తం; **5.** నక్షత్రకాయ బాపతు. విణ. సామాన్యమైన, క్షుద్రమైన. తుచ్ఛమైన. ఉ.రా. 4.335.

క. చిల్లఱ, చిల్లఱు, చిల్లె. అల్పత్వం, చిన్నతనం, విభాగాలు, రూపాయి కంటే తక్కువ ధర గల సొమ్ము; చిలవాన్. చిల్లర డబ్బులు; తు. చిల్లరె. చిల్లర, స్వల్పం; త. చిల్లఱై. నానావిధాలైన చిల్లర వస్తువులు, విభజింపబడ్డ పరిణామాలు, చిల్లర సొమ్ము; చిల్వానమ్. స్వల్పమైన, చిల్లరయైన, ఇంటి కర్చులో మిగిలిన చిల్లర; మ. చిల్లఱ. చిన్న, అల్పమైన విషయం; కో. చిల్లో. పూర్ణ సంఖ్యలో స్వల్ప సంఖ్య; తో. సిలొర్. వెండి, చిల్లర.

చిల్లరకాడు వి. చిల్లరవాడు, సామాన్యుడు. **చిల్లర చితుకగు** అ.క్రి. రానికి రంగానికి రానట్లయిపోవు. **చిల్లర జనము** వి. కూలినాలి చేసుకునేవారు, చిల్లరవాళ్ళు. **చిల్లర దుకాణము** వి. కిరాణా దుకాణం, బోకున కారుండా విడి విడిగా వస్తువుల్ని అమ్మే దుకాణం. **చిల్లరదేవుళ్లు** వి.బ.వ. చిన్న చిన్న దేవుళ్ళు. శ్రీనాథుని చాటువు. **చిల్లరపబ్బములు** వి.బ.వ. చిన్న చిన్న శుభకార్యాలు. శుక. 2.521. **చిల్లర బేరము** వి. చిన్న బేరం. **చిల్లరబేరగాడు** వి. అమ్మంతగాడు, చిల్లర వస్తువుల్ని బేరం చేసేవాడు. **చిల్లరమోపు** వి. కొంచెంపాటి కట్ట లేక మూట. ద. హిం. శా. సంపు. 4. శా.సం. 935. క్రీ.శ. 1269. **చిల్లరమ్మ** వి. చిల్లకోల, తూట్లుకల అమ్మ. రా. వి. 3.65. <చిల్లర + అమ్మ. **చిల్లరరాయి** వి. గోడల కట్టులడిలో వాడే రాతి ముక్క. **చిల్లరవాడు** విణ. చిల్లరకాడు, సామాన్యుడు. ఆం.భా. 3.16. **చిల్లరవారు** విణ. బ.వ. అల్పులు. తక్కువ కులాల వారిని పూర్వం అనేవారు. భాస్క.రా. 75, పల్నా. 5. **చిల్లరవాసం** వి. మారుజాతి, కొయ్యవాసం. **చిల్లరవెచ్చములు** వి.బ.వ. పప్పు బియ్యం మొదలైన వస్తువులు. శుక. 2.183. **చిల్లరషరకస్తులు** వి.బ.వ. వివిధ సామాన్య వర్తక వస్తువులపై విధించే సుంకాలు. నెల్లూరు శాసనాలు. 105. క్రీ.శ. 1571. **చిల్లరసంసారులు** వి.బ.వ. తక్కువ డబ్బుకల

కుటుంబాలవారు. **చిల్లరసేయు (-చేయు)** స.క్రి. కలచు, కలవరపెట్టు. భక. 3.535.

చిల్లాకట్టి వి. బిళ్ళంగోడు ఆట, కోడుబిళ్ళ.

చిల్లాకు చూ. చిల్ల[2].

చిల్లాడము రూ.చూ. చిల్లాణము. వి. వంకర కత్తి, బాకు.

చిల్లాడు స.క్రి. చెదరగొట్టు. అ.క్రి. తొలగిపోవు.

చిల్లాణము రూ. చిల్లాడము. వి. కర్రశస్త్రం, బాకు. చంద్రాంగ. 2.89.

క. చిల్లాణ, చిన్న బాకు.

చిల్లాపల్లా వి. చెల్లాచెదరు.

చిల్లి రూ. చిల్లు[2]. వి. తూటు, రంధ్రం. వైజ. 3.123.

సం. ఛిద్ర-, చిద్ర-. రంధ్రం; ప్రా. ఛిల్ల-; అమా. జైమహా. శౌర. చిల్ల.

క. జిల్లి. మట్టి పాత్రలోని తూటు; త. ఇల్లి, చిల్లి; మ. చిల్లికుక్కుత్తు. చిన్న రంధ్రం.

<ప్రా. చిల్ల-.

చిల్లికడవ వి. సారాగూనపై బోర్లించి పెట్టే రంధ్రం కలిగిన మట్టికుండ. **చిల్లిచీమ** వి. ఒక జాతి చేప. **చిల్లిపడు** అ.క్రి. రంధ్రం అగు, బెజ్జంపడు. **చిల్లిపోవు** అ.క్రి. రంధ్రాలు పడు. **చిల్లులుపడు** అ.క్రి. తూట్లుపడు. **చిల్లులుపుచ్చు** రూ.చూ. చిల్లులువుచ్చు. స.క్రి. తూట్లుపడజేయు. **చిల్లులుపెనం** వి. నగభాగం వరకు రంధ్రాలుండి గంజి వార్పుకు వాడే రెండంచులు కలిగిన మట్టిమూకుడు. **చిల్లులుమూకుడు** వి. నగభాగం వరకు రంధ్రాలుండి గంజి వార్పుకు వాడే రెండంచులు ఉండే మట్టిమూకుడు. **చిల్లులువుచ్చు (-పుచ్చు)** రూ. చిల్లులుపుచ్చు. స.క్రి. తూట్లు పడజేయు. ఆము. 2.13. **చిల్లులువోవు (-పోవు)** అ.క్రి. తూట్లుపడు. శృం.నై. 4.24.

చిల్లిక వి. చిమ్మలు, ఇలకోడి.

సం. ఝిల్లికా. ఈలపురుగు.

<సం. ఝిల్లికా.

చిల్లికోల వి. విరదాడు, చిరతలబుడ్డి వాళ్ళు దండ మీదుగా కొట్టుకొనే మొదలు లావు చివర సన్నంగా వేసిన తాడు.

చిల్లు[1] వి. **1.** నీరు, చమురు మొ. పైకి చిమ్మటం మొ. వాటి ధ్వనికి అనుకరణం. కళా. 2.9; **2.** నరిచేసేటప్పుడు పడుగుమీద గంజి చిలకరించటం.

చిల్లు[2] రూ.చూ. చిల్లి. వి. రంధ్రం, కన్నం.

చిల్లుపాల్లు వి. చిందర వందర. కృష్ణ. 3.30. **చిల్లుపాల్లు సేయు (-చేయు)** స.క్రి. ధ్వంసంచేయు. కృష్ణ. 3.30. **చిల్లులగంటి** వి. చిల్లులుగల లోతులేని వెడల్పు గరిటె. **చిల్లుసెల్లులు** వి.బ.వ. పనికిరానివి లేదా పనికి వచ్చేవి.

చిల్లుల్లి వి. చిల్లపాయ.

చిల్లెరగాళ్ళు చూ. చిల్లరవారు. వి.బ.వ. తక్కువకులాలవారు.

చిల్లోటి వి. ఒక విధమైన డాలు, ఖేటక విశేషం. ఆం.భా. 2.216.

చిల్లోటికేడము రూ.చూ. చిల్లోటికేవడము. వి. ఒక రకం డాలు. **చిల్లోటికేవడము** రూ. చిల్లోటికేడము. వి. ఒక విధమైన డాలు.

చిల్వ[1] రూ.చూ. చిలువ[1]. వి. నోటిలో విషం గలది, పాము. మను. 3.62.

చిల్వకన్నియ రూ.చూ. చిలువకన్నియ. వి. నాగకన్య. **చిల్వగట్టు** రూ.చూ. చిలువగట్టు. వి. శేషశైలం. **చిల్వగట్టుదొర** రూ.చూ. చిలువగట్టుదొర, శ్రీ వేంకటేశ్వరస్వామి. **చిల్వగమికాడు** వి. సర్పరాజు, శేషుడు. అచ్చ.రా.యు. 15. **చిల్వజగము** రూ.చూ. చిలువజగము. వి. నాగలోకం, పాతాళం. **చిల్వజందెపుమేటి** రూ.చూ. చిలువజందెపుమేటి. వి. **1.** శివుడు; **2.** గణపతి. **చిల్వటెంకి** రూ.చూ. చిలువటెంకి. వి. వల్మీకం, పుట్ట. **చిల్వతాలుపు** రూ.చూ. చిలువతాలుపు. వి. శివుడు. **చిల్వతాలుపుబత్తళిక** రూ.చూ. చిలువతాలుపు బత్తళిక. వి. సముద్రం. వ్యు. ఈశ్వరుడి అమ్ములపొది. **చిల్వతాల్పు** రూ.చూ. చిలువతాలుపు. వి. నాగభూషణుడు, శివుడు. **చిల్వతాల్పువేల్పు వలపుటింతి** రూ.చూ. చిలువతాల్పువేల్పువలపుటింతి. వి. పార్వతి. **చిల్వతిండి** రూ.చూ. చిలువతిండి. వి. **1.** గరుత్మంతుడు; **2.** నెమలి. **చిల్వదొర** రూ.చూ. చిలువదొర. వి. సర్పరాజు, వాసుకి. **చిల్వపట్టు** రూ.చూ. చిలువపట్టు. వి. వల్మీకం, పుట్ట. **చిల్వపానుపుదంట** రూ.చూ. చిలువపానుపుదంట. వి. విష్ణువు. **చిల్వమల** రూ.చూ. చిలువమల. వి. శేషాచలం, తిరుపతికొండ. **చిల్వమలజేడు** రూ.చూ. చిలువమలజేడు. వి. శేషాచలపతి, వేంకటేశ్వరస్వామి. **చిల్వమేత** రూ.చూ. చిలువమేత. వి. గాలి. **చిల్వమేతరి** రూ.చూ. చిలువమేతరి. వి. పాములు ఆహారంగాగలవాడు. **చిల్వమేపరి** రూ.చూ. చిలువమేపరి. వి. గరుడుడు. **చిల్వమేపరిపచ్చ** రూ.చూ. చిలువమేపరిపచ్చ. వి. గరుడపచ్చ, మణివిశేషం. **చిల్వరాయడు** రూ.చూ. చిలువరాయడు. వి. సర్పరాజు. **చిల్వజేడు** రూ.చూ. చిలువజేడు. వి. సర్పరాజు. **చిల్వలగమికాడు** రూ.చూ. చిలువలగమికాడు. వి. శేషుడు, సర్పరాజు. **చిల్వలదొర** రూ.చూ. చిలువలదొర. వి. ఫణిరాజు, శేషుడు. **చిల్వసొమ్ము** రూ.చూ. చిలువసొమ్ము. వి. సర్పభూషణుడు, శివుడు. **చిల్వసొమ్ములికి** వి. రౌద్రాస్త్రం. పాశుపతాస్త్రం. భాస్క. రా.యు. 1049.

చిల్వ[2] రూ.చూ. చిలువ[2]. వి. అడవి పొట్టిబాతు.

చిల్వ[3] రూ.చూ. చిలువ[3]. విణ. కొద్ది.

చిల్వానము రూ.చూ. చిలువానము. వి. **1.** ఇంటివాడుకపు సరుకు; **2.** కూడబెట్టిన ధనం.

చిల్వాయనము రూ.చూ. చిలువాయనము[1]. విణ. క్షుద్రమైన; వి. చిల్లర.

చిల్వాలు రూ.చూ. చిలువాలు. వి. ఇగరకాచిన పాలు.

చిళ్ళ విణ. చీలిన. వి. కొన, అంచు, పంగ.

క. చిళ్ళె. రెండుపాయలవటం, భాగం, పాయ (రెండు కొమ్మలు చీలినట్లు); కొ. చిల్. చెట్టు కొమ్మ, నది పాయ; చిల్‌కట్. రెండుగా చీలిక ఉన్న కొమ్మ.

చిళ్ళకోల వి. అనేక దారులుకల చౌకు.

చిళ్ళంగి రూ.చూ. చిల్లంగి. వి. కోయజాతులవారు మనిషిని అడవి జంతువుగా మార్చే క్షుద్ర విద్య, చేతబడి.

చిళ్ళచెట్టు వి. కతకం, చిందుగ.

చివక[1] వి. గన్నంగా నిడుపుగా ఉండే చిన్నకొమ్మ, ఉపశాఖ, చివ్వ. ఆం.దా. 2.37.

చివక[2] రూ.చూ. చివుక[1]. వి. పావలా.

చివకట్టు వి. **1.** మరమగ్గం దొమ్మకు, నిలువ పట్టెకు ఏట వాలుగా బిగించిన కర్ర; **2.** తిరుగుడు కర్ర గుబ్బ; **3.** దంతెను మోసే పంగల కొయ్య.

<చివ్వ[1]+కట్టు.

చివగడ వి. ఆయుధ విశేషం.

చివంగి రూ.చూ. చివ్వంగి. వి. చిరుతపులి.

చివగి రూ.చూ. చివ్వంగి. వి. తరక్రువు, సివంగి.

చివచివ వి. శీఘ్రగమనాదుల్లో ఆయ్యే ధ్వనికి అనుకరణం. రామాభ్యు. 4.90. ధ్వన్యనుకరణం.

చివచివగా క్రి. విణ. క్రు. గబగబా. కళా. 8.95.

<చివచివ+అగు[7]. చివచివలాడవు అ.క్రి. అరమరిక లేకుండు. రాధికా. 4.102. <చివచివ+-లు+ఒడవు.

చివర వి. **1.** భాగం, కొన, తుద, అంతం. కాశీ. 2.12; **2.** ఉపశాఖ. ఆం.దా. 2.37; **3.** అచ్చు కట్టేటప్పుడు అని పెండి పోగులు చెదరకుండా పెట్టిన సన్నచెత్తం; **4.** దండె పట్టగరి పదును పోగులు నెరపటానికి అచ్చు దగ్గర నేత పడుగులో దూర్చిన సన్నచెత్తం; **5.** దోనుగకు బిగించే బద్దలో దూర్చిన సన్నచెత్తం; **6.** పట్టుమగ్గం బిగించుకోనం మిడిగడాటానికి పగ్గంలో నేసిన కొలికి.

చివరతాడు వి. నవలక్ష గుండు వేలాడదీసిన దారం. చివరది విణ. కడపటిది, కడగొట్టుది. <చివర+అది. చివరరాయి వి. నవలక్షగుండు. చివరలాక వి. నేత పడుగులో చువ్వ పెండి దూర్చిన పెమరుబద్ద. చివరిబద్దె వి. బట్టలో చివరివైపు నేసి వదిలిన బద్దె. చివర్లకమ్మి వి. ఒకరకం చీరకమ్మి. చివర్లకట్టు వి. చీర కమ్మికి రెండు వైపులా రెండేసి పోగులు (గీరలు) వచ్చేట్టు నెయ్యడం.

చివరిబద్దె చూ. చివర.

చివర్లకమ్మి చూ. చివర.

చివర్లకట్టు చూ. చివర.

చివాలున రూ. చివాల్న. క్రి. విణ. క్రు. తటాలున, అతి శీఘ్రంగా. లవ్య. 1.14.

చివాల్న రూ.చూ. చివాలున. క్రి.విణ.క్రు. ఒక్కఉదుటున, ఒక్కసారిగా.

చివికిపోవు చూ. చిక్కు[2].

చివికివెలమ వి. కాకజంఘ, వెలమసంది, వృక్షవిశేషం. ఆం.భా. 2.66.

చివించు చూ. చివురు.

చివుక[1] రూ. చివక[2]. వి. చూపాయిలో నాలుగోవంతు, పావలా.

చివుక[2] రూ.చూ. చీవుక. వి. ఒకజాతి గబ్బిలం.

చివుకపిట్ట వి. ఒకజాతి గబ్బిలం, జతుక. చివుకపిల్లి వి. గబ్బిలంలాగ రెక్కలు కలిగి పిల్లిలా ఉండే జంతువు.

చివుకంతయుఁబోవు చూ. చిక్కు[2].

చివుకు[1] రూ. చివుక్కు. వి. **1.** మనసు కొచ్చడంలోని అనుకరణం. పరాహా. 11.71; **2.** పైకి లేవడం (ఎగయటం)లోని అనుకరణం. విష్ణు పు. 2.

చివుకుచివుక్కను అ.క్రి. మనసు బాధపడు. రాధికా. 4.102. <చివుకు[1]+చివుక్కు+అను.

చివుకు[2] అ.క్రి. **1.** కృశించు, చిక్కు, క్షీణించు. భార.ఆరణ్య. 1.211; **2.** క్షోభించు, కలగు. భార.శాంతి. 1.197; **3.** (తడవటం, పాతబడటంవల్ల) సారహీనమగు, జీర్ణమగు విజ్ఞా. ఆచా. 129; **4.** చచ్చు. హరి.హూ. 2.196. విణ. చీకిన, నిస్సారమైన, జీర్ణమైన. మొల్ల. బాల. 93.

త. చీఱు, చీత్తై. కుళ్ళిన, చెడిన; మ. చీక, చీన్నుక. చెడు, పాడగు; చీక్కు. చెడిన; కో. కిఱ్. పాడగు; కొలా. సివ్క; కురు. కిట్టో: మాల్తో, కిఱ్.

మూ.ద.ద్రా. *కిఱ్-/ *కి-.

చివికిపోవు అ.క్రి. సారహీనమై చెడు. చివుకంతయుఁబోవు అ.క్రి. సారంపోవు. హంస. 2.138. చివుకుచెదారము వి. మిక్కిలి చివికినది, బాగా శిథిలమైనది. చంపూ రా. 3.146.

చివుక్కను చూ. చివుక్కు.

చివుక్కు రూ.చూ. చివుకు[1]. వి. **1.** (మనస్సు) నొచ్చడంలో అనుకరణం. కళా. 3.47; **2.** ఎక్కడం, దాటడం మొ. వాటిలో అనుకరణం. కళా. 5.111.

చివుక్కను అ.క్రి. హఠాత్తుగా మనస్సు కలతపొందు. <చివుక్కు+అను. చివుక్కునదాఁటు స.క్రి. ఒక్క ఉదుటులో లంఘించు. కవిక. 2.70. చివుక్కుననెక్కు(-ఎక్కు) స.క్రి. ఒక్క ఉదుటులో ఎక్కు. హంస. 1.192. చివుక్కుమను అ.క్రి. చివుక్కను, మనస్సుకు బాధ కలుగు. <చివుక్కు+అను. చివుక్కురు వి. మనసు నొవ్వటంలో అయ్యేదానికి అనుకరణం. కళా. 3.47, ప్రభా. 3.92. చివుక్కురుమను అ.క్రి. చివుక్కను, అక్కిలిపడు. <చివుక్కురు+అను.

చివురాకు చూ. చివురు.

చివురాకుఁదిండి చూ. చివురు.

చివురు రూ.చూ. చిగురు[1]. వి. **1.** పల్లవం, కినలయం. కు. సం. 5.162; **2.** గడప, అరుగు మొ॥ వాటికి ముగ్గులో పెట్టే అలంకార విశేషం; **3.** దంతాలకు చుట్టూ, గోళ్ళ కింది ఉండే మెత్తని మాంసం. విణ. లేతయైన.

చివిరించు రూ.చూ. చిగురించు. అ.క్రి. **1.** పల్లవించు, చిగురుతొడుగు. చంద్రికా. 4.37; **2.** వర్ధిల్లు. చివురాకు రూ.చూ. చిగురాకు. వి. లేతాకు. పల్లవం. శివ రా. 3.118. చివురాకుఁదిండి (-తిండి) రూ. చిగురాకుఁదిండి. వి. పికం. కోయిల. చంద్రాంగ. 4.191. చివురుఁగెమ్మోవి వి. చిగురువంటి ఎఱ్ఱని పెదవి. శృం.నై. 8.47. <చివురు+కెమ్మోవి. చివురుఁగైదువుజోదు రూ. చిగురుఁగైదువుజోదు. వి. మన్మథుడు. శృం.నై. 3.35. <చివురు+కైదువు జోదు. చివురుఁజేకత్తివజీరుఁడు వి. చిగురు చేత ఆయుధంగా కలవాడు, మన్మథుడు. హంస. 2.170. <చివురు+చేకత్తి వజీరుఁడు. చివురుఁటాకు రూ.చూ. చిగురాకు. వి. లేతాకు, పల్లవం. <చివురు+ఆకు. చివురుఁబోఁడి రూ.చూ. చిగురుంబోడి. వి. చిగురులాగ మనోజ్ఞమైన ఆడది, స్త్రీ. చివురురంగు వి. నలుపులో ఎరుపు వన్నె కలిసినది. చివురులొత్తు చూ.

చిగురొత్తు. అ.క్రి. 1. చగుర్చు, పల్లవించు. కు.సం. 5.162; 2. అతిశయించు. మను. 6.29; 3. అంకురించు, మొలకెత్తు, పుట్టు, కలుగు; 4. వికానంపొందు; 5. అనురక్తమగు. చివురువిలుకాఁడు రూ.చూ. చిగురు విల్కాఁడు. వి. చిగురు విల్లుగా కలవాడు, మన్మథుడు. అచ్చ.రా.అమోద్య. 40. చివురువిల్తుఁడు రూ. చిగురు విల్తుఁడు. వి. చిగురు విల్లుగా కలవాడు, మన్మథుడు. మృత్యు. 2.63. చివురొత్తు రూ.చూ. చిగురొత్తు. అ.క్రి. 1. వికానంపొందు. హరి.ఉ. 4.192; 2. అంకురించు, మొలకెత్తు, పుట్టు, కలుగు; 3. అతిశయించు; 4. చిగుర్చు, పల్లవించు; 5. అనురక్తమగు.

చివురొత్తు చూ. చివురు.

చివ్వ[1] వి. యుద్ధం, కలహం. భార.ఉద్యో. 1.297.

చివ్వకుఁగాలుద్రవ్వు(-త్రవ్వు) అ.క్రి. యుద్ధానికి సిద్ధమవు. హరిశ్చ. 1.102. చివ్వకుచేచాఁపు అ.క్రి. కయ్యానికి కాలుదువ్వు. చివ్వకుఁజేసాఁచు(-చాఁచు) అ.క్రి. కయ్యానికి కాలుదువ్వు, యుద్ధానికి సిద్ధమగు. కాశీ. 1.109. చివ్వపట్టు వి. యుద్ధరంగం. అచ్చ.రా.సుందర. 108. చివ్వరేఁగు అ.క్రి. తగాదాపడు. చివ్వలయోగిరపుఁదపసి(-తపసి) వి. కలహాశనముని, నారదుడు. పారి. 5.84. చివ్వలాడు అ.క్రి. పోట్లాడు, చివ్వచేగు. చివ్వలాఁడి వి. కలహశీలి రాలు. హరిశ్చ. 4.117.

చివ్వ[2] వి. 1. సన్నంగా, పొడుగ్గా ఉండే రివ్వ, చువ్వ, ఉపశాఖ, చివక. ఆం.భా. 2.37; 2. ఈటె. సాంబ. 2.43; 3. ఒకవిధమైన బాణసంచు. రసిక. 6.191; 4. వాసం; 5. నూలులెక్క; 6. పడుగులో చివర మల కర్రతోబాటు ఎక్కించిన సన్నపుల్ల.

క. చీవ్ర, చివ్ర్య. సన్నగా కోయు, క్షౌరంచేయు, గోకు, గోళ్ళు కత్తిరించు; త. చీ(-వ్ప్-, -ట్ట్-). గోకు; చీవ్ర(చీవి-). చెక్కుతీయు, గొరుగు, చెక్కు; చీవల్. చెక్కు, గొరుగు; మ. చీక. గోకు, చెక్కు, నునుపుచేయు; చీవ్రక. చెక్కు, గోకు, నునుపుచేయు.

చివ్వగడ వి. బల్లెం, ఈటె. చివ్వగుండు వి. నవలక్ష గుండు. చివ్వతొక్కు స.క్రి. 1. దోనెగాడిలో బద్దెచువ్వ దూర్చు; 2. పడుగులో అచ్చుదగ్గర కర్ర దూర్చు; 3. నరిచేసేటప్పుడు పడుగులో కర్రలు దూర్చు. చివ్వదగిలించు(-తగిలించు) స.క్రి. దోనెగాడిలో బద్దెచువ్వ దూర్చు. చివ్వల తడిక వి. చివ్వలతో చేసిన తడక, ఒకానొక వేటసాధనం. చంద్రభా. 2.21. చివ్వలేరు స.క్రి. అనిపక్కన దూర్చిన పడుగు చువ్వలమీద పోగులు నెరుపు. <చివ్వ[2]+-లు+ఏరు. చివ్వవెదురు వి. ఒకానొక వేట సాధనం. భక. 1.165.

చివ్వంక వి. కొంచెపాటి వంకర. కు.సం. 9.312. చివ్వంక <చిర్వంక <చిఱువంక.

చివ్వంగి రూ. చివంగి, చివఁగి, చివ్వఁగి, సివంగి, సివఁగి, సివ్వంగి, సివ్వఁగి. వి. చిరుతపులి. ఆము. 4.193.

క. సివంగి. చిరుతపులి, Tiger Wolf; త. చివింకి. భారతదేశపు అడవిపిల్లి, సివంగి, వేటాడబడే చిరుతపులి; మ. చివిన్ని. వేటాడబడే చిరుతపులి.

చివ్వఁగి రూ.చూ. చివ్వంగి. వి. చిరుతపులి, సివంగి.

చివ్వ[1] స.క్రి. 1. గీకు, గీచు. కాళ. 3.50; 2. చెక్కు. కువ.చ. 4.207, పరమ. 1.127; 3. ఖండించు, తుంచు, నరకు. కళా. 1.76; 4. రువ్వు. రాజ.చ. 2.149.

క. చివ్ర్య, చీవ్ర. సన్నగా కోయు, చెక్కు, గీరు; సిగుర్, సిబఱు, సివఱు, సిఱ్ఱు. చెక్కినట్టి: త. చీవ్ర. చెక్కు, నునుపుచేయు, తలదువ్వు; మ. చీవ్ర, చీవ్రకు. చెక్కు.

చివ్వ[2] స.క్రి. చెలువు.

చివ్వచివ్వన చూ. చివ్వన.

చివ్వన రూ. జివ్వన. క్రి.విణ.ద్రు. శీఘ్రంగా. భార. మౌసల. 181.

చివ్వచివ్వన క్రి.విణ.ద్రు. అతిశీఘ్రంగా.

చిసోరు వి. పిట్టగోడమీద పత్రింపగోడ.

చీ అవ్య. 1. ధిగర్థకం. భార.సభా. 2.185; 2. నింద; 3. ఈసడింపు.

క. చీ. నింద; తు. చీ, చిచీ, భీ, భీభీ; త.మ. చీ.

చీకొట్టు స.క్రి. చీచీ అను, గర్హించు, ధిక్కరించు. కుచే. 2.32. చీచీ అవ్య. 1. ధిగర్థకం; 2. నిందను తెలిపే చీ శబ్దంయొక్క ఆమేడిత శబ్దరూపం; 3. ఈసడింపును తెలిపే చీ శబ్దంయొక్క ఆమ్రేడిత శబ్దరూపం.

చీకటి వి. 1. అంధకారం, తమస్సు. కు.సం. 2.198; 2. దుఃఖం. సిం.ద్వా. 6 80; 3. రాత్రి, చీకటికల రేయి. భాగ. 1.161.

గోం. సికాటీ. గాఢాంధకారం; కొండ. సికటి. అంధకారం; పర్జి. చికొడ్. అంధకారం; కొలా. చీకటి. అంధకారం; గద.ఒల్లా. సీకట్. అంధకారం.

చీకటికండ్లు వి.బ.వ. వెలుతురు చూడగానే కుంచించుకొని పోయే కళ్ళు. చీకటిగాము వి. గ్రహం, రాహువు, తమోగ్రహం. చీకటిగుండెదిగులు వి. సూర్యుడు. వేంక. ఆం. 12. చీకటిగుయ్యారం వి. దట్టమైన చీకటి. చీకటిగొంగ వి. సూర్యుడు. భాగ. 9.8. వ్య. చీకటి యొక్క శత్రువు. చీకటిగొను(-కొను) అ.క్రి. అంధకారమయమగు. మను. 4.97. చీకటిచెట్టు వి. తమాల వృక్షం. చీకటితప్పు వి. జారత్వం, రంకు, వ్యభిచారం, చీకట్లో చేసే తప్పు. శృం.సై. 7.42. చీకటితప్పుచేయు అ.క్రి. వ్యభిచరించు. కాశీ. 2.80. చీకట్రవ్వు స.క్రి. 1. వ్యర్థాలోచనలుచేయు. తాళ్ల. సం. 4.53; 2. వ్యర్థ ప్రయత్నంచేయు. తాళ్ల. సం. 6.182. చీకటిదొనఁగు వి. చీకటి(లోచేసే) తప్పు, రంకు. చీకటిపడు అ.క్రి. 1. ఇరులుకొను, అంధకారమగు; 2. సున్న అగు. చీకటిపాలగు అ.క్రి. 1. వ్యర్థమగు. తాళ్ల. సం. 8.30; 2. పాడగు. చీకటిమడి వి. నగ్నంగా ఉంటూ ఊరగాయ మొ. వాటిని ముట్టుకొనేఆచారం.చీకటిమడికట్టు అ.క్రి. దినమొలతో ఉండు. చీకటిమిత్తి వి. చంద్రుడు, చీకటి వేరువిత్తు. చీకటిమొటికిళ్లు వి.బ.వ. చీకటి మొట్టికాయలు, బాల్య క్రీడా విశేషం. విష్ణు వు. 7.202. చీకటిమొటికాయ రూ.చూ. చీకటి మొట్టికాయ. వి. బాల క్రీడా విశేషం. ముఖంమీద గుద్దవేసి

కనబడకుండా చేసి మొట్టిన వాళ్ళెవరో చెప్ప మనే ఆట. హంస. 3.146. **చీకటిమొట్టికాయ** రూ. చీకటి మొటికాయ. వి. బాల క్రీడా విశేషం. ముఖంమీద గుడ్డవేసి కనబడకుండా చేసి మొట్టిన వాళ్ళెవరో చెప్పమనే ఆట. కువల. 1.78. **చీకటిమ్రానుు** వి. చీకటిచెట్టు, తమాలం. యయా. 4.4. **చీకటియీఁగ** రూ.చూ. చీకటీఁగ. వి. **1.** నల్ల ఈగ; **2.** చిన్నదోమ. < చీకటి + ఈఁగ. **చీకటిరేయి** వి. చీకటి రాత్రి, తమిస్ర. **చీకటివిరిచుక్క** వి. పుష్కరుడు, వేగుచుక్క. ద్వి.పరమ. 7.530 పు. 7 పం. **చీకటివేరువిత్తు** వి. చంద్రుడు. ఆం.నా.శం. 1.15. వ్యు. చీకటిని నాశనం చేసేవాడు. **చీకటీఁగ** రూ. చీకటియీఁగ. వి. **1.** రాత్రుల్లో పశువులమీద వాలి నెత్తురు తాగే నల్లటి ఈగ; **2.** గాలి కాలంలో కళ్ళచుట్టూ ముసిరే చిన్న పురుగు, చిన్నదోమ. **చీకట్లగొంగ** రూ. చీకట్లగొంగ. వి. సూర్యుడు. సాంబ. 1.9. వ్యు. చీకట్ల శత్రువు. **చీకటులమిత్తి** రూ. చీకట్లమిత్తి. వి. చంద్రుడు. సాంబ. 1.10. వ్యు. చీకట్ల మృత్యువు. **చీకటులుక్రమ్ము** అ.క్రి. కళ్ళుబైర్లుకమ్ము. **చీకటులుత్రవ్వించు** స.క్రి. అనవసరంగా శ్రమపడేటట్లుచేయు. వరాహ. 2.18. **చీకటులుత్రవ్వు** రూ. చీకట్లు త్రవ్వు. అ.క్రి. నేరాలు వెదకు. **చీకట్లగొంగ** రూ.చూ. చీకటుల గొంగ. వి. సూర్యుడు. **చీకట్లమిత్తి** రూ.చూ. చీకటులమిత్తి. వి. చంద్రుడు. **చీకట్లుగొను (-కొను)** అ.క్రి. అంధకారమయమగు, చీకటితో నిండు. కళా. 4.88. **చీకట్లుగొలుపు (-కొలుపు)** అ.క్రి. అంధకార బంధురమగు. జైమిని భా. 2.70. **చీకట్లుత్రవ్వు** రూ.చూ. చీకటులు త్రవ్వు. అ.క్రి. నేరాలు వెదకు.

చీకటీఁగ చూ. చీకటి.

చీకటులగొంగ చూ. చీకటి.

చీకటులమిత్తి చూ. చీకటి.

చీకటులుక్రమ్ము చూ. చీకటి.

చీకటులుత్రవ్వించు చూ. చీకటి.

చీకటులుత్రవ్వు చూ. చీకటి.

చీకట్లగొంగ చూ. చీకటి.

చీకట్లమిత్తి చూ. చీకటి.

చీకట్లు చూ. చీకటి. వి.బ.వ. ఆభరణ విశేషం.

చీకట్లుగొను చూ. చీకటి.

చీకట్లుగొలుపు చూ. చీకటి.

చీకట్లుత్రవ్వు చూ. చీకటి.

చీకర ని. బాణం. కృ.శకు. 2.197.

చీకరపుల్లవేళ్ళు వి. కుంచె పురికి వాడే చీపురుమొక్క వేళ్ళు.

చీకరి రూ.చూ. చీకిరి. విణ. మిరుమిట్లు గొలిపేటటువంటి.

చీకరించు రూ.చూ. చీకిలించు. అ.క్రి. మిరుమిట్లుగొను.

చీకాకు చూ. చీకు[2].

చీకాకుచేయు చూ. చీకు[2].

చీకాకువడు చూ. చీకు[2].

చీకాకుపఱచు చూ. చీకు[2].

చీకాకుపఱుచు చూ. చీకు[2].

చీకాయ రూ.చూ. సీకాయ. వి. ఒక రకం చెట్టు.

చీకికట్టె వి. ఆము కాల్చుకు వాడే చీకిచెట్టు కర్ర.

చీకిచెట్టు వి. ముళ్ళు కలిగిన ఒకానొక చెట్టు.

చీకినూఁగు రూ. సీకినూగు. వి. నువ్వు మొక్కలా ఉండే ఒక రకం కలుపు మొక్క.

చీకిరి రూ. చీకరి. విణ. మిరుమిట్లు గొలిపేటటువంటి.

చీకిరికండ్లు వి.బ.వ. వెలుతురు చూడగనే మూసుకొని పోయే కళ్ళు. **చీకిరించు** రూ.చూ. చీకిలించు. అ.క్రి. మిరుమిట్లుగొను. **చీకిరిమాకిరి** విణ. కొక్కిరి బిక్కిరి.

చీకిరేణి రూ.చూ. చీకిరేను. వి. వృక్ష విశేషం. దీన్నే 'చిగర, చికిరేని, చీగర, నల్లరేగు' అని కూడా పిలుస్తారు.

చీకిరేను రూ. చీకిరేణి. వి. ఒకానొక చెట్టు. వేంక. పంచ. 4.522 (Abbizzia amarakush).

క. సీగె. కాయలను తలంటు స్నానానికి వాడే ఒక రకం చెట్టు; తు. సీగె, సీగె-కాయి; త. చీ-క్కాయ్, చీయ-క్కాయ్, చిక్కై-క్కాయ్; మ. చిక్క-క్కాయి, చీయ-క్కాయి; తొ. సి.క్స్.

చీకిలి వి. చీపురుకట్ట, సమ్మార్జని; క్రి.విణ.ద్రు. కొక్కిరి బిక్కిరిగా.

క. చీపరి, చీపురుకట్ట; కొడ. చీ.పె. చీపురుకట్ట; త. చీ. శుభ్రంచేయు, కడుగు, ఊడ్చు, చీపు. శుభ్రంగా ఊడ్చటం, చీక్కు. చెత్త, తుక్కు; మ. చూల్. చీపురుకట్ట; తొ. కి.వ్. చీపురుకట్ట; గోం. సైయూనా, సైత్తానా, హోయానా. ఊడ్చటం; కొండ. సి.వ. చీపురుకట్ట, సిపెర్. చీపురుకట్ట; కుఇ. సేప. ఊడ్చటం, సిపెరి. చీపురుకట్ట; కువి. హోపలి, హోపినై. ఊడ్చటం, హోపోరి, హోర్పోరి. చీపురుకట్ట; పర్జి. చేపిద్. చీపురుకట్ట; గ.ఒల్లా. సిపెట్, చేపేద్, సిపె. చీపురుకట్ట; కురు. చీఁచ్నా, చీఁచ్నా. తుడిచివేయటం; మాల్తో. చిచె. తుడవటం, శుభ్రంచేయు, చెలకి. గడ్డితోచేసిన చీపురుకట్ట.

చీకిలిమాకిలి విణ. వంకర టింకర, కొక్కిరిబిక్కిరి. అల్లిబిల్లి. సారంగ. 1.15.

చీకిలించు రూ. చికిరించు, చికిలించు, చీకరించు, చీకిరించు, చీకురించు[2]. అ.క్రి. మిరుమిట్లుకొను. కాశీ. 3.195. స.క్రి. (కళ్ళను) మాటిమాటికి మూసి తెరచు. అష్టమ.క. 5.234 పు. 20 పం.

చీకిలితొట్టి వి. చికిలికుండ, సారెపక్కన ఉన్న తొట్టి.

చీకివెలగ వి. ఒకరకం వెలగ, వృక్షవిశేషం.

చీకీలు వి.బ.వ. పెద్ద పళ్ళాలు, తబుకులు.

చీకు[1] విణ. అంధమైన, గుడ్డి. భార.శల్య. 1.16. వి. **1.** అంధకారం, చీకటి. సిం.ద్వా. 3.98; **2.** కర్తవ్యం తెలియక పోవటం. సారంగ. 3.202; **3.** బుద్ధి వికసింపకపోవటం; **4.** గుడ్డివాడు; **5.** గుడ్డిది.

చీకుకొక్కెర వి. గుడ్డి కొక్కిరాయి, ఒక జాతి కొంగ. **చీకుపర్వు** అ.క్రి. చీకటి దట్టంగా వ్యాపించు. **చీకురించు**[1] అ.క్రి. అంధమగు, చీకటగు. నుర్రా. 116. **చీకువాలు** వి. చీకటి, అంధకారం. కు.సం. 8.94. **చీకువాలుగవియు (-కవియు)** అ.క్రి. చీకటి అగు.

చీకు[2] రూ. చివుకు[2]. విణ. **1.** చివికిపోయిన, జీర్ణమైన. ఆధ్యా.

రా. బాల. 24 పు ; 2. పనికిమాలిన. అచ్చ. రా. యు. 36. వి. చచ్చు. రాతిలోని మెత్తగా తెగే భాగం.

క. కీ. చీముకారటం, కుళ్ళిపోవటం ; కీచ్ర, కీవ, కీము. చీము ; కొడ. కి.య్. కుళ్ళిపోవటం, చెడిపోవటం ; చెల. చీము, రసి ; తు. కీచ్ర. చీము, రసి ; త. చీ. చీము ; చీల్. చీము, రసి ; చీక్కై. కఫం, శ్లేష్మం ; చీతమ్. చీము నెత్తురులు మలంతో పడే వ్యాధి ; చీత్తె. చెడిపోయిన చీత్తై-క్కన్. పుసికట్టిన కన్నులు ; మ. చీ. చెడిపోయిన పదార్థం, చీక. కుళ్ళిపోవటం, చెడిపోవటం; చీక్క, చీకుక్క. చెడిపోవు ; చీచ్చత్, చీయల్. చెడిపోయిన ; తొద. కితిల్. చెడిపోయిన ; ఇ.న్మ్. చీమిడి ; కొండ. కివ్. చీము, గుమిలి ; కిట్. చెడిపోవటం ; గిఱ్. చీమిడి ; కుఇ. సివెండి, సివెంజి. చీము ; ఓసివ. కుళ్ళిపోవు, చెడిపోవు ; కువి. సివెస్సి, సిమెసి. చీము ; సుర్తలి, ఓసినై. చెడిపోవు ; కొలా. సిచ్క. చెడిపోవటం, సి.య్. చీము ; చీముఱ్, సియూడ్. చీమిడి ; చిర్ముర్. గుమిలి ; నా. శీమ్. చీము ; కురు. కిత్తనా. చీము ; మాల్తో. కిఱె. చీము ; క్రొతొ. చెడిపోవు ; బ్రూ. కిష్. చీము, రసి, చీమిడి.

చీకాకు రూ. చికాకు. విణ. 1. బాధపొందిన. యయా. 2.107 ; 2. కలిగిన. రామాభ్యు. 7.96 ; 3. చెదరిన, కలిగిన. సారంగ. 2.26. వి. 1. చివికిన ఆకు ; 2. క్షోభం, కలత, బాధ ; 3. శ్రమ, ఆయాసం. <చీకు² + ఆకు. చీకాకుచేయు స.క్రి. 1. చెదరుగొట్టు. చంద్రాంగ. 4.96 ; 2. కలచు. శుక. 1.170. చీకాకుపడు రూ. చికాకుపడు. అ.క్రి. 1. చెదరు. భార. భీష్మ. 1.295 ; 2. పాడగు. ఉ. హరి. 3.36 ; 3. కలతచెందు. శివ. రా. 1.58 ; 4. ఖండితమగు, ముక్కలగు. వైజ. 1.131 ; 5. గందర గోళపడు. విప్ర. 3.67. చీకాకుపఱచు రూ.చూ. చీకాకుపఱుచు. స.క్రి. కలతపెట్టు, చిక్కుపెట్టు. జైమిని భా. 2.28. చీకాకుపఱుచు రూ. చీకాకుపఱచు. స.క్రి. 1. చెదరగొట్టు. భార. భీష్మ. 1.295 ; 2. ముక్కలు ముక్కలగు. వైజ. 1.131 ; 3. పాడగు, ధ్వంసమగు. ఉ. హరి. 3.36. చీకుచింత రూ. చీకూచింత. వి. ఆత్రుత మొ. చీకుడు వి. చీవికిపోయిన స్థితి, వస్తువు. విణ. చివికిపోయిన. చీకునువ్వు రూ. చీకునూఁగు, సీకినువ్వు. వి. నువ్వుమొక్కలా ఉండే ఒక రకం కలుపుమొక్క. చీకునూఁగు రూ.చూ. చీకునువ్వు. వి. నువ్వులాగ ఉండే కలుపుమొక్క. చీకునూలు రూ. సీకునూలు. వి. మెతవునూలు మెత్తగా ఉండి తెగే నూలు. చీకుబండ వి. జారుడు రాయి. చీకూచింత రూ.చూ. చీకుచింత. వి. 1. బాదర బంది ; 2. సంకటం.

చీకు³ రూ. చిబుకు. స.క్రి. 1. చుంబించు. భాస్క. రా. సుందర. 487 ; 2. చప్పరించు. ఆము. 6.17 ; 3. కొరుకు, కరచు. వసు. 1.56.

క. చీపు, సీపు. చప్పరించు ; ఉమ్మ. ముద్దుపెట్టుకొను ; కొడ. ఉ,త్. పీల్చు, చప్పరించు ; త. చీప్ప. పీల్చు ; చూప్ప. చప్పరించు ; చూప్పి పాలపీక ; ఝాంపు. చప్పరించు ; ఊంపు. పాలపీక ; మ. ఊంపుక. చప్పరించు, నాకు, తాగు ; ఊంపుక. చప్పరించు ; ఉమ్మ. ముద్దుపెట్టుకొను ; కోట. ఉబ్. పురుష మర్మావ యవాన్ని చప్పరించు ; కొండ. చి.ప్ ; కుఇ. జూంబ, జూబ. చప్పరించు ; కువి. జూపలి. చప్పరించు ; పర్జి. చూక్-, చూవ్. చప్పరించు ; గ. చూవ్క. చప్పరించు ; కురు. చీప్న. పురుష మర్మావయవాన్ని చప్పరించు ; మాల్తో. చిపె. పురుషమర్మావయవాన్ని చప్పరించు ; చుంక్వె. ముద్దుపెట్టుకొను ; చుంక్వెసె. నోటితో జంతువులను పిలవటానికి చేసేధ్వని.

పో. చూ. సం. చుంబ్. ముద్దుపెట్టుకొను.

చీకు⁴ రూ. సీకు. వి. ఇనపచువ్వ.

చీకుతొట్టి వి.బ.వ. (మాంసంముక్కలు) కాల్చటానికి వాడే మట్టితొట్టి.

చీకు⁵ వి. కుయ్యంరాయి, రాతితో కట్టిన ఆర్చే మధ్య భాగంలో బలం కోసం బిగించిన పెద్దరాయి.

చీకురాయి రూ.చూ. చీకురువాయి. వి. 1. ఒకజాతి గబ్బిలం. జతుక. ఆం. భా. 2.94 ; 2. గబ్బిలం, తైలపాయిక. సాంబ. తిర్య. 81 ; 3. ఇలకోడి.

చీకురించు² రూ.చూ. చీకిలించు. స.క్రి. చికిలించు.

చీకురు వి. పూతిక, రాతినేలల్లో పెరిగే పొడుగాటి కాడలుగల తృణ విశేషం (Aristida setacea).

చీకురువాయి రూ. చీకురాయి, చీకుఱాయి, చీకువాయి. వి. 1. గబ్బిలం, తైలపాయిక. ద్వి. హరిశ్చ. పూ. 1842 పం. ; 2. ఇలకోడి, చిమ్మట. గంధ. 141 ; 3. జతుక, ఒకజాతి గబ్బిలం. ఆం. భా. 2.94.

క. చీకురు-వాయి. బొద్దింక.

చీకుఱాయి రూ.చూ. చీకురురాయి. వి. 1. గబ్బిలం ; 2. చిమ్మట పురుగు, ఇలకోడి.

చీకువా వి. ఒకదినుసుబట్ట.

చీకువాయి రూ.చూ. చీకురువాయి. వి. కీచురాయి.

చీకూచింత చూ. చీకు².

చీఁకటి వి. 1. కృష్ణపక్షం ; 2. కనుచీకటి.

చీటకము రూ.చూ. చిట్టకము. వి. 1. రీతి, విధం. కాశీ. 5.81 ; 2. లీల, అలవోక.

చీటము రూ.చూ. చిట్టకము. వి. 1. శృంగార చేష్ట. హర. 5.39 ; 2. క్రీడ, ఆట. హర. 7.72.

చీటా వి. కంకర. పునాదులను దిట్టపరచటం, ళ్లాబులు పోత పొయ్యటం, మొ. పనులకు పనికివచ్చే రాతిముక్కలు.

హిం. సీతా, సీరవస్తువు.

<హిం. సీతా.

చీటి¹ రూ. చీటీ. వి. 1. లేఖ, జాబు. సుమతి శ. ఉ. రా. 6.302 ; 2. ఆజ్ఞాపత్రం. శుక. 4.12. దశా. 1.119 ; 3. ఖండపత్రిక. శుక. 1.121, ఆం. భా. 2.188.

హిం. చిట్ఠీ, చీటి, చీఠీ. ఉత్తరం, జాబు, ఆజ్ఞాపత్రిక ; మరా. చిటీ, చిఠీ, చిఠి, కాగితంముక్క, ఒకవిధమైన పత్రం ; ఉ. చిఠి, చీఠ్ఠీ. ఆజ్ఞాపత్రం ;

క. చీటి ; త. చిట్టు.

<ఉ. చీఠ్ఠీ.

చీటిప్రాయు అ.క్రి. ఎదుటి వానికంటె ఉన్నతుడగు

హంస. 5.204. స.క్రి. 1. ఆజ్ఞరాయు ; 2. మించు. చీట్లాట వి. పేకాట. <చీట్లు+ఆట. చీట్లాడు అ.క్రి. 1. పేకాడు ; 2. కలహించు. <చీట్లు+ఆడు. చీట్లు వి.బ.వ. పేక ముక్కలు. <చీటి[1]+-లు.

చీటి[2] వి. అద్దకపు గుడ్డ.

చీటిచీర వి. రంగు పూవులు అద్దబడిన చీర. చీటిబట్ట వి. అద్దకం ఉన్న వస్త్రం.

చీటికలిసె వి. ఉండి, పిల్లలు డబ్బుదాచి పెట్టటానికి ఉపయోగపడే గుండ్రని చిన్నమట్టిబుడ్డి.

చీటికిమాటికి అవ్య.క్రియ. 1. నిష్కారణంగా. రం. రా. ఆరణ్య. 155 వ. 22 పం. ; 2. మాటి మాటికి. కాశీ. 4.270.

చీటీ రూ.చూ. చీటి[1]. వి. 1. ఖండపత్రిక ; 2. ఆజ్ఞాపత్రం ; 3. జాబు, లేఖ.

చీట్లాట చూ. చీటి[1].

చీట్లాడు చూ. చీటి[1].

చీట్లు చూ. చీటి[1].

చీడ రూ. జీడ. వి. 1. సస్యాదులకు కలిగే వ్యాధి. హరి. పూ. 7.160 ; 2. పీడ, బాధ ; 3. గజ్జి ; 4. పైరు చెరిచే పురుగు ; 5. వెత.

క. చీడె.

చీడపట్టు రూ. జీడపట్టు. అ.క్రి. 1. సస్యాదులకు వ్యాధి కలుగు ; 2. పీడతగుణ. చీడపార వి. నెత్తురు పారుకొనే జబ్బు. చీడపాఱు వి. పశువుల రక్తవిరేచన రోగం. చీడపురుగు రూ. చీకపురువు, చీడెపురుగు, జీడపురుగు. వి. కూరగాయలు, పెసర, పొగాకు మొ. రకాల పైర్లకు పట్టే పేను లేక దోమజాతికి చెందిన పురుగు. వేమన. 117. చీడపురుపు రూ.చూ. చీడపురుగు. వి. పత్సకీటం, పంటలకు పట్టే పురుగు. ఆం. భా. 2.87. చీడపేలు వి.బ.వ. గుడ్డలపై పాకేపేలు, చీరపేలు.

చీడి రూ.చూ. చీడీ. వి. అరుగు, తిన్నె, జగిలె.

చీడీ రూ. చీడి. వి. అరుగుగట్టు, మెట్టు. మెటికె.

హిం. సీఢీ. మెట్టు.

<హిం. సీఢీ.

చీడు[1] స.క్రి. 1. పడుగును పాయలుగా విడదీయు. వి. ఏడు పుంజాల నూలు, పడగు.

క. చీఱుకు. ఏడుపుంజాల నూలు ; త. చీడు.

చీడుదబ్బ వి. నూలి చీడు తగిలించటానికి వెదురు బద్దలతో చేసిన చేనేత కార్మికుని సాధనం. హంస. 2.11.

చీడు[2] వి. ఒకరకం చెట్టు.

చీడు[3] వి. బోదెకాలువ.

చీడెపురుగు రూ.చూ. చీడపురుగు. వి. పైరును పాడుచేసే పురుగు.

చీడెలు వి.బ.వ. భక్ష్య విశేషం.

చీతలవ వి. ఒకానొక పిట్ట.

చీద వి. ఒకచిన్న నముద్రపు చేప.

చీదులు వి.బ.వ. శాల్తీలు, ఇంటికట్టు బడిలో వాడే కిటికీలు, దర్వాజాలు మొదలైన వాటి మొత్తం.

చీనము రూ. చీనాము[1]. వి. సీనమనే చెక్కుడుపని ముట్టు, చీరణం.

క. చిన్న. బంగారం ; తు. చిన్న. బంగారం ; త. చిన్నమ్. నాణెం, బంగారు నాణెం ; తె. సిన్. బంగారం, చెవిరింగు ; టింగొని ; కొండ. చిన్మ. బంగారం.

చీనా వి. చైనాదేశం.

సం. చీన-. చైనాదేశం ;

క. చీనా.

చీనాకప్పురము వి. ధవళం, మేఘసారం. చీనాకర్కటి వి. పెద్దదోస, రాజకర్కటి. చీనాకలకండ వి. చిన్నపలుకుల పటికబెల్లం. చీనాదోసకాయ వి. కులకర్కటి. చీనాపంచదార వి. ఇసుకలాగ ఉండే తెల్లని ప్రశస్తమైన పంచదార.

చీనాము[1] రూ.చూ. చీనము. వి. సీనమనే చెక్కుడు పని ముట్టు, చీరణం.

చీనాము[2] వి. 1. బంగారం ; 2. నూలు, దారం ; 3. పట్టుబట్ట ; 4. జెండా.

సం. చీన-. చైనాదేశం.

<సం. చీన-.

చీనిచక్కెర వి. ప్రశస్తమైన చక్కెర, చీనా పంచదార. రం.రా. బాల. 53 పు. 21 పం. చీనిపండు వి. 1. గజనిమ్మ ; 2. బత్తాయి, మూసంబి. చీనిపని వి. చైనావారి మలాము పని. చీనిపావడ వి. ప్రశస్తమైన పావడ. పారి. 4.28.

చీనిపిష్టము వి. సిందూరం.

చీనివాయి రూ.చూ. జీనువ. వి. లిక్కుపిట్ట.

చీనీ వి. 1. పట్టుబట్ట, ఒకరకం వస్త్రం. హంస. 5.356, ప్రబంధ. 615 ; 2. చీనిపండు (Cirtas aurantium or citrama Lush).

సం. చీన-. చైనాదేశం.

<సం. చీన-.

చీనీకుట్టు వి. మడుపుకుట్టు.

చీఁద రూ.చూ. చింద. వి. చిందపక్షి, చీపరపిట్ట. పార్శ్వ. 6.77, ప్రబంధ. 234.

చీఁదకన్నిడు చూ. చీఁదకన్ను.

చీఁదకన్ను వి. గుడ్డులేనికన్ను.

చీఁదకన్నిడు స.క్రి. ఉపేక్షించు, నిర్లక్ష్యంచేయు. భార.ఉద్యో. 4.76.

చీఁదఱ[1] రూ.చూ. చిందఱ[1]. వి. 1. బాధ ; 2. కోపం ; 3. రోత ; 4. క్షోభం ; 5. కీడు.

చీఁదఱగొను[1] (-కొను) అ.క్రి. 1. రేగు, రెచ్చు. భోజ. 6.315 ; 2. ఉపద్రవపడు. చీఁదఱచెందు అ.క్రి. చీకాకుపడు. పారి. 4.14 ; చీఁదఱరేఁగు రూ.చూ. చిందఱరేఁగు. అ.క్రి. 1. రెచ్చు. కు.సం. 11.3; 2. ఆవేశమెత్తు. హరి.ఉ. 1.101. చీఁదఱలుగొలుపు(-కొలుపు) స.క్రి. చీకాకుపెట్టు. జైమిని భా. 5.3. చీఁదఱవాపు (-పాపు)

అ.క్రి. దుఃఖంతీర్చు, చికాకు, కలత తొలగించు. కు.సం. 8.159. చీఁదఱించు స.క్రి. రోతపడు. అ.క్రి. 1. విసుక్కొను, చిరాకుపడు. చీదఱించుకొను స.క్రి. 1. అసహ్యించుకొను ; 2. రోతపడు. అ.క్రి. చిరాకుపడు. చీఁదఱింపు వి. 1. రోత ; 2. విసుగుదల ; 3. కినుక ; 4. తొందరపాటు.

చీఁదఱు[2] రూ.చూ. చిందఱు[2]. వి. 1. తూటు, చిల్లి ; 2. ఖండం, ముక్క, చీలిక.

చీఁదఱుగొను[2](-కొను) అ.క్రి చిల్లులుపోవు, తూట్లుపడు. నీలా. 3.29. చీఁదఱులాడు స.క్రి. తునియలుచేయు. అ.క్రి. చెలరేగు. చీఁదఱులువోవు(-పోవు) రూ.చూ. చిందఱులువోవు. భోజ. 6.347.

చీఁదఱించు చూ. చీఁదఱు[1].

చీఁదఱించుకొను చూ. చీఁదఱు[1].

చీఁదఱింపు చూ. చీఁదఱు[1].

చీఁదిచీఁదివేయు చూ. చీఁదు.

చీఁదు స.క్రి. ధ్వని కలిగేటట్లుగా నాసికామలాదుల్ని విడుచు. కాళ. 2.147. అ.క్రి. బాణసంచు వెనుకవైపుకు తన్నిపేలిపోవు.

క. సీన్. చీదు ; తు. హీంఁతుని, హీంపుని. ముక్కుని అదుము ; త. చీంతు, చీంతల్, చీంతు. ముక్కుని అదుము ; మ. చీంతుక, చీఱ్ఱుక. ముక్కుని అదుము ; గోం. ఈచాసా. ముక్కునదుము ; కుఇ.(సీంద. ముక్కుని అదుము ; సిపెలు. చీదు ; కువి. సిందలి. ముక్కుని అదుము ; పర్జి. టీఁద్. ముక్కుని శుభ్రం చేయు ; గ. చీంద. చీదు ; కురు. చీఁచ్నా, ఇఁజినా. ముక్కుని శుభ్రంచేయు ; మాల్తో. ఇంజె. ముక్కుని శుభ్రంచేయు.

చీఁదిచీఁదివేయు అ.క్రి. ఏడ్పునటించు. చీఁదుడు వి. నాసికామలాన్ని పరిహరించడం. ఆం.భా. 2.126.

చీఁద్రము చూ. చీఁదఱు[1]. వి. రోత, శని.

చీపర వి. ఒక జాతిపక్షి, ఆతాయి.

చీపరు రూ.చూ. చీపురు. వి. 1. పొరక, ఒకరకం గడ్డి ; 2 రాతినేలల్లో మొలిచే ఒకరకం గడ్డిమొక్క.

చీపి రూ. చీపిరి[1]. వి. 1. ఒకవిధమైన నేత్రరోగం. చంద్రరే. 1.69 ; 2. ఒకవిధమైన పశురోగం.

చీపిరి[1] రూ.చూ. చీపురు. వి. 1. పొరక, ఒకరకం గడ్డి ; 2. రాతినేలల్లో మొలిచే ఒకరకం గడ్డిమొక్క.

చీపిరి[2] రూ.చూ. చీపి. వి. 1. నేత్రరోగ విశేషం ; 2. ఒకానొక పశువ్యాధి.

చీపిరికట్టకమ్మి వి. ఒకరకం చీరకమ్మి.

చీపిరికన్ను వి. రెప్పలార్చే చిన్నటి మూసురు కన్ను.

చీపిరిబొత్తంచు వి. చీరకు చివర నేసిన ఒకరకం చిన్నఅంచు.

చీపు వి. 1. అత్తంలో ఒకభాగం. ఆం.భా. 2.58 ; 2. దువ్వెన.

కొడ. చి.ప్-. దువ్వెన ; చి.పి. దువ్వెన ; తు. కీపు. గెల, గుత్తి ; చీపు. గుత్తి అరటిపండ్లు ; చింపు ; త. చీప్పు. దువ్వెన, అరటిపండ్లగుత్తి ; చీఱ్ఱు ; మ. చీక. దువ్వెన ; చీంతుక, చీప్పి. చీర్పు ; తొ. కి.చ్ ; పర్జి. కీపిద్.

చీపురగడ్డి వి. తేమ ప్రదేశాల్లో పెరిగే ఒకరకం మొక్క (Leptochloachinensis).

చీపురు రూ. చీపరు, చీపిరి[1], జీపురు, సీపురు. వి. 1. రాతినేలల్లో ఎక్కువగా మొలిచే పొడుగాటి కాడల గడ్డిమొక్క (Aristida setacea) ; 2. జాడు, పొరక అని పిలవబడే ఒకరకం గడ్డి (Cyperas bulbosus).

చీపురుకట్టసరసం చూ. చీఁపురు. వి. మోటు సరసం.

చీఫుశక్రటేరి వి. ప్రధానకార్యదర్శి.

ఇం. *Chief Secretary*. ప్రధానకార్యదర్శి.

< ఇం. Chief Secretary.

చీఫు విణ. ముఖ్యమైన, ప్రధానమైన.

ఇం. *Chief*. ముఖ్యమైన.

< ఇం. Chief.

చీఫ్‌జస్టిస్ వి. ప్రధానన్యాయమూర్తి.

ఇం. *Chief-justice*. పలుకుబడిలో ప్రథముడు, ప్రధానన్యాయమూర్తి.

< ఇం. Chief-justice.

చీమ వి. పిపీలిక, నన్నగాడు. విక్ర. 4.27.

కుఇ. సీమ. పిపీలిక ; కొలా. సి.మ, సిమె. పిపీలిక ; నా. శీమ. పిపీలిక.

పో.చూ. సం. సీమికా. పిపీలిక.

చీమకన్ను వి. చిన్నకన్ను. ద్వి.పరమ. 4.299 పు. చీమకాయ రూ. సీమకాయ. వి. చీమల్లాటి చిన్నకాయలు ఉండే నల్లటి కలుపు మొక్క. చీమకాలు రూ. సీమకాలు. వి. చీమల్లాటి చిన్నకాయలు ఉండే నల్లటి కలుపు మొక్క. చీమకోళ్ళు రూ. సీమకోళ్ళు. వి.బ.వ. చీమలతొట్టి, మజ్జిగ కుండలోకి చీమలు ఎక్కకుండా నీళ్ళుపోసి పెట్టే మట్టి కుదురు. చీమచిటుకు వి. కొంచెం చప్పుడు. చీమచింత వి. చింతకాయలు ఆకారంలో ఉండే పళ్ళు కోసే ఒకరకం ముళ్ళచెట్టు. చీమచిప్పర వి. తృణవిశేషం. హంస. 5.45. చీమతుమ్మ రూ. సీమతుమ్మ. వి. జపాన్ తుమ్మ, ఒకరకం తుమ్మ (Jerasalem thorn, Parkinsonia aculeata). చీమతొట్టి రూ. సీమతొట్టి. వి. దనలి కాయలకు చీమలు పట్టకుండా భద్రపరిచేకుండ. చీమతొల్లు వి. గూబదూరుడు, చెక్కలో నన్నటి చిల్లి. చీమనడక వి. మెల్లని నడక. చీమంత విణ. ఇసుమంత, ఇంచుకంత, అల్పమైన, కొంచెం. ఆము. 4.261. చీమపులి వి. చీమల్ని తినే పులుగు, ఎలుగుగొడ్డు. చీమలకుంది వి. చీమలతొట్టి, చీమలు ఎక్కకుండా మజ్జిగకుండకింద పెట్టే మట్టికుదురు. చీమలతొట్టి రూ. చీమల్తొట్టి, సీమలతొట్టి, సీమల్తొట్టి. వి. ఉట్టికుండ, చీమలు ఎక్కకుండా మజ్జిగకుండకింద పెట్టే మట్టి కుదురు. చీమలమర్రి వి. చీమలతొట్టి, మజ్జిగకుండలోకి చీమలు ఎక్కకుండా కింద నీళ్ళుపోసి పెట్టటానికి చేసిన మట్టికుదురు. చీమలమాను రూ. సీమలమాను. వి. చీమలతొట్టి, చీమలు ఎక్కకుండా మజ్జిగకుండ కింద పెట్టే మట్టి కుదురు. చీమలుజెట్టులుపాకినట్లుండు అ.క్రి. 1. బాధగా ఉండు ; 2. చిరాకుగాను, కోపంగాను ఉండు. చీమలు దూఱనిచిట్టడవికాకులుదూఱనికాఱడవి వి. ప్రవేశించటానికి శక్యంకాని అడవి, దట్టమైన అడవి. చీమల్తొట్టి రూ.చూ. చీమలతొట్టి. వి. ఉట్టికుండ, చీమలు ఎక్కకుండా మజ్జిగ

కుండ కింద పెట్టే మట్టికుదురు.

చీమిడి చూ. చీకు[2]. వి. సింఘాణం, నాసామలం, ముక్కు నుంచి కారేద్రవం. సిం.ద్వా. 1.100.

చీము వి. చెడి తెల్లగా ఉండే రక్తం, పుండునుండి కారే తెల్లటి ద్రవం. ఉ.రా. 3.323.

చీముపట్టినవాఁడు రూ. చీముపట్టినోడు. విణ. లెక్కవాడు, ధనవంతుడు. **చీముపట్టినోడు** రూ.చూ. చీముపట్టినవాఁడు. విణ. లెక్కవాడు, ధనవంతుడు. **చీముపట్టు** అ.క్రి. చీము కలదగు, పూయమయమగు. **చీముపోయు** అ.క్రి. చీముపట్టు, **చీములుగట్టు (-కట్టు)** అ.క్రి. చీముపట్టినట్లు బాధ చెందు. భార.ఉద్యో. 2.10. **చీమూనెత్తురులేకుండు** అ.క్రి. సిగ్గులేక ఉండు.

చీముంత వి. చెంబు, తంబుగ.

చీమూనెత్తురులేకుండు చూ. చీము.

చీంబోతు రూ.చూ. చింబోతు. వి. మేకపోతు.

చీఁపచెవి వి. **1.** చీముకారే చెవి ; **2.** కోర్కెతీరని గర్భిణి యొక్క సంతతికి కలిగే రోగం.

చీఁపర వి. ఒకజాతి తీగ, బట్టలల్లే తీగ. రామకృష్ణుని చాటువు.

చీఁపురు వి. రుదకటానికి పూచిక పుల్లలు, కొబ్బరి ఈనెలు మొ. వాటితో కట్టిన కట్ట, సమ్మార్జని.

క. చీపరి. సమ్మార్జని ; కొడ. చి.పె. గడ్డితో చేసిన పొరక ; త. చీ. తుడిచివేయు, శుభ్రం చేయు ; చూయీ. తుడిచివేయు; చీవ్ర. శుభ్రంచేయు; చిక్కు. చెత్త, తుక్కు; మ. చూల్. పొరక ; తె. కిప్. పొరక ; గోం. సైయానా, సైత్తానా, హియానా. శుభ్రంచేయు ; కొండ. సిప. శుభ్రంచేయు ; సిపెర్. పొరక ; కుఇ. సేప. శుభ్రం చేయు; సెపెరి ; కువి. హెపలి, హేపిసై. శుభ్రంచేయు; హెపారి, హెర్పారి. పొరక ; పర్జి. చేపిడ్. పొరక ; గ. ఒల్లా. సేపెట్, చేపీచ్, సేపె. పొరక ; కురు. చీఁచ్నా. పొడిగాచేయు ; చీఁఛొనో. తుడిచివేయు ; మాల్తో. చిచె. తుడుచు, శుభ్రంచేయు; బెలకి. గడ్డితో చేసినపొరక.

చీఁపురుకట్ట రూ.చూ. చీఁపురుఁగట్ట. వి. పొలికట్టె, కళ్ళంలో ఊడ్చటానికి ఉపయోగించే కందిమండల చీపురు.

చీఁపురుఁగట్ట (-కట్ట) రూ. చీఁపురుకట్ట. వి. తుడవటానికి పూచిక పుల్లలు, కొబ్బరి ఈనెలు మొ. వాటితో కట్టినకట్ట, సమ్మార్జని. కాశీ. 6.262. **చీఁపురుపుల్ల** వి. గడ్డిపోచ.

చీఁబోతు రూ.చూ. చింబోతు. వి. మేకపోతు. నార.పంచ. 3.157.

చీర రూ. చీరె[1]. వి. **1.** వస్త్రవిశేషం. భార. ఆరణ్య. 3.104; **2.** స్త్రీలుకట్టుకొనే కోక ; **3.** వితంతువులు కట్టుకోటానికి నేసిన ఒకరకం బట్ట.

క. సీరె. గుడ్డ, వస్త్రం, కోక ; తు. శీరె, సీరె. స్త్రీలు కట్టుకొనేకోక ; త. చీలై. గుడ్డ; చీలై. గుడ్డ, వస్త్రం, కోక ; మ. చీల, శీల. గుడ్డ ; కొ. సి.లి. పైనకప్పుకొనే వస్త్రం.

సం. చీర-. వస్త్రం.

<సం. చీర- (అర్థవిపరి.). సంస్కృతచీర శబ్దం ద్రావిడ పదమని కొందరి అభిప్రాయం.

చీరకమ్మి వి. చీరఅడ్డకొసలో నేసినపట్టె. **చీరగట్టించు (-కట్టించు)** స.క్రి. బాలవితంతువుగాని, భర్త విడిచినదానిని గాని మరల వివాహమాడు, మారుమనువుచేయు. **చీరచాఁప** వి. ఓడలకు కట్టేతెరచాప. **చీరచిక్కు** అ.క్రి. **1.** గర్భంవచ్చు, కడువువచ్చు. సిం.ద్వా. 3.28 ; **2.** చీరచాలకుండు, కోక తక్కువగు. వేంక.పంచ. 1.588. **చీరచింపు** వి. ఒకరకం చేప. సిం.ద్వా. 1.240. **చీరపిట్ట** వి. చీరపేను, బట్టనంటుకొనిఉండే తెల్లపేను. **చీరపేను** వి. చీరపిట్ట, బట్టకుఅంటుకొని ఉండే తెల్లపేను. భార.ఆను. 5.54. **చీరపేనులు** వి.బ.వ. నస్యవిశేషం. **చీరపోతు** వి. చీరపేను, బట్టనంటుకొని ఉండే తెల్లనిపేను. **చీరమీను** వి. ఒకరకం చేప. **చీరరోగము** వి. ఒకానొక రోగం. **చీరలపడుగు** వి. చీరల నేతకు వాడే పడుగునూలు. **చీరవేయు** స.క్రి. మగడు చనిపోయినప్పుడు పుట్టింటివారు రేవులో విధవకు కొత్తచీరను ఇచ్చు. **చీరావి** వి. దెబ్బ తగిలిన కంటికి ఆవిరి పెట్టటానికి గుడ్డ నోటిలో పెట్టుకొని ఊది కలిగించే వేడి, గుడ్డఆవిరి. బసవ. 3.84. పు. 775 పం.

చీరం రూ.చూ. సీరె. వి. **1.** నిలువు, ద్వారబంధపు నిలువు కమ్మ ; **2.** చిలకకొయ్య, గోడలో బిగించిన కొయ్యముక్క.

చీరణము రూ. చీర్ణము. వి. చిన్న ఉలి, సేనం. వేంక. పంచ. 1.598.

సం. చీర్ణ-. చీల్చబడింది ; పో.చూ. మరా. చిర్లె. చిన్న ఉలి.

క. వేరణ, చీర్ణ, జీర్ణ. చిన్న ఉలి.

<సం. చీర్ణ-.

చీరపులాక రూ.చూ. చీరులాక. వి. పొరలాక, సీల్లాక. నేత పడుగులో దండెకు అచ్చుకూ మధ్య దూర్చిన వెదురుబద్ద.

చీరము వి. చిరకాలం.

సం. చిరమ్. చిరకాలం.

<సం. చిరమ్.

చీరాకుచిక్కుడు వి. ఒక రకం చిక్కుడు.

చీరాలా వి. లప్ప, చూరుకు ఆధారంగా గోడలో నాటిన కర్ర.

చీరావి చూ. చీర.

చీరి చూ. చీరు[1]. వి. **1.** లేశం, అణువు. భార.ఉద్యో. 4.201; **2.** లక్ష్యం. వసు. 2.152.

చీరికి వి. పరవా, లక్ష్యం. గణుతి. **చీరికిఁగొను(-కొను)** స.క్రి. కొంచెమైనా లక్ష్యంచేయు. వసు. 2.152. **చీరికిఁగైకొను(-కైకొను)** వి. లక్ష్యపెట్టు. నృసింహ. 3.126. **చీరికిఁజేకొను(-చేకొను)** స.క్రి. కొంచెమైనా లక్ష్యంచేయు. నిర్వ. రా. 3.108. **చీరికిఁబోవు (-పోవు)** అ.క్రి. కొంచెమైనా లెక్కకెక్కు. భార. సౌప్తి. 1.232. **చీరికిలెక్కసేయు (-చేయు)** స.క్రి. కొంచెమైనా లెక్కచేయు. ద్వి.పరమ. 4.281.

చీరిక చూ. చీరు[1].

చీరిసుత్తి చూ. చీరు[1].

చీరు[1] స.క్రి. **1.** గీరు. భార.ఆది. 3.38 ; **2.** చీల్చు. భార.స్త్రీ. 2.64 ; **3.** ఖండించు, భేదించు. భార. అశ్వ. 4.104 ; **4.** కోలుపట్టిన తర్వాత వాటి తయారీకి వెడల్పుగా వచ్చేటట్లు మట్టిని పట్టు ; **5.** బలియు.

క. సిగి. చీలటం; సిగను, సిగిసు. చీల్పించటం; సిగుళు. బద్దలైన, పగిలిన; సిగుత్, సిగుఱు, సిఘఱు, సివఱు, సీప్రఱు. చీలిక; సీబు. వెదురుబద్ద; చీరు. చీల్చు; తు. తిగిపుని, తిగుపుని. బద్ద, చీలిక; తిగుతె, తిగ్తె, తిగితె. చీలిక; మ. చింతుక. చించటం (కాగితాన్ని గాని, ఆకులనుగాని); ఛత్తు. చీలిక, పేలిక; ఈరుక. చించటం; తొద. సిక్క్. నూది మొనలాంటి కొయ్యముక్క; గోం. సిందెర్. కొయ్యముక్క చీలిక లేక వెదురు చీలిక మొ॥; హికానా. బద్దలుచేయు; కుఇ. సీకీ, సీకె, సికిఞంబ. విరచటం, తెంచటం; కువి. సీప్ల. చీలిక, బద్ద; పర్జి. చీక్-. చికిప్. బద్దలుచేయు; చింగ్. బద్దలగు; కురు. చీర్నా. విభజించటం; ద్రా. చీరింగ్. బద్ద, చీలిక.

పో.చూ. నం. చీర-. చింపిగుడ్డ.

చీరిక రూ. ఈరిక. వి. **1.** చీలిక, ఖండం, పాయ. కకుత్థ. 5.87; **2.** చింపిగుడ్డ, జీర్ణవస్త్రం; ఆం.భా. 2.157. **చీరిసుత్తి** రూ.చూ. చీరుసుత్తి. వి. పల్లుసుత్తె, రాతిని చీల్చటానికి పనికివచ్చే ఉక్కుపళ్ళుగల సుత్తె. **చీరుడంచు** రూ. సీరుడంచు. చీలినంచు. వి. వెలుపలి భాగంలో రెండుగా చీల్చి ఉండే అంచు. **చీరుడు**[1] వి. చీల్చటం. విదారణం. క. చీరు, చివరు; చిఱ్రు. గోటితో చీల్చు; త. చీ, చీల్చు; మ. చీక. చీల్చు; కురు. చీర్ఖ. చీల్చు; మాల్తో. చీర్సొ. కోడి కాలియొక్క ఆలెబొట్టె. **చీరులాక** రూ. చీరపులాక. వి. **1.** అల్లు చేసేటప్పుడు అచ్చుకు అవతల పడుగులో ఎక్కించిన లాక; **2.** పొర లాక, నేత పడుగులో దండెకూ అచ్చుకూ మధ్య దూర్చిన వెదరుబద్ద. **చీరుసుత్తి** రూ. చీరిసుత్తి, సీలుసుత్తి. వి. పల్లుసుత్తె, రాతిని చీల్చటానికి పనికివచ్చే ఉక్కుపళ్ళుగల సుత్తె.

చీరు[2] రూ.చూ. చీఱు. న.క్రి. పిలుచు. ఆము. 4.7.

చీరుడు[1] రూ. చీఱుడు. వి. పిలుపు, ఆహ్వానం. శ్రీరాధా. 5.147. **చీరువాఱు** న.క్రి. పిలుచు, చీరు.

చీరె[1] రూ.చూ. చీర. వి. చీర, కోక.

చీరె[2] రూ. సీరె. వి. నోరు, పీటగాల, రాట్నం "బొమ్మ"లో వడిదారం తిరగటానికి చెక్కిన గాడి.

చీరెబొమ్మ రూ. సీరె బొమ్మ. వి. బొమ్మ, రాట్నంపీటకు ఎడమవైపున కుదురు బిగించే నిలువు కొయ్య.

చీర్చు చూ. చీరు. న.క్రి. చీరు, చీల్చు, చీలేటట్లు చేయు.

చీర్ణము రూ.చూ. చీరణము. వి. చిన్న ఉలి, సేనం. హంస. 2.181.

చీర్నం వి. $\frac{1}{4}$ అంగుళం మందంగల గడ్డపలుగు.

చీర్నికి వి. చెక్కడంలో మలుపుతిరిగే భాగం.

చీఱు రూ. చీరు[2]. ఆ.క్రి. పలవించు, ఏడ్చు. దశకు. 2.72; న.క్రి. **1.** పిలుచు, ఆహ్వానించు. భోజ. 5.201; **2.** వదురు. పేలు. పద్మ. 7.57.

క. కిఱిచు, కిఱీచు, కిఱుచు, కిర్చు. అరచు, పేలు; కిరచువికె. అరచు, పేలు; కీఱుగుట్టు, కిర్చుట్టు, గిఱు, చీఱు, జీర. అరుచు, కేకలువేయు; త. కిఱాచ్చు. అరచుట (నెమలిలాగ); కిరాకిఱాల్. నెమలిలాగా మళ్ళీ మళ్ళీ అరచుటకు ధ్వన్యనుకరణం; తొద. కిఱ్ఫ్. బిగ్గరగా అరచు; కొండ. కిరి. బిగ్గరగా అరచు.

< మూ.ద్రా. కిత్-.

చీఱుడు రూ.చూ. చీరుడు[2]. వి. **1.** ఏడ్పు; **2.** పిలుపు; **3.** వాగుడు.

చీల[1] రూ.చూ. చిల్ల[1]. వి. **1.** ఆణి, ఇరుసు తుదిసీల, మేకు, కొలం. వేమన. 1.91; **2.** మేకు, చీల్చేది; **3.** కైలు, మొల, మొనగల ఇనప లేక కొయ్యముక్క; **4.** కడిసీల; **5.** గుబ్బ, గందపుబ్బెలమీద బలానికీ అలంకారానికీ నాటిన గుండ్రటి మేకు; **6.** కమ్మి. మోకు తగిలించటానికి వీలుగా గానుగమాను చివరనాటిన మేకు; **7.** గుత్తిజిల్ల, గుదిచిల్ల, మోట బొక్కిన తూములో దూర్చి మోకు జారకుండా వేసిన కొయ్యముక్క; **8.** పన్ను, పండ్లమాను, కార్ల పొలిక మొ॥ వాటి దిండుకు వేసిన కొయ్యపన్ను; **9.** చీలకుండ. ఆములో పేర్చిన కుండలు నందుల్లో దాపుగా పెట్టిన ఓటికుండ.

క. కీల్, కీలు. కొయ్యచీల లేక మేకు; త. కీల్. జంతు శరీరంలోని కీలు; కిలమ్. గోరు, పెద్ద మేకు; కీలకమ్; తా. కి.ఘ్. పిడి: కు.ల్. పెట్టె కీలు: కొండ. కీ.ల్. దవుడ ఎముక కీలుని తలుపుకు ఉండే కీలు.

పో.చూ. నం. కీల-. మేకు.

చీలకట్ట వి. **1.** దండగట్ట, కళ్ళంచుట్టూ ఎన్నులు బయటికి పోకుండా వేసే చొప్పకట్టల హద్దు; **2.** వామి 'మొగవాయి'లో నిలువుగాను, అడ్డంగాను అమర్చే గడ్డికట్ట. **చీలకట్టు** వి. చేపల్ని పట్టే కొడమ రంధ్రంలోపల అల్లిన చిక్కుకట్టు. **చీలకుండ** రూ. శీలకుండ, శీలుకుండ, సేలకుండ. వి. ఆడ్డు, శిలకడకుండ, ఆము కాలేటప్పుడు కుండలు కదలకుండా కుండల వరసమీదుగా నిలువుగా బిగించే దాపుకుండ. **చీలకర్ర** వి. కొయ్యతో చేసిన మేకు. **చీలమడమ** వి. కాలి మడమకు చీలిన రెమ్మవంటిది. **చీలమండ** రూ. సీలమండ. వి. కాలి మడమలకు రెండుపక్కలా ఉండే కీలు, గుల్ఫం. ఆం.భా. 2.135. క. చీలమండె. కాలి మడమలకు రెండుపక్కలా ఉండే కీలు, గుల్ఫ. **చీలమన్ను** వి. ఔ. **1.** ఔషధాలు పుటం వేసే పాత్రల మూతికి చుట్టి దానిపైన పూసే మట్టి; **2.** లోహాల్ని కరిగించే మూసకు పూసే మన్ను. త. చీలైమణ్ (త. చీలై. గుడ్డ; ఎుణ్. మట్టి.)

చీల[2] వి. తుంగజాతికి చెందిన ఒక రకం గడ్డి (Cyperus species).

చీలగడ్డి వి. తుంగలో ఒక రకం కలుపుమొక్క (Cyperus species).

చీలఁదీయు చూ. చీలు.

చీలి వి. **1.** పిల్లి, మార్జాలం. వేంక. ఆం. తిర్య. 92; **2.** పిల్లిని పిలిచేటప్పుడు ఉపయోగించే మాట; **3.** మాటకు ముందే ఏడ్చే వ్యక్తి.

క. చీలి. పిల్లిని పిలిచేటప్పుడు ఉపయోగించే మాట.

చీలిగాఁడు (-కాఁడు) వి. పిల్లి. గంధ. 64.

చీలిక చూ. చీలు.

చీలికగుబ్బ చూ. చీలు.

చీలికపార చూ. చీలు.

చీలికె చూ. చీలు.

చీలిపోవు చూ. చీలు.

చీలినంచు చూ. చీలు.

చీలిసె రూ. సీల్చె. వి. దండె కట్టు, తూర్పార పోసేటప్పుడు మేలురాసి పక్కనపడే పొట్టు, గింజలు కలిసిన భాగం.

చీలు అ.క్రి. **1.** చెడు, పోవు. నశించు. బాస్క.రా. అయోధ్య. 40 : **2.** పగులు, బద్దలగు. దశా. 4.232.

చీల(డీయు న.క్రి. విభజించు, మోసపుచ్చు. చీలిక రూ. చీలికె. వి. **1.** పగులు, చీల్పు, బద్ద. చంద్రాంగ. 3.15 ; **2.** పాయ. క. గీలు. చీల్చటం ; సీళ్, సీళు. బద్దలు చేయు; తు. చీలు. చీలిక, బద్ద ; సీలు. పగులు ; త. కీల్. చీల్చటం, పగలగొట్టు ; కీల్ ; కొండ. చి.ళ్. ముక్కలు.

చీలికగుబ్బ వి. దోనెకు ఆధారంగా, కుడివైపున నేలలో పాతిన పంగలకొయ్య. చీలికపార వి. మందు పెట్టి బండలు పేల్చి తీసిన రాతిపార. చీలికె రూ.చూ. చీలిక. వి. పాయ, బద్ద, చీరిక. చీలిపోవు అ.క్రి. విడిపోవు, చినుగు. చీలినంచు వి. చీరుడంచు, రెండుగా చీలినట్లుండే అంచు. చీలుగాలవ రూ.చూ. చీలుగాలువ. వి. పిల్లకాలవ. పంటకాలవనుంచి చీలిన చిన్న కాలవ. చీలుగాలువ రూ. చీలుగాలవ. వి. పెద్ద కాలువనుండి చీలిన పిల్లకాలువ. చీలుచు రూ.చూ. చీల్చు. న.క్రి. **1.** ఖండించు ; **2.** చీరు, చీలికలు చేయు. చీలుడంచు వి. చీలినంచు, వెలుపలి భాగంలో రెండుగా చీల్చిఉండే అంచు. చీలుపంచు రూ. సీలుపంచు. వి. చీరుడంచు, వెలుపలి భాగంలో రెండుగా చీల్చిఉండే అంచు. చీలుపునొగ వి. ఒల్లంతు గొర్రు, గుంటక మొదలైన వాటికి నొగగా వేసిన పంగలకొయ్య. చీల్చినంచు రూ. సీల్చినంచు. వి. చీరుడంచు, వెలుపలి భాగంలో రెండుగా చీలినట్లుండే అంచు. చీల్చు రూ. చీలుచు. న.క్రి. **1.** ఖండించు, భేదించు. ఉ.రా. 2.91; **2.** చీరు, చీలికలు చేయు. ఉ.రా. 7.415. చీల్చుడంచు వి. చీలినంచు, వెలుపలి భాగంలో రెండుగా చీల్చి ఉండే అంచు. చీల్ప(గొట్టు న.క్రి. చీరు, చీలేటట్లు చేయు. చీల్పించు న.క్రి. బద్దలుచేయు.

చీల్చినంచు చూ. చీల్చు.

చీల్చు చూ. చీలు.

చీల్చుడంచు చూ. చీలు.

చీల్ప(గొట్టు చూ. చీలు.

చీల్పించు చూ. చీలు.

చీళ రూ.చూ. చిల్ల[1]. వి. **1.** బండి ఇరుసు చీల ; **2,** మేకు.

చీళితపెట్టు చూ. చీళితము.

చీళితము వి. **1.** తొలగటం ; **2.** రాలటం.

చీళితపెట్టు న.క్రి. **1.** తొలగించు, తీసివేయు. శశా. 2.112 ; **2.** రాల్చు.

చీవాట్లమారి చూ. చీవాట్లు.

చీవాట్లు రూ. చీవాళ్ళు. వి.బ.వ. చీకొట్టుళ్ళు, గర్హావాక్యాలు, తిట్లు. <చీ + వాటులు.

చీవాట్లమారి వి. చీవాట్లు పడేవాడు, చీవాట్లు పడే స్త్రీ. హంస. 5.113. చీవాట్లుతిను అ.క్రి. తిట్లుపడు, నిందించబడు. చీవాట్లుపడు అ.క్రి. తిట్లు తిను, చీవాట్లు తిను. చీవాట్లుపెట్టు న.క్రి. గర్హించు, తిట్టు.

చీవాళ్ళు రూ.చూ. చీవాట్లు. వి.బ.వ. తిట్లు.

చీవించు చూ. చివ్వు. న.క్రి. కొయ్యలో చిత్తరువులు చెక్కు.

చీవుక రూ. చివుక[2]. వి. ఒక జాతి గబ్బిలం. ఆం.భా. 2.94.

-చు[1] ప్రత్య. ద్రు. శత్రర్థక ప్రత్యయం, ప్రధాన క్రియనుబట్టి మూడు కాలాల్ని తెలిపే ప్రత్యయం. **1.** భూతకాలం – ధరించుచు వచ్చె. భార.కర్ణ. 2.80 ; **3.** వర్తమానకాలం – గర్జించుచున్నవాడు. జైమిని భా. 2.46 ; 3. భవిష్యత్కాలం – ఎల్లెడల దీని నెఱింగించుచునే, వేదవిహిత నియతిన్ ద్వాదశ సంవత్సర వ్రతము జరియింతున్ మార్క. 1.140.

గోం. సెర్, సోడే, సోర్. శత్రర్థక ప్రత్యయం; కొండ. సిన్ ; కుఇ. జి ; కువి. హి, చి, జి ; కొలా. సాన్ ; ద్రా. ఇస.

-చు[3] ప్రత్య. **1.** కొన్ని ధాతువులమీద వచ్చే ప్రేరణార్థకం. ఉదా. ఆర్చు, ఓర్చు ; **2.** కొన్ని అకర్మకాల్ని సకర్మకాలుగ మార్చేది, కూల్చు, కాచు.

క. -చు, ఇచు. ఇసు . ప్రేరణ ప్రత్యయం ; కో.తొ. -చ్, -ప్ ; గోం. ఊస్ ; కుఇ. -స్.

<మూ.ద్రా. *-చ్చ-.

చు[2] రూ.చూ. చూ. అవ్య. చుము, చుడు అనేవాని లుప్త శేష రూపం. ఇది ప్రసిద్ధి, నిశ్చయాదుల్ని తెలుపుతుంది. కళా. 6.161.

చుంయి రూ. చుఁయి, చుయ్యి. వి. నిప్పుగాని, కాలిన పాత్రాదులుగాని నీరు పీల్చినపుడు కలిగే ధ్వనికి అనుకరణం. మను. 4.17. ధ్వన్యను.

క. చుంయి, చుయ్, చొంయి ; కొ. చుఁఱఁ-. కాలిన పాత్రాదులమీద నీరుపడినప్పుడయ్యే ధ్వని ; కురు. చొఁఱ చొఁఱర్నా, చొఁఱ-మొఁఱ. వేగేటప్పుడయ్యే ధ్వని.

చుఁయి రూ.చూ. చుంయి. వి. నిప్పుగాని. కాలిన పాత్రాదులుగాని నీరు పీల్చినపుడు కలిగే ధ్వనికి అనుకరణం.

చుకాయించు న.క్రి. తీర్చు.

ఒ. చుకాయిదా. పూర్తిచేయు ; హిం. చుకానా. తీర్చు, పూర్తిచేయు : గు. చుకావవ్ర. తీర్చు, సరిచేయు ; మరా. చుకావిఱె. పూర్తిచేయు ; ఉ. చుకానా. తీర్చు, పూర్తి చేయు.

<ఉ. చుకా(నా) + -ఇంచు[3].

చుక్క[1] వి. **1.** నక్షత్రం. కు.సం. 8.91 ; **2.** శుక్రుడు, నవగ్రహాల్లో ఒక గ్రహం. క్రీడా. 51 ; **3.** బడికి రెండవవాడుగా కృతార్థుడైనవాడికి పెట్టే గుర్తు, రెండవరకంవస్తువు. కృ.శకు. 2.45 ; **4.** నక్షత్రంలాగ ఉండే బొట్టు లేక గుర్తు. సుదంతా. 1.71 ; **5.** నిషా మందు, తాగుడు ; **6.** నీరు మొ॥ వాటి బిందువు ; **7.** పావలాకాసు.

సం. శుక్ర-. కాంతి, స్వచ్ఛత, శుక్రగ్రహం; ప్రా.సుక్క. గ్రహ విశేషం; అ.మా. సుక్క-; పా. సుక్క-. గ్రహం, నక్షత్రం.

క. చుక్క. శుక్రగ్రహం, శుక్రాచార్యుడు ; చుకెక్క. చిన్న గుర్తు. చిక్క, చికెక్క ; త. చుక్కై. నక్షత్రం ; గోం.

సుక్కుం; కొండ. సుక; కుఇ. సుక; కువి. హూక; పర్జి. సుక్క; కొలా. సుక్క; నా. చుక్క.

<ప్రా. సుక్క-.

చుక్కకట్టు వి. చిటికెకట్టు, చిన్న నూలు చిలపకు రంగు అద్దేటప్పుడు లెక్కప్రకారం కొన్నిచోట్ల రంగు అంటకుండా కట్టే కట్టు. **చుక్కకన్ను** రూ. చుక్కన్ను. వి. **1.** ఒక కంటిమీద మచ్చ: **2.** చెరుపు. **చుక్కకార** వి. ఒకరకం చేప. **చుక్కకూఁకుడు** వి. శుక్రాది గ్రహాల అస్త మయం, మౌఢ్యం. **చుక్కచీర** వి. నేత నిలువులో ఒక కొలికి నలుపు, ఒక కొలికి ఇటాలిరంగు పోగులు పెట్టి, రెండు కొలుకులు నలుపు, ఒకకొలికి ఇటాలి చొప్పున అడ్డానికి పెట్టి నేసిన చీర. **చుక్కచేరు** వి. **1.** చుక్కల చాలు. వసు. 5.116; **2.** చేర్చుక్క పాపట బొట్టు. వసు. 5.116. **చుక్కతెగిపడినట్లు** అవ్య. అకస్మాత్తుగా. పాండు. 3.24. **చుక్కతొలివేల్పుగొంగ** వి. తారక జిత్తు, కుమారస్వామి. వేంక. ఆం.దేవ. 7. **చుక్కదున్న** వి. నెత్తిమీద చుక్క ఉన్నదున్న. ఇట్టిది ప్రశస్తమైనది. **చుక్కనుదుటిపిట్ట** వి. గరుత్మంతుడు. వేంక. ఆం. దేవ. 18 వ్య. చుక్క (అదృష్టచిహ్నం) నుదుటిమీదఉన్న పక్షి. **చుక్కన్ను** రూ.చూ. చుక్కకన్ను. వి. **1.** ఒక కంటి మీద మచ్చ; **2.** చెరుపు. **చుక్కపిల్ల** వి. ఒకరకం చేప. **చుక్కపిల్లి** వి. శరీరం మీద చుక్కలు కల పిల్లి. **చుక్కపుల్ల** వి. గోడలకు, ద్వారాలకు రంగులు చుక్కలు పెట్టడానికి వాడే రాగిపుల్ల. **చుక్కపేటంచు** వి. చుక్కల చుక్కల డిజైను పడేట్టునేసిన అంచు. **చుక్కపొడుచు** అ.క్రి. **1.** వేకువగు, శుక్రనక్షత్రం కనిపించు; **2.** గుడ్డలపై చుక్కలవలె ఏర్పడు. న.క్రి. శరీరం మీద పచ్చబొట్టు పొడుచు. **చుక్కపోతు** వి. నెత్తిమీద తెల్లని చుక్క ఉన్నపోతు, ఇట్టిది శ్రేష్ఠమైనది. **చుక్కబర్రె** వి. ముఖం మీద చుక్కఉన్నగేదె, సీమగేదె. **చుక్కబావి** వి. దిగుడుబావి, నీళ్ళకోసం దిగడా నికి మెట్లుపెట్టిన బావి. **చుక్కబొట్టు** వి. చుక్కలాగ ఉండే బొట్టు, బొట్టు. మను. 3.66. **చుక్కమోముమెకము** వి. గరుత్మంతుడు. **చుక్కయెదురు** రూ. చుక్కెదురు. వి. ప్రాతి కూల్యం. ఉ. హరి. 3.147. విణ. హానికరమైన, ప్రతికూల మైన. హరిశ్చ. 4.179. **చుక్కరేఁడు** వి. చంద్రుడు. రాజవా. 3.10. **చుక్కలగమికాఁడు** వి. చంద్రుడు. రం. రా. సుందర. 243 పు. 14 పం. **చుక్కలచీర** రూ. సుక్కలచీరి, సుక్కల్చీరె. వి. అంతటా చుక్కలు పడేట్టు నేసిన చీర. **చుక్కలచ్చు** వి. మట్టిపాత్రలపై చుక్కలు చుక్కలుగా ముద్రించడానికి వాడేఅచ్చు. **చుక్కలతెరవు** రూ. చూ. చుక్కలతెరువు, వి.తారాపథం, ఆకాశం. **చుక్కలతెరువు** రూ. చుక్కలతెరవు, చుక్కలతేరు.వి. తారాపథం, ఆకాశం. అచ్చ. రా.అయోధ్య 37. **చుక్కలతేరు** రూ.చూ. చుక్కలతెరువు. వి. చంద్రుడు. **చుక్కలత్రోవ** వి.తారాపథం, ఆకాశం. వేంక. ఆం.దేవ. 20. **చుక్కలదొర** వి. చంద్రుడు. పె.శకు. 2.187. **చుక్కలము** వి. దెబ్బ లేదా జబ్బువలన కంటిలో ఏర్పడిన మచ్చ. **చుక్కలపేరు** వి. తారాహారం. ఆభరణ విశేషం. **చుక్కలముగ్గు** వి. మధ్యకు పెరుగుతూ అంచులు తరుగుతూ ఉండే చుక్కల మధ్య నుంచి గీసిన ముగ్గు. **చుక్కలముహూర్తం** వి. నక్షత్ర ఫలాన్ని బట్టి పెట్టిన ముహూ ర్తం. <చుక్క[1]+లు+-అ+సం. ముహూర్త-. **చుక్కలరాజు** వి. చంద్రుడు. శృం. నై. 1.5. **చుక్కలరాయఁడు** వి. చంద్రుడు. అచ్చ. రా. బాల. 185. వ్య. నక్షత్రాలకు ప్రభువు. **చుక్కలఱేఁడు** వి. చంద్రుడు. శృం. నై. 7.82. వ్య. నక్షత్రాలకు రాజు. **చుక్కలుగోరాడు** అ. క్రి. మిన్నంటు. వర. రా. అయో. 323పు. 6పం. **చుక్కల్లోకి చూచు** న.క్రి. గర్వాన్ని ప్రదర్శించు. **చుక్కవాలు** వి. ఎదురుచుక్క, ప్రాతికూల్యం. పారి. 2.40. **చుక్కవేయు** స.క్రి. సారాతాగు. **చుక్కెదురు** రూ.చూ. చుక్కయెదురు. విణ. హానికరమైన, ప్రతికూలమైన. కాశీ. 7.215. వి. ప్రాతికూల్యం.

చుక్క[2] వి. పుల్లప్రబ్బ, ఆమ్లవేతనం, వృక్షవిశేషం. ఆం. భా. 2.68.

నం. చుక్క-. ఆమ్ల వేతనం, చింతపండు.

చుక్కకాఁడ వి. మాగాణి పొలాల్లో మొలిచే ఒకమొక్క (Sterroptyx diaphana). **చుక్కకూర** వి. ఒకరకం కూరాకు. **చుక్కబొట్లలం** వి. నేలమీద పాకే కలుపుమొక్క. **చుక్కాకు** వి. గరేకు, ఒత్తుగా పెరిగిన ఆకు. <చుక్క[2]+ ఆకు.

చుక్కలి వి. ఒకానొక చెట్టు (Trophis aspera).

చుక్కా రూ.చూ. సుక్కా. వి. వేయించి వండిన మాంసం, సుక్కా.

చుక్కాకు చూ. చుక్క[2].

చుక్కాని రూ.చూ. చుక్కాను. వి. పడవ నడపటానికి ఉప యోగించే ఒకసాధనం, కర్ణం, అరిత్రం.

చుక్కాను రూ. చుక్కాని. వి. చుక్కాని, పడవను నడపటానికి ఉపయోగించే సాధన విశేషం. పాండు. 2.66.

అ. సుక్కాన్. చుక్కాని; మరా. సుకాణూం. చుక్కాని; ఉ. సుక్కాన్. చుక్కాని; అర. సుక్కాన్.

<ఉ. సుక్కాన్.

చుక్కిళ్ళు వి.బ.వ. ముడతలు.

చుక్కీ వి. దుర్భిణి.

హిం. చుక్కీ. మోసం, దగా.

చుక్కుడునూలు రూ. సుక్కుణ్ణూలు. వి. రెండుపోగులు కలిపి, వురిపెట్టిననూలు, గట్టినూలు.

చుక్కెదురు చూ. చుక్క[1].

చుంగు వి. **1.** కుచ్చు. ఆము. 2.75; **2.** కచ్ఛభేదం, కుచ్చె. చింగు. కువల. 2.6; **3.** బట్టయొక్క కుచ్చు.

క. చుంగు, జుంగు; త. చుంకు; కొలా. జుజె. గుడ్డ; జుజ్రె. పంచె.

చుంగులువాఱు (-పాఱు) అ.క్రి. మడతలు మడతలుగా ఉండు, కొంగులు అంచులు వేలాడు. చంద్రాంగ. 6.15.

చుంగుడు వి. చిల్లర.

క. చుంగడి చిన్నదిగా ఉండటం, చిల్లర; తు. చుంగుడి. చిల్లర; త. చుంకుటు. చిల్లర; పో. చూ. త. చుక్కు. చిన్నముక్క, ముక్క, నిరుపయోగమైనవస్తువు;

చుక్కల్. చిన్నముక్క.

< త. చుంకుటు.

చుచ్చా వి. తోలు, చర్మం. ఆము. 6.69.

చుచ్చు[1] వి. సంతాప వ్యక్తీకరణ ధ్వనికి అనుకరణం.

చుచ్చుకొట్టు అ.క్రి. సంతాపం మొ. వాటితో 'చుచ్చు' అను.

చుచ్చు[2] వి. మేక. ఆం. భా. 2.265.

చుచ్చుబుడ్డి రూ.చూ. చిచ్చుబుడ్డి. వి, చిచ్చుబుడ్డి.

చుచ్చుఱుకు విణ. మిక్కిలి తీక్ష్ణమైన. రామాభ్యు. 5.199.

< చుర్ + చుఱుకు. వర్ణసమా.

చుంచాబుడ్డి రూ. చుంచి బుడ్డి. వి. చిచ్చుబుడ్డి.

చుంచిబుడ్డి రూ.చూ. చుంచాబుడ్డి. వి. చిచ్చుబుడ్డి.

చుంచు[1] వి. **1.** చిన్నజుట్టు, జుట్టు, సిగ. భార. ఆరణ్య. 1.300 ; **2.** సింహం, గుఱ్రం మొ. వాటి జూలు. సారంగ. 1.63 ; **3.** నెమలి జుట్టు. ఆం. భా. 2.96.

క. చుంచు ;

పో. చూ. ప్రా. చుంచుఅ.

చుంచుకురులు వి.బ.వ. ముంగురులు, కూకటి. **చుంచుకుఱ్ఱ** వి. పసిబాలుడు, చిన్నవాడు. అచ్చ. రా. బాల. 104. **చుంచుగోడ** వి. చూరుగోడ, మదుపువేసిన ప్రహరీ గోడ. **చుంచుతాడు** వి. కుచ్చుతాడు, మరమగ్గంలో నాడెను నడపటానికి ఆధారంగా కుచ్చు కట్టినదారం. **చుంచుదువ్వు** స.క్రి. కూకటిని పడుకు, బుజ్జగించు. **చుంచుబండ** రూ. సుంచుబండ. వి. చుంచురాయి, చూరుబండ, చూరురాయి, చూరురౌతు, పెంజరాయి, పెంజసుంచు, మోటిబండ, గోడవెడల్పు కన్నా ఎక్కువ వెడల్పుగా ఉండు వానల నుంచి గోడను కాపాడుతూ ఆచ్ఛాదనంగా రెండు వైపులా ముందుకు పొడుచుకొని వచ్చినరాయి. **చుంచుమిద్దె** వి. కట్టడానికి ముందు భాగంలో ఉండే మిద్దె, ముందుకు చుంచులు వచ్చేటట్లుగా కట్టిన మిద్దె. **చుంచురాకొమరుడు** వి. పసిబాలుడు. రామా. 4.9. **చుంచురాయి** రూ.చూ. చుంచుఱాయి. వి. వైకప్పుకు వాడే ఒకరకమైన పలకరాయి. **చుంచుఱాయి** రూ. చుంచురాయి. వి. ఇంటికప్పుకు ఉపయోగించే పలకరాయి. **చుంచులపీట** వి. పట్టుమగ్గానికి పైన, చుంచుతాళ్ళు వేలాడదీసిన పై పట్టె.

చుంచు[2] వి. చుండు, గంధమూషికం, కంపెలుక. భార. ఆను. 4.265.

క. సుండ, సుండిలి, సుండిల్-, ఇలి, సొండిలి, సొండిల్ఇలి, చుంచులి, చుంచు. చుంచెలక ; కొడ. చిఱెలి ; తు. సుట్టెలి. ; త. చుట్టాన్, చుట్టెలి, చూఱన్, ఎూన్-, చూఱు ; పో. చూ. త. చుణ్ణ ; మ. చుంఱెలి ; కొలా. చిం/దగ్ ;

పో. చూ.సం. చుట్టీ-. మూషికం; ప్రా. చుంచుమ్. చుచ్చుం.

చుంచెలుక వి. కంపెలుక. < చుంచు[2] + ఎలుక.

చుంచుబుడ్డి వి. చిచ్చుబుడ్డి.

చుంచెలుక చూ. చుంచు[2].

చుటుక్కు వి. పదార్థాల్ని గోటితో మీటటంలో అయ్యేధ్వనికి అనుకరణం.

చుట్ట[1] చూ. చుట్టు. రూ.చూ. చుట్టము. వి. **1.** బంధువు. భార. ఉద్యో. 1.321 ; **2.** వలయం. హరి. ఉ. 9.220 ; **3.** మిత్రుడు. కాశీ. 5.292.

చుట్టకట్టు స.క్రి. సరిచేసిన పడుగును పాగడిగా కట్టు. **చుట్టకుదురు** రూ. చుట్టుకుదురు. వి. **1.** కుండ. మొ. సరిగా నిలవడానికి పెంటి. మొ. వాటితో చుట్టి కిందఉంచే చుట్ట. భీమ. 4.89 ; **2.** పొయ్యికి పక్కన ఎత్తుతక్కువగా కట్టిన చిన్న అరుగు. **చుట్టగాలి** రూ. సుట్రగాలి. వి. సుడిగాలి, గిరగిర తిరిగే వాయుగుండం. **చుట్టచుట్టు** స.క్రి. సరిచేసిన పడుగును పాగడిగా చుట్టు. **చుట్టచుట్టుకొనెడిదిట్ట** వి. పాము, కుంతలి. **చుట్టజేయు** స.క్రి. సరిచేసిన పడుగును పాగడిగా చుట్టు. **చుట్టతెగులు** వి. ఆకుతోటల్లో పడే తెగులు. **చుట్టనేత** వి. మగ్గానికి అమర్చి నేతబయలులో చాపిన పడుగు నూలు. **చుట్టపక్కములు** రూ.చూ. చుట్టపక్కాలు. వి.బ.వ. బంధువులు. శకా. 3.85. **చుట్టపక్కాలు** రూ. చుట్టపక్కములు. వి.బ.వ. బంధువులు. రాధికా. 1.70. **చుట్టబర్ర** వి. బంతి, సొమ్మ, మట్టిపాత్రల కింద కుదురుగా పెట్టే గుడ్డచుట్ట. **చుట్టబిరుతాడు** వి. గుమ్మిదారం, రాటి ఆకులు, పైపీ కిందపీ కలిపి కట్టినదారం. **చుట్టరుగు** వి. ఒత్తరుగు, గోడల చుట్టూ బలానికి గట్టిన ఎత్తుతక్కువగా ఉండే చిన్న అరుగు. < చుట్ట[1] + అరుగు. **చుట్టలు** వి.బ.వ. చుట్టాలు, బంధువులు. భార.ఉద్యో. 3.391. **చుట్టలుగొను (-కొను)** అ.క్రి. చుట్టుకొను. ద్వా.ద. 5.74. **చుట్టలువెట్టు (-పెట్టు)** అ.క్రి. గిరగిర తిరుగు, గుండ్రంగా తిరుగు. ఉ.రా. 6.235. **చుట్టసిప్ప (-చిప్ప)** వి. తొక్కు పెట్టుకోడానికి మహమ్మదీయులు వాడే గుండ్రని మట్టిచిప్ప.

చుట్ట[2] చూ. చుట్టు. వి. పొగచుట్టు.

క. చుట్టి. చుట్ట ; త.మ. చురట్టు ;

మరా. చుట్టా.

చుట్టపీకె వి. కాల్చిన చుట్ట, మొదటి ముక్క. **చుట్టసిలుం (-చిలుం)** వి. పొడుగు సొంగ, పొగపీల్చడానికి వాడే మట్టిగొట్టం. **చుట్టసొంగ** వి. సొంగ, పొగపీల్చే మట్టిగొట్టం.

చుట్ట[3] వి. పూటీ, బండి చక్ర నిర్మాణంలో వంకరకొయ్యపలక.

చుట్టకంజేయు చూ. చుట్టకట్టు. రూ. సుటకంజేయు. స.క్రి. సరిచేసిన పడుగును పాగడిగా చుట్టు.

చుట్టగు చూ. చుట్టు.

చుట్టంచూపు చూ. చుట్టము.

చుట్టడిదము చూ. చుట్టు.

చుట్టనవేలు రూ.చూ. చుట్టువేలు. వి. చూపుడువేలు. ర. 4.167.

చుట్టపుచూపు చూ. చుట్టము.

చుట్టపుఁజూపు చూ. చుట్టము.

చుట్టపుఁదనము చూ. చుట్టము.

చుట్టపుమేరువు చూ. చుట్టము.

చుట్టపుమేలము చూ. చుట్టము.

చుట్టపుఁబగలు చూ. చుట్టము.

చుట్టపురాలు చూ. చుట్టము.

చుట్టపువా(డు చూ. చుట్టము.

చుట్టము రూ. చుట్ట[1]. చూ. చుట్టు. వి. **1.** బంధువు, సంబంధి. భార.ఆది. 2.198 ; **2.** నెచ్చెలి, మిత్రుడు. భార.ఆరణ్య. 1.227 ; **3.** ననుపుకాడు, విటుడు, ప్రియుడు. మను. 4.37.

త. చుట్టం. స్నేహితులు, బంధువులు ; మ. చుట్టుం. స్నేహం, ప్రేమ.

చుట్టంచూపు వి. పిల్లపెత్తనం. **చుట్టపుచూపు** రూ.చూ. చుట్టపు(జూపు. వి. తరచుగా గాక ఎప్పుడో ఒకసారి వచ్చి చూడటం. **చుట్టపు(జూపు** రూ. చుట్టపుచూపు. వి. తరచుగా గాక ఎప్పుడో ఒకసారి వచ్చి చూడటం. **చుట్టపు(దనము** వి. చుట్టరికం, బంధుత్వం. భార. స్త్రీ. 2.103. **చుట్టపుమేరువు** వి. గొప్ప చుట్టం. భార.ఉద్యో. 7.297. **చుట్టపుమేలము** వి. బంధువర్గం, బంధురీత్యా చేసే హాస్యం. పారి. 4.57. **చుట్టపు(బగలు** వి.బ.వ. హితశత్రువులు. తాళ్ల. సం. 12.198. **చుట్టపురాలు** రూ. చుట్టములాలు. వి. ఒకనితో అక్రమ సంబంధం కలిగిన స్త్రీ. **చుట్టపువా(డు** వి. బంధువు. శుక. 1.142. **చుట్టములాలు** రూ.చూ. చుట్టపురాలు. వి. ఉంపుడుగత్తె, మిండత, చుట్టపురాలు. **చుట్టమీకము** వి. **1.** స్నేహం, మైత్రి. భార.విరా. 1.131 ; **2.** బంధుత్వం. భార.ఉద్యో. 3.126 ; **3.** అంటు, ననుపు, జారత్వ సంబంధం. మను. 2.73. **చుట్టాలసురభి** వి. చుట్టాలకు కామధేనువు వంటివాడు, బంధుప్రియుడు. ఉ.హరి. 5.278. **చుట్టాలుపక్కాలు** వి. బ. వ. బంధువర్గం. పండి.చ.పురా. పు. 288.

చుట్ట(బెట్టు చూ. చుట్టు.

చుట్టమీకము చూ. చుట్టము.

చుట్టలు(గు చూ. చుట్టు.

చుట్టల్గు చూ. చుట్టు.

చుట్టల్గుదొర చూ. చుట్టు.

చుట్టవేయు చూ. చుట్టు.

చుట్టారము చూ. చుట్టు.

చుట్టాలసురభి చూ. చుట్టము.

చుట్టాలుపక్కాలు చూ. చుట్టము.

చుట్టిల్లు చూ. చుట్టు.

చుట్టిల్లుగుడిసె చూ. చుట్టు.

చుట్టివచ్చు చూ. చుట్టు.

చుట్టు అవ్య. ద్రు. నలువైపుల. భార.సభా. 1.174. న.క్రి. **1.** ముట్టడించు. కు.సం. 5.82 ; **2.** ఆవరించు. నిర్వ.రా. 56 ; **3.** పరివేష్టించు.హర. 2.15 ; **4.** (తమల పాకులు, చాప, బట్ట, పూలు, తీగలు మొ.) చుట్టు. శృం.నై. 7.63 ; **5.** ప్రదక్షిణించు, వలగొను. కకుత్థ్స 1.177 ; **6.** (నున్న మొ.) రాయు. అ.క్రి. **1.** గిరగిర తిరుగు. ఆము. 4.81 ; **2.** మూగు, కవియు. కవిక 6.87. వి. **1.** చుట్టటం. ఆము. 4.153 ; **2.** స్త్రీలు కాలి రెండవ వేలికి పెట్టుకొనే గుండ్రని భూషణ విశేషం. ప్రభా. 1.60 ; **3.** ప్రక్క, వైపు. ఉ.రా. 6.235 ; **4.** చుట్ట, వలయం ; **5.** ఆవృత్తి, తడవ, మారు. విణ. **1.** రుజువుకాని, దూరమైన. కళా. 2.4 ; **2.** చుట్టూ ఉన్న, సమీపంగా ఉన్న.

క. సుత్తు. పరిభ్రమించు, తిరుగు, పరిభ్రమణం ; సుత్తిసు. పరిభ్రమింపజేయు ; సుత్త, సుత్తమొత్త, సుత్తల్, సుత్తువికె, చుట్టి. చుట్ట ; తు. సుత్త. పరిధి ; సుత్తుని. తిరుగు, వీచు, తిప్పు ; సుందుని, తుత్తుని. ధరించు ; తుత్తు. చుట్ట ; త. చుట్టూ, చుట్టు, చుట్టుముట్టుం. నలువైపుల, చుట్టుపక్కల ; చూఱు, చూఱై. చుట్టుముట్టు ; చూఱావళి, చూఱావారి, చూఱై. గాలిమర ; మ. చుట్టుక. చుట్టూ తిరుగు ; చుట్టు. గుండ్రని, ఉంగరం ; చుఱయుక. గుండ్రంగా తిరుగు ; చుఱొక్క. తిరుగు ; చుఱప్పు. వక్రత్వం ; కో. చుత్-చుతి. తిరుగు ; తా. తుట్. తిరుగు ; కువి. సూతలి, సూతూ. చుట్టు ; పర్జి. చుత్త్. వీచు ; కొలా. సుట్. వీచు ; నా. సుట్. వీచు ; గ. చుట్టో. చుట్టు, చుట్టుపక్కల.

చుట్టగు అ.క్రి. దూరమగు. కకా. 2.4. <చుట్టు+అగు. **చుట్టడిదము** వి. చక్రాయుధం, సుదర్శనం. ఉ. హరిశ్చ. 1.9. <చుట్టు+అడిదము. **చుట్ట(బెట్టు** న.క్రి. **1.** కలియజేయు, కలుపు. అ.క్రి. తిరుగు. **చుట్టలు(గు** రూ. చుట్టల్గు. వి. చక్రాయుధం, సుదర్శనం. <చుట్టు+అలు(గు. **చుట్టల్గు** రూ.చూ. చుట్టలు(గు. వి. చక్రాయుధం, సుదర్శనం. వేంక. ఆం. దేవ. 18. **చుట్టల్గుదొర** వి. విష్ణువు. చంద్రాంగ. 3.101. **చుట్టవేయు** న.క్రి. చుట్టుకొను. **చుట్టారము** వి. చుట్టు. **చుట్టిల్లు** వి. చుట్టూ గుండ్రంగా గోడ పెట్టి మధ్యలో నిట్రాడు పాతి దూలాలు లేకుండ కట్టిన ఇల్లు. **చుట్టిల్లుగుడిసె** వి. చుట్టుగుడిసె, గుండ్రటి గుడిసె. **చుట్టివచ్చు** న.క్రి. **1.** పరివేష్టించు, చుట్టుకొను. ఉ.హరి. 2.84 ; **2.** ప్రదక్షిణించు. ఆము. 4.81. **చుట్టుకట్ట** **1.** చుట్టుగోడ, ఇంటికి చుట్టూకట్టినగోడ ; **2.** వానూరకట్ట, ఆకుకప్పు జారకుండా గోడల వెంటనే నపారాన్ని బిగించి కట్టిన పెండెకట్టు ; **3.** గోడలమీదవేసే గుండ్రటి వంపు కొయ్యల చట్రం. **చుట్టుకట్టె** వి. మగ్గం దగ్గర పడుగు చుట్టచుట్టిన కర్ర. **చుట్టుకండువా** రూ. నుట్టుకండువా. వి. పాగ, తలకుచుట్టుకోటానికి నేసినబట్ట. **చుట్టుకప్ప** వి. ఇంటిచుట్టూ కప్పిన కడుకు కప్ప. **చుట్టుకర్ర** రూ. నుట్టుకర్ర, నుట్టుగర్ర. వి. **1.** మలగర్ర, నేతపడుగులో చివరి పాయలు బిగించిన కర్ర ; **2.** రాగోల కట్టె, ఆముకాల్పుకు ముళ్ళకంపల్ని తీనుకొని రావడానికి వాడే పంగలకట్టె. **చుట్టుకళ్ళం** వి. కోసివేసిన పంటగడ్డి కుప్ప చుట్టూచేసే కళ్ళం. **చుట్టుకొని** వి. కిరగాని, ఎద్దుకుకాడి మరపటానికి అమర్చిన గానుగ మాదిరి కొయ్య యంత్రం. **చుట్టుకుదురు** వి. గడ్డిదొద్దు. **చుట్టుకైదువు** రూ.చూ. చుట్టు(గైదువు. వి. చక్రం, సుదర్శనం. **చుట్టుకైవారం** వి. **1.** మొలతాడు కైవారం ; **2.** పరిధి. **చుట్టుకొను** స.క్రి. **1.** పరివేష్టించు, చుట్టు అలముకొను. ఉ.హరి. 1.10 ; **2.** ఆవరించు, కమ్ము. కాశీ. 4.99, 5.100 ; **3.** పుష్పమాలాదుల్ని వలయాకారంగా ధరించుకొను. ఉ.రా. 1.4 ; **4.** చుట్టు ముట్టు, ముట్టడించు. దశా. 2.375 ; **5.** దొంగిలించు. అ.క్రి. గిరగిర తిరుగు. ఆము. 5.123. **చుట్టుకొల్లారం** రూ.చూ. చుట్టుకొల్లారము. వి. ఇలారం, గుండ్రటి పెంకు

కప్పు. **చుట్టుకొలుపు** న.క్రి. చుట్టుకొనచేయు. **చుట్టుకొల్లారము** రూ. చుట్టుకొలారం, చుట్టుకొల్లారు, చుట్టుఁగులారము, చుట్టుఁగొల్లారము. వి. చతుశ్శాల, చుట్టు, మధ్య నాలుగు పక్కలా కట్టడంగల ఇల్లు. ర.ం.రా. సుందర. **చుట్టుకొల్లారు** రూ.చూ. చుట్టుకొల్లారము. వి. చతుశ్శాల. ఆం భా. 2.14, కవిరాజ. 4.63. **చుట్టుకోండ్ర** రూ. చుట్టుకోర్న. వి. పొలం చుట్టూవచ్చేట్టు వేసిన కోండ్ర. **చుట్టుకోర్న** రూ.చూ. చుట్టు కోండ్ర. వి. పొలం చుట్టూకచ్చేట్టు వేసిన కోండ్ర. **చుట్టుకోల** రూ. చుట్టుగోల. వి. మలగర్ర, నేతపడుగులో చివరి పాయలు లిగించిన కర్ర. **చుట్టుకోలు** వి. చుట్టు కొనటం. హరి.ఉ. 7.49. **చుట్టుగట్టు**[1] **(-కట్టు)** న.క్రి. మలచుట్టు అల్లుచేసిన పడుగును మలలుగా విడదీసి చుట్టు. **చుట్టుగట్టు**[2] వి. 1. మేరగట్టు, చక్రవాళ పర్వతం. ఉ. హరిశ్చ. 1.31; 2. బావి పళ్ళేనికి చుట్టూ కట్టిన కొద్ది పాటి ఎత్తుగల పలచని గోడ. **చుట్టుగంప** వి. గుండ్రటిగంప. **చుట్టుగాడి** వి. గుండ్రంగా ఉండే గాడి. **చుట్టుగుడిసె** వి. గుండుకొట్టం, గుండుగుడిసె, గుండ్రంగా ఉండే గుడిసె. **చుట్టుగుది** వి. మగ్గం అచ్చుకు, పలకకు రాపిడి లేకుండా రెంటికీ మధ్యపెట్టిన మెత్త. **చుట్టుగులారపిల్లు (-ఇల్లు)** చూ. చుట్టుఁగులారము. వి. మధ్యనున్న ఖాళీ స్థలానికి నాలుగు వైపులా గదులున్న ఇల్లు. **చుట్టుగుల్ల** రూ.చూ. చుట్టుడుగుల్ల. వి. 1. నత్తగుల్ల; 2. గుండ్రని శంఖం. **చుట్టుగొట్టం** వి. గుండ్రటి గొట్టం. **చుట్టుగోడ** వి. ఇంటికి చుట్టూకట్టిన గోడ. **చుట్టుగోల(-కోల)** రూ.చూ. చుట్టుకోల. వి. మలగర్ర, నేత పడుగులో చివరిపాయలు లిగించిన కర్ర. **చుట్టుఁగత్తి(-కత్తి)** వి. చక్రం. పాండు. 2.33, నుద. 5.60. **చుట్టుఁగులారము** రూ.చూ. చుట్టుకొల్లారము. వి. నడుమ ఖాళీ చుట్టూ కట్టడంకల ఇల్లు. **చుట్టుఁగైదువు** రూ. చుట్టుకైదువు. వి. సుదర్శనం, చక్రాయుధం. ఉ.రా. 2.61. **చుట్టుఁగైదువుజోదు** వి. విష్ణువు. రామాభ్యు. 3.54. **చుట్టుఁగొండ** వి. చక్రవాళం. వ్యు. భూమిని చుట్టి ఉండే కొండ. <చుట్టు+కొండ. **చుట్టుఁగొల్లారము** రూ.చూ. చుట్టుకొల్లారము. వి. నడుమఖాళీ, చుట్టూకట్టడంకల ఇల్లు. **చుట్టుచట్టం** వి. చుట్టింటి చట్రం. **చుట్టుచుట్టు** రూ. నుట్టునుట్టు. న.క్రి. మలచుట్టు, అల్లు చేసిన పడుగును మలలుగా విడదీసి చుట్టు. **చుట్టుచెంగావి** రూ. నుట్టు సెంగాయి. వి. అంచులో చుట్టూ ఎరుపురంగు అద్దిన తెల్ల గుడ్డ. **చుట్టుచెంగావిచీర** రూ. నుట్టు సెంగాయిసీర. వి. అంచులూ కమ్ములూ చుట్టూ ఎర్రరంగులో నేసిన తెల్లచీర. **చుట్టుచౌకం** వి. చౌకపిల్లు, పొడుగు పెడల్పులు సమానంగా ఉన్న నిట్రాడిల్లు. **చుట్టుఁజవికె** వి. నిట్రాడు లేకుండ కట్టిన చుట్టిల్లు. హంస. 5.205. **చుట్టుఁజవిరె** వి. నిట్రాడు లేకుండ కట్టిన చుట్టిల్లు. హంస. 2.75. **చుట్టుడుగుల్ల** రూ. చుట్టుగుల్ల. వి. నత్తగుల్ల. హంస. 4.186. **చుట్టుతంతె** వి. గుండ్రంగా ఉండే మెట్టు. **చుట్టుతిరుగు** అ.క్రి. చుట్టూతిరుగు, పరిభ్రమించు. **చుట్టుదల(-తల)** వి. చుట్టటం, పరివేష్టనం. **చుట్టుదారి** వి. తిన్నగా కాక తిరిగి తిరిగి పోయే మార్గం, దూరం దారి. **చుట్టుపట్టు** రూ. చుట్టుఁబట్టు. వి. సమీప ప్రాంతం. కాశీ. 3.82. న.క్రి. సరిచేసిన పడుగు చుట్టివేయు. **చుట్టుపట్టె** వి. వానూర కట్ట, ఆకుకప్పు జార కుండా గోడల వెంటనే నపారాన్ని బిగించి కట్టిన పెండె కట్టు. **చుట్టుపట్టెలు** వి.బ.వ. చేనిలో దుక్కి అయిన తర్వాత చుట్టు నాలుగు గనిమల పక్కననే దున్ను చాళ్ళు. **చుట్టుపడు** అ.క్రి. చుట్టూతిరుగు. **చుట్టుపాక** వి. గుండ్రటి పాక. **చుట్టుపెండి** వి. గుండుపెండి, గుండ్రంగా కట్టిన పెండె. **చుట్టుపొయ్యి** రూ. నుట్టుపొయ్యి. వి. గుండు పొయ్యి, ఒకటే చుట్టు వైవారంగా గుండ్రంగా ఉండే మట్టిపొయ్యి. **చుట్టుబట్టి** వి. గుండ్రంగా ఉండే నున్నపుబట్టి. **చుట్టుబండ** వి. బావిగోడల మీద చుట్టూ పరిచిన రాతిపలక. **చుట్టుబవంతి** వి. లోగలి, మధ్యనున్న ఖాళీ స్థలానికి నాలుగు వైపులా గదులున్న ఇల్లు. **చుట్టుభారి** వి. ఎగుబారి, ఒకసారి మోటలాగిన తరవాత ఎద్దులు మోటబావివైపు ఎక్కి వెళ్ళే దారి. **చుట్టుమెట్టు** న.క్రి. పాత్రల కంటానికి చుట్టూ పింజలు పెట్టు. **చుట్టుమండె** వి. బిళ్ళమండె, గుండ్రంగా వేసిన పొగాకు తోరణాల కుప్ప, గుండ్రంగా వేసిన గడ్డికుప్ప. **చుట్టుమాలియ** రూ. చుట్టుమాలె. వి. చుట్టు కొల్లారం. **చుట్టుమాలె** రూ.చూ. చుట్టుమాలియ. వి. చుట్టుకొల్లారం. **చుట్టుమిగ్గి** వి. వలయాకారంలో ఉండే మిద్ది. **చుట్టుముట్టు** న.క్రి. ముట్టడించు. భార.ఆది. 8.290. **చుట్టుముద్ద** వి. సుద్ద, సారె పలక మీద వేసిన మట్టిముద్ద. **చుట్టుమూటు** వి. గుండాం, గుండ్రంగా నేలమీదనే ఇష్టమొచ్చిన కోట చిన్నచిన్న బుడ్లు మొ. కాల్చేకోటు. **చుట్టుమేటు** వి. గుండ్రంగావేసిన గడ్డివామి. **చుట్టుఁబట్టు** రూ.చూ. చుట్టుపట్టు. వి. చుట్టూ ఉన్న ప్రదేశం, సమీప ప్రదేశం. కళా. 3.82. **చుట్టుఁబరువు** రూ.చూ. చుట్టుఁబర్వు. వి. అశ్వమండలగతి. <చుట్టు+పరువు. **చుట్టుఁబర్వు** రూ. చుట్టుఁబరువు. వి. అశ్వమండలగతి. ఉ.రా. 1.68. **చుట్టుఁబులుఁగు** రూ.చూ. చుట్టుఁబుల్గు. వి. చక్రవాక పక్షి. **చుట్టుఁబుల్గు** రూ. చుట్టుఁబులుఁగు. వి. చక్రవాకం కవి.రం. 3.121. **చుట్టువడు (-వడు)** అ.క్రి. చుట్టచుట్టలుగాపడు, పెనగొను. మను. 5.98. **చుట్టువాఱు(-పాఱు)** న.క్రి. 1. చుట్టుకొను, పరివేష్టించు, ముట్టడించు. మను. 3.62; 2. తుమున్నంత రూపంలో చుట్టూ, అంతటా అనే అర్థాన్నిస్తుంది. కాళ. 3.171. **చుట్టువాఱుకొను** స.క్రి. వేష్టించు. **చుట్టువాలు** వి. చక్రాయుధం, సుదర్శనం. అచ్చ.రా.బాల. 3. **చుట్టువాలుజోదు** వి. విష్ణువు. **చుట్టువాలుదారి** వి. విష్ణువు. **చుట్టువాలుదొర** రూ.చూ. చుట్టువాల్దొర. వి. విష్ణువు. **చుట్టువాల్దాలుపు (-తాలుపు)** వి. చక్రధరుడు, విష్ణువు. అచ్చ.రా.యు. 161. వ్యు. సుదర్శన చక్రధారి. **చుట్టువాల్దొర** రూ. చుట్టువాలుదొర. వి. విష్ణువు. లక్ష్మీ. వి. 3.61. వ్యు. సుదర్శన చక్రప్రభువు. **చుట్టువాల్పేరిపిట్ట** వి. చక్రవాకపక్షి. వ్యు. చక్రం అనే పేరుగల పిట్ట. **చుట్టువిడియు** స.క్రి. ముట్టడించు. **చుట్టువు** వి. గొడుగు. వ్యు. గుండ్రంగా ఉండేది. **చుట్టువెట్టు (-పెట్టు)** స.క్రి. 1. బాధించు; 2. ప్రదక్షిణంచేయు. **చుట్టువేడెము** వి. గుర్రం యొక్క మండల భ్రమణరూపమైన గతి విశేషం. విష్ణుపు. 8.64, దశా. 10.113. **చుట్టువేలు** రూ. చుట్టనవేలు. వి. చూపుడువేలు. **చుట్టుసాళ్ళు** వి.బ.వ.

ఆముపడుగులో కుండల పేర్పు మధ్య కట్టెకంపలేయడానికి వదలిన సందులు. **చుట్టూత** క్రి.విణ.ద్రు. అన్నివైపుల. **చుట్టూర** క్రి.విణ.ద్రు. అన్నివైపుల. **చుట్టూరు** వి. నాలుగు వైపులు. **చుట్టెంట** క్రి.విణ.ద్రు. తిరిగిన చోటెల్లా. పండి.చ. 5.480 వ. చుట్టు + వెంట. **చుట్టేపు** క్రి.విణ. అన్నివైపుల. **చుట్టేయు** స.క్రి. అపహరించు. < చుట్టు + వేయు. **చుట్ల(బెట్టు** స.క్రి. **1.** ప్రదక్షిణించు, వలగొను. ఆము. 2.10 ; **2.** తిప్పులుపెట్టు, చిక్కులుపెట్టు. మను. 4.42. < చుట్టు + -లు + -అ[7] + పెట్టు. **చుట్లు** వి.బ.వ. స్త్రీల పాదాల ఉంగరాలు, కాలి మెట్లు. **చుట్లువెట్టు(-పెట్టు)** అ.క్రి. పరిభ్రమించు, దూరంగా పోక అక్కడక్కడనే తిరుగు. **చుట్లువేయు** స.క్రి. మలచుట్టు, అల్లుచేసిన పడుగును మలలుగా విడదీసి చుట్టు.

చుట్టూత చూ. చుట్టు.

చుట్టూర చూ. చుట్టు.

చుట్టూరు చూ. చుట్టు.

చుట్టెంట చూ. చుట్టు.

చుట్టేపు చూ. చుట్టు.

చుట్టేయు చూ. చుట్టు.

చుట్ల(బెట్టు చూ. చుట్టు.

చుట్లు చూ. చుట్టు.

చుట్లువెట్టు చూ. చుట్టు.

చుట్లువేయు చూ. చుట్టు.

చుడి వి. తమలపాకుల చిన్నకట్టలు కొన్నిపేర్చి కట్టిన పెద్ద కట్ట.

చుణుదులు వి.బ.వ. బాలక్రీడా విశేషం. ప్రబంధ. 613.

త. చుణంకై. ఒక విధమైన పిశాచనృత్యం.

చుండ రూ. సుండ. వి. కపిలబానకు అమర్చిన తోలుతొండం.

చుండలు వి.బ.వ. పెనగగుగ్గిళ్ళు.

చుండించు చూ. చుండు[4].

చుండు[1] రూ. చుఁడు. మధ్యమపురుష బ.క్రి. 'చూడుండు' యొక్క లుప్తశేషం. భార. మౌసల. 1.185.

చుండు[2] వి. ఉప్పు చరచినట్లు తలమీద కలిగే వ్యాధి విశేషం.

క. సుణ్ణు, సుణ్ణిసు, జొణ్ణు ; కొడ. చుండ్ ; త. చుట్టు ; మ. చుణ్ణుక, చుళ్ళల్ ; గొ. సూర్. *చుర్-/*చుణ్-;

చుండు[3] వి. చుంచు, కంపెలుక.

క. సుణ్ణి, సుణ్ణిలి, సుణ్ణిలిలి, సొండిలి, సొండిలిలి, చుంచిలి. చుంచెలుక ; కొడ. చిణ్ణెలి ; తు. సుణ్ణెలి ; త. చుట్టాణ్, చుట్టెలి, చూఅణ్, యూంచూఅు ; మ. చుట్టెలి ; కోలా. చిండ్రాగ్ ; పో.చూ. త. చుణ్టు ; పో.చూ. సం. శుణ్డి. మూషికా. చుంచు ; చుచుందరీ.

చుండెలుక వి. కంపెలుక, గంధమూషి. < చుండు[3] + ఎలుక.

చుండు[4] అ.క్రి. ఆకులు మొ. వాటి సెగవల్లవాడు, శుష్కించు.

చుండించు స.క్రి. **1.** ఎండించు ; **2.** ఇంకించు.

చుండు[5] స.క్రి. మెల్లిగా వేలితో కొట్టు.

చుండుకాయ వి. కాయలు కాయని మగతూటిచెట్టువేసే కడ్డీల వంటి గుండ్రటి పొడుగుకాయలు.

చుండెలుక చూ. చుండు[3].

చుండ్రాట్ట వి.బ.వ. బాలక్రీడా విశేషం. హంస. 3.148.

చుఁడు రూ.చూ. చుండు[1]. మధ్యమపురుష బ. క్రి. 'చూడుఁడు' యొక్క లుప్తశేషం. కాశీ. 5.270.

చుదుము వి. ఒకరకం చేప (Trachinius draco).

చునాయించు స.క్రి. బట్టలు మొ. వాటిని మడతపెట్టు.

హిం. చునానా. ఎన్నుకొనేట్లుచేయు.

చుప్పనక రూ.చూ. చుప్పనాక. వి. **1.** శూర్పణఖ ; **2.** ఓర్వలేనితనం గల స్త్రీ.

చుప్పనాక రూ. చుప్పనక, చుప్పనాతి, చొప్పనాతి, సుప్పనాక, సుప్పనాతి. వి. **1.** శూర్పణఖ, రావణుని చెల్లెలు. భాస్క. రా. ఆరణ్య. 1.133 ; **2.** ఓర్వలేని తనంగల స్త్రీ.

సం. శూర్పణఖా. రావణుని చెల్లెలు ; ప్రా. సుప్పణహా, సుప్పణహా, సుప్పణహా.

< సం. శూర్పణఖా (అర్థవిపరి.).

చుప్పనాతి రూ.చూ. చుప్పనాక. వి. **1.** రావణుని చెల్లెలు, శూర్పణఖ. భాస్క. రా. ఆరణ్య. 1.161 ; **2.** ఓర్వలేని స్త్రీ.

నాతి (స్త్రీ) శబ్దప్రభావం ఈ చుప్పనాతి పదంపైనుంది.

చుప్పరము వి. మదం, పొగరు. రంగా. చ. 3.185.

చుప్పోలు వి. భక్ష్య విశేషం.

చుప్లిమామిడి వి. మామిడిలో ఒకరకం.

చుబ్బనచూఅు రూ. సుబ్బనసూఅు. వి. పెద్దకొల్ల. భాస్క.రా. యు. 1453. వ్య. బయట పడేటట్లు చేసే చూర. క్రి. విణ. ద్రు. మనసార.

చుబ్బనచూఅులాడు స.క్రి. పెద్దగా కొల్లకొను. నిర్వ. రా. 8.74. < చుబ్బన చూఅ + -లు + ఆడు.

చుమ అవ్య. చూడుమా. (నిశ్చయాదుల్ని తెలుపుతుంది).

చుమి రూ.చూ. చుమీ. అవ్య. **1.** చూడుమీ ; **2.** నిశ్చయార్థకం.

చుమీ రూ. చుమి, చుమ్మి, చుమ్మీ. అవ్య. చూడుమీ (నిశ్చయార్థకం). భార. విరా. 1.110.

చుము చూ. చూచు. రూ.చూ. చుమ్ము. మధ్యమపురుష బ. క్రి. 'చూడుము' అనేదాని లుప్తశేషం. కేయూ. 2.118.

చుంపాత చూ. చుమ్ము[3].

చుంబడాలు వి.బ.వ. అవ్యక్త చేష్టలు, బులు బుజ్జికాలు.

చుమ్ము[1] వి. వేదన, తీవ్రమైన బాధ, శోకం. ఆం. భా. 1.135.

సం. క్షమ-.

చుమ్ముచుట్లు వి.బ.వ. కడుపులో కలిగే వేదన, కడుపు నొప్పి. ఆం. భా. 3.37. **చుమ్ములుచుట్టు** అ.క్రి. మిక్కిలి బాధను పొందు. విజయ. 3.135. **చుమ్ములువాఅు (-పాఅు)** అ.క్రి. చుమ్ములు చుట్టు. శుక. 1.373.

చుమ్ము[2] రూ. చుమ్మీ. అవ్య. నిశ్చయార్థకాదుల్ని తెలిపే శబ్దం.

చుమ్ము[3] వి. చుట్టగుడ్డ, బరువు మోసేటప్పుడు తలపై మెత్తదనానికి చుట్టుగా చుట్టి పెట్టుకొనే గుడ్డ.

క. నింబి, నింబె, నివడు, నివడి, నిచ్చడు,

సిచ్చుడి. చుట్టగుడ్డ ; తు. తుంబుని, తుంబావ్రుని. భరించు, మోచు ; తుంబాణుని, తుమ్మొణుని. మోయు, బాధ పడు ; త. చుమ (-ప్ప-,-న్ర్-). బరువును వహించు ; చుమటు. బరువు, చుట్టగుడ్డ ; చుమతలై, చుమైతలై. బరువు, బాధ్యత ; చుమతి. బరువు, అధిక్యం ; చుమత్తు. విధించు, నింపు ; చుమ్మాటు. చుట్టగుడ్డ ; మ. చుమ. బరువు ; చుమక్క. బరువు మోయటం ; చుమటు. బరువు; చుమతల. బాధ్యత, విధి ; పర్జి. కుమ్మ్. తలపైమోయు ; చుంటులో. చుట్టగుడ్డ ; కొలా. తంట్. తలగుడ్డ ; నా. చుమ్మచ్. చుట్టగుడ్డ. గ. ఒల్లా. కుమ్మ్. తలమీద పెట్టుకొని మోయు ; కురు. కుమ్నా. తలమీద పెట్టుకొని మోయు, బాధ్యునిగా చేయు ; మాల్తో. కుమె. తలపై మోయు, బాధ్యత స్వీకరించు ; బ్రా. కుబేన్. బరువు ; పో. చూ. పర్జి. చుంబక, చుంబటు. చుట్టగుడ్డ ;

ప్రా. చుంభల- ; హిం. చుమ్మల్. చుమ్లా ; మరా. చుంబల్. తలగుడ్డ.

చుంపాత వి. చుట్టగుడ్డ. **చుమ్మగుడ్డ** వి. తలపైన బరువు మోయటానికి పెట్టుకొనే గుడ్డచుట్ట, చుట్టగుడ్డ.

చుమ్మనాదం వి. **1.** అనభ్య ప్రవర్తన ; **2.** పిల్లలఏడ్పు.

చుమ్మా చూ. చూచు. రూ.చూ. చుమ్మ[2]. అవ్య. నిశ్చయార్థ కాదుల్ని తెలిపే శబ్దం.

చుమ్మి రూ.చూ. చుమీ. అవ్య. నిశ్చయాదుల్ని తెలిపే టప్పుడు ప్రయోగించే శబ్దం.

చుమ్మీ రూ.చూ. చుమీ. అవ్య. నిశ్చయాదుల్ని తెలిపే టప్పుడు ప్రయోగించే శబ్దం.

చుమ్ము చూ. చూచు. రూ. చుము. మధ్యమ పురుష బ.క్రి. 'చూడుము' అనే దాని లుప్తశేషం, నిశ్చయాన్ని ప్రసిద్ధిని తెలుపుతుంది. భార. ఆది. 2.69.

చుమ్ములుకట్టుకొను స.క్రి. చుట్టుకొను.

చుయి రూ.చూ. చుయ్యి. వి. ధ్వన్యనుకరణ శబ్దం.

చుయికొట్టు ఆ.క్రి. చుయ్యిమను. ధ్వన్యను.

చుయ్యంకి వి. వాద్య విశేషం, సొనాయి. ఆము. **4.35.**

సం. తూర్యక-. వాద్యకాడు ; ప్రా. తూరిఅ-. వాదకుడు.

<సం. తూర్యక- (అర్థవిపరి.).

చుయ్యి రూ. చుయి. వి. నిప్పుమీదగాని, కాలినపాత్రలు మొ. వాటిమీదగాని నీళ్ళు చల్లినప్పుడు కలిగేధ్వనికి అనుకరణం.

చుర రూ.చూ. చురియ. వి. కత్తి.

చురకత్తి రూ.చూ. చూరకత్తి. వి. ఒకవిధమైన చిన్న కత్తి. హర. 2.115.

చురక రూ.చూ. చుఱక. వి. లోహపుకాడ మొ. వాటిని కాల్చి దేహంపైవేసే వాత. విణ. చురుకైన, తీక్షణమైన.

చుఱకతగిలించు స. క్రి. నొప్పి తగిలేటట్లు అను, శాస్తిచేయు. **చుఱకటీడు** వి. శూరుడు. వ్య. బొరవ కలవాడు.

చురచుర రూ.చూ. చుఱచుఱ. వి. **1.** చీరడంలో ధ్వనికి అనుకరణం. భాస్క. రా. యు. 1704 ; **2.** మండటంలో ధ్వనికి అనుకరణం. ద్వి. హరిశ్చ. పూ. 1883పం ; **3.** తీక్షణంగా చూడటం లోని దానికి అనుకరణం ; **4.** నిప్పు.

చురచురచూచు స.క్రి. కోపంతో చూచు. కవిక. 2.127.

చురచురలాడు ఆ.క్రి. **1.** కాలు, మండు ; **2.** మిక్కిలి కోపపడు. కోపపడు. **చురచురమను(-పోవు)** రూ. చుఱచుఱ మను. అ.క్రి. **1.** మండు, దగ్ధమగు. భార. శల్య. 2.335 ; **2.** మిక్కిలి కోపపడు.

చురవుచ్చు(-పుచ్చు) రూ.చూ. చుఱవుచ్చు. స.క్రి. దహించు. కాల్చు, నాశనంచేయు.

చురి వి. చిన్నకత్తి.

సం. ఛురీ. కత్తి.

<సం. చురీ.

చురిమాను వి. వెలమచెట్టు, ధవవృక్షం. ఆం. భా. 2.45.

చురియ రూ. చుర, చూర,[3] చూరి, చూరీ, నురియ, నురె. వి. **1.** కత్తి. కు.సం. 11.161 ; **2.** ఖడ్గహస్తుడు, అంగరక్షకుడు.

సం. ఛురికా, క్షురికా. చిన్నకత్తి ; ప్రా. చూరో, ఛురిఆ, ఛురిగా, ఛురీ. బాకు ; ఛుర-. మంగలి కత్తి ; అ.మా. ఛుర, ఛురియా ; పా. ఛురికా-. కత్తి, బాకు ; అప. ఛురిఆ, ఛురియ.

క. చూరి, సురగి, సురిగి, సురిగె ; తు. చూరి. చిన్నకత్తి ; త. చురికై, చూరి, చూరికత్తి. బాకు ; మ. చురిక, చురియ ; కో. చూరి ; తొ. తూరి ; పో.చూ. త. మ. చూరి.

హిం. ఛూరీ.

<ప్రా. ఛురిఆ.

చురియకాడు వి. కత్తిపట్టిన సైనికుడు. కు. సం. 11.40.

చురియవెఱకు (-పెఱకు) స.క్రి. చురపుచ్చు, నాశనం చేయు.

చురుక వి. గొడ్లకు వచ్చే దొమ్మరోగం.

చురుకు రూ.చూ. చుఱుకు. వి. **1.** పాతకమ్మలు కప్పుకొయ్య సాధనం ; **2.** మూత్రవిసర్జన చేసేటప్పుడు కలిగే బాధ.

చురుకుడుబద్ద రూ. నురుకుడుబద్ద. వి. చూరుకట్టుబద్ద, పూరింటి ఆకు కప్పును కుట్టడానికి వాడే పరికరం.

చుఱక రూ. చురక. వి. లోహపు కాడ మొ. వాటిని కాల్చి దేహంపై వేసే వాత.

చుఱకగు అ.క్రి. ధ్వనించు.

చుఱకటీడు రూ.చూ. చుఱుకటీడు వి. తెంపరి, చురుకుకల వాడు.

చుఱచుఱ రూ. చురచుర. వి. **1.** తీక్షణంగా చూడటానికి అనుకరణం. కు. సం. 10.144 ; **2.** మండటంలో ధ్వనికి అనుకరణం. హరి. ఉ. 8.47 ; **3.** అగ్ని, నిప్పు. ప్రబోధ. 4.54 ; **4.** చీరడంలోని ధ్వనికి అనుకరణం.

క. చుఱుచుఱు. నూనె, నీరు మొదలైనవి మరిగేధ్వని ; చుర్ర్, చుచ్చు. మండు ; తు. చురుచుర. మండటం, వేగటం మొ. వాటిధ్వని ; త. చుఱుచుఱొనల్, చుఱొరెనల్, చురిరెనల్, చురుచుర, చురుచురెనల్. మండటం మొ. వాటి ధ్వన్యనుకరణం ; కో. చుర్చుర్, చుర్చురిన్, చురిన్.

పో. చూ.మరా. సుర్‌సుర్. త్వరాజువ్వ చేసేధ్వని.

చుఱచుఱమోపు (-పోపు) రూ.చూ. చురచురమోవు. అక్రి. మండు, దగ్ధమగు.

చుఱపుచ్చు రూ.చూ. చుఱవుచ్చు. స.క్రి. కాల్చు.

చుఱవుచ్చు రూ. చురపుచ్చు, చుఱపుచ్చు. స.క్రి. దహించు, కాల్చు, నాశనం చేయు. హరి. ఉ. 2.139, భాస్క.రా. యు. 358.

చుఱుకటీఁడు చూ. చుఱుకు.

చుఱుకరి చూ. చుఱుకు.

చుఱుకు రూ. చురుకు, చుఱుక్కు. వి. **1.** వేడిమి, ఉష్ణం. జైమిని భా. 4.25 ; **2.** పరాక్రమం, శౌర్యం. జైమిని భా. 6.140 ; **3.** ముల్లు మొ. గుచ్చుకొనటం, ఎండ మొ. వేడి సోకటం, తీక్షణంగా చూడటంలో అయ్యేదానికి అనుకరణం. మను. 3.84 ; **4.** క్షతం, గాయం. శుక. 1.137. **5.** వాడి, పదును. నీలా. 1.19 ; **6.** వేగం, వడి. రుక్మి. 2.116 ; **7.** చెట్లమీద ఉండే చీమ. ఆం. భా. 3.49 ; **8.** ఉరి. ఆం.భా. 3.49; **9.** వాత, చురక. విణ. **1.** వేడిమిగల, ఉష్ణమైన. రామాభ్యు. 6.42 ; **2.** తీక్షణమైన, తీవ్రమైన, క్రూరమైన. రసిక. 5.125 ; **3.** వాడిగల, పదునైన. అచ్చ. రా. యు. 364 ; **4.** వేగవంతమైన, శీఘ్రమైన. ఆం. భా. 1.65 ; **5.** సూక్ష్మ బుద్ధిగల.

క. చుఱుకు, చుఱకు, చుర్కు. అధికమైన వేడి, తొందర, వేగం ; కొడ. చురికి. వేగంగల ; తు. చురుకు. తొందర, కంగారు, వేగం ; త. చుఱుక్కు. తొందర, కంగారు ; చుఱుచుఱుప్పు. చుఱుకుతనం; చుఱుతి. వేగం, చురుకుతనం ; చుఱుక్కు. పదును ; చుఱుచుఱుప్పు. వేగం, చురుకుతనం ; కో. చుర్క. బలమైన, ఉత్సాహమైన, వేగంగల.

చుఱుకటీఁడు రూ. చుఱకటీఁడు. విణ. శూరుడు. **చుఱుకరి** వి. శౌరవగలవాడు, శూరుడు. ఆం. భా. 2.185. త. మ. చుఱుక్కన్. చురుకుగలవాడు. **చుఱుకుఁగన్ను** వి. వేడికన్ను, అగ్నినేత్రం. ద్వి. హరిశ్చ. ఉ. 320పం. < చుఱుకు + కన్ను. **చుఱుకుచూపు** స.క్రి. బాధించు, కాల్చు. జైమిని భా. 4.25. **చుఱుకుమినుకుఁడు** వి. వేడి వెలుగు, సూర్యుడు. రామాభ్యు. 6.42.

చుఱుక్కు రూ.చూ. చుఱుకు. వి. **1.** వ్యథ చెందటానికి అనుకరణం. ద్వి. హరిశ్చ. 930పం ; **2.** బాణం పల్లు మొ. గుచ్చుకొనడం, వేడిసోకడం మొ. వాటి అనుకరణం. ఆము. 1.82 ; **3.** కోపంలో అయ్యే అనుకరణం. కువ.చ. 4.178.

చుఱుచూఁడు వి. చురుకైనవాత, తీక్షణమైన కాలుపు. ప్రబోధ. 4.54.

చుఱుచూఁడులుచూఁడు స.క్రి. చురుకుమని వాత పడేట్లు కాల్చు. పి. శకు. 3.180.

చుఱువుచ్చు (-పుచ్చు) రూ. చూ. చుట్టువుచ్చు. స.క్రి. కాల్చు.

చుట్టడుచు చూ. చుట్టు.

చుట్టను చూ. చుట్టు.

చుట్టు వి. కాలటం మొ. వాటిలో అయ్యే ధ్వనికి అనుకరణం. యయా. 5.118.

చుట్టడుచు అ.క్రి. బాధకలిగించు. కవిక. 3.92. < చుట్టు + అడఁచు. **చుట్టను** అ.క్రి. వెతచెందు. జైమిని భా. 1.89. < చుట్టు + అను. **చుట్టుకొను** స.క్రి. కాల్చు. **చుట్టుచుట్టు** వి.మిక్కిలి వేడి. **చుట్టువుచ్చు** రూ.చూ. చుట్టువుచ్చు. స.క్రి. బాధించు. **చుట్టుమను** అ.క్రి. వెతచెందు. శృం. నై. 6.130. **చుట్టువుచ్చు** రూ. చుఱువుచ్చు, చుట్టుపుచ్చు. స.క్రి. కాల్చు.

చులకన రూ.చూ. చుల్కన. వి. తేలిక. విణ. **1.** తేలికైన; **2.** గౌరవహీనమైన.

చులకర రూ. జులుకు, నురుకు. వి. చిట్టె, నాగటిమోకు చివర వేసే ముడి.

చులుక రూ. చుల్క. క్రి. విణ. ద్రు. **1.** జంకు లేకుండా భార. ఆది. 6.254 ; **2.** సులభంగా, వేగంగా, అనాయాసంగా. భార. ఆది. 6.260 ; **3.** అనాదరంగా, అగౌరవంగా. భార. శల్య. 2.324. విణ. **1.** తక్కువైన, హీనమైన. భార. ఆది. 7.230 ; **2** సుకరమైన, తేలికైన.

క. చులుక. సులభంగా, వేగంగా, సుఖవు ; చులక, చులుకు ; త. చుళుఁవ్ర ; కో. చుళ్వో.

చులుకఁగాఁబలుకు స.క్రి. చులకన చేసి మాట్లాడు, కించపరచు. పండి.చ. ప్రథ. 2. 412. **చులుకంజేయు** రూ. చులుకఁజేయు. చుల్కఁజేయు. స.క్రి. **1.** తేలికచేయు, బరువు లేనిదిగా చేయు. భార.భీష్మ. 2 71; **2.** న్యూనపరచు, లాఘవపరచు. **చులుకఁజూచు** రూ. చుల్కజూఁచు. స.క్రి. అనాదరంగా చూచు. పె.శకు. 1.43. **చులుకఁజేయు** రూ.చూ. చులుకంజేయు. స.క్రి. **1.** కించపరచు, తక్కువచేయు. భార.ద్రోణ. 1.356 ; **2.** తేలికచేయు. **చులుకన** రూ.చూ. చుల్కన. వి. **1.** తేలిక. భార. సభా. 1.182 ; **2.** వేగం, వడి. హరి. ఉ. 1.39. భాస్క. రా. అరణ్య. 2.381. విణ. **1.** గౌరవ హీనమైన, లాఘవ పాత్రమైన. భార. కర్ణ. 3.52 ; **2.** తేలికైన, బరువులేని. అము. 5.63 ; **3.** పలుచనైన, విరళమైన. **చులుకదనము** వి. తేలిక, లాఘవం, అగౌరవం, అవమానం. ఉ. హరి. 2.78. **చులుకపడు** రూ. చుల్కపడు. అ.క్రి. **1.** న్యూనమగు, తక్కువగు ; **2.** తేలికపడు. **చులుకపాటు** రూ.చూ. చుల్కపాటు. వి. న్యూనత, లాఘవం.

చుల్క రూ.చూ. చులుక. క్రి. విణ. ద్రు. **1.** సులభంగా, వేగంగా. భార. ఆది. 7.197 ; **2.** అనాదరంగా, అగౌరవంగా. విణ. **1.** తక్కువైన, హీనమైన. ఆము. 6.119 ; **2.** సుకరమైన, తేలికైన.

చుల్కఁజూచు రూ.చూ. చులుకఁజూచు. స.క్రి. అనాదరంగా చూచు. చెన్న బసవ. పీఠి. 96. **చుల్కఁజేయు** రూ.చూ. చులుకంజేయు. స.క్రి. **1.** తేలికచేయు, బరువు లేనిదిగా చేయు ; **2.** న్యూనపరచు, లాఘవపరచు, **చుల్కన** రూ. చులకన, చులుకన. విణ. **1.** గౌరవహీనమైన, లాఘవపాత్రమైన. భార. ఆది. 6.130 ; **2.** పల్చనైన, విరళమైన. భార. కర్ణ. 1.66. వి. **1.** తేలిక ; **2.** వేగం, వడి. **చుల్కపడు** రూ.చూ. చులుకపడు. అ.క్రి. **1.** న్యూనమగు, తక్కువగు ; **2.** తేలికపడు. **చుల్కపాటు** రూ. చులుకపాటు

వి. సూ్యనత, లాఘవం. హరి. ఉ. 8.98. చుల్కఁబారు అ.క్రి. తేలికయగు.

చుల్ల రూ.చూ. చుల్లి. వి. మగగురి, శిశ్నం. వేంక. ఆం.మాన. 40.

చుల్లకూతలు వి.బ.వ. అబద్ధపు మాటలు. చుల్లజుండు రూ. చుల్లదుండు. వి. మొటిమవంటి చిన్నపెత్తురు గడ్డ. చుల్లదుండు రూ.చూ. చుల్లజుండు. వి. మొటిమవంటి చిన్న పెత్తురు గడ్డ.

చుల్లరము[1] వి. 1. కోడె వయసుగల పంది. చంద్రాంగ. 2.94; 2. ఆడపంది.

చుల్లరము[2] విణ. కఠినమైన. ప్రబంధ. 788. వి. హింస. బాధ.

చుల్లరపెట్టు స.క్రి. హింసించు, బాధపెట్టు. అష్టమ. క. 1.26.పు. 4పం. < చుల్లరము + పెట్టు.

చుల్లరవెట్టు చూ. చుల్లరము[2].

చుల్లాయిమాటలు చూ. చుల్ల. వి.బ.వ. ఎత్తిపొడుపు ఎగతాళి చూడలేని తనం కలగలుపుగా ప్రదర్శించే మాటలు.

చుల్లి రూ. చుల్ల, సుల్ల. వి. మగగురి. శిశ్నం. సాంబ. 2.19.

సం. క్షుద్ర-క్షుల్ల. అల్పమైన; ప్రా. చుల్లి-. చిన్నది; దేశీ. ప్రా. చుల్ల-. అల్పం, శిబువు;

క. తుట్టి, తుట్టె. చిన్నది; త. చుట్టి, చుళ్, చుళ్ళి; మ. చుట్టి ,చుళుకు.

< ప్రా. చుల్లి-.

చువక రూ.చూ. చువ్వ. వి. 1. ఉపశాఖ; 2. పెత్తం.

చువ్వ రూ. చువక. వి. 1. సన్నగా నిడుపుగా ఉండేరివ్వ, ఉపశాఖ. చిత్రభా. 1.7; 2. జూలం, రాట తిరగటానికి ఆధారంగా ఉన్న ఇరుసు; 3. చూరుకుట్టు బద్దలోని లోహభాగం.

చువ్వకమ్మి రూ. సువ్వకమ్మి. వి. ఒకరకం సన్నటి కమ్మి. చువ్వకుట్టు స.క్రి. చువ్వతొడుగు, పడుగులోగాని, బద్దెలోగాని సన్నపెత్తం దూర్చు. చువ్వకొమ్ము వి. సన్నగా ఉండే కొమ్ము. చువ్వకొయ్య వి. పావుచెక్కల గూటం, మగ్గం గుంటలో పావుచెక్కల బిగింపుకు పాతిన కొయ్య. చువ్వతొడుగు స.క్రి. చువ్వకట్టు, పడుగులోగాని బద్దెలోగాని సన్నపెత్తం దూర్చు.

చువ్వన రూ. చువ్వున. క్రి. విణ. ద్రు. చివ్వున, శీఘ్రంగా. నవనాథ. 1.19 పు. 16పం.

చువ్వరించు రూ.చూ. జువ్వరించు. అ.క్రి. విజృంభించు.

చువ్వున రూ.చూ. చువ్వన. క్రి. విణ. ద్రు. చివ్వున, శీఘ్రంగా. నవనాథ. 1.53పు. 8పం.

చువ్వె రూ. చువ్వే. అవ్య. ప్రసిద్ధి, నిశ్చయం మొ. వాటిని తెలిపే శబ్దం. భార. ఆరణ్య. 1.222.

చువ్వే రూ.చూ. చువ్వె. అవ్య. ప్రసిద్ధి, నిశ్చయం మొ. వాటిని తెలిపే శబ్దం. భార. శాంతి. 4.68.

చూ రూ. చు[3]. అవ్య. చూడుము, చూడుఁడు, మొ. వాటి లుప్తశేష రూపం. ప్రసిద్ధిని, నిశ్చయాన్ని తెల్పుతుంది. భార. ఆది. 3.219.

చూక వి. దండె దగ్గర పోగులు నెరపటానికి అచ్చుదగ్గర నేత పడుగులో దూర్చిన సన్న పెత్తం.

చూకరాయి వి. దండెదగ్గర, పడుగులో దూర్చిన చువ్వ కిందికి జారకుండా చారం కట్టి అవతలకు వేలాడ దీసిన రాయి.

చూకురు వి. 1. శోకం, దుఃఖం. సిం.ద్వా. 12.37; 2. కలత; 3. బాధ.

సం. శోక-. దుఃఖం.

చూకురుపడు అ.క్రి. 1. శోకించు, దుఃఖించు. బ్రహ్మో. 2. ఆ; 2. కలత చెందు.

చూచా రూ.చూ. చూచాయ. వి. స్వల్పం, కొంచెం.

చూచాయ చూ. చూపు. రూ. చూచా. వి. 1. జాడ; 2. తేలిక. పో.చూ. సం. సూచనా. ప్రకటించడం, వ్యక్తం చేయటం.

< చూపు + చాయ.

చూచాయగా క్రి.విణ.ద్రు. 1. సూచన ప్రాయంగా. రాధా. 1.6; 2. స్వల్పంగా; 3. చూచీ చూడనట్లుగా; 4. అస్పష్టంగా.

చూచికొను చూ. చూచు.

చూచిచూచి చూ. చూచు.

చూచిపెట్టు చూ. చూచు.

చూచివాడుకొను చూ. చూచు.

చూచు స.క్రి. 1. పీక్షించు, కనుగొను, దర్శించు. భార.ఆది. 4.99; 2. ఎరుగు, తెలుసుకొను. భార.ఆది. 6.249; 3. ఎంచు, తలచు. కు.సం. 10.151; 4. పరిశీలించు, పరీక్షించు. భార.విరా. 2.89; 5. ఆలోచించు, విచారించు. భార.ద్రోణ. 2.105; 6. చేయు, ధాతువులతో ఇతర క్రియలతో కూడి ప్రేరణార్థాన్ని ఇస్తుంది. భార. ఆను. 1.13; 7. చేయు, కావించు. హరి.పూ. 1.130; 8. గురిచేయు, లక్ష్యంగొను. ఉ.హరి. 4.234; 9. పాటించు, లెక్కచేయు, లక్ష్యపెట్టు. వరాహ. 10.36; 10. ఆదరించు, మన్నించు. పారి. 1.41; 11. ఎదురు చూచు. ఆము. 3.39; 12. జాగ్రత్తగా చూచు, కాపాడు. ఆము. 4.245; 13. చదువు, పఠించు. కాళ. 13; 14. అనుభవించు. వసు. 4.28; 15. వెదకు, అన్వేషించు. నుద. 2.64; 16. ముట్టు, అంటు, తాకు. జాహ్నవీ. 4.34. అ.క్రి. 1. యత్నించు, పూను, ఉద్యమించు. నిర్వ.రా. 3.67; 2. ఉత్సహించు, అభిలాషపడు. కవిక. 1.36.

క. చూపు. పీక్షించు, కనుగొను, దర్శించు; చూటి-సూటి. లక్ష్యం, గురి; కొడ. తుడుకు. పరీక్షించు; తు. సూపిని, తూపిని, హూపిని. చూచు, పరీక్షించు, కనుగొను, పరిశీలించు, ఆలోచించు, లక్ష్యపెట్టు; తూపాళ్ని. చూపించు; సూకె. దృష్టి; త. చూఱ్. ఎంచు, కనుగొను, తెలుసుకొను, ఆలోచించు; చుఱిచ్చి. ఆలోచన, తెలివి, జ్ఞానం; చూఱ్చి. ఆలోచన, పరిశీలన; చూఱ్చియఱ్. మంత్రి; ఉఱుకు. ధ్యానించు, ఆలోచించు; చుట్టు. ఎత్తిచూపు, లక్ష్యపెట్టు; తుంటు. గమనించు, లక్ష్యపెట్టు; మ. చూటుక. నరిచేయు; చుట్టు. ఎత్తి

చూపు ; గోం. హులూనా, సులూనా. చూచు ; హులు స్థానా. చూపు ; సూరానా. వీక్షించు, ఎదురుచూచు ; సూఱ్-హులఱ్. ఎదురు చూచు ; కొండ. సూఱ్. చూచు ; కుఇ. సూఱూ(సూఱి). చూచుట ; సూటు. వేలెత్తిచూపు ; పర్జి. చూఱ్. చూచు ; గ. సూఱ్ సూఱ్ ; ఫ్రా. హులన్నింగ్. చూచు, ఎదురుచూచు, ఆలోచించు.

< మూ.ద్రా.*చూ-/*తూ-.

చూచికొను రూ.చూ. చూచుకొను. స.క్రి. ఎదురు చూచు, వీక్షించు. చూచిచూచి వి. ఎంతోకాలం నిరీక్షించి. చూచిపెట్టు స.క్రి. పనిచేసిపెట్టు. చూచివాడుకొను స.క్రి. జాగ్రత్తగా వాడుకొను. చూచుకొను రూ. చూచికొను. స.క్రి. **1**. గమనించు ; **2**. ఏరుకొను. చూడఁగలవాఁడు రూ. చూడఁగలాఁడు. వి. మన్మథుడు. రాజవా. 3.75, విణ. చూడతగినవాడు, అందగాడు. విజయ. 2.164. చూడఁగలాఁడు రూ.చూ. చూడఁగలవాడు. విణ. మన్మథుడు. విణ. చక్కనివాడు. చూడఁగాఁజూడఁగా క్రి.విణ.ద్రు. **1**. చూస్తూ ఉండగానే. మను. 3.23 ; **2**. ఎక్కువగా చూడగా. చూడఁజాలక అవ్య. చూచి సహించలేక. కాశీ. 2.80. చూడఁజూడన్ క్రి.విణ.ద్రు. **1**. చూస్తూ ఉండగానే. భార.ఆది. 2.81 ; **2**. చక్కగా పరిశీలింపగా. వేమన. 1.18. చూడదొడ్డమంచముకోడు వి. పై ఆటోపమే కాని లోపల ఏమీ లేదనటం (అర్థవిపరి.). చూడనోడు(-ఓడు) అ.క్రి. చూడటానికి సిగ్గుపడు. చూడ ముచ్చటగు అ.క్రి. కన్నులపండుగగు. చూడఁబోయినతీగ కాళ్లఁదగులు అ.క్రి. వెదకబోయినదే ఎదురగు. సుద. 2.64.

చూటిది చూ. చూలు. వి. చూలుతో ఉన్నపఱవ.

చూట్కి రూ.చూ. చూడ్కి. వి. దృష్టి, కన్ను.

చూడఁగలవాఁడు చూ. చూచు.

చూడఁగలాఁడు చూ. చూచు.

చూడఁగాఁజూడఁగా చూ. చూచు.

చూడఁజాలక చూ. చూచు.

చూడఁజూడన్ చూ. చూచు.

చూడదొడ్డమంచముకోడు చూ. చూచు.

చూడనోడు చూ. చూచు.

చూడబుత్తి వి. ఒకరకం కలుపు మొక్క.

చూడముచ్చటగు చూ. చూచు.

చూడఁబోయినతీగకాళ్లఁదగులు చూ. చూచు.

చూడామణిగడిచీర వి. తెలుపు, నలుపు రంగుల్లో చిటికెన వేలెడువెడల్పు చారలు పడేట్టు నేసిన గళ్ళ చీర.

నం. చూడామణి-. తలమానికం.

< నం. చూడామణి- + గడిచీర.

చూడి[1] రూ.చూ. చూఁడు[2]. వి. **1**. పశువు చూలు, పశు గర్భం ; **2**. చూలు కలది.

చూడియావు (-ఆవు) రూ. చూఁడియావు. వి. గర్భంతో ఉన్న ఆవు.

చూడి[2] వి. ఏర్పడుతున్నఎన్ను, ఆకులు ఆవరించి ఉబ్బెత్తుగా కనబడే ఎన్ను.

చూడికి రూ.చూ. చూడ్కి. వి. **1**. దృష్టి, చూపు. పండి.చ. 1.52 ; **2**. కన్ను ; **3**. పోలిక.

చూడ్కి రూ. చూట్కి, చూడికి. చూ. చూచు. వి. **1**. దృష్టి, చూపు. భార.ఆది. 5.256, కు.సం. 7.80 ; **2**. విధం, రీతి. శృం.నై. 2.100 ; **3**. కన్ను, భాగ. 10పూ. 989.

చూడ్కికందు అ.క్రి. కనపడు, తోచు. కాశీ. 4.130.

చూడ్కిపండువు వి. కన్నులపండగ, నేత్రపర్వం. పారి. 3.52.

చూడ్కులపండువు వి. కన్నులపండగ, నేత్రపర్వం. పారి.1.1.

చూడ్కులపండువు చూ. చూడ్కి.

చూఁడి రూ.చూ. చూఁడు[2]. వి. **1**. చూలు, గర్భం ; **2**. గర్భం కలది.

చూఁడిగేదె వి. కడుపుతో ఉన్న బఱె. చూఁడియావు (-ఆవు) రూ.చూ. చూడియావు. వి. కడుపుతో ఉన్న గోవు.

చూఁడించు చూ. చూఁడు[1].

చూఁడు[1] స.క్రి. **1**. దహించు, కాల్చు. భార.ఆశ్వ. 3.169 ; **2**. దీపం మొ. వాటిని వెలిగించు, అంటించు. మను. 5.44.

క. సుడు(సుట్టు). కాల్చిన, వేపిన, ఉడికించిన ; సుడుక. కాల్చేవాడు; సుడవికె, సుడుహ. కాలే, మండే ; సుడు-గాడు. స్మశానం ; సూడు-కాలే, సుంటుగె. కాల్చిన మాంసం ; సూతో. గడ్డితో చేసిన దివిటి ; సొడ, సొడరు, సొడలు. దీపం ; కొడ. చూడ్. కాలే ; చూడి-గళ. స్మశానం ; తుడి. కాగడా ; తు. సుడిపిని, సుడ్పిని, తుడుపిని. కాలే, మండే ; సుడవె. కాలేశవం ; సుడుగాడ్డు. స్మశానం ; సుడ్సుడు. గొంతుమంట ; సుడరం, తడరం, తుడారు. దీపం ; చూడు. వేడి ; సొడరు. కమురుకంపు ; సూఱె-టూఱె. కాగడా (కొబ్బరాకులతో చేసినది) ; చుట్టూ. కాల్చిన, ఉడికించిన, కాగడా, దివిటి ; త. చూటు. వేడి చేసిన, కాల్చిన, ఉడికించిన ; చూటుర్. వెలుగు, కాంతి, మంట, సూర్యుడు, చంద్రుడు, గ్రహం ; చూటుల్. కాలుతున్న కట్టెనుండి వచ్చే నూనెబొట్లు, వెలిగే దీపం నుండి రాలే నూనెబొట్లు ; చూటులై, చూటు-కాటు. స్మశానం ; మ. చూటుక. కాల్చు, దహించు ; చూటువిక్క. అంటించు ; చూటుర్. కాంతి, నిప్పు ; చూటుల. స్మశానం ; చూటు. కాలు ; చూట్టు. కాగడా ; కో. తుర్. కాల్చు ; చు.ర్.గ.ర్. స్మశానం ; చు.ర్. వేడి, కాల్చిన ఇనుముపై నుత్తితో కొట్టినప్పుడు వచ్చే కాంతి ; తొ. తుర్(తుట్-). కాల్చు ; కుఇ. సొడు. నిప్పుగూడు, బొయ్యి ; కువి. వడాని. కాల్చు ; పులటినై. కాలు, రగులుకొను ; కొలా. సుడ్. వండు ; చుర్. కాల్చటం ; కురు. కుర్నా(కుట్టున్). వేడి చేసిన, వండబడిన ; మాల్తో. కుఱ్(కుట్). కాల్పు ; కుఱ్నఱ్. వేడి ; కుర్మి. వేడి, కాంతి ; - కుఱ్. కాల్చు.

పో.చూ. ప్రా. చుడులి. కాగడా, దివిటి ; మరా. చుడీ. దివిటీ, కాగడా (గడ్డితో చేసినది).

చూఁడించు స.క్రి. తగలబెట్టు. చూఁడుగొడుపు వి. పశువులకు వాత వేసే ఇనపకోల. హరి.పూ. 6.21.

< చూఁడు[1] + కొడుపు.

చూఁడు[2] రూ. చూడి[1], చూఁడి. వి. పశుగర్భం. నీలా. 3,55.

క. చూల, సూల. గర్భం ; త. చూల్. కడుపుతో

ఉండు, గర్భం, గుడ్డు ; మ. చూల. గర్భం.
మూ.ద.ద్రా. *చూల్.

చూవట్టఁగలది చూ. చూపు[1].

చూపట్టు చూ. చూపు[1].

చూపడు చూ. చూపు[1].

చూపరానిచోటు చూ. చూపు[1].

చూపరి చూ. చూపు[1].

చూపఅ చూ. చూపు[1].

చూపఅు చూ. చూపు[1].

చూపఅులు చూ. చూపు[1].

చూపించు చూ. చూపు[1].

చూపిడు చూ. చూపు[1].

చూపు[1] చూ. చూచు. వి. **1.** దృష్టి, వీక్షణం. భార. ఆది. 4.95 ; **2.** చూడటం, దర్శనం. నిర్వ. రా. 7.135 ; **3.** కనబడటం, అగపడటం. హరి. పూ. 7.33 ; **4.** కన్ను, నేత్రం. ఇందు. 2.20 ; **5.** చక్కన. అ.క్రి. పొడచూపు, కనపడు. భార. విరా. 4.91. స.క్రి. **1.** కనబరచు, అగపరచు, వ్యక్తంచేయు, ప్రకటించు. భార. ఉద్యో. 3.6 ; **2.** ఏర్పరుచు. హరి. పూ. 1.40 ; **3.** కలిగించు. కాశీ. 1.90 ; **4.** పెట్టు, ఇచ్చు. జైమిని భా. 2.16.

చూపట్టఁగలది విణ. చూడదగిన, రూపసిఅయిన. శుక. 3.151. < చూపు + పట్టు + -అ[7] + కల + అది. చూపట్టు అ.క్రి. కనపడు, ప్రత్యక్షమగు, గోచరమగు, తోచు. కాశీ. 4.118. < చూపు + పట్టు. చూపడు అ. క్రి. చూపట్టు, కనపడు. సమీర. 1.179. < చూపు + పడు. చూపరానిచోటు వి. మర్మస్థలం. చూపరి వి. చూడతగిన వాడు, అందగాడు. హంస. 4.147. < చూపు + -అరి. చూపఅ రూ. చూపఅు. విణ. బ.వ. చూచేవారు, ద్రష్టలు. భార. ఆది. 6.17, కు. సం. 2.66. చూపఅు రూ. చూ. చూపఅ. విణ. బ.వ. చూచేవారు, ద్రష్టలు. కు. సం. 8.66, భార. భీష్మ. 1.288. చూపఅులు వి.బ.వ. చూస్తున్న వారు. భార. విరా. 1.82. చూపించు స. క్రి. చూపు, కనపరచు. < చూపు + -ఇంచు[3]. చూపిడు స.క్రి. గురిపెట్టు, కన్నువేయు, లక్ష్యం ఉంచు. < చూపు + ఇడు. చూపుగుఱ్ఱము రూ. చూపుడు గుఱ్ఱము. వి. చూడటానికి గుర్రంలాగ ఉండి పనికి ఉపయోగపడనివాడు. ద్వి. హరిశ్చ. ఉ. 1496పం. చూపుచెక్క వి. గొడుగు బల్లమీద వేసే లతలుచెక్కిన చెక్క. చూపుచెంగు వి. నేత మొదట నేసిన చెరగు. చూపుటోయము వి. ఒక విధమయిన పన్ను. నెల్లూరి శాసనాలు. కనిగిరి శాసనం. క్రీ. శ. 1534. చూపుడు విణ. చూడటానికి చక్కగా ఉండే, అందమైన. భార. ఉద్యో. 4.387. చూపుడుకత్తి వి. జాతరలో పోతును నరికేటప్పుడు పైకెత్తి చూపేకత్తి. చూపుడుకోడె వి. బాగా మేపి చూడటానికి అందంగా ఉండే పశువు. చూపుడుగుఱ్ఱము రూ.చూ. చూపుగుఱ్ఱము. వి. చూడటానికి గుర్రంలాగ ఉండి పనికి ఉపయోగపడని వాడు. చూపుడుఁగొంగు (-కొంగు) వి. బట్టలమ్మేవాడు మదతలో పైకిపెట్టి చూపే మంచి చెరగు. చూపుడుఁగోక (-కోక) వి. అవతలి నుంచి ఇవతలకు కనపడే కోక, పలచని నేతగల కోక. చూపుడుఁబూట విణ. దృశ్యాలు చూపడానికి ఒప్పుకొన్న పూట కాపు. విజ్ఞా. వ్యవ. 86. చూపుడువేలు వి. బొటనవేలి తర్వాత వేలు, తర్జని. చూపుదోషం వి. ముట్టుమైల, చూపుమైల వల్ల కలిగేదోషం. చూపునేత వి. బట్టముందరి భాగంలో మూరెడు పొడుగు నేసిన నేత. చూపుబద్ద వి. గొడుగుబల్లమీద వేసే లతలుచెక్కిన చెక్క. చూపుముగరం వి. గోడలో దర్వాజాకు పక్కన నాటిన కొయ్య స్తంభం. చూపెట్టు స.క్రి. **1.** ఉపేక్షతో చూచు, తటస్థంగా ఉండి చూచు. ఉ.రా. 5.11 ; **2.** జాగ్రత్తగా చూచు, తదేకదృష్టితో చూచు. సారంగ. 1.122 ; **3.** చూపించు. < చూపు + పెట్టు. చూపోపు అ.క్రి. చూచినహించు, ఓర్చు. భార. శాంతి. 2.396. < చూపు + ఓపు. చూపోర్చు అ.క్రి. సహించు, ఓర్చు. వర. రా. అయోధ్య. పు. 247 పం. 14. చూపట్టె వి. దర్వాజా చట్రపుపైకమ్మి.

చూపు[2] వి. ఎదురు.

చూపెట్టు చూ. చూపు[1].

చూపోపు చూ. చూపు[1].

చూపోర్చు చూ. చూపు[1].

చూపట్టె చూ. చూపు[1].

చూర[1] రూ.చూ. చూఅ. వి. కొల్ల, దోపుడు, కొల్లగొన్న వస్తువు. పల్నా.

చూరకాఁడు రూ.చూ. చూఅకాఁడు. వి. దోచుకొనేవాడు, కొల్లగొట్టేవాడు. చూరకొను రూ.చూ. చూఅకొను. స.క్రి. **1.** కొల్లపెట్టు, దోచుకొను ; **2.** వ్యర్థంచేయు. చూరగా క్రి.విణ. ద్రు. స్వేచ్ఛగా. చూరపుచ్చు రూ. చూఅపుచ్చు. స.క్రి. **1.** దోచుకొను, కొల్లపెట్టు ; **2.** వ్యర్థంచేయు. చూరపోవు రూ.చూ. చూఅపోవు. అ.క్రి. **1.** కొల్లపోవు ; **2.** పాడగు. చూరయిచ్చు రూ. చూ. చూఅయిచ్చు. స.క్రి. ఎక్కువగా ఇచ్చు. చూరయేట వి. బలిమేక. చూరలాడు రూ.చూ. చూఅలాడు. స.క్రి. దోచుకొను, కొల్లపెట్టు, వ్యర్థంచేయు. చూరవిడుచు రూ.చూ. చూఅవిడుచు. స.క్రి. కొల్లగొట్టి వదిలివేయు. పల్నా. 53. చూరాడు రూ.చూ. చూఅాడు. స.క్రి. **1.** దోచుకొను, కొల్లపెట్టు ; **2.** వ్యర్థంచేయు.

చూర[2] వి. **1.** పొడి ; **2.** వజ్రాల చూర ; **3.** ముత్తెపు చూర ; **4.** కార్ల్లీ, నన్నటి ముక్కలు.
సం. చూర్ణ-. పొడి.
చూరబొగ్గు వి. పొడిగా మారిన బొగ్గు. చూరవక్క వి. వక్కపొడి.

చూర[3] రూ.చూ. చురియ. వి. చిన్నకత్తి.

చూరకత్తి రూ. చురకత్తి, చూరుకత్తి. వి. ఒకవిధమైన చిన్న కత్తి. ద్వి. భార. 1.16 పు.
క. చూరికత్తి. చిన్నకత్తి ; త. చూరిక్కత్తి.

చూరణ వి. మల్ల విద్యా విశేషం, ఒక విధమైన నరుకు. మల్లు. పు. 3.69.
సం. చూర్ణ-. పొడి.
< సం. చూర్ణ-.
చూరణవఅకు వి. కత్తి పోరులో ఒకరకం వేటు.

ప్రబంధ. 78.

చూరాడు చూ. చూర[1].

చూరి రూ.చూ. చురియ. వి. **1.** కృపాణికాగ్రం, కత్తిమొన. ఆం. భా. 2.214 ; **2.** ఒక విధమయిన చిన్న కత్తి. ఆం. భా. 2.217.

చూరికట్టుపుల్ల చూ. చూరు[1].

చూరియావు వి. ఒకవిధమైన రంగుగల ఆవు.

చూరీ రూ.చూ. చురియ. వి. **1.** చిన్నకత్తి ; **2.** కత్తిమొన.

చూరు[1] వి. దొ. ఇంటికప్పు మొ. వాటి అంచు. పండి. చ. 1.41 పు.

క. చూరు, సూర్, సూరు. చూరు, ఇంటికప్పు మొ. వాటిఅంచు ; కో. వ.చ.ర్. ; పర్జి. మునిర్ ; చూరు. **చూరికట్టుపుల్ల** వి. పూరింట ఆకుకప్పును కప్పడానికి వాడే పరికరం. **చూరుకమ్మి** వి. చూరుపట్టె, పెండెలు జారి రాకుండా ముందు చూరుకు ఎత్తుగా అమర్చిన పట్టె. **చూరుకర్ర** వి. చూరిన కర్ర. **చూరుకుట్టు** రూ. చూరుకుర్రు. వి. ఇంటిమీది ఆకులు మొ. గాలికి చెదరకుండా గట్టిగా ఉండటానికి నార మొ. వాటిలో కుట్టే కుట్టు. **చూరుకుట్టుదబ్బ** రూ.చూ. చూరుకుట్టుబద్ద. వి. పూరింటి ఆకుకప్పు కుట్టడానికి వాడే పరికరం. **చూరుకుట్టుబద్ద** రూ. చూరుకుట్టుదబ్బ. వి. చూరుకుట్టడానికి నారగుచ్చేదబ్బనం లాగ ఉపయోగించే వెదురుబద్ద మొ. **చూరుకుండిబద్ద** వి. పూరింటి ఆకుకప్పును కుట్టడానికి వాడే పరికరం. **చూరుకుర్రు** రూ.చూ. చూరుకుట్టు. వి. కార్నీసుపని, చూరుమట్టు, చూరుదించడం, చూరుదగ్గర అల్లినపెండి. **చూరుకొయ్య** వి. చూరు అందంగా ఉండటానికి పెట్టే సన్నటి చూరుచెక్క. **చూరుగొల్తచ్చి** వి. పూరింటి ఆకుకప్పును కుట్టడానికి వాడే పరికరం. **చూరుచెక్క** వి. **1.** పాణిబల్ల, మోలియ చెక్క, పెంకుటింటి చూరుకింద వేసిన వెడల్పాటి చెక్క ; **2.** తుండేటి బల్ల, నజరుకడ్డీ, నదరుపట్టె ; **3.** చూరుమట్టం సరిచేసిబాగుచేయటానికి వాడే సన్నటి బద్ద. **చూరుడుబద్ద** రూ.చూ. చూరుబద్ద. వి. పూరింటి ఆకుకప్పును కుట్టడానికి వాడేపరికరం. **చూరుదబ్బ** రూ.చూ. చూరుబద్ద. వి. **1.** పెంకుటింటి చూరుకింద వేసిన వెడల్పాటి బద్ద ; **2.** పూరింటి ఆకుకప్పు కుట్టడానికి వాడేపరికరం. **చూరుదిమ్మ** వి. చూరు జారకుండ కప్పుమీద వేసే పట్టి. **చూరుదూలం** వి. ముంజూరు దగ్గరకు పొడుచుకు వచ్చిన దూలం. **చూరుపట్టి** రూ.చూ. చూరుపట్టె. వి. **1.** పెంకుటింటి చూరుకిందవేసిన వెడల్పాటి చెక్క ; **2.** చూరుపెంట కప్పుమీద వేసే సున్నపుపట్టి. **చూరుపట్టి వాసం** వి. పంచదించడానికి గుర్రపు కొయ్యల మీద వేసిన అడ్డ వానం. **చూరుపట్టె** రూ. చూరుపట్టి. వి. చూరుకమ్మి, పెంకుటింటి చూరుకింద వేసిన వెడల్పాటి చెక్క. కరి. శ. 29. **చూరుపని** వి. చూరుదించడం. **చూరుపెండి** వి. **1.** చూరుదగ్గర అల్లిన పెండి ; **2.** ఆకు కప్పులు జారకుండా గోడల వెంటనే సపారాన్ని బిగించి కట్టినపెండె కట్టు. **చూరుప్లేటు** వి. బాల్కనీ గోడమీదనుంచి ముందుకు పొడుచుకు వచ్చిన కప్పు. ఇం. *Plate*. పశ్చిం. <చూరు[1]+ఇం. Plate. **చూరుబండ** వి. గోడకన్నా ఎక్కువ వెడల్పుగా ఉండి, ఎండ వానల నుంచి గోడను కాపాడుతూ ఆచ్ఛాదనంగా రెండు వైపులా ముందుకు పొడుచుకు వచ్చిన రాయి. **చూరుబద్ద** రూ. చూరుడుబద్ద, చూరుదబ్బ. రూ. చూరుడుబద్ద. వి. **1.** చూరుచెక్క, పెంకుటింటి చూరుకింద వేసిన వెడల్పాటి చెక్క ; **2.** పూరింటి ఆకుకప్పు కుట్టటానికి వాడే పరికరం. **చూరుబల్ల** వి. పెంకుటింటి చూరుకింద వేసిన వెడల్పాటి చెక్క, ఇంటిచూరుకింద వాసాలకు బిగించే బల్ల. **చూరుమట్టు** వి. చూరుకుట్ట, చూరు దించడం. **చూరుముద్ద** వి. మిద్దె చూరు బండమీదవేసే మట్టిపాత్ర. **చూరుమొగ్గ** వి. చూరుకమ్మిలో మొగ్గలాగ ఏర్పడే అలంకార విశేషం. జైమిని భా. 5.157. **చూరురాయి** వి. గోడకన్నా ఎక్కువ వెడల్పుగా ఉండి ఎండవానలనుంచి దాన్ని కాపాడుతూ ఆచ్ఛాదనంగా ముందుకు పొడుచుకొచ్చిన రాయి. **చూరువట్టి వేలాడు** అ.క్రి. ఎంతకూ వదలకుండా ఉండు. కవి.ర. 3.104. **చూరువట్టివేలు** అ.క్రి. ఎంతకూ వదలకుండా, చూరుపట్టుకొని వేలాడు. కాశీ. 5.193. **చూరువట్టుకవేలాడు** అ.క్రి. ఎంతకూ వదలకుండా, చూరుపట్టుకొని వేలాడు. సిం.నార.శ. 41. **చూరువాసం** వి. పంచదించడానికి గుర్రపు కొయ్యలమీద వేసిన అడ్డవాసం. **చూరుసల్ప** వి. గోడమీది చూరుబండ. **చూరెలుక** వి. చూరుల్లో ఉండే ఒకజాతి చిన్న ఎలక.

చూరు[2] వి. వక్కలు మొ. వాటి పొడి. అప్ప. 2.429.

క. చూరు, చూరిసు. ముక్కలుగా చేయు ; చూర. ముక్క. భాగం ; తు. చూరు. ముక్క, తునక ; త. తూజి. పొడి, దుమ్ము ; కురు. చుర్రా. ఒకరకమైన చక్కెర.

సం. చూర్ణ-. పొడి ; ప్రా. చూరు, చూర. ముక్కలుగా చేయు, చూరిఅ. చూర్ణం ; అ.ప. చూర. పొడి ; నే.బెం.గు మరా. చూర్. ముక్కలు.

చూరు[3] అ.క్రి. పొగచూరు, పొగపట్టు. శృం.నై. 3.161.

త. చూర్. తిరుగుట, చుట్టుట.

చూరు[4] రూ.చూ. చూఅ. న.క్రి. కొల్లగొట్టు, బిలాఅదెచ్చు.

చూరుకత్తి రూ.చూ. చూరకత్తి. వి. **1.** చిన్నకత్తి, చురిక ; **2.** అచ్చతికే పడుగులో చెమికలు కోసే కత్తి ; **3.** పొరుషంతో కయ్యాలాడే స్త్రీ.

చూరుగోడ వి. టోపిగోడ, బొద్దుగోడ, మగులుగోడ, మదులు వేసిన ప్రహారిగోడ.

చూరె హు. చూడే. అవ్య. చూడరె యొక్క లుప్తశేషరూపం. ప్రసిద్ధి, నిశ్చయం మొ. వాటిని తెలుపుతుంది. భార.ఆది. 5.150.

చూరెలుక చూ. చూరు[1],

చూరే రూ.చూ. చూరె. అవ్య. 'చూడరే' యొక్క లుప్త శేష రూపం. ప్రసిద్ధి, నిశ్చయం మొ. వాటిని తెలుపుతుంది. దశకు. 3.48.

చూర్పు వి. ఇంటికప్పు, టొపారం.

చూరొక్కు వి. వక్కలను నిలువుగా నన్నంగా చీల్చింది, చూర వక్క.

చూఅ రూ. చూర[1], చూడు[4]. వి. కొల్ల, దోపుడు (కొల్లగొన్న వస్తువు). భార.విరా. 5.204.

క. సూఱై-. కొల్లగొట్టు, దోచుకొను ; తు. సూరె-. కొల్లగొట్టు, దోచుకొను ; త. సూఱై, చూఱై-. దోపిడి. బందిపోటు దొంగతనం ; లాద. సుఱ్ఱై-. దోపిడి.

సం. చురా. దొంగతనం.

చూఅకాఁడు రూ. చూరకాఁడు. వి. కొల్లగొట్టేవాడు. దశకు. 6.95. **చూఅకొను** రూ. చూరకొను. స.క్రి. కొల్లగొట్టు. భార.మౌసల. 213. **చూఅకోలు** వి. **1.** చూరకొనటం, కొల్లగొట్టటం. భార.ద్రోణ. 2.257 ; **2.** దోపుడు, చూర. దశకు. 7.60. **చూఅగైకొను(-కైకొను)** స.క్రి. కొల్లగొట్టు. విష్ణుపు. 6.60. **చూఅదెచ్చు (-తెచ్చు)** స.క్రి. కొల్లగొట్టి తెచ్చు. భార.విరా. 3.199. **చూఅపట్టు** రూ.చూ. చూఅవట్టు. స.క్రి. కొల్లగొట్టు. పె.శకు. 2.156. **చూఅపుచ్చు** రూ. చూరపుచ్చు, చూఅవుచ్చు. స.క్రి. **1.** కొల్లగొట్టు, దొంగిలించు. దశకు. 11.120 ; **2.** ఆక్రమించు. భీమ. 4.60 ; **3.** చెడగొట్టు. నిరంకు. 2.51 ; **4.** అపహరించు. **చూఅపెట్టు** రూ.చూ. చూఅవెట్టు. స.క్రి. కొల్లగొను. శివరా. 3.79. **చూఅపోవు** రూ.చూ. చూఅపోవు. అ.క్రి. **1.** కొల్లపోవు ; **2.** పాడగు. **చూఅయిచ్చు** రూ. చూరయిచ్చు. స.క్రి. యథేచ్ఛగా అనుభవించడానికి ఇచ్చు. దశకు. 4.64. <చూఅ + ఇచ్చు. **చూఅలాడు** రూ. చూరలాడు. స.క్రి. కొల్లగొట్టు, అపహరించు. హరి.ఉ. 4.109. <చూఅ + -లు + ఆడు. **చూఅలిచ్చు** స.క్రి. యథేచ్ఛగా అనుభవించడానికి ఇచ్చు. వసు. 1.133. <చూఅ + -లు + ఇచ్చు. **చూఅలుకొను** రూ. చూఅలుగొను. స.క్రి. కొల్లకొట్టు. ఉ.రా. 4.157. **చూఅలుగొను(-కొను)** రూ.చూ. చూఅలుకొను. స.క్రి. కొల్లకొట్టు. **చూఅలుదెచ్చు(-తెచ్చు)** స.క్రి. కొల్లగొట్టి తెచ్చు. **చూఅలువట్టు** రూ. చూఅలువట్టు. స.క్రి. కొల్లగొట్టు. చిత్ర.భా. 6.66. **చూఅలువుచ్చు** రూ.చూ. చూఅలువుచ్చు. స.క్రి. **1.** పోగొట్టు, చెడగొట్టు ; **2.** అపహరించు ; **3.** కొల్లగొట్టు. **చూఅలువట్టు(-వట్టు)** రూ.చూ. చూఅలుపట్టు. స.క్రి. కొల్లగొట్టు. **చూఅలువిడుచు** స.క్రి. చూరగొననిచ్చు, ఇష్టానుసారంగా అనుభవించనిచ్చు. **చూఅలువుచ్చు(-పుచ్చు)** రూ. చూఅలుపుచ్చు. స.క్రి. **1.** పోగొట్టు, చెడగొట్టు. భాగ. 10 పూ. 977 ; **2.** అపహరించు ; **3.** కొల్లగొట్టు. **చూఅలుసేయు** స.క్రి. యథేచ్ఛగా అనుభవించడానికి ఇచ్చు. భాగ. 6.12. **చూఅలొసఁగు** స.క్రి. యథేచ్ఛగా అనుభవించడానికిచ్చు. భక. 2.555. <చూఅ + -లు + ఒసఁగు. **చూఅవట్టు(-వట్టు)** రూ. చూఅపట్టు. స.క్రి. కొల్లగొట్టు. విక్ర. 1.96. **చూఅవిడుచు** రూ. చూరవిడుచు. స.క్రి. చూరగొననిచ్చు, ఇష్టం వచ్చినట్లు అనుభవించనిచ్చు. భార.ఆను. 4.202. **చూఅవుచ్చు (-పుచ్చు)** రూ.చూ. చూఅపుచ్చు. స.క్రి. **1.** అపహరించు. పద్మ. 1.162 ; **2.** కొలగొట్టు, దొంగిలించు ; **3.** ఆక్రమించు ; **4.** చెడగొట్టు. **చూఅవెట్టు(-పెట్టు)** రూ. చూఅపెట్టు. స.క్రి. కొల్లగొను. శివరా. 3.73. **చూఅవోవు(-పోవు)** రూ. చూరపోవు, చూఅపోవు. అ.క్రి. కొల్లపోవు, దొంగిలింపబడు, నశించు. పండి.చ. 1.12 వ, కాశీ. 4.112. **చూఆడు** రూ. చూరాడు. స.క్రి. కొల్లగొట్టు, అపహరించు. హరి.పూ. 9.150. <చూఅ + ఆడు.

చూఆడు చూ. చూఅ.

చూలగు చూ. చూలు.

చూలాలితనము చూ. చూలు.

చూలాలు చూ. చూలు.

చూలి చూ. చూలు.

చూలు చూ. చూఁడి. వి. **1.** గర్భం, వేకటి. భార.విరా. 1.286 ; **2.** సంతానం, భాగ. 9.517.

క. చూలు. గర్భం ; త.మ. చూల్.

<మూ.ద.ద్రా. చూల్.

చూలగు అ.క్రి. చూలు కలది అగు, గర్భవతి అగు. విజ్ఞా. అచా. 129. **చూలాలితనము** వి. గర్భిణీత్వం, కడుపుతో ఉండటం. **చూలాలు** వి. ఔ. గర్భిణి, కడుపుతోఉన్న స్త్రీ. వరాహ. 11.131. **చూలి** వి. సంతానం. హరి.పూ. 1.3. **చూలుకొను** అ.క్రి. గర్భందాల్చు, కడుపుతో ఉండు. కాశీ. 4.60. **చూలుచేయు** స.క్రి. కడుపుచేయు. **చూలునిలుచు** అ.క్రి. గర్భం (కడుపు) నిలబడు. **చూలుపడు** రూ. చూలువడు. అ.క్రి. గర్భంతాల్చు, కడుపుతో ఉండు. **చూలువడు(-వడు)** రూ.చూ. చూలుపడు. అ.క్రి. గర్భంతాల్చు, కడుపుతో ఉండు.

చూళిక వి. వ్యాకరణం.

సం. చూళికా. శిఖరం, తెరచెనక ఉండి తెలిపే విషయ సూచనాదులు.

<సం. చూళికా (ఆర్థవిపరి.).

చూవె రూ. చూవే. అవ్య. 'చూడవె'యొక్క లుప్తశేషరూపం. **1.** నిశ్చయాన్ని తెలుపుతుంది. భార.ఆది. 2.50 ; **2.** ప్రసిద్ధిని తెలుపుతుంది. భార.ఆది. 4.84 ; **3.** వ్యాజ్య లంకారం. భార.ఆది. 5.150 ; **4.** చూడుమి.

చూవే రూ.చూ. చూవె. అవ్య. 'చూడవే'యొక్క లుప్తశేష రూపం. భార.ద్రోణ. 4.167.

చెకచెక రూ.చూ. చకచక. క్రి.విణ.ద్రు. వేగంగాఁ పరుగెత్తడం మొ. వాటిలో అయ్యే అనుకరణం.

చెకచెకలాడు అ.క్రి. సంతోషంతో చెలరేగు, తుళ్ళు. ధ్వన్యను.

చెకడము రూ.చూ. చెక్కడము. వి. రత్నాల్ని పొదగడం. ముకుం. 1.314.

చెకడా[1] వి. **1.** సరుకులు తెచ్చే పెండెడ్లబండి ; **2.** ఒంటెద్దు బండి.

నం. శకటు-. బండి ; ప్రా. భకడ- ; మరా. భకడా.

<మరా. భకడా.

చెకడాబండి రూ. చెకొడాబండి, చెక్కడబండి, చెక్కడాబండి, చెక్కాబండి, సెకటాబండి, సెక్కడబండి, సెక్డాబండి. వి. గూడుబండి, పైన గూడుఉన్న ప్రయాణపుబండి.

చెకడా[2] వి. తలమీద చేతితోవేసిన దెబ్బ.

చెకపికగా క్రి.విణ.ద్రు. వడిగా, చురుగ్గా.

చెకపికలాడు రూ. చెకబొకలాడు. న.క్రి. **1.** చెక్కలుముక్కలు చేయు. సారంగ. 1.74 ; **2.** తొందరపెట్టు ; **3.** బాధించు.

చెకబొకలాడు రూ.చూ. చెకపికలాడు. స.క్రి. చెక్కముక్కలు చేయు. సాంబో. 3.146.

చెకము వి. వస్త్రం మొదటి బద్దె.

చెకముకి రూ.చూ. చకుముకి. వి. నిప్పు కలగటానికై ఒకరకం రాతితో తాకించే ఉక్కుతునక.

చెకవికలాడు అ.క్రి. తొట్రుపడు, త్వరపడు.

చెకాచెకలు రూ. చెక్కచెక్కలు. వి.బ.వ. చెక్కచెక్కలు. రంగా. చ. 3 198.

చెకింగు వి. అటంకం చేయటం, నిలపటం, సోదా చేయటం.

ఇం. *Checking*. సోదా చేయటం.

< ఇం. Checking.

చెకుందము వి. నేర్పు, ప్రౌఢతనం.

చెకుముకి రూ.చూ. చకుముకి. వి. **1.** నిప్పు చేయటానికి ఉపయోగించే ఉక్కుముక్క. శుక. 2.16 ; **2.** ఫిరంగి.

చెకుముకిరాయి రూ. చెకుముకిఱాయి. వి. నిప్పు పుట్టడానికి రాతినికొట్టే ఉక్కుముక్క, 'ప్లింట్'. **చెకుముకిరాయుడు** వి. తంటాలు, కొండేలు చెప్పి విరోధాలు పుట్టించే వ్యక్తి, తంటాలమారి. **చెకుముకిఱాయి** రూ.చూ. చెకుముకిరాయి. వి. నిప్పు కలగటానికి రాతిని కొట్టే ఉక్కుముక్క.

చెకొడాబండి రూ.చూ. చెకడాబండి. వి. గూడుబండి. పైన గూడుఉన్న ప్రయాణపు బండి.

చెకోత్ర రూ. చెకోర్త. వి. పంపరపనస, ఒకరకం పండు (Citrus decumana).

చెకోర్త రూ.చూ. చెకోత్ర. వి. పంపరపనస, ఒకరకం పండు.

చెక్క చూ. చెకు్క[2]. వి. **1.** పేడు, చిన్న ముక్క, ఖండం. భార. శాంతి. 6.126 ; **2.** చెట్టుపట్ట. దశా. 1.279 ; **3.** కోలు ; **4.** వరిపిండిలో ఉప్పుగాని, బెల్లంగాని చేర్చి చమురు పోసి దాండాలిలో కాల్చిన తినుబండారం ; **5.** పోకచెక్క ; **6.** చెప్ప ; **7.** పొలంలో ఒక భాగం ; **8.** వంటచెరకు ; **9.** నూలు లెక్క, 28 పోగుల దారం, లడీలో పదోవంతు నూలు. ఏడు పుంజాల నూలు చిలప ; **10.** డబ్బా రాట్నం చక్రానికి అమర్చిన సాపు చెక్క ; **11.** పడుగు పెట్టుకొనే కొయ్య చెక్క ; **12.** గూన పెంకు నున్నబరచడానికి వాడే పల్చని వెదురు కొయ్య ; **13.** గుంటక మొ॥వాటి దిండులోదూర్చిన కొయ్యముక్క. గుంటక గొర్రు మొ॥ వాటి నిర్మాణంలో వేసిన అడ్డ పట్టె ; **14.** నుమారు ఒక అంగుళం మందంగల రాతి పలక; **15.** తలుపు రెండు రెక్కలలో ఒకటి ; **16.** పరానికి అడ్డంగా వేసే ఇనప బద్దీ ; **17.** గానుగ చక్రం బెనగకుండా బిగించే కొయ్య ముక్క ; **18.** మూతి కూనలోని నగం భాగం ; **19.** ఫలకం, చెక్క. ఊదా. మామిడిచెక్క.

క. చక్క, చెక్కె, సకె్క, సెకె్క. చిన్నముక్క ; తు. చక్కె, చెకె్క, చెక్కీ. కర్రముక్క ; చె చెప్పె. పేడు, చిన్న కర్రముక్క ; త. చక్కై. చిన్న కర్రముక్కలు, పేళ్ళు ; కో. చెక్. చిన్నముక్క ; కు.ఇ. సెప్ప. తురిమినది, గోకి తీసినది ; కువి. సెకలి. ముక్క, తునక ; పర్జి. చెకె్క. కర్రముక్క, తునక; చెక్క. కర్రముక్క ; కొలా. సెక్. చిన్నకర్రముక్క ; చెక్క, సెక్క. చెట్టుబెరడు ; నా. సెక్క. ముక్క, తునక, చెట్టుపట్ట ; ఫ్రా. సెర్ఫ్. చీల్చు, బద్దలు చేయు, కోయు.

పో.చూ. సం. శకల-. ముక్క.

చెక్కకత్తి వి. **1.** నవారు నేసేటప్పుడు పడుగులోవేసిన పేకపోగు దట్టించే కొయ్య పనిముట్టు ; **2.** పచ్చిపెంకు తుడిచే సాధనం. **చెక్కకప్ప** వి. పలచని చెక్కతో చేసిన కప్ప. **చెక్కకరిజె** వి. కొయ్యతో చేసిన తాపి. **చెక్కకూర్పు** వి. పలచని చెక్కలతోవేసిన కప్పు. **చెక్కకొఱుజు** వి.చెక్క పిడుచు, పశువుల శరీరంనుంచి రక్తాన్ని పీల్చే ఒకజాతి పిడుజు. **చెక్కకొఱుదురు** వి. పశువుల శరీర రక్తాన్ని పీల్చే ఒకరకం పిడుజు. **చెక్కకోవి** వి. రెండువైపులా పూసలుండే కొయ్య ఆసుగొట్టం. **చెక్కగుండు** వి. పచ్చిమట్టి పాత్రలకు పూజలు పెట్టడానికి వాడే కొయ్య అచ్చు. **చెక్కగుద్దుడు** వి. మట్టిని మెత్తగా నలగొట్టటానికి, మట్టిపాత్రలను దట్టించడానికి కుమ్మర్లు వాడే సాధనం. **చెక్కగూటం** వి. బేల్దారులు, వడ్రంగులు వాడే కొయ్య సుత్తి. **చెక్కచెక్కలు** రూ. చూ. చెకాచెకలు. వి.బ.వ. ముక్కముక్కలు. **చెక్కచెట్టు** వి. ఎర్రరంగు వేయటానికి ఉపయోగించే చెక్క కలిగిన ఒక జాతి చెట్టు. **చెక్కటాపి** రూ.చూ. చెక్కతాపి. కొయ్యతో చేసిన తాపి. **చెక్కడ** వి. గుంటక తోలేటప్పుడు పలుగుకు చుట్టుకొన్న గడ్డిగాదం. **చెక్కతంతె** వి. కర్రలతో కట్టిన మెట్టు. **చెక్కతాపి** రూ. చెక్కటాపి, చెక్కదాపి. వి.చెక్కతో చేసిన తాపీ. **చెక్కతుంద** వి. మస్తుకం. వేళ్ళు లావుగా, గింజలు మూడు పలకలుగా ఉండే చెట్టు (Cyperus species). **చెక్కతొగరు** వి. **1.** మడ్డి చెక్కతో వేసిన ఎరుపురంగు; **2.** ఒకరకం తడిరంగు. **చెక్కదబ్బ** వి. బెల్తెడు వెడల్పున పల్చగా ఉండే రేకుముక్కను ఒకవైపున పిడిగా పనికొచ్చేటట్టు చుట్ట చుట్టి తయారుచేసిన పనిముట్టు. **చెక్కదాపి(-తాపి)** రూ.చూ. చెక్క తాపి. వి. బేలు దారి గోడ మొ॥ వాటిమీద పూసిన గారను రాసి మట్టిపరిచే వైపున పిడి అమర్చిన గుండ్రని నిడుపు చేసే చిన్న పలక. **చెక్కదిమ్మ** వి. లాదుమీద మోది చదును చెయ్యటానికి వాడే కొయ్య కత్తె. **చెక్కదిమ్మస** వి. కొయ్యదిమ్మగల దిమ్మెన. **చెక్కనీళ్ళు** వి.బ.వ. మేకలకు, గొర్రెలకు చీడపట్టినప్పుడు అనేకరకాల చెట్టు బెరళ్ళు వేసి కాచిన నీరు. **చెక్కనేల** రూ. చెక్కునేల. వి. సామాన్యమైన ఎర్రనేల. **చెక్కపట్టు** స.క్రి. తాపీతో నున్నపరుచు. **చెక్కపంటె** చూ. చెలక పంటె. వి. దబ్బా ఆకారంలో ఉండే ఒకరకం కొయ్యబద్ద పంటె. **చెక్కపరుపు** వి. **1.** ఆమ్దూన బండిమీద పరిచిన చెక్క కూర్పు ; **2.** పలచని చెక్కలతో వేసిన కప్పు. **చెక్కపలక** వి. ఆకు కప్పుమీది మిట్టపల్లాలు సరిచేసే చెక్క సాధనం. **చెక్కపార** వి. ఇనపరేకుకు బదులు పల్చని చెక్కను బిగించిన పార. **చెక్కపిడుజు** రూ. చెక్కపిఱుజు. వి. పశువుల రక్తాన్ని పీల్చే ఒక రకం పిడుజు. **చెక్కపిఱుజు** రూ.చూ. చెక్కపిడుజు. వి. పశువుల రక్తాన్ని పీల్చే ఒక

రకం పిడుజు. **చక్కపీట** వి. కుండల్ని వానేటప్పుడు కుమ్మరి కూర్చోడానికి వాడే కొయ్యపీట. **చెక్కపేడు** వి. ఆము పడుగులో వెయ్యడానికి, ఆము వెచ్చబెట్టడానికి వాకే చిన్న కర్రపేడు. **చెక్కపేరు** వి. పశువుల రక్తాన్ని పీల్చే ఒకానొక జంతువు. **చెక్కపేర్పు** వి. పలచని చెక్కలతో వేసిన కప్పు. **చెక్కపేలు** వి.బ.వ. గోమారు. **చెక్కపొట్టు** వి. ఆము పడుగులో వేసే చెట్ల బెరడు, కర్ర నుసి మొ.నవి. **చెక్కపొడి** వి. **1.** వక్కపలుకులు, చెక్కలగుండ; **2.** ఆము పడుగులో వేసే చెట్ల బెరడు, కర్ర నుసి. **చెక్కబెల్లం** వి. సెనగపప్పు, కొబ్బరి, నెయ్యి, ఏలకులు కలిపి బెల్లపుపోగులో పోసి ఆరినతర్వాత చెక్కలుగా కోసే రుచికరమైన తినుబండారం. **చెక్కబొగ్గు** వి. కట్టెలు కాల్చి తయారుచేసిన బొగ్గు. **చెక్కమెట్టు** వి. కర్రలతో కట్టినమెట్టు. **చెక్కమొద్దు** వి. దిమ్మిన అడుగున ఉండే కొయ్యదిమ్మ. **చెక్కయింగువ** వి. నాడీహింగువు, ఒక రకం ఇంగువ. (చెక్క + ఇంగువ). **చెక్కరాయి** వి. కాల్చి నున్నం చేయటానికి ఉపయోగించే రాయి. **చెక్కరించు** న.క్రి. చీల్చు, చీలేటట్లు చేయు. **చెక్కరొత్తు** వి. ఇంటి నేలమీద పరిచే పల్చని రాయి. **చెక్కలు** వి.బ.వ. వక్కలు. **చెక్కలుచేయు** స.క్రి. ఖండించు. రాజవా. 5.21. **చెక్కలువాపు (-పాపు)** స.క్రి. తునకలుచేయు, పగలగొట్టు. జైమిని భా. 5.72. **చెక్కలువాటు (-పాటు)** అ.క్రి. ముక్కలగు. భాగ. 6.320. **చెక్కసారె** వి. వడ్రంగి తయారుచేసిన కొయ్యసారె. **చెక్కసుత్తి** వి. బేల్దారులు, వడ్రంగులు వాడే కొయ్యసుత్తి. **చెక్కసున్నం** రూ. సెక్కసున్నం. వి. గోడలమీద మొదటిసారిగా పూతపనికి వాడే సున్నం. **చెక్కాడు** స.క్రి. ఖండించు. < చెక్క + అడు. **చెక్కెటు** వి. మరమగ్గం నాడెను ఒక సొరుగులోనుంచి మరొక సొరుగులోనికి నెట్టడానికి, సొరుగులోకి వచ్చిన నాడెను నిలపడానికి, కింద తోలు ఉంగరం బిగించిన కొయ్యబిళ్ళ. **చెక్కేటులేటు** వి. మగ్గం ఉడతకు పైన కట్టిన దారం.

చెక్కడకుంచె చూ. చెక్కు[1].

చెక్కడబండి రూ.చూ. చెకడాబండి. వి. గూడుబండి.

చెక్కడము చూ. చెక్కు[1].

చెక్కడాబండి రూ.చూ. చెకడాబండి. వి. గూడుబండి, పైన గూడుఉన్న ప్రయాణపు బండి.

చెక్కనంపీట వి. నదరు ముగరంమోది పీట.

చెక్కాడు చూ. చెక్క.

చెక్కాబండి రూ.చూ. చెకడాబండి. వి. గూడుబండి.

చెక్కి రూ.చూ. చెక్కిలి. వి. **1.** శంఖం; **2.** చెక్కిలి, కపోలం.

చెక్కికొను చూ. చెక్కు[1].

చెక్కిచ్చు చూ. చెక్కు[1].

చెక్కియము రూ.చూ. చెక్కెము. వి. **1.** ఎముకలలోని నెయ్యి, కొవ్వు; **2.** మస్తిష్కం, మెదడు.

చెక్కిలి రూ. చెక్కి, చెక్కు[3]. వి. గండస్థలం. భాస్క.రా. ఆరణ్య. 2.188.

క. కెన్నె. చెక్కిలిపైభాగం; కెకెక్క. చెక్కిలి; కెందారె. కణతలు; తు. కెన్నె, కెన్నె. చెక్కిలి; కెప్పె, కెబ్బు. చెక్కిలి; కెప్పడె. చెక్కిలివాపు; గెబ్బు. చెక్కిలిపైభాగం; త. చెన్నై. కణతలు; చెన్నె, కిన్నె, చెక్కిలి; మ. చెన్ని. చెక్కిలి పైభాగం; కొన్ని. చెక్కిలి; చెన్నమ్. దవుడ; కొ. కెయ్‌ల్. చెక్కిలి; పో. చూ. కెనార. కణత; చెక్కిలి పైభాగం; గోం. కోర్‌పి, కోఱ్‌పి. చెక్కిలి.

చెక్కిలిఎొక్కు న.క్రి. బుగ్గలు నిమురు.

చెక్కి రూ. సక్కి, సెక్కి. చూ. చెక్రం. వి. బండి కుండకు సాయిమేకుకు ఉన్న సందులో ఇరుసువేసిన ఇనపబిళ్ళ.

చెక్కిబిళ్ళ వి. బండి అడ్డకు మధ్యవేసే ఇనప బిళ్ళ.

చెక్కు[1] న.క్రి. **1.** దోపు, దూర్చు, పెట్టు. మను. 4 57; **2.** సవరించు, దిద్దు. బహుళా. 1.6; **3.** రత్నాల్ని పొదుగు, ఖచించు. దశా. 3.172; **4.** (కత్తితో) పొడుచు.

క. సెక్కుసెర్కు. పొదుగు, దోపు, దూర్చు, సెక్కె. దూర్చు; చుచ్చు. దోపు, దూర్చు; తు. చుచ్చుని. పొడుచు, దూర్చు; త. చెరుకు, పొదుగు. పెట్టు; చెరుము. దూర్చు, చొప్పించు; చొరుకు. దూర్చు; చొరుచ్చు. కవచం; మ. చెరుతుక. దూర్చు, దోపు; చొరుకుక. దోపు, దూర్చు; తెరుకుక. దోపు; కొ. తెగ్. నడుంబిగించు; గ. చిట్టో. గుచ్చు; కురు. ఖ్రెరనా. దూర్చు, గుచ్చు; మాల్తో. ఖ్వ్రర్. దూర్చు, దోపు.

< మూ.ద్రా. *కెర్-.

చెక్కడకుంచె వి. సరిచేసేటప్పుడు, పడుగుఆరేపదునులో ఉండగా నందునందుకూ ఆపుతూ దువ్వేకుంచె. **చెక్కడము** రూ. చెకడము. వి. **1.** రత్నాలు మొ. వాటిని పొదగడం. పాంచాలీ. 1.68; **2.** రాళ్ళు మొ. వాటిని చెక్కిచేసినపని. **చెక్కికొను** స.క్రి. సవరించు, దిద్దు. బహుళా. 1.6, సుదా. 126. **చెక్కిపుచ్చు** స.క్రి. మెరుగుకోసంచెక్కు. విష్ణు.నా. 3.287.

చెక్కు[2] రూ. చిక్కు[3]. స.క్రి. **1.** ఖండించు, నశింపచేయు. భాస్క.రా. కిష్కిం. 67; **2.** విగ్రహాలు మొ. వాటిని చెక్కు. దశా. 3.186; **3.** దోకుడుపార మొ. వాటితో దోకు. వి. **1.** ఫలకం, చెక్క. సానంద. 1.8 పు.; **2.** చెట్టుపట్ట, చెక్క. ఆం.భా. 2.37.

తు. చెక్కి, చెకెక్కె. చెక్కు; కువి. సెక్; పర్జి. చెక్క; కొలా. కెర్క్-. గీయు; నా. సెక్క. చెక్కు.

< మూద్రా. కెర్-క్.

చెక్కుచెదరు అ.క్రి. **1.** పాలిపోవు; **2.** చెడు, పాడగు. **చెక్కుడు** వి. రాతిని కావలసిన రూపంలోకి తేవడం. **చెక్కుడుకట్టుబడి** వి. రాతిని చెక్కికట్టేపద్ధతి. **చెక్కుడుపలుగు** వి. దోకుడుపార. **చెక్కుడుపాట** వి. గడ్డిచెక్కడానికి ఉపయోగించే ఒకసాధనం. శుక. 3.410. **చెక్కుడురాయి** వి. కట్టుబడికిగాని నేలపై పరవడానికిగాని స్తంభాలుగా నిలపడానికిగాని వాడే చెక్కిన లేక మలచినరాయి. **చెక్కుడుపేడు** వి. ఆముపడుగులో చేసే చెట్లబెరడు. **చెక్కుడ్రాతు** వి. నేలపైపరవడానికిగాని స్తంభాలుగా నిలపడానికిగాని వాడే చెక్కిన లేక మలచిన రాయి. **చెక్కునేల** రూ.చూ. చెక్కనేల. వి. గట్టినేల, సామాన్యంగా ఎర్రనేల. **చెక్కురాలు**

వి. బండి కుండకు ఆకులు దూర్చటానికి పీలుగా అమర్చిన రంధ్రం. చెక్కులుసేయు (-చేయు) స.క్రి. నశింపచేయు. ఆము. 4.31. చెక్కేయు అ.క్రి. 1. ఏదైనఎత్తుకొని పారిపోవ; 2. చెప్పకుండాపారిపోవ; 3. తీవ్రంగా విమర్శించు.

చెక్కు[3] రూ.చూ. చెక్కిలి. వి. గండస్థలం, చెక్కిలి. శృం.నై. 1.17.

చెక్కుచెమరించు అ.క్రి. బడలు, అలసటపొందు. విజయ. 3.62. చెక్కుచెమరుచు రూ.చూ. చెక్కుచెమర్చు. అ.క్రి. అలయు, బడలు. అవ్య. (వ్యతిరేకక్త్యార్థంగా ప్రయోగించబడేటప్పుడు) ఏ మాత్రం అలసిపోక అనిఅర్థం. భార. శల్య. 1.50. చెక్కుటద్దము వి. అద్దంవంటి కపోలం. శృం.నై. 6.103. చెక్కులు[1] వి.బ.వ. చెక్కిళ్ళు. చెక్కులొత్తు అ.క్రి. కలుగు, ఉదయించు. భాగ. 10 పూ. 770. <చెక్కు[3]+-లు+ఒత్తు. చెక్కుచెమరుచు (-చెమరుచు) రూ.చూ. చెక్కుచెమర్చు. అ.క్రి. అలయు, బడలు. చెక్కుచెమర్చు (-చెమర్చు) చూ. చెక్కుచెమరుచు, చెక్కుచెమరుచు. అ.క్రి. అలయు, బడలు. ద్వి.హరిశ్చ. పూ. 1696 పం. చెక్కూడు స.క్రి. చెక్కిలిచేర్చు. <చెక్కు[3]+ఊడు.

చెక్కు[4] వి. హుండీ.

చెక్కు[5] రూ.చూ. చిక్కు. వి. ఒకదానిమధ్యపరకు మరొకటి దూర్చిపేర్చిన ఇటికరాళ్ళవరస.

చెక్కు[6] వి. పైకంచెల్లించడానికి బ్యాంకుకి ఇచ్చే ఆజ్ఞాపత్రం.

ఇం. *Cheque*. చెక్కు.

< ఇం. Cheque.

చెక్కుదారం వి. మిషను పురిదారం.

చెక్కులు[2] వి.బ.వ. గానుగను ఒకమారు ఆడి చమురు తీయటం.

చెక్కూడు చూ. చెక్కు[3].

చెక్కెము రూ. చెక్కియము. వి. ఎముకల్లోఉండే నెయ్యి. చంద్రాంగ. 2.105.

సం. చక్రక-. నూనెగానుగ; చక్రకీయ-. నూనెకు సంబంధించినది; ప్రా. చక్కియ-. తైలం.

క. చెక్కు. చెరకు లేదా నూనెగానుగ; త. చెక్కు. నూనెగానుగ; చెక్కాన్. గానుగవాడు; మ. చెక్కన్. తైలికుడు;

<ప్రా. చక్కియ-.

చెక్కేటు చూ. చెక్క.

చెక్కేటులేటు చూ. చెక్క.

చెక్కేయు చూ. చెక్కు[2].

చెక్కం వి. కొయ్యమీదచెక్కిన లతలు.

చెక్‌పోస్టు వి. రహదారిలోఉన్న తనిఖీచేసే స్థలం.

ఇం. *Checkpost*. రహదారిలో తనిఖీచేసేస్థలం.

<ఇం. Checkpost.

చెక్రం రూ. సెక్రం. వి. 1. రాట్నం ఆకుల రాపిడి నిలువలకు తగలకుండా మధ్యన వేసిన కొయ్యబిళ్ళ; 2. పంటె ఆకుల బిగింపుకు వెదురు బద్దలతో అమర్చిన గుండ్రటి చిట్టె; 3. అడ్డ గమ్మి, అడ్డంగా అమర్చిన రాటె; 4. ఆకుల చక్రం; 5. మరాసు పెద్ద చక్రం; 6. మరాసు ఆకులను ఇరుసుకు బిగించటానికి పెట్టిన చిన్న చక్రం; 7. ఊడ్డె అడ్డ పట్టెకు బిగించటానికి ఒకరకం చేతి గూటానికి కింది వైపు అమర్చిన ఇనప చక్రం; 8. నేత మోకు అమర్చటానికి ఒకరకం చేతి గూటానికి కింది వైపు అమర్చిన ఇనప చక్రం; 9. పెద కోలను మోసే చక్రం; 10. మగ్గం మీద అచ్చు గుదులు తగిలించే కొయ్య కప్పి; 11. డాబీ దిండుకు పక్కగా అమర్చిన చక్రం; 12. డాబీ కొలలు లేపటానికి, గొలుసు మాదిరిగా, సన్నబద్దలు కూర్చిన సాధనం; 13. పట్టు పడికే పెద్దరాట్నం, రాట్నం కట్టుబడిలో ఇరుసుకు బిగించిన ఇనప చక్రం; 14. బండి కుండకు, సాయి మేకుకు మధ్య నున్న నందులో ఇరుసుకు వేసిన ఇనప బిళ్ళ.

సం. చక్ర -. రథాంగం, బండి కల్లు, కుమ్మరి సారె, విష్ణు చక్రం.

<సం. చక్ర -.

చెక్రం రాటం వి. దబ్బాలకు నూలుతోడే రాట్నం. చెక్రం లాహిరీ వి. అంచులో నేసే ఒకరకం (డిజైను) లత. చెక్రం కుక్క వి. గుండ్రటి ఇనుప దోనె బిగింపు కోసం, పళ్ళ చక్రం గాడిలో పడేట్టు, చీమ్ కొయ్యకు బిగించిన ఇనప కొండి, కమాను. చెక్రంగిరక వి. మగ్గంమీద అచ్చులు తగిలించే కొయ్య కప్పి. చెక్రపాల వి. రెండు పట్టెల మధ్య వేరేరంగు నందు వచ్చేట్టు నేసిన జంపఖానా. చెక్రబద్ధ వి. రాట్నం ఇరుసుమీద తిరగటానికి చక్రం మాదిరిగా అమర్చిన సాపు చెక్క. చెక్రబద్ధె వి. చీరపైట కొంగు చివర, అరంగుళం వెడల్పున పడుగు పోగులు విడిచి తర్వాత అరంగుళం వెడల్పున పేకపోగులు పెట్టినేసిన భాగం. చెక్రంపేటు వి. చీర అంచులో చక్రం ఆకారంలో వరుసగా నేసిన డిజైను. చక్రంపేటుచాపు వి. అంచులో చక్రం పేటు నమూనా పెట్టి నేసిన రెండు పంచెలు. చెక్రంపేటుచీర వి. అంచులో చెక్రం మాదిరి లత నేసిన చీర. చెక్రంపొయ్యి రూ. సెక్రంపొయ్యి. వి. కింద ఒక కుండ పాతి చుట్టూ మన్నువేసి కుండమీద మట్టిచక్రం పెట్టి మన్నురాసి తయారు చేసిన పొయ్యి. చెక్రంబేలు వి. చక్రం మాదిరి, గుండ్రటి పువ్వులత. చెక్రాలకర్ర వి. కోతిపుల్లలుగానీ, గిలకలు గానీ వేలాడదియ్యడానికి మగ్గానికి పైన దారాలు కట్టిన కర్ర.

చెక్రపాల చూ. చెక్రం.

చెక్రబద్ధ చూ. చెక్రం.

చెక్రబద్ధె చూ. చెక్రం.

చక్రవంతి రూ.చూ. చెక్రవర్తి. వి. అయిదారడుగుల ఎత్తు పెరిగే ఆకు కూర మొక్క (Chempodiumalbum).

చెక్రవర్తి రూ. చెక్రవంతి, సెక్కాంతి, సెక్రమంతి, సెక్రాంతి. వి. అయిదారడుగుల ఎత్తు పెరిగే ఆకు కూర మొక్క (Chempodiumalbum).

సం. చక్రవర్తిన్-. సార్వభౌముడు.

<సం. చక్రవర్తిన్- (అర్థవిపరి.).

చెక్రాలకర్ర చూ. చెక్రం.

చెంక వి. 1. కపోలం, చెంప. పార్శ్వ. 4.107, ఆం.భా. 2.143; 2. పార్శ్వం.

చెంకవేయు అ.క్రి. చెంపమీద కొట్టు.

చెంగగొను(-కొను) స.క్రి. దాటు, జయించు. భాస్క.రా.యు. 910.

చెంగఁగొట్టు చూ. చెంగు[1].

చెంగనలు రూ.చూ. చెంగనాలు. వి.బ.వ. నమస్కారాలు. హంస. 4.213.

చెంగనాడు చూ. చెంగు[1].

చెంగనాలు చూ. చెంగు[1]. రూ. చెంగనలు. వి.బ.వ. **1.** ఆవులు మొ. వేసే గంతులు. బహుళా. 2.3 ; **2.** నతి విశేషం. ప్రబంధ. 880 ; **3.** బాల క్రీడా విశేషం. ఆం.భా. 3.44.

చెంగల చూ. చెన్-.

చెంగలి[1] వి.బొ. **1** పార్శ్వ భాగం. భీమ. 3.126 ; **2.** సమీప ప్రదేశం. రసిక. 3.77. విణ. సమీపంగా ఉన్న. ఉ.రా. 3.78.

చెంగలిగొను (-కొను) వి. చెంగలించు, ఎక్కువగు. పండి. చ. ద్వితీ. 4 వ. 133.

చెంగలి[2] చూ. చెన్-. వి. రక్తతృణం, చెంగలి గడ్డి. బహుళా. 2.3, ఆం.భా. 2.76.

చెంగలికోస్టు వి. ఒకానొక మందు చెట్టు.

చెంగలించు అ.క్రి. **1.** వికసించు. కాశీ. 3.23 ; **2.** ప్రకాశించు, ఒప్పు. భీమ. 3.57 ; **3.** విజృంభించు. జైమిని భా. 7.158 ; **4.** నవ్వు, హసించు. కళా. 6.200 ; **5.** ఆవిర్భవించు, కలుగు. చిత్రభా. 5.130 ; **6.** అతిశయించు. విప్ర. 7.367 ; **7.** ఉత్సాహపడు, వేడుకపడు. యయా. 4.76.

చెంగలిడు అ.క్రి. గంతులువేయు.

చెంగలింపు చూ. చెంగలించు. వి. వికానం, చెంగలించటం.

చెంగలువ చూ. చెన్.

చెంగలువదొర చూ. చెన్-.

చెంగలువనెచ్చెలి చూ. చెన్-.

చెంగలువనేస్తి చూ. చెన్-.

చెంగలువకోస్టు చూ. చెన్-.

చెంగల్వ చూ. చెన్-.

చెంగల్వకోస్టు చూ. చెన్-.

చెంగల్వదొర చూ. చెన్-.

చెంగల్వదొరబాలు చూ. చెన్-.

చెంగల్వనెచ్చెలి చూ. చెన్-.

చెంగల్వనేస్తి చూ. చెన్-.

చెంగాలి చూ. చెన్-.

చెంగావి చూ. చెన్-.

చెంగావిరంగు చూ. చెన్-.

చెంగిపాటు చూ. చెంగు[1].

చెంగిపోవు చూ. చెంగు[1].

చెంగు[1] స.క్రి. విడుచు. జైమిని భా. 1.79. అ.క్రి. **1.** పాయు, తొలుగు. ప్రభు. 3.84. వ. 12పం ; **2.** చలించు. రామాభ్యు. 5.224 ; **3.** ఓడిపోవు. వి. ఎగరటం మొ. వాటిలో అనుకరణం. నీలా. 3.74

క. చంగు, చెంగు. గెంతు, ఎగురు ; చంగనె. చురుకుగా గెంతు, దుముకు ; తు. చంగ, చంగనె, చంగై, యంగై. గమత్తు, హాస్యం, ఉల్లాసం, ఆట.

చెంగఁగొట్టు స.క్రి. ఓడించు. భాను. 2.209. <చెంగు[1]+-అ[7]+కొట్టు. **చెంగనాడు** స.క్రి. తూలనాడు, తొలగనాడు. <చెంగు+-అ[7]+ఆడు. **చెంగిపాటు** అ.క్రి. **1.** దూకు ; **2.** దాటు. **చెంగిపోవు** అ.క్రి. **1.** దూకు ; **2.** దాటు. **చెంగుచెంగున** క్రి. విణ. ద్రు. హఠాత్తుగా, ఆకస్మికంగా. **చెంగున** క్రి. విణ. ద్రు. పరిగెత్తటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. **చెంగుపిల్లి** వి. అడవిపిల్లి, సివంగి.

చెంగు[2] రూ.చూ. చెఱఁగు. వి. చెరగు, బట్టయొక్కకొన. నీలా. 1.60.

క. సెఱంగు, సెఱగు, సఱంగు, సఱగు. బట్టయొక్క కొనచెరగు ; తు. సెరంగు. చీరచెరగు ; కో. చెర్నగల్. బట్టయొక్కకొన ; తొ. ఔర్గై. బట్టమూల, కొన.

చెంగు[3] వి. వాద్య విశేషం. ఆం. భా. 1.129.

చెంగొత్తు స.క్రి. మాగాణిగట్లు పారతో తవ్వి బాగుచేయు.

చెంగోలు (-కోలు) వి. అధికారాన్ని సూచించే దండం.

చెంగోవ వి. మాగాణి పొలంలో రొంపి ఎక్కువగా దున్ని గనిమలను పారలతో నరికి సరిచేయటం, కయ్యారం.

చెంగోవతీయు స.క్రి. గట్లు సరిచేయు. **చెంగోవవేయు** స.క్రి. గట్లు సరిచేయు.

చెచ్చెర రూ. చెరచెర, చెఱచెఱ. క్రి. విణ. ద్రు. **1.** శీఘ్రంగా. భార.నభా. 1.5 ; **2.** సులభంగా. ఆం. భా. 3.30.

క. చచ్చర, చెచ్చెర. వడిగా, వేగంగా, త్వరగా ; చచ్చరిగ. తీరికలేనివాడు ; త. చరక్క. శీఘ్రంగా, వేగంగా.

చెంచడము రూ. చంచడము, చెంచెడము. వి. **1.** నింద్యుడు. పాండు. 196 ; **2.** నింద్యురాలు. విప్ర. 4.64 ; **3.** ఒక జాతిడేగ. చంద్రాంగ. 2.77.

చెంచల రూ.చూ. చెంచలి[2]. వి. ఒకజాతి కూరాకు.

చెంచలి[1] రూ. సెంచల, సించలి, సెంచెల. వి. మెట్టనేలల్లో ఎక్కువగా మొలిచే కలుపు మొక్క (Digera arversis forsk).

క. చంచలి. చిన్నచెట్టు.

చెంచలి[2] రూ. చెంచల. వి. ఒకజాతి కూరాకు చెట్టు. ఆము. 4.134, ఆం. భా. 2.68.

చెంచిత చూ. చెంచు[1].

చెంచు[1] వి. **1.** కిరాతభేదం. శృం. నై. 8.130; **2.** చెంచుజాతి మనిషి.కాశీ. 5.71.

క. చెంచ, చెంచు. కిరాతజాతి వాడు, శబర తెగ వాడు.

చెంచిత రూ.చూ. చెంచెత. వి. కిరాతజాతి స్త్రీ. చెంచుది. భాగ. 10పూ. 793. క. చెంచిత. కిరాతస్త్రీ. **చెంచుకాటేరుచీర** వి. నలుపు, ఎరుపు రంగుల్లో అయిదేసి నన్నపట్టెలు పడేట్టు పడుగు, పేక వేసిన తెల్లచీర. **చెంచుజొన్న** వి. పచ్చజొన్నల్లో ఒకరకం. **చెంచుమల** వి. చెంచు దుర్గం. **చెంచుమలచూఅకారుడు** వి. చెంచుదుర్గాన్ని కొల్లగొట్టిన వాడు, బిరుద విశేషం. శృం. నై. 1.42. **చెంచుమలహరి** వి. ముప్పైరెండు నవుంనక రాగాల్లో ఒకటి. హంస. 5.124. **చెంచువాడు** విణ. శబరుడు. **చెంచెత** రూ.

చెంచిత. వి. ఎరుకత, ఒకజాతి కిరాతస్త్రీ. కాశీ. 5.71, హర. 7.41. చెంచోరిచీర వి. ఎరుపు తెలుపు రంగుల్లో బెత్తెడేసి వెడల్పు పట్టెలు పడేట్టు నేసిన తెల్లచీర.

చెంచు[2] వి. కొండనగం, ఒకరకం చెట్టు (Albizziaxelibrissin ormoelics).

చెంచెడము రూ.చూ. చెంచడము. వి. ఒకజాతి డేగ.

చెంచెత చూ. చెంచు[1].

చెంచెలపోత వి. గట్టు దగ్గర నాలుగు నుంచి ఎనిమిదివరకు చాళ్ళు దున్నటం, మండల చాళ్ళు.

చెంచోరిచీర చూ. చెంచు[1].

చెంజమల వి. చెంచుదుర్గం, చెంచువాళ్ళు నివసించే కొండ.

చెంజి వి. చెంచుదుర్గం, చెంచువాళ్ళు నివసించేకొండ.

చెటచెట వి. విడిచి పెట్టటంలో అయ్యేధ్వనికి అనుకరణం. పండి. చ. 3.201 పు.

చెటాకు వి. 1. అరతవ్వ ; 2. ధాన్యపు కొలత. 1/8 పడి, 1/16 సేరు, 1/32 పడి.

సం. షట్ + టుంక- ; ప్రా. ఛటుంక- ; మరా. ఛటాంక్ ; నే. ఛటాంక్ ; బెం. ఛటాక్ ; ఒ. ఛటాంకి ; హిం. ఛటాక్ ; పం. ఛటాంక్.

చెటాయించు రూ.చూ. చెడాయించు. అ.క్రి. బరితెగించు. న.క్రి. తోసిపుచ్చు.

చెటాలుమోకు రూ.చూ. చెటాల్‌మోకు. వి. మొదలులావుగాను చివర సన్నంగాను ఉండే మోకు.

చెటాల్‌మోకు రూ. చిటాలుమోకు, చిటేలుమోకు, చెటాలుమోకు, సిటాలుమోకు, సిటేలుమోకు, సెటాల్‌మోకు. వి. మొదలులావుగాను, చివర సన్నంగాను ఉండేమోకు.

చెటేలునతిరుగు అ.క్రి. అడ్డులేక తిరుగు.

చెట్ట[1] చూ. చెడు. విణ. ద్రోహి, దుష్టుడు. భార. ద్రోణ. 4.209. వి. 1. కీడు, చేటు, ఆపత్తు, అశుభం. భార. ఆశ్ర. 1.25 ; 2. అశుభం. ఆం. భా. 1.99.

చెట్టతనము వి. దుష్టత్వం. భార. ఆను. 4.382.

చెట్టలాడు న.క్రి. తిట్టు, దూరు. < చెట్ట[1] + -లు + ఆడు.

చెట్టవచ్చు అ.క్రి. కీడు కలుగు.

చెట్ట[2] వి. చేయి. హస్తం. భీమ. 2.147.

చెట్టగొను (-కొను) న.క్రి. 1. చేపట్టు, గైకొను. దశకు. 5.81 ; 2. పెండ్లాడు. చెట్టవట్టలు రూ. చెట్టపట్టాలు. వి.బ.వ. అన్యోన్యంగా చేతులు పట్టు కోవటాలు. చెట్టపట్టలువట్టు (-పట్టు) న.క్రి. ఒకరిచేతులు ఒకరు పట్టుకొను. పండి. చ. 5.401 పు. చెట్టవట్టాలు రూ. చెట్టపట్టలు, చెట్టాపట్టాలు. వి.బ.వ. ఒకరి చేతులు ఒకరు పట్టు కోవటాలు. పరమ. 4.59. చెట్టపట్టు రూ.చూ. చెట్టవట్టు. న.క్రి. 1. చేయిపట్టు, పెళ్ళాడు. కృ. శకు. 2.74, విజయ. 2.159 ; 2. ఆదరించు. అచలా. 3.41. వి. పెళ్ళి, వివాహం. చెట్టపట్టుకొను న.క్రి. 1. పెళ్ళాడు; 2 అండకొను. చెట్టవట్టు రూ. చెట్టపట్టు. న.క్రి. 1. పాణిగ్రహణం చేసికొను, పెళ్ళాడు. శృం. నై. 4.48 ; 2. ఆదరించు. వి. పెళ్ళి, వివాహం. చెట్టాపట్టాలు రూ.చూ. చెట్టపట్టాలు. వి.బ.వ. ఒక విధంగా ఒకరి చేతులు ఒకరు పట్టుకోవటాలు. బహుళా. 2.54.

చెట్టపుమైకము వి. ఒత్తెడుపిల్లి, పనుగుపిల్లి. సాంబ. తిర్య. 12.

చెట్టరికెపాము చూ. చెట్టుడుగు పాము. వి. ఎక్కువ విషంగల తెల్లటిపాము.

చెట్టాపట్టాలు చూ. చెట్ట[2].

చెట్టిగాడు వి. కూలికి మగ్గాలు నేయించేవాడు.

చెట్టిరంగు వి. లేత ఎరుపురంగు, సీర్కాఁవిరంగు.

చెట్టు వి. 1. గుల్మం, పొద. కు. సం. 5.61 ; 2. వృక్షం. ద్వి. పరమ. 2.106పు. విక్ర. 1.199 ; 3. ఓషధి. ఆం. భా. 2.35.

క. గిడ, గిడు. చెట్టు, మిరప, వంగవంటి మొక్క, చిన్నచెట్టు, పొద ; కొత. గిడ. పొద, మొక్క ; తు. గిడ. పొద ; త. చెటి. పొద, గుబురు ; మ. చెటి. చిన్నచెట్టు ; కో. గిఱ్ఱ్. మొక్క ; తా. కిడ్ధె. పొద ; కొలా. సెట్, చెట్. పొద, చెట్టు ; నా. సెట్. చెట్టు.

< మూ.ద్రా. *కెట్ట్-.

చెట్టుకట్టు రూ. చెట్టుగట్టు. అ.క్రి. మొదలు కట్టి చెట్టుగా ఏర్పడు, పెరుగు. పాండు. 3.139. చెట్టుకొకఁడగు అ.క్రి. చెల్లాచెదరగు. భక. 1.182. చెట్టుగట్టు(-కట్టు) రూ.చూ. చెట్టుకట్టు. అ.క్రి. పెరుగు, వర్ధిల్లు, మొక్క పక్క కొమ్మలతోను, పిలకలతోను గుబురుగా పెరుగు. ద్వి.పరమ. 4.266 పు. చెట్టుఁగట్టుట(-కట్టుట) వి. కష్ట పెట్టడం. చెట్టుఁగొట్టిపైవేసికొనుట వి. వ్యర్థంగా బాధ తెచ్చుకోడం. చెట్టుచెడుకాలమునకుఁగుక్కమూతిపిందె వి. చెడే కాలానికి దుర్బుద్ధిపుట్టడం. చెట్టుజాతర వి. వానరాకపోతే నడిపే ఆచారం, అడవినుంచి ఇష్టమైన చెట్టును నరికి తెచ్చి ధాన్యాదుల్ని కలిపిరుబ్బి రొట్టెలుచేసి మేకపోతును కొట్టి రొట్టెలు నెత్తురు కలిపి గొయ్యితీసి గొయ్యిలో పెట్టి చెట్టును పాతడం అనే కార్యక్రమం. చెట్టుడుగుపాము చూ. చెట్టరికె పాము. వి. చెట్లపై ఉండే పాము. చెట్టుతమ్మ చూ. తెల్ల తమ్మ. వి. చెట్టుగా పెరిగే రకం, గింజ తెల్లగా, కాయ వెడల్పెక్కువ, పొడవు తక్కువగా ఉండేరకం. చెట్టుదేవర వి. వానకోసం నడిపే ఆచారం, ఊరి బయట అందరూ ఒక చెట్టును పూజించి అక్కడ అన్నం తింటారు. చెట్టువట్టు వి. కోతి, వానరం. అచ్చ.రా. సుందర. 156. చెట్టునడిగినట్టులు రూ. చెట్టునడిగినట్టు. అవ్య. ఆకస్మికంగా అయినట్లు. చం్రభా. 3.20. చెట్టునడిగినట్లు రూ.చూ. చెట్టునడిగినట్టులు. అవ్య. హఠాత్తుగా అయినట్లు. చెట్టునదిగినట్టులు రూ. చెట్టునదిగినట్లు. అవ్య. హఠాత్తుగా అయినట్టు. చెట్టునదిగినట్లు రూ.చూ. చెట్టునదిగినట్టులు. అవ్య. హఠాత్తుగా అయినట్టు. చెట్టుఁద్రిమ్మరి వి. వానరం, కోతి. అచ్చ.రా.బాల. 72. వ్య. చెట్లపై తిరిగేది. చెట్టుపట్ట వి. నార, వల్కం. చెట్టుపడు రూ.చూ. చెట్టువడు. అ.క్రి. స్తంభించు. చెట్టుపేరు చెప్పికాయలమ్ముకొను అ.క్రి. వెనుకటి గొప్ప చెప్పుకొని బ్రతుకు. చెట్టుపేరుచెప్పకొనిపండ్లమ్ముకొను అ.క్రి. వెనుకటి గొప్పచెప్పుకొని బ్రతుకు. చెట్టుబిడారు వి. కోతి. అచ్చ.రా. సుందర. 119. వ్య. చెట్టు వానస్థానంగా కలది. చెట్టువడు రూ. చెట్టుపడు. అ.క్రి. స్తంభించు, మాన్పడు. ఈ.రా. 6.343. చెట్టుసేమలు(-చేమలు) వి.బ.వ. చెట్టు, తుప్ప

మొదలైనవి. విప్ర. 2.19. **చెట్టూచేమ** వి.బ.వ. చెట్టు మొ. **చెట్టెక్కిచేతులువిడిచినట్లు** అవ్య. గొప్పస్థితికి వచ్చి భ్రష్ట మైనట్లు. వరాహ. 1.96. **చెట్టెక్కు** అ.క్రి. విఫలమగు. < చెట్టు + ఎక్కు. **చెట్టొక్కపిట్టయగు** అ.క్రి. తలకొకదారి అగు. సిం.నార.శ. 57. < చెట్టు + ఒక్కపిట్ట + అగు. **చెట్లకమ్మి** వి. మూడురంగులు పెట్టి చెట్టు, ఆకులు, కాయలు మొ. నమూనాలు నేసిన కమ్మి. **చెట్లకుంపటి** వి. పూల మొక్కలు పెంచడానికి ఉపయోగించే మట్టికుండీ. **చెట్లకొఱవి** వి. దుష్టుడు. వ్య. చెట్లకు నిప్పుపెట్టేవాడు. **చెట్లగుద్దలి** రూ. చెట్లగుద్దెల, చెట్లగుద్దేలి. వి. దున్నటానికి ముందు పొలంలో చిన్న చెట్లను కొట్టే సాధనం. **చెట్లగుద్దెల** రూ.చూ. చెట్లగుద్దలి. వి. దున్నటానికి ముందు పొలంలో చిన్నచెట్లను కొట్టే సాధనం. **చెట్లగుద్దేలి** రూ.చూ. చెట్లగుద్దలి. వి. దున్నటానికి ముందు పొలంలో చిన్నచెట్లను కొట్టే సాధనం. **చెట్లగలియు (-కలియు)** అ.క్రి. అడవిలో కలియు, నశించు. కలు. శ. 14. **చెట్లడ్డ** వి. దున్నటానికి ముందర పొలంలో చిన్నచెట్లను కొట్టే సాధనం. **చెట్లతొట్టె** వి. పూల మొక్కలు పెంచడానికి ఉపయోగించే మట్టితొట్టి. **చెట్లపాది** వి. తీగపాదు, పొట్ల, కాకర మొ. వాటి పాదు. **చెట్లపాలు గట్లపాలుఅగు** అ.క్రి. చెల్లా చెదరగు. **చెట్లముంత** వి. మొక్కలకు అంటు చేయడానికి వాడే చిన్న మట్టి పాత్ర.

చెట్టువ రూ. చట్టుప. వి. పక్షం, రెక్క. భార.ఆది. 4.46.

త. చెట్టై. రెక్క, రెక్కఎముక, ఈక.

చెట్టూచేమ చూ. చెట్టు.

చెట్టెక్కిచేతులువిడిచినట్లు చూ. చెట్టు.

చెట్టెక్కు చూ. చెట్టు.

చెట్టొక్కపిట్టయగు చూ. చెట్టు.

చెట్లకట్టియ రూ. చెట్లకట్టె. వి. 1. మూర్ఖుడు; 2. కోపి; 3. తుంటరి, దుండగీడు.

చెట్లకట్టె రూ.చూ. చెట్లకట్టియ. 1. మూర్ఖుడు; 2. కోపి; 3. తుంటరి, దుండగీడు.

చెట్లకమ్మి చూ. చెట్టు.

చెట్లకుంపటి చూ. చెట్టు,

చెట్లకొఱవి చూ. చెట్టు.

చెట్లగుద్దలి చూ. చెట్టు.

చెట్లగుద్దెల చూ. చెట్టు.

చెట్లగుద్దేలి చూ. చెట్టు.

చెట్లగలియు చూ. చెట్టు.

చెట్లడ్డ చూ. చెట్టు.

చెట్లతొట్టె చూ. చెట్టు.

చెట్లపాది చూ. చెట్టు.

చెట్లపాలుగట్లపాలుఅగు చూ. చెట్టు.

చెట్లముంత చూ. చెట్టు.

చెడకోణకమాను వి. అంచెలంచలుగా మధ్యభాగానికి చొచ్చుకున్నట్లుండే ఆర్చి.

చెడగరము రూ.చూ. చెడుగరము. విణ. క్రూరమైన, క్రూరుడైన. భద్రా. 2.

చెడగొట్టు చూ. చెడు.

చెడతాగు చూ. చెడు.

చెడతిరుగు చూ. చెడు.

చెడనాడు చూ. చెడు.

చెడపోరుట చూ. చెడు.

చెడమడతిట్టు రూ.చూ. చెడాబదాతిట్టు. స.క్రి. నోటికి వచ్చినట్టు తిట్టు.

చెడమడాతిట్టు రూ.చూ. చెడాబడా తిట్టు. స.క్రి. నోటికి వచ్చినట్టు తిట్టు.

చెడబుట్టు చూ. చెడు.

చెడవాపు చూ. చెడు. రూ. చెడాపు, సెదాపు. వి. చెంపలు వాయడం.

చెడాపు రూ.చూ. చెడవాపు. వి. చెంపల వాపు.

చెడాబడతిట్టు రూ.చూ. చెడాబడా తిట్టు. స.క్రి. ఇష్టం వచ్చినట్టు తిట్టు.

చెడాబడాతిట్టు రూ. చెడమడ తిట్టు, చెడమడా తిట్టు, చెడాబడ తిట్టు, చెడామడ తిట్టు, చెడామడా తిట్టు. స.క్రి. విచక్షణ లేకుండా తిట్టు, ఎడాపెడా నోటి కొచ్చినట్టుగాతిట్టు.

హిం. ఛేడ్‌నా. బాధించు, పీడించు; మరా. ఛడ(ళే). బాధించు, పీడించు; ఉ. బడా. పెద్ద.

చెడామడతిట్టు రూ.చూ. చెడాబడా తిట్టు. స.క్రి. నోటికి వచ్చినట్టు తిట్టు.

చెడామడాతిట్టు రూ.చూ. చెడాబడా తిట్టు. స.క్రి. నోటికి వచ్చినట్టు తిట్టు.

చెడాయించు రూ. చెటాయించు. అ.క్రి. బరితెగించు. స.క్రి. తోసిపుచ్చు.

హిం. చఢ్‌నా. ఎక్కటం; చఢానా. ఎక్కించటం. < హిం. చఢా(నా) + -ఇంచు[3].

చెడి వి. చెక్కడప్పనిలో ఉబ్బెత్తుగా ఉండే భాగం.

చెడిది చూ. చెడు. వి. 1. అశుభం. ఆం.భా. 1.99; 2. ఆపత్తు. ఆం.భా. 2.211; 3. చేతబడి.

చెడిదిబడిది వి. 1. చేతికి దొరికిన వస్తువుల మొత్తం; 2. చెడిపోయిన దాని మొత్తం.

చెడిప రూ. చెడిపె, చెలప[1], చెలిప[1], చెలిపె. చూ. చెడు. వి. రంకుటాలు, లంజ. భార.ఆను. 4.115.

త. చెడియణ్. చెడిన.

చెడిపె రూ.చూ. చెడిప. వి. రంకులాడి. అచ్చ.రా. అయోధ్య. 13.

చెడిపొడిరాయి వి. చిన్నదైన రాయి.

చెడిపోవు చూ. చెడు.

చెడిబడి చూ. చెడు. విణ. మంచిదీ చెడ్డదీ అయిన.

చెడిబతికినవారు చూ. చెడు.

చెడీ రూ.చూ. చెడ్డి. వి. చల్లడం, మట్టలాగు.

చెడు అ.క్రి. 1. నశించు, పోవు. భార.ఆది. 6.62; 2. తుమున్నంతంగా 'మిక్కిలి' అనే అర్థాన్నిస్తుంది. భార. విరా. 5.66; 3. మృతుడగు, చచ్చు. భార. భీష్మ. 1.197; 4. కొల్లపోవు. విజ్ఞా. ప్రా. 25; 5. దూరం అగు. హరి.పూ. 6.125; 6. భయపడు, క్షోభపడు, కలగు. ఉ.హరి. 5.225; 7. దురవస్థను పొందు. హర. 3.15;

8. ఇది కొన్ని నామవాచకాలకు అను ప్రయుక్తమై 'చెడినదగు' అనే అర్థాన్నిస్తుంది. కాశీ. 1.111 ; **9.** వ్యర్థమగు. జైమిని భా. 6.125 ; **10.** పాడగు, భ్రష్టమగు. ఆము. 1.38 ; **11.** తగ్గు. ఆము. 2.9 ; **12.** మలినమగు. ఆము. 2.28 ; **13.** చిముడు. ఆము. 4.223. విణ. చెడ్డ, దుష్టమైన. భార. ఉద్యో. 3.91.

క. కెడు, కిడు. నశించు, చెడు, మలినమగు ; కెడిసు, కిడిసు. నశించు, చెడు ; కిట్టు. నశించు, చెడు ; కెట్టు. చెడు ; కెడ్డతన. చెడునడత ; కెడక, కెడిక, కెడుక. దుర్మార్గుడు, నీచుడు ; కెడెకి, కెడికె, కెడుకుతన, కెడకుతన. నశించు ; తు. కెడగుని. చెడు, నశించు ; కెడకు, కెడ, కెడుక. నష్టం ; కెట్టు. చెడ్డ ; కేడు, కేడగె. కీడు, ఆపద, ప్రమాదం ; త. కెటు. చెడిపోవు, మలిన మగు, నశించు, మోసం, అవినీతి, నష్టం ; కెట్టి. చెడిన, మలిన మైన ; కెట్టువన్. అవినీతి పరుడు ; కెట్టువళ్, కెటల్-యాళ్. అశుభం, చెడు ; కెటుతల్. అపాయం ; కెటుతై. కీడు, నష్టం, ప్రమాదం ; కెటుమ్పు. నశించు, చెడు ; కేటు. నశించు, నష్టపడు, కీడు, చావు ; కేటున్. దుఃఖితుడు. దురవస్థపొందేవాడు ; కేటి, చెటి. చెడు వాసన, చెడినది, కుళ్ళినది ; మ. చెటిక్క. మలినమైన ; కెటు. నశించు ; కెటుక. నశించిన ; కెటుమ్పు. దుర్మార్గం, చెడుమార్గం ; కెటుతై. నశించు, కీడు, బలహీనత, దుఃఖం ; కెటుమ్పిక. ఎండటం వల్ల చెడిన ; కెట్టు. నశించు, చెడు ; కెటుక్క. ఆర్చు, అణచు ; కేటు. నష్టం, బాధించు ; కేటున్. నీచుడు, క్రో. కెఱ్-.చావు, నశించు ; కెఱ్చ్-.నశించు, చెడు ; కెఱ్. కీడు ; చెయ్ఱ్, చెట్ చెయ్ఱ్ ; తా. కొఱ్. నీచమైన, నశించిన, చచ్చు ; కొఱ్చ్. మంత్ర విద్యచే చంపు ; గోం. కఱీతన. కుళ్ళు, చెడు ; కువి. హోడిన్నై, హొర్సిన్నై. నశించు, చెడు ; పర్జి. చిట్. నశించు ; కొలా. కిట్. నశింప చేయు, చెడు ; నా. కిట్. చల్లార్చు, నశింప చేయు ; గ. సిట్. పోవు.

<మూ.ద్రా. *కెట్.

చెడగొట్టు స.క్రి. పాడుచేయు. ఉ.రా. 2.61. **చెడతాగు** అ.క్రి. ఎక్కువగా తాగు. **చెడతిరుగు** అ.క్రి. విచ్చలవిడిగా తిరుగు. **చెడనాడు** స.క్రి. నిందించు. నిర్వ. రా. 8.117, భార. శాంతి. 1.117. **చెడపోరుట** వి. తీవ్రంగా యుద్ధం చేయటం. **చెడబుట్టు (-పుట్టు)** అ.క్రి. గౌరవం చెడపుట్టు. **చెడిపోవు** అ.క్రి. పాడుగు. శుక. 2.369. **చెడీబ్రతికినవారు** వి.బ.వ. హీనస్థితిలో ఉండి శ్రీమంతులై నడమంత్రపు సిరిచే ఎగుడు దిగుడుగా ప్రవర్తించే వారు. **చెడుకంపు** వి. పూతిగంధం. **చెడుగళ్ల (-కట్ట)** వి. మాంసం కాల్చడానికి గుచ్చే శూలం. మను. 4.19. **చెడుజాతి** వి. అడవిజాతి (కోయ, కిరాత మొ.). **చెడుతలపు** వి. దుర్గుణం. **చెడుదుమ్ము** వి. **1.** పులిగోరు ; **2.** గోరు ; **3.** కొనుగు. **చెడుప్రత్తి** వి. అడవిప్రత్తి. **చెడురౌతు** వి. సరిగా కాలక, బాగా నున్నం ఇవ్వని రాయి. **చెడువాకతనము** వి. చెడగొట్టే లక్షణం.

చెడుకురాయి వి. చిన్నదైన రాయి.

చెడుగడు చూ. చెడుగు.

చెడుగరము చూ. చెడుగు.

చెడుగాడు చూ. చెడుగు.

చెడుగు చూ. చెడు. విణ. **1.** క్రూరమైన. భార. అను. 1.6 ; **2.** దుష్టమైన. మార్క. 1.224. వి. **1.** ధూర్తుడు. ఆం.భా. 3.7 ; **2.** అశుభకార్యం ; **3.** చెడ్డమాట.

క. కెడుకు, కెడకు. అవినీతి, దుష్టప్రవర్తన, కుళ్ళుటం, నాశం.

చెడుగడు వి. క్రూరుడు. హరి. పూ. 5.126. **చెడుగరము** రూ. చెడగరము. విణ. దుష్టమైన. వేంక. పంచ. 1.763. **చెడుగాడు** స.క్రి. నిందించు. మల్ల. నీతి. 49. <చెడుగు+ఆడు. **చెడుగుడి** రూ.చూ. చెడుగుడు. వి. బాలక్రీడ. **చెడుగుడు** రూ. చిడుగుడి, చెడుగుడి. వి. బాలక్రీడ. **చెడుగుదనము** వి. దుష్టత్వం. ఉ.రా. 2.318.

చెడ్డ[1] చూ. చెడు. విణ. దుష్టమైన. శుక. 2.475. వి. **1.** కీడు ; **2.** దొసగు, తప్పు.

చెడ్డతనము వి. దుర్మార్గత్వం. **చెడ్డతొయ్యలి** వి. చెడుస్త్రీ, కులట. **చెడ్డపని** వి. కానిపని, చెడుపని. **చెడ్డమాట** వి. కానిమాల, చెడుమాట. **చెడ్డయిల్లు** వి. చిన్నగుడిసె. <చెడ్డ + ఇల్లు.

చెడ్డ[2] వి. ఎక్కువ.

చెడ్డి రూ. చెడీ, చెడ్డీ. వి. మోకాలు వరకు తొడుక్కునే వస్త్ర విశేషం.

సం. చండాతక-.లాగు ; ప్రా. చండాతక. లాగు ; మరా.చొళణా. చడ్డి.

క. చడ్డి, చణక, చణ్ణా, చెణ్ణా, చెడ్డీ. లాగు ; తు. చల్లణ. లాగు, చెడ్డి ; త. చల్లుటుమ్. మోకాలువరకు ధరించే వస్త్ర విశేషం ; మ. చల్లుటుమ్. మోకాలివరకు ధరించే వస్త్ర విశేషం ; కో. చలళమ్, చలళోమ్, చాలళమ్. చెడ్డీ, లాగు.

<మరా. చడ్డి.

చెడ్డీ రూ.చూ. చెడ్డి. వి. మోకాలి వరకు ఉండేలాగు.

చెడ్డు స.క్రి. **1.** తొడ చరచు. రాధికా. 3.16 ; **2.** దూరు, నిందించు.

చెణకు స.క్రి. అంటు, తగులు.

చెణగరము వి. **1.** వ్యాధుడు ; **2.** దుష్టుడు, దురాచారుడు ; **3.** దుండగం.

చెణుకు వి. చమత్కారం, నేర్పుమాట. రాధికా. 3.16. విణ. అల్పమైన, కొద్ది. స.క్రి. **1.** కదిలించు ; **2.** కోపం పుట్టించు ; **3.** రేపు.

చెంటి వి. అడ్డంగా అమర్చిన రాట.

చెంటితాడు వి. అడ్డగమ్మి ఆకుల్ని కలిపి కట్టిన తాడు.

చెండాట[1] చూ. చెండు[1].

చెండాట[2] చూ. చెండు[2].

చెండాడు[1] చూ. చెండు[1].

చెండాడు[2] చూ. చెండు[2].

చెండి వి. **1.** దుర్గ, పార్వతి.

సం. చండీ-. దుర్గ, పార్వతి.

<సం. చండీ-.

చెండిచెకపికలాడు చూ. చెండు[1].

చెండిపోతు దూ.చూ. చండిపోతు. వి. మొరకు, మొండికట్టె.

చెండు[1] స.క్రి. **1.** ఖండించు. భార. విరా. 3.229; **2.** పోగొట్టు. రాజవా. 3.29; **3.** చంపు. నీలా. 1.3; **4.** చీల్చు; **5.** తొలగించు.

క. కిండి. పగులు, బీట; త. కెండు. ముక్కలుగా కోసి తిను; కుఇ. గెండి. పైదొలగు; గెస్ప. (గెస్ట్-). చీలిక లేర్పరచు; కువి. గెహ్. చీల్చు; పో.చూ. గోం. క్రిడిపిత్తి. వక్రంగిపిట్ట;

పో.చూ. సం. ఖండ్. ముక్కలు చేయు.

<మూ.ద్రా. *కెణ్-/కిణ్.

చెండాట[1] స.క్రి. చంపటం. <చెండు[1] + ఆట.

చెండాడు[1] స.క్రి. **1.** ఖండించు, చీల్చు. భార. ద్రోణ. 1.256; **2.** చంపు. ఉ. హరి. 2.86. త. సెండాడు. <చెండు[1] + ఆడు. **చెండిచెకపికలాడు** స.క్రి. ఖండించు. **చెండుచిండాడు** స.క్రి. ఖండించు. **చెండుబెండాడు[1]** స.క్రి. **1.** ఖండించు. రం. రా. బాల. 6 వ. 1 పం.; **2.** చీల్చు, నరుకు. శుక. 1.247. **చెండుబెండు** వి. తునక తునకలు. ముక్క ముక్కలు. **చెండుబెండొనరించు** స.క్రి. ఖండించు. అచ్చ. రా. సుందర. 108.

చెండు[2] వి. **1.** కందుకం. (పూలు మొ. వాటి బంతి) భాగ. 10పూ. 914; **2.** బాలక్రీడా విశేషం. కాళ. 3.33; **3.** మర మగ్గంలో ఒక సొరుగు నుంచి మరొక సొరుగులోకి నాడెను నెట్టడానికి చేత్తో తాళ్ళను గుంజే పిడి; **4.** వేరు సెనక్కాయల గుత్తి; **5.** పొగాకు మొక్క తలమీద పూచే పూత; **6.** చెటాలున మోగించి పొలంలో పిట్టల్ని తోలే మోకు; **7.** వడంబం గుండును మోసే దారాన్ని పట్టుకొని ఉండేరేకు బిళ్ళ.

క. చెండు, చండు, సెండు. ఆడుకొనే బంతి; తు. చెండు. ఆడుకొనేబంతి; త. సెణ్ణు, చెండు. బాలక్రీడా విశేషం, దారం బంతి; మ. చెండు. నూలుబంతి: కో. చెండె. బాలక్రీడా విశేషం; తా. సెఱ్.

చెండాట[2] వి. బంతిఆట. <చెండు[2]+ఆట. **చెండాడు[2]** స.క్రి. బంతిఆడు. <చెండు[2] + ఆడు. **చెండుగోరింపులు** వి.బ.వ. గోరింపు బంతులు. బాల్యక్రీడా విశేషం. దశా. 8.81. **చెండుజిల్లా** వి. చేతినాడె గాడిలో అడ్డంగా బిగించిన పుల్ల. **చెండుతాడు** వి. కుచ్చు తాళ్ళలో డైమను తాడుకు ఒక వైపు కట్టిన దారం. **చెండుదానిమ్మ** వి. కాయలు లేకుండ చెండుల్లాగ పూలు మాత్రం పూసే ఒక జాతి దానిమ్మ చెట్టు. **చెండుపుల్ల** వి. చేతి నాడెగాడిలో అడ్డంగా బిగించిన పుల్ల. **చెండుపువుకుంచె** వి. బంతి పువ్వు మాదిరిగా గుండ్రటి పరుపుగల కుంచె. **చెండుపువు పరుపు** వి. కుంచె పురి కట్టుబడిలో, బంతి పువ్వు మాదిరిగా కట్టిన గుండ్రటి పరుపు. **చెండుపూలు** వి.బ.వ. బంతిపూలు. **చెండుబెండాడు[2]** స.క్రి. బంతితో ఆడు. **చెండుమల్లి** రూ. చెండు మల్లె. వి. ముద్దమల్లె, ఒకజాతి మల్లె, బంతిమల్లె. **చెండుమల్లె** రూ.చూ. చెండుమల్లి. వి. ముద్దమల్లె, బంతిమల్లి. **చెండుముల్లు** వి. చేతినాడె గాడిలో అడ్డంగా బిగించిన పుల్ల. **చెండ్లు** వి.బ.వ. బంతి ఆట.

చెండు[3] వి. ఎద్దు మూపురం.

చెండుసుడి వి. మూపురం మీద ఉండే సుడి. ఇది శుభ లక్షణం.

చెంద్రకోల చూ. చెరణాకోల. వి. కాడికి కట్టే ఎద్దుల్ని తోలే కర్ర.

చెండ్లు చూ. చెండు[3].

చెతురు వి. నేర్పుమాట.

సం. చతుర-. నిపుణమైన.

<సం. చతుర-.

చెతురులాడు స.క్రి. నేర్పుగాపలుకు. < చెతురు + -లు + ఆడు.

చెతెంద వి. పచ్చని, తెల్లనిపూలు పూసే ఒకరకం చెట్టు (Desmodium cepholotes).

చెత్త వి. **1.** నిస్సార పదార్థం, బలహీనమయినవాడు. రాజవా. 5.8; **2.** అవకం. చీపురుతో తుడిచిన పెంట. ఆం.రా. 2.22; **3.** పశువుల తొక్కిలి, పశువులు తొక్కిన గడ్డిగాదం; **4.** ఎండుగడ్డి.

సం. త్యక్త-; ప్రా. చత్త-. విసర్జించటం; త్యక్తత.

క. సత్తె, సడె; తు. సెదె. పెంట; త. సత్తై, చెత్తై: మ. చెత్త. గడ్డి, పూరిగడ్డి, పుల్లలపోగు.

< ప్రా. చత్త-.

చెత్తగొడుగు వి. ఆకులు, గడ్డి మొ. వాటితో చేసిన గొడుగు. హర. 7.12. **చెత్తతోయు** స.క్రి. చిమ్ము.

చెత్తుసాంచె వి. సిమెంటు కప్పు పోత పోయడానికి వాడే అచ్చు.

చెత్రిపుల్ల వి. ఉండేలుకు కట్టిన తీగ.

చెద చూ. చెదలు. వి. పుట్టపెట్టే చీమ. పుస్తకాలు మొదలగు వాటిని తినే ఒకరకం తెల్లనిపురుగు. వాసిష్ఠ. 3.29.

చెదపట్టు రూ. చెదవట్టు. స.క్రి. చెదపురుగులు పట్టు.

చెదపురుగు వి. పుట్టపెట్టే చీమ, పుస్తకాలు కర్రలు మొ. వాటిని తినే ఒకరకం తెల్లని పురుగు. **చెదవట్టు** (-పట్టు) రూ.చూ. చెదపట్టు. స.క్రి. చెదపురుగులు పట్టు.

చెదరంగానాడు చూ. చెదరు.

చెదరగొట్టు చూ. చెదరు.

చెదరబడు చూ. చెదరు.

చెదరబాటు చూ. చెదరు.

చెదరించు చూ. చెదరు.

చెదరు రూ. చెదురు. అ.క్రి. **1.** తప్పించుకొని పోవు, పారిపోవు. భార. ఉద్యో. 2.139; **2.** వ్యాపించు, కమ్ము. కేయూ. 2.102; **3.** చలించు. భాగ. 10 పూ. ఉ. 833; **4.** అటూఇటూ పోవు, ఇటూఅటూ పడు. విక్ర. 1.158; **5.** కలగు, కలతపొందు. కళా. 5.75; **6.** చెడిపోవు. కళా. 7.100; **7.** తప్పిపోవు. వాల్మీ. 7.100.

క. కెదఱు, కెదఱు, చదఱు, చదఱొసు, చెదఱు. వ్యాపించు, కమ్ము; కెదఱొ. వ్యాపించిన; కెదఱి, చిందర

వందరగా ఉన్నజుట్టు ; కెదరికె. వ్యాపించిన ; తు. చదు ఱుని. వ్యాపింపదగిన ; చదరాఁవుని, చదరిపుని. వ్యాపించు, విడిపోవు ; చదురు, చదర. వ్యాప్తి ; త. చితర్ (-వ్. -న్త్). వ్యాపించు, వ్యాపించిన, వ్యాపింప దగిన ; చితర్ (-ప్ప్)-, త్త్-). వ్యాపించు, కమ్ము ; చిత రల్. వెదజల్లడం ; చితఱు (చితఱి-). వ్యాపించు, చల్లు ; చిత్తె(-వ్-, న్-). వ్యాపింప తగిన ; చిత్తె (-ప్ప్)-, -త్త్-). చెదురు ; చిన్తు, చిన్తి. చెదురు ; మ. చితరుక. చెదర తగిన ; చితరిక్క, చితరుక. చెదరతగిన ; చింతుక, చిన్నుక. చెదరతగిన ; చిన్నిక. చెదరు.

< మూ.ద్రా. *కెత్-.

చెదరంగానాడు న.క్రి. తూలనాడు. ఆము. 4.220. < చెదరు + -అ[7] + అగు + -అ[7] + ఆడు. **చెదరగొట్టు** స.క్రి. చెల్లాచెదరుచేయు, ఓడించు. < చెదరు + -అ[7] + కొట్టు. **చెదరఁబడు** అ.క్రి. అటు ఇటుపడు. భాస్క. రా. యు. 1182. < చెదరు + -అ[7] + పడు. **చెదరఁబాఱు** అ.క్రి. **1.** ఇటూఅటూ పడు, ఇటూఅటూపోవు, చలించు. నర్వే. శ. 48 ; **2.** ఇటూఅటూ చెదరిపడు. చంద్రాంగ. 5.63 ; **3.** వ్యాపించు. < చెదరు + -అ[7] + పాఱు. **చెదరించు** స.క్రి. **1.** చిందచేయు. భార. ద్రోణ. 1.185 ; **2.** చెదరచేయు. భార. కర్ణ. 2.316. < చెదరు + -ఇంచు[3].

చెదలకొమ్ము చూ. చెదలు.

చెదలు రూ. చెదులు. వి. పుట్టపెట్టే చీమ, కాగితాలు మొ. వాటిని తినే ఒకరకం తెల్లచీమ. మను. 4.37.

క. గెదల్, గెజ్జిలు, గెద్దళ్, గెద్దెలు. చెదపురుగులు ; కొడ. కెదె. చెదపురుగు ; త. చితల్, చితలై. చెదపురు గులు ; కొలా. చెద. చెదపురుగు ; నా. శెదల్.

సం. శిధిలీ. చేకొణుఁజు, పచ్చరంగు చెదలు.

చెదలకొమ్ము వి. గేదె కొమ్ముకు పురుగుపట్టి గుల్లచేసే జబ్బు. **చెదలుమన్ను** వి. పేడతో కలిపి నేలను అలకడానికి మేలైన మట్టి, పుట్టలు తవ్వి తెచ్చిన మన్ను. **చెదలుకాళ్ళు** వి.బ.వ. ఒకచోట కాసేపు కూడ నిలకడగా నిలువలేనివాడు.

చెదారము వి. అవకరం. చెత్త. కాశీ. 4.91.

చెదురు రూ. చూ. చెదరు. అ.క్రి. తప్పించుకొనిపోవు. చంద్రాంగ. 6.96.

చెదురుమదురు వి. అక్కడక్కడ ఐనది, చెల్లా చెదరైనది.

చెదులు రూ.చూ. చెదలు. వి. కొయ్యవంటి వస్తువులను తినే తెల్లచీమ.

చెద్దర్ రూ.చూ. చాదర. వి. దుప్పటి.

చెన్ చూ. కెన్-. విణ. ఎఱని.

క. కె-, కెమ్. ఎఱని, తు. కెమ్ ; త. చె-, చెమ్ ; మ. చె-, చెమ్, చెయ ; కో. కెన్, కెత్, కెప్. ఎఱని, ఎఱదనం ; మాల్తో. కెసొ, కెస్లొ. ఎఱని ; బ్రా. ఖూసున్. ఎఱని, బంగారం ; కొడ. చొ. ఎఱనైన ; చొన్డ్. ఎరుపు, చొ. పి. ఎరుపు, ఎఱని ; చొమ్. చిన్న ఎద్దు ; తు. చన్న. ఎరుపు ; చన్న నాయి. తోడేలు ; త. చె, చెం, చెవ్వ్, చెయ్య్, చేతకల్, చేతు. ఎరుపు ; చెక్కమ్, చెక్కర్, చెక్కల్, చెకిల్, చెమ్మె, చెమ్, చెవ్వ, చెవ్వల్, చెప్పల్. ఎరుపు ; చెయ్యవణ్, చెయ్యణ్, చివర్, ఎనల్. ఎఱదనం, ఎరువు, గోధుమరంగు గల మనిషి ; చెవల్, చెవలై, చివలై. ఎఱటి మనిషి లేదా జంతువు ; చెక్క-చ్చివ, చెక్కఁన, చెకు. ఎక్కువ ఎఱదనం ; చెన-నాయ్. మట్టిరంగు కుక్క ; మ. చె, చెం, చేయ. ఎరుపు ; చెమ్మ, చెవ్వ, చొన. ఎఱదనం ; చెకెల్. తెల్లవారు ; చెక్కపూ, చెచ్చిపూ. ఎఱనిపూలుచెట్టు ; చెన్నుక, చెంపిక్క, చెనెక్క, చువక్క. ఎఱని ; చువప్ప, చొప్ప. ఎఱరంగు, కెంపు ; చెచ్చ. ఒకరకం కెంపు.

< మూ. ద్రా. *కెమ్-.

చెంగల రూ.చూ. చెంగలి[2]. వి. ఒకరకం కలుపుమొక్క. **చెంగలి[1]** రూ. చెంగల, చెంగాలి. వి. రక్తతృణం, ఒకరకం గడ్డి, మాగాణిలో ఎక్కువగా మొలిచే పాకి పెరిగే కలుపు మొక్క. ఆం. భా. 2.76 (Iseilema laxum). **చెంగలికోస్టు** రూ.చూ. చెంగల్వకోస్టు. వి. ఒకానొక మందు చెట్టు. **చెంగలువ** రూ.చూ. చెంగల్వ. వి. **1.** ఎఱకలువ ; **2.** ప్రియంతో కుక్క కియ్య బడ్డపేరు. **చెంగలువకోస్టు** రూ. చూ. చెంగల్వకోస్టు. వి. ఒకమందు చెట్టు. **చెంగలువదొర** రూ.చూ. చెంగల్వదొర. వి. చంద్రుడు. **చెంగలువనెచ్చలి** రూ.చూ. చెంగల్వ నెచ్చలి. వి. చంద్రుడు. **చెంగలువనేస్తి** రూ. చెంగల్వనేస్తి. వి. కలువలకు మిత్రుడు, చంద్రుడు. ప్రబంధ. 290. **చెంగల్వ** రూ.చెంగలువ. వి. **1.** ఎఱకలువ, హల్లకం. ఉ. రా. 8.153 ; **2.** రక్తోత్పలం, ఎఱతామర. ఇందు. 4.71. క. చెంగణిగల్. ఎఱకలువ ; త. చెంగళు న్ర్. < చెన్ + కల్వ. **చెంగల్వకోస్టు** రూ. చెంగలికోస్టు, చెంగలువకోస్టు. వి. ఒకానొక మందుచెట్టు, పారిభావ్యం. అప్ప. 2.431. **చెంగల్వచెలికాడు** వి.పద్మమిత్రుడు, సూర్యుడు. ఇందు. 4.71. **చెంగల్వదొర** రూ. చెంగలువదొర. వి. చంద్రుడు. యయా. 1.25. **చెంగల్వదొరఱాయి** వి. చంద్ర కాంతమణి. యయా. 1.25. **చెంగల్వనెచ్చెలి** రూ. చెంగలువ నెచ్చలి. వి. చంద్రుడు. **చెంగల్వనేస్తి** రూ.చూ. చెంగలువ నేస్తి. వి. ఉత్పల మిత్రుడు, చంద్రుడు. **చెంగల్వపగవాఁడు** వి. కువలయ శత్రువు, సూర్యుడు. ఇందు 4.71. **చెంగల్వ** మాల వి. చెంగల్వ పూలమాల, ఎఱకలువల మాల. ద.హిం. శా. సంపు. 6. శా. సం. 896. క్రీ. శ. 1287. **చెంగాయి** రూ. సెంగాయి. వి. ఒకరకం కలుపుమొక్క. **చెంగాలి** రూ.చూ. చెంగలి[2]. వి. ఒకరకం కలుపుమొక్క, మాగాణి పొలాల్లో ఎక్కువగా పెరుగుతుంది. **చెంగావి** వి. **1.** కుసుంభ వర్ణం గల వస్త్రం. రాజ. చ. 3.110 ; **2.** మనోజ్ఞమైన ఎరుపు. శుక. 1.160. **చెంగావిరంగు** వి. ఒకరకం ఎఱుపురంగు. **చెందమ్మి** వి.ఎఱతామర, కోకనదం. వసు. 3.182. < చెన్ + తమ్మి. **చెందల** వి. సుందరమైన తల. విప్ర. 1.68. < చెన్ + తల. **చెందామర** వి. ఎఱతామర. ఉ. రా. 1.138. < చెన్ + తామర. **చెందొగ** రూ. చెందొవ. వి. ఎఱకలువ. పారి. 2.52. < చెన్ + తొగ. **చెందొగచెలి** రూ.చూ. చెందొవ చెలి. వి. చంద్రుడు. **చెందొవ** రూ.చూ. చెందొగ.

వి. ఎర్రకలువ. నీలా. 3.9. చెందొవచెలి యా. చెందొగ చెలి. వి. చంద్రుడు. నరన. 5.73. చెందొవరా వి. కలువల రేడు, చంద్రుడు. ప్రబంధ. 27. చెందొవరాయఁడు వి. చంద్రుడు. వ్య. కలువల రేడు. చెందొవవిందు వి. చంద్రుడు. రామే. 5.55. చెంబట్టు వి. ఎర్రపట్టు. విక్ర. 6.67.

చెనకియాడు చూ. చెనకు.

చెనకు యా. చెన్కు. స.క్రి. **1.** (యుద్ధం మొ. వాటిలో) మార్కొను, ఎదుర్కొను. భార.ద్రోణ. 2.278 ; **2.** (పర స్త్రీని) రమించు. హరి.ఉ. 8.69 ; **3.** తాకు, స్పృశించు, ముట్టుకొను. కాశీ. 3.157; **4.** ద్వేషించు. రాఘవ. 4.42 ; **5.** రేపు, రేగ జేయు. కళా. 5.60 ; **6.** కాటువేయు. ఉ. హరిశ్చ. 2.19. వి. **1.** పరస్త్రీని కూడటం, రమించటం. పాండు. 3.72 ; **2.** దెబ్బ, ఘాతం. కకుత్థ్స. 1.181 ; **3.** గోళ్ళు మొ. వాటివలన కలిగిన గాయం. రాజవా.3.48.

క. కెణకు. రెచ్చగొట్టు ; తు. కెణకుణి, కెణ్‌కుని. కెనకుని. రెచ్చగొట్టు, విసిగించు, కోపం తెప్పించు; కురు. ఖెన్నా. (పరస్త్రీని) రమించు.

< మూ.ద్రా. *కెణ్-.

చెనకియాడు (-ఆడు) స.క్రి. కొట్టు. కకుత్థ్స. 1.181.

చెనగపొట్టు యా. సెనగపొట్టు. చూ. సెనగ. వి. ఆములో నిప్పు రాజేసుకోటానికి ఆము పక్కగులో కుండల కింద పోయడాని కుపయోగించే వేరుసెనగకాయల పొట్టు.

చెనఁగి యా.చూ. చెన్నఁగి. వి. పొట్టి కొబ్బరిచెట్టు. ద్వి.సార.చ. 2.80 పు. 1 పం.

చెనఁగులు యా.చూ. చెన్నఁగులు. వి.బ.వ. ఒకరకం వడ్లు.

చెనటిపేడ్లు చూ. చెనటి. వి.బ.వ. దుష్టపుమాటలు, మూర్ఖపు పలుకులు. ద.హిం.శా. సంపు. 6 శా.నం. 117.

చెనఁటి యా.చూ. చెన్నఁటి. విణ. **1.** వ్యర్థమైన. భార.భీష్మ. 3.228 ; **2.** శూన్యమైన, వట్టిదైన. భార.ద్రోణ. 2.334 ; **3.** దుష్టమైన, కుత్సితమైన. మార్క. 3.239 ; **4.** తుచ్ఛమైన, నీచమైన. భాస్క.రా. ఆరణ్య. 2.395 ; **5.** క్రూరమైన. ద్వి. హరిశ్చ. పూ. 1883 పం. ; **6.** అదృష్టంలేని. కుచే. 2.110. క్రి.విణ. వ్యర్థంగా. భార.భీష్మ. 3.239.

చెనయు[1] చూ. చెనకు. స.క్రి. **1.** ఎదిరించు, ప్రతిఘటించు, పోరు. నిర్వ.రా. 2.13 ; **2.** తాకు, ముట్టు. ఆం.భా. 3.132.

చెనయు[2] అ.క్రి. ఒప్పు. పండి. చ. 1.2 పు. స.క్రి. **1.** పోలు. భార.ఉద్యో. 2.112 ; **2.** పొందు. కాశీ. 1.91.

చెనికె వి. పార.

చెనిక్కాయపొట్టు యా. సెనిక్కాయ పొట్టు. వి. వేరుసెనక్కాయల పొట్టు.

చెనుపరి విణ. గ్రామ్య సంబంధి, అనభ్యమైన. భాస్క.రా.బాల. 593.

చెన్కు యా.చూ. చెనకు. స.క్రి. యుద్ధాదుల్లో ఎదుర్కొను. మార్కొను. నరన. 5.130.

చెంత చూ. చెందు. వి. **1.** సమీపం, వద్ద. భార.భీష్మ. 2.235, ద.హిం.శా. సంపు. 10, శా.నం. 510, క్రీ.శ. 1315 ; **2.** పక్క వైపు. కుచే. 2.8.

చెందనం వి. **1.** ముదురు పసుపురంగు ; **2.** ముళ్ళ గోరింట పువ్వులో తేలిక రంగు ; **3.** పసుపులో తెలుపువన్నె ; **4.** గంధం రంగు.

సం. చందన-. మంచి గంధం.

< సం. చందన-.

చెందమ్ము చూ. చెన్-.

చెందల చూ. చెన్-.

చెందామర చూ. చెన్-.

చెందిరము యా. చందురము, చంద్రము, చెంద్రము, చెంద్రిమ, చెంద్రిమము, చెంద్రెము. వి. **1.** గంగ సిందూరం. భాస్క.రా.యు. 1.71 ; **2.** నర సిందూరం. ఆం.భా. 2.280.

సం. సిందూర-. చూర్ణ విశేషం ; ప్రా. అ.మా. సిందూర-. ఎరుపు రంగు.

< ప్రా. సిందూర-.

చెందిరిక[1] యా.చూ. చెంద్రిక[1]. వి. **1.** కుసుంభవర్ణం. మను. 5.81 ; **2.** కుంకుమపూవు రంగు ; **3.** ముక్కునగ, ముక్కెర.

చెందిరిక[2] యా. చెంద్రిక[2]. వి. కమ్మ మొ. వాటి వలయం, దుద్దు. మను. 5.58.

సం. చంద్రక-. చంద్రుడిలా గుండ్రంగా ఉండే.

త. చెందిరిక్కమ్. ఉంగరం.

< సం. చంద్రక-.

చెందిలి వి. తక్కువ, లోటు, కొరత. మల్హ. 1.38.

చెందు స.క్రి. **1.** చేరు. భార.ఆది. 4.23 ; **2.** పొందు. భార. ఆది. 4 231 ; **3.** (రతిలో) కలియు, కూడు. భార.విరా. 2.26. అ.క్రి. **1.** వసించు. భార.శాంతి. 6.598 ; **2.** కలుగు. భీమ. 6.15 ; **3.** సిద్ధించు. వరాహ. 2.91 ; **4.** అంటుకొను. పారి. 2.45 ; **5.** చేరు. వాల్మీ. 3.112.

క. సేర్. కలియు, కూడు, చేరు, సమీపించు, పొందు ; తు. శేరుని. కలియు, కూడు, సమీపించు, చేరు ; త. చేర్. కలియు, కూడు ; చేర్ క్కె. కూడబెట్టు, కలుపు, కూర్చు ; చేర్‌త్తి. చేరు, కలియు, కూడు ; చేర్వార్. ఒకరి రక్షణ యందుండువారు, ఒకరిపై ఆధారపడేవారు; చేర. కలియు, కూడు ; మ. చెరుక. సమీపించు, కలియు, కూడు ; చేర. సమీపించు ; కో. చె.ర్. చె.డ్. కలుపు, కూడు ; చెటో. కూర్చు.

చెందుగప్పులి వి. చిరుతపులి, సివంగి.

చెందుప్ప యా. ఇందుప్ప. వి. సైంధవ లవణం, రాతి ఉప్ప. కాశీ. 3.12.

సం. సింధు, లవణమ్. రాతి ఉప్ప, సింధుదేశపు ఉప్ప ; ప్రా. సెంధవ, సింధవ- ; అ.మా. సింధవ.

క. ఇందుప్ప ; తు. సైందుప్ప ;త. ఇంతుప్ప ; మ. ఇంతు, ఇంతుప్ప.

< సం. సింధు + ఉప్ప.

చెందువ వి. తెల్లని పూలుపూసే ఒకరకం చెట్టు (Alibizzia

lebbeck).

చెందొగ చూ. చెన్-.

చెందొగచెలి చూ. చెన్-.

చెందొవ చూ. చెన్-.

చెందొవచెలి చూ. చెన్-.

చెందొవరా చూ. చెన్-.

చెందొవరాయఁడు చూ. చెన్-.

చెందొవవిందు చూ. చెన్-.

చెంద్రకమలంఅంచు వి. ముడుచుకొన్న తామరపువ్వు ఆకారంలో డిజైను పడేట్టు నేసిన అంచు.

సం. చంద్ర-. చంద్రుడు; కమల-. పద్మం.

చెంద్రకాంత వి. చంద్రకాంతం (Mirabilisjalapa Linn).

చెంద్రకాంతరంగు వి. చంద్రకాంతపువ్వు రంగు, ఒక మాదిరి ఎరుపు.

చెంద్రకాలచీర వి. సాదా అంచుపెట్టి నేసిన ఒకరకం నేతచీర.

చెంద్రకావి చూ. చెందిరము. విణ. సిందూరంలాంటి ఎరుపు గల. విజయ. 2.92, సాంబో. 5.4.

చెంద్రగుడి చూ. చెంద్రగూడు. వి. చెంద్రుడిచుట్టూ ఏర్పడే పరివేషం.

సం. చంద్ర-. చంద్రుడు.

<సం. చంద్ర-+గుడి.

చెంద్రగూడు వి. చంద్రుడి చుట్టూ ఏర్పడే పరివేషం.

సం. చంద్ర-. చంద్రుడు.

<సం. చంద్ర-+గూడు.

చెంద్రమండలం వి. చంద్రుడిచుట్టూ ఏర్పడే పరివేషం.

సం. చంద్రమండల-. చంద్రగోళం.

<సం. చంద్రమండల- (అర్థవిపరి.).

చెంద్రము చూ.చూ. చెందిరము. వి. గంగ సిందూరం. భీమ. 5.110.

చెంద్రవంక వి. ఒకరకం నేతచీర.

సం. చంద్ర-. చంద్రుడు.

<సం. చంద్ర-+వంక.

చెంద్రవంకలు వి.బ.వ. ఒక రకం ధాన్యవిశేషం.

సం. చంద్ర-. చంద్రుడు.

<సం. చంద్ర-+వంక-+-లు.

చెంద్రవంకెలు వి.బ.వ. పట్టుపురుగులను పెంచడానికి వాడే బుట్ట.

సం. చంద్ర-. చంద్రుడు.

<సం. చంద్ర-+వంకె+-లు

చెంద్రహారం వి. 1. మెడలో వేసుకొనే ఒక రకం గొలుసు; 2. చంద్రహారం గొలుసుమాదిరి లత.

సం. చంద్రహార-. హార విశేషం.

<సం. చంద్రహార-.

చెంద్రబెర వి. చిన్న పూలుపూసే ఒక రకం చిన్న చెట్టు లేదా పొద (Cipadessa baccifera).

చెంద్రాలకష్టి వి. 1. రెండువేళ్ళ వెడల్పు గళ్ళపడేట్టు నేసిన కమ్మి; 2. మెళ్ళో వేసుకొనే చంద్రహారం, గొలుసుమాదిరి డిజైను కమ్మి.

చెంద్రిక[1] రూ. చెందిరిక[1]. వి. 1. కుసుంభవృక్షం. ఒక జాతి పుష్పవృక్షం. పారి. 2.12; 2. కుసుంభ వర్ణం. మను. 5.68; 3. కుసుంభపుష్పం. విజయ. 3.131.

సం. సిందూరక-. ఎఱ్ఱరంగు కలిగిన.

<సం. సిందూరక-.

చెంద్రికవన్నియ రూ. చెంద్రికవన్నె. వి. కుసుంభవర్ణం. వసు. 6.74. లేత ఎరుపు రంగు. **చెంద్రికవన్నె** రూ.చూ. చెంద్రిక వన్నియ. వి. కుసుంభ వర్ణం, లేత ఎరుపు రంగు. ఆం.భా. 2.154.

చెంద్రిక[2] రూ.చూ. చెందిరిక[2]. వి. 1. తాటాకు జాబు మొ. వాటి మీది వలయం. విజయ. 3.131; 2. స్త్రీలు ముక్కుకు ధరించే ఆభరణ విశేషం.

చెంద్రిమ రూ.చూ. చెందిరము, వి. సిందూరం.

చెంద్రిమము రూ.చూ. చెందిరము. వి. సిందూరం.

చెంద్రిమము రూ.చూ. చెందిరము. వి. సిందూరం.

చెన్నగోడ వి. చుట్టూ గోడల మీద ముక్కోణం ఆకారంలో కప్పు వరకు కట్టిన పక్కగోడ.

చెన్నంగి[1] రూ.చూ. చెన్నఁగి. వి పొట్టి కొబ్బరి చెట్టు.

చెన్నంగి[2] వి. 1. తెల్లని పూలు పూసే గోరింటజాతికిచెందిన కలుపు మొక్క (Lagerstroemia parviflora); 2. ఒక రకం కూరాకు మొక్క.

చెన్నంగి[3] వి. టేకు జాతికి చెందిన చెట్టు (Lagerstroemia lenceolata).

చెన్నంగివడ్లు చూ. చెన్నఁగులు. వి.బ.వ. తోకవడ్లు, నెమలివడ్లు.

చెన్నంగులు రూ.చూ, చెన్నఁగులు. వి.బ.వ. చవితి నేలకు పనికి వచ్చే పడ్లు.

చెన్నఁగి రూ. చెనఁగి, చెన్నంగి[1]. వి. పొట్టి కొబ్బరిచెట్టు. ద్వ్య.సార.చ. 2.80 పు. 1 పం.

చెన్నఁగులు రూ. చెనఁగులు, చెన్నంగులు. వి.బ.వ. ఒకరకం వడ్లు, 'వెలవడాలు' అని బ్రౌను. సాంబ. మాన. 52.

చెన్నచెర్ల వి. నాగలి.

చెన్నచెఱకు వి. విశల్య, అగ్నిశిఖ, తలిగొర్ర, వృక్షవిశేషం. ఆం. భా. 2.68.

చెన్నఁటి రూ. చెనఁటి. విణ. 1. వట్టి, శూన్యమైన. భార. విరా. 2.301; 2. నీచమైన, తుచ్ఛమైన. హరి.పూ. 7.37; 3. దుష్టమైన. అచ్చ.రా. సుందర. 145.

చెన్నఁటిపోవు అ.క్రి. వ్యర్థమగు. హరి. ఉ. 10.123.

చెన్నఁడు వి. చెన్నకేశవస్వామి, విష్ణువు.

చెన్నబిగువు వి. ఒంటి గుజ్జు బిగింపు.

చెన్నమలువుకర్రచట్రం వి. చెన్నగోడల యింటికి కత్తెర కొయ్యలతో కట్టిన చట్రం.

చెన్నంపల్లిపంచాయితి వి. తాడిపత్రి పంచాయతి. ఇద్దరి తగువును పెద్దలు కలిసి అక్రమమైన తీర్పుచెప్పటం.

చెన్నలరు చూ. చెన్ను.

చెన్నలిల్లు రూ. చెన్నాలిల్లు. వి. చెన్నగోడలుగల ఇల్లు.

చెన్నాపట్నంసోగ వి. దబరా గిన్నెలాగ ఉండే మట్టిపాత్ర.

చెన్నాపట్నండేక్కా వి. మూతి వెడల్పుగా అంచు వాలినట్లుగా అడుగు చదరంగా, పెద్దగా ఉండి రాగి అండా ఆకారంలో

నిలువుగా ఉండే మట్టి పాత్ర.

చెన్నారు చూ. చెన్ను.

చెన్నాలిల్లు రూ.చూ. చెన్నలిల్లు. వి. చెన్నగోడలు గల ఇల్లు.

చెన్నిల్లు వి. చెన్నగోడలు గల ఇల్లు.

చెన్ను వి. **1.** అందం, సౌందర్యం. కు.సం. 3.14; **2.** విధం, రీతి. కు.సం. 11.26; **3.** విలాసం. భార. భీష్మ. 2.256; **4.** శోభ, కాంతి. దశా. 1.262; **5.** మూలం మొదనుంచి మూలలకు వేసే వాసం. విణ. **1.** మనోహరమైన, అందమైన. భార. ద్రోణ. 2.338; **2.** సమాసంలో 'ఎర్రని' అనే అర్థాన్నిస్తుంది.

క. చన్ను, చెన్ను. సౌందర్యం, చక్కదనం, కాంతి, శోభ; చన్న, చెన్న. అందమైన వాడు, సుందరుడు; చన్నై, చెన్నై, చన్నగె. మనోహరమైన, అందమైన; తు. చన్న. సౌందర్యం, శోభ, చక్కని; త. చంతమ్.

చెన్నలరు అ.క్రి. ఒప్పు, ప్రసరించు. నీలా. 2.38. **చెన్నారు** అ.క్రి. ఒప్పు, అందంగా ఉండు. పారి. 4.31. **చెన్నుడు** వి. అందగాడు. **చెన్నుదఱుగు (-తఱుగు)** అ.క్రి. కాంతిహీనమగు. భార. విరా. 2.156. **చెన్నుదనము** వి. అందం, సొగసు. కాళింది. 3.39. **చెన్నువడు** అ.క్రి. శోభ కలుగు. **చెన్నుపఱుచు** స.క్రి. శోభ కలిగించు. **చెన్నుమిగులు** అ.క్రి. ఒప్పు. హరి. పూ. 5.178. **చెన్నుమీఱు** అ.క్రి. ఒప్పు. హరి. ఉ. 6.34. **చెన్నుమెఱయు** అ.క్రి. శోభిల్లు. పారి. పీఠి. 17. **చెన్నెసలారు** అ.క్రి. ఒప్పు. హరి. ఉ. 2.128.

చెన్నెసలారు చూ. చెన్ను.

చెపుడు రూ.చూ. చెప్పుడు. వి. చెప్పటం, తెలియపల్కటం.

చెప్పన్నదేశాలు రూ.చూ. చప్పన్నదేశాలు. వి.బ.వ. ఏభైఆరు దేశాలు.

చెప్పిఅంపు చూ. చెప్పు[1].

చెప్పిచూచు చూ. చెప్పు[1].

చెప్పించు చూ. చెప్పు[1].

చెప్పిపంపు చూ. చెప్పు[1].

చెప్పిపుచ్చు చూ. చెప్పు[1].

చెప్పు[1] న.క్రి. **1.** వచించు, వినిపించు. భార.ఆది. 6.58; **2.** తెలుపు, ఎరిగించు. కు.సం. 4.43; **3.** వర్ణించు, స్తుతించు. పొగడు. భార.విరా. 4.7; **4.** తిట్టు, నిందించు. భార.ద్రోణ. 2.144; **5.** గ్రంథాదుల్ని రచించు. విజ్ఞా. వ్యవ. 152; **6.** పఠించు. కాశీ. 2.22; **7.** ఆజ్ఞాపించు, నియోగించు, నిమంత్రించు. కాశీ. 4.15; **8.** ఉపదేశించు, బోధించు, పాఠం చెప్పు. శృం.నై. 4.28; **9.** నిర్వచించు, కాళ. 2.103. వి. మాట. కు.సం. 7.871.

క. చెప్పి. చెవి; త. చెప్పు(చెప్పి-). చెప్పు, సమాధానమిచ్చు, పెళ్లడిచేయు; మ. చెప్పుక. చెప్పు; కురు. కెబ్ (కెప్ప్), కెబ్నా. కోపపడు, తిట్టు, తప్పు పట్టు, ఉపన్యసించు.

చెప్పిఅంపు స.క్రి. చెప్పిపంపు. **చెప్పిచూచు** స.క్రి. **1.** చెప్పు. విక్ర. 1.129; **2.** పూను; **3.** యత్నించు. **చెప్పించు** స.క్రి. **1.** చెప్పేటట్లుచేయు. భార.శాంతి. 2.15; **2.** సిఫారసుచేయు. **చెప్పిపంపు** స.క్రి. వార్తపంపు. దశా. 2.109. **చెప్పిపుచ్చు** స.క్రి. వార్తపంపు. భార. మౌసల. 117. **చెప్పుకొను** స.క్రి. మాట్లాడుకొను, అనుకొను. **చెప్పుకోలు** వి. **1.** తెల్పుకోలు; **2.** చదువుకొనటం. **చెప్పుచేతలు** వి.బ.వ. ఒకరు (పెద్దవారు) చెప్పినట్లు, చేసినట్లు, వినటం చేయటం, విధేయత. **చెప్పుడు** రూ. చెపుడు. వి. చెప్పటం, తెలియపల్కటం. **చెప్పుడుమాట** వి. **1.** ఒకరు చెప్పినమాట, కొండెం; **2.** ఒకరు చెప్పిన ద్రోహపు మాట.

చెప్పు[2] వి. పాదరక్ష. భార.ఆను. 3.177.

క. కిప్పు, కెప్పు, చెప్పు; కెర, కిరబు, కెరపు, కెప్పు. చెప్పు, జోడు; త. చెరుప్పు; మ. చిరిప్పు; కో. కెర్ప్; తొ. కెర్ప్పు; గోం. సెప్పుమ్; కువి. సెప్పూ; పర్జీ. చెరుప్, చెర్పు; కొలా. కెర్రి; నాయ. కెర్రి.

పో.చూ. హిం. చప్పూ, చెప్పల్. మొ.

చెప్పుకాలు రూ. చెప్పుగాలు. వి. చెప్పువేసుకొన్న కాలు. బనవ. 3.72. **చెప్పుక్రిందతేలువలెనుండు** అ.క్రి. ప్రతిక్రియ చేయలేక అణగిఉండు. **చెప్పుగాలు(-కాలు)** రూ.చూ. చెప్పుకాలు. వి. చెప్పువేసుకొన్నకాలు. **చెప్పుటట్టలు** వి.బ.వ. చెప్పుల అడుగున ఉండే చర్మపుపొరలు. ఆము. 7.14. **చెప్పుమీదకుచ్చువలెఎసరుటలు** వి.బ.వ. హీనుడు పడే ఎక్కసపు పాట్లు. **చెప్పులలోనికాళ్ళు** వి.బ.వ. ఎప్పుడూ ఒకచోట నిలవని కాళ్ళు, ఎప్పుడూ తిరుగుతూ ఉండే వాళ్ళ పట్ల ఉపయోగించే పలుకుబడి. **చెప్పుల్లోకాళ్ళుపెట్టుకొను** అ.క్రి. వెంటనే తిరిగి పోవటానికి సిద్ధంగా ఉండు.

చెప్పుకూన వి. పచ్చిగా ఉండగనే పక్కలను నలపతో పైకి వంచిన కూన.

చెప్పుటట్ట రూ.చూ. చెప్పుతట్ట. వి. గోధాపది. వృక్షవిశేషం. ఎర్రనేలల్లో ఎక్కువగా మొలిచే పొదుపు మొక్క.

చెప్పుతట్ట రూ. చెప్పుటట్ట. వి. గోధాపది, వృక్షవిశేషం. ఆం. భా. 2.61. తెల్లని ఎర్రని పూలుపూసే ఒకరకం చెట్టు (Desmodium polycarpum).

చెప్పుతట్టాకు రూ.చూ. చిప్పుతట్టాకు. వి. ఒకానొక చెట్టు కాండం (Asarum europoeum cissus pedata).

<చెప్పు తట్ట+ఆకు.

చెమట రూ. చమట, చమర, చెమర, చెమ్మట. చూ. చెమురు[1]. వి. స్వేదం, ఘర్మం. కు.సం. 5.41, నిర్వ.రా. 1.59, భార. భీష్మ. 1.119.

తు. శిమ, సిమ, సిమ్మ. చలువ, తడి; తెమ్మ. దగ్గు, రొంప; త. చెమ్మల్. నీరు; కుడు. సింధార్నా. తడిఅగు.

నం. స్తిమ్. కారు; మహా. సింప(తెమ్). జల్లు.

చెమటకాయ రూ. చెమరకాయ. వి. ఎండవేడిచేత శరీరం మీద కలిగే చిన్నగుల్ల. **చెమటకోక** వి. **1.** ఒక విధమైన వేట సాధనం. సిం.ద్వా. 1.235; **2.** చెమట పాత; **3.** చేతిరుమాలు. **చెమటగొట్టు** విణ. చెమట పట్టిన వాడు. **చెమటచిత్తడి** వి. విపరీతమైన చెమట. కళా. 1.147. **చెమటదీయించుకొను** స.క్రి. ముఖక్షౌరం చేసికొను. **చెమట వెత్తురుగఁదలఁచు** స.క్రి. అతిగారాబంతో చూచు. విక్ర.

6.59. చెమటనెత్తురుగా(గ(దలచు అ.క్రి. అతిక్లేమతో చూచు. పద్మ. 9.17. చెమటనెత్తురుగా(గసేవించు స.క్రి. అతిక్లేమతో చూచు. పి.శకు. 3.77. చెమటపట్టు అ.క్రి. చెమటపోయు. చెమటపాత్ర వి. వేటగాడు డేగ వాలడానికి మణికట్టుకు కట్టుకొనేగుడ్డ. చెమటపోయు అ.క్రి. చెమటపట్టు. చెమటలుపట్టు అ.క్రి. చెమటలుపోయు. చెమటలుపోయు అ.క్రి. చెమటలు పట్టు. చెమటయున్ని వి. ఒకరకం ఉన్ని. చెమటయూడ్చిసంపాదించు స.క్రి. శ్రమపడి సంపాదించు. చెమటయోడ్చు అ.క్రి. మిక్కిలి శ్రమపడు. చెమటయోడ్చు అ.క్రి. మిక్కిలి శ్రమించు.

చెమటియావు (-ఆవు) రూ. చెమిటియావు. వి. చిత్రవర్ణం గల గోవు. ఆం.భా. 2,262.

చెమడాములు వి. మరమగ్గం ఉడతకు పైన ఉడతతోలు కొనలు బిగించిన ఇనప పుల్ల.

చెమడాలెక్క(దీయు(-తీయు) స.క్రి. చితకకొట్టు.

చెమర రూ.చూ. చెమట. వి. 1. స్వేదం; 2. శ్రమ.

చెమరకాయ రూ. చూ. చెమటకాయ. వి. చెమట పొక్కు.

చెమరించు చూ. చెమరు[1].

చెమరు[1] రూ. చెమ్మరు. వి. చెమట, స్వేదం. కు.సం. 10,79. అ.క్రి. కరగు. ప్రబంధ. 19.

క. చెమరు. కరగు, చెమటతో తడియు; తు. సిమ్మ, తెమ్మ. చలువ, తడి; త. చెమ్మల్. నీరు; కురు. సిందార్నా. తడిఅగు.

సం. సిమను, సిమ. కారు; మహా. సింప(ణెమ్). జల్లు; నే. సిమ్. తేమనేల; పో.చూ. సం. స్తిమ్. తడిఅగు.

మూ.ద.ద్రా. *చిమ్.

చెమరించు రూ. చెమ్మరించు. అ.క్రి. చెమట కలదగు. శృం.శై. 5.154. చెమరుకాయ రూ.చూ. చెమరు(గాయ. వి. చెమటకాయ. చెమరు(గాయ రూ. చెమరుకాయ. వి. చెమటకాయ. చెమరునెత్తురుగా(గ(దల(చు స.క్రి. అత్యాదరంతో చూచు. భార.శాంతి. 2.369. చెమరుచు రూ.చూ. చెమర్చు. అ.క్రి. స్విన్నమగు, చెమ్మగిల్లు. హర. 7.87. చెమరునెత్తురునగు అ.క్రి. రక్తబాంధవ్యం కలదగు. నిర్వ.రా. 5.104. చెమరు(బోతు[1] విణ. మిక్కిలి చెమటకల(వాడు). చెమరువెట్టుకొను (-పెట్టుకొను) స.క్రి. లోబర్చుకొను. చెమర్చు రూ. చమరుచు, చెమరుచు, అ.క్రి. స్విన్నమగు, చెమ్మగిల్లు. కు.సం. 5.133.

చెమరు[2] వి. ఒకజాతి కాకి. పి.శకు. 1.132.

చెమరుకాకి రూ.చూ. చెమరు(గాకి. వి. ఒకజాతి కాకి, బొంతకాకి. చెమరు(గాకి రూ. చెమరుకాకి, చెమర్కాకి, చెముడుకాకి, చెమురుకాకి. వి. ఒకజాతి కాకి. మను. 4.57. చెమరు(బోతు[2] వి. చెమరుకాకి. తపతీ. 5.15. చెమర్కాకి రూ.చూ. చెమరు(గాకి. వి. చెమరుకాకి. వేంక.తిర్య. 103.

చెమర్కాకి చూ. చెమరు[2].

చెమర్చు రూ.చూ. చెమరు[1].

చెమాయించు చూ. చెమ్మ. అ.క్రి. చెమర్చు, చెమ్మగిలు.

చెమికలు రూ. చేకులు. వి.బ.వ. నేతనేసేటప్పుడు తెగిన పోగులు అతుక్కోడానికి ఉపయోగించే గంజి పెట్టిన నూలు ముక్కలు. హంస. 2.11.

చెమికె రూ. చెముక, చేకి. వి. 1. వస్త్రం నేసిన నూలు కంటె భిన్నజాతి నూలుతో నేసిన బట్ట అంచు. పండి.చ. 5.344 పు.; 2. పన్నె సందుల్లో నుండి అవతలకు దూర్చిన పోగుల్లో అచ్చతకటానికి కోసిన కొనలు లేక పాయ.

చెమికెముడి రూ. చేకిముడి. వి. చెమికెలగుది, అచ్చులో, పన్నెగూళ్ళలో నుంచి దూర్చిన (బెంతుదారాలుగాని, బద్దె దారాలుగాని (పోగులు వెనక్కు జారకుండా పాయ (లు)గా విడదీసివేసిన చివరి ముడి. చెమికెలగుత్తి వి. అచ్చతికేటప్పుడు, కోసి తీసివేసిన బద్దె దారాలు. చెమికెలగుది వి. అచ్చులో, పన్నెగూళ్ళలో నుంచి దూర్చిన (బెంతుదారాలుగాని, బద్దెదారాలుగాని) పోగులు వెనక్కు జారకుండా పాయలు(లు)గా విడదీసి వేసిన చివరిముడి.

చెమిటికాడు రూ.చూ. చెముడుకాడు. వి. చేడుకర్ర లేదా చేడు బద్దకు చివర కట్టినదారం.

చెమిటిపలక రూ.చూ. చెముడుపలక. వి. దోనెముందర నేసినగుడ్డ ముడుచుకు పోకుండా అడ్డంగా కిందివైపు బిర్రుపెట్టే కర్ర.

చెమిటిపలుపు రూ. చెముడుపలుపు. వి. ములుకట్టుతాడు.

చెమిటిబల్ల రూ.చూ. చెముడుబల్ల. వి. దోనెముందర, నేసినగుడ్డ ముడుచుకుపోకుండా అడ్డంగా, పైవైపు బిర్రుపెట్టే పొడుగు చెక్క.

చెమిటిబొందు రూ. చూ. చెముడుబొందు. వి. చేడుకర్రలు బిగింపుకు, దారాలకు వేసే లోహపుచుట్టు.

చెమిటిములు రూ.చూ. చేడుములు. వి. నేత నేసేటప్పుడు గుడ్డను బిర్రు పెట్టడానికి, అంచు చివర గుచ్చే సన్నటి లోహపుముక్క.

చెమిటిముళ్ళగొట్టం వి. చెముడు ములు గొట్టం, చేడుముళ్ళు వేసుకొనే వెదురు గొట్టం.

చెమిటియావు రూ.చూ. చెమటియావు. వి. చిత్రవర్ణంకల గోవు.

చెముక రూ.చూ. చెమికె. వి. నేతగుడ్డ తుదిలో ఉండే విడి అంచు.

చెముకట్టు వి. అడ్డ కట్టె, పట్టుదారం చుట్టేడొలక కట్టుబడిలో ఇరుసుకు బిగించిన పొడుగాటి కొయ్యపట్టె.

చెముడు రూ. జెముడు. వి. వృక్షవిశేషం, ఒకానొక చెట్టు. సింహుండం. ఆం. భా. 2.56. (Euphorbia tirucaui). E. I. సం. 5. శా. సం. 10. క్రీ.శ. 1102.

చెముడుకన్నం వి. బట్ట అంచులో చేడుముల్లు గుచ్చినపుడు పడ్డ బెజ్జం.

చెముడుకర్ర రూ. చేడుకర్ర. వి. దోనెముందర, నేసినగుడ్డ ముడుచుకు పోకుండా, అడ్డంగా, కిందివైపు బిర్రుపెట్టేకర్ర.

చెముడుకాకి రూ.చూ. చెమరుగాకి. వి. చెమరుకాకి.

చెముడుగుది రూ. చేడుగుది. వి. చేడుకర్రకు (కొన్నిచోట్ల చేడుబద్ద) చివర కట్టిన దారం.

చెముడుతాడు రూ. చెమిటి తాడు, చేడుతాడు. వి. చేడు కర్రకు-కొన్ని చోట్ల చేడుబద్దకు-చివర కట్టిన దారం.

చెముడుతీపుతాడు వి. బొడ్డుతాడు, నేతబట్టమీద, చేడు

కర్రలను అడ్డంగా బిర్రుపెట్టే పొడుగుదారం.

చెముడుదబ్బ రూ. చేడుబద్ద. వి. దోనె ముందర, నేసిన గుడ్డ ముడుచుకు పోకుండా అడ్డంగా పైవైపు బిర్రుపెట్టే కొయ్య బద్ద.

చెముడుదారం రూ. చేడుదారం. వి. నేతబట్ట మీద, చేడు కర్రల్ని అడ్డంగా బిర్రుపెట్టే పొడుగుదారం.

చెముడుపలక రూ. చెమిటిపలక, చేడుపలక. వి. దోనెముందర నేసినగుడ్డ ముడుచుకు పోకుండా, అడ్డంగాపైవైపు బిర్రుపెట్టే పొడుగు చెక్క(లు).

చెముడుపలుపు రూ.చూ. చెమిటి పలుపు. వి. చేడుపలుపు, చేడు కర్రకు–కొన్నిచోట్ల చేడుబద్దకు–చివరకట్టిన దారం.

చెముడుపాల వి. వృక్షవిశేషం, తీక్ష్ణ తైలం.

చెముడుబల్ల రూ. చెమిటిబల్ల, చేడుబల్ల. వి. దోనె ముందర. నేసినగుడ్డ ముడుచుకు పోకుండా అడ్డంగా, పైవైపు బిర్రుపెట్టే పొడుగు చెక్క(లు).

చెముడుబొందు రూ. చెమిటిబొందు, చేడుబొందు. వి. చేడుకర్రల బిగింపుకు, దారాలకు వేసే లోహపు చుట్టు, రింగు.

చెముడుములుగొట్టం వి. చేడు ముళ్ళు వేసుకొనే వెదురు గొట్టం.

చెముడుముల్లు రూ.చూ. చేడు ముల్లు. వి. చేడుముల్లు, నేత నేసేటపుడు గుడ్డను బిర్రుపెట్టటానికి, అంచు చివర గుచ్చే సన్నటి లోహపు ముక్క.

చెమురుకాకి రూ.చూ. చెమరుగాకి. వి. చెమరు కాకి.

చెంప రూ. చెఱప. వి. **1.** పార్శ్వం, పక్క. క్రీడా. పీఠి. 65 పు.; **2.** కపోలం, చెంప. వైజ. 2.45; **3.** చెవి, స్తంభంపై అంచున, రెండువైపులా మేకు బందీ చేసిన చెక్క; **4.** చేతి మగ్గం పలక వేలాడ దియ్యటానికి ఆధారంగా ఉండే పక్కభాగం.

క. కెన్నె. చెంప; తు. కెన్ని, కెన్నె. చెంప; త. చెన్ని. తల, ఏనుగు యొక్క కణత భాగం; చెన్ని, చెన్నై. చెంప, చెక్కిలి; మ. చెన్ని, కెన్ని. కణతలు; కొన్ని. చెక్కిలి; చెన్నమ్. చెక్కిలి, దౌడ; చెప్పి. చెక్కిలి; కో. కెయ్‌న్. కపోలం; గోం. కోర్వ్, కొఱ్వ్. చెంప.

పో.చూ. సం. కేనార-. కణత, తల, చెంప.

చెంపకట్టు వి. కుంచె చెంపకు వేసిన దారపు కట్టు. **చెంపకల్లీ** వి. స్త్రీ భూషా విశేషం, చెంపసరులు. కటి. శ. 15. **చెంపకాయ** వి. చెంపదెబ్బ, లెంపకాయ. **చెంపకాయలుతిను** అ.క్రి. చెంపపెట్టుతిను. **చెంపకుచేరెడు కండ్లు** వి.బ.వ. విశాలమైన కళ్ళు. **చెంపకొప్ప** వి. చెంపకు ఒరిగేట్లుగా పెట్టిన కొప్పు. వైజ. 2.134. **చెంపగిల్లు** అ.క్రి. **1.** పక్కకు తిరుగు; **2.** పెడదారి పట్టు. **చెంపగుది** వి. పడుగు చాపేటప్పుడు, ఊడ్తె అడ్డ పట్టెనూ పడుగేరే కర్రను కలిపేతాడు. **చెంపతల** వి. మిక్కిలి సమీప ప్రదేశం, చేరువ చోటు. వేంక. పంచ. 3.164. **చెంపతాడు** వి. పడుగు చాపేటప్పుడు, ఊడ్తె అడ్డ పట్టెనూ పడుగేరు కర్రనూ కలిపేతాడు. **చెంపదబ్బ** వి. పన్నెకట్టుబడిలో, ఈనెల వరకు చివర బిగించిన పెడల్పుబద్ద. **చెంపదారం** వి. కుచ్చు తాళ్ళలో డైమను తాడుకు ఒకవైపున కట్టిన దారం. **చెంపదెబ్బ** వి. చపేటం, చెంపకాయ. **చెంపనిలుపు** వి. మరమగ్గం చట్రంలో, పక్కగా బిగించిన పొడుగుపట్టె. **చెంపపలక** వి. బొమ్మ, పత్తిరాట్నం తిప్పటానికి కుడివైపు నిలువు కొయ్యకు బిగించిన పిడి. **చెంపపెట్టు** రూ.చూ. చెంపపెట్టు. వి. చపేటం, చెంపకాయ. చంద్రాంగ. 3.27. స.క్రి. **చెంపమీదకొట్టు**. **చెంపబిల్ల** రూ.చూ. చెంపబిళ్ళ. వి. తలగడవంటి ఒరుగు దిండు. **చెంపబిళ్ళ** రూ. చెంప బిల్ల. వి. తలగడవంటి ఒరుగు దిండు, మెత్త. రాధికా. 3.40. **చెంపలగొట్టు** స.క్రి. తిరస్కరించు. **చెంపలాక** వి. కుంచెలాక, కుంచె కట్టు బడిలో, వరిబిగింపుకు, రెండు పక్కలా వేసికట్టిన వెదురు బద్ద. **చెంపలువేయు** స.క్రి. చెంపకాయలు కొట్టు, చెంపమీద కొట్టు. కువ.చ. 2.100. **చెంపలువేసికొను** అ.క్రి. పశ్చాత్తాపపడు. **చెంపవెట్టు (-పెట్టు)** రూ. చెంపపెట్టు. స.క్రి. చెంపమీద కొట్టు. కాశీ. 5.130. వి. చెంపకాయ. **చెంపశుద్ధిచేయు** స.క్రి. చెంపదెబ్బ వేయు. **చెంపసరాలు** రూ. చెంపసరులు. వి.బ.వ. స్త్రీల కర్ణాభరణ విశేషాలు, చెంపకల్లీలు. **చెంపసరులు** రూ.చూ. చెంపసరాలు. వి.బ.వ. స్త్రీల ఆభరణ విశేషం, చెంప కల్లీలు. **చెంపసీల** వి. పలకసీల, చేతిమగ్గం పలకనూ గుండునూ కలిపి బిగించిన కొయ్య.

చెంబం వి. రంగు కొలుచుకొనే చిన్నపాత్ర.

చెంబట్టు చూ. చెక్.

చెంబడి వి. పల్లెవాడు. ప్రబంధ. 217.

చెంబడిపల్లె వి. పెస్తపల్లె, గూడెం. **చెంబడివాడు** వి. **1.** పల్లెవాడు; **2.** నావికుడు.

చెంబిదుత్త చూ. చెంబు.

చెంబీదుత్త చూ. చెంబు.

చెంబు రూ. చెమ్మ. వి. **1.** రాగి మొ. వాటితో చేసిన చిన్న మూతిగల పాత్రవిశేషం. హర. 3.94; **2.** స్వల్పపాత్ర. శ్రీ. శృం. 31.

క. చంబు, చెంబు, చొంబు. రాగి లేక గాజుతో చేసిన పాత్ర; కొడ. చెంబి. రాగి లోహపు పాత్ర; తు. చెంబు. ఇత్తడి, రాగి, చిన్న రాగి లేక ఇత్తడి పాత్ర; త. చెంబు. రాగి, బంగారం, లోహపు పాత్ర; తంపిక్రై. ఒకరకమైన చిన్న నీటి కుండ; మ. చెమ్బ, చెమ్పు. రాగి, రాగిపాత్ర; తొ. డెబ్. రాగి; కొబ్. చిన్నఇత్తడి పాత్ర; కొండ. కెబ్రై, కెబ్-గిండి. చిన్నగొట్టంగల మంచినీళ్ళు తాగే లోహపుపాత్ర;

పో.చూ. నం. ఝల్ప-. తామ్రం; ప్రా. తంబ-. రాగి; మరా. చబూ. కూజా.

చెంబిదుత్త రూ. చెంబీదుత్త. వి. చేదదుత్త, నూతినుండి నీళ్ళు తోడడానికి వాడే చిన్నమూతిగల మట్టిపాత్ర. **చెంబీదుత్త** రూ.చూ. చెంబిదుత్త. వి. చూడ్డానికి అందంగా పాలటికలాగ ఉండేమట్టిపాత్ర. **చెంబుగడ్డ** వి. పెద్దనీరుల్లి. **చెంబుగూడు** వి. గుండ్రంగాఉండే గూడు. **చెంబుతల** వి. చెంబువలె నున్ననైనతల, బట్టతల. ఆము. 6.19. **చెంబుపట్టుకొనివెళ్ళు** అ.క్రి. దొడ్డికివెళ్ళు, మలవిసర్జనకువెళ్ళు. **చెంబు**

బుగిడి వి. గుండ్రటిమొగ్గమాదిరిగా నేసినడిజైను. చెంబు ముంత రూ. చెమ్ముంత. వి. గుండుచెంబులాగ ఉండే మట్టిపాత్ర. చెంబులోధనము వి. కొంగుబంగారం. చెంబుల్లి వి. పెద్దసైజు నీరుల్లి.

చెంబేలిపూవు వి. అంచులో, చెంబేలీ (జాజిపువ్వు మాదిరిది) పువ్వునమూనాలో నేసినవస్త్రం.

హిం. ఉ. చమేలీ. జాజిపువ్వు.

< ఉ. చమేలీ + పూవు.

చెమ్మ వి. 1. తడి. ఆర్ద్రత, తేట. రం.రా. బాల. 77పు. 26 పం. ; 2. చెమ్మచెట్టుతీగ. విణ. తడిసిన, ఆర్ద్రమైన. ఆము. 1.61.

క. చెమరు. కరుగు. తడిఅగు ; తు. శిమ. తడి, తేమ; త. చెమ్మళ్. నీరు ; సిమ్మ. చల్లని ; కురు. సింధార్నా. తడిఅగు.

చెమ్మకాయ వి. పదిపదిహేను అంగుళాల పొడవున బద్దగాఉండే కాయలు గుత్తులు గుత్తులు కాసే ఒకరకం మొక్క (Canavalia sp.). చెమ్మగించు స.క్రి. చెమ్మగిల్లజేయు, తడుపు. వేంక. పంచ. 1.103. చెమ్మగిలు రూ.చూ. చెమ్మగిల్లు. అ.క్రి. తడిగలదగు, చెమటపోయు. ఉ.రా. 6.92. చెమ్మగిల్లు రూ. చెమ్మగిలు. అ.క్రి. తడిగలదగు, ఆర్ద్రమగు, చెమటపోయు. మను. 1.50. చెమ్మటిలు రూ.చూ. చెమ్మటిల్లు. అ.క్రి. చెమర్చు. చెమ్మటిల్లు రూ. చెమ్మటిలు. అ.క్రి. చెమర్చు. చెమ్మభూమి వి. చిత్తడినేల, బురదనేల. చెమ్మయురుకు (-ఉరుకు) రూ. చూ. చెమ్మయుఱుకు. అ.క్రి. చెమ్మగిల్లు. చెమ్మయుఱుకు (-ఉఱుకు) రూ. చెమ్మయురుకు. అ.క్రి. చెమ్మగిల్లు. మను. 3.18.

చెమ్మచెక్క వి. బాలికాక్రీడావిశేషం.

చెమ్మచెక్కలు వి.బ.వ. బాలికలు చప్పట్లుకొడుతూ ఆడే ఆట.

చెమ్మట రూ.చూ. చెమట. వి. స్వేదం. ఉ.రా. 6.65.

చెమ్మరించు చూ. చెమ్మరు.

చెమ్మరు రూ.చూ. చెమరు. అ.క్రి. చెమటకలదగు, తడికలదగు.

చెమ్మగిల్లు.

చెమ్మరించు రూ.చూ. చెమరించు. అ.క్రి. చెమటకలదగు, తడికలదగు, చెమ్మగిల్లు. నమీర. 2.88.

చెమ్మిలిపాము వి. పాములాగఉండే ఒకచేప (Gymnotus catenatus).

చెమ్ము రూ.చూ. చెంబు. వి. చిన్నలోహపాత్ర.

చెమ్ముంత రూ.చూ. చెంబుముంత. వి. గుండుచెంబు లాగ ఉండే మట్టిపాత్ర.

చెమ్ముకట్టు వి. చెంపలాడు, పడుగుచాపేటపుడు, ఓడ్డెఅడ్డ పట్టెనూ పడంగు కర్రనూ కలిపేతాడు.

చెమ్మె రూ.చూ. చిమ్మె. వి. దేవాలయాల్లో, దీపంముట్టించ డానికి ఎత్తుగా మట్టితో చేసినదిమ్మె.

చెయి[1] రూ.చూ. చే. వి. 1. హస్తం. భార. ఉద్యో. 3.19 ; 2. సామర్థ్యం. పార్వ. 6.70 ; 3. తొండం. అచ్చ.రా. యు. 362, వేంక. ఆం. 91 ; 4. రెండుమూరల కొలది ; 5. బలం, దిటవు ; 6. గలీత, తలుపులు మొ. వాటిని లాగి తెరవటానికి ఉపయోగపడే పరికరం.

క. కై, కెయి, గెయి. చేయి ; తు. కై ; త. కై, చెయ్. చేయి ; మ. కై.

చెయికావలి వి. చేదోడు, సాయం, సమయానికిపనికి వచ్చేది. చెయికుంచె వి. చేతికుంచె, పడుగుదువ్వే ఒకరకం కుంచె. చెయికొయ్య వి. మగ్గంమీద నేత బిర్రుపెట్టటానికి, మోకుకట్టేకొయ్య. చెయికోలు వి. 1. కుడిపక్క ; 2. పెలుపలిభాగం. చెయిగరచు (-కరచు) ఆ.క్రి. నష్టంవచ్చు. చెయిగాచు (-కాచు) అ.క్రి. అభయ మిచ్చు, సాయపడు. వర.రా. బాల. పు. 96 పం. 10. చెయిగుంజ వి. మగ్గంమీదనేతబిర్రుపెట్టటానికి, మోకుకట్టే కొయ్య. చెయిగూటం వి. చేతిగూటం, మగ్గంమీదనేత బిర్రుపెట్టటానికి మోకుకట్టేకొయ్య. చెయిచాచు రూ.చూ. చేయిచాచు. స.క్రి. ఏదైనా తీసుకోడానికి చేతినిచాచు, యాచించు. నుద. 5.156. చెయిచేసికొను స.క్రి. కొట్టు. పర.రా.యు. పు. 40 పం. 12. అ.క్రి. స్వయంగాపనికిదిగు. చెయితొట్టి వి. బిందెడు నీళ్ళుపట్టే చిన్నతొట్టి. చెయిదంతె వి. పైరులో కలుపుపోవడానికి వాడే ఒంటిపలుగుపరికరం. చెయిదప్పిపోవు (-తప్పిపోవు) అ.క్రి. చెయిజారిపోవు. చెయిదాటు అ.క్రి. వశంతప్పు, చెయి మారు. చెయిపట్టు స.క్రి. 1. కాపాడు ; 2. పెండ్లాడు. చెయి పట్టుగాపట్టియిచ్చు (-ఇచ్చు) స.క్రి. పట్టించిఇచ్చు. చెయిపట్టుగోడ రూ. చెయ్యిపట్టుగోడ. చేపట్టుగోడ. వి. మిద్దెపై అంచులదగ్గర, బట్టీమసిలి పక్కన, కట్టేపల్చనిపొట్టిగోడ. చెయిపలక వి. చేతిమగ్గంపన్నెబిగించిన పైచెక్క. చెయిపిడి వి. దూదిఏకేటప్పుడు కమానునరం కొట్టేకొయ్యబడితె, ఓడ్డెను నిలబెట్టితాడుతో బిగించటానికి నేలలో పాతినగూటం. చెయిపిడిగోడ వి. మిద్దెపై అంచుల దగ్గర, బట్టీమళలపక్కన, కట్టేపల్చని పొట్టిగోడ. చెయిబిరుసు వి. ఒకతెగబాణనంచు. చెయిమల వి. పత్తిరాట్నం తిప్ప టానికి కుడిపైపు నిలువుకొయ్యకు బిగించిన పిడి. చెయిమించు అ.క్రి. 1. అధికుడగు. చిత్ర.భా. 2.107 ; 2. చెయిదాటి పోవు. స.క్రి. కొట్టు. చెయిమీఱు స.క్రి. చేతితోకొట్టు. తాళ్ల. శృం.శ. 103 ; అ.క్రి. 1. చేతికిఅందకుండాపోవు. వశందాటిపోవు ; 2. గొప్పవాడగు. చెయిముద్ద వి. పంటెకు నూలుచుట్టేటప్పుడు పంటెకామకు ఊనికగా పెట్టేకొయ్య. చెయిమెలకువ వి. కత్తెరపట్టుపట్టినతర్వాత లోపలఒకచెయ్యి, పెలుపల ఒకచెయ్యి పెట్టి లావురావాల్సినచోట లావు, నన్నంరావాల్సినచోట నన్నం వచ్చేటట్లు అతిజాగర్తగా వాటను సారెపైతయారు చేసేనేర్పు. చెయిమేకు వి. మగ్గం మీద నేతబిర్రుపెట్టటానికి, మోకుకట్టేకొయ్య. చెయివాటు వి. దొంగతనం. చెయివేసియవహసించు (-అపహసించు) స.క్రి. చేతులు తట్టిపరిహాసంచేయు. ఉ.హరి. 4.161.

చెయి[2] రూ. చెయ్యి[2], చెవి[2], చేయి[2]. వి. తాళపుచెవి.

< పో. శావి. తాళంచెయ్యి.

చెయిదము రూ.చూ. చెయిది. వి. పని, కృత్యం. భార.శాంతి. 2.406.

చెయిది రూ. చెయిదము, చెయ్దము, చెయ్డు. చూ. చేయు. వి.

కృత్యం, పని. భార.ఆరణ్య. 1.139.

త. చెయితి.

చెయినంచు చూ. చెయిను.

చెయిను వి. 1. ఇరుసు సులువుగా తిరగటానికి బాల్ బేరింగుల్లో ఉండే గొలుసు; 2. ఊడ్డె అడ్డపట్టెకుగాని, నరిగుంజకుగాని బిగించిన ఇనపపనిముట్టు; 3. వరుసపరంపర, కట్టు, బంధం.

ఇం. *Chain*. గొలుసు.

< ఇం. Chain.

చెయినంచు వి. గొలుసు మాదిరిగా డిజైను పడేట్టు నేసిన అంచు. < చెయిను + అంచు. చెయినుడాబీ వి. ఒకరకం డాబీ, సన్నబద్దలగొలుసు దిండుకు తగిలించింది. చెయిను బద్ద వి. డాబీగొలుసుకు అడ్డంగా బిగించిన సన్నలద్ద. చెయినులాక వి. డాబీగొలుసుకు అడ్డంగా బిగించిన సన్నబద్ద.

చెయిరు వి. 1. కుర్చీ; 2. అధికారపీఠం.

ఇం. *Chair*. కుర్చీ.

< ఇం. Chair.

చెయువు రూ.చూ. చెయ్వు. వి. కార్యం, పని. భాగ. 10, పూ. 195.

చెయువులసాకిరి రూ. చైవులసాకిరి. వి. కర్మసాక్షి, సూర్యుడు. అచ్చ.రా. యు. 273.

చెర్యము రూ.చూ. చెయిది. వి. పని, కృత్యం. హరి.పూ. 9.55.

చెర్యి రూ.చూ. చెయిది. వి. కృత్యం, పని. భార.ఆది. 7.213.

చెయ్యద్దుడుకుండ చూ. చెయ్యి[1].

చెయ్యా(గు చూ. చెయ్యి[1].

చెయ్యా(చు చూ. చెయ్యి[1].

చెయ్యాడించు చూ. చెయ్యి[1].

చెయ్యాడు చూ. చెయ్యి[1].

చెయ్యి[1] రూ.చూ. చేయి. వి. 1. హస్తం, చేయి. రం.రా. కిష్కిం. 220 వ.; 2. తొండం. అచ్చ.రా. బాల. 195; 3. సారెపలకను చుట్టూ కలుపుతూ బిగించే కొయ్యముక్క; 4. పత్తిరాట్నం తిప్పటానికి కుడివైపు నిలువు కొయ్యకు బిగించిన పిడి; 5. ఎత్తును కాని లోతును కాని చెప్పే పరిమాణం.

చెయ్యద్దుడుకుండ వి. సంగటి ముద్దలు చేసేటపుడు నీళ్ళద్దుకోడానికి, చేతులు కడుక్కోడానికి వాడే వెడల్పు మూతిగల చిన్న మట్టిపాత్ర. చెయ్యా(గు స. క్రి. అడ్డగించు. < చెయ్యి[1] + ఆ(గు. చెయ్యా(చు స. క్రి. అడ్డగించు. < చెయ్యి[1] + ఆ(చు. చెయ్యాడించు స. క్రి. కొట్టు. చెయ్యాడు అ. క్రి. రెండు మూరల కొలది అగు. < చెయ్యి[1] + ఆడు. చెయ్యికర్ర వి. పత్తిరాట్నం తిప్పటానికి కుడివైపు నిలువు కొయ్యకు బిగించిన పిడి. చెయ్యికాల్చుకొను స. క్రి. సొంతంగా వంట చేసుకొను. చెయ్యిగలమెకము (-కలమొకము) వి. ఏనుగు. అచ్చ.రా.బాల. 195. వ్యా. తొండంకల జంతువు. చెయ్యిచూచు స. క్రి. హస్తరేఖల్ని పరీక్షించి భవిష్యత్తు చెప్పు. చెయ్యిచ్చు అ. క్రి. సాయపడు; స. క్రి. మోసగించు. చెయ్యితడిచేయు స. క్రి. లంచమిచ్చు. చెయ్యితిరుగు అ. క్రి. అనుభవం గడించు, ఆరితేరు. చెయ్యిదిమ్మెస వి. చిన్నదిమ్మెస, పని వాళ్ళు కూర్చొని వాడే దిమ్మిన. చెయ్యిపట్టుగోడ రూ.చూ. చెయిపట్టుగోడ. వి. చేపట్టుగోడ, మిద్దెపై అంచుల దగ్గర, బట్టీమసిలి పక్కన కట్టే పల్చనిగోడ. చెయ్యిపార రూ. చేపార. వి. కూర్చుని పని చెయ్యడానికి పనికి వచ్చే చిన్న పార. చెయ్యిపిడి వి. ఇటికచ్చును పట్టుకోడానికి పెట్టిన హొట్టికామ. చెయ్యిపుల్ల వి. పత్తిరాట్నం తిప్పేపిడికి బిగించిన పుల్ల. చెయ్యిబాన వి. చాకళ్ళు బట్టలు పిండడానికి వాడే మట్టిపాత్ర. చెయ్యిమన్ను రూ. చేమన్ను వి. చేమన్ను. చేత్తో పూతపెట్టే మన్ను. చెయ్యివిప్పకొలుపు వి. నమస్కారం. చెయ్యియూరికేలేకుండు అ.క్రి. ఏదో పనిచేస్తూ ఉండు. చెయ్యివిదిలించు స.క్రి. ఏదో కొంతపెట్టు. చెయ్యీడు వి. రెండుమూరలున్న బట్ట. < చెయ్యి[1] + ఈడు. చెయ్యూ(త వి. 1. హస్తావలంబం; 2. సహాయం. < చెయ్యి[1] + ఊ(త. చెయ్యూ(దికొను అ.క్రి. చెయ్యిచ్చు, తోడ్పడు. < చెయ్యి[1] + ఊ(దికొను. చెయ్యెత్తిచూపు స.క్రి. తప్పుపట్టు. వర.రా. యు. పు. 249. పం. 16. < చెయ్యి[1] + ఎత్తి చూపు. చెయ్యెత్తుపాడవు వి. నిలువెత్తుపొడవు. < చెయ్యి[1] + ఎత్తు పొడవు. చెయ్యొగ్గు స.క్రి. అంజలించు, ప్రార్థించు. తాళ్ల. సం. 10.2. < చెయ్యి[1] + ఒగ్గు.

చెయ్యి[2] రూ.చూ. చెయి[2]. వి. తాళపుచెవి.

చెయ్యీడు చూ. చెయ్యి[1].

చెయ్యూ(త చూ. చెయ్యి[1].

చెయ్యూ(దికొను చూ. చెయ్యి[1].

చెయ్యెత్తిచూపు చూ. చెయ్యి[1].

చెయ్యెత్తుపాడవు చూ. చెయ్యి[1].

చెయ్యొగ్గు చూ. చెయ్యి[1].

చెయ్వు రూ. చెయువు, చైవు. చూ. చేయు. వి. 1. కార్యం, పని, విలాస చేష్ట. భార.ఆది. 8.21; 2. నియోగం. ద. హిం.శా.సంపు. 5. శా.సం. 100.

చెయ్వులు వి.బ.వ. విలాస చేష్టలు. భార.ఆది. 5.176, కు.సం. 8.100.

చెర[1] వి. 1. శీఘ్రత; 2. శీఘ్రంగా వెళ్ళటంలో అయ్యే ధ్వనికి అనుకరణం; 3. కోపాదులలో అయ్యే ధ్వనికి అనుకరణం. క్రి.విణ.ద్రు. శీఘ్రంగా.

చెరచెర రూ.చూ. చెచ్చెర. క్రి.విణ.ద్రు. 1. శీఘ్రంగా ఆం.భా. 1.65; 2. కోపం; 3. వికారం; 4. చురుకు.

చెర[2] రూ.చూ. చెఱ. వి. 1. కష్టం; 2. ఖైదు.

చెరకపంటె వి. దబ్బా ఆకారంలో ఉండే ఒకరకం కొయ్య బద్దల పంటె.

చెరకా వి. నూలు వడికే రాట్నం వంటి కొయ్యయంత్రం.

హిం. చర్‌ఖా. నీళ్ళు మొ. తోడే సాధనం, రాట్నం; మరా. చరక. చెరుకుగానుగు, యంత్రం; పార. చర్‌ఖ. రాట్నం.

< హిం. చర్‌ఖా.

చెరకు రూ.చూ. చెఱకు. వి. ఇక్షువు, తియ్యని రసం కలిగిన ఒకరకం పంట. పల్నా. 111 (Saccharum officinarum).

చెరకులపందెము రూ. చెఱకుల పందెము. వి. చెరకు గడల్ని నరకటంలో ప్రాపీణ్యం చూపుతూ వేసుకొనే పందెం. పల్నా. 38. చెరకుసోగ వి. చెరకుఆకు.

చెరగడం వి. ఎర్రని పూలుపూసే ఒక పొద (Indigofera enneaphylla).

చెరగతుకు చూ. చెరగు.

చెరగు రూ.చూ. చెఱఁగు. వి. 1. చీర చివరిభాగం; 2. మోకుతాడు.

చెరగతుకు వి. అచ్చతికేటప్పుడు, కొంగు బద్దెపోగులకు పడుగు పోగులు అతుకు. చెరగుకడ్డి వి. నులిగె, నేసిన గొంగడి బిగింపు కోసం ఉన్ని మగ్గం దోనెగాడిలో పెట్టిన కర్ర. చెరగుచీర వి. మూరెడు పొడుగు పట్టుకొంగు, పట్టంచుల్లో జరీ చేమంతి పువ్వులూ జరీకడ్డి పడేట్టు నేసిన చీర. చెరగుచేయు స.క్రి. ముందు నేతనేయు. చెరగుదూలు వి. చీర చెరగులో డిజైన్లు నెయ్యటానికి చేతిమగ్గం పడుగు మీద, పంతెన మాదిరిగా కట్టిన లావుదారాల సమూహం. చెరగునేత వి. చీర మొదటగాని, చివరగాని మూరెడు పొడుగు నేసిన నేత. చెరగుమాయు రూ.చూ. చెఱఁగు మాయు. అ.క్రి. స్త్రీలు బహిష్టగు. చెరగుమొద్దు వి. చెరగు నేతకు వాడే దారాలు చుట్టే కొయ్యపట్టె.

చెరగొట్టు చూ. చెర్లుగొట్టు. వి. మారిన రూపం.

చెరంగ వి. ఒకరకం చెట్టు (Dioscorea wallichii).

చెరఁగు రూ.చూ. చెఱఁగు. వి. 1. దిక్కు, పైపు, భాగం; 2. వస్త్రం యొక్క కొంగు; 3. అంచు, అంతం, కొన; 4. వస్త్రం, వస్త్రభేదం.

చెరఁగునముడివేసికొను స.క్రి. వశవర్తిగా చేసుకొను. చెరఁగుమాయు రూ.చూ. చెఱఁగుమాయు. అ.క్రి. కొంగు మాయు, ముట్టగు. చెరఁగుమూయు చూ. చెఱఁగుమాయు. అ.క్రి. ముట్టగు.

చెరణాకోల రూ. చెర్ణకోల, చెర్నాకోల. వి. 1. చుబుకుకట్టిన కర్ర, కొరడా; 2. కాడికి కట్టిన ఎద్దుల్ని తోలే కర్ర.

హిం. చెర్ నా. పశువుల్ని అదలించటం.

చెరప రూ. చెఱప. వి. చెక్కిలి, చెంప.

క. కెన్నె. కణత, చెక్కిలి పై భాగం; కెక్కె. చెక్కిలి; కెందార. కణతలు; కొడ. కెయ్ఎబ్. కణత; తు. కెన్ని, కెన్నె. చెక్కిలి; కెప్పె, కెబ్బు. చెక్కిలి, కణత, చెక్కిలి వావు; గెబ్బు. కణతలు; త. చెన్ని. తల, ఏనుగు కణత; చెన్ని, చెన్నై. చెక్కిలి; మ. చెన్ని, కెన్ని. కణత; కొన్ని. చెక్కిలి; కో. కెయ్ఎబ్. చెక్కిలి; గోం. కోర్వి, కోఱ్వి. చెక్కిలి;

పో.చూ. సం. కేనార-. చెంప, కణత.

చెరపంజాట రూ.చూ. చెఱపనచేట. విణ. 1. నాశకుడైన; 2. నాశకురాలైన. వి. తుంటరి, జాల్ముడు.

చెరపఁజాట రూ.చూ. చెఱపనచేట. వి. జాల్ముడు, తుంటరి.

చెరపనచేట రూ.చూ. చెఱపనచేట. వి. వెధవ, తుంటరి. కుక్కు. 40.

చెరపనాబత్తుడు వి. ప్రతికార్యం చెడగొట్టేవాడు.

చెరమ రూ. చెఱమ. వి. ముక్కుపుటం, నాసాపుటం. ఖాస్క. రా.యు. 861.

చెరమివేయు రూ.చూ. చెఱమివేయు. స.క్రి. 1. నరకు, తునుము; 2. తరిమివేయు.

చెరలాట చూ. చెరలు.

చెరలాటము చూ. చెరలు.

చెరలాటలాడు చూ. చెరలు

చెరలాడు చూ. చెరలు.

చెరలు రూ. చరలు. చెఱలు. అ.క్రి. ఉత్సహించు. బసవ. 7.40. పం. వి. ఉత్సాహం.

క. కెరళ్. కోపించు. అరచు, కేకలుపెట్టు, ఏడ్చు; తు. కెర్లె. శబ్దం, ధ్వని; త. చిరఱ్ఱు(చిరఱ్ఱు). అరచు, గట్టిగా పిలచు, అధికంగా కోపించు.

<మూ.ద.ద్రా. *కెర్-అల్. <కేర్-అల్.

చెరలాట రూ.చూ. చర్లాటము. వి. 1. అధిక క్రీడ. ప్రబు. 4.131 వ. 7 పం.; 2. సరసం. చెరలాటము రూ.చూ. చర్లాటము. వి. చెరలాడటం, అధికక్రీడ. రాఘవ. 2.6. చెరలాటలాడు అ.క్రి. చెరలాడు, సరసమాడు. చెరలాడు రూ. చరలాడు, చెర్లాడు, చెఱలాడు, చెల్లాడు. అ.క్రి. 1. అధికంగా క్రీడించు, సంచరించు, తిరుగు. కు.సం. 12.142; 2. వ్యాపించు. శృం.నై. 4.140; 3. సరసమాడు. రుక్మా. 3.104; 4. వేడుకతో ఆడుకొను, అలముకొను; 5. జీరాడు. చెరలుకొట్టు అ.క్రి. 1. ఉత్సాహం చూపు. శ్రీరం.మా. 2.295; 2. ఉబ్బు. చెరలుగొట్టు రూ. చూ. చెర్లుగొట్టు. వి. మారిన రూపం. చెరలువెట్టికొను (-పెట్టికొను) స.క్రి. లోబరుచుకొను. చెరలువొడుచు (-పొడుచు) అ.క్రి. ఉత్సాహం చూపు. భార.విరా. 4.265.

చెరవ రూ. చెరవము, చెరివె, చెర్వ, చెర్వము, చెర్వి, చెర్వె. వి. 1. గుండ్రని లండాలాగ నీళ్ళు కాచడానికి వాడే మట్టి పాత్ర. సారంగ. 2.249; 2. పెదల్పు మూతిగల రాగి మొ. వాటితో చేసిన పాత్ర. ఆం.భా. 2.245.

సం. శరావ-, శరావక-. పళ్ళెం, పాత్ర; సరక-. నీళ్ళుతాగే పాత్ర; ప్రా. సరావ-. పాత్రవిశేషం; అ.మా. సరగు, సరావ. మట్టిపాత్ర.

క. చరవిగె, చరివిగె, చర్విగె, చవరిగె. జలపాత్ర; త. చరాకై. లోహపాత్ర; చరువమ్. పెదల్పు మూతిగల పాత్ర; కుఇ. సారె. పెద్ద మట్టికుండ.

<ప్రా. సరావ-.

చెరవదలు అ.క్రి. 1. పచ్చిక బీడు మొదలగువాటిలో, సొంత పశువులు మేసిన తర్వాత ఇతరులవాటికి వదలివేయు; 2. పీడ వదలించుకొను.

చెరవము రూ.చూ. చెరవ. వి. పెదల్పు మూతిగల రాగి మొ. పాత్ర, ఇత్తడిబిందె. ఆం.భా. 2.245.

చెరవుకండె వి. చీరచెరగు నెయ్యటానికి వాడే దారపుకండె.

చెరవుకోడి వి. నీటికోడి. హంస. 3.12.

చెరవువెట్టు (-పెట్టు) స.క్రి. బలిచేయు, నరకు.

చెరవెట్టుకొను (-పెట్టుకొను) చూ. చెఱ. స.క్రి. చెరపెట్టు.

చెరాయి వి. పుంత, పోరంబోకు.

హిం. బేరాఈ. సేవ, దాసత్వం.

చెరి[1] రూ. చెఱి[2]. వి. **1.** వస్తం, వస్త్రం. మట్టి, కర్ర, రత్నాలు మొ. వాటితో చేసే శిల్పం. ఆం.భా. 2.296 ; **2.** చిత్ర లేఖనాదికం.

చెరి[2] రూ.చూ. చెఱు. అవ్య. ఒక్కొక్కదానికి, పరస్పరం.

చెరికచ్చినేత వి. చల్నేత, పేకపోగులు కలవకుండా విడి విడిగా కనిపించేటట్లు నేసిన నేత. **చెరికొంగునేత** వి. బద్దె తట్టిన తరువాత నేసిన నేత.

చెరికి వి. ధూర్తుడు, తుంటరి. ఆం.భా. 3.7.

చెరిగిపారవేయు చూ. చెరుగు[1]. రూ. చెలిగిపారవేయు. స.క్రి. **1.** ఇతరుల దోషాల్ని చెరుకు ; **2.** పాండిత్యం చూపు ; **3.** నరుకు.

చెరిగొట్టు వి. మోటెద్దులను మోటబారిపై వెనక్కు నడువు, వెనక కపిల.

చెరియించు అ.క్రి. చరించు, నడయాడు.

నం. చర్. నడచు.

<నం. చర్ + -ఇంచు[3].

చెరివి రూ.చూ. సెలవి. వి. **1.** పెదవి మూల, సెలవు ; **2.** చెలివి, నాల్కపై వచ్చిన వ్యాధి (పుండు).

చెరివె రూ.చూ. చెరవ. వి. చెరవం, బండె.

చెరివెలు వి ఒకరకం పొద లేదా మొక్క (Oldenlandia umbellata).

చెరుకాకంచు వి. చిగురు వదలకుండా, అంతా జరిపెట్టి నేసిన అంచు.

చెరుకు రూ.చూ. చెఱకు. వి. వాణిజ్యపు పంటగా పెంచబడే తృణ విశేషం.

చెరుకుమోకు వి. బండిపైన ఎత్తుగా వేసిన గడ్డి మొదలగు వాటిని లాగి, బిగించే లావుపాటి పొడవు మోకు, చెరగు, పెద్ద తాడు, మోకుతాడు. **చెరుగ్గొట్టం** వి. గానుగుపొయ్యికి బెల్లం పాకం చేసేటప్పుడు పెనంవెనుక పొగ పోవటానికి పెట్టే మట్టిగొట్టం.

చెరుగు[1] స.క్రి. **1.** (బియ్యం మొ. వాటిని) చేటతో బాగుచేయు. శుక. 2.208 ; **2.** నరుకు.

క. కేఱు. చెరుగు ; మ. చెఱుక. చెరగు, విసరు, బియ్యం మొ. చెరగు ; తొ. కోర్(కోరై). చెరగు ; కొండ. కెర్, కెరి. కిందకి మీదకి ; గోం. సేటీ. చెరగు ; కుఇ. సేసి. చెరగు ; కువి. కోర్(కోరై). చెరగు ; పర్జి. కెడ్. చెరగు ; కేతి, కేటి. చేట ; కొలా. కేడ్(కిట్). చెరగు ; కేడ్, కేట్టు. కిందకి, మీదకి చెరగు ; కేట్. చేట ; గ. కేయ్. చెరగు ; ఒల్లా. కేయ్. చెరగు ; కురు. కేఁస్నా (కిస్యన్). కిందికి మీదకి చెరగు ; కేఱెర్. చేట ; మాల్తో. కేసె. చెరగు ; కెతు. చేట.

<మూ.ద.ద్రా. *కెత్త్.

చెరుగు[2] వి. **1.** చేలో ఒకమూల ; **2.** నాగలి మోకు చివర వేసే ముడి ; **3.** బండపైన ఎత్తుగా వేసిన గడ్డి మొ. వాటిని లాగి బిగించే లావుపాటి పొడవు మోకు.

చెరుగుబిళ్ళ వి. తోవను నులువుగా బిగించటానికి బిగు తాడుకు వేసిన చెక్కబిళ్ళ.

చెరుగు[3] అ.క్రి. మాసిపోవు.

చెరుగ్గొట్టం చూ. చెరుకు.

చెరుఁగు రూ.చూ. చెఱఁగు. వి. చీర చివరి భాగం.

చెరుచు రూ.చూ. చెఱుచు. స.క్రి. పోగొట్టు.

చెరుపు వి. ఆభరణ విశేషం.

చెరుమ వి. చెక్కటం, చెరువు, దోషము.

చెరువు[1] స.క్రి. **1.** గుచ్చు, నాటు, పొడుచు. భార.భీష్మ. 3.108 ; **2.** పువ్వులు మొ. సంఘటించు, తురుము. హరి. ఉ. 3.16 ; **3.** నవరించు. సిం.ద్వా. 1.235. వి. దోషము, సందుల్లో దోపే ఆకులు మొ. పదార్థం. ఉ.హరి. 5.236.

క. సెర్చు, సెక్కు. దోపు, లోపలికి దూర్చు ; తు. చచ్చుని. గుచ్చు, దూర్చు ; త. సెరుక్కక, చెరుకు(-చెరుకి). దోపు, దూర్చు ; చొరకు, చెరుము, చొరకు. ముఱుకు, కొచ్చు కొనిపోవు, దూర్చు, దోపు, పెట్టు ; చొరుప్ర. కోశం, కత్తి మొ. వాని ఒఱ ; మ. చెరుతుక. దోపు ; తెరుక్కుక. లోనికి దోపు ; చొరుకక. దోపు ; తొ. తెగ్(-తెగై-). నడుముకు వేసే బట్టను కలుపు ; గ. (ఏ.వ.). చిల్ట్. దూర్చు (జడలో పూలు తురిమినట్లు) ; కురు. ఖెర్న్నా, ఖిర్యాస్. దూర్చు ; మాల్తో. కెరె. లోనికి దూర్చు.

చెరువు[2] రూ.చూ. చెఱువు. వి. **1.** తటాకం, కొలను. రాఘవ. 2.6 ; **2.** మూడు వైపులా ఎత్తుగా కట్టఉండి నాలుగోవైపు నీళ్ళురావటానికి దారి ఉన్న జలాశయం.

చెరువుకట్ట వి. చెరువుచుట్టూఉన్న గట్టు. **చెరువుకాకి** వి. ఒకరకం కాకి. **చెరువుకాలవ** వి. చెరువులోనికి నీళ్ళుతెచ్చే కాలవ, చెరువునుండి పంటపొలాలకు పెట్టే కాలవ. **చెరువు కాల్వపనిముఖాలు** వి.బ.వ. చెరువునుంచి తవ్వబడ్డ పంట కాలవల మరమ్మత్తులు. నెల్లూరి శాసనాలు క్రీ.శ. 1638. **చెరువుకివెళ్ళు** అ.క్రి. మలవిసర్జనకు వెళ్ళు, నీళ్ళ చాయ బోవు, చెంబట్టుకుపోవు. **చెరువుకొమ్ము** వి. చెరువులో ఎక్కువైన నీళ్ళు పొర్లిపోవటానికి కట్టకు పల్లంగాఉన్న చివర ఏర్పరచిన మార్గం. **చెరువుకోడి** వి. నీటికోడి. హంస. 3.12. **చెరువుగంగమ్మ** వి. వానకోసం జరిపే జాతర. **చెరువుగట్టు** వి. చెరువుచుట్టూ ఉన్న గట్టు. **చెరువుగర్భం** వి. నీళ్ళు నిలిచే చెరువు లోపలిభాగం. **చెరువుతొట్టి** రూ. చెరువుతొట్టు. వి. నీళ్ళు నిలిచే చెరువు లోపలి భాగం. **చెరువుతొట్టు** రూ.చూ. చెరువుతొట్టి. వి. నీళ్ళు నిలిచే చెరువు లోపలి భాగం. **చెరువుపునాది** వి. నిర్మాణస్థలం మొత్తాన్ని చదును చేసి తవ్విన విశాలమైన పునాది. **చెరువుమట్టి** వి. చెరువు మన్ను, పాత్రల తయారీకి చెరువుల్లోనుండి తెచ్చే జిగట మట్టి. **చెరువుమన్ను** వి. పాత్రల తయారీకి చెరువుల్లోనుండి తెచ్చే జిగటమట్టి.

చెరువు[3] రూ.చూ. చెఱఁగు. వి. చీర చివరి భాగం.

చెర్చీఆర్చి వి. ముక్కోణపు ఆర్చి, త్రిభుజాకారంలో ఉండే ఆర్చి.

ఇం. *Church*. చర్చి, *Arch*. ధనురాకారంగా ఉన్న.

<ఇం. Church + ఇం. Arch.

చెర్చు రూ.చూ. చెఱుచు. స.క్రి. ధ్వంసంచేయు. పండి.చ. 3.205 పు.

చెర్ణకోల రూ.చూ. చెరణాకోల. వి. **1.** కొరడా ; **2.** కాడికి

కట్టిన ఎద్దుల్ని తోలే కర్ర.

చెర్నాకోల రూ.చూ. చెరణాకోల. వి. **1.** కొరడా ; **2.** కాడికి కట్టిన ఎద్దుల్ని తోలే కర్ర.

చెర్మం వి. మరమగ్గంలో ఉడతకు కింద వేలాడే తోలుచుట్ట.
సం. చర్మన్. తోలు.
<సం. చర్మన్.

చెర్ర వి. సారె సులభంగా తిరగడానికి వీలుగా గుబ్బిగడ్డలో వేసిన ఇనపగుండు.

చెర్లమన్ను చూ. చెఱువు. వి. చెరువుమన్ను, పాత్రల తయారీకి చెరువుల్లోనుంచి తెచ్చే జిగట మన్ను.

చెర్లాట రూ.చూ. చర్లాటము. వి. చెరలాట, అధిక క్రీడ. కళా. 3.10.

చెర్లాటము రూ.చూ. చర్లాటము. వి. అధిక క్రీడ. ఉ. హరి. 4.269.

చెర్లాటమాడు రూ.చూ. చర్లాటమాడు. అ.క్రి. సరసాలాడు. పాండు. 3.63.

చెర్లాడు రూ.చూ. చెరలాడు. అ.క్రి. **1.** అధికంగా క్రీడించు ; **2.** వ్యాపించు ; **3.** వేడుకతో ఆడుకొను ; **4.** సరసమాడు ; **5.** జీరాడు.

చెర్లుగొట్టు రూ. చెరలుగొట్టు. వి. మారినరూపం. పండి.చ.ద్వితీ. 4. పుట 115.

చెర్వ రూ.చూ. చెరవ. వి. నీళ్ళు కాచుకోటానికి ఉపయోగపడే ఇత్తడి పాత్ర.

చెర్వము రూ.చూ. చెరవ. వి. వంటకు, నీళ్ళు కాచుకోటానికి ఉపయోగపడే ఇత్తడి పాత్ర.

చెర్వి రూ.చూ. చెరవ. వి. వంటకు నీళ్ళు కాచుకోటానికి ఉపయోగపడే ఇత్తడి పాత్ర, గిన్నె.

చెర్వు రూ.చూ. చెఱువు. వి. కొలను. చిట్టివలస శాసనం క్రీ.శ. 1086. కాశీ. 6.29.

చెర్వుకట్టుకవులు వి. చెరువు కట్ట తెగిపోయిన కారణంగా, దానిని పునర్నిర్మాణం చేసి వనరు ఏర్పాటు చేయటానికి చేసిన నిబంధనం. ద.హిం.శా. సంపు. 10 శా. సం. 771 క్రీ.శ. 1691. **చెర్వుకుంచాలు** వి.బ.వ. చెరువు పని ముఖానికి కొల్చే కుంచాల మేర ధాన్యం, చెరువమేర ధాన్యం. నెల్లూరు శాసనాలు సంపు. 3. క్రీ.శ. 1756 సం. **చెర్వుపనిముఖాలు** వి.బ.వ. చెరువు మరమ్మత్తులు. నెల్లూరి శాసనాలు. రావూరు శాసనం. 34. క్రీ.శ. 1638. **చెర్వు మేర** వి. చెర్వుపని ముఖానికిచ్చే మేర ధాన్యం.

చెర్వె రూ.చూ. చెరవ. వి. చెరవం, బిందె.

చెఱ రూ. చెర[2]. వి. **1.** కారాగారం, చెరసాల. భార. సభా. 1.119 ; **2.** చెరలో పడింది, బంది. కు. సం. 10.126 ; **3.** బాధ, వెత. హరి. ఉ. 8.47 ; **4.** నిర్బంధం. దాస్యం. ఆము. 6.45.

క. సెఱ. చెరలో నుంచు ; తు. సెరె. కారాగారం ; త. చెఱి (-వ్-న్-). దట్టంగా ఉండు, గుంపుగాఉండు, (గాజుల్లా) గుత్తంగా ఉండు, నిర్బంధంలో ఉంచబడు, హద్దులో ఉంచబడు ; చెఱి (ప్ప్-,-త్త్). కలియు. మూయు, నిలువ చేయు, సంపాదించు ; చెఱి, చెఱిచ్ర. సాంద్రత, ఆధిక్యం ; చెఱు, చెఱుచ్-, చెఱ్ఱ్-. అదుపులో ఉంచు, దాచు, అడ్డగించు, ఆధిగమించు ; చెఱుప్ప. నిర్బంధం ; మ. చెఱుక్కుక. నిలుపు, లోన పెట్టి మూయు ; చెఱియుక. గుంపు, గూడు ; కో. చెర్. జైలు, చెరసాల ; సెర్. చెరసాల ; తొ. సెర. కారాగారం, చెర ; గోం. కెహా తానా. మూయు ; కుఇ. క్రీప (-క్రీత). పొంగు, ఉబ్బు ; పర్జీ. కెడ్ప(-కెడ్త్). మూయు, (తలుపు) తాళం వేయు ; కొలా ; గెత్ (-గెత్త్). మూయు (తలుపు) ; పో.చూ. క. కిక్కఱిసు.

చెఱగొను (-కొను) స.క్రి. చెఱపట్టుకొను. భార. ఆరణ్య. 6.9. **చెఱదెచ్చు (-తెచ్చు)** స.క్రి. బందిగాతెచ్చు. భాగ. 10ఉ. 206. **చెఱపట్టు** రూ.చూ. చెఱవట్టు. స.క్రి. చెరగొను, బందిగాచేయు భాగ. 10 ఉ. 209. **చెఱపోవు** రూ. చెఱవోవు. అ.క్రి. నిర్బంధంగా పట్టుపడు. భార. ఆరణ్య. 6.196. **చెఱబడ్డవాడు (-పడ్డవాడు)** విణ. బందెకాడు. **చెఱబెట్టు (-పెట్టు)** స.క్రి. బంధించు. కు. సం. 11.96. **చెఱలిచ్చు** స.క్రి. స్త్రీలను బానిసలుగా ఇచ్చు. కు. సం. 10.139. <చెఱ + -లు + ఇచ్చు. **చెఱలుగొను (-కొను)** స.క్రి. చెఱపట్టు. విష్ణు పు. 2.123. **చెఱలుచూఱలుపుట్టుశని** వి. బందీలుగా చేయటం, దోపిడీలు దాపురించిన దుష్కాలం. సింహా. శ. 45. **చెఱలుదెచ్చు (-తెచ్చు)** స.క్రి. ఖైదులు తెచ్చు. హరి. ఉ. 4.45. **చెఱలువట్టు** స.క్రి. బందీలుగా తెచ్చు. సమార. 1.150. **చెఱవట్టు (-పట్టు)** రూ. చెఱపట్టు. స.క్రి. చెరగొను. భార. ఆరణ్య. 7.61. **చెఱవడు (-పడు)** అ.క్రి. చెరపోవు, బందీ అగు. హరి. ఉ. 4.179. **చెఱవెట్టుకొను (-పెట్టుకొను)** స.క్రి. లోబరచు కొను. క్రీడా. 200. **చెఱవోవు (-పోవు)** రూ.చూ. చెఱపోవు. అ.క్రి. నిర్బంధంచేత పట్టుపడు. ఉ.రా. 6.318. **చెఱసాల** వి. కారాగృహం ; సం. శాలా. ఇల్లు. అచ్చ. రా. సుం. 18 <చెఱ + సం. శాలా.

చెఱకడము చూ. చెఱకు.

చెఱకు రూ. చెరకు, చెరుకు, చెఱుకు. వి. **1.** ఇక్షువు. తియ్యని రసం కలిగి పంచదార, బెల్లం మొ. వాటి తయారీకి ఉపయోగ పడే ఒకగడ. కు. సం. 1.30. హర. 1.20 ; **2.** వంట కట్టె. (వంట పూర్వ పదంగా ఉన్నప్పుడే ఈ అర్థం) ; **3.** బెల్లం.

క. చెరుకు, చెరుకా.

చెఱకడము వి. బెల్లం, గుడం. ఆము. 2.97. **చెఱకుకడలి** వి. ఇక్షూదం. **చెఱకుంగుడుము** రూ. చెఱకుఁగుడుము. వి. చెఱకు బెల్లం. ద. హిం. శా. సం. 5. శా. సం. 1295. క్రీ.శ. 1233 **చెఱకుఁగట్ట** వి. చెరకుగడ. **చెఱకుఁగుడుము** రూ.చూ. చెఱకుంగుడుము. వి. చెరకుబెల్లం. **చెఱకుఁగోల (-కోల)** వి. ఇక్షుచండం, చెరకుగడ. హర. 1.19. **చెఱకుతోట** వి. ఇక్షువనం. **చెఱకునపండొదవినట్లు** అవ్య. చెరుక్కి పళ్ళు కాసినట్లు (అసంభవమైన విషయం). విక్ర. 7.20. **చెఱకుఁదీఁగె (-తీగె)** వి. చెరకుగడ. హర. 1.18. **చెఱకు వండిన పండు** వి. అసంభవం. తాళ్ళ. సం. 12.75. **చెఱకువందెము** రూ. చెఱుకుపందెము.

చెరకు గడల్ని నరకటంలో ప్రాపీణ్యం చూపుతూ వేసుకొనే పందెం, బాలక్రీడా విశేషం. కువ.చ. 5.9. **చెఱకుపానకములు** వి.బ.వ. చెరకురసం. **చెఱకుపాలు** వి. ఇక్షురసం. చెరకురసం. ఉ.రా. 7.164. **చెఱకులపందెము** రూ.చూ. చెరుకులపందెము. వి. పందెం వేసుకొని చెరకుగడలను విరిచే ఒకఆట, బాలక్రీడా విశేషం. హంస. 3.146. **చెఱకువిలుకాఁడు** రూ.చూ. చెఱకువిల్కాఁడు. వి. మన్మథుడు, ఇక్షుధన్వుడు. దశా. 2.282. **చెఱకువిలుతుఁడు** రూ.చూ. చెఱకువిల్తుఁడు. వి. మన్మథుడు. **చెఱకువిల్కాఁడు** రూ. చెఱకు విలుకాఁడు. వి. ఇక్షుధన్వుడు, మన్మథుడు. ఉ.రా. 6.200. **చెఱకువిల్తుఁడు** రూ. చెఱకువిలుతుఁడు. వి. మన్మథుడు. భీమ. 4.123. **చెఱకువిల్లు** వి. మన్మథ ధనుస్సులలో మొదటి విల్లు, ఇక్షుధనువు. హర. 5.40.

చెఱంక్కుగుట్టు చూ. చెఱకు. వి. చెరుకుబెల్లం. ద.హిం.శా. నంపు. 6. శా. సం. 1203. క్రీ.శ. 1225.

చెఱంగునముడుచుకొను చూ. చెఱఁగు. స.క్రి. కొంగున కట్టుకొను. హర. 1.19.

చెఱఁగు రూ. చెంగు[2], చెరగు, చెరఁగు, చెరుగు, చెరుఁగు, చెరువు[3], సెరగు, సెరుగు. వి. **1.** దిక్కు, పైపు, భాగం. భార.విరా. 2.7 ; **2.** వస్త్రం యొక్క కొంగు. భార.భీష్మ. 2.155 ; **3.** అంచు, అంతం, కొన. శృం. సై. 6.80 ; **4.** వస్త్రం. వస్త్రభేదం. చంద్రికా. 1.65 ; **5.** మోకుతాడు.

క. సెఱంగు, సెఱగు, సఱగు, సఱంగు. చీర కొంగు, లట్ట చివరికొన; కొడ. చెంగ్లో. చెంగు ; తు. సెఱంగు. చీరచెరగు ; తో. తెర్గి. కొంగు.

చెఱఁగుపెనచు స.క్రి. స్త్రీలు సిగ్గు, తత్తరపాటు మొ. కలిగినపుడు పైట చెరగును వేలికి చుట్టుకొని నులిపెట్టు. మను. 3.106. **చెఱఁగుమాయు** రూ. చెరగుమాయు, చెరఁగుమాయు. అ.క్రి. వస్త్రం మాసినదగు, ముట్టగు, బహిష్ఠగు. కాశీ. 2.72.

చెఱచు రూ.చూ. చెఱుచు. స.క్రి. **1.** పాడు చేయు ; **2.** పోగొట్టు ; **3.** పరస్త్రీని రమించు.

చెఱచెఱ రూ.చూ. చెచ్చెర. క్రి.విణ.క్రి. వడిగా, నులువుగా. వి. శీఘ్రత, వేగం, వడి.

చెఱచెఱలాడు అ.క్రి. కోపంచేత మండు. క. కీఱు. కోపంచేత మండిపడు; కెరళో. కోపించు ; త. చిఱుక్కు. కోపించు, అసహ్యం, అయిష్టం, కోపం ; చెఱుమ్పు, చెఱుల్. ద్వేషం, పగ ; చెఱ్ఱుమ్. పగ, అసహ్యం, విముఖత్వం ; చిరఱ్ఱు. కోపించు ; కో. చిర్వ్. కోపించు ; తొంకిఱ్ఱు. పిచ్చి ; కుఇ. కిరెని. చిరచిరలాడు. <చెఱచెఱ + -లు + ఆడు.

చెఱవనచేట చూ. చెఱపు.

చెఱప రూ.చూ. చెరప. వి. చెంప, లెంప, చెక్కిలి.

చెఱపు రూ.చూ. చెఱుపు. వి. కీడు, హాని. స.క్రి. తుడుచు, పోగొట్టు.

చెఱపనచేట రూ. చెరపం జాట, చెరపఁ జాట, చెరపనచేట. వి. **1.** నాశకుడు. జైమిని భా. 4.69 ; **2.** జాల్మిడు, ఆలోచించక చేసేవాడు. ఆం. భా. 3.6.

చెఱపుకొను స.క్రి. **1.** నాశనం చేసుకొను ; **2.** తుడుచుకొను.

చెఱమ రూ.చూ. చెరమ. వి. ముక్కుపుటం, నాసాపుటం. మను. 4.45.

చెఱమివేయు రూ. చెరమి వేయు. స.క్రి. **1.** తరిమి వేయు ; **2.** తునుము.

చెఱలాడు చూ. చెఱలు.

చెఱలు రూ.చూ. చెరలు. అ.క్రి. ఉత్సహించు.

చెఱలాడు రూ.చూ. చెరలాడు. అ.క్రి. తిరుగు, విహరించు. **చెఱలుగొట్టు (-కొట్టు)** అ.క్రి. కిలకిలలాడు.

చెఱవు రూ. చరువు. చఱు, చెరువు[2], చెర్వు, చెఱువ[2]. వి. చెరువు, కొలను. ఏడువాడల పాలెం శాసనం. క్రీ.శ. 1018.

క. కెఱె. చెరువు ; సెఱె. బంధం, చెరసాల ; కొడ. కెరె. చెరువు ; తు. కెరె, కిరె, కెడు. కృత్రిమ తటాకం ; త. చెఱి, చెఱివు. సాంద్రత, సంఘం, చెరువు, పొలం ; కో. కెర్. జలాశయం ; తో. కెఱ్ప్ (కెఱ్ఫ్). నీరు ; పర్జీ. చెరు. చెరువు ; కొలా. చెరు. చెరువు ;

పో.చూ. సం. సరస్-. కొలను.

<మూ.ద్రా. *కెత్ర్-

చెఱువుకెళ్ళు అ.క్రి. మలవినర్జనకై వెళ్ళు.

చెఱి[1] రూ.చూ. చెఱు. అవ్య. ఒక్కొక్కనికి, ఒక్కొక్కదానికి. భార. ఉద్యో. 1.219.

చెఱియొకటి (-ఒకటి) వి. చెరిసగం, తలకొకటి. **చెఱియింత (-ఇంత)** అవ్య. ఒకరొకరు ఇంతింతచొప్పున. **చెఱిసగము** వి. పరస్పరం సగభాగం. **చెఱిసహాయస్యాహా** వి. ఇద్దరూ కలిసి ఒక దానిని అపహరించటం.

చెఱి[2] రూ.చూ. చెరి[1]. వి. వస్త్రం, వస్త్రం, మట్టి, కర్ర, రత్నాలు మొ. వాటితో చేసే శిల్పం.

చెఱిపివేయు చూ. చెఱుపు.

చెఱు రూ. చెరి[2], చెఱి[1], చెఱుక. అవ్య. ఒక్కొక్కనికి, ఒక్కొక్కదానికి. భార. ఆది. 7.50.

చెఱుక రూ.చూ. చెఱు. అవ్య. పరస్పరం. ఒకరికొకరు, చెరి ఒక్క.

చెఱుకు రూ.చూ. చెఱకు. వి. ఇక్షువు, తియ్యని రసం కలిగి పంచదార, బెల్లం మొ. వాటి తయారీకి ఉపయోగపడే ఒకగడ.

చెఱుకువందెము రూ.చూ. చెఱకు పందెము. వి. పందాల్లోని భేదం.

చెఱుచు రూ. చెరుచు, చెర్చు, చెఱచు. చెఱుఱ్చు. స.క్రి. **1.** నశింప చేయు. భార. ఆది. 3.120 ; **2.** భంగపరుచు. భార. ఆది. 5.185 ; **3.** పరస్త్రీని రమించు. కేయూ. 2.21 ; **4.** ధ్వంసంచేయు. పండి. చ. వాద. 205 పు ; **5.** పోగొట్టు. హర. 3.23 ; **6.** వ్యర్థం చేయు. హర. 6.115 ; **7.** నష్టం చేయు. ఆము. 5.127 ; **8.** చంపు. కళా 3.102 ; **9.** మానభంగం చేయు.

క. కెడు, కిఱు. పాడు చేయబడు, ధ్వంసం చేయబడు ;

కెడిసు, కిడిసు. నాశనం చేయు ; కొడ. కెఱ్- (కెట్-). మరణించు, పాడు చేయబడు ; తు. కెడగుని. పాడు చేయు; కెడుకు, కెడ, కెడకు. నష్టం ; కెడకె. బాధించే వాడు, హింసకుడు; కెడిసు, కిడిసు. పాడగు, నాశనమగు, చెడు ; త. కెటు. (కెటువ్ - కెట్టో). పాడగు, చెడగొట్టు; కెటు (-ప్ప్-, -త్త్-). నాశనం చేయు ; మ. కెటు. పాడు; కెటుక. చెడిన. కెటులి. నాశనం, ప్రమాదం, ఆపద, నీరసం ; కెటుంప్. కుళ్ళడం ; కెటుంపిక. ఎండి పాడవటం ; తొ. కొఱ్ (కొట్). పాడగు ; గోం. కరీతానా (కరిస్తానా). కుట్టు, చివుకు ; కొండ. కెర్ - (కెట్). చచ్చు, నాశనమైన, పోయిన ; కువి. హోడినై, హోల్టినై. నాశనంచేయు, ధ్వంసంచేయు ; పర్జీ. చిట్. పైకెళ్ళు ; గ. ఒల్లా. సిట్. పైకి వెళ్ళు.

చెఱుచువాడు వి. నాశకుడు.

చెఱుఙ్చు రూ.చూ. చెఱుచు. విణ. చెడగొట్టే. కాసన ప్రయోగం.

చెఱుపరి చూ. చెఱుపు.

చెఱుపు రూ. చెఱపు, చెఱ్పు. వి. కీడు, పనిచెరుపు, విఘ్నం. అచ్చ.రా.యు. 435 ; స.క్రి. తుడుచు.

క. కెడకు, కెడుకు. నాశం ; కెడుహ. నాశం, అదృశ్యం ; కొడ. కెడి. నాశం ; తు. కెడుక, కెడ, కెడకు. నాశం, నష్టం; కేడు. అల్లరి, అపాయం, నష్టం ; త. కెటు. అపాయం, పేదతనం ; మ. కెటు. నాశం; కెటుతి, నాశం, నీరసం, కష్టం ; కెటుంపు. కుళ్ళిపోవడం ; కో. కెర్, కెఱ్. నాశం, అపాయం, అంత్యక్రియోచితమైన ; తొ. కుడిల్. దురదృష్టం.

చెఱిపివేయు స.క్రి. 1. నాశనం చేయు ; 2. తుడిచివేయు. **చెఱుపరి** వి. చెరచువాడు. చంద్రాంగ. 5.108. క. కెడక, కెడిక, కెడుక, కిడుక. నాశకుడు ; కేడిగ, కేడుగ. నాశకుడు ; కేడితన, కేడిగతన. నాశక స్వభావం ; తు. కెడకె, కేడంగె. అల్లరి చేసేవాడు ; త. కెట్టువన్. నీతి బాహ్యుడు.

చెఱుబలి చూ. చెఱువు[2].

చెఱుము చూ. చెఱుపు. స.క్రి. 1. రాపుడుచేయు ; 2. రుద్దు ; 3. పూయు, పూలు పెట్టు.

చెఱువు[1] వి. సత్రం, సదనం.

చెఱువు[2] రూ.చూ. చెఱపు. వి. తటాకం, కొలను. భార. సభా. 1.43.

చెఱుబలి వి. చెరువుకుఇచ్చేబలి. **చెఱువుకెళ్ళు** వి. మల విసర్జనకై వెళ్లు. **చెఱువుగంగమ్మ** వి. వర్షంకోసం చెరువుకు చేకపోతును బలియిచ్చి చేసే జాతర. **చెఱువుపాలగు** అ.క్రి. గంగపాలగు. బసవ. 6.165. **చెఱువువిడిచికాలువపాగడు** స.క్రి. పెద్దదాన్ని వదలి చిన్నదాన్ని స్తోత్రంచేయు. ఉ.హరి. 4.186.

చెఱ్పు రూ.చూ. చెఱుపు. స-క్రి. చెడగొట్టు. బార్సానురు శాసనం. ద.హిం.శా. 10. శా.సం. 644. క్రీ.శ. 1060.

చెలక[1] రూ.చూ. చెలిక. వి. 1. బీడు ; 2. క్షేత్రం, మెట్ట చేను ; 3. వరిమడి ; 4. కట్టుబడికి పనికి వచ్చేరాళ్ళుగాని సున్నపురాళ్ళుగాని దొరికే పొలం.

చెలకగుల్ల రూ. చిల్కగుల్ల. వి. పొలాల్లో దొరికేగుల్ల. **చెలకదుక్కి** వి. మెట్టదుక్కి. **చెలకదున్నకం** వి. మెట్టసాగు. **చెలకదూరం** వి. పొలంయొక్క వైశాల్యం. **చెలకనాగలి** వి. మెట్టనాగలి. **చెలకపత్తి** వి. గింజ, పువ్వుపచ్చగాఉండే ఒకరకం ఎర్రపత్తి. **చెలకపార** రూ. చిలకపార. వి. మట్టిపని చెయ్యడానికి వడ్డెవాళ్ళు, రైతులు వాడే పార. **చెలకసేద్యం** వి. బీటిసేద్యం, మొదటిసాగు.

చెలక[2] వి. చిన్నకొయ్యముక్క.

చెలకపంటె వి. దబ్బా ఆకారంలో ఉండే ఒకరకం కొయ్య బద్దలపంటె.

చెలకోల చూ. చెరణాకోల. వి. 1. కొరడా ; 2. కాడికికట్టిన ఎద్దుల్ని తోలేకర్ర.

చెలగ వి. 1. యౌవనం తొణికిసలాడేస్థితి ; 2. ఎదకానున్న ఆవుపెయ్య, చెలపెయ్య ; 3. ఊరకే రంకెలు వేయటం, కావరపుకోడెకొసరు.

చెలగట్లు వి.బ.వ. చెల్లాటం.

చెలగము చూ. చెలఁది. వి. సాలెపురుగు.

సం. శలక-. సాలెపురుగు.

<సం. శలక-.

చెలగు రూ.చూ. చెలవు[1]. స.క్రి. ఖండించు, నరుకు.

చెలంగు రూ.చూ. చెలఁగు. అ.క్రి. 1. వికసించు. కు.సం. 5.87 ; 2. విజృంభించు. భార. భీష్మ. 1.82 ; 3. అతిశయించు. భార. అశ్వ. 4.212.

చెలఁగఁబాఱు చూ. చెలఁగు.

చెలఁగాటము చూ. చెలఁగు.

చెలఁగాటలు చూ. చెలఁగు.

చెలఁగించు చూ. చెలఁగు.

చెలఁగు రూ. చెలంగు, చెలవు[2]. అ.క్రి. 1. శబ్దించు, మోగు, ప్రతిధ్వనించు. భార.ఆది. 5.124 ; 2. వ్యాపించు. కు.సం. 2.102 ; 3. ఉత్సహించు. నిర్వ. రా. 6.48 ; 4. విజృంభించు. భార.భీష్మ. 3.13 ; 5. సంతోషించు. భార. ఆరణ్య. 7.193 ; 6. ఉండు. ఉ.హరి. 6.213 ; 7. కలుగు. భాస్కరా.యు. 236 ; 8. ఒప్పు. పల్నా. 73 వ. ; 9. బొబ్బరించు, సింహనాదంచేయు. జైమిని భా. 7.32 ; 10. ప్రకాశించు. విప్ర. 4.35 ; 11. వికసించు. రసిక. 5.14 ; 12. క్రీడించు. విణ. ఒప్పే. కు.సం. 2.48.

క. కెలె. అరచు. కోపం లేదా ఆనందంతో అరచు ; కొడ. కిల్చ-(కిల్చ). ఆనందంతో కేక పెట్టు ; తు. కిలెప్పుని, కిలేప్పుని, కిలెపుని, కెలెపుని. ఈలవేయు ; త. చిల్లై (-ప్ప్-. -త్త్-). మోగు, గర్జించు, ప్రతిధ్వనించు, కోపగించు ; చిల్ - ఎణల్. ఖంగుమనే, కీచుమనే ధ్వని ; చిలంపు, చిలంపి. ధ్వనిచేయు, ప్రతిధ్వని, కడియాల సవ్వడి ; మ. చిల, చిలప్పు, చిలెప్పు. మోత ధ్వని ; తొ. కిన్- (కిసె). కూయు ; గోం. కిలితానా. గట్టిగా ఏడ్చు ; కుయి. క్లాప (క్లాత్). అరచు, ఏడ్చు (మగపక్షి పిలుపు) ; కువి. కీలెరి-కీల్లై. అరచు, బొబ్బరించు.

చెలఁగఁబాఱు అ.క్రి. చిలువలు, పలువలుబెట్టి విస్తరిల్లు. **చెలఁగాటము** వి. వేడుకగా తిరగటం. **చెలఁగాటలు** వి.బ.వ.

చెల్లాటం, వేడుకగా తిరగటం. చెలఁగించు స.క్రి. **1.** చెలగ చేయు, విజృంభింపఁజేయు. మైరా. 2.87; **2.** సంతోషింప చేయు. ద్వి.పరమ. వి. 7.530 వ; **3.** కలగచేయు. అని. 2.91. చెలరేఁగు అ.క్రి. **1.** సంభ్రమించు, వేగిరపడు. కు.సం. 5.83; **2.** ఉత్సహించు. భాగ. 10పూ. 1688; **3.** మించు, అతిశయించు. చంద్రికా. 4.107; **4.** ఉప్పొంగు. సారంగ. 1.32; **5.** విజృంభించు, మిక్కిలిరేగు.

చెలది రూ.చూ. చెలిది.వి. చర్మవ్యాధి విశేషం.

చెలంతు వి. ఉత్సాహం. కృ. శకుం. 2.20.

చెలంది రూ.చూ. చెలఁది. వి. సాలెపురుగు, లూత. కాళ.శ. 2.93.

చెలఁది రూ. చెలంది, చెల్ది[1]. వి. సాలెపురుగు. లూత. బసవ. 3.289 పం.

క. చిలన్ని, సెలది, సెలంది. సాలెపురుగు; త. చిలంతె, చిలమ్ని.

ఇం.ఆ. పో.చూ. నం. శలక-.

చెలఁదితెర వి. సాలెపురుగు నేసిన నేత, సాలెపట్టు. సారంగ. 1.15. చెలఁదినేతమూట వి. సాలెపురుగు నేతతో కట్టిన పదార్థం, అస్థిర పదార్థం. ఆము. 6.62. చెలఁదిపుర్వు వి. సాలెపురుగు, కళా. 3.83. చెలఁదిబల్లి వి. సాలెపురుగు. వేంక. ఆం. 95.

చెలప[1] వి. పైరు చేనిలో పైరు వచ్చి అక్కడక్కడ ఏర్పడిన వెలితి, చిలప, చెలిపె.

చెలపనాటు వి. వాలిపోయిన మొక్కల్నిగాని, ఒత్తుగా ఉన్న మొక్కల్నిగాని తీసి అక్కడక్కడ తిరగ నాటడం.

చెలప[2] రూ. చిలప[2]. వి. **1.** బర్రె; **2.** ప్రాయపు బర్రెదూడ.

చెలపెయ్య వి. ఎదకాడుకు వచ్చిన ఆవుదూడ, చెలగ.

చెలవ[3] రూ.చూ. చెడిప. వి. రంకుటాలు, స్వైరిణి.

చెలపాది వి. మచ్చరగొట్టు, చలమరి.

చెలపెయ్య చూ. చెలప[2].

చెలమ రూ. చలమ, చెల్మె. వి. **1.** నీరు ఊరటానికి తవ్విన గొయ్యి, కూపకం. రం.రా. ఉ. 71 పు. 17 పం.; **2.** నీరూరే చిన్న గుంట.

క. చెలమె, చెలిమె, చెలుమె. కన్నం, నీటిగుంట, నీటి ఒడ్డున నీరూరడానికి తవ్విన గుంట; కువి. సలమ. నుయ్యి.

చెలమకుంట వి. ఏటిలో నీరెండి పోయిన చోట తీసిన ఊటనీటి కుంట.

చెలయు రూ.చూ. సెలయు. అ.క్రి. **1.** విజృంభించు; **2.** విసరు.

చెలరాఁయు అ.క్రి. విజృంభించు, చెలరేగు.

చెలరుచు రూ. చెలర్చు. చూ. సెలయు. అ.క్రి. విజృంభించు.

చెలరేఁగు చూ. చెలఁగు.

చెలర్చు రూ.చూ. చెలరుచు. అ.క్రి. విజృంభించు.

చెలవమాను వి. సిడెను మోసే పంగల గుంజ, చెలవలుమాను.

చెలవి రూ.చూ. సెలవి. వి. పెదవి చివరి భాగం.

చెలవించు చూ. చెలవు[1].

చెలవు[1] రూ. చెలగు, సెలవు. స.క్రి. ఖండించు, నరుకు. అచ్చ.రా.బాల. 201.

చెలవించు స.క్రి. నరికించు, ఖండించచేయు. ద్వి.తి. సారంగ. 1.17 వ. 30 పం.

చెలవు[2] రూ.చూ. చెలఁగు. అ.క్రి. పెంపెక్కు.

చెలాకివడు చూ. చలాకి. అ.క్రి. **1.** ఉత్సాహపడు; **2.** సంతోషపడు.

చెలామణి రూ.చూ. చెలావణి. వి. చెల్లుబడి, సాగుబడి.

చెలామణిఅగు రూ. చెలామణియగు. అ.క్రి. **1.** నాణేలు చెల్లుబడి అగు; **2.** మాటా మొ. చెల్లుబడి అగు. చెలామణియగు రూ.చూ. చెలామణి అగు. అ.క్రి. నాణెం మొ. వ్యవహారంలో చెల్లుబడి అగు.

చెలాయించు రూ. చలాయించు. స.క్రి. స్వేచ్ఛగా జరిగించు, నడిపించు. పద్మ.యు. 42.

హిం. చలానా. నడిపించటం, వెళ్ళగొట్టటం; ఉ. చలానా. నడిపించటం. వెళ్ళగొట్టటం.

<హిం. చలా(నా)+-ఇంచు[3].

చెలావణి రూ. చలామణి, చలావణి, చెలామణి. వి. చెల్లుబడి, సాగుబడి. అని.చ. 3.16.

హిం. చలానా; ఉ.పార. చలాన్. వాడుకలో నుండు.

<ఉ. చలాన్.

చెలి[1] రూ. చెలియ. వి. **1.** మిత్రుడు, మిత్రురాలు. ద.హిం. శా.సం. 4 శా.సం. 1013; **2.** చెలికత్తె. కు.సం. 5.91; **3.** స్త్రీ, అతివ. కవిరా. 4.79; **4.** ఒకరకం చెట్టు.

త. చిలతన్. మిత్రుడు; చిలటి. ఆప్తమిత్రుడు, సేవకురాలు, సేవకుడు; సెల్లి; గోం. సేలాఅ, సేలార. సోదరి, చెల్లెలు; హొలాఅ. సోదరి; పర్జీ. చొలల్. సోదరి; కొలా. సెల్లయ్. చెల్లెలు; గ. ఒల్లా. సేలల్, సేలార్. సోదరి.

చెలికత్తియ రూ.చూ. చెలికత్తె. వి. మిత్రురాలు, సఖురాలు. భార.విరా. 5.388. చెలికత్తె రూ. చెలికత్తియ, చెలక్కత్తె. వి. మిత్రురాలు, సఖురాలు. కు.సం. 6.31. చెలికాఁడు వి. మిత్రుడు. భార.ఉద్యో. 2.24. చెలికారము వి. చెలిమి, స్నేహం. శృం.నై. 2.50. చెలితనము వి. మైత్రి. హరి.ఉ. 7.75. చెలిబోటి వి. చెలికత్తె, సకియ. చెలిమరి రూ. చెల్మరి. వి. **1.** చెలికాడు; **2.** చెలికత్తె. సాం.ని. మాన. 5. <చెలిమి+-అరి. చెలిమి రూ. చెల్మి. వి. **1.** మైత్రి, అనురాగం, స్నేహం. భార.ఆది. 2.110; **2.** సంబంధం. చెలిమికత్తియ రూ.చూ. చెలిమికత్తె. వి. మిత్రురాలు, సఖురాలు. వాల్మీ. 1.2. చెలిమికత్తె రూ. చెలిమికత్తియ, చెల్మికత్తియ, చెల్మికత్తె. వి. స్నేహితురాలు, సఖురాలు. కు.సం. 6.27. చెలిమికాఁడు రూ. చెల్మికాఁడు. వి. స్నేహితుడు. భాశా. 1.121. చెలిమిచుక్క రూ. చెల్మిచుక్క. వి. అనూరాధా నక్షత్రం. చెలిమిచెలువ రూ. చెల్మిచెలువ. వి. స్నేహితురాలు, మిత్రురాలు. కృష్ణ. 4.49. చెలిమిబోఁటి వి. స్నేహితురాలు. రసిక. 1.2. చెలిమివాఁడు రూ. చెల్మివాఁడు. విణ. చెలికాడు, వలపుకాడు, ప్రియుడు. చంద్రాంగ. 1.84. చెలిమివెలఁదుక

వి. స్నేహితురాలు. రసిక. 4.30. **చెల్కత్తె** రూ.చూ. చెలికత్తె. వి. మిత్రురాలు, సఖురాలు. కువ.చ. 4.139.

చెలి[2] చూ. సెలవి. వి. పెదవిమూల.

చెలిక రూ. చిలక[3], చెలక[1], చెలికె, చెల్క. వి. **1.** బీడు.మను. 4.37 ; **2.** చేను, క్షేత్రం ; **3.** ఏడుమూర్చిఏడు పైరు వేసే మెట్టపొలం.

చెలికపట్టు వి. **1.** చేను, క్షేత్రం ; **2.** బీడు. **చెలిక వెలుగు** వి. కాకజంఘ, వృక్షవిశేషం, కాకిదొండ.

చెలికి వి. బట్టీ దిమ్మకట్టు బడిలోని రాయి.

చెలికె రూ.చూ. చెలిక. వి. **1.** బీడు ; **2.** చేను, క్షేత్రం.

చెలిగిపారవేయు రూ.చూ. చెరిగిపారవేయు. స.క్రి. **1.** ఇతరుల దోషాల్ని గాలించు ; **2.** పాండిత్యం చూపు.

చెలించు స.క్రి. టంకం పెట్టు, లోహాలను అతుకు.

చెలిది రూ. చెలది, చెల్ది[2]. వి. **1.** చర్మరోగ విశేషం. ఆం.భా. 2.128 ; **2.** మేహరోగం.

క. గెనటి. చర్మం మీద ఏర్పడే గోధుమ రంగు మచ్చలు.

చెలిప వి. గుడికొన, దేవాలయ శిఖరం.

చెలిపి వి. చెంప, చెక్కిలి, చెరప.

చెలిపె[1] రూ.చూ. చెడిప. వి. రంకుటాలు, స్వైరిణి.

చెలిపె[2] వి. చేనులో అక్కడక్కడ పైరుచచ్చి ఏర్పడిన వెలితి.

చెలిమిడి వి. అప్రండులీయబేదం, ఒకవిధమైన నీరుచిర్రి. వృక్ష విశేషం. గోచికిత్స. 31.

చెలిమె రూ.చూ. సెలవి. వి. చెలివి, పెదవిమూల.

చెలివి రూ.చూ. సెలవి. వి. పెదవిమూల.

చెలివితాడు వి. మోటతాండం చివర రెండు వైపులా రంధ్రాలు వేసి దూర్చే తాడు.

చెలియ రూ.చూ. చెలి[1]. వి. **1.** చెలికత్తె. నిర్వ.రా. 5.122 ; **2.** ప్రియురాలు. పల్నా. 65 ; **3.** సఖి, మిత్రురాలు. మను. 6.66 ; **4.** ఆడది. సాంబ. 20 ; **5.** చెల్లెలు.

చెలియలికట్ట చూ. చెలియలు.

చెలియలు రూ. చెల్యలు, చెల్లియ, చెల్లియలు, చెల్లె, చెల్లెలు. వి.బౌ. అనుజ, చిన్నతోబుట్టువు. భార.ఆది. 6.193.

గోం. సేలాడ్, సేలార్. చెల్లెలు ; పర్జి. చాలల్. చెల్లెలు ; చాలచిల్. చెల్లెళ్ళు ; గ. సేలవ్. చెల్లెలు ; సేలసిల్. చెల్లెళ్ళు.

చెలియలికట్ట రూ. చెల్లెలికట్ట. వి. వేల, సముద్రం. భార.ఉద్యో. 4.22.

చెలివి రూ. చెలివిరి[1]. వి. వృక్షవిశేషం.

చెలివిరి[1] రూ.చూ. చెలివి. వి. ఒకానొక చెట్టు.

చెలివిరి[2] చూ. సెలవి. వి. పెదవి మూల.

చెలివిప్ప వి. నమస్కార విశేషం.

చెలీపాబెట్టు స.క్రి. కొట్టివేయు, పంక్తి కింద హంసపాది గుర్తు పెట్టు.

చెలుకు రూ. చెలుగు. స.క్రి. **1.** ఉత్పాటనం చేయు, పెరుకు. సానంద. 2.33 పు ; **2.** కొమ్ములు మొ. వాటితో పొడిచి పొడిచి చిమ్మివేయు. కకుత్స్థ. 1.152 ; **3.** విసరు.

క. సళె, సెళ. లాగు, తీసివేయు, లాగడం ; తు. సెళె. బలమైన ; సళె. బలం ; కుఇ. జెలక్క, జెల్చు. లాగు.

మూ.ద్రా.*చెళ్-.

చెలుగు రూ.చూ. చెలుకు. స.క్రి. **1.** కుళ్ళగించు, సాధనాలతో నేలను తిరగవేయు ; **2.** చించు.

చెలుగుడుకత్తి వి. మందంగా ఉండే కత్తి.

చెలుపు స.క్రి. **1.** రాచు, పూయు, అలదు. కు.సం. 8.66 ; **2.** చెక్కు.

తు. సెలిప్రుని. ఋబ్రపడుచు; సెలియుని, సెల్లియుని. ఋబ్రపడు ; కో. కెర్ప్. పూయు, రాయు.

చెలుపుచెక్క వి. పరచాచెక్క, అలమరను అరలుగా విభజించే చెక్క.

చెలువ రూ. చెల్వ. వి. **1.** అందం గల స్త్రీ, ఆడది. కు.సం. 5.130. భార.విరా. 1.253 ; **2.** భార్య. కళా. 2.40. < చెలువు + -అ.

క. చలువతి, చలువె, చల్వి, చెల్వి, చెల్వె. అందమైన స్త్రీ ; తు. చెలువికె. అందం ; త. చెల్వమ్, చెల్వు. సౌభాగ్యం, సంపద, అందం, ఆనందం.

చెలువగు చూ. చెలువు.

చెలువందు చూ. చెలువు.

చెలువము రూ. చెల్వము. వి. **1.** అందం, కాంతి, సొగసు, శోభ. కు.సం. 6.82. భార.విరా. 2.23 ; **2.** విధం, రీతి. భార.ద్రోణ. 2.77 ; **3.** కుశలం, క్షేమం. చంపూ రా. 2.20. విణ. సుందరమైన, అందం కలిగిన, మనోహరమైన. హరి.ఉ. 3.191, శృం.నై. 6.39.

క. చలు, చలువె, చలువ్ర, చల్వ, చల్వు, చలువ్రకె, చల్వికె, చెలువ, చెలువ్ర, చెల్వ, చెల్వి, చెల్వు, చెలువికె, చెల్వికె. అందం, మృదుత్వం, లావణ్యం ; చలువతన. అందం, కులుకులాడితనం ; తు. చెలువికె. అందం ; చెలువె. అందగాడు ; త. చెల్వమ్, చెల్వు. సౌభాగ్యం, సంపద, అందం, ఆనందం ; చెల్వన్. సంపన్నుడు ; చెల్వి సంపన్నురాలు, లక్ష్మి ; చెల్వికై. విలాసం, సమృద్ధిగా ఉన్న సంపద ; చెల్లమ్. సమృద్ధిగా ఉన్న సంపద ; మ. చెల్లమ్. సంపద.

చెలువలుమాను వి. కొప్పచొడ్డి దారికిగాను పాతిన, పంగం టించిన మొద్దు.

చెలువారు చూ. చెలువు.

చెలువు రూ. చెల్వు. వి. **1.** అందం, సొగసు, శోభ. భార. సభా. 2.31, కు.సం. 3.14 ; **2.** యుక్తం. అర్హం. భార. భీష్మ. 1.91 ; **3.** కాంతి. భార. భీష్మ. 3.146 ; **4.** విధం. భార. భీష్మ. 3.223 ; **5.** ప్రియం, ఇంపు. భార. శాంతి. 6.466 ; **6.** కుశలం, మేలు. హంస. 1.135.

క. చెలు, చలువె, చలువ్ర, చల్వ, చల్వు, చలువికె, చల్వికె. అందం, సొగసు, సొంపు ; తు. చెలువికె. అందం, ప్రశాంతత ; చెలువె. అందం, సొగసు ; త. చెల్వమ్, చెల్వు. ధనం, ఆస్తి, అందం, ఆనందం, భోగం.

చెలువము రూ. చెల్వగు. అ.క్రి. ఒప్పు. భార. సభా. 1.145. చెలువందు అ.క్రి. ఒప్పు. భార. సౌప్తి. 1.155. చెలువారు రూ.చూ. చెల్వారు. అ.క్రి. ఒప్పు. భార. ఆశ్ర. 2.27. చెలువుమిగులు అ.క్రి. శోభించు, ఒప్పు. భార. విరా. 5.190. చెలువుఁడు రూ.చూ. చెల్వుఁడు. వి. 1. ఉపపతి, రంకుమగడు, విటుడు. పాండు. 3.85 ; 2. భర్త, మగడు. శుక. 1.440 ; 3. సుందర పురుషుడు. నీలా. 2.30. తు. చెలువె. అందగాడు ; త. చెల్లన్. సంపన్నుడు. చెలువొందు రూ.చూ. చెల్వొందు. అ.క్రి. ఒప్పు.

చెబువొందు చూ. చెలువు.

చెల్లో వి. లండి తోలటం మొ. వాటిలో అయ్యేధ్వనికి అనుకరణం. అ.క్రి. వెళ్ళు.

హిం. ఉ. చలో. వెళ్ళు ; చల్నా. వెళ్ళటం.

<హిం. చలో.

చెల్క రూ.చూ. చెలిక. వి. 1. క్షేత్రం, చేను. ఆము. 3.33 ; 2. బీడు.

చెల్కత్తె చూ. చెలి[1].

చెల్కా వి. కమిటీ.

చెల్లు రూ.చూ. చెలఁగు. అ.క్రి. 1. కలుగు. భాస్క. రా. యు. 276 ; 2. విజృంభించు. సారంగ. 1.94.

చెల్లి[1] రూ.చూ. చెలఁది. వి. సాలెపురుగు.

చెల్లి[2] రూ.చూ. చెలిది. వి. 1. చర్మవ్యాధి విశేషం; 2. మేహరోగం.

చెల్మరి చూ. చెల్మి.

చెల్మి రూ.చూ. చెలిమి. వి. 1. అనురాగం, స్నేహం, మైత్రి. భార. ఆది. 2.127 ; 2. సంబంధం. నీలా. 2.30.

చెల్మరి రూ.చూ. చెలిమరి. వి. 1. చెలికాడు ; 2. చెలికత్తె. చెల్మికత్తియ రూ.చూ. చెలిమికత్తె. వి. నఖి, స్నేహితురాలు. చెల్మికత్తె రూ.చూ. చెలిమికత్తె. వి. నఖి, స్నేహితురాలు. చెల్మికాఁడు రూ.చూ. చెలిమికాఁడు. వి. చెలువుఁడు, చెలిమరి, స్నేహితుడు. చెల్మిచుక్క రూ.చూ. చెలిమిచుక్క. వి. అనురాధా నక్షత్రం. చెల్మిచెలువ రూ. చూ. చెలిమిచెలువ. వి. చెలికత్తె, సకియ. చెల్మివాఁడు రూ.చూ. చెలిమివాఁడు. విణ. చెలికాడు.

చెల్మె రూ.చూ. చెలమ. వి. నీరూరే చిన్నగుంట.

చెల్యలు రూ.చూ. చెలియలు. వి. చెల్లెలు ద.హిం.శా. సంపు. 6. శా. సం. 841. క్రీ. శ. 1364.

చెల్ల[1] రూ. చెల్లా. అవ్య. సంతాప, ఆశ్చర్యాదుల్ని తెలుపుతుంది. ఉ.రా. 6.61, దశా. 7.1.

చెల్లరా అవ్య. సంతాపార్థకం. పద్మ. 9.47. చెల్లరె రూ. చెల్లరే, చెల్లారె, చెల్లారే. అవ్య. సంతాపాదుల్ని తెలుపుతుంది. హరి. ఉ. 7.215. చెల్లరే రూ.చూ. చెల్లరె. అవ్య. సంతాపాశ్చర్యాదుల్ని తెలిపే శబ్దం. వీర. వి. 2.261. చెల్లారె రూ.చూ. చెల్లరె. అవ్య. ఆశ్చర్య సంతాపాదుల్ని తెలుపుతుంది. చెల్లారే రూ.చూ. చెల్లరె. అవ్య. చెల్లరే. ఆశ్చర్య సంతాపాదుల్ని తెలిపే శబ్దం.

చెల్ల[2] వి. కాలపేసి వృక్షం.

చెల్లఁగట్టు చూ. చెల్లు.

చెల్లచెదరగు చూ. చెల్లచెదరు.

చెల్లచెదరు రూ.చూ. చెల్లాచెదరు. విణ. మిక్కిలి చెదరిన. భాస్క. రా. యు. 748, హరి. పూ. 7.39.

చెల్లచెదరగు రూ.చూ. చెల్లాచెదరగు. అ.క్రి. చెల్లాచెదరై పోవు.

చెల్లనికాసు చూ. చెల్లు.

చెల్లఁదిరుగు చూ. చెల్లు.

చెల్లపిళ్లలు వి.బ.వ. ముద్దుబిడ్డలు. తాళ్ల. సం. 8.54.

త. సెల్వం. అందం ; పిళ్ళ. సంతానం.

చెల్లపిళ్ళరాయఁడు చూ. చెల్లపిళ్ళలు. వి. ఏ చింతాలేకుండా భోగియై తిరుగుతూండే వాడు.

చెల్లఁబెట్టు చూ. చెల్లు.

చెల్లఁబో చూ. చెల్లు.

చెల్లవిడుచు చూ. చెల్లు.

చెల్లా రూ.చూ. చెల్ల[1]. అవ్య. చెల్లరే, అకటా.

చెల్లాకుచెదరగు చూ. చెల్లాకు చెదరు.

చెల్లాకుచెదరు రూ. చూ. చెల్లాకుం జెదరు. క్రి. విణ. చెల్లాచెదరుగా.

చెల్లాకుచెదరగు అ.క్రి. చెల్లాచెదరగు రంగా. చ. 3.63.

చెల్లాకుంజెదరు రూ. చెల్లాకు చెదరు. క్రి. విణ. చెల్లాచెదరుగా.

చెల్లాకుంజెదరుచేయు స.క్రి. చెల్లాచెదరు చేయు. రంగా. 2.247.

చెల్లాచెదరగు చూ. చెల్లాచెదరు.

చెల్లాచెదరు రూ. చెల్లచెదరు. విణ. మిక్కిలిచెదరిన. హరి. ఉ. 6.135.

చెల్లాచెదరగు రూ. చెల్లచెదరగు. విణ. చెదరిపోవు. భార. విరా. 5.196.

చెల్లాట రూ.చూ. చర్లాటము. చూ. చెల్లాడు. వి. క్రీడ.

చెల్లాటగట్టు వి. క్రీడాద్రి. సుద. 1.89.

చెల్లాటమాడు రూ. చెల్లాటము.

చెల్లాటము రూ.చూ. చర్లాటము. వి. క్రీడ. వేంక. పంచ. 4.127.

క. చల్ల, చెల్ల. గొప్పసంతోషం, పరిహాసం, ఎగతాళి ; చల్లవాడు. ఆట, కుప్పిగంతులు ; చల్లాటు, చెల్లాటు. ఆట, పరిహాసం.

చెల్లాటమాడు అ.క్రి. క్రీడించు. హంస. 1.134.

చెల్లాడు రూ.చూ. చెల్లాడు. అ.క్రి. ఆటలాడు. రాజ. చ. 1.47.

చెల్లానేత వి. రెండుపావు చెక్కలనూ ఒకేమట్టంలో ఉంచి నేసిన నేత.

చెల్లాయి చూ. చెలియలు. వి. చెల్లియ, చెల్లి, <చెల్లి+-ఆయి[4].

చెల్లారె చూ. చెల్ల[1].

చెల్లారే చూ. చెల్ల[1].

చెల్లి చూ. చెలియలు. వి. చెలియలు, చెల్లెలు.

చెల్లించు చూ. చెల్లు.

చెల్లిపోవు చూ. చెల్లు.

చెల్లింపఁగను చూ. చెల్లు.

చెల్లియ రూ.చూ. చెలియలు. వి. చెల్లెలు.

చెల్లియలు రూ.చూ. చెలియలు. వి. సోదరి, తోబుట్టువు, అనుజ.

చెల్లు అ.క్రి. **1.** సమర్థుడగు. భార. ఉద్యో. 2.42 ; **2.** జరుగు. భార. భీష్మ. 1.232 ; **3.** (పలుకు, పంతం, ఆజ్ఞ మొ.) సాగు, నెగ్గు. భార. ద్రోణ. 5.103. శృం. నై. 7.166 ; **4.** శక్యమగు. భార. కర్ణ. 1.210 ; **5.** మృతి పొందు, చచ్చు. భార. శల్య. 1.370 ; **6.** ఒప్పు. భార. శాంతి. 6.512 ; **7.** కొనసాగు, నెరవేరు, సిద్ధించు. భార. ఆను. 4.386 ; **8.** వశమగు, అధీనమగు. మార్క. 1.165 ; **9.** ముగియు, సమాప్తం అగు. భార. ఆరణ్య. 7.204 ; **10.** కడచు, గతించు. శివరా. 2.75 ; **11.** నశించు. వరాహ. 7.31 ; **12.** అర్హమగు, యుక్తమగు. వరాహ. 9.127, పల్నా. 23 ; **13.** వ్యయం అగు, అయిపోవు. వరాహ. 10.38 ; **14.** రుణాదులు తీరు. ద్వి. హరిశ్చ. పూ. 1933 పం. ; **15.** నరిపోవు, సమానం అగు. హంస. 1.62 ; **16.** సొమ్ము ముడుపులు మొ. చేరవలసిన వారికి చేరు ; **17.** మారు, అంగీకరింపబడు, చెలామణి అగు ; **18.** వ్యవహార దర్శనాధికారం. నె. శా. CP. 5 క్రీ.శ. 1406. విణ. చేరిన. ద్వి. పరమ. 6.480. వి. లావాదేవీలు లేకపోవటం.

క. సల్-(సంట్-). ప్రవేశించు, కలియు, అంగీకరించు, వ్యవహారంలో ఉండు, ప్రసిద్ధిలోకి వచ్చు, విలువ కలిగిఉండు ; సల. ప్రవేశించటం ; సలికె. చెల్లింపు ; సలిగె, సలుగె. పరిచయం, స్వాతంత్ర్యం ; సలిసు. చొప్పించు, సలుపు ; సలుహ. ప్రవేశించడం ; సలె. శాశ్వతంగా, చెల్లింపు ; సల్లిసు. భోజనం వడ్డించు ; తు. సల్లుని. తగిఉండు, విలువకలిగిఉండు ; సందని. జరుగు, గతించు ; సందాపుని. చెల్లించు ; సందాయ. చెల్లింపు ; సలగుని. పెంచు ; సలాయిసుని. అప్పు మొ. తీర్చు ; త. చెల్ (చెల్వో-, చెన్ఱో-). గతించు, తగివుండు, నాశనమగు, చచ్చు ; మ. చెలు. ప్రవేశించు, చెలామణిలో వుండు ; చెలవ్ర. ఆదాయం, ఖర్చు ; చెలుత్తుక. మాటనెరవేర్చు. చెల్లెక్క. చేయించు ; కో. చల్-(చట్-). అంగీకరింపబడు, తగిఉండు ; చల్ప. అప్పు మొ. చెల్లించు ; చల్వ్. చెల్వ్. ఖర్చులకు ఉంచిన డబ్బు ; తొ. సల్-(సఢ్-). చెందివుండు ; సల్ప. ఖర్చులు ; గోం. హందానా. వెళ్ళు ; కుఇ. సల్ప (సన్-). వెళ్ళు ; కుపి. (వుం) హాజ్జిలి. వెళ్ళు ; పర్జీ. చెన్-చెంద్-. వెళ్ళు ; కొలా. సెల్-. వెళ్ళు ; నా. చ-, చెచండకమ్)-. వెళ్ళు ; గ. ఒల్లా. సెన్- (సెయ్-, సెండ్-). వెళ్ళు ; కురు. కల్చ్రా. ఎడతెగక ఉండు.

<మూ.ద్రా. *చల్-.

చెల్ల(గట్టు (-కట్టు) స.క్రి. చెల్లించు. **చెల్లనికాసు** వి. ఎందుకూ పనికి రానిది. సంపంగి మన్నా. శ. 36. **చెల్ల(దిరుగు** అ.క్రి. పూర్తిగా తిరుగు. శుక. 2.160. **చెల్ల(బెట్టు** స.క్రి. నశింపచేయు. పాండు. 5.208. **చెల్ల(బో** అవ్య. **1.** ప్రశంసార్థకం. భార. అశ్వ. 4.120 ; **2.** ఆక్షేపార్థకం. ఉ. హరి. 4.154 ; **3.** సంతాపార్థకం. భోజ. 5.326. **చెల్లవిడుచు** స.క్రి. యథేచ్ఛగా ప్రవర్తించనిచ్చు. నిర్వ. రా. 7.104. **చెల్లించు** స.క్రి. **1.** నెగ్గించు, నెరవేర్చు. భార. విరా. 5.320 ; **2.** నడుపు. జరిగించు. భార. శాంతి. 6.82 ; **3.** అప్పులను తీర్చు. ఉ. హరి. 3.117 ; **4.** కడతేర్చు, చంపు. నీలా. 3.73.

చెల్లిపోవు అ.క్రి. **1.** చనిపోవు, దాటిపోవు. వర. రా. ఆరణ్యపు. 218. పం. 24 ; **2.** తీరిపోవు ; **3.** ఖర్చగు ; **4.** సాగు. **చెల్లింప(గను** స.క్రి. ముగింప గలుగు. రం.రా. బాల. పు. 36 పం. 2. **చెల్లుచీటి** రూ. చెల్లుచీటీ. వి. సొమ్ము చెల్లించిన వాడికి పుచ్చుకొన్న వాడు సొమ్ము ముట్టినట్లు రాసిఇచ్చే రసీదు. ద్వి. పరమ. వి. 6.480. **చెల్లుచీటియిచ్చు** స.క్రి. వదలివేయు. **చెల్లుచీటీ** రూ.చూ. చెల్లుచీటి. వి. రసీదు. **చెల్లుపత్రము** చూ. చెల్లుచీటి. వి. రసీదు. **చెల్లుబడి** వి. **1.** సాగుబడి, సాగుపాటు, అధికారం. హరి. పూ. 2.36. హర. 5.8 ; **2.** దక్షత, సమర్థత. భాగ. 10 పూ. 1390. విణ. **1.** సాగిన, నెగ్గిన. చంద్రాంగ. 3.143 ; **2.** చెందిన, సంబంధించిన. ప్రబంధ. 161. **చెల్లుబడివాఁడు** విణ, మాట చెల్లేవాడు, ప్రసిద్ధుడు. బాస్కరా. యు. 747. **చెల్లువిడుచు** స.క్రి. స్వేచ్ఛగా ప్రవర్తింప నిచ్చు. శుక. 2.203. **చెల్లువెట్టు (-పెట్టు)** స.క్రి. కాళ్ళాకు జమ చేయు.

చెల్లె రూ.చూ. చెలియలు. వి. **1.** చెల్లెలు. ఉ. హరిశ్చ. 3.37 ; **2.** వాత్సల్యార్థకం. దశా. 8.82.

చెల్లెలికట్ట చూ. చెల్లెలు.

చెల్లెలు రూ.చూ. చెలియలు. వి. ఔ. అనుజ, తనకన్న చిన్నదైన సోదరి. శృం. నై. 7.11, ద. హిం. శా. సంపు. 4. శా. సం. 933. క్రీ.శ. 1241.

చెల్లెలికట్ట రూ.చూ. చెలియలి కట్ట. వి. సముద్రపు గట్టు, వేల. భాగ. 8.709.

చెల్లోకి చూ. చెల్లు. వి. మాటచెల్లుబడి, చెలామణి.

చెల్వ రూ.చూ. చెలువ. వి. **1.** స్త్రీ. భార. విరా. 1.1 ; **2.** భార్య. హరి. 4.154.

చెల్వగు చూ. చెల్వ.

చెల్వము రూ.చూ. చెలువము. వి. **1.** అందం, శోభ, సొగసు, కాంతి. మను. 1.55 ; **2.** విధం, రీతి ; **3.** కుశలం, క్షేమం. విణ. సుందరమైన, అందంగలిగిన, మనోహరమైన. ఆము. 5.107.

చెల్వారు చూ. చెల్వ.

చెల్వు రూ.చూ. చెలువు. వి. **1.** విధం. కు. సం. 1.119 ; **2.** అందం, సొగసు, కాంతి, శోభ. భార. ద్రోణ. 5.114 ; **3.** మేలు, క్షేమం ; **4.** ప్రియం, ఇంపు ; **5.** కాంతి ; **6.** యుక్తం.

చెల్వగు రూ.చూ. చెలుపగు. అ.క్రి. ఒప్పు. <చెల్వు + అగు. **చెల్వారు** రూ. చెలువారు. అ.క్రి. ఒప్పు. భార.శాంతి. 1.349. **చెల్వు(డు** రూ. చెలువుడు. వి. **1.** ఉపపతి. రంకు మగడు, విటుడు. పాండు. 3.71 ; **2.** భర్త, మగడు ; **3.** సుందర పురుషుడు. **చెల్వొందు** రూ.చెలువొందు. అ.క్రి. ఒప్పు. నిర్వ. రా. 6.128.

చెల్వొందు చూ. చెల్వు.

చెళ్ళు వి. చెంపదెబ్బ ధ్వనికి అనుకరణం. ధ్వన్యను.

చెవ రూ.చూ. చెవ్వ. వి. గజ్జి, బాలారిష్టం.

చెవలకాడ వి. చెమ్మ నేలల్లోను, నల్లరేగడి నేలల్లోను మొలిచి పసుపుపచ్చటి పూలు పూసే పాకుడు కలుపు మొక్క.

చెవలకాయ రూ. చెవళకాయ. వి. గోరు చిక్కుడుకాయ.

చెవలకుండ చూ. చెవి[1]. వి. చేత్తోపట్టుకోడానికి వీలుగా పక్కన కాడలుండే కూరల పాత్ర.

చెవలమరిగె చూ. చెవి[1]. వి. అంచు లేకుండా పట్టుకోడానికి కాడలుండే మట్టిపాత్ర.

చెవలనట్టి రూ.చూ. చెవుల చట్టి. వి. పట్టుకోడానికి రెండు వైపుల ఆధారం ఉన్న చిన్న మట్టిపాత్ర.

చెవలాకు వి. చెమ్మనేలల్లోను, నల్లరేగడి నేలల్లోను మొలిచి పసుపు పచ్చని పూలుపూసే పాకుడు కలుపుమొక్క.

చెవళకాయ రూ.చూ. చెవలకాయ. వి. గోరు చిక్కుడు కాయ, మటిక్కాయ, గోకరికాయ.

చెవాకు చూ. చెవి[1].

చెవాల వి. పొడుగాటి కాయగల ఒకరకం పార.

చెవి[1] రూ. చెవు. వి. **1.** కర్ణం, వీను, శబ్దగ్రహణం కలిగిన శరీరావయవం. కు. సం. 1.81, భార. ఉద్యో. 1.304; **2.** రాట్నం భాగాల్లో ఒకభాగం. కదురు తిరగటానికి వీలుగా రాట్నం బొమ్మకు బిగించిన తోలుముక్క. భక. 2.419; **3.** గిలకకు ఆధారంగా దోర్నపట్టె మీద బిగించిన చిన్నకొయ్య; **4.** స్తంభంపై అంచున రెండు వైపులా మేకు బండీ చేసిన చెక్కలు; **5.** ఇటికచ్చును పట్టుకోడానికి పెట్టినపిడి; **6.** పొయ్యిలు, పెనాలు మొ. వాటిని పట్టుకోడానికి పక్కల్లో బొద్దుగా ఉంచిన భాగం; **7.** తంబూర తంతెలను బిగించు కొయ్యమేకు రాటంలో కదురు అమర్చటానికి బిగించిన తోలుముక్క; **8.** డబ్బా రాట్నానికి గంటం బిగించే నిలువు చెక్క; **9.** డబ్బా రాట్నానికి గంటం బిగించే బొమ్మకు చేసిన చిల్లు; **10.** చేతిమగ్గం పలక వేలాడదీయటానికి ఆధారంగా ఉండేపక్క భాగం; **11.** మరమగ్గ. సొరుగు చివరనాడెను ఆపటానికి బిగించినకొయ్య చెక్క; **12.** అడ్డదారి రాయి, మగ్గానికి తగిలించి ఉన్న పడుగు నేలకు ఆనకుండా ఊనికగా పెట్టిన కొయ్య.

క. కీవి, కీమి. చెవి; కొడ. కెవిన్; తు. కెచి, చెరతు; త. చెవి. చెవి; చెదిటు. కపోలం; మ. చెవీ. చెవి, చెవియొక్క బయటి భాగం: చెవిక్క. వినటం; చెప్తటు, చెకిటు. చెవి, చెవిబయట భాగం; కో. కియ్వ్. కెన్. చెవి; తొ. కిఫై; గోం. కవీ; కుఇ. క్రికు. చెవి; క్రీకు. చెవులు; కువి. కీరియూ; పర్జీ. కెకొల్; కొలా. కెవ్; నా. కెవ్; గ. ఒల్లా. కెకొల్; కురు. ఖేబ్డా; మాల్తో. కెఖ్వ్; బ్రా. ఖఫ్. పో.చూ. సం.శ్రవస్. కర్ణం.

చెవాకు రూ.చూ. చెవియాకు. వి. కర్ణ భూషణం. పి. శకుం. 4.78. **చెవికట్టు** వి. గిలకకు ఆధారంగా దోర్నపట్టె మీద బిగించిన చిన్నకొయ్య. **చెవికఱచు** రూ. చెవిగఱచు. అ.క్రి. గుసగుసలాడు. కొండేలు చెప్పు. **చెవికాయాకు** చూ. చెవ్వాకు[2]. వి. ఒకరకం ఆకు. **చెవికిచ్చియగు** అ.క్రి. కర్ణపర్వముగు, వినటానికి ఇంపుగాఉండు. పాండు. 1.151. **చెవికింజేఁదు** వి. వినటానికి అసహ్యమైన విషయం. భార. ఉద్యో. 2.94. **చెవికిందియ్యబుగాఁబల్కు** స.క్రి. మధురంగా మాట్లాడు, వినటానికి ఇంపుగా ఉండేటట్లు మాట్లాడు. ఉ. హరి. 1.128. **చెవికివేఁడిగఁబల్కు** స. క్రి. మనసు బాధపడేటట్లు మాట్లాడు. ప్రభా. 3.132. **చెవికెక్కు** అ.క్రి. గ్రహింపుకల్గు, నచ్చు, మనసుకెక్కు. <చెవి[1] + కున్ + ఎక్కు. **చెవికొణక** వి. కొనచెవి. **చెవికొఱికిపుల్లింగాలుపెట్టు** స.క్రి. ఒకరిపై రహస్యంగా ఏదేదో చెప్పి ద్వేషం కలిగించు. **చెవికొఱుకు** అ.క్రి. గుసగుసలాడు, కొండేలు చెప్పు. బహుబా. 5.76. **చెవికోసికొను** స.క్రి. ఆనత్తితో వినగోరు. **చెవిగఱచు(-కఱచు)** రూ.చూ. చెవికఱచు. స.క్రి. రహస్యంగా చెప్పు. **చెవిగాడి** వి. రాట్నం చెవికి ముందువైపు పెట్టినచిల్లి. **చెవిగుట్టులు** ని.బ.వ. చాడీలు. **చెవిగూబ** వి. చెవిబొక్క, గూబ. కర్ణరంధ్రం. **చెవిగూబలదరు** అ.క్రి. బాగా దెబ్బతగులు. <చెవిగూబ +-లు + అదరు. **చెవిగోసినమేకవలెంబఱచు** అ.క్రి. **1.** మేమే అని అరచు; **2.** ఏడ్చు. **చెవిచెక్కు నెఱుగకుండఁజెప్పు** స.క్రి. అతిరహస్యంగా చెప్పు. భోజ. 6.144. **చెవిచెంతఁజేర్చు** స.క్రి. ఆదరంగా చూచు. జైమిని భా. 1.86. **చెవిచెందు** రూ.చూ. చెవిఁజెందు. అ.క్రి. వినపడు. కువ. చ. 4.168. **చెవిచేఁపగు** అ.క్రి. అప్రియమగు. **చెవిచేసికొను** స.క్రి. ఆనత్తితో వినగోరు. **చెవిచౌరుపాము** వి. కర్ణజలూక, చెవిజలగ. **చెవిఁజెందు** రూ. చెవిచెందు. అ.క్రి. వినబడు, చెవిలో పడు. బోజ. 5.222. **చెవితమ్మి** వి. పోగులు ఉంచుకొనే తావు, చెవి కింది భాగంలో ఉన్న మెత్తని ప్రదేశం. **చెవితొలి** వి. బొమ్మ చెవి (తోలుముక్క) కి కదురు తగిలించటానికి పెట్టిన చిల్లి. **చెవిదండపల్కు** స.క్రి. రహస్యంగాచెప్పు. కళా. 4.113. **చెవిదాకావచ్చు** అ.క్రి. ఎరుకకి వచ్చు. తెలియు. **చెవిదార్చు(-తార్చు)** అ.క్రి. చెవిఒగ్గు. మను. 4.17. **చెవిదిడ్డి** వి. రాట్నం చెవికి పెనకవైపున పెట్టిన చిల్లి. **చెవిదేలగిలనిచ్చు** స.క్రి. చెవి వాలవేయు. విప్ర. 2.70. **చెవిదోర(గట్ట(జెప్పు (-చెప్పు)** స.క్రి. చెవినిల్లు కట్టుకొని చెప్పు, అనేక పర్యాయాలు చెప్పు. **చెవిదోర(గట్టు** అ.క్రి. మిక్కిలి చెప్పుటతో చెవులు చీములు కట్టు. **చెవిదోర(బెట్టు (-పెట్టు)** స.క్రి. చెవిఒగ్గిపిను, విను. ఆం. భా. 3.119. **చెవినపేనువాఱు (-పాఱు)** అ.క్రి. మాటగైకొను. **చెవినాను (-ఆను)** స.క్రి. చెవిపెట్టుకొను, విను. వర. రా. అయో. పు. 270, పం. 24. **చెవినిడు (-ఇడు)** స.క్రి. విను. **చెవినివడు** అ.క్రి. ఎరుకకు వచ్చు, తెలియు. **చెవిని పెట్టకుండు** స.క్రి. వినకపోవు. **చెవినిల్లుకట్టుకొని పోరడం** వి. ఎల్లప్పుడు దగ్గరుండి అనేక సార్లు చెప్పటం. **చెవినిల్లుగట్టు (-కట్టు)** అ.క్రి. ఎల్లప్పుడు దగ్గరనే ఉండు రాఘవ. 4.54. **చెవినిల్లుగట్టుకచెప్పు** స.క్రి. నిరంతరం బోధచేయు. విప్ర. 5.40. **చెవినిల్లుగట్టుకపోరు** స.క్రి. చెవినిల్లు కట్టుకొని చెప్పు. **చెవినిల్లుగట్టుకొను** అ.క్రి. ఎల్లప్పుడు

దగ్గర ఉండు. **చెవినివేయు** స.క్రి. ముందుగా చెప్పిఉంచు. **చెవినులుము** స.క్రి. దండించు, శిక్షించు. **చెవిపట్టితెచ్చు** స.క్రి. బలా త్కారంగా లాక్కొనివచ్చు. మను. 4.34. **చెవిపట్టి** వి. పత్తిరాట్నం తిప్పటానికి కుడివైపు నిలువుకొయ్యకు బిగించిన పిడి. **చెవిపుండు** వి. కర్ణపాకం. **చెవిపెట్టు** రూ. చెవిఁబెట్టు. స.క్రి. చెవిఒగ్గు, శ్రద్ధవహించు వినుఁకు. సం. 1.81. **చెవిపేద** వి. చెప్పుడు మాటలు నమ్మేవాడు. **చెవిపోగుబు** వి.బ.వ. తమ్మంట్లు, అంటుజోళ్ళు. **చెవిపోటు** వి. చెవిలోకలిగే బాధ, కర్ణశూల. **చెవిబొక్క** వి. చెవిగూబ, కర్ణరంధ్రం. **చెవిమెలివేయు** స.క్రి. శిక్షించు. బలపంతం పెట్టు. **చెవిమొదలు** వి. చెవిగూబ. **చెవిఁబడు (-పడు)** అ.క్రి. వినపడు. కువ.చ. 4.168. **చెవిఁబెట్టు (-పెట్టు)** రూ.చూ. చెవిపెట్టు. స.క్రి. విను. బహుళా. 5.6. **చెవిఁబొందు** అ.క్రి. వినపడు. భార. ఆను. 1.360. **చెవియాకు (-ఆకు)** రూ. చెవాకు, చెవ్వాకు[1]. వి. కర్ణభూషణం, తాటంకం, చెవికమ్మ. పండి.చ. 1.215. కాశీ. 2.72. **చెవియార** క్రి.విణ.ద్రు. చెవితృప్తి పొందేటట్లుగా. భార.అశ్వ. 2.49. **చెవియుఁజెక్కునెఱుఁగకుండ** క్రి.విణ.ద్రు. ఎవరికీ తెలియకుండా. భోజ. 6.144. **చెవియొగ్గు (-ఒగ్గు)** స.క్రి. ఆలకించు. **చెవియొడ్డు (-ఒడ్డు)** స.క్రి. చెవియొగ్గు. భార.ఉద్యో. 1.23. **చెవిలోఁజెప్పు (-చెప్పు)** స.క్రి. రహస్యంగా చెప్పు. కళా. 4.50. **చెవిలోసూఁదు (-ఊఁదు)** స.క్రి. రహస్యంగా దుర్బోధలు చేయు. **చెవిలోవేయు** స.క్రి. రహస్యంగా తెలియచేయు. **చెవిలోవేసికొను** స.క్రి. మనసుపెట్టివిను. **చెవిలోసొంటి కొమ్మారు** అ.క్రి. మూర్ఛపడినప్పుడు శుశ్రూష చేయు. రామాభ్యు. 8.103. **చెవివాలఁబెట్టు (-పెట్టు)** స.క్రి. ఆలకించు. **చెవివాలవేయు** అ.క్రి. చెప్పుడు మాటలకు లోబడు. **చెవివేయు** స.క్రి. చెప్పు. **చెవిలేవలవేయు** స.క్రి. అంగీకరించు. వేంక.పంచ. 1.754. **చెవిసోకఁజెప్పు(-చెప్పు)** స.క్రి. మనసునకు నాటేటట్లు చెప్పు. విజయ. 1.31. **చెవులకంచుడు** వి. చెవులుండే మట్టిపాత్ర. **చెవులకడాయి** వి. రెండంగుళాల లోతులో అడుగు వెడల్పుతో రెండంచులతో ఉండే మట్టిపాత్ర. **చెవులకమ్మి** వి. మరమగ్గం బొమ్మకు, నిలువుపట్టికు, ఏటవాలుగా బిగించిన కర్ర. **చెవులకుండ** వి. చేత్తో పట్టుకోడానికి వీలుగా పక్కల్లో కాడలుండే కూరల పాత్ర. **చెవులకొయ్య** వి. ఒకరకం లోహపుపాత్ర. **చెవులచట్టి** రూ. చెవలసట్టి. వి. పట్టుకోడానికి రెండువైపుల ఆధారం ఉన్న చిన్న మట్టిపాత్ర. **చెవులచిప్ప** వి. మూతి వెడల్పు తక్కువగా ఉంది పట్టుకోడానికి కడేలుండే మట్టిపాత్ర. **చెవులటికె** వి. చెవుల చట్టి, పట్టుకోడానికి పక్కలో చెవులుండే చిన్న మట్టిపాత్ర. **చెవులతాడు** వి. పంటె తల చిట్టెలకు పైవైపున ఆకుల్ని కలిపి కట్టిన తాడు. **చెవులపట్టి** రూ. చెవులపట్టె[1]. వి. నిలువుగుంజల మీద వేసిన అడ్డకొయ్య, మోటబావి. **చెవులుపట్టె[1]** రూ.చూ. చెవులపట్టి. వి. మోటబావి కొమిరెల మీద ఉన్న అడ్డపట్టె. **చెవులపట్టె[2]** వి. ఒకరకం లోహపు పాత్ర. **చెవులపండుగు** రూ.చూ. చెవులపండువు. వి. విన సొంపు, చెవికి ఆనందకరమైన విషయం. **చెవులపండువు** రూ. చెవులపండుగు. వి. చెవికి ఆనందకరమైన విషయం. భార.శల్య. 2.193. **చెవులపాములు** వి.బ.వ. రెండు చెవుల మీద పాము పడగల్లాగా ఉండే నుళ్ళు. **చెవులపిల్లి** వి. చెవులపోతు, కుందేలు. **చెవులపిల్లితీగ** వి. బాలబందరాడ. **చెవులపీట** వి. రాట్నంపేటకు ఎడమవైపున కదురు బిగించే నిలువుకొయ్య. **చెవులపువు** రూ.చూ. చెవులపూవు. వి. చెవికి పెట్టుకొనే ఒక నగ. యయా. 4.90. **చెవులపువ్వు** రూ.చూ. చెవులపూవు. వి. చెవికి పెట్టుకొనే ఒక నగ. ఆం.భా. 2.148. **చెవులపూపు** రూ. చెవులపువు, చెవులపువ్వు. వి. చెవికి పెట్టుకొనే ఒక నగ. కళా. 7.60. **చెవులపోతు** వి. శశం, కుందేలు. ఉ.రా. 6.235. **చెవులబొమ్మ** వి. రాట్నంపీటకు ఎడమ వైపున కదురుబిగించే నిలువు కొయ్య. **చెవులంబెట్టుకొను** స.క్రి. విను.ఉ.హరి. 1.184. **చెవులఁబెట్టు (-పెట్టు)** స.క్రి. చెప్పినది విను. నలచ. 5.141. **చెవులఁబోయు (-పోయు)** స.క్రి. చెప్పు. బోధలుచేయు, భార. స్త్రీ. 1.142. **చెవులరాయి** వి. దండెను మోసే పంగల కొయ్య. **చెవులలోచెట్లుమొలుచు** స.క్రి. వినిపించుకోకపోవు. **చెవులలోవేళ్ళుపెట్టుకొను** స.క్రి. ఏమాత్రం వినకపోవు. **చెవులవ్రేళ్ళు చొనివికొను** స.క్రి. చెవులు మూసుకొను. **చెవులాకు** వి. ఎలుక చెవి ఆకు. **చెవులారన్** క్రి.విణ.ద్రు. చెవులు తృప్తి పొందేటట్లుగా. నిర్వ.రా. 10.43. **చెవులుగడియలుపడు** అ.క్రి. తిండిలేక పోవటంతోనో, పెద్ద శబ్దం వల్లనో చెవులు మూసుకొనిపోవు. పాండు. 3.103. **చెవులుగఱచు(-కఱచు)** స.క్రి. కొండేలు చెప్పు. వేంక. పంచ. 1.445. **చెవులుగింగురుమను** అ.క్రి. దెబ్బతో చెవుల్లో శబ్దం పుట్టు. **చెవులుచికిలీచేసుకొను** స.క్రి. సావధానంగా విను. **చెవులుచిందరపడు** అ.క్రి. చెవులుచిల్లులు పడినంత ధ్వని కలుగు. **చెవులుచిందర్లువోవు (-పోవు)** అ.క్రి. చెవులు చిల్లులుపడు. విప్ర. 4.19. **చెవులుచిందఱపోవు** అ.క్రి. చెవులు తూట్లుపడు. కళా. 7.19. **చెవులుచిందఱలుపోవు** అ.క్రి. చెవులు తూట్లు పడు. **చెవులుచిల్లులువోవు (-పోవు)** అ.క్రి. చెవులు తూట్లు పడు. శృం.నై. 4.24. **చెవులుచీములుగట్టు(-కట్టు)** అ.క్రి. దుర్భాషలతో బాధకలుగు, వినరాని మాటలవల్ల బాధ పడు. భార.ఉద్యో. 2.10. **చెవులుజాడించు** అ.క్రి. వెళ్ళు. **చివులుఱూడించుకొను** అ.క్రి. పనికాక వెనుతిరుగు. **చెవులుతూఁటుపడు** అ.క్రి. చెవులు చిల్లులుపడేటంత ధ్వని కలుగు. **చెపులుతెగినవెధవ** వి. ఒకతిట్టు, నిష్ప్రయోజకుడు. **చెవులుదుల్పు** స.క్రి. నిర్లక్ష్యంచేయు. **చెవులుపట్టాడించు** రూ.చూ. చెవులువట్టియాడించు. స.క్రి. లోకువచేయు. విజయ. 2.106. **చెవులువట్టియాడించు** రూ.చూ. చెవులువట్టియాడించు. స.క్రి. వేళాకోళంచేయు, లోకువచేయు. **చెవులుపిండు** స.క్రి. బలవంతంచేయు. **చెవులుబిదెర్లువడు (-పడు)** అ.క్రి. చెవులు వినపడకుండ అగు. **చెవులుబీటలువాఱు (-పాఱు)** అ.క్రి. చెవులు గింగుర్లుపోయే శబ్దం కలుగు. భార.ద్రోణ. 3.222. **చెవులువట్టియాడించు** రూ. చెవులు పట్టాడించు, చెపులుపట్టియాడించు. స.క్రి. వశవర్తిని చేసికొను. నిర్వ.రా. 4.22. **చెవులుసోకు** అ.క్రి. వినబడు,

చెవిబడు. వార.ద్రోణ. 2.230. **చెపులేసులు** వి. మహమ్మదీయులు కూరాకు వాడే చిన్న మట్టిపాత్ర.

చెవి[2] రూ. చెయ్, చెయి[2], చెయ్యి[2]. వి. తాళంచెవి. బహుళా. 5.98.

పో. షావి ; ఫ్రెం. క్లీ.

< పో. షావి.

చెవికెలు వి.బ.వ. గట్టినూలు పోచలు.

చెవిటి చూ. చెవుడు.

చెవిటికిఁబట్టినసంకు చూ. చెవుడు.

చెవిటిపంచాయితీ చూ. చెవుడు.

చెవిటిమాలోకం చూ. చెవుడు.

చెవిటిములు చూ. చెపు.

చెవిటిమూఁగ చూ. చెవుడు.

చెవిటివాఁడు చూ. చెవుడు.

చెవు రూ.చూ. చెవి[1]. వి. మరమగ్గం బొమ్మకు, నిలువుపట్టెకు ఏటవాలుగా బిగించిన కర్ర.

చెవిటిములు రూ.చూ. చేడుములు. చూ. చెవి[1]. వి. నేత నేసేటప్పుడు గుడ్డను బిర్రు పెట్టటానికి, అంచుచివర గుచ్చే సన్నటి లోహపు ముక్క. **చెవుకట్టు** వి. **1.** స్తంభంపై అంచున రెండువైపులా మేకు బండీ చేసిన చెక్కలు ; **2.** గిలకకు రెండువైపులా ఆధారంగా నిలబడిన చిన్న కొయ్యముక్క ; **3.** గోడలో బిగించే దర్వాజాకమ్మి ; **4.** మరమగ్గం బొమ్మకు నిలువుపట్టెకు ఏటవాలుగా బిగించిన కర్ర. **చెవుకట్టుతాడు** వి. చేతిమగ్గం పలక బుజానికి కట్టిన చిన్న దారం. **చెపుకట్టు** వి.బ.వ. కపిలె బిళ్ళను అమర్చేందుకు దూలం పైన బిగించిన రెండు నిలువు కొయ్యలు. **చెవుగూట** వి. గోడలో బిగించే దర్వాజా కమ్మి. **చెవుగూటం** వి. దండెచెవి, దండెను మోసే పంగల కొయ్య పై భాగం. **చెవుపేట** వి. జువ్వాయిమోకు. బండికాడి నుండి పోలుకర్ర కిందగా డొలుపు వరకు అమర్చిన తాడు.

చెవుకాయలం వి. ఒకరకం కలుపుమొక్క.

చెవుడు వి. **1.** బధిరత్వం. కు.సం. 6.19 , భీమ. 5.115 ; **2.** పెద్ద విన్నపం.

క. కివ్రుడు, కివడు, కెప్పు. చెవిటివాడు, చెవిటిది ; కివ్రుఱు. చెవిటివాడు ; కివ్రుడ, కివడ, కెప్పు. చెవిటివాడు ; తు. కెప్పు, కెప్పుతన. చెవిటితనం ; కెప్పు. కెప్పి. చెవిటివాడు, చెవిటిది ; కెబురె. చెవిటివాడు ; త. చెవిటు. చెవిటితనం, చెవిటివ్యక్తి లేక జంతువు ; చెవిటున్, చెవిటి. చెవిటివాడు, చెవిటిది ; కో. కెర్‌వ్. చెవిటితనం ; కెర్‌ట్, కెర్‌వి. చెవిటివాడు, చెవిటిది ; కొండ. క్యుద్. చెవిటితనం ; కొలా. సెవడ్క. చెవిటి.

చెవిటి వి. వినపడనివాడు. నృసింహ. 2.90. **చెవిటికిఁబట్టినసంకు** వి. వ్యర్థం. కళా. 2.96. **చెవిటిపంచాయితీ** వి. అనలు సంగతి తెలియక చెప్పేతీర్పు. **చెవిటిమాలోకం** వి. చెవిటివాడు. **చెవిటిమూఁగ** వి. చెవుడూ, మూగతనం గలవాడు. **చెవిటివాఁడు** విణ. బధిరుడు. వినపడనివాడు. **చెవుడుకట్టె** వి. నేసిన గుడ్డ ముడుచుకుపోకుండా అడ్డంగా కిందివైపు బిర్రుపెట్టే కర్ర. **చెవుడుకట్టెములు** వి. నేత నేసేటప్పుడు గుడ్డను బిర్రు పెట్టటానికి, చివరగుచ్చే సన్నటి లోహపు ముక్క. **చెవుడుకర్ర** వి. దోనె ముందర, నేసిన గుడ్డ ముడుచుకు పోకుండా అడ్డంగా, కిందివైపు బిర్రుపెట్టే కర్ర. **చెవుడుకొను** అ.క్రి. చెవులు వినపడకుండు. **చెపుడుదారం** వి. చేకు కర్రకు లేదా చేడుబద్దకు చివరకట్టిన దారం. **చెవుడుపడు** రూ.చూ. చెవుడువడు. అ.క్రి. బధిరమగు, చెవుడుగలదగు. మార్క. 6.197. **చెవుడుపఱుచు** స.క్రి. చెవుడు కలుగజేయు. **చెవుడుపలుపు** వి. చేడుకర్రకు లేదా చేడుబద్దకు చివరకట్టిన దారం. **చెపుడుపాటు** రూ. చెవుడ్పాటు. వి. చెవిటితనం. **చెవుడువడు(-పడు)** రూ. చెవుడుపడు, చెపుడ్పడు. అ క్రి.. బధిరమగు, చెవుడుకలదగు. వార.మానస. 50. **చెవుడ్పడు** రూ.చూ. చెవుడువడు. అ.క్రి. బధిరమగు, చెవుగుగలదగు. శృం.నై. 4.28. **చెవుడ్పాటు** రూ.చూ. చెవుడుపాటు. వి చెవిటితనం.

చెవుడ్పడు చూ. చెపుడు.

చెవుడ్పాటు చూ. చెవుడు.

చెవుమాద చూ. చెవి[1]. వి. చెవిలో పుండు.

చెవులకంచుడు చూ. చెవి[1].

చెవులకడాయి చూ. చెవి[1].

చెవులకమ్మి చూ. చెవి[1].

చెవులకుండ చూ. చెవి[1].

చెవులకొయ్య చూ. చెవి[1].

చెవులచట్టి చూ. చెవి1.

చెవులచిప్ప చూ. చెవి[1].

చెవులటికె చూ. చెవి[1].

చెవులతాడు చూ. చెవి[1].

చెవులపట్టి చూ. చెవి[1].

చెపులపట్టె[1] చూ. చెవి[1].

చెపులపట్టె[2] చూ. చెవి[1].

చెవులపండుగు చూ. చెవి[1].

చెవులపండుపు చూ. చెవి[1].

చెవులపాములు చూ. చెవి[1].

చెవులపిల్లి చూ. చెవి[1].

చెవులపిల్లితీగ చూ. చెవి[1].

చెవులపీట చూ. చెవి[1].

చెవులపువు చూ. చెవి[1].

చెవులపువ్వు చూ. చెవి[1].

చెవులపూవు చూ. చెవి[1].

చెవులపోతు చూ. చెవి[1].

చెవులబొమ్మ చూ. చెవి[1].

చెవులంబెట్టుకొను చూ. చెవి[1].

చెవులఁబెట్టు చూ. చెవి[1].

చెవులఁబోయు చూ. చెవి[1].

చెవులరాయి చూ. చెవి[1].

చెవులలోచెట్లుమొలుచు చూ. చెవి[1].

చెవులలోవేళ్ళుపెట్టుకొను చూ. చెవి[1].

చెవులవేళ్ళుచెఅవికొను చూ. చెవి[1].

చెవులాకు చూ. చెవి[1].
చెవులారన్ చూ. చెవి[1].
చెవులుగడియలుపడు చూ. చెవి[1].
చెవులుగఱచు చూ. చెవి[1].
చెవులుగింగురుమను చూ. చెవి[1].
చెవులుచికిలీచేసుకొను చూ. చెవి[1].
చెవులుచిందరపడు చూ. చెవి[1].
చెవులుచిందర్లువోవు చూ. చెవి[1].
చెవులుచిందఱపోవు చూ. చెవి[1].
చెవులుచిందఱలుపోవు చూ. చెవి[1].
చెవులుచిల్లులువోవు చూ. చెవి[1].
చెవులుచీములుగట్టు చూ. చెవి[1].
చెవులుజాడించు చూ. చెవి[1].
చెవులుఝాడించుకొను చూ. చెవి[1],
చెవులుతూటుపడు చూ. చెవి[1].
చెవులుతెగినవెధవ చూ. చెవి[1].
చెవులుదుల్పు చూ. చెవి[1].
చెవులుపట్టాడించు చూ. చెవి[1].
చెవులుపట్టియాడించు చూ. చెవి[1].
చెవులుపిండు చూ. చెవి[1].
చెవులు బిదెర్లువడు చూ. చెవి[1].
చెవులుబీటలువాఱు చూ. చెవి[1].
చెవులువట్టియాడించు చూ. చెవి[1].
చెవులుసోకు చూ. చెవి[1].
చెవులేసులు చూ. చెవి[1].

చెవ్వ రూ. చెవ. వి. శిశుఖర్జువు, పిల్లలకుపట్టే గజ్జి. ఆం.భా. 2.129.

చెవ్వకాయలు వి.బ.వ. శిశుఖర్జువు, పిల్లలకుపట్టే గజ్జి.

చెవ్వంగము వి. నూనెతోడే గొట్టము, బొంబాయి, పంపు,

చెవ్వలాట వి. కామపరవశులు చేసే లీల.

చెవ్వాకు[1] రూ.చూ. చెవియాకు. వి. 1. కర్ణభూషణం. ఆం. భా. 2.147; 2. మునలిస్త్రీలు చెవులకు పెట్టుకొనే రంగు తాటాకు చుట్ట; 3. పేదకుటుంబాల్లో ముండమోపులు కమ్మలకు బదులుగా చాయ అద్దిన తాటాకును గుండ్రంగా చుట్టి చెవిలో పెట్టుకొనే ఆకు.

చెవ్వాకు[2] చూ. చెవికాయాకు. వి. ఎలుక చెవ్వాకు.

చెవ్వు వి. మూనకర్రలకు పక్కన బిగించిన చెక్కముక్క. కొయ్యస్తంభం పీటకు కిందుగా వేసిన పలచని చెక్క.

చెస్సు వి. చదరంగం, సొగటాలాట.

ఇం. *Chess*. చదరంగం.

<ఇం. Chess.

చే[1] రూ. చెయి[1], చెయ్యి[1], చేయి. వి. 1. హస్తం. కు.సం. 6.12; 2. వశం, అధీనత. భార.ద్రోణ. 2.315; 3. తొండం. ఆము. 4.187,

క. కెయ్, గెయ్, కయ్, కయి. చెయ్యి; కొడ. కయ్; తు. కై; త. కై, చెయ్; మ. కై, కయి; కో. కయ్; తొ. కొయ్; గోం. కై; కొం. కీఁ; కుఇ. కజు; కువి. కేయూ, కేజు; పర్జి. కెయ్; కొలా. కి; నా. కీ. (కీల్); గ. కి; ఒల్లా. కీఁ; కురు. ఖెక్తా; మాల్తో. కెకె.

పో.చూ. సం. శయ-. చెయ్యి.

<ఉ్రూ.ద్రా. *కెయ్.

చేఆసు రూ.చూ. చేతిఆసు. వి. చేత్తో పడుగునూలుపోసే కొయ్య పనిముట్టు. **చేకటిగుండ్లు** వి.బ.వ. 1. చేతికట్లు, సంకెలలు; 2. మురుగులు; 3. గాజులు; 4. తోడాలు. **చేకటులు** రూ.చూ. చేకట్లు. వి.బ.వ. చేతులకు పెట్టుకునే ఒకరకమైన కడియాలు. **చేకట్టుదండ** వి. ఇతరుల చేతుల్ని స్తభింపచేసే దండ. పి.శకుం. 1.113. **చేకట్లులు** రూ.చూ. చేకట్లు. వి.బ.వ. 1. సంకెలలు; 2. చేతికి పెట్టుకునే ఒక రకమైన కడియాలు. **చేకట్లు** రూ. చేకటులు, చేకట్లులు. వి.బ.వ. 1. చేతికట్టు, చేలి సంకెల. వసు. 2.45; 2. హస్తభూషా విశేషం. వేంక.ఆం.మాన. 1.130. **చేకత్తి** వి. 1. కరవాలిక, చేతికత్తి, చిన్నకత్తి. రామాభ్యు. 2.22; 2. మల్లులు పోట్లాడడానికి ఉపయోగించే కత్తి. ఆం.భా. 2.206. **చేకత్తికాఁడు** వి. 1. చేకత్తికలవాడు, మల్లుడు. ప్రబంధ. 616; 2. పీరుడు, భటుడు. **చేకలవాఁడు** రూ. చేగలవాఁడు. విజ. 1. బాహుబలశాలి, పరాక్రమవంతుడు. శేష. 4.92; 2. ఈవిగలవాడు, దాత. **చేకసి** వి. చేతుల దురద. **చేకాచు** అ.క్రి. సాయపడు, చేయద్దపెట్టు. వర.రా. బాల.పు. 49. 25 పం. **చేకానుక** రూ. చేకాన్క. వి. చేతితో ఇచ్చే కానుక, ఉపాయనం. భక. 3.534. **చేకాన్క** రూ. చూ. చేకానుక. వి. చేతితో ఇచ్చే కానుక, ఉపాయనం. దశా. 1.278. **చేకావలి** రూ. చేకావళి. వి. తాత్కాలికావసరాలకు చేతిలో ఉంచుకొనే డబ్బు. **చేకావళి** రూ.చూ. చేకావలి. వి. చేతిలో తాత్కాలికావసరాలకు ఉంచుకొనే సొమ్ము. **చేకాసు** వి. చేతిలోని డబ్బు. విప్ర. 4.16. **చేకురు** రూ. చేకుఱు, చేకూరు. అ.క్రి. 1. లభించు. కు.సం. 3.279; 2. సిద్ధించు, నెరవేరు; 3. చిక్కు, పట్టుపడు. **చేకుఱు** రూ.చూ. చేకురు. అ.క్రి. 1. సిద్ధించు, నెరవేరు. భార.ఉద్యో. 2.122; 2. లభించు, కలుగు. భార.భీష్మ. 3.293; 3. చిక్కు, పట్టుబడు. దశకు. 5.123. **చేకూడు** అ.క్రి. 1. లభించు, ప్రాప్తించు. భాగ. 8.575; 2. సిద్ధించు, నెరవేరు. యయా. 5.32. **చేకూనలు** వి.బ.వ. 1. చేతిబిడ్డలు; 2. చిన్నదూడలు. పండి.చ. 2.305 పు. **చేకూరు** రూ.చూ. చేకురు. అ.క్రి. 1. శక్యమగు. రం.రా.యు. 303 పు. 2 పం.; 2. అనుకూలమగు, వశపడు. ఆము. 4.222; 3. హస్తగతమగు, కలుగు, లభించు. రామాభ్యు. 3.82; 4. నెరవేరు, సిద్ధించు. దశా. 5.92. **చేకూరుచు** రూ. చేకూర్చు. న.క్రి. ఒనగూర్చు, సమకూర్చు. **చేకూరుపు** రూ. చేకూర్పు. వి. నమస్కారం, చేమోడ్పు. **చేకూర్చు** రూ.చూ. చేకూరుచు. స.క్రి. ఒనగూర్చు, సమకూర్చు. **చేకూర్పు** రూ.చూ. చేకూరుపు. వి. నమస్కారం. **చేకూలి** వి. ఎప్పటికప్పుడు ఇచ్చే కూలి, ఏరోజుకారోజు ఇచ్చే కూలి. పండి.చ. 1.49 పు. **చేకొణద** రూ. చేకొణిది. వి. క్షీరమోరట, ఒకానొక చెట్టు. **చేకొణిది** రూ.చూ. చేకొణద. వి. క్షీరమోరట.

చేకొణుచు రూ. చూ. చేకొణుపు. వి. పచ్చచెదలు. చేకొణుజు రూ.చూ. చేకొణుచు. వి. పచ్చరంగుగల చెదలు, శిఖిలి. చేకొణుచు రూ. చేకొణుచు, చేకొణుజు. వి. పచ్చ రంగు గల చెదలు. శిఖిలి. కాశీ. 6.58. **చేకొను** స.క్రి. **1.** నమ్ము, విశ్వసించు. భార. ఆది. 2.50 ; **2.** జయించు, వశపరచుకొను, స్వాధీనం చేసుకొను. భార. ఆది. 2.52 ; **3.** పుచ్చుకొను, గ్రహించు, తీసుకొను. భార. ఆది. 2.195; **4.** అనుభవించు. భార. ఆది 4.91; **5.** తోడ్కొను. భార. ఆది. 4.198 ; **6.** దగ్గరచేర్చుకొను, ఆదరించు, మన్నించు. భార. ఆది. 6.193 ; **7.** పరిగ్రహించు, స్వీకరించు. భార. ఆది. 7.155 ; **8.** లక్ష్యపెట్టు. శివత. సా. 308 ; **9.** పొందు, చెందు. భార. ఉద్యో. 1.210 ; **10.** తాల్చు, ధరించు. భార. భీష్మ. 1.246 ; **11.** రక్షించు. భార. భీష్మ. 3.241 ; **12.** తెలుసుకొను, గుర్తించు. భాస్క. రా. కిష్కిం. 210 ; **13.** ఆర్జించు, సంపాదించు. భాస్క. రా. యు. 907 ; **14.** పాణిగ్రహణం చేసుకొను, పెళ్ళాడు. భాగ. 10ఉ. 135 ; **15.** పట్టుకొను. మను. 4.24 ; **16.** భావించు. ఎంచు. పారి. 1.92. విణ. స్వీకరించే. కు.సం. 9.84. అ.క్రి. పూను, కడగు. కు.సం. 11.101, ప్రభా. 5.80. **చేకొద్దికుంచము** వి. అందుబాటులో ఉన్న అమూల్యవస్తువు. చంద్రాంగ. 1.57. **చేకొలుపు** స.క్రి. చేకానచేయు. **చేకోనితువ్వాలు** వి. ఒకరకం తువ్వాలు. **చేకోల** రూ.చూ. చేగోల. వి. చేతికర్ర. భాస్క.రా. అయోధ్యా. 205. **చేకోలు** వి. చేకానటం, పుచ్చుకోవటం. **చేగంజి** వి. నేతనేసేటప్పుడు పడుగుమీద చేతితో పూసే గంజి. **చేగడియ** వి. చేతితో తీసుకోతగిన గడియ. శుక. 2,127. **చేగలమెకము (-కలమెకము)** వి. తొండం కల జంతువు, ఏనుగు. అచ్చ. రా. సుందర. 108. **చేగలవాడు (-కలవాడు)** రూ.చూ. చేకలవాడు. విణ. **1.** బాహు బలశాలి, పరాక్రమవంతుడు ; **2.** ఈవిగల వాడు, దాత, త్యాగి. **చేగానుగు** వి. చేతితో తిప్పేగానుగ. హర. 1.18. **చేగిండి** వి. చిన్నగిండి, కూజా. దశా. 4.97. **చేగుంజ** వి. మగ్గంమీద నేత బిర్రు పెట్టటానికి మోకు కట్టే కొయ్య. **చేగుడ్డ** వి. నేత నేసేటప్పుడు, గంజిగాని నూనెగాని చేతికి అంటుకొన్నప్పుడు రుద్దుకోడానికి వాడే గుడ్డ. **చేగూటం** చూ. చేతిగూటం. వి. మగ్గం మీదనేత బిర్రుపెట్టటానికి మోకుకట్టే కొయ్య. **చేగూడ** వి. ఒకమనిషి మాత్రమే వేసేగూడ. **చేగొడ్డలి** వి. ఔ. గండ్రగొడ్డలి, చిన్నగొడ్డలి. భాగ. 9.467. **చేగొయ్య (-కొయ్య)** వి. మగ్గంమీద నేత బిర్రుపెట్టటానికి మోకుకట్టే కొయ్య. **చేగోడ** వి. చేపట్టుగోడ, మెట్టపక్కన కట్టేపల్చని పొట్టిగోడ. **చేగోడి (-కోడి)** రూ. చేగోజి. వి. భక్ష్యవిశేషం, కోడివడ. **చేగోజి** రూ.చూ. చేగోడి. వి. భక్ష్యవిశేషం. **చేగోల (-కోల)** రూ. చేకోల. వి. చేతికర్ర. చెన్న బసవ. 2,229. **చేచమురు** వి. **1.** నెయ్యి ; **2.** సొంతడబ్బును ఇతరులకు ఖర్చుపెట్టటం (అర్థవిపరి.). **చేచాచు** రూ.చూ. చేయిచాచు. అ.క్రి. **1.** ఆశపడు, అపేక్షపడు ; **2.** సిద్ధమగు. స.క్రి. అభ్యర్థించు, కోరు. **చేచాపు** రూ.చూ. చేసాపు. వి. నమస్కారం. **చేచేత(గుడిపించు** స.క్రి. స్వయంగా అనుభవింపచేయు. **చేచేతుల(జేసికొను** స.క్రి. స్వయంగా చేసుకొను. **చేజంత్రము** వి. చేతితో తిప్పేయంత్రం. హర. 1.22. **చేజోడి** వి. చేతులు చేతులు పట్టుకొని పోయేవాడు. కవిక. 4.99. **చేజిక్కు** అ.క్రి. వశమగు. రాధా. 2.105. **చేజేతుల** క్రి. విణ. ద్రు. తమకు తామురాగా, చేఆర. **చేతగులు** రూ. చూ. చేతవులు. అ.క్రి **1.** లభించు, దొరుకు ; **2.** నష్టం పడ్డ. **చేతడి** వి. **1.** చేతిలోఉన్నడబ్బు, పైసా. **2.** చేతబడి. **చేతడిచేయు** స.క్రి. లంచమిచ్చు. **చేతడియాఅకుండగా** క్రి.విణ.ద్రు. వెనుదెంటనే. హర. 2.103. **చేతడుపు** స.క్రి. **1.** కొంచెంగా తడుపు ; **2.** లంచమిచ్చు ; వి. **1.** లంచం ; **2.** కొద్దిగా పదును చేయటం. **చేతప్ప** వి. **1.** రాతతప్పు. పాండు 1.71 ; **2.** చేతితో చేసిన పొరపాటు. **చేతముకు** వి. చిన్నతముకు, చిన్నతుడుము. **చేతవులు** రూ. చేతగులు. అ.క్రి. **1.** లభించు, దొరుకు. ఉ. హరి. 5.22. **2.** నష్టం వచ్చు. **చేతాకిడి** వి. చేతితోముట్టుకోవడం. **చేతాఁకు** వి. సాహసం, తెంపు. భార. ద్రోణ. 2.302. **చేతాళము** వి. **1.** చేతులు తట్టటం, చేతులుచప్పుడు ; **2.** చేతబడి. **చేతాళంపాయ్యి** వి. సారెపైన కాక విడిగా చేతితోచేసిన వంటపొయ్యి. **చేతాళ్లు** వి.బ.వ. మల్లుని ఆయుధాలు. ఆం. భా. 2.207. **చేతావాతాకాకపోవు** అ.క్రి. చేతకాకపోవు, పనితెలియకపోవు. **చేతొట్టి** రూ.చూ. చెయితొట్టి. వి. బిందెడు నీళ్లుపట్టే చిన్నతొట్టి. **చేత్రాడు** వి. మల్లుని ఆభరణ విశేషం. ప్రబంధ. 78. **చేత్రాళ్ళు** వి.బ.వ. చేదతాళ్ళు. **చేదండ** వి. హస్తావలంబం, చేయూత. ద్వి. సార. చ. 3.115పు. 3పం. **చేదంతె** వి. **1.** పొలాన్ని చిన్న చిన్న మళ్ళుగా చేసుకోవటానికి ఉపయోగించే కొయ్యపరికరం ; **2.** కుప్పనుంచి ఎరువులాగే పరికరం ; **3.** కళ్ళంలో కంకులు, గగ్గులు లాగేకొయ్య పనిముట్టు. **చేదప్పిపోవు (-తప్పిపోవు)** అ.క్రి. చెయ్యిజారిపోవు. హంస. 2.215. **చేదప్ప (-తప్ప)** అ.క్రి. చేయిదాటిపోవు, గతించు. ఉ.రా. 4.105. **చేదరిసెనము** రూ.చూ. చేదర్సెనము. వి. చేకానుక. **చేదర్సెనము** రూ. చేదరిసెనము. వి. చేకానుక. జైమిని భా. 3.76. **చేదస్తి** వి. చేతిరుమాలు. **చేదివియ** రూ. చేదివ్వె. వి. దివిటీ, కరదీపం. మను. 5.71. **చేదివ్వె** రూ.చూ. చేదివియ. వి. దివిటీ, కరదీపం. భైజ. 3.74. **చేదుడ్డు** వి. చేతికర్ర. హరిశ్చ. 2.9. **చేదోడు (-తోడు)** రూ. చేయిదోడు. వి. సహాయం. కార్యసహాయం. భార. ఉద్యో. 1.377, దశకు. 4.84. **చేదోడుపడు** అ.క్రి. సహాయమగు, తోడ్పడు, హరి.ఉ. 5.201. **చేదోడువాదోడు** వి మాట సాయం. **చేదోయిముకుళించు** స.క్రి. నమస్కరించు. జైమిని భా. 1.104. **చేనిమ్మపండు** వి. అందుబాటులోఉన్న వాడు లేదా ఉన్నది. తాళ్ల. సం. 11.2 భా. 67. **చేనీరు** వి. చేతిలోకి తీసుకొన్న నీరు. వర.రా. యు. 196 పు. 12 పం. **చేనులుచు** స.క్రి. చేతిని మెలిపెట్టు. పండి.చ. 4.126 పు. **చేవెత్తురుకాకుండు** అ.క్రి. రక్తపాతం చేయకుండు. రాజ.చ. 2.89. **చేనేత** వి. చేతితో నేసే నేత. **చేపట్టిన మన్ననలు** వి.బ.వ. పొందిన బహుకృతులు. తాళ్ల. సం.

8180. చేపట్టు స.క్రి. 1. చేతితో పట్టుకొను. భార.ఆరణ్య. 1.300; 2. స్వీకరించు, గ్రహించు. భాస్క.రా. కిష్కిం. 1.30; 3. (ఆశ్రితులు మొదలైనవారిని) ఆదరించు, చేరదీయు. హరి.పూ. 1.37; 4. అనుగ్రహించు. నృసింహ. 5.144; 5. ధరించు, తాల్చు. ఉ.హరి. 2.146; 6. ఆశ్రయించు. భాగ. 1.91; 7. సంపాదించు. శృం.నై. 2.77; 8. నిర్ణయించు, స్థిరపరచు. శృం.నై. 6.36; 9. పహించు, పూను. శివరా. 1.103; 10. వివాహమాడు. మను. 6.56; 11. రతిలో కూడు, కలియు. కళా. 4.128; అ.క్రి. చేపట్టు పట్టు. భార.విరా. 1.81; వి. 1. పాణిగ్రహణం, పెళ్ళి. సిం.ద్వా. 4.23; 2. ముగ్గు మొ॥ వాటితో చేతితో పెట్టే పట్టు. పాండు. 4.168; 3. అవలంబం. భల్లా. 3. చేపట్టుగోడ రూ.చూ. చెయిపట్టుగోడ. వి. మిద్దెపై అంచుల దగ్గర, బట్టీ మళలపక్కన, కట్టే పల్చని పొట్టిగోడ. చేపట్టు(-గుంచము (-కుంచము) వి. 1. చేతిలోని కుంచం వంటి వాడు, ఎవరేది కోరితే అది ఇచ్చేవాడు. ఋక. 1.48; 2. స్వాధీనుడు. ఋక. 1.77. చేపట్టు(గొమ్మ(-కొమ్మ) వి. హస్తావలంబం, ఆశ్రయం. ఉ.రా. 1.37. చేపట్టుచేయు స.క్రి. భోజనానికి కూర్చునేముందు విస్తరి వేసేచోట ముందుగా నీళ్ళు చల్లి అలికి ముగ్గుపెట్టు, శుద్ధిచేయు. పాండు. 4.163. చేపట్లకువచ్చు అ.క్రి. కొట్లాటకు వచ్చు. ఉ.రా. 6.361. చేపట్లు వి. బ.వ. కలహం. ప్రబోధ. 4.27. చేపడవ వి. చేతితో నడిపే పడవ. హంస. 4.182. చేపడు అ.క్రి. 1. పట్టుపడు, దొరుకు. భార.ఉద్యో. 4.68; 2. లభించు. భార.భీష్మ. 2.199; 3. అగు, కలుగు. హరి.ఉ. 7.106; 4. వశమగు, అధీనమగు. ఆము. 4.200. చేపలక వి. మరమగ్గంలో పన్నెలిగించిన పై చెక్క. చేపల్లటీ వి. అంతర పల్లటి, ఒక రకం పావురం. చేపార రూ.చూ. చెయ్యిపార. వి. కూర్చుని పని చెయ్యడానికి పనికివచ్చే చిన్నపార. చేపాలు వి. చిరకపొత్తు, ఆసామి అరకతోనే సాగు చేసి రైతు పంటలో ఒకభాగం పంచుకొనే పద్ధతి, శ్రమ ఫలితం. చేపావడ వి. చేతి రుమాలు. రఘురా. 2.133. చేపుణికిళ్లు వి.బ.వ. చేతితో తడుపుకోవటాలు. ను.శ. 92. చేపూత వి. చేతితో పూసిన పూత. చేపెట్టు వి. చేతిదెబ్బ, దెబ్బ. గుద్దు. చేపెట్టుమేయు అ.క్రి. దెబ్బతిను. చంపూరా. 5.60. చేపెట్టె వి. చిన్న పెట్టి. అల్పమంజూష. చేపాయ్యి వి. చేబదులు, పద్దులేని అప్పు. చేబడి వి. పని, చేతిపని, చేతబడి, ప్రయోగం. సాంబో. 4.21. చేబడితె వి. ఏతం తొక్కే మనిషి పడకుండా పట్టుకోటానికి పక్కన పాతిన కొయ్య, (ఏతపుగుంజ) పట్టుగడ. చేబదను వి. కొద్దిపాటి తడిగల జిగురు. చేబదులు రూ. చేతి బదులు. వి. చేతి అప్పు, పద్దు మొదలగునవి రాయకుండా, వడ్డీ లేకుండా పుచ్చుకొన్న అప్పు. చేబంతులు వి.బ.వ. కందుక క్రీడావిశేషం. బ్రహ్మో. 3.30. చేబాడిత రూ. చేబాడిస, చేబాడిసె. వి. చిన్న బాడిత, చెక్కుడు సాధనం. కకుత్స. 2.23. చేబాడిస రూ.చూ. చేబాడిత. వి. చిన్న బాడిత. చేబాడిసె రూ.చూ. చేబాడిత. వి.చిన్నబాడిత. చేబారలువిడు అ.క్రి. వట్టిచేతులు చాపు, అంగలార్చు. వర.రా. కిష్కిం. పు. 498 పం. 3. చేబారలువెట్టు అ.క్రి. పారిపోవు, అంగలార్చు. రాజగో. 1.46. చేబియ్యము వి.బ.వ. చేతితో బాగుచేసిన బియ్యం, దంపుడు బియ్యం. చేబిరుసులు వి బ.వ. ఒక విధమైన బాణసంచు. రాజ వా. 5.61. చేబుట్టి వి. ఊదే సాధన విశేషం. ద్వి.పరమ. 7.498. చేబోడి వి. చేతిలో ఏమీ లేనివాడు. నిరుపేద. కవిక. 4.90. చేమగ్గము వి. పడుగులో పేక దారపుకండె బిగించిన నాడె చేతతో వేస్తూ నేసే మగ్గం, చేతిమగ్గం. చేమన్ను రూ.చూ. చెయ్యిమన్ను. వి. చేతితో పూత పెట్టే మన్ను. చేమఱచు అ.క్రి. హస్తకౌశల మానుష్యడగు. కళా. 4.184. చేమాకుపెట్టు వి. సారె చక్రానికిచుట్టూ మన్ను మెత్తి పైన నునుపుకోసం పేడ, మట్టి కలిపి పూత పూయడం. చేమించు అ.క్రి. చేయి దాటిపోవు. వర.రా. కిష్కిం. పు. 353, పం. 12. చేమిరి వి. 1. ఆతంచనం, తోడు. వేంక.పంచ. 4.455; 2. మిరప, వంగ, మొ. వాటి నారు నాటినవెంటనే పాదు మొదట పోసే కొద్దినీళ్ళు. చేమిరిపడు అ.క్రి. విరుగుపడు, తోడుపెట్టు. చేమీఁదుగా క్రి.విణ.క్రు. చేతిలో. పాండు. 4.267. చేముంచినేరముచేయు స.క్రి. బుద్ధిపూర్వకంగా తప్పుచేయు, చేజేతులా చేయు. విష్ణుపు. 4.266. చేమేకు వి. మగ్గంమీద నేత బిగ్రు పెట్టటానికి, మోకుకట్టే కొయ్య, చేతిగూటం. చేమేకులకొయ్య వి. మగ్గంమీద నేత బిగ్రు పెట్టడానికి మోకు కట్టే కొయ్య, చేతి గూటం. చేమొగుచు అ.క్రి. చేతులు ముడుచు, చేతులు జోడించు, నమస్కరించు. వైజ. 2.7. చేమొగుపు వి. నమస్కారం, ప్రణతి, ప్రబంధ. 880. చేమోడుచు రూ.చూ. చేమోడ్చు. స.క్రి. నమస్కరించు. చేమోడ్చు రూ. చేమోడుచు. స.క్రి. నమస్కరించు. ఆం.నా.సం.మాన. 31. చేమోడుపు రూ.చూ. చేమోడ్పు. వి. నమస్కారం. చేమోడ్పు రూ. చేమోడుపు. వి. నతి. ఉ.రా. 4.224. చేయప్ప (-అప్ప) వి. చేబదులు, పద్దు లేకుండ తీసుకొన్న అప్పు. ఋక. 2.368. చేయము వి. ఆధరణ విశేషం. చేయమ్ము (-అమ్ము) వి. చేతితో విసిరే బాణం. ద్వి.పరమ.వి. 6.485 వ. చేయలఁతి విణ. అధీనమైన, వశమైన, సాధ్యమైన. నిర్వ.రా. 4.84. వి. 1. చేతిబలం. భార.ద్రోణ. 4.243; 2. సమీపం. భాస్క.రా.ఆరణ్య. 2.46. చేయాడు (-ఆడు) అ.క్రి. ఖర్చు పెట్టటానికి డబ్బు కలుగు. చేయిచ్చు (-ఇచ్చు) అ.క్రి. 1. చేతికి దొరుకు. శృం.నై. 2.46; 2. మోసంచేయు. చేయీత వి. తెప్ప మొ॥ లేకుండ చేతులతో ఈదే ఈత. భార.విరా. 4.213. చేయూత (-ఊత) వి. కరావలంబం, ఆధారం. రం.రా.ఉ. 172 పు. 20 పం. చేయూఁదుకొను అ.క్రి. చేతుల్ని ఆధారంగా దేనిపైనో ఆనించు. పండి.చ. 5.279 పు. చేయెత్తు (-ఎత్తు) వి. నిలువెత్తు. మనిషి నిలచి చేయి పైకెత్తినప్పుడుండే ఎత్తు. ఇందు. 3.48. స.క్రి. 1. నమస్కరించు. సారంగ. 2.204; 2. చేతిని పైకెత్తు. చేయేతము (-ఏతము) వి. చేతితో ఉపయోగించే ఏతాం. హంస. 1.186. చేయొడ్డు స.క్రి. అడ్డుపెట్టు. భార.శాంతి. 4.158. చేరాటం వి. నూలు తీసే రాట్నం. చేరొత్తు వి. తట్టురాయి, పక్కకట్టురొత్తు, కట్టుబడి చేసేటప్పుడు సమయానికి అందుబాటులో ఉన్న రాయి. చేలాగిచ్చు

స.క్రి. చేయూతనిచ్చు. ఇందు. 3.27. **చేలాగు** వి. చేయూత కైదండ. ఇందు. 3.27. **చేవట్టికాలుద్రొక్కు** స.క్రి. పెండ్లి యాడు. <చే¹ + పట్టు + -ఇ + కాలు + త్రొక్కు. **చేవట్టి తిగుచు(-పట్టితిగుచు)** స.క్రి. చేయిపట్టి లాగు. కళా. 7.123. **చేవడి** వి. చేతి వాడి, చేవాడి, దొంగతనం. **చేవడించు** స.క్రి. చేతితో పట్టుకొని నలిగిపోయేటట్లు చేయు. పాండు. 3.89. **చేవదలు** స.క్రి. **1.** వదలు, విడిచిపెట్టు. కకుత్స్థ. 2.91; **2.** దానంచేయు. **చేవలంతి** రూ.చూ. చేవలఁతి. వి. **1.** చేతి శక్తి, భుజశక్తి; **2.** సమీపం; విణ. ఆధీనమైన, వశమైన. **చేవలఁతి** రూ. చేవలంతి. వి. **1.** చేతి శక్తి, భుజశక్తి. హర. 1.20; **2.** సమీపం. పి.శకు. 1.132; విణ. ఆధీనమైన, వశమైన. పాండు. 3.118. **చేవాటు** విణ. సమీపంగా ఉన్న, తక్కువదూరంలో ఉన్న. ద్వి.హరిశ్చ. పూ. 1830. **చేవాటునేల** వి. సమీపప్రాంతం, చేతితో రాయి విసిరినంత దూరం. గౌ.హరి.ప్రథ.పంక్తి. 1729.30. **చేవాడిమెఱయు** స.క్రి. చేతి మెలకువ చూపు. వర.రా.యు. పు. 366 పం. 13. **చేవాఁడి** వి. చేతి దురుసుతనం. ప్రబంధ.767. **చేవాఁడికాఁడు** వి. చేతిలో చురుకు గలవాడు. దొంగ. సాంబ.మాన. 12. **చేవార్చె** వి. పొడుగు చాలనప్పుడు మోట మోకు చివర అతికే కాడుముక్క. **చేవాలు** వి. సురికను మెదిపే పని ముట్టు. **చేవిచ్చు** స.క్రి. నమస్కరించు. **చేవిడుచు** స.క్రి. విడిచిపెట్టు, వదలు. పీడు. **చేవిప్ప** వి. నమస్కృతి, దండం, నతి. ప్రబంధ. 880. **చేవీచు** ఆ.క్రి. చెయ్యి వీచు, సైగ చేయు. **చేవెలుఁగు** వి. **1.** ఎదుటి వస్తువు బాగా కనిపించటానికి చేతితో కంటికి పెట్టుకొనే అడ్డు, హస్తావరణం. హర. 2.49; **2.** దివిటీ, కాగడా. **చేవేసినవ్వు** అ.క్రి. చేరులు చరచి నవ్వు. ద్విప.కావ్యా. 129. **చేవ్రాలు** వి.బ.వ. **1.** చేతిలోని రేఖలు, నవనాథ. 3.145 పు.; **2.** సంతకం. **చేవ్రేలు** వి. కరాంగుళి, చేలివేలు. **చేసడలు** స.క్రి. వదలు, విడుచు. వసు. 6.84. **చేసన్న** వి. చేసైగ, అభినయం. **చేసన్నసురుతులు** వి.బ.వ. అభినయ హస్తాలు. **చేసన్నాయి** వి. ఊదే సన్నాయి, వాద్యవిశేషం. **చేసరులు** వి.బ.వ. హస్తా భరణ విశేషం. హంస. 5.356. **చేసఅచినగు (-చఅచినగు)** అ.క్రి. చేతులు కొట్టి నవ్వు. శృం.నై. 2.46. **చేసాఁచి అడుగు** స.క్రి. యాచించు. **చేసాఁచు** రూ.చూ. చెయి చాఁచు. అ.క్రి. **1.** అపేక్షపడు, ఆశపడు. ఉ.హరి. 5.155; **2.** సిద్ధమగు. కాశీ. 1.109. స.క్రి. అభ్యర్థించు, కోరు. **చేసాఁపు** రూ. చేచాఁపు. వి. నమస్కారం. ప్రబంధ. 880. **చేసేత** అవ్య.క్రియా. **1.** ఒకరొకరి చేతిమీదుగా. నిర్వ.రా. 1.26; **2.** పెంటనే. భార.శాంతి. 3.251; **3.** స్వహస్తాలతో, స్వయంగా. వరాహ. 7.60. **చేసైగ** వి. చేతితో చేసే సంజ్ఞ.

-చే² రూ.చూ. **-చేత¹**. ప్రత్య.క్రియా. తృతీయా విభక్తి ప్రత్యయం. (ఇది హస్తార్థకమైన 'చేయి' శబ్దానికి తృతీయార్థంలో ద్వితీయా విభక్త్యంతమై క్రమంగా ప్రత్యయంగా మారింది). భార.ఆది. 8.98.

చేకచెట్టు వి. ఇసుకనేలల్లో ఉప్పునీరుగాని, ఉప్పునీటి గాలిగాని బాగా తగిలే ప్రదేశాల్లో నిటారుగా 50 అ॥ ఎత్తున పెరిగే చెట్టు (Casurina equisefifolia).

చేకట్టు¹ వి. **1.** నాలుగు కొయ్యలతో ఓగించబడిన దర్వాజా; **2.** ద్వారబంధపు నిలువు కమ్మ; **3.** దర్వాజా చట్రపు పై కమ్మ.

చేకట్టుబండ వి. దర్వాజా ఉత్తరాసిమీద పరిచే బండ.

చేకట్టుబల్ల వి. కుసి తగిలించడానికి రంధ్రం ఉంచి దర్వాజా పై కమ్మమీద పరచిన చెక్క.

చేకట్టు² వి. హంసపాదును అతుకుతూ పైకి కొట్టిన కొయ్య కట్టు.

చేకట్టు³ వి. ఓడకు కట్టిన ముక్కోణపు తలుపుచట్రం.

చేకము వి. బట్టయొక్క బద్దె, వత్తి, దశ. ఆం.కా. 2.153.

చేకరె రూ.చూ. చేగర్రి. వి. ఎరువులో నలుపు, చేవనలుపు.

చేకి రూ.చూ. చెమికె. వి. పన్నె నండుల్లోనుంచి అవతలకు దూర్చిన (బెంతు దారాలుగాని, లద్దెదారాలుగాని) పోగుల్లో అచ్చుతకటానికి కోసిన కొనలు, లేక పాయ.

చేకిపట్టె వి. అచ్చుపోగుల్లో, చెమికె ముడికొయ్యగా మిగిలిన పోగులు. **చేకిముడి** రూ.చూ. చెమికెముడి. వి. అచ్చులో, పన్నెగూళ్ళలోనుంచి దూర్చిన (బెంతుదారాలుగాని, లద్దెదారాలుగాని) పోగులు వెనక్కు జారకుండా పాయలుగా విడదీసివేసిన చివరి ముడి.

చేకిలేటు రూ. చాక్లెట్టు. వి. **1.** తియ్యగా ఉండే పదార్థం; **2.** ఒకరకం ముదురురంగు.

ఇం. *Chocolate*. తియ్యని పానకం, తియ్యగాఉండే పదార్థం.

<ఇం. Chocolate.

చేకు¹ వి. చేటు, చెరుపు.

చేకునేల వి. గడ్డి బలిసి, దున్నడానికి కష్టమైన నేల. సీకునేల.

చేకు² వి. పరిమాణం.

చేకు³ వి. **1.** చెక్కే పనిముట్టు; **2.** చిన్న కత్తి.

చేకులు రూ.చూ. చెమికలు. వి.బ.వ. నేత నేసేటప్పుడు తెగిన పోగులు అతుకుకోడానికి ఉపయోగించే గంజిపెట్టిన నూలు ముక్కలు.

చేగ రూ.చూ. చేవ. వి. **1.** శ్రేష్ఠత్వం. కాశీ. 7.185; **2.** వృక్షసారం. భాగ. 10 పు. 767; **3.** బలం. వేంక.పంచ. 1.519; **4.** దానంలోని సారం. యయా. 1.69; విణ. సారంగల. కాళ. 3.25.

చేగగర్ర వి. ఓషధీ విశేషం. **చేగదేఱు** అ.క్రి. చేవదేరు, గడిదేరు. కాళ్ళ.నం. 8.118. **చేగదోర** వి. ఎరువు కాస్త తక్కువగా ఉన్న చేవరంగు. **చేగరి** రూ.చూ. చేగర్రి. వి. ఎరువులో నలుపు, చేవనలుపు. **చేగర్రి** రూ. చేకరె, చేగరి, చేగారి. వి. ఎరువులో నలుపు, చేవనలుపు. < చేగ + కట్టి.

చేగారి రూ.చూ. చేగర్రి. వి. ఎరువులో నలుపు, చేవనలుపు.

చేగిలికుదురు వి. వాటకుదురు, వాటకుండకింద ఎత్తుకోసం పెట్టుకొనే మట్టికుదురు.

చేగు¹ వి. దుష్టుడు, కఠినుడు, క్రూరుడు. అష్టమ.క. 1.29 పు. 11 పం.

త. చేకు. కాఠిన్యం.

చేగు² వి. ఇబ్బిళి, అడవుల్లో పెరిగే మహా వృక్షాల్లో ఒకటి

(Dalbergia latifolia).

చేచేపు చూ. చేపు.

చేంచె వి. అచ్చుబిళ్ళ, అచ్చు కట్టేటప్పుడు వడిదారం చుట్టే కొయ్య.

చేట[1] వి. **1.** జూర్పం, చెరిగే సాధనం. శృం.శై. 7.76; **2.** చెరగటానికి వాడే వెదురుబుట్ట.

క. కేఱు. చెరగటం; ము. చేఱుక. బియ్యం చెరగటం; కో. కె.ర్- కెరి-; తొ. కొ.ఱ్. చెరగటం; గోం. సేతి; కుఇ. ఛేని; కువి. చోచి; పర్జి. కెట్, కేడ్. చెరగటం; కేతి, కెటి. చేట; కొలా. కె.ద్. చెరగటం; కె.త్. చేట; నా. కేద్. చెరగటం; కేత్. చేట; గ.ఒల్లా. కెయ్. చెరగటం; కేటి, కేటిన్, కేటెన్. చేట; కేయ్. చెరగటం; కురు. కేఁస్నా. చేటతో కిందికి పైకి చెరగటం; కేఁతెర్. చేట; మాల్తో. కెసె. గాలించు, జల్లించు; కెత్తు. చేట.

చేటకమాను రూ. చేటా కమాను, సాటకమాను. వి. టూర్చి కిటికీలమీద, గుమ్మాలమీద వేసే అర్ధచంద్రాకారపు ఆర్చి. **చేటకొట్టు** స.క్రి. ఇంకేమీ లేదను. **చేటకొమ్ము** వి. వెలుపలికి ఏటవాలుగా వాలి కొనలు క్రమంగా దూరమైన కొమ్ము. **చేటకొమ్మనచేడు** అ.క్రి. **1.** అతి దరిద్రస్థితిలో మసలు; **2.** విత్తులులేకపోవు. **చేటకొల్లారు** వి. మూడుపక్కల చేరిక కట్టడంగల ఇల్లు, త్రిశాల. ఆం.భా. 2.14 **చేటగొట్టు (-కొట్టు)** స.క్రి. కళ్ళంలో నువ్వులు, పెసలు, మినుములు మొ.నవి చేటలతో విసిరి పొల్లు వేరుచేయు. **చేటగోళ్లబోటి** వి. జూర్పణఖ. అచ్చ.రా.ఆరణ్య. 11. వ్య. చేటవంటి గోళ్ళుగల స్త్రీ. **చేటచెవులమెకము** వి. ఏనుగు. వ్య. చేటలవంటి చెవులుగల జంతువు. **చేటచెవులవేల్పు** వి. గణపతి, జూర్పకర్ణుడు. **చేటచేరు** వి. చేటను గోడకు ఆన్చినట్లుండటం. **చేటచేఱు** వి. ఆడవాళ్ళు ఒక విధమైన కోక కట్టు. **చేటపాక** వి. వెడల్పాటి పాక. **చేటపెయ్య** వి. **1.** ఒకానొక తిట్టు, దద్దన్న. హంస. 5.113; **2.** దూడ చచ్చిన ఆవునిగాని, గేదెనిగాని చేపటానికి, చచ్చిన దూడ చర్మాన్ని కుట్టి దానిలో గడ్డిపెట్టి చేసిన దూడ, కృత్రిమ వత్సం. **చేటపాలి** వి. నిండురాసిని చేటతో విసిరే ఆచారం. **చేటప్ప** వి. చేట చులుగా తీసుకొన్న ధాన్యం. <చేట[1]+అప్ప. **చేటబట్టు** స.క్రి. కాకలుకొట్టు, ఆము పొయ్యిదగ్గర నిప్పు రాజేసి చేటలో విసురు. **చేటబిచ్చం** వి. గ్రామవృత్తుల వాళ్ళకు చేటలతో మామూలుగా ఇచ్చే గింజలు. **చేటభారతము** వి. **1.** విషయాన్ని దీర్ఘంగా చెప్పటం; **2.** అక్కరకురాని దీర్ఘ ప్రసంగం. **చేటయెత్తుకవచ్చు (-ఎత్తుకవచ్చు)** అ.క్రి. తినటానికి వచ్చు. శుక. 3.21. **చేటరాయి** వి. కుందరాయి, కుండల్ని నర్సే రాయి. **చేటరిక్క** వి. విశాఖా నక్షత్రం. **చేటరిక్కనెల** వి. వైశాఖమాసం. **చేటలగూడ** వి. రెండు చేటలు కలిపి కట్టిన గూడ. **చేటలోపడు** అ.క్రి. పుట్టు. **చేటలో పడినది మొదలు కాటిలోపడువఱకు** అవ్య.ద్రు. పుట్టిందిమొదలు చచ్చే వరకు. **చేటవంపులు** వి.ఐ.వ. ఒక రకం వడ్లు. **చేటవీనులదణి** వి. గణపతి, జూర్పకర్ణుడు. **చేటసవతురిక్క** వి. విశాఖా నక్షత్రం. **చేటాకమాను** రూ.చూ. చేటకమాను. వి. కిటికీల మీద, గుమ్మాలమీద వేసే 'అర్ధ చంద్రాకారపు ఆర్చి.' **చేటార్చి** వి. చేటకమాను, జాకార్చి, దబ్బకమాను, దబ్బార్చి నెలవంకార్చి, కిటికీలమీద గుమ్మాలమీద వేసే అర్ధ చంద్రాకారపు ఆర్చి. **చేటిసురు** స.క్రి. కాకలుకొట్టు, ఆము పొయ్యిదగ్గర నిప్పు రాజేసి చేటలో విసురు. <చేట[1]+ఇసురు.

చేట[2] రూ.చూ. చేటు. వి. చెట్ట, కీడు.

చేటాకమాను చూ. చేట[1].

చేటార్చి చూ. చేట[1].

చేటిసురు చూ. చేట[1].

చేటు రూ. చేట[2]. వి. **1.** బాధ. భార.విరా. 1.126; **2.** చెరుపు, నాశం. భార.ఉద్యో. 2.56; **3.** మృతి, చావు. భాస్క.రా. ఆరణ్య. 2.148; **4.** అశుభం. ఆం.భా. 99; **5.** కీడు, ఆపద. ఆం.భా. 2.211.

క. కెడు, కిడు (కెట్ట్-). పాడగు, నాశంచేయు; కెడిసు, కిడుసు. నాశనం చేయు, పాడు, నాశం; కెట్టు. పాడైన, మలినమైన; కెట్టె. పాడు; కెట్టుతన. చెడుతనం; కెడక, కెడిక, కెడుక, కిడుక. పాడైన మనిషి, చెడు; కెడకి, కెడికె, కెడుకి. దుర్మార్గురాలు; కెడుకతన, కెడుకుతన. చెడ్డతనం; కెడుహా. చెరుపు; కిడ. చెడిన వాడు; కిడి, కిడుక. చెడగొట్టేవాడు; కెడితన, కేడిగతన. చెడగొట్టే స్వభావం; కేడికి. చెడు స్త్రీ; కొడు. కెట్ (కెట్ట్-). నాశంచేయు, చెడుచేయు; కెడి. నాశం; తు. కెడగుని. నాశం, నష్టం; కెడుకు, కెడ, కెడుకు. చెరుపు, హాని; కెడకె. పాడించేవాడు; కెట్టు. చెడ్డ; కేడు. నష్టం, చెడు; త. కేడు (కెడువ్-, కెట్ట్-). క్షీణించు, మురిగిపోవు, చెడిపోవు; కెడువ్పు-, కెడుత్తి. చెడటం, నాశనమవటం; కెట్టు. చెడు, నాశం; కెట్టువన్. ద్రోహి; కెడుతల్. నాశం. నష్టం; కెడుతి. ద్రోహి; కెడుంపు. నాశం, చెడుకాలం; కెడు. నాశం, చావు; కేటున్. దుర్మార్గుడు; మ. కెడు. నాశం; కెడుక. నాశనం చేయబడు; కెడుతి. చెరుపు, పాడు, కష్టం; కెడుంపు. చెడటం, మురగటం; కెట్టు. నష్టమైన, చెడ్డ; కేటున్. మోసగాడు, వంచకుడు; చెటి. అసహ్యం; కో. కెడ్ (కెట్). చావటం, చెడగొట్టబడిన; కెఱ్ప. నాశం. నష్టం; గోం. కరీతానా. చెడిపోవు; కరీస్తానా; కువి. హోడినై. హొర్సినై. నాశంచేయు; పర్జీ. చిట్, చిటిప్. నాశనంచేయు; కొలా. కిట్, కిటిప్; నా. కిట్; గ.ఒల్లా. సిట్. బయటికిపోవు; సిట్ప. నిప్పుపెట్టు.

<మూ.ద్రా.* కెట్.

చేటుకాలము వి. వినాశకాలం. భార.ద్రోణ. 4.291; త. కెడుకాలమ్. **చేటుతటి** వి. వినాశకాలం. భాస్క.రా. యు. 461. **చేటుపడు** రూ.చూ. చేడ్పడు. అ.క్రి. **1.** చచ్చు; **2.** కలగు, కలతపొందు; **3.** భంగపడు; **4.** బాధపడు. **చేటుపాటు** రూ.చూ. చేడ్పాటు. వి. భంగం. భార. స్త్రీ. 2.47. **చేటుపాటులకు లోనగు** అ.క్రి. ఇబ్బందులకు, ఇక్కట్లులకు లోబడు. శుక. 3.265. **చేటుమణగు** అ.క్రి. **1.** చెడు; **2.** చచ్చు; **3.** కలగు. **చేటుమారి** వి. పొగరు

బోరు, చెనటి. త. కేడువన్. ఒకానొక తిట్టు. **చేటుముఱుగు** అ.క్రి. **1.** కీడొందు ; **2.** కలతపడు. **చేటుమూడు** అ.క్రి. **1.** కీడొందు ; **2.** కలతపడు. **చేట్లకొఱవి** వి. తుంటరి, ఎంబెన్న. దద్దమ్మ. ఆం.భా. 3.13. **చేడ్పడు** రూ. చేటుపడు, చేడ్వడు. అ.క్రి. **1.** చచ్చు. భార.ఆది. 8.259 ; **2.** కలతనొందు, వ్యాకులపడు, ఖిన్నమగు. భార.ఆరణ్య. 4.63 ; **3.** భంగంపొందు, భగ్నమగు, పోవు. భార.విరా. 2.23; **4.** బాధపడు, కష్టపడు. భీమ. 3.5. త. కెడుపడు. ప్రమాదంలో పడు, ఆపదపొందు. **చేడ్పాటు** రూ. చేటుపాటు. వి. **1.** బాధ, కష్టం. భార. విరా. 4.95 ; **2.** అశుభం, ఆపద. అచ్చ.రా.బాల. 63. త. కేడుపాటు. **చేడ్వడు** రూ.చూ. చేడ్పడు. అ.క్రి. **1.** భంగపడు ; **2.** చచ్చు ; **3.** బాధపడు ; **4.** కలతపొందు.

చేట్లకొఱపి చూ. చేటు.

చేట్లపురులు వి.బ.వ. అమాయకురాలు, పసిపాప.

చేడ రూ. చాడ. వి. చేను దున్నటానికి మొదటి తడవగా నీరు పెట్టటం.

చేడచాలు వి. మాగాణికి మొదటిసారి దమ్ముపెట్టి దున్నిన చాలు. **చేడదుక్కి** వి. దుంపదుక్కి, నీళ్ళుపెట్టి దున్నిన మాగాణి పొలం, మాగాణిలో నీళ్ళుపెట్టి దున్నటం.

చేడలేయు రూ.చూ. చేడాల్లేయు. అ.క్రి. పెట్టిపోవు, మట్టిపాకం లోపంవల్లగాని, కావు లోపంవల్లగాని, ఆముకాల్పులో కుండలు పేళ్ళు పేళ్ళుగా పగిలిపోవు.

చేడాల్లేయు రూ. చేడలేయు. అ.క్రి. పెట్టిపోవు, మట్టిపాకం లోపంవల్లగాని, కావు లోపంవల్లగాని. ఆముకాల్పులో కుండలు పేళ్ళు పేళ్ళుగా పగిలిపోవు.

చేడిగేరియ వి. **1.** చెడుగు ; **2.** కొంప చెరుపు.

చేడియ రూ. చేడె[1]. వి. **1.** స్త్రీ, ఆడది. భార.విరా. 2.27 ; **2.** భార్య. హరి.పూ. 2.40.

సం. చేటికా. దాసి ; ప్రా చేడిఅ.

<ప్రా. చేడిఅ.

చేడు వి. దోనెమోది నేసిన గుడ్డ ముడుచుకానిపోకుండా అడ్డంగా కిందివైపు బిర్రుపెట్టే కర్ర లేదా బద్ద.

చేడుకట్టె రూ. చేరుకట్టె. వి. దోనె ముందర, నేసినగుడ్డ ముడుచుకుపోకుండా, అడ్డంగా కిందివైపు బిర్రుపెట్టే కర్ర. **చేడుకట్టెతాడు** వి. బొడ్డుతాడు. నేతబట్టమోద, చేడుకర్రలను అడ్డంగా బిర్రుపెట్టే పొడుగు దారం. **చేడుకట్టెదారం** వి. చేడుపలుపు, చేడుకర్ర లేక చేడుబద్దకు చివరకట్టిన దారం. **చేడుకట్టెములు** వి. చేడుముల్లు, నేత నేసేటప్పుడు గుడ్డను బిర్రుపెట్టడానికి, అంచు చివర గుచ్చే సన్నటి లోహపుముక్క. **చేడుకర్ర** రూ.చూ. చెముడుకర్ర. వి. దోనెముందర, నేసిన గుడ్డ ముడుచుకు పోకుండా, అడ్డంగా కిందివైపు బిర్రుపెట్టే కర్ర. **చేడుకొక్కు** వి. నేత నేసేటప్పుడు గుడ్డను బిర్రుపెట్టటానికి అంచుచివర గుచ్చే సన్నటి లోహపుముక్క, చేడుముల్లు. **చేడుగుది** రూ.చూ. చెముడు గుది. వి. చేడుకర్ర లేక చేడుబద్దకు చివర కట్టిన దారం. **చేడుడబ్బా** వి. చేడుబద్దలు రెండూ కలిపి బిగించిన దేకు. **చేడుడుబద్ద** రూ.చూ. చెముడు దబ్బ. వి. దోనెముందర, నేసిన గుడ్డ ముడుచుకు పోకుండా అడ్డంగా, పైపైపు బిర్రుపెట్టే కొయ్య బద్ద. **చేడుతాడు** రూ.చూ. చెముడుతాడు. వి. చేడుకర్రకు లేదా చేడుబద్దకు చివర కట్టిన దారం. **చేడుదారం** రూ.చూ. చెముడుదారం. వి. నేతబట్టమోద చేడుకర్రల్ని అడ్డంగా బిర్రుపెట్టే పొడుగు దారం. **చేడుపలక** రూ.చూ. చెముడు పలక. వి. దోనెముందర నేసిన గుడ్డ ముడుచుకు పోకుండా, అడ్డంగా పైపైపు బిర్రుపెట్టే పొడుగు చెక్క. **చేడుపలుకు** వి. చేడుకర్ర లేక చేడుబద్దకు చివర కట్టిన దారం. **చేడుపలుపు** రూ.చూ. చెముడి పలుపు. వి. చేడుకర లేక చేడుబద్దకు చివర కట్టిన దారం. **చేడుబద్ద** రూ.చూ. చెముడుదబ్బ. వి. దోనెముందర, నేసిన గుడ్డ ముడుచుకు పోకుండా అడ్డంగా, పైపైపు బిర్రుపెట్టే కొయ్య బద్ద. **చేడుబల్ల** రూ.చూ. చెముడుబల్ల. వి. దోనెముందర, నేసిన గుడ్డ ముడుచుకు పోకుండా, అడ్డంగా పైపైపు బిర్రుపెట్టే పొడుగు చెక్క. **చేడుబిర్రుతాడు** వి. బొడ్డుతాడు, నేత బట్ట మోద, చేడుకర్రలను అడ్డంగా బిర్రుపెట్టే పొడుగు దారం. **చేడుబొందు** రూ.చూ. చెముడు బొందు. వి. చేడుకర్రల బిగింపుకు, దారాలకు వేసే లోహపు చుట్టు, రింగు. **చేడుమలుపు** వి. చేడుపలుపు, చేడుబద్దకు చివర కట్టిన దారం. **చేడుములికి** వి. చేడుముల్లు, నేత నేసేటప్పుడు గుడ్డను బిర్రు పెట్టటానికి, అంచు చివర గుచ్చే సన్నటి లోహపు ముక్క. **చేడుముల్లు** రూ. చెముడుముల్లు. చెవిటి ముల్లు. వి. నేత నేసేటప్పుడు గుడ్డను బిర్రుపెట్టటానికి, అంచు చివర గుచ్చే సన్నటి లోహపు ముక్క. **చేడుమొల** వి. చేడుముల్లు, నేత నేసేటప్పుడు గుడ్డను బిర్రు పెట్టటానికి అంచు చివర గుచ్చే సన్నటి లోహపు ముక్క. **చేడుసిలమలకతాడు** వి. చేడుపలుపు, చేడుకర్ర లేక చేడు బద్దకు చివర కట్టిన దారం.

చేడె[1] రూ.చూ. చేడియ. వి. **1.** స్త్రీ, ఆడది. భీమ. 1.4 ; **2.** భార్య.

చేడె[2] వి చెరువు కట్టలకు కలిగిన బొక్క, గండె.

చేడెకొట్టు రూ. చాడగొట్టు, సేడగొట్టు. అ క్రి. వెళ్ళిపోవు, మట్టిపాకం లోపంవల్లగాని కాల్పు లోపంవల్లగాని ఆము కాల్పులో కుండలు పేళ్ళు పేళ్ళుగా పగిలిపోవు.

చేడ్పడు చూ. చేటు.

చేడ్పాటు చూ. చేటు.

చేడ్వడు చూ. చేటు.

చేణిక వి. వెడల్పు అంచుతో గుంటగా ఉండే మూకుడు.

-చేత[1] రూ. -చే[2]. ప్ర.ద్రు. తృతీయా విభక్తి ప్రత్యయం, ఇది కర్తృ, కరణాద్యర్థాల్లో ఉపయోగించబడుతుంది. ఉదా. **1.** కర్తర్థంలో వచ్చే ప్రత్యయం. భార. ఆది. 6.34, కు.సం. 12.149 ; **2.** గ్రహ్యాది యోగజమైన పంచమిలో వచ్చే ప్రత్యయం. హరి.ఉ. 2.122 ; **3.** కరణార్థంలో వచ్చే ప్రత్యయం. హరి.ఉ. 4.210.

చేత[2] చూ. చేయు. రూ.చూ. చ్రేత. వి. తయారీ, చేసే తీరు.

చేతకత్తె రూ.చూ. చేతకత్తె. వి. చెలికత్తె. **చేతగట్టు** రూ.చూ. చేతగట్టు. వి. కృతకాద్రి. **చేతలపాలు** రూ.చూ. చేతరపాలు. వి. చిరకపొత్తు, ఆసామి అరకతోనే సాగుచేసి

రైతు పంటలో ఒక భాగం పంచుకునే పద్ధతి, రెక్కల కష్టానికి మాత్రమే పొందే ఫలభాగం.

చేతగానిమాటలు చూ. చేయి.

చేతగుండెకాయయిడు చూ. చేయి.

చేతనగు చూ. చేయి.

చేతనఁబ్రాలు రూ. చేతన్నఁబ్రాలు. వి.బ.వ. తలంబ్రాలు. వాల్మీ. 1.70.

చేతనయినట్లుచెప్ప చూ. చేయి.

చేతనించు చూ. చేయి.

చేతఁదీఱకుండు చూ. చేయి.

చేతఁదీఱు చూ. చేయి.

చేతన్నఁబ్రాలు రూ.చూ. చేతనఁబ్రాలు. వి.బ వ. తలంబ్రాలు.

చేతబడి చూ. చేయి. వి. చేతడి, చాతబడి.

చేతంబోవు చూ. చేయి.

చేతఁబట్టు చూ. చేయి.

చేతరపాలు రూ. చేతలపాలు. వి. చిరకపొత్తు, ఆసామి అరకతోనే సాగుచేసి, రైతు పంటలో ఒకభాగం పంచుకొనే పద్ధతి, రెక్కల కష్టానికి మాత్రమే పొందే పంటలో భాగం.

చేతరాసి రూ.చూ. చేఁతరాసి. వి. ఱురసి, చాడరాసి కూర.

చేతరికముచేయు అ.క్రి. కీడుచేయు.

చేతరించు అ.క్రి. చైతన్యం కలదగు. కు.సం. 5.66.

క. చేతరిసు.

చేతలపాలు రూ.చూ. చేతరపాలు. వి. చిరకపొత్తు.

చేతాడు చూ. చేద.

చేతాతాట్టి వి. వాటసట్టి, కుండలు వానేటప్పుడు సారె పక్కన నీళ్ళు పెట్టుకొనే మట్టి పాత్ర.

చేతానికట్టె వి. జేబందు (చెక్కు), పొడుగ్గా సన్నగా ఉండే కొయ్య తాపి.

చేతిఅద్దకం చూ. చేయి.

చేతిఆసు చూ. చేయి.

చేతిఆసుమాను చూ. చేయి.

చేతిక వి. బౌద్ధమత శాఖ.

చేతికట్ట చూ. చేయి.

చేతికబ్బు చూ. చేయి.

చేతికర్ర చూ. చేయి.

చేతికాయ చూ. చేదు[1].

చేతికిఅందివచ్చు చూ. చేయి.

చేతికిఎముకలేకపోవు చూ. చేయి.

చేతికిచిప్పయిచ్చు చూ. చేయి.

చేతికిచెయ్యినష్టం చూ. చేయి.

చేతికిలోనగు చూ. చేయి.

చేతికివచ్చు చూ. చేయి.

చేతికీలుబొమ్మ చూ. చేయి.

చేతికుంచె చూ. చేయి.

చేతికొమ్ము చూ. చేయి.

చేతికొయ్య చూ. చేయి.

చేతిక్రింద చూ. చేయి.

చేతిగరలుకనబడు చూ. చేయి.

చేతిగుడ్డ చూ. చేయి.

చేతిగుండు చూ. చేయి.

చేతిగూటం చూ. చేయి.

చేతిగోడ చూ. చేయి.

చేతిచమురు చూ. చేయి.

చేతిచమురుభాగవతము చూ. చేయి.

చేతిచిలుమువదలు చూ. చేయి.

చేతిచెక్క చూ. చేయి.

చేతిజంత్రం చూ. చేయి.

చేతిజముదాని చూ. చేయి.

చేతిజల్లెడ చూ. చేయి.

చేతిడి చూ. చేయి.

చేతితడాఱు చూ. చేయి.

చేతితేటమాన్పు చూ. చేయి.

చేతినాడె చూ. చేయి.

చేతినిమ్మపండు చూ. చేయి.

చేతిపట్టె చూ. చేయి.

చేతిపంటె చూ. చేయి.

చేతిపని చూ. చేయి.

చేతివలక చూ. చేయి.

చేతిపార చూ. చేయి.

చేతిపారువ చూ. చేయి.

చేతిపిడి చూ. చేయి.

చేతిపీట చూ. చేయి.

చేతిపూత చూ. చేయి.

చేతిపెంకు చూ. చేయి.

చేతిబంగారం చూ. చేయి.

చేతిబదులు చూ. చేయి.

చేతిబరువుకనుఁగొను చూ. చేయి.

చేతిబిడ్డ చూ. చేయి.

చేతిబీర చూ. చేదు[1].

చేతిబొమ్మ చూ. చేయి.

చేతిమగ్గం చూ. చేయి.

చేతిమీఁదుగా చూ. చేయి.

చేతిమొద్దు చూ. చేయి.

చేతియ రూ.చూ. చేదియ. వి. బౌద్ధ స్తూపం.

చేతియదరుఁవేఁతలు చూ. చేయి.

చేతియద్దము చూ. చేయి.

చేతియప్ప చూ. చేయి.

చేతిరాట్నం చూ. చేయి.

చేతిరూపురిక్క చూ. చేయి.

చేతిలాడె చూ. చేయి.

చేతిలోఉండు చూ. చేయి.

చేతిలోచేయివేయు చూ. చేయి.

చేతిలోతేమ చూ. చేయి.

చేతిలోనిది చూ. చేయి.

చేతిలోనివాఁడు చూ. చేయి.

చేతిలోపెట్టిపోవు చూ. చేయి.
చేతిలోబ్రతుకు చూ. చేయి.
చేతివట్టము చూ. చేయి.
చేతివాలు చూ. చేయి.
చేతిసమురు చూ. చేయి.
చేతిసరసము చూ. చేయి.
చేతులకసిపోవు చూ. చేయి.
చేతులకాటినిల్చు చూ. చేయి.
చేతులచఱచు చూ. చేయి.
చేతులతీఁట చూ. చేయి.
చేతులను దేల్చు చూ. చేయి.
చేతులఁబట్టు చూ. చేయి.
చేతులలావు చూ. చేయి.
చేతులబ్రేళ్లమడఁచికొనుచునేడ్చు చూ. చేయి.
చేతులాడించుకొంటూ చూ. చేయి.
చేతులుకడుగుకొను చూ. చేయి.
చేతులుతీయు చూ. చేయి.
చేతులుదులుపుకొనియుండు చూ. చేయి.
చేతులునెత్తినఁబెట్టు చూ. చేయి.
చేతులుపచ్చఁబడు చూ. చేయి.
చేతులుపట్టిపల్కు చూ. చేయి.
చేతులుబయలూచు చూ. చేయి.
చేతులువిచ్చు చూ. చేయి.
చేతులెత్తిమ్రొక్కు చూ. చేయి.
చేతులొడ్డుకొను చూ. చేయి.
చేతెంట చూ. చేయి.
చేతేత చూ. చేయి.
చేత్తాడు చూ. చేద.
చేత్రాడు చూ. చేద.
చేద రూ.చూ. చేఁద. వి. **1**. బావి తవ్వడానికి ముందు ఊట కనుక్కోడానికి తవ్వే చిన్ననూయి, ఒలివు ; **2**. బావినుంచి నీరు చేదడానికి ఉపయోగించే పాత్ర, బొక్కెన.

చేతాడు రూ.చూ. చేంత్రాడు. వి. చేదడానికి వాడే తాడు. **చేత్తాడు** రూ. చూ. చేంత్రాడు. వి. చేదతాడు, చేంతాడు. < చేద + తాడు. **చేత్రాడు** రూ. చూ. చేంత్రాడు. వి. చేదకు కట్టేతాడు. < చేద + త్రాడు. **చేదకుండ** రూ. చేమకుండ, చేందకుండ. వి. చేదడుత్త, నూతినుంచి నీళ్ళు తోడడానికి వాడే చిన్న మట్టి పాత్ర. **చేదడుత్త** రూ. చేదుత్త, చేదెడుత్త, చేద్దుత్త, చేందుర్త. వి. నూతినుంచి నీళ్ళు తోడడానికి వాడే మూతి చిన్నదిగా ఉండే చిన్న మట్టిపాత్ర. **చేదాడు** రూ. చూ. చేంత్రాడు. వి. చేదడానికి వాడే తాడు. < చేద + త్రాడు. **చేదుత్త** రూ.చూ. చేదడుత్త. వి. నూతినుంచి నీళ్ళు తోడడానికి వాడే చిన్నమూతిగల మట్టిపాత్ర. **చేదెడుత్త** రూ.చూ. చేదడుత్త. వి. నూతినుంచి నీళ్ళు తోడడానికి వాడే మూతి చిన్నదిగా ఉన్న మట్టిపాత్ర. **చేద్దుత్త** రూ.చూ. చేదడుత్త. వి. నూతినుంచి నీళ్ళు తోడడానికి వాడే మూతి చిన్నదిగా ఉండే చిన్న మట్టిపాత్ర. **చేదడకుదురు** వి. వాటకుదురు, వాటకుండ కింద ఎత్తుకోసం పెట్టుకొనే మట్టికుదురు.

చేదడుకుండ రూ.చూ. చేదాడకుండ. వి. వాటనట్టి, సారెపక్కన కుమ్మరి నీళ్ళు పెట్టుకొనే కుండ, నీళ్ళనట్టి.
చేదనుము చూ. చేము[1].
చేదబాయి రూ.చూ. చేదుబావి. వి. చేదుడుబావి, చుట్టుగోడ ఉన్న బావి.
చేదబావి రూ. చేదుబావి. వి. చేదుడుబావి, చుట్టూ గోడఉన్న బావి.
చేదరకుండ చూ. చేదాడకుండ. వి. వాటనట్టి, సారెపక్కన కుమ్మరి నీళ్ళు పెట్టుకొనే కుండ.
చేదరాసి రూ.చూ. చేఁతరాసి. వి. ఱురసి, చావరాసి కూర.
చేదస్తము రూ.చూ. చాదస్తము. వి. **1**. పెరితనం ; **2**. చాందసం.
చేదస్తుడు రూ.చూ. చాదస్తుడు. వి. **1**. పెరివాడు ; **2**. చాందస్సుడు.
చేదాటికుండ రూ.చూ. చేచాడకుండ. వి. వాటనట్టి, సారెపక్కన కుమ్మరి నీళ్ళు పెట్టుకొనే కుండ.
చేదాడకుండ రూ. చేదడుకుండ, చేదాటికుండ, చేందాడుకుండ. వి. నీళ్ళనట్టి, కుండల్ని నర్సేటప్పుడు కుమ్మరి కుడిచైపు పెట్టుకొనే నీళ్ళకుండ.
చేదాడు చూ. చేద.
చేదారము వి. లోహపు తరుగు, నష్టం.
చేదియ రూ. చేటియ. వి. బౌద్ధస్తూపం.
చేదు[1] రూ.చూ. చేఁదు[1]. విణ. **1**. ఇష్టంలేని ; **2**. చేదుగల ; వి.బౌ. అసౌ. **1**. విషం ; **2**. తిక్తరసం, షడ్రసాల్లో ఒకటి.

చేదికాయ వి. చేదుకాయ. < చేదు[1] + కాయ. **చేదిబీర** రూ.చూ. చేఁదుబీఱ. వి. చేదుగాఉన్న బీర. < చేదు[1] + బీర. **చేదనుము** వి. అలచంద మాదిరిగా ఉండే ఒకరకం పప్పుదినుసు. < చేదు[1] + అనుము. **చేదుకట్టు** వి. పిత్తకోశం. **చేదుకాకర** వి. కాయ పొట్టిగాను, చెక్కు ముదురాకు పచ్చగాను ఉండే రకం. తెల్లకాకరకంటె చేదెక్కువ. **చేదుగా** క్రి.విణ.ద్రు. కటువుగా. **చేదుదొండ** వి. కాటిచెట్లకు అల్లుకొనే ఒకరకం తీగె మొక్క. **చేదుదోన** వి. దోనలో ఒకరకం. **చేదునిజం** వి. కటువుగా ఉండే సత్యం. **చేదునోటివాడు** విణ. తిట్టుకోరు, పరుషంగా మాటాడేవాడు. **చేదుపిందెలుగోయు(-కోయు)** స.క్రి. పరోక్షంలో తప్పులు వెదకు. **చేదుబీర** రూ.చూ. చేఁదుబీఱ. వి. చేదుగాఉండే బీర. **చేదుమొగం** వి. వికారమైన మొగం.

చేదు[2] రూ.చూ. చేఁదు[2]. స.క్రి. **1**. పెరుకు, పైకిలాగు, తోడు ; **2**. పక్క ఖ్యాన ముమ్మరంగా ప్రచలించు ; **3**. ఆకర్షించు ; **4**. పడవేయు ; **5** ప్రయోగించు, ఏయు.

చేదుకుండ రూ.చూ. చేదకుండ. వి. చేదడుత్త, నూతినుంచి నీళ్ళు తోడడానికి వాడే చిన్న మట్టి పాత్ర. **చేదుడుబావి** రూ.చూ. చేదుబావి. వి. గుంజుడుబావి, చేదబావి, వంగుడుబావి, చుట్టుగోడ ఉన్న బావి. **చేదుబావి** రూ. చేదబాయి, చేదబావి, చేదుడుబావి, చేదురుబావి, చేఁదుడుబావి. వి. గుంజుడుబాయి, చేదబావి, వంగుడుబావి, చుట్టుగోడఉన్న బావి. **చేదురుబావి** రూ. చూ. చేదుబావి, వి. గుంజుడుబాయి, చేదబావి, వంగుడుబావి, చుట్టూ

గోడఉన్న బావి.

చేదుత్త చూ. చేద.

చేదెదుత్త చూ. చేద.

చేద్దుత్త చూ. చేద.

చేనమాల రూ.చూ. చేనుమాల. వి. సంవత్సరమంతా ఒక రైతు దగ్గరే కూలిపని చేసేవాడు.

చేనిమడక చూ. చేను.

చేనినట్టి చూ. చేను.

చేను రూ. సేను. వి. బొ. **1.** క్షేత్రం, పొలం కు.సం. 1.49; **2.** సస్యం ఉ.హరి. 5.42; **3.** అడవి. యయా. 1.106; **4.** మెట్టపొలం; **5.** కట్టుబడికి పనికివచ్చే రాళ్ళుకాని సన్నం రాళ్ళుకాని దొరికేపొలం.

క. కెయ్. కెయి, కెయ్యి, కయ్. పొలం; కొడ. కెత్తె. మెట్ట, తడినేల; తు. కెయి. పొలంలో పెరుగు తున్న పైరు; త. చెయ్. మెట్టపొలం; కైత్తె.వరి పొలం; మ. చెయి. వరిపొలం; పర్జీ. కేన్. వ్యవసాయక్షేత్రం; కొలా. కేన్, కెఱ్; నా. కేన్; కురు. ఖజ్జ్. భూమి, బంకమన్ను; మాల్తో. కజు. భూమి, బంకమన్ను; పో.చూ.త. చేఱు; పో.చూ.కురు. ఖేళేల్.

చేనిమడక వి. మెట్టనేలలు దున్నే నాగలి. **చేనినట్టి** రూ. చేన్నట్టి. వి. పొలంముంత, పొలాలకు అన్నం, గంజి మొ.వి తీసుకువెళ్ళడానికి వాడే మట్టిపాత్ర. **చేనుచెట్ల** వి. పొలం పుట్లు, పొలం మొదలైనవి. **చేనుదుక్కి** వి. మెట్టదుక్కి. **చేనుమాల** రూ. చేనమాల. వి. సంవత్సరమంతా ఒక రైతు దగ్గరే కూలిపని చేసేవాడు. **చేనురేగు** వి. ఒకరకం కంచె మొక్క (Zizyphus oenopia). **చేన్నట్టి** రూ. చూ. చేనినట్టి. వి. పొలాలకు అన్నం, గంజి మొ.నవి తీసుకు వెళ్ళడానికి వాడే మట్టి పాత్ర. **చేలమట్టి** వి. పొలం మట్టి, బాడవ మన్ను, **బీటిమట్టి** పొలంలో తవ్వుకొనివచ్చిన మట్టి. **చేలుదొండముక్కువడు** అ.క్రి. ఎర్రబారు, పక్వమగు. శివరా. 4.19, కాశీ. 3.23.

చేంతాడు చూ. చేద.

చేంతూపు చూ. చేద.

చేంత్రాడు చూ. చేద.

చేందకుండ రూ.చూ. చేదకుండ. వి. చేదుత్త, నూతినుంచి నీళ్ళు తోడటానికి వాడే చిన్న మట్టిపాత్ర.

చేందాక చూ. చేద.

చేందాడుకుండ చూ. చేద.

చేందుకొను చూ. చేదు². న.క్రి. చేతిలోకి తీసుకొను.

చేందుత్త చూ. చేద.

చేత రూ. చేత². చూ. చేయి. వి. **1.** చేయటం. భార. ఆది. 6.255; **2.** రచించటం. భార. శాంతి. 1.108; **3.** కృత్యం, పని. భార. ఆను. 3.38.

క. కెయ్త, గెయ్. చేయించటం; కెయ్ని, గెయ్ని, గేయి. చేయించటం, పని, సాధించటం; కొడ. కెయ్. పనిచేయు; తు. గైపీని, గెయిపిని. చేయించటం, నెర వేర్చటం; త. చెయ్కై. పని, క్రియ; చెయ్ది, చెయ్యల్, చెయ్యుల్, చెయిఱ్ఱు. కార్యం, పని; చెయ్యాతు, చెయల్. పని, కార్యం; మ. చెయ్క. పని, క్రియ; చెయల్. కార్యం; చెయ్తి. వార్తలు; చెయ్యిక్క. చేయించటం; కో. కెక్, కెకి; పని; కొ. కియ్. చేయు, చేయించు; కెక్; కుఇ. కివ (కిత్), గివ (గిత్). పని.

చేతకత్తె రూ. చేతకత్తె. వి. పనిచేసే స్త్రీ, పరిచారిక. వేమన. 3.258. **చేతకాడు** రూ. చేతగాడు. వి. క్రియాదక్షుడు, మొనగాడు. అచ్చ.రా. అయోధ్య. 93. **చేతగట్టు** రూ. చేతగట్టు. వి. కృతకాద్రి. యయా. 3.53. **చేతగాడు** రూ.చూ. చేతకాడు. వి. క్రియాదక్షుడు, మొనగాడు.

చేతరాసి రూ. చాదరాసి, చేతరాసి, చేదరాసి, చేతలాసి. వి. డుగరసి. ఒక కూరాకు చెట్టు.

చేతటికము చూ. చేదు¹.

చేతలాసి రూ.చూ. చేతరాసి. వి. ఒక కూరాకు చెట్టు.

చేతిదొండ చూ. చేదు¹.

చేతిదోస చూ. చేదు¹.

చేతినీళ్లు చూ. చేదు¹.

చేతిపుచ్చ చూ. చేదు¹.

చేతిపొట్ల చూ. చేదు¹.

చేతిబీఱ చూ. చేదు¹.

చేతిసొర చూ. చేదు¹.

చేత్రాడు చూ. చేద.

చేద చూ. చేదు. రూ. **చేద**. వి. నీళ్ళు చేదే పాత్ర. దశకు 11.78.

చేంత్రాడు రూ.చూ. చేంత్రాడు. వి. నీళ్ళు తోడటానికి ఉపయోగించే తాడు. **చేంతూపు** వి. తూగు, నీళ్ళు తోడుకోడానికి వాడే మట్టిపాత్ర. **చేంత్రాడు** రూ. చేతాడు, చేత్రాడు, చేత్రాడు, చేదాడు, చేంత్రాడు. వి. చేదత్రాడు, నీళ్ళు తోడటానికి ఉపయోగించే తాడు. **చేందాక** వి. నూతినుండి నీళ్ళు తోడటానికి వాడేమట్టి కడవ, చేదుత్త. **చేందాడుకుండ** రూ. చూ. చేదాడకుండ. వి. నీళ్ళనట్టి, కుండల్ని సర్దేటప్పుడు కుమ్మరి కుడివైపు పెట్టుకొనే నీళ్ళకుండ. **చేందుత్త** రూ.చూ. చేదుత్త. వి. నూతినుంచి నీళ్ళు తోడటానికి వాడే మట్టి కడవ. **చేంత్రాడు** రూ.చూ. చేంత్రాడు. వి. నీళ్ళు తోడటాని కుపయోగించే తాడు. <చేదు² + త్రాడు.

చేదానుగు చూ. చేదు.

చేదు¹ రూ. చేదు¹. విణ. **1.** ఇష్టంకాని. భార.కర్ణ. 1.310; **2.** చేదుగల. శృం.నై. 2.82; వి.బొ. అనౌ. **1.** విషం. వరాహ. 6.89; **2.** తిక్తరసం, షడ్రసాల్లో ఒకటి. ఆం. భా. 1.104.

క. కయ్, కమ్మి, కయి, కయ్యి, కయ్పి, కయ్పె. చేదు; కొడ. కయ్. చేదుగా; కయ్పె. పిత్తాశయం, చేదుకట్టు; తు. కైపె, కయిపె, కైపెలు. చేదు, చేదైన; కన. ఉప్పని; త. కయ. చేదుగా; కై. చేదు; కయప్ప, కచ్చల్, కైప్ప, కయర్, కచర్. ఒగరు; కవ. చేదు రుచి; కచంకు, కచక్కు; మ. కైక్క, కగక్క. చేదుగా ఉండటం; కైప్ప. చేదు; కగకగ. ఒగరు రుచిలోని అనుకరణం; కో. కచ్. చేదు; కొ. కొయ్. చేదు; గోం. కెహ్కె. చేదు; కైత్తానా, కైట్టానా. చేదుగల; కైతల్.

చేదైన; కైతా; కుఇ. కస్సు. పుల్లని; కొంబెల్లి. చేదైన; కంబెల్లి. పుల్లని; మాల్తో. క్వాసె. చేదుగా వచ్చు.

పో.చూ. సం. కషాయ-. ఒగరైన; పా. కసాయ, కసావ. ఒగరైన; కసట-. చేదు.

చేతఱికము వి. కీడు. నార.పంచ. 1.290. **చేతిదొండ** రూ.చూ. చేదుదొండ. వి. చేదుగలదొండ, తిక్తతుండికేరి. **చేతిదోస** రూ. చేదుదోస. వి. చేదుగల దోస. తిక్తోర్వారుకం. ఆం.భా. 2.71. **చేతినీళ్లు** రూ.చూ. చేదునీళ్లు. వి.బ.వ. తిక్తోదకం, చేదుకల నీళ్ళు. **చేతిపుచ్చ** రూ.చూ. చేదుపుచ్చ. వి. చేదుగలపుచ్చ, తిక్తకాళింగి. **చేతిపొట్ల** రూ. చూ. చేదుపొట్ల. వి. చేదుగా ఉండే పొట్ల. **చేతిబీఱ** రూ.చూ. చేదుబీఱ. వి. ఆవడ, ధామార్గవం, చేదుగలబీర. ఆం.భా. 2.60. **చేతిసొర** రూ. చేదుసొర. వి. చేదుగా ఉండే ఆనప. ఆం.భా. 2.71. **చేదానుగు** వి. విదారిగంద, శాలిపర్ణి. <చేదు[1]+అనుగు. **చేదుకట్టు** వి. పిత్తకోశం. **చేదుకంద** వి. కందమూలం. **చేదుకానుగ** వి. రసము. ఒక రకం గానుగ చెట్టు. **చేదుదొండ** రూ. చేతిదొండ. వి. చేదుగల దొండ, తిక్తతుండికేసరి. **చేదుదోస** రూ.చూ. చేతిదోస. వి. చేదుగాఉండే దోస, తిక్తోర్వారుకం. **చేదునీళ్లు** రూ. చేతినీళ్లు. వి.బ.వ. తిక్తోదకం. **చేదుపుచ్చ** రూ. చేతిపుచ్చ. వి. చేదుకల పుచ్చ, తిక్త కాళింది. **చేదుపొట్ల** రూ. చేతిపొట్ల. వి. చేదుగాఉండే పొట్ల. హంస. 4.10. **చేదుబీఱ** రూ. చేతిబీర, చేఁబీర, చేతిబీఱ, వి. ఆవడ, ధామార్గవం, చేదుగలబీర. **చేదుమింగు** స.క్రి. చేదులాగ అయిష్టమైన పనిని చేయు. మను. 3.109. **చేదుసొర** రూ. చూ. చేతిసొర. వి. చేదుగాఉండే ఆనప.

చేదు[2] రూ. చేదు[2]. స.క్రి. **1.** ఉద్ధరించు, పైకిలాగు. పండి. చ. 5.351; **2.** పుచ్చుకొను. దశకు. 5.17; **3.** ఆకర్షించు, లాగు. ఆము. 5.13; **4.** పడవేయు. సానంద. 2.24 వ.; **5.** ప్రయోగించు, ఏయు. దశా. 4.177.

క. సేదు, సేందు. నీరు మొ. తోడు, నోటితో పీల్చు; సేదు. లాగు, చేదు మొ.; కొడ. సె.ద్. లోపలికి పీల్చుటం; తు. సేదుని. నీరు చేదటం; త. చేంతు. కప్పీమీద తాడుతో చేదటం; మ. తేకుక, తేఱ్ఱక. నీళ్ళుతోడు: మాల్తో. చెందె. కుప్పనుండి చిన్న భాగాలుగా తీసివేయటం.

<మూ.ద.ద్రా. *చే/*తే (-న్త్, -క్, -ప్. మొ.).

చేదుడుబావి రూ. చేదుబావి. వి. గిలక ఉన్న బావి.

చేన్నట్టి చూ. చేను.

చేప రూ.చూ. చేఁప. వి. మత్స్యం.

చేపఅడుగులు వి. అంచులో నేసే ఒక రకం డిజైను. **చేపకన్ననేత** వి. బట్ట అంచులోగాని, కమ్మిలోగాని చేప మాదిరి నమూనాలు పడేటట్టు నేసిన నేత. **చేపకూజా** వి. చేప ఆకారంలో ఉండే కూజా. **చేపచెక్కులు** వి.బ.వ. చేప శ్వాసావయవాలు, మొప్పలు. **చేపంచు** వి. చిటుకు నేతలో చేప ఆకారంలో డిజైను పడేటట్టు నేసిన నేత. <చేప+అంచు. **చేపదవడ** వి. పక్షినుంచి గింజ వేరుచేసే పని ముట్టు. **చేపపొట్టు** వి. అభ్రకం మాదిరి ఒక రకం రంగు. **చేపపొరికిరాయి** వి. అబ్రకం రాయి, బరకగా ఉండే అణువులుగల ఒకరకం పేలుడు రాయి. **చేపరెక్క** వి. దుప్పటి, అంచులో, తంగెడకాయ నమూనాలో చిక్కగా నేసిన ఒక రకం డిజైను. **చేపలకంచుడు** వి. చెవులకంచుడు, చేపలు వండుకోడానికి ఉపయోగించే మట్టిపాత్ర. **చేపలకుచలి** వి. అసంభవమైన విషయం అనటానికి ఏర్పడ్డ నుడికారం. **చేపలంచు** వి. చిటుకు నేతలో చేప ఆకారంలో డిజైను పడేట్టు నేసిన అంచు. **చేప్పలుకు** వి. చేపవన్నె పలుకులున్న మట్టి.

చేపను రూ.చూ. తాపెన[1]. వి. బట్టీచుట్టూ వేర్చిన ఇటుక.

చేపనుపూత వి. సెగ బయటికి రాకుండా ఇటికబట్టీ బయటిపైపున పూసే మట్టిపూత.

చేపాకు చూ. చేపు.

చేపారు చూ. చేపు.

చేపించు చూ. చేయు.

చేపు రూ. చేఁపు. స.క్రి. (పాలను) ప్రసోన్ముఖంగా చేయు. భార.విరా. 3.103. అ.క్రి. పాలు ప్రవించడానికి సిద్ధమగు, భార.ఉద్యో. 4.33. వి. **1.** పాలు ప్రసోన్ముఖమవటం. భాగ. 10 పూ. 289; **2.** ఎగచేపిన గొడ్డు; **3.** పాలీయని పశువు; **4.** దానమివ్వనివాడు.

క. చెపు. పాలు ప్రవించటానికి సిద్ధమగు; కొడ. చె.పు. ప్రవింపచేయు; త. చెక్కు. చనుబాలు; చేక్కై. స్త్రీస్తనం.

చేచేపు అ.క్రి. అధికంగా చేపు. ద్వి.పరమ. 3.157 పు. **చేపాకు** వి. పశువుల పాలు చేపటానికై పెట్టే ఆకు ఓషధి, <చేపు+ఆకు. **చేపారు** అ.క్రి. కొంచెం పెద్దవగు. <చేపు+ఆరు. **చేపురించు** స.క్రి. పాలు చేపునట్లు చేయు. **చేపెక్కు** అ.క్రి. వానవలన నేల చితచితలాడు, జోడెక్కు.

చేపులుమలుపులు వి.బ.వ. చేసి మలిచిన పడ్లలో మిగులు ధాన్యం.

చేపెక్కు చూ. చేపు.

చేపీ వి. పట్టుదారాన్ని, పసుపునీళ్ళలోనూ, పటికెనీళ్ళలోనూ నానబెట్టటం.

చేప్పలుకు చూ. చేప.

చేబ వి. మల్లబంధ విశేషం, ముప్పైరెండు విన్నాణాల్లో ఒకటి. ప్రబంధ. 78.

చేమ రూ. శామ. వి. శాకభేదం, ఒకరకం దుంపపైరు. భీమ. 2.56.

క. కేసవె, కేసు, కెస, కేసఱ్ఱ. చేము; తు. చేఱ్ఱు. తేఱ్ఱ; త. చేంపు, చేంపై.

పో. చూ. సం. కేముక-, కేచుక- కేఱ్ఱూక-, కచు-, కచ్వీ (Clccasia antiqucram).

చేమకూర వి. చేమదుంపతో తయారైన కూర. **చేమకూరశైత్యాలు** వి.బ.వ. అసంభవమైన విషయం. తాళ్ల. సం. 7.34. **చేమకొఱ్ఱ** వి. చామల మాదిరిగా ఉండే ఒక రకం ఆహార ధాన్యం. **చేమగడ్డ** వి. చేమమొక్క వేళ్ళనంటి నేలలో పెరిగే దుంప. **చేమదుంప** వి. చేమమొక్క వేళ్ళనంటి నేలలో పెరిగే దుంప, చేమగడ్డ. **చేమపూరాజనాలు** వి.బ.వ. ధాన్య విశేషం.

చేమంచి రూ.చూ. చేమంతి. వి. ఇంటి ఆవరణలో పెంచే పూల మొక్క.

చేమటియావు రూ.చూ. చెమటియావు. వి. చిత్రవర్ణంకల ఆవు.

చేమట్టి వి. చేవరంగు బట్ట.

చేమడచెక్క వి. నదురుపట్టి, గొడుగుబల్లమీద వేసే లతలు చెక్కిన చెక్క.

చేమంతి రూ. చామంతి, చేమంచి. వి. **1.** పుష్పవిశేషం. విక్ర. 1.139 ; **2.** పుష్పవృక్ష విశేషం. శామ, ఇంటి ఆవరణలో పెంచే పూలమొక్క. ఆం.భా. 2.52.

సం. సేమంతి. చామంతి.

<సం. సేమంతి.

చేమంతికోక వి. ఒకరకం పసుపుచ్చ రంగుగల చీర.

చేమంతిపువ్వంచు వి. చేమంతిపువ్వు నమూనాలు పడేట్టు నేసిన అంచు. **చేమంతిపువ్వు** రూ. చామంతిపువ్వు. వి. **1.** పుష్పవిశేషం ; **2.** స్త్రీలు జడలో పెట్టుకొనే నగ. **చేమంతిపువ్వుజొగడాలు** వి.బ.వ. అంచులో, రెండేసి చేమంతిపువ్వులు కలిసిపడేట్టు నేసిన డిజైను. **చేమంతిపువ్వుపేటు** వి. అంచులో, చేమంతిపువ్వు ఆకారంలో నేసిన డిజైను. **చేమంతిపువ్వుబేలు** వి. అంచులో చేమంతిపువ్వు ఆకారంలో నేసిన డిజైను. **చేమంతిపువ్వురంగు** వి. పసుపుచ్చరంగు. **చేమంతిపూతీగెబుగిడి** వి. అంచులో చేమంతిపువ్వు, తీగ, బుగిడి వరసగా పడేట్టు నేసిన డిజైను. **చేమంతిపొప్పళి** వి. పడుగులోను, పేకలోను రెండు రంగుపోగుల మధ్య వేసే రంగుపోగు సన్నగీత పెట్టి నేసిన చీర. **చేమంతిబంతి** వి. ఒకరకం పువ్వు. శృం.నై. 8.107. **చేమంతివంకిపేటు** వి. అంచులో నేసే ఒకరకం డిజైను.

చేంబరు వి. గది, అర.

ఇం. *Chamber*. గది, అర.

<ఇం. Chamber.

చేఁప రూ. చేప. వి. మత్స్యం, మీను. ఆము. 4.19.

త. కయల్, చేల్. గండుచేప ; మ. కయల్ ; గోం. కీల్ ; పర్జి. కెయ్; కొలా. కయె; నా. కయ్యె. గండుచేప.

సం. కైవర్త-, కేవర్త-. జాలరి. ప్రా.పా. కెవట్ట-.

చేఁపలవాఁడు విణ. చేపలు పట్టేవాడు, జాలరి. **చేఁపరాసి** వి. మీనరాసి, కడరాసి. **చేఁపరూపురిక్క** వి. **1.** శ్రవణం ; **2.** పునర్వసు. వ్యు. చేప ఆకారంలో ఉండే నక్షత్రం. **చేఁపలు** వి. చేప, మీను.

చేఁపు రూ.చూ. చేపు. వి. పాలు స్రవించు, పాలస్రావం.

చేఁపుడు వి. పాలు స్రవించటం.

చేయఁగల్లు చూ. చేయు.

చేయప్ప చూ. చేయి.

చేయఁబెట్టు చూ. చేయు.

చేయమ్మ చూ. చేయి.

చేయలఁతి చూ. చేయి.

చేయలఁతియగు చూ. చేయి.

చేయాడక చూ. చేయి.

చేయాడు చూ. చేయి.

చేయార చూ. చేయి.

చేయూర్చు చూ. చేయు.

చేయూర్చుకొనఁగలేక చూ. చేయు.

చేయి రూ.చూ. చే. వి.భా. **1.** హస్తం, కరం. భార.ఆది. 6.63, కు.సం. 1.3 ; **2.** తొండం. భార.ద్రోణ. 1.326 ; **3.** హస్తం, ఇరవైనాలుగు అంగుళాల పరిమాణం. పండి.చ. 5.384 ; **4.** సామర్థ్యం. హరి.ఉ. 10.113 ; **5.** వశం, అధీనత. వరాహ. 9.13 ; **6.** కిరణం. అచ్చ.రా.అయోధ్య ; **7.** పంచ సంఖ్య, అయిదు ; **8.** పక్షం.

చేతగానిమాటలు వి.బ.వ. **1.** నేర్పరితనం లేనిమాటలు; **2.** పనికిరానిమాటలు. **చేతగుండెకాయయిడు** స.క్రి. అధికంగా నమ్మించు. భార.శల్య. 2.397. **చేతనగు** అ.క్రి. చేయటానికి సమర్థుడగు. హంస. 5.194. **చేతనయినట్టు చెప్ప** స.క్రి. ఎంత తెలిస్తే అంత చెప్పు. కళా. 7.15. **చేతనించు** అ.క్రి. తెలివిపొందు. **చేతఁదీఱకుండు** అ.క్రి. చేయి తీరకపోవు, తీరుబడి లేకపోవు. వర.రా.సుందర. 91 పు. 3 పం. **చేతఁదీఱు** అ.క్రి. చేతనగు. వర.రా.బాల. 191 పు. 9 పం. **చేతఁబట్టు** స.క్రి. ఆధారంగా చేసుకొను, ఊతగొను. భార.విరా. 117. **చేతిఅద్దకం** వి. బట్టమీద కొయ్య అచ్చులతో చేసే అద్దకం. **చేతిఆసు** వి. చేత్తో పడుగు నూలుపోసే కొయ్య పనిముట్టు. **చేతిఆసుమాను** వి. చేతిఆసు, చేత్తో పడుగు నూలుపోసే కొయ్య పనిముట్టు. **చేతికట్ట** వి. చిన్న గడ్డికట్ట. **చేతికబ్బు** అ.క్రి. దొరకు. తాళ్ల. సం. 3.64. <చేయి + -కు + అబ్బు. **చేతికర్ర** వి. ఊతకర్ర. **చేతికిఅందివచ్చు** అ.క్రి. సాయపడగల స్థితికి వచ్చు. **చేతికిఎముక లేకపోవు** అ.క్రి. మిక్కిలి దానపరుడుగా ఉండు. పాణి. 5.28. **చేతికిచిప్పయిచ్చు** స.క్రి. సర్వనాశనం చేయు, భ్రష్టమొనర్చు. **చేతికిచెయ్యినష్టం** వి. ద్రవ్యం మారకంవల్ల కలిగే నష్టం. కాశీ యూ. 72. **చేతికిలోనగు** అ.క్రి. దొరుకు. తాళ్ళ.సం. 5.209. **చేతికివచ్చు** అ.క్రి. అక్కరకు వచ్చు. శుక. 2.580. **చేతికీలుబొమ్మ** వి. చెప్పినట్టు వినేవాడు. **చేతికుంచె** వి. అల్లుకుంచె, ఒకరకం కుంచె. **చేతికొమ్ము** వి. పడుగు పై పోగులకు, కిందిపోగులకు మధ్యవేసే పేకదారం కండె అమర్చి, చేత్తో విసిరే నాడె, చేతినాడె. **చేతికొయ్య** వి. చేతిగూటం, మగ్గంమీద నేత బిర్రు పెట్టటానికి మోకు కట్టే కొయ్య. **చేతిక్రింద** అవ్య. అధికారంకింద, యాజమాన్యం కింద. **చేతిగడియారం** వి. చేతికి పెట్టుకొనే గడియారం. **చేతిగరలుకనఁబడు** అ.క్రి. తెలతెలవారు. శుక. 4.88. **చేతిగుడ్డ** వి. జేబురుమాలు, జేబులో పెట్టుకోడానికి నేసిన చిన్నగుడ్డ. **చేతిగుండు** వి. పలక, చేతిమగ్గం పన్నె బిగించిన పై చెక్క. **చేతిగూటం** వి. మగ్గంమీద నేత బిర్రు పెట్టటానికి మోకుకట్టే కొయ్య. **చేతిగోడ** రూ.చూ. చేగోడ. వి. **1.** చేపట్టుగోడ, మెట్లపక్కన కట్టే పల్చని పొట్టిగోడ ; **2.** పిట్టగోడ, మిద్దెపై అంచులదగ్గర, బట్టీ మళలపక్కన, కట్టే పల్చని పొట్టిగోడ. **చేతిచమురు** రూ. చేతి నమురు. వి. లాభంలేని పని, పెట్టుబడి దండగ వ్యాపారం. **చేతిచమురుభాగవతము** వి. సొంత ఖర్చుతో ఇతరులకు చేసే పని. **చేతిచిలుమువదలు** అ.క్రి. డబ్బు దండుగ అగు. **చేతిచెక్క** వి. చెక్కతాపి, కొయ్యతో చేసిన తాపి. **చేతిజంత్రం** వి. చేతిఆసు, చేత్తో పడుగు నూలు

పోసే కొయ్య పనిముట్టు. **చేతిజముదాని** వి. ఒకరకం, జముదాని నేత, అంచులకు డిజైన్లు పెట్టకుండా, మధ్య భాగంలో చేతి పోగులు మలుపుతూ పువ్వులు వెయ్యటం. **చేతిజల్లెడ** వి. ఆము బూడిదను చేతితో జల్లించుకోడానికి వాడే జల్లెడ. **చేతిడి** వి. పట్టెడు, పిడికెడు. **చేతితడాయి** అ.క్రి. (రెండు పనులమధ్య) ఎడము ఉండు, వ్యవధానముండు. గౌ.హరి.ఉ. 390 పం. **చేతితీఱమాన్చు** స.క్రి. భుజ కండూతి తొలగించు. ద్విప. భాగ.కల్యా. 147 పు. **చేతినాడె** వి. పడుగు పైపోగులకు, కింది పోగులకు మధ్య వేసే పేకదారం కండె అమర్చి, చేతితో విసిరే నాడె. **చేతినిమ్మవండు** వి. వశంలో ఉన్నవాడు. బహుళా. 5 ఆ. **చేతిపట్టె** వి. నిలువు పట్టె, మరమగ్గం చట్రంలో, పక్కగా బిగించిన పొడుగు పట్టె. **చేతిపంటె** వి. పంటె, చేతితో నూలు చుట్టే పనిముట్టు. **చేతిపని** వి. చేతితో చేసే పని. **చేతిపలక** వి. చేతిమగ్గం పన్నె బిగించే పైచెక్క. **చేతిపార** రూ. చెయ్యి పార, చేపార. వి. కూర్చుని పని చెయ్యడానికి పనికివచ్చే చిన్న పార. **చేతిపారువ** వి. జెట్ల ఒక మెలకువ, కన్నాత. మల్లయుద్ధ విశేషం. **చేతిపిడి** వి. కుంచెపిడి, పడుగు దువ్వే కుంచె పట్టుకోటానికి బిగించిన కొయ్య. **చేతిపీట** వి. ఏకులు తాల్చే పీట. **చేతిపూత** వి. నేతలో డిజైన్లు రావటానికి, చితితో ఒత్తులు మలుపుతూ వేసిన డిజైను. **చేతిపెంకు** వి. ఇంటికప్పుకి వాడే మామూలు నాటుపెంకు. **చేతిబంగారము** వి. అందుబాటులోని అమూల్య వస్తువు. తాళ్ల.నం. 9.219. **చేతిబదులు** రూ.చూ. చేబదులు. వి. పద్దుగాని, వడ్డీగాని లేకుండా ఇచ్చిన స్వల్ప కాలికమైన అప్పు. **చేతిబరువ కనుఁగొను** స.క్రి. పరాక్రమం రుచి చూచు. భార. కర్ణ. 2.12. **చేతిబిడ్డ** వి. ఎత్తుకొనే బిడ్డ. **చేతిబొమ్మ** వి. చెయ్యి, రాట్నం ఇరుసు తిప్పే కొయ్యపిడి. **చేతిమగ్గం** వి. పడుగులో పేకదారపు కండె బిగించిన నాడెను చేతితో వేస్తూ నేసే మగ్గం. **చేతిమీఁదుగా** క్రి.విణ. ద్రు. పర్యవేక్షణకింద, యాజమాన్యంకింద. **చేతిమొద్దు** వి. జంపఖానా నేతకు వాడే నూలు చుట్టేటప్పుడు పంటెముక్కు మోపటానికి పంగల కొయ్య బిగించిన మొద్దు. **చేతియదరువేఁతలు (-అవరువేఁతలు)** వి.బ.వ. ఆదరువేట్లు. ప్రభా. 5.69. **చేతియద్దము (-అద్దము)** వి. పిడి ఉండి చేతిలో పట్టుకోటానికి అనువైన అద్దం. **చేతియప్ప (-అప్ప)** వి. చేబదులు, పొరచి. **చేతిరాట్నం** వి. కండె రాట్నం, పేకకు పనికివచ్చే దారం, కండెలు చుట్టే రాట్నం. **చేతిరూపురిక్క** వి. హస్తానక్షత్రం. **చేతిలాడె** వి. చేతినాడె, పడుగు పైపోగులకు, కింది పోగులకు మధ్య వేసే పేకదారం కండె అమర్చి చేత్తో విసిరే నాడె. **చేతిలోఉండు** అ.క్రి. స్వాధీనమై ఉండు. **చేతిలో చేయివేయు** స.క్రి. ప్రమాణం చేయు. **చేతిలో తేమ** వి. డబ్బు, చేతి తడి. **చేతిలోనిది** విణ. హస్తగతమైనది. భార.శాంతి. 6.298. **చేతిలోనివాఁడు** విణ. అధీనుడు. ప్రభా. 1.88. **చేతిలోపెట్టిపోవు** స.క్రి. 1. అప్పగించు; 2. ఇచ్చు. **చేతిలోబ్రతుకు** అ.క్రి. ఒకరి ఆధారంమీద బతుకు. ఆము. 4.213. **చేతివట్టము** వి. 1. అనవసరంగా దెబ్బలుకొట్టే గుణం; 2. చేతిలో లోపం; 3. సొంత డబ్బు ఖర్చు పెట్టడం. **చేతివ్రాలు** వి.బ.వ. హస్తరేఖలు. **చేతిసముఁరు** రూ.చూ. చేతి చమురు. వి. లాభంలేనిపని, పెట్టుబడి దండగ వ్యాపారం. **చేతిసరసము** వి. కొట్టటం. **చేతులకసిపోవు** అ.క్రి. చేతుల కసితీరు. భార. కర్ణ. 2.300. **చేతులకాటినిల్చు** అ.క్రి. ఎదిరించి నిలవ కలుగు. **చేతులచఱచు** స.క్రి. చేతులతో కొట్టు. ఉషా. 3.57. **చేతులతీఁట** వి. భుజకండూతి, యుద్ధం చేయాలనే కోరిక. కు.సం. 10.144. **చేతులనుదేల్చు (-తేల్చు)** స.క్రి. చేతులు కడుగుకొను. పారి. 2.20. **చేతులబట్టు** స.క్రి. చేరదీయు. వర.రా. కిష్కిం. పు. 4.90. పం. 16. **చేతులలావు** వి. భుజబలం. భార. ద్రోణ. 1.83. **చేతులవేళ్లమడిచికొనుచునేర్చు** అ.క్రి. ఏదవటంలో ఏమీ చేయలేకపోవటాన్ని సూచిస్తూ చేష్ట చేయు. ఉ.హరి. 5.276. **చేతులాడించుకొంటూ** క్రి.విణ. పని పూర్తికాకుండగా. **చేతులుకడుగుకొను** అ.క్రి. సంబంధం వదలుకొను. **చేతులుతీయు** అ.క్రి. చేతులు నొప్పిపెట్టు. నిరంకు. 2.11. **చేతులుదులుపుకొనియుండు** అ.క్రి. చేతిలో డబ్బు లేకుండా ఉండు. శేష. 2.53. **చేతులునెత్తినఁబెట్టు (-పెట్టు)** స.క్రి. 1. ఎవరిది వారికి ఫలింప జేయు; 2. ఎదుటివాళ్ళను నాశనంచేయు; 3. డబ్బు మొ. పుచ్చుకొని ఇవ్వకపోవు. **చేతులుపచ్చఁబడు (-పడు)** అ.క్రి. లంచం దొరకు. **చేతులుపట్టివల్కు** స.క్రి. అబ్బురంగా చెప్పుకొను. రాధికా. 3.79. **చేతులుబయలూచు** స.క్రి. ఊరక చేతులాడించు. భాస్క.రా.యు. 276. **చేతులువిచ్చు** స.క్రి. చేతులు వెల్లకిలవేయు, నిరసనం తెలుపు. రాధికా. 4.15. **చేతులెత్తిమ్రొక్కు** స.క్రి. ఆదరంతో నమస్కరించు. భక. 2.462. **చేతులొడ్డుకొను** స.క్రి. చేతులు అడ్డుపెట్టుకొను. కళా. 6.229. **చేతెంట** అవ్య. ద్రు. చేతివెంట. పండి. చ. 5.480. < చేయి + వెంట. **చేతేత** వి. నాగటి దాళ్ళలో గింజలు చేతితో చల్లటం. < చేయి + ఏత. **చేయప్ప** వి. చేబదులు. < చేయి + అప్ప. **చేయమ్ము** వి. చేతితో విసిరే బాణం. చం్రదాంగ. 2.38. < చేయి + అమ్ము. **చేయలఁతి** వి. సాధ్యం, శక్యం. నిర్వ.రా. 4.84. < చేయి + అలఁతి. **చేయలఁతియగు (-అగు)** అ.క్రి. అధీనమగు. హరి. ఉ. 5.194. **చేయాడక** అవ్య. చేయిరాక, భార. ద్రోణ. 5.311. < చేయి + ఆడక. **చేయాడు** అ.క్రి. వెచ్చించటానికి డబ్బు కలుగు. < చేయి + ఆడు. **చేయార** క్రి.విణ.ద్రు. చేతులార. < చేయి + ఆరు + -అ. **చేయార్చు** అ.క్రి. 1. చేయి కదల్చు. భార. ద్రోణ. 4.291; 2. చేతులు కొట్టుకొను. ద్వి. జగ. 207. < చేయి + ఆర్చు. **చేయార్చుకొనఁగలేక** అవ్య. శక్తిలేక అలసిపోయి. జైమిని భా. 1.106. **చేయికడుగుకొను** స.క్రి. సంబంధం వదలుకొను. **చేయికలుపు** అ.క్రి. 1. సాయం చేయు; 2. జగడానికి దిగు. **చేయికాయు** స.క్రి. అభయమిచ్చు, అడ్డుకొను. వర. రా. యు. పు. 23 పం. 6. **చేయిక్రిందగు** అ.క్రి. ఒకరిచే దానం పొందే స్థితిలో ఉండు. భాగ. స్కం. 8. **చేయిగలమెకము (-కలమెకము)** వి. ఏనుగు, కరి. **చేయిగుద్దలి** వి. తోటల్లో కలుపు తీసే గుద్దలి వంటి చిన్న పరికరం. **చేయిచాచు** రూ. చెయిచాఁచు,

చేదాఁచు. స.క్రి. **1.** వేకారు. తాళ్ల. సం. 8.19; **2.** ఒకరిని యాచించు. చేయిచూచు అ.క్రి. **1.** నాడి పరీక్షించు; **2.** యాచించు. చేయిచూపు స.క్రి. దానంచేయు, దానమిచ్చు. భార. శాంతి. 5.249, చేయిచేయికలుపు స.క్రి. సమాధాన పరుచు. చేయిచేసికొను స.క్రి. కొట్టు. అ.క్రి. పొల్గొను. చేయిజారు స.క్రి. కొట్టు. చేయిజాఱు అ.క్రి. అధీనం తప్పు. చేయితీరకుండు అ.క్రి. పనిలోఉండు. చేయితీరికలేకపోవు అ.క్రి. తీరుబడి లేకపోవు. చేయిదాటిపోవు అ.క్రి. మించిపోవు, స్వవశం తప్పిపోవు. చేయిదోడు(-తోడు) రూ.చూ. చేదోడు. వి. సహాయం, కార్య సహాయం. భీమ. 1.45. చేయిపచ్చనగు వి. నంపద కలిగిఉండు. < చేయిపచ్చన + అగు. చేయిమఱచు స.క్రి. విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించకుండు. కళా. 4.191. చేయిమిగులు అ.క్రి. అధికమగు. చేయిమించు అ.క్రి. **1.** స్వాధీనం తప్పు; **2.** తొందరపడు; **3.** అధికమగు. చేయిమీఁదగు అ.క్రి. **1.** పైవాడగు; **2.** దానం ఇవ్వటం అగు. < చేయిమీఁదు + అగు. చేయిమీఁదుగా నడచు అ.క్రి. తనచేతిమీదుగా ఉండేటట్లు ప్రవర్తించు, ఒకరిని యాచించ నక్కరలేకుండా గౌరవంతో ఉండు. పాండు. 3.44. చేయిమునుఁగ క్రి.విణ.ద్రు. నమ్మర్దిగా. చేయియెటులాడు అ.క్రి. ఇంత దుర్మార్గమైన పని చేయుటకు చేతులు ఎట్లా వచ్చు. మను. 4.87. < చేయి + ఎటులు + ఆడు. చేయిరాటం వి. డబ్బారాట్నం, డబ్బామీద నూలు తోడే రాట్నం. చేయివదలు స.క్రి. రక్షణ బాధ్యతను వదలుకొను. వర. రా. సుందర. పుట. 88. పం. 15. చేయివాసి వి. హస్తవాసి. చేయివిదల్చు స.క్రి. దానం చేయు. చేయివినరు స.క్రి. చేయిపేయు, కొట్టు. చేయివేయు స.క్రి. చేయిచ్చు, చేయివినురు. చేయిసుత్తి వి. చిన్నసుత్తి. చేయిసూచు(-చూచు) అ.క్రి. నాడిచూచు. చేయీఁత వి. చేతులతో ఈదటం. < చే + ఈఁత. చేయుల్లారి వి. తొల్లిక, దాదాపు అడుగున్నర పొడవు కొయ్యకు చివర రేకుపార అమర్చిన తవ్వే పనిముట్టు. చేయేతము వి. చిన్నఏతాము. < చేయి + ఏతము.

చేయించు చూ. చేయు.

చేయింపించు చూ. చేయు.

చేయీఁత చూ. చేయి.

చేయు స.క్రి. **1.** కావించు, ఒనర్చు. భార. ఆది. 1.86; **2.** నెరవేర్చు. భార. సభా. 1.85; **3.** అనుష్ఠించు, ఆచరించు. భార. సభా. 1.97; **4.** పరిణమింపజేయు, మార్చు భార. సభా. 2.32; **5.** (చింతాదులు) వహించు. కు.సం. 1.86; **6.** కలిగించు. భార.ద్రోణ. 2.182; **7.** పెళ్ళి చేయు. మార్క. 5.144; **8.** (పేరు) పెట్టు. భాస్క.రా. బాల. 160; **9.** నిర్మించు. భాస్కరా. సుందర. 99; **10.** ఏర్పరచు. భాస్కరా. యు. 1341; **11.** సృజించు. శృం. నై. 3.63; **12.** వచనంచేయు, వండు. భాగ. 9.237; **13.** ఏమున్నంతానికి అనుప్రయుక్తమై ప్రేరణార్థాన్ని స్తుంది. హర. 3.7; **14.** విభజించు, విభాగంచేయు. విక్ర. 1.10; **15.** పోలు. కాళ. 1.58; **16.** పరిపాలించు, ఏలు. ఆము. 4.284. విణ. చేసెడి. కు.సం. 3.38.

క. కెయ్, గెయ్. చేయు, నిర్మించు; తు. గెఇ; త. చెయ్; మ. చెఇక్క; కో. గెయ్; తొ. కియ్; గోం. కీ; కుఇ. గివ; కువి. కీ, కేప్.

మూ.ద.ద్రా. *కెయ్-.

చేపించు స.క్రి. చేయించు, నెలకొల్పు. చేయఁగల్గు అ.క్రి. సమర్థుడగు. భార. భీష్మ. 2.41. చేయఁబెట్టు స.క్రి. చేయించు. విష్ణుపు. 4.266. చేయించు స.క్రి. **1.** ఒనర్చు. భార. ఆరణ్య. 2.296; **2.** అనుష్ఠింపచేయు, ఆచరింపచేయు. భార. ఉద్యో. 3.253. చేయింపించు స.క్రి. చేసేటట్లుగా చేయు (మూడో వ్యక్తి ద్వారా). చేయునదిలేక అవ్య. ఇంకో మార్గంలేక, గత్యంతరం లేక, తప్పనిసరియై. భార. విరా. 2.215. చేయువెల వి. అర్హమైన వెల. భార. ఆను. 2.265. చేసి అవ్య. **1.** చేయు యొక్క క్త్వార్థక రూపం. భార. ఆరణ్య. 4.61. అమరావతి శాసనం. E. I. 6.160; **2.** తృతీయా విభక్త్యర్థకం. భార. అది. 1.20. కు.సం. 1.24. చేసికొను స.క్రి. **1.** పెళ్ళి చేసుకొను, వివాహమాడు. విజ్ఞా. అచా. 140; **2.** తన కోసం పనిచేయు. చేసినదిజవమువేసినదిగాలము వి. చెప్పే దానికీ చేసేదానికీ సంబంధం లేదనటానికేర్పడిన నుడికారం. విజయ. 2.135. చేసిపెట్టు స.క్రి. నెరవేర్చు. చేసిపోయినకాపురముచూడవచ్చు అ.క్రి. తాను చెడ్డపేరు తెచ్చుకున్న ఊరికే తిరిగివచ్చు. చేసువెల వి. అసలుధర. హంస. 5.360.

చేయుల్లారి చూ. చేయి.

చేయేతము చూ. చేయి.

చేర[1] రూ. చార[2], చారె, చేఱ. వి. ప్రసృతి, పుడిసిలి. సిం.ద్వా. 1.85.

క. సారె, సేరె. పుడిసిలి; తు. సేరె. పుడిసిలి; తిరో కై; త. చేరై, చేరన్-కై, చిఱన్-కై, చీఱాన్-కై. పుడిసిలి పైకి; కో. దె.ర్. పుడిసిలి; తొ. తెఱ్. పుడిసిలి.

చేరెఁడు వి. చేరకొలది, గుప్పెడు, పిడికెడు. చేరెఁడు కండ్లు వి.బ.వ. విశాలమైన నేత్రాలు. చేరెఁడునేల వి. కొద్ది పాటి నేల.

చేర[2] రూ.చూ. చేరె. వి. ద్వార బంధపు నిలువుకమ్మి.

చేరఁగఁబిల్చు చూ. చేరు[1].

చేరఁగిలపడు చూ. చేరు[1].

చేరఁగిలు చూ. చేరు[1].

చేరఁదీయు చూ. చేరు[1].

చేరఁదోలు చూ. చేరు[1].

చేరవట్టు చూ. చేరు[1].

చేరబొంతలయాట వి. బాలక్రీడావిశేషం. పండి.చ. 2.460 పు.

చేరంపట్టె వి. ద్వారబంధపు నిలుపుకమ్మి.

చేరఁబడు చూ. చేరు[1].

చేరవచ్చు చూ. చేరు[1].

చేరవేయు చూ. చేరు[1].

చేరా రూ.చూ. చేరె. వి. ద్వారబంధపు నిలువుకమ్మి.

చేరి[1] వి. గూడెం, వాడ, పేట, సివారు.

చేరి[2] రూ.చూ. చేరె. వి. ద్వారబంధపు నిలుపుకమ్మి.

చేరిక చూ. చేరు[1].

చేరికయగు చూ. చేదు[1].

చేరికలొనర్చు చూ. చేరు[1].

చేరు[1] అ.క్రి. 1. లభించు, ప్రాప్తించు, దొరకు. భార. ఆరణ్య. 2.271 ; 2. సమీపించు. భార. భీష్మ. 1.120 ; 3. ఉండు. కేయూ. 2.72 ; 4. సంభవించు, తటస్థించు. ఉ. హరి. 2.78 ; 5. వశమగు, అధీనమగు. ఆము. 3.13 ; 6. సిద్ధించు, నెరవేరు. ఆము. 3.57 ; 7. పోవు. వసు. 2.55 ; 8. ప్రవేశించు, పడు. గంద. 153 ; 9. ఒరుగు ; 10. (ఉత్తరం) అందు. స. క్రి. 1. సమీపించు, తరియు. భార. ఆది. 4.231 ; 2. అంటు, తగులు. విక్ర. 3.13 ; 3. పొందు. పారి. 2.29 ; 4. (రతియందు) కలియు, కూడు. ఆము. 1.17 ; 5. ఆశ్రయించు; ఆశ్రయంగా గొను. దశా. 1.133.

క. సేర్. పోవు, ప్రవేశించు, సమీపించు ; సౌర్. ప్రాప్తించు ; త. చేర్. సమీపించు, చేరు, కలియు ; మ. చేరుక. సమీపించు ; చేరిక్క. వచ్చు, చేరు ; కో. చేర్-, చేద్. చేరు, ప్రవేశించు ; చేత్ ; తొ. సోర్-, సోడ్. చేరు ; గోం. సేర్. ఇంటిలోప్రవేశించు లేక స్వాధీన పరచుకొను ; కువి. హేర్. చేరు ; హెర్ప్. అప్పగించు ; కొలా. సేర్. చేరు ; నా. సెద్. పెళ్ళు ; సేర్త్. పెళ్ళు.

మూ.ద.ద్రా. మూ.మ.ద్రా. *చేర్-.

<మూ.ద.ద్రా. *చేర్-./*చార్.

చేర(గ(బిల్చు) దగ్గరకు తీయు. జైమిని భా. 3.45. చేర(గిలపడు అ.క్రి. విశ్రాంతి తీసుకొను. చేర(గిలు అ.క్రి. అందచేసుకొని కూర్చుండు. చేర(దీయు స.క్రి. 1. దగ్గరకు తీయు, ఆదరించు. వరాహ. 4.61 వ. ; 2. నన్నిహితుడిగా దగ్గరకు చేర్చుకొను. <చేరు[1]+అ[7]+తీయు. చేర(ద్రోలు స.క్రి. విడిపోయిన పటవులను ఒక్కచోటికి చేర్చు, కుదురు చేయు. చేరపట్టు స.క్రి. దగ్గరగా తెచ్చు. చేర(బడు అ.క్రి. ఏకీభవించు. వాల్మీ. 2.100. <చేరు+-అ[7]+పడు. చేరవచ్చు స.క్రి. సమీపించు. శృం.నై. 8.39. చేరవేయు స.క్రి. 1. దొంగతనంగా ఒక్కొక్క వస్తువును బయటకు పంపివేయు ; 2. ఒకచోటచేర్చు. చేరిక వి. 1. కలిసి ఉండటం. పల్నా. 33 ; 2. సమీపం. రాఘవ. 3.141 ; 3. మైత్రి, స్నేహం. హంస. 2.169 ; 4. వలపు. బక. 2.431. క. సేరికె. కలయిక ; సేరువె, సేర్వో. సమూహం, కలయిక, కూడిక ; త. చేరెకైక్క. చేర్చు ; చేర్తి. కలయిక ; చేర్ప్పు, చేర్పు. నివాసం, స్థానం ; చేర్యు. చేరిక, కలయిక, గుంపు ; మ. చేర్చ్ప. కలయిక ; చేర్ప్పు. గుంపు, కలయిక. చేరికయగు(-అగు) అ.క్రి. దరిచేరు, సమీపించు. ప్రభా. 5.31. చేరికలొనర్చు స.క్రి. స్నేహం చేయు. హంస. 2.169. చేరుకట్టు స.క్రి. 1. కూర్చు ; 2. కూడు ; 3. పొందు. చేరుకొను స.క్రి. 1. కలిసికొను ; 2. సమీపించు. చేరుగడ వి. 1. దిక్కు, శరణం. భార. ఉద్యో. 3.208 ; 2. ఆశ్రయం, ఆధారం. భార. సౌప్తి. 1.198 ; 3. స్థానం. విప్ర. 3.12. విణ. సమీపమైన. చేరుగొండి వి. 1. చేరివచ్చిన పెళ్ళాం ; 2. తగువులాట కత్తె. విణ. చేరివచ్చిన. చేరుగొండిపశువు వి. తప్పిపోయిన పశువు, ఆవు. చేరుచు రూ.చూ. చేర్చు. అ.క్రి. సమీపించు. భార. ఆను. 5.356. స.క్రి. 1. ఉంచు, నిలుపు. శృం నై. 2.74 ; 2. దగ్గరపెట్టు, దగ్గరగావేయు. ఆము. 2.13. చేరుదల వి. దగ్గరగా ఉండటం, దగ్గరకు చేరటం. చేరువు రూ.చూ. చేర్పు. వి. సమీపస్థలం. చేరుబడి వి. చేర్పు, సమీపస్థలం. చేరువ[1] రూ. చేర్వ. విణ. సమీపంలో ఉన్న, దగ్గరలో ఉన్న, సన్నిహితమైన. భార. ఆను. 5.186. వి. 1. కలయిక. భార. విరా. 1.127 ; 2. సమీప ప్రదేశం, నికటం. భార. అశ్వ. 4.114 ; 3. సమీపకాలం. వరాహ. 11.72 ; 4. మనుష్యసంఘం, సమూహం. కవిజనా. 3.81. చేరువచేరువన్ క్రి.విణ.ద్రు. దాదాపుగా. భార.విరా. 3.106. చేరువడు (-పడు) అ.క్రి. సిద్ధించు. చేరువపంట వి. అందుబాటులో ఉన్న విషయం. హంస. 1.215. చేరువఱుచు (-పఱుచు) స.క్రి. 1. చేరు. వరాహ. 4.121 ; 2. సిద్ధింపచేయు. చేరువవాడు విణ. సమీపంలో ఉన్నవాడు. భాగ. 10 పూ. 1472. చేరుసుడి వి. పొడ్డుకు నూటిగా వీపుమీద ఉండే సుడి. చేర్చు రూ. చేరుచు. స.క్రి. 1. పేర్చు. కు.సం. 1.29 ; 2. కూడేటట్లు చేయు. భార.విరా. 1.209 ; 3. దగ్గరగా పెట్టు. భార.స్త్రీ. 1.180 ; 4. లభింపచేయు. భార. అశ్వ. 2.181 ; 5. ఉంచు, నిలుపు. భార. ఆశ్రమ. 1.37 ; 6. ప్రసరింప చేయు. విక్ర. 1.33 ; 7. రప్పించు. విక్ర. 3.84 ; 8. అడజేయు. జైమిని భా. 5.118 ; 9. తెచ్చు. ఆము. 4.258. చేర్చుకొను స.క్రి. పేరునమోదు చేసికొను. చేర్పు రూ. చేరువు. వి. సమీప స్థలం. కళా. 4.51. క. సేరికె. కలయిక ; సేరువె, సేర్వో. సమూహం ; తు. సేరిగె, సెర్వో. సంఘం ; త. చేర్ప్పు, చేర్పు. స్థానం, నివాసం ; చెర్పు. నివాసం, పట్టణం, గ్రామం, కలయిక ; మ. చేర్పు. కలియటం; చేర్వ. మిశ్రం. చేర్వ రూ.చూ. చేరువ[1]. విణ. సమీపంలో ఉన్న, దగ్గరున్న, సన్నిహితమైన. వి. 1. సమీపప్రదేశం ; 2. సమీపకాలం ; 3. సమూహం ; 4. కలయిక. చేర్వచుట్టములు వి.బ.వ. దగ్గరి బంధువులు. నిరంకు. 4.69. చేర్వారు స.క్రి. సమీపించు. నిరంకు. 4.125. అ.క్రి. దగ్గరపడు.

చేరు[2] రూ.చూ. చారు[1]. వి. మిరియాలు మొ. వాటి పొడిని కలిపి కాచిన చింతపండు రసం, చారు. ఉ.రా. 5.288.

చేరు[3] రూ. చేటు. వి. 1. తాడు, గొలుసు. వీర. వి. 3.204 ; 2. కంటిలోని జీర. వరాహ. 2.45 ; 3. హారం యొక్క పేట, సరం. కళా. 7.121 ; 4. చాలు, వరస. పసు. 5.116 ; 5. మోకు. వి.బ.వ. తాళ్ళవంటి సరాలు.

కొడ. కెరి. తాడు ; బెరి. కొబ్బరిడొక్క తాడు ; త. కయిఱు. తాడు, తీగ ; మ. కయఱు. తాడు ; చకరి, చెకరి, చేరి. కొబ్బరిపొట్టు, పీచు ; కో. కిర్‌నన్. తాడు.

చేరుకట్టె రూ.చూ. చేడుకట్టె. వి. దోనెముందర, నేసిన గుడ్డ ముడుచుకు పోకుండా, అడ్డంగా కిందివైపు బిర్రు పెట్టే కర్ర. చేరుకట్టెతాడు వి. నేతబట్టమీద, చేడుకర్రలను, అడ్డంగా బిర్రు పెట్టే పొడుగుదారం, పొడ్డుతాడు. చేరుకోల

రూ. చూ. చేఱుకోల. వి. బండికి కట్టిన గుర్రాలు మొ. వాటిని తోలే కొరడా. భార. భీష్మ. 3.234.

చేరుచుక్క రూ. చేర్చుక్క, చేఱుచుక్క. వి. **1.** పాపట బొట్టు, పాపటలో పెట్టుకొనే రత్నాభరణ విశేషం. కాశీ. 1.34; **2.** మొగాన నిలువుగా ఉండే నుడి.

చేరుబొట్టు వి. రత్న భూషా విశేషం. ధనా. 3.36.

చేర్కోల రూ.చూ. చేఱుకోల. వి. బండికి కట్టిన గుర్రాలు మొ. వాటిని కొట్టే కొరడా. శృం.నై. 741.

చేర్చుక్క రూ.చూ. చేరుచుక్క. వి. పాపటబొట్టు, పాపటలో పెట్టుకొనే రత్నాభరణ విశేషం. కాశీ. 7.148.

చేర్లకోల చూ. చేరుకోల. రూ. చేఱులకోల. వి. బండికి కట్టిన గుర్రాలు మొ. వాటిని కొట్టే కొరడా. వరాహ. 5.108.

చేరు[4] వి. **1.** పశువుల మగగురి; **2.** గర్భకోశం.

చేరుమాద రూ. సేరుమాద, సేరుమోద. వి. మూత్రాశయంలోపల కురుపు.

చేరువాపు వి. మూత్రాశయంమీదగుల్ల తేర్పడి వాయటం.

చేర్లుకొట్టు స.క్రి. గొడ్లకు వట్టలుకొట్టు.

చేరుబియ్యము వి. దంగుళ్ళు, అక్షుణ్ణ తండులాలు, తెలుపు రాకుండా కొంచెంగా దంచిన బియ్యం. ఉ.హరిశ్చ. 3.13.

చేరుడులు రూ.చూ. చేరుళ్ళు. వి.బ.వ. దంగుళ్ళు.

చేరుళ్ళు రూ. చేరుడులు. వి.బ.వ. దంగుళ్ళు, అక్షుణ్ణ తండులాలు, తెలుపు రాకుండా దంచిన బియ్యం. ఆం.భా. 2.254.

చేరువ[2] వి. **1.** సేనాధిపతి. రం.రా.యు. 334 వ. 27 పం.; **2.** సేన.

చేరువకాఁడు వి. **1.** సేనా నాయకుడు, మొనగాడు. రమా. 7.27; **2.** అధిపతి, నాయకుడు. చంద్రాంగ. 2.39; **3.** కావలివాడు.

చేరువ[3] రూ.చూ. చేరువా. వి. రాగి లేదా ఇత్తడి పాత్ర.

చేరువా రూ. చేరువ[3]. వి. రాగి లేదా ఇత్తడి పాత్ర.

చేరె రూ. చీరం, చేర[2], చేరా, చేరి[2], సేరె. వి. ద్వారబంధపు నిలువు కమ్మి.

చేరెఁడు చూ. చేర[1].

చేరెడుకండ్లు చూ. చేర[1].

చేరెఁడునేల చూ. చేర[1].

చేర్కోల చూ. చేరు[3].

చేర్చు చూ. చేరు[1].

చేర్చుకొను చూ. చేరు[1].

చేర్చుక్క చూ. చేరు[3].

చేర్పు చూ. చేరు[1].

చేర్లకోల చూ. చేరు[3].

చేర్లుకొట్టు చూ. చేరు[4].

చేర్వ చూ. చేరు[1].

చేర్వచుట్టములు చూ. చేర్వు[1].

చేర్వారు చూ. చేరు[1].

చేఱ రూ.చూ. చేర[1]. వి. పుడిసిలి.

చేఱు రూ.చూ. చేరు[3]. వి. తాడు, గొలుసు.

చేఱుకోల రూ. చేరుకోల, చేర్కోల. వి. బండికి కట్టిన గుర్రం మొ. వాటిని కొట్టే కొరడా. భార.ద్రోణ. 3.48.

చేఱుచుక్క రూ.చూ. చేరుచుక్క. వి. జడబిళ్ళ, జల్లి.

చేఱులకోల రూ.చూ. చేర్లకోల. వి. బండికి కట్టిన గుర్రం మొ. వాటిని కొట్టడానికి ఉపయోగించే కొరడా.

చేఱుపుట్టు చూ. చేరు[4]. వి. రోగ విశేషం, అండవృద్ధి.

చేఱుబొందు చూ. చేరు[1]. వి. కొట్టడానికి ఉపయోగించే తోలు పట్టెడ.

చేలమట్టి చూ. చేను.

చేలా వి. బట్ట, వస్త్రం.

< సం. చేల-. వస్త్రం.

చేలించు అ.క్రి. కదలు, తిరుగు, చలించు.

సం. చల్. కదలు.

< సం. చల్ + -ఇంచు[3].

చేలుదొండముక్కుపడు చూ. చేను.

చేవ రూ. చేగ. వి. **1.** శక్తి, సామర్థ్యం, బలం. భార.ఉద్యో. 3.278; **2.** స్థైర్యం. భార.భీష్మ. 1.223; **3.** పొగరు, గర్వం. ఉ.హరి. 3.4; **4.** ధైర్యం. ఉ.హరి. 3.35; **5.** సారం, నిగ్గు. హర. 2.107; **6.** వృక్షసారం. వైజ. 2.117; **7.** గట్టిభాగం; విణ. చేవగల. ద్వి. హరిశ్చ. పూ. 563 పం.. మను. 1.50.

క. చేగు, చేగె. వృక్షసారం, బలం, చేవ; త. చేగు. సారం గట్టితనం; చేకమ్. వృక్షసారం.

చేవగలవాఁడు(-కలవాడు) విణ. బలవంతుడు. **చేవదొలఁగు (-తొలగు)** అ.క్రి. నీరసించు, బక్కచిక్కు. **చేవబారు (-పాఱు)** అ.క్రి. బలం కలదగు. **చేవమీఱు** అ.క్రి. సత్త్వవంతమగు, బలపడు. రాజగో. 1.103. **చేపమ్రాను** వి. ఇరుగు చేవ. భార.శాంతి. 1.330. **చేవయెక్కు (-ఎక్కు)** అ.క్రి. బలపడు, సత్త్వవంతమగు. ఉ.హరి. 3.4. **చేవయొసఁగు (-ఒసఁగు)** స.క్రి. ప్రోత్సాహమిచ్చు, బలం చేకూర్చు. ఉ.హరి. 4.213.

చేవపండు చూ. చేవ. వి. జామపండు.

చేవాకు రూ.చూ. చెవ్వాకు. వి. చెవియాకు.

చేవిక రూ. సేవిక, సేవియ. వి. ఒక రొట్టె.

చేసి చూ. చేయు.

చేసికొను చూ. చేయు.

చేసినది జపము వేసినది గాలము చూ. చేయు.

చేసిపెట్టు చూ. చేయు.

చేసిపోయిన కావురము చూడవచ్చు చూ. చేయు.

చేసుడు చూ. చేయు. వి. చెయ్యడం, చేత.

చేసువెల చూ. చేయు.

చేసేత చూ. చేయి. అవ్య.క్రి. **1.** స్వయంగా, స్వహస్తాలతో. కు.సం. 10.66; **2.** ఒకరొకరి చేతిమీదుగా. నిర్వ.రా. 1.26; **3.** వెంటనే. భార.శాంతి. 3.251.

చేసేతఁబట్టు స.క్రి. చేతులతో పట్టుకొను.

చై చూ. చే[1]. వి. హస్తం. ఆం.నా.సం.మాన. 21.

చైకి వి. రెండు నిలువున, వాటిమీద రెండు అడ్డాన, ఆపైసందు మీద మరొకటిగా ఇటుకలను పేర్చే పద్ధతి.

చైదము రూ.చూ. చెయ్దము. వి. చేష్టితం.

చైది రూ.చూ. చెయ్దము. వి. చేష్టితం.

చైనాలు వి.బ.వ. స్త్రీల పాదాల వెండినగలు.

చైను వి. గొలుసు, బంధం, వరస పరంపర.

ఇం. *Chain*. గొలుసు.

< ఇం. Chain.

చైన్‌చక్రం వి. చైన్‌సారి, సారి చక్రానికి సైకిలు చైను అమర్చి చేతితో తిప్పడానికి వీలుగా ఉండే సారె.

< ఇం. Chain + చక్రం.

చైన్‌సారి వి. చైన్ చక్రం, సారి చక్రానికి సైకిలుచైను అమర్చి చేత్తో తిప్పడానికి వీలుగాఉండే సారె.

< ఇం. Chain + సారి.

చైరు వి. కుర్చీ, అధికారపీఠం.

ఇం. *Chair*. కుర్చీ.

< ఇం. Chair.

చైవు రూ.చూ. చెయ్యి. వి. విలాసచేష్ట. కాళిందీ. 2.6.

చైవులసాకిరి వి. కర్మసాక్షి, సూర్యుడు. ఆం. నా. సం. దేవ. 16.

చొక రూ.చూ. చొక్కము. విణ. ఒప్పిదమైన, మంజులమైన. ఆం. భా. 3.14.

చొకము రూ.చూ. చొక్కము. విణ. మంజులమైన, ఒప్పిదమైన. కువ.చ. 5.35.

చొకా[1] రూ.చూ. చొక్కము. విణ. 1. ఒప్పిదమైన, మంజుల మైన. ప్రబంధ. 673; 2. స్వచ్ఛమైన. చంపూ. రా. 1.13.

చొకా[2] చూ. చొక్కాయ. రూ.చూ. చొక్కా[2]. వి. కంచుకభేదం ఆం.భా. 2.156.

చొకాటము చూ. చొక్కము. రూ. చొక్కాటము. విణ. 1. స్వచ్ఛ మైన. సారంగ. 1.81; 2. ఒప్పిదమైన. చంపూ. రా. 2 5; 3. నిర్దోషమైన. అచ్చ. రా. బాల. 39. వి. అందం, సొంపు. శుక. 1.351.

చొకాయ రూ.చూ. చొక్కా[2]. వి. కంచుక భేదం. ఆం. భా. 2.156.

చొకారము రూ.చూ. చొక్కారము. విణ. స్వచ్ఛమైన, సుందర మైన. చెన్నబసవ. 3.38. వి. శోభ, కాంతి. రసిక. 2.77.

చొక్క రూ.చూ. చొక్కము. విణ. 1. స్వచ్ఛమైన. చంద్రాంగ. 2.69; 2. ఒప్పిదమైన, చక్కని.

చొక్కటము చూ. చొక్కము. విణ. 1. అప్రతిహతమైన, నిర్విఘ్నమైన. క్రీడా. 51; 2. ఒప్పిదమైన, చక్కని, మంజులమైన. పాండు. 5.20; 3. అందం, సొంపు. శుక. 1.394.

చొక్కణ వి. శీతల, సౌమిదం, వృక్షవిశేషం.

చొక్కతరము చూ. చొక్కము. విణ. 1. నిర్దోషమైన. చంద్రాంగ. 4.162. మిక్కిలి, ఇంపైన, సొగసైన; 2. స్వచ్ఛమైన. చంద్రరే. 4.138.

సం. చోక్షతర-. మిక్కిలి స్వచ్ఛమైన; ప్రా. చోక్ఖ-.

చొక్కము రూ. చొక, చొకము, చొకా[1], చొక్క, చొక్కా[1]. విణ. 1. సుందరమైన, మనోజ్ఞమైన. భీమ. 5.108; 2. అనుకూలమైన, యుక్తమైన. వరాహ. 3.92; 3. నిర్దోష మైన. రామాభ్యు. 4.69; 4. స్వచ్ఛమైన. దశా. 1.14. వి. మిక్కిలి కాంతిగల కెంపు. ఆం.భా. 2.277.

సం. చోక్ష-, చౌక్ష-. స్వచ్ఛమైన, శుభ్రమైన; ప్రా. చోక్ఖ-. స్వచ్ఛం; దేశీ. చోక్ఖ-; అమా. చుక్ఖ-, చొక్ఖ-; పా. చోక్ఖ-; అప. చుక్ఖ-, చొక్ఖ-; క. చొక్క; తు. చొక్క; త. సొక్కం, చొక్కమ్.

< ప్రా. చోక్ఖ-.

చొక్కసం వి. ఆరుబయట, ఊడ్తెలకు చాపిన పడుగు కిండికి దిగపడకుండా ఎత్తుపెట్టే కొయ్య పనిముట్టు.

చొక్కా[1] రూ.చూ. చొక్కము. విణ. మిక్కిలి స్వచ్ఛమైన.

చొక్కా[2] చూ. చొక్కము. రూ. చొకా[2], చొకాయ, చొక్కాయ, చొక్కాయి, చొగా, చోగ. వి. వస్త్రవిశేషం, కంచుక భేదం, అంగరఖా. ఆం.భా. 2.165.

హిం. ఉ. మరా. చోగా. పొడుగ్గా వేలాడే అంగరఖా; హిం. ఉ. చుగా.

< ఉ. చోగా.

చొక్కాకు చూ. చొక్కు[2].

చొక్కాటము చూ. చొక్కము, రూ.చూ. చొకాటము. విణ. 1. స్వచ్ఛమైన. చంద్రికా. 3.29; 2. ఒప్పిదమైన, మనోజ్ఞ మైన. చంద్రాంగ. 2.131.

చొక్కాయ రూ.చూ. చొక్కా[2]. వి. కంచుకభేదం. ఆం.భా. 2.156.

చొక్కాయి రూ.చూ. చొక్కా[2]. వి. అంగరఖా, కంచుకభేదం.

చొక్కారము చూ. చొక్కము. రూ. చొకారము. విణ. 1. స్వచ్ఛమైన. షోడ. 8.87; 2. సుందరమైన.

చొక్కించు చూ. చొక్కు[1].

చొక్కిడు చూ. చొక్కు[1].

చొక్కిపడు చూ. చొక్కు[1].

చొక్కిలి చూ. చొక్కు[2].

చొక్కిలు చూ. చొక్కు[1].

చొక్కిల్లు చూ. చొక్కు[1].

చొక్కిళ్లువోవు చూ. చొక్కిలి.

చొక్కు[1] వి. 1. హర్షముదాదులవల్ల కలిగే పారవశ్యం. కు.సం. 9.91; 2. మూర్ఛ, సొమ్మ. భార. విరా. 5.208; 3. మోహం, వలపు. భార. ఆరణ్య. 6.297; 4. (మద్యపానాదులవల్ల కలిగే) మైకం; మత్తు. శృం.నై. 7.190. అ.క్రి. 1. మోహంపొందు, వలపుగొను. నిర్వ.రా. 1.4; 2. (హర్షమదాదులచే) పరవశమగు, విపశతపొందు. భార. విరా. 2.240; 3. లొంగు, అధీనమగు. వరాహ. 11.41; 4. చచ్చు, మరణించు. సారంగ. 1.107.

క. సొక్కు; త. చొక్కు.

చొక్కించు స.క్రి. చొక్కజేయు, ఆనందాదులచే పారవశ్యం పొందు. వేంక. పంచ. 3.252. < చొక్కు[1] + -ఇంచు[3]. చొక్కిడు స.క్రి. వంచించు, మోసపుచ్చు. విక్ర. 6.76. < చొక్కు + ఇడు. చొక్కిపడు అ.క్రి. 1. ఆశ్చర్యపడు. దశా. 8.79; 2. సోలిపోవు. చొక్కిలు రూ. చొక్కిల్లు. అ.క్రి. వ్యామోహపడు. దాశ. 28. చొక్కిల్లు రూ.చూ. చొక్కిలు. అ.క్రి. వ్యామోహపడు. చొక్కుచల్లు స.క్రి. మత్తుమందు చల్లు. విష్ణు. పు. 7.76. చొక్కునీరు వి.ఔ. మైకం కలిగించే రసం, కల్లు, మద్యం. యయా.

3.122. **చొక్కుపెట్టు** స.క్రి. చొక్కుపొడి మొ. వాటితో వివశత్వం కలిగించు. పండి. చ. 4.306 పు. **చొక్కుపొడి** వి. మోద చల్లినంతనే మత్తు కలిగించే మందు. దశా. 1.260. **చొక్కుమడ(గు** రూ. చొక్కుమణ(గు. అ.క్రి. **1.** అణగు. కాశీ. 1.139 ; **2.** (నిద్రాదులచే) మైమరచు, వివశమగు. కాశీ. 4.120. **చొక్కుమణ(గు** రూ.చూ. చొక్కుమడ(గు. అ.క్రి. **1.** అణగు, తగ్గు ; **2.** (నిద్రాదులచే) మైమరచు. **చొక్కుమందు** వి. చొక్కుపొడి, మత్తుమందు. నృసింహ. 1.47. **చొక్కువెట్టు(-పెట్టు)** స.క్రి. మత్తుమందు చల్లి మైమఱపించు. పండి. చ. 4 పు. 215.

చొక్కు[2] విణ. ఎండిన.

సం. శుష్క-. ఎండిన. ప్రా. సుక్ఖ-, సుక్క-, సుంఖ- ; హిం. సుఖా.

< ప్రా. సుక్ఖ -

చొక్కాకు రూ. చొక్కుటాకు. వి. **1.** ఱొన్న మొ. వాటి ఎండిన ఆకు. బసవ. 4.769. భార. ద్రోణ. 5.131 ; **2.** ఎండుటాకు. < చొక్కు[2] + ఆకు. **చొక్కిలి** వి. **1.** చొట్ట ; **2.** వంకర. **చొక్కిల్లువోవు(-పోవు)** అ. క్రి. చొట్టలుపడు, నొక్కులుపడు. యయా. 2.99. **చొక్కుటాకు** రూ.చూ. చొక్కాకు. వి. **1.** ఱొన్న మొ. వాటి ఎండిన ఆకు. పండి. ఎ. 5.341 పు. ; **2.** ఎండి రాలిన ఆకు.

చొగా రూ.చూ. చొక్కా[2]. వి. కంచుక భేదం. ఆం.భా. 2.156.

చొంగ వి. **1.** చొల్లు, లాల, నోటినుంచి ఊరే ద్రవం. మను. 4.17 ; **2.** పొగతాగే గొట్టం.

చొంగణ రూ. చొంగణి. వి. మల్లబంధ విశేషం.

చొంగణి రూ.చూ. చొంగణ. వి. మల్లబంధ విశేషం.

చొచ్చాట వి. కారటం మొ. వాటిలో అయ్యే ధ్వన్యనుకరణం.

చొచ్చినవచ్చు వి. ఒకరకం వేటకుక్క.

చొచ్చినిల్లు చూ. చొచ్చు.

చొచ్చిలు చూ. చొచ్చు.

చొచ్చిల్లు చూ. చొచ్చు.

చొచ్చివచ్చు చూ. చొచ్చు.

చొచ్చు స.క్రి. **1.** ప్రవేశించు, దూరబడు. భార.ఆది. 8.138 ; **2.** శరణుచొచ్చు, ఆశ్రయించు. కు.సం. 12.907 ; **3.** పొందు, ప్రాప్తించు. భాగ. 7.249. అ.క్రి. **1.** ఆయత్తపడు, సిద్ధమగు. కు.సం. 5.14 ; **2.** పోవు. భార.విరా. 5.16 ; **3.** ఒడంబడు, అంగీకరించు. భార.ఉద్యో. 1.58 ; **4.** మొదలుపెట్టు, ప్రారంభించు. భార.భీష్మ. 1.11 ; **5.** యత్నించు, ఉద్యమించు. భార.శాంతి. 2.299; **6.** కలుగు, సంభవించు. భార.ఆను. 4.291 ; **7.** వచ్చు. శృం.నై. 8.17.

క. సెరుక్క, సెక్కు. గెంటు, తోయు; చుచ్చు, చురుచ్చు. దోపు ; తు. చుచ్చుని. పొడుచు, దూర్చు ; త. చెరుకు (చెరుకి-). దోపు ; చెరుము (చెరుమి-). దూర్చు, అణచు ; చొరుకు, (చొరికి-). దూర్చు ; మ. చెరుతుక. గెంటు, తోయు ; చొరుకుక. దోపు ; గోం. సొరి, జోడీ. ప్రవేశించు ; కుఈ. సోల్మా (సోల్ట్-). ప్రవేశించు ; సోర్పు (సోర్త్). చొప్పించు ; పర్జి. చోంగ్. పొడుచు ; కొలా. సొంగ్. చొచ్చిలు, చొత్తెంచు, ప్రవేశించు ; నా. సోజ్ ; గ. చిర్త్. దూర్చు ; కురు. ఖిరనా. దూర్చు, దోపు ; మాల్తో. ఖ్వారె. దోపు ; పో.చూ. క. చురుచ్చు. చుచ్చు. *< చురుచు < చొరుచు- దూర్చు ; త. తుర. (*< తొర < చొర) ప్రవేశించు, నడుపు ; కుపు. కోర్. ప్రవేశించు ; మాల్తో. కొర్. ప్రవేశించు ; క్రోర్త్. చొచ్చు.

మూ.మ.ద్రా. *చో-ంక్, *చోర్, *చోల్, *చోర్.

< మూ.మ.ద్రా. *చోర్.

చొచ్చినిల్లు వి. మెట్టినిల్లు, అత్తివారిల్లు. భార.ఉద్యో. 3.203. **చొచ్చిలు** రూ. చొచ్చిల్లు. అ.క్రి. ప్రవేశించు.విజ్ఞా. ప్రా. 40. **చొచ్చిల్లు** రూ.చూ. చొచ్చిలు. అ.క్రి. ప్రవేశించు. **చొచ్చివచ్చు** అ.క్రి. మీదికి తోనుకొనివచ్చు, పైబడు.ఇందు. 4.58. **చొచ్చుకొను** స.క్రి. ప్రవేశించు, దూరు. **చొత్తెంచు** స.క్రి. ప్రవేశించు. భార. ఉద్యో. 4.389. < * చొర్ + -తెంచు. **చొప్పించు** స.క్రి. ప్రవేశపెట్టు, కొనుపు. **చొరఁజోటు లేకుండు** అ.క్రి. తల దాచుకొనే చోటు లేకుండు, ఆశ్రయం లేకుండు. బసవ. 6.165. **చొర(బడు** అ.క్రి. **1.** ప్రవేశించు, చొచ్చు. నిర్వ.రా. 3.34 ; **2.** కలబడు. కపుత్త్ర. 4.98. **చొర(బాఱు** స.క్రి. ప్రవేశించు. నిర్వ.రా. 4.48. అ.క్రి. కలహానికి ఢీకొను. రాజవా. 5.9. **చొర(బెట్టు** స.క్రి. ప్రవేశపెట్టు. **చొరవేయు** స.క్రి. చొచ్చు, ప్రవేశించు. **చొరుదల** వి. ప్రారంభం, మొదలు. భాగ. 8.716.

చొచ్చో వి. పక్షులు, పసువులు మొ. వాటిని రోలటంలో అయ్యే అనుకరణం. ధ్వన్యను.

చొచ్చోయనిపించు స.క్రి. తరిమివేయు. పైజ. 3.99.

చొటచొట రూ.చూ. చొడచొడ. వి. చెమట మొ. కారటంలో అయ్యే అనుకరణం. భోజ. 5.36, పరాహ. 2.185.

చొట్ట రూ. చొట్టు, సొట్ట. విణ. వ్యాధి మొ. వానిచే వంకపైన. రసిక. 1.41. వి. **1.** పాత్రలు మొ. వాటి నొక్కు ; **2.** వంకర.

క. చొట్టు, చొట్టి, చొట్టు, సొట్ట, సొట్టు. వంకర ; తు. చొట్టు, చొట్టు, సొట్టు. చెయ్యిలేని, కుంటిచేయి, మొండిచేయి ; చొట్టె. వికలాంగుడైనవాడు ; త. చొట్టె. వంకర, నొక్కు ; గ. సొటతొండ్, సొటిబై. కుంటి, చొట్ట.

చొట్టకాలు వి. ఎండిపోయినకాలు. **చొట్లకబుర్లు** వి.బ.వ. నమ్మతగని కబుర్లు.

చొట్టు రూ.చూ. చొట్ట. వి. అణగిన నొక్కు, చొట్ట.

చొట్లకబుర్లు చూ. చొట్ట.

చొడచొడ రూ. చొటచొట, జొటజొట. వి. చెమట మొ. కారటంలో అయ్యే అనుకరణం. హరి.ఉ. 4.28.

క. తొట్టు. బొట్టు, చుక్క (తేనెచుక్క, నీటిచుక్క) ; తు. తటుకు. బొట్టు, చుక్క ; త. చొట్టు. చినుకులుగా కురియు, బొట్టుబొట్టుగా కారు, చుక్కబొట్టు ; కో. చొటో. కారు, బొట్టుబొట్టుగా కారు ; తొ. స్వోట్. బొట్టు ; గోం. చోడ్. చుక్కచుక్కలుగా కారు ; పర్జి. చోర్. బొట్టు బొట్టుగా పడు ; బ్రా. చుటో. బొట్టు ; చుట్టింగ్. కారు.

చొడిమిడి వి. ఒకానొక చెట్టు.

చొడుపుగాలి వి. చినుకులతో వీచే గాలి.

చొండపత్తి వి. పచ్చని పూలుపూసే చెట్టు (Thespesia lampas).

చొండరేగి వి. ఒకరకచెట్టు (Balsumodendron caudatum).

చొతుకు వి. లొంగుబాటు.

చొత్తెంచు చూ. చొచ్చు.

చొదుకు రూ.చూ. చొదుగు. వి. చెమ్మ. తడి.

చొదుగు రూ. చొదుకు. వి. చెమ్మ, తడి. భాగ. 10 పూ. 756.

చొదుము వి. ఎండిన అరటిపట్ట.

చొనుపు చూ. చొచ్చు. రూ. చొన్పు, జొనుపు, జొన్పు. న.క్రి. **1.** ఇరికించు, దూర్చు. భార.ఆది. 1.49 ; **2.** కలిగించు. భార.విరా. 1.251 ; **3.** పరికొల్పు. భార.భీష్మ. 1.196 ; **4.** ప్రవేశపెట్టు. భార.ద్రోణ. 2.213 ; **5.** నాటించు, గుచ్చు. భార.కర్ణ. 1.162 ; **6.** పెట్టు. ఆము. 6.128 ; **7.** చేర్చు. ప్రబా. 5.53 ; **8.** ప్రయోగించు. విష్ణపు. 2.120 ; 9. ఆచ్ఛాదించు, కప్పు ; **10.** వ్యాపింపజేయు. విజ. ప్రసరింపజేసే. చంపూభా. 1.6.

క. సెరుక్క, సెకుక్క. చొనుపు ; చుఱుచ్చు, చుఱుచ్చు. చొప్పించు; తు. చుచ్చుని. చొచ్చి ; చెరుత్ర. చొప్పించు, అంటుకొని వుండు ; కురు. ఖ్చేర్నా (ఖ్చిర్యస్). ప్రవేశపెట్టు ; మాల్తో. కెరె. చొచ్చు.

చొందచందలు వి. పసుపు, ఎరుపు కల్సిన రంగుగల గింజలతో ఉండే ఒకరకం చెట్టు (Cajanus indicus).

చొన్నాటిమేక వి. నేపాళదేశపు మేక.

చొన్పు రూ.చూ. చొనుపు. న.క్రి. **1.** ప్రవేశపెట్టు. భార.ఆది. 3.14 ; **2.** ఉపయోగించు, వాడు. నిర్వ.రా. 1.14 ; **3.** వహించు, తాల్చు. భార.అశ్వ. 1.132 ; **4.** కలిగించు. పాండు. 2.146 ; **5.** పరికొల్పు. రసిక. 1.115.

చొప్ప వి. **1.** జొన్న మొ. వాని దంటు. మను. 4.18 ; **2.** కోసి ఎండించిన జొన్న మొ. వాని దంటు. భక. 2.408 ; **3.** రెండెడ్లను కట్టి తోలే దిండులాంటి చొప్పమోపు.

క. సొప్పె. జొన్న మొ. వాని దంటు ; కొలా. చొప్ప. జొన్న మొ. వాని దంటు.

చొప్పకట్టె వి. చొప్పకాడ. చొప్పకాడి వి. రెండెడ్లను కట్టి తోలే దిండులాంటి చొప్పమోపు. చొప్పకుప్ప వి. గడ్డికుప్ప. చొప్పగడ్డ వి. గడ్డికుప్ప. చొప్పదంటు వి. చొప్పకట్టె, చొప్పకాడ. చొప్పదంటుప్రశ్నలు వి.బ.వ. సారంలేని ప్రశ్నలు. చొప్పబెండ్లమంచములు వి.బ.వ. బాల క్రీడావిశేషం. హంస. 3.146. చొప్పమెద వి. గడ్డికుప్ప. చొప్పవర్రె వి. గడ్డికుప్ప. చొప్పవామి వి. గడ్డికుప్ప.

చొప్పడి వి. ఒకరకం బట్ట.

చొప్పడు చూ. చొప్పు.

చొప్పదుంగ చూ. చొప్ప. వి. గంజి పెట్టటానికి, చుట్టిన పదుగు వేసుకొనే కొయ్య.

చొప్పనాతి రూ.చూ. చుప్పనాక. వి. **1.** శూర్పణఖ ; **2.** ఓర్వలేని తనంగల స్త్రీ.

చొప్పరి చూ. చొప్ప.

చొప్పరికించు చూ. చొప్ప.

చొప్పరించు చూ. చొప్ప.

చొప్పఱచు చూ. చొప్ప.

చొప్పఱుచు చూ. చొప్ప.

చొప్పాడు చూ. చొప్ప.

చొప్పాపని రూ.చూ. చప్పాపని. వి. బట్టమీద, కొయ్యల అచ్చులతో చేసే అద్దకం పని.

చొప్పిక వి. బొమ్మ. కు.సం. 3.36.

చొప్పించు చూ. చొచ్చు.

చొప్పిలు చూ. చొప్ప.

చొప్పిల్లు చూ. చొప్ప.

చొప్ప వి. **1.** విధం. కు.సం. 5.97 ; **2.** పద్ధతి, రీత, భంగి. భార.ద్రోణ. 2.235 ; **3.** జాడ, గుర్తు, చిహ్నం. భార. ఆరణ్య. 7.408 ; **4.** న్యాయం, ధర్మం, పాడి. రం.రా. ఈ. 164. పు. 12 పం ; **5.** సత్యం. భాస్క.రా.అయోధ్య. 20 ; **6.** ఒప్పు, అందం. భాస్క.రా.యు. 2.606 ; **7.** పోలిక. హరి.ఉ. 2.156 ; **8.** కారణం. భాగ. 9.662 ; **9.** అవమానం. ద్వి.హరిశ్చ.ఉ. 2417 పం॥ ; **10.** వేషం. మను. 3.56 ; **11.** మార్గం. మను. 6.58 ; **12.** కృత్యం, పని. యయా. 3.135 ; **13.** అవకాశం, తెరిపి. హంస. 3.38 ; **14.** అనుసారం. రసిక. 3.45 ; **15** వంతు ; **16.** చెక్కడప్పనిలో లోతుగా ఉండే భాగం.

చొప్పడు అ.క్రి. **1.** నిద్ర మొ. వచ్చు. నిర్వ.రా. 10.78; **2.** శక్యమగు, సాధ్యమగు. భార.ఉద్యో. 4.211; **3.** కలుగు. భార.భీష్మ. 1.39 ; **4.** తనరు, ఒప్పు. భార. ద్రోణ. 1.355 ; **5.** వాలు, పడు. భార.శాంతి. 5.471 ; **6.** సహాయపడు, తోడ్పడు. మార్క.పీఠి. 5 ; **7.** దొరుకు. భాస్క.రా. ఆరణ్య. 2.56 ; **8.** ప్రాప్తమగు, లభించు. సు.శ. 7 ; **9.** సాగు, జరుగు. పి.శకు. 2.71 ; **10.** తగు, యుక్తమగు, అర్హమగు. రాఘవ. 1.9 ; **11.** చక్కబడు, తిన్ననగు. భక. 3.18 ; **12.** వ్యక్తమగు, స్పష్టమగు. నీలా. 2.71. <చొప్పు+పడు.,చొప్పరి వి. **1.** మార్గజ్ఞుడు, తోవలెరిగినవాడు. ఉ.హరి. 4.29 ; **2.** గుర్తులెరిగినవాడు, పదజ్ఞుడు. ఆం.భా. 2.286. చొప్పరికించు న.క్రి. పరికించు, దర్శించు. శేష. 3.133. <చొప్పు+పరికించు. చొప్పరించు న.క్రి. చొప్పడచేయు, కొనుపు. చొప్పఱచు న.క్రి. చొప్పరించు. చొప్పఱుచు న.క్రి. చొప్పడచేయు, ఏర్పరించు, ఆరోపించు. అచ్చ.రా. 1.7 పు. <చొప్పు+-పఱుచు. చొప్పాడు న.క్రి. సత్యంచెప్పు. భాస్క.రా.అయో. 20. చొప్పిలు రూ,చూ. చొప్పిల్లు. అ.క్రి. చొప్పడు, తగు. చొప్పిల్లు రూ. చొప్పిలు. అ.క్రి. చొప్పడు, తగు. చొప్పతడుపు న.క్రి. గుడ్డపిడచతో, పడుగుకు గంజిపట్టించు. చొప్పమార్పు న.క్రి. **1.** తావుమార్పు. మను. 3.56 ; **2.** తోవ తప్పించు. కాళ. 4.56 ; **3.** వేషం మార్చు. కళా. 8.166. చొప్పలతలుపు వి. ఒక రెక్క అంచులో మరొకటి ఇమిడేటట్లు అమర్చిన రెండు రెక్కల తలుపు.

చొబలము వి. గుర్రం గర్భంలోని పిండం.

చొర[1] రూ.చూ. చోఅ[1]. వి. ఒక రకం చేప.

చొర[2] రూ.చూ. చొఅ[2]. వి. బాలుడు.

చొరగొట్టు చూ. చొచ్చు. రూ. జొరగొట్టు, జొర్రగొట్టు. స.క్రి. చొప్పించు, చొచ్చుకొని పోయేటట్లు చేయు.

చొరచొర చూ. చొచ్చు. క్రి.విణ. ద్రు. అతివేగంగా.

చొరజోటులేకుండు చూ. చొచ్చు.

చొరపోత వి. నిరంతరమైన పోత, ఎడతెరిపిలేని పోత.

చొరమాను వి. మోట ఉద్ది నిర్మాణానికి ఆధారంగా అడుగున వేసిన పొడుగాటి మొద్దు.

చొరబడు చూ. చొచ్చు.

చొరబాటు చూ. చొచ్చు.

చొరబెట్టు చూ. చొచ్చు.

చొరవ[1] చూ. చొచ్చు. వి. **1.** ప్రవేశం. భార. ఉద్యో. 4.376; **2.** బుద్ధికుశలత. భార. శాంతి. 6.187; **3.** రుచి. భాగ. 10 పూ. 73; **4.** సాహసం. భైజ. 3.97; **5.** కాళీ ప్రదేశం: **6.** ధైర్యం.

చొరవకత్తియ రూ. చొరవకత్తె. వి. చొరవగల స్త్రీ.

చొరవకత్తె రూ.చూ. చొరవకత్తియ. వి. చొరవగల స్త్రీ.

చొరవకాడు వి. **1.** సాహసి. ఆము. 4.61; **2.** ప్రవేశించేవాడు. చంద్రాంగ. 4.61. **చొరవచేయు** అ.క్రి. సాహసించు, తెగించు. **చొరవలుచేయు** అ.క్రి. తెగించు, సాహసించు.

చొరవ[2] రూ. చొరె. వి. మోట ఉద్ది నిర్మాణానికి ఆధారంగా అడుగున వేసిన పొడుగాటి బండ లేదా మొద్దు.

చొరవరాయి వి. మోట ఉద్ది నిర్మాణానికి ఆధారంగా అడుగున వేసిన పొడుగాటి బండ.

చొరవడ చూ. చొరవ[1]. వి. చొరవ, సాహసం.

చొరవడి[1] చూ. చొరవ[1]. వి. చొరవ, సాహసం.

చొరవడి[2] వి. ఒక రకం మోటుబండి.

చొరవేయు చూ. చొచ్చు.

చొరిగాడు చూ. చొచ్చు. వి. వేటగాడు.

చొరియ రూ.చూ. చటి. వి చరియ, ఏటవాలుగా ఉండే కొండ గట్టు.

చొరు అ.క్రి. ప్రవేశించు.

చొరుగు రూ.చూ. చొరువు. వి. **1.** ఎండిన ఆకు, చొక్కాకు. జైమిని భా. 5.83; **2.** బీరువా మొ. వాని అర. విణ. ఎండిన.

చొరుదల చూ. చొచ్చు.

చొరువాకు చూ. చొరువు.

చొరువు రూ. చొరుగు. వి. చొక్కాకు, ఎండిన ఆకు. భార. ద్రోణ. 1.264. విణ. ఎండిన, బమ్మించిన. కళా. 6.254.

చొరువాకు రూ.చూ. చొరువుటాకు. వి. ఎండిన ఆకు, చొక్కాకు. <చొరువు+ఆకు. **చొరువుటాకు** రూ. చొరువాకు. వి. ఎండిన ఆకు, చొక్కాకు. నిర్వ.రా. 3.32. <చొరువు+ఆకు.

చొరె రూ.చూ. చొరవ[2]. వి. మోట ఉద్ది నిర్మాణానికి ఆధారంగా అడుగున వేసిన పొడుగాటి బండ లేదా మొద్దు.

చొఱ[1] రూ.చూ. చోఱ[1]. వి. రాజీవం, కూరవండుకొనే ఒక చేప. భాస్క.రా.యు. 987.

చొఱ[2] రూ. చొర, చోఱ[2]. వి. బాలుడు, పిల్లవాడు. రం.రా. సుందర.

చొఱవాడు రూ.చూ. చోఱవాడు. వి. పిల్లవాడు.

చొఱచొఱ రూ. జొఱజొఱ. వి. నెత్తురు కారటం, నిప్పు రాలటం మొ. వాటికి అనుకరణం. హరి.ఉ. 10.175. ధ్వన్యను.

చొఱిగాడు వి. **1.** బోయ. ఉ.హరి. 4.29.; **2.** బెస్త; **3.** చెంచు.

చొల్లి రూ.చూ. చోల[1]. వి. రాజీవం, కూరవండుకొనే ఒక చేప. పారి. 2.99.

చొలచు చూ. చొలయు. స.క్రి. బాధించు. దశకు. 2.73.

చొలయు రూ. సొలయు. అ.క్రి. **1.** జంకు, వెనుదీయు. భార. ఆది. 5.131; **2.** మూర్ఛపోవు; **3.** వైముఖ్యాన్ని పొందు.

క. సోర్. సడలు, క్షీణించు; జోల్. నడలు, వదులు; సోలు. అవియు; కొడ. చొల్. మూర్ఛిల్లు, తూలు; త. చోర్ (వ్-న్త్-). ఒరగు, తూగు, వణుకు, కృశించు, క్షీణించు, సడలు, మూర్ఛిల్లు, సొమ్మసిల్లు; చొరవ్ర. బలహీనత, అశ్రద్ధ, క్షీణించు; మ. చొరుక. జారు, కిందపడు; కో. చొవ్ (చొల్). అలియు.

చొలా రూ.చూ. చోలా. వి. కంచుకం, చొక్కా.

చొలిమిడి వి. చిర్రికూర, ఒక రకం కూర.

చొల్లాయిమాటలు చూ. చొల్లు.

చొల్లు రూ. చొళ్ళు, జొల్లు. వి. చొంగ, లాల. కాశీ. 5.68.

క. జొల్లు. చొంగ, లాల; త. చొళ్ళు. చొంగ; చాలై. నోటిలో ఊరు లాల, చొంగ; కో. జొల్. చొంగ; కుఇ. డెయి. చొంగ; మాల్తో. తుల్లెపె. చొంగ.

చొల్లాయిమాటలు వి.బ.వ. ఎగతాళి. అనూయ కలిసిన మాటలు. **చొల్లుకబుర్లు** రూ. చొళ్లుకబుర్లు. వి.బ.వ. పనికి మాలిన మాటలు. **చొల్లుమాటలు** రూ. చొళ్లుమాటలు. వి.బ.వ. పనికిమాలిన మాటలు. **చొల్లువాఱుడుమాటలు** వి.బ.వ. సొల్లు కబుర్లు, వ్యర్థ ప్రలాపాలు. బసవ. 6.171.

చొళ్ళియము రూ.చూ. చొళ్ళెము. వి. జడతో చుట్టిన చుట్ట. కాశీ. 2.146.

చొళ్ళు రూ.చూ. చొల్లు. వి. చొంగ, లాల.

చొళ్లకబుర్లు రూ.చూ. చొల్లుకబుర్లు. వి.బ.వ. పనికి మాలిన మాటలు. **చొళ్లుమాటలు** రూ.చూ. చొల్లుమాటలు. వి.బ.వ. పనికి మాలిన మాటలు.

చొళ్ళెము రూ. చొళ్ళియము, జొళ్ళెము. వి. జడతో చుట్టిన చుట్ట. ఉ.హరి. 1.58, హర. 5.5.

సం. చూలక-. జుట్టు; ప్రా. చోల్లయ-. సంచి, గోనె; చోలఅం-. కవచం; చూరా. కేళశిఖ.

క. చొళ్ళాయ.

<ప్రా. చోల్లయ-.

చో ప్రత్య.ద్రు. **1.** సమయంలో. భార. ఆది. 2.18; **2.** హేత్వర్థకం. భార. ఆది. 6.107; **3.** చేదర్థకం, పక్షంలో. కు.సం. 3.88; **4.** ఏని, అప్పటికి. ఉ.రా. 1.34. అవ్య.ద్రు. (అచ్చోటన్, ఇచ్చోటన్ మొ. సమాసాల్లో ఉత్తరపదమైన 'చోటు' శబ్దానికి సప్తమ్యేక వచనాంతమైన 'చోటన్' యొక్క లుప్తశేష రూపం). **1.** స్థలంలో,

ప్రదేశంలో. భార. ఆది. 3.140 ; **2.** పైపున, పైపునకు. కాశీ. 1.138 ; **3.** ఎడల. ఆము. 4.102.

చోకు స.క్రి. ఉక్కిరి బిక్కిరి చేయు, అడ్డగించు, మూసివేయు.

ఇం. *Choke*. అడ్డగించు.

< ఇం. Choke.

చోగ రూ.చూ. చొక్కా[2]. వి. వస్త్ర విశేషం.

చోఁకు రూ. సోఁకు. స.క్రి. **1.** తాకు. కు.సం. 5.610 ; **2.** (గ్రహపీడా కోపాదులు) ఆవేశించు, ఆవహించు. భాస్క. రా. బాల. 2.12. వి. **1.** స్పర్శం, తాకుడు. భార. విరా. 2.238 ; **2.** దెబ్బ. భాస్క.రా.యు. 191. అ క్రి. తగులు. భార. విరా. 5.385.

క. సోకు, సొక్కు. సొంకు, నుంకు, తాకు, స్పృశించు, పట్టుకొను, తగులుకొను, పైబడు ; సొంకువికె, సొగడు. తాకటం ; తు. సోకుని, సోయేని, సోంకుడుని, సోంగుని. వ్యాధివలె పీడించు, తగులు, తాకు ; సోంకు. అంటువ్యాధి ; త. చోకు. భూతం, దెయ్యం, పిశాచం ; మ. చోకు. దెయ్యం ; గోం. సోకానా. పూయు, పులుము, రాయు ; పర్షి. చొక్క. (గ్రహపీడాదులు) కలిగి ఉండు, పొంది ఉండు.

చోటిచ్చు చూ. చోటు.

చోటీరాయి రూ.చూ. చౌటీరాయి. వి. రాతిలో కట్టిన ఆర్చీ మధ్యలో బలంకోసం బిగించిన పెద్దరాయి.

చోటు వి. ఔ. **1.** తిరి, సమయం. భార. ఆరణ్య. 2.140 ; **2.** స్థానం, తావు, ప్రదేశం. కు.సం. 3.38 ; **3** విషయం. భార. శాంతి. 5.614 ; **4.** ఆశ్రయం, ప్రాపు. విక్ర. 1.111 ; **5.** అవకాశం, సందు. కకుత్థ్స. 2.82 ; **6.** ఉనికిపట్టు, నివాస స్థానం. ఉ.రా. 5.140.

చోటిచ్చు అ.క్రి. **1.** అవకాశమిచ్చు. కళా. 4.43 ; **2.** ఆశ్రయ మిచ్చు. **చోటుచేయు** అ.క్రి. స్థానమిచ్చు. తాళ్ళ. సం. 4.157. **చోటుచేసికొను** అ.క్రి. ఆశ్రయ మేర్పరుచుకొను.

చోడమేక వి. పొట్టిమేక, కంచిమేక.

చోడలు వి.బ.వ. ఆహార ధాన్యం. దీని కాడలు, ఆకులు పశువుల ఆహారం (Eleusine cercana).

చోడి[1] వి. సస్యవిశేషం, మెట్టనేలల్లో సాగుచేయబడే ఒక పంట. విష్ణు పు. 4.273.

చోడిఅంబలి వి. చోడిపిండితో కాచిన గంజి. **చోడిపిండి** వి. చోడిపిండి. చెన్న బసవ. 2.73. **చోడ్లు** వి.బ.వ. రాగులు.

చోడి[2] వి. దొంగతనం చేసే స్త్రీ, రంకుటాలు. విశ్వే.శ. 53.

హిం. చోరీ. దొంగతనం ; ఉ. చోరీ. దొంగతనం.

< ఉ. చోరీ.

చోడిగాడు వి. కోణంగి, గంపొడిగాడు.

చోడు వి. బ్రహ్మ రంధ్రం. విక్ర. 1.

చోడుమ వి. కష్టం. ఆం.భా. 1.150.

చోడుముట్టు రూ. సోడుముట్టు. అ.క్రి. వ్యాపించు. ద్వి.పరమ. 4.341 పు.

చోద వి. **1.** కష్టం. వేంక. పంచ. 1.382 ; **2.** దుష్కృత్యం. అహల్యా. 3.24.

చోపా వి. అలిందం, తలవాకిట పక్కన ఉండే గృహం.

చోపానమగు అ.క్రి. డస్సిపోవు, సెమ్మదిగా నడచు.

చోపిడు చూ. చోపు.

చోపు రూ. జోపు. స.క్రి. **1.** తరుము. భార. ఆది. 1.5 ; **2.** పనుచు, అంపు. కు.సం. 6.25 ; **3.** పక్షులు మొ. వానిని తోలు, పారదోలు. భార. స్త్రీ. 2.83 ; **4.** (గ్రహాదుల్ని) ఉచ్చాటనం చేయు. దశకు. 11.51 ; **5.** చొసుపు. క్రీడా. 25 ; **6.** (పైకి రావటానికి దాగి ఉన్న మృగాదుల్ని) కలచు. కకుత్థ్స. 4.98. వి. **1.** విసురు. కువ.చ. 2.5 ; **2.** దాగి ఉన్న మృగాదుల్ని వేటకాళ్ళు కలతపరచటం.

సం. క్షుభ్. క్షోభించు, కలతపడు.

చోపిడు స.క్రి. **1.** పారదోలు. వైజ. 3.98 ; **2.** చోపువెట్టు. చంద్రరే. 2.13 ; **3.** కలచు. < చోపు + ఇడు. **చోపుడు** వి. వేటలో మృగాదులకు కావించే కలత. **చోపుడుగట్టె** వి. **1.** చోపుడుపెట్టే కర్ర ; **2.** గ్రహోచ్చాటన చేసే మంత్రదండం. **చోపుడుగోల (-కోల)** వి. **1.** చోపుడుపెట్టే కర్ర. మను. 4.55 ; **2.** గ్రహోచ్చాటన చేసే మంత్రదండం. **చోపుడువెట్టించు (-పెట్టించు)** స.క్రి. కలచు. ఉ.రా. 7.408. **చోపుడువెట్టు (-పెట్టు)** స.క్రి. వేటకాళ్ళు దాగిఉన్న మృగాదుల్ని పైకి రావడానికి కలచు. శుక. 1.168. **చోపువెట్టు(-పెట్టు)** స.క్రి. దాగిఉన్న మృగాదులు పైకి రావటానికి వేటగాళ్ళు కలచు. మను. 4.37.

చోపుదారు వి. పెండిబెత్తం పట్టుకొని రాజుముందర బరాబరి చేస్తూ నడిచేవాడు. రంగా. చ. 2.16.

హిం. చోబ్‌దార్. ద్వారపాలకుడు ; మరా. చోప్‌దార్. వేత్రధారుడు ; ఉ. చోబ్‌దార్. ద్వారపాలకుడు, దండాన్ని చేత్తోపట్టుకొని ముందువెళ్ళే సేవకుడు ; పార. చోబ్‌దార్, చోచ్‌గార్. దండం చేత్తోపట్టుకొని రాజుముందర నడిచే సేవకుడు.

< ఉ. చోబ్‌దార్.

చోర వి. సన్నటి మిక్కిలి.

చోరీ వి. దొంగతనం, చౌర్యం.

హిం. ఉ. చోరీ. దొంగతనం.

< ఉ. చోరీ.

చోరుగస్తి వి. గస్తివాళ్ళపై అధికారి.

హిం. ఉ. చోర్. దొంగ ; గశ్త్. తిరగటం.

చోఅ[1] రూ. చొర1, చొఅ1, చొల్ల. వి. రాజీవం, కూర వండుకొనే ఒకచేప, క్రూరమత్స్య విశేషం. భార. ద్రోణ. 4.110.

క. చొఅ. మరచేప, సొరచేప ; త. చుఱఅ, చుఱ, చుఱా. మరచేప, సొరచేప ; మ. చుఱా, చిఱాకు. సొరచేప.

చోఅబుడుత వి. **1.** చొరచేపపిల్ల. చంద్రాంగ. 4.246 ; **2.** చేపలవంటి కన్నులుగల స్త్రీ. చంద్రాంగ. 4.347. **చోఅమీను** వి. చొరచేప, రాజీవం.

చోఅ[2] రూ.చూ. చొఅ2. వి. బాలుడు.

చోటువాఁడు రూ. చొఱవాఁడు. వి. **1.** బాలుడు. ఉ.రా. 6.290 ; **2.** బాలసేవకుడు.

చోలా రూ. చొలా. వి. చొక్కా. ఆం.భా. 2.156,

సం. చోళ-, చోడక-. చొక్కా ; ప్రా. చోలఅ. కవచం ; చోలా, రవిక ; పా. చోళక-. గుడ్డముక్క ; అ. సోలా. చొక్కా ; బెం. చోలీ. ఓన్నచొక్కా ; ఒ. చోళా, చోళీ. రవిక, చొక్కా ; పం. చోలా. కవచం ; చోలి. రవిక ; మరా. చోళా, చోళీ. రవిక.

< మరా. చోళా.

చోళము వి. జొన్న. బసవ. 195.

క. జోళ, జొన్నలు ; తు. జోళ. జొన్నలు ; త. చోళమ్. జొన్న, మొక్కజొన్న ; మ. చోళమ్. జొన్న, మొక్కజొన్న.

<త. చోళమ్.

చోళముపిఱుచు స క్రి. జొన్నలను పేలాలుగా వేపు. ఉ. హరి. 3.71.

చోళవాళి చూ. చోళము. వి. జొన్నలిచ్చే నిర్ణయం. బసవ. 6.693 పం.

త. చోళవ్. జొన్నలు ; వాళి. నిర్ణయం.

<త. చోళవ్వాళి.

చోళీగుడ్డ చూ. చోలా. వి. ఆడువాళ్ళరవికెలకోసం నేసిన బట్ట.

చోట్లు చూ. చోడి[1].

చోవా ఏ. ఆలిందం. వసు. వ్యా. 5.65.

అ. సుప్ఫా. వరండా ; మరా. సోవా. వరండాలో భాగం.

< మరా. సోవా.

చోవి చూ. చోలా. వి. బూరెలు మొ. వండేటప్పుడు పూరణం పెట్టటానికి ఉపయోగించే పలచని పిండి.

చౌ రూ.చూ. చవు-. విణ. **1.** చతురస్రమయిన ; **2.** నాలుగు.

చౌకటులు రూ.చూ. చవుకట్టులు. వి.బ.వ. **1.** ముత్యాలు మొదలైనవి నాల్గు చేర్చి కట్టిన పోగులు, కర్ణాభరణ విశేషం. నీలా. 2.50 ; **2.** దోరణపు పట్టెమీద కపిలెబిల్లకు అధారంగా రెండువైపుల అమర్చిన గుజ్జులు. **చౌకట్టుపోగులు** వి.బ.వ. ముత్యాలు మొదలైనవి నాలుగు చేర్చి కట్టిన పోగులు, కర్ణాభరణ విశేషం. యయా. 4.94. **చౌకట్టులు** రూ.చూ. చవుకట్టులు. వి.బ.వ. **1.** ముత్యాలు మొ. నాలుగు చేర్చి కట్టిన పోగులు, కర్ణాభరణ విశేషం. ప్రబంధ. 605 ; **2.** దోరణపు పట్టెమీద కపిలబిల్లకు ఆధారంగా రెండు వైపుల అమర్చిన గుజ్జులు. **చౌకట్లు** రూ.చూ. చవుకట్టులు. వి.బ.వ. **1.** ముత్యాలు మొ. నాలుగు చేర్చికట్టిన పోగులు, కర్ణాభరణ విశేషం. కళా. 5.113 ; **2.** దోరణపు పట్టెమీద కపిలె బిల్లకు ఆధారంగా ఇరుపక్కలా అమర్చిన గుజ్జులు. ద్వి.సార.చ. 21 పు. 6 పం. **చౌకాఁడిగుదియ** రూ. చవుకాఁడిగుదియ. వి. నాలుగు పక్కల తీరిన ఇనపదండం. కవిక. 2.197, ఆం.భా. 2.301. **చౌకాలిపీట** రూ. చవుకాలిపీట. వి. నాలుగు కాళ్ళుగల ఎత్తుపీట. **చౌగంటి** రూ. చవుగంటి. వి. **1.** నాలుగు కన్నులు గలవాడు ; **2.** ద్విశీర్షుడు, అగ్ని దేవుడు ; **3.** శరభమృగం. **చౌడోలి** రూ. చవడోలి, చవడోలీ, చవుడోలు, చౌదోలీ, చౌడోలు. వి. ఏనుగు పీవుమీద కూర్చోడానికి అమర్చిన తొట్టి, అంబారి. రసిక. 4.98. హిం. చౌడోల్. పల్లకి. **చౌడోలీ** రూ.చూ. చౌడోలి. వి. ఏనుగుమీద కూర్చోడానికి అమర్చిన తొట్టి, అంబారి. అచ్చ. రా.యు. 205. **చౌడోలు** రూ.చూ. చౌడోలి. వి. అంబారి. పల్నా. 30. **చౌదంతి** రూ.చూ. చవుదంతి. వి. ఐరావతం. దశా. 2.229. **చౌపద** వి. పద్యవిశేషం. కవి జనా. జాతి. 32. సం. చతుష్పద. నాలుగు పంక్తులు కలది ; ప్రా. చౌప్పఅ ; కుమా. చౌపై. జంతువు ; క. చౌపది. **చౌపదము** రూ. చవుపదము. వి. **1.** గిలకల పద్యం, గీతి విశేషం. జైమిని భా. 5.196 ; **2.** నాట్య విశేషం. **చౌపుట** రూ.చూ. చౌపుటము. వి. నాల్గుకాళ్ళతో కుప్పళించి దుముకటం. **చౌపుటము** రూ. చవుపుటము. చౌపుట. వి. నాలుగుకాళ్ళు పైకెత్తి దాటేదాటు. ఉ.హరిశ్చ. 3.131. **చౌబారభవంతి** వి. మధ్యనున్న భాగీస్థలానికి నాలుగు వైపులా గదులున్న ఇల్లు. **చౌభవంతి** వి. మధ్యనున్న భాగీస్థలానికి నాలుగువైపులా గదులున్న ఇల్లు. **చౌవంచ** రూ.చూ. చౌవంచి. వి. అయిదు. ఉ.రా. 8.295. **చౌవంచి** రూ. చవువంచ, చవ్వంచ, చౌవంచు. వి. అయిదు. పండి.చ. 2.125. **చౌవీథి** రూ.చూ. చవువీథి. వి. శృంగాటకం, నాలుగు దారులు కలిసేచోటు, చౌకు. **చౌషష్టి** రూ. చవుషష్టి, చవునట్టి. వి. అరవైనాలుగు, చతుష్షష్టి. రుక్మాచ. 5.165. సం. చతుష్షష్టి-. **చౌషష్టి కలావిశారదుడు** వి. అరవైనాల్గు విద్యల్లో నేర్పరి. **చౌషష్టి కళలు** వి.బ.వ. అరవైనాలుగు విద్యలు. **చౌసాల** రూ.చూ. చవుసాల. వి. చుట్టుకొల్లారు, నడుము నాలుగు పక్కలా కట్టడంగల ఇల్లు. **చౌసీతి** రూ.చూ. చవుసీతి. వి. ఎనభై నాలుగు. వైజ. 3.74. **చౌసీతిబంధములు** వి.బ.వ. ఎనభై నాలుగు రతిబంధ విశేషాలు.

చౌక[1] రూ. చవక, చవుక. విణ. **1.** స్వల్పమైన, నీచమైన. పండి. చ. 2.125 పు. ; **2.** అగ్గువ, వెలతక్కువైన. వి. **1.** చులకనతనం, తిరస్కారం. కువ.చ. 2.15 ; **2.** లాఘవం. సిం.ద్వా. 3.194.

క. చౌక. చౌక, చవకదనం ; త. చవ్రక్కై, చౌక్కమ్ ; మరా. సంవగ, సంవఘ. వెలతక్కువైనది.

చౌకచేయు రూ. చవుకసేయు, **చౌకసేయు**. స.క్రి. తక్కువ చేయు, చులకనచేయు. పి. శకు. 4.163, నిరంకు. 2.34. **చౌకనాగలి** వి. చౌకనేలలు దున్నే నాగలి. **చౌకపడు** రూ. చవుకపడు. అ.క్రి. చులకనగు, తేలికగు. మత్స్య. 1.151. **చౌకపఱుచు** రూ.చవుకపఱుచు. స.క్రి. తేలికచేయు. ఉద్భటా. 1.21. **చౌకమట్టి** రూ. చవుకమట్టి. వి. ఎఱ్ఱమట్టి కలిసినమట్టి. **చౌకయగు** అ.క్రి. చులకనగు. పాండు. 4.42. **చౌకయొనర్చు** స.క్రి. చౌకచేయు, తక్కువచేయు. శుక. 2.117. **చౌకసేయు(-చేయు)** రూ.చూ. చౌకచేయు. స.క్రి. తక్కువ చేయు, చులకనచేయు. శుక. 1.514.

చౌక[2] వి. చూరుపట్టుకు వాడే మెలిపెట్టిన ఆకు, ఆకుచువ్వ.

చౌక[3] చూ. చవుకము. వి. నాలుగోవంతు, పావు.

చౌకంరాయి చూ. చౌకము.

చౌకంకిస్తీ చూ. చౌకము.

చౌకంకొట్టం చూ. చౌకము.

చౌకంగడిచీర చూ. చౌకము.

చౌకట్ రూ.చూ. చౌకోట్. వి. తలుపును తగిలించే చట్రం.

చౌకట్టు రూ.చూ. చౌకోట్. వి. తలుపును తగిలించే చట్రం.

చౌకడీరిబ్బనంచు వి. నల్చదరం గళ్ళుపడేట్టు నేసిన రిబ్బను మాదిరి అంచు.

చౌకంతాపీ చూ. చౌకము.

చౌకపిల్లు చూ. చౌకము.

చౌకము రూ.చూ. చవుకము. వి. **1.** నాలుగు, నాలుగింటి సమూహం, పుంజీ. బసవ. 5.98; **2.** అశ్వగతి విశేషం. భాస్క.రా. బాల. 30; **3.** నలుచదరపుగడి. క్రీడా. 134; **4.** చతురస్రం. దశా. 6.47; **5.** నాలుగు. ఆం.భా. 2.306; **6.** నలుచదరంగావేసే వామిలోడుగున మొదట పరచిన గడ్డికట్టలు; **7.** చదరంగా ఉండే తుండుగుడ్డ. విణ. చతురస్రంగా ఉన్న, నలుచదరమైన. దశా. 6.47.

చౌకంరాయి వి. **1.** నాలుగువైపుల మలచబడి కట్టుబడిలో వాడబడే రాయి; **2.** పలచగా చదరంగా ఉండే చిన్న సైజు ఇటుక. చౌకంకిస్తీ వి. చతురస్రాకారంలో ఉండే కిస్తీ. చౌకంకొట్టం వి. పొడుగు, వెడల్పు సమానంగా ఉన్న నిట్రాడిల్లు. చౌకంగడిచీర వి. నవకోల గడిచీర, నేతలో పొడుగు, వెడల్పు సమానంగా వచ్చేట్టు నేసే గళ్ళచీర. చౌకంతాపీ వి. నలుచదరంగా ఉండే రేకుగల తాపీ. చౌకపిల్లు వి. పొడుగు, వెడల్పు సమానంగా ఉన్న నిట్రాడిల్లు. చౌకంపొవ్వు వి. నాలుగు పలకలుగా ఉండే బట్టీ పొయ్యి. చౌకంబండ వి. చదరంగా నాలుగు పలకలుగా ఉన్న రాయి. చౌకంబాయి వి. నలుచదరంగా ఉండే చుట్టు గోడఉన్న బావి.

చౌకంపొవ్వు చూ. చౌకము.

చౌకంబండ చూ. చౌకము.

చౌకంబాయి చూ. చౌకము.

చౌకళి చూ. చౌ. రూ. చవుకళి. వి. 1. ముత్యాలు మొదలైన వాటిని అమర్చిన పోగులజత. దశకు. 7.201; **2.** ఆడవారి కోకల నేతలో నూలిపోగులతో ఏర్పడిన చచ్చౌకపు గడి. శుక. 1.224.

చౌకళించు రూ. చవుకళించు. అ.క్రి. **1.** దుముకు. పల్నా. 115; **2.** ఒప్పు, శోభిల్లు. క్రీడా. 217, అప్ప. 4.227 పు.; **3.** చలించు. వరాహ. 4.133; **4.** ఎగురు. వరాహ. 11.122; **5.** నటించు, ఆడు. ఇందు. 2.55; **6.** వ్యాపించు. విజయ. పీఠి. 36. స.క్రి. దాటు. ఉ.రా. 7.66.

చౌకళింత రూ. చవుకళింత. వి. **1.** చౌకళించటం; **2.** అశ్వగతి విశేషం, వల్గితం. చౌకళింపు రూ. చవుకళింపు. వి. అశ్వగతి విశేషం. ఆం.భా. 2.198.

చౌకానిచీర వి. నేతలో పొడుగు వెడల్పులు సమానంగా వచ్చేట్లు నేసిన గళ్ళచీర.

చౌకారము రూ.చూ. చవుకారము. వి. సబ్బు, వస్త్రధావన పదార్థం. ఆం.భా. 2.301.

చౌకి[1] రూ. చవుకి. వి. కంచం.

చౌకి[2] రూ.చూ. చౌకీ[1]. వి. కాపు, కాపుకై ఏర్పడ్డస్థలం.

చౌకి[3] రూ.చూ. చౌకీ[3]. వి. ఇటుకరాళ్ళకుప్ప.

చౌకిటి రూ.చూ. చౌకిడీ. వి. పొడుగు వెడల్పు సమానంగా నేసిన గడి.

చౌకిడి రూ.చూ. చౌకిడీ. వి. పొడుగు వెడల్పు సమానంగా నేసిన గడి.

చౌకిడీ రూ. చౌకిటి, చౌకిడి, చౌకిళీ. వి. పొడుగు వెడల్పు సమానంగా నేసిన గడి.

చౌకిడీచీర వి. పొడుగు వెడల్పులు సమానంగా వచ్చేట్టు నేసిన గళ్ళచీర. చౌకిడీతీగె వి. నేతలో గళ్ళు, తీగెలు పడేట్టు నేసిన డిజైను. చౌకిడీతీగెబుగిడి వి. అంచులో చిన్న గడి, తీగ, బుగిడి వరసగా పడేట్టు నేసిన డిజైను. చౌకిడీరుమాలు వి. ఒకరకం తలపాగ.

చౌకిళీ రూ.చూ. చౌకిడీ. వి. పొడుగు వెడల్పు సమానంగా నేసిన గడి.

చౌకీ[1] రూ. చవుకీ[1], చౌక[2]. వి. **1.** నుంకరిమెట్టు, పన్ను పుచ్చుకొనే చోటు; **2.** నాలుగు వీథులు కలిసే చోటు; **3.** రక్షకభటుడు.

నం. చతుష్క-; ప్రా. చటుక్క-; ఒ. చౌకి-. నాలుగు దార్లు కలిసేచోట రక్షకభటుడుండే స్థలం; హిం. చౌకీ. చతుష్కం, నాలుగుదార్లు కలిసే చోటు; గు. చౌకీ. రక్షణం, కాపలా, రక్షకభటద్యం; మరా. చౌకీ. ఏత్తైన గద్దె. నుంకాలు వసూలుచేసే స్థలం.

<మరా. చౌకీ.

చౌకీ[2] రూ. చవుకీ[2]. వి. దండ, మాల. వరాహ. 9.88.

చౌకీ[3] రూ. చౌక[3]. వి. బట్టీమోదకి మోసుకుపోవడానికి వీలుగా ఒకటి అడ్డం, ఒకటి నిలువుగా ఇటికలను పేర్చిన పేర్పు.

చౌకు రూ.చూ. చబుకు. వి. **1.** చేరుకోల, తరటు, కళ. కువ.చ. 1.39; **2.** నీటతడిసి మెత్తగిలిపోవటం.

చౌకుచెట్టు రూ.చూ. చవుకుచెట్టు. వి. ఒకానొకచెట్టు.

చౌకురాయి వి. చదరంగా నాలుగు పలకలుగా ఉన్న రాయి.

చౌకోట్ రూ. చౌకట్, చౌకట్టు, చౌకోటు, శౌకోట్. వి. తలుపును తగిలించే చట్రం.

చౌకోటు రూ.చూ. చౌకోట్. వి. ద్వారబంధపు నిలువుకమ్మి.

చౌగియ వి. రాజచిహ్నం చివర కలిగిఉండే దండం. తపతీ. 1.13.

హిం. చౌగాన్. కర్రతో బంతినికొట్టు, ఒకవిధమైన ఆట, నగారా వాయించటానికుపయోగించే దండం; ఉ. చౌగాన్, చౌగా. గుర్రంమీదనుండి కర్రతో ఆడే ఒక విధమైన ఆట; పార. చౌగాన్. చివర వంగిఉన్న కర్ర.

<ఉ. చౌగాన్.

చౌట రూ. చవుట. వి. పెంపుడుచిలక ఉండే పంజరం. భార. ఆము. 3.181.

చౌటకరి రూ.చూ. చవుటకర్రి. వి. కపిలవన్నె.

చౌటకరె రూ.చూ. చవుటకర్రి. వి. కపిలవన్నె.

చౌటకర్రె రూ.చూ. చవుటకర్రి. వి. కపిలవన్నె.

చౌటకొమ్మ వి. శశశృంగం, కుందేటికొమ్ము, అసంభవమైన విషయం.

చౌటవరి. చూ. చౌడు.

చౌటివడియలు చూ. చౌడు.

చౌటిపడి చూ. చౌడు.

చౌటీరాయి రూ. చోటీరాయి. వి. రాతితోకట్టిన ఆర్చి మధ్యలో బలంకోసం బిగించిన పెద్దరాయి.

హిం.ఉ. చౌడా. పెడలైన.

< ఉ. చౌడా + రాయి.

చౌటుప్ప చూ. చౌడు.

చౌడు రూ. చవుడు, సౌడు. వి.వా. **1.** చౌటినేల. భార.ఆను. 3.181 ; **2.** చౌటిమన్ను, ఊసరమృత్తిక. విప్ర. 2.18 ; **3.** బిరుసుగాఉండే ఉప్పునేల ; **4.** నూలును చలవచెయ్యటానికి సున్నంతోపాటు ఉడకబెట్టే పదార్థ విశేషం.

క. చవ్వలు, సవ్వలు, సవలు. ఉప్పుదనం ; తు. చవ్వులు, చవ్వళ్ళు. ఉప్పున ; త. చవటు. చౌటినేల, నీరు మొ. వాటిలో అడుగున చేరినమురికి ; చవరి. ఉప్పుదనం.

చౌటవరి రూ. చవుటవరి. వి. ఒకజాతి వడ్లు. ప్రబంధ. 112. **చౌటిపడియలు** వి.బ.వ. చౌటినేలల్లోని చెలమలు. బసవ. 7.181. **చౌటివడి** వి. ఉప్పునీళ్ళు నిలిచిన చిన్న పల్లం. పల్నా. 106. **చౌటుప్ప** రూ. చవుటుప్ప. వి. రౌమకం, లవణభేదం, బిడవలవణం. ఆం.భా. 2.249. < చౌడు + ఉప్ప. **చౌడుమిద్ది** వి. చౌడుమట్టి కప్పున్న మిద్దె.

చౌతఇనాం వి. నాలుగోవంతు పన్ను మాత్రం కట్టేటట్లు తీర్మానించి చాకలి, మంగలి మొ. వృత్తులవారికిచ్చిన ఇనాం.

హిం. చౌథా. నాల్గో.

చౌతా రూ.చూ. చవుతా. వి. డోలి, చిన్నపల్లకి.

చౌతాయీ రూ. చవుదాయి, చౌదాయి, చౌధాయీ. వి. పన్నులో నాలుగోపంతు.

ఒ. చౌథాఈ. నాల్గోభాగం ; హిం. చౌథాఈ ; గు. చౌధాఈ ; మరా. చౌథాఈ ; ఉ. చౌథాఈ.

< ఉ. చౌథాఈ.

చౌతి రూ.చూ. చవుతి. వి. పక్షంలో నాలుగో తిథి.

చౌతు రూ. చవుతు[1]. వి. ఒకవిధమైన కుళ్ళాయి. ఆము. 6.80.

చౌదరి రూ. చవుదరి, చౌదరు, చౌదురు, నవుదురి. వి. **1.** పరగణాకుగాని, గ్రామానికిగాని పెత్తనకాడుగా ఉండే కాపు. ఉ.హరిశ్చ. 4.23 ; **2.** అధికారి. వేణు.శ. 38 ; **3.** బిరుదువాచకం ; **4.** పెద్దసెట్టి, కుమ్మరి కులపెద్ద ; **5.** ఆంధ్ర దేశంలో కమ్మవారి నామాంతాల్లో ఈ పదం వాడుకలో ఉంది.

బెం. చౌధరీ ; ఒ. చౌధురి. పర్యవేక్షకుడు ; గు. చౌధరీ. మండలానికి అధికారి ; మరా. చౌధరీ. గ్రామాధికారి. పర్యవేక్షకుడు, మండలాధికారి ; పార. చఉద్ధఆర

< మరా. చౌధరీ.

చౌదరితనము రూ. చవుదరితనము. వి. అధికారం, గొప్పతనం. శుక. 2.414.

చౌదరు రూ.చూ. చౌదరి. వి. బిరుదనామం.

చౌదాయి రూ.చూ. చౌతాయీ. వి. పన్నులో నాల్గోవంతు.

చౌదురు రూ.చూ. చౌదరి. వి. బిరుదునామం.

చౌధాయీ రూ.చూ. చౌతాయీ. వి. పన్నులో నాల్గోవంతు.

చౌని వి. దండు విడిసిన చోటు.

చౌరసం వి. ఇటికతో కట్టిన గోడ.

చౌరు రూ.చూ. చవురు. వి. **1.** లొట్ట ; **2.** తీపితో కలిపిన ఉప్పు ; **3.** రసం, రుచి ; **4.** చవుడు.

చౌరుకొట్టు రూ. చౌరుగొట్టు. అ.క్రి. లొట్టలువేయు, లొట్టలువేస్తూ నములు. ఆము. 2.73. **చౌరుగొట్టు(-కొట్టు)** రూ.చూ. చౌరుకొట్టు. అ.క్రి. లొట్టలువేయు, లొట్టలు వేస్తూ నములు. అష్టమ.క. 2.82 పు. 19 పం.

చౌలము రూ. చవులము. వి. అర్ధరూపాయి. ఆం.భా. 2.273.

చౌలు[1] చూ. చెవి. వి.బ.వ. చెవులు. పార్శ్వ. 4.104.

చౌలు[2] రూ.చూ. చవులు. వి.బ.వ. ముత్యం, కాంతి.

ఛ

ఛ వి. తాలవ్యమహాప్రాణ శ్వాస స్పర్శ వర్ణం.

ఛటఛట వి. పేలడంలో అయ్యే ధ్వనికి అనుకరణం. కు.సం. 6.143. ధ్వన్యను.

ఛటఛ్ఛటా వి. గుద్దటం మొ. వాటిలో అయ్యే ధ్వనికి అనుకరణం. భార.ఆరణ్య. 3.395. ధ్వన్యను.

ఛడావు వి. హెచ్చు.

హిం.ఉ. చఢావ్. ఆక్రమణ, పైకి ఎక్కటం.

< ఉ. చఢావ్.

ఛడి రూ. ఛెడి. వి. బెత్తం.

మరా. ఛడీ. బెత్తం.

< మరా. ఛడీ.

ఛడేలుమనిపించు స.క్రి. చెళ్ళున కొట్టు.

ఛత్రీపుల్ల వి. పెంకుకోతకు వాడే మొనగల సాధనం.

ఛవ్వ చూ. చప్ప[3]. విణ. రుచిలేని, నిర్జీవమైన.

ఛప్పన్న రూ. చప్పన్న, చెప్పన్న, షట్పన్న. వి. యాభైఆరు. అని.చ. 5.11.

హిం. ఛప్పన్. ఏభైఆరు ; మరా. ఛప్పన్. ఏభైఆరు.

< మరా. చప్పన్

ఛప్పా[1] రూ. చప్ప[1]. వి. ముద్ర. విశ్వే.శ. 57.

హిం. ఛాపా. ముద్ర, రాత్రులందు చేసే ఆకస్మిక దండయాత్ర ; ఉ.మరా. ఛప్పా. ముద్ర, ఆకస్మిక దండయాత్ర ; ఉ. ఛాపా. ముద్ర, ఆక్రమణం.

<ఉ. ఛాపా.

ఛప్పా[2] చూ. చప్ప[3]. విణ. రుచిలేని, నిస్సారమైన.

ఛమేకాహునర్ వి. తివాసీ నేతలో వచ్చే ఒకరకం డిజైను.

ఛాందసము వి. **1.** వేదజడత్వం, లోకజ్ఞానం లేకపోవటం. ఆము. 5.157 ; **2.** వేదజడులు చెప్పేమాట. దశా. 3.66.

సం. ఛాందస-. వేద సంబంధమైనది, ఛందస్సంబంధమైనది.

<సం. ఛాందస- (అర్థవిపరి.).

ఛాందసుఁడు వి. వేదజడుడు, లోకజ్ఞానం లేనివాడు. పాండు. 1.115.

సం. ఛాందస-. శ్రోత్రియుడు, వేదం చదివినవాడు.

<సం. ఛాందస- (అర్థవిపరి.).

ఛాన్సు వి. అవకాశం, అదృష్టం, దైవికం.

ఇం. *Chance*. అవకాశం.

<ఇం. Chance.

ఛాపాఖానా వి. ముద్రణాలయం.

హిం.ఉ. ఛాపాఖానా. ముద్రణాలయం.

<ఉ. ఛాపాఖానా.

ఛాపా వి. ఆకస్మికంగా చేసే ముట్టడి.

హిం.ఉ. ఛాపా. ముద్ర ; ఛాపామార్ నా. ముట్టడి చేయటం.

ఛాలా రూ.చూ. చాల. వి. అతి మిక్కిలి.

ఛావిణి వి. సేనలు విడిదిచేసే చోటు.

ఛెడి రూ.చూ. ఛడి. వి. **1.** రాటి తిరగటానికి ఆధారంగా ఉన్న ఇరుసు ; **2.** పంటిమధ్య ఆకులకు ఆధారంగా ఉండే నిలువుకర్ర ; **3.** రంగునీళ్ళు అండాలో ఉడకబెట్టడానికి నూలు లడీలు తగిలించిన ఇనపఊచ ; **4.** తివాసీ నేసేటప్పుడు పైదోనెకు ఇవతల పడుగు అనిలో దూర్చిన చువ్వ.

ఛెడేగోలు చూ. ఛడి. రూ. చిడిగోలు. వి. గడ్డలుండేటట్లు తీసిన గోలు.

ఛెత్తు వి. ఇంటిమీది మూత.

ఛెద్దర్ రూ.చూ. చాదర. వి. పక్కమీద పరచుకొనే ఒకరకం దుప్పటి.

ఛెన్నీ వి. రాళ్ళమీద గీతలుగీసే నన్నటి మొనదేలిన సాధనం.

ఛెపాస్ వి. చివరలు మందంగా మధ్య గుంటగాఉండే చెక్కడం పని.

ఛెపాస్‌దర్వాజా వి. పైపట్టికి, కిందపట్టికి పరదాలు తీసిన ద్వారబంధం.

ఛేరు వి. కుర్చీ, అధికార పీఠం.

ఇం. *Chair*. కుర్చీ.

<ఇం. Chair.

ఛేర్మన్ వి. అగ్రాసనాధిపతి, అధ్యక్షుడు.

ఇం. *Chairman*. అగ్రాసనాధిపతి.

<ఇం. Chairman.

జ

జ[1] వి. ఇ, ఈ, ఎ, ఏ లతో కూడినప్పుడు తాలవ్య స్పృష్టోష్మమైన అల్ప ప్రాణ నాదంగానూ, ఇతరాచ్చులతో కూడినప్పుడు దంత్య స్పృష్టోష్మమైన అల్ప ప్రాణ నాదంగానూ ఉచ్చరించబడుతుంది. దంత్యతాలవ్యాలైన ఇట్టి 'జ' వర్ణాలు సవర్ణాలు.

జ[2] వి. జనానికి సాంకేతికాక్షరం. ద.హిం.శా.సంపు. 5. శా.సం. 26. క్రీ.శ. 1412.

జ[3] వి. జంగాలనటానికి సాంకేతికాక్షరం. కందుకూరు శాసనం. క్రీ.శ. 1614.

జకాతి వి. ఘాటిపన్ను, పొరుగూరి బళ్ళనుంచి వసూలుచేసే పన్ను.

మరా. జకాత్. విదేశవస్తువులమీద వేసే పన్ను : అర. దుకాత్.

<మరా. జకాల్.

జకేరా రూ. జఖేరా. వి. **1.** కుప్ప; **2.** కొఠారు.

హిం. జఖీరా. సమూహం, పోగు ; మరా. జకీరా. ఖజానా ; ఉ. జఖీరహ్. పోగుచేయటం ; పార. జఖీరహ్, జఖీదత్. ఖజానా, సామానుగది ; అర. జఖీరహ్. పోగుచేయటం ; ఖజానా. గోదాం, భవిష్యదుపయోగానికి దాచి ఉంచటం ; ధుకీరా, ధుఖీరా. గుంపు, పోగు.

క. జికేరె.

<మరా. జకీరా.

జక్కర వి. నది, ఏరు, ప్రవాహం. నీలా. 1.103.

జక్కరభూమి వి. ఊటనీటితో సాగుచేసే నేల. **జక్కరరాయఁడు** వి. నముద్రుడు. **జక్కరలతోఁడు** వి. నదుల పెనిమిటి, నముద్రుడు. అచ్చ.రా.యు. 82.

జక్కలి వి. గేలి, ఎగతాళి, పెక్కిరింత.

క. చక్కంద. పనికిమాలినమాట, ఆనందం, తృప్తి ; తు. చక్కంద. న్యాయంగా ఉండే స్వభావం ; త.

చక్కట్టుమ్, చక్కంతమ్. ఎగతాళి, వినోదం, ఆక్షేపణ.

జక్కలించు చూ. జక్కలింపు. స.క్రి. గేలిచేయు. క. జికుక్కలిసు, జికుక్కళిసు. గేలిచేయు, ఆడు, ఆనందించు.

జక్కలింత చూ. జక్కలింపు. వి. గేలి, ఎగతాళి, చేతాకోళం.

జక్కలింపు వి. గేలిచేయటం, పరిహసించటం.

జక్కవ రూ. జక్కువ. వి. కోకం, చక్రవాకపక్షి. కు.సం. 3.34.

సం. చక్రవాక-. పక్షివిశేషం; ప్రా. చక్కవాగ-, చక్కవాయ-, చక్కాఅ, చక్కవాజి, చక్కవాఊ; అశో. చకవాక; కా. చాఁకవ్; నే. చఖెవా; బెం. చకా; ఒ. చకుఆ, చకువి; హిం. చక్వా, చకఈ; పం. చక్వా; సిం. సక్వా; గు. చక్వొ; మరా. చక్వా, చక్వీ.

క. జికిక్కవక్కి; తు. జికిప్పక్కి; త. చక్కర వాకం.

<ప్రా. చక్కవాయ-.

జక్కవకవవిప్ప వి. చంద్రుడు. ఆం.నా.సం.దేవ. 15. **జక్కవగొంగ** వి. చంద్రుడు. **జక్కవచంటి** వి. చక్రవాకాల వంటి చన్నులు గలది. గుబ్బెత, స్త్రీ. ఘటికా. 2.86. **జక్కవచెలి** వి. సూర్యుడు. భర్తృ. 2.14. **జక్కవపగతుఁడు** వి. చంద్రుడు, జక్కవకవవిప్ప. **జక్కవలగొంగ** వి. చక్రవాకాలకు శత్రువు, చంద్రుడు. శృం.నై. 8.201. **జక్కవలచెలి** వి. సూర్యుడు, చక్రవాకప్రియుడు. **జక్కవలమేలు** వి. సూర్యుడు, చక్రవాకప్రియుడు. **జక్కవలయంటు(-అంటు)** రూ. జక్కవలయంట. వి. సూర్యుడు. వ్యు. చక్రవాక ప్రియుడు. **జక్కవలతోఁడు** వి. సూర్యుడు. ఆం.నా.సం. దేవ. 16. **జక్కవలసంగాతి** వి. సూర్యుడు, చక్రవాక ప్రియుడు. **జక్కవలసూడు** వి. చక్రవాకాలకు శత్రువు, చంద్రుడు. అచ్చ.రా.యు. 311.

జక్కి[1] వి. తిరగలి. కాశీ. 2.74.

సం. చక్రికా. చక్రాలు గలది; ప్రా. చక్కి, చక్కియ.

<ప్రా. చక్కి.

జక్కి[2] వి. గుర్రం. నీలా. 2.97.

జక్కిదాయ వి. గుర్రానికి శత్రువు, దున్నపోతు. **జక్కిదాయ పడగసామి** వి. మహిషకేతనుడు, యముడు. అచ్చ.రా.యు. 1.65. **జక్కిమోర** వి. దేవయోని విశేషం, అశ్వముఖుడు. అచ్చ.రా.బాల. 144. **జక్కివేల్పు** వి. కిన్నరుడు, కింపురుషుడు.

జక్కించు అ.క్రి కట్టుపడు.

జక్కిణి రూ. జక్కిణీ, జక్కిని. వి. **1.** నాట్యభేదం. రామాభ్యు. 2.131; **2.** జాతి విశేషం. విష్ణువు. 7.277; **3.** సంగీత వర్ణ విశేషం, ఒక విధమయిన పాట.

సం. యక్షిణీ-. కుబేరుని భార్య, యక్షస్త్రీ; ప్రా. జక్ఖిణీ; పా. యక్ఖ-; కా. యెచ్; హిం. జఖ్నీ. దుర్గను సేవించే యక్షస్త్రీ; పం. జిక్ఖ్. ఒకానొక దేవత; మరా. జఖిన్, జాఁకీన్. ప్రసవ సమయంలోగాని, నీటమునిగి గాని మరణించిన స్త్రీ ప్రేతాత్మ; జాఖిన్, జాఁఖిన్. అశుభంగా ఉన్న ముసలి స్త్రీ.

క. జికణి, జిక్కణి, జిక్కిణి. మృతసువాసిని; త. జిక్కిణి.

<ప్రా. జక్ఖిణీ.

జక్కిణిగొను(-కొను) అ.క్రి. నాట్యంచేయు. కువ.చ. 2.92.

జక్కిణీ రూ.చూ. జక్కిణి. వి. నాట్యభేదం. దశా. 7.1.287.

జక్కిని రూ.చూ. జక్కిణి. వి. **1.** లోకాంతరంలో దేవత్వాన్ని పొందిన ముత్తైదువ, మృతసువాసిని. ఆం.నా.సం.మాన. 4; **2.** కుబేరుని భార్య.

జక్కినీఁడు వి. కుబేరుడు.

జక్కినీఁడు చూ. జక్కిని.

జక్కు[1] స.క్రి. చెక్కు.

జక్కుగావించు (-కావించు) స.క్రి. చెక్కుచేయు, చేత పెట్టు.

జక్కు[2] వి. ఎత్తు, జిత్తు.

జక్కుదంట చూ. జక్కులు.

జక్కులగమికాఁడు చూ. జక్కులు.

జక్కులదంట చూ. జక్కులు.

జక్కులదొర చూ. జక్కులు.

జక్కులదొరనేస్తి చూ. జక్కులు.

జక్కులపాదుసా చూ. జక్కులు.

జక్కులపురంధ్రి చూ. జక్కులు.

జక్కులబోనంబులు చూ. జక్కులు.

జక్కులతోఁడు చూ. జక్కులు.

జక్కులతోనిచెలి చూ. జక్కులు.

జక్కులతోనిచెలికాఁడు చూ. జక్కులు.

జక్కులతోనిపట్టి చూ. జక్కులు.

జక్కులవాండ్రు చూ. జక్కులు.

జక్కులీఁడు చూ. జక్కులు.

జక్కులు వి.బ.వ. **1.** యక్షులు. ఆం.భా.భూ. 22; **2.** కామేశ్వరిని కొలిచే ఒకజాతి మాంత్రికులు; **3.** యక్షగానాల్ని ప్రదర్శించే ఒక జాతి.

సం. యక్ష-. ఒకానొక దేవజాతి; ప్రా. జక్ఖ-. ఒకానొక దేవజాతి, కుబేరుడు; మహా. జక్ఖ; అ.మా. జక్ఖ-; మా. యళ్క; పా. యక్ఖ-. మానవస్థాయికి గంధర్వస్థాయికి మధ్యనున్న ఒకానొక దేవజాతి; కా. యెచ్. ఒకానొక దేవత; హిం. జాక్; పం. జిక్ఖ్. ఒక దేవజాతి.

క. జికక; త. ఐయక్క. యక్షుడు; ఐయక్కమ్. యక్షలోకం; ఐయక్కి. యక్షణి.

<ప్రా. జక్ఖ-.

జక్కుదంట వి. యక్షులలో దిట్ట, కుబేరుడు. అచ్చ.రా.ర. 2.26 పు. **జక్కులగమికాఁడు** వి. యక్షేశుడు, కుబేరుడు. యయా. 3.93. **జక్కులదంట** వి. కుబేరుడు. **జక్కులదొర** వి. కుబేరుడు, యక్షేశుడు. అచ్చ.రా.బాల. 21. **జక్కులదొరనేస్తి** వి. కుబేరుని స్నేహితుడు, శివుడు. **జక్కులపాదుసా** వి. కుబేరుడు. **జక్కులపురంధ్రి** వి. యక్షగానాలు ప్రదర్శించే స్త్రీ. సం. పురంధ్రీ-. స్త్రీ. **జక్కులబోనంబులు** వి.బ.వ. మిష్టాన్నభోజనాలు, పూతకక్కితిళ్ళు. వ్యు. వివాహం మొ.

ఉత్సవాల్లో పూజలు జాగే జరేనికుండల్ని తలమీదపెట్టు కొని 'బోనాలు బోనాలు' అని అంటారు. జక్కులవాళ్ళు, పూజలు. **జక్కులజేఁడు** వి. యక్షేశుడు. కుబేరుడు. అచ్చ. రా. ఆరణ్య 126. **జక్కులజేనిచెలి** వి. కుబేరుని మిత్రుడు. శివుడు. **జక్కులజేనిచెలికాఁడు** వి. శివుడు, కుబేరుని మిత్రుడు. **జక్కులజేనివట్టి** వి. కుబేరుని కొడుకు, నలకూబరుడు. **జక్కులవాండ్రు** విణ.బ.వ. కామేశ్వరిని కొలిచేవారు. **జక్కులీఁడు** వి. జక్కులజాతివాడు. చంద్రరే. 5.31.

జక్కవ రూ.చూ. జక్కవ. వి. కోకం. చక్రవాకపక్షి. విక్ర. 3.39.

జక్కవలయంటు రూ.చూ. జక్కవలయంటు. వి. చక్రవాకపక్షుల్ని చేర్చేవాడు, సూర్యుడు. సాంబ.దేవ. 9.

జక్కాను అ.క్రి. లభించు, దొరుకు. పండి.చ. 2.135 పు.

జక్కాలుపు రూ.చూ. జక్కాల్పు. స.క్రి. **1.** సవరించు, చక్కబరుచు; **2.** చేయు, కావించు; **3.** ఉపయోగపరుచు, నియోగించు.

జక్కాల్పు చూ. జక్కాను. రూ. జక్కాలుపు. స.క్రి. **1.** సవరించు, చక్కబరుచు. పండి.చ. 1.88 పు.; **2.** కావించు, చేయు. పండి.చ. 5.359 పు.; **3.** ఉపయోగపరచు, వినియోగించు. బసవ. 4.887 పం.

జఖేరా రూ.చూ. జకేడా. వి. పోగుచేయటం.

జగ[1] రూ.చూ. జగా[1]. విణ. పెద్దదైన, గొప్ప, ప్రశస్తమైన. అచ్చ.రా.యు. 68.

జగజంటు వి. గండరగండడు, జగత్తులో ఎన్నికగన్న శూరుడు. **జగజంత** వి మాయలాడు, మాయలాడి. **జగజంపు** వి. ముత్యాలు మొ. వాటి జాలరు, జల్లి. ఆము. 6.130; విణ. అధికమైన, పెద్ద. దశా. 2.66. క. జగజంపు. **జగజెట్టి** రూ. జగాజెట్టి. వి. **1.** గొప్పమల్లుడు. భార.ఉద్యో. 3.175; **2.** అదవిపంది, ఒంటిగాడు. రాజవా. 3.64; విణ. శ్రేష్ఠమైన(వాడు). భీమ. 1.81. **జగజోలి** విణ. మిక్కిలి మోసగాడు. రం.రా.అయోధ్య. 94పు. 29పం. వి. **1.** అల్లరి. ద్వి.పరమ. వి. 7.545 పు.; **2.** తగులాటం. జక. 3.127. **జగడంబు** వి. ప్రశస్తమైన కాంతి. వసు. 3.46. **జగదొంగ** రూ. గజదొంగ. వి. గొప్పదొంగ. వాల్మీ. 3.147. **జగపావురము** వి. ప్రశస్తమైన పావురం. ద్వి.సారం.చ. 2.95 పు. 5 పం. **జగపీఁట** వి. పెద్దపీట. బహుకా. 5.179. **జగబంటు** వి. గొప్పబంటు. అచ్చ.రా.యు. 122. **జగబిరుదు** వి. గొప్పయోధుడు, మహావీరుడు. వ్యు. గొప్పబిరుదు కలవాడు. **జగమగఁడు** వి. గొప్పశూరుడు. అచ్చ.రా.యు. 68. **జగరౌతు** వి. శూరుడైన సేనాపతి.

జగ[2] రూ. జగా[2]. వి. కాంతి. విజయ. పీఠి. 36.

జగజంబు వి. అతిశయం. పెంపు.

జగజ్జ్యోతి వి. ఒకరకమైన దీపం. ఆము. 4.35.

సం. జగత్. ప్రపంచం; జ్యోతిస్. ప్రకాశం; జగజ్జ్యోతిస్-. ప్రపంచంయొక్క కాంతి.

<సం. జగజ్జ్యోతిస్- (అర్థవిపరి.).

జగడగొండి చూ. జగడము.

జగడమాడు చూ. జగడము.

జగడము వి. **1.** తగవు, వాదు. వరాహ. 7.31; **2.** యుద్ధం, పోరు. దశా. 6.119.

సం. ఝకటు-. వివాదం; ప్రా. ఝగడ-. వివాదం; దేశీ. ఝగడ; అప. జగడ. కలహించు; బీ. ఝగడ; హిం. ఝగ్డా; గు. ఝగ్డో. పోట్లాట; మరా. ఝగ్డా. పోట్లాట.

క. జగళ. పోట్లాట, యుద్ధం; తు. జగళ. పోరు, వివాదం.

<మరా. ఝగ్డా.

జగడగొండి వి. కలహశీలురాలు, కలహశీలుడు. **జగడమాడు** అ.క్రి. కలహించు. క. జగళాడు. <జగడము + ఆడు. **జగడంపుగూటితపసి** వి. నారదుడు. అచ్చ.రా.యు. 154. వ్యు. కలహశనమునికి. **జగడంపుటోరెంపుజడదారి** వి. నారదుడు. వ్యు. కలహం భోజనంగాకల ముని. **జగడాలచీలి** వి. కలహశీలుడు, కలహశీలురాలు. **జగడాలమారి** వి. కలహశీలురాలు, కలహశీలుడు. **జగడాలమని** వి. నారదుడు. **జగడాలమునిజేఁడు** వి. నారదమహాముని. రామాభ్యు. 371. **జగడించు** అ.క్రి. జగడమాడు, కలహించు. జైమిని భా. 8.209.

జగడంపుగూటితపసి చూ. జగడము.

జగడంపుటోరెంపుజడదారి చూ. జగడము.

జగడవాఁడు విణ. చేతాళం వాయించేవాడు.

జగడాలచీలి చూ. జగడము.

జగడాలమారి చూ. జగడము.

జగడాలమని చూ. జగడము.

జగడాలమునిజేఁడు చూ. జగడము.

జగడించు చూ. జగడము.

జగతి[1] వి. **1.** వేదిక, అరుగు. బాన్క.రా. కిష్కిం. 384; **2.** పునాదిగోడల మధ్యనున్న మట్టితో నింపవలసిన గుంట; **3.** బావికి చుట్టూ కట్టిన అరుగు.

క. జగతి, జగలి, జగళి, జగులి. అరుగు లేదా వేదిక, దైవపీఠం, విగ్రహాన్ని పెట్టే అరుగు, రాయి, మన్ను మొ. వాటితో చేసిన అరుగు; తు. జగలి. బయటఉన్న వరండా.

జగతి[2] వి. మూడు అనే సంఖ్యకు సాంకేతిక పదం.

సం. జగత్. ప్రపంచం, లోకం, స్వర్గ, మర్త్య పాతాళ లోకాలని మూడు లోకాలు (త్రిలోకాలు).

<సం. జగత్.

జగతిజోతులు చూ. జగతీజ్యోతి. వి.బ.వ. కరదీపికా విశేషం.

జగతిరాయి వి. దర్వాజా చట్రం కింద బేసుమెంటు పైన గడపగా వేసే రాయి.

జగతీజ్యోతి వి. ఒకవిధమైన దీపం.

సం. జగతీ. ప్రపంచం; జ్యోతిస్. కాంతి; జగతీజ్యోతిస్. ప్రపంచంయొక్క కాంతి.

<సం. జగతీజ్యోతిస్ (అర్థవిపరి.).

జగనొబ్బగండఁడు వి. జగదేక వీరుడు. హరి.పూ. 1.11.

జగన్నాథమూల వి. తూర్పు, ఉత్తరాల మధ్యమూల, ఈశాన్యం.

సం. జగన్నాథ-. విష్ణువు.

జగము వి. ప్రపంచం, లోకం. నీలా. 1.52, అచ్చ.రా.యు. 1.22.

సం. జగత్. మనుష్యులు, జంతువులు, ప్రపంచం; ప్రా. జగత్. ప్రపంచం, ప్రాణి; పా. జగత్. ప్రపంచం; సిం. డియ. ప్రపంచం.

<ప్రా. జగత్.

జగముకన్ను వి. జగచ్చక్షువు, సూర్యుడు. అచ్చ.రా.యు. 300, నీలా. 3.45. **జగముచుట్టము** వి. లోకబాంధవుడు, సూర్యుడు. అచ్చ.రా.అయోధ్య. 38. **జగముతల్లి** వి. 1. పార్వతి, లోకజనని. ఆం.నా.సం.దేవ. 9; 2. లక్ష్మి. **జగములబుట్టించుజాణడు** వి. బ్రహ్మ. వ్య. లోకాల్ని పుట్టించే నేర్పరి. **జగమువిందు** వి. సూర్యుడు. అచ్చ.రా.యు. 431.

జగలి రూ.చూ. జగ్గిలె. వి. అరుగు, తిన్నె.

జగలిగంటి వి. ఆకుపచ్చని పూలు, ఎర్రని పళ్ళు, ముళ్ళు కలిగిన ఒకరకం చెట్టు (Diospyros montaana).

జగా[1] రూ. జగ[1], జాగా[2], జెగ. విణ. పెద్ద, గొప్ప, ప్రశస్తమైన. చంద్రభా. 1.113, ఉ.రా. 6.120.

సం. జగత్. ప్రపంచం; హిం.ఉ. జగహ్. స్థలం, చోటు.

<ఉ. జగహ్.

జగాజెట్టి రూ.చూ. జగజెట్టి. వి. గొప్పమల్లుడు. ఇందు. 2.21.

జగా[2] రూ.చూ. జగ[2]. వి. కాంతి. శశా. 3 40.

జగా[3] వి. ప్రపంచం.

<సం. జగత్. ప్రపంచం.

జగా[4] రూ. జాగా[1]. వి. స్థలం. నె.శా.సం. 2. శా.సం. 5 (క్రీ.శ. 1653–54).

హిం. జగహ్. స్థలం, హోదా; మరా. జాగా. స్థలం, కార్యాలయం; ఉ. జగహ్. స్థానం, అవసరం; పార. జయగాహ్. వాసస్థానం, జన్మప్రదేశం, వస్తువులచోటు.

<ఉ. జగహ్.

జగాయించు స.క్రి. మిక్కిలి తిట్టు, దులుపు.

జగిలం వి. భూమట్టంనుంచి పైవరకుగల రచ్చఎత్తు.

జగిలి రూ.చూ. జగ్గిలె. వి. 1. హాలు పక్కగది; 2. గదుల అడుగు భాగాన్ని మట్టితొక్కి గట్టిపరచటం; 3. పునాదులు నింపే మట్టి; 4. అరుగు, తిన్నె.

జగిలిగాడు(-కాడు) రూ.చూ. జగిలెకాడు. వి. తోడిఅల్లుడు.

జగిలిపోయు స.క్రి. జల్లెడపట్టు.

జగిలె రూ.చూ. జగ్గిలె. వి. అరుగు, వేదిక. రసిక. 1.36.

జగిలెకాడు రూ. జగిలిగాడు, జగిలెడు. వి. తోడల్లుడు. అచ్చ.రా.అయోధ్య. 19.

జగిలెడు రూ.చూ. జగిలెకాడు. వి. తోడల్లుడు. ఆం.నా.శే. 47.

జగులు వి. పెనుగాడి దగ్గర పక్కవాసాలను హెచ్చుతగ్గులు లేకుండా సరిచేయడం.

జగే అవ్య. నిరసన సూచక శబ్దం. భక. 3.196.

జగ్గడు వి. పూరీ జగన్నాథ స్వామి.

నం. జిగన్నాభ-. పూరీక్షేత్రంలోని విష్ణువు.

<సం. జగన్నాథ-.

జగ్గరు వి. కర్మాగారాల్లో చేసిన పింగాణి జాడీ.

ఇం. *Jug*. జాడీ.

బహుశః <ఇం. Jug.

జగ్గిలె రూ. జగలి, జగిలి, జగిలె, జవలి, జవిలె. వి. అరుగు, వేదిక. యయా. 5.45.

క. జగతి, జగలి, జగులి. కృత్రిమంగా లేచిన ప్రదేశం, యజ్ఞవేదిక, విగ్రహం, స్తంభంయొక్క పీఠం; తు. జగలి. ఆరుబయలు పంచపాళి లేక వరండా.

జగ్గు[I] ద్రవపదార్థాలని ఉంచడానికి వాడే పిడి తొండంగల కూజావంటి పాత్ర.

ఇం. *Jug*. కూజావంటి పాత్ర.

<ఇం. Jug.

జగ్గుకూజా వి. జగ్గు మాదిరి ఉండే కూజా. ఇం. *Jug*. పాత్ర విశేషం. <ఇం. Jug + కూజా.

జగ్గు[2] వి. 1. మెరవటానికి అనుకరణం, అధిక ప్రకాశం. ఇందు. 6.124; 2. గమన వేగాదులలో అయ్యే అనుకరణం. భక. 3.71; 3. ఒయ్యారం. దశా. 8.33; 4. నాట్య విశేషం; 5. వేగం, శీఘ్రత; విణ. 1. సుందరమైన, ఒప్పిదమైన. హంస. 1.207; 2. తళతళలాడే స్వభావం కల. హంస. 1.218.

జగ్గుగొడుగు వి. వన్నెల గొడుగు, గిడుగు. **జగ్గుజగ్గున** క్రి.విణ. ద్రు. మిక్కిలి వేగంగా. ప్రబంధ. 788. **జగ్గుట** వి. 1. వేలాడటం; 2. మెరవటం. **జగ్గుతనము** వి. వెలుగు, వన్నె, అందం. **జగ్గులాడి** వి. వగలాడి, వన్నెలాడి.

జంక వి. వికారం.

జంకవాడు విణ. జిడ్డుకాడు, సోమరి.

జంకాయించు చూ. జంకు. స.క్రి. జడిపించు, బెదిరించు.

జంకించు చూ. జంకు.

జంకు రూ. జంకె, జనుకు. అ.క్రి. 1. భయపడు, బెదురు. భార. విరా. 2.54; 2. సంకోచించు, సందేహించు, వెనుదీయు; 3. చలించు, జవ్వాడు; 4. కుంగు, దిగబడు, ఒరిగిపోవు. వి. 1. భయం. నీలా. 2.54; 2. సంకోచం.

క. జంకిసు. తిట్టు, గద్దించు; జంకె, జంకెబొ. తిట్టు, గద్దించు; త. చంకు. అధైర్యపడు; కువి. దంగ్. అధైర్యపడు, వణుకు, తడబడు; కురు. జంక. ఉలికిపడు; మాల్తో. జంగ్. ఉలికిపడు.

సం. శంక్-. సందేహించు, భయపడు; ప్రా. సంకై, సంకన. సందేహం, భయం; అ.మా. సక్లో. సందేహించు, నిందించు; పా. సంక్-. సందేహించు, కంగారుపడు; హిం. సకానా. సందేహించుజేయు; పం. సంగ్నా. సిగ్గుపడు; ల. సంగన్. సిగ్గుపడు; సిం. సంగాణణు. భయపెట్టు.

పో.చూ. కురు. జంక-. ఉలికిపడు, బెదరు; మాల్తో. బంక్. కుదపటం, ఈడ్చటం.

జంకించు స.క్రి. తర్జించు. భార.విరా. 2.54; హర. 4.20. **జంకెన** వి. 1. భర్త్సనం, బెదిరింపు. నరస. 2.36;

2. కోపదృష్టి. కువ.చ. 4.178 ; **3.** భీతి, బెదురు. ఆం. భా. 1.133. విణ. **1.** కోపయుక్తమైన. పారి. 1.124 ; **2.** చంచలమైన. సురా. 30. క. జంకెణ. జంకెనచేయు స.క్రి. బెదరించు.

జంకె రూ.చూ. జంకు. వి. బెదరింపు, తర్జనం. భార.భీష్మ. 2.133.

జంకెయొనర్చు స.క్రి. బెదిరించు. భాగ. 10 పూ. 302.

జంకెసేయు[1](-చేయు) స.క్రి. **1.** బెదిరించు ; **2.** గద్దించు.

జంకెన చూ. జంకు.

జంకెనచేయు చూ. జంకు,

జంకెసేయు[2](-చేయు) స.క్రి. ప్రోత్సహించు.

జంక్షను వి. కూడలి, కలిసేచోటు.

ఇం. *Junction*. కూడలి, కలిసేచోటు.

<ఇం. Junction.

జంఖానా రూ.చూ. జముకాణము. వి. రత్నకంబళి, జంబుఖానా.

జంగ వి. **1.** పాదం, అంజ. పి.శకు. 2.107 ; **2.** పంగ. వరాహ. 7.59 ; **3.** దాటు. నరస. 5.213 ; **4.** విలుకాడు బాణం వేసేటప్పటి స్థితి. అహల్యా. 2.78 ; **5.** పిక్క, తొడ. కవిరా. 1.67 ; **6.** అశ్వప్లుతగతి విశేషం. ఆం. భా. 2.198 ; **7.** పత్తిరాట్నం అడ్డపీటకు దిగ్గొట్టిన కొయ్య ; **8.** ఆకులరాట్నం ఇరుసు బిగించే నిలువుకొయ్య ; **9.** రాట్నం అడ్డపట్టె ; **10.** నార వడికేటప్పుడు కదురుపై కొన మోపటానికి తొడకు చుట్టుకొనే ఇనపరేకు డొక్కు ; **11.** తొక్కుడు పీట ; **12.** దబ్బారాట్నం ఇరుసు బిగించిన నిలువుకొయ్య ; **13.** రాటి మూలం గూర్చిన కట్టె ; **14.** దూలం అంచున బిగించిన పొట్టి గుజ్జు.

నం. జంఘా. కాలిపిక్క ; ప్రా. జంఘా.

క. జంగె. దూరంగా వేసిన అడుగు ; పర్జీ. జంగె. అడుగు దూరంగా వేసిన అడుగు.

<ప్రా. జంఘా.

జంగగంతు వి. గుర్రపు దాటు. జంగగొను(-కొను) వి. దాటు, దూకు. పారి. 2.93. జంగనడ రూ. జంగనడక. వి. అశ్వగతి విశేషం. సిం.ద్వా. 8.71. జంగనడక రూ.చూ. జంగనడ. వి. కాలు చాచిపెట్టి నడిచే నడక. జంగనడపు వి. అశ్వగతి విశేషం. ఆం.భా. 2.198. జంగపీట రూ. జంగపీట. వి. కిసాన్ రాట్నం కిందపట్టె. జంగపీట రూ. చూ. జంగపీట. వి. జంగమాద బిగించిన పీట.

జంగలుగొను(-కొను) స.క్రి. దాటు, లంఘించు.

జంగంఇనాం చూ. జంగము.

జంగంసేర్లు వి. బ.వ **1.** డాబీమగ్గంలో, పక్కలనుంచి అంచు పోగుల్లోకి వేలాడే లావు దారాలు ; **2.** వజానేతకోసం అమర్చిన దొడ్డిలో నడిమి జల్లినుంచి ఏటవాలుగా గాని, పక్కజల్లి నుంచి నిటారుగా గాని వేలాడే లావు దారాలు.

జంగకొలము చూ. జంగము.

జంగచాప ని. ఒక జాతి కలుపుమొక్క.

జంగతి వి. ఆనుపీటలు బిగించిన పొడుగు పట్టె.

జంగపిల్లి రూ.చూ. జంగుబిల్లి. వి. అడవిపిల్లి.

జంగపురుపు రూ. జంగము పురుగు. వి. ఆముదం చెట్లను తినే ఒక జాతి చీడపురుగు. గోపీ.రా.యు. 289 పు.

జంగమదేవర చూ. జంగము.

జంగమము వి. **1.** జంగంజాతివాడు. పండి. చ. 1.218 పు. ; **2.** శివ భక్తుడు.

సం. జంగమ-. తిరిగేది, చరిష్ణువు.

<సం. జంగమ- (అర్థవిపరి.).

జంగమయ చూ. జంగము.

జంగమయ్య[1] చూ. జంగము.

జంగమయ్య[2] చూ. జంగము.

జంగము వి. **1.** లింగధారుడై శివారాధన చేసే ఒక జాతి. పండి.చ. 1.56 ; **2.** దేవుడు. యయా. 4.14 ; **3.** శివ భక్తుడు. ఆం.భా. 2.285 ; **4.** ఒకజాతి భిక్షకుడు ; **5.** తిరిగేది.

సం. జంగమ-. తిరిగేవాడు ; మరా. జంగమ. లింగధారియై శివారాధన చేసే ఒక జాతి.

క. జింగమ-.

<సం. జంగమ-.

జంగంఇనాం వి. **1.** తమకు చేసిన సేవకు పారితోషికంగా జమీందారులు, నవాబులు మొ. వారు ఇచ్చిన భూమి ; **2.** వడ్లబత్తుడికిచ్చిన భూమి. < జంగము + ఇనాము. జంగకొలము వి. జందాల గుంపు. హర. 2.51. <జంగము + కొలము. జంగమదేవర రూ.చూ. జంగముదేవర. వి. జంగమ జాతివాడు. జంగమయ రూ.చూ. జంగమయ్య[1]. వి. **1.** జంగమ జాతివాడు ; **2.** శివుడు. జంగమయ్య[1] రూ. జంగమయ. వి. **1.** పూజ్యుడైన జంగం జాతివాడు. కాళ. 1.15 ; **2.** శివుడు. ఆం.భా. 1.37. జంగమయ్య[2] వి. సీతాకోకచిలుక. జంగముదేవర రూ. జంగమదేవర. వి. **1.** పూజ్యుడైన జంగం జాతివాడు ; **2.** శివుడు. జంగమురాలు వి.కొ. **1.** జంగంజాతి స్త్రీ. శ్రీనాథుని చాటువు ; **2.** శైవ భిక్షుకి. <జంగము + ఆలు. జంగమసత్రము వి. జంగములు లేదా శివదాసులకోసం పెట్టిన సత్రం. వ.హిం.శా. సంపు. 10. శా.సం. 728. జంగాలవృత్తి వి. జంగాల జీవన భృతి కోసం యిచ్చిన మాన్యం. నె.శా. ఒంగోలు. 85. క్రీ.శ. 1428.

జంగముపురుగు రూ.చూ. జంగపురువు. వి. ఆముదపు చెట్లచీడ.

జంగలీసాంబ వి. మంచి సన్నరకం వడ్లు.

జంగాణము[1] వి. పై పెదవి.

నం. జింగాల-. గతిని వారించేది.

జంగాణము[2] వి. నిడువాటు.

జంగాలపచ్చ వి. ఆకుపచ్చరంగుగల ఓషధి విశేషం. హంస. 2.227.

క. జింగాలపచ్చ.

జంగాలవృత్తి చూ. జంగము.

జంగాళము[1] విణ. **1.** బిగుతుకాని, వదులైన. కాశీ. 6.209 ; **2.** నిడువాటు.

క. జింగళ-. వదులు.

జంగాళము[2] వి. కృత్రిమమైన పచ్చ. పండి.చ. 5.341 పు.

జంగాళి చూ. జంగాళము[1], విణ. వచుత్తైన. అష్టమ. 3.134 పు. 3505 పం.

జంగి[1] వి. గజ్జి.

జంగి[2] చూ. జంగీ. వి. తుపాకి, క్రోవి, అగ్ని ప్రసారణం.

హిం. ఉ. పార. జింగీ. యుద్ధ సంబంధమైనది.

< ఉ. జంగీ.

జంగికట్టుబడి వి. యుద్ధానంతరం యోధుల కిచ్చే మాన్యం.

జంగిటిదోలు చూ. జంగిడి[1].

జంగిడి[1] రూ.చూ. జంగిలి[1]. వి. 1. పశువుల మంద, జంగిలి; 2. స్వల్పబుద్ధి; 3. ఊరి పశువులు ఒక చోట కూడే చోటు.

జంగిటిదోలు న.క్రి. పశువుల మందలను తోలు.

జంగిడి[2] రూ.చూ. జంగిడీ. వి. పళ్ళెంలాగ అల్లిన సన్న వెదురు బద్దల అల్లకం.

జంగిడిపూట వి. సన్నకారు రైతులు కలిసి చేలకు నీరు పారించుకొనే కాలపరిమితి.

జంగిడీ రూ. జంగిడి[2]. వి. ధాన్యాన్ని సంచుల్లో పోయటానికి ఉపయోగించే పాత్ర, పళ్ళెంలాగ అల్లిన సన్న వెదురు బద్దల అల్లకం.

జంగియ రూ.చూ. జంగు[1]. వి. ఒక రకం గజ్జె.

జంగిలి[1] రూ. జంగిడి[1]. వి. 1. గోసమూహం. ఉ. హరి. 6.66; 2. మృగ సమూహం. యయా. 1.26; 3. పశువుల మంద. ద్వి. హరిశ్చ. ఉ. 560 పం.

క. జంగళి; త. సంగిలి.

< సం. జంగల-. అడవి.

జంగిలికాయ స.క్రి. పశువుల్ని కాయు. **జంగిలికొను** స.క్రి. జంగిలిమేయు. **జంగిలిగొడ్లు** వి.బ.వ. జంగిడి పశువులు.

జంగిలి[2] వి. అల్ప సైన్యాధిపతి. ప్రబంధ. 160.

జంగిలిగమికాడు వి. అల్ప సేనాధిపతి. ఆం. భా. 2.184.

జంగీ విణ. యుద్ధ సంబంధమైన. భద్ర. శ. 23. వి. సైనికుడు.

హిం. జంగీ. సైనికుడు, పీరుడు; మరా. జంఝీ. సమర్థుడు; ఉ. జంగీ. సైనికుడు; పార. జంగీ. ధైర్యవంతమైన, యుద్ధం చేసేవాడు.

< ఉ. జంగీ.

జంగు[1] రూ. జంగియ, జంగె. వి. ఒక విధమైన గజ్జె. రాజవా. 2.114. శ్రీరం.మా. 4.153.

క. జింగు. జంగ భిక్షువులు కాలికి ధరించే గజ్జె.

జంగు[2] వి. జవ్వాది. విణ. అరణ్యంలో ఉండే.

హిం. ఉ. జింగల్. అడవి.

జంగుపిల్లి రూ.చూ. జంగుబిల్లి. వి. అడవిపిల్లి. **జంగుబిల్లి** రూ. జంగపిల్లి, జంగుపిల్లి. వి. జంగాల బిడాలం, అడవిపిల్లి. యయా. 2.49.

జంగె రూ.చూ. జంగు[1]. వి. ఒక రకం గజ్జె.

జంగెత చూ. జంగము. వి. జంగం జాతి స్త్రీ. బసవ. 7.410 పం., పండి.చ. 1.51 పు.

జజాయి రూ.చూ. జెజాయీ. వి. ఒక విధమైన పైరంగి. ఆం. భా. 2.218.

జజాయీ రూ.చూ. జెజాయీ. వి. ఒక విధమైన పైరంగి. రంగా.చ. 3.32.

జజ్జర రూ. జాజర[1]. వి. 1. దంభోక్తి. ద్వి.హరిశ్చ.ఉ. 670 పం.; 2. వంచన, కపటం, మోసం.

సం. జర్జర-. శిథిలమైన, జీర్ణించిన; ప్రా. **జజ్జర-**. జీర్ణం, నచ్చిద్రం.

< ప్రా. జజ్జర- (అర్థవిపరి.).

జజ్జరకత్తియ రూ.చూ. జజ్జరకత్తె. వి. వంచకురాలు. **జజ్జరకత్తె** రూ. జజ్జరకత్తియ, జాజరకత్తియ, జాజరకత్తె. వి. వంచకురాలు. **జజ్జరకాడు** రూ.చూ. జాజరకాడు. వి. వంచకుడు, మోసగాడు. ద్వి. హరిశ్చ. ఉ. 670 పం.

జజ్జరిల్లు రూ. జజ్జటిల్లు. అ.క్రి. దద్దరిల్లు, భయపడు.

జజ్జటిల్లు రూ.చూ. జజ్జరిల్లు. అ.క్రి. 1. దద్దరిల్లు, భీతిలు; 2. కంగారుపడు.

జజ్జవకలుపు వి. వెదురు బద్దల్తో అల్లిన తలుపు.

జజ్జావకొట్టు స.క్రి. చప్పుడు చేయు, మెత్తగా చితగ్గొట్టు.

జజ్జు[1] విణ. శిథిలమైన, ప్రబంధ. పీఠి; 16. వి. పచ్చలోని దోషం.

క. జజ్జు.

సం. జిజ్జర-. శిథిలమైన; ప్రా. జిజ్జర-.

జజ్జుకొను అ.క్రి. దుర్బలమగు, బలహీనమగు. **జజ్జు జజ్జగు** అ.క్రి. మిక్కిలి నలిగిపోవు.

జజ్జు[2] వి. 1. మెత్తని నేల; 2. రాతిలో మెత్తగా తెగే భాగం.

జజ్జుకొట్టు స.క్రి. వంగేటట్లు చేయు, వంచు.

జఝాయీ రూ.చూ. జెజాయీ. వి. ఒక విధమైన పైరంగి.

జంజ రూ.చూ. జంజా. వి. గుంపు, సమూహం.

జంజడ వి. ఇరుసు తుది సీల, మేకు, ఆజి. ఆం.భా. 2.203.

జంజా రూ. జంజ. వి. గుంపు, సమూహం.

సం. ఝుంఝూ. వానతో కూడిన పెనుగాలి.

జంజాటము విణ. దుఃఖకరమైన. భీమ. 6.26. వి. 1. ఆర్భాటం, ఆడంబరం. క్రీడా. 92; 2. క్లేశం. భాగ. 1.104; 3. తగులం, కోరిక; 4. వెత, దుఃఖం.

క. జంజిమ, జంజాటు. ఇబ్బంది.

జంజాటించు అ.క్రి. రొదచేయు, గోలచేయు. **భాగ.** 8.447.

జంజాటించు చూ. జంజాటము.

జంజాడి రూ.చూ. జమదాడి. వి. 1. నిడుపైన పిడిగల కటారి, తెలుగువారుపయోగించే ఒక రకం కత్తి; 2. జమదాడి.

జంజాలి రూ.చూ. జమదాడి. వి. 1. జమదాడి, యమధాటి; 2. నిడుపైన పిడిగల కత్తి.

జంజాళి రూ.చూ. జమదాడి. వి. 1. తెలుగువారుపయోగించే ఒక రకం కత్తి, నిడుపైన పిడిగల కత్తి; 2. జమదాడి.

జంజీరు వి. సంకెల.

హిం. ఉ. జింజీర్. సంకెల.

< ఉ. జంజీర్.

జంజెడ రూ.చూ. దంచెత. వి. నాగలి నుంచి తలేటి కాడికి

కట్టే మోకు.

జంజెపుకాడి వి. ఒక జత ఎద్దులు బండిని లాగేటప్పుడు రెండో జత ఎద్దులతో కట్టే కాడి.

జంజెరం వి. మెళ్ళో వేసుకొనే జంధ్యం.

జంజెరకాడి చూ. జంజెపుకాడి. వి. ఒక జత ఎద్దులు బండిని లాగేటప్పుడు రెండో జత ఎద్దులతో కట్టే కాడి.

జంజెరాలపున్నమ రూ.చూ. జంద్యాల పౌర్ణమి. వి. శ్రావణ పౌర్ణమి, నేత పనివారు బ్రాహ్మణులు మొ. వారు ముఖ్యంగాచేసుకొనే పండుగ.

జంజెరుదొడ్డి వి. బండెల దొడ్డి, గొడ్ల చెర.

జంజేలపున్నమ రూ.చూ. జంద్యాల పౌర్ణమి. వి. శ్రావణ పౌర్ణమి, నేతపనివారు బ్రాహ్మణులు మొ. వారు ముఖ్యంగా చేసుకొనే పండుగ.

జటి వి. సముద్ర మట్టంలో పెరిగే ఒక రకం చెట్టు (Ficus infectoria).

జటిక వి. కంకిలో గింజలున్న రెమ్మ, రెల్ల.

జటికరోగం వి. రాగి తెగులు. రెల్లల్లో గింజ లేర్పడని రోగం.

జటిసద్ద వి. ఒక రకం ఆహార ధాన్యం.

జట్ట వి. కాయముక్క. రాజవా. 2.100.

త. సట్టై.

సం. శలాటు-. పచ్చికాయ, ఒక రకం దుంప, బిల్వం.

జట్టి[1] రూ. జట్టీ. వి. **1.** అమ్మకం, అమ్ముడు. భోజ. 3.209; **2.** వెల, మూల్యం, విలువ. హరిశ్చ. 4.114; **3.** విక్రేయ పదార్థాలు, అమ్మకపు సరుకు. ద్వి. హరిశ్చ. ఉ. 240 పం.; **4.** బేరం. ద్వి. హరిశ్చ. ఉ. 1485; **5.** సరుకంతటికీ క్రయవిక్రయాలు స్థిరపరచుకోటానికి చేసుకొనే ఒడంబడిక; **6.** ధనాది నిమిత్తమైన జగడం, విణ. సదృశమైన, సమానమైన. కకుత్స్థ. 2.109.

ప్రా. సట్టు-. వినిమయం, మారుబేరం.

<ప్రా. సట్ట-.

జట్టికత్తియ రూ. జట్టికత్తె. వి. **1.** మారుబేరకత్తె; **2.** సరుకులుకొనే స్త్రీ. **జట్టికత్తె** రూ.చూ. జట్టికత్తియ. వి. **1.** మారుబేరకత్తె; **2.** సరుకులుకొనే స్త్రీ. **జట్టికాడు** వి. **1.** వర్తకుడు. భార. ఆను. 5.75; **2.** ఓడ నడిపేవాడు, మాలిమికాడు. పండి.చ. 1.15 పు.; **3.** కొనేవాడు, క్రేత. వసు. 1.109; **4.** నిధికుడు, జూదమాడించేవాడు. ఆం. భా. 2.304. **జట్టికొను** రూ. జట్టీగొను. స.క్రి. **1.** విలుచు, క్రయించు. భార. శాంతి. 4.40; **2.** మల్లురు పోటీపడు. ప్రబో. 4.133; **3.** వశపరచుకొను, స్వాధీనపరచుకొను; **జట్టిగొను** రూ.చూ. జట్టికొను. స.క్రి. **1.** వశపరచుకొను, స్వాధీనపరచుకొను. రాజవా. 3.211; **2.** విలుచు, క్రయించు; **3.** మల్లురు పోటీపడు. **జట్టిదక్కు** అ.క్రి. గుత్తగా అమ్ముడుపోవు. ద్వి. హరిశ్చ. ఉ. 1.532 పం. **జట్టియాడు (-ఆడు)** స.క్రి. గుత్తగా బేరమాడు, గుత్తగా బేరంచేయు. హర. 1.20. **జట్టియిచ్చు (-ఇచ్చు)** స.క్రి. గుత్తగా విక్రయించు, అమ్ము. హరి. ఉ. 9.46. **జట్టియిడు (-ఇడు)** స.క్రి. గుత్తగా వెలకిచ్చు, గుత్తగా విక్రయించు. భార. శాంతి. 5.494.

జట్టి[2] వి. ఒక జాతి పావురం.

జట్టింగ వి. ఒక జాతి దొంగ, చోర భేదం.

జట్టీ రూ.చూ. జట్టి[1]. వి. **1.** గుత్త వ్యాపారం; **2.** తగువు, జగడం.

జట్టు రూ. జత్తు. వి. **1.** సమూహం, గుంపు. విజ్ఞా. ప్రా. 40; **2.** ఉద్ది, సమానులైనవారి సముదాయం.

సం. సార్థ-. వర్తకుల గుంపు, బిడారు, సమూహం; ప్రా. పా. సత్త. బిడారు.

<ప్రా. సత్త.

జట్కా వి. గుర్రబ్బండి.

హిం. ఝుట్కా.

జడ రూ. జెడ. వి. **1.** అంటుకొని పోయిన, ముసులు మొ. వారి వెంట్రుకల చుట్ట. భార. ఆది. 4.254; **2.** వేణి. వేనలి. మను. 3.83; **3.** సింహం మొ. వాటి మెడమీది జూలు. అచ్చ.రా. యు. 425; 4. చుట్టుగుడిసె కొప్పు చుట్టూ పేనివేసిన గడ్డిచుట్ట; **5.** పెండెగా కట్టిన కట్టు; **6.** నన్నటి తీగ అల్లికగల మండ.

సం, జిటా. అల్లుకొన్న జుట్టు; ప్రా. జిడా. శిఖ; సడా, సఢా. సింహాదుల కేసరం; పా. జిటా; అప. జిడా; పో.చూ.సం. సటా, శటా. కేసరం.

క. జిటి, జిడ్డె, జిడి, జెడె; కొర. జిడె; తు. జిడె. జెడె; త. సడై, చడై; మ. చటు, చెటు, చిటు. జట; కో. జెజ్వో.

<ప్రా. జడా.

జడకట్టు రూ.చూ. జడగట్టు. అ.క్రి. జడగా ఏర్పడు, మెలిపడు. **జడకంది** వి. ఆంధ్రదేశంలో ఎక్కువగా పండించే పప్పుదినుసు (Cajanus eiedicus). **జడకుచ్చు** వి. స్త్రీలు జడలో చేర్చి అల్లుకొనే భూషణ విశేషం. హర. 2.93. **జడకుసుమ** వి. డెల్టాల్లో ఎక్కువగా పండే పంట, ఎన్ను ముద్దగా ఉండేరకం. **జడకొఱ్ఱ** వి. చామల మాదిరిగా ఉండే ఆహార ధాన్యం, ఎన్ను జల్లిగా జడలాగ ఉండే రకం. హంస. 4.127. **జడగట్టు(-కట్టు)** రూ. జడకట్టు. అ.క్రి. జడగాఏర్పడు, అంటుకొనిపోవు. మను. 2.9. **జడగంటలు** వి బ.వ. జడకు వేలాడదీసే అభరణ విశేషం. **జడగాంజ** రూ.చూ. జడగాఁజ. వి. గంజాయిచెట్టు. **జడగాఁజ** రూ. జడగాంజ. వి. గంజాయిచెట్టు. సాంబ.మాన. 34. త. సడైక్కంజా, గంజాయిచెట్టు; పో.చూ.సం. జటాగాంధారి-. **జడగొను(-కొను)** అ.క్రి **1.** పెనగొను, మెలిపడు, కలిసిపోవు. పి.శకు. 2.137; **2.** జడగా ఏర్పడు, అంటులు కట్టు. యయా. 1.102. **జడచిక్కినదయ్యము** వి. మంత్ర తంత్రాల వలన చేచిక్కిన దయ్యం. **జడతల** వి. జుట్టు ఒత్తుగానున్న తల. **జడదారి** వి. **1.** జడలు ధరించినవాడు, ఋషి. వసు. 2.78; **2.** శివుడు, ఈశానుడు. సాంబ.దేవ. 14; **3.** వానప్రస్థుడు. సం. జటాధారిన్. జడల్ని ధరించిన వాడు; ప్రా. జిడా. జడ.<ప్రా. జడా+సం. దారిన్. **జడదారికన్నాప** వి. చంద్రుడు. వ్యు. శివుడి కను పాప. **జడదారి చెవిబుగ్గ** వి. గంగానది, జాహ్నవి.

జడదారిచెవియూట(-ఊట) వి. గంగ. జడదారిపెద్ద వి. ఋషిశ్రేష్ఠుడు. ఉ.రా. 2.309. జడదారియింటికోడి వి. ఇంద్రుడు. వ్య. గౌతముని ఇంటిదగ్గర కోడి (ఐనవాడు). జడదాలుపు(-తాలుపు) రూ.చూ. జడదాల్పు. వి. జడలు ధరించిన వాడు, ఋషి. జడదాలుపువేలుపు (-తాలుపువేలుపు) రూ. జడదాలుపువేల్పు. వి. ధూర్జటి, శివుడు. చంపూరా. 2.72. జడదాలుపువేల్పు(-తాలుపువేల్పు) రూ.చూ. జడదాలుపు వేలుపు. వి. శివుడు, ధూర్జటి. జడదాల్పు(-తాల్పు) రూ. జడదాలుపు. వి. జడలు ధరించినవాడు, ఋషి. కకుత్స్ప. 1.222. జడనువ్వులు వి. బ. ప. ఉష్ణప్రాంతాల్లో పెరిగే ఒకరకం నూనెగింజల చెట్టు (Sesamum indicum). జడపెండె వి. వాసాలకు కిందాపైనా రెండేసి బద్దలు వేసి తాడుతో కట్టిన కట్టు. జడప్రత్తి వి. జడలాగ ఏర్పడే గింజలుగల ఒక జాతిపత్తి, కార్పాస భేదం, పొడవైన గింజలు వరుస అతుక్కొని ఉండే పత్తి, జంధ్యాల పత్తి. క. జడెహత్తి. కార్పాస విశేషం; త. సడైప్పరుత్తి. జడబట్టె వి. చమరం, సవరపు మెకం. జడబిల్ల రూ. జడబిళ్ళ. వి. నాగరం, చేమంతిపూవు, స్త్రీ శిరోభూషణం. వేంక.ఆం.మాన. 1.130. క. జడెబుల్లె; త. సడైవిల్లై. జడబిళ్ళ రూ.చూ. జడబిల్ల. వి. జడకుపెట్టుకునే నగ. జడబ్రతుకు వి. జటాయువు. అచ్చ.రా. ఆరణ్య. 75. వ్య. ఎక్కువ ఆయువు కలది. జడముడి వి. 1. గుండ్రంగా ముడిచిన ఈశ్వరుని జడలముడి. కపర్దం. భార. ద్రోణ. 5.409; 2. జడల యొక్క ముడి. ద్వి. భాగ. 10 సం. జడముడిజంగము వి. కపర్ది, శివుడు. జడముడితాల్పు వి. శివుడు. వ్య. కపర్దం ధరించినకాడు. జడమెకము వి. కేసరి, సింహం. చెన్నబసవ. 4.267. జడలగంటు వి. శివుని జటాజూటం. జడలమెకము వి. కేసరి, సింహం. అచ్చ.రా. బాల. 47. జడలసికదేవర వి. ధూర్జటి, శివుడు. అచ్చ.రా. సుందర. 54. జడలుకట్టు రూ.చూ. జడలు గట్టు. అ.క్రి. జడలుగా ఏర్పడు, అంటుకొనిపోవు. జడలుగట్టు (-కట్టు) రూ. జడలుకట్టు. అ.క్రి. జడలుగాఏర్పడు, అంటుకొనిపోవు. కు.సం. 7.838. జడల్గలకోతమిన్న మేపుట్టువు వి. కేసరి పుత్రుడు, ఆంజనేయుడు. జడసాంబ వి. మంచి సన్న రకం వడ్లు. జడాట్రగడ్డ వి. కంకి ముద్దగా ఉండేరకం(వడ్లు).

జడక వి. **1.** చినిగినబట్ట. విజ్ఞా. ఆచా. 111, మార్క. 1.224; **2.** మాసిన ముతక వస్త్రం.

సం. కాట-, కాటుక-; ప్రా. సాడల, సాడగ, సాడిల, సాడియా, సాడీ. వస్త్రం; అ.మా. సాడ, సాగడ, సాడయు. ఉత్తరీయం.

<ప్రా. సాడల.

జడను విణ. మందమైన. అలసత్వంకల. హరి. పూ. 7.116. వి. **1.** అలసత, మాంద్యం. హరి. ఉ. 3.180; **2.** కారత, లోపం. మను. 3.47; **3.** సంశయం, సందేహం. పాండు. 5.167.

సం. జడతా, జడత్వ-, జాడ్య-. అలసత, అజ్ఞానం, మాంద్యం; ప్రా. జడ-. జిడయ-, జిడ్డ-.

<ప్రా. జడ-.

జడనుపడు అ.క్రి. **1.** మాంద్యమునొందు. భాగ. 2.225; **2.** కాంతి తగ్గు, మందగించు. మను. 3.119.

జడవాన రూ.చూ. జడివాన. వి. తుఫాను, గాలివాన.

జడాట్రగడ్డ చూ. జడ.

జడాయించు స.క్రి. ఆముపడుగులో పాత్రల్ని వరసలవారిగా అమర్చు.

జడి[1] వి. **1.** విడవకుండా కురిసే వాన, ముసురు. హరి. ఉ. 4.237; **2.** వాన (ధార). రాఘవ. 2.5; **3.** రంకు, కోలాహలం. వసు. 2.152; **4.** బాధ. విణ. నిరంతరమైన, అవిచ్ఛిన్నమైన, దట్టమైన. హర. 2.25.

క. జిడి. నిరంతరవృష్టి; తు. జిడిపిని, జిడిపుని. ఎడతెగక కురియు.

సం. ఝరీ. ప్రవాహం; ప్రా. ఝాడీ. నిరంతరవృష్టి; బెం. ఝుడ్. తుపాను; గు. మరా. ఝుడీ.

జడికొను రూ. చూ. జడిగొను. అ.క్రి. **1.** గుంపుకూడు, సంఘీభవించు; **2.** అతిశయించు; **3.** ఎడతెగకుండు; **4.** ఎడం లేకుండు. జడిగాడ్పు వి. ప్రచండ వాయువు, గట్టిగా విసిరేగాలి. జడిగురియు (-కురియు) అ. క్రి. ఎక్కువగా వర్షించు. జడిగొను (-కొను) రూ. జడికొను. అ.క్రి. **1.** సంఘీభవించు, గుంపుగూడు. బసవ. 7.910 పం.; **2.** ఎడతెగక ఉండు. భాస్క.రా. 1075; **3.** ఎడము లేక ఉండు. రం.రా.సుందర. 247 ష. 20 పం.; **4.** అతిశయించు, మెండుకొను, ముమ్మరించు. నృసింహ. 2.135; జడిగొలుపు రూ.చూ. జడిగొల్పు. స.క్రి. జడిగొనచేయు, జడిజడిగా కురియించు, అవిచ్ఛిన్నంగా కురియించు. వరాహ. 11.113. జడిగొల్పు రూ. జడిగొలుపు. స.క్రి. జడిజడిగా కురియించు, అవిచ్ఛిన్నంగా కురియించు. జైమిని భా. 5.190. జడిపట్టు రూ. జడివట్టు. వి. జడిపట్టటం. హరి. హూ. 7.160. అ.క్రి. **1.** ముసురుపట్టు; **2.** పట్టుదలపట్టు. జడిపెట్టు రూ.చూ. జడివెట్టు. స.క్రి. **1.** బాధపెట్టు. ప్రబు. 2.32 పు. 1 పం.; **2.** కాలక్షేపంచేయు. జడివట్టు రూ.చూ. జడిపట్టు. అ.క్రి. **1.** ముసురుపట్టు. హర. 1.10; **2.** పట్టుదలపట్టు. నకలనీతి సమ్మతము. 369. వి. జడిపట్టటం. జడివాన రూ. జడవాన. వి. సందులేకుండా కురిసే సన్నవాన, నిరంతర వృష్టి. ఇందు. 3.77. జడివెట్టు రూ. జడిపెట్టు. స.క్రి. **1.** కాలక్షేపం చేయు. కాశీ. 4.50; **2.** బాధపెట్టు. జడిసామి వి. వరుణుడు. వ్య. నీటిరాజు.

జడి[2] అవ్య. ద్రు. శీఘ్రంగా.

నం. ఝటితి. శీఘ్రంగా; ప్రా. ఝడత్తి. శీఘ్రం; అప. ఝడత్తి. వెంటనే;

క. జిడితి; తు. జిడితి, ఝుడితి; మ. చడితి.

<ప్రా. ఝడత్తి.

జడిగం రూ.చూ. జడ్డిగము[1]. వి. విత్తనాలు చల్లటానికి మూడు రంధ్రాలు పొడిచి ఎద గొర్తిమోద అమర్చే పిడత.

జడిగెం రూ.చూ. జడ్డిగము[1]. విత్తనాలు చల్లటానికి మూడు రంధ్రాలు పొడిచి ఎదగొర్తిమోద అమర్చేపిడత.

జడించు రూ.చూ. జడియించు. స.క్రి. బెదరించు. జడిపించు.

జడితి అవ్య. ద్రు. జరజర, వడిగా.

సం. ద్రుతి-. శీఘ్రంగా; ప్రా. ద్రుడత్తి-; అప. ద్రుడత్తి.

< ప్రా. ద్రుడత్తి.

జడిపించు చూ. జడుపు[1].

జడియించు చూ. జడియు[1].

జడియు[1] ఆ.క్రి. **1.** భయపడు, భీతిల్లు. పండి. చ. 1.126; **2.** కంపించు, వణుకు. ఉ.హరి. 2.109; **3.** చలించు, కదులు. కాళ. 1.47; **4.** చెదిరిపడు, రాలు. వసు. 2.140; **5.** మోగు, ధ్వనిచేయు. వసు. 3.67; **6.** దట్టమగు. సారంగ. 3.238; **7.** క్రుక్కు, మూర్ఛిల్లు. శుక. 3.448.

క. జిడి, జిడె. బెదిరించు, భయపెట్టు, గద్దించు; చలి. మరొకరి శక్తిని క్షీణపరచు; తు. జిఱు. భయం; జింగు, జిళ్లు. అస్థిరత; జిళ్లుగ. బలహీనమైన, దుర్బలమైన మనిషి; మ. చళుఱ్ఱుక. భయపెట్టు, వణికించు.

< మూ.ద.ద్రా. *చల్-/*చల్-.

జడియించు రూ. జడించు, స.క్రి. బెదరించు, జడిపించు.

జడియు[2] స.క్రి. **1.** ముమున్నంతమైన 'తొలగు' ధాతువుకు ఆను ప్రయుక్తమై ప్రేరణార్థాన్నిస్తుంది. భార. విరా. 5.397; **2.** తిప్పు, భ్రమింపజేయు. భార. ఉద్యో. 1.323; **3.** తొలగించు. భార. ఉద్యో. 3.176; **4.** నివారించు, అడ్డగించు. భార.భీష్మ. 2.193; **5.** కొట్టు. భాగ. 8.334. అ.క్రి. తొలగు, తొలగిపోవు. భార.శాంతి. 3.508.

క. జిడిసు. కొట్టు; జిడి. ఆడించు, కత్తి ఝళిపించు, కొట్టు; తు. జిడియుని, దడిపుని. అవతలకి తోయుట; మ. చాటుక. తోయు; చాట్టుక. బాణములువేయు, విసరు; చాట్టు. విసరుట; చాట్టు. కొరడా; గోం. జిఝ్ఝాహుత్తో. తీవ్రంగా కదుపుట; కుఇ. జిఝ్ఝో. గుద్ద, చెయ్యి, కాలు కదల్చలేక ఆడించు; కొలా. జిడ్పో. దులిపివేయు.

జడుపు[1] చూ. జడియు. రూ.చూ. జఱపు. వి. భయం, భీతి. పైజ. 3.65.

క. జిడి. బెదిరించే భాష ఉపయోగించు, భయపెట్టు, బెదిరించు, నింద; తు. జిడు. భయం, బిడియం.

జడిపించు స.క్రి. భయపెట్టు. ద్వి. హరిశ్చ. ఉ. 339 పం.

జడుపు[2] వి. ఒకరకం అంటురోగం (పశువులకు వచ్చే వ్యాధి).

జడుపుగాటు వి. ఒకరకం అంటురోగం.

జడుము వి. అడవిదారి.

జడెగం రూ.చూ. జడ్డిగము[1]. వి. విత్తనాలు చల్లటానికి మూడు రంధ్రాలు పొడిచి ఎదగొర్తిమోద అమర్చే పిడత.

జడ్జి రూ. జడ్జీ, జెడ్జి. వి. **1.** తీర్పుకర్త, న్యాయాధిపతి; **2.** విమర్శకుడు.

ఇం. *Judge.* న్యాయాధిపతి.

< ఇం. Judge.

జడ్జిమెంటు వి. న్యాయస్థానపు తీర్పు.

ఇం. *Judgment.* న్యాయాలయపు తీర్పు.

< ఇం. Judgment.

జడ్జీ రూ.చూ. జడ్జి. వి. న్యాయాధిపతి, ధర్మాధర్మ నిర్ణేత.

జడ్డ[1] వి. కీడు, కష్టం, బాధ, సంకటం. విష్ణుపు. 5.102.

సం. జాడ్య-. అలసత్వం, మూర్ఖత్వం, మాంద్యం; ప్రా. జడ్డ-.

< ప్రా. జడ్డ-.

జడ్డ[2] రూ. జెడ్డ. వి. **1.** హల్లుతో కూడిన హల్లు. ఆం.భా.భూ. 124, కవిజనా. సంజ్ఞా. 13; **2.** రెండు కలిసినవి.

క జిడ్డ. సమీపత, ఏకత.

జడ్డన క్రి.విణ.ద్రు. తటాలున, శీఘ్రంగా. భాగ. 1.260.

జడ్డి[1] రూ. జడ్డీ[1]. వి నడుమ బరువుకట్టి ఇద్దరు మనుషులు మోసుకొనిపోవటానికి ఉపయోగించే పొడవైన కర్ర, పాటి కర్ర.

జడ్డిపెట్టె వి. జడ్డికి కట్టిన పెద్దపెట్టె. **జడ్డియా(బె(-ఈ(బె)** వి. నడుమ పిడిగల ఈటె.

జడ్డీ[2] రూ. జడ్డీ[2]. విణ. **1.** తెలివితేటలు లేని; **2.** మూగ అయిన; **3.** పిచ్చి.

జడ్డిగంలడె చూ. జడ్డిగము[1].

జడ్డిగంలొట్ట చూ. జడ్డిగము[1].

జడ్డిగంకట్టె చూ. జడ్డిగము[1].

జడ్డిగంకర్ర చూ. జడ్డిగము[1].

జడ్డిగంకొమిరె చూ. జడ్డిగము[1].

జడ్డిగంకొళివి చూ. జడ్డిగము[1].

జడ్డిగంకోవి చూ. జడ్డిగము[1].

జడ్డిగంగిన్నె చూ. జడ్డిగము[1].

జడ్డిగంగిలక చూ. జడ్డిగము[1].

జడ్డిగంగొట్టం చూ. జడ్డిగము[1].

జడ్డిగంచిప్ప చూ. జడ్డిగము[1].

జడ్డిగంచిలక చూ. జడ్డిగము[1].

జడ్డిగపుకట్టలు చూ. జడ్డిగము[1].

జడ్డిగపుత్రాళ్ళు చూ. జడ్డిగము[1].

జడ్డిగపుపిడత చూ. జడ్డిగము[1].

జడ్డిగము[1] రూ. జడిగం, జడిగెం, జడెగం, జడ్డిగెం, జఱిగెం. వి. విత్తనాలు చల్లటానికి మూడు రంధ్రాలు పొడిచి ఎదగొర్తి మోద అమర్చే పిడత. ప్రభా. 4.124.

సం. సాధికా. ఉపకరణం; ప్రా. సాఢిగా, సాహిఅ;

క. సడ్డె. జడ్డిగం.

< ప్రా. సాఢిగా.

జడ్డిగంలడె వి. జడ్డిగప్పిడత విత్తనాలు జారి చాళ్ళలో పడటానికి వీలుగా అమర్చిన వెదురుగొట్టం. **జడ్డిగంలొట్ట** వి. జడ్డిగప్పిడత విత్తనాలు జారి చాళ్ళలో పడటానికి వీలుగా అమర్చిన వెదురుగొట్టం. **జడ్డిగంకట్టె** వి. జడ్డిగప్పిడత విత్తనాలు జారి చాళ్ళలో పడటానికి వీలుగా అమర్చిన వెదురుగొట్టం. **జడ్డిగంకర్ర** రూ. జడ్డిగపు కర్ర. వి. జడ్డిగప్పిడత విత్తనాలు జారి చాళ్ళలో పడటానికి వీలుగా అమర్చిన వెదురుగొట్టం. **జడ్డిగంకొమిరె** వి. జడ్డిగప్పిడతలో విత్తనాలు పోయే రంధ్రాల మధ్య ఎత్తుగా చెక్కిన భాగం. **జడ్డిగంకొళివి** వి. జడ్డిగప్పిడత విత్తనాలు జారి చాళ్ళలో పడటానికి వీలుగా అమర్చిన వెదురుగొట్టం. **జడ్డిగంకోవి**

వి. జడ్డిగపిడత విత్తనాలు జారి చాళ్ళలో పడటానికి వీలుగా అమర్చిన వెదురుగొట్టం. **జడ్డిగంగిన్నె** వి. జడ్డిగానికి అమర్చిన కొయ్యపిడత. **జడ్డిగంగిలక** వి. జడ్డిగం తాళ్ళు బిగించటానికి అమర్చిన కొయ్యపలక. **జడ్డిగంగొట్టం** వి. జడ్డిగపిడత విత్తనాలు జారి చాళ్ళలో పడటానికి వీలుగా అమర్చిన వెదురుగొట్టం. **జడ్డిగంచివ్వ** వి. జడ్డిగానికి అమర్చిన కొయ్యగిన్నె. **జడ్డిగంచిలక** వి. జడ్డిగపు తాళ్ళు బిగించటానికి అమర్చిన కొయ్యపలక. **జడ్డిగపుకట్టలు** వి.బ.వ. గొర్రిపట్టెలను జడ్డిగపుపిడుతను గుచ్చిన గొట్టాలు. **జడ్డిగపు త్రాళ్ళు** వి.బ.వ. గొట్టమును పిడుతకు కట్టే తాళ్ళు. **జడ్డిగపు పిడత** రూ. జడ్డిగంపిడత. వి. జడ్డిగానికి అమర్చిన కొయ్యగిన్నె. **జడ్డిగంపంతె** వి. జడ్డిగానికి అమర్చిన కొయ్యగిన్నె. **జడ్డిగంపిడత** రూ.చూ. జడ్డిగపుపిడత. వి. జడ్డిగానికి అమర్చిన కొయ్యగిన్నె. **జడ్డిగంపీట** వి. జడ్డిగపుతాళ్ళను బిగించటానికి అమర్చిన కొయ్యపలక. **జడ్డిగంబుడ్డి** వి. జడ్డిగానికి అమర్చిన కొయ్యగిన్నె. **జడ్డిగంబుర్ర** వి. జడ్డిగానికి అమర్చిన కొయ్యగిన్నె. **జడ్డిగంబొంగు** వి. జడ్డిగపిడత విత్తనాలు జారి చాళ్ళలో పడటానికి అమర్చిన వెదురుగొట్టం. **జడ్డిగంబొడ్డు** వి. జడ్డిగపిడతలో విత్తనాలు పోయే రంధ్రాల మధ్య ఎత్తుగా చెక్కిన భాగం. **జడ్డిగంబొర్ర** వి. జడ్డిగపిడతలో విత్తనాలు జారి చాళ్ళలో పడటానికి వీలుగా అమర్చిన వెదురుగొట్టం. **జడ్డిగంముంత** వి. జడ్డిగానికి అమర్చిన కొయ్యగిన్నె. **జడ్డిగంముల్లు** వి. జడ్డిగపిడతలో విత్తనాలు పోయే రంధ్రాల మధ్య ఎత్తుగా చెక్కిన భాగం. **జడ్డిగంమొగ్గ** వి. జడ్డిగపిడతలో విత్తనాలు పోయే రంధ్రాల మధ్య ఎత్తుగా చెక్కిన భాగం.

జడ్డిగము[2] వి. తల, శిరస్సు. ఉ.రా. 3.237.

జడ్డిగంపంతె చూ. జడ్డిగము[1].

జడ్డిగంపిడత చూ. జడ్డిగము[1].

జడ్డిగంపీట చూ. జడ్డిగము[1].

జడ్డిగంబిళ్ళ చూ. జడ్డిగము[1].

జడ్డిగంబుడ్డి చూ. జడ్డిగము[1].

జడ్డిగంబుర్ర చూ. జడ్డిగము[1].

జడ్డిగంబొంగు చూ. జడ్డిగము[1].

జడ్డిగంబొడ్డు చూ. జడ్డిగము[1].

జడ్డిగంబొర్ర చూ. జడ్డిగము[1].

జడ్డిగంముంత చూ. జడ్డిగము[1].

జడ్డిగంముల్లు చూ. జడ్డిగము[1].

జడ్డిగంమొగ్గ చూ. జడ్డిగము[1].

జడ్డిగెం రూ.చూ. జడ్డిగము[1]. వి. విత్తనాలు చల్లటానికి మూడు రంధ్రాలు పొడిచి ఎదగొర్రి మీద అమర్చేపిడత.

జడ్డీ[1] రూ.చూ. జడ్డి[1]. వి. రెండు పొడుగాటి బొంగులను కల్పుతూ మధ్యలో రేకు బిగించి మోతకు పనికి వచ్చేట్లు చేసిన సాధనం.

జడ్డీ[2] రూ.చూ. జడ్డి[2]. విణ. 1. తెలివితేటలు లేని; 2. మూగ అయిన; 3. పిచ్చి.

జడ్డు[1] 1. తగులం, అనుబంధం. భాగ. 2.61; 2. జడను. అలసత, మాంద్యం. భాగ. 8.266; 3. పారవశ్యం. విజ. జడమయిన, తెలివిలేని. భాగ. 10 పూ. 257; 4. కష్టం. బాధ. నార.పంచ. 1.51,

క. జిడ్డు, జిడ్డు, దడ్డు, నొప్పిలేమి, కాయగాచిన మచ్చ, వలిపిరికాయ, మచ్చ; దడ్డ. మొద్దువాడు; కొడ. దడ్డె. మొద్దువాడు; తు. జిడ్డు. నొప్పిలేమి; దడ్డు, దడ్డె. బుద్ధిహీనుడు.

జడ్డుదనము వి. మాంద్యం, జడత్వం. భాగ. 2.53. <జడ్డు+తనము. **జడ్డుకాడు** వి. సోమరి, జంకవాడు. సం. జాడ్య-. జడుడు, మందుడు. **జడ్డుపడు** రూ. చూ. జడ్డువడు. అ.క్రి. 1. జడతనొందు; 2. పారవశ్యం పొందు. **జడ్డువడు (-పడు)** రూ. జడ్డుపడు. అ.క్రి. 1. జడతనొందు, అలసత నొందు. పండి. చ. 1.61 పు. 2. పారవశ్యం పొందు, భాగ. 1.260.

జడ్డు[2] వి. పడుగు తీసిన తర్వాత కళ్ళంలో ధాన్యం మోద ఉండే చెల్తాచెదారం.

జణిగెం రూ.చూ. జడ్డిగము[1]. వి. విత్తనాలు చల్లటానికి మూడు రంధ్రాలు పొడిచి ఎదగొర్రి మీద అమర్చే పిడత.

జంట రూ. జమట. వి. 1. జోడు, యుగళం. భార.ఆది. 2.34; 2. తోడు, అండ, సాయం. భార.కర్ణ. 2.85; 3. స్త్రీ పురుషుల జత, జమట, కవ. మను. 4.39. అవ్య.క్రి. 1. వెంట, వెంబడి. ఉ.హరి. 2.140; 2. సమీపంగా. భోజ. 6.32. విణ. 1. జతయిన, జోడైన. ఇందు. 1.17; 2. ద్విగుణితమైన, రెట్టింపయిన. ఆం.నా.నం. మాన. 42.

క. జింటి; త.జిఱై.

జంటకడ్డీఅంచు వి. జల్లజరీగీరల జంటగా పడేట్టు నేసిన అంచు. **జంటకవ్వం** వి. మెడనుంచి రెండు జబ్బల వరకు వ్యాపించిన రెండు చారలు. **జంటకిస్తీ** వి. ఒకే రెక్కను రెండు భాగాలు చేస్తూ చెక్కిన కిస్తీ. **జంటక్కిడి** వి. రెండు లొట్టలు గింజలు జారే వెదురు బొంగులు వేసిన అక్కిడి. <జంట+అక్కిడి. **జంటగూన** వి. ఒకేబావికి రెండువైపులా కట్టిన రెండు మోటలు. **జంటచేపలు** వి.బ.వ. అంచులో రెండేసి చేపలు వరసగా పడేట్టు నేసిన డిజైను. **జంటచ్చు మగ్గం** వి. రెండచ్చు లమర్చిన మగ్గం. <జంట+అచ్చు మగ్గం. **జంటదంటచౌకములపాళ్లతెలిముద్ద** వి. చంద్రుడు. ఆం.నా.నం. దేప. 15. వ్య. పదహారు కళలుకల తెల్లని బింబం (జంట = రెండు; దంట = రెండు; చౌకము = నాలుగు. $2 \times 2 \times 4 = 16$). **జంటనలుహజ్జలమెకము** వి. శరభమృగం. దశా. 5.115. వ్య. ఎనిమిది పాదాలుకల జంతువు (జంట = రెండు; నలు = నాలుగు; హజ్జలు = పాదాలు). **జంటనాడెనేత** వి. రెండు నాడెలతో నేసిన నేత. **జంటపిట్ట** వి. చక్రవాకం, జక్కవ. సాంబ.తిర్య. 78. వ్య. జంటగా ఉండే పక్షి. **జంటపేటు** వి. అంచులో నేసే ఒక రకం డిజైను. **జంటపొట్ల** వి. కాయలు జంటలు జంటలుగా దిగే పొట్లకాయ రకం. **జంటపొయ్యి** రూ. జమటపొయ్యి. వి. రెండు పొయ్యిల్ని ఒకటిగా అతికించినట్లు చేసిన పొయ్యి. **జంటబాణము** వి. ఒకవిధమైన బాణానంచా. హంస. 3.28.

జంటబీర వి. ఒకరకం బీర (Luffa acutangula). జంట ముక్కాలి వి. పల్పదం, తుమ్మెద. అచ్చ.రా. యు. 469. వ్యు. ఆరు కాళ్ళ కలది (జంట = రెండు ; మూఁడు + కాలు). జంటమొగముపేల్పు వి. అగ్ని. వ్యు. రెండు ముఖాలు కల దేవుడు. జంటమొగముపేల్పుతేజి వి. పొట్టేలు. వ్యు. అగ్ని వాహనం. జంటమొగంబులసామి వి. అగ్నిదేవుడు. రామరా. 351. జంటమోములదంట వి. అగ్నిదేవుడు. అచ్చ.ధా. 4.61 పు. జంటమోములవేలుపు రూ. జంటమోములవేల్పు. వి. ద్విముఖదేవత, అగ్నిదేవుడు. అచ్చ. రా. యు. 12. జంట మోములవేల్పు రూ. చూ. జంటమోముల వేలుపు. వి. అగ్నిదేవుడు. జంటమోములసామి వి. అగ్ని. వ్యు. ఇరు ముఖాల ప్రభువు. జంటరాసి వి. మిథునరాశి, యమళం. జంటరివేజి రూ. జంటవిరేని, జమటరివేజి. వి. పెళ్ళికివాడే రంగులు పూసిన అరివేజి కుండలు. <జంట + అరివేజి. జంటరేవులు వి. బ. వ. కొమ్ము రేవులు పక్కగా ఆము పక్కలో రెండు జంటలుగా విడిచిన నందులు. జంటలు వి. బ. వ. పూర్వోత్తరాభాద్రలు. జంటవిరేని రూ.చూ. జంటరివేజి. వి. పెళ్ళికివాడే రంగులు పూసిన అరివేజి కుండలు. జంట + అవిరేని (<అరివేజి). జంట సరం వి. జమిలివాసం. జంటాఱు విణ. పన్నెండు. నీలా. 3.35. < జంట + ఆఱు. జంటాఱుమేనులసామి వి. సూర్యుడు. జంటాల్‌పొయ్యి వి. రెండు పొయ్యిల్ని ఒకటిగా అతికించినటు చేసిన పొయ్యి. జంటించు స.క్రి. జోడించు, కూర్చు. మల్లు పు. 2.4. <జంట + -ఇంచు³. జంటైదు వి. పది. కృష్ణ. 1.14. <జంట + ఐదు.

జంటాఱు చూ. జంట.

జంటాఱుమేనులసామి చూ. జంటాఱు.

జంటాల్‌పొయ్యి చూ. జంట.

జంటి రూ. జంటీ. వి. జరీపట్టె. ఉ.రా. 6.131, చంద్రాంగ. 2.36.

జంటించు చూ. జంట.

జంటీ రూ.చూ. జంటి. వి. జరీపట్టె. శుక. 1.200.

జంటు అ.క్రి. జంటపడు, జతకూడు.

జంటైదు చూ. జంట.

జండా రూ.చూ. జెండా. వి. టెక్కము, పతగ.

జండ్లపేటు చూ. జంట. వి. అంచులో నేసే ఒకరకం డిజైను.

జత వి. **1.** జంట, యుగ్మం. హర. 5.55 ; **2.** జట్టు, పక్షం. కువ.చ. 3.132 ; **3.** సామ్యం, తుల. నీలా. 3.24 ; **4.** చెలిమి, మైత్రి ; **5.** మగవాళ్ళు కట్టుకొనే రెండు పంచెల నేతబట్ట ; **6.** లాగా చొక్కాల జంట. విణ. సమానమైన, సాటిఅయిన. నీలా. 1.52.

నం. యూథికా. గుంపు, సమూహం, మేళం ; ప్రా. జూహిఅ ; హిం. జిధా ; మరా. జిధ, జిధా.

క. జతె ; త. సడై.

<మరా. జధ.

జతకూడు రూ.చూ. జతగూడు. స.క్రి. కలియు, రమించు. అ.క్రి. **1.** జట్టుగా ఏర్పడు ; **2.** కలుగు, లభించు. **జతగట్టు(-కట్టు)** అ.క్రి. **1.** గుంపుకూడు, సంఘీభవించు ; **2.** పక్ష్యాదుల జతగూడు. **జతగాఁడు(-కాఁడు)** వి. మిత్రుడు, స్నేహితుడు. **జతగావించు(-కావించు)** స.క్రి. జతచేయు, సరిచేయు. మల్ల భూ. నీతి. 18. **జతగూడు** రూ. జతకూడు. స.క్రి. రమించు, కలియు. రం.రా.కిష్కిం. 198 పు. 15 పం. అ.క్రి. **1.** జతగా కూడు, జట్టుగా ఏర్పడు. రం.రా.కిష్కిం. 198 పు. 15 పం. ; **2.** కలుగు, లభించు. దశా. 2.413 ; **3.** స్నేహంచేయు, చెలిమిచేయు. **జతచేయు** స.క్రి. జోడించు, రెంటిని కలుపు. **జతపడు** అ.క్రి. **1.** చేకూరు, లభించు. అధ్యా.రా.ఉ. 246 పు. ; **2.** కూడు, కలియు. సీతారా. 3.64 ; **3.** సరిపడు, అనుకూలమగు. **జతపఱచు** రూ.చూ. జతపఱుచు. స.క్రి. **1.** పదిలపరుచు ; **2.** జతపడచేయు, సిద్ధపరచు. **జతపఱుచు** రూ. జతపఱచు. స.క్రి. **1.** పదిలపరుచు . **2.** జతపడచేయు, సిద్ధపరుచు. **జతలుగట్టు(-కట్టు)** అ.క్రి. **1.** గుంపుగూడు, సంఘీభవించు. హరి.పూ. 8.21 ; **2.** పక్ష్యాదులు కవకూడు, జోడుకట్టు. **జతవచ్చు** అ.క్రి. సమానమగు, ఈడగు. జాహ్నవీ. పీఠి. 1.72.

జతన రూ.చూ. జతనము. వి. **1.** హెచ్చరించేటప్పుడు ఉపయోగించే పదం. కళా. 8.230 ; **2.** యత్నం. చంద్రాంగ. 1.16.

జతనపడు రూ.చూ. జతనుపడు. అ.క్రి. యత్నించు.

జతనము రూ. జతన, జతనా, జతను. వి. **1.** యత్నం. భార. శాంతి. 1.78 ; **2.** జాగ్రత్త. పారి. 5.86 ; **3.** ఉత్సాహం, శక్తి. ఆం.భా. 2.190. విణ. **1.** నిరపాయమైన, పదిలమైన. భాస్క.రా. కిష్కిం. 54 ; **2.** శ్రేష్ఠమైన, మేలైన. అహల్యా. 3.77 ; **3.** సిద్ధమైన, సన్నద్ధమైన. చెన్న బసవ. 2.207.

నం. యత్న-. యత్నం ; యతన- ; ప్రా. జత్త- ; పా. యతన-.

క. జతణ, జితన. శ్రద్ధ ; తు. జిత్న ; త. యత్తనం, యత్తినం ; కురు. జితన్, జితనా.

<సం. యతన-.

జతనముచేయు స.క్రి. పదిలపరుచు, భద్రంచేయు. భాస్క.రా.యు. 1830.

జతనా రూ.చూ. జతనము. వి. హెచ్చరించేటప్పు డుపయోగించే పదం. కువ.చ. 2.47.

జతను రూ.చూ. జతనము. వి. హెచ్చరికను సూచించే పదం.

జతనుపడు రూ. జతనపడు. అ.క్రి. నిరపాయంగా ఉండు, పదిలంగా ఉండు. హరి.పూ. 4.5. **జతనుపఱుచు** స.క్రి. **1.** పదిలపరుచు, భద్రపరుచు. హరి.ఉ. 1.81 ; **2.** సిద్ధంచేయు, సిద్ధపరుచు. శశా. 3.5.

జతి వి. **1.** సంగీతంలో గీత భేదం. బసవ. 1 పు. 533 పం. ; **2.** నాట్యయోగ శబ్ద సంతతి. బహుళా. 5.74 ; **3.** గాన యోగ్యశబ్ద సంతతి. చెన్నబసవ. 2.237.

నం. యతి-. ఛందశ్శాస్త్రంలో ప్రసిద్ధ విశ్రామ స్థానం ; ప్రా. జిఱ, జిఇ.

క. జతి ; తు. జతి ; త. జతి.

<సం. యతి-.

జతులుపెట్టు అ.క్రి. గానంచేయు.

జతికె రూ. జతిగె, జత్క, జుతికె, జుత్తిగ, జొతిక, జొతికె, జొత్తికె, జోత[1], దొత్తే. వి. **1.** ఎడ్ల మెడలకు అందానికిగాని, కాడికి పూన్చడానికిగాని కట్టే తాడు లేదా తోలు; **2.** పడుగు నూలులో చివర పాయగా విడదీసిన పోగు.

క. చొత్తిగె, జుతిగె, జత్తిగె, జొత్తగె, జొత్తిగె.

సం. యోక్త్ర-. కాడికిగాని నాగలికిగాని కట్టే తాడు; ప్రా. జొత్త, జొత్తయ; పా. యొత్త-. కాడితాడు; యోక్తక-. తాడు, బంధం; నే. జొత్. కాడి, నాగలి; బెం. జొత; ఒ. జుత, జొత. కాడితాడు; బీ. జొత్. గుర్రం నడుముకు వేసే పట్టీ; హిం. జొత్. తాడు, కాడికి మెడకు కట్టే తాడు, పం. జొతర్. తోలుపట్టె; సిం. జ్ఝొటొ. గడ్డిపోచ; గు. జొతార్, జ్ఝొత. కాడి తోలుపట్టి,

<క. జతిగ. <ప్రా. జొత్తయ. <సం. యోక్త్ర-.

జతికెదారం వి. నేత పడుగులో చివరపాయకు కట్టిన దారం.

జతిగె రూ.చూ. జతికె. వి. కాడి కట్టడానికి ఎడ్ల మెడకు తగిలించే పట్టెడ, కాలిపలుపు.

జతులుపెట్టు చూ. జతి.

జత్క రూ.చూ. జతికె. వి. ఎడ్ల మెడలకు అందానికిగాని కాడికి పూన్చటానికికాని కట్టే తాడు లేదా తోలు.

జత్రాయితంబసు అ.క్రి. సిద్ధపడు.

జత్తిగె వి. విత్తనాలు చల్లటానికి మూడు రంధ్రాలు పొడిచి వెదగొర్తిమొద అమర్చే పిడత, బీజా వాపానికి ఉపయోగించే జడ్డిగం.

జత్తు రూ.చూ. జట్టు. విణ. సమానమైన. నవనాథ. 1.46 పు. 1 పం. వి. గమి, సమూహం, జట్టు. విప్ర. 3.86.

జది వి. సముద్ర మట్టంలో పెరిగే ఒక రకం చెట్టు (Ficus infectoria).

జద్దు వి. **1.** పారవశ్యం. శివరా. 1.64; **2.** కఠిన హృదయత, నిర్దయత.

సం. జిగ్ధ-. అలసటనొందిన, భక్షితం; పా. జిద్ధు.

<పా. జద్దు.

జద్దుపడు రూ.చూ. జద్దువడు. అ.క్రి. (ఆనందం మొ. వాటివల్ల) పరవశత్వం చెందు. **జద్దువడు** రూ. జద్దుపడు. అ.క్రి. (ఆనందం మొ. వాటివల్ల) పరవశత్వం చెందు. శివరా. 1.64.

జన రూ. చన, సెన. వి. **1.** చేపలగుడ్లు ఒకటిగా కలిసి ఉండే కోపు; **2.** కంటి గుడ్డులోని పదార్థం; **3.** కోడి గుడ్డులో పాగు.

జనం వి. బండిచక్రం జారిపోకుండా కుండపక్కన ఇరుసులోకి దించిన మేకు.

జనకజనకగడి వి. ఒక రకం నేత గడి.

జనక్‌జనక్‌పేటంచు వి. ఒక రకం డిజైనులో నేసిన అంచు.

జనపతట్టు చూ. జనము.

జనపనార చూ. జనము.

జనపమోకు చూ. జనము.

జనపవారు వి.బ.వ. ఒక కులంవారు.

జనపవిత్తులు చూ. జనము.

జనము రూ. జనుం, జనుము, జనువు. వి. నారతీయటానికి ఉపయోగించే ఒక రకం పైరు. విష్ణు.నా.3. (Crotalaria juncea).

సం. శణ-. జనుం; ప్రా. సణ-, సిణ-. ధాన్యవిశేషం, తృణవిశేషం; అమా. సణ; పా. సణ; కమా. సణ్; నే. సన్; అ. క్సన్; బెం. సన్; ఒ. ఛణి; బీ. సన్; హిం. సన్, సనీ; పం. సణ్; సిం. సణి; గు. సణియు, సణ్; మరా. సణ్; సింహ. సన, హణ.

క. సణబు, సణంబు; త. చణప్పు, చణపై, చణల్; మ. శణం; కుఇ. సొని; కువి. జిలంగ.

<ప్రా. సణ-.

జనపతట్టు వి. జనపనార పట్టాతో కుట్టిన కుంచె చెంప.

జనపనార రూ. జనుపనార. వి. జనుం పైరు నుంచి తీసిన నార. **జనపమోకు** వి. జనపనారతో పేనిన పగ్గం. చెన్న బసవ. 2.204. **జనపవిత్తులు** వి.బ.వ. భంగా బీజా, శనగ గింజలు.

జనముద్దు వి. అల్లారు ముద్దు.

సం. జన-. మానవ సమూహం.

<సం. జన + ముద్దు (మిశ్ర. స.)

జనరల్ రూ. జనరల్. విణ. సర్వసామాన్యమైంది. అందరికీ అన్నిటికి సమానంగా అన్వయించేది. వి. సైనికోన్నతోద్యోగి.

ఇం. *General.* సర్వసామాన్యమైన, సైనికోన్నతోద్యోగి.

<ఇం. General.

జనరల్‌ఎడ్యుకేషన్ వి. సాధారణ విద్య.

ఇం. *General education.* సాధారణ విద్య.

<ఇం. General education.

జనరల్‌నాలెడ్జి వి. లోకజ్ఞానం.

ఇం. *General knowledge.* లోకజ్ఞానం.

<ఇం. General knowledge.

జనరల్‌మర్చంట్స్ వి.బ.వ. **1.** చిల్లర వ్యాపారి; **2.** కిరాణా వ్యాపారి.

ఇం. *General merchants.* చిల్లర వ్యాపార్లు.

<ఇం. General merchants.

జనలు రూ.చూ. జన్నలు. వి.బ.వ. కిటికీలు, జనాలు, జనారులు.

జనవరి రూ. జెనవరి. వి. ఆంగ్ల పంచాంగం ప్రకారం సంవత్సరంలో మొదటి నెల.

ఇం. *January.* సంవత్సరంలో మొదటి నెల.

<ఇం. January.

జనాగాయి వి. రెండు పక్షాలున్నపుడు అటూ, ఇటూ తిరిగేవాడు, దొర్లుడు పుచ్చగాయి.

జనానా వి. **1.** మహమ్మదీయ స్త్రీలుండే నివాసం; **2.** అంతఃపురాంగనల సమూహం.

హిం. జనానా. స్త్రీలకు సంబంధించిన; మరా. జనానా. అంతఃపురం; ఉ. జనానా. స్త్రీలయొక్క, స్త్రీలకు తగిన; పార. జనానహ్. స్త్రీల ప్రత్యేకాలు,

స్త్రీ సంబంధమైన.

<ఉ. జనానా.

జనాఫా రూ.చూ. జనాభా. వి. జన సంఖ్య.

జనాభా రూ. జనాఫా. వి. జన సంఖ్య.

హిం. జినాద్. జనాన్ని పుట్టించటం; ఒ. జినాబ. ప్రజలు.

<ఒ. జనాబ.

జనాభాదస్తు వి. జనాభా పన్ను. **జనాభాలెక్క** వి. జనగణనం, ప్రజల సంఖ్యను లెక్కపెట్టటం. **జనాభాసిస్తు** వి. జనాభా పన్ను.

జనారులు రూ.చూ. జన్నలు. వి.బ.వ. కిటికీలు, జన్నలు.

జనార్లు రూ.చూ. జన్నలు. వి.బ.వ. కిటికీలు, జనారులు.

జనార్లుగూడు వి. కిటికీగూడు.

జనాలు రూ.చూ. జన్నలు. వి.బ.వ. కిటికీలు, జనలు.

జనిగెపట్టు వి. జలగపట్టు వంటి పట్టు, గట్టి పట్టు.

జనుం రూ.చూ జనము. వి. నారతీయటానికి ఉపయోగించే పంట.

జనుకు రూ.చూ. జంకు. అ.క్రి పెరచు, భయపడు. వేణు. శ. 24.

జనుగడ్డి వి. సముద్ర మట్టంలో పెరిగే పశువుల మేతగా ఉపయోగపడే ఒక రకం గడ్డి (Amphilophis petusa).

జనుగొయ రూ. సనగొయ్య. వి. బండిజల్ల పక్కకు తొలగకుండా ఉండటానికి బండి చట్రపు నిలువు పట్టెలకు బిగించిన కర్ర.

జనుపనార చూ. జనుము.

జనుపనారపట్టా చూ. జనుము.

జనుము రూ.చూ. జనము. వి. నారతీయటానికి ఉపయోగించే ఒక రకం పైరు.

జనుపనార రూ.చూ. జనపనార. వి. జనుం పైరు నుంచి తీసిన నార. **జనుపనారపట్టా** వి. గోనె నంచి. **జనుము పండుగ** వి. జనపచేను పూత పట్టినప్పుడు నార తీసేవాళ్ళు చేసుకొనే పండుగ.

జనువు రూ.చూ. జనము. వి. నారతీయటానికి ఉపయోగించే ఒక రకం పైరు.

జంత[1] రూ. జంతె[1], జెంత. వి. **1.** లంజ. సుద. 3.114; **2.** స్త్రీ. సారంగ. 3.101; **3.** గయ్యాళి. సాంబ. మాన. 5, ఆం.భా. 2.117. విణ. **1.** దుష్టురాలైన (స్త్రీ). రామాభ్యు. 5.138; **2.** సాహసికురాలైన (స్త్రీ). శగా. 4.135.

సం. యంత్ర-. ఒత్తిడి, బలప్రయోగం; ప్రా. జంత-. వశమొనర్చు; జంత. వశీకరణం, రక్ష.

<ప్రా. జంత-.

జంతతనము వి. **1.** గయ్యాళితనం. భక. 2.180, 336; **2.** దుష్టత్వం. **జంతమాటలు** వి.బ.వ. మాయ మాటలు. ద్వి. సార. చ. 3.107 పు. 190 పం.

జంత[2] రూ. జంతె[2]. చూ. జంత్రము. వి. కలుపుపోయేటట్లు దున్నే పనిముట్టు.

సం. యంత్ర-. యంత్రం; ప్రా. జంత-. పనిముట్టు, సాధనం.

<ప్రా. జంత-.

జంతపట్టు అ.క్రి. కలుపు తెగి, చక్కగా పండటానికి పైరు మధ్యలో దున్ను.

జంతవం రూ.చూ. జంత్రము. వి. **1.** పెద్ద పడుగులు ఒకే సారి పోసే ఒక రకం ఆను; **2.** పన్నె తయారు చేసే కొయ్య పనిముట్టు, **3.** చుక్క కట్టటానికి, నూలు బొండులు తగిలించే ఒక రకం కొయ్య పనిముట్టు; **4.** గొంగడి నేసేటప్పుడు అవి తెరవటానికి అచ్చు గోలకు కట్టిన కొయ్య పనిముట్టు.

జంతర రూ.చూ. జంత్రము. వి. **1.** పెద్ద పడుగులు ఒకే సారి పోసే ఒక రకం ఆను; **2.** పన్నె తయారు చేసే కొయ్య పనిముట్టు; **3.** చుక్క కట్టడానికి, నూలు బొండులు తగిలించే ఒక రకం కొయ్య పనిముట్టు; **4.** గొంగడి నేసేటప్పుడు అవి తెరవడానికి అచ్చు గోలకు కట్టిన కొయ్య పనిముట్టు.

జంతరబొమ్మ వి. గొంగడి మగ్గం జంత్రంలో కిందికట్టెను, పై కట్టెను కలిపే నగిషీ చెక్క.

జంతరము రూ.చూ. జంత్రము వి. **1.** మర; **2.** కీలుబొమ్మ; **3.** వింత పని; **4.** గాన సాధనం.

జంతి వి. **1.** సన్నటి పీఠి, సంపు; **2.** రెండు దూలాల మధ్య వేసే అడ్డ కొయ్య; **3.** చిన్న దిండు.

జంతిక రూ. జంతికె. వి. **1.** జంతికెల గొట్టం. చంద్రాంగ. 4.209; **2.** భక్ష్యవిశేషం, సారెనత్తు. ఆం.భా. 2.255.

సం. యంత్రిక-, యంత్రికా. యంత్రాన్ని నడిపే వాడు; ప్రా. జంతిఅ. యంత్ర సంబంధమైనది.

<ప్రా. జంతిఅ.

జంతికకురుపు రూ. జంతికెకురుపు. వి. అనేక రంధ్రాలు గల రణం (కురుపు). **జంతికచుట్లు** వి.బ.వ. **1.** జంతికల కర్ర, జంతికల్ని చేసే యంత్ర విశేషం. చంద్రాంగ. 4.209; **2.** జంతికలాగ చుట్టిన చుట్లు, ఒక రకం పిండి వంట. చెన్నబసవ. 4.858; **3.** జిలేబి. **జంతికపుండు** రూ. జంతికెపుండు. వి. అనేక రంధ్రాలు గల కురుపు, జల్లెడ కురుపు. ఆం.భా. 2.130.

జంతికె రూ.చూ. జంతిక. వి. **1.** చక్కిలం, మణుగు పూవు; **2.** జంతిక గొట్టం.

జంతికెకురుపు రూ.చూ. జంతిక కురుపు. వి. చాల రంధ్రాలుపడే కురుపు, రాచకురుపు, జంతిక పుండు. **జంతికెపుండు** రూ.చూ. జంతిక పుండు. వి. అనేక రంధ్రాలు ఉన్న రణం (కురుపు).

జంతె[1] రూ.చూ. జంత[1]. వి. **1.** గయ్యాళి; **2.** లంజె; **3.** స్త్రీ.

జంతె[2] రూ.చూ. జంత[2]. వి. **1.** మిద్దెయింటికి అడ్డంగా వేసిన పట్టె; **2.** కలుపు మొక్కలు పోవడానికి దున్నే పనిముట్టు.

జంత్రం రూ.చూ. జంత్రము. వి. **1.** పెద్ద పడుగులు ఒకేసారి పోసే ఒక రకం ఆను; **2.** పన్నె తయారీలో వాడే కొయ్య పనిముట్టు; **3.** చుక్క కట్టడానికి, నూలు బొందులు

తగిలించే ఒక రకం కొయ్య పనిముట్టు; **4.** గొంగడి నేసేటప్పుడు అవితెరవడానికి అచ్చుగోలుకు కట్టిన కొయ్య పని ముట్టు.

జంత్రంవారు వి. గొంగడి నేసే మగ్గం జంత్రాన్ని, అచ్చుకోలను కలిపేనరం. జంత్రంకర్ర వి. పన్నెతయారు చేసే జంత్రంలో నిలువుకొయ్యలు బిగించిన పెకురు బొంగు. జంత్రంతాడు వి. పన్నెకట్టే జంత్రం బొమ్మ దండెలు బిగించి కట్టిన దారం. జంత్రందండె వి. అచ్చుకట్టే జంత్రానికి నిండుపుల్లలు బిగించిన కిందిపీట. జంత్రందిండు రూ. దంబెరదిండు. వి. గొంగడి నేసే మగ్గం జంత్రానికి కింద బిగించిన కొయ్యచెక్క. జంత్రంపీట వి. అచ్చుపడి కట్టడానికి కర్రలు బిగించే కొయ్యపనిముట్టు.

జంత్రగాడు చూ. జంత్రము.

జంత్రపుగుది చూ. జంత్రము.

జంత్రపుగూటం చూ. జంత్రము.

జంత్రపుతాడు చూ. జంత్రము.

జంత్రపుబిళ్ళ చూ. జంత్రము.

జంత్రబొమ్మ చూ. జంత్రము.

జంత్రబ్బిళ్ళ చూ. జంత్రము.

జుత్రము రూ. జంతనం, జంతర, జంతరము, జంత్రం. వి. **1.** మర. భార. ద్రోణ. 1.371; **2.** అమ్మతమైనపని. నృసింహ. 4.123; **3.** సుకరంగా పనిచేసుకోడాని కుపయోగించే సాధన విశేషం. హర. 1.22; **4.** పిణ. సారంగి మొ. గాన సాధనం. మను. 2.43; **5.** కీలుబొమ్మ, మరబొమ్మ. కవిక. 2.197.

సం. యంత్ర-. మర; యంత్రిక-. చేతిమర, ప్రా. జంత-. మర, గాలిమర, నీటిమర; పా. యంత-. మర; క. ఎంద్ర. నూలువడికే యంత్రం; కుమా. జంత్రొ. చేతిమర, మరరాయి; నే. జంతొ. తిరగలి రాయి; అ. జత్. చేతిమర; బెం. జాంత్. అచ్చు యంత్రం; ఒ. జాంతి. అడకత్తెర; హిం. జాంత్, జాంతా. చేతిమర; పం. జిందర్. నీటిమర, బియ్యంమర; సిం. జంద్రు. చేతిమర; జొంద్రొ. తాళపుమర; గు. జాంత్రడ, జంత్రర్. తీగలు చేసే యంత్రం.

క. జంత్రం; తు. జంత్ర; త. ఇయంతిరం, ఎంతిరం, ఏంతిరం; మ. ఏంత్రం; గోం. జంతర్. సంగీతసాధన విశేషం; కువి. జెథ. తిరుగలి; గ. జంతర్ కండు. తిరుగలి.

<ప్రా.జంత-.

జంత్రగాడు వి. **1.** యంత్రం నడిపేవాడు. భాగ. 10 పూ. 1759; **2.** పీణ. సారంగి మొదలైన సాధనాల్ని వాయించేవాడు. వరాహ. 9.26. <జంత్రము+కాడు. జంత్రపుగుది వి. అచ్చుకట్టే జంత్రం కొయ్యకు కట్టినదారం. జంత్రపుగూటం వి. అచ్చుకట్టే జంత్రం కిందపీటకు గాని నిలువు కమ్మికి గాని బిగించిన నిలువుపుల్ల. జంత్రపుతాడు వి. అచ్చుకట్టే జంత్రం కొయ్యకు కట్టినదారం. జంత్రపుబిళ్ళ రూ. జంత్రబ్బిళ్ళ. వి. అచ్చుకట్టేటప్పుడు వడిదారం చుట్టిన కొయ్య. జంత్రబొమ్మ వి. **1.** మాయలాడి. ద్వి. హరిశ్చ ఉ. 1199. పం.; **2.** జంత్రపుబొమ్మ, కీలుబొమ్మ. <జంత్రము+బొమ్మ. జంత్రబ్బిళ్ళ రూ.చూ. జంత్రపు బిళ్ళ. వి. అచ్చు కట్టేటప్పుడు వడిదారం కట్టినబిళ్ళ.

జందాలవండుగ చూ. జందెము.

జందియము రూ.చూ. జన్నిదము. వి. **1.** యజ్ఞోపవీతం, బ్రహ్మసూత్రం. ద్వి. హరిశ్చ. 935; **2.** భుజం మొదనుంచి రొమ్ముకు అడ్డంగా నరికిన నరుకు.

జందివారము రూ.చూ. జన్నిదము. వి. జందెము.

జందెం చూ. జన్నిదము. వి. నేతలో డిజైను పడడానికి డాబీ అడనుంచి రెండు పాయలుగా విడదీసి, అంచుపడుగులోనికి వేలాడదీసిన దారం.

జందెంతాడు వి. మరమగ్గం కుచ్చునుంచి చెంపతాడు వరకూ కట్టినదారం.

జందెపుకాడి చూ. జందెము.

జందెపువాటు చూ. జందెము.

జందెము రూ.చూ. జన్నిదము. వి. **1.** యజ్ఞోపవీతం, బ్రహ్మసూత్రం. శివతా. 2.64; **2.** భుజం మొదనుండి రొమ్ముకు అడ్డంగా నరికిన నరుకు.

జందాలపండుగ వి. శ్రావణపౌర్ణమి (నేతపనివాళ్ళు ముఖ్యంగా చేసుకొనే పండుగ), కొత్తజందేలు వేసుకొనే పండగ. జందెపుకాడి వి. కాడివెనక కట్టిన కాడి. జందెపువాటు వి. **1.** జందెం వేసుకోవటం. వాల్మీ. 2.8; **2.** జందెంలాగ వేసుకోవటం, వర్లెవాటు. శుక. 2.96. జందేలపౌర్ణమి రూ.చూ. జంద్యాలపౌర్ణమి. వి. శ్రావణపౌర్ణమి (నేతపనివాళ్ళు ముఖ్యంగా చేసుకొనే పండగ). ఈ రోజు కొత్త జంద్యాలు వేసుకొంటారు.

జందేలపౌర్ణమి చూ. జందెము.

జంద్యము రూ.చూ. జన్నిదము. వి. యజ్ఞోపవీతం, బ్రహ్మసూత్రం. రుక్మా. 5.198.

జంద్యముపెట్టు వి. జందెం వలె ఏటవాలుగా నరికిన నరుకు. పల్నా. జంద్యాలపున్నమి రూ.చూ. జందేల పౌర్ణమి. వి.శ్రావణపౌర్ణమి. జంద్యాలపౌర్ణమి రూ. జందెరాల పున్నమ, జందేలపున్నమ, జందేల పౌర్ణమి, జంద్యాలపున్నమి. వి. శ్రావణపౌర్ణమి (నేతపనివారు ముఖ్యంగా చేసుకొనే పండగ). ఈరోజు కొత్తజంద్యాలు వేసుకొంటారు.

జంద్యాలపున్నమి చూ. జంద్యము.

జంద్యాలపౌర్ణమి చూ. జంద్యము.

జన్న వి. చిన్న తెల్లటి పూలుపూసే ఒకరకం మొక్క, నేలనేరేడు మొక్క (Premna herbacea).

జన్నడు వి. అశ్వవిశేషం.

క. జిన్న. ఒకరకం గుఱ్ఱం.

జన్నపుగొంగ చూ. జన్నము.

జన్నపుగాపరి చూ. జన్నము.

జన్నపుగూటిదొర చూ. జన్నము.

జన్నపుజుక్క చూ. జన్నము.

పన్నపుటొజ్జ చూ. జన్నము.

జన్నపుదిండి చూ. జన్నము.

జన్నపుదిండిదొరలు చూ. జన్నము.

జన్నపుఁదిండిరాయండు చూ. జన్నము.
జన్నపుబాఁవఁడు చూ. జన్నము.
జన్నపుఁబగవాఁడు చూ. జన్నము.
జన్నపుఁబట్టు చూ. జన్నము.
జన్నపుఁబంది చూ. జన్నము.
జన్నపురిక్క చూ. జన్నము.
జన్నపురిక్కనెల చూ. జన్నము.
జన్నపువిందు చూ. జన్నము.
జన్నపువేఁటకాఁడు చూ. జన్నము.

జన్నము వి. దేవతాప్రీతి కోసం చేసేయాగం, యజ్ఞం. భార. సభా. 2.116.

సం. యజ్ఞ-. యాగం ; ప్రా. జణ్ణ-, జన్న ; అ.మా. జణ్ణ- ; పా. యజ్ఞ- ;

క. జన్న, జన్నఁపు. యజ్ఞం ; తు. జన్నె ; త. ఎజ్ఞ.

<ప్రా. జన్న-.

జన్నపుగొంగ వి. క్రతుధ్వంసి, శివుడు. **జన్నపుఁగాపరి (-కాపరి)** రూ.చూ. జన్నంపుఁగాపరి. వి. శ్రీరాముడు, యాగ రక్షకుడు. అచ్చ. రా. యు. 32. **జన్నపుఁగూటిదొర (-కూటిదొర)** వి. జన్నపుతిండి, వేల్పు, దేవత. సీలా. 3.51. **జన్నపుఁజక్క (-చుక్క)** వి. మాఘనక్షత్రం. **జన్నపుటొజ్జ** వి. ఋత్విక్కు. <జన్నము + ఒజ్జ. **జన్నపుఁదిండి (-తిండి)** వి. యజ్ఞభోక్త, వేల్పు, దేవత. సీలా. 1.77. **జన్నపుఁదిండిదొరలు (-తిండిదొరలు)** వి.బ.వ. దేవతలు. అచ్చ. రా. యు. 69. **జన్నపుఁదిండిరాయండు (-తిండిరాయండు)** వి. ఇంద్రుడు. అచ్చ.రా.బాల. 146. **జన్నపుబాఁవఁడు** వి. **1.** తిక్కన సోమయాజి. ఉ. హరిశ్చ. 1.9 ; **2.** సోమయాజి. **జన్నపుఁబగవాఁడు (-పగవాఁడు)** వి. జన్నపువేటకాడు, శివుడు. సాంబ. 1.3. **జన్నపుఁబట్టు (-పట్టు)** వి. యాగశాల, మండపం. **జన్నపుఁబంది(-పంది)** వి. యజ్ఞరూపమైన పంది, ఆదివరాహం. అచ్చ.రా.యు. 161. **జన్నపురిక్క** వి. మఘనక్షత్రం, పితరుల చుక్క. **జన్నపురిక్కనెల** వి. చలినెల, మాఘమాసం. **జన్నపువింబు** వి. జన్నపుదిండి, వేల్పు. శశా. 3.51. **జన్నపువేఁటకాఁడు** వి. శివుడు. ఆం. నా. సం. 1.6. **జన్నంపుఁగాపరి (-కాపరి)** వి. రూ. జన్నపుఁగాపరి. యజ్ఞరక్షకుడు, శ్రీరాముడు. అచ్చ.రా. బాల. 212. **జన్నసాల** వి. యజ్ఞశాల. పండి. చ. దీక్షా. 46 పు. సం. యజ్ఞశాలా-.

జన్నంపుఁగాపరి చూ. జన్నము.

జన్నల్ రూ.చూ. జన్నలు. వి.బ.వ. కిటికీలు, జనాడులు.

జన్నలు రూ. జనలు, జనారులు, జనార్లు, జనాలు, జన్నల్, జన్నాల్. వి.బ.వ. కిటికీలు, జనారులు.

పో. జన్నెల. చిన్నతలుపు ; జనెల. కిటికీ.

సం. సూరాయణ-. (= నూర్యపదము) ; ప్రా. సూరాయణ-, సూరాణ-.

<పో. జన్నెల.

జన్నసాల చూ. జన్నము.

జన్నామగ్గం వి. ఒకరకం మగ్గం.

జన్నాల్ రూ.చూ. జన్నలు. వి.బ.వ. వెలుతురు కోసం గోడలో బిగించిన తలుపులున్న చట్రం.

జన్ని[1] వి. సన్నిపాతరోగం. ఆం. భా. 2.125, వేణు. 37.

చూ. సం. సన్నిపాత-. జ్వరవిశేషం ; ప్రా. సణ్ణిఅ. శైత్యం పొందటం, ఆర్ద్రమవటం.

క. జిన్ని, సన్ని ; తు. జిన్ని ; త. శన్ని ; మ. సన్ని.

<ప్రా. సణ్ణిఅ.

జన్నిగొను(-కొను) అ.క్రి. **1.** సన్నిపాత రోగిలాగ మైమరచి కేకలువేయు. పండి.చ. 5.371 పు ; **2.** సన్నిపాత రోగ పీడితుడగు. **జన్నిపట్టు** అ.క్రి. జన్నిరోగం సోకు.

జన్ని[2] రూ.చూ. జన్నిదము. వి. జందెం, యజ్ఞోపవీతం.

జన్నిగట్టు(-కట్టు) చూ. జన్నిదము. వి. **1.** యజ్ఞానికి తగిన నియమాలు నడిపేవాడు, బ్రాహ్మణుడు. నీలా. 3.88 ; **2.** బ్రహ్మదేవుడు. ఆం. నా. శం. దేవ. 8. **జన్నిగట్టుకొలము(-కట్టుకొలము)** వి. బ్రాహ్మణ పంశం.

జన్నిదము రూ. జందియము, జందివారము, జందెము, జందియము, జన్ని[2]. వి. యజ్ఞసూత్రం. కు. సం. 7.3. భార. ఆను. 3.199.

సం. యజ్ఞోపవీత-. జందెం ; ప్రా. జణ్ణోవఈయ, జణ్ణోవవీయ, జణ్ణోవీఅ, జణ్ణోవీద-; కా. యొనెఁ ; కుమా. జిన్యో ; నే. జినై ; బీ. జినెఉ ; హిం. జినెఉ, జినొఊ ; పం. జినెఅఉ, జినెఉ ; ల. జింజూ ; సిం. జణ్యో ; గు. జినొఈ ; మరా. జాన్వూ, జాన్వవీ, జాన్వవేఁ, జాన్వోఁ ;

క. జిన్నివార, జిన్నివిర, జెనివార ; తు. జనివార.

<ప్రా. జణ్ణోవీద-

జన్నియ రూ. జన్నె. వి. **1.** దేవతాకార్య నియమం. పండి. చ. 4.299 వు ; **2.** నియమం. అచ్చ. రా. సుందర. 38 ; **3.** దేవతాదుల్ని ఉద్దేశించి ఎత్తిఉంచిన వస్తువు ; **4.** అచ్చుపోసి విడిచిన ఎద్దు ; **5.** నోము.

సం. యజ్ఞియ, యజ్ఞీయ-. యజ్ఞసంబంధి ; ప్రా. జణ్ణ-, జణ్ణీయ ;

క. జిన్నిగె.

<ప్రా. జణ్ణియ-

జన్నియపట్టు రూ.చూ. జన్నియవట్టు. అ.క్రి. మీదుకట్టు, నియమంగా ఉండు. **జన్నియవట్టు(-పట్టు)** రూ. జన్నియపట్టు, జన్నెపట్టు, జన్నెవట్టు. అ.క్రి. ముడుపు (మీదు) కట్టు. విజయ. 1.97. **జన్నియవిడుచు** రూ. జన్నెవిడుచు. స.క్రి. **1.** ఆబోతుగా విడుచు. భార. విరా. 4.218 ; **2.** యథేచ్ఛగా అనుభవించనిచ్చు. **జన్నియావు (-ఆవు)** వి. హోమధేనువు.

జన్నియావు చూ. జన్నియ.

జన్నె రూ.చూ. జన్నియ. వి. **1.** దేవతాదుల్ని ఉద్దేశించి యథేచ్ఛగా విడిచిన ఆవు లేక ఎద్దు. పాండు. 4.192 ; **2.** నియమం ; **3.** దేవతాదుల్ని ఉద్దేశించి ఎత్తిఉంచిన వస్తువు.

జన్నెకువిడిచినది విణ. ఎత్తుకట్టిన పశువు, అచ్చువేసిన ఎద్దు ; **2.** స్వేచ్ఛానువర్తియైన స్త్రీ. **జన్నెగట్టు (-కట్టు)** స.క్రి. మీదుకట్టు, నియమంగా ఉండు. యయా.

2.90. జన్నెచేయు స.క్రి. మీదుకట్టు, నియమించు. జన్నెపట్టు రూ.చూ. జన్నియపట్టు. ఆ.క్రి. నియమంగా ఉండు. జన్నెవట్టు(-పట్టు) రూ.చూ. జన్నియపట్టు. అ.క్రి. మీదు కట్టు, నియమంగా ఉండు. జన్నెవిడుచు రూ.చూ. జన్నియ విడుచు. స.క్రి. యథేచ్ఛగా అనుభవించనిచ్చు. భక. 2.206.

జన్నెవారము చూ. జన్నె. వి. ఆదివారం,

జన్యమొదవు వి. 1. మేకపోతు. ద.హిం.శా. సంపు. 6 శా.సం. 607. క్రీ.శ. 1163 సం.; 2. పశువృద్ధికోసం ఆడపశువు లతోపాటు ఇచ్చే మగపశువు.

సం. జన్య-. పుట్టించ తగిన.

<సం. జన్య-+మొదవు (మిశ్రస.)

జన్రల్ రూ.చూ. జనరల్. విణ. సర్వసామాన్యమైంది, అందరికీ అన్నిటికి సమానంగా అన్వయించేది.

జపజప క్రి.విణ.ద్రు. త్వరగా.

జపాటామేగుఫాటా వి. ఉషార్పదం, ఒకదానిమీద ఒకటిగా వేసే దెబ్బ.

జపానుకంప వి. ఆముకాల్సుకు వాడే ఒకరకం కంప.

ఇం. *Japan*. జపానుదేశం.

<ఇం. Japan + కంప.

జపాను సజ్జ వి. ఒకరకం సజ్జ.

ఇం. *Japan*. జపానుదేశం.

<ఇం. Japan + సజ్జ.

జపానుసిల్కు వి. ఒకరకం కృత్రిమపుపట్టు.

ఇం. *Japan*. జపానుదేశం, *Silk*. పట్టు.

<ఇం. Japan+silk.

జపాల్‌తుమ్మ వి. తుమ్మలో ఒకరకం చెట్టు (Parkinsonia aculeata. Limn).

జప్తి రూ.చూ. జప్తు. వి. పన్ను ఇవ్వకపోవటంవల్ల ఆస్తిని బలవంతంగా లోబరచుకొనటం.

జప్తీదారు రూ.చూ. జప్తిదారుడు. వి. ఆస్తుల్ని లోబ రచుకొనే ప్రభుత్వోద్యోగి. జప్తీదారుడు రూ. జప్తీదారు. వి. ఆస్తుల్ని లోబరుచుకొనే ప్రభుత్వోద్యోగి.

జప్తీదారు చూ. జప్తి.

జప్తీదారుడు చూ. జప్తి.

జప్తు రూ. జప్తి, జప్తీ. స.క్రి. ఆక్రమించుకొనటం.

హిం. జిబ్‌త్. ప్రభుత్వాధీనం చేసుకొనటం; మరా. జిప్‌త్. జిప్‌తా. అణచటం, స్వీకారం, అధికారంలో ఉంచుట; ఉ. జిబ్‌త్. ఒక వస్తువును ప్రభుత్వాధికారంతో వశపర్చుకోటం; పార. జిబ్‌త్. అధికారంలో ఉంచటం; అర. జిబ్‌త్. అధికారం, విన్రమత, నమాధానం.

<ఉ. జబ్‌త్.

జప్తుచేయు స.క్రి. ఆస్తిని న్యాయస్థానం వశపరుచుకొను.

జప్పన రూ.చూ. చప్పన. క్రి.విణ.ద్రు. త్వరగా, చటుక్కున.

జఫ్‌కుజఫా వి. ఉత్సాహంలో వాడే పదం.

జప్తీ రూ.చూ. జప్తు. వి. ఆస్తిని న్యాయస్థానం వశపరచు కొనటం.

జఫ్తరజంగు రూ.చూ. జబురుజంగి. వి. ఒకవిధమైన ఫిరంగి అగ్ని ప్రసారణం. రంగా.చ. 1.140.

జఫ్రా వి. తెల్లటి, ఎర్రని పూలుపూసే ఒకరకం చెట్టు (Bixa orellana).

జబర వి. 1. రెమ్మ, ఉపశాఖ. ఆం.భా. 2.37; 2. పోక పట, పోకమొదినార.

జబరదస్తీ రూ.చూ. జబరుదస్తీ. వి. బలాత్కారం.

జబరదస్తీచేయు స.క్రి. బలప్రయోగంచేయు.

జబరదస్తు వి. దుండగాల్ని చేసేవాడు, దూర్తుడు, దుర్మార్గుడు.

హిం. జబర్‌దస్త్. బలవంతుడు, శక్తిశాలి; మరా. జబర్‌దస్త. అన్యాయం చేసేవాడు, దుండగాలు చేసే వాడు; ఉ. జబర్‌దస్త్. శక్తిశాలి, బలవంతుడు; పార. జబర్‌దస్త్. తీవ్రమైన, కఠినమైన, హింసాపూర్వక మైన.

<ఉ. జబర్‌దస్త్.

జబరు వి. నిడివి, నిడువు, దానికొలత.

జబరుదస్తీ రూ. జబరదస్తీ, జబర్‌దస్తీ. జెబరదస్తీ. వి. బలా త్కారం.

హిం. జబర్‌దస్త్. బలవంతుడు; జబర్‌దస్తీ. బల వంతం; మరా. జబర్‌దస్త్. బలవంతుడు; జబర్‌దస్తీ. బలాత్కారం; ఉ. జబర్‌దస్. బలవంతుడు, శక్తిశాలి; జబర్‌దస్తీ. బలాత్కారం; పార. జబర్‌దస్త్. తీవ్ర మైన, కఠినమైన, హింసాపూర్వకమైన; జబర్‌దస్తీ. తీవ్రం, హింసాపూర్వకం.

<ఉ. జబర్‌దస్తీ.

జబర్‌జబర్‌గా క్రి.విణ.ద్రు. ఏవుగా.

జబర్‌దస్తీ రూ.చూ. జబరుదస్తీ. వి. బలాత్కారం.

జబా రూ. జబెల్. వి. మేక మొదలైన జంతువుల్ని చంపే టప్పుడు మహమ్మదీయులుచ్చరించే మంత్రం, చేసే ప్రార్థన. భద్ర.శ. 18.

ఉ. జిబా. కత్తితో కొట్టటం; పార. జిబా. ప్రార్థన కోసం చేతులు చాచటం, కత్తితో కొట్టటం.

<ఉ. జబా.

జబాబు రూ.చూ. జవాబు. వి. సమాధానం.

జబురు[1] వి. 1. ఒకజాతి కలుపుమొక్క; కలబంద మొక్క లోని మువ్వపంటి భాగం.

జబురు[2] స.క్రి. కొయ్య సాధనాలతో మెల్లగా కొట్టు, బాదు.

జబురుకొట్టు స.క్రి. 1. తాగు; 2. మింగు; 3. కొరడాతో కొట్టు.

జబురుకొను స.క్రి. 1. మింగు; 2. తాగు; 3. కొరడాతో కొట్టు.

జబురుజంగి రూ. జఫ్తరజంగు. జబురుజంగీ, జబురుజంగు, జబరుజంగీ, జవురుజంగు. వి. ఒకవిధమైన ఫిరంగి, అగ్ని ప్రసారణం. కళా. 8.75.

హిం. ఉ. పార. జిఫ్తర్‌జంగ్. ఫిరంగి.

<ఉ. జఫ్తర్‌జంగ్.

జబురుజంగీ రూ.చూ. జబురుజంగి. వి. ఒకవిధమైన ఫిరంగి, అగ్ని ప్రసారణం. రంగా.చ. 3.66.

జబురుజంగు రూ.చూ. జబురుజంగి. వి. ఒకవిధమైన ఫిరంగి,

అగ్నిప్రసారణం. ఆం.దా. 2.215.

జబురులుకొట్టు స.క్రి. **1.** తాను ; **2.** మింగు ; **3.** కొరడాతో కొట్టు.

జబురులుకొను స.క్రి. **1.** తాను ; **2.** మింగు ; **3.** కొరడాతో కొట్టు.

జబెల్ రూ.చూ. జబా. ఏ. మేక మొదలైన జంతువుల్ని చంపేటప్పుడు మహమ్మదీయులుచ్చరించే మంత్రం, చేసే ప్రార్థన. భద్ర.గ. 18.

జబ్బ[1] రూ. జెబ్బ. వి. **1.** తుంటి, కటి పార్శ్వ భాగం. ఆము. 6.85 ; **2.** భుజం. అచ్చ. రా. యు. 64.

క. చబ్బె. తుంటి ఎముక ; త. చబ్బెయ్. తుంటెలు, పిడుము, రెక్క ఎముక ; మె. చబ్బా. తుంటె ; అప్పా. తొడ ; పర్జి. జిబ్బ. భుజం.

జబ్బ[2] రూ.చూ. జబ్బా. వి. ఇనుంతో చేసిన వెడల్పాటి పాత్ర. **జబ్బర** వి. మెత్తటినేల.

జబ్బా చూ. జబ్బా. రూ. జబ్బ[2]. వి ఇనుంతోచేసిన వెడల్పాటి పాత్ర.

జబ్బు వి. **1.** జడిమ, మాంద్యం. క్రీడా. 33 ; **2.** శైథిల్యం, నడలటం. మను. 3.123 ; **3.** దౌర్బల్యం, అనమర్థత. సారంగ. 2.240 ; **4.** వ్యాధి, రోగం, అనారోగ్యం. విణ. **1.** అలసమైన ; **2.** అస్వస్థమైన, రోగగ్రస్తమైన ; **3.** క్షుద్రమైన, నీచమైన ; **4.** చెడ్డ.

హిం. జిబూన్. చెడ్డ ; మరా. జియూన్. నీచమైన, చెడ్డ ; ఉ. జిబూఁ, జియూన్. నికృష్టమైన, చెడ్డ ; పార. జిబ్బ్. కృశించుట, ఱుక్కించుట, చిక్కిపోవుట, పట్టి పోవుట.

క. జిబ్బుల, జిబ్బులు. బలహీనత, ఎండుదల ; జిబ్బు. బలహీనత, ముడుసులిది ; తు. జిబ్బు. గుల్లగాఉన్న, లోపల బాగాఉన్న, దృఢముకాని ; జిబ్బె. ముసలివాడు ; జిబ్బి, జిబ్బు. ముసలిది, వికారమైన ముసలిది ; జిబులు. నడలిన ; త. చబ్బయ్. బలహీనంగాఉన్న, సన్నమైన, చిక్కిన ; చత్ర. అలసటపొందిన, బలహీనపడిన ; చత్రతం. అలసట, బలహీనత ; కుడు. చర్‌చాహ్. ఓగి లేకుండుట, వదులైన ; చర్‌ప్తకనా. బలహీనపడు, దుర్బలపరుచు.

< ఉ. జబూన్.

జబ్బుచేయు రూ.చూ. జబ్బుసేయు. స.క్రి. ఆజచు. అ.క్రి. వ్యాధి సంభవించు, రోగంవచ్చు. **జబ్బువడు** రూ. జబ్బువడు. అ.క్రి. **1.** నిష్ఫలమగు, వ్యర్థమగు. కకుత్స్థ. 1.181 ; **2.** భగ్నమగు, చెడు. ద్వి. సా.చ. 2.26 ప. 4 పం. ; **3.** నిరుత్సాహమగు, ఓటుపడు. నీలా. 2.66 ; **4.** మందమగు ; **5.** వ్యాధిపీడితుడగు. **జబ్బువడు (-వదు)** రూ.చూ. జబ్బుపదు. అ.క్రి. **1.** వ్యర్థమగు ; **2.** భగ్నమగు, చెడు ; **3.** నిరుత్సాహమగు. **జబ్బువదులు** అ.క్రి. విశ్లథమగు, నళించు. శ్రీరం.మా. 4.134. స.క్రి. బిగువ నడలించు. **జబ్బుసేయు (-చేయు)** రూ. జబ్బుచేయు. స.క్రి. ఆజచు. ద్వి. హరిశ్చ. పూ. 2181 పం. అ.క్రి. వ్యాధి సంభవించు, రోగంవచ్చు.

జబ్బురిమూలు చూ. గుప్పురినూలు. వి. పురి తక్కువగా ఉండే నూలు.

జభరుజంగీ రూ.చూ. జబురుజంగి. వి. ఒకవిధమైన ఫిరంగి, అగ్ని ప్రసారణం. రంగా.చ. 1.140.

జమ రూ. జమా, జము, జ్మ. వి. **1.** ఆయం, రాబడి. ద.హిం. భా. సంపు. 10 భా. సం. 767. క్రీ.శ. 1680 ; **2.** గుర్తింపు ; **3.** అమువు.

హిం. జిమా. రాబడి, మూలధనం, భూమిపన్ను, జమ చేసికొను ; మరా. జిమా. రాబడి ; ఉ. జిమ. ఆదాయం ; జిమా. మూలధనం, మొత్తం, కలపటం, రాబడి రాను కోపటం ; పార. జిమ్‌అ. వసూలుచేయు, మొత్తానికి కలుపు, పోగుచేయు ; అర. జిమ్‌అ. పోగుచేయు, కలుపు, భూమిపన్ను, లెక్కలో జమ చేయటం.

< ఉ. జమ.

జమకట్టు స.క్రి. కాతాలో వసూలు వేయు. **జమచేయు** స.క్రి. కాతాలో వసూలు రాయు.

జమట రూ.చూ. జంట. వి. కవ, రెండు.

జమటపాత్ర వి. డేగను చేతిలో ఉంచుకొన్నప్పుడు దాని గోళ్ళు గుచ్చుకోకుండా వేసుకొనే మదతగుడ్డ. **జమటపొయ్యి** రూ.చూ. జంటపొయ్యి. వి. రెండు పొయ్యిల్ని ఒకటిగా అతికించి చేసిన పొయ్యి. **జమటరివేణి** రూ.చూ. జంటరి వేణి. వి. పెళ్ళికి వాడే రంగులు పూసిన అరివేణి కుండలు.

జమయ్యతు రూ.చూ. జమొయ్యతు. వి. ధనం, సముదాయం.

జమరు వి. చమురు, నెయ్యి. ద.హిం.భా.సంపు. 5.భా.సం. 96.

జమల రూ.చూ. జమిలి. వి. జంట, జమిడి.

జమలి రూ.చూ. జమిలి. విణ. జంటయైన, ఇమ్మడియైన. వి. **1.** పెట్టింపుదూరం ; **2.** రెండు, జముడుక ; **3.** రెండు పోగులు పురిపెట్టిన దారం.

జమలిగాలి వి.బ.వ. ప్రాణాపాన వాయువులు. పి.శకు. 2.114. **జమలి చంపులు చంపు** స.క్రి. జంట చావులుగా చంపు. రామా. 8.165. **జమలించు** రూ.చూ. జమిలించు. స.క్రి. రెట్టించు, ద్విగుణీకరించు. అ.క్రి. **1.** రెట్టింపగు, ద్విగుణమగు ; **2.** అతళయించు. **జమలిమండెగ** వి. చపాతి, పొరలపూరి. శృం.నై. 6.120. **జమలిముక్కాలి** రూ.చూ. జమిలిముక్కాలి. వి. షట్పదం, తుమ్మెద. రసిక. 394. **జమళ్ళఊచ** వి. దసలి దారం వడికేటప్పుడు, పెద్ద కండె చుట్టడానికి రాట్నం కుదురుకు పెట్టే దొప్పువుల్ల. **జమళ్ళఊడితె** వి. దసలి పడుగు సరిచెయ్యటానికి ఆరు బయట నిలబెట్టిన కొయ్యపనిముట్టు. **జమళ్ళకండె** వి. రెండేసి పోగులు కలిపి చుట్టిన పేకదారం. **జమళ్ళతాడు** వి. దసలి పడుగు సరిచెయ్యటానికి నిలబెట్టే ఊడ్డెదగ్గరి బొంగును, సర్వటి గుంజల అడ్డకట్టను కలిపిన తాడు. **జమళ్ళపొగడ** వి. రెండేసి పోగులు కలిపి అచ్చతికే పట్టు పడుగు. **జమళ్ళబొంగు** వి. దసలి (పట్టు) పడుగు సరి చెయ్యటానికి పడుగు కొనలో దూర్చే కర్ర.

జమలిక రూ.చూ. జమళిగ. వి. చర్మవాద్య విశేషం.

జమలు రూ.చూ. జమిలి. విణ. జంటఐన. యయా. 5.12.

జమళ రూ.చూ. జమిలి. విణ. జంటయిన. వి. **1.** రెట్టింప ;

2. జంట.

జమళి రూ.చూ. జమిలి. విణ. జంట అయిన, ఇబ్బడి అయిన. పరమ. 3.221 పు. వి. స్త్రీ పురుషుల జంట, కవ. ఆం.భా. 2.100.

జమళిక రూ.చూ. జమళిగ. వి. చర్మవాద్య విశేషం.

జమళిగ రూ. జమలిక, జమళిక, జమిడిక, జమిలిక. వి. చర్మవాద్య విశేషం. శుక. 2.414.

సం. యమళికా. జంట ఐనది ; ప్రా. జమలియ.

<సం. యమళికా.

జమళ్ళడూచ చూ. జమలి.

జమళ్ళడూడితె చూ. జమలి.

జమళ్ళకండె చూ. జమలి.

జమళ్ళతాడు చూ. జమలి.

జమళ్ళపాగడ చూ. జమలి.

జమళ్ళబొంగు చూ. జమలి.

జమా రూ.చూ. జమ. వి. ఆయం, రాబడి.

జమాఖర్చులు రూ. జమాఖర్చులా. వి.బ.వ. ఆయవ్యయాలు. హంన. 1.142.

హిం. జమాఖర్చ్. ఆయవ్యయములు ; ఉ. జమాఖర్చ్. ఆయవ్యయములను చూచుకొను లెక్క ; పార. జమఉఖర్చ్. ఆయవ్యయములను చూచుకొను లెక్క.

<ఉ. జమాఖర్చ్.

జమాను రూ.చూ. జవాను. వి. **1.** బంట్రోతు ; **2.** పొడగరి.

జమాబంది రూ.చూ. జమాబందీ. వి. పన్ను ఏర్పాటు చేయటం.

జమాబందీ రూ. జమాబంది. వి. పన్ను ఏర్పాటు చేయటం. రంగా.చ. 2.9.

హిం. జమాబంబీ. ఆసాముల భూమి పన్నులు రాసి కరణం దగ్గరుండే కాగితం ; ఉ. జమాబన్దీ. పద్దు ఏర్పాటు చేయటం, ఆసాముల భూమి పన్నులు రాసి కరణం దగ్గరుండే కాగితం ; పార. జమాబన్దీ. జిల్లాలో కల భూముల గృహముల చూసే లెక్క, పన్ను ఏర్పాటు చేయటం.

<ఉ. జమాబన్దీ.

జమాదారి వి. సైన్యాధిపత్యం.

హిం. జమాదార్. నాయకుడు, సేనాని ; జమాదారీ. సైన్యాధిపత్యం, నాయకత్వం ; ఉ. జమ్అదార్. సైన్యాధ్యక్షుడు ; జమ్అదారీ, జమాదారీ. సైన్యాధిపత్యం ; పార. జమ్అదార్. సైన్యాధ్యక్షుడు, నాయకుడు ; జమ్అదారీ. నాయకత్వం, సైన్యాధిపత్యం.

<ఉ. జమాదారీ.

జమాదారు వి. నరదారు. పద్మ.యు. 31.

ఉ. జమాదార్. సర్దారు ; పార. జమాదార్. సర్దారు, సైన్యాధిపతి.

<ఉ. జమాదార్.

జమాదారుడు వి. సిపాయిల్లో పెద్ద.

హిం.ఉ. జమాదార్. సర్దారు.

జమాయించు[1] వి. ఆడంబరంగాఉండు, సరిచేయు. అమర్చు, అలంకరించు, బెరుకు లేకుండా.

జమాయించు[2] స.క్రి. **1.** కొయ్య సాధనాలతో మెల్లగా కొట్టు ; **2.** పేర్చు, ఒకదానిపై ఒకటి క్రమంలో నిలుపు ; **3.** దిమ్మిసతో కొట్టు ; **4.** రెంటిని కలుపు, జోడించు.

జమాలుసాని వి. మహమ్మదీయుల ఆరవ నెల. ద.హిం.శా. సంవ. 10. కా.సం. 754. క్రీ.శ. 1602.

జమి రూ.చూ. జమ్మి. వి. శమీవృక్షం. ద్వి.భార. 2.42 పు.

జమికిచ్చు అ.క్రి. నాని మెత్తబడు, జవికిచ్చు.

జమిటికొమ్మె వి. రెండు కొయ్యలుగల కొమర.

జమిటిజంగ వి. రెండు కొయ్యలలో నిలిపిన గుజ్జు.

జమిటు విణ. రెండేసి.

జమిడరివేణి చూ. జమిడి.

జమిడి రూ.చూ. జమిలి. విణ. జంటఅయిన, ఇబ్బడిఅయిన. వి. రెండు పోగులు పెట్టిన దారం, జమిలిదారం. సాంబ. మాన. 29.

జమిడరివేణి వి. పెళ్ళికి వాడే రంగులు పూసిన అరివేది కుండలు. **జమిడించు** రూ. జమిలించు. స.క్రి. **1.** జమకట్టు ; **2.** జోడించు. **జమిడిపీచోపు** వి. వింజామర, కుంచె.

జమిడిక రూ.చూ. జమళిగ. వి. చర్మవాద్య విశేషం. హంన. 3.29.

జమియ్యతు రూ.చూ. జమాయ్యతు. వి. **1.** ధనం ; **2.** సమూహం.

జమిలి రూ. జమల, జమలి, జములు, జమళ, జమళి, జమిడి, జములు, జవళి, జవిలి, జవిళి. విణ జంటయయిన. హరి. హ. 5.243. వి. **1.** పెట్టింపు (దూరం). శ్రీరం.చా. 1.109 ; **2.** స్త్రీ పురుషుల జంట, కవ.

సం. యమల-. జంట ; ప్రా. జమళ-. జోడు, యుగళం, తుల్యం ; అమా. జమలం. యుగ్మం ; పా. యమల. జత ; అప. జవలా. సమీపం ;

క. జమళ, జవళ, జవళి. జంట ; మ. జవిళి, జెవిళి. గుడ్డ ; గోం. యేమాల్. కవలలు ; కుఇ. జోలవి. కాడి.

<ప్రా. జమళ.

జమిలికటారి వి. రెండు అంచులున్న కత్తి. **జమిలిచంపులుచంపు** స.క్రి. జంట చావులుగా చంపు. **జమిలించు** రూ. జమలించు, జమిడించు. స.క్రి. రెట్టించు, ద్విగుణీకరించు. అ.క్రి. **1.** రెట్టింపగు, ద్విగుణమగు ; **2.** అతిశయించు. స.క్రి. జమకట్టు. **జమిలితల్లులబిడ్డ** వి. గణపతి. వ్యు. ఇద్దరి తల్లుల (గంగాపార్వతుల) కుమారుడు. **జమిలిదుప్పటి** వి. నేతలో నిలువుకు, అడ్డానికి రెండేసి పోగులు కాప్పున పెట్టినేసిన దుప్పటి. **జమిలిధోతి** వి. రెండేసి పోగులు పెట్టి నేసిన పంచె. **జమిలినాల్కలతొడవులసామి** వి. నాగభూషణుడు, శివుడు. అచ్చ.కా.యు. 4.60. **జమిలినూలు** వి. రెండు పోగులుకలిపి పురిపెట్టిన నూలు. **జమిలిముక్కాలి** రూ. జమలి ముక్కాలి. వి. షట్పదం, తుమ్మెద. నీలా. 2.25. **జమిలిముక్కాలినారి** వి. మన్మథుడు. **జమిలిముక్కాలివిలుకాడు** వి. మన్మథుడు. **జమిలిముత్తల** వి. కుమరస్వామి. వ్యు. ఆరు తలలు కలవాడు. **జమిలివేల్పు** వి. హరిహరమూర్తి.

జమిలిక రూ.చూ. జమళిగ. వి. చర్మ వాద్యవిశేషం.

జమీ రూ.చూ. జమీను. వి. భూమి. పద్మ. యు. 64 ; లంకా. 1.38.

జమీదారు రూ.చూ. జమీందారు. వి. భూస్వామి.

జమీద్దారు రూ.చూ. జమీందారు. వి. భూస్వామి.

జమీను రూ. జమీ. వి. భూమి.

హిం. జమీన్. నేల, భూమి ; మరా. జమీన్. నేల ; ఉ. జమీం. భూమి, చిన్న దేశభాగం ; పార. జమీన్. భూమి, పొలం, నేల.

<ఉ. జమీన్.

జమీనుదారు రూ.చూ. జమీందారు. వి. భూస్వామి.

జమీందారి రూ.చూ. జమీందారీ. వి. జమీందారు కిందఉండే భూమి.

జమీందారీ రూ. జమీందారి. వి. 1. శాశ్వతకర నిర్ణయం చేసేవిధానం; 2. జమీందారు కిందఉండే భూమి.

హిం. జమీన్‌దారీ. జమీందారు యొక్క హక్కు ; మరా. జమీన్‌దారీ. జమీందారుకింద నున్న ప్రాంతం ; ఉ. జమీన్‌దారీ. సంవత్సరానికి ఒకే పర్యాయం కప్పంకట్టే విధానం ; పార. జమీన్‌దారీ. జమీందారు ఆధిపత్యంకింద ఉన్న ప్రదేశం.

<ఉ. జమీన్‌దారీ.

జమీందారు రూ. జమీదారు, జమీద్దారు, జమీనుదారు, జమీందారుడు, జమీన్‌దారు. వి. రాజుకు పన్నుకట్టే అధికారి, భూస్వామి. రంగా.చ. 1.151.

హిం. జమీన్‌దార్. భూస్వామి ; మరా. జమీన్‌దార్ ; ఉ. జమీన్‌దార్ ; పార. జమీదార్, జమీన్‌దార్. మొగలు సామ్రాజ్యకాలంలో భారత వర్షమున పన్నులు వసూలు చేయటానికేర్పడిన ఉద్యోగి.

<ఉ. జమీన్‌దార్.

జమీందారుడు రూ.చూ. జమీందారు. వి. భూస్వామి.

జమీయ్యతు రూ. జమయ్యతు, జమియ్యతు. వి. 1. సముదాయం; 2. ధనం.

మరా. జమియత్, జమేతు. సమీకరణం ; ఉ. జమ్‌ఈయత్. ధనం, యూదం, సమూహం ; పార. జమ్‌ఈయత్. సంకలనం, సముదాయం.

<ఉ. జమ్‌ఈయత్.

జము రూ.చూ. జమ. వి. ఆదాయంకింద వచ్చిన సొమ్ము.

జముకాణము రూ. జంఖానా, జముకానము, జముకాళము, జముఖాణంబు, జముఖానా, జంబుకాణము, జంబుఖాణా, జంబుఖానము, జంబుఖాను, జమ్ముఖాణము. జమ్ముఖాన, జమ్ముఖాను, జమ్ముఖాళము. వి. ముతక నూలుతో నేసి కూర్చాడానికి కింద పరిచే ఆస్తరణ విశేషం, తివాసి. మను. 5.40.

పో.చూ. సం. యమళా-. జంట ; హిం. జమ్‌ఖానా. తివాసి ; మరా. జమ్‌ఖాణ ; ఉ. జమ్‌ఖానా ; పార. జమఖానహ్.

<ఉ. జమ్‌ఖానా.

జముకానము రూ.చూ. జముకాణము. వి. తివాసి, కంబళం, రంగు రంగుల నూలు పట్టెలుగల ఆస్తరణం.

జముకాళము రూ.చూ. జముకాణము. వి. తివాసి, కంబళం, రంగురంగుల నూలి పట్టెలుగల ఆస్తరణం· ప్రబంధ. 3.

జముఖాణంబు రూ.చూ. జముకాణము. వి. తివాసి, కంబళం, రంగు రంగుల నూలి పట్టెలు గల ఆస్తరణం.

జముఖానా రూ.చూ. జముకాణము. వి. లావుపాటి నూలుతో నేసిన ఒక రకం దుప్పటి.

జముగూడు చూ. జముడు.

జముజాలి రూ.చూ. జముదాడి. వి. 1. యముని చాడి ; 2. బాకు.

జముడు వి. కంచెగా ఉపయోగపడే ఒకరకం మొక్క (Euphorbia tirucalli).

జముడుక వి. పంబాల వానిపంబ అనే వాద్యం, జమిలిక.

జముడు రూ. జమున్టు. వి. యముడు. భార. ఆది. 6.196.

సం. యమ-. యముడు; ప్రా. జియ-; పా. యమ-; క. జియ. జవ ; త. ఇయమన్, ఎమన్ ; మిమన్.

<ప్రా. జమ-.

జముగూడు (-కూడు) అ.క్రి. చచ్చు. ఉ. హరి. 1.46.

జముతండ్రి వి. సూర్యుడు. వ్యు. యముని తండ్రి. **జముదెస** వి. దక్షిణదిక్కు. కాళ. 1.63. వ్యు. యముడుండేదిక్కు. **జమునయ్య** వి. సూర్యుడు. ఆం. భా. 1.81. వ్యు. యముని తండ్రి. **జమునించెర్చు (చేర్చు)** స.క్రి. చంపు. శకా. 5.25. **జమునితెంకికిబనుచు (-పనుచు)** స.క్రి. చంపు. అచ్చరా. యు. 485. **జమునిల్లుచొచ్చు** రూ.చూ. జమునిల్లు సొచ్చు. అ.క్రి. చచ్చు, మరణించు. **జమునిల్లు సొచ్చు (-చొచ్చు)** రూ. జమునిల్లుచొచ్చు. అ.క్రి. చచ్చు, మరణించు. భార. విరా. 2.204. **జమునిపోలికేగు** అ.క్రి. చచ్చు. అచ్చ. రా. సుందర. 1.16. **జమునెక్కిరింత** వి. దున్నపోతు, మహిషం. ఆం. నా. సం. తిర్య. 10. వ్యు. యముని వాహనం. **జమువగతుడు** వి. యమశత్రువు, శివుడు. ఆం.భా. 1.37. **జమువట్టి** వి. ధర్మరాజు. వ్యు. యముని కుమారుడు. **జమువీటికతిథులజేయు (-చేయు)** స.క్రి. చంపు. ఉ రా. 3.16.

జముతండ్రి చూ. జముడు.

జముదళము రూ.చూ. జముదాడి. వి. పొడుగు పిడిగల కటారి, బాకు. కవి రా. 2.81.

జముదాడి రూ. జంజాడి, జంజాలి, జంజాళి, జముజాలి, జముదళము, జముదాళి, జమ్ముదాడి, జమ్ముదాళి. వి. 1. యమునిధాటి. రామాభ్యు. 2.24 ; 2. నిడుపైన పిడిగల కటారి, బాకు. ఆం. భా. 2.217.

నం. యమధాటీ, యమధాటి- ; ప్రా. జియహాడి, జియధాడి ; హిం. జంధర్.

త. సముధాడు.

<ప్రా. జమదాడి.

జముదానినేత వి. ఒకరకం డిజైనునేత.

జముదానిపుల్ల వి. జముదాని నేతలో డిజైన్లు వెయ్యటానికి వాడే రంగు దారాలు చుట్టిన చిన్నపుల్ల.

జముదాళి రూ.చూ. జముదాడి. వి. నిడుపైన పిడిగల కటారి, బాకు. రాజవా. 3.67, దశా. 7.240.

జముదెన చూ. జముఁడు.

జమున[1] వి. యమునా నది. సీలా. 1.81.

సం. యమునా ; ప్రా. జిఉణా, ఒఉణ, జియుణా ; శౌ. జియుణా ; అమా. జియుణా ; అప. జిఉణా, జియుణ, జిప్రణ.

క. జిగునె, జియునె ; త. ఎయునె.

<ప్రా. జముణా.

జమునగొంగ వి. బలరాముడు. సాంబ. దేవ. 15. వ్య. యమునా శత్రువు. జమునతోడు వి. యముడు. సాంబ. దేవ. 12. జమునతోఁబుట్టు చూ. జమున తోఁబుట్టువ. వి. యముడు, యమునాభ్రాత. జమునతోఁబుట్టువు రూ.చూ. జమునతోఁబుట్టు. వి. యముడు. జమునసైదోడు వి. యముడు. ఆం. నా. సం. దేవ. 19. వ్య. యమునభ్రాత.

జమున[2] పి. ఒకరకం గోధుమ రంగు.

జమునయ్య చూ. జముఁడు.

జమునింజేర్చు చూ. జముఁడు.

జమునితెరికికిఁబనుచు చూ. జముఁడు.

జమునిప్రోలికేఁగు చూ. జముఁడు.

జమునిల్లుచొచ్చు చూ. జముఁడు.

జమునిళ్లుసొచ్చు చూ. జముఁడు.

జమునెక్కిరింత చూ. జముఁడు.

జమున్న రూ.చూ. జముఁడు. వి. యనుడు, చంపేవాడు. ముదివేడు శిలాశాసనం. క్రీ.శ. 825.

జమువగతుఁడు చూ. జముఁడు.

జమువట్టి చూ. జముఁడు.

జములతుకు చూ. జములు.

జములపాయ్య చూ. జములు.

జములరివేణి చూ. జములు.

జములు రూ.చూ. జమిలి. విణ. రెండేసి.

జములతుకు న.క్రి. సరి చేసిన పడుగులో రెండు పోగులు ఒక బద్దె పోగుకు కలిపి అచ్చుతకటం. <జములు + అతుకు. జములపాయ్య వి. రెండు పొయ్యల్ని ఒకటిగా అతికించి నట్లు చేసిన పొయ్యి. జములరివేణి రూ. జవులవిరేణి. వి. పెళ్ళికి వాడేరంగులు పూసిన అరివేణి కుండలు. జములుకుంచె వి. నరిచేసేటప్పుడు పడుగు ఆరుబదునులో ఉంచగా నందు నందుకూ ఆవుతూ దువ్వేకుంచె. జములుకుర్చీమట్టు వి. రెండుగద్దెలను అతికి తయారు చేసినరాతి స్తంభపుమట్టు. జములుకొను న.క్రి. జంటగా కలియు. జములుగుజ్జు వి. రెండు కొయ్యలతో నిలిపిన గుజ్జు. జములుచేయు న.క్రి. జోడించు, రెంటిని కలుపు. జములునేత వి. నిలువ అడ్డం రెండేసి పోగులు చొప్పున పెట్టినేసిన నేత. జములుపొయ్యి వి. రెండుపొయ్యల్ని ఒకటిగా అతికించినట్లు చేసినపొయ్యి. జములుపోగు వి. రెండుపోగులు కలిపి ఒకటిగా పురిపెట్టిన పోగు. జములుస్తంభం వి. ఒకేమట్టు మీద నిలిపిన రెండురాతి కూటాలతో తయారైన రాతి స్తంభం. జముళ్ళపడుగు వి. రెండు పోగులు కలిపి పురిపెట్టిన పడుగుదారం. జముళ్ళు వి. రెండేసి పోగులు కలిపి పురిపెట్టిన నూలు. జముళ్ళపడుగు రెండేసి పోగులు కలిపి పురిపెట్టిన పడుగుదారం.

జమేదారు రూ.చూ. జమిందారు. వి. రాజుకు పన్నుకట్టే అధికారి.

జముళ్ళపడుగు చూ. జములు.

జముళ్ళు చూ. జములు.

జముళ్ళపడుగు చూ. జములు.

జమువీటికతిథులఁజేయు చూ. జముఁడు.

జంప వి. ముత్యాలు మొ. వాటి కుచ్చు, జాలరు.

జంపఖానా చూ. జముకాణము. వి. తివాసీలాగా పనికివచ్చే మందపాటి గుడ్డ.

జంపతి వి. పెళ్ళికూతురు గృహప్రవేశం చేయటం.

జంపనార వి. విశాఖపట్నం, కడప, సేలం మొ. ప్రదేశాల్లో ముఖ్యంగా తోటల్లో పెంచబడే అందమైన పూలుపూసే ఒకరకం మొక్క (Hibiscus collinus).

జంపము వి. అంకవన్నె తగిలించే దారం మొదలైనది. రసిక. 1.85.

జంపర రూ.చూ. జంపరు. వి. ఇనపచువ్వ.

జంపరసుత్తి వి. చిన్నసైజు నుత్తె.

జంపరి రూ.చూ. జంపరు. వి. ఇనపచువ్వ.

జంపరు రూ. జంపర, జంపరి, జంబరు. వి. నుమారు మూరెడు పొడవుండే ఇనపచువ్వ.

ఇం. *Jumper*. రంధ్రాన్ని చేయటానికి ఉపయోగించే ఇనప సాధనం.

<ఇం. Jumper.

జంపరుకమ్మి వి. నుమారు మూరెడు పొడవుండే ఇనపచువ్వ.

జంపాడు చూ. జంపు[7].

జంపారు[1] చూ. జంపు[7].

జంపారు[2] చూ. జంపు[2].

జంపాల[1] వి. ఉయ్యాల. సారంగ. 1.48.

సం. జిహ్మాన-. సుఖాసనం ; ప్రా. జింపాణ-. వాహన విశేషం, పల్లకీ, శవవాహనం.

<ప్రా. జంపాణ-.

జంపాలలూఁగు అ.క్రి. ఉయ్యాలలూగు, ఊగు. చిత్రభా. 5.104, భక. 3.30.

జంపాల[2] వి. పొడుగాటికామగల ఒకరకం పార.

జంపాలు[1] వి. జోలపాట.

జంపాలు[2] వి.బ.వ. తీగ ఉయ్యాలలు.

జంపు[1] వి. వ్యర్థ ప్రసంగం. విజయ. 2.189.

సం. జల్ప-. మాట్లాడటం ; ప్రా. జింప-. కథనం ; జింపణం, జల్పనం, జింపయ. భాషకుడు; అప. జింప.

<ప్రా. జంప-.

జంపుచెల్లు వి. మాటసాగు.

జంపు[2] వి. **1.** ఆలస్యం, విలంబం, జాగు. చంద్రాంగ. 5.152 ; **2.** తూగు, నిద్రమత్తు. విణ. ఆలస్యం చేసే స్వభావం కల, విలంబకారి అయిన. విజయ. 1.102.

జంపారు[2] అ.క్రి. జాగగు. జంపునడపు అ.క్రి. జాగు

చేయు, ఆలసించు.

జంపు[3] వి. **1.** సముదాయం, సమూహం. హర. 2.15; **2.** (ముత్యాలు మొ. వాటి) జల్లి, జాలరు. శృం.సై. 7.44.

జంపులు వి.బ.వ. చెంపసరులు, చెంపకల్లీలు.

జంపు[4] వి. భానసం, ఆజ్ఞ. చంపూ. దా. 2.24.

జంపు[5] విణ. స్నిగ్ధం, నున్నని. కలు. శ. 27.

జంపు[6] వి. **1.** నిడువు, నిడివి, దానికొలత; **2.** శాల్తీలను గోడలో బిగించటానికి చిమ్ములకు బదులుగా వాడే ఇనప బద్దీ; **3.** ఇంటి నడికొప్పున మోసే కర్ర; **4.** నేతలో నిలువు పొడుగు.

జంపుగుంటక వి. గొర్రుతో విత్తిన చాళ్ళు పూడ్చే పెద్ద పలుగు. **జంపుజాడి** వి. నిలువుజాడి, ఊరగాయ పెట్టడానికి నిలువుగా చేసిన మట్టి పాత్ర. **జంపురాయి** వి. రాతి దిమ్మల కట్టుబడిలో పనికివచ్చేరాయి.

జంపు[7] వి. దూది ఏకేటప్పుడు కమాను నరం కిందికి పైకి ఊగిసలాడటం.

జంపాడు అ.క్రి. జవ్వాడు, ఊగు. ద్వి. పరమ. 6.458 **ప.** 4 పం. **జంపాడు**[1] అ.క్రి. ఊగు. భాగ. 8.267.

జంపె వి. సంగీతతాళభేదం, 10 మాత్రలుకాలంగల తాళం. కాశీ. 4.296.

సం. ఝంపా. గంతు. దాటు.

క. జంపె; తు. జంపెతాళ; త. చంపై; మ. చంప; ద్రా. జుప్పింగ్.

జంపెరేకు వి. ఒకచందం.

జంబ వి. తెల్లటిపూలు, ఎరుపునీలం కల్సినరంగు పళ్ళుగల చెట్టు (దీని పళ్ళు లింటారు) (Eugenia jambolana).

జంబర వి. పని, కార్యం, వ్యవహారం.

క. జంబర. పని, కార్యం, వ్యవహారం.

జంబరు రూ.చూ. జంపరు. వి. నుమారు మూరెడు పొడుగుండే ఇనపచువ్వ.

జంబాలము వి. బంధం.

సం. జంబాల-. బురద.

<సం. జంబాల- (అర్థవిపరి.).

జంబాలు చూ. దంబాలు. వి.బ.వ. డాబులు, డప్పాలు, ఎచ్చులు.

జంబి[1] వి. నల్లరేగడి నేలల్లో పొదగాపెరిగే ఒకరకం ముళ్ళచెట్టు.

జంబి[2] రూ.చూ. జమ్మి. వి. జమ్మి.

జంబు[1] రూ. జంబువు, జమ్ము[1]. వి. **1.** తృణ విశేషం హంస. 5.44; **2.** తెల్లటిపూలు, ఎరుపు, నీలం కల్సినరంగు పళ్ళుగల ఒకరకం చెట్టు (ఈ పళ్ళు తింటారు) (Eugenia jambolana).

క. తంబు, జంబు. ఒకరకం రెల్లు; త. తంబు, చంపు. ఒకరకం రెల్లు, బైపా ఎలిఫాంటినీ; చంపణి-కోరై. ఒకరకం రెల్లు.

జంబుగూడ రూ.చూ. జమ్ముగూడ. వి. జమ్ముతో అల్లిన గూడ. చంద్రభాను. 5.39.

జంబు[2] రూ. జమ్ము[2]. వి. నేరేడుచెట్టు.

సం. జంబూ-. నేరేడుచెట్టు.

<సం. జంబూ-.

జంబేలు రూ.చూ. జమ్మేలు. వి. ఔ. జంబూనది, నేరెడేరు. కాశీ. 7.201.

జంబు[3] రూ.చూ. జమ్మి. వి. శమీవృక్షం. సాంబ. స్థా. 57.

జంబు[4] వి. మాగాణిలో నీళ్ళు పెట్టింతరవాత చదును చెయ్యటానికి ఉపయోగించే పరికరం.

జంబు[5] వి. అలబద్ధం.

జంబుకాణము రూ.చూ. జముకాణము. వి. తివాసీ.

జంబుఖాణా రూ.చూ. జముకాణము. వి. ముతక నూలితోచేయబడి కూర్చోడానికి కిందపరచే ఆస్తరణ విశేషం, తివాసీ.

జంబుఖానము రూ.చూ. జముకాణము. వి. తివాసీ, ముతక నూలితో చేయబడి కూర్చోడానికి కిందపరచే ఆస్తరణ విశేషం. ఇందు. 2.36.

జంబుఖానా రూ.చూ. జముకాణము. వి. తివాసీ.

జంబుఖాను రూ.చూ. జముకాణము. వి. తివాసీ, కంబళం, రంగు రంగుల నూలు పట్టెలుగల ఆస్తరణం.

జంబుబిళ్ళ వి. పెద్ద అచ్చు బిళ్ళ.

జంబురా వి. చిన్నఫిరంగి, తుపాకి. పద్మ. యు. 272.

హిం. జంబూరా. ఫిరంగి ఏ చక్రం మీద ఎక్కిస్తారో ఆ చక్రం, ఫిరంగి; మరా. జంబూరా. ఫిరంగి; ఉ. జంబూరా. చిన్నఫిరంగి, తుపాకి; పార. జంబూర. తుపాకి.

<ఉ. జంబూరా.

జంబువు రూ.చూ. జంబు[1]. వి. తెల్లటిపూలు, ఎరుపు నీలం కల్సిన రంగు పళ్ళుగల ఒకరకం చెట్టు (Eugenia jambolana).

జంబె వి. **1.** జెముడులో ఒకరకం కంచెమొక్క (Euphorbia species); **2.** ఒకానొక కంచెమొక్క.

జంబేలు చూ. జంబు[2].

జమ్మకతారాయను(-అను) అ.క్రి. నిర్విచారంగా ఉండు.

జమ్మను అ.క్రి. ఒడలు జలదరించు, ఝల్లుమను. ధ్వన్యను.

జమ్మి రూ. జమి, జంటి[2], జంబు[3]. వి. శమీవృక్షం, వంట చెరకుగా ఉపయోగపడే ఒకరకం చెట్టు (Tamarix gallica). భార.విరా. 4.112.

సం. శమీ. జమ్మి; ప్రా. భమీ, సమి, సమీ. వృక్ష విశేషం; అమా. సమీ.

క. జంబి; త. శంబై.

<ప్రా. సమీ.

జమ్మికిపోవు అ.క్రి. దసరా పండుగనాడు శమీవర్ణానికేగు. **జమ్మిక్రిందివ్రాతలు** వి.బ.వ. ఆధార రహితాలైన రాతలు.

జమ్మిడి చూ. జముడు. వి. జెముడులో ఒకరకం (Euphorbia species).

జమ్మిని వి. అరేబియా గుట్టం.

పో. చూ. సం. యవన-. విదేశీయులు; జవన-. వేగంగాపోయేది.

జమ్ము[1] రూ.చూ. జంబు[1]. వి. లావుతుంగ, తృణవిశేషం. వృక్ష విశేషం, బురదనేలల్లో మొలిచే ఒకరకం గడ్డిమొక్క (Typha augustata). నారా. పంచ. 3.84.

జమ్ముగడ్డి వి. బురదనేలల్లో మొలచే ఒకరకం గడ్డిమొక్క.

Typha elephantina). జమ్ముగూడ రూ. జంబుగూడ. వి. వానకు తడవకుండా కలమీద వేసుకోడానికి జమ్ముతో అల్లిన గూడ. ఆము. 4.133.

జమ్ము[2] రూ.చూ. జంబు[2]. వి. నేరేడు.

జమ్మేఱు రూ. జంబేఱు. వి. జంబూనది. వసు. 2.32.

జమ్ముఖాణము రూ.చూ. జముకాణము. వి. తివాసి, కంబళం, రంగు రంగుల నూలిపట్టెలుగల ఆస్తరణం. ప్రబోధ. 4.18.

జమ్ముఖాన రూ.చూ. జముకాణము. వి. తివాసి, కంబళం, రంగురంగుల నూలిపట్టెలు కల ఆస్తరణం.

జమ్ముఖాను రూ.చూ. జముకాణము. వి. తివాసి, కంబళం, రంగు రంగుల నూలిపట్టెలుకల ఆస్తరణం.

జమ్ముఖాళము రూ.చూ. జముకాణము. వి. తివాసి, కంబళం, రంగురంగుల నూలిపట్టెలుగల ఆస్తరణం.

జమ్ముదాడి రూ.చూ. జముదాడి. వి. నిడుపైన పిడిగల కటారి. మల్లు వు. 2.71.

జమ్ముదాళి రూ.చూ. జముదాడి. వి. 1. యమునిదాడి; 2. బాకు.

జమ్మున క్రి.విణ.ద్రు. తొందరగా.

జమ్ముఱాయి వి. పానుపరాయిమీద అడ్డంగా పరచిన రాతి పలక.

జమ్ములమ్మ వి. ఒక గ్రామదేవత.

జమ్మేఱు చూ. జమ్ము[2].

జమ్ల వి. పూర్తి. ద. హిం. శా. సంపు. 6 శా. సం. 673.

జయగోడ వి. పూరిళ్ళకు ముందే కట్టే అరుగువంటి మట్టిగోడ.

సం. జయ-. జయం.

<సం. జయ-+గోడ.

జయంచు వి. అరుగు పక్కలనుండే అలచు.

సం. జయ-. జయం.

<సం. జయ-+అంచు.

జయపూరుదొండ వి. పొడుగురకందొండ.

జయమాడ వి. ఒకనాణెం, విజయచిహ్నంగా ముద్రించినది, మాడ విశేషం. ద. హిం. శా. సంపు. 6. శా. సం. 109. క్రీ.శ. 1076.

సం. జయ-.

<సం. జయ-+మాడ.

జయరేకు రూ.చూ. జయరేఖ. వి. జయపత్రిక.

జయరేఖ రూ. జయరేకు. వి. జయరేఖ, జయపత్రిక.

సం. జయలేఖా. జయపత్రం.

<సం. జయలేఖా.

జర వి. పరుజు, కత్తిపిడి.

సం. త్సరు-. కత్తిపిడి; అమా. పా. ధరు-.

జరక రూ. సరక. వి. పశువుల నెత్తురుపారే జబ్బు.

జరగించు చూ. జరగు.

జరగు రూ. జరుగు. అ.క్రి. 1. వరగు, ప్రసిద్ధమగు. భార. ఆరణ్య. 2.98; 2. కదులు, చలించు. భార. విరా. 2.15; 3. పోవు. ఉ. హరి. 1.102; 4. ఉండు. ఉ. హరి. 3.37; 5. తిరుగు, సంచరించు. ఉ.హరి. 6.128; 6. ప్రాప్తమగు, లభించు. పి.శకుం. 2.174; 7. జీవనం సాగు, నడుచు. మను. 5.9; 8. తొలగిపోవు. ఆము. 2.46; 9. ప్రవహించు. వసు. 2.11; 10. డేకు; 11. ఆగు, ఒనగూడు, సంభవించు; 12. వ్యాపించు, ప్రసరించు; 13. జారు; 14. పారిపోవు; 15. అతిక్రమించు; 16. ప్రవర్తిల్లు.

క. సరి. కదులు, వెళ్ళు, ఒకవైపుకి వెళ్ళుట లేక కదులుట, జారు, కుడి లేక ఎడమలకు వెళ్ళుట; సజీ. ఎక్కువ ఏటవాలుగా ఉన్నస్థలం; జరి. జారుట లేక పడుట, కూలిపోవుట; జరగు, జరిగు, జరుగు. జారు, జరుగు; సరకు, సరుకు. జారు, జరుగు, పక్కకు కదులు, తొలగిపోవు; జగ్గు. కిందకివంగు, లోపలికి వంగు; కొడ. జర్వ్ (జగ్డ్). జారిపడుట (జర్ట్); తు. సరకు. తొలగిపోవు; సర్కియుని, జరియుని. కిందికి పడు లేక జారు; జరి. ఎక్కువ ఏటవాలుగా ఉన్న స్థలం; జగ్గె. ముందుకు వంగుట; త. చరి. జరిగిపోవు, కిందికి జారు, గుండ్రంగా తిప్పు; దొర్లు, తొట్రుపడు, తొలగిపోవు, వదిలిపెట్టు, చేరబడు, వాలు; చరిఫ్ర. జరుగుట, గుండ్రంగా తిరుగుట; చరుక్క (చరుక్క), జారు; చరుఫ్ర (చరువి). జారిపోవు; చరువల్. ఏటవాలైన, ఏటవాలు; మ. చరియుక. జారిపోవు; చరిక్క. వంచు, జారు; చరిప్పిక్క, చరిచ్చల్, చరిఫ్ర, చర్కుక, అరిక్క. పాకు; కువి. జర్గినై. సంభవించు; కొలా. జరాగ్. జారు; మాల్తో. జర్‌కే. తటాలునపడు, జర్‌క్‌తె; పో.చూ.త. అరఫ్ర.

<మూ.ద్రా. *చార్-/*చర్.

జరగించు రూ.చూ. జరిగించు. న.క్రి. నడుపు, ప్రవర్తిల్ల జేయు. **జరగుఁబాటు(-పాటు)** రూ.చూ. జరుగుఁబాటు. వి. 1. జరుగుబడి; 2. జారుడు.

జరజర రూ.చూ. జఱజఱ. వి. ఈడ్చుధ్వని, వడి, జరజర.

జరజరనడచు అ.క్రి. తొందరగాపోవు.

జరత రూ.చూ. జరతారు, వి. పెండి మొ. వాటితో మొలాము చేసిన నూలుపోగు.

జరతా రూ.చూ. జరతారు. వి. పెండి. మొ. వానితో మొలాము చేసిన నూలిపోగు, సరిగ. హంస. 1.75.

జరతార్ రూ.చూ. జరతారు. వి. పెండి మొ. వాటితో మొలాము చేసిన నూలిపోగు, సరిగ.

జరతారు రూ. జరత, జరతా, జరతార్, జలతారీ, జలతారు, జల్తారీ, జల్తారు, జల్లారు. వి. పెండి మొ. వాటితో మొలాము చేసిన నూలిపోగు, సరిగ. హంస. 1.120.

హిం. జర్‌తార్. పెండి లేక బంగారపుపోగు; జర్తార్; ఉ. జర్‌తార్. బంగారు దారంతో నేయబడిన; పార. జరతార్. బంగారు పోగుతో చేయబడిన; జర్. బంగారం; తార్. దారం; జరతారీ. బంగారు మొలాము చేసిన నూలిపోగుతో నేసిన వస్త్రం;

క. జరతార.

< ఉ. జర్‌తార్.

జరదరక వి. అచ్చులో ఉన్న పచ్చి ఇటికకు నేలమీద సన్న సన్న రాళ్ళు, మట్టి అతికినందున ఏర్పడిన బుడిపె.

జరదా[1] వి. బంగారు రంగుగల గుర్రం. హంస. 5.38.

హిం. జర్దా. ఒకవిధమైన రంగుగల గుర్రం ; మరా. జరద. పసుపురంగుగల ; ఉ. జర్దా. పసుపు పచ్చని రంగుగల గుర్రం ; పార. జర్దా. మంచి రంగుగల గుర్రం.

< ఉ. జర్దా.

జరదా[2] వి. కళ్ళలో వేసే సుగంధద్రవ్య విశేషం.

హిం. ఉ. జర్దా. కళ్ళలో వేసే ద్రవ్య విశేషం.

< ఉ. జర్దా.

జరదాకళ్ళు వి. జరదా వేసిన కళ్ళు.

జరపు చూ. జరగు. రూ. జరుపు. స.క్రి. **1.** ఆచరించు, చేయు. రం. రా. ఉ. 71 పు. 27 పం. ; **2.** (తావళం) తప్పు. కాస్క. రా. యు. 1.631 ; **3** (కాలాదుల్ని) గడుపు, వెళ్ళబుచ్చు. హరి.పూ. 3.248 ; **4.** సాగించు, నడుపు. కాశీ. 2.72 ; **5.** ప్రసరింపజేయు, వ్యాపింపజేయు. వసు. 3.118 ; **6.** చెప్పు.

క. సరి. కదలు, వెళ్ళు, వెళ్ళు లేదా ఒకపక్కకి కదలు, ఉన్నచోటునుండి కదలు ; సజా. కడలు ; జరి. జారు లేదా పడు ; జరగు, జరిగు, జరుగు. జారు, జరుగు, క్రిందకి దొర్లు ; తు. సరకు. ఉన్నచోటునుండి వెళ్ళు, పక్కకి జరుగు ; త. చరి. జారు, కిందికి జరుగు, దొర్లించు ; మ. చరియుక. జరుగు, జారు, కిందికిదొర్లు, వంగు ; చరిచ్పల్. కిందికి ఉన్న గుడిసె, పక్కగది ; ఆరిక్క. పాములాగ పాకు ; కో. జర్వ్. జారిపడు ; కువి. జరగినై. జరుగు ; కొలా. జరాగ్. జారు ; మాల్తో. జర్ఖు. జారు. పడు ; జర్గ్‌తె. జారు, పడేట్టుచేయు.

జరపోసు రూ.చూ. జలపోసనము. వి. జలతారు, జరి, సరిగ.

జరబాజీ రూ.చూ. జరబాజు. వి. **1.** కలధౌత వస్త్రం, జరీబట్ట. హంస. 5.355 ; **2.** జరీ, సరిగ.

జరబొజు రూ. జరబాజీ, జరదాబు, జరీబాబు, జిరబాబీ. విజ. వెండి జరీతో నేసిన. రసిక. 1.61. వి. జరీబట్ట, కలధౌత వస్త్రం. ఆం.దా. 2.155.

హిం. జర్‌బాఫీ. జరీతో నేసేపని ; జర్‌బాఫ్. జరీబట్ట ; ఉ. జర్‌బాఫ్, జర్‌బాఫీ. జరీబట్ట ; పార. జర్‌బఫ్, జర్‌బాఫ్, జర్‌బాఫీ. బంగారు దారంతో నేయబడింది.

< ఉ. జర్‌దాఫ్.

జరబొబు రూ.చూ. జరబాజు. వి. వెండిజరీబట్ట. రంగా. చ. 1.158.

జరబు వి. పేలపిండి.

జరభిచెయ్వాలు వి.బ.చ. సాహసకృత్యాలు. కు.సం. 8.101.

జరమామిడి వి. జిగురునిచ్చే ఒకరకం చెట్టు (Buchanania latifolia).

జరాలు వి. ఒరనుంచి కత్తి దూయటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. కువ.చ. 4.209.

జరి రూ. జరీ. వి. **1.** వెండి బంగారాల మిలామా. విక్ర. 7.143 ; **2.** వెండి మొ. వాటితో మిలామా చేసిన నూలిపోగు. సరిగ. ద్వి. సార.చ. 1.14 పు.

హిం. జర్. బంగారం, ధనం ; మరా. జర్. బంగారం లేక వెండితో చేసిన దారం : ఉ. జర్. బంగారం, ధనం ; పార. జర్.

< ఉ. జర్.

జరిగొను అ.క్రి. చిక్కుపడు. పల్నా. 42 పు. **జరిబిళ్ళ** వి. తాళ్ళు బిగించటానికి చేనేతలో వాడే కొయ్యబిళ్ళ.

జరిగించు చూ. జరుగు.

జరిగిపోవు చూ. జరుగు.

జరిజిపంది వి. లేడిని పోలిఉండే ఒక పంది.

జరిమానా రూ.చూ. జుల్మానా. వి. జుల్మానా.

జరీ రూ.చూ. జరి. వి. వెండి, రాగి మొ. వాటితో మొలాము చేసిన నూలుపోగు, జలతారు. కటివేల్పుశతకము. 16 వెండి బంగారాల మొలాం.

జరీకట్లచీర వి. ఒకరకం డిజైనులో జరీపెట్టి నేసిన చీర. **జరీకమ్మి** వి. జరీపోగులు పెట్టి పట్టెలుగాని, డిజైన్లుగాని, పడేట్టు నేసిన కమ్మి. **జరీకొణతలి** వి. ఒకరకం రాట. **జరీగట్టికమ్మి** వి. పోగులు చిక్కగా నేసిన కమ్మి. **జరీచాప** వి. జరీపెట్టి నేసిన రెండు పంచెలు. **జరీజరాబు** వి. సరిగంచు దుస్తులు. **జరీపూలచీర** వి. జరీపోగులతో నేసిన డిజైను. **జరీపేటుచు** వి. జరీతో డిజైను నేసిన అంచు. **జరీపేటు** వి. అంచులో జరీపోగులతో నేసిన డిజైను. **జరీరాజమాలపేటు** వి. జరీపెట్టి, అంచులో నేసిన ఒకరకం డిజైను. **జరీలాక** వి. **1.** రెండు కొలకుల జరీపోగులు ; **2.** ఎనిమిది పోగులున్న జరీ, పొడుగు 24 గజాలుంటుంది. **జరీలాడె** వి. చీర కొంగులో జరీపెట్టి కమ్మినెయ్యటానికి ఉపయోగించే నాడె.

జరీన క్రి.విఙ.ద్రు. శీఘ్రంగా. ప్రబంధ. 788.

జరీబాబు రూ.చూ. జరబాజు. వి. వెండిజరీబట్ట, బంగారు బుట్ట, నాదరా, పట్టుబట్ట.

జరీబు వి. కొలత.

హిం. జరీబ్. లాఠీ ; మరా. జరీబ్. భూమిని కొలిచేది ; ఉ. జరీబ్. పొలం కొలవటానికుపయోగించే గొలుసు ; పార. జర్‌బ్ + ఈ. భూమిని కొలచేది ; అర. జరీబ్. కొలత.

< ఉ. జరీబ్.

జరీబుతోట వి. బావి నీటితో సాగుచేసే చెరుకు పొగాకు మొ. తోట.

జరీలున క్రి.విఙ.ద్రు. శీఘ్రంగా. సారంగ.1.82.

జరుకు రూ.చూ. జర్కు. విఙ. జారేస్వభావం కల.

జరుగు రూ.చూ. జరగు. అ.క్రి. **1.** ఉండు. కు.సం. 7.884 ; **2.** జారు, వీడు, ఊడు. దశకు. 10.159 ; **3.** చాగు, ప్రవర్తిల్లు, నడుచు. కాశీ. 2.71 ; **4.** (కాలాదులు) అతిక్రమించు, గతించు, కడచు. భీము. 1.31 ; **5.** వ్యాపించు, ప్రసరించు. భీమ. 5.8 ; **6.** అగు. ఒనగూడు, సంభవించు. పల్నా. 93 ; **7.** తొలగిపోవు. కళా. 6 224 ; **8.** వర్తించు, మెలగు. ఇందు. 4.40 ; **9.** డేకు.

జరిగించు రూ. జరగించు. స.క్రి. **1.** నడుపు, ప్రవర్తిల్ల చేయు. రాఘవ. 3.40 ; **2.** నెరవేర్చు ; **3.** ఉపయోగపరుచు. **జరిగిపోవు** అ.క్రి. **1.** జరుగు ; **2.** చనిపోవు **జరుగుచెక్క** వి. పెడకోలను మోసే కొయ్యచెక్క

జరుగుడాట వి. రాతి పలకలమీద నుండి కిందికి జారుతూ ఆడే ఒక ఆట. జరుగుడు వి. **1.** బాలక్రీడా విశేషం. హంస. 3.146 ; **2.** జారుడు, గళనం. ఆం.భా. 1.143 ; **3.** గారడి. జరుగుడుచెక్క వి. పెడకోలను మోసే కొయ్య చెక్క. జరుగుడుబండ వి. జీరుకు బండ, కిందికి జారుతూ ఆడుకోటానికుపయోగించే పెద్ద రాతిపలక. పార్వ. 1.52. జరుగుబడి వి. జరుగుడాటు. జరుగు(బాటు(-పాటు) రూ. జరగు(బాటు. వి. సంసార నిర్వహణానికి చాలి ఉండటం. జరుగుళ్లు వి.బ.వ. బాలక్రీడా విశేషం.

జరుగురు వి. తొందరపని, జరూరు పని.

జరుపు రూ.చూ. జరపు. స.క్రి. **1.** (కాలము) పుచ్చు. ద్వి. హరిశ్చ.పూ. 3, ఆ. 248 ; **2.** చెప్పు. రాఘవ. 3.77 ; **3.** (జపమాల) త్రిప్పు ; **4.** సాగించు, నడపు ; **5.** ఆచరించు ; 6. వ్యాపింప(జేయు. వి. నెత్తురు పారుకొనే రోగం.

జరుపుడు వి. కాలయాపనం. జరుపుడువుచ్చు (-పుచ్చు) అ.క్రి. కాలయాపనం చేయు. ద్వి. హరిశ్చ.ఉ. 1515.

జరుపురు రూ.చూ. జరూరు. వి. (జరూర్) తొందర.

జరుపురుచేయు రూ.చూ. జరూరుచేయు. స.క్రి. తొందర చేయు.

జరూరు రూ. జరువురు. విణ. అగత్యమైన, అవసరమైన. వి. తొందర.

అ. జరూరత్. ఆవశ్యకతన ; హిం. జరూర్. తప్పని సరిగా చేసేది ; మరా. జరూర్. అగత్యం ; ఉ. జరూర్, జరూరత్. ఆవశ్యకత, తప్పనిసరి ; పార. జరూర్. ఆవశ్యకత, తప్పనిసరి.

<ఉ. జరూర్.

జరూరుచేయు రూ. జరువురు చేయు. స.క్రి. తొందర చేయు.

జర్కు రూ. జరుకు. విణ. జారే స్వభావంగల. ప్రబంధ. 260.

జర్జర వి. **1.** జూటు ; **2.** కుట్ర ; **3.** వంచన.

సం. జర్జర-. ముదిసిన, శిథిలమయిన, ఖండితమయిన, ముక్కలైన.

సం. జర్జర- (అర్థవిపరి.).

జర్జు[1] వి. రీపరుబద్ద.

జర్జు[2] వి. కట్టుబడికి పనికివచ్చే రాళ్ళు సమృద్ధిగా దొరికే మందపాటి రాతిపొరల సమూహం.

జర్తి వి. జలపాతం.

జర్నలిజమ్ వి. పత్రికారచన.

ఇం. *Journalism*. పత్రికారచన.

<ఇం. Journalism.

జర్నలిస్టు వి. పత్రికారచయిత, విలేఖరి.

ఇం. *Journalist*. విలేఖరి.

<ఇం. Journalist.

జర్నాల్‌బండ వి. జర్నాల ప్రాంతం నుంచి వచ్చే చలవరాయి.

జర్నీ వి. ప్రయాణం.

ఇం. *Journey*. ప్రయాణం.

<ఇం. Journey.

జర్మన్‌ముద్దరంగు వి. ఒకరకం ఎరుపు (తొగరు) రంగు.

ఇం. *German*. జర్మనీ దేశ సంబంధమైన.

<ఇం. German + ముద్దరంగు.

జర్రా వి. కొంచెం.

హిం. జిరా. కొంచెం ; మరా. జారా. కొంచెం ; ఉ. జిరా. కించిత్తు, అల్పం ; అర. జిరా. కొంచెం, తక్కువ.

<ఉ.జరా.

జర్రెపురుగు చూ. జెట్టి. వి. అల్లం మొక్క కొమ్మలుతినే కాళ్ళ జెర్రి (Centipede).

జలజల రూ. జరజర. వి. ఈడ్చటం, జారటం మొ. వాటిలో అయ్యే ధ్వనికి అనుకరణం. సిం.ద్వా. 4.67. క్రి.విణ.ద్రు. శీఘ్రంగా. ఆం.భా. 1.65.

త. సరసర.

జలభి రూ. జెఱభి. విణ. **1.** సాహసికురాలైన, తెగువగల (స్త్రీ). కు.సం. 6.16 ; **2.** నిర్భాగ్యురాలైన, పనికిమాలిన (స్త్రీ). భాస్క.రా.ఆరణ్య. 1.140 ; **3.** పాపి అయిన, దుష్టురాలైన. భాగ. 10 పూ. 229 ; **4.** గయ్యాళి అయిన. ద్వి.హరిశ్చ.ఉ. 1103 పం. వి. అసతి, రంకుటాలు. భార.విరా. 3.16.

సం. జిరా. ముసలితనం.

క. కఱుబి.

జలభుడు వి. పాపి, దుష్టుడు. బసవ. 5.91.

క. కఱుబు.

జల్లు వి. జారటం, కత్తిదూయటం మొ. వాటిలో అయ్యే ధ్వనికి అనుకరణం.

జల్లున క్రి.విణ.ద్రు. జివ్వున, జరీలున, జిల్లున, శీఘ్రంగా. సిం.ద్వా. 7.30. క. సరక్కనె. వేగంగా ; సరసరనె. త్వరగా, ఆతురతగా ; త. చరక్క. త్వరగా, వేగంగా ; చూ. సం. సరాక్. త్వరగా, వేగంగా, తక్షణం.

జల[1] రూ.చూ. జెల. వి. కొన్నికొన్ని నియత మార్గాల వెంట పారుతూ ఉండే ప్రవాహానికి జల అని పేరు.

సం. ప్రా.పా. జల-. నీరు.

క. సెలె. ఊట, చెలమ మొ. వాటి ఉత్పత్తి స్థానం.

<సం. జల- (అర్థవిపరి.).

జల[2] వి. సర్కారు జిల్లాల్లో, దక్కను పీఠభూమిలో బహిరంగ ప్రదేశాల్లో పెరిగే చెట్టు (Salvodora indica).

జలకట్టియ రూ.చూ. జలకట్టె. వి. శ్వేన భేదం, ఒకజాతి డేగ. రసిక. 1.115.

జలకట్టె రూ. జలకట్టియ, జెలకట్టె, జెలకంటె, సెలకట్టె. వి. శ్వేనభేదం, ఒకజాతి డేగ. యయా. 1.116.

జలకమాడు చూ. జలకము.

జలకమార్చు చూ. జలకము.

జలకము రూ. జల్కము. వి. స్నానం. భార.శల్య. 2.402.

సం. జలక. నీరు, సంస్కృత జలశబ్దం పై క ప్రత్యయం ;

క. జలక. నీరు ; త. జలకం.

<సం. జలక- (అర్థవిపరి.).

జలకమాడు అ.క్రి. స్నానంచేయు. జైమిని భా. 3, పాండు. 2.4. జలకమార్చు స.క్రి. స్నానము చేయించు.

పొండు. 2.17. జలకముకాఁడు వి. స్నానం చేయించేవాడు. జలకముగావించు(-కావించు) స.క్రి. స్నానమాడించు. పండి. చ. 5.468 పు. జలకమువాఁడు విణ. స్నానం చేయించేవాడు. ద్వి.పరమ. 3.203 వ. జలకమోకకావడి వి. మోకులతో కట్టబడిన నీళ్ళకావడి.

జలకమోకకావడి చూ. జలకము.

జలగ రూ. జలుక, బల్ల, జెలగ, జెల్ల. వి. ఎరలాగ ఉండి, రక్తం పీల్చే ఒకానొక నీటి పురుగు. ధార. శాంతి. 3.393.

సం. జలూకా. జలగ.

<సం. జలూకా.

జలగగరి చూ. జలగడుగు. రూ.చూ. జలగరి. వి. లోహాదులు దొరుకుతాయనే ఆశతో మట్టిని, ఇసుకని కడిగేవాడు.

జలగడుగు రూ. జల్లకడుగు. స.క్రి. 1. పెండి, బంగారు రవలు మొ. వెదకి తీసుకోడానికి ఇసుక మొ. వాటిని నీళ్ళలో పోసి గాలించు; 2. ఉన్నలోపాల్ని వెలిపుచ్చి నిందించు; 3. పూర్తిగా నాశనం చేయు; 4. పూర్తిగా వెతుకు.

సం. జల-. నీరు.

<సం. జల- + కడుగు.

జలగడుగుబాలీ (-కడుగుబాలీ) వి. కంసాలి కుంపటిలోని బూడిదను బంగారు పొడికోసం గాలించడానికి వాడే మట్టిపాత్ర.

సం. జల-. నీరు.

జలగడుగువాఁడు విణ. బంగారం మొ. తీసికోడానికి ఇనక మొ. పదార్థాల్ని నీళ్ళతో కడిగి శోధించే ఒక జాతివాడు, మసికట్టు బంగారం కడిగేవాడు. ఆం.భా. 2.285.

సం. జల-. నీరు.

<సం. జల- + కడుగువాఁడు.

జలగంటె వి. పేటపులుగు, డేగ.

జలగరి రూ. జలగగరి. వి. మసికట్టు బంగారం కడిగేవాడు. విజ్ఞా.ఆచా. 58.

క. జలగాఱి.

జలజల రూ. జల్జల. వి. 1. రెక్కలు విదల్చటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. పండి.చ. 2.88 వ.; 2. రాలటం, తొరగటం మొ. వాటిలోఅయ్యే ధ్వనికి అనుకరణం. వరాహ. 4.170; 3. కురవటం మొ. వాటిలో అయ్యే అనుకరణం. సిం.ద్వా. 5.73; 4. ప్రవహించటం, కారటం మొ. వాటిలో అయ్యే అనుకరణం. మను. 4.12; 5. చల్లటంలో అయ్యే అనుకరణం. ద్వి.నల. 1.1174 పం.

జలజలపాటు అ.క్రి. ప్రవహించటంలో ధ్వన్యనుకరణం. జలజలరాలు అ.క్రి. రాలటంలోని ధ్వన్యనుకరణం. రాజగో. 4.47. జలజలలాడు అ.క్రి. నీరు ప్రవహించు.

జలతారీ రూ.చూ. జరతారు. వి. పెండి మొ. వాటితో మలామా చేసిన నూలుపోగు. రంగా.చ. 1.161.

జలతారు రూ.చూ. జరతారు. వి. పెండి మొ. వాటితో మలామాచేసిన నూలిపోగు. నర.శ. 13.

జలత్రైలబిందువగు అ.క్రి. నీటిలో వేసిన నూనెబొట్టు విరివిగా వ్యాపించటంపై వచ్చిన పలుకుబడి, వ్యాపించు. ఉ.హరి. 5.198.

జలదమునమ్మిచేనీరుజల్లు న.క్రి. ఎక్కడో ఉన్నదానిని నమ్మి కొని చేతిలో ఉన్నదానిని జారవిడుచు.

జలదరము రూ. జల్దరము. వి. 1. భయం. ద్వి.భాగ. 8; 2. కంపం.

జలదరించు రూ. జల్దరించు. అ.క్రి. 1. భయంచేత వణుకు. శృం.నై. 7.95; 2. అసియాడు, చలించు. కాశీ. 1.3; 3. భయపడు. దశా. 1.180. జలదరింపు రూ. జల్దరింపు. వి. భయం. ఆం.భా. 1.133.

జలదరించు చూ. జలదరము.

జలదరింపు చూ. జలదరము.

జలదారి రూ.చూ. జలారి. వి. 1. నీరుపోయే తూము. సానంద. 2.11; 2. మురికి నీటిగుంట.

జలదోషము రూ. జలదోసము. వి. పడిశం.

సం. జలదోష-. నీటిదోషం.

<సం. జలదోష- (అర్థవిపరి.).

జలదోసము రూ.చూ. జలదోషము. వి. జలుబు, రొంప, పడిసెం.

జలపరించు అ.క్రి. జలదరించు, కంపించు.

జలపూత వి. బంగారం, వెండితో చేసిన మలాం.

హిం.ఉ. జిర్. జరీ; పార. జిర్.

<ఉ. జర్ + పూత.

జలపూతబంగారు వి. అశాశ్వతం. తాళ్ల. సం. 11.3, భా. 70.

జలపోత చూ. జరపోసనము. వి. జలపోసనం, వెండి బంగారాల నీటితో చేసిన మలామా. ప్రభా. 5.57.

జలపోసనము రూ. జరపోను. వి. 1. జలపోత, వెండి బంగారాల నీటితో వేసిన పైపూత, మలామా. పండి.చ. పు. 310, హర. 5.55; 2. జలతారు. కాశీ. 6.161.

హిం.ఉ. జిర్ పోష్. బంగారు పూత; పార. జిర్ పోష్. బంగారు లేను పని.

<ఉ. జర్ పోష్.

జలబాధకలుగు అ.క్రి. మూత్ర విసర్జనా కాంక్ష కలుగు.

సం. జలబాధా. నీటిబాధ.

<సం. జలబాధా + కలుగు.

జలము వి. శుక్రం. వైజ. 2.75.

సం. జల-. నీరు.

<సం. జల- (అర్థవిపరి.).

జలరేకలు వి.బ.వ. పల్చటి మబ్బు అడ్డం వచ్చిచారలు చారలుగా కిందకిదిగే సూర్యుడి వెల్తురు.

సం. జల-. నీరు; రేఖా. గీత.

<సం. జలరేఖా + -లు.

జలసూత్రము వి. 1. ధారాయంత్రం; 2. అటూఇటూ నీరు రావటానికి బానలలోకి వదలిన తాడు.

సం. జలసూత్ర-. నీటి సంబంధియైన దారం.

<సం. జలసూత్ర- (అర్థవిపరి.).

జలాతంత్రము వి. చిల్లుల పాత్ర.

సం. జల-. నీరు.

జలారి రూ. జలదారి, జాలారి. వి. 1. నీరు పోయే తూము. క్రీడా. పీఠి. 53 వ.; 2. స్నానం చేసే చోటు.

సం. జల-. నీరు.

<సం. జల-+దారి.

జలీం వి. కాడిమానులోని రంధ్రం.

జలుక రూ.చూ. జలగ. వి. జెలగ.

జలుగు వి. పచ్చని పూలుపూసే ఒకరకం చెట్టు. పీటితో కంచె వేస్తారు. దీని కర్ర నుంచి బొగ్గు తయారు చేస్తారు (Sesbania aegyptiaca).

జలుగురు వి. జారుమాంసం.

జలుబు రూ. జలువు[1]. వి. శైత్యం. ఆం.భా. 1.80; **2.** పడిసెం. విణ. చల్లని, శీతమైన.

త. చళి, చట్కర్‌హా. పడిసెం, ముక్కులోంచి జారిన చీమిడి, కఫం (-ప్ప్-; -ట్ట్-) జలుబుచేయు; మ. చళి. చీమిడి, వీర్యం.

జలుబుకారు వి. చలికారు, వానకారు. **జలుబుచేయు** అ.క్రి. పడిసెంపట్టు. **జలుబునీళ్లువదలిపోవు** అ.క్రి. పొగరణగు.

జలువు[1] రూ.చూ. జలుబు. వి. **1.** పడిసెం; **2.** శైత్యం; విణ. చల్లని.

జలువు[2] వి. **1.** నాగలి, బండి మొ. వాటిని పన్నేటప్పుడు కాడిని నాగ మొదలుకు దగ్గరగా కట్టింది; **2.** లఘుత్వం; **3.** చనవు.

జలువుబిళ్ళ వి. నాగలి, గుంటక, గొర్రు మొ. సాధనాలు తోలేటప్పుడు నేలలోతుగా తెగటానికి వారిబెకు వేసే కొయ్యబిళ్ళ.

జలేరి వి. పానవట్టం, లింగపీఠం.

జల్కము రూ.చూ. జలకము. వి. **1** స్నానం. ర.ర.ఉ. 146 పు. 13 పం.; **2.** జలం, నీరు. యయా. 4.97.

జల్గ రూ.చూ. జలగ. వి. ఎర్రలాగ ఉండి నెత్తురు పీల్చే ఒకానొక జలచరం. పండి.చ. 1.56 పు.

జల్జల రూ.చూ. జలజల. వి. **1.** రాలటం మొ. వాటిలో అయ్యే ధ్వనికి అనుకరణం. కవిరాజ. 5.245; **2.** ప్రవహించటం, కారటం మొ. వాటిలో అయ్యే ధ్వనికి అనుకరణం; **3.** రెక్కలు విదల్చటంలో అయ్యే ధ్వనికి అనుకరణం; **4.** కురవటం మొ. వాటియందయ్యే ధ్వనికి అనుకరణం; **5.** చల్లటం మొ. వాటియందయ్యే ధ్వనికి అనుకరణం.

జల్డి రూ.చూ. జల్లెడ[1]. వి. మట్టిలో కలిసిపోయిన చెత్తాచెదారం మొ. వాటిని వేరుచేయటానికి వాడే పరికరం.

జల్ద వి. గృహప్రవేశ సమయంలో ఇచ్చే బలి.

జల్తారీ రూ.చూ. జరతారు. వి. వెండి మొ. మలామా చేసిన నూలిపోగు.

జల్తారు రూ.చూ. జరతారు. వి. వెండి మొ. వాటిలో మలమా చేసిన నూలిపోగు, బట్ట అంచులకుగాని కమ్ములకుగాని డిజైన్ల కోసంగాని పెట్టే సన్నటి మెరుపు చారం. రామలిం. శ. 33.

జల్తారుకమ్మి వి. జరీపెట్టి నేసినకమ్మి. **జల్తారుచీర** వి. జరీ ఎక్కువపెట్టి నేసిన చీర. **జల్తారుపెట్టె** వి. జరీదారం చుట్టే పనిముట్టు. **జల్తారుపేటు** వి. జరీపెట్టి నేసిన డిజైను. **జల్తారురుమాలు** వి. అంచుల్లోను కమ్ముల్లోను జరీపోగులు పెట్టి నేసిన తలపాగ. **జల్తారులడీ** వి. జరీచుట్ట.

జల్దరము రూ.చూ. జలదరము. వి. **1.** భయం; **2.** కంపం.

జల్దరించు రూ.చూ. జలదరించు. అ.క్రి. **1.** భయం చేత వణుకు; **2.** చలించు; **3.** భయపడు. **జల్దరింపు** రూ.చూ. జలదరింపు. వి. భయం.

జల్దరించు చూ. జల్దరము.

జల్దరింపు చూ. జల్దరము.

జల్దికడవ వి. జాతరల్లో నీళ్ళు మోసుకురావడానికి వాడే మట్టి కడవ.

జల్దికుండ వి. జాతర పూర్తయిన తర్వాత శక్తిని సాగనంపడానికి ఉపయోగించే మట్టిపాత్ర.

జల్దు క్రి.విణ. త్వరితం.

హిం.మరా. జల్‌ద్. శీఘ్రం, త్వరితం; ఉ. జల్‌ద్. సత్వరం; పార. జల్‌ద్, చురుకుదనం, త్వరితం; అర. జల్‌ద్, త్వరితం, శీఘ్రం.

<ఉ. జల్‌ద్.

జల్దుకొనివచ్చు అ.క్రి. తోసుకొని వచ్చు.

జల్ల రూ. జొల్ల[1]. వి. **1.** మోతబండి మీదగూడ, బండిబుట్ట; **2.** పెద్ద గంప, గుండు జల్ల; **3.** తలవెనక భాగంలో చేత్తో కొట్టటం.

జల్లకుండ వి. పెయ్యి కండ్ల కుండ. **జల్లకొమ్ము** వి. పెదల్పుగా చిన్నఓగా అందంగా ఉన్న కొమ్ము. **జల్లబండి** వి. **1.** పెద్దగంప కూర్చిన బండి; **2.** పైన కప్పులేని బండి. **జల్లబుట్టి** వి. పెంట (ఎరువు) తెచ్చుకోటానికి తీగలతో అల్లిన పెద్ద గంప.

జల్లకడుగు రూ.చూ. జలగడుగు. స.క్రి. **1.** బంగారు పనివారి కుంపటి బూడిదను ఒక గుంటకొయ్య పళ్ళెంలో పోసి, నీరు పోస్తూ నునిని తోసివేయు; **2.** ఏదైనా ఒక వస్తువును తుదముట్ట కర్చుచేయు; **3.** చీవాట్లు పెట్టు; **4.** నీళ్ళలోముంచి గాలించు; **5.** లోపాలు వెలిపుచ్చి నిందించు.

జల్లడ రూ.చూ. జల్లెడ[1]. వి. మట్టితో కలిసిపోయిన చెత్తా చెదారం మొ. వాటిని వేరుచేయటానికి వాడే పరికరం.

జల్లను అ.క్రి. భయాదులచే మనస్సు ఉలికిపడు.

జల్లరి వి. అనంతపూర్, మైసూర్, సేలం, మధుర మొ. ప్రదేశాల్లో ఎక్కువగా పెరిగే అందమైన చెట్టు (Shorea talura).

జల్లారు రూ.చూ. జరతారు. వి. జరీ. సరిగ.

జల్లి[1] వి. **1.** జాలరు. కు.సం. 8.36; **2.** వ్యర్థపదం. పండి.చ. 1.6 పు.; **3.** కొప్పుపై ఉంచుకొనే ఆభరణ విశేషం, వాలపాశ్యా విశేషం. కాశీ. 4.186; **4.** కుచ్చు, తోకకుచ్చు. ప్రభా. 2.69, నరస. 5.90; **5.** చామరం. యయా. 4.74; **6.** సవరపుమెకం, చమరీమృగం. సారంగ. 1.64; **7.** కర్ణాభరణ విశేషం. అష్టమ.క. 3.145; **8.** నవరం. శుక. 1.133.

క. జిల్లి. కుచ్చు, తోకకుచ్చు. పగిలినరాయి, లోహం; తు. చల్లి. ముక్క, కండెపెంకు; జిల్లి. పగిలినరాళ్ళు; త. సల్లి. జాలరు; చల్లి. రాయి లేదా గాజుపెంకులు,

కుండ పెంకులు, రాతిముక్కలాంటి చిన్న ముక్కలను, సున్నం కోసం వాడే చిన్న ఆలుచిప్పలు, చిన్నరాగినాణెం.

జల్లికంకి వి. గింజలకు ఆధారమైన కంకి, పెళ్ళలు వదులుగాఉన్న కంకి. **జల్లిగొంగళ్లు** వి.బ.వ. కుచ్చుకుదిబట్లు, కుచ్చుకట్టిన చిన్న గొడుగులు. **జల్లితొంగట్లు** వి. బ.వ. గొడుగులకుకట్టే కచ్చులు. కు.సం. 8.36. **జల్లితోక** వి. కుచ్చుతోక. ద్వి.పరమ. వి. 1.76 పు. 4 పం. **జల్లితోకమెకము** వి. సజ్జరపు మెకం. **జల్లిపెండెము** వి. పాదభూషా విశేషం, ఒక నగ. వాల్మీ. 3.13, ద్వ.భాగ. 10. **జల్లిముత్తెము** వి. చిన్న ముత్యం, పొడిముత్యం. **జల్లిమెకము** వి. చుమ దెమ్మృగం. ఉ.రా. 4.32, చంద్రాంగ. 2.84. **జల్లివాలుపెకము** వి. చమరీమృగం. వ్యు. కుచ్చుతోకఉన్న జంతువు. **జల్లివేరు** వి. కొన కుచ్చులాగ ఉండే వేరు.

జల్లి[2] చూ. జల్లెడ. రూ. జెల్ల[2], జెల్లి. విణ. 1. అనత్యమైన, పొంకైన. వరాహ. 9.101; 2. వ్యర్థమయిన. అప్ప. 1.151. వి. 1. అబద్ధం, పొంకు. వేమన. 1.72; 2. జల్లెడ, చాలని. ఆం.భా. 2.240; 3. చీల్లు, చాల్లడం; 4. పిట్టగోడలోని డిజైను కంత; 5. పలుచన, ఎడం ఎడంగా ఉండటం; 6. అబద్ధం; 7. ఇటుక నూలకు లయుటి మూతగా, రాతిని పేర్చి అలికినకప్పు; 8. ఇటిక బట్టీలో పొయ్యలు కట్టడానికి ఎడం వదుల్తూ పచ్చిటికలతో వేచ్చిన దిమ్మ.

త. సల్లి.

జల్లించు స.క్రి. 1. శోధించు, పరీక్షించు. భార-ప్రకాశ. 2.193; 2. సంహరించు. రాజవా. 5.4; 3. ధాన్యాదుల్ని జల్లెడలో పోసి తప్పు. అ.క్రి. 1. కారు, ప్రవించు. భాగ. 10 పూ. 178; 2. వీడు, విడివడు. ప్రబంధ. 78కి. ర. జల్లిసు. **జల్లించు**; జిల్లడి, జిల్లడె, జిలడె, జిరడె. **జల్లెడ**; త. చలి, చల్లు. **జల్లించు**; చల్లడై. **జల్లెడ**; మ. చలిక్క. **జల్లించు**; చల్లట. పెద్దజల్లెడ. **జల్లి కాడు** వి. అనత్యవంతుడు. ఆం.భా. 3.12. **జల్లిగంటె** వి. చిల్లులుగల గంప. **జల్లిగంప** వి. నందులుగల గంప. **జల్లితడక** వి. పొత నేసేటప్పుడు నాడె మగ్గంగుంటలో పడకుండా గుంతుమోవ పెట్టే వెదురుదాప. **జల్లినీడ** వి. మధ్య కుర్య వెలుగుడు పొడలుగల నీడ. **జల్లిపోయు** స.క్రి. జల్లెడపట్టు. **జల్లిమాటలు** వి.బ.వ. పొల్లుకబుర్లు, కల్లలు. **జల్లిమూకట** వి. కళ్ళ సిబ్బి, జల్లెతసిబ్బి. **జల్లిమూకుడంచు** వి. జల్లిమూకుడు పెట్టే అంకు. **జల్లిమూకుడు** రూ.చూ. జల్లిమూకుడు. వి. జల్లెడ సిబ్బి, చిల్లులపెనం. **జల్లిమూకుడు** రూ. జల్లిమూకుడు, జిల్లిమూకుడు. వి. నగంవరకు చిల్లులుగలిగి అన్నం వార్చటానికి ఉపయోగించే మూకుడు.

జల్లిం చూ. జల్లెడ. వి. జల్లెడ.

జల్లిక క్రి.విణ. ద్రు. పెల్లుగా, అధికంగా. వరాహ. 4.15 వె.

జల్లిడ రూ.చూ. జల్లెడ[1]. వి. జల్లెడ.

జల్లిడరేకుకిటికి వి. జాలీకిటికి.

జల్లిడి రూ.చూ. జల్లెడ[1]. వి. జల్లెడ.

జల్లిడిమూకుడు రూ.చూ. జల్లెడమూకుడు. వి. వగర్చాగడం వరకు రంధ్రాలుండి గంజి వార్చుకు వాడే రెండుచుట్టూ ఉండే మట్టిమూకుడు. **జల్లిడిసెక్కు (-చెక్కు)** స.క్రి. ఆము పొయ్యిలదగ్గర వరసగా మూడు గోలేలు నిలబెట్టి వాటిపై రెండు గోలేలను బోర్లించు.

జల్లిబిడ్డి వి. నీళ్ళు చేదుకోడానికి వాడే మట్టికడవ.

జల్లివేయించు స.క్రి. లెక్కలుగా కట్టు.

జల్లు[1] చూ. చల్లు. రూ. డల్లు, దల్లు. వి. 1. వర్షపుల ధార. భాగ. 2.186, పల్నా. 29; 2. ఒకసారి వడిగా కురిసి వెలిసే వాన. ఆము. 4.91; 3. వాన కురిసేటప్పుడు చెదిరిపడే నీళ్ళు. శుక. 1.187; 4. చిలకరింపు.

క. చల్లు, చల్, చెల్లు, చెల్లుకు. వెదజల్లు, కుమ్మరించు, చిందు; చల్లిను, చెల్లిను. వెదజల్లేటట్లు చేయు; తు. చల్లురి. చిలకరించు, పోయు; చెల్లాటు. జల్లడం, చిలకరించడం; త. చల్లు. నీళ్ళుజల్లు; కో. చెల్. వెదజల్లు. (ద్రవం) -వెదజల్లు; కువి. జిల్లినయిన్. వెదజల్లు; పర్జి. చల్. (వర్షం) ధారలుగా పడటం; గ. జిల్. విత్తులు చల్లడం, వెదజల్లు;

పో.చూ. సం. జల-. నీరు.

జల్లుకొను అ.క్రి. మూగు, గుంపుగాకూడు. హర. 7.38. **జల్లుగొట్టు (-కొట్టు)** అ.క్రి. వానచినుకులు పక్కవాటుగా ఇంట ప్రవేశించు. **జల్లుదున్నకం** వి. చివరిసారి దున్నటం. **జల్లుపరదా** వి. జల్లు తగలకుండా రక్షణగా కిటికీల మీద కుదించిన పలక. **జల్లులాడు** అ.క్రి. నీళ్ళు చల్లుకొంటూ ఆడు.

జల్లు[2] రూ.చూ. ఝల్లు. వి. 1. భయాదులవల్ల మనస్సు, శరీరం మొ. కంపించటంలో అయ్యే అనుకరణం. మను. 2.66; 2. ద్రవించటానికి అనుకరణం. హ.న. 4.21; 3. వికసించటానికి, వ్యాపించటానికి అనుకరణం. కవిక. 4.140; 4. రాలటంలో అయ్యే అనుకరణం. ఉ.రా. 4.93; 5. రక్తం మొ. పైకి రావటానికి అనుకరణం. దశా. 6.85.

జల్లుమను అ.క్రి. ఒక్కు జలదరించు. <**జల్లు**[2] + అను.

జల్లు[3] వి. మొక్కజొన్నకంకి నెత్తిపై వేసే పీచు.

జల్లు[4] వి. బియ్యంలేని వరిగింజలు.

జల్లుతడిక చూ. జల్లి[2]. వి. కావలసిన పదార్థంలో కలిసిపోయిన చిన్న చిన్న రాళ్ళు మొ. వాటిని వేరుచేయడానికి వాడే పరికరం.

జల్లెడ[1] రూ. జల్డి, జల్లడ, జల్లిడ, జల్లిడి. వి. 1. జల్లించే సాధన విశేషం, చాలని. మను. 4.25; 2. ఏకేటప్పుడు దూదికింద పెట్టే జల్లెడ; 3. పేటుపన్నెలో రెండు పాయలుగా విడదీసిన దారాలను అంచు పడుగులోకి వేలాడదియ్యటానికి పక్కగా ఆమర్చిన చిన్న పన్నె.

క. జరడె, జలడె, జల్లడి, జల్లడె. జల్లెడ; త. చల్లడై, సల్లెడై; మ. చల్లడ.

జల్లెడకన్ను వి. పలచగా నేసిన బట్టలో పోగుల మధ్య వచ్చిన జల్లెడ సందంత వెలితి. **జల్లెడకుఱుపు** వి. పెన్నెముక మీద లేచే పొక్కు, తూట్లుఉన్న కుఱుపు, రాచపుండు. **జల్లెడతడక** వి. కావలసిన పదార్థంలో కలసిపోయిన చిన్న చిన్న రాళ్ళు మొ. వాటిని వేరుచేసే పరికరం. **జల్లెడపాటువడు (-పడు)**

అ.క్రి. దట్టంగాపట్టు, పెరుగు. పి.శ.కు. 1.104. **జల్లెడమూకుడు** రూ. జల్లిడిమూకుడు. వి. సగభాగం వరకు రంధ్రాలుండి గంజివార్పుకు వాడే రెండంచుల్తో ఉండే మట్టి మూకుడు. **జల్లెడసిప్ప** వి. సగభాగం వరకు రంధ్రాలుండి గంజివార్పుకు వాడే రెండంచుల్తో ఉండే మట్టిమూకుడు.

జల్లెడ[2] చూ. జల్లి[1]. వి. **1.** కుచ్చు. ఉ.హరి. 2.194; **2.** చామరం. జైమిని భా. 5.29.

జల్లెడ[3] వి. ఆయుధ విశేషం. ఉ.హరి. 6.66.

జళికి వి. మల్లబంధ విశేషం. భార.విరా. 2.15.

జళికించు చూ. జళుకు.

జళిపించు చూ. జళుపు.

జళుకారు చూ. జళుకు.

జళుకు రూ. జళ్కు. వి. **1.** మెరుగు, తళుకు. పాండు. 3.87; **2.** జడుపు, భయం. ఉ.రా. 3.195, ఉ. హరిశ్చ. 3.48. విణ. భయంకల, బెదురుకల. వసు. 5.14.

జళికించు స.క్రి. అదిలించు. వైజ. 4.12. **జళుకారు** అ.క్రి. మిలమిలలాడు, మించు. **జళుకులువాఅదంచు** స.క్రి. మెరుగుపోటు వేసిదంచు. పాండు. 3.87.

జళుపు రూ. జడుపు. వి. భయం, బెదురు. నవనాథ. 2.86 పు. 13 పం.

జళిపించు స.క్రి. **1.** ఏయు. క్రీడా. 212; **2.** చిమ్ము. పి.శ.కు. 1.73; **3.** జాడించు, తిప్పు. కళా. 6.14.

జళ్కు రూ.చూ. జళుకు. వి. **1.** భయం. ఉ.రా. 6.48; **2.** మెరుగు, తళుకు. విణ. బెదురుకల.

జళ్లు వి.బ.వ. **1.** పల్కులేని గింజ; **2.** వానజడులు.

జవ వి. **1.** యంత్రభేదం. ఆం.భా. 2.293; **2.** నగలు, బల్లలు మొ. వాటి చుట్టూ ఏర్పరిచే అంచు; **3.** తనంతట తాను తిరిగే యంత్రానికి తోపలఉండే ప్రధానావయవం; **4.** రత్నాలు పొదగటానికి బంగారంతో చేసిన గూడు; **5.** మరపుగ్గం బొమ్మకు నిలువుపట్టెకు ఏటవాలుగా బిగించిన కర్ర; **6.** పలచగాఉండే రేకు; **7.** దూలానికి కప్పుకూ మధ్య అతికిన కొయ్యపలక; **8.** సన్నటి అంచు; **9.** లోతుగీత.

జవకట్టికొను స.క్రి. భద్రపరచుకొను తాళ్ల.సం. 5.140. అ.క్రి. కూడుకొను. **జవకట్టు** స.క్రి. జతపరుచు, కూర్చు. అష్ట. క. 2.9 పు. 9 పం. విణ. కూడిన, మేళవించిన. వి. అంచుకట్టు. **జవగొట్టు(-కొట్టు)** అ.క్రి. రేకుల్ని మడచి గొట్టాలు చేసినప్పుడు, కలసిపోవలసిన అంచులు ఒకదానిపై ఒకటి చేర్చినపుడు ఎత్తుకాకుండా ఒకఅంచు వేపు చప్టాచేయు. **జవతలుపు** వి. చెక్కకు జవలు బిగించి చేసిన తలుపు. **జవదాటు** స.క్రి. మేరమీరు, అతిక్రమించు, ఉల్లంఘించు. పారి. 1.94; కళా. 1.4. అ.క్రి. మీరు. ప్రభు. 3.496 పు. **జవబియ్యము** వి. ఒకరకం వడ్లు. **జవరంపం** వి. చెక్కలను కలపటంలో వాడే ఇనపసాధనం.

జవజవ వి. **1.** దుర్బల వస్తువులు కంపించటంలో అయ్యే అనుకరణం. కాశీ. 5.119; **2.** ఇంకటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. శ్రీ. రం. మా. 3.617; **3.** మాగి మెత్తనగు.

క. జివ్వగు, జొగు, జివళు, జివ్వలు. చిత్తడినేల.

జవజవమను అ.క్రి. కంపించు. చమ. 3.108. <జవజవ+అను. **జవజవలాడు** అ.క్రి. కంపించు. క్రీతా. 45. <జవజవ+-లు+ఆడు.

జవట వి. తాటి కమ్మ మొదటిభాగం, తాటిమట్ట పంగ.

జవనిక వి. తెర, తిరస్కరిణి. శృం. నై. 4.2.

సం. యవనికా, జవనికా, జవనీ. తెర; ప్రా. జవనియా.

క. జవనిక.

<సం. యవనికా. సంస్కృతంలోని జవనికా, జవనీ శబ్దాల ప్రయోగం విరళం.

జవర రూ.చూ. జవరము. విణ. **1.** లిన్నగయిన. రం. రా. బాల. 56పు. 4పం.; **2.** మృదువయిన, మెత్తనయిన; **3.** సాపయిన.

జవరచేయు స.క్రి. నరికేసేటప్పుడు పడుగుకు పెట్టిన గంజిని చేతులతో సమంగా రుద్దు. **జవరన** వి. **1.** మార్దవం; **2.** ఆర్జవం, సరళత; **3.** సాంద్రత. **జవరనేయు** స.క్రి. చక్కగానేయు. **జవర(దనము** వి. **1.** సరళత, ఆర్జవం. కళా. 2.32; **2.** మార్దవం. ప్రబంధ. 23; **3.** సాంద్రత.

జవరము రూ. జవర. విణ. తరచైన, సాంద్రమైన. నృసింహా. 2.50.

జవరు స.క్రి. పూయు.

క. సవరు. రాయు లేదా పూయు (నీళ్ళు, నూనె. మందు, రంగు లేదా బూడిదలాగ); సవరిసు. రాయటం మొ.

జవరాలు వి. యువతి, స్త్రీ. క్రీడా. 212; మను. 2.41.

సం. యౌవన-. పడుచుదనం; ప్రా. జిఱ్ఱన-.

<ప్రా. జవ్వన-+ఆలు.

జవలి రూ.చూ. జగ్గిలె. వి. అరుగు. తిన్నె.

జవలు వి.బ.వ. యవధాన్యం, బెదురు బియ్యం.

సం. యవ-. యవధాన్యం; ప్రా. జివ-.

<ప్రా. జవ-+-లు.

జవళి రూ.చూ. జమిలి. వి. **1.** అంగడి, పాంచు. 1.2; **2.** జంట. సుద. 3.164; **3.** అమ్మదగిన కొత్తవస్త్రం; **4.** రెట్టింపు. విణ. జంటవైన.

జవళియంగడి(-అంగడి) వి. బట్టలచుకాణం. **జవళివాడు** విణ. బట్టలమ్మేవాడు.

జవాజి రూ.చూ. జొవాది. వి. సంకుమదం, ఒకజాతి పిల్లివల్ల లభించే పరిమళ ద్రవ్యం. మను. 5.57.

జవాది రూ. జవాజి, జవ్వాజి, జవ్వాది, జవ్వాదు. వి. సంకుమదం, ఒక జాతి పిల్లి వల్ల లభించే పరిమళ ద్రవ్యం. ఆము. 1.61. ద. హిం. శా. సంపు. 7. శా. సం. 734. క్రీ. శ. 1228.

సం. జవాది-. సంకుమదం.

క. జవాదు; త. సవాదు.

<సం. జవాది-.

జవాదిపిల్లి రూ. జవ్వాజిపిల్లి, జవ్వాదిపిల్లి. వి. సంకువు, ఒకజాతిపిల్లి. యయా. 1.104. **జవాదివంకి** వి. మిక్కిలి అందగత్తె.

జవాను రూ. జమాను, జెవాను. వి. **1.** సేవకుడు, రాజకీయ ఉద్యోగి, బంట్రోతు; **2.** బలశాలి; **3.** పొడుగరి.

హిం. ఉ. జవాన్. తరుణుడు, యువకుడు; మరా. జవాన్. యువకుడు, శూరుడు; పార. జవాన్. తరుణుడు, యువకుడు.

<ఉ. జవాన్.

జవాబు రూ. జాబు. వి. సమాధానం. హంస. 1.233.

హిం. జవాబ్. ప్రత్యుత్తరం; మరా. జవాబ్. సమాధానం, బాధ్యత; ఉ. జవాబ్. సమాదానం, ఉత్తరం; పార. జవాబ్. ఉత్తరం, సమాధానం; అర. జవాబ్. సమాధానం.

<ఉ. జవాబ్.

జవాబుదారి వి. పూచీ, హామీ. **జవాబుదారు** వి. పూచీదారు, పూటకాపు. ఉ. పార. -దార్. కలవాడు.

<జవాబ్ + -దార్.

జవాబునవీసు వి. లేఖకుడు, వ్రాయసకాడు. నయ్యద్ అబ్బా నరీఖానుని చరిత్ర. పు. 5.

హిం. ఉ. పార. జవాబ్‌నవీస్. లేఖకుడు.

<ఉ. జవాబ్‌నవీస్.

జవారిగిత్త వి. దేశవాళీగిత్త.

హిం. ఉ. జవాహర్, జవాహిర్. రత్నం.

<ఉ. జవాహిర్ + గిత్త.

జవాసా వి. గంజాయి, ఒకరకం ముళ్ళ పొద.

హిం. జవాస్, జవాసా. ఒకరకం ముళ్ళపొద.

<హిం. జవాసా.

జవాహిరి రూ. జవాహిరీ, జావాహిరి. వి. రత్నపు సొమ్ము.

హిం.ఉ. జవాహర్, జవాహిర్. రత్నం.

<ఉ. జవాహిర్.

జవాహిరీ రూ.చూ. జవాహిరి. వి. విలువైన ఆభరణాలు.

జవిరేసలప రూ.చూ. జవురేసలప. వి. కుదం కొట్టిన తర్వాత పల్చగా, నున్నగా నర్సడానికి వాడే సలప.

జవిలి రూ.చూ. జమిలి. వి. జంట.

జవిలె రూ.చూ. జగ్గిలె. వి. తిన్నె, అరుగు.

జవిళి రూ.చూ. జమిలి. వి. జమలి, జంట.

జవిళినరుకులు వి.బ.వ. ఆందుబాటులో ఉన్న సరుకులు. పాండు. 1.2.

జవుకిచ్చు చూ. జవుకు.

జవుకించు చూ. జవుకు.

జవుకు రూ.చూ. జౌకు. అ.క్రి. **1.** సారహీనమగు, చివుకు. చంపూ రా. 3.146; **2.** మెత్తబడు, మెత్తగిల్లు; **3.** ధైర్యహీనమగు, భయపడు; **4.** కుంగు. విణ. పంకిలమైన, బురదగా ఉండే (ది), అదృఢమైన.

జవుకిచ్చు అ.క్రి. ధైర్యం సన్నగిల్లు, బలహీనమగు. **జవుకించు** రూ.చూ. జౌకించు. స.క్రి. **1.** వేలాడచేయు; **2.** మెత్తపరుచు. **జవుకునేల** వి. వానకురిస్తే దిగబడే నేల.

జవుజవ్వ రూ.చూ. జౌజవ్వ. వి. **1.** వంగటంలో అయ్యే ధ్వన్యనుకరణం; **2.** కుంగటంలో అయ్యే ధ్వనికి అనుకరణం.

జవుటి వి. కంపల్ని కోసి లాగడానికి కాసలో కత్తిని అమర్చిన పొడుగాటి కర్ర.

జవుడు వి. వడి, తొందర.

సం. జవ-. వేగం.

జవురు రూ. జౌరు. స.క్రి. **1.** కొట్టు. పేర. వి. 4.107; **2.** అధఃకరించు, తిరస్కరించు, మీరు. విజయ. 1.84; **3.** తొలగించు, పాయజేయు. రాజవా. 4.49; **4.** చెదిరిన పదార్థాల్ని పోగుచేయు; **5.** నున్నగింత నలపతో రెండో సారి పాత్రల్ని సాపుచేయు.

హిం.ఉ.పార.అర. జౌర్.

<ఉ. జౌర్.

జవురుకొను రూ. జౌరుకొను. స.క్రి. చేతులతో తీసుకొను.

జవురునేల వి. నీళ్ళు ఒడిసేనేల. **జవురేసలప** రూ. జవిరేసలప. పి. నున్న గింత నలప.

జవురేసలప చూ. జవురు.

జవులవిరేజి రూ.చూ. జములరిజేజి. వి. పెళ్ళికి వాడే రంగులు పూసిన అరివేజి కుంచలు.

జవుళి చూ.చూ. జౌళి. వి. ఒకానొక రాగం.

జవ్వ[1] వి. పడుచుది.

సం. యౌవన-. పడుచుదనం; ప్రా. జువ్వన-.

<ప్రా. జవ్వన-.

జవ్వరాండ్రు వి.బ.వ. యువతులు.

జవ్వ[2] వి. **1.** గువ్వల వేటలో కట్టుళిప; **2.** అసమర్థుడు, నుందం.

జవ్వ[3] వి. ఏటవాలు గీరల డిజైను.

జవ్వడుచు చూ. జవ్వ[2].

జవ్వనమమ్ముకొను చూ. జవ్వనము.

జవ్వనము వి. పదహారేళ్ళకు పైబడిన వయసు, యవ్వనం. నిర్వ. రా. 2.61.

సం. యౌవన-. పడుచుదనం; ప్రా. జువ్వన-.

క. జువ్వన.

<ప్రా. జవ్వన-.

జవ్వనమమ్ముకొను అ.క్రి. డబ్బుకై ప్యభిచరించు. <జవ్వనము + అమ్ముకొను. **జవ్వని** ని. యవ్వనంలో ఉన్న స్త్రీ. కు.సం. 8.124.

జవ్వని చూ. జవ్వనము.

జవ్వలు చూ. జవ్వ[2]. వి.బ.వ. **1.** చప్పటినీళ్ళు; **2.** చౌకలు.

జవ్వాజి రూ.చూ. జవాది. వి. సంకుమదం, ఒకానొక పరిమళ ద్రవ్యం. పల్నా. 17.

జవ్వాజిపిల్లి రూ.చూ. జవాదిపిల్లి. వి. సంకువు, ఒకజాతి పిల్లి. **జవ్వాజివంకి** రూ.చూ. జవ్వాదివంకి. వి. జవాది తిత్తి. ప్రబంధ. 605. **జవ్వాజివంకెలు** రూ. జవ్వాదివంకెలు. వి.బ.వ. జవాదిలాగ పరిమళించే ధాన్య విశేషం.

జవ్వాజిపిట్ట వి. పక్షివిశేషం. పల్నా. 4.

జవ్వాడు చూ. జవ్వ[2].

జవ్వాది రూ.చూ. జవాది. వి. సంకుమదం, ఒకజాతి పిల్లి వల్ల కలిగే పరిమళ ద్రవ్య విశేషం. యయా. 1.119.

జవ్వాదికొమ్ము వి. జవ్వాదితో కూడిన(మాదిగవాని) కొవ్వు

పాత్ర. శివరా. 3.64. జవ్వాదిపిల్లి రూ.చూ. జవాదిపిల్లి. వి. జవ్వాజిపిల్లి, నంకువు. జవ్వాదివంకి రూ. జవ్వాజిపంకి. వి. జవాదితిత్తి. రాజ. చ. 3.7. జవ్వాదివంకెలు రూ.చూ. జవ్వాజివంకెలు. వి.బ.వ. జవాదిలాగ పరిమళించే ధాన్య విశేషం.

జవ్వాదు రూ.చూ. జవాది. వి. పరిమళ ద్రవ్యవిశేషం, సంకు మదం.

జవ్వి వి. గుర్రంతోక కున్న వెంట్రుక.

క. జవి, జువ్వె, జుమ్మె. గుర్రం తోక కుండే వెంట్రుక.

జవ్విడి విణ. చప్పిడి, చప్పని, ఉప్పులేని.

జవ్వు[1] వి. 1. వికానం. దశా. 7.1 ; 2. తెలివి ; 3. అందం.

జవ్వు[2] వి. 1. కంపించటంలో అయ్యే అనుకరణం. కవిరా. 5.245 ; 2. కుంగటం మొ. వాటిలో అయ్యే అనుకరణం ; 3. దుర్మదజలం.

జవ్వడుచు అ.క్రి. జవ్వుమని చలించు. <జవ్వు[2]+అడుచు. జవ్వాడు అ.క్రి. 1. ఊగాడు. భాగ. 10 పూ. 289 ; 2. కంపించు, వణుకు, చలించు. భక. 1.363 ; 3. తొలగు, చెదురు. కృ. శకుం. 2.57. <జవ్వు[2]+ఆడు.

జవ్వుజవ్వు వి. వంగటంలో అయ్యే మోత.

జహగీరు రూ.చూ. జాగీరు. వి. ప్రభువు సమ్మానంగా ఇచ్చిన భూమి.

జహనారా వి. గీరలు పడేట్టు నేసిన ఒకరకం అంచు.

జహరిపత్తి వి. దేశవాళిపత్తి.

హిం. ఉ. జవాహర్, జవాహిర్. రత్నం.

<ఉ. జవాహిర్+పత్తి.

జా రూ.చూ. జే. వి. లోకాతీతమైన పనులు చేసేటప్పుడు జయమనే అర్థంలో పలికే మాట.

జాగంట రూ.చూ. జేగంట. వి. పెద్దగంట, గుండ్రని కంచుతేకుమీద గట్టిపిడివంటి కట్టె తునకతో వాయించే వాద్యవిశేషం. జాపరమేశ్వరాయను న.క్రి. (లోకాతీతమైన పనులు చేసేటప్పుడు) జయపరమేశ్వరా అని పలుకు. భీమ. 6.58.

జాక్[1] వి. వ్యక్తిని సూచించే శబ్దం.

ఇం. *Jack*[1]. జాక్ అనే పేరుకు బదులుగా వాడుకలో ప్రసిద్ధంగా ఉన్న రూపం, సామాన్య వ్యక్తిని ఈపదం సూచిస్తుంది.

జాక్[2] న.క్రి. యంత్రంతో పైకెత్తు, చేయు మొ. అనుబంధ ధాతువులతోనే ప్రయోగం.

ఇం. *Jack*[2]. యంత్రంతో పైకెత్తు.

<ఇం. Jack[2].

జాకార్చి వి. కిటికీల మీద, గుమ్మాలమీద వేసే అర్ధ చంద్రాకారపు ఆర్చి. <ఇం. Jack[2] + ఆర్చి. జాకార్డు వి. మరమగ్గం మీద డిజైన్లు నెయ్యటానికి అమర్చిన ఒకరకం కాయ్యపనిముట్టు. <ఇం. Jack[2] + Card. జాకార్డుదండ వి. జాకార్డు అడ్డకు తగిలించిన అట్టలు. జాకార్డునేత వి. మగ్గానికి జాకార్డు అమర్చి, అంచుల్లో షవ్వలు పడేట్టునేసే నేత.

జాక్[3] వి. జాతీయతని తెలియ చేస్తూ ఓడ ముందుభాగంలో ఎగరవేసే జండా లేదా ధ్వజం.

ఇం. *Jack*[3]. ఓడ ముందుభాగంలో ఎగరేసే జండా.

<ఇం. Jack[3].

జాక్[4] వి. కాల్బంటు ధరించే చేతులు లేని అంగీ.

ఇం. *Jack*[4]. చేతులు లేని అంగీ.

<ఇం. Jack[4].

జాక్[5] వి. పనసపండు.

ఇం. *Jack*. పనసపండు.

<ఇం. Jack.

జాకర వి. (జయకరి) ఒకకొండ (గ్రామ) దేవత.

నం. జయకర-. జయాన్ని కలిగించే ; ప్రా. జఓక్కార-. వందనం.

<నం. జయకర-.

జాకార్చి చూ. జాక్[2].

జాకార్డు చూ. జాక్[2].

జాకార్డుదండ చూ. జాక్[2].

జాకార్డునేత చూ. జాక్[2].

జాకి రూ. జాకీ[2]. వి. పేకముక్కలలో ఒక దాని పేరు.

ఇం. *Jack*[1]. పేకముక్కల్లో ఒకదాని పేరు.

<ఇం. Jack[1].

జాకీ[1] వి. గుర్రప్పందాలలో వృత్తిగా స్వారీ చేసేవాడు.

ఇం. *Jockey*. స్వారీ చేసేవాడు, మోసగించు, యుక్తితో లోబరుచుకొను.

<ఇం. Jockey.

జాకీ[2] రూ.చూ. జాకి. వి. పేకముక్కల్లో ఒకదాని పేరు.

జాకెట్టు వి. స్త్రీలు ధరించే చేతులు ఉన్న ఉడుపు.

ఇం. *Jacket*. చేతులు ఉన్న ఉడుపు.

<ఇం. Jacket.

జాకెట్టుగుడ్డ రూ. జాకేట్టుగుడ్డ. వి. ఆడవాళ్ళరవికెకు సరిపడేగుడ్డ, ఆడవాళ్ళరవికె కోసం నేసినగుడ్డ. <ఇం. Jacket + గుడ్డ. జాకెట్టుముక్క రూ. జాకేటుముక్క. వి. ఒక రవికకు సరిపడే గుడ్డ. ఇం. Jacket + ముక్క.

జాకెట్‌పీసు వి. ఒకరవికెకు సరిపడే నేతగుడ్డ లేక గుడ్డ.

ఇం. *Jacket piece*. రవికెగుడ్డ.

<ఇం. Jacket piece.

జాకేటుముక్క రూ.చూ. జాకెట్టుముక్క. వి. ఒకరవికెకు సరిపడే నేతగుడ్డ.

జాకేట్టుగుడ్డ రూ.చూ. జాకెట్టుగుడ్డ. వి. ఆడవాళ్ళరవికెల కోసం నేసిన బట్ట.

జాగ రూ.చూ. జాగా[1]. వి. 1. చోటు, ప్రదేశం. అడిదము నూరన చాటువు ; 2. గొప్పది. అడిదము రామకవి చాటువు.

జాగరగట్టు రూ. జాగఱగట్టు. అ.క్రి. మేల్కొను, జాగరించు. గౌ. హరి. ద్వితీ. 1941 పం.

సం. జాగర-. నిద్రమేల్కొని ఉండటం.

<సం. జాగర- + కట్టు.

జాగరము[1] వి. జూదమాడటానికి ఉపయోగించే పాచికల మీది ముద్రా విశేషం. సిం. ద్వా. 10.87.

జాగరము[2] రూ.చూ. జాగారము. వి. మేలుకొని ఉండడం.

జాగరు రూ.చూ. జాగీరు. వి. ప్రభువు సమ్మానంగా ఇచ్చిన భూమి.

జాగలగట్టు రూ.చూ. జాగరగట్టు. అ.క్రి. మేల్కొను, జాగరించు.

జాగా[1] రూ. జాగ, జోగ, జోగా. వి. **1.** కోటు, ప్రదేశం. ద. హిం. శా. సంపు. 10. శా. సం. 759. క్రీ.శ. 1585. రంగా. చ. 2.155; **2.** గ్రామనత్తం. గ్రామస్థులు ఇళ్ళు కట్టుకోటానికి మాత్రమే ప్రభుత్వం వారు శిస్తు రద్దుచేసి వదలిన భూమి; **3.** రాళ్ళ వరసలకు మధ్యన ఉన్న స్థలం.

పం. జాగహ్, జాగా. ప్రదేశం; మరా. జిగా. స్థలం, కార్యాలయం; ఉ. జాయ్‌గాహ్. కోటు, ప్రదేశం; పార. జాయ్‌గాహ్. వాసస్థానం, కోటు, జన్మ ప్రదేశం.

<ఉ. జాయ్‌గాహ్.

జాగా[2] రూ.చూ. జగా[1]. విణ. గొప్పదైన. చంద్రాంగ. 2.37, ప్రబంధ 125 ప.

జాగారము రూ. జాగరము[2]. వి. మేలుకొని ఉండటం.

పం. జాగర-. మేల్కొని ఉండటం; ప్రా. జాగర-; పా. జాగ్గ; కా. ఝూగ్-; బెం. జాగా-; ఒ. జాగిబా-; హిం. జాగ్‌నా;

క. జాగర. మేల్కొని ఉండటం; త. జాగరమ్. మేల్కొని ఉండటం.

<ప్రా. జాగర-.

జాగి వి. సిందూరం రంగు పూలు పూసే ఒక రకం చెట్టు (Woodfordia floribunda).

జాగిడు చూ. జాగు.

జాగినకత్తెర రూ.చూ. జాగెనకత్తెర. వి. మల్లయుద్ధ సంబంధమైన పన్నెండు పదువళ్ళలో ఒకటి.

జాగినపావు వి. ఒక మల్లయుద్ధగతి భేదం.

జాగిరు రూ.చూ. జాగీరు. వి. ప్రభువు సమ్మానంగా ఇచ్చిన భూమి లేక దేశం. ద. హిం. శా. సంపు. 7. శా. సం. 790. క్రీ.శ. 1774.

జాగిలవడు చూ. జాగిలు.

జాగిలము వి. **1.** వేటకుక్క. హరిశ్చ. 2.4; **2.** కుక్క. ఆం. భా. 2.290.

క. జాయిల. కుక్క; తు. జావళ-నాయి. వేట కుక్క.

జాగిలంబులమిత్తి వి. **1.** పంది. వేంక. ఆం. 93; **2.** అడవిపంది.

జాగిలంబులమిత్తి చూ. జాగిలము.

జాగిలి చూ. జాగిలు.

జాగిలు చూ. సాగు. అ.క్రి. **1.** జాగు చేయు. ఆం. భా. 3.127; **2.** ఎరగు, మొక్కు.

క. జాగిసు. సాష్టాంగపడు.

జాగిలవడు న.క్రి. సాగిలి మొక్కు. జాగిలి న.క్రి. మొక్కు, జోహారు, నమస్కారం. <జాగిలు+-ఇ.

జాగీరు రూ. జహగీరు, జాగరు, జాగిరు, జాహగీరు. వి. **1.** నవాబులు యోధుల కిచ్చిన మాన్యం, చేసిన సహాయానికి ప్రభుత్వ మిచ్చిన గ్రామాలు, భూములు, పన్ను విధింపబడని గ్రామదానం. E.I. 16, 26. క్రీ.శ. 1686 నం.; **2.** ప్రభువు సన్మానంగా ఇచ్చిన భూమి లేక దేశం. రంగా. చ. 3.276.

హిం. జాగీర్. సర్కారు వారిచే ఇవ్వబడిన తాలుకా; పం. జాగీర్; ఉ. జాగీర్. ప్రభుత్వం వారిచే సన్మానపూర్వకంగా ఇవ్వబడిన జమిందారీ; పా. జాగీర్. ప్రభుత్వం వారిచే ఇవ్వబడిన భూఖండం.

క. జహగీరు, జాగీర్. పన్నులుగాని భూములుగాని ప్రభుత్వం ఇవ్వటం; త. జాగీర్.

<ఉ. జాగీర్.

జాగీరుదారు రూ. జాగీర్దారు, జాహీరుదారు. వి. జాగీరు కలవాడు, సర్కారు వారిచే ఇవ్వబడిన భూమికి యజమానుడు.

హిం.ఉ.పార. జాగీర్‌దార. జాగీరుకు యజమాని.

క. జహగీరుదార, జాగీరుదార. జాగీరుకు యజమాని.

<ఉ. జాగీర్‌దార్.

జాగీర్దారు రూ.చూ. జాగీరుదారు. వి. నవాబుల నుంచి కొంత భూమిని పొందినవాడు.

జాగు చూ. చాగు. వి. తడవు, జాలం, ఆలస్యం. వసు. 4.54 జంపు.

జాగిడు అ.క్రి. ఆలస్యం చేయు. ఆం.భా. 3.87.

జాగుచేయు రూ. జాగుసేయు. అ.క్రి. ఆలస్యం చేయు.

జాగుపడు అ.క్రి. జరుగు, గడచు, మెలగు, సాగు. విజయ. 1.43. **జాగుపెట్టు** అ.క్రి. ఆలస్యం చేయు. కాశీ. 2.88.

జాగుసేయు రూ.చూ. జాగుచేయు. అ.క్రి. జంపు నడుపు, ఆలసించు.

జాగెనకత్తెర రూ. జాగినకత్తెర. వి. పన్నెండు పదువళ్ళలో ఒకటి, ఒక మల్ల బంధం. ప్రబంధ. 78.

జాగ్రఫీ వి. భూగోళ శాస్త్రం.

ఇం. *Geography*. భూగోళశాస్త్రం.

<ఇం. Geography.

జాంగిన్నె వి. నీరింకిన వాగుల్లో సాగుచేసి పండించే తీగజాతి.

జాంగీర్ వి. **1.** ఒకరకం మామిడి. తెలుగుదేశంలో విరివిగా తోటల్లో పెంచే పండ్ల చెట్టు; **2.** తినే తీపి పదార్థం.

హిం.ఉ. జహాంగీర్. ప్రపంచాన్ని జయించినవాడు.

<ఉ. జహాంగీర్ (అర్థవిపరి.).

జాజపాట వి. జానపదగీతం.

జాజము రూ. జాజాము. వి. **1.** పాలికలలో పోసిన నవధాన్యాల నారు; **2.** రంగద్దిన దుప్పటి.

హిం. జాజిమ్; మరా. జాజిమ్, జాఝమ్. బొమ్మలు లేక రంగులు వేసిన కిందపరచుకొనే గుడ్డ; ఉ. జాజిమ్. కప్పిన గుడ్డ; పార. జాజిమ్.

క. జాజియ, జాజీయ. కిందపరచుకొనే గుడ్డ.

<ఉ. జాజిమ్.

జాజర[1] రూ.చూ. జజ్జర. వి. వంచన, కపటం, మోసం. లక్ష్మీవి. 4.49. విణ. చినిగిన.

జాజరకత్తియ రూ. జజ్జరకత్తె. వి. వంచకురాలు, మోసగత్తె. **జాజరకత్తె** రూ.చూ. జజ్జరకత్తె. వి. వంచకురాలు, కపటి. **జాజరకాఁడు** రూ. జజ్జరకాఁడు. వి. **1.** దొంగ. పి.శకు. 3.215 ; **2.** మోసగాడు.

జాజర[2] రూ.చూ. జాదుర. వి. పాటలో ఊతపదం.

జాజరపాట వి. జానపదగీతం.

జాజాము రూ.చూ. జాజము. వి. పాలికలలో పోసిన నవధాన్యాల నారు.

జాజాలపాలిక వి. **1.** అంకురార్పణ శరావం. అని. 3.76 ; **2.** వివాహకాలంలో నవధాన్యాలు పోసే మూకుడు. **జాజాలపాలియ** రూ.చూ. జాజాలపాలె. వి. నవధాన్యాలు పోసిన మూకుడు. **జాజాలపాలె** రూ. జాజాలపాలియ. వి. **1.** అంకురార్పణ శరావం. శివరా. 2.56 ; **2.** నవధాన్యాలు పోసిన మూకుడు. **జాజాలు** వి.బ.వ. శుభకార్యాల్లో అంకురోత్పత్తికి పాలికలలో పోసిన నవధాన్యాలు. కవిక. 4.83. <జాజాము + లు.

జాజాలపాలిక చూ. జాజాము.

జాజాలపాలియ చూ. జాజాము.

జాజాలపాలె చూ. జాజాము.

జాజాలు చూ. జాజాము.

జాజి[1] రూ.చూ. జాది. వి. సువాసన కలిగిన తెల్లని పూలు పూసే ఒక తీగ. భార.ఆను. 4.6 (Jasminum graudiflorum).

జాజిపువ్వంచు రూ. జాజిపూఅంచు, జాజిపూవంచు. వి. జాజిపువ్వు మాదిరి డిజైను నేసిన అంచు. **జాజిపువ్వు** రూ. జాటిపువ్వు. వి. జాతి పుష్పం. రం.రా.బాల. 13 వ. 12 పం. **జాజిపువ్వుబొగిడి** వి. జాజిపువ్వు మొగ్గపడేట్టు నేసిన డిజైను. **జాజిపూఅంచు** రూ.చూ. జాజిపువ్వంచు. వి. జాజిపువ్వు మాదిరి డిజైను నేసిన అంచు. **జాజిపూవంచు** రూ.చూ. జాజిపువ్వంచు. వి. జాజిపువ్వు మాదిరి డిజైను నేసిన అంచు. **జాజిరాజనములు** వి.బ.వ. ధాన్యవిశేషం. హంస. 4.128. **జాజులుప్రసాదమగు** రూ.చూ. జాదులు ప్రసాదమునగు. అ.క్రి. అత్యంతానుకూలమగు, అత్యభిలషణీయమగు.

జాజి[2] వి. ఇటికచ్చులు తయారు చెయ్యడానికి పనికి వచ్చే తేలిక కొయ్య కలిగి, తాంబూలంలో ఉపయోగించే కాయలుకాసే చెట్టు (Mystica fragrans).

జాజిఆకు వి. జాజిచెట్టు ఆకు, రంగుల అద్దకంలో వాడే ఆకు. **జాజికాయ** వి. జాజిచెట్టు నుండి సువాసన ద్రవ్యంగా వాడబడే గట్టి పెంకుగల కాయ. ద.హిం.శా.సంపు. 7. శా. నం. 734. క్రీ.శ. 1228 నం. ప్రబంధ. 640 **జాజికుసుమలు** వి.బ.వ. ఒక దినుసు వక్లు, ఒకరకం ధాన్యం. **జాజిపత్తిరి** రూ.చూ. జాపత్రి. వి. జాతిపత్రిక, జాపత్రి, వంటకాల్లో వాడే సుగంధ ద్రవ్యం. **జాజిపత్రి** రూ.చూ. జాపత్రి. వి. జాతి పత్రిక, జాపత్రి. **జాజొక్క** వి. మెత్తగా ఉడికించి ఎండించి, నోటవేసికొంటే కరిగిపోయేటట్లు చేసిన పోక. <జాజి + వక్క.

జాజు రూ.చూ. జాడు[1]. విణ. ఎఱ్ఱని. ఘటికా. 2.66. వి. **1.** రక్తవర్ణం, ఎరుపురంగు, కావిరంగు. యయా. 5.47 ; **2.** గైరికాది ధాతువు, కూజాలు, ఎఱ్ఱకుండలు, పూలతొట్లు మొ. నవి కాల్చడానికి ముందు పూసే రంగు. ఆం.భా. 2.32.

జాజుచేయు రూ. జాజుసేయు. స.క్రి. **1.** ఎఱ్ఱబడేటట్లు చేయు. రాధా. 5.254 ; **2.** నీళ్ళుచల్లి నున్నపరచు. **జాజుతెవులు** వి పైరులకు పేనుపట్టే తెగులు. **జాజుపూతలు** వి.బ.వ. ఇంటికి సున్నం వేయటానికి ముందు పేడతో అలికి సున్నం వేసి కింద, నేల మట్టానికి జానెడు ఎత్తున జాజుతో పూసే పూతలు. **జాజుపెట్టు** స.క్రి. ఇంటిగదప మొదలైన వాటికి ఎఱ్ఱముగ్గులు పెట్టు. **జాజుమట్టి** వి. ఎరుపురంగు రాయి. **జాజువాటు(-పాటు)** అ.క్రి. ఎఱ్ఱబడు. మను. 2.27. **జాజుసేయు** రూ.చూ. జాజుచేయు. స.క్రి. ఎరుపురంగు వేయు. భాను. 4.47.

జాజుర[1] రూ.చూ. జజ్జర. వి. **1.** మోసం ; **2.** జూటు.

జాజుర[2] రూ.చూ. జాదుర. వి. పాటలో ఊతపదం.

జాజురపాటలు వి.బ.వ. జానపద గీతవిశేషాలు. బహుళా. 2.13.

జాజులుప్రసాదమగు చూ. జాజి[1].

జాజొక్క చూ. జాజి[2].

జాటల వి. స్నానాల గది.

జాటి రూ. జాటియ, **జాటె**. వి. పశువుల్ని కొట్టే చేరుకోల, కొరడా. జైమిని భా. 4.77.

సం. యష్టి-. కర్ర, స్తంభం ; యష్టికా. ఊతకర్ర ; ప్రా. జట్ఠి-. కర్ర ; కుమా. జాఠా, జాఠీ, జాఠో. కర్ర ; బెం. జాఇట్(ఠ్). గానుగలోని నిడుపాటి దూలం: ఒ. జాఠి. ఆయుధంగా ఉపయోగపడే కడ్డీ ; బీ. జాఠ్. గానుగలోని నిడుపాటి దూలం : హిం. జాఠ్. చెరుకు గానుగలోని దూలం, చెరువులోని స్తంభం ; మరా. జాటీ(ఠీ). గానుగలోని నిడుపాటి దూలం.

క. చాటి. కొరడా ; త. చాట్టి, చాట్టై. కొరడాతాడు ; మ. చాట్టు. కొరడాదారం ; కో. జాట్. తాడు చివర నేయడానికి వాడే తీగలాంటి సాధనం.

<ప్రా. జట్ఠి-.

జాటియ రూ. చూ. జాటి. వి. పశువుల్ని కొట్టే చేరుకోల, కొరడా.

జాటీ వి. పొంగరపు తాడు, జాలీ.

జాటు[1] వి. పెంట్రుక.

మరా. ఝూట్, ఝూఁట్. మర్మావయవాల దగ్గరి వెంట్రుకలు (తిరస్కార సూచక శబ్దం).

<మరా. ఝూట్.

జాటు[2] వి. చిన్న సంచి.

జాటె రూ.చూ. జాటి. వి. పశువుల్ని కొట్టే చేరుకోల, కొరడా.

జాడ వి. **1.** దారి, మార్గం, తోవ. రం.రా. కిష్కిం. ; **2.** చోటు, ప్రదేశం. భాగ. 3.731 ; **3.** దిక్కు, వైపు. హర.

7.51 ; **4.** గతి, ఉపాయం. భాగ. 8.454 ; **5.** అడుగుల గుర్తు, గుర్తు. భాగ. 10 పూ. 504. ఆము. **4.53** ; **6.** వలె, రీతి, విధం, ప్రకారం, చొప్పు. భాగ. 6.236, వరాహ. 5.93 ; **7.** కష్టం, పాటు. నిష్ణు పు. 6.97 ; **8.** ప్రవర్తన, నడవడి. పట. 1.228 ; **9.** వార్త, వృత్తాంతం; **10.** సైగ ; **11.** పన్నెండంతలకు బిగించిన వుల్ల ; **12.** ఆములో పెంకులు పేర్చే తీరు ; **13.** ఆచూకీ. విణ. యుక్తమైన, యోగ్యమైన. కాశీ. 2.75.

క. జాడు, జాడె. అడుగుజాడ లేదా బండిచక్రం గుర్తు, జాడ, గుడ్డ ; త. చాజై. ఆకారం, ముఖవైఖరి, పోలిక, ఉద్దేశం, స్వభావం ; మ. చాటు. అస్పష్టమైన జాడ . కో. జార్. సైగ, చేతులతో కళ్ళతో సైగ చేయటం.

జాడకాడు వి. **1.** తోవగుర్తెరిగినవాడు. ఆం.భా. 2.189; **2.** గుర్తులు తెలిసినవాడు. ఆం.భా. 2.286. **జాడతీయు** న.క్రి. కూపీలాగు, ఆచూకీతీయు. **జాడవడు** రూ. జాడపడు. అ.క్రి. **1.** విరళమగు, తరచు లేనిదగు. భాగ. 6.260 ; **2.** పన్నెండంతెలకు బిగించిన ఈనెలమధ్య వెలితి పడు. **జాడలువడు** రూ.చూ. జాడలువడు. అ.క్రి. విరళమగు, తరచు లేనిదగు. **జాడలువడు(-పడు)** రూ. జాడలుపడు. అ.క్రి. విరళమగు, తరచులేనిదగు. హరి.పూ. 6.5. **జాడవడు(-పడు)** రూ.చూ. జాడపడు. అ.క్రి. విరళమగు, తరచులేనిదగు.

జాడా విణ. పూర్తిఅయిన, ముగిసిన, సమూలం.

సం. ధూటున- ; ప్రా. ధూడావణ-. **పూర్తిచేయటం**, భ్రష్టం చేయించటం ; హిం. ధూరా ; మరా. ధూడా. **ఖాతాలను సరిచేయటం.**

జాడాచేయు రూ. జాడాసేయు. న.క్రి. **1.** పూర్తిచేయు, ముగించు ; **2.** నాశనంచేయు, చంపు ; **3.** చెరచు. **జాడాయిపోవు** అ.క్రి. పూర్తగు, ముగియు. **జాడాసేయు(-చేయు)** రూ.చూ. జాడాచేయు. న.క్రి. **1.** ముగించు ; **2.** చెరచు ; **3.** చంపు.

జాడాకు చూ. జాడు.

జాడి రూ.చూ. ధూరీ. వి. ఊరగాయలు మొ. నిలవఉంచుకొనే ఒకరకం మట్టిపాత్ర, పింగాణీపాత్ర, కుప్పె.

జాడించితన్ను చూ. జాడించు.

జాడించివలుకు చూ. జాడించు.

జాడించు రూ. జాళించు, ధూడించు. న.క్రి. **1.** విదుల్చు, దులుపు. భాస్క.రా. ఆరణ్య. 2.118 ; **2.** ఆడించు. హరిశ్చ. 2.49 ; **3.** కొట్టు. చంద్రాంగ. 3.65 ; **4.** సోగొట్టుకొను. ప్రభు. 3.73 పు. 17 పం. ; **5.** చీవాట్లు పెట్టు ; **6.** గుడ్డలు ఉతుకు ; **7.** కోపించు ; **8.** తిట్టు.

సం. ధూటున- ; ప్రా. ధూడావణ-. **ఊడ్చటం**, తుడవటం.

క. జాడిసు. తోయు ; త. చాడు ; మ. చాటుక, చాడు.

< ప్రా. ధూడణ-.

జాడించితన్ను స.క్రి. కాలుతో తీసి తన్ను. **జాడించివలుకు** స.క్రి. చీవాట్లు పెట్టు. ప్రభు. 3.86 పు. 8 పం. **జాడింపు** వి. జాడించటం.

జాడింపు చూ. జాడించు.

జాడియ రూ.చూ. ధూరీ. వి. **1.** జలపాత్ర. యయా. 1.27 ; **2.** కమండలువు. అచ్చ.రా.యు. 412 ; **3.** కూరగాయలు మొ. వాటిని నిలవ ఉంచుకోడానికి ఉపయోగించే ఒకవిధమైన మట్టిపాత్ర.

జాడీ రూ.చూ. ధూరీ. వి. **1.** ఊరగాయలు మొ. నిలవ ఉంచటానికి ఉపయోగించే ఒకరకం మట్టిపాత్ర. అష్టమ. క. 1.45 పు. 20 పం. కుప్పె ; **2.** ధాన్యం నిలువచేసుకొనే పెద్ద బాన, ధాన్యం నిలువకు కోడిగుడ్డు ఆకారంలో ఉండే పెద్ద మట్టిపాత్ర.

జాడీలు వి.బ.వ. మొక్కలు. పెంకణాలు.

జాడు వి. **1.** క్షీణసస్యం, ఏపుగా పెరిగిన జొన్న, వరి మొ. సస్యం, కంకివెయ్యని జొన్న మొ. వాటి దంటు. పి.శకు. 1.45 ; **2.** ఇల్లు.

జాడాకు వి. కంకి వెయ్యని జొన్న మొ. వాటి దంటు, ఒకరకం పశువుల మేత. < జాడు + ఆకు. **జాడుచొప్ప** వి. సన్నని చొప్ప. **జాడుబేడ** వి. క్షీణసస్యపు కుప్ప వంటి వారు, నిరర్థకులు. పి.శకు. 1.45.

జాణ[1] వి. **1.** నేర్పరి. భార. శాంతి. 6.301 ; **2.** సమర్థుడు. హర. పీఠి. 25 ; **3.** వీటుడు. ఆము. 2.21 ; **4.** రసికుడు, రసజ్ఞుడు. నీలా. 2.31.

సం. జ్ఞాన-. **తెలియడం**, అర్థం చేసుకోవటం, విజ్ఞానం ; ప్రా. జాణ-. బోధ, జ్ఞానం ; పో.చూ.సం. చణ-. నిపుణుడు ;

క. జాణ, జాణె ; తు. జాణి, జాణె, ణాణె.

< ప్రా. జాణ-.

జాణడు వి. **1.** రసికుడు. ఉ. హరి. 5.75 ; **2.** చతురుడు. శృం.నై. 8.71. **జాణతనము** వి. **1.** నేర్పు, చాతుర్యం. విక్ర. 3.111 ; **2.** ప్రౌఢత్వం. ఉ.రా. 1.72. వి.బ.వ. చతురోక్తులు. హంస. 4.48. **జాణెత** వి. **1.** వ్యతిరేక లక్షణచే పనికిమాలిన స్త్రీ అనికూడా అర్థం. ఉ. హరి. 5.197 ; **2.** ప్రౌఢురాలు.

జాణ[2] వి. ఒకజాతి చెట్టు (Grewia asiatica).

క. జాని-గిద. జానచెట్టు, జాణ ; తు. తడ-జాణి, కతి-జాణ.

జాణగి చూ. జాణ[1]. వి. ఒకజాతి కుక్క.

జాణెత చూ. జాణ[1].

జాంద్ర రూ. జేంద్ర, దేంద్ర. వి. చేనేతవల్ల జీవించే ఒకజాతి, దేవాంగజాతి. తిరుచానూరు తాళ్ళపాక తిరువెంగళనాథుని శాసనం. క్రీ.శ. 1541 సం.

క. జాడ, జేడ. లింగధారులైన చేనేత పనివారు ; తు. జాడె, జాడ్యె. నేతపనివాడు ; త. చెంటిరవర్. చేనేత పనివారు.

జాత వి. వస్త్రముకుట భేదం, చవుతు.

జాతర రూ.చూ. జాత్ర. వి. **1.** దేవతాతీర్థం, పర్వతం, సముద్రం మొదలైన వాటికై చేసే ప్రయాణం. భార.మౌ. 24 ; **2.** దైవతయాత్ర, గ్రామదేవతలకు చేసే ఉత్సవం.

నెల్లూరి శాసనాలు. 23. క్రీ.శ. 1432 సం. ; **3.** శక్తి మొదలైన వాటికి చేసే ఉత్సవ విశేషం. భీమ. 3.35 ; **4.** అల్లరి.

జాతరగాడు(-కాడు) వి. జాతర చేసేవాడు, శక్త్యుత్సవాలు చేసేవాడు. వేణు. శ. 88. **జాతరచేయు** రూ.చూ. జాతరసేయు. అ.క్రి. **1.** గోలచేయు ; **2.** బాధ కలిగించు.

జాతరసేయు (-చేయు) రూ. జాతరచేయు. అ.క్రి. **1.** గోలచేయు ; **2.** బాధ కలిగించు.

జాతార్చి వి. ముక్కోణమార్చి, త్రిభుజాకారంలో ఉండే ఆర్చి.

జాతి విణ. **1.** ఉత్తమమైన, శ్రేష్ఠమైన. పరమ. వి. 4.273 పు. ; **2.** సొగసైన, ఒప్పైన. పరమ. వి. 5.380 పు.

సం. జాతి-. పుట్టుక, వంశం, వర్ణం.

<సం. జాతి- (అర్థవిపరి.).

జాతికాస్త వి. సొంత సేద్యం, తనభూమిని తాను సాగు చేసుకోవటం, కులవృత్తి ఉత్తమమైంది అని శాస్త్రం. జాతిగా క్రి.విణ.ద్రు. అందంగా. హర. 5.41. <జాతి+అగు+-అ[7]. **జాతిచట్రంతలుపు** వి. సాదారెక్కమీద చట్రం బద్దలు గింపుగల తలుపు. **జాతిడేగ** వి. ఒకజాతి డేగ. **జాతితప్పుడువాడు** విణ. **1.** మాటనిలకడ లేనివాడు ; **2.** కుల కట్టుబాటులకే తప్పినవాడు. **జాతినాగు** వి. మంచి జాతిసర్పం. పండి.చ. 1.202 వ. **జాతిబట్టీ** వి. నేలబట్టీ ఆము, నేలబట్టి. **జాతివార్తలు** వి.బ.వ. జాతీయాలు. శుక. 2.14. సం. జాతి-. పంశం, తెగ ; వార్తా. సమాచారం. <సం. జాతి వార్తా+-లు (అర్థవిపరి.).

జాతిపత్తిరి రూ.చూ. జాపత్రి. వి. జాజిపత్రి, వంటకాల్లోవాడే సువాసన ద్రవ్యం.

జాతిపత్రి రూ.చూ. జాపత్రి. వి. వంటకాల్లో వాడే సువాసన ద్రవ్యం.

జాతీ విణ. సొంతమైన.

సం. జాతి-. కులం, వంశం.

<సం. జాతి- (అర్థవిపరి.).

జాతీజిరాయి వి. సొంతసేద్యం, తనభూమిని తాను సాగుచేసుకోటం.

జాత్ర రూ. జాతర. వి. **1.** గ్రామ దేవతలకు చేసే ఉత్సవం. యుద్ధమల్లుని బెజవాడ శాసనం. క్రీ.శ. 898-934. పండి. చ. 5.413 ; **2.** ప్రయాణం. ద్వి. భాగ. 2.31 పు.

సం. యాత్రా. ప్రయాణం ; ప్రా. జత్రా, జాయా. ప్రయాణం ; పా. యాత్రా ; అప. జత్త, జత్థ ;

'క. జాత్రె ; తు. జాత్రె ; త. ఇయాత్తిరై ; మ. చాత్తిర ; గోం. జత్ర ; కుడు. జాత్రా.

<సం. యాత్రా.

జాదర వి. **1.** గందపొడి, బుక్కా ; **2.** 'జాదర, జాదర' అనే పల్లవి గల పాట.

జాదరలాడు అ.క్రి. బుక్కాలు చల్లుకొను, పసంతాలాడు. < జాదర+-లు+ఆడు. **జాదరాడు** అ.క్రి. గందపొడి చల్లుతూ క్రీడించు. ద్వి. పరమ. వి. 4.316. < జాదర+ఆడు.

జాదరలు వి.బ.వ. పెళ్ళిళ్ళలో తొలుత కులపాలికా పూజ చేసి మూకుళ్ళలో పోసే మొలకలు. కు.సం. 8.112.

జాదరాడు చూ. జాదర.

జాదార వి. జాజాల పాలిక, నవధాన్యాలు పోసిన మూకుడు.

జాది రూ. జాజి[1]. వి. జాజితీగ, జాజిపువ్వు. కు.సం. 4.83, పి.శకు. 1.107 (Tasminum graudiflorum).

సం. జాతి-. జాజిపువ్వు, జాజితీగ ; ప్రా. జాజి- ; శౌ. జాది ; పా. జాతి ;

క. జాజి, జాది ; తు. జాజి.

<సం. జాతి-.

జాదిపువ్వు రూ.చూ. జాజిపువ్వు. వి. జాతిపుష్పం. **జాదులు ప్రసాదమునగు** రూ. జాజులు ప్రసాదమగు. అ.క్రి. తనకు సహజంగానే యిష్టమైనది దైవ ప్రసాదంకూడా అగు. పారి. 2.75, కళా. 7.95. **జాదులుమంగలమునవేచు** స.క్రి. సుకుమార పదార్థాన్ని కఠిన కార్యానికి ఉపయోగించు. **జాదులువేచు** స.క్రి. **1.** అనుచితమైన కార్యాని కగ్గం చేయు ; **2.** సుకుమారమైన వాణ్ణి కఠినంగా శిక్షించు ; **3.** మృదువైన వస్తువుల్ని కఠిన కార్యానికి నియోగించు.

జాదిలి వి. బుడబుక్కలవాడు.

జాదు[1] రూ. జాజు. వి. **1.** కావిరంగు, జేగురు. మను. 2.27 ; **2.** గైరికాదిధాతువు. ఆం.భా. 2.32.

సం. ధాతు-. బంగారం మొ. సప్త ధాతువులు, గైరికాది పదార్థాలు మొ. ; ప్రా. ధాఉ- ;

క. జాదు, ఎరుపు.

<సం. ధాతు-.

జాదు[2] వి. పుట్టటం, కలగటం.

సం. జాత. ; ప్రా. జాయ. కులం ; జాయ-. ఉత్పన్నం ; శౌ. జాద-. ఉదయించిన.

<శౌ. జాద-.

జాదుకొను అ.క్రి. **1.** ఉద్భవించు, కలుగు. భార.ఆను. 4.380 ; **2.** సాంద్రమగు, దట్టమగు. శృం.నై. 3.48 ; **3.** పరవశమగు, భావాతిరేకంచే ఉద్రిక్తమగు. శృం.నై. 5.9.

జాదు[3] రూ.చూ. జూదము. వి. కల్ల.

జాదుర రూ. జాజర[2], జాజుర[2], వి. 'జాదుర, జాదుర' అనే పల్లవితో ఒకవిధమైన గీతంలో ఉపయోగింపబడే పదం. భీమ. 5.102.

జాదురజాదురము చూ. జాదుర. వి. మిక్కిలి చాతుర్యం, నేర్పు.

జాదులుప్రసాదమునగు చూ. జాది.

జాదులుమంగలమునవేచు చూ. జాది.

జాదులువేచు చూ. జాది.

జాదువ వి. జాజర పాటలో ఊతపదం.

జాన[1] రూ. జేన[2]. వి. ఫలవృక్ష విశేషం, నల్లగా గుండ్రంగా ఉండే పళ్ళుగల చెట్టు. కాళ. 3.69.

జాన[2] రూ.చూ. జేన[1]. వి. తొమ్మిది అంగుళాల పరిమాణం.

జానెడు రూ.చూ. జేనడు. విణ. తొమ్మిదంగుళాల పరిమాణంకల.

జానకాడు చూ. జాణ[1]. వి. జాణ, నేర్పరి.

జానకి వి. కర్ణాటకపు తుపాకుల చెవిలో నిప్పు పుట్టించే తాడు.

ఉ.పార. జనక్. బాణాగ్రం.

<ఉ. జనక్.

జానకిత్రాడు రూ. జానతాడు, జేనగితాడు. వి. **1.** కర్ణాటకపు తుపాకి చెవిలో నిప్పు ముట్టించే తాడు. కువ.చ. 2.527; **2.** బాణసంచా కాల్చటానికి ఉపయోగించే నిప్పు తాడు.

జానకిరాములు వి.బ.వ. ధాన్య విశేషం, గింజలు జంటలు జంటలుగా కంకిలో ఉండే రకం.

సం. జానకీరామ-. సీతారాములు.

<సం. జానకీరామ-.

జానగు చూ. జాను[1].

జానతాడు రూ.చూ. జానకిత్రాడు. వి. మందు పేల్చడానికి ఆంటించే పొడుగాటి పత్తితాడు.

జానము రూ. జీనము, జీను[2]. వి. **1.** గుర్రపు పల్లం కింద వేసే ఆస్తరణ విశేషం, జీను. రం.రా.యు., ఉ.రా. 7.397, ఉ.హరిశ్చ. 4.20; **2.** మెత్త, పడక.

త. చేణమ్. మెత్త, పడక, జీను.

జానలు చూ. జాను[1].

జానల్లాగు అ.క్రి. జిగురుగాఉండు.

జానసరాలు వి.బ.వ. ధాన్య విశేషం, ఒకరకం వడ్లు.

జానిమాజ్ వి. మసీదుల్లో నమాజు చేసేటప్పుడు కింద పరుచుకోటానికి నేసిన జంపఖానా.

ఉ.పార.అర. జానమాజ్. నమాజు చేసేటప్పుడు పరిచే వస్త్రం.

<ఉ. జానమాజ్.

జాను[1] రూ. జానువు. విణ. **1.** స్పష్టమైన. కు.సం. 1.35, భార.ఆను. 1.155; **2.** సుందరమైన, అందమైన. భాస్క. రా.యు. 468; **3.** అధికమైన. అప్ప. 4.314; **4.** మంజులమైన, మనోహరమైన. ఆం.భా. 3.14. వి. **1.** శోభ. కు.సం. 2.150; **2.** విధం. పండి.చ. 2.1 పు.; **3.** సొగను, సౌందర్యం, అందం. నీలా. 2.13.

సం. జ్ఞాన-. జ్ఞానం; ప్రా. ణాణ-, జాణ-; పా. ఞాణ-. ఎరుగు, తెలియు; కా. జాన్; నే.బెం.హిం. జాన్; పం. జాణ్; మరా. జాణ్. గౌరవస్వీకారం.

<ప్రా. జాణ-.

జానగు అ.క్రి. అందమగు, ఒప్పగు. అచ్చ.రా.బాల. 6.

జానలు అ.క్రి. **1.** విచక్షణాజ్ఞానం కోల్పోవు. కు.సం. 2.15; **2.** అందం కోల్పోవు. <జాను[1] + -అలు. **జానుగ**[1] రూ. జానుగా. క్రి.విణ.ద్రు. తగునట్లుగా, ఒప్పునట్లుగా. భాస్క.రా.బాల. 16. **జానుగా** రూ.చూ. జానుగ. క్రి.విణ.ద్రు. లెన్నగా, తేటగా, ఒప్పగా. <జాను + అగు + -అ[1]. **జానుతెనుగు** రూ.చూ. జానుదెనుగు. వి. తేటతెనుగు, మంచితెనుగు. **జానుదెనుగు** రూ. జానుతెనుగు. వి. తేటతెనుగు, స్పష్టంగా తెలిసే తెనుగు. కు.సం. 1.35. **జానువడు** రూ.చూ. జానువడు. అ.క్రి. స్పష్టమగు. **జానువడు(-వడు)** రూ. జానుపడు. అ.క్రి. స్పష్టపడు, తెల్లమగు. భార.ఆరణ్య. 2.214. **జానువాలు (-పాలు)** అ.క్రి. స్పష్టపడు, తెల్లమగు. వేమన. 2.408. **జానొందు** అ.క్రి. అందగించు, శోభిలు.

జాను[2] వి. తుప్పగా పెరిగే చెట్టు.

జానుగ[2] రూ.చూ. జానుగు. వి. చెవి, ఉలివులాగ.

జానుగు రూ. జానుగ.[2] వి. కర్ణం, చెవి. ఆం.నా.సం.మాన. 18.

జానువాసము వి. పెళ్ళికి ముంచటి వరపూజ.

జానువు రూ.చూ. జాను[1]. వి. అందం, సొగసు.

జానె రూ.చూ. జేన[1]. వి. తొమ్మిది అంగుళాల పరిమాణం, మూరలో నగం.

జానొందు చూ. జాను[1].

జాంతానాం వి. సరసం.

జాప వి. ఒకరకం టోపి.

జాపత్తిరి రూ.చూ. జాపత్రి. వి. జాజిచెట్టు ఆకు.

జాపత్రి రూ. జాజిపత్తిరి, జాజిపత్రి, జాతిపత్తిరి, జాతిపత్రి, జాపత్తిరి. వి. జాతిపత్రం, జాజిచెట్టుఆకు, వంటకాల్లోవాడే సుగంధద్రవ్యం. ఆం.భా. 2.161.

సం. జాతిపత్రీ-, జాజిఆకు; ప్రా. జాయపత్తి-; నే. జాఇపత్రీ; అ. జాఇపత్రీ; గు. జాయపత్రీ; హిం. జావత్రీ, జావిత్రి; మరా. జాయపత్రీ.

<సం. జాతిపత్రీ.

జాపరా రూ.చూ. జాఫరా. వి. కుంకుంపువ్వు.

జాపిడి రూ.చూ. జాపిని. వి. బొద్దుమూకుడు, పాలకుండల మీద పెట్టే మట్టిమూత.

జాపితా రూ. జాబితా. వి. పేర్లపట్టి, పట్టి. H.A.S. 19.39, క్రీ.శ. 1320 నం.

హిం. జాబితా. వ్యవహారం, విధి, పద్ధతి; ఉ. జాబితా. నియమం, ప్రణాళిక, పద్ధతి; పార. జాబితాహ్. నియమం, పద్ధతి, చట్టం; అర. జాబ్‌తా. నియమం.

<ఉ. జాబితా.

జాపితాసేయు(-చేయు) స.క్రి. తప్పు నవరించు.

జాపిని రూ. జాపిడి, జాపినీ, జాపెన, జాబినీ, జాంపినీ. వి. బొద్దుమూకుడు, పాలకుండల మీద పెట్టే మట్టిమూత.

జాపినీ రూ.చూ. జాపిని. వి. బొద్దుమూకుడు, పాలకుండల మీద పెట్టే మట్టిమూత.

జాపిరము రూ. జాపిలము. వి. జాప్యం, జాగు, ఆలస్యం. భాగ. 10 పూ. 468.

జాపిరి వి. రకరకాల డిజైన్లలో అల్లి అందానికి పెట్టే తడిక.

హిం. ఉ. జాఫ్‌రాన్. కుంకుంపువ్వు.

జాపిలము రూ.చూ. జాపిరము. వి. చాచివేత, జాప్యం.

జాపీకమ్మి వి. కత్తెర పక్కల వాలుగా ఉన్నకమ్మి.

జాపు[1] రూ. జాబు[2]. వి. కోళ్ళుగూడు, కోళ్ళను దాచే మట్టి కట్టడం.

మరా. ఝూప (-ఝో). ఆచ్ఛాదించు, కప్పివేయు, మూతపెట్టు.

<మరా. ఝూప-.

జాపు[2] వి. ఎగుడు దిగుళ్ళు లేకుండటం.

జాపెన రూ.చూ. జాపిని. వి. బొద్దు మూకుడు, పాలకుండల

మీద పెట్టే మట్టి మూత.

జాప్తా వి. ఎదురు, అభిముఖం.

జాప్యము వి. జాపిడం, జాగు, ఆలస్యం.

సం. యాప్య-. వెళ్ళదగిన.

క. జాప్య. సోమరి.

< సం. యాప్య - (అర్థవిపరి.).

జాప్యముచేయు అ.క్రి. జాగుచేయు, జంపునడపు.

జాఫరా రూ. జాఫ్రా, జాఫ్రాన్, జాబరా, జాబుర, జాబురా, జాబూ. వి. **1.** కుంకంపువ్వు. మృత్యు. 3.58 ; **2.** ఎరుపురంగు, కావి, తోపు.

హిం. ఉ. జాఫ్రాన్. కుంకంపువ్వు ; అర. జఅఫ్రాన్. కుంకంపువ్వు.

< ఉ. జాఫ్రాన్.

జాఫ్రాన్ రూ.చూ. జాఫరా. వి. **1.** ఎరుపుతో తెలుపు వన్నె ; **2.** కుంకంపువ్వు.

జాబరా రూ.చూ. జాఫరా. వి. చాయ తగ్గిన ఎరుపురంగు, కుంకంపువ్వు రంగు.

జాబరాపువ్వు వి. నుకోమల.

జాబితా రూ.చూ. జాపితా. వి. పట్టిక.

జాబిని రూ.చూ. జాపిని. వి. బొద్దుమూకుడు, పాలకుండల మీదపెట్టే మట్టిమూత.

జాబిలి రూ.చూ. జాబిల్లి. వి. చంద్రుడు. చంద్రికా 4.109.

జాబిలిగుబ్బలి వి. చంద్రగిరి. భాస్క. రా.యు. 1597, రం. రా.యు. 494 పు. 9పం. **జాబిలితాలుపు** రూ.చూ. జాబిలి తాల్పు. వి. శివుడు. **జాబిలితాల్పు** రూ. జాబిలి తాలుపు, జాబిల్లితాలుపు, జాబిల్లితాల్పు. వి. చంద్ర శేఖరుడు, శివుడు. యయా. 2.43. **జాబిలిదిండి** (-తిండి) వి. **1.** రాహువు. యయా. 4.22 ; **2.** కేతువు. **జాబిలిమేపరి** వి. **1.** రాహువు. యయా. 3.69 ; **2.** కేతువు. **జాబిలిరా** రూ. జాబిలిరాయి, జాబిలితా, జాబిలితాయి, జాబిల్లిరా, జాబిల్లిరాయి, జాబిల్లితా, జాబిల్లితాయి. వి. చంద్రకాంతమణి. సీలా. 1.1. **జాబిలిరాయి** రూ.చూ. జాబిలిరా. వి. చందురా, చంద్రకాంతమణి. **జాబిలిరిక్క** రూ. జాబిల్లిరిక్క. వి. మృగశిరా నక్షత్రం, జింకతలచుక్క. **జాబిలితా** రూ.చూ. జాబిలిరా. వి. చంద్రకాంతమణి. **జాబిలితాయి** రూ.చూ. జాబిలిరా. వి. చంద్రకాంతమణి. **జాబిలివేలుపు** రూ. జాబిలి వేల్పు. వి. శివుడు. **జాబిలివేల్పు** రూ.చూ. జాబిలివేలుపు. వి. శివుడు.

జాబిల్లి రూ. జాబిలి. వి. **1.** చంద్రుడు. పారి. 2.44 ; వసు. 4.52 ; విజయ. 2.48 ; **2.** సమాసంలో ఉత్తర పదంగా ఉంటే శ్రేష్ఠతావాచకం. భక. 2.4 ; **3.** బాల్య క్రీడావిశేషం. హంస. 3.146. వ్య. మనోహరమైన బింబం. < జాను[1] + బిల్లిక.

జాబిల్లికైసాన వి. ఒకానొక వస్తువు. **జాబిల్లితాలుపు** రూ.చూ. జాబిలితాల్పు. వి. శివుడు. **జాబిల్లితాల్పు** రూ.చూ. జాబిలితాలుపు. వి. చంద్రశేఖరుడు, శివుడు. అచ్చ.రా.యు. 497. **జాబిల్లిపట్టి** వి. బుధగ్రహం. **జాబిల్లియల్లుడు** (-అల్లుడు) వి. మన్మథుడు. **జాబిల్లిరా** రూ.చూ. జాబిలిరా. వి. చంద్ర కాంతమణి. మృత్యు. 2.84. **జాబిల్లిరాయి** రూ. చూ. జాబిలిరా. వి. చంద్రకాంతమణి. **జాబిల్లిరిక్క** రూ.చూ. జాబిలిరిక్క. వి. మృగశిరానక్షత్రం. **జాబిల్లితా** రూ.చూ. జాబిలిరా. వి. చంద్రకాంతమణి. **జాబిల్లితాయి** రూ.చూ. జాబిలిరా. వి. చంద్రకాంతమణి.

జాబిల్లు వి.బ.వ. బాలక్రీడావిశేషం. హంస. 5.155.

జాబీకమ్మ వి. గుజ్జుల మీద బిగించే అడ్డకర్ర, దొడ్డికడ్డీ.

జాబు[1] వి. **1.** కమ్మ. లేఖ. కృష్ణ. శ. 2.120 ; **2.** తాజా కట్టిన చందనపు చెక్క. ఆం. భా. 3.49.

హిం. జవాబ్ ; మరా. జాబ్, జిబాబ్. సమాధానం ; ఉ. జవాబ్. ప్రత్యుత్తరం, సమాధానం ; పార. జవాబ్.

< మరా. జాబ్.

జాబుజవాబు వి. ఉత్తరాలు.

జాబు[2] రూ.చూ. జావు[1]. వి. కోళ్ళగూడు.

జాబుమడుపు వి. వ్రాసిన జాబును ఉంచే కాగితపు సంచి.

జాబుర రూ.చూ. జాఫరా. వి. **1.** కుంకంపువ్వురంగు ; **2.** బట్టలకు రంగు వేయటానికి ఉపయోగించే గింజలుగల ఒక చెట్టు ; **3.** పెద్ద ఆకులు, తెలుపు ఎరుపు పూలుపూసే చెట్టు (Bixaoreuana).

జాబురా రూ.చూ. జాఫరా. వి. **1.** కుంకంపువ్వురంగు ; **2.** బట్టలకు రంగు వేయటానికి ఉపయోగించే గింజలు గలిగిన ఒకచెట్టు.

జాబూ రూ.చూ. జాఫరా. వి. **1** చుక్కా ; **2.** ఎరుపు రంగు వచ్చే విత్తుల చెట్టు.

జాబ్‌వర్క్ వి. అప్పటి కప్పుడు డబ్బు వచ్చేపని.

ఇం. *Job-work*. అప్పటికప్పుడు డబ్బువచ్చేపని.

< ఇం. Job-work.

జామ రూ. జామి, జాంబ, జేమ, జేమి. వి. ఒక జాతి ఫల వృక్షం, జామిచెట్టు. హంస. 4.134 (Psidium guayava).

ఇం. *Guava*. జామ ; స్పా. *Guayaba*. జాంపండు ; *Guayabo*. జామచెట్టు ; తుపి. *Guajava*. జామచెట్టు.

జామపండు రూ. జామిపండు. వి. జాంపండు.

జామనీఅంబరు వి. నలుపు, ఎరుపు కలిసిన రంగు.

హిం. ఉ. జామ్‌నీ. రాత్రి, అంబర్. ఒక ఊరిపేరు. అత్తరు.

జామా వి. వస్త్రం.

హిం. ఉ. జామా. వస్త్రం, బట్ట.

< ఉ. జామా.

జామారు వి. **1.** సెల్లా ; **2.** అంచులు లేని తెల్ల వస్త్రం. **3.** పంచెలచాపు.

< హిం. ఉ. జామేవార్. సర్వత్ర బుటా ఉన్న పంచెల చాపు.

< ఉ. జామేవార్.

జామి రూ.చూ. జామ. వి. ఒక జాతిఫల వృక్షం, జామ, జేమ, చేవ.

జామిపండు రూ.చూ. జామపండు. వి. జాంపండు.

జామీను వి. 1. హామీగా ఉండేవాడు; 2. ఆధారం; 3. హామీ.

హిం. జామీన్. హామి; మరా. జామీన్; ఉ. జామిన్; పార. జామీన్. ఉత్తర దాయిత్వం; అర. జామీన్.

<ఉ. జామిన్.

జామీనుండు అ.క్రి. హామీ ఉండు. <జామీను + ఉండు.

జామీనుదారు రూ. జామీనుదారుడు. వి. పూటకావు, హామీదారు, జామీనున్నవాడు. నంది దుర్గాలయ శాసనం. క్రీ.శ. 1527.

హిం. జామీన్‌దార్. జామీనున్నవాడు, ఒకనికి హామీపడేవాడు; మరా. జామీన్‌దార్; ఉ. జామీన్‌దార్; పార. జామీన్‌దార్. హామీ ఉన్నవాడు.

<ఉ. జామిన్‌దార్.

జామీనుదారుడు రూ.చూ. జామీనుదారు. వి. హామీపడేవాడు.

జాము[1] వి. యామం, ఏడున్నర గడియల కాలం, మూడు గంటల కాలం. పండి.చ. 1.80 పు.

సం. యామ. జాము; ప్రా. జామ-; పా. యోమ-; క. జావు, జావ, జావ్ర; తు. జ్మామ. జావ; త.మ. చామమ్; కువి. జాము. గడియారం.

<ప్రా. జామ-.

జాముచుక్క వి. బృహస్పతి, బృహస్పతి పేరుతో ఉండే నక్షత్రం. జాముపేగు అ.క్రి. బ్రతుకుగడచు, జీవనం సాగు. నిరంకు. 3.30. జామెక్కు అ.క్రి. జాము పొద్దు, ఏడున్నర గడియల పొద్దెక్కు. ఆము. 4.135. జాలు[2] వి.బ.వ. 1. జాములు. హరి.పూ. 6.99; 2. బయట ఉండే పశువుల మందలికి కావలి కాయడానికి రాత్రి వేళల్లో వంతులు వంతులుగా తిరగటాలు.

జాముడి రూ. జాంబు. వి. లోటా, చిన్న రాగిపాత్ర.

హిం.ఉ. జామ్. పాత్ర.

<ఉ. జామ్.

జాముదారు వి. యోధుడు. విశ్వే.శ.

హిం.ఉ. జామ్‌దార్. వీరుడు; పార. జామ్‌దార్. యోధుడు.

<ఉ. జామ్‌దార్.

జాముని రూ.చూ. జామ్లూ. వి. నేరేడు వన్నె, ఒకరకం నీలంరంగు.

జామెక్కు చూ. జాము[1].

జామెంటరీ వి. క్షేత్ర గణితం.

ఇం. *Geometry*. క్షేత్రగణితం.

<ఇం. Geometry.

జాంపినీ రూ.చూ. జాపిని. వి. బొడ్డు మూకుడు, పాలకుండల మీద పెట్టే మట్టిమూత.

జాంబ రూ.చూ. జామ. వి. జామ, పోర్చుగీసువారి ద్వారా అమెరికా ఖండం నుంచి తేబడిన ఒక పండ్ల చెట్టు.

జాంబు రూ.చూ. జాము[2]. వి. చిన్న రాగిపాత్ర, పెదల్ను మూతి కూజా.

జామ్లూ రూ. జామునీ. వి. నేరేడు వన్నె, ఒకరకం నీలంరంగు.

హిం. జామ్‌నీ. రాత్రి.

<హిం. జామ్‌నీ.

జాయ్ వి. కోపు, ఏపు.

హిం. ఉ. జాయ్. సరియైన;

ఇం. *Joy*. సంతోషం.

జాయ రూ.చూ. జాయా. వి. చెరుపు, నష్టం, చేటు.

జాయతు రూ. జాయెత్తు. వి. అధికారం, ప్రతాపం, హెూదా. ద.హిం.శా.నంపు. 10 శా.నం. 759. క్రీ.శ. 1664.

ఉ.పార. జాహత్. అధికారం, హెూదా.

<ఉ. జాహత్.

జాయమానము వి. పుట్టుకతో వచ్చిన గుణం.

సం. జాయమాన-. కలుగుచున్న, పుట్టుచున్న.

<సం. జాయమాన- (అర్థవిపరి.).

జాయా రూ. జాయ. వి. నష్టం, చెరుపు.

హిం.ఉ. జాయా. నష్టం, నాశనం, వ్యర్థం; పార. జాయా. నష్టం.

<ఉ. జాయా.

జాయి వి. నేర్పు.

జాయింట్[1] వి. 1. రెండు వస్తువులు కలిసే చోటు; 2. రెండు ఎముకలు కలిసే చోటు.

ఇం. *Joint*[1]. రెండు వస్తువులు లేదా రెండు ఎముకలు కలిసిన చోటు.

<ఇం. Joint[1].

జాయింట్[2] విణ. ఉమ్మడి, సంయుక్తమైన.

ఇం. *Joint*[2]. ఉమ్మడి.

<ఇం. Joint[2].

జాయింట్‌చేయు స.క్రి. కలుపు, సంధించు.

ఇం. *Joint*[3]. కలుపు, సంధించు, సున్నంతో సంధుల్ని కూర్చు.

<ఇం. Joint[1] + చేయు.

జాయింటుబద్ద వి. మరాసుకట్టుబడిలో, అడ్డపట్టెలను, ఆకులను బిగించిన కట్టె.

ఇం. *Joint*[1]. కలుపు, సంధించు.

<ఇం. Joint[1] + బద్ద.

జాయిస్టు వి. లోపలి కొలత, గొడల మధ్య నున్న స్థలపు కొలత.

ఇం. Joint[1]. రెండు వస్తువులు కలిసే చోటు.

జాయానెగలుసు వి. ఒకరకం కట్టెపుల్ల, బడిలో దండెల మధ్య దుప్పెన పళ్ళమాదిరిగా వరసగా బిగించే కట్టెపుల్ల.

జాయెత్తు రూ.చూ. జాయతు. వి. అధికారం.

జారడు వి. అశ్వ భేదం. సిం.ద్వా. 3.141.

జారవిడుచు చూ. జారు.

జారించు చూ. జారు.

జారిపోవు చూ. జారు.

జారిమామిడి రూ.చూ. జారుమామిడి. వి. జిగురు నిచ్చే ఒక రకం చెట్టు (Buchanania latifolia).

జారీ[1] రూ.చూ. ఝారీ. వి. **1.** కమండలం. అచ్చ.రా.యు. 4.12 ; **2.** రాగి, వెండి మొ. వాటితో చేయబడి సన్నని మెడకొమ్ము గల జలపాత్ర ; **3.** ఊరగాయలు మొ. వాటిని నిలవ ఉంచే మట్టిపాత్ర.

జారీచెంబు వి. ప్రయాణాల్లో ఉపయోగించే ఒక విధమైన చెంబు.

జారీ[2] వి. ఆజ్ఞాకావటం.

హిం.ఉ. జారీ. ప్రవహిస్తున్న, ప్రవహించిన.

<ఉ. జారీ.

జారీచేయు న.క్రి. **1.** అమలు చేయు ; **2.** చెల్లడించు ; **3.** మంజూరు.

జారు రూ.చూ. జాఱు. వి. జరగటం, జారిపోవటం. స.క్రి. ఎకసెక్కాలాడు, గేలిచేయు.

జారవిడుచు న.క్రి. అవకాశం పోగొట్టుకొను. జారించు రూ.చూ. జాఱించు. న.క్రి. జారుచు, జారజేయు. జారిపోవు రూ.చూ. జాఱిపోవు. అ.క్రి. జారు, వశం తప్పు. జారుచంక వి. ఆవు, గేదె మొ. జంతువులు చేపినప్పుడు కిందికి జారి పొడుగాటి చన్నుతో ఉండే చంక. జారుచు రూ.చూ. జార్చు. న.క్రి. జారించు, జారేటట్లు చేయు. జారుడు రూ.చూ. జాఱుడు. వి. ఊడిపడటం, జారటం. జారుపేట వి. పెరకోలను మోసే కొయ్యచెక్క. జారు పొదుగు వి. ఆవు, గేదె మొ. వాటికి చేపినప్పుడు కిందికి జారి పొడుగాటి చన్నులతో ఉండే పొదుగు. జారుముడి రూ.చూ. జాఱుముడి. వి. వదులు ముడి. జారువాటము వి. కిందికి పోనుపోను తగ్గే ఏటవాలు స్థలం. జార్గొప్ప రూ.చూ జాఱుగొప్ప. వి. చక్కగా దువ్వి వదులుగా ముడిచిన కొప్ప.

<జారు + కొప్ప.

జారుజీరలు వి.బ.వ. పిల్లల క్రీడావిశేషం.

జారుమామిడి చూ. జాఱు. రూ. జారిమామిడి. వి. జిగురునిచ్చే ఒకరకం చెట్టు (Buchanania latifolia).

జారేడు వి. కలపనిచ్చే ఒకరకం చెట్టు.

జార్గి వి. సిందూరపు రంగు పూలు పూసే ఒక రకం చెట్టు (Grislea tomentosa).

జార్చు చూ. జాఱు. రూ. జాఱుచు. **1.** విడజేయు, వదుల్చు. కవిక. 3.54 ; **2.** పోజేయు, తొలగించు. కవిక. 3.86 ; న.క్రి. **3.** తోసివేయు, పారవేయు. ఇందు. 1.77 ; **4.** జారచేయు, చ్యుతంచేయు, స్వస్థానంనుండి కదుల్చు. దశా.3.80.

జార్పు చూ. జాఱు. రూ. జాఱుపు. వి. **1.** జారటం, గళనం. శుక. 3.352 ; **2.** కొండచరియ.

జాఱవిడుచు చూ. జాఱు.

జాఱించు చూ. జాఱు.

జాఱిపోవు చూ. జాఱు.

జాఱు రూ. జారు. అ.క్రి. **1.** (కాలం) గడుచు, గతించు. నృసింహ. 3.108 ; **2.** (నీరు మొ.) స్రవించు, కారు, ఓడు. హర. 2.21 ; **3.** చ్యుతమగు, గళితమగు. హర. 6.45 ; **4.** దిగజారు, దిగు. శృం.నై. 1.98, జైమిని భా. 4.55 ; **5.** (లట్ట ముడి, జుట్టుముడి మొ.) విడిపోవు. విక్ర. 1.158 ; **6.** చెడలు, చెళ్ళు, పారిపోవు. విక్ర. 4.98, శుక. 2.158 ; **7.** నశించు. మను. 3.23 ; **8.** తొలగు. ఆము. 5.7 ; **9.** తప్పు, చెడు. ప్రభా. 2.3 ; **10.** వదులు. శుక. 1.179. వి. **1.** తొలగటం, వంగటం. సుద. 5.87 ; **2.** జారుడు, గళనం. ఆం.భా. 1.143. విణ. **1.** కిందికి వేలాడుతున్న ; **2.** బిగుతుకాని, వదులైన ; **3.** పలుచనైన.

క. జాఱు. జారు, జరుగు, దొంగలించటానికి పోవు, ముకుళించుకుపోవు, పరుగెత్తు, గారు, కొండపైనుండి కిందికి పడు, (ముడి) విడివడు ; జాఱిను. జారేటట్లు చేయు, పెళ్ళిపోవు ; తు. జారుని. జారు, జరుగు, కిందికి జారు, పారిపోవు, దొర్లు, జారుగా ఉండు, చెమకు, అనుమానించు, చెనకడీయు, చర్మం వలుచు, నరుకు (చెట్టుకొమ్మలలాగ) ; త. చాఱు. జారు, పారు, బయటకు వచ్చు ; చాఱుకుఁ. జారు, జరుగు ; చారల్. చిన్నచిన్న చినుకులు పడు ; మ. చాఱుక. పరిగెత్తు, చినుకులుగా కురియు ; మ.చాఱుక. పరిగెత్తు, చినుకులుగా కురియు ; గోం. సార్. కారు (తడి బట్టలకున్న నీరు), బొట్లుబొట్లుగా పడు (దొంగ) ; కొలా. జార్. (నీరు) కుండనుండి కారటం ; కురు. చార్. నిండు.

<మూ.ద్రా. *చాత్-.

జాఱవిడుచు న.క్రి. **1.** జారేటట్లుగా విడుచు. ఉ.హరి. 6.188 ; **2.** రహస్యాన్ని సూచించు. శివ.రా. 2.102. <జాఱు + -అ[7] + విడుచు. జాఱించు రూ. జారించు. న. క్రి. తొలగించు. ఘటికా. 2.34. < జాఱు + -ఇంచు[3]. జాఱిపోవు రూ. జారిపోవు. అ. క్రి. **1.** మృతుడగు, చచ్చు ; **2.** తప్పించుకొనిపోవు ; **3.** చ్యుతమగు, పడిపోవు. జాఱుకొప్ప రూ.చూ. జాఱుగొప్ప. వి. కొనముడి. జాఱుగొప్ప(-కొప్ప) రూ. జార్గొప్ప, జాఱుకొప్ప. వి. చక్కగా దువ్వి వదులుగా విడిచిన కొప్ప. వాల్మీ. 3.79. జాఱుచు రూ.చూ. జార్చు. న.క్రి. **1.** జారచేయు, చ్యుతంచేయు, స్వస్థానంనుంచి కదల్చు. దశా. 2.303 ; **2.** పోగొట్టు, తొలగించు ; **3.** వదల్చు, విడగొట్టు ; **4.** తోసివేయు. జాఱుడు రూ. జారుడు. వి. **1.** తొలగటం, వంగటం. ఆం.భా. 1.143 ; **2.** కొండచరియ. జాఱుగొప్ప వి. చక్కగా దువ్వి వదులుగా ముడిచిన కొప్ప. ద్వి.సారంగ. 3. జాఱుపాటు రూ. జాఱువాటు. వి. **1.** స్థాలిత్యం, ప్రమాద పతిత దోషం. విజయ. 1.107 ; **2.** పొరపాటు. జాఱుపు రూ.చూ. జార్పు. వి. **1.** జారటం, గళనం. ఆం.భా. 1.143 ; **2.** కొండచరియ. జాఱుపైట రూ.చూ. జాఱుబైట. వి. జారే పైట. జాఱుబొజ్జ వి. వేలాడే పొట్ట హర. 7.12. జాఱుముడి రూ. జారుముడి. వి. వదులుముడి, దువ్వుముడి. జాఱుబైట రూ. జాఱుపైట. వి. జారేటట్లు వేసుకొన్న పయట శుక. 3.17. జాఱువడు (-పడు) అ.క్రి. జాఱు, నడలు. జాఱువాటు (-పాటు) రూ.చూ. జాఱుపాటు. వి. **1.** జారుడు, గళనం. నమోర. 6.200 ; **2.** నెమ్మది. ప్రబంధ. 78. జాఱువాఱు అ.క్రి. **1.** తొలగు. ఉ.హరి. 5.92 ; **2.** జారిపోవు. కవిక. 4.133 ; **3.** వెళ్ళు. కృ.శకు. 3.33. జాఱువోవు (-పోవు) అ.క్రి. తొలగు. పండి.చ. 1.61 పు.

జాల[1] వి. 1. చేపలను పట్టే వల; 2. కిటికీ.
<నం. జాల-. వల, కిటికీ.
జాలకట్ట వి. 1. రాతికి బెజ్జాలు పెట్టి ఏర్పరచిన కిటికీ, చెలుకురు ప్రసరించడానికి రాతిలో చేసిన బెజ్జం; 2. నిలువుగా కాలిన కర్రలుగల కిటికీ. **జాలకాడు**[1] వి. 1. లూత, సాలెపురుగు. అం.భా. 2.87; 2. చేపల్ని పట్టేవాడు. **జాల కిటికీ** రూ. జాలుకిటికీ. వి. జల్లిడరేకు కిటికీ. **జాలంచలవిడిది** వి. వడలేయి, మందారిని. **జాలరి**[1] వి. 1. చేపలు పట్టేవాడు. కాశీ.ఆది. 3.32; 2. మసిగట్టు కడిగేవాడు. ఆం.భా. 2.255. 'జాల+-అరి<జాలరి' అని వ్యాకర్తలు. సం. జాలకార-. వలతో పనిచేసేవాడు; ప్రా. జాలఅర-; త. చాలద్-. వలవేసి చేపల్ని పట్టి జీవించేవారు; కువి. జాలెర. పల్లెజాతి, చేపల్ని పట్టేజాతి. <ప్రా. జాలఅర.
జాలరి[2] రూ.చూ. జాలారి[3]. వి. 1. నేతలో డిజైను పడటానికి, దాబీ ఆడనుంచి రెండుపాయలుగా విడదీసి, అంచు పడుగులోకి వేలాడదీసిన దారం; 2. సన్నటి ఇనప ఊచలతో అల్లిన తడిక. **జాలరిది** వి. పల్లెది, చేపలుపట్టేస్త్రీ. కాశీ.ఆది. 3.40. **జాలవల్లిక** వి. నగిషీ చెక్కిన తాంబూలపాత్ర. పారి. 2.21. **జాలారి**[3] రూ. జాలరి[2]. వి. కిటికీల బయట బిగించిన జల్లెడ లాంటి ఇనప చట్రం. **జాలారిజల్లెడ** వి. దాపిమగ్గం పేటు దారాలు దూర్చిన చిన్నపన్నె.

జాల[2] వి. పద్మకం, ఏనుగుముఖంలోని బొట్టనమూహం. ఆం.భా. 2.194.

జాల[3] వి. ఈటె.
జాలవాడు వి. ఈటెవాడు. బసవ. 2.494 పం.

జాల[4] రూ. జాలి[5]. వి. తెల్లని పూలు పూసే ఒకరకం చెట్టు (Acacia latronum). పి. శకు. 2.14.
త. చాలై. వృక్ష విశేషం.

జాల[5] వి. ఏదైనా ఒకరంగులో ఉన్న ఒంటిమీద మరొక రంగు చార.
జాలగొర్రె పి. తెలుపు, నలుపు పొడల బొచ్చుగల గొర్రె.

జాలకాడు[2] చూ. జాలము.

జాలంగి వి. బొచ్చులేకుండా నున్నగా ఉండే వేటజాతి కుక్క.

జాలతాడు రూ.చూ. బాలతాడు. వి. నేతలో డిజైను పడటానికి దాబీ ఆడనుంచి రెండుపాయలుగా విడదీసి, అంచు పడుగులోకి వేలాడ దీసిన దారం.

జాలపు వి. విరేచన కారి అయిన ఒకమందు.
పో. జులాప; రచ్చి. జుల్ఫ్. పైపూతమందు.
<పో. జులాప.
జాలపుగుండ వి. విరేచనకారి అయిన ఒకమందు.

జాలము వి. జాగు, ఆలస్యం. ఉ. రా. 6.61, శకా. 4.84.
జాలకాడు[2] వి. ఆలస్యం చేసేవాడు.
<జాలము+కాడు.

జాలరు రూ.చూ. జల్లరి. వి. 1. గొడుగు మొ. వాటిచుట్టూ వేలాడే జల్లి మొ. డ్వి. సార. చ. 3 భా.; 2. వడిలో లంచు పోగు దూర్చిన సందు; 3. సన్నటి ఇనప ఊచలతో అల్లిన తడిక.

జాలరుకన్ను వి. వలకన్ను, కిటికీకన్ను. **జాలర్‌బేలు** వి. ఒకపువ్వు, రెండు ఆకులు పరనగా నేసిన డిజైను.

జాలర్బేలు చూ. జాలరు.

జాలలపాలకి చూ. జాలరు. వి. పెళ్ళిపల్లకి.

జాలవడి రూ. జాలివడి. వి. పేటుదారానికి చివర కట్టిన పురిదారం.

జాలాడి రూ. జాలాడు, జాలారి[2]. వి. 1. స్నానాలగది; 2. గాడి, స్నానం చేసిన నీళ్ళుపోయే దారి; 3. స్నానం చేసేటప్పుడు కాలికి బురద అంటకుండా నిల్చోడానికి వీలుగా అమర్చిన బండ.

జాలాడు రూ.చూ. జాలాడి. వి. స్నానాలగది.
జాలాడుబండ వి. స్నానం చేయడానికి బావిదగ్గర వేసి ఉంచే పెద్దబండ.

జాలారి[1] వి. అనంతపూర్, మైసూర్, సేలం, కోయంబత్తూర్, మధుర, మలబార్ మొ. ప్రదేశాల్లో పెరిగే ఒకరకమైన అందమైన చెట్టు (Shorea talura).
క. జాలారి. వృక్షవిశేషం (Shorea talura).

జాలారి[2] రూ.చూ. జాలాడి. వి. 1. స్నానాలగది; 2. రూము.

జాలారి[3] చూ. జాల[1].

జాలారిజల్లెడ చూ. జాల[1].

జాలారు వి. పశ్చిం, బావికిచుట్టూ కట్టిన అరుగు.
జాలార్లు వి.బ.వ. స్నానం చేసేటప్పుడు కాలికిబురద అంటకుండా నిల్చోడానికి వీలుగా అమర్చిన బండ.

జాలార్లు చూ. జాలారు.

జాలాలు చూ. జాలు[4].

జాలి[1] వి. దుఃఖం, శోకం. భార. శాంతి. 4.111; 2. కష్టం, శ్రమ, బాధ. భార. అశ్వ. 4.267; 3. వాంఛ, కోరిక. పాండు.5.296; 4. భయం, భీతి. దశా. 1 178; 5. వేదన, తాపం. దశా. 7.59.
జాలిగుడుచు(-కుడుచు) అ.క్రి. దుఃఖపడు. వరాహ. 5.68. **జాలిగుండె** వి. అదురుగుండె, దయాళాలి. **జాలిగొను (-కొను)** అ.క్రి. 1. భయపడు. భాగ. 6.385; 2. దుఃఖపడు. కవిరాజ. 3.162. **జాలించు** అ.క్రి. జాలిపడు. న.క్రి. జళిపించు, విదుల్చు. **జాలిపడు** రూ.చూ. జాలిఁబడు. అ.క్రి. కనికరించు, దయచూపు, దుఃఖపడు, కష్టపడు. **జాలిపెట్టు** రూ.చూ. జాలిఁబెట్టు. న.క్రి. 1. బాధించు, కష్టపెట్టు; 2. బెదిరించు. **జాలిపొందు** రూ.చూ. జాలిఁబొందు. అ.క్రి. 1. భయభ్రాంతమగు; 2. కనికరించు, దయచూపు. **జాలిమాలి** వి. 1. వెరపు, భయం. రామాభ్యు. 7.3; 2. తాపం, వేదన. కవిరాజ. 3.45. **జాలిఁబడు (-పడు)** రూ. జాలిపడు. అ.క్రి. 1. దుఃఖపడు, విచారపడు. భార. శాంతి. 4.58; 2. కష్టపడు. శుక. 2.491; 3. భయపడు. శుక. 4.102; 4. ఇష్టపడు, కోరు; 5. తాపమొందు. న.క్రి. వాంఛించు. భాస్క. రా. ఆరణ్య. 2.171. **జాలిఁబెట్టు (-పెట్టు)** రూ. జాలిపెట్టు. న.క్రి. 1. కష్టపెట్టు, శ్రమపెట్టు. భార. ఉద్యో. 3.45; 2. బెదిరించు. **జాలిఁబొందు(-పొందు)** రూ. జాలిపొందు, జాలిబొందు.

అ.క్రి. భయపడు. హర. 6.46. జాలివొందు (-పొందు) రూ.చూ. జాలిఁబొందు. అ.క్రి. కనికరించు, దయజూపు.

జాలి[2] చూ. జాల[1]. రూ. జాలు[2]. వి. **1.** కావలసిన పదార్థంలో కలసిపోయిన చిన్న చిన్న రాళ్ళు మొ. వాటిని వేరుచేయడానికి వాడే పరికరం, జల్లెడ; **2.** పిడేలుబెజ్జం, పిట్టగోడలోని డిజైను కంత; **3.** డాబీకోలలు లేపటానికి, గొలుసు మాదిరిగా సన్న బద్దలు కూర్చిన సాధనం; **4.** సన్నని ఇనుప ఊచలతో అల్లిన తడికె, జాలువారం, డబ్బు ఉంచుకోడానికి పొడవుగా సన్నగా కుట్టిన తిత్తి.

జాలికుంపటి వి. వరండాల్లో వేలాడగట్టి మొక్కలు పెంచడానికి కుంపటి ఆకారంలో చేసిన మట్టిపాత్ర. **జాలిపింజర** రూ.చూ. జాలిపింజెర. వి. ఒకరకం డాబీ. **జాలిపింజెర** రూ. జాలిపింజర, జాలుపింజెర. వి. ఒకరకం డాబీ. **జాలిబద్ద** వి. డాబీగొలుసుకు అడ్డంగా బిగించిన సన్నబద్ద. **జాలిబొడ్డె** వి. డాబీగొలుసు బద్దకు బిగించిన కొయ్యముక్క.

జాలి[3] చూ. జాలియ[2]. రూ.చూ. జాలీ. వి. లొంగరంతాడు.

జాలికలేకయేబంగరమాడు అ.క్రి. **1.** అతిసాహసి అగు; **2.** నేర్పరి అగు. **జాలిపొక్క** వి. జాలీలోని చిల్లి.

జాలి[4] రూ.చూ. జాలె[1]. వి. ఒక రకం డేగ, పందెంకోసం తయారుచేసిన పిగిలిపిట్ట.

జాలి[5] రూ.చూ. జాల[4]. వి. నల్లతుమ్మ, తెల్లనిపూలుపూసే ఒక రకం చెట్టు, కొమ్మలు దడికి, కలప వ్యవసాయాది పరికరాల తయారీకి ఉపయోగించే చెట్టు (Acaciaarabica).

జాలికట్టె వి. జాలికర్రతో చేసిన గుబ్బ. **జాలికల్ల** వి. ఆము కాల్పుకు వాడే జాలిచెట్ల కంప.

జాలికాఁడు చూ. జాల[1]. వి. సాలెపురుగు.

నం. జాల-, వల.

జాలికుచ్చు చూ. జాఱు. వి. కొమ్మలకు కట్టే పెక్కు రంగుల నూలుకుచ్చు.

జాలితాడు చూ. జాఱు. రూ. జాలతాడు. వి. అల్లికదారం, అచ్చతికిన పడుగులో చివర, పొట్టెల ముడుల వెంబడి దూర్చిన దారం.

జాలిందె వి. ఒకరకం చెవి రింగులు.

జాలిపరకపేటు చూ. జాఱు. వి. అంచులో నేసే ఒకరకం డిజైను.

జాలిబుడమ వి. నీరింకిన వాగుల్లో సాగుచేసి పండించే తీగ పైరు.

జాలియ[1] రూ.చూ. జాలె[1]. వి. ఒకరకం డేగ, శ్యేనభేదం. హరిశ్చ. 2.22.

జాలియ[2] రూ. జాలియము, జాలె[2], జాలెము, జాళెము[2]. వి. **1.** యజ్ఞం చేసినపుడు సోమిదమ్మ తలమీద ఉంచుకొనే వల. కు.సం. 2.221; **2.** జాలెనంచి. ద్వి.పరమ.వి. 7.499; **3.** లొంగరం తాడు.

నం. జాలక-, జాలికా. మేల్ముసుగు, యోధుల రక్షాకవచం; ప్రా. జాలఅ-, జాలియా.

క. జాళిగె. జాలెనంచి, డబ్బు ఉంచుకొనే నంచి; త. చాళికై. జాలెనంచి, డబ్బు ఉంచుకొనే నంచి; మ. చాళిగ. జాలెనంచి, డబ్బు ఉంచుకొనే నంచి.

< ప్రా. జాలియా.

జాలియము రూ.చూ. జాలియ[2]. వి. నాజేలుంచుకొనే వలవంటి సంచి.

జాలివడి రూ.చూ. జాలవడి. వి. పేటుదారానికి చివర కట్టిన పురిదారం.

జాలీ రూ. జాలి[3]. వి. **1.** గొడుగు మొ. వాటి కొసన వేలాడే కుచ్చు. సారంగ. 3.148; **2.** లొంగరం తాడు.

నం. ఝల్లరీ. గొడుగు మొ. వాటికి కట్టే జాలరు.

జాలీకూజా వి. పైభాగంలో పట్టుకోడానికి వలయం పెట్టిన సీళ్ళకూజా.

జాలీచెంబు రూ. జాలీసెమ్ము. వి. పట్టుకోడానికి పైన వలయం పెట్టి చేసిన చిన్న మట్టిపాత్ర.

జాలీసెమ్ము రూ.చూ. జాలీచెంబు. వి. పట్టుకోడానికి పైన వలయం పెట్టి చేసిన చిన్న మట్టిపాత్ర.

జాలు[1] చూ. జాల[1], జాలి[2]. వి. **1.** పిడేలుబెజ్జం; **2.** ఫిరంగి నందు.

జాలుకిటికీ రూ.చూ. జాలకిటికీ. వి. జల్లెడచేకు కిటికీ.

జాలు[2] చూ. జాల[1]. రూ.చూ. జాలి[2]. వి. **1.** డిజైను. చెక్కడపని; **2.** పిట్టగోడలోని డిజైను కంత.

జాలుగూడు వి. చెక్కడపనితో చేసిన చెక్క సమర్చిన గూడు. **జాలుదండి** వి. జాలుమీది సిమెంటుపట్టీ. **జాలుపింజెర** రూ. జాలిపింజెర. వి. ఒకరకం డాబీ. **జాలుపెంకు** వి. ఇల్లు కప్పడానికి వాడే మామూలు పెంకు. **జాలువారం** వి. నన్నటి ఇనుపఊచలతో అల్లిన తడక.

జాలు[3] చూ. జాము[1].

జాలు[4] రూ. జాలువ, ఝూల్, ఝూలు. వి. **1.** అల్పప్రవాహం, ప్రవాహం. కు.సం. 10.27; **2.** ఏరు, నది. చెన్నబసవ. 3.38; **3.** అచ్చు అతికిన పడుగులో చివరి పాయ.

జాలాఱు రూ.చూ. జాలువాఱు. అ.క్రి. జాలువారు, ప్రవహించు. **జాలుకాల్వ** వి. వాన కురిసి పొలంలో పారే నీటివాగు. **జాలుకొను** రూ. జాలుగొను, జాల్కొను, జాల్గొను. అ.క్రి. **1.** ప్రవహించు, కారు, స్రవించు. భాగ. 11.109, వరాహ. 10.130; **2.** ప్రసరించు, వ్యాపించు, రాజ.చ. 3.40; **3.** వర్ధిల్లు. విజ. వర్ధిల్లెడి. యయా. 4.125. **జాలుకొలుపు** రూ. జాలుగొలుపు. స.క్రి. **1.** ప్రవహింపచేయు. వరాహ. 10.54; **2.** వ్యాపింపచేయు; **3.** వర్ధిల్లచేయు. **జాలుగొను(-కొను)** రూ.చూ. జాలుకొను. అ.క్రి. **1.** కారు, ప్రవహించు; **2.** ప్రసరించు, వ్యాపించు; **3.** వర్ధిల్లు. **జాలుగొలుపు(-కొలుపు)** రూ.చూ. జాలుకొలుపు. స.క్రి. **1.** అలదు, పూయు. చిత్ర భా. 5.12; **2.** వ్యాపింపచేయు; **3.** ప్రవహింపచేయు; **4.** వర్ధిల్ల చేయు. **జాలుదొడుకు** వి. మబ్బు. **జాలుపుట్టువు** రూ. జాల్పుట్టువు. వి. ఇంద్రుని ఏనుగు. **జాలుపోయు** వి. పడుగులో చివరిపాయ (=పొట్టె) లకు దారంతో మెలికలు వేసి కట్టటం. **జాలుమొలక** రూ. జాల్మొలక. వి. కల్పవృక్షం. **జాలువాఱు(-పాఱు)** రూ. జాలాఱు, జాల్వాఱు. అ.క్రి. **1.** ప్రవహించు, కారు, స్రవించు. భార.విరా. 1.12; **2.**

ప్రసరించు, వ్యాపించు. కావ్యా.చూ. 3.39. జాలెత్తు అ.క్రి. **1.** జాలువారు, ప్రవహించు. విజయ. 3.11; **2.** కారు, స్రవించు. <జాలు[4] + ఎత్తు[1]. జాల్కొను రూ.చూ. జాలుకొను. అ.క్రి. కారు, పెరుగు, అలముకొను, ఓడిగిలు, పాఱు, జాలారు. జాల్గొను రూ.చూ. జాలుకొను. అ.క్రి. **1.** కారు, స్రవించు; **2.** ప్రసరించు, వ్యాపించు; **3.** వర్ధిల్లు. జాల్పుట్టువు రూ.చూ. జాలుపుట్టుపు. వి. ఇంద్రుని ఏనుగు. జాల్మొలక రూ.చూ. జాలుమొలక. వి. కల్పవృక్షం. జాల్వాఱు (-పాఱు) రూ.చూ. జాలువాఱు. అ.క్రి. ప్రవహించు, కారు.

జాలువా రూ.చూ. జాళువా. వి. బంగారం, సువర్ణం. చంద్రాంగ. 1.87.

జాలువు రూ.చూ. జాలు[4]. వి. **1.** ప్రవాహం. అధ్యా.రా. ఆరణ్య. 74 వ.; **2.** వరద.

జాలె[1] రూ. జాలి[4], జాలియ[1]. వి. ఒకజాతి డేగ, శ్యేనభేదం. పి.శకు. 1.110.

జాలె[2] రూ.చూ. జాలియ[2]. వి. **1.** నాణేలుంచుకునే వలవంటి నంచి. జైమిని భా. 8.54; **2.** బొంగరం లాడు. విక్ర. 1.2.

జాలెత్తాడు వి. జెట్టియొక్క ఉపకరణ విశేషం. పాంచాలీ. 5.8. జాలెనంచి వి. నాణేలుంచుకొనే ఒకరకం నంచి. ద్వి.పరమ.వి. 499.

జాలెచెట్టు చూ. జాలి[5]. వి. బుర్రతుమ్మ.

జాలెతాడు రూ.చూ. జ్రాలతాడు. వి. అల్లికదారం, అచ్చుతకిన పడుగులో చివర, పొట్టెల ముడుల వెంబడి దూర్చిన దారం.

జాలెత్తు చూ. జాలు[4].

జాలెపోయు స.క్రి. నేత పడుగులో పొట్టి ముడులు వెంబడి జాలెతాడు దూర్చి లాకకూ, కర్రకూ అల్లు.

జాలెబొట్టె వి. జాలెతాడు చుట్టిన పడుగు చివరి పాయ.

జాలెము రూ.చూ. జాలియ[2]. వి. జాలియ, వలవంటి నాణేల నంచి. కాశీ. 7.250.

జాల్కొను చూ. జాలు[4].

జాల్గొను చూ. జాలు[4].

జాల్పుట్టువు చూ. జాలు[4].

జాల్మొలక చూ. జాలు[4].

జాల్రతాడు రూ. జాలతాడు, జాలితాడు, జాలెతాడు. వి. నేతలో డిజైను పడటానికి డాబీ ఆడనుంచి రెండు పాయలుగా విడదీసి, అంచు పడుగులో వేలాడదీసిన దారం.

జాల్లగుంట వి. పేటుతూకాలు నేలకు తగలకుండా వేలాడటానికి మగ్గం గుంటకు పక్కగా తీసినగొయ్యి.

జాల్వా రూ.చూ. జాళువా. వి. బంగారం. దశా. 7.258.

జాల్వాఱు చూ. జాలు[4].

జాల్షార్ వి. పిట్టగోడలోని డిజైను కంత.

జాళి రూ.చూ. జాశె. వి. **1.** గుండ్రంగా తిరగటం; **2.** రేచితం అనే పేరుకల గుర్రం నడక.

జాళించు రూ.చూ. జాడించు. స.క్రి. **1.** విదుల్చు, దులుపు. రామాభ్యు. 8.145; **2.** జళిపించు, ఆడించు. ఘటికా. 2.97.

జాళియ రూ.చూ. జాశె. వి. అశ్వగతి విశేషం, గుర్రం గుండ్రంగా తిరగటం.

జాళియము రూ.చూ. జాశె. వి. అశ్వగతి విశేషం, గుర్రం గుండ్రంగా తిరగటం.

జాళీలు వి.బ.వ. వస్త్రభేదం. ధనా. 3.38.

జాళువా రూ. జాలువా, జాల్వా, జాళ్వా. వి. మేలిమి బంగారం, అపరంజి బంగారం. ఉ.రా. 1.25.

ఉ. పార. జిల్వా, జిల్వాత్. పెళ్ళికూతురి నగలు, వైభవం, కాంతి.

< ఉ. జల్వా.

జాళువాకంటితొలివేల్పు వి. హిరణ్యాక్షుడు. అచ్చ.రా. బాల. 153. జాళువాకంటిరేద్రిమ్మరి(-త్రిమ్మరి) వి. హిరణ్యాక్షుడు. నీలా. 2.41. జాళువాగట్టు వి. మేరుపర్వతం, బంగరుకొండ. జాళువాగట్టువిలుకాడు రూ. జాళువాగట్టు విల్కాడు. వి. మేరుధన్వుడు, శివుడు. జాళువాగట్టు విల్కాడు రూ.చూ. జాళువాగట్టు విలుకాడు. వి. మేరుధన్వుడు, శివుడు. జాళువాగుబ్బలి వి. మేరువు, బంగారుకొండ. ఘటికా. 2.228. జాళువాగుబ్బలివిలుకాడు రూ. జాళువాగుబ్బలి విల్కాడు. వి. మేరుధన్వుడు, శివుడు. జాళువాగుబ్బలివిల్కాడు రూ.చూ. జాళువాగుబ్బలి విలుకాడు. వి. మేరుధన్వుడు, శివుడు. జాళువాపఱపయ్య వి. హిరణ్యకశిపుడు. ప్రబంధ. 162. < జాళువా పఱపు + అయ్య. జాళువాబొమ్మ వి. బంగారపు బొమ్మ. ఉ.రా. 4.189. జాళువావింటివాడు విణ. మేరుధన్వుడు, శివుడు. అచ్చ.రా. కిష్కిం. 109.

జాశె రూ. జాళి, జాళియ, జాళియము, జాశెము[1]. వి. అశ్వగతి విశేషం, మండలాకార భ్రమణం. రం.రా.యు. 385 వ, 28 పం.

జాశెము[1] రూ.చూ. జాశె. వి. **1.** మండల భ్రమణం. మను. 4.115; **2.** అశ్వగతి విశేషం, రేచితం. ఆం.భా. 2.198.

జాశెములుద్రిప్ప(-త్రిప్ప) స.క్రి. గిరగిరతిప్పు. జైమిని భా. 5.74.

జాశెము[2] రూ.చూ. జాలియ[2]. వి. పరాలనంచి.

జాళ్వా రూ.చూ. జాళువా. వి. అపరంజి బంగారం, శుద్ధమైన బంగారం. దశా. 2.352.

జాళ్వాకొండ వి. జాళువాగుబ్బలి. చంద్రాంగ. 3.55.

జాళ్వాపీట వి. సువర్ణపీఠం, బంగారుపీట. చంపూ రా. 3.50.

జావ వి. **1.** గంజి. రామలిం. 3; **2.** నూకలు మొ. వాటిలో పలచగా కాచిన పదార్థం. ఆం.భా. 2.250.

సం. ✓సావ-. జారిపోయేది, గంజి; ప్రా. సావ-; పా. సావ-. గంజి.

< ప్రా. సావ-.

జావకుండ వి. పడుగుకు పెట్టే జావకాచేకుండ. జావకారిపోవు అ.క్రి. భయపడిపోవు, నిర్వీర్యుడగు. జావగంజి వి. బియ్యం మెత్తగా ఉడకబెట్టి తీసినగంజి. జావయిపోవు అ.క్రి. భయపడిపోవు, నిర్వీర్యుడగు. < జావ + అయిపోవు.

జావంకము[1] వి. గెలుపుగుర్తు, జయాంకం.

సం. జియాంక-. గెలుపు చిహ్నం.

జావంకము[2] వి. జాము చిన్నె.

సం. యామాంక-. జామగుర్తు.

<జాము + సం. అంక-.

జావడము[1] రూ. జావళము[1]. వి. పిరికితనం, అధైర్యం. భార. ఉద్యో. 3.61.

జావడము[2] రూ. జావళము[2]. వి. గుర్రపుతట్టు, అశ్వవిశేషం. ఆము. 2.96.

జావడము[3] రూ. జావళము[3]. వి. శ్యేనభేదం. ద్వి. హరిశ్చ. పూ. 625.

జావడి[1] వి. చాకలివాడు. ద్వి. భాగ. 9 స్కం.

జావడి[2] చూ. జావడము[1]. విణ. పిరికి.

జావడి[3] రూ.చూ. జావళి. వి. శృంగార గీతం.

జావళము[1] రూ.చూ. జావడము[1]. వి. పిరికితనం, అధైర్యం.

జావళము[2] రూ.చూ. జావడము[2]. వి. గుర్రపుతట్టు, అశ్వగతి విశేషం.

జావళము[3] రూ.చూ. జావడము[3]. వి. ఒకజాతి డేగ.

జావళి రూ. జావడి[3], జావళీ. వి. శృంగారగీతం.

జావళీ రూ.చూ. జావళి. వి. గీతవిశేషం.

జావాను రూ.చూ. జవాను. వి. సేవకుడు, బంట్రోతు.

జావాహిరి రూ.చూ. జవాహిరి. వి. రత్నపుసొమ్ము.

జాస్తి వి. అత్యధికం, మిక్కిలి ఎక్కువ, అదనం.

పో.చూ.సం. జ్యేష్ఠ. శ్రేష్ఠమైన, పెద్ద.

జాస్తికాల్పు వి. ముదురుకాల్పు, ఆములు కుండలు మొ. నవి ఎక్కువగా కాలి ఆకారం చెడిపోయిన తీరు.

జాహిరు వి. ఎరుకచేయటం.

హిం.ఉ. జాహిర్. ప్రకటమైన, విదితమైన.

<ఉ. జాహిర్.

జాహిరుదారు చూ. జాగీరుదారు. వి. సర్కారువారిచే ఇవ్వబడ్డ భూమికి యజమానుడు.

హిం. ఉ. జాహిర్‌దార్. ప్రత్యక్షీకరించ బడ్డవాడు.

<ఉ. జాహిర్‌దార్.

-జి రూ. -జీ[1]. ప్రత్య. పూజ్యుల నామాంతంలో ఉపయోగించే గౌరవవాచకం. కృష్ణరా. 2.90.

హిం. ఉ. జీ. పూజ్యతావాచకం, గౌరవవాచకం.

<ఉ. జీ.

జింసు రూ.చూ. దినుస్సు. వి. సరకు, వస్తువు.

జిక్కు చూ. జిగట. వి. **1.** బంక; **2.** అతుక్కొనే స్వభావం.

జిక్కుతురక వి. పక్షివిశేషం, ఒకానొక పిట్ట. హంస. 3.12.

జిక్కిష్టు వి.బ.వ. జిల్లా కోళ్ళు.

జిగజారు రూ.చూ. డిగ్గజారు. అ.క్రి. దిగజారు, జారిపోవు.

జగజిగలాడు అ.క్రి. వన్నెతేరు.

జిగట రూ. జివట. విణ. స్నిగ్ధమైన, నున్నని. ఆం.భా. 2.252. వి. బందన, బంక, అతుక్కొనే స్వభావం.

క. జిగటు, జిగటె, జిబటు. జిగట, బంక, పక్షుల్ని పట్టడాని కుపయోగించే బంక; మ. చీక్. జిగటగాఉన్న ద్రవం, చెట్టునుండి కారిన బంక.

పో.చూ. సం. చిక్క-. బంక, పక్షుల్ని పట్టటాని కుప యోగించే బంక.

జిగటమట్టి రూ. జిగుటమట్టి. వి. బంకమట్టి, జిగురుగా వుండే మట్టి. **జిగటమన్ను** రూ. జివటమన్ను. వి. బంక మన్ను, జిగురుగా ఉండేమట్టి. **జిగటరకం** వి. పట్టుకుంటే పదలని వాడు అనడం. **జిగటరేవడి** వి. బంకమన్ను కలిసి, నలుపు తెలుపురంగులో ఉండేరేగడి.

జిగటాలు వి. దీపం. జ్యోతి.

జిగి[1] వి. **1.** కాంతి, ప్రకాశం, శోభ. భార. ఉద్యో. 2.114; **2.** కాంతి అనే కావ్యగుణం. ఇందు. 1.34; **3.** సుషమ, అధికకాంతి. ఆం. భా. 1.80; **4.** వన్నె, చెన్ను, జోలి, ఒప్పు; **5.** గట్టి.

జిగిదేఱు (-తేఱు) అ.క్రి. కాంతికలుగు, నిగ్గుదేరు, వన్నెదేరు. హరి. ఉ. 4.250. **జిగినేల** వి. **1.** గట్టినేల; **2.** ఎర్రచెక్కునేల. **జిగిబిగి** వి. సంఘటన, దృఢమైన బంధం (తెనాలిరామకృష్ణుని చాటువు). విణ. ఆశ్చర్యకరమైన. **జిగిరేచాకు** వి. బెత్తెడు వెడల్పున పల్చగా ఉండేరేకు ముక్కని ఒక వేపున పిడిగా పనికి వచ్చేలా చుట్టచుట్టి తయారు చేసిన పనిముట్టు.

జిగి[2] రూ. జిగు. వి. **1.** జొన్న రెగులు, దంటు మీద తెల్ల బంక పట్టే తెగులు; **2.** పాకం, జిగురు.

క. జిగి. మందం, జిగురు.

<క. జిగి.

జిగిమానం రూ. చూ. జిగిమానము. ఏ. జిగురుడనం.

జిగిమానము రూ. జిగిమానం. వి. పిసినితనం, లోభం.

జిగిని వి. **1.** స్త్రీకంఠాభరణ విశేషం; **2.** స్త్రీలగొలుసులోని బిళ్ళ.

హిం. జుగ్‌నీ, జుగ్‌నూ. మిణుగురుపురుగు. కంఠాభరణ విశేషం, మెఱుపు.

<హిం. జుగ్‌నీ.

జిగినిగొలుసు రూ. జిగినీగొలుసు. వి. పతకం ఉండి మెడకు పట్టి ఉండేటట్లుగా తయారు చేసిన ఆభరణ విశేషం.

జిగినీగొలుసు రూ.చూ. జిగినిగొలుసు. వి. పతకం ఉండి మెడకు పట్టి ఉండేలట్లుగా తయారు చేసిన ఆభరణ విశేషం.

జిగిలి[1] విణ. **1.** చిక్కని; **2.** చక్కని, చక్కనైన. వి. అరుగు.

జిగిలికత్తె వి. అందకత్తె, సీటుకత్తె. **జిగిలికాడు** విణ. సౌందర్యవంతుడు, అందగాడు.

జిగిలి[2] రూ. జిగిళి. వి. మొండిరకం కలుపుమొక్క, గోళ్ళ గొండి.

జిగిళి రూ.చూ. జిగిలి[2]. వి. మొండిరకం కలుపుమొక్క.

జిగు రూ.చూ. జిగి[2]. వి. **1.** బంక; **2.** అతుక్కొనే స్వభావం.

జిగుటమట్టి చూ. జిగురు[1].

జిగురు[1] రూ. జివురు[1], జీగురు, జీవురు. వి. **1.** పక్షుల్ని పట్టుకోటానికి గడ చివరన గాని దారం చివరనగాని

రాచిన బందన. కాళ. 4.29 ; **2.** స్నిగ్ధం, నునుపు. ఆం. భా. 2.252 ; **3.** బంక, నిర్వాసం ; **4.** జిగురు పూసిన దారం.

జిగుటమట్టి రూ.చూ. జిగటమట్టి. వి. బంకమన్ను, జిగురుగా ఉండేమట్టి. **జిగురుకొను** అ.క్రి. **1.** జిగట కలది అగు, బంధనగొను. కాళ. 3.21 ; **2.** గట్టిపడు. స.క్రి. బంధుకొను. **జిగురుకండె** రూ.చూ. జిగురుఁగండె. వి. వేటలో పక్షుల్ని పట్టుకోటానికి ఉపయోగించే జిగురు పూసిన కండె. **జిగురుగడ** వి. పక్షుల్ని పొడవటానికి ఉపయోగించేవేట సాధనాల్లో ఒకటి, చివర జిగురు రాచినగడ. పైమని భా. 4.76. వరాహ. 4.75. **జిగురుఁగండ** రూ.చూ. జిగురుఁగండె. వి. బంక పూసిన ఉచ్చు, ఉరివల. **జిగురుఁగండె(-కండె)** రూ. జిగురుకండె, జిగురుఁగండ, జిగుర్గండె, జీగురుఁగండె, వి. పక్షుల్ని పట్టటానికి ఉపయోగించే వేటసాధనం, జిగురుపూసిన కండె. భాగ. 7.57. **జిగురుచుట్టినకండె** వి. వేటలో పక్షుల్ని పట్టుకోటానికి ఉపయోగించే జిగురుపూసిన కండె. కాళ్ల. సం. 12.75. **జిగురుటంబలి** వి. చింతగింజలు మొదలగువానితో జిగురుగా చిక్కగా కాచిన అంబలి. రంగా. చ. 3.97. <జిగురు + అంబలి. **జిగురునవర్ధరాచిలుక** వి. చిక్కున పడినది. **జిగురుపాడి** వి. ఎండించి నలగకొట్టిన తుమ్మబంక. **జిగురుబాయి** వి. మిడత. **జిగురుమన్ను** వి. బంకమన్ను, జిగురుగా ఉండేమట్టి. **జిగురుమాట** రూ.చూ. జిగుర్మాట. వి. వేటసాధనాల్లో ఒకటి, జిగురు రాచినమాట. **జిగురువైచు** అ.క్రి. వలవేయు. **జిగురుసాగు** అ.క్రి. జిగురుపొందు. **జిగుర్గండె (-కండె)** రూ.చూ. జిగురుఁగండె. వి. పక్షుల్ని పట్టటాని కుపయోగించే వేటసాధనం, జిగురుపూసిన కండె. బహుళా. 1.59. **జిగుర్మాట** రూ. జిగురుమాట. వి. జిగురు రాచినమాట, వేటసాధనాల్లో ఒకటి, వేటగాళ్ళు పక్షుల్ని పట్టడానికి బంకపూసిన కట్టె, జిగురుదడ. ప్రబంధ. 190.

జిగురు² చూ. జిగురు¹. వి. విశాఖపట్నంలోని పాలకొండ తాలూకాలోను, కడప, కర్నాటక, చెంగల్పట్, కంబకమ్ కొండల్లోనూ పెరిగే ఒకరకం చెట్టు (Cleistanthus patulus).

జిగుర్గండె చూ. జిగురు¹.

జిగుర్మాట చూ. జిగురు¹.

జిగేలుమను అ.క్రి. కన్నులు మిరుమిట్లు గొను.
<జిగేలు + అను.

జింక¹ వి. **1.** మృగం, లేడి. భార. కర్ణ. 2.273 ; **2.** ఒక జాతి లేడి, న్యంకువు. ఆం. భా. 2.84.
క. తు. జింకె. జింక.

జింకకొమ్ము వి. కానచుట్టు తిరిగిన కొమ్ము. **జింక కొమ్ములు** వి.బ.వ. ఒకజాతి పిండివంటలు. **జింకగుట్టము వలంతి** వి. గాలి, వాయుదేవుడు. **జింకతలచుక్క** వి. మృగశీర్షనక్షత్రం. **జింకతలచుక్కనెల** వి. మార్గశీర్షమాసం. **జింకతలరిక్కనెల** వి. మార్గశీర్షమాసం. **జింకకాలువరి** రూ. జింకకాల్వరి. వి. **1.** చంద్రుడు. అచ్చ. రా. బాల. 3 ; **2.** శివుడు. అచ్చ. రా. బాల. 3. <జింకతాలుపు + -అరి. **జింకతాలుపు** రూ.చూ. జింకతాల్పు. వి. **1.** శివుడు. అచ్చ. రా. యు. 64 ; **2.** చంద్రుడు. వ్య. లేడిని ధరించినవాడు. **జింకకాల్వరి** రూ.చూ. జింకతాలుపరి. వి. **1.** చంద్రుడు ; **2.** శివుడు. <జింకతాల్పు + -అరి. **జింకతాల్పు** రూ. జింకతాలువు. వి. **1.** చంద్రుడు. నీలా. 3.21 ; **2.** శివుడు. **జింకపొక్కిలి** వి. బొ. మృగనాభి, కస్తూరి. అచ్చ. రా. బాల. 167. **జింకపోతు** వి. ఇత్రి, న్యంకువు. **జింకమావుదేవర** వి. వాయుదేవుడు. అచ్చ. రా. కిష్కిం. 93. వ్య. మృగం అశ్వంగా గలవాడు. **జింకరవుతు** రూ. జింకరౌతు. వి. మృగవాహనుడు, వాయువు. వ్య. జింకనెక్కేవాడు. **జింకరోగం** వి. ఒకరకం నరాలజబ్బు, పెర్రి. **జింకరోమాలు** వి.బ.వ. ధాన్యవిశేషం. **జింకరౌతు** రూ.చూ. జింకరవుతు. వి. వాయుదేవుడు. **జింకలంచు** రూ. జిన్కలంచు. వి. జింకల ఆకారంలో డిజైను పడేటట్టు నేసిన అంచు. <జింక¹ + -లు + -అ + అంచు. **జింకవార్వపుజోదు** వి. వాయువు. అచ్చ. రా. యు. 174. <జింక + వార్వము + జోదు. **జింకవార్వపువజీరు** రూ.చూ. జింకవార్వపు వజీరుఁడు. వి. వాయుదేవుడు. **జింకవార్వపువజీరుఁడు** రూ. జింకవార్వపువజీరు. వి. పృషదశ్వుడు, వాయుదేవుడు. అచ్చ. రా. కిష్కిం. 79. వ్య. జింకవాహనం (గుర్రం) గాకల వీరుడు. **జింకెర్ర** వి. జింకరంగు మాదిరి ఎరుపు. <జింక¹ + ఎఱ్ఱ.

జింక² వి. **1.** దొడ్డెకడ్డీ, గుజ్జులమీద బిగించే అడ్డకర్ర ; **2.** దర్వాజా మీద చక్కదనానికి నిలిపిన బొమ్మ.

జింకగుంజ వి. మోటబావి ఉద్దిమీద కామిరెకు పోటీ పెట్టిన ఏటవాలు కొయ్య. **జింకపొట్టి** వి. పంచగుంజను, చూరు వాసాన్ని కలుపుతూ బిగించిన సన్నటి వెదురుకర్ర

జింకం వి. గుల్ల, మెతక.

జింకకారి వి. చవుటినేల, ఉప్పునేల, మరీజిగురుగా ఉండే కారినేల.

జింకపురికొన్న వి. ఎట్టనేలల్లో పండే ఒకరకం జొన్న.

జింకరవడ్లు రూ. జింకరొడ్లు. వి.బ.వ. 'సాంబ'లో ఒకరకం వడ్లు.

జింకరొడ్లు రూ.చూ. జింకరవడ్లు. వి.బ.వ. 'సాంబలో' ఒకరకం వడ్లు.

జింకిలీకము రూ. జింగిలీకము. వి. ఒకానొకమృగం.

జింకు వి. తెల్లని లోహపదార్థం, తుత్తునాగం, యశదం.
ఇం. *Zinc*. తుత్తునాగం.
<ఇం. Zinc.

జింకెర్ర చూ. జింక¹.

జింగిణి విణ. పొట్టి, గిటక, టింగణా.

జింగిలీకము రూ.చూ. జింకిలీకము. వి. ఒకానొకమృగం.

జిజియా రూ.చూ. జీజియా. వి. మహమ్మదీయ పరిపాలకులు అన్యమతస్థులపై విధించే పన్ను.

జిజ్జి వి. నిద్ర. ధ్వన్యనుకరణం.

జింజర్ వి. **1.** అల్లం ; **2.** అల్లంకలిపిన పానీయ విశేషం.
ఇం. *Ginger*. అల్లం, నత్రాఉద్రేకం, ప్రేరణం, లేతఎరుపు చాయ కలిసిన పసుపురంగు.

< ఇం. Ginger.

జింజరీ రూ. జింజిరి, జింజీరు. విణ. గొలుసులవలె పొడుగ్గా ఉన్న. భద్ర.శ. 50. వి. గొలుసు.

హిం. జింజీర్ ; ఉ. జింజీర్. గొలుసు ; పార. జంజీర. గొలుసు ఆకారంకలది ; జంజీర్. గొలుసు.

పో. చూ. నం. శృంఖల-. సంకెల.

< ఉ. జింజీర్.

జింజిరి చూ.చూ. జింజరీ. వి. గొలుసు, హారం.

జింజీరు రూ.చూ. జింజరీ. వి. గొలుసు, సరం, హారం.

జింజురు చూ. జింజరీ. వి. జంఝాటం, తగులం.

జిటేగి వి. తెల్లని పూలుపూసే ఒకరకం చెట్టు. దీనికర్రతో గృహోపకరణ సామగ్రి తయారు చేస్తారు (Dalbergia latifolia).

జిట్ట[1] వి. 1. పెదురుయొక్క ఎన్ను. మను. 4.18 ; 2. కాయ, కోశం. శుక. 1.157.

త. చెతిల్. చేపపొలుసు, చెట్టుకుపైనున్న బెరడు ; మ. చెతుంపు, చెతుంపాల్, చెత్తల్. చేపపొలుసు.

జిట్ట[2] వి. పక్షివిశేషం, చిన్నపందెపు కోడి. ప్రబంధ. 2.34.

జిట్ట[3] వి. 1 చార, రేఖ. వైజ. 4.80 ; 2. బట్టలో గుర్తుకోసం పెట్టేరంగునేత ; 3. నూలుపోగుల లెక్క ; 4. దోనెకు నేతబట్ట చుట్టటానికి దోనెతిప్పే కర్ర ; 5. అయిదుకొలుకుల దారం పెట్టి నేసింది ; 6. చెయ్యి చాచినప్పుడు బొటనవేలి కొనకూ చూపుడు వేలికొనకూ మధ్యనున్న ఎడం.

జిట్టకట్టు స.క్రి. చీరలో, చివరికమ్మికి బొద్దు (లావుదారం) లు పెట్టినేయు. జిట్టకట్టె వి. నేతనేసేటప్పుడు అచ్చుకర్రలు సులువుగా లేవటానికి మగ్గం మీద, దారంతో అడ్డంగా వేలాడదీసిన కొయ్యపుల్ల. జిట్టకమ్మి వి. రెండువైపులా లావు దారాలు పెట్టినేసిన కమ్మి. జిట్టలకమ్మి రూ. జిట్టులకమ్మి. వి. రెండువైపులా లావుదారాలు పెట్టినేసిన కమ్మి.

జిట్ట[4] వి. జేన, పన్నెండంగుళాల పరిమాణం.

జిట్టె(డు) రూ.చూ. జుత్తె(డు). వి. 1. జానెడు ; 2. పన్నెండంగుళాల పరిమాణం.

జిట్ట[5] వి. అమ్మ, బాణం.

జిట్ట[6] వి. తుప్ప, పొద.

జిట్ట[7] వి. 1. నేర్పరి ; 2. పొట్టివాడు.

జిట్రేగి రూ.చూ. జిట్రేగు. వి. కలపకోసం పెంచే ఒక పెద్దచెట్టు (Dalbergia latifolia). జిట్రేగు రూ. జిట్రేగి. వి. కలపకోసం పెంచే ఒకపెద్దచెట్టు (Dalbergia latifolia). జిట్రేని వి. రేగులో మరీ పొట్టిరకం ముళ్ళ మొక్క. < జిట్టరేని < చిట్టి + రేని.

జిట్ట[8] వి. 1. మార్గశీర్షమాసం ; 2. జ్యేష్ఠ.

సం. జ్యేష్ఠ-. ఒకనెల ; జ్యేష్ఠా. ఒకనక్షత్రం, అక్క ; ప్రా. జిట్ఠు-, జేట్ఠు-. పెద్ద, వృద్ధుడు, అన్న.

< ప్రా. జిట్ఠ-.

జిట్టకము వి. 1. గేలిమాట ; 2. విలాస చేష్ట ; 3. విలాసం.

సం. చేష్టా-. పని, నడవడి ; ప్రా. చేట్ఠు-.

జిట్టంగి వి. కాటుకపిట్ట, కూకటిగువ్వ.

జిట్టవరగో(గు వి. పీలువ, మొక్క.

జిట్టాడు అ.క్రి. 1. డోలాయమానమగు ; 2. కొట్టుకొను, గంతులిడు.

జిట్టి వి. 1. చిమ్మట ; 2. తగవు, జట్టి.

జిట్టికడవ రూ.చూ. దిష్టికడవ. వి. దిష్టితీయుడానికి వాడే మట్టి పాత్ర.

జిట్టికుండ రూ.చూ. దిష్టికుండ. వి. దిష్టితీయడానికి వాడే కుండ.

జిట్టీత రూ. జిట్టీదు. వి. ఎడారిలో పెరిగే ఒకరకం ఈతమొక్క (Phoenix acaulis).

జిట్టీదు రూ.చూ. జిట్టీత. వి. చిట్టీతచెట్టు.

జిట్టు వి. 1. గోపాదం ; 2. నాలుగు అంగుళాలు.

జిట్టులకమ్మి రూ.చూ. జిట్టలకమ్మి. వి. రెండువైపులా లావు దారాలు పెట్టి నేసిన కమ్మి.

జిట్టువ వి. పక్షి విశేషం. హంస. 3.12.

జిట్టె వి. కమ్మికి ముందు నన్నగా నేసిన భాగం.

జిట్టె(డు చూ. జిట్ట[1].

జిట్రేగి చూ. జిట్ట[7].

జిట్రేగు చూ. జిట్ట[7].

జిట్రేని చూ. జిట్ట[7].

జిడికిరించు రూ. జిడిగిరించు. అ.క్రి. మోసపుమాటలాడు. స.క్రి. మోసగించు, కికురించు.

జిడిగిరించు రూ.చూ. జిడికిరించు. అ.క్రి. మోసపుమాటలాడు. స.క్రి. మోసగించు, కికురించు.

జిడికిరింత రూ. జిడిగిరింత. వి. 1. మోసపుమాట. ద్వి.హరిశ్చ. ఉ. 620 పం. ; 2. మోసం, కికురింత.

జిడిగిరింత రూ.చూ. జిడికిరింత. వి. 1. మోసపుమాట ; 2. మోసం, కికురింత.

జిడుగు వి. కామలేనిగొడుగు. ఆం.భా. 2.193.

జిడ్కడలి చూ. జిడ్డు[1].

జిడ్డ వి. 1. కలత ; 2. తడబాటు.

జిడ్డి వి. 1. మోటుగుడ్డ. శృం.నై. 7.145 ; 2. దుప్పటి. విణ. మోటైన.

జిడ్డిగిజ్జలి వి. కల్లు తాగే తాటాకుపాయ.

జిడ్డు[1] వి. 1. నెయ్యి మొ. వాటిలోని మెరుగు. హరి.పూ. 5.194 ; 2. జిగురు, బందన. విప్ర. 2.29 ; 3. అనవసరపు పనులకు పోయి డబ్బు దండగ చేసుకోవటం ; 4. పనికాకుండా చేసేవ్యక్తి. విణ. 1. జిడ్డుకలిగిన. ఆము. 1.61 ; 2. స్నిగ్ధమైన, నున్నని. ఆం.భా. 2.256.

క. జిడ్డు. చమురు, జిగురు లేదా నూనెలా ఉన్న పదార్థం ; కుయి. జిందరు. జిగురు, గుగ్గిలం.

జిడ్కడలి రూ. జిడ్డుకడలి, జిడ్డుగడలి. వి. క్షీరసాగరం, పాలసముద్రం. పాండు. 3.151. జిడ్డుకడలి రూ.చూ. జిడ్కడలి. వి. పాలసముద్రం. అచ్చ.రా.యు. 403. జిడ్డుకడలిబిడ్డ వి. లక్ష్మీదేవి. వ్య. పాలసముద్రపు కూతురు. జిడ్డుకడలిబొట్టె వి. లక్ష్మి. వ్య. పాలసముద్రపు బిడ్డ. జిడ్డుకడలియల్లు(డు(-అల్లు(డు) వి. శ్రీమహావిష్ణువు. వ్య. పాల సముద్రుని అల్లుడు. జిడ్డుకిరపడు అ.క్రి. తేటకలిగా ఏర్పడు. జిడ్డుకొను అ.క్రి. జిడ్డగు, జిడ్డుతేలు. పాండు. 4.253. జిడ్డుగడలి రూ.చూ. జిడ్కడలి. వి. పాలసముద్రం.

బహుళా. 4.31. జిడ్డుదేఱు(-తేఱు) అ.క్రి. జిగురగు, జిడ్డగు. జిడ్డునీర్వామి వి. పాలసముద్రం. అచ్చ.రా.బాల. 182. <జిడ్డునీరు+వామి. జిడ్డుపడు రూ. జిడ్డువడు. అ.క్రి. 1. దండగగు; 2. జిడ్డుపట్టు. జిడ్డుపఱుచు స.క్రి. వ్యర్థంచేయు. హర. 2.132. జిడ్డువడు(-వడు) రూ.చూ. జిడ్డుపడు. అ.క్రి. 1. దండగగు; 2. జిడ్డుపట్టు. జిడ్డువదలు అ.క్రి. ఖర్చగు, వెచ్చపోవు. జిడ్డునంద్రపుటల్లుఁడు వి. విష్ణువు. వ్యు. పాలసముద్రపు అల్లుడు.

జిడ్డు[2] వి. వృక్ష విశేషం. హంస. 4.9.

జిడ్డువెంపలి వి. వృక్ష విశేషం హంస. 4.10.

జిత రూ. జితము. విణ. 1. అభ్యస్తమైన; 2. అనుకూలమైన.

క. జిత. స్థిరం;

సం. స్థిత-. ఉన్న.

జితపడు అ.క్రి. 1. అలవాటుపడు; 2. అనుకూలపడు, జతపడు. జితపాటు వి. అభ్యాసం, అలవాటు. జితించు అ.క్రి. 1. అలవాటుపడు, అలవాటగు; 2. జతపడు, అనుకూలమగు; 3. జీర్ణించు.

జితము రూ.చూ. జిత. వి. దృఢం, స్థిరం; 1. అంకపొంకాలు.

జితించు చూ. జిత.

జిత్తు[1] వి. 1. మోసం, మాయ. సారంగ. 3.84; 2. ఉపాయం. దశా. 9.355, ఆం.భా. 1.113.

సం. యుక్తి-. ఉపాయం; ప్రా. జుత్తి. సాధనం, హేతువు; యుత్తి. తగినది; అమా. జిత్తి. యుక్తి, సాధనం;

క. జికుతి, జిగుతి, జిత్తి; తు. జుకుతి; మ. జుక్తి.

<ప్రా. జుత్తి.

జిత్తులకత్తె వి. మాయలాడి. రాధా. 1.36 పు. జిత్తులమారి వి. 1. జిత్తులు చేసే స్వభావం కలవాడు, వంచకుడు; 2. ఉపాయశాలి; 3. మోసకత్తె. జిత్తులవాఁడు విణ. వంచకుడు. ఆం.భా. 3.3.

జిత్తు[2] వి. 1. గోపాదం; 2. నాలుగు అంగుళాలు.

జిదుగు వి. చిన్నమొత్తం, చిల్లర.

జిద్దాజిద్ది వి. పెద్దపోరాటం.

జిద్దు వి. 1. కలహం; 2. కోపం; 3. మొండిపట్టు.

సం. యుధ్. పోరాడు; యుద్ధ-. పోరాటం; హిం. జిద్(ద్). పట్టుదల, దురాగ్రహం; మరా. జిద్. హఠము, పట్టుదల, ఆగ్రహం; ఉ. జిద్(ద్). పట్టుదల, విరుద్ధం, వైమనస్యం; పార. జిద్. విరుద్ధం, పట్టుదల; అర. జిద్(ద్). పట్టుదల, దురాగ్రహం.

<ఉ. జిద్.

జిద్దుగొను(-కొను) స.క్రి. మార్కొను, ఎదుర్కొను. రంగా.చ. 2.40. జిద్దుసేయు(-చేయు) అ.క్రి. 1. మొండిపట్టు పట్టు; 2. పోరాడు.

జిన్ వి. మద్య విశేషం.

ఇం. *Gin*. ధాన్యం లేదా మూట్టనుంచి తయారుచేసిన మద్యం.

<ఇం. Gin.

జిన వి. పిట్టగుడ్డు సొన.

జినక వి. దంటుకు బంకపట్టే తెగులు.

జినస్సు రూ.చూ. దినుస్సు. వి. వస్తువు, సరుకు.

జినికి వి. జిగురుతేలి వాడకానికి పనికివచ్చే స్థితి.

జినిసీ విణ. వస్తుసంబంధమైన. రంగా.చ. 3.9.

ఉ. జిన్సీ, జింసీ. వస్తుసంబంధమైన, పదార్థసంబంధమైనది; పార. జిన్సీ. సామాన్యమైన, సాధారణమైన, పస్తురూపమైన; అర. జిన్స్.

<ఉ. జిన్సీ.

జినిసేదిసు వి. ఒకవిధమైన పిరంగి.

జినుఁగు రూ.చూ. జిలుఁగు. విణ. 1. సన్నని, మృదువైన. ద్వి. పరమ. వి. 5.428 పు.; 2. స్థూలంకాని, సూక్ష్మమైన. అష్టమ. క. 1.49 పు. 4 పం.; 3. చిన్న. వి. గుడ్డపేలిక.

జిన్కలంచు రూ.చూ. జింకలంచు. వి. జింకల ఆకారంలో డిజైను పడేటట్టు నేసినఅంచు.

జిన్ను రూ.చూ. జిలుఁగు. విణ. 1. సన్నని, మృదువైన; 2. సూక్ష్మమైన; 3. సున్నితమైన; 4. చిన్న. వి. గుడ్డపేలిక.

జిందగాని వి. జీవితం.

హిం. జిన్దగానీ. జీవనం, ప్రాణం; మరా. జిన్దగానీ; ఉ. జిన్దహ్గానీ; పార. జిన్దహ్గానీ; అర. జిన్దహ్గానీ.

<ఉ. జిన్దహ్గానీ.

జిందగీ వి. 1. ప్రాణం; 2. జీవితం.

హిం. మరా. ఉ. పార. అర. జిందగీ. జీవితం.

<ఉ. జిందగీ.

జిందఱ చూ. చిందఱ. వి. చిన్నజల్లు, తుంపర, తడిపొడి చినుకులు.

జిన్దానీకమ్మి రూ.చూ. జిమ్దానీకమ్మి. వి. ఒకరకం డిజైన్‌లో నేసిన కమ్మి.

జిన్న[1] రూ. దిన్నె[2]. వి. వృక్షవిశేషం. రసిక. 6.84.

జిన్న[2] వి. ప్రతినిధి.

జిన్ని వి. చిన్ననేరేడు, క్షుద్ర జంబువు.

జిన్నిపళ్లు వి.బ.వ. నేరేడుపళ్ళు.

జిన్నెవండురంగు చూ. జిన్ని. వి. ఒకరకం నల్లరంగు, చాక్‌లెట్ రంగు.

జిమ్మ రూ.చూ. దినుస్సు. వి. సరుకు, వస్తువు.

జిపె వి. జిడ్డుగల నేల.

జిప్ప వి. రెండంచులను కలిపే పళ్ళవంటి పనిముట్టు.

ఇం. *Zipper, Zip-fastener*. రెండంచులను కలిపే 'జిప్' అనే సాధనం.

<ఇం. Zip (fastener).

జిబిరేయు స.క్రి. చివ్వు, చెక్కు.

జిబిలి రూ. జీబిలి. వి. కర్దమలం, గుబిలి, గులిమి.

జిబిలిక రూ. జీబిలిక, జీబులుక. వి. ఒకరకం బీర, నిళాంకుశ; నాగబల. ఆం.భా. 2.56.

జిబులు వి. బంక, జిగురు.

జిబురుకొను స.క్రి. తురుము, కోయు.

జిబువాయు వి. జవ్వాజి, సంకుమదం.

జిబ్బటీ వి. గబ్బిలం. చంద్రభా. 3.48. వ్యు. పట్టిన చోటనే

అంటిపెట్టుకొని ఉండేది.

జిబ్బడాయి రూ. జిబ్బిడాయి. వి. గబ్బిలం. హంస. 3.12. వ్య. పట్టినచోటనే అంటిపెట్టుకొని ఉండేది.

జిబ్బయిపోవు చూ. జిబ్బు.

జిబ్బి రూ.చూ. సిబ్బి. వి. **1.** మూకుడు; **2.** పళ్ళెం.

జిబ్బిరేకు వి. జల్లిమూకుడు, నగభాగం వరకు రంధ్రాలుండి గంజివార్పుకు వాడే రెండంచుల్తో ఉండే మట్టి మూకుడు.

జిబ్బిట వి. గబ్బిలం, జిబ్బటి, జిబ్బడాయి.

జిబ్బిడాయి రూ.చూ. జిబ్బడాయి. వి. గబ్బిలం.

జిబ్బు వి. అంటుకొనటం, అంటిపెట్టుకొని ఉండటం. జైమిని భా. 1.25.

క. జిబ్బు.

జిబ్బయిపోవు అ. క్రి. క్రమాన్పడు, కొయ్యబారు. <జిబ్బు+అయిపోవు.

జిమా రూ.చూ. జిమ్మా. వి. అధీనం, వశం, స్వాధీనం.

జిమిడిక వి. వాద్యవిశేషం, తప్పెట. హంస. 3.29.

జిమిన్‌దారు రూ.చూ. జమీందారు. వి. జమిందారు.

జిమేదారి రూ. జిమ్మేదారి. వి. బాధ్యత.

హిం. జిమ్మాదారి. ఉత్తరదాయిత్వం; ఉ. జిమ్మహ్‌దారీ. ఉత్తరదాయిత్వం.

<ఉ. జిమ్మహ్‌దారీ.

జిమ్‌దానీకమ్మి రూ. జిన్దానీకమ్మి. వి. ఒకరకం డిజైనులో నేసిన కమ్మి.

జిమ్‌నేత వి. కమ్మికి ముందు గీరలు పడేట్టు నేసిననేత.

జిమ్మ[1] వి. **1.** నాలుక; **2.** నోరు.

నం. జిహ్వా. నాలుక; హిం. జిబ్భా, జీభ్.

జిమ్మ[2] వి. చేప.

జిమ్మ[3] రూ.చూ. జిమ్మా. విణ. **1.** మిక్కిలి, అధికమైన; **2.** అధీనమైన.

జిమ్మదిరుగు(-తిరుగు) రూ. దిమ్మతిరుగు. అ.క్రి. దిమ్మతిరుగు. భాస్క.రా.ఆరణ్య. 2.135.

జిమ్మా రూ. జిమా, జిమ్మ[3]. వి. అధీనం, వశం, స్వాధీనం.

హిం. జిమ్మా. బాధ్యత; మరా. జింమా; ఉ. జిమ్మా. ప్రజ్ఞ, ఉత్తరదాయిత్వం; అర. జిమ్మహ్. బాధ్యత.

< ఉ. జిమ్మా.

జిమ్ము రూ.చూ చిమ్ము[1]. అ.క్రి. **1.** (ద్రవవస్తువులు) జిర్రున పైకి ఉరుకు. జైమిని భా. 6.196; **2.** అలుకు, సరిచేసేటప్పుడు పడుగు బాగా బిరుసెక్కడానికి గంజి చిలుకు. వి. కమ్మినేతలో జేనెడు చెరగు నేసిన తరవాత పెట్టిన జంట గీర.

పో. చూ. నం. జీప్. వినురు.

జిమ్మేదారి రూ.చూ. జిమేదారి. వి. బాధ్యత.

జిమ్మేదారిమాన్యం వి. గ్రామంలో న్యాయ విచారణాధికారికిచ్చిన భూమి.

జిమ్మేదారు వి. **1.** పూచీపడేవాడు; **2.** భూమిదున్నేవాడు.

హిం.ఉ. జిమ్మేదార్. బాధ్యత వహించేవాడు.

<ఉ. జిమ్మేదార్.

జియ వి. జువ్వి, తలుపులు చేయడానికి తగిన కలపనిచ్చే పెద్ద చెట్టు.

జియ్య[1] రూ. జీయ, జీయ్య. వి. **1.** వైష్ణవసన్న్యాసి. పండి. చ. 4.283 పు.; **2.** వాత్సల్యం. గౌరవార్థం. భాస్క. రా.యు. 394; **3.** రాజు, ప్రభువు. రామాభ్యు. 5.204; **4.** విష్ణుదేవాలయాధికారి. వైజ. 4.114; **5.** దేవుడు. అచ్చ.రా.బాల. 8; **6.** తండ్రి, కన్నవాడు. అచ్చ.రా. కిష్కిం. 93.

క. జీయ; త. జీయ, జీయర్.

సం. దివ్య-, జీవ-.

<క. జీయ.

జియ్యలు వి.బ.వ. వేల్పులు, జేజేలు, అంకులు.

జియ్య[2] వి. మలం.

జియ్యరు వి. **1.** ప్రభువు, నెల్లూరు శాసనం, ఒంగోలు. శా.సం. 51. క్రీ.శ. 1155; **2.** వైష్ణవ సన్న్యాసి. క్రీడా. పీఠి. 53 వ.; **3.** విష్ణుదేవాలయాధికారి. పరమ. వి. 3.283.

త. జీయర్. వైష్ణవ సన్న్యాసి, ఆదర్శపురుషుడు.

<త. జీయర్.

జిరంగు వి. కొండల్లో తిరిగేదున్న.

జిరతాడు వి. మోటబొక్కెన తొండానికి కిందకట్టే చిన్నతాడు, తొండాపుతాడు.

జిరబాబీ రూ.చూ. జరబాజు. వి. జరీ. హంస. 5.359.

జిరా రూ. జిరాయి, జీరా. **1.** కవచం, ఏనుగులకూ, గుర్రాలకూ పైన వేసే వస్త్ర కవచం. సిం.ద్వా. 8.71, రాజవా. 5.19; **2.** బాణం. సారంగ. 2.128.

హిం. జిరహ్. కవచం; మరా. జిరే, జిరే; ఉ. జిరహ్, జిరిహ్; పార. జిర, జిరహ్, జిరిహ్.

<ఉ. జిరహ్.

జిరాకెంపుటంబారి వి. ఎర్రనిపట్టు అంబారి. **జిరాగుఱ్ఱము** వి. జీనుకట్టిన గుర్రం.

జిరాయతి రూ.చూ. జిరాయితి. వి. పల్లపునేల, దుక్కినేల.

జిరాయతీ రూ.చూ. జిరాయితి. వి. పట్టాభూమి, రైతు శిస్తు చెల్లిస్తూ దున్నుకొనే సొంత భూమి.

జిరాయతీదారు రూ.చూ. జిరాయితీదారు. వి. భూమి పట్టాదారు, భూమిపై పట్టాహక్కు కలిగినవాడు.

జిరాయి రూ.చూ. జిరా. వి. **1.** కవచం; **2.** బాణం.

జిరాయితి రూ. జిరాయతి, జిరాయతీ. వి. **1.** ఇనాము కానిది, రైతుల అధీనపు భూమి; **2.** పల్లపునేల, దుక్కినేల.

హిం. జిరాఅత్, జిరాయత్. వ్యవసాయ సంబంధి; మరా. జిరాఈత్; ఉ. జిరాఅత్; పార. జిరాఅత్; అర. జిరాఅత్. కృషి, పొలానికి చెందిన.

క. జిరాయతు, జిరాయితు. వ్యవసాయానికి ఉపయోగించే భూమి.

<ఉ. జిరాఅత్.

జిరాయితీహక్కు చూ. జిరాయితి. వి. సేద్యం చేసుకొనే హక్కు.

జిరాయితీదారు రూ. జిరాయతీదారు. వి. భూమిపట్టాదారు.

హిం.ఉ. జిరాఅత్‌ఖార్. జిరాయతీ కలవాడు.

జిరి వి. సిరా నిచ్చే ఒకరకం చెట్టు (Semecarpus anacardium).

జిరిమిరి వి. ఒకానొక పిండివంట.

జిరుకుఱాతివాబాటలు వి.బ.వ. ఒక బాలక్రీడ.

జిర్రకొమ్ము వి. నిటారుగా సన్నగా ఉన్న కొమ్ము.

జిర్రతీయు అ.క్రి. నల్లకుండలు కాలేటప్పుడు త్వరగా కాల్పు రావడానికి రేవుకి, రేవుకి మధ్య రంధ్రాలు తీయు.

జిఱ రూ.చూ. జిట్టు. వి. తిరగటంలో ధ్వనికి అనుకరణం. బైమిని భా. 5.192.

జిఱకొట్టు అ.క్రి. 1. గిరికీలుకొట్టు. గౌ.హరి. 605; 2. 'జిరజిర' అనే ధ్వనిని చేయు. పారి. 5.13. **జిఱజిఱ** వి. తిప్పటంలో ధ్వనికి అనుకరణం. ఛాన్ద్రా. ఆరణ్య. 2.125.

జిఱ్ఱు రూ.చూ. జిట్టు. వి. 1. తిరగటంలో అయ్యే ధ్వనికి అనుకరణం; 2. చలాకీ ఎద్దు; 3. బొద్దింక.

జిఱ్ఱుకాకే వి. లోహాలు ఎక్కువగా వేడి ఎక్కడం. **జిఱ్ఱన** క్రి.విణ.ద్రు. 'జిర్ర' అనే ధ్వని కలిగేటట్లుగా. విష్ణు పు. 7.147. **జిఱ్ఱతిరుగు** రూ.చూ. జిఱ్ఱుదిరుగు. అ.క్రి. దిమ్మెక్కి తిరుగు, గిరగిర తిరుగు. **జిఱ్ఱుక్రాడు** రూ. జిట్టు క్రాడు. వి. పరిపక్వించిన తాడు. గౌ.హరి.పూ. 1875 పం. **జిఱ్ఱుదిరుగు(-తిరుగు)** రూ. జిఱ్ఱుతిరుగు. అ.క్రి. దిమ్మెక్కితిరుగు, గిరగిర తిరుగు. భార. కర్ణ. 1.88, శృం. నై. 3.151. **జిఱ్ఱుపోవు(-పోవు)** అ.క్రి. జిర్ర అనే ధ్వని చేత తిరుగుడుపడు, చైతన్యం తప్పు. పి.శకు. 3.115.

జిఱ్ఱు రూ. జిఱ, జిఱ్ఱు. వి. 1. తిరగటంలో ధ్వనికి అనుకరణం. కు.సం. 3.248; 2. గోరు మొ. పెరకటానికి అనుకరణం. భీమ. 6.65; 3. చీదటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. భోజ. 4.280; 4. ఎగయటం మొ. వాటికి అనుకరణం. చంద్రశే. 3.64; 5. చిమ్మట కూత.

జిఱ్ఱుక్రాడు రూ.చూ. జిఱ్ఱుక్రాడు. వి. పరిపక్వించిన తాడు. **జిఱ్ఱున** క్రి.విణ.ద్రు. ఆకస్మికంగా, చటాలున. **జిఱ్ఱునఁజీదు** న.క్రి. జిర్రు అనే ధ్వని కలిగేటట్లు చీదు. ధ్వన్యను. కాళ. 2.148. **జిఱ్ఱునఁదిగుచు** న.క్రి. చరాలున లాగు, ధ్వన్యను. కాళ. 3.115. **జిఱ్ఱుమను** అ.క్రి. అనహ్యం గొల్పు. <జిఱ్ఱు+అను.

జిల[1] వి. 1. దురద, తీపి. ఆం.భా. 2.129; 2. తడి.

కుయి. సిలిసిలిఅవ. దురదపుట్టు, ఒళ్ళుజల్లుమను, జలదరించు.

జిలకంద వి. దురదపుట్టించే కంద. **జిలపుట్టు** అ.క్రి. 1. కొద్దిగా తడి కలుగు; 2. నన కలుగు.

జిల[2] వి. బతికి ఉన్న గొర్రె బొచ్చుకు ఉండే నిగనిగ.

జిల[3] వి. గొడ, ఆకుపెంకులున్న ఇళ్ళచూరు జారకుండా వాసాల చివర వేసిన బెజ్జంలో బిగించిన కొయ్యముక్క.

జిలకరమొలకొలుకులు చూ. జిల్కఱ. వి.బ.వ. గింజ మరీ సన్నంగా ఉండే మంచి రకం వడ్లు.

జిలకరసవ్వం చూ. జిల్కఱ. వి. సన్నరకం ధాన్య విశేషం.

జిలకఱ రూ.చూ. జిల్కఱ. వి. కూరల్లో వాడే ఒక దినుసు.

జిలకఱరాజనములు రూ.చూ. జిలకఱరాజనాలు. వి.బ.వ. సన్నవడ్లు. **జిలకఱరాజనాలు** రూ. జిలకఱరాజనములు. వి.బ.వ. జీలకర్రలాగ ఉండే ధాన్య విశేషం. హంస. 4.128.

జిలక్కట్టు రూ.చూ. జిల్కఱ. వి. కూరల్లో వాడే ఒక దినుసు. హంస. 2.229.

జిలగ వి. పెలితి, లోటు, కొరత.

జిలగరి వి. ఒకానొక క్షుద్రజాతి.

జిలజిల వి. 1. నాలుక మొ. నవి చెమ్మగిల్లటంలో అయ్యే అనుకరణం. రసిక. 1.90; 2. వ్యాపించటంలో అయ్యే అనుకరణం. రంగా. చ. 3.187.

జిలజిలమను అ.క్రి. 1. చెమ్మగిల్లటంలో ధ్వన్యనుకరణం. రాధికా. 3.110; 2. వ్యాపించటంలో ధ్వన్యనుకరణం. <జిలజిల+అను. **జిలజిలాడు** అ.క్రి. దురద పెట్టు. <జిలజిల+-లు+ఆడు.

జిలమ రూ. జిల్మ. వి. ఒకరకం పైరు.

జిలమబుడుతలు రూ. జిల్మబుడుతలు. వి.బ.వ. ధాన్య విశేషం. ప్రబంధ. 112. **జిలమలు** రూ. జిల్మలు. వి.బ.వ. ఒకరకం వడ్లు.

జిలాబి రూ.చూ. జిలేబి. వి. జంతికచుట్లు, సాకెనత్తులు.

జిలి విణ. తియ్యని, కమ్మని.

జిలిజాలిక విణ. తియ్యని, కమ్మని.

జిలితొగలరాజనములు వి.బ.వ. ధాన్యవిశేషం. హంస. 4.128.

జిలిబి రూ. జీవిలి. వి. కర్దమలం, గుబిలి. సిం. ద్వా. 1.100.

జిలిబిలి విణ. 1. చిన్న. దశకు. 11.58; 2. అల్పమైన, కొంచెమైన, సూక్ష్మమైన. మార్క. 1.48, రం. రా. ఆరణ్య. 145 పు.; 3. శృంగారసంబంధమైన. భాగ. 10పూ. 770; 4. అవ్యక్తమధురమైన. మను. 2.27; 5. మనోహరమైన, ఇంపైన. విజయ. 3.225; 6. పదునైన; 7. నునుపైన; 8. ఆందమయిన; 9. దట్టమయిన; క్రి.విణ. 1. సొగసుగా. కువ. చ. 2.29; 2. మెల్లగా, మందంగా. పద్మ. 7.168. వి. 1. వాలపాశ్యా విశేషం, కొప్పు మీద పెట్టుకొనే ఆభరణ విశేషం. ఆం.భా. 2.147; 2. నన్న గళ్ళ పట్టు చీర; 3. రిబ్బను.

జిలిబిలిచీర వి. చిన్నచిన్న గళ్ళుగల సన్నని పట్టుచీర. **జిలిబిలిజల్లి** వి. పాపటబొట్టు, జడబిళ్ళ. **జిలిబిలిపోవు** రూ.చూ. జిలిబిలిపోవు. అ.క్రి. ఒప్పు, వేడుకపడు. **జిలిబిలిపోవు (-పోవు)** రూ. జిలిబిలిపోవు. అ.క్రి. 1. ప్రకాశించు, ఒప్పు, పండి. చ. 4.296; 2. సందడించు, అధికమగు. బసవ. 7పు. 519పం; 3. తమకపడు, తొట్రుపడు. శృం.నై. 7.103.

జిలిబిలిక చూ. జిబిలిక. వి. బీర, జిబిలిక.

జిలుకర వి. ఒకరకం పిండివంట.

జిలుగక్షరాలు చూ. జిలుగు[2].

జిలుగు[1] వి. స్వర్ణపుష్పి, వృక్షం. హంస. 4.10.

జిలుగు[2] వి. 1. చిక్కు. యయా. 2.73; 2. గొలుసు కట్టురాత; న.క్రి. అక్షరాల్ని గొలుసు కట్టుగారాయు.

క. గీఱు. గీరు, గీతలుగీయు; కీఱు. గీచు, గోకు, కొడ. గి.చ్. (గి-చి). గీచడంతో మచ్చచేయు; తు. కీరుని, గీరుని. గోళ్ళతోదెబ్బను కొద్దిగా గీచు; గీచుని. కలంతో గీతలుపెట్టు; త. కీఱు. గీకు, గీతలుగీయు, గిలికివ్రాయు, వ్రాయు; కో. క-ర. గీత; గోం. కీర్. దెబ్బ; కుయి. గిర. గీత, మచ్చ, గీకు; పర్జి. గిర్. గీత, మచ్చ.

పో.చూ. సం. కిరక-. వ్రాతకాడు.

జిలుగక్షరాలు వి.బ.వ. గొలుసు కట్టుగా రాసినరాతలు. <జిలుగు + అక్షరాలు. జిలుగుబార్డర్ వి. అక్కడక్కడ చుక్కలుపడేట్టు చేత్తోరంగు అద్దిన అంచు. జిలుగువాన వి. తుంపరగా పడేవాన. జిలుగువ్రాత వి. గొలుసురాత.

జిలుగు రూ. జిణుగు, జిన్ను, జిలువు, జిల్లు. వి. **1.** సన్నని వస్త్రం, సూక్ష్మ వస్త్రం, మృదువైన వస్త్రం. రం. రా. బాల. 74పు. 29పం.; **2.** చెలువు. కవిరాజ. 1.192; **3.** గుడ్డపేలిక; విణ. **1.** సాంద్రమైన, దట్టమైన. రం.రా. సుందర. 244 పు. 12 పం.; **2.** సూక్ష్మమైన, సన్నని, మృదువైన. మను. 3.83; **3.** అల్పమైన, కొంచెమైన. పారి. 2.47; **4.** ముద్దయిన. సారంగ. 1.10; **5.** వాడియైన. భక. 1.74; **6.** చిన్న; **7.** మెత్తని.

క. జిణుగు, జిణుగు, జినగు, జినుగు. నాజూకు దనం లేదా సన్నదనం (నేత, దారం, పొడి, రాసే అక్షరాలు మొ. వాటిలా).

సం. జాలికా. మేలుమునుగు, స్త్రీలు మునుగు వేను కొనే వలవంటి వస్త్రవిశేషం.

జిలుగువన్నెలు రూ. జిల్లువన్నెలు. వి.బ.వ. వస్త్ర విశేషం. యయా. 4.122.

జిలువారు చూ. జిలువు.

జిలువు రూ.చూ. జిలుగు. వి. **1.** చెలువు; **2.** అందం; **3.** సన్ననిబట్ట; విణ. **1.** ఇంపయిన; **2.** సన్నని; **3.** కొంచెమయిన; 4. చిన్న.

జిలువారు విణ. అందమైన. శృం. నై. 1.5. <జిలువు + -ఆరు.

జిలే వి. జిల్లాలు, రెండు రకానాల పరిమితి.

హిం. జిలా. ప్రాంతం, ప్రదేశం, జిలే. జిల్లాలు; మరా. జిల్లా. ప్రదేశభాగం, జిల్లా; ఉ. జిలా, జిలీఆ. మండలం, కలక్టరు అధీనంలో ఉన్న భాగం; అర. జీల్. జిలే. జిల్లాలు.

<ఉ. జిలే.

జిలేబి రూ. జిలాబి, జిలోబి, జిల్లేబి. వి. భక్ష్య విశేషం, జంతిక చుట్లు, తినటానికి తయారుచేయబడ్డ ఒకరకం తీపి పదార్థం.

హిం. జిలేబీ. తీపి భక్ష్యపదార్థం.

<హిం. జిలేబీ.

జిలోబి రూ.చూ. జిలేబి. వి. భక్ష్యవిశేషం.

జిల్కఱ రూ. జిలకఱ, జిలకఱ్ఱ, జిల్కఱ్ఱ, జీలకఱ, జీలకఱ్ఱ. వి. కూరల్లోవాడే ఒకదినుసు, ధం.రా. బాల, 76పు, 8పం.

సం. జీరక-. జీలకర్ర; ప్రా. జీరయ.

క. జీరగె, జీరిగె; తు. జీరదరి, జీరిగె; త.మ. చీరకమ్. కువి. జిల్లకరఱ్ఱు.

<సం. జీరక- + కఱ్ఱ.

జిల్కఱ్ఱ రూ.చూ. జిల్కఱ. వి. జీలకర్ర. కూరలోవాడే ఒకరకం దినుసు.

జిల్లు రూ.చూ. జిలుగు. విణ. **1.** సూక్ష్మమైన, సన్నని, మోటు కాని. కాశీ. 3.118; **2.** అల్పమైన, చిన్న. ఆము. 5.74; **3.** (శిల్పంలో) సున్నితమైన. నీలా. 1.30; వి. **1.** సన్నని బట్ట; **2.** అందం.

జిల్లునవ్వు వి. మందహాసం. ఉ.రా. 6.50. జిల్లువన్నెలు రూ.చూ. జిలుగువన్నెలు. వి.బ.వ. వస్త్రవిశేషం.

జిల్మ రూ.చూ. జిలమ. వి. ఒక దినుసుపైరు.

జిల్మబుడతలు రూ.చూ. జిలమబుడతలు. వి.బ.వ. ధాన్యవిశేషం. హంస. 4.128. జిల్మలు రూ.చూ. జిలమలు. వి.బ.వ. ఒకరకం వడ్లు.

జిల్ల[1] రూ. చూ. చిల్ల[1]. వి. **1.** పిల్లలు ఆడుకొనటానికి ఉపయోగించే గుండ్రని రాతిముక్క; **2.** బిల్లగోడాటలోని బిళ్ళ, గోటిబిళ్ళ, తొక్కుడుబిళ్ళ; **3.** కపిలకాడికి కట్టిన వారిజిలో దానతొండపు తాటిని చొప్పించి బిగించే గట్టికొయ్య పుల్ల; **4.** గొడ, ఆకుపెంకు కప్పులున్న ఇళ్ళచూరు జారకుండా వాసాల చివర వేసిన బెజ్జంలో బిగించిన కొయ్యముక్క.

తు. మ. చిల్లు; త. చిల్లు. రాతిముక్క, పిల్లలు ఆటల్లో ఉపయోగించే గుండ్రటి బిల్ల, చక్రం.

జిల్లజీర్కులు వి.బ.వ. బాల్యక్రీడా విశేషం. యయా. 2.35.

జిల్ల[2] వి. **1.** నేతలో నిలువకు పనికివచ్చే నూలు; **2.** పడుగు పోగుల్లో కొంతభాగం; **3.** పట్టుదారం చుట్ట.

జిల్లపోసులు వి.బ.వ. అచ్చుబద్దె చివరి పోగులు నమంగా కోసి పడుగుపోగులకు అతికే పోగులు.

జిల్లపురుగు వి. బొద్దింక.

జిల్లా[1] వి. దేశంలో ఒక పరిమిత భాగం.

హిం. జిలా. ప్రాంతం, ప్రదేశం; మరా. జిల్యా; ఉ. జిల్‌ఆ; అర. జిల్‌ఆ.

<ఉ. జిల్‌ఆ.

జిల్లా[2] వి. బొద్దీగ.

జిల్లాదారుడు వి. మండలాధికారి.

హిం. ఉ. జిలాదార్. జిల్లా అధికారి.

<ఉ. జిలాదార్.

జిల్లి వి. మాంసం మీద ఉండే సన్నని చర్మం. బసవ. 7.38.

సం. ఝిల్లీ. ఈలపురుగు, మాడినఅన్నం.

జిల్లిమూకుడు రూ.చూ. జల్లిమూకుడు. వి. చిల్లులమూకుడు.

జిల్లీ వి. చిన్నతూటా, ఒకబాణసంచు.

జిల్లు వి. **1.** కారటంలో ధ్వనికి అనుకరణం. భాగ. 8.252; **2.** చల్లటంలో ధ్వనికి అనుకరణం. పెద్దనచాటువు; **3.** చలిని తెలిపే ధ్వనికి అనుకరణం; **4.** మందు మొ. మింగటం వల్ల నాలుక లోనికి లాగటంలో అయ్యే ధ్వనికి

అనుకరణం.

క. జిల్లు. చల్లని నీళ్ళు ముట్టుకున్నప్పుడు కలిగే అనుభవం; త. చిలుచిలు. చల్లదనాన్ని అనుభవించు, చల్లగా ఉండు; కువి. జిలి. చల్లని, చల్లదనం.

జిల్లుమను అ.క్రి. **1.** నెత్తురు మొ. వెలికిఉబుకు; **2.** ఒళ్ళు జల్లుమను.

జిల్లెడు రూ.చూ. జిల్లేడు. వి. అర్కం.

జిల్లేడు రూ. జిల్లెడు. వి. అర్కం. తెలుపుఊదారంగు పూలుకల్గి దూదినిచ్చే ఒకరకం చెట్టు (Calotropis gigntea).

జిల్లేడుకాయ వి. **1.** జిల్లేడుకాయ ఆకారం కలిగిలోపల పూర్ణంకల పిండి వంట. కాశీ. 7.185; **2.** జిల్లేడు యొక్క కాయ.

జిల్లేదారు వి. రెవెన్యూ ఇన్స్పెక్టరు.

హిం. ఉ. జిలేదార్. జిల్లాలలో పన్ను వసూలుచేసే ఉద్యోగి.

<ఉ. జిలేదార్.

జిల్లేబి రూ.చూ. జిలేబి. వి. భక్ష్యవిశేషం.

జివ వి. **1.** కోరిక; **2.** చాపల్యం.

సం. జివ-. వేగం, వడి.

<సం. జవ- (అర్థవిపరి.).

జివజివ వి. అవయవం యొక్క తిమ్మిరి.

క. జుమ్, జుమీ, జుమ, జుము, జుమ్ము. చలి అనుభవిస్తున్నప్పుడు చేసే శబ్దానుకరణం, అవయవాన్ని ఒకేచోట ఉంచినప్పుడయ్యే తిమ్మిరికి అనుకరణం; జుర్ర్. నడచిన తరువాత పాదాలనొప్పిని, అలుపును వ్యక్తంచేసే శబ్దం; కొడ. జివ్-జివ్-ఇన్. నాగుపాముకాటుతో తిమ్మిరెక్కడం, (అవయవాలు) ముడుచుకు కూర్చోవడం వల్లలేదా ఎక్కువగా అలసి పోవటంవలన అయిన అనుభవం.

పో.చూ. సం. జివ-. వేగం.

జివట రూ.చూ. జిగట. వి. బంక, అతుక్కునే స్వభావం.

జివటమన్ను రూ.చూ. జిగటమన్ను. వి. బంకమన్ను, జిగురుగా ఉండేమట్టి.

జివుక రూ. జీవుక. వి. జతుక, చివుకపిట్ట, గబ్బిలాయి.

సం. జతుకా. గబ్బిలం.

జివుత వి. జీవించిన పుత్రులుకలది.

సం. జీవపుత్రా. జీవించిన పుత్రులుకలది; ప్రా. జీవపుత్త-.

<ప్రా. జీవపుత్త-.

జివురు[1] రూ.చూ. జిగురు[1]. వి. బంక.

జివురు[2] స.క్రి. కొడవలితో కర్రను నునుపుచేయు.

జివ్వ(లు) వి. మెత, కుత్తుక, గొంతుక.

జివ్వంకలువంగు అ.క్రి. జివ్వుజివ్వున ఆడుతూపంగిపోవు. కు. నం. 9.113.

జివ్వాడు రూ. జవ్వాడు. అ.క్రి. కదులు, చలించు. రం. రా. యు. ద్వి. పరమ. వి. 4.291 పు.

జివ్వి రూ.చూ. జువ్వి. వి. జువ్వి. దర్వాచాలు, తలుపులు చేయడానికి తగినకలప నిచ్చే పెద్దచెట్టు.

జివ్వు[1] వి. వేడిసోకటం వల్ల ఆకులు మొ. ముణగటానికి అనుకరణం. శ్యం. నై. 2.119; **2.** ఎండటం మొ. వాటిలో అయ్యే అనుకరణం. జైమిని భా. 8.101; **3.** నీరు ఇగరటానికి అనుకరణం. కాళ. 3.50; **4.** నరంమీది పుండు పెట్టే బాధను తెలిపే పదం.

జివ్వున క్రి. విణ. ద్రు. ఒక్కసారిగా, వడిగా.

జివ్వు[2] స.క్రి. చివ్వు, చెక్కు.

జివ్వురు వి. చిమడటంలో అయ్యే అనుకరణం.

జిష్టికుండ రూ.చూ. దిష్టికుండ. వి. దిష్టికుండ.

జిష్టిబొమ్మ రూ.చూ. దిష్టిబొమ్మ. వి. దృష్టిదోషం తగల కుండా పొలంలో ఏర్పరచిన బొమ్మ.

జిష్టి రూ.చూ. దిష్టి. వి. చెడుచూపు.

-జీ[1] రూ.చూ. -జి. ప్రత్య. **1.** పూజ్యుల పేర్ల చివర వచ్చే గౌరవ వాచకం. రంగా.చ. 2.53; **2.** బాబయ్య; **3.** అయ్య.

జీ[2] వి. పారావత విశేషం. సారంగ. 1 117.

జీగు రూ. జీంగ. వి. జీలుగుగడ్డి, మెత్తటి కలప.

జీగురు రూ.చూ. జిగురు[1]. వి. బందనం, బంక.

జీగురుగండె (-కండె) రూ.చూ. జిగురుగండె. వి. **1.** జిగురు రాసిన కండె. యయా. 1.114; **2.** వల. జీగురుమను అ.క్రి. ఈసురోమను, జీగురులాడు. <జీగురు +అను. జీగురులాడు అ.క్రి. ఈసురోమను. <జీగురు + -లు + ఆడు.

జీంగ రూ.చూ. జీగు. వి. జీలుగు గడ్డి, మెత్తటి కలప.

జీచి వి. మిద్దె పంచ.

జీజియా రూ. జిజియా. వి. మహమ్మదీయ శాసకులు ఇతర మతస్థులపై విధించిన పన్ను. విశ్వే.శ. 57.

హిం. జిజియా, జిజియా. ముస్లిం పరిపాలనలో ఇతర మతస్థులపై విధించే పన్ను; మరా. ఝిజియా. పన్ను; ఉ. జిజ్యా. ధర్మకరం. పన్ను; పార. జిజ్యాత్. పన్ను, ఉపహారం; అర. జిజ్ యా. పన్ను.

<ఉ. జిజ్యా.

జీజిలి వి. చెవి గులిమి.

జీడ రూ.చూ. చీడ. వి. కూరగాయలు, పెసర, పొగాకు మొ. చాల రకాల పైర్లకు పట్టే పేను లేక దోమ జాతికి చెందిన పురుగు, చీడ.

జీడపట్టు రూ.చూ. చీడపట్టు. అ.క్రి. **1.** నస్యాదులకు పురుగు పట్టు; **2.** పీడతగులు. **జీడపురుగు** రూ.చూ. చీడపురుగు. వి. కూరగాయలు, పెసర, పొగాకు మొ. రకాల పైర్లకు పట్టే పేను లేక దోమ జాతికి చెందిన పురుగు.

జీడి రూ. జీడియ[1], జీడె[1]. వి. **1.** ముంత మామిడి, మామిడి మొదలైన వాటి తొడిమ మొదట ఉండే పాలు. పి.శకు. 3.190; **2.** భల్లాతకి, నల్లజీడి. వేంక. పంచ. 4.522; **3.** మామిడి టెంకలో ఉన్న పప్పు; **4.** ఉష్ణ ప్రాంతాల్లో గుబురుగా పెరిగే చెట్టు.

క. కేర్, గేర్. నల్ల జీడిగింజ; తు. గేరు, కాయి, గేరె-కాయి, గేరు-కాయి. నల్ల జీడిగింజ; త. చేర్.

నల్ల జీడిచెట్టు; చే౯-కొట్టె. నల్ల జీడిగింజ; చే-పాలమ్. నల్ల జీడిగింజ; మ. చేర్. నల్ల జీడిచెట్టు.

జీడిగింజ వి. అరుమ్కరం, ముంత మామిడి గింజ. **జీడినిట్టిఅచ్చొత్తు** న. క్రి. ఓడిపోయాడని తెలపటానికి జీడితో జింక బొమ్మను ముద్రించు. **జీడిపప్పు** వి. జీడి మామిడి పప్పు, ముంత మామిడి పప్పు. **జీడిపాల** వి. వృక్ష విశేషం. హంస. 4.11. **జీడిపాలు** వి. (పశువు) ఈనకముందు పిండికితే వచ్చే పాలు. **జీడిపెట్టు** అ.క్రి. నల్లజీడి కాల్చి అంటించు. **జీడిపొప్పిళి** వి. జోడు నాష్మారీ చీర మాదిరిగా నేసిన ఒక రకం చీర, రెండు ఎర్రపోగుల మధ్య ఒక నల్లపోగు పెట్టి నేసిన గళ్ళ చీర. **జీడిమామిడి** వి. పసుపు-ఎరుపు రంగు పళ్ళతో సముద్ర తీరాల్లో పెరిగే ఒక రకం చెట్టు, ముంత మామిడి, దీని గింజలు కాల్చి జీడిపప్పు తయారు చేస్తారు. హంస. 4.11 (Anacardium occidentate).

జీడియ[1] రూ.చూ. జీడి. వి. ముంత మామిడి.

జీడియ[2] రూ.చూ. జీడె[2]. వి. భక్ష్య విశేషం.

జీడె[1] రూ.చూ. జీడి. వి. ముంత మామిడి.

జీడె[2] రూ. జీడియ[2]. వి. భక్ష్య విశేషం. చెన్న బసవ. 3.73.

క. చీడె. చలువరాతి ఆకారంలో ఉండి నేతిలోగాని నూనెలోగాని వేయించిన ఒక విధమైన తీపి పిండి వంట; త. చీటు. వరిపిండితో చేసిన గుండ్రని చిన్న బిళ్ళ (భక్ష్యం); మ. చీడు. గుండ్రని రొట్టె లేదా కోడి గుడ్డుతో చేసిన అట్టు.

జీడెం వి. కోసుగా పేర్చిన పంట గడ్డికుప్ప.

జీండ్రము విణ. **1.** తుచ్ఛమైన, నీచమైన. అహల్యా. 1.97; **2.** కిందిదైన. వి. **1.** దురవస్థ; **2.** పీనుగు పెంట.

త. సీండ్రమ్. తుచ్ఛ సంభాషణం.

జీండ్రు వి. యిల్లి క్రిమి పక్షి మొ. వాటి ధ్వనికి అనుకరణం. వాల్మీ. 2.82.

జీండ్రుక వి. యిల్లిక, ఈలపురుగు. ద్వి.పరమ. వి. 7.499 పు.

జీతకాఁడు చూ. జీతము.

జీతగాఁడు చూ. జీతము.

జీతఠావు చూ. జీతము.

జీతనాతములు చూ. జీతము.

జీతపట్టు చూ. జీతము.

జీతపురాళ్లు చూ. జీతము.

జీతభుక్తి చూ. జీతము.

జీతము వి. వేతనం, సేవకులకు జీవనార్థం ఇచ్చే సొమ్ము, కూలి, సంబళిక. భార. సభా. 1.37.

సం. జీవిత-. జీవిక; ప్రా. జీఅణ-. జీవనం; జీవిఅ. జీవనం.

క. జీత. సంబళం; కువి. జీతామి. వేతనం.

<సం. జీవిత-.

జీతకాఁడు రూ.చూ. జీతగాఁడు. వి. కూలివాడు, సేవకుడు. ఆం. భా. 2.288. **జీతగాఁడు (-కాఁడు)** రూ. జీతకాఁడు. వి. **1.** కూలివాడు, సేవకుడు, ఆం. భా. 2.184; **2.** కమతగాడు, పాలేరు. **జీతఠావు** వి. జీవించటానికి ఇచ్చే దానం. ద.హిం.శా. సంపు. 10. శా.సం. 422. క్రీ.శ. 1269. **జీతనాతములు** వి.బ.వ. జీతబత్తెలు. రాజవా. 2.34. **జీతపట్టు** వి. జీవనాధారమైన స్థితి, స్థలం. ద.హిం.శా. సంపు. 10. శా.సం. 690. క్రీ.శ. 1139. **జీతపురాళ్లు** వి.బ.వ. జీతంగా వచ్చే రూపాయలు. **జీతభుక్తి** వి. జీవిత భుక్తి దానం, జీవించటానికి ఇచ్చే దానం. ద.హిం.శా. సంపు. 5. శా.సం. 1188. క్రీ.శ. 1250. **జీతముచేయు** అ.క్రి ఉద్యోగమిచ్చు. **జీతముపెట్టనిబంటు** వి. జీతం లేకుండా సేవకునిలా పనిచేసేవాడు. **జీతముసేయు (-చేయు)** అ.క్రి. జీతమిచ్చు. కు.సం. 4.92. **జీతవర్తన** వి. జీతవృత్తి. ద.హిం.శా. సంపు. 10. శా.సం. 740. **జీతాలపొలము** వి. జీవనార్థం అనుభవిస్తున్న భూమి. ద.హిం.శా. సంపు. 10. శా.సం. 377.

జీతవర్తన చూ. జీతము.

జీతాలపొలము చూ. జీతము.

జీతులు వి.బ.వ. అభిలాషలు.

హిం. ఉ. జీత్. జయం, లాభం.

జీదర చూ. చీదఱ. వి. తడి పొడి చినుకుల వాన.

జీన్ రూ.చూ. చీని. విణ. శిల్పంలో సున్నితమైన. హంస. 1.75.

జీనగ వి. పశువులకు వచ్చే జీర్ణకోశవ్యాధి, పేడ వెయ్యక పోవటం, కృశించిపోవటం ఈ వ్యాధి లక్షణాలు.

జీనపటము వి. దట్టీ, కాసె, నడికట్టు. విష్ణు పు. 6.303.

జీనపట్టి వి. దట్టీ.

జీనము రూ.చూ. జానము. వి. గుర్రం పల్లానికి కిందవేసే మెత్త. ఆం.భా. 2.199.

జీని రూ.చూ. చీని. విణ. **1.** శిల్పంలో సున్నితమైన. విజయ. 2.26; **2.** నాణ్యమైన, పనితనంకల.

జీనిగపని రూ.చూ. జీనిపని. వి. కొయ్య బొమ్మలకు, దేవుని వాహనాలకు వేసే రంగుపని, బచ్చెన. **జీనిగలవాఁడు (-కలవాఁడు)** విణ. **1.** బచ్చన వేసేవాడు; **2.** చర్మకారుడు, ముచ్చివాడు. **జీనిగలవాళ్ళు (-కలవాళ్ళు)** విణ.బ.వ. అద్దకానికి పనికివచ్చే కొయ్య అచ్చులు చెక్కేవాళ్ళు. **జీనిగిరి** వి. జీలుగు, బొందు బెండు చెట్టు. **జీనిగిరివాఁడు** విణ. **1.** ముచ్చివాడు, చర్మకారుడు; **2.** కర్రబొమ్మలు మొ. చేసి రంగులు వేసేవాడు. **జీనిపని** రూ. జీనిగపని. వి. నగిషీపని, చెక్కడపు పని. **జీనిమద్ది** వి. మట్టి కప్పుగల గుండ్రటి ఇల్లు. **జీనిసరిపెణ** వి. మెడలోని చెక్కుడుపని చేసిన ఒకరకమైన గొలుసు. దశా. 7.127. **జీనిసరులు** వి.బ.వ. ధాన్యవిశేషం. హంస. 4.128. **జీనిసుర(టి** వి. శిల్పం చెక్కిన విసనకర్ర. వాల్మీ. 3.30.

జీనీ రూ.చూ. చీని. విణ. నాణెమైన, శ్రేష్ఠమైన. శుక. 2.549.

జీను[1] వి. క్షీరనైవేద్యం. ద.హిం.శా. సంపు. 6. శా.సం. 874 క్రీ.శ. 1377.

జీను[2] రూ.చూ. జానము. వి. **1.** జానం, గుర్రంమీద వేసే పల్లం. వేణుశ. 13; **2.** ఎద్దులకు అలంకారంగా నడుం చుట్టూ వేసే తోలుపట్టీ.

జీను[3] వి. లంగరు. భక. 2.11.

జీనువ రూ. చీనివాయి, జీనువాయి. వి. పక్షివిశేషం, లిక్కుపిట్ట. వేంక.పంచ. 4.404. వ్యు. లంగరువంటి నోరు కలది. **జీనువముక్కలు** వి.బ.వ. ధాన్య విశేషం. హంస. 4.128. **జీనువాయి** రూ.చూ. జీనువ. వి. పక్షి విశేషం. శశా. 2.98. లంగరువంటి నోరు కలది.

జీనుగు రూ.చూ. జీలుగు[1]. వి. బొండుబెండు చెట్టు.

జీనుగ్రోవి(-క్రోవి) వి. నాగసరం, సన్నాయి, పాములవాడు ఊదే బుర్ర.

జీనుడు వి. ముదునలి, ముదుక, ముసలి.

సం. జీర్ణ-. శిథిలమైన, ముదునలి, చిరిగిన; ప్రా. జిణ్ణ-. చిరిగిన, జీర్ణమైన; పా. జిణ్ణ-, జిణ్ణక-. శిథిలమైన; అ. జీన్. చిరిగిన, శిథిలమైన; బెం. జీన; ఒ. జీన. మిక్కిలి పాతవైన; హిం. జీన్. మునలి, ముసలివాడు.

జీప్ వి. ఒకరకపు చిన్న మోటారుశకటం.

ఇం. *Jeep*. చిన్న మోటారుశకటం.

< ఇం. Jeep.

జీపుకాటుఅంచు రూ. జీప్‌కాటిఅంచు. వి. రెండు వరసల్లో మొగ్గలు పెట్టి, మధ్యన కడ్డీ మాదిరిగా నేసిన అంచు.

జీపురు వి. పరక, పురిక అని పిలవబడే ఒకరకం గడ్డి.

జీప్‌కాటిఅంచు రూ.చూ. జీపుకాటుఅంచు. వి. రెండు వరసల్లో మొగ్గలు పెట్టి, మధ్యన కడ్డీ మాదిరిగా నేసిన అంచు.

జీబి రూ.చూ. జీబు[2]. వి. అరటిగెలలో ఉన్న కాయల పెడ.

జీబితుంగ చూ. జీబు[2]. వి. దట్టంగా పెరిగే కలుపుమొక్క.

జీబిలి వి. కర్ణమలం, గులిమి.

జీబిలిక రూ.చూ. జిబిలిక. వి. ఒకరకం బీర.

జీబు[1] వి. **1.** వస్త్రభేదం. సిం.ద్వా. 3.188; **2.** స్త్రీల కట్టు బట్ట, కోక, చీర. ఆము. 5.90; **3.** పురుషుని వస్త్రం, పంచె. వసు. 5.81; **4.** కొబ్బరి మొ. వాటి మొవ్వల చుట్టూ ఉండే పీచు; **5.** కట్టుబాటు, మర్యాద; **6.** పందిరి.

ఉ. జీబ్, జేబ్, జేబు; పార. జేబ్, జీబ్, జైబ్. కొక్కా మెదడొద్దనున్న ఖాళీ జేబు; అర. జీబ్. జేబు.

< ఉ. జేబ్.

జీబు[2] రూ. జీబి. వి. **1.** గుంపు, సమూహం. కుప.చ. 2.131, విజయ. 1.75; **2.** తీగెలు అల్లుకోటానికి దోహదంగా పెట్టే దడి; **3.** ఎలువు సులువులకు ఉపయోగించే తాటిమట్ట పేడు; **4.** గుబురుగా ఉన్న పొద, తుప్ప; **5.** అరటి గెలలో వరుసగా ఏర్పడిన కాయల గుత్తి; విణ. **1.** గహనమైన, చొరరాని. ఆం.భా. 3 26; **2.** సాంద్రమైన, దట్టమైన. ఆం.భా. 3.54.

జీబుకొను అ.క్రి. **1.** తరుచగు. గౌ.హరి.పూ. 2232 పం.; **2.** మంచుపొగ కమ్ము; **3.** దట్టమగు.

జీబుమట్ట వి. కొయ్యతాపీ.

జీబులుక రూ.చూ. జిబిలిక. వి. నాగబల, వృక్ష విశేషం.

జీబ్ర వి. కంచరగాడిద, చారలగుర్రం.

ఇం. *Zebra*. గాడిద లేదా గుర్రం జాతికి చెందిన జంతువు.

< ఇం. Zebra.

జీమదారుముంత వి. గంగలో కలపడానికి అస్థికల్ని తీసుకొని పోవడానికి వాడే మట్టిపాత్ర.

జీయ రూ.చూ. జియ్య[1]. వి. **1.** దేవుడు. బసవ. 6.278 పం.; **2.** తండ్రి; **3.** రాజు; **4.** మహంతి; **5.** బైరాగి.

జీయహరి రూ. జీహరి. వి. విష్ణువు.

జీయ్య రూ.చూ. జియ్య[1]. వి. ప్రభువు, అధికారి. E.I. సంపు. 5. శా.సం. 4. క్రీ.శ. 1309.

జీర[1] రూ. జీఱ. వి. **1.** రేఖ, గీర. పి.శకు. 3.104; **2.** తొంభై రెండు పోగులు.

తు. గిసురి. పండ్లు మొ. వాటిపై తొక్కుతీయు; గోం. క్‌ిర్, కీర్. దెబ్బ; కిర్‌వార్జ్. గీత; గిట్. గీత; కొండ. గిర్; కువి. లోకగిరి, గ్‌గిసై. కిందగీతగీయు; గిరి. గీత; నా. ఖీర్. గీర; గ. గీరి.

సం. చీర-. గీత.

జీరలంచు వి. గీరలంచు, వరసగా గీతలు పడేట్టు నేసిన అంచు.

జీర[2] వి. ఒకరకం చేప.

జీర[3] వి. కునుడుధ్వని, దొంగురు.

జీరగ వి. గుడ్లగూబ.

జీరగుండు వి. పందిరికి కట్టే పాదరసం బుడ్డి. సిం.ద్వా. 2.4.

హిం. జీర్, జీరా. పూలకేశరం.

జీరంగి వి. **1.** పేదపురుగు; **2.** కుమ్మరపురుగు.

జీరా రూ.చూ. జిరా. వి. కవచ విశేషం. ఆం.భా. 2.204.

జీరాడు చూ. జీరు[1].

జీరాలు వి.బ.వ. ఒకరకం ధాన్య విశేషం.

సం. జీర-, జీరక-. జీలకర్ర.

జీరిగఇనాం వి. వడ్లబత్తుడికిచ్చిన పారితోషికం.

జీరియాడు చూ. జీరు[1].

జీరు[1] అ.క్రి. జీరాడు, వేలాడు. భాగ. 10. ఉ. 803.

జీరాడు రూ. జీరియాడు. అ.క్రి. **1.** వేలాడుతూ దిగలాగు. పారి. 2.52; **2.** బట్టకొంగు మొ. నేల మొ. వాటి మీద పడి పొర్లు. సారంగ. 3.44. **జీరియాడు(-ఆడు)** రూ.చూ. జీరాడు. అ.క్రి. బట్టకొంగు నేలకు రాచుకొను, వేలాడు. **జీరుకొను** అ.క్రి. **1.** వేలాడు; **2.** జారు; **3.** తడబడు. **జీరులాడు** అ.క్రి. జీరాడు, వేలాడు. ఉ.రా. 3.78. < జీరు[1] + -లు + ఆడు. **జీరులువాఱు (-పాఱు)** అ.క్రి. జారు. కృ.శకు. 3.8. **జీరువాఱు(-పాఱు)** రూ. జీర్వాఱు, జీఱువాఱు. అ.క్రి. **1.** ప్రసరించు, వ్యాపించు. హర. 5.29; **2.** జారు. శృం.నై. 1.92; **3.** వేలాడు. కాశీ. 3.109. **జీర్వాఱు** రూ.చూ. జీరువాఱు. అ.క్రి. వ్యాపించు. కకుత్స్థ. 1.120. < జీరు[1] + పాఱు.

జీరు[2] వి. జీర, రేఖ. చం.పూ.రా. 2.4. స.క్రి. గీరు.

క. గీఱు. గీయు, గోకు, గీతలు లేదా చారలు గీయు; కీఱు. గీయు, గోకు; గీతు. గీత; గీకు. గీయు; కొడ. గి-చి. గీత గీసి గుర్తు చేయు; తు. కిరుని, గీరుని.

గీయు, గోళ్ళతో గాయంచేయు; కీరు, గీరు, గీఱు. గీయు; త. కీఱు. గీరు, గీతలు గీయు, గిలికివ్రాయు, వ్రాయు; కీరల్. గీరటం, గుర్తువెట్టడం, గీతలుగీయటం; మ. కీఱు. గీత; కీఱుక. గీరు, గీతలుగీయు; కో. కి.ర్. గుర్తు, గీత; గోం. కీర్. దెబ్బ; కుఇ. గీర. గుర్తు, గీయు; పర్జి. గీర్. గుర్తు; కొలా. కిర. గీత.

పో.చూ. సం. కిరక-. గీత.

జీరుకాడు చూ. జీరుకు.

జీరుకు రూ. జీర్కు. వి. **1.** జారటం. చమ. 1.67; **2.** స్ఖలనం, తొట్రుపాటు. ఆం.భా. 1.143. విణ. జరిగే(ది), జారే(ది).

జీరుకాడు అ.క్రి. **1.** వేలాడు. కువ.చ. 2.64; **2.** బట్ట కొంగు నేలకు రానుకొని వేలాడు. < జీరుకు + ఆడు.

జీరుకుపాటు రూ. జీర్కుపాటు. వి. **1.** తొట్రుపాటు. ఆం.భా. 1.143; **2.** జారటం; **3.** వేలాడటం.

జీరుకుబండ రూ.చూ. జీర్కుబండ. వి. **1.** జారుడురాయి. ప్రబంధ. 788; **2.** జలవిహారంలో జారుతూ వినోదానికై ఉపయోగపడే బండి.

జీరుకుబండలు రూ. జీర్కుబండలు. వి.బ.వ. బాలక్రీడా విశేషం. చంద్రాంగ. 1.42.

జీరుకుమన్ను వి. నీరింకిన చెనుక పేరిన మన్ను.

జీరుకురాయి చూ. జీరుకుఱాయి, జీర్కురాయి, జీర్కుఱాయి. వి. జారుడుబండ. హంస. 3.146.

జీరుకుఱాయి రూ.చూ. జీరుకురాయి. వి. జారుడుబండ.

జీరుకులు రూ. జీర్కులు. వి.బ.వ. జరుగుడాట, బాలక్రీడా విశేషం.

జీరుకువాఱు(-పాఱు) రూ. జీర్కువాఱు. అ.క్రి. **1.** జారు. రామాభ్యు. 6.128; **2.** తడబడు.

జీరుగు రూ.చూ. జీలుగు[1]. వి. బొందుబెండు.

జీరో వి. సున్న.

ఇం. *Zero*. సున్న, రాశిలేనిది, సంఖ్యలేనిది, శూన్యం, ధన ఋణరాసుల్ని లెక్కించే ఆరంభ బిందువు.

< ఇం. Zero.

జీర్కు రూ.చూ. జీరుకు. పిణ. జరిగే(ది), జారే(ది). ఉ. హరిశ్చ. 3.37. వి. **1.** జారటం; **2.** తొట్రుపాటు.

జీర్కుపాటు రూ.చూ. జీరుకుపాటు. వి. **1.** తొట్రుపాటు; **2.** జారటం; **3.** వేలాడటం.

జీర్కుబండ రూ. జీరుకుబండ. వి. **1.** జలవిహారంలో జారుతూ వినోదించటానికి ఉపయోగపడే బండ. పారి. 4.38; **2.** జారుడురాయి.

జీర్కుబండలు రూ.చూ. జీరుకుబండలు. వి.బ.వ. బాలక్రీడావిశేషం. కాశిందీ. 1.32.

జీర్కురాయి రూ.చూ. జీరుకురాయి. వి. జారుడుబండ.

జీర్కుఱాయి రూ.చూ. జీరుకురాయి. వి. జారుడుబండ.

జీర్కులు రూ.చూ. జీరుకులు. వి.బ.వ. జరుగుడాట, బాలక్రీడా విశేషం.

జీర్కువాఱు(-పాఱు) చూ. చూ. జీరుకువాఱు. అ. క్రి. **1.** జారు; **2.** తడబడు.

జీర్వాఱు చూ. జీరు[1].

జీఱ రూ.చూ. జీర[1]. వి. జీర, గీర, చార, గీత, గీటు.

జీటిక[1] రూ.చూ. జీలుగు[1]. వి. బొందుబెండు.

జీటిక[2] వి. కల్లుతీసే ఒకచెట్టు.

జీటికకల్లు వి. ఒకజాతి మద్యం. కు. సం. 6.45.

జీటువాఱు(-పాఱు) రూ.చూ. జీరువాఱు. అ.క్రి. తొలగు, ఓసరిల్లు.

జీల వి. **1.** సాలెగూడు, బూజు; **2.** చెమ్మవల్ల ఏర్పడిన మకిల.

జీలకండమొల వి. ఒకరకం కూరఅరటి.

జీలకఱ్ఱ రూ.చూ. జిల్కఱ్ఱ. వి. కూరల్లోవాడే ఒకరకం దినుసు. ఇందు. 6.47.

జీలకఱ్ఱాపాలు వి.బ.వ. ధాన్యవిశేషం. ప్రబంధ. 112.

జీలకట్ట రూ.చూ. జిల్కఱ్ఱ. వి. కూరల్లో వాడే ఒక దినుసు.

జీలగ వి. వృక్షవిశేషం.

జీలగాకు వి. జీలగచెట్టు ఆకు.

జీలగాకు చూ. జీలగ.

జీలిగి రూ.చూ. జీలుగు1. వి. జీలుగు, బొందు బెండు చెట్టు.

జీలిగె వి. జీర్ణకోశవ్యాధి, పేడ వెయ్యకపోవటం, కృశించిపోవటం ఈ వ్యాధి లక్షణాలు.

జీలు[1] వి. కథాశేషం, అనుబంధం.

జీలు[2] వి. **1.** వాన కురిసి పొలంలో పారే నీటిప్రవాహం; **2.** వాగు.

జీలుగ వి. తీగజీలుగ (Aeschynomena indica).

జీలుగకాడ వి. చిన్ని ఆకులుగల ఒకరకం మొక్క (Aeschynomena indica). **జీలుగబెండ** వి. నీటిలో పెరిగే ఒకరకం మొక్క. దీనితో బొమ్మలు మొ. అనేక ఆట వస్తువులు తయారు చేస్తారు (Aeschynomena aspera).

జీలుగు[1] రూ. జీనుగు, జీరుగు, జీటిక[1], జీలిగి, జీలువు[1]. వి. ఒకరకం చెట్టు (దీని కర్ర పూరిళ్ళ నిర్మాణంలో వాడతారు. దీని బెండుతో సగ్గుబియ్యం తయారుచేస్తారు). బొందు బెండు, దీర్ఘయష్టి. ఉ. హరి. 3.50 (Caryota urens).

జీలుగు[2] రూ.చూ. జీలువు[2]. వి. పక్షివిశేషం.

జీలుపాకం వి. మెత్తటి జిగురుపాకం.

జీలుమోకు వి. దొంగగొడ్డును పట్టుకోటానికి పీలుగాకట్టిన పొడుగుతాడు.

జీలువు[1] రూ.చూ. జీలుగు[1]. వి. దీర్ఘయష్టి, బొందుబెండు. నీతి. 70.

జీలువు[2] రూ. జీలుగు[2]. వి. పక్షివిశేషం. సుద. 3.194.

జీవగట్ట వి. **1.** ప్రకృతిని హెచ్చుతగ్గులు చేయడానికి వీణతీగల్ని చుట్టి తుదిపట్టున గుచ్చి ఉంచిన చెవివంటి బిరడా. క్రీడా. 1.136; **2.** జీవనౌషధం, జీవాతువు. రామాభ్యు. 7.140, విజయ. 1.20.

సం. జీవ-. ప్రాణం, ఉసురు, మనుగడ. ప్రాణి.

< సం. జీవ- + కట్ట (మిశ్రస.).

జీవదారుమంత వి. చచ్చిన స్థలంలో ఇంటిదగ్గర పైన వేలాడగట్టే మట్టిపాత్ర.

సం. జీవ-. బ్రతుకు, ప్రాణం; దార-. కొయ్య.

జీవధనము వి. గోవులు మొదలైన ఆస్తి. ద.హిం.శా. సంపు. 1. శా.సం. 358. క్రీ.శ. 1258.

సం. జీవ-. బ్రతుకు, ప్రాణం; ధన-. పైకం.

< సం. జీవధన- (అర్థవిపరి.).

జీవనజ్యోతిచీర వి. మూడేసిరంగులు పడుగుపేకల్లో పెట్టినేసిన గడిచీర.

సం. జీవన-. జీవిక, బ్రతుకు-చెరువు; జ్యోతి-. ప్రకాశం. లేజన్ను.

< సం. జీవనజ్యోతి- + చీర.

జీవాలు వి.బ.వ. పశువులు, అడవి జంతువులు.

సం. జీవ-. ప్రాణి.

<సం. జీవ-+-ము+-లు (అర్థవిపరి.).

జీవాళము వి. సారం, నిస్సా. అష్టమ.క. 5.231 పు. 6 పం.

సం. జీవల-. జీవయుక్తం.

ఏ. జీవాళ; త. జీవాళమ్. తంబురాను మోగించే తీగ.

< సం. జీవల-.

జీవి వి. పీట మొదలైనవాటి తీగ చక్కగా మోగటానికి తీగ కిందుండే పీట. గౌ.హరి. పూ. 952 పం.

ఏ. జీవాళ.

సం. జీవ- ప్రాణం, బ్రతుకు.

జీవి వి. సముద్రమట్టంలో, దాతనేలల్లో ముఖ్యంగా రాంపా కొండల్లో (Rampa hills) పెరిగే ఒకరకం చెట్టు (Ficus tomentosa).

సం. జీవిన్. ప్రాణి.

<సం. జీవిన్ (అర్థవిపరి.).

జీవికమాత చూ. జీవితము.

జీవికము వి. 1. పన్ను లేకుండ బహుమానరూపంగా గాని, నిత్య జీవనమార్గానికి గాని ఇచ్చిన భూమి. ద.హిం.శా. సంపు. 10. శా.సం. 75. క్రీ.శ. 892 – 922; 2. జీతం. వ్యవ. ఆంధ్ర. 2.158.

సం. జీవిత-. బతుకు.

<సం. జీవిత- (అర్థవిపరి.).

జీవికమాత వి. రొక్కరూపంగా ఇచ్చిన జీతం. ద.హిం.శా.సంపు. 4, శా.సం. 1015. క్రీ.శ. 1084. సం. జీవిత-. బతుకు. < సం. జీవిత-+మాత. జీవితములుసేయు సం.క్రి. బతి ఏర్పరచు, దీనికి పెట్టుకొని వారికి జీవనం ఏర్పరచు.

జీవికవర్తము వి. జీవిత వర్తనం, జీవితం, పన్ను లేకుండ జీవిత పర్యంతంగాని, వారిదోషిరంగాగాని, ఇచ్చిన భూమి లేక గ్రామం. నె.శా.పత్ర. 45, 49 పం. క్రీ.శ. 1145-1166.

సం. జీవిత-. బ్రతుకు; వర్త-. వ్యవహారం.

<సం. జీవికవర్త- (అర్థవిపరి.).

జీవిరి వి.చూ. జిలిబి. వి. బడ్డపలం, గులిబి. భక. 3.44.

జీవిక వి.చూ. జివుకు. వి. చీకుదాయి, చివుకుదాయి, గబ్బిలం.

జీవిడి వి.చూ. జివుడి. వి. బంక.

జీవిరి వి.చూ. జీయమరి. వి. పిడ్డువ.

జు చూ.చూ. జుమ్ము. వి. 1. తుమ్మెదలు తేనెటీగలు చేసే ధ్వనికి అనుకరణం; 2. గాలిపీల్చటంలో అయ్యే ధ్వనికి అనుకరణం.

జుకాయించు స.క్రి. బాధించు, పీడించు.

కొం. ఉ. ఎంజుకానా. పీడించటం.

<ఉ. ఎంజుకా(నా)+-ఇంచు[3].

జుంకపోగు చూ. జుమికీలు. వి. చెవికిపెట్టుకొనే ఆభరణ విశేషం.

జుంకాలు రూ.చూ. జుమికీలు. వి.బ.వ. స్త్రీలు చెవికిపెట్టుకొనే నగలు.

జుజుఱు వి. 1. గుబురు; 2. పాచితీగ.

జుజుఱుకొను అ.క్రి. 1. గుబురుకొను. కాశీ. 6.41; 2. పుంజుకొను; 3. గుంపుకట్టు, చెదరు.

జుంజము రూ. జుంజాము. వి. 1. జుంజురుకట్ట, దీపావళి నాటిరాత్రి బాలురు కాల్చి తిప్పే రెల్లు, విడవలి మొ. వాటి నిడుపైన నన్నకట్ట. కువ. చ. 1.95; 2. కాష్ఠదీపిక. ఆం. భా. 2.165.

సం. యుంజాన-. కలపటం, చేర్చటం; ప్రా. జుంజి-. జోడించు.

<ప్రా. జుంజ-.

జుంజాము రూ.చూ. జుంజము. వి. 1. జుంజురుకట్ట, దీపావళి నాటిరాత్రి బాలురు కాల్చితిప్పే రెల్లు, విడవలి మొ. వాటి నిడుపైన నన్నకట్ట; 2. కాష్ఠదీపిక.

జుంజుం[1] వి. తుమ్మెదలు చేసేధ్వనికి అనుకరణం. పరాహా. 9.148.

జుంజుమ్మను రూ. జుంజుమ్మురను. అ.క్రి. తుమ్మెదలు ధ్వనిచేయు. కకుత్స. 3.81. జుంజుమ్మనుకొప్పులు వి.బ.వ. పూలపై వాలిన తుమ్మెదలు రేగి జుంజుమ్మని రొదచేసే కొప్పులు. హర. 7.139. జుంజుమ్మురను రూ. చూ. జుంజుమ్మను. అ.క్రి. తుమ్మెదలు ధ్వనిచేయు.

జుంజుం[2] వి. తిమ్మిరి, గగుర్పాటు.

కం. జుం, జుమి, జుమ, జుము, జుమ్మ, జుచ్చ్వ, జొమ్మ, జోము; కొడ. జివ్‌జివిన్.

జుంజుమ్మను చూ. జుంజుం[1].

జుంజుమ్మనుకొప్పులు చూ. జుంజుం[1].

జుంజుమ్మురను చూ. జుంజుం[1].

జుంజురుపురుగు వి. ఉలవ, కంది, పెనర మొ. పైర్ల ఆకుతినే రెక్కలపురుగు.

జుంజుఱించు చూ. జుంజుఱు.

జుంజుఱు రూ. దుందుఱు. వి. 1. జుట్టు. ఆం. భా. 2.146. 2. జుంజురుకట్ట. విణ. చిపిరిగా ఉన్న, చెదరిన.

క. జుంజురు. చుట్టలు. చుట్టలుగా ఉన్న, చిక్కుగా ఉన్న.

జుంజుఱించు అ.క్రి. జుంజురుగాఅగు, చెదురు. కువ. చ. 4.209. **జుంజుఱుకట్ట** వి. వెలుతురు పుల్లలు మొ. వాటితో చేసిన దివిటి, దీపావళినాడు కాల్చి తిప్పే గోగుపుల్లలకట్ట. **జుంజుఱుగొప్ప (-కొప్ప)** వి. చింపిరికొప్ప. ద్వి.హరిశ్చ. పూ. 562 పం. **జుంజుఱుదయ్యము** వి. కొరివిదయ్యం. **జుంజుఱుదల(-తల)** వి. చింపిరితల. వరాహా. 2.16. **జుంజుఱుపిశాచము** వి. కొరివిదెయ్యం. చంద్రాంగ. 6.93. **జుంజుఱుమీసము** వి. చింపిరిగా ఉండేమీసం. భక. 2.412, చిత్రభా. 3.128. **జుంజుఱుమేను** వి. చెదరిన ఊకలు గల శరీరం. శ్మం. నై. 2.5. **జుంజుఱుసిక** వి. చింపిరి జుట్టు, కాకపక్షం.

జుట్ట రూ. జుట్టె, జుత్త, జుత్తె. వి. చాపటడిన బొటనవేలుకు చూపుడు వేలుకు మధ్యకొలత, ప్రాదేశం, జైన. పండి. చ. 5.384 పు.

జుట్టనవ్రేల(జూపు స.క్రి. భయపెట్టడానికి చూపుడు వేలితో చూపు, భయపెట్టు <జుట్టనవ్రేలు +-ఆ7 + చూపు. జుట్టనవ్రేలు రూ.చూ. జుట్టవ్రేలు. వి. తర్జని, చూపుడువేలు. బార. ద్రోణ. 2.304. జుట్టవ్రేలు రూ. జుట్టనవ్రేలు, జుట్టినవ్రేలు, జుట్టివ్రేలు, జుట్టెనవ్రేలు, జుత్తనవ్రేలు, జుత్తెనవ్రేలు. వి. తర్జని, చూపుడువేలు. బసవ. 4.84 పం.క. సుటుమ్మె; త. చుట్టువిరల్. తర్జని. జుట్టె(డు రూ.చూ. జుత్తె(డు. వి. జేనెడు.

జుట్టార్చి చూ. జుట్టు[1].

జుట్టి వి. ఒకరకం పావురాయి.

జుట్టినవ్రేలు రూ.చూ. జుట్టవ్రేలు. వి. చూపుడువేలు, తర్జని.

జుట్టిలి చూ. జుట్ట. రూ. జుత్తిలి. వి. చాపలడిన చూపుడు వేలుకు బొటనవేలుకు మధ్యదూరం, ప్రాదేశం.

జుట్టివ్రేలు రూ.చూ. జుట్టవ్రేలు. వి. చూపుడువేలు, తర్జని.

జుట్టు[1] రూ. జుత్తు, జొత్తు[3]. వి. **1.** నెమలి, కోడి మొ. వాటిసిగ. దశకు. 9.31; **2.** కొప్పు, సిగ. క్రీడా. 270; **3.** వెంట్రుకల సమూహం, కేశపాశం. వి.బ.ప. వెంట్రుకలు. కువ. చ. 4.202.

సం. జూట-. ముడివడిన జుట్టు; ప్రా. జూడ-; హిం. జూడా; మరా. జూడా, జూడీ. జుట్టుముడి; పో. చూ. సం. చూడా; చూలా, చూలియా. జుట్టుముడి, కోడి జుట్టు.

క. జుట్టు, జుట్టు, జుట్లు; కొడ. జిట్టి; తు. జుట్టు; త. చూటు, చూట్టు; మ. చూటుక. తలపైదరించు; జుట్టు. కోడిజుట్టు; పర్జి. చూలు. కొప్ప; కొలా. జుట్టి; గ. చూడె. జడ; ప్రా. భోటీ.

<సం. జూట-.

జుట్టార్చి వి. తమలపాకార్చి, మధ్యభాగం గుమ్మటంలాగా ఉండి పైచివర మొనదేలి ఉండే ఆర్చి. <జుట్టు[1] + ఆర్చి. జుట్టుకట్ట వి. కుచ్చెల కట్ట, గూడునేసిన తరవాత పైకొనన పెట్టే కట్ట. జుట్టుకమాను వి. తమలపాకార్చి. మధ్యభాగం గుమ్మటంలాగా ఉండి పైచిపర మొనదేలి ఉండే ఆర్చి. జుట్టునట్టువ వి. నెమలి, మయూరం. జుట్టునట్టువతేజిజోదు వి. మయూర వాహనుడు, కుమార స్వామి. యయా. 2.44. జుట్టునట్టువపిట్ట వి. నెమలి. యయా. 4.13. జుట్టుపక్క వి. నెమలి, పురిపిట్ట. జుట్టుపట్లు వి.బ.ప. జగడాలు. జుట్టుపిట్ట వి. నెమలి, శిఖావళం. జుట్టుపిట్టతాలుపు రూ. జుట్టుపిట్ట తాల్పు. వి. కుమారస్వామి. అచ్చ. రా. యు. 209. జుట్టుపిట్టతాల్పు రూ. చూ. జుట్టుపిట్టతాలుపు. వి. కుమారస్వామి. జుట్టుపిట్టలావు సెట్టింపుదాలుపు(-తాలుపు) వి.మయూరబర్హధారి, కృష్ణుడు. ప్రబంధ. 788. జుట్టుష్ఱు(గు రూ.చూ. జుట్టు(బుల్లు. వి. నెమలి. జుట్టుపుల్లు రూ.చూ. జుట్టు(బుల్లు. వి. నెమలి. జుట్టుపోలిగా(డు రూ. జుట్టుపోలుగా(డు. వి. **1.** కేతిగాడు; **2.** ప్రతిదానికి అడ్డు వచ్చే అనామకుడు. జుట్టుపోలుగా(డు రూ.చూ. జుట్టుపోలిగా(డు. వి. **1.** కేతిగాడు; **2.** ప్రతిదానికి అడ్డువచ్చే అనామకుడు. జుట్టుబాతు వి. నెత్తిపై కుచ్చుజుట్టుగల బాతు. జుట్టుమొరాబా వి. బయటికి తిరిగిన వంపులమీద బాణపు మొనికి వంటి కొప్పుగల ఆర్చి. జుట్టుముడి వి. శిఖ. జుట్టు(బులు(గు రూ.చూ. జుట్టు(బుల్లు. వి. జుట్టుపిట్ట, నెమలి. జుట్టు(బుల్లు రూ. జుట్టుపులు(గు, జుట్టుపుల్లు, జుట్టు(బులు(గు. వి. నెమలి, శిఖావళం. అచ్చ.రా. ఆరణ్య. 96. జుట్టులుముడిపెట్టు రూ. జుట్టులు ముడిపెట్టు, జుట్లు ముడిపెట్టు, జుట్లు ముడివెట్టు. అ.క్రి. తగాదాలు పెట్టు. జుట్టులుముడివెట్టు రూ.చూ. జుట్టులు ముడిపెట్టు. అ.క్రి. తగాదాలు పెట్టు. జుట్టుసెనగ వి. ఒకరకం వేరుసెనగ. జుట్టుపట్టుకొను అ.క్రి. పోరాడు, కొట్లాడు. జుట్లుముడిపెట్టు రూ.చూ. జుట్టులు ముడిపెట్టు. అ.క్రి. తగాదాలు పెట్టు. జుట్లుముడివెట్టు (-పెట్టు) రూ.చూ. జుట్టులు ముడిపెట్టు. అ.క్రి. జగడాలు పెట్టు.

జుట్టు[2] వి. గద్దగొర్రు. కిటికిరెక్కను తెరచిఉంచే ఇనపకొక్కెం.

జుట్టుగు రూ.చూ. జుట్టువు. వి. వృక్షవిశేషం.

జుట్టుపాకు చూ. జుట్టువు. వి. ఒకానొక చెట్టు.

జుట్టువు రూ. జుట్టుగు, జుట్టువు, దుట్టుగు, దుట్టువు, దుట్టువ. వి. అజశృంగి, వృక్షవిశేషం. హంస. 4.10.

జుట్టువు రూ.చూ. జుట్టువు. వి. వృక్షవిశేషం.

జుట్టె రూ.చూ. జుట్ట. వి. చాపలడిన చూపుడువేలు మధ్యవేలి మధ్యదూరం, జైన.

జుట్టెనవ్రేలు రూ.చూ. జుట్టవ్రేలు వి. తర్జని, చూపుడువ్రేలు.

జుట్టె(డు చూ. జుట్ట.

జుట్టెగు రూ. జుట్టెగె. వి. ఇబ్బళి, అడవుల్లో పెరిగే మహావృక్షాల్లో ఒకటి.

జుట్టెగె రూ.చూ. జుట్టెగు. వి. ఇబ్బళి, అడవుల్లో పెరిగే మహావృక్షాల్లో ఒక వృక్షం.

జుట్లుపట్టుకొను చూ. జుట్టు[1].

జుట్లుముడిపెట్టు చూ. జుట్టు[1].

జుట్లుముడివెట్టు చూ. జుట్టు[1].

జుడాయించు స.క్రి. జోడించు, రెంటిని కలుపు.

హిం.ఉ. జుడా(నా). కలియజేయటం.

<ఉ. జుడా(నా) + -ఇంచు[3].

జుడి(గింత చూ. జుడు(గు.

జుడు రూ.చూ. జూడు. వి. గడ్డికుప్ప, కుచ్చెల.

జుడు(గు రూ.చూ. జుఱు(గు. అ.క్రి. **1.** అపనరిల్లు, తప్పుకొను. చంద్రాంగ. 2.91; **2.** డాగు; స.క్రి. వంచించు, వంచించిపోవు. చంద్ర రే. 1.52; వి. **1.** వంచన. ఆం.భా. 2.292; **2.** దొంగతనం.

జుడి(గింత రూ. జుణి(గింత. వి. **1.** జంకటం, కొంకటం; **2.** దాగటం; 3. దొంగిలించటం; **4.** తప్పుకొనటం.

జుణి(గింత చూ. జుఱు(గు.

జుణి(గింతవెట్టు చూ. జుఱు(గు.

జుణి(గిపోవనిచ్చు చూ. జుఱు(గు.

జుఱు(గు రూ. జుడు(గు, జునుగు. అ.క్రి. **1.** అపనరిల్లు, తప్పు

కొను. రం.రా.ఆరణ్య. 132 ; **2.** డాగు. న.క్రి. వంచించు, వంచించిపోవ. కృ.శకు. 3.33. వి. **1.** అపహరణం, దొంగతనం. ప్రబంధ. 772 ; **2.** వంచన.

ఇ. జుణుగు. ముకుళించు, తగ్గు, వెనక్కిపోవ ; త. చుణుంకు. అధిక నష్టంచేత ఆలయించు, ఆలస్యం చేయు, ఆటంకంగా వుండు.

పో.చూ. చుల్లి-. చిన్నదైన.

జుడిగింత రూ.చూ. జుడిగింత. వి. **1.** జంకటం, కొంకటం ; **2.** దాగటం ; **3.** దొంగిలించటం ; **4.** తప్పుకొనటం. జుడిగింతవెట్టు (-పెట్టు) స.క్రి. వెనక్కిలాగు. పార్వ. 4.118. జుడిగిపోవనిచ్చు స.క్రి. తప్పించుకొని పోనిచ్చు. కళా. 2.80. జుణుగుడు వి. **1.** ఇకురింపు ; **2.** దాగటం.

జుంటితేనియ చూ. జున్ను[1].

జుంటితేనె చూ. జున్ను[1].

జుంటిబిళ్ల చూ. జున్ను[1].

జుంటిమోవి చూ. జున్ను[1].

జుంటీగ చూ. జున్ను[1].

జుకారిచివ్వ రూ. జుకారిసివ. వి. మగ్గం దండెదగ్గర నేత పడుగులో దూర్చిన చువ్వ.

జుకారిసివ రూ.చూ. జుకారిచివ్వ. వి. మగ్గం దండెదగ్గర నేత పడుగులో దూర్చిన చువ్వ.

జుతికె రూ.చూ. జతికె. వి. పట్టెడ, గొడ్డ మెడలకు అందానికిగాని, వాటిని కాడికి పూన్చడానికిగాని కట్టేతాడు లేక తోలు.

జుత్త రూ.చూ. జుట్ట. వి. చాపబడిన బొటనవేలుకు చూపుడువేలుకు మధ్య కొలత, ప్రాదేశం.

జుత్తనవ్రేలు రూ.చూ. జుట్టవ్రేలు. వి. తర్జని, చూపుడువేలు. ఆం.భా. 2.189. జుత్తెడు రూ. జిట్టెడు, జుట్టెడు. వి. జేనెడు. ఆం.భా. 2.140.

జుత్తిగ రూ.చూ. జతికె. వి. పట్టెడ. గొడ్డ మెడలకు అందానికిగాని, వాటిని కాడికి పూన్చడానికిగాని కట్టే తాడు లేక తోలు.

జుత్తిలి చూ. జుత్త. రూ.చూ. జుట్టిలి. వి. చాపబడిన చూపుడువేలుకు బొటనవేలుకు మధ్య దూరం, ప్రాదేశం.

జుత్తు రూ.చూ. జుట్టు[1]. వి. **1.** చుట్టుగుడిసె కొప్పుదగ్గర బ్రేరెకు పైనవేసిన వెంటికట్టు ; **2.** కేశపాశం.

జుత్తురవాకార్చి వి. పొటమరించిన కొప్పుతో వంపులు వంకులుగా ఉండే ఆర్చి.

జుత్తె రూ.చూ. జుట్ట. వి. చాపబడిన చూపుడువేలు, నడిమివేలు మధ్య ప్రదేశం.

జుత్తెవ్రేలు రూ.చూ. జుట్టవ్రేలు. వి. తర్జని, చూపుడువేలు.

జుత్తెడు చూ. జుత్త.

జునపాలు రూ.చూ. జులపాలు. వి.బ.వ. చెవులమీదుగా మెడవరకు పెంచబడిన పెద్ద జుట్టు.

జునహ చూ. జులపాలు. వి. కేశపాశం.

హిం. ఉ. జుల్ఫ్. కేశపాశం ; పార. జుల్ఫ్. వంకీలు తిరిగిన జుట్టు. < ఉ. జుల్ఫ్.

జునిపించు చూ. జునుగు.

జునుగు రూ.చూ. జుణుగు. అ.క్రి. **1.** అడలు, భయపడు. రాజ.చ. 5.32 ; **2.** దాగు. రామాభ్యు. 8.14 ; **3.** అపసరిల్లు, తప్పుకొను. వేం.మా. 3.55; **4.** పని చేయక పొద్దు పుచ్చు.

జునుగుటీత వి. మునిగి ఈదే ఈత, దాగుడీత. చంద్రాంగ. 4.246. < జునుగు + ఈత.

జునుపు చూ. జునుగు. న.క్రి. తొలగించు, తోలు. చెన్న బసవ. 4.338.

జునిపించు న.క్రి. మోనగించు.

జుంతియానా వి. చిన్న పాషాణభేది, గిరిభువు.

జుందర వి. రాగిపైరు గాలికి ఎండిపోయే తెగులు.

జున్ను[1] వి.బ. **1.** తేనెపట్టు, ఈగలతో నిండిన తేనెపట్టు. భార. స్త్రీ. 1.19 ; **2.** ఆవు, గేదె మొ. ఈనిన రెండు మూడు రోజుల్లో పితికిన పాలల్లో బెల్లం లేక పంచదార మొ. వాటిని చేర్చి ఆవిరి మీద వండగా అయ్యే గడ్డ, జున్ను గడ్డ. పి.శకు. 1.135 ; **3.** తేనె రాజవా. 1.27 ; **4.** జున్ను పాలు.

క. జేను. తేనె.

జుంటితేనియ రూ.చూ. జుంటితేనె. వి. మధు విశేషం, ఒకరకం తేనె. యయా. 4.39. జుంటితేనె రూ. జుంటితేనియ. వి. ఒకరకం తేనె. పి.శకు. 1.98. జుంటిబిళ్ల వి. జున్నుగడ్డ. అచ్చ.రా.యు. 245. జుంటిమోవి వి. తేనె వంటి పెదవి. నీలా. 3.94. జుంటీగ వి. తేనెటీగ. భాగ. 7.437. జున్నుగడ్డ వి. [జున్నుపాలు కాచిన గడ్డ. జున్నుదిన్న యొట్టియవలె అవ్య. ద్రు. అపూర్వమైనదానిని అనుభవించిన తర్వాత సామాన్యమైన దాని మీద మనసు పోదనేటప్పుడు వాడే మాట. కు.సం. 8.160. < జున్ను[1] + తిన్న + ఒట్టియవలె. జున్నుపాలు రూ.చూ. జున్నుపాలు. వి. గేదెగాని ఆవుగాని ఈనిన వెంటనే కొన్ని రోజుల వరకూ వచ్చే పాలు. జున్నుపిల్లి వి. పునుగుపిల్లి, గంధాతువు. జున్నుబాలవంకెలు వి.బ.వ. ఒకరకం బియ్యం. జున్నుబిళ్ల వి. జున్నుపాలు కాచిన గడ్డ. జున్నుబాలు రూ. జున్నుపాలు. వి. ఆవు లేదా గేదె ఈనిన తర్వాత అయిదారు దినాల పాలు. జున్నుబ్రాలు వి.బ.వ. ధాన్యవిశేషం. హంస. 4.128.

జున్ను[2] వి. ఒకానొక చేదుకట్టు.

జుబికీలు రూ.చూ. జుమికీలు. వి.బ.వ. కర్ణాభరణ విశేషం.

జుబురు వి. గుబురు, గుంపు. విణ. దట్టమైన.

జుబురుకొను అ.క్రి. గుబురుకొను, గుంపగు, గుంపుకట్టు. కాశీ. 6.41.

జుబేదారంగు వి. **1.** లేతనీలం రంగు ; **2.** పాలరంగు.

జుబ్బ రూ.చూ. జుబ్బా. వి. **1.** మోకాళ్ళ దిగువ వరకు వేలాడే పొడవైన చొక్కా ; **2.** చేతులున్న బనీనులాంటి చొక్కా ; **3.** బాహు పురి.

జుబ్బన క్రి.విణ.ద్రు. వెంటనే, దబ్బున.

జుబ్బా రూ. జుబ్బ. వి. **1.** మోకాళ్ళ దిగువ వరకు వేలాడే

పొడవైన చొక్కా; 2. చేతులున్న బనీనులాంటి చొక్కా; 3. భుజం.

హిం.ఉ. జుబ్బా. మోకాళ్ళ దిగువ వరకు వేలాడే పొడవైన చొక్కా.

<ఉ. జుబ్బా.

జుబ్బు వి. పిప్పొడి మొ.నవి రాలేధ్వనికి అనుకరణం. కకుత్థ. 3.94.

జుబ్బుడుకొర్ర వి. ఒకరకం బియ్యం.

జుమకాలు రూ.చూ. జుమికీలు. వి.బ.వ. చెవికి పెట్టుకొనే ఆభరణ విశేషం.

జుమల రూ.చూ. జుమాలా. వి. 1. కలిపిన మొత్తం; 2. కలయిక.

జుమలా రూ.చూ. జుమాలా. వి. కలిపిన మొత్తం.

జుమలాయించు(-ఇంచు) స.క్రి. కలిసేటట్టు చేయు, కలుపు.

జుమాయించు స.క్రి. ఈడ్చిపట్టు, దెబ్బకొట్టు. యయా. 1.82.

హిం. జమానా. స్థిరపరచటం, దెబ్బకొట్టటం; ఉ. జమానా. దెబ్బ కొట్టటం.

<ఉ. జమా(నా) + -ఇంచు[3].

జుమాలపేరు చూ. జుమాలా. వి. బంగారం గుళ్ళకో చేసే ఒక విధమైన హారం.

జుమాలా రూ. జుమ్ల, జుమలా, జుముల, జుములా. వి. కలిపిన మొత్తం.

హిం. జుమ్లా. మొత్తం, కూడిక; మరా. జుమ్లా. సంఘం; ఉ. జుమ్లహ్. సమస్తం, సమగ్రం, సర్వం; పార. జుమ్లత్. మొత్తం, కూడిక.

<ఉ. జుమ్లహ్.

జుమాలుమను అ.క్రి. సొమ్మసిలు, మూర్ఛిలు.

జుమికీలు రూ. జుంకాలు, జుబికీలు, జుమకాలు, జుమికెలు, జూకాలు, జూకీలు. వి.బ.వ. కర్ణభూషావిశేషం, లోలకులు. ఛానుమ. 1 ఆ.

హిం. ఝుమ్కా, ఝూమ్కా, ఝూమ్క్. లోలకులు, చెవికమ్మలు; ఉ. ఝుమ్కా. పుష్పగుచ్ఛం, కర్ణాభరణం.

క. జూమకి, జుమికి. కర్ణాభరణం; త. చిమిక్కి.

<ఉ. ఝుమ్కా + -లు.

జుమికెలు రూ.చూ. జుమికీలు. వి.బ.వ. కర్ణాభరణ విశేషం.

జుమియ్యతు రూ. జుమాయ్యతు. వి. సముదాయం, గుంపు.

ఉ. జుమ్ఈయత్. గుంపు, సమూహం.

<ఉ. జమ్ఈయత్.

జుమాయ్యతు రూ.చూ. జమియ్యతు. వి. సముదాయం, గుంపు.

జుముల రూ.చూ. జుమాలా. వి. కలిపిన మొత్తం.

జుములా రూ.చూ. జుమాలా. వి. కలిపిన మొత్తం.

జుమోజు వి. శర్కరా భేదం, నవాతు. ఆం.భా. 2.251.

జుంబము రూ. జుంబాము. వి. 1. అతిశయం; 2. విజృంభణ.

జుంబాము రూ.చూ. జుంబము. వి. 1. అతిశయం; 2. విజృంభణ.

జుమ్మ[1] వి. బంగారుపిచ్చుక, గిజిగాడు.

జుమ్మ[2] వి. అకస్మాత్తుగా కలిగే దిమ్ము.

క. జుం, జుమి, జుమ్ము, జుచు, జుమ్మా (జొమ్మా, జోము). జువ్వు; కొడ. జివ్ జివిన్.

జుమ్మకాడు రూ.చూ. జుమ్మికాడు. వి. విటుడు, జారుడు.

జుమ్మట వి. గిజిగాడు.

జుమ్మడు చూ. జుమ్మికాడు. వి. విటుడు.

జుమ్మరనూలు వి. పురి ఎక్కువగా ఉండే నూలు.

జుమ్మికాడు రూ. జుమ్మకాడు. వి. విటుడు, జుమ్మికాడు. విక్ర. 7.124.

నం. యుగ్మ-. జంట; ప్రా. జుగ్గ-, జుయ్మ-. ఉభయం, యుగళం, సమరాశి; అ.మా. జుయ్మ-. జంట, మిధునం; హిం. జుగ్. జంట.

<ప్రా. జుమ్మ- + -కాడు.

జుమ్ము రూ. జుం. వి. 1. ఈగలు మొ. మూగే ధ్వనికి అనుకరణం. మార్క. 2.155; 2. తుమ్మెదలు మొ. వాటి మోత ధ్వనికి అనుకరణం. ద్వి.హరిశ్చ.పూ. 428 పం.; 3. వాసన వ్యాపించటానికి, మనస్సు ఉద్రేకించటానికి, శరీరం జలదరించటానికి అనుకరణం. కువ.చ. 5.12.

జురుకు వి. చిక్క, సాంద్రత.

జురుమానా రూ.చూ. జుల్మానా. వి. చేసిన తప్పుకు శిక్షగా విధించే సొమ్ము.

జురుమ్మా రూ.చూ. జుల్మానా. వి. చేసిన తప్పుకు శిక్షగా విధించే డబ్బు.

జుర్మానా రూ.చూ. జుల్మానా. వి. జరిమానా, చేసిన తప్పుకు శిక్షగా విధించే సొమ్ము.

జుఱుకు రూ. జుఱుకు[2]. వి. 1. ఉరుం, మేఘగర్జన; 2. హుంకారం.

జుఱుకు[1] వి. నెత్తురు చిమ్మబంలో అయ్యే ధ్వనికి అనుకరణం.

జుఱుజుఱుకు వి. నెత్తురు మొ. లోపలినుండి వేగంగా పైకివచ్చే ధ్వనికి అనుకరణం. ఆము. 3.23. <జుఱుకు + జుఱుకు.

జుఱుకు[2] రూ.చూ. జుఱకు. వి. ఉరుము, మేఘగర్జన.

జుఱుకులు వి.బవ. చెట్లమీద ఉండే చీమలు.

జుఱుజుఱుకు చూ. జుఱుకు[1].

జుట్టు రూ.చూ. జుట్టు. వి. ఒకసారి తాగటానికి, పీల్చటానికి తగిన పరిమాణం, గుక్క, గుక్కిలి. చమ. 2.73.

జుట్టుగొను (-కొను) రూ. జుట్టుకొను. స.క్రి. జుర్రుగా పీల్చు. ద్వి.హరిశ్చ.ఉ. 2566 పం.

జుట్టు రూ. జుట్ట. వి. 1. పలచనిది గట్టిది కాని పదార్థాన్ని ఒకసారి తీసుకొని తాగేటప్పుడు, పీల్చేటపుడు కలిగే ధ్వనికి అనుకరణం. పండి.చ. 1.42 పు.; 2. ఎక్కువ పలచనిదీ ఎక్కువ గట్టిదీ కాని పదార్థాన్ని తీసుకొని తాగటం లేక పీల్చటం. న.క్రి. మజ్జిగ మొ. వాటిని తాగు, పీల్చు. భీమ. 1.110.

క. జురుజుర, సుఱ్, సుఱు, సుఱు, సుఱుకు. ద్రవాలు పీల్చేటప్పుడయ్యే ధ్వని; తు. సురసురనె; త. ఉఱు, ఉఱుంచు. పీల్చు; మ. ఉఱుంచుక. పీల్చు; తొ. ఇఱ్ (ఇఱ్త్). (మత్తు పదార్థాలు) తాగు; కురు. సురుప్యస్, సురుప్నా. జుర్రు; పో.చూ. పర్జి. సుర-సుర-

కారకం. తినేటప్పుడయ్యే ధ్వని.

మూ.ద.ద్రా. *చుట్-, *ఉట్-.

<మూ.ద్రా. *చుట్.

జుఱ్ఱుకొను రూ.చూ. జుఱ్ఱుగొను. స.క్రి. (చేతితో లేదా నోటితో) ద్రవపదార్థాన్ని పీల్చు. **జుఱ్ఱునన్** క్రి.విణ.ప్రు. వడిగా, జిర్రున, జర్రున. **జుఱ్ఱున(గ్రోలు(-క్రోలు)** స.క్రి. జుర్రు మని ధ్వనిచేస్తూ ఆస్వాదించు. కళా. 6.128. **జుఱ్ఱుపదను** వి. జుర్రటానికి వీలైన ద్రవం. హర. 2.121, పారి. 2.48.

జులపాలు రూ. జానపాలు. వి.బ.వ. చెవులమీదుగా మెడ వరకు వేలాడే జుట్టు.

హిం.ఉ. జుల్ఫ్. చేతపాశం ; పార. జుల్ఫ్. వంకీలు తిరిగిన జుట్టు.

<ఉ. జుల్ఫ్+-లు.

జులమతీ విణ. నల్లని.

ఉ. జుల్మత్. చీకటి.

<ఉ. జుల్మత్.

జులమాన రూ.చూ. జుల్మానా. వి. జరిమానా.

జులమానా రూ.చూ. జుల్మానా. వి. చేసిన తప్పుకు శిక్షగా విధించిన సొమ్ము.

జులాయి[1] వి. జువ్వాయి మోకు, బండికాడనుంచి పోలుగర్ర కిందుగా డొలుపు వరకు అమర్చిన తాడు.

జులాయితాడు వి. జువ్వాయి మోకు, బండికాడినుంచి పోలుగర్ర కిందుగా డొలుపువరకు అమర్చిన తాడు. **జులాయి మోకు** వి. జువ్వాయిమోకు, బండికాడినుంచి పోలుగర్ర కిందుగా డొలుపువరకు అమర్చిన తాడు.

జులాయి[2] వి. తుంటరి.

మరా. ఝురా, ఝురావరా. సాహసవంతమైన, నిర్లక్ష్యమయిన ; పార. ఝుహ్రా.

జులాయించు అ.క్రి. 1. సంశయించు ; 2. ఊగు ; 3. వణుకు ; 4. తడబడు.

హిం.ఉ. ఝులా(సా). ఊపు.

<ఉ. ఝులా(నా)+-ఇంచు[3].

జులిమి రూ.చూ. జులుము. వి. దుండగం, అత్యాచారం. సుర. 4.66, ప్రబంధ. 217.

జులుకు వి. చిట్టె, నాగటిమోకు చివరవేసే ముడి.

జులుమానా రూ.చూ. జుల్మానా. వి. చేసిన తప్పుకు శిక్షగా విధించిన సొమ్ము.

జులుమాయితాడు రూ.చూ. జుల్మాయితాడు. వి. జువ్వాయి మోకు, బండికాడినుంచి పోలుగర్ర కిందుగా డొలుపువరకు అమర్చిన తాడు.

జులుము రూ. జులిమి, జుల్ము. వి. దుండగం, అత్యాచారం. ద్వి.హరిశ్చ.ఈ. 601 పం.

హిం. జుల్మ్. అత్యాచారం, అన్యాయం ; మరా. జులమ, జులూమ. క్రూరపాలన, కఠిన శాసనం ; ఉ. జుల్మ్. జబర్దస్తీ, అత్యాచారం ; పార. జుల్మ్. అణచటం, క్రూరత్వం ; అర. జుల్మ్. చెడుగా ప్రవర్తించటం, బలాత్కారం.

<ఉ. జుల్మ్.

జులుముచేయు రూ. జులుము సేయు. అ.క్రి. అధికారం చేయు, పెత్తనం చేయు. **జులుము సేయు(-చేయు)** రూ.చూ. జులుముచేయు. అ.క్రి. అధికారంచేయు, పెత్తనంచేయు.

జులుమ్మా రూ.చూ. జుల్మానా. వి. శిక్షగా విధించే డబ్బు.

జులువ విణ. ఉపశమితమయిన.

జులువతనము వి. ఉపశమనం.

జుల్ఫ్ వి. 1. ముడత ; 2. మెలి.

జుల్మాన రూ.చూ. జుల్మానా. వి. జరిమానా.

జుల్మానా రూ. జరిమానా, జురుమానా, జురుమ్నా, జుర్మానా, జులమాన, జులుమానా, జులుమ్నా, జుల్మాన. వి. అర్థ దండం, జరిమానా. జే.ప. 77.

హిం. జుర్మానా. అర్థదండం, డబ్బు ఇవ్వపలసిందిగా విధించే శిక్ష ; ఉ. జుర్మానా. అర్థదండం, శిక్షగా విధించే డబ్బు ; పార. జుర్మాన. శిక్షగా విధించే డబ్బు.

క. జులమాన, జులుమాను, జుల్మాన. జరిమాన.

<ఉ. జుర్మానా.

జుల్మాయితాడు రూ. జులుమాయితాడు. వి. జువ్వాయిమోకు, బండికాడినుంచి పోలుగర్ర కిందగా డొలుపువరకు అమర్చిన తాడు.

జుల్ము రూ.చూ. జులుము. వి. దుండగం, అత్యాచారం.

జుల్లర వి. నళ్ళు, తూర్పార పొయ్యకముందు ధాన్యంతో కలిసి ఉన్న పొల్లు.

జుల్లరము వి. మరించిన మగపంది గుస్సు.

జువాయికర్ర రూ.చూ. జువ్వాయికర్ర. వి. తొట్టికర్ర, తొట్టి అల్లకంకోసం బండి చట్రంనుంచి తొట్టి పీటవరకు ఉన్న పొడుగాటి కర్ర.

జువాయితాడు రూ.చూ. జువ్వాయితాడు. వి. జువ్వాయిమోకు, బండికాడి నుంచి పోలుగర్ర కిందగా డొలుపు వరకు అమర్చిన తాడు.

జువాయిమోకు రూ.చూ. జువ్వాయిమోకు. వి. కుంటెనమోకు, గుదిమోకు, బండికాడి నుంచి పోలుకర్ర (నొగల) కిందగా డొలుపు వరకు అమర్చిన తాడు.

జువ్వరు రూ. జూరు. న.క్రి. రుద్దు, నీళ్ళు చల్లి నున్నబరుచు, గట్టిగా అలుకు.

జువ్వ[1] వి. 1. పక్షి మొ. వాటికి పెట్టే ఉరి, ఉచ్చు ; 2. ఒకరకం చేపపల.

జువ్వ[2] రూ.చూ. జువ్వి. వి. దర్వాజాలు, తలుపులు చేయటానికి తగిన కలప నిచ్చే పెద్దచెట్టు.

జువ్వరించు రూ. చువ్వరించు. అ.క్రి. విజృంభించు, చెలరేగు. హంచాలీ. 2.58.

జువ్వాడు అ.క్రి. పణం ఒడ్డు, జూదమాడు.

జువ్వాయికర్ర రూ. జువాయికర్ర. వి. తొట్టికర్ర, తొట్టి అల్లకం కోసం బండిచట్రం నుంచి తొట్టిపీట వరకు ఉన్న పొడుగాటి కర్ర.

జువ్వాయితాడు రూ. జువాయితాడు. వి. జువ్వాయిమోకు, బండికాడి నుంచి పోలుగర్ర కిందగా డొలుపు వరకు అమర్చిన తాడు.

జువ్వాయిమోకు రూ. జువాయిమోకు, జువ్వాయ్‌మోకు. వి.

కుంటెనమోకు, గుదిమోకు, బండి కాడినుంచి పోలుకర్ర (సొగల) కిందగా డొలుపు వరకు అమర్చిన తాడు.

జువ్వాయ్‌మోకు రూ.చూ. జువ్వాయిమోకు. వి. కాడినుంచి పోలుగర్ర కిందుగా డొలుపు వరకు కట్టిన తాడు.

జువ్వి రూ. జువ్వ[2], జూవి. వి. ప్లక్షం, వృక్ష విశేషం. పి.శకు. 2.14 (Ficus infectoria).

క. జువ్వి; త. చువి; మ. చువన్నాల్; పర్జి. జూమెరి; కొలా. జువి.

మూ.ద.ద్రా., మూ.మ.ద్రా. *చు-ఇ/*చూ-ఇ.

జువ్వికాయగడిచీర రూ. జువ్వికాయిగడిచీర. వి. పావు అంగుళం పెడల్పు చిన్న గడిచీర. **జువ్వికాయిగడిచీర** రూ.చూ. జువ్వికాయగడిచీర. వి. పావు అంగుళం పెడల్పు గల చిన్నగడి చీర. **జువ్విదీవి** వి. ప్లక్షద్వీపం. **జువ్వినెరిడె** వి. ఒకరకం జబ్బు.

జువ్వు వి. 1. ఎగయటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. ప్రబుద్ధ. 3.75 పు. 14 పం.; 2. రాళ్ళు మొ. వాటిని విసరటంలోని ధ్వనికి అనుకరణం. విష్ణుపు. 1.176; 3. నీరు మొ. నవి ఇంకటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. పరమ.వి. 4.157; 4. నలగగొట్టటంలో ధ్వనికి అనుకరణం. సీతా వి. 2.145.

జువ్వున క్రి.విణ.ద్రు. జివ్వున, వెంటనే, వడిగా.

జూ వి. జంతు ప్రదర్శన శాల.

ఇం. *Zoo*. జంతు ప్రదర్శన శాల.

<ఇం. Zoo.

జూక వి. పేముచువ్వ.

జూకాయపుల్ల వి. జువ్వికాయవంటి రంగు.

జూకాయవన్నె వి. గోరోజనంరంగు.

జూకాలు రూ.చూ. జుమికీలు. వి.బ.వ. స్త్రీలు చెవికి పెట్టుకొనే నగలు.

జూకీలు రూ.చూ. జుమికీలు. వి.బ.వ. స్త్రీల చెవి నగలు.

జూఁక వి. 1. తత్తరపాటు. భీమ. 4.60; 2. కలత; 3. అక్కర.

సం. శోక-. దుఃఖం.

జూఁకించు అ.క్రి. తత్తరపడు. భీమ. 2.101.

జూఁకించు చూ. జూఁక.

జూఁకురు వి. 1. తొట్రుపాటు; 2. వెత; 3. తహతహ.

జూచెక్క వి. 1. మిద్దె చూరుకింద బిగించే, నగిషీపని చేసిన చెక్క; 2. చూరుచెక్క, పెంకుటింటి చూరుకింద వేసిన వెడల్పాటి చెక్క.

జూజకత్తియ చూ. జూజము.

జూజకత్తె చూ. జూజము.

జూజకాఁడు చూ. జూజము.

జూజము రూ.చూ. జూదము. వి. 1. ద్యూతం. బహుళా. 5.206; 2. మోసం.

జూజకత్తియ రూ.చూ. జూదకత్తె. వి. 1. జూదమాడే స్త్రీ; 2. మోసకత్తె. **జూజకత్తె** రూ.చూ. జూదకత్తె. వి. 1. జూదమాడే స్త్రీ; 2. మోసకత్తె. **జూజకాఁడు** రూ.చూ. జూదకాఁడు. వి. ద్యూతకారుడు, జూదమాడేవాడు. **జూజరి** రూ చూ. జూదరి. వి. 1. జూదగాడు; 2. మోసగాడు.

<జూజము+-అరి.

జూజరి చూ. జూజము.

జూజి వి. 1. దూతిక; 2. తార్పుకత్తె.

సం. దూతీ; ప్రా. దుఇ, దుఈ. సందేశహారిణి; దుచ్చిమ్. దూతికర్మ; శౌ.ప్రా. చూదీ; అ.మా. దూఈ; క. దూది, దూదు; త. తూతు.

<శౌ.ప్రా. దూదీ.

జూజుగులు వి.బ.వ. ఘట విశేషం.

జూట విణ. నేర్పరిఅయిన, సమర్థుడైన. నిరంకు, 2.34. వి. నేర్పరి, జాణ.

క. జూటు. శక్తి.

జూటకాఁడు వి. నేర్పరి. సిం.ద్వా. 8.22.

జూటా రూ. ఝూట, ఝూటా. వి. అన్యతం, అబద్ధం. విణ. అబద్ధమైన, అసత్యమైన.

హిం.ఉ. ఝూఠ్[1]. అబద్ధం; ఝూఠా. అసత్యమైన, అన్యతం.

<ఉ. ఝూఠా.

జూటామాట వి. అసత్యవాక్కు.

జూటాకోరు వి. దగాచేసేవాడు.

హిం.ఉ. ఝూఠాఖోర్. అసత్యాలు పలికేవాడు.

<ఉ. ఝూఠాఖోర్ (అర్థవిపరి.).

జూటాడు చూ. జూటు[1].

జూటు[1] వి. జిత్తులమారి, వంచకం. ప్రబంధ. 642.

హిం. ఉ. ఝూఠ్. అబద్ధం, అసత్యం.

<ఉ. ఝూఠ్ (అర్థవిపరి.).

జూటాడు న.క్రి. మోసంచేయు. రాజ వా. 3.52; త. సూదాడు. <జూటు+అడు. **జూటుకత్తియ** రూ. జూటుకత్తె. వి. వంచకురాలు. ద్వి.సార. చ. 2.31 పు. 19 పం. **జూటుకత్తె** రూ.చూ. జూటుకత్తియ. వి. వంచకురాలు, అబద్ధాల్ని చెప్పే స్త్రీ. వేంక. ఆం. 9. **జూటుఁడు** వి. 1. అనత్యవాది; 2. ఉక్కిరి. **జూటుతనము** రూ.చూ. జూటుఁదనము. వి. (ఝూటా) మోసం. **జూటుఁదనము(-తనము)** రూ. జూటుతనము. వి. మోసం. ఆము. 4.61.

జూటు[2] వి. తివాసీ నేతలో అడ్డానికి వాడే నారదారం.

జూడ రూ.చూ. జూడు. వి. గడ్డికుప్ప, కుచ్చెల.

జూడు రూ. జుడు, జూడ, జూడెం. వి. కుచ్చెల, కంకులుపైకి వచ్చేట్టు పేర్చిన మొక్కజొన్న గడ్డికుప్ప.

జూడెం రూ.చూ. జూడు. వి. కుచ్చెల, కంకులుపైకి వచ్చేట్లు పేర్చిన మొక్కజొన్న గడ్డికుప్ప.

జూద రూ.చూ. జూదము. వి. బొంకు, కల్ల.

జూదకత్తియ చూ. జూదము.

జూదకత్తె చూ. జూదము.

జూదకాఁడు చూ. జూదము.

జూదము రూ. జూదు[3], జూజము, జూద, జూడు. వి. 1. ద్యూతం. భార.ఆది. 7.270; 2. జూదవుగడి. వేంక.పంచ. 4.456; 3. జూదం. అప్ప. 1.94; 4. మోసం.

సం. ద్యూత-; ప్రా. జూఅ, జూఅకరా, జుఅర,

జూఱి, జూఱిమ. జూదరి ; శౌ. ప్రా. జూద-. జూదం ; పా. జూత.

క. జూజి, జూజు, జూదు. జూదం. జూదుంగార. జూదంఆడే చోటు ; కొర. జూజి. జూదం ; త. చూతాట్టుమ్, చూతు. జూదం, చూతుకార్రన్. జూదరి ; మ. చూత, జూజి, జూజి. జూదం ; పర్జి. జువ.

< శౌ.ప్రా. జూద-.

జూదకత్తియ రూ.చూ. జూదకత్తె. వి. 1. జూదమాడే స్త్రీ ; 2. మోసకత్తె. **జూదకత్తె** రూ. జూజకత్తియ, జూజకత్తె, జూదకత్తియ. వి. 1. మోసంచేసే స్త్రీ. భక. 2.523 ; 2. జూదమాడే స్త్రీ. **జూదకాఁడు** రూ. జూజకాఁడు. వి. ద్యూతకారుడు. ఆం.భా. 2.304. **జూదరి** రూ. జూజరి. విణ. 1. జూదమాడే స్వభావం కల. భార. ఉద్యో. 3.353 ; 2. మోసగాడైన, వంచకుడైన. ప్రబంధ. 2.24 ; 3. మోసకత్తె. చెన్నబసవ. 2.24. < జూదము + -అరి. **జూదరికత్తియ** రూ. జూదరికత్తె. వి. జూదమాడే స్వభావంకలది. దనా. 2.63. **జూదరికత్తె** రూ.చూ. జూదరికత్తియ. వి. జూదమాడే స్వభావంకల స్త్రీ. **జూదరిధర్మము** వి. నమ్మరాని ధర్మం. రాధి. 4.79.

జూదరి చూ. జూదము.

జూదరికత్తియ చూ. జూదము.

జూదరికత్తె చూ. జూదరి.

జూదరిధర్మము చూ. జూదము.

జూదు రూ.చూ. జూదము. వి. కల్ల. సాంబ. మాన. 49.

జూన్ వి. ఆంగ్ల సంవత్సరంలో ఆరోనెల.

ఇం. *June*. ఆంగ్ల సంవత్సరంలో ఆరో నెల.

< ఇం. June.

జూనియర్ విణ. చిన్న. వి. చిన్నవాడు, చిన్నది.

ఇం. *Junior*. చిన్న.

< ఇం. Junior.

జూపిడి వి. కమ్మలిల్లు, ఆకు కప్పుగల ఇల్లు.

జూబిలీ వి. హర్షనమయం, ప్రహర్షం, వార్షికోత్సవం.

ఇం. *Jubilee*. 50 ఏళ్ళ కొకసారి తమ విముక్తికి జ్ఞాపకార్థంగా చేసుకొనే ఉత్సవం, యాభయ్యో వార్షికోత్సవం, హర్షనమయం, ప్రహర్షం.

< ఇం. Jubilee.

జూబుగా క్రి. విణ. ద్రు. దట్టంగా.

జూమాలు వి. జోడుహారం.

హిం.ఉ. జుమ్‌లా. మొత్తం, కూడిక, రెండు వస్తువులు కలిసేచోటు.

జూరు రూ.చూ. జువరు. స.క్రి. రుద్దు, నీళ్ళు జల్లి నున్న బరచు, గట్టిగా అలుకు.

జూలాబార్డరు వి. ఏటవాలు గీరలుపడేట్టు నేసిన ఒకరకం అంచు.

జూలు[1] వి. 1. వస్త్రం చివర నేయకుండ విడిచే తంతు సముదాయం. మృత్యు. 3.84 ; 2. సింహం మొ. వాటి మెడమీద వెంట్రుకలు ; 3. కొంగుచివరి పోగులు.

క. జూలు ; త. సువల్.

పో.చూ.నం. చూడా. శిఖ, జుట్టు.

జూలు[2] వి. 1. ఏనుగుమీద కప్పే కంబళి. రామాభ్యు. 7.38 ; 2. కుక్కకు కప్పే వస్త్రకవచం. రసిక. 1.106 ; 3. ఎద్దు పీవుమీద కప్పే చిత్రవస్త్రం.

క. జూలా. గుర్రాలకు కప్పే పట్టు కవచం.

జూలై వి. ఆంగ్ల సంవత్సరంలో ఏడోనెల.

ఇం. *July*. ఆంగ్ల సంవత్సరంలో జూలియస్ సీజర్ పేరిట వ్యవహారంలోకి వచ్చిన ఏడోనెల.

< ఇం. July.

జూవరము వి. 1. సంతాపం ; 2. వేడిమి ; 3. ఏకాగ్రత.

సం. తీవ్ర-. వాడిఐన, వేడి కల.

జూవి రూ.చూ. జువ్వి. వి. సముద్ర మట్టంలో, రాతినేలల్లో ముఖ్యంగా రాంపాకొండల్లో, గంజాంలో పెరిగే ఒకరకం చెట్టు, జువ్విచెట్టు (Ficus retusa or Ficus tomentosa).

జెగ రూ.చూ. జగా[1]. విణ. 1. పెద్ద ; 2. గొప్ప ; 3. ప్రశస్తమైన.

జెగబందు రూ.చూ. జేబందు. వి. అస్త్రకారి తాపి, కండెబద్ద, తాపీపనివాళ్ళు వాడేపరికరం.

జెగన్మోహిని వి. ఒకరకం చీరఅంచు.

సం. జగన్మోహినీ. ప్రపంచాన్ని మోహింప చేసే స్త్రీ, విష్ణువుయొక్క ఒకఅవతారం.

< సం. జగన్మోహినీ (అర్థవిపరి.).

జెగన్మోహినిపాప్పిళిచీర వి. ఒకరకం గడి చీర. **జెగన్మోహినీచీర** వి. అంచులో అష్టదళపద్మంమాదిరి డిజైను నేసినచీర.

జెగన్మోహినీచీర చూ. జెగన్మోహిని.

జెగ్గిలెకాఁడు వి. 1. రథికుడు, సాది ; 2. సారథి.

జెగ్గు[1] రూ.చూ. జగ్గు[1]. వి. తొండం ఉన్న రూజాలాంటిపాత్ర, జగ్గు.

జెగ్గు[2] వి. వాద్య విశేషం.

జెంకునెరిడె వి. పశువులకు వచ్చే ఒక జబ్బు.

జెంకులు వి.బ.వ. బొంతజెముడు చెట్లు.

జెజాయీ రూ. జజాయి, జజాయీ, జఝూయీ, జైజాయీ. వి ఒక విధమయిన ఫిరంగి. రంగా. చ. 1.157.

హిం. ఉ. పార. జిజాఇల్. ఒకరకమైన పెద్దఫిరంగి.

< ఉ. జజాఇల్.

జెట వి. తొంభయిరెండుపోగులనూలు.

సం. జిటా. జడ.

< సం. జటా.

జెటబట క్రి. విణ. ద్రు. త్వరత్వరగా.

జెట్ట వి. 1. గోరుచుట్టు ; 2. జెష్ట, దరిద్రదేవత ; 3. చెడుగు ; 4. జాలిలేమి.

సం. జ్యేష్ఠా. దరిద్రదేవత ; ప్రా. జేట్ఠు-, జిట్ఠా-. పెద్ద ; పా. జేట్ఠ-. ముఖ్యమైన, పెద్ద.

< ప్రా. జేట్ఠ-.

జెట్టానజెట్లు చూ. జెట్టి.

జెట్టి రూ. జెట్టీ. వి. 1. మల్లుడు, సాము చేసినవాడు. భార. విరా. 1.81 ; 2. శూరుడు, యోధుడు. భార. భీష్మ.

3.177 ; **3.** శ్రేష్ఠుడు. భాగ. 10 ఉ. 6.92 ; **4.** పందెం కోడిపుంజు ; **5.** ఒకరకం వేటకుక్క.

సం. జ్యేష్ఠ-. మిక్కిలి శ్రేష్ఠమైన, పెద్ద ; ప్రా. జేట్ఠు-, జిట్ఠు-. శ్రేష్ఠత, ప్రధానత, అతిశయం, ఆధిక్యం.

క. జిట్టి, జెట్టి. మల్లుడు ; జిట్టిగ, జెట్టిగ ; తు. జెట్టి. మల్లుడు ; త. చెట్టి. సామాను చేసినవాడు ; మ. చెట్టన్. అన్న.

< ప్రా. జేట్ఠా.

జెట్టానజెట్లు వి.బ.వ. జగజెట్లు. భార. ఉద్యో. 4.425. **జెట్టికాఁడు** వి. **1.** మల్లుడు ; **2.** పందెం కోడిపుంజు ; **3.** ఒకరకం వేటకుక్క. **జెట్టిపట్టు** వి. మల్లయుద్ధం. **జెట్టిపెనకువ** వి. మల్లయుద్ధపుపట్టు, కుస్తీ. **జెట్టిపోరు** వి. మల్లయుద్ధం. **జెట్టిమబ్బు** వి. ఎర్రటి మేఘం. **జెట్టిమల్లుఁడు** వి. ఉత్తముడైన మల్లుడు. భార. విరా. 1.223. **జెట్టిమిడత** వి. పెద్దమిడత. **జెట్టివాఁడు** విణ. మల్లుడు. శుక. 2.357.

జెట్టిగ విణ. శ్రేష్ఠుడైన. వి. మల్లులో మేటి.

క. జెట్టిగ. మల్లుడు.

< క. జెట్టిగ.

జెట్టిగవీరులు వి.బ.వ. జెట్టీలు, గట్టివీరులు. కు. సం. 11.151.

జెట్టీ రూ.చూ. జెట్టి. వి. మల్లుడు, వస్తాదు.

జెట్టున క్రి. విణ. ద్రు. త్వరగా, చట్టున.

జెడ రూ.చూ. జడ. వి. **1.** అంటుకుపోయిన రుష్యాదుల జుట్టు. తాళ్ల. శృం. సం. 28 ; **2.** రెండులడీల నూలు ; **3.** నేతకు అవసరమైనంత నూలు ; **4.** జడమాదిరిగా అల్లిన నారపాయ ; **5.** మూడుకాని అంతకంటె ఎక్కువ కాని పాయలతో అల్లిన జుట్టు.

జెడకమలం వి. ఒకరకం అంచు డిజైను. **జెడపత్తి** రూ.చూ. జడప్రత్తి. వి. విత్తులు జెడలు జెడలుగా ఉండే పత్తి. **జెడబొంబాయిజొన్న** వి. షోలాపూరు నుంచి తెచ్చిన ఒకరకం జొన్న.

జెడత వి. పొలి, బట్టీ మొదలు పెట్టేటప్పుడు ఇచ్చే బలి.

సం. జడతా. కదలిక లేమి.

< సం. జడతా (అర్థవిపరి.).

జెడ్డి రూ.చూ. జడ్జి. వి. న్యాయాధిపతి.

జెడ్డ రూ.చూ. జడ్డ[2]. వి. వర్ణద్విత్వం, ఒక అక్షరం కింద అదే అక్షరం ఉండటం.

జెండా రూ. ఝండా. వి. టెక్కెం, ధ్వజం. కవిరా. 2.8.

సం. ధ్వజిదండ-. పతాకం ; ప్రా. ఝఅండ ; హిం. ఉ. ఝుండా ; మరా. ఝెండా.

< ఉ. ఝుండా.

జెండాకుచ్చు వి. పతాకకుచ్చు. **జెండాగడి** వి. ఒకరకం నేతగడి. **జెండాపీకుకొనిపోవు** అ.క్రి. కాపురమెత్తివేయు.

జెతకట్టు చూ. జత. వి. సరెంటి, చుట్టచుట్టిన పడుగునూలు.

జెన వి. **1.** గుడ్డులో ఉండేనీరు వంటి పదార్థం. ఆము. 4.177 ; **2.** గుడ్లసమూహం. ఆం. భా. 2.99.

క. జనె. గుడ్డులోఉండే నీరువంటి పదార్థం, పొన, జంతుగర్భం ; తు. తనె, సనె. గర్భందాల్చు, జంతువులు మొదలగు వాటినిపెంచు ; త. చన్నై. గర్భం, పూర్తిగా పరిణతి చెందిన గర్భస్థకిండం, గుడ్లుపెట్టు ; మ. చన్నపి. గర్భందాల్చు ; మ. చన. గర్భం; చనెక్క. పుట్టగర్భం.

జెనయు స.క్రి. తాకు, తీకొను.

జెనవరి రూ.చూ. జనవరి. వి. ఆంగ్ల పంచాంగం ప్రకారం సంవత్సరంలో మొదటినెల.

జెనిగె వి. తూము, మోట బొక్కెనవైన మోకు తగిలించే బిల్ల దూర్చిన ఇనపరింగు.

జెంత రూ.చూ. జంత[1]. వి. చూడ్డకాలు.

జెంతర్ చూ. జంత్రము. వి. పన్నెతుడాకీలో వాడేకాయ్య పనిముట్టు.

జెంతు వి. **1.** తెలుగువాడు ; **2.** తెలుగుభాష.

పో. జెంతీయ. క్రైస్తవేతరుడు, అవిశ్వాసి, హిందువు ; స్పా. జెంతిల్. క్రైస్తవేతరుడు.

< పో. జెంతియ.

జెందెము రూ.చూ. జందెము. వి. యజ్ఞోపవీతం. తాళ్ల. 4.146.

జెపజెప రూ.చూ. జెప్పజెప్ప. క్రి. విణ. ద్రు. త్వరత్వరగా.

జెప్పజెప్ప రూ. జెపజెప. క్రి. విణ. ద్రు. త్వరత్వరగా.

జెప్పన క్రి. విణ. ద్రు. త్వరగా.

జెబర వి. పిల్లకొమ్మ, చెట్టుశాఖ.

జెబరదస్తీ రూ.చూ. జబరుదస్తీ. వి. మోటుతనం.

జెబ్బ రూ.చూ. జబ్బ[1]. వి. పశువుల తొత.

జెబ్బకుంట వి. జెబ్బవాపు, ముందరిగూడలు వాయుట. **జెబ్బవాపు** రూ. జెబ్బాపు, జెబ్బోపు. వి. జెబ్బకుంట, ముందరిగూడలు వాయటం. **జెబ్బాపు** రూ.చూ. జెబ్బవాపు, వి. జెబ్బకుంట, ముందరిగూడలు వాయటం. **జెబ్బోపు** రూ.చూ. జబ్బవాపు. వి. జెబ్బకుంట, ముందరిగూడలు వాయటం.

జెబ్బాపు చూ. జెబ్బ.

జెబ్బోపు చూ. జెబ్బ.

జెముడు రూ.చూ. చెముడు. వి. **1.** చెముడు చెట్టు. ఆం.భా. 2.56 ; **2.** కంచె కంపగాను, ఇంటనంగాను, వైద్యానికి పనికి వచ్చే ఎడారి మొక్క (Euphorbia tirucalci).

జెముడుకాకి వి. ఒకరకం కాకి, దొంతకాకి.

జెయిలు రూ.చూ. జైలు. వి. చెరసాల.

జెయ్యతుగా క్రి. విణ. ద్రు. జయప్రదంగా.

జెరం వి. కాక, ఆముకాల్పు యొక్క వేడి.

సం. జ్వర-. శరీరంలో కలిగే అధికమైన వేడి ; ప్రా.పా. జర-.

< ప్రా. జర-.

జెరికాలుకవ్వ చూ. జెట్టి. వి. మూలలకు క్రమంగా తగ్గుతూ వచ్చిన ఆకు కప్ప.

జెరీలాపత్తి వి. ఒకరకం పత్తి.

జెరుగుడు రూ.చూ. నరుగుడు. వి. ఒకరకం కలపనిచ్చే చెట్టు.

జెరుపోతుగడ్డి చూ. జెట్టిపోతు. వి. పొలంగట్లమీద మొలిచే గడ్డి మొక్క.

జెర్రిసుడి చూ. జెట్టి. వి. పీపుమీద, ముడ్డిమీద జెర్రి

ఆకారంలో ఉండే సుడి.

జెఅభి రూ.చూ. జఅభి. వి. ముసలిస్త్రీ.

జెటి రూ.చూ. జెట్టి. వి. పెక్కుకాళ్ళుగల ఒక పురుగు.

జెటిపోతు రూ.చూ. జెట్టిపోతు. వి. సర్పవిశేషం.

జెట్ట విణ. కొంచెం.

హిం. ఉ. జిరా. కొంచెం.

< ఉ. జరా.

జెట్టి రూ. జెటి. వి. పెక్కుకాళ్ళుగల ఒకపురుగు. ఆము. 3.80.

క. జుజు. జెట్టి, శతపది; జిజులె. జెట్టి; జిజువి. గుడ్డల్ని పాడు చేసే పురుగు; జిర్లె. బొద్దింక; గోం. తిరిల్. జెట్టి, గొంగళిపురుగు; కొండ. తెన్నెరి. జెర్రి; పర్జి. జెర్రి, చెర్రి. శత పది, జెర్రి.

జెట్టిపోటు వి. కాలిగుత్తి (పిల్లగిట్టల దగ్గర) వాయబం.

జెట్టిపోతు రూ. జెటిపోతు. వి. సర్పవిశేషం. సిం.ద్వా. 8.97.

జెల రూ. జల. వి. భూమిలోపల నుండి పైకురికి పడే నిరంతర జలధార, సీటిబుగ్గ.

జెలకట్టె రూ.చూ. జలకట్టె. వి. డేగ.

జెలగ రూ.చూ. జలగ. వి. నెత్తురు పీల్చే ఒకానొక సీటిపురుగు. సిం.ద్వా. 9.74.

జెలగరోగం వి. క్రమంగా కృశించిపోయే ఒక జబ్బు.

జెలాకంటె రూ.చూ. జలకట్టె. వి. డేగ.

జెల్ల రూ.చూ. జలగ. వి. నెత్తురు పీల్చే ఒక సీటిపురుగు.

జెల్ల[1] వి. 1. మత్స్య విశేషం, తేలులా కుట్టే ఒకచిన్న చేప. సిం.ద్వా. 1.221; 2. పిల్ల; 3. తలమోద కొట్టేదెబ్బ.

త. చెల్లల్. మంచినీటి చేప.

జెల్లకాయ వి. తలమోద కొట్టేదెబ్బ. జెల్లకొట్టు స.క్రి. 1. తలపైకొట్టు; 2. మోసగించు.

జెల్ల[2] రూ.చూ. జల్లి[2]. వి. కంకరరాయి, పునాదులు దిట్టపరచటానికి క్లాబులు పోత పొయ్యటానికి పనికివచ్చే రాతి ముక్క.

జెల్లి[1] రూ.చూ. జల్లి[2]. వి. కంకరరాయి, పునాదులు దిట్టపరచటానికి క్లాబులు పోత పొయ్యటానికి పనికి వచ్చేరాతి ముక్క.

జెల్లి[2] రూ.చూ. జెల్లీ. వి. ఒకరకం హల్వాలాంటి పదార్థం.

జెల్లీ రూ. జెల్ల[2]. వి. ఒకరకం హల్వాలాంటి పదార్థం.

ఇం. *Jelly*. ఒకరకం హల్వాలాంటి పదార్థం.

< ఇం. Jelly.

జెల్లెము వి. ఒక విధమయిన ఆట. హంస. 3.146.

ప్రా. జిల్ల-. తాటిమోద గారడీ పనులు చేసేవాడు, నటజాతి.

< ప్రా. జిల్ల-.

జెల్లేడు చూ. జిల్లేడు. వి. పాలుగల్గి తెలుపు ఊదారంగు పూలుకల్గి, దూదినిచ్చే ఒకరకం చెట్టు (Calotropis procera).

జెవకు అ.క్రి. పొర్లు. హంస. 1.71.

జెవ వి. శక్తి, బలం.

సం. జవ-. వేగం.

< సం జవ- (అర్థవిపరి.).

జెవారిపత్తి వి. ఒకరకం ఎర్రపత్తి.

జెష్ట వి. పెద్దమ్మ, దరిద్రదేవత. దశా. 10.92; 2. చేటు, చెరుపు.

సం. జ్యేష్ఠా. దరిద్రదేవత, పెద్దభార్య.

< సం. జ్యేష్ఠా.

జెష్టవెదవ వి. 1. ఒకతిట్టు; 2. దరిద్రుడు.

జెహాద వి. యుద్ధం, మత యుద్ధం. ద. హిం. శా. సంపు. 10, శా.సం. 772.

హిం. జిహాద్. యుద్ధం; మరా. జిహాద్. మత యుద్ధం; ఉ. జిహాద్. ముసల్మానులు చేసే మతయుద్ధం; పార. జిహాద్. ప్రయత్నం, యుద్ధం; అర. జిహాద్.

< ఉ. జిహాద్.

జెహాదా వి. హెూదా, ఉద్యోగం. ద. హిం. శా. సంపు. 10, శా.సం. 772. క్రీ.శ. 1696.

జే రూ. జై. వి. 1. జయం. శృం. నై. 4.128; 2. నమస్కారం. శేష. 2; 3. దీవన.

సం. జయ-. జయం.

< సం. జయ-.

జేగంట రూ. జేఘంట. వి. జయాదులు ప్రకటించటానికి మోగించే గంట. బాస్క. రా.యు. 274. సం. జయ ఘంటా. జయసూచకమైన గంట; మరా. ఝెంగట. చేతాళం; క. జాగటె, జేగటి. దేవాలయాల్లో వాయించే పెద్దతాళం; తు. జాకటి, జాగంటి, జాంగంటి; త. చేకంటి. < సం. జయఘంటా. **జేగంటలవాడు** విణ. జేగంటను వాయించేవాడు. ద. హిం. శా. సంపు. 10 శా. సం. 422. క్రీ.శ. 1268. **జేఘంట** రూ.చూ. జేగంట. వి. జయాదుల్ని ప్రకటించడానికి వాయించే గంట ద. హిం. శా. సంపు. 4. శా. సం. 451. క్రీ.శ. 1280.

జేపెట్టు స.క్రి. 1. స్తుతించు. ఉ.రా. 8.144; 2. జయ జయ అనిపలుకు. **జేభేరి** వి. జయభేరి.

సం. జయభేరీ. జయసూచకమైన వాద్య విశేషం.

< సం. జయభేరీ.

జేగ వి. ఒక జాతి కొంగ.

జేగర వి. ఒకరకం కలుపు మొక్క.

జేగుడించు రూ.చూ. జేవురించు. అ.క్రి. ఎర్రబడు.

జేగురించు చూ. జేగురు.

జేగురు రూ. జేగుఱు, జేవురు, జేవుఱు. విణ. ఎర్రని, కావి రంగుగల. శృం.నై. 8.152. వి. 1. సహజంగా దొరికే లోహాష్టం నుంచి పుట్టిన పదార్థం. భాగ. 10 ఉ. 551; 2. ఎరుపు, జాజు.

త. సేఫ్రఱు.

జేగురించు రూ.చూ. జేవురించు. అ.క్రి. ఎర్రపడు, ఎర్రనగు. వరాహ. 10.65. **జేగురుగల్లు (-కల్లు)** వి. ఎర్రని రాయి. **జేగురుపురుగు** రూ.చూ. జేవురుబురువు. వి. ఆరుద్రపురుగు. **జేగురుబురుగు(-పురుగు)** రూ.చూ. జేవురుబురువు. వి. ఆరుద్రపురుగు. **జేగురుబురువు(-పురువు)** రూ.చూ. జేవురుబురువు. వి. ఇంద్ర

గోపం, ఆరుద్రపురుగు. జేగురురాయి చూ.చూ. జేగుఱు రాయి. వి. ఎర్రమొరం, కావిరాయి. జేగురువేయు అ.క్రి. పచ్చికూజాలకు ఆరువదును మీద ఎర్రరంగువేయు. జేగురుసుద్ద వి. తెల్లటి బంక మట్టి, తెల్లసుద్ద.

జేగుటించు చూ. జేగుఱు.

జేగుఱు చూ.చూ. జేగురు. వి. 1. ఎరుపురంగు, రక్తిమ. పరాహ. 10.106; 2. ఎర్రరాయి, కావిరాయి. ఆం.రా. 2.32. విణ. ఎర్రని. కావిరంగుగల. సిం.ద్వా. 4.97.

జేగుటించు చూ.చూ. జేవురించు. అ.క్రి. ఎర్రనగు. జేగుఱుఁబురుగు(-పురుగు) చూ.చూ. జేవురుఁబురుపు. వి. ఇంద్రగోపం, ఆర్ద్రపురుగు. జేగుఱుఁబురుపు (-పురువు) చూ.చూ. జేపుఱుఁబురుపు. వి. ఆరుద్రపురుగు. జేగుఱురాయి చూ. జేగురురాయి. వి. కావిరాయి, గైరికం.

జేగొందు చూ. జేబందు. వి. అక్కుకారితాపి, కండెబద్ద, తాపీ పనివాళ్ళువాడే పరికరం.

జేగ్గడ్డి చూ. జేడు.

జేజమ్మ చూ. జేజెమ్మ. వి. 1. ఎందుకూ పనికిరానివాడు; 2. తెలివిమాలినవాడు; 3. అమ్మమ్మ.

జేజె చూ.చూ. జేజే. వి. 1. దేవుడు, వేల్పు. ఉ. హరిశ్చ. 1.9; 2. నమస్కారం. సాంబ. మాన. 25.

జేజెలమానికము వి. చింతామణి, దేవతారత్నం. ఆం.రా. 1.58. జేజెలరతనము వి. చింతామణి, దేవతారత్నం. చంద్రికా. 6.85.

జేజెమ్మ చూ.చూ. జేజమ్మ. వి. 1. తెలివితక్కువవాడు; 2. ఎందుకూ పనికిమాలిన వాడు; 3. అమ్మమ్మ.

జేజే చూ. జేజె. వి. 1. దేవుడు బ్రహ్మాదిత రూపం, 'జయం జయం.' శృం.నై. 1.4; 2. నమస్కారం. భీమ. 3.132; 3. దేవత, వేల్పు, దేవుడు. ఉ.రా. 1 281; 4. జయ జయధ్వని. శకా. 5.25.

సం. జయ-. గెలుపు.

జేజేగట్టు వి. దేవతలుండే కొండ, మేరుపర్వతం. చంపూ రా. 4.3. జేజేగిడ్డి వి. కామధేనువు. సాంబ. దేవ. 19. జేజేదొంగ వి. దేవతాపిరోది, రాక్షసుడు. అచ్చ.రా.బాల. 155. జేజేదొర వి. దేవతలరాజు, ఇంద్రుడు. చంపూ రా. కిష్కిం. 83. జేజేనగరి పి. సురనగరం, స్వర్గం. చంపూ రా. 4.83. జేజేనిరాబారి వి. దేవముని, నారదుడు. అచ్చ. రా.యు. 161. జేజేనెలవు వి. సురాలయం, స్వర్గం. యయా. 2.65. జేజేవట్టు వి. స్వర్గం, సురాలయం. జేజేపెట్టు న.క్రి. దీవించు. జేజేపెద్ద వి. బ్రహ్మదేవుడు. ఉ.రా. 8.85. జేజేబువ్వ వి. దేవతల ఆహారం, చంద్రుడు. రాజ. వి. 1.24. జేజేమానికము వి. చింతామణి, దేవమణి. జేజేరతనము వి. చింతామణి, దేవమణి. జేజేరాయఁడు వి. సురపతి, దేవేంద్రుడు. అచ్చ.రా.యు. 600. జేజేలకొమ్మ వి. దేవతాస్త్రీ. జేజేలగట్టు వి. మేరుపర్వతం, దేవతలుండే కొండ. ఆం.నా. నం.స్థా. 1. జేజేలగిడ్డి వి. కామధేనువు, వేల్పుటావు. జేజేలగొంగ వి. రాక్షసుడు. వ్య. దేవతల శత్రువు. జేజేలదొర వి. ఇంద్రుడు. వ్య. దేవతల ప్రభువు. జేజేలదొరకొడుకు వి. జయంతుడు. వ్య. ఇంద్రుని కొడుకు. జేజేలదొరప్రోలు వి. 1. స్వర్గం; 2. వేల్పుల పట్టణం, అమరావతి. జేజేలపట్టు వి. స్వర్గం. వ్య. దేవతల నెలవు. జేజేలపాలెము వి. స్వర్గం. వేంక. ఆం. 2.2. జేజేలమానికము వి. చింతామణి, దేవమణి. జేజేలయొజ్జ(-ఒజ్జ) వి. బృహస్పతి. వ్య. దేవతల గురువు. జేజేలరతనము వి. చింతామణి, దేవమణి. జేజేలరాచఱాలు వి.బ.వ. ఇంద్రనీలమణులు. జేజేలరాయఁడు వి. ఇంద్రుడు, వేల్పురేడు. జేజేలరాయనితేజి వి. ఉచ్చైశ్శ్రవం. వ్య. ఇంద్రుని గుఱ్ఱం. జేజేలతేఁడు వి. ఇంద్రుడు, వేల్పులరాజు. జేజేలవీడు వి.బ.వ. దేవతల పట్టణం, స్వర్గం. ఉ.రా. 2.28. జేజేలు వి. దేవుళ్ళు. జేజేవెట్టు(-పెట్టు) అ.క్రి. జయజయధ్వనిచేయు. మను. 4.5.

జేడ వి. బోదె, కాలవ. ద్వి. పరమ. 4.265. పో.చూ. జేడె[1].

జేడగడ్డ వి. గట్టినేల, సారవంతమైనది.

జేడి[1] చూ.చూ. జేడె[1]. వి. పోతమట్టి, ఎర్రమట్టి అడుసు, వరదల్లో కొట్టుకొని వచ్చిన మెత్తని మట్టి.

జేడి[2] వి. సిరా నిచ్చే ఒకరకం చెట్టు (Semecarpus anacardium).

జేడిగిట్ట చూ. జేడ. చూ. జేడెగెట్ట. వి. పెడల్పయిన చీలిక నందు ఉన్న గిట్ట.

జేడియ చూ.చూ. జేడె[1]. వి. బురదనేల.

జేడు చూ.చూ. జేడె[1]. వి. 1. గట్టినేల; 2. బాగా బిగుసుకొన్న బంకనేల; 3. పోతమట్టి. వరదల్లో కొట్టుకొని వచ్చిన మెత్తని మట్టి; 4. ఎర్రమట్టి అడుసు.

జేడుపాకం వి. మన్నుపాకం, ముద్దపాకం, పాత్రల తయారీకి అనువుగా మంచి జిగురు పాకంలో ఉన్న బురద మట్టి.

జేడె[1] చూ. జేడి[1], జేడియ, జేడు. వి. బురదనేల. ఆం.రా. 2.5.

ఉ. బేడే. విత్తులు నాటటానికై నీరు పెట్టి సిద్ధపరచిన పొలం.

త. జెడ్డై.

< ఉ. జేడే.

జేడె[2] వి. 1. బండిజల్ల తెరచి ఉన్నవైపు; 2. ఎరువు, కంకులుతోలే బండిజల్ల తెరచి ఉన్నవైపు అడ్డం పెట్టిన తడికలేక చాపకటలు; 3. ఎక్కువ కంకులు పొయ్యటానికి బండిజల్ల అంచుల్ను నిలవేసిన చొప్పకట్టలు.

జేడెకట్ట వి. 1. ఏడె. ఎరువు, కంకులు తోలే బండిజల్ల తెరచి ఉన్నవైపు అడ్డం పెట్టిన చొప్పకట్ట; 2. ఎక్కువ కంకులు పొయ్యటానికి బండిజల్ల అంచుల్ను నిలవేసిన చొప్పకట్ట. జేడెతడక వి. ఎరువు, కంకులు తోలే బండిజల్ల తెరచి ఉన్నవైపు అడ్డం పెట్టిన తడిక. జేడెతాడు వి. బండిజల్ల తెరచి ఉన్నవైపు అడ్డం కట్టే తాడు.

జేడెగెట్ట చూ.చూ. జేడిగిట్ట. వి. పెడల్పయిన చీలిక నందు ఉన్న గిట్ట.

జేష్ఠం వి. తెగుళ్ళు, పురుగులు, మిడతలు, శిలీంధ్రాలు మొ. వాటివల్ల వచ్చే వ్యాధి.

సం. జాడ్య-. శైత్యాదిగుణం; ప్రా. జడ్డ-, జిడ్డా-. శైత్య; కా. జిడ్. బుద్ధిమాంద్యం; నే. జిడొ. శైత్యం,

శీతాకాలం; ఎం. బాడ్, బాడా; ఒ. జాడా; హిం. బాడా.

<ప్రా. జడ్డ-.

జేడ్యం వి. తెగుళ్ళు, పురుగులు, మిడతలు, శీలింధ్రాలు మొ. వాటివల్ల వచ్చే వ్యాధి.

సం. జాడ్య-. శైత్యాదిగుణం; ప్రా. జిడ్డ-, జిడ్డా-, శైత్యం; కా. జిడ్. బుద్ధిమాంద్యం; నే. జిడొ. శైత్యం. శీతాకాలం; ఎం. బాడ్, బాడా; ఒ. బాడా; హిం. బాడా.

<సం. జాడ్య-.

జేత్ర సం. దేత్ర. వి. బట్టలు నేసి జీవించే ఒక జాతి, ఆం.వా. 2.283. తిరువానూరు తాళ్లపాక తిరువెంగళ నాథుని దానం. 1541 సం.

క. బాడ, బేడ. నేతనేసి జీవించే లింగధారుడు. సాలెపురుగు, తు. బాడె, బాడ్యో. నేతగాడు, సాలెపురుగు; త. పేటిబువర్. నేతగాళ్ళు.

జేత్రవాడు విణ. దేవాంగి.

జేతిక్ర చూ. చేయి. వి. పొట్టికోల, నేతపడుగు చివర పాములు తాళ్ళు కట్టిన కర్ర.

జేన[1] సం. జానీ, జేనె. వి. చెయ్యి విస్తరించినప్పుడు, బొటన వేలి కొనకూ చిటికెనవేలి కొనకూ మధ్య ఎడం, ఒక కొలత, తొమ్మిది అంగుళాలు పరిమాణం, మూరలో నగం, వితస్తి. ద్వార.క్రోఢ. 4.109.

క. గెణ్, గెణ, గెణు. పరిమాణ విశేషం; కొడ. చలి; తు. గెణ, గెణు; త. చాణ్; మ. చాణ్; కో. గ.ణ్; తొ. కి.ణ్; కొలా. జేన.

జేనకొయ్య వి. కాలుకొయ్య. ఆనుమాన పడుగు జేనెడు ఎక్కువ రావటానికి పక్కపేటకు బిగించిన కొయ్య. **జేనడు** రూ. జానెడు, జేనెడు. విణ. జేన పరిమాణంకల. <జేన[1]+-ఎఱు. **జేవెడు** రూ.చూ. జేనడు. వి. హస్తం. **జేనెంట** క్రి.విణ.ద్రు. ప్రతి జేనెడు నేలకూ. పండి.చ. 5.480 పు. <జేన[1]+వెంట.

జేన[2] చూ.చూ. జాన[1]. వి. ఫలవృక్ష విశేషం (Adenanthera aculeata).

జేనచెట్టు వి. అడవి జేన అనే ఒకరకం చెట్టు, దీని పళ్ళు తింటారు (Adenanthera aculeata).

జేనగికాడు రూ.చూ. జానకిక్రాడు. వి. తుపాకీ మందుకు నిప్పంటించే వత్తి.

జేవెడు చూ. జేన[1].

జేవెంట చూ. జేన[1].

జేపూర్‌ఖాపీ వి. తివాసీ నేతలో వచ్చే ఒకరకం డిజైను.

జేబ వి. మల్లబంద విశేషం. ఆం.వా. 2.209.

జేబంది రూ.చూ. జేబందు. వి. అస్త్రకారి తాపి, కండెబద్ద, తాపీపనివాళ్ళు వాడే పరికరం.

జేబందు రూ. జెగబందు, జేబంది, జేమందు, జేర్బందు[1]. జోబందు. వి. అస్త్రకారి తాపి, కండెబద్దె, తాపీపనివాళ్ళు వాడే పరికరం.

జేబందుదబ్బ వి. జేబందుచెక్క. తాపీపనివాళ్ళు వాడే పరికరం.

జేబు చూ. జీబు[1]. జోబీ. వి. 1. ఆడదాని కట్టుకోక; 2. కొక్కాయినంచి.

ఉ. జేబ్. కొక్కాలో కుట్టిఉండే చిన్న నంచి; హిం. జేబ్. కొక్కాయి మొ. వాటిలో ఉండే చిన్న నంచి; పార. జేబ్, జీబ్, జేబు; అర. జేబ్. జేబు.

<ఉ. జేబ్.

జేబుతువాలు వి. జేబులో ఉంచుకొనే తువాలు. **జేబుదొంగ** వి. జేబులో ఉన్నవాటిని తెలియకుండా కొట్టివేసేవాడు. **జేబురుమాలు** వి. చేతిగుడ్డ. **జేబులుకత్తిరించు** స.క్రి. జేబులో ఉన్నవాటిని దొంగిలించు. **జేబులుఖాళీఅగు** అ.క్రి. ఉన్న డబ్బంతా అయిపోవు. **జేబులునింపుకొను** స.క్రి. డబ్బు సంపాదించుకొను. **జేబులోవేసుకొను** అ.క్రి. వశంచేసుకొను.

జేమ యూ.చూ. జామ. వి. ఫలవృక్ష విశేషం (Psidium guayava).

జేమందు రూ.చూ. జేబందు. వి. తాపీపనివాళ్ళు వాడే పరికరం, అస్త్రకారితాపి.

జేమారంచు చూ. జామారు. వి. బాగా తెల్లటి నూలుతో నేసిన ఒకరకం అంచు.

జేమి రూ.చూ. జామ, వి. ఒక ఫలవృక్షం.

జేయింటుపొయ్యి వి జంటపొయ్యి. మధ్యభాగంలో కట్టెలు పెట్టి మంటచేస్తే ఆ మంటలోనే ఇరువైపులా రెండు పాత్రలు ఉడకటానికి వీలుగా చేసిన జంటపొయ్యి.

ఇం. *Joint*. కలిసేకోటు.

<ఇం. Joint+పొయ్యి.

జేరబావలీ రూ. జేరుబావలీ, జేరుబావిలీ. వి. బావుల కింద సాగుచేసే మాగాణిభూమి.

జేరి[1] వి. వృక్ష విశేషం.

జేరి[2] రూ.చూ. జేరు . విణ. గట్టి.

జేరిగుద్దు వి. గవాచి, గోడలో పెట్టిన రంధ్రం.

జేరు రూ. జేరి[2]. విణ. 1. గట్టి; 2. గడుసైన.

జేగ్గడ్డి వి. ఒకరకం కలువమొక్క. <జేరు+గడ్డి.

జేరుగండి వి. స్నానం చేసిన నీళ్ళు బయటకి పోయే గోడ కన్నం, జలదారి కంత.

జేరుగళ్లు రూ. జేవుళుగండ్లు. వి.బ.వ. కోటలోనుండి తుపాకులు కాల్చడానికి ఉపయోగించే గోడల రంధ్రాలు. రంగా.చ. 3.64.

జేరుదస్తు వి. 1. అధీనమైన. రంగా.చ. 2.33; 2. బక్కచిక్కిన; 3. దుర్బలమైన.

మరా. జేర్‌దస్త. దీనుడు; ఉ. జేర్‌దస్త్. అధీనం, వశీభూతం; పార. జీర్‌దస్త్. తక్కువవాడు; జేర్‌దస్త్. అధీనం.

<ఉ. జేర్‌దస్త్.

జేరుబందు రూ.చూ. జేర్బందు[1]. వి. టంగువారు, చబుకు, కొరడా.

జేరుబావలీ రూ.చూ. జేరబావలీ. వి. బావుల కింద సాగు చేసే మాగాణి భూమి.

జేరుబావిలీ రూ.చూ. జేరబావలీ. వి. బావుల కింద సాగు చేసే

మాగాణి భూమి.

జేర్బందు[1] రూ. జేరుబందు. వి. చబుకు.

ఉ. జేర్‌బంచ్. కొరడా; పార. జేర్‌బంద్. కొరడా.

క. జేరుబందు, జేర్బందు.

< ఉ. జేర్‌బంద్.

జేర్బందు[2] రూ.చూ. జేబందు. వి. వడ్రంగులూ, తాపీ పని వాళ్ళు వాడే కొయ్య సాధన.

జేలిహంసబార్డరు వి. అర్ధవలయాకారంలో హంస పడేట్టు నేసిన అంచు.

నం. హంస-. అంచ.

ఇం. *Border*. అంచు.

జేవురించు చూ. జేవురు.

జేవురు రూ.చూ. జేగురు. విణ. ఎర్రని, కావిరంగుగల.

జేవురించు రూ. జేగుడించు, జేగురించు, జేగుటించు. అ.క్రి. ఎర్రపడు, ఎర్రనగు. భార. ఉద్యో. 3.887.

జేవురుఁబురువు(-పురువు) రూ. జేగురుపురుగు, జేగురుఁబురుగు, జేగురుఁబురువు, జేగుఱుఁబురుగు, జేగుఱుఁబురువు, జేవుఱుఁబురువు. వి. ఇంద్రగోపం, ఆర్ద్రపురుగు. అచ్చ.రా.కిష్కిం. 65.

జేవుఱు రూ.చూ. జేగురు. విణ. ఎర్రని, కావిరంగుగల. భార. ఉద్యో. 2.114. వి. ఎరుపురంగు. మను. 5.50.

జేవుఱుగండ్లు రూ.చూ. జేరుగళ్లు. వి.బ.వ. కోటలో నుండి తుపాకులు కాల్చడానికి ఉపయోగించే గోరల రంధ్రాలు. **జేవుఱుఁబురువు** రూ.చూ. జేవురుఁబుఱువు. వి. ఇంద్రగోపం, ఆర్ద్రపురుగు.

జేష వి. జ్యేష్ఠమాసం, ఏడువాతలపాలెం, తామ్రముఖనం. పం. 9. క్రీ.శ. 1018.

నం. జ్యేష. జ్యేష్ఠమాసం.

జేష్ఠరయితు వి. పెద్ద రైతు.

నం. జ్యేష్ఠ-. పెద్ద.

< నం. జ్యేష్ఠ-+రయితు.

జేష్ఠ వి. దరిద్ర దేవత. దశా. 10.92, ధర్మ. 2.196.

నం. జ్యేష్ఠా. దరిద్ర దేవత; ప్రా. జిట్ఠా, జేట్ఠా.

< నం. జ్యేష్ఠా.

జై రూ.చూ. జే. వి. జయమని అర్థమిచ్చే పదం.

జైపరమేశ్వరాయను (-అను) రూ.చూ. జాపరమేశ్వరాయను. న.క్రి. (లోకాతీతమైన పనులు చేసేటప్పుడు) జయపరమేశ్వరా అని పలుకు.

జైజాయీ రూ.చూ. జెజాయీ. వి. ఒక విధమైన ఫిరంగి.

జైతూన్ వి. ఒక రకం చిన్న చెట్టు (Olea europaea).

జైల వి. పళ్ళెం, బావికి చుట్టూ కట్టిన అరుగు.

జైలు రూ. జెయిలు. వి. చెరసాల, నేరం చేసిన వాళ్ళని చట్ట ప్రకారం నిల్పిఉంచే చోటు.

ఇం. *Jail*. చెరసాల.

< ఇం. Jail.

జోకాయించు స.క్రి. 1. ఒత్తిడిచేయు; 2. పీడించు.

జొగ్గు రూ.చూ. జోగు[1]. వి. భిక్షం.

జొగ్గెత్తు అ.క్రి. బిచ్చమెత్తు. < జొగ్గు+ఎత్తు.

జొగ్గెత్తు చూ. జొగ్గు.

జొటజొట రూ.చూ. కొరకొర. వి. 1. చెమట మొ. కారటంలో అనుకరణం. మను. 4.19; 2. కురవటం మొ. వాటి ధ్వన్యనుకరణం. పాండు. 4; క్రి.విణ. ద్రు. వడివడిగా.

జొడ్డా వి. 1. ఆముదం; 2. నష్టం; 3. అనవసర శ్రమ (అర్థవిపరి.).

జొతిక రూ.చూ. జతికె. వి. పట్టెడ, గొర్ల మెదలకు అందానికిగాని, వాటిని కాడికి హెన్నటానికిగాని కట్టే తాడు లేదా తోలు.

జొతికె రూ.చూ. జతికె. వి. పట్టెడ, ఎద్దులను కాడికి కట్టే నాలుగైదు అంగుళాల వెడల్పుగల తోలు లేదా నార పట్టా.

జొతికెచిట్టె వి. బొట్టె, కాడికి తగిలించే పట్టెండ్ల కొనతాడు. **జొతికెతమ్మె** వి. బొట్టె, కాడికి తగిలించే పట్టెళ్ళ కొనతాడు. **జొతికెపలుపు** వి. పలుపు, జొతికెలకు బదులు ఎద్దుల మెడ కిందుగా తీసి కాడికి కట్టే తాడు.

జొతుక వి. ఆడును, బురద.

జొత్తికె రూ.చూ. జతికె. వి. పట్టెడ, ఎద్దులను కాడికి కట్టే నాలుగైదు అంగుళాల వెడల్పుగల తోలు లేదా నార పట్టా.

జొత్తిలు చూ. జొత్తు[1].

జొత్తిల్లు చూ. జొత్తు[1].

జొత్తు[1] వి. 1. కర్ణభూషా విశేషం. భార. విరా. 1.228; 2. ఎరుపు, రక్తిమ. మను. 3.98; 3. రక్తం. దశా. 10.88; 4. కృత్రిమ రక్తం. ఆం.భా. 2.132.

జొత్తిలు రూ.చూ. జొత్తిల్లు. అ.క్రి. 1. (రక్తం, కోపం మొ. వాటివల్ల) ఎర్రబడు, ఎర్రగా అగు. ప్రబోధ. 3.39; 2. రంజిల్లు, రాగిల్లు, ఎరుపు రంగువల్ల ఆ రంగు కలదగు. పాండు. 1.156; 3. పైకి ఉబుకు; 4. ఆర్ద్రమగు. **జొత్తిల్లు** రూ. జొత్తిలు. అ.క్రి. 1. (రక్తం, కోపం మొ. వాటివల్ల) ఎర్రబడు, ఎర్రగా అగు. కు.సం. 4.115; 2. ఉద్గమించు, పైకుబుకు. భార. ఉద్యో. 3.405; 3. ఆర్ద్రమగు. భార. స్త్రీ. 1.117; 4. రంజిల్లు, రాగిల్లు, ఎరుపు మొ. రంగులచేత ఆ రంగు కలదగు. దశకు. 3.124. **జొత్తుకొను** అ.క్రి. దట్టమగు, గట్టిపడు. పద్మ. 9.187. **జొత్తుపావ** వి. నెత్తురు కందు. జైమిని భా. 2.75.

జొత్తు[2] రూ.చూ. జుట్టు[1]. వి. జుత్తు.

జొత్తులెగయు అ.క్రి జుట్టు రేగు. భాస్క.రా. ఆరణ్య. 2.135.

< జొత్తు[2]+-లు+ఎగయు.

జొత్తురు చూ. జొత్తు[1]. విణ. ఎర్రని.

జొత్తువెట్టు (-పెట్టు) స.క్రి. నరుకు, ఖండించు. మైరా. 1.86.

జొన రూ.చూ. జొన్న. వి. ధాన్య విశేషం (Sorghum vulgare, Holcus sorghum).

జొనుపు రూ.చూ. చొనుపు. స.క్రి. దూర్చు, చొప్పించు.

జొన్న రూ. జొన. వి. ధాన్య విశేషం. ఆం.భా. 2.234

(Sorghum vulgare, Holcus sorghum).

నం. యవనాల-, యావనాల-, జూర్ణ; ప్రా. జొణ్ణలిఅ, జొణ్ణాలిఅ. ధాన్య విశేషం. జై. మహా. శౌ. అమా. జుణ్ణ-.

క. జోళా, జోళ, జొల. జొన్నల్లో ఒకరకం; కొడ. జొల. జొన్న; తు. జోళ. జొన్నల్లో ఒకరకం; త. చొణ్ణల్, చోళమ్. మొక్కజొన్న; గోం. జివోలీ; కుఇ. జోఎలి; కువి. జొనంగ, జోన; పర్జి. జొన్న. జొన్న; కొలా. సొన్న. జొన్న; గ. జోనెల్; ఒల్లా. జొనెల్.

<ప్రా. జొణ్ణలిఅ.

జొన్నకలి వి. జొన్న (అన్నం) ముద్ద. (శ్రీనాథుని చాటువు). **జొన్నకూడు** వి. జొన్నలతో వండిన అన్నం. చా. మం. 1.127. **జొన్నక్షేత్రము** వి. జొన్న (పంట) పండేనేల. **జొన్నగంజి** వి. జొన్నపిండి ఉడకబెట్టి తీసినగంజి. **జొన్నజొన్నాగు** వి. ఒకరకం పాము. **జొన్నవేల** వి. జొన్నపండే నేల. ద. హిం. కా. సంపు. 4, కా.సం. 1384. **జొన్నన్నము** వి. జొన్నలతో వండిన అన్నం. శ్రీనాథునిచాటువు. నం. అన్న-. ఆహారపదార్థం. <జొన్న + సం. అన్న-. **జొన్నబెండు** వి. ఊచ, కండెనూలు చుట్టే జొన్నదంటుముక్క. **జొన్నంబలి** రూ.చూ. జొన్నయంబలి. వి. జొన్నపిండితో కాచిన అంబలి. <జొన్న + అంబలి. **జొన్నయంబలి (-అంబలి)** రూ. జొన్నంబలి. వి. జొన్నపిండితో కాచిన అంబలి. **జొన్నరాశి** వి. చిన్నకాయ రకం మామిడి. **జొన్నలరాశి** వి. చిన్నకాయరకం మామిడి. **జొన్నలరాసిచీర** రూ. జొన్నలాసి చీర. వి. ఒకరకం చుక్కల చీర. **జొన్నలు** వి.బ.వ. ధాన్య విశేషం. కు. నం. 11.42. **జొన్నలాసి చీర** రూ.చూ. జొన్నలరాసిచీర. వి. ఒకరకం చుక్కల చీర. **జొన్నసంకటి** వి. గంజెవార్చకుండా, ముద్దగా వండిన జొన్న అన్నం.

జొన్ను రూ.చూ. జొనుపు. న.క్రి. దూర్చు, జొప్పించు.

జొపానున్నట్లు అవ్య. ఇంట్లోపిల్లల నందడి చేయక ఉండుస్థితి.

జొబ్బటిలు రూ.చూ. జొబ్బిలు. అ.క్రి. అధికంగా ప్రవహించు. రంగా. చ. 3.105.

జొబ్బటిల్లు రూ.చూ. జొబ్బిలు. అ.క్రి. అధికంగా ప్రవహించు.

జొబ్బిలు రూ. జొబ్బటిలు, జొబ్బటిల్లు, జొబ్బిల్లు. అ.క్రి. **1.** నిండారు, అధికమగు. శృం. నై. 2.114; **2.** రాలు. శృం. నై. 6.120; **3** తడియు. హర. 2.109; **4.** ప్రవహించు, కారు. భాగ. 10 పూ. 662; **5.** అనుకగు, పలచనగు. సారంగ. 3.138; **6.** ఉబుకు, ఉద్గమించు. ఓల్వా. 3.51.

క. సోర్. కారు, కార్చు, చుక్కలుచుక్కలుగాపడు, కారు, కొబ్బరినీరులా ప్రవహించు, నీటిచుక్కలు, పళ్ళరసం; సోరుచికె, సోరుహా. కారటం; జొరు. చుక్కలు చుక్కలుగా, పడు, కార్చు, కారు; సురి. ప్రవహించు, కారు, కన్నీళ్ళు, రక్తం, వర్షం మొ. వాటిలా కురియు; సురియువికె. ప్రవాహం; సురిత్తో. పోయు; జురి. కారిపోవు, ఎక్కువగా కారిపోవు, ప్రవహించు; సొరె. ఆవు, గేదెలపాలు; తొరె. పాలుతయారగు, స్తనాల్లోకి పాలువచ్చి నిండటం; కొర. తొ.ర్. కారు; చొ.రె. రక్తం; తొరి. పోయు; తు. సోరుని, తోరుని. కారు, పరుగెత్తు, తోరు. కారటం, సొర్రె. కారటం; బొరియుని. కారు, పరుగెత్తు; త. చోర్. రక్తం, పాలు కన్నీళ్ళలా బొట్లు బొట్లుగాపడు, కార్చు, కారు; చోర్యు. పడు, పోయు; చొరి. కిందకి ప్రవహించు, ఒలుకు, చిందు, ధారాళంగా, పుష్కలంగా, పోయు, బాణాల్లావదులు; చుర. చిందు, ప్రవహించు, ప్రవాహం, వేగంగా ప్రవహించు, జంతువు నుండి గాని, చెట్టునుండి గాని, తయారైన పదార్థం వల్ల కలిగిన అనారోగ్యకరమైన వాపు. చురప్ప; నీరు, తోడు, ప్రవహించు; వాచు, చిమ్ము; చుర్రె. పాలల్లా స్రవించు, పొదుగు, జంతువుల చనుమొనలు, పాడి ఆవు; మ. చోరుక. ప్రవహించు, కారు, చినుకులుగా పడు; చోర్క్క. జారు, తొలగిపోవు, మైనాన్ని కరిగించు; చోర్చ్చ. కారు; చోరి, చోర. రక్తం; చొరియుక. ప్రవహించు, పోయు, జల్లు; చొరియిక్క. కుప్పగా పెట్టు; చొరిచ్చల్. స్త్రీలబహిష్టు, రక్తవిరేచనం; చురక్క. పాలు తయారగు, స్తనాల్లోచేరు, నీరువేగంగా ప్రవహించు; చురత్తుక. పాలెక్కువగా యిచ్చు; చుర. పాలిచ్చు; చురన్నల్, చొరున్నల్. పొదుగు; తోరానా. నీటినిపోయు; కో. జ్ఞ.ర్. (జొరి.) ప్రవాహంతో పరిగెత్తు; తొయ్ర్ (తొర్చె). ద్రవపదార్థంగాని, ధాన్యంగాని పోయటం, నెమ్మదిగా నటించటం; చొర్వ్వా, దానంతటదిగా పొదుగు నుండి వచ్చు ప్రవాహం; తొ. త్వర్. చేపకు సిద్ధంగా ఉన్నది; త్వొర్. పొదుగులో పాలున్న దశ, కొండ. సో. కారు; కుఇ. తోర. పలచగానుండు, చినుకులు చినుకులుగా పడు; ఙొమ్మ. పొదుగు; స్తొంగు. స్తనం; కువి. రాంగూ, రాంగు. కారు; పర్జి. చోర్వ్వా. ఉడికిన అన్నంనుండి నీటిని వేరుచేయు; చొర్. చినుకులుగా పడు; చోప్. పొర్లిపోవు; గ. ఒల్లా. సోర్వ్వా. పోయు; చిర్. పోయు; కురు. చుర్ఖ్నా. పోయు, చుక్కలుగాపడు, పగులు నుండి నీరుకారు, కారు, పోవు; చుర్ఖ్నా, జొరో. కారిపోవు; మాల్తో. చుర్గ్రే. కారు, చుక్కలుగాపడు; చుర్గ్రె. కారు, ప్రవహించు; కురుగ్రే. చెట్టును మెల్లగా తట్టు; తురె. బుడగలు బుడగలుగా లేచు, పొర్లిపోవు; బ్రా. చుర్రింగ్. కారు, వేగంగా ప్రవహించు; ర్తుంప్, ర్తంప్. నీటిబొట్టు.

జొబ్బిల్లు రూ.చూ. జొబ్బిలు. అ.క్రి. **1.** నిండారు, అధికమగు. భాగ. 10 ఉ. 983; **2.** స్రవించు. మను. 2.61; **3.** తడియు. యయా. 5.98; **4.** రాలు; **5.** అనుకగు; **6.** ఉబుకు.

జొబ్బిరుగ క్రి. విణ. ద్రు. పలచగా.

జొంపము వి. **1.** ఆకులు తీగెలు మొదలైన వాటిగుంపు, గుబురు, పొద. ధార. విరా. 1.162; **2.** సాంద్రత. ధార. విరా. 1.165; **3.** నిరంతర ధార. భాగ. 8.510; **4.** సమూహం. పి. శకు. 1.97; **5.** గుత్తి, గుచ్ఛం. రసిక. 1.85; విణ. సాంద్రమైన, దట్టమైన. పారి. 4.26.

క. జొంప, జొంపె. గుంపు.

జొంపిలు రూ. జొంపిల్లు. స.క్రి. **1.** ముద్దచేయు; **2.** పొడి

చేయు.

జొంపిల్లు రూ.చూ. జొంపిలు. స.క్రి. **1.** ముద్దచేయు ; **2.** పొడిచేయు.

జొంపు వి. కొండలోని ఊట నీరు.

జొమ్మ రూ.చూ. దొమ్మ. వి. ఊపిరితిత్తుల జబ్బు.

జొమ్ము రూ.చూ. దొమ్మ. వి. ఊపిరితిత్తుల జబ్బు.

జొరగొట్టు (-కొట్టు) రూ.చూ. చొరగొట్టు. స.క్రి. చొప్పించు.

జొరబొంత వి. జోరతట్టు, పాకం మన్ను తడి ఆరిపోకుండా పైనకప్పే ముతకబట్ట.

జొరము వి. జ్వరం.

నం. జ్వర-. ఉష్ణం, వేడి ; ప్రా. జర-, జలి ; క. జర ; తు. జరియ. జ్వరం ; మ. జొరమ్.

<సం. జ్వర-.

జొర్రగొట్టు(-కొట్టు) రూ.చూ. చొరగొట్టు. స.క్రి. చొప్పించు, చొప్పుకొనిపోయేటట్లు చేయు.

జొఱజొఱ రూ.చూ. చొఱచొఱ. వి. మిణుగురులు రాలటంలోని ధ్వనికి అనుకరణం. వరాహ. 11.123.

జొల్టీగ చూ. జొల్టు.

జొల్టు రూ.చూ. జోలు. వి. ఈగలు, తుమ్మెదలు మొ. ఎగిరేటప్పుడు కలిగే ధ్వనికి అనుకరణం.

జొల్టీగ రూ.చూ. జోటీగ. వి. ఒకరకం ఈగ, పశువును కుట్టే పెద్దరకం ఈగ.

జొలదీయు (-తీయు) చూ. జొల్ల². రూ. జొల్దీయు. స.క్రి. నర్సటానికి ముందు తడిబట్టతో ఆరినవాటల్ని తడిచేయు.

జొలపాత రూ.చూ. జొల్లపాత. వి. నర్సుడుపాత, కుండల్ని నర్సేటప్పుడు నలపను తడుపుకోటానికి వాడే తడిబట్ట.

జొల్దాక చూ. జొల్ల². వి. నీళ్ళదాక, కుండల్ని నర్సేటప్పుడు కుమ్మరి కుడివైపు పెట్టుకొనే నీళ్ళదాక.

జొల్దీయు (-తీయు) రూ.చూ. జొలదీయు. స.క్రి. నర్సటానికి ముందు తడి బట్టతో ఆరిన వాటల్ని తడిచేయు.

జొల్రాయి చూ. జొల్ల². వి. రాయి, నర్సేటప్పుడు నలపను తడిచేసుకోటానికి తడిగుడ్డ పెట్టుకొనే రాయి.

జొల్ల¹ రూ.చూ. జల్ల. వి. **1.** కుక్క, పనక, మక్కిరి, దాన్యం, ఎరువు మొ. తోలటానికి బండిమీద వేసే వేళ్ళతో అల్లిన గూడు వంటి సాధనం ; **2.** బుట్ట, మూత ఉన్న చిన్న గంప.

జొల్ల² వి. చిన్న ఏరు.

జొల్లకుండ వి. నీళ్ళనట్టి, కుండల్ని నర్సేటప్పుడు కుమ్మరి కుడిపైపు పెట్టుకొనే రాయి. జొల్లపాత రూ. జొలపాత. వి. నర్సుడు పాత, కుండల్ని నర్సేటప్పుడు నలపను తడుపుకోటానికి వాడే తడిబట్ట.

జొల్లు రూ.చూ. చొల్లు. వి. పసిపిల్లలకు నోటి నుండి కారే ఉమ్మినీరు, చొంగ, లాల. చంద్రాంగ. 2.40.

జొల్లుకూతలు వి.బ.వ. **1.** పొల్లుమాటలు ; **2.** నిందావాక్యాలు, జొల్లు కార్చుకొంటూ అనే మాటలు ; **3.** నెరవేర్చలేని మాటలు.

జొల్లెము రూ. జొళ్ళెము. వి. జడతో చుట్టిన చుట్ట.

క. చొల్లెయ, చొల్లెహ, జొళ్ళెహ. స్త్రీల జుట్టు ముడికొనలు.

జొళ్ళెము రూ.చూ. జొల్లెము. వి. జడతో చుట్టిన చుట్ట.

జొహారు రూ.చూ. జోహారు. వి. నతి విశేషం, నమస్కారం. ఆము. 6.99.

జొహారువు రూ.చూ. జోహారు. వి. నతివిశేషం, నమస్కారం.

జో అవ్య. పిల్లల్ని నిద్రపుచ్చేటప్పుడు అనే పదం, జోలపాటలోని పల్లవి.

నం. స్వాప్. నిద్రించు, సపితి ; ప్రా. ఝొఅ-ఝొఅ ; హిం. సో. నిద్రించు ; మరా. జోజో. బిడ్డల్ని నిద్రపుచ్చటానికి వాడే పదం.

క. జో. నిశ్శబ్దమైన ; తు. జొజొ ; కో. జొ.జొ. పిల్లల్ని నిద్రపుచ్చేటప్పుడు ఉపయోగించే మాటలు.

జోకుమారుడు వి. **1.** కుమారస్వామి ; **2.** వాన కోసం ఆరాధించబడే దేవత. **జోకొట్టు** స.క్రి. **1.** జయించు. కాశీ. 7.95 ; **2.** (బిడ్డలు నిద్రపోవటానికి) జోజో అని పిపు మీదచేతితో మెల్లగా తట్టు. భాగ. 10 పూ. 193 ; **3.** మాయచేయు. భాగ. 10 పూ.193 ; **4.** మంచి మాటలచేత వంచించు. విణ. నిద్రపుచ్చే(వాడు), నిద్రింపజేసే(వాడు). చమ. 3.40. **జోచఱచు** రూ.చూ. జోసఱచు. స.క్రి. జోకొట్టు, నిద్రపుచ్చు. **జోజో** అవ్య. **1.** జో అనే దాని ఆమ్రేడితరూపం. భాగ. 10 పూ. 190 ; **2.** జోలపాటలోని పల్లవి, వర్ధిల్లుమనే దీవన. **జోపాప** వి. జోకొట్టడానికి అర్హమైన శిశువు. **జోపాపలగు** అ.క్రి. చంటిపిల్లల వంటివగు. ఉ.హరి. 1.151. <జోపాప+-లు+అగు. **జోసఱచు (-చఱచు)** రూ. జోచఱచు. స.క్రి. జోకొట్టు. బసవ. 3.59.

జోక వి. **1.** నాట్య విశేషం. బసవ. 1.22 పు. 529 పం. ; **2.** మొత్తం, సమూహం, గుంపు. రం.రా. ఉ. 116 పు. 27 పం. ; **3.** జత, కవ. హర. 4.28 ; **4.** ఉత్సాహం. శివరా. 1.70 ; **5.** విజృంభణం. పారి. 4.87 ; **6.** విధం, రీతి. ఘటికా. 2.145 ; **7.** కాంతి. చమ. 3.39 ; **8.** సహాయం, తోడు. అని. 5.69 ; **9.** స్వరూపం, ఆకృతి. కవిరా. 1.89 ; **10.** సౌందర్యం, అందం, ఒప్పు ; **11.** వెరవు ; **12.** హానిక ; **13.** ఆట ; **14.** లోకువ ; **15.** వేడుక. విణ. **1.** జత అయిన. హర. 4.28 ; **2.** జాగరూకమైన, మెలకువగల. ప్రభా. 1.114 ; **3.** సదృశమైన, ఈడైన. వైజ. 1.28 ; **4.** వ్యాపించిన, నిండిన. వేమన. 3.146 ; **5.** యుక్తమైన. భల్లా. 2 ; **6** అధీనమైన ; **7.** సహాయమైన ; **8.** కూడి ఉండే.

సం. యోగ-. జతకూర్చటం, ఉద్యోగం, కూడి, పని : ప్రా. జోఅ, జోగ-. సంబంధం, సమ్మేళనం ; పా. యోగ-. కలపటం, అనువర్తించటం.

క. జోకె. జాగ్రత్త, హెచ్చరిక, అందం, శ్రావ్యం, శోభ ; కొద. జొకె. జాగ్రత్త ; తు. జోకె. జాగ్రత్త, హెచ్చరిక, భద్రత ; కో. జొయ్‌క. జాగ్రత్త ; కొలా. జొకాడ్. నెమ్మదిగా.

<ప్రా. జోగ-.

జోకచేయు రూ.చూ. జోకసేయు. స.క్రి. **1.** సిద్ధపరచు. ఉ.రా. 2.175 ; **2.** గడించు, సంపాదించు. హరిశ్చ.

3.30 ; **3.** పోల్చు ; **4.** సాగుచేయు, బాగుచేయు.

జోకవడు రూ. జోకవడు. అ.క్రి. **1.** జతపడు, అత్తు ; **2.** తగు. స.క్రి. కూడు. **జోకపర్చు** రూ.చూ. జోకపఱచు. స.క్రి. **1.** కలిగించు ; **2.** జతపరుచు, సమానం చేయు ; **3.** కావించు. **జోకపఱచు** రూ. జోకపర్చు, జోకపఱుచు. స.క్రి. **1.** కలిగించు. భాగ. 6.197 ; **2.** జోకపడజేయు, జతపరుచు, సమానం చేయు. కళా. 6.224 ; **3.** కావించు. కకుత్స్థ. 1.215. **జోకపఱుచు** రూ.చూ. జోకపఱచు. స.క్రి. **1.** కలిగించు ; **2.** జతపరుచు, సమానం చేయు ; **3.** కావించు. **జోకలుగట్టు(-కట్టు)** అ.క్రి. మొత్తాలగు, గుంపులగు. శివరా. 4.5. **జోకవడు(-పడు)** రూ.చూ. జోకపడు. అ.క్రి. జతపడు. **జోకసేయు(-చేయు)** రూ.జోకచేయు. స.క్రి. పోల్చు. యచూ. 1.30. అ.క్రి. పోల్చదగు.

జోకము వి. **1.** ప్రమాదం ; **2.** దారుమారు.

జోకరు వి. **1.** హాస్యగాడు ; **2.** పెద్ద తురపుగా ఎన్నబడే పేక ముక్క.

ఇం. *Joker*. హాస్యగాడు.

<ఇం. Joker.

జోకిచ్చు చూ. జోకు[3].

జోకు[1] వి. **1.** తిట్టు. శృం. నై· 7 59 ; **2.** బొంకు. స.క్రి. **1.** తిట్టు ; **2.** కొట్టు.

పో.చూ. క. జంకు. తిట్టు, చీవాట్లు పెట్టు.

జోకుపెట్టు[1] స.క్రి. **1.** తిట్టు, కొట్టు ; **2.** బొంకు.

జోకేయాలు వి.బ.వ. తిట్లతో ఉన్న గేయాలు. <జోకు[1] + సం. గేయ-+-లు.

జోకు[2] రూ.చూ. జోగు. వి. ఓడ.

జోకు[3] స.క్రి. తూచు.

జోకిచ్చు స.క్రి. తూనికవేయు. <జోకు[3] + ఇచ్చు.

జోకుపెట్టు[2] స.క్రి. తూచు.

జోకు[4] అ.క్రి. గాలి మెల్లగా వీచు.

జోకు[5] వి. నీటిఊట, నీరుఊరే కాలువ.

క. జిఱ్ఱగు, జోగు, జివళు, జివ్వళు. చిత్తడినేల.

జోకు[6] వి. హాస్యోక్తి.

ఇం. *Joke*. పరిహాసం, ఎగతాళి.

<ఇం. Joke.

జోకెము రూ.చూ. జోక్యము. వి. జోక్యం, జోలి.

జోకేయాలు చూ. జోకు[1].

జోక్యము రూ. జోకెము. వి. సంబంధం, జోలి.

సం. యౌగిక-. వ్యుత్పత్త్యర్థంకల ; ప్రా. జోగియ-. పడ్డల సంబంధం వల్ల ఏర్పడ్డ శబ్దం.

<ప్రా. జోగియ-.

జోగ రూ.చూ. జాగా[1]. వి. కోటు, తావు, జాగా.

జోగడ రూ.చూ. జోవడ. వి. జోలపాట. పద్మ. 9.113.

జోగవట్టియ చూ. జోగము.

జోగవట్టె చూ. జోగము.

జోగము వి. **1.** యోగం, చిత్తైకాగ్రత్యం. అచ్చ.రా. బాల. 160 ; **2.** స్త్రీ పురుష సంయోగం.

సం. యోగ-. చిత్తనిరోధం, మనః ప్రణిధానం ; ప్రా. జోగ-; పా. యోగ-.

క. జోగ ; తు. జోగ ; మ. చోకమ్.

<ప్రా. జోగ-.

జోగపట్టియ రూ. జోగపట్టె. వి. యోగపట్టం, యోగులు జండెంలాగ తాల్చే పట్టుపట్టియ. హర. 5.40. **జోగపట్టె** రూ.చూ. జోగపట్టియ. వి. యోగపట్టం.

జోగరగండ రూ. జోగరగండడు. వి. **1.** యోగాలకు దూరుడు, స్త్రీ పురుషుల్ని కలపటంలో దిట్ట. గంధ. 6 ; **2** యోగ భేదకుడు, చిత్తైకాగ్ర్యాన్ని చెరిచే వాడు.

జోగరగండడు రూ.చూ. జోగరగండ. వి. **1.** యోగాలకు దిట్ట ; **2.** యోగభేదకుడు.

జోగా రూ.చూ. జాగా[1]. వి. స్థలం, ప్రదేశం.

జోగి వి. **1.** యోగి. పండి. చ. 5.344 ; **2.** బిచ్చగాడు ; **3.** గ్రామదేవతల జాతరలో దైవారాధనకు ఇంటింట దండేబియ్యం ; **4.** నాట్య విశేషం.

సం. యోగిన్, యోగీ ; ప్రా. జోగీ- ; పా. యోగి- ; అప. జోఇ.

క. జోగి ; తు. జోగి ; మ. చోకి ; కువి. ఓగి. సాధువు ; బ్రా. జోగి. పాములవాడు.

<ప్రా. జోగీ-.

జోగిఇనాం వి. ఊరి జాతరలో కథ చెప్పేవాడికిచ్చే బహుమానం. **జోగిపట్టియ** రూ. జోగిపట్టె. వి. యోగిపట్టం. అచ్చ.రా. ఆరణ్య. 5.3. **జోగిపట్టె** రూ.చూ. జోగిపట్టియ. వి. యోగిపట్టం, యోగులు జండెంవలె తాల్చే పట్టుపట్టె.

జోగిణి వి. **1.** సన్న్యాసిని. పండి. చ. 5.344 ; **2.** ఒకానొక స్త్రీ దేవత. ఉ.హరి. 3.120 ; **3.** సోదెకత్తె. షోడ. 8 ఆ. ; **4.** బిచ్చకత్తె ; **5.** నాట్యవిశేషం.

సం. యోగినీ ; ప్రా. జోగిణీ.

క. జోగతి.

<ప్రా. జోగిణీ.

జోగిణీపంతు వి. నాట్యవిశేషం. కవిరాజ. 3.88.

జోగిణీపంతు చూ. జోగిణి.

జోగినపావు వి. ఒక విదమైన సాము. పన్నెండు పరవళ్ళలో ఒకటి. ప్రబంధ. 78.

జోగు[1] చూ. జోగి. రూ. జొగ్గు. వి. **1.** భిక్షం. కువ.చ. 4.183 ; **2.** దేవుని పేరిట ఎత్తే బిచ్చం. ఆం.వా. 3.50.

జోగురాలు వి. **1.** సోదిచెప్పే భిక్షకురాలు ; **2.** యోగిని. <జోగు[1] + ఆలు. **జోగులమ్మ** వి. **1.** జోగిణి, యోగిణి ; **2.** సోదిచెప్పే బిచ్చకత్తె. <జోగు[1] + -లు + అమ్మ. **జోగులయిలవేల్పు (-ఇలవేల్పు)** వి. జోగులైన భైరవ మతస్థులకు కులదేవత, భైరవుడు. కాళ. 4.154. **జోగులయ్య** వి. **1.** సన్న్యాసి ; **2.** బిచ్చగాడు ; **3.** సోమరి. <జోగు[1] + -లు + అయ్య.

జోగు[2] అ.క్రి. తూగు. వి. తూగటం.

జోగు రూ. జోకు[2]. వి. వెదురుబద్దల్ని పేపబెత్తాల్ని పేర్చి అల్లిన తెరచాపలు మూడు నుంచి పన్నెండుదాకా అమర్చే పెద్ద ఓడ. శృం.నై. 3.101, కాశీ. 1.138.

మల. జోంగ్. నౌకావిశేషం.

<మల. జోంగ్.

జోటము వి. దుప్పటి.

సం. జోటీ-. జమిలిదుప్పటి, దుప్పటి.

జోటి రూ. జోటిక. వి. **1.** స్త్రీ. ఆడది. నిర్వ.రా. 9.91; **2.** భార్య.బాస్క.రా.బాల. 235.

సం. యోషా, యోషిత్; ప్రా. జోషిఅ, జోషిత్.

జోటికత్తియ రూ. జోటికత్తె. వి. చెలికత్తె. **జోటికత్తె** రూ.చూ. జోటికత్తియ. వి. చెలికత్తె.

జోటిక రూ.చూ. జోటి. వి. **1.** భార్య.సుద. 1.129; **2.** స్త్రీ. ఆం.భా. 2.104.

జోటిపని చూ. జోడు.

జోటీబుట్ట వి. దోటికర్ర.

జోడ రూ.చూ. జోడా. వి. **1.** రెండు వస్తువులు, జత; **2.** పడుగుమడతలో, చువ్వతో బాటు ఎక్కించిన కర్ర; **3.** నేత పడుగుకు చివరపెట్టిన రెండు కర్రలు; **4.** మగవాళ్ళు కట్టుకొనే రెండు పంచెల నేత.

జోడకట్టు స.క్రి. రెండు పోగులు తెగినప్పుడు వాటిని కలిపి అతుకు. వి. రెండేసి ఆకుల్ని కలిపి కట్టే తీరు.

జోడపెట్టు స.క్రి. ఒరల తయారీలో వలయాలను ఒకదానిపై ఒకటి జోడించు.

జోడక్కడి చూ. జోడు.

జోడగించు చూ. జోడఁగి, జోడన. రూ. జోడఁగించు. స.క్రి. జోడన కలిగించు, గుర్రాన్ని దౌడుతీయించు. సారంగ. 1.83.

జోడంగి రూ. జోడఁగి, జోణఁగి, జోనంగి, జోనఁగి. వి. మిక్కిలి వేగంగా పరిగెత్తే వేటకుక్క. కవిరాజ. 2.91.

సం. యవనక-. యవనదేశ సంబంధి; ప్రా. జవణ-, జోణ-.

<ప్రా. జోణ-.

జోడఁగి రూ.చూ. జోడంగి. వి. మిక్కిలి వేగంగా పరిగెత్తే వేటకుక్క.

జోడఁగివేపి వి. ఒకజాతి వేటకుక్క.

జోడఁగించు రూ.చూ. జోడగించు. స.క్రి. గుర్రాన్ని దౌడు తీయించు.

జోడంచు చూ. జోడు.

జోడన రూ. జోనడ. వి. **1.** ద్వయం, జత. ఆము. 5.117; **2** ధారితకం, అశ్వగతి భేదం. ఉ.రా. 1.68.

సం. జవన-. వేగంకల, వేగంగా పరుగెత్తే గుర్రం; ప్రా. జఉడ-. త్వరితంచేయు; జవణ-. వేగంగా పరిగెత్తించు, శీఘ్రగతి.

<ప్రా. జఉడ-.

జోడమ్ము చూ. జోడు.

జోడా రూ. జోడ. వి. **1.** నతిభేదం; **2.** రెండు వస్తువులు; **3.** జత, ఇరువురు; **4.** కంసాలులు వగైరా రాయించిన అర్జీ కాగితాలు; **5.** పెంకుల్ని ఒకదాంట్లో ఒకటి దూర్చి పేర్చే తీరు; **6.** ఒకదాంట్లో ఒకటి దిగేసిన అయిదు గూనలు; **7.** వరిచేలల్లో ఎక్కువగా పెరిగే ఒక జాతి కలుపుమొక్క; **8.** దొంగగొడ్లకు ఒకవైపు రెండు కాళ్ళకూ కలిపికట్టే కట్టు; **9.** పడుగు మడతలో, చువ్వతో బాటు ఎక్కించిన కర్ర; **10.** నేత పడుగుకు చివర పెట్టిన రెండు కర్రలు; **11.** మగవాళ్ళు కట్టుకొనే రెండు పంచెల నేతబట్ట.

ఒ. జోడయిబ. కలపడం; బోడ. జత; హిం. జోడా. జత; గు. జోడాపుఁ. కలపటం; జోడా. జత; మరా. జోడణెఁ. కలపటం, జతచేర్చటం; జోడ. కలయిక, జోత; ఉ. జోడా. రెండు వస్తువుల్ని జత చేయటం.

<ఉ. జోడా.

జోడాకట్టు స.క్రి. అచ్చుబద్దెలో ఎక్కించిన కర్ర దగ్గర మరొక కర్ర దూర్చి కట్టు. **జోడాకర్ర** వి. **1.** పడుగులో రెండు చివర్లా ఎక్కించిన కర్ర; **2.** అచ్చుతికిన తరువాత, పడుగులో దూర్చిన కర్ర. **జోడాగుది** వి. **1.** పడుగు మడతలో ఎక్కించిన కర్రకు కట్టిన చారం; **2.** పెడకోలకు తగిలించే మలగర్ర చారం. **జోడాచివ్వ** వి. పడుగు మడతలో విరువు చివ్వలతోబాటు ఎక్కించిన కర్ర. **జోడాబద్దలు** వి.బ.వ. నేత పడుగుకు చివర పెట్టిన రెండు కర్రలు. **జోడాయించు** స.క్రి. జోడించు, రెంటిని కలుపు. <జోడా+-ఇంచు[3]. **జోడాలు** రూ. జోదాలు. వి.బ.వ. **1.** మొక్కలు. ఆం.భా. 2.175; **2.** వరిపైరులో కలిసి ఎదిగే గడ్డి మొక్కలు.

జోడించు చూ. జోడు.

జోడింపు చూ. జోడు.

జోడిళ్లు రూ. జోడీలు, జోటిళ్లు. వి.బ.వ. నమస్కారాలు. ప్రబంధ. 880.

జోడీ వి. జత, రెండు వస్తువులు.

జోడీలు రూ.చూ. జోడిళ్లు. వి.బ.వ. **1.** జంటలు; **2.** నమస్కారాలు.

జోడు వి.బా. **1.** జత, యుగం, రెండు వస్తువులు. పండి.చ. 5.308; **2.** కవచం. భార.భీష్మ. 3.221; **3.** సహచరం, మిత్రం. క్రీడా. 221; **4.** విధం. ప్రబంధ. 788; **5.** అశ్వకవచం. చంపూరా. 5.62; **6.** మిథునం, ద్వంద్వం. ఆం.నా.సం. 42; **7.** తోలు, పట్టెడ; **8.** సాటి, సరి; **9.** ఊట; **10.** మగవాళ్ళు కట్టుకొనే రెండు పంచెల నేతబట్ట; **11.** ఎద్దుల్ని కాడికి కట్టే నాలుగైదు అంగుళాల వెడల్పుగల తోలుపట్టాల జత; **12.** నమస్కారం; **13.** బండి కుండలో బిగించిన ఆకుల్ని పట్టిఉండే గుండ్రటి కొయ్యచట్రం; **14.** కాలితొక్కు; **15.** కళ్ళకోడు. విజ. నమానం. రామాభ్యు. 6.228.

క. జోడు. జత, సమత, కలయిక; కొడ. జోడి; తు. జోడు; త. చోడు, చోటి, చోటు; మ. జోటి. జత, జంట; జోటు. చెప్పులజత; గోం. జోరా; కుఇ. జోడి; కురు. చోడా; బ్రా. జోడా-.

సం. యుజ్. బంధించు, కలుపు, చేర్చు; ప్రా. జోడ-. యుగళం, జోడించు, జోడింపబడింది; అమా. జోఇయ; అప. జోడ; హిం. పం. సిం. గు. జోడ,

జోడక ; మరా. జోరనే. చేర్చు, కలుపు.

జోటిపని వి. మిథునకృత్యం, సురతం, సంయోగం. అచ్చ. రా. ఆరణ్య. 9. **జోడక్కిడి** వి. రెండు లొట్టలు (గింజలు పొయ్యే వెదుళ్ళు) వేసిన అక్కిడికట్టె. **జోడంచు** వి. రెండుగా చీలినట్టు పెట్టిన అంచు. <జోడు + అంచు.[3] **జోడమ్ము** వి. చేయమ్ము, చేతితో ప్రయోగించే బాణం, విల్లు అక్కర లేకుండా ప్రయోగించే బాణం. ఆము. 6.6. <జోడు + ఇమ్ము[1]. **జోడించు** స.క్రి. **1.** జతచేయు. హరి. హ. 7.86 ; **2.** కూర్చు, చేయు, రచించు. కువ.చ. 5.9 ; **3.** కల్పనచేయు, కల్పించు. ద్వి.సార.చ. 1.20 వు. 7 పం. ; **4.** వెంటనంటు. కకుత్స్థ. 4.98. **జోడింపు** వి. **1.** ముప్పై రెండు విన్నాణాల్లో ఒకటి, మల్లబంధ విశేషం. ప్రబంధ. 78 : **2.** కూర్పు, చేర్పు. **జోడుకట్టు** రూ.చూ. జోడుగట్టు. అ.క్రి. మైత్రిచేయు, కవకూడు. స.క్రి. రెండు పోగులు తెగినప్పుడు వాటిని కలిపి అతుకు. వి. రెండేసి వరసల ఆకుల్ని కలిపి కుట్టే తీరు. **జోడుకోడియ** రూ.చూ. జోడుకోడె. వి. **1.** సహచరం, మిత్రం. రామాభ్యు. 1.122 ; **2.** వంటవాడు ; **3.** సాటివాడు. **జోడుకోడె** రూ. జోడకోడియ. వి. **1.** సహచరం, మిత్రం. వరాహ. 10.48 ; **2.** సరికోడె, జతకాడు. పారి. 2.41 ; **3.** సమానుడు ; **4.** వంటవాడు. **జోడుగట్టు(-కట్టు)** రూ. జోడుకట్టు. స.క్రి. జతకట్టు. నిరంకు. 3.20. **జోడుగరిపేటు** వి. అంచులో నేసిన ఒకరకం డిజైను. **జోడుగూడు(-కూడు)** అ.క్రి. కవగూడు, కలియు, మిళితమగు, జతకలియు. కేయూర. 3.7. **జోడుగూర్చు (-కూర్చు)** స.క్రి. **1.** సరిచేయు, పోల్చు. చంద్రాంగ. 4.127 ; **2.** జతకలుపు, కూర్చు. **జోడుతపేల** రూ. జోడుతపేలా. వి. **1.** లోహపు పాత్ర ; **2.** కాఫీతాగే పాత్ర ; **3.** నీళ్ళు కాచుకునే అండా. **జోడుతపేలా** రూ.చూ. జోడుతపేల. వి. నీళ్ళు కాచుకొనే అండా. **జోడుతాలి** వి. సుమారు జానెడెత్తుతో గుండ్రంగా చేసిన మట్టి పాత్ర. **జోడుదరియు** రూ.చూ. జోడుదరియు. స.క్రి. కవకూడు, పొందు, కలియు. **జోడుదరియు** రూ. జోడుదరియు. స.క్రి. జోడుగూడు, కలియు. హ.న. 2.61. **జోడునాడ్గూరీచీర** వి. రెండు ఎర్రపోగుల మధ్య ఒక నల్లపోగు పెట్టి నేసిన గళ్ళ చీర. **జోడుపురి** వి. రెండు పోగులు కలిపి పురి పెట్టిన దారం. **జోడుపులుగు** వి. జంటపిట్ట, చక్రవాకం **జోడుబట్టు (-పట్టు)** అ.క్రి. జోడెక్కు, నేల నీళ్ళుచే చితచితలాడు. **జోడురాలు** వి.బ.వ. క్రీడావిశేషం, ఒక విధమైన ఆట. హంస. 3.146. **జోడులాహిరీ** వి. అంచులో రెండు లాహిరీలు వరసగా పడేట్లు నేసిన డిజైను. **జోడులాహిరీపేటు** వి. అంచులో రెండు లాహిరీలు వరసగా పడేట్లు నేసిన డిజైను. **జోడువచ్చినవాడు (-పుచ్చినవాడు)** విణ. కవచహీనుడు. భార. భీష్మ. 3.303. **జోడువేల్పురిక్క** వి. విశాఖా నక్షత్రం. **జోడువేల్పులరిక్క** వి. విశాఖ నక్షత్రం. **జోడుసరం** వి. జంట దూలం. **జోడ్లు** వి.బ.వ. **1.** వాద్య విశేషం ; **2.** చెప్పుల జత ; **3.** ముక్కుడ్డాలు.

ోడెక్కు అ.క్రి. నేల నీళ్ళుచే చితచితలాడు.

జోణగి రూ.చూ. జోడంగి. వి. సన్నంగా ఉండి మిక్కిలి వేగంగా పరిగెత్తే వేటకుక్క. ఆం.భా. 2.280.

జోత[1] రూ.చూ. జతికె. వి. గొడ్డు పట్టెడ.

జోత[2] రూ. జోతము, జోతాము. వి. నతి, నమస్కారం. సారంగ. 1.44.

జోతలుపెట్టు రూ. జోతలువెట్టు. స.క్రి. మొక్కు. **జోతలువెట్టు (-పెట్టు)** రూ.చూ. జోతలుపెట్టు. స.క్రి. మొక్కు.

జోతము రూ.చూ. జోత[2]. వి. నతి, నమస్కారం.

జోతా వి. పన్నెకట్టే జంత్రం మొమ్మ డండెలు బిగించి కట్టిన గట్టి దారం.

జోతాము రూ.చూ. జోత[2]. వి. నతి, నమస్కారం.

జోతి వి. **1.** దీపం. వసు. 3.125 ; **2.** ప్రకాశం, వెలుగు. శకా. 1.38 ; **3.** వన్నె, రంగు. ఆం.నా.సం.స్థా. 17 ; **4.** పిండితోగాని, మట్టితోగాని చేసిన దీప పాత్ర, దీపం ప్రమిద.

సం. జ్యోతిస్. కాంతి, చంద్ర కాంతి ; ప్రా. సోతి, జోఇ ; పా. జోతి. కాంతి, అగ్ని, నక్షత్రం ; ఒ. జ్యో, జోఇ.

క. జోతి ; త.మ. చోతి.

<సం. జ్యోతిస్.

జోతిబాణందేవర వి. చౌడీశ్వరి, చేనేతపని చేసే దేవాంగులు, తొగట బలిజెలు మొ. వారు కొలిచే దేవత. **జోతిబాణందేవరజాతర** వి. చౌడీశ్వరిని కొలవటానికి చేసే ఉత్సవం.

జోతిక వి. కాడికి ఎద్దును కట్టే పట్టెడ.

సం. జ్యోతిస్. కాంతి.

జోదాలు రూ.చూ. జోడాలు. వి.బ.వ. **1.** మొక్కులు ; **2.** వరిపైరుతో కలిసి ఎదిగే ఒక విధమైన గడ్డి విత్తనం.

జోదిళ్లు రూ.చూ. జోడిళ్లు. వి.బ.వ. నమస్కారాలు. హంస. 4.213, ఆం.భా. 2.175.

జోదు[1] వి. **1.** యోధుడు, యుద్ధం చేసే బంటు. భార. ఆది. 6.86 ; **2.** లెంక ; **3.** దిట్ట.

సం. యోధ-. యుద్ధం చేసేవాడు, శూరుడు ; ప్రా. జోహా. వీరుడు ; జుద్ధ-. యుద్ధం ; జై. మహా. జుజ్ఝి. యుద్ధం ; పా. యోధ.

క. జోద. మాపటీడు ; జోదక. యోధుడు ; కువి. జుధ్ధోమి. యుద్ధం.

<సం. యోధ-.

జోదుపిండు వి. యోధ బృందం. భార. భీష్మ. 1.275. **జోదులపిండు** వి. యోధ బృందం.

జోదు[2] వి. నీళ్ళు పుట్టి, కలిసీ కలియకుండా ఉన్న స్థితి.

జోదుపులుగు వి. జక్కవ, జంటపిట్ట.

సం. యుక్త-. కూడిన ; ప్రా. జుత్త-, జోత్త.

జోన చూ. సోన. వి. కొండల నడుమ పారే వాగు

జోనంగి రూ.చూ. జోడంగి. వి. సన్నంగా ఉండి, మిక్కిలి వేగంగా పరిగెత్తే వేట కుక్క.

జోనగి రూ.చూ. జోడంగి. వి. సన్నంగా ఉండి మిక్కిలి వేగంగా పరిగెత్తే వేట కుక్క.

నడ రూ.చూ. జోడన. వి. అశ్వగతి భేదం. ధౌరితకం, (వర్ణ వ్యత్యయం).

నలము రూ.చూ. జోనాలము. వి. 1. ఎక్కువ ఎరుపున్న నలుపు ; 2. జొన్న.

నళము రూ.చూ. జోనాలము. వి. 1. ఎక్కువ ఎరుపున్న నలుపు ; 2. జొన్న.

నాలము రూ. జోనలము, జోనళము, జోనాళము. వి. 1. ఎక్కువ ఎరుపుగల నలుపు ; 2. జొన్న.

సం. యవనాల-. జొన్న ; జొన్నాళ ; ప్రా. జొణ్ణాలిఅ ; కుమా. జునాలొ. సజ్జ ; నే. జునెలొ, జున్యాలొ. పెద్ద జొన్న ; బెం. ఒ. జినార్. ఒక రకం సజ్జ ; బీ. జినెర్(ఆ), జినొరా, జొన్ని. జొఱ్ఱి. సజ్జ, జొన్న ; హిం. జున్వార్, జూఱ్ఱీ.

<ప్రా. జొణ్ణాలిఅ.

నాళము రూ.చూ. జోనాలము. వి. 1. ఎక్కువ ఎరుపుగల నలుపు ; 2. జొన్న.

ని వి. బంకగా ఉన్న ద్రవం, జిగురు.

ను వి. మండల విభాగం.

ఇం. *Zone*. నడికట్టు, వడ్డాణం, రంగులోగాని, నేతలోగాని, స్వభావంలోగాని ఆవృతమైన వస్తువు కంటె విలక్షణంగా కన్పించే చుట్టుపట్టీ లేదా చార, నిరక్ష రేఖకు సమాంతరంగా ఉన్న 5 మండలాల్లో ఒకటి, వడ్డాణంలా చుట్టును చుట్టు, మండలంగా విభజించు, ఏర్పరచు.

<ఇం. Zone.

పానమగు అ.క్రి. అలసిపోవు.

పానము వి. 1. క్షేమం ; 2. జాగ్రత్త ; 3. జాగ్రత్తగా పోషించటం.

పు రూ.చూ. చోపు. స.క్రి. తరుము, తోలు, తొలగించు.

బ రూ.చూ. సోబు. వి. శోఫ, ఒకానొక వాపురోగం.

బడి వి. 1. మంచె, చప్పరం, పెళ్ళి పందిరి ; 2. పైరు రక్షణకు చేలో గుంజలు పాతి పైన తడికె వేసి కట్టిన అరుగు.

ప్రా. ఝొప్ప్డి. గుడిసె ; హిం. ఝొంప్డా. గుడిసె ; మరా. ఝొపా, ఝొపడీ. గుడిసె.

క. జోపడి.

<మరా. ఝోపడీ.

బందు రూ.చూ. జేబందు. వి. అస్త్రకారితాపి, కండెబద్ద, తాపి పనివాళ్ళు వాడే పరికరం.

బన్‌బద్ద వి. పొడుగ్గా నన్నంగా ఉండే కొయ్యతాపి.

బిళ్ళు వి.బ.వ. 1. నమస్కారాలు ; 2. నమ్రత.

బీ రూ.చూ. జేబు. వి. జేబు.

మాలదండ వి. ఆభరణ విశేషం.

ము వి. 1. సుఖం. వేమన. 3.270 ; 2. సొమ్ము ; 3. తిమ్మిరి ; 4. చదువుతూ తల ఆడించటం.

క. జోము, జొంపిసు, జోంపిసు. మత్తుకలుగు, దిగ్భ్రమ చెందిన, సొమ్మసిల్ల చేయటం ; జొంపు, జోంపు. మత్తు, మైకం ; జొయ్య. మత్తు, మైకం ; జోబ, జోబ్బర. సోమరిపోతు ; సోమారి. సోమరి ; సోమారితన. సోమరితనం ; సొప్పిసు. క్షీణించు ; సొప్ప. సడలు, అణచు, ఆపు ; తు. సోమారి. సోమరిపోతు, సోమరిమైన ; త. చోంపు (చోంపి). సోమరియైన ; చొంపల్. సోమరితనం, మైకం ; చోంపేఱి, చోమాఱి. సోమరి ; చోమాఱు (-చోమాఱి). సోమరిగాఉండు, తప్పించుకొను ; చోప్ప (చోప్పి). క్షీణించు ; చోపం. మూర్ఛ, సోమరితనం ; చోపలం. సోమరితనం ; కో. చొ.మ.రి., చొంబెరి. సోమరిపోతు ; కువి. జోమలి, జోమినై. విశ్రాంతి తీసుకొనటం.

మొక్కు అ.క్రి. కాళ్ళు చేతులూ వాచు. <ము+ఎక్కు.

మొక్కు చూ. ము.

ర వి. ఉన్నితో నేసినది, కంబళి.

రతట్టు వి. 1. ఒకరకం పట్టుగుడ్డలో కుట్టిన కుంచె చెంప ; 2. పాకం మన్నులో తడిఆరకుండా పైనకప్పే ముతకబట్ట. రవంత వి. నర్సేటప్పుడు పాత్రల కింద పెట్టుకొనే మెత్తనిదిండు.

రావరి వి. 1. బలాత్కారం ; 2. బలిమి, జోరు.

హిం.ఉ. జోరావర్. శక్తి ; మరా. జోర. శక్తి, బలం.

క. జోరావరి ; త. సోరావరి.

<ఉ. జోరావర్.

రాహొరి వి. ఆదాయం వ్యయం తెలియని ఖర్చు, మితిమీరిన వెచ్చం.

రిగాడు (-కాడు) వి. ఒకరకం ధరతపక్షి.

రీగలకట్టె చూ. జోఱు. వి. ఆముపైన కప్పడానికి వాడే ఒక రకం చెట్టుపల్లలు.

రీగాకు చూ. జోఱు. వి. ఒకరకం కలుపుమొక్క.

రు వి. 1. వాన మొ. కురవటంలో ఆయ్యే ధ్వనికి అనుకరణం. వను. 2.12 ; 2. బలం, దురుసుతనం ; 3. మెరకనేల ; 4. చిక్కగా లేకుండ నీళ్ళు నీళ్ళుగా పలచగా ఉండటం ; 5. ద్రవం ; 6. కొండవాగుల నీళ్ళకు గట్టుకట్టి సాగు చేసేభూమి ; 7. బలాత్కారం.

హిం. జోర్. బలం, నేరం ; మరా. జోర్. శక్తి, బలం ; ఉ. జోర్. బలం, శక్తి ; పార. జోర్. అన్యాయం, బలప్రయోగం

<ఉ. జోర్.

రుకట్టుభూమి వి. కొండవాగుల నీళ్ళకు గట్టుకట్టి సాగుచేసేభూమి. రుచేయు అ.క్రి. చెలరేగు, ముమ్మరించు ; స.క్రి. 1. పలచన చేయు ; 2. వేగం హెచ్చించు. రుపాలం వి. కొండ వాగుల నీళ్ళకు గట్టుకట్టి సాగుచేసే భూమి. రుమట్టి వి. ఆము కప్పడానికి వాడే బురదమట్టి. రుమణగు అ.క్రి. అతిశయం తగ్గు.

రుకబోదు చూ. జోఱు. వి. ఆకాశపల్లేరు, ఒకరకం చెట్టు.

ర్చు చూ. తూర్చు. స.క్రి. కొప్పించు, కొచ్చుకొని పోయే టట్లుచేయు.

ర్తాడు వి. జుట్టు రేగిపోకుండా పెట్టుకొనే పెండిరేకు.

జోటీగ రూ. జోటు.

జోటు రూ. జొట్టు. వి. ఈగలు మొ. ఎగిరేటప్పుడు కలిగే ధ్వని అనుకరణం.

జోటీగ రూ. జొట్టీగ, జోటుటీగ. వి. పటుమక్షిక, ఒకానొక ఈగ. వేణు. శ. 51. **జోటుటీగ** రూ.చూ. జోటీగ. వి. పటుమక్షిక, ఒకానొకఈగ. హంస. 5.30.

జోల వి. బిడ్డల్ని నిద్రపుచ్చటానికి పాడేపాట. రామాభ్యు. 3.138, ఇందు. 2.15.

జోలపాట వి. పిల్లల్ని నిద్రపుచ్చేటప్పుడు పాడేపాట.

జోలపాడు స.క్రి. జోలపాటపాడు.

జోలడి రూ.చూ. జొలారు. వి. వంటచేసే చోట కర్రుపదకుండా పాలపెల్లిలాగా వేలాడదీసిన తడిక.

జోలవారం వి. వాలుపంచ.

జోలారు రూ. జోలడి. వి. వంటచేసే చోట కర్రుపడగుండా పాలపెల్లిలాగా వేలాడదీసిన తడక.

జోలి[1] వి. 1. కార్యం, పని. భార. భీష్మ. 2.7; 2. విషయం, సంగతి. ఉ.రా. 2.276; 3. గాత. మల్ల. 2.39; 4. సంబంధం. శుక. 2.150; 5. వృత్తాంతం. అచ్చ. రా. యు. 1.58; 6. రీతి; 7. పెరవు; 8. ముచ్చట; 9. భార్యా భర్తల రహస్యం; 10. ఊసు.

సం. యమల-. జంట, యుగ్మం; ప్రా. జమల-, జవల- తుల్యం, సమానం. సహవర్తి; అ.మా. జమల-. యుగ్మం; పా. యమల-; అప. జవలా. సమీపం.

క. జోలి, జోళి. కార్యం, పని; త. చోలి, సోలి. కార్యం. కష్టం; మ. చోలి. పని; జోలి. ఇబ్బంది.

<ప్రా. జవల-.

జోలిచెప్ప స.క్రి. ఇతరుల విషయం చెప్పు. **జోలిత్రవ్వ** స.క్రి. అనవసరమైన విషయాల్లో జోక్యం కలిగించుకొను. శుక. స. 2.172. **జోలియెఱిగించు (-ఎఱిగించు)** స.క్రి. సంగతి చెప్పు అచ్చ. రా. యు. 458. **జోలిపెట్టు(-పెట్టు)** స.క్రి. ముచ్చటపెట్టు, భాషించు.

జోలి[2] రూ.చూ. జోలియ. వి. బిచ్చపుసంచి.

జోలికూడు వి. బిచ్చపుకూడు, తిరిపెం.

జోలియ రూ. జోలి[2], జోలె. వి. 1. ఉయ్యాల. కు. సం. 10.13; 2. బిచ్చపుసంచి.

సం. ఝోలికా. చిన్నసంచి; ప్రా. ఝొల్లిఅ, ఝొలిఅ, ఝొలికా. సంచి; నే. ఝొలి. బిచ్చపుసంచి; బెం. ఝొలి, ఝొలి. సంచి; బీ. ఝొలా, ఝొలీ. పటువుల దాణాసంచి; హిం. ఝొలీ. సంచి; పం. ఝొలా, ఝొలీ; మరా. ఝొలీ. బిచ్చపుసంచి; గు. ఝొలి, ఝొలో.

క. జోలిగె, జోలె, జోళి; తు. జోలి, జోలిగె, బోళి, బోళిగె; త. సోళి, చోళి.

<ప్రా. ఝొల్లిఅ.

జోలు వి. గొడ్ల మెడలకు అందానికి గాని, వాటిని కాడికిపూన్చ డానికిగాని, కట్టేతాడు లేక తోలు.

క. జోల్. వేలాడటం.

జోలుమెడ వి. మెడకింద తోలు పల్చబడి వేలాడటం.

జోలె రూ.చూ. జోలియ. వి. 1. భిక్షార్థం చొక్కపు గుడ్డనాలుగంచులు చేర్చి ముడివేసిన సంచి. హర. 5.40; 2. ఉయ్యాల. సాంబ. స్థా. 64.

జోలెకాడు వి. భిక్షకుడు, బిచ్చగాడు. సీతావి. 4.137.

జోల్లబరగ వి. ఉన్నిగొంగడి నేసేటప్పుడు, పడుగులో దూర్చిన బద్ద.

జోళ్లు చూ. జోడు.

జోవ వి. పిల్లల్ని నిద్రపుచ్చడానికి పాడేపాట, లాలిపాట.

జోవర రూ. జోగడ. వి. జోలపాట. వేంక. పంచ. 1.590.

క. జోగళ, జోగుళ.

జోసి వి. జోస్యుడు, జ్యోతిషికుడు, జోస్యమెరిగినవాడు.

నం. జ్యోతిషిక-, జ్యోతిషిక-. జోస్యుడు; ప్రా. జోఇసిఅ-; కుమా. జోసి; నే. జ్రైసి; బెం. జోసి; హిం. జోసి; గు. జోసి; మరా. జోసి.

<ప్రా. జోఇసిఅ.

జోస్యము చూ. దోస్యము. వి. జ్యోతిశ్శాస్త్రం, గ్రహగతి వలన ఫలితాలు చెప్పే శాస్త్రం.

సం. జ్యోతిష-, జ్యోతిషిక-. జ్యోతిశ్శాస్త్రం; ప్రా. జోఇస-, జోఇసిఅ. జ్యోతిషికుడు, దైవజ్ఞుడు; మా. జోయిళ; పా. జోతిసా. జ్యోతిశ్శాస్త్రం.

క. జోఇస, జోస్య. జోస్యం; జోయిసిగ. జ్యోసుడు; తు. జోయిస. దైవజ్ఞుడు; జోతిస. జ్యోతిషం; మ. జోతిస్సమ్.

<ప్రా. జోఇస-.

జోస్యముచెప్ప స.క్రి. భవిష్యత్తును జ్యోతిశ్శాస్త్రరీత్యా చెప్పు.

జోస్యుడు వి. జ్యోతిషికుడు. భార. అను. 4.121.

సం. జ్యోతిషిక-, జ్యోతిషిక-. జోతిష్కుడు; ప్రా. జ్యోఇసిఅ-; కుమా. జోసి; నే. జ్రైసి; బెం. జోసి; హిం. జోసీ; గు. జోసీ; మరా. జోసీ.

<ప్రా. జ్యోఇసిఅ-.

జోహరు రూ.చూ. జోహారు. వి. నమస్కారం.

జోహరువు రూ.చూ. జోహరు. వి. నమస్కారం.

జోహారు రూ. జొహారు, జొహారువు, జోహరు, జోహరువు, జోహారువు. వి. నమస్కారం. భార. ఆరణ్య. 4.359.

ప్రా. జోహార-. ప్రణామం; బెం. మరా. జోహార్.

క. జోహార, జోహార; కువి. జోహెర. ప్రార్థన.

<ప్రా. జోహార-.

జోహారుసేయు(-చేయు) అ.క్రి. నమస్కరించు, మొక్కు.

జోహారువు రూ. జోహారు. వి. నమస్కారం. పల్నా. 7.55.

జోహుకుముచేయు అ.క్రి. ప్రభువును ఆనతిమ్మని వేడు, వానిన వలె నడుచుకొను.

హిం.ఉ. హుకుమ్. ఆజ్ఞ.

జొకపడు చూ. జోక. అ.క్రి. జతపడు, కవగూడు.

జొకించు చూ. జొకు.

జొకు రూ. జవుకు. వి. 1. బురద, పంకం. చంద్రాంగ. 3.110; 2. ఊగటంలోని విశేషం. అ.క్రి. 1. జవుకు, మెత్తబడు, కుంగు; 2. పెరుగు; 3. సారహీనమగు; 4.

వర్షం ఎక్కువవటంవల్ల నేల చితచితలాడు.

క. జివళు, జిఝ్రుగు, జిఝ్రళు, జోగు. చిత్తడినేల ; త. చవు. నీరనపడు ; చవున్‌కు. బలహీనమగు, జారు, అధైర్యపడు ; మ. చవలుక. పంగు, వికారంగా కనపడు.

మూ. ద. ద్రా. *చవ్-.

జొకించు రూ. జవుకించు. స.క్రి. **1.** వేలాడేటట్లుచేయు ; **2.** మెత్తపరచు.

జొజప్వ రూ. జవుజవ్వ. వి. **1.** జవ్వుకు ఆక్రమేడితరూపం, పరిగెత్తటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. మను. 4.111 ; **2.** కుంగటంలో అయ్యే ధ్వనికి అనుకరణం. ద్వి. పరమ. వి. 4.157.

జొరు రూ.చూ. జవురు. స.క్రి. **1.** కొట్టు. విజయ. 3.13 ; **2.** చేతులతో పోగుచేసి ఎత్తు. అ.క్రి. అత్యాచారం చేయు.

జొరుకుంచె వి. పదుగుమీద ఒకవైపునుంచి, మరొక వైపుకు ఆపకుండా దువ్వే కుంచె. **జొరుకాను** రూ.చూ. జవురుకాను. స.క్రి. చేతులతో తీసుకాను.

జొళి రూ. జవుళి. వి. ఒకానొకరాగం. ప్రబంధ. 96.

జొళికాయ వి. గోరుచిక్కుడుకాయ.

క. చవళికాయి. గోరుచిక్కుడుకాయ.

< క. చవళికాయి.

జ్జ రూ.చూ. జమ. వి. రాబడి.

జ్యోతిచుక్క వి. ఆరంజోతి, సప్తర్షిమండలంలో వశిష్ఠుడి దగ్గర కనపడీ కనపడకుండా ఉండే చిన్నచుక్క.

సం. జ్యోతిస్. కాంతి.

< సం. జ్యోతిస్ + చుక్క (అర్ధవిపరి.).

ఝు

ఝుండా రూ.చూ. జెండా. వి. **1.** పతాకం ; **2.** రాజుల వృత్తాంతం.

ఝుంపు చూ. జంపు[2]. వి. మల్లబంధ విశేషం. ప్రబంధ. 78.

ఝుమ్మఝుమ్మను అ.క్రి. ఝుంఝుం అని శబ్దంచేయు. కు. సం. 11.155.

ఝుల్లను చూ. ఝుల్లు.

ఝుల్లు రూ. జల్లు[2]. వి. **1.** భయాదులవల్ల గుండె మొ. వాటిలో కలిగే అలజడిని సూచించే ధ్వన్యనుకరణ శబ్దం. కు.సం. 5.3 ; **2.** వాన, మిణుగురులు పడేటప్పుడయ్యే ధ్వనికి అనుకరణం. శుక. 1.187 ; **3.** రక్తం మొ. నవి వైకి ఉబికేటప్పుడియ్యే ధ్వనికి అనుకరణం.

ఝుల్లను అ.క్రి. (గుండెలో) దిగులు దుఃఖం మొ. భావాల వల్ల 'ఝుల్లు' మని అను. **ఝుల్లుమను** అ.క్రి. ఉలిక్కిపడు. < ఝుల్లు + అను. **ఝుల్లురను** అ.క్రి. ఉలిక్కిపడు. యయా. 5.81.

ఝుళఝళ రూ.చూ. ఝుళంఝుళ. వి. వర్షధారాపాత ధ్వనికి అనుకరణం.

ఝుళఝుళ రూ.చూ. ఝుళంఝుళ. వి. వర్షధారాపాతధ్వనికి అనుకరణం. శుక. 3.251.

ఝుళంఝుళ రూ. ఝుళఝళ, ఝుళఝుళ. వి. **1.** సెలయేరు ప్రవహించటానికి అయ్యేధ్వనికి అనుకరణం. కళా. 4.87 ; **2.** కటక ధ్వనికి అనుకరణం, ఆందెలు మొ. వాటి చప్పుడుకు అనుకరణం. ప్రబంధ. 19.

ఝుళిపించు స.క్రి. జరిపించు, జాడించు, చిమ్ము.

ఝుళుక్కు వి. **1.** చింత మొ. వాటిలో అయ్యే అనుకరణం. పార్వ. 4.147 ; **2.** గుండె అదురుయొక్క అనుకరణం.

ఝుఝ్ వి. పన్నెండండల మధ్య బిగించిన వుల్లలు సాపచేసే గరుకుదారం.

ఝుషఝష రూ. శషభిష. పిణ. **1.** కఠినమైన. ఘటికా. 1.8. సంస్కృతంలో 'శస్ భిస్' అనేవి క్రమంగా ద్వితీయా తృతీయా విభక్తి ప్రత్యయాలు. 'కర్మార్థమా ? కరణార్థమా?' అనే చర్చ ఇటువంటిది. ఇటువంటివి అర్థం లేనట్టివిగానూ కఠినమైనవిగానూ సామాన్యులు భావిస్తారు. **2.** అర్థంలేని.

< సం. శస్‌భిస్ (అర్థవిపరి.).

ఝూటు వి. మల్లవిద్యా సంబంధమైన పద్ధాల్లు విసురుల్లో ఒకటి. హంస. 1.206. మల్లారి. 3.69.

ఝూటుధాఱు వి. మల్లవిద్యా సంబంధమైన పద్ధాల్లు విసురుల్లో ఒకటి. హంస. 1.206.

ఝూడా వి. పూర్తి, మొత్తం.

ప్రా. ఝూడబో, ఝూడావణ్. నిశ్శేషం. శుభ్రం ; హిం. ఉ. ఝూడా. మొత్తం ; మరా. ఝూడా. పూర్తి, మొత్తం.

< మరా. ఝూడా.

ఝూడించినిలుచు చూ. ఝూడించు.

ఝూడించు రూ. చూ. జాడించు. స. క్రి. తప్పులెన్నుతూ తిట్టు.

ఝూడించినిలుచు అ.క్రి. నిక్కబొడుచుకాను. రాజగో. 5.36.

ఝూడీ[1] వి. పొద.

హిం. మరా. ఉ. ఝూడీ. పొద, చిన్నచెట్ల సమూహం. రంగా.చ. 2.141.

< ఉ. ఝూడీ.

ఝూడీ[2] రూ.చూ. ఝూరీ. వి. ఊరగాయలు మొ. నవి నిలవ ఉంచే పాత్ర.

ఝూడ్మాలి వి. దాసి.

హిం. ఝూడూ. చీపురు.

ఝూరి రూ.చూ. ఝూరీ. వి. జాడీ.

ఝూరీ రూ. జాడి, జాడియ, జాడీ, జారీ[1], ఝూడీ[2], ఝూరి. వి. 1. జలపాత్ర. యయా. 1.27; 2. కమండలం; 3. ఊరగాయలు మొదలైనవి నిలవఉంచే ఒకవిధమైన మట్టితో చేసిన పాత్ర.

సం. ఝర్-; ప్రా. ఝుర్; బెం. హిం. సిం. గు. మరా. ఝూరీ. మెడ పొడుగ్గా ఉండే పాత్ర.

క. తు. త. జాడీ. కూజా, ఒక కొలతప్రమాణం; మ. చాడి. కూజా.

< ఉ. ఝూరీ.

ఝూల్ రూ.చూ. జాలు[1]. వి. చేతిమగ్గంమీద డిజైన్లు నెయ్యటానికి నేతపడుగుకు పైన వంతెన మాదిరిగా అడ్డంగా కట్టిన లావుదారాలు

ఝూలు రూ.చూ. జాలు[1]. వి. చేతిమగ్గంమీద డిజైన్లు నెయ్యటానికి, నేతపడుగుకుపైన వంతెనమాదిరిగా అడ్డంగా కట్టిన లావుదారాలు.

ఝూట రూ.చూ. జూటా. వి. అబద్ధం, మోసం.

ఝూటా రూ.చూ. జూటా. వి. కల్ల, బొంకు.

ఝుమ్ము వి. ఈగలు మొ. మూగటానికి అనుకరణం. ఉ.హరి. 2.126.

ఝూళిసేయు(-చేయు) స.క్రి. జాడించిచేయు. బసవ. 4.93 పుట.

ఝొరీ వి. తివాసీమగ్గం కింది దోనె బిగింపుకోసం, పక్కన బెజ్జంలో దూర్చిన కర్ర.

ఝొరు చూ. జోరు. వి. వేగం. హంస. 5.61.

హిం. జోర్. బలం, శక్తి; మరా. జోర్. బలం, శక్తి. ఉ. జోర్. బలం, శక్తి, వేగం; పార. జోర్, జౌర్. హింస, అత్యాచారం, అన్యాయం; అర. జౌర్. జబర్దస్తీ.

< ఉ. జోర్.

ట

ట[1] వి. మూర్ధన్య శ్వాస స్పర్శం, అల్పప్రాణం.

-ట[2] ప్రత్య. ధాతువులకు భావార్థ్యర్థాల్లో వచ్చే ప్రత్యయం. 1. కర్మార్థానికి ఉదాహరణం. భార.ఆరణ్య. 2.196; 2. భావార్థానికి ఉదాహరణం. భార.విరా. 1.226.

ట[3] వి. టంకానికి సంకేతం. ద.హిం.శా.సంపు. 5 శా.సం. 7. క్రీ.శ. 1388.

టకటక వి. 1. చలనం. భాస్క.శ. 96; 2. నడవటం. మొ. వాటి ధ్వనికి అనుకరణం.

టకటకలాడించు న.క్రి. పని చురుకుగా చేయు. < టక టక + -లు + ఆడించు.

టకటంకు రూ.చూ. టకటొంకు. విణ. 1. మాయావిఅయిన. ఆం.భా. 2.286; 2. ధూర్తుడైన. వేంక.ఆం.మాన. 30. వి. 1. మాయ. మోసం; 2. మాయావి, టక్కరి, టాటోటు.

టకటొంకు రూ. టకటంకు. విణ. మాయావియైన. పాండాలీ. 1.21. వి. మాయ. మోసం. సారంగ. 3.205.

టకాటకి క్రి.విణ.ద్రు. వరసగా. ధ్వన్యను.

టకాయించు రూ. టొకాయించు, తకాయించు. న.క్రి. 1. ఎగరగొట్టు; 2. ఎదిరించు; 3. బాధపెట్టు.

హిం. టఁకానా. అపహించు, విసురు.

< హిం. టఁకా(నా) + -ఇంచు[3].

టకార రూ.చూ. టకారి. వి. రంగులు కలిపి నూలుకి అద్దడానికి ఉపయోగించే మట్టిపాత్ర.

టకారము రూ.చూ. టకారి. వి. తట్టవంటి ఇనపపళ్లెం.

టకారి రూ. టకార, టకారము, టకారు. వి. ఇనపగంప, వెడల్పాటి ఇనపపాత్ర.

హిం. తగారీ, తగారి. ఒక రకమైన పాత్ర, గమేలా; మరా. తగారీ.

< హిం. తగార్.

టకారు రూ.చూ. టకారి. వి. ఇనపగంప, ఇనుముతో చేసిన వెడల్పాటి పాత్ర.

టకాలుతెగు అ.క్రి. లావగు.

మరా. ఠకార. సౌందర్యరూపం.

టకీమని అవ్య. వెంటనే, గమ్మున, టక్కున, యోచించకుండా, తటాలున. ధ్వన్యను.

టకీలున క్రి.విణ.ద్రు. వెంటనే, గమ్మున, టక్కున. ధ్వన్యను.

టకుట వి. నవ్వడంలో అయ్యే ధ్వనికి అనుకరణం, హంస. 1.242.

టకూరకుండ రూ. టకోరాకుండ. వి. తాళాచిప్ప ఆకారంలో చేసిన వాద్యం.

టకోరా[1] వి. నగారా. పద్మ. యు. 171.

హిం. టకోర్. నౌబత్తు; ఉ. టకోరా. నౌబత్తు లేదా డోలియొక్క ధ్వని. టకోర్. నగారాధ్వని.

< ఉ. టకోరా.

టకోరా[2] వి. తులసికోటపై అంచున అందంకోసం కట్టిన ఆకుపంటి నిర్మాణం.

టకోరాకుండ రూ.చూ. టకూరకుండ. వి. తాళాచిప్ప ఆకారంలో చేసిన వాద్యం.

టక్క వి. బిల్లకర్ర, కొబ్బరిమట్టలు చితక్కొట్టే సాధనం.

టక్కజభాషలు వి.బ.వ. భాషావిశేషాలు.

టక్కుజవిభాషలు వి.బ.వ. భాషావిశేషాలు (దేవాడి వర్ధని, ఆంధ్రి, ఘూర్జరి, భావని).

టక్కరి చూ. టక్కు.

టక్కరికాఁడు చూ. టక్కు.

టక్కరిపూటతాటలుచేయు చూ. టక్కు.

టక్కరిబాజీ చూ. టక్కు.

టక్కాయమ్మ చూ. టక్కు. వి. దద్దమ్మ.

టక్కియము రూ.చూ. టెక్కియము. వి. ధ్వజం, టెక్కెం. జెండా.

టక్కి[1] రూ. టిక్కి. వి. **1.** ఉడత. మరమగ్గం నాడెను, ఒక సొరుగులోనుంచి మరొక సొరుగులోకి, సెట్టటానికి, సొరుగులోకి వచ్చిన నాడెను నిలపటానికి కింద తోలు ఉంగరం బిగించిన కొయ్యటిళ్ళ; **2.** వడంబంగుండును మోసే దారాన్ని పట్టుకొని ఉండే రేకుబిళ్ళ.

టక్కితాడు వి. ఉడతకు పైన కట్టిన దారం. **టక్కితోలు** వి. ఉడత తోలు, మరమగ్గంలో ఉడతకు కింద వేలాడే తోలుచుట్టు. **టక్కివారు** వి. ఉడత తోలు, మరమగ్గంలో ఉడతకు కింద వేలాడే తోలుచుట్టు.

టక్కి[2] వి. పీఠి వాకిలిదగ్గర గది.

టక్కిగది వి. ఇంటికి పక్కగా ఉన్న చిన్న గది.

టక్కు రూ. టిక్కు[1]. వి. **1.** మోసం, వంచన, మాయ. శుక. 2.437, అచ్చ. రా. సుందర. 47; **2.** అసత్యం. ఆం.భా. 1.119; **3.** బొంకు, టెక్కు, తెక్కు, టీకు.

సం. తక్క-, స్థగ. మోసం; ప్రా. థగ్; పా. తగ-. ధూర్తుడు; కా.నే.హిం.గు. ఠగ్; పం. ఠగ్, ఠగ్గ; మర. ఠక్.

క. టుక్కు. మోసం; తు. టుక్కు; త. తక్కు.

<ప్రా. తగ-. ధూర్తుడు.

టక్కరి రూ.చూ. తక్కరి. విణ. **1.** వంచకుడైన, మాయావియైన, మోసగాడైన. సమీర. 4.22, ఆం.భా. 2.286; **2.** కుజనుడైన, దుర్మార్గుడైన. ఆం.నా.సం.మాన. 11; **3.** వంచకురాలు; **4.** టక్కుబాజి, కూళ, టక్కులాడు

టక్కరికాఁడు వి. **1.** మోసగాడు. అచ్చ.రా. సుందర. 137; **2.** టక్కుబాజి, కూళ, టక్కులాడు, తక్కరి. **టక్కరిపూట తాటలుచేయు** స.క్రి. అబద్ధపు పూటలుపెట్టు. **టక్కరిబాజీ** వి. **1.** దగా; **2.** దగామనిషి. **టక్కుచేయు** స.క్రి. నటించు. **టక్కుటమార** వి. **1.** గజకర్ణ, గోకర్ణ, ఇంద్రజాల, మహేంద్రజాలవిద్యల్ని ఉపదేశించేవాడు; **2.** అష్టగురువుల్లో ఒకరు. **టక్కుటమారముచేయు** స.క్రి. మోసంచేయు. **టక్కుపెట్టు** స.క్రి. కిరికించు, పిక్కుచేయు, మాయచేయు. **టక్కుబాజి** విణ. టక్కరి, దగులుబాజి, మోసగాడు. **టక్కుబాజీతనము** వి. టక్కరితనం. **టక్కు(బెట్టు (-పెట్టు)** అ.క్రి. మాయకలది అగు. వేంక.పంచ. 1.246. **టక్కులాఁడి** రూ. తక్కులాఁడి. వి. **1.** మోసకత్తె; **2.** బెక్కులాడి.

<టక్కు + -లు + -ఆఁడి. **టక్కులాఁడు** రూ. తక్కులాఁడు. వి. టక్కులు చేసేవాడు, దుర్మార్గుడు, టక్కరి. ఆం.నా. సం.మాన. 11. <టక్కు + -లు + -ఆఁడు.

టక్కున అవ్య.ద్రు. టకీమని, వెంటనే, టకీలు. ధ్వన్యను.

టక్కెము రూ.చూ. టెక్కియము. వి. ధ్వజం, టెక్కెం, జెండా.

టక్కోరపువంకాయ వి. బొమ్మబొ.

టక్క్యము రూ.చూ. టెక్కియము. వి. జెండా, టెక్కెం.

టగరి రూ.చూ. టగిరి. వి. సారె, కుండలు చేయడానికి కుమ్మరి ఉపయోగించే చక్రం.

టగిరి రూ. టగరి, టిగర్. వి. కుండలు, పెంకులు మొదలైనవి తయారుచెయ్యడానికి కుమ్మర్లువాడే చక్రం వంటి సాధనం.

టంకవాటు వి. ఒక బంగారు నాణెం, దీనారం.

టంకసాల వి. **1.** నాణాలు ముద్రించే కోటు. హంస 2.231; **2.** శిల్పశాల. ఆం.భా. 2.15; **3.** నాటక నిర్మాణశాల.

సం. టంకశాలా. నాణాలు ముద్రించే కోట.

<సం. టంకశాలా.

టంకసాలవాటు వి. ఒక బంగారు నాణెం. ఆము. 2.85.

టంకారము వి. **1.** వింత; **2.** ప్రసిద్ధి.

సం. టంకార-. ఆశ్చర్యం, ధ్వని, చెడు ప్రసిద్ధి.

<సం. టంకార- (అర్థవిపరి.).

టంకారు వి. కరుగోల, మద్దికర్రు, బండకర్రు, చేలోని చెట్లను వేళ్ళతో పెళ్ళగించే పనిముట్టు.

టంకీచిప్పలు వి.బ.వ. పిల్లలు ఆడుకోడానికి మట్టితో చేసిన అందెలున్న మట్టి చిప్పల వాద్యం.

టంకు[1] చూ. టక్కు. విణ. **1.** ధూర్తుడు. వేంక. ఆం. మాన. 30; **2.** మాయలాడు. ఆం.భా. 2.286; **3.** మాయలాడి. ధర్మ. 9.154; **4.** నాగరీకుడు; **5.** మొండికట్టె; **6.** లావుపాటి వాడు.

టంకుతనము వి. ధూర్తత్వం, మొండితనం, కావరం.

టంకు[2] రూ.చూ. తముకు. వి. దండోరా.

టంగ్ వి. నాలుక.

ఇం. *Tongue* నాలుక, జిహ్వా, వాక్సామర్థ్యం, మాట, (ఒక జాతి మొ. వారి) భాష.

<ఇం. Tongue.

టంగణా రూ.చూ. ఠింగణా. వి. టాంక్విన్ దేశపు గుర్రం, ముట్టినపు గుర్రం.

టంగనా రూ.చూ. ఠింగణా. వి. పొట్టిగుర్రం, టాంక్విన్ దేశపు గుర్రం.

హిం. టాంగన్. పొట్టి గుర్రం.

టంగవారు రూ.చూ. టంగువారు. ని. ఎద్దులకు అలంకారంగా నడుం చుట్టూ వేసే తోలుపట్టీ, దొడ్డువారు.

టంగారు రూ.చూ. టంగువారు. వి. ఎద్దులకు అలంకారంగా నడుం చుట్టూ వేసే తోలుపట్టీ, దొడ్డువారు.

టంగు[1] వి. గుర్రం మీది జీను జారకుండ బిగియడానికి కట్టే పట్టెడ.

హిం.ఉ.మరా.పార. తంగ్. గుర్రాల జీనును బిగించటానికి ఉపయోగించే తోలు పట్టెడ.

<ఉ. తంగ్.

టంగుతెగు అ.క్రి. **1.** శక్తి ఉడుగు; **2.** శ్రమపడు.

టంగులుతెగు అ.క్రి. పనిఅయిపోవు. **టంగువార** రూ.చూ. టంగువారు. వి ఎద్దులకు అలంకారంగా నడుంచుట్టూ వేసే తోలుపట్టీ, దొడ్డువారు. **టంగువారు** రూ. టంగవారు,

టంగారు, టంగువార, టంగువాటు, టంగోరు. వి. 1. గుర్రం మీది జీను జారకుండా బిగియటానికి కట్టే పట్టెడ. రసిక. 1.85; 2. ఎద్దులకు అలంకారంగా నడుంచుట్టూ వేసే తోలుపట్టీ, దొడ్డువారు. టంగువాటు రూ.చూ. టంగువారు. వి. గుర్రం మీది జీను జారకుండా బిగియడానికి కట్టే పట్టెడ.

టంగు[2] వి. తీవాసీ మగ్గంపై దోనె బిగింపు కోసం పక్క జెజ్జంలో దూర్చిన కర్ర.

టంగురస్సి వి. తివాసీ మగ్గంపై దోనె బిగింపు కోసం నేసిన బిగుతాడు. హిం ఉ. రస్సీ. తాడు. <టంగు[2]+ ఉ. రస్సీ.

టంగు[3] రూ.చూ. ఠంగు. వి. గంట మొదలైనవి మోగేటప్పుడు అయ్యే ధ్వనికి అనుకరణం.

టంగుటంగను రూ.చూ. ఠంగుఠంగను. అ.క్రి. గంట మొదలైనవి మోగు. <టంగుటంగు+అను. టంగుటంగు రూ.చూ. ఠంగుఠంగు. వి. గంటల చప్పుడుకు అనుకరణం.

టంగుటింగు రూ.చూ. ఠంగుఠింగు. వి. ఆయుధం మొ. కఠినపదార్థాలు ఒకదానికొకటి తగిలినప్పుడు అయ్యే ధ్వనికి అనుకరణం.

టంగోరు రూ.చూ. టంగువాసు. వి. 1. గుర్రంమీద జీను జారకుండా బిగియటానికి కట్టే పట్టెడ; 2. ఎద్దులకు నడుం చుట్టూ అలంకారంగా చుట్టూ వేసే తోలుపట్టీ.

టంచనగా రూ. ఠంచనగా. క్రి.విణ.ద్రు. 1. వరసగా; 2. సిద్ధంగా; 3. నిష్కర్షగా, నూటిగా, సరిగా.

ఇం. *Attention*. ఏకాగ్రత.

<ఇం. Attention+అగు+-అ[7].

టట్టాకు వి. చెప్ప తట్టాకు. <(చెప్ప) తట్ట+ఆకు.

టట్టువ రూ.చూ. తట్టువ[1]. వి. తక్కువజాతి గుర్రం, తట్టువ.

టంటం వి. వింటి నారి ధ్వనికి అనుకరణం.

టంటంచిప్పలు వి.బ.వ. అందెలున్న మట్టిచిప్పల వాద్యం.

టంటనుడి వి. పసుపుల రొమ్ము మీది నుడి.

టండా రూ.చూ. తండా. వి. లంబాడీల సమూహం.

టన్ను వి. తూకంలో ఒక ప్రమాణం, 1000 కేజీల బరువు.

ఇం. *Ton*. తూకంలో ఒక ప్రమాణం, ఒక పునప కొలత, పెద్ద సంఖ్య, పెద్ద మొత్తం.

<ఇం. Ton.

టపటప వి. వాన మొ. వాటి పతనంతో అయ్యే ధ్వనికి అనుకరణం.

టపటపలాడు అ.క్రి. టపటపమని పేలు. <టపటప+-లు+ఆడు.

టపా చూ. టపాలు. రూ. టప్పా[1]. వి. 1. అంచె; 2. జాబు; 3. సంచి.

టపాకాయ రూ. టపాకీకాయ. వి. ఒకరకం బాణసంచు, పెజీపికాయ, పటాసు.

హిం. టప్పా. దూకు.

<హిం. టప్పా+కాయ.

టపాకీకాయ రూ.చూ. టపాకాయ. వి. పెజీపికాయ, పటాసు.

టపాఖానా రూ. టప్పాఖానా. వి. తపాలాకార్యాలయం.

<మరా. టపాల+ఉ. ఖానా.

టపాయించు స.క్రి. పేర్చు, ఒకదానిపై ఒకటి క్రమంలో నిలుపు.

హిం. టపానా. తాడు మొ. వాటితో కట్టు లేదా బిగించు.

<హిం. టపా(నా)+-ఇంచు[3].

టపాలు రూ. టప్పాలు, తపాలా. వి. 1. అంచె; 2. జాబు. టపా.

మరా. టపాల. పోస్టు;

ఫ్రెం. *Etapi*.

<మరా. టపాల.

టపాస రూ.చూ. పటాసు. వి. టపాకాయ.

టపాసకాయ వి. పటేపికాయ.

టపాసా రూ.చూ. పటాసు. వి. టపాకాయ, టపాకీ, పటాసు

టపాసాలపండుగ వి. దీపావళి.

టపాసు రూ.చూ. పటాసు. వి. టపాకాయ, టపాకీ, పటాసు.

టపేటా వి. ఒకరకం పట్టు.

టపేటానేత వి. ఒకరకం డిజైను నేత.

టప్పటప్ప వి. పేలుడు ధ్వనికి అనుకరణం.

టప్పా[1] రూ.చూ. టపా. వి. జాబు, సంచి, టపాలు.

టప్పా[2] వి. 1. అబద్ధం; 2. నవీన సంగీత పద్ధతులలో ఒక చిన్నపాట.

టప్పాఖానా రూ.చూ. టపాఖానా. వి. తపాలాకచ్చేరి.

టప్పాలు రూ.చూ. టపాలు. వి. 1. గొప్పలు; 2. అంచె, జాబు, టపా.

టమటమ వి. టముకు, టాంటాం, టవాయి, అగాదు, డప్పు కొడుతూ చేసే ప్రకటన.

క. డమ. డోలు శబ్దం; డమడమ్. టాంటాం, ఒకరకమైన డోలు శబ్దం; తు. డమ్మడమ్. డోలుశబ్దం; త. టుమటుమూత్ ఎనల్. డోలుశబ్దానికి అనుకరణం; కో. డమ్ డమ్ ఇన్, డమ్మడమ్. డోలు వాయించి శబ్దం చేయు.

పో.చూ. సం. డమ్. డోలుల్లాగ శబ్దం చేయు.

టమటమాల్‌బండిచిప్పలు వి.బ.వ. అందెలున్న మట్టిచిప్పల వాద్యం.

హిం.ఉ. టమ్‌టమ్. రెండు చక్రాల బండి.

టమాట రూ.చూ. టొమాటో. వి. రామములగపండు, తక్కాళి పండు.

టమాటా రూ.చూ. టొమాటో. వి. రామములగపండు, తక్కాళి పండు.

టముకు రూ.చూ. తముకు. వి. 1. డప్పు; 2. డప్పు కొడ్తూ చేసే ప్రకటన.

టముకువేయు స.క్రి. డప్పు కొడుతూ ప్రకటించు, చాటించు.

టమోట రూ.చూ. టొమాటో. వి. రామములగ, చల్లటి చోట్ల తోటల్లో పెంచే తీగపైరు (Lycopersium esculantum).

టంపటసుడి చూ. తంపట. వి. కొమ్ము మీద ఉండే అనర్థదాయకమైన సుడి.

టంపుతెగు చూ. తెంపు. అ.క్రి. 1. అల్లెతాడు తెగు; 2. జోరుతగ్గు; 3. గర్వంతగ్గు.

టయర్‌కూజా వి. టైరులాగా గుండ్రంగా ఉండి లోపలిభాగం తొర్ర ఉండే కూజా.

ఇం. *Tyre*. టైరు.

<ఇం. Tyre + కూజా.

టయిపు రూ.చూ. టైపు. వి. ఎచ్చు, ముద్ర.

టయిము రూ.చూ. టైము. వి. వేళ, సమయం.

టయిరు రూ.చూ. టైరు. వి. కారు మొ. వాటికి చుట్టూ వేసే రబ్బరు వలయం.

టయిలరు రూ.చూ. టైలరు. వి. కుట్టుపనివాడు, దర్జీ.

టరన్ రూ.చూ. టర్న్. వి. వంతు.

టరికీతువ్వాలు రూ.చూ. తురికి తువ్వాలు. వి. తువ్వాలు, చారపకొలుకులు ఒత్తుగా పైకి తేలేట్టు, గొర్రెపొచ్చు మాదిరిగా నేసిన తువ్వాలు.

టర్న్ రూ. టరన్. వి. వంతు.

ఇం. *Turn*. చక్రగతి గమనం, మార్గం తప్పటం.

<ఇం. Turn.

టర్నింగు వి. మలుపు.

ఇం. *Turning*. ఒక మార్గం ఇంకొక మార్గాన్ని కలిసే చోటు.

<ఇం. Turning.

టర్నిప్స్ వి.బ.వ. ఆవాలు చెట్టు జాతికి చెందిన ద్వివార్షిక వృక్షకాలు.

ఇం. *Turnips*. ఆవాలుచెట్టు జాతికి చెందిన ద్వివార్షిక వృక్షాలు.

<ఇం. Turnips.

టట్టు వి. అపాన వాయు ధ్వనికి అనుకరణం.

టలాయించు రూ. బోలాయించు, తలాయించు. స.క్రి. 1. పని ఎగగొట్టు; 2. మోసగించి ముందుకేగు; 3. ఆపు; 4. ఏదోఒకటి చెప్పి తప్పించుకొను. అ.క్రి. అటూఇటూతిరుగు, ఏదోఒకటి చెప్పి తప్పించుకొను.

హిం.ఉ. టలానా. తొలగించు.

<ఉ. టలా(నా) + -ఇంచు[3].

టవటవ రూ.చూ. తవతవ. వి. 1. అసత్యం. ఆం.భా. 1.119; 2. కల్ల, బొంకు, దబ్బర, టక్కు.

టవర రూ.చూ. తవర. వి. 1. ధూర్తురాలు. ధూర్తుడు; 2. టక్కులాడి, మొండికట్టె.

టవల్ వి. తువాలు.

ఇం. *Towel*. తువాలు.

<ఇం. Towel.

టవలి రూ.చూ. తవలి. వి. బొంకు. వేంక.ఆం.మాన. 66.

టవలిక రూ.చూ. తవళి. వి. 1. బొంకు; 2. టక్కు, దగా.

టవళి రూ.చూ. తవళి. వి. ధూర్తుడు. విణ. ధూర్తత్వం.

టవళికాడు వి. కల్లరి, టక్కులాడు.

టవళిక రూ.చూ. తవళి. వి. కపటం, టక్కు, దగా.

టవాయి వి. టమాటు, టమటమ, టాంటాం.

హిం. టిమాకా. ప్రత్యేకంగా చేసేపని. ఇం. ఛీ. ఇనపపళ్ళెం.

టవుసు రూ. టౌసు. వి. పట్నం.

ఇం. *Town*. పెద్ద నగరమూ, పట్నం.

<ఇం. Town.

టవునాకుండ రూ. టవునాకుంది. వి. పట్నం వంటవానికి వాడే పెట్టెలాంటి.

హిం. తవే. పెట్టె.

టవునాకుండ రూ.చూ. టవునాకుంది. వి. పట్నం వంటవానికి వాడే పెట్టెకుంది.

టస్సా వి. 1. లీటి, అయ్యో; 2. పౌనము, సొంపుకట్టం, డాబు.

హిం. తస్సా. గర్వం, ఆడంబరం, అభిమానాతిశయక హావభావాలు.

టస్సాదించివేయు అ.క్రి. తిప్పివేయు. **టస్సావేయు** అ.క్రి. చాలకాలం మకాంచేయు.

టాక రూ.చూ. టాసా. వి. ఒండి పిసరాలను పణతిలో బిగించటం, ఒడిసాటు.

టాకనా రూ.చూ. కింగుడా. వి. పొట్టిపుల్లరం.

టాకా రూ. టాక. వి. చిల్లరం, టాపీ, టాపు, పిడుపు పుట్టడంతో నడుము పుట్టిన ముడి, కుట్టు.

హిం. ఉ. టాంకా. రెండంటిని కలిపే కీలు, కిట్టు; మరా. టాంకా, టాక.

<మరా. టాసా.

టాకాలుతెగు అ.క్రి. 1. లావగు; 2. బెగిలు.

టాకి రూ.చూ. టాకీ. వి. రంగు నీళ్ళు కాచే పెట్టె వంటి పనిముట్టు.

టాకించు రూ.చూ. తాకించు. అ.క్రి. (కత్తి మొ.) ఒక దానితో ఒకటి తాకించు. స.క్రి. అటుఇటు తిరుగు.

టాకీ[1] వి. 1. బిరిగిన నిత్తడి చేసే చూడిక; 2. ధోబీ, పద్ధతి; 3. బరువు మొ. వాటికి చివరి రాళ్ళకై మధ్య మధ్య వేసే గుండ్రటి ముక్కల చిన్న మేటి.

హిం. టాకీ. చిన్న టాసా.

<హిం. టాంకీ.

టాకీయించు స.క్రి. చేకొట్టు. <టాకీ[1] + -ఇంచు[3].

టాకీ[2] రూ. టాకి. వి. రంగు నీళ్ళు కాచే పెట్టె వంటి పనిముట్టు.

మరా. టాకీ. సీసా తొట్టె.

<మరా. టాకీ.

టాకీ[3] వి. రాతిని చెక్కటానికి, గుంటలు కొట్టటానికి వనికి వచ్చే శంఖాకారపు ఉక్కు పరికరం.

మరా. టాకీ. ఉలి.

టాకీ[4] వి. సినిమా, చలనచిత్రం, ముఖ్యంగా 45 సంవత్సరాలకు పూర్వం మూక చలన చిత్రాలు ఉండేవి. తర్వాత మాటలు కల సినిమాలు వచ్చాయి.

ఇం. *Talkie*. మాటలాడే సినిమా.

<ఇం. Talkie.

టాకీస్ వి. చలన చిత్ర ప్రదర్శనశాల, సినిమాహాలు.

ఇం. *Talkie*. మాటలాడే చలన చిత్రం, Talkies.

<ఇం. Talkies.

టాకు[1] వి. **1.** విటంకం, వసార. వాల్మీ. 3.10, పాంచాలీ. 2.9; **2.** ఓర. శకా. 4.70; **3.** ఉంగరం మొ. జార కుండా బంగారం మొ. **వాటితో** చేసే సన్నని సాదా ఉంగరం; **4.** అంచు; **5.** పండు పండినదీ లేనిదీ చూడటానికి వేసే బెజ్జం.

టాకు[2] వి. క్షణం.

టాకుటీకు రూ.చూ. టీకుటాకు. వి. హడావుడి.

టాంగవ్ రూ.చూ. తింగణా. వి. పొట్టి గుర్రం. రంగా.చ. 3.49.

టాటాలుకోయించు చూ. టాటాలు.

టాంగన్నుట్టము వి. పొట్టి గుర్రం.

టాంగనా రూ.చూ. తింగణా. వి. పొట్టి గుర్రం, టంగనా, టాకనా, టాంక్విన్ దేశపు గుర్రం.

టాటాలు వి.బ.వ. దాబులు, దర్పం, కోతలు.

హిం. ఠాట్, ఠాఠ్. ఆడంబరం, శృంగారం, అలంకరణ.

టాటాలుగుణించు రూ.చూ. టాటాలు గుణియించు. అ.క్రి. కోతలుకోయు. **టాటాలుగుణియించు** రూ. టాటాలు గుణించు, టాటాల్గుణియించు. అ.క్రి. డాబులు పలుకు. వి.ప. 4.28. **టాటాల్గుణియించు** రూ.చూ. టాటాలు గుణియించు. అ.క్రి. డంబాలాడు, దాబులు పలుకు. ప్రబంధ. 748.

టాటాల్గుణియించు చూ. టాటాలు.

టాటు వి. తీవి, హొయలు.

హిం. ఠాట్, ఠాఠ్. ఆడంబరం, అలంకరణ.

<హిం. ఠాట్.

టాటోటు రూ.చూ. తాటోటు. వి. **1.** కపటం, మోసం, సారంగ. 3.205; **2.** తబ్బిబ్బు. కల్ల, డాబు, డాంబికుడు. విణ. **1.** మాయావి, డాంబికుడు. అచ్చ.రా.యు. 24; **2.** కుత్సితుడు, దుర్మార్గుడు. ఆం.నా.గ్రం. మాన. 11.

టాటోటుకత్తె వి. మోసకత్తె, మాయలాడి. **టాటోటు కాడు** రూ. తాటోటుకాడు. వి. మాయావి, మోసగాడు, టక్కరి, టక్కుడాజి. **టాటోటువడు (-పడు)** అ.క్రి. మోసపోవు.

టాణదారు రూ.చూ. ఠాణేదారు. వి. ఠాణాకు అధికారి, సుంకరి.

టాణా రూ. టానా. వి. **1.** చీరకొసకు, కొంగు మధ్య నేసిన ఒక అంగుళం భాగం; **2.** కమ్మి నేతలో అందానికి, పడుగులో దూర్చిన రంగు దారం.

హిం. ఠానా. పక్కా చేయటం.

టాణాకమ్మి వి. రెండేసి పోగులు ఒక్కొక్క రంగువి పెట్టి వరసగా నేసిన కమ్మి.

టాణెదారు రూ.చూ. ఠాణేదారు. వి. స్థానికాధికారి.

టాణేదారు రూ.చూ. ఠాణేదారు. వి. **1.** అధికారి. వేంక. ఆం.దేవ. 14; **2.** సుంకరి.

టాంటాం వి. టముకు, డప్పుకొడుతూ చేసే ప్రకటన, టవాలు, టంకు.

హిం. ఠామ్. సంచలన రీతి.

టాంటాంచేయు స.క్రి. డప్పుకొడుతూ ప్రకటించు.

టానా రూ.చూ. టాణా. వి. **1.** చీరకొసకు, కొంగు మధ్య నేసిన ఒక అంగుళం భాగం; **2.** కమ్మి నేతలో, అందానికి, పడుగులో దూర్చిన రంగు దారం.

టానికోడు రూ.చూ. తానెకోడు. వి. పూనుకర్ర, పావుచెక్కను తొక్కినప్పుడు అచ్చు కర్రను కిందికి లాగే కర్ర.

టానిక్కు వి. బలవర్ధకమైన ఔషధం.

ఇం. *Tonic*. ఉత్తేజకమయిన, ఉద్దీపనం కలిగించే బలవర్ధకమైన, శక్తిదాయకమైన ఔషధం.

<ఇం. Tonic.

టాను రూ.చూ. తాను[3]. వి. నేసిన నారపట్టా.

టాప రూ.చూ. తాప[2]. వి. గొర్రు, గుంటక మొ. వాటి అడ్డ మీద బిగువుకు పరిచిన ఇనపరేకు.

టాపింగునీలి వి. నిండు నలుపుతో రాగి గిన్నె మాదిరి రంగు.

ఇం. *Topping*. ఉన్నతమైన, అధికమైన.

టాపించు రూ.చూ. తాపించు. స.క్రి. పొదుగు.

టాపీ[1] వి. మరమగ్గం సొరుగుకు చివర, నాడె బయటికి పోకుండా ఆపటానికి బిగించిన కొయ్య చెక్క.

టాపీ[2] రూ.చూ. తాపీ[2]. వి. గరుకుగా ఉన్న చోట్లను చదును చేయడానికి వాడే సాధనం.

టాపీరేకు రూ.చూ. తాపీరేకు. వి. తాపీలోని పలచటి లోహ భాగం.

టాపీటు రూ.చూ. టాపేటు. వి. నేతలో డిజైన్లు రావటానికి మరమగ్గంపైన అమర్చే యంత్రం.

టాపీటుచెయ్యి రూ.చూ. టాపేటు చెయ్యి. వి. పేటు దారాలకు ఆధారంగా, డాబీ చట్రంలో అమర్చిన సన్న బద్ద. **టాపీటుదారం** రూ.చూ. టాపేటుదారం. వి. పేటు దారం. నేతలో డిజైన్లు పడటానికి డాబీ అడనుంచి రెండు పాయలుగా విడదీసి అంచు పడుగులోకి వేలాడ దీసిన దారం.

టాపు వి. పైభాగం, పైకప్పు.

ఇం. *Top*. శిఖరం, అగ్రభాగం, ఉన్నతస్థితి.

<ఇం. Top.

టాపూ రూ.చూ. టావు[2]. వి. కాగితం రీములోని ఒక్కొక్క కాగితం.

టాపెట్టు రూ.చూ. టాపేటు. వి. నేతలో డిజైన్లు రావటానికి మరమగ్గంపైన అమర్చే యంత్రం.

టాపేటు రూ. టాపీటు, టాపెట్టు. వి. నేతలో డిజైన్లు రావటానికి మరమగ్గంపైన అమర్చే యంత్రం.

హిం. టాఁ. మాన విశేషం.

టాపేటుచెయ్యి రూ. టాపీటుచెయ్యి. వి. పేటుదారాలకు ఆధారంగా, డాబీచట్రంలో అమర్చిన సన్నబద్ద. **టాపేటు తడక** వి. డాబీకి పైన బిగించిన ఇనప సూచల చట్రం. **టాపేటుదారం** రూ. టాపీటుదారం. వి. పేటుదారం, నేతలో డిజైన్లు పడటానికి, డాబీ అడనుంచి రెండు పాయలుగా విడదీసి అంచు పడుగులోకి వేలాడదీసిన దారం. **టాపేటునేత** వి. డాబీనేత, మగ్గానికి డాబీ అమర్చి, బట్ట అంచున డిజైను పడేట్టు నేసిన నేత. **టాపేటులాక** వి. పేటు

దాదాలకు ఆధారంగా డాబీచట్రంలో అమర్చిన సన్నబద్ద.

టాబ్లట్స్ వి.బ.వ. మందుబిళ్ళలు.

ఇం. *Tablets*. మందుబిళ్ళలు.

<ఇం. Tablets.

టారు వి. భయం, బెరపు.

హిం. ఠార్. మంచు, విపరీతమైన చలి ; టార్నా. తొలగించటం ; మరా. ఠార. నాళాన్ని తెలపటానికి క్రియలకు చేర్చే పదం.

టారుకొను అ.క్రి. బెరచు, గుండెచెదరు.

టారుబేలు రూ.చూ. స్టారుబేలు. వి. అంచులో నక్షత్రం మాదిరిగా నేసిన డిజైను.

టార్చి వి. కరదీపిక, చేతితో పట్టుకొనే వెల్తురునిచ్చే సాధన విశేషం.

ఇం. *Torch*. దివిటి, కాగడా, ఈ ప్రయోజనంకొరకుపయోగించే ఇతర సాధనం.

<ఇం. Torch.

టాలాటోలి విఱ. 1. టక్కరి, సోమరి, మోసగాడు ; 2. చాయలాపాయలా, బులబులగ్గా, చులాగ్గా.

హిం. టాల్ టూల్. వంక.

<హిం. టాల్‌టూల్.

టాలాటోలితనము వి. టక్కరితనము. **టాలాటోలిమాటలు** ఏ.బ.వ. మోసపుమాటలు, అలద్దపు మాటలు.

టావు[1] రూ.చూ. తావు. వి. 1. చోటు, తావు, తావు. బసవ. 5.395 ; 2. ఉపాధి. ద.హిం.శా. సంపు. 6, శా.సం. 781.

టావు[2] రూ. టాపూ. వి. కాగితం రీములో ఒక కాగితం, రీము కాగితంలో 24 వ భాగం.

టాశాకుండ రూ. టాసాకుండ. వి. గుండ్రంగా పన్నెండు అంగుళాల వ్యాసంతో అర్ధ అడుగు లోతుతో అంచు సన్నంగా అడుగున లోడిగా ఉండే మట్టిపాత్ర, చర్మకట్టు వాద్యానికి వాడే పాత్ర.

టాసాకుండ రూ.చూ. టాశాకుండ. వి. గుండ్రంగా పన్నెండు అంగుళాల వ్యాసంతో అర్ధ అడుగు లోతుతో అంచు సన్నంగా అడుగున లోడిగా ఉండే మట్టి పాత్ర, చర్మకట్టు వాద్యానికి వాడే పాత్ర.

టాసాలుబందగు చూ. టస్సా. అ.క్రి. మిక్కిలి భయపడు.

-టి ప్రత్య. కొపవిభక్తికాలైన కొన్ని తెలుగు శబ్దాలకు అంతాగమంగానూ, కొన్నిటికి అంతాదేశంగానూ, కొన్నిటికి అంతాగమాదేశాలుగానూ వచ్చే ప్రత్యయం. ద.హిం.శా. సంపు. 4. శా.సం. 1323, క్రీ.శ. 1115.

టికట్ రూ.చూ. టికెట్టు. వి. రైలు, బస్సు మొ. వాటిలో ప్రయాణం చేయటానికి, సినిమా మొ. వాటిలో ప్రవేశించటానికి ఇచ్చే పత్రం.

టికటంచు రూ.చూ. టికెట్టంచు, వి. రైలు టికెట్టంత వెడల్పున నేసిన అంచు.

టికట్టు రూ.చూ. టికెట్టు. వి. రైలు. బస్సు మొ. వాటిలో ప్రయాణం చేయటానికి, సినిమా మొ. వాటిలో ప్రవేశించటానికి ఇచ్చే పత్రం.

టికము రూ.చూ. తికము. వి. వెన్నెముక కిందిచోటు, ముడ్డి పూస.

టికాణ రూ.చూ. టికాణా. వి. గతి, చోటు, తావు.

టికాణా రూ. టికాణ, తికాణా, తికానా. వి. 1. స్థానం, ఉండే చోటు ; 2. గతి.

హిం. ఠికానా. చోటు, స్థానం ; మరా. ఠికాణా, ఠికాణా. చోటు, స్థానం, వాసస్థానం.

<మరా. ఠికాణా.

టికిటి రూ. టక్టి, టిగిటి, టిట్టి[2], టీటి, తికడీ. తికిటి, తిక్కుడ, తిక్కుడి[1], తిక్కిడి, తెక్కెడి, తిమిటి, తీకటి. వి. ఆంగ్లంలోని 'A' అనే అక్షరం ఆకారంలో ఉండే కొయ్య పరికరం, నేలమట్టం సరిచూడటానికి బేలుదార్లు వాడే పరికరం.

టికెట్టంచు చూ. టికెట్టు.

టికెట్టు రూ. టికట్, టికట్టు, టిక్కట్టు, టిక్కెట్టు. వి. ప్రవేశ పత్రం.

ఇం. *Ticket*. రైలు, బస్సు మొ. వానిమీద ప్రయాణానికి సినిమా మొ. ప్రదేశానికి లేదా ఇతర విధమైన అధికారానికి చెల్లుబడికల ముద్రితమైన లేదా లిఖితమైన చీటి, ప్రవేశ పత్రం.

<ఇం. Ticket.

టికెట్టంచు రూ. టికటంచు. వి. రైలు టికెట్టంత వెడల్పున నేసిన అంచు.

టిక్కట్టు వి. పోటీ, కట్టుబడి సమయంలో దర్వాజాలు మొదలైనవి కదలకుండ నిలపడానికి రెండు కర్రలను పైపైపున బిగించి కట్టి కింద పంగటించి నిలిపిన తాత్కాలికపు ఏర్పాటు.

హిం. టికఠీ. త్రికాష్ఠం, పాడె, ఉరితీయటాని కుపయోగించే సాధనం.

టిక్కట్టు రూ.చూ. టికెట్టు. వి. రైలు, బస్సు మొ. వాటిలో ప్రయాణం చేయటానికి సినిమా మొ. వాటిలో ప్రవేశించటానికి ఇచ్చే పత్రం.

టిక్కబల్ల వి. కొక్కిలబల్ల, వజాసేతకోసం అమర్చిన దొడ్డిలో కన్నాలబల్లలనుంచి కిందకి గుంజిన కుచ్చుతాళ్ళు తగిలించటానికి గాళ్ళు చేసిన చెక్క.

టిక్కి రూ.చూ. టక్కి[1]. వి. ఉడత, మరమగ్గం నాడెను ఒక సొరుగులోనుంచి మరొక సొరుగులోకి నెట్టటానికి సొరుగులోకి వచ్చిన నాడెను నిలపటానికి కింద తోలు ఉంగరం బిగించిన కొయ్యబిళ్ళ.

టిక్కిపేటి రూ.చూ. టిక్కపేటు. అంచులో నేసే ఒక రకం డిజైను. **టిక్కిపేటు** రూ. టిక్కిపేటి. వి. అంచులో నేసే ఒకరకం డిజైను.

టిక్కిడి వి. లంకెపేట, దొంగగొడ్డు పరుగెత్తిపోకుండా మోకాళ్ళకు కొట్టుకొనేట్టు మెడకు వేలాడగట్టిన రెండుకొయ్యల పలక.

హిం. టికఠీ. ఉరితీయడానికి మెడలో వేలాడకట్టే కొయ్య.

టిక్కు[1] రూ.చూ. టక్కు. వి. 1. మోసం, వంచన ; 2. అనత్యం ; 3. యౌవనాదులవల్ల కలిగే గర్వచేష్ట.

టిక్కు[2] వి. గుర్తుకుగాను పెట్టేగీత.

ఇం.*Tick*. గుర్తుకోసం పెట్టేగీత.

<ఇం. Tick.

టిక్కన అవ్య. ప్రు. టకీమని, వెంటనే. ధ్వన్యను.

టిక్కెట్టు రూ.చూ. టికెట్టు. వి. ప్రవేశపత్రం.

టిక్టి రూ.చూ. టికిటి. వి. ఆంగ్లంలోని 'A' అనే అక్షరం ఆకారంలో ఉండే కొయ్య పరికరం, నేల మట్టం సరిచూడ టానికి బేలుదార్లువాడేది.

టిగర్ రూ.చూ. టుగిరి. వి. సారెకుంచలు చేయడానికి కుమ్మరి ఉపయోగించే చక్రం.

టిగిటి రూ.చూ. టికిటి. వి. ఆంగ్లంలోని 'A' అనే అక్షరంలో ఉండే కొయ్యపరికరం.

టింకరు వి. లోహపాత్రల్ని బాగుచేసేవాడు.

ఇం. *Tinker*. (ముఖ్యంగా వీధుల వెంట తిరుగుతూ) లోహపాత్రల్ని బాగుచేసేవాడు.

<ఇం. Tinker.

టింగ రూ.చూ. తింగణా. విణ. పొట్టి, పొట్టివాడు.

టింగణ రూ.చూ. తింగణా. వి. 1. పొట్టిగా లావుగా ఉండేది; 2. బరువులు మోసే ఆవు.

టింగణా రూ.చూ. తింగణా. వి. 1. గుర్రం. సాంబో. 1.50; 2. పొట్టిది, పొట్టివాడు, పొట్టిగుర్రం.

టింగణాసామి రూ. తింగణాసామి. వి. గణపతి, వినాయకుడు, గుజ్జువేల్పు. వేంక. ఆం. 6.

టింగు ఏ. వీణాదుల ధ్వనికి అనుకరణం.

టింగుటింగు వి. వీణాదుల ధ్వనికి అనుకరణం. దశా. 4.119. **టింగునమీటు** న.క్రి. 1. వెండినాణేన్ని గోటితో మీటు; 2. మోగేటట్లుమీటు. **టింగురంగాయనితిరుగు** అ.క్రి. స్వేచ్ఛగా ఉండు, తనకేమి అన్న ధీమాతో తిరుగు. **టింగురంగాయను** అ.క్రి. నాకేమి లోటని దిలాసాపడు.

టింగురు వి. వీణాదుల ధ్వనికి అనుకరణం. ప్రబంధ. 78.

టింగెన్ రూ.చూ. టింగెన. వి. ఒకరకం చెట్టు (Phyllanthus chorizandra).

టింగెన రూ. టింగెన్. వి. ఒకరకం చెట్టు (Phyllanthus chorizandra).

టించరు వి. ఔషధంగా ఉపయోగించే ద్రావణం.

ఇం. *Tincture*. ఒక వస్తువుయొక్క (సాధారణంగా సస్య పదార్థపు) సారాన్ని మద్యసారంతో కలిపి ఔషధంగా ఉపయోగించే ద్రావణం.

<ఇం. Tincture.

టిటీ వి. పోటీ, కట్టుబడి సమయంలో దర్వాజాలు మొదలైనవి కదలకుండా నిలపడానికి రెండుకర్రలను పైపైన కట్టి కింద పంగటించి నిలిపిన తాత్కాలికపు ఏర్పాటు.

టిట్టి[1] రూ.చూ. టిట్టి. వి. 1. మోసేజంతువు; 2. ఎడమ పక్కకు తిరగటానికి బెలపలి ఎద్దును తోలేటప్పుడు ఉపయోగించే మాట; 3. బెలపలి ఎద్దు.

టిట్టిపప్ప రూ.చూ. టిట్టిపప్ప. వి. బెలపల దాపల ఎద్దు.

టిట్టి[2] రూ.చూ. టికిటి. వి. ఆంగ్లంలోని 'A' అనే అక్షరం ఆకారంలో ఉండే కొయ్యపరికరం, నేలమట్టం సరిచూడ టానికి బేలుదార్లు వాడే పనిముట్టు.

టిన్ను వి. డబ్బా.

ఇం. *Tin*. తగరం, తగరపు లోహం, పాత్ర.

<ఇం. Tin.

టిన్నురేకు రూ. టిన్రేకు, టీనురేకు, తిన్నీ తిన్రేకు, టీను రేకు, రేకు, తీన్రేకు. వి. తగరపురేకు.

టిన్రేకు రూ.చూ. టిన్నురేకు. వి. తగరంరేకు.

టిఫను రూ.చూ. టిఫిను. వి. అల్పాహారం.

టిఫిను రూ. టిఫను. వి అల్పాహారం.

ఇం. *Tiffin*. అల్పాహారం.

<ఇం. Tiffin.

-టిమి ప్రత్య. భావార్థక ప్రత్యయం.

టియా(వి. తలుపులు గాలికి పడకుండా దర్వాజాపై కమ్మికి బిగించిన కొయ్యముక్క.

టిట్టి రూ. టిట్టి[1]. వి. 1. మోసేజంతువు; 2. ఎడమపక్కకు తిరగటానికి బెలపలి ఎద్దును తోలేటప్పుడు ఉపయోగించే మాట; 3. దున్నే ఎడ్లలో బెలపలిది. ధ్వన్యను.

టిట్టిపప్ప రూ. టిట్టిపప్ప. వి. బెలపల దాపలఎద్దు.

టిల్ల[1] రూ.చూ. డిల్లము. వి. మలంతొక్కిన వాళ్ళని ఆటలో ఓడిన వాళ్ళని ముట్టకూడదని చూపుడు వేలుపై మధ్య వేలుంచి నిషేధించడం.

టిల్ల[2] రూ. టిళ్ళ[2]. వి. ఒకరకం చెట్టు.

టిల్లడొంక వి. ఒకరకం చెట్టు.

టిళ్ళ[1] రూ.చూ. డిల్లము. వి. మలంతొక్కిన వాళ్ళని ఆటలో ఓడిన వాళ్ళని ముట్టకూడదని చూపుడు వేలిమీద మధ్య వేలుపెట్టి నిషేధించడం.

టిళ్ళ[2] రూ.చూ. టిల్ల[2]. వి. ఒకరకం చెట్టు.

టీ వి. తేనీరు.

ఇం. *Tea*. తేయాకుమొక్క, తేనీరు, సాయంకాలం తేనీరుతో పాటు తీసుకొనే అల్పాహారం.

<ఇం. Tea.

టీపాయి వి. టీ తాగేటప్పుడు కప్పులు పెట్టుకొనే చిన్నబల్ల.

ఇం. *Teapoy*. టీ తాగేటప్పుడు కప్పులు పెట్టుకొనే చిన్నబల్ల.

<ఇం. Teapoy.

టీక[1] వి. మల్లయుద్ధంలోని పద్ధాలుగు శస్త్రాల వినురుల్లో ఒకటి. ప్రబంధ. 78.

హిం. ఉ. లోక్. పక్కా, స్థిరమైన, సరయిన,

టీక[2] రూ. టీకా. వి. 1. బొట్టు, తిలకం; 2. వేక్సినేషను; 3. ఒకజాతి పందెపు కోడి; 4. పతకం.

బెం. ఒ. టికా; సిం. టికో; గు. టీకో, టికో; హిం. టీకా. బొట్టు, గుర్తు, వేక్సినేషన్, ఆడవాళ్ళు నుదుటను ధరించే ఆభరణం; మరా. టీకా, టిక్కా, బొట్టు.

<హిం. టీకా.

టీకరాయి వి. మెరుగురాయి, కుండఆరిన తర్వాత నున్నగా మెరుపుదావడానికి రుద్దేరాయి.

టీకరేయు స.క్రి. టీకరాయితో కుండకు నునుపు, మెరుపు

వచ్చేటట్లు రుద్దు.

టీకము వి. ఒరగల్లు, గీటురాయి. చంద్రాంగ. 4.17.

టీకా రూ.చూ. టీక[2]. వి. 1. ఒకరకం పతకం; 2. స్పోటకం పొడిపించటం. వేక్సినేషన్.

టీకిటికీ వి. ఏంది నగంలో మాత్రమే అడ్డంగా ఇనప చువ్వలుండి, పైనగం అడ్డబెండుతో విభజింపబడి చువ్వలు లేకుండా ఉన్న కిటికీ. వ్యు. ఆంగ్లంలో 'T' ఆకారంలో ఉండె కిటికీ.

< ఇం. T + హిం. కిట్‌కీ.

టీకు[1] వి. నడవడంలో నిక్కు, విలాసం, టెక్కు, టావి. ఆం.భా. 1.139.

హిం.మరా. ఠీక్. సరియైన.

టీకుటాకు రూ. టాకుటీకు. వి. హడావుడి.

టీకు[2] రూ.చూ. టేకు. వి. 1. కలపనిచ్చే ఒకరకం చెట్టు, టేకుచెట్టు; 2. టేకుకలప.

టీచరమ్మ చూ. టీచరు.

టీచరు వి. అధ్యాపకుడు, ఉపాధ్యాయుడు.

ఇం. *Teacher*. అధ్యాపకుడు.

< ఇం. Teacher.

టీచరమ్మ వి. అధ్యాపకురాలు, ఉపాధ్యాయిని. ఇం. *Teacher*. అధ్యాపకురాలు. < ఇం. టీచరు + అమ్మ.

టీచింగు వి. బోధన, పాఠం చెప్పటం.

ఇం. *Teaching*. అధ్యాపనం, ఉపదేశం.

< ఇం. Teaching.

టీటి రూ.చూ. టికిటి. వి. మూలగొయ్య, మూలమట్టం, ఆంగ్లంలోని 'A' అనే అక్షరం ఆకారంలో ఉండే కొయ్యపరికరం, నేలమట్టం సరిచూడటానికి బేలుదార్లు వాడే సాధనం.

టీటిలెవలు వి. ఆంగ్లంలోని 'A' అనే అక్షరంఆకారంలో ఉండే కొయ్యపరికరం, నేలమట్టం సరిచూడటానికి బేలుదార్లువాడే సాధనం.

టీను వి. రెండు పొడుగాటి బొంగుల్ని కల్పుతూ మధ్యలో రేకును బిగించి మోతకు పనికివచ్చేటట్లు చేసిన సాధనం.

హిం. టీన్. టిన్ను, డబ్బా.

ఇం. *Tin*. తగరం, పాత్ర.

< హిం. టీన్.

టీనురేకు రూ.చూ. టిన్నురేకు. వి. తగరపురేకు.

టీపనుబుక్కు వి. అప్పటికప్పుడు రాసుకొనే పుస్తకం.

హిం. టీపన్. టిప్పణి.

ఇం. *Book*. పుస్తకం.

< హిం. టీపన్ + ఇం. Book.

టీపు వి. 1. మంచి నడవడికి పూటుగా కట్టిన ధనం, హామీ, ధరావత్తుగా ఇచ్చిన సొమ్ము. రంగా.చ. 2.75; 2. శిరోభూషణం.

హిం. టీప్. దస్తావేజు, జ్ఞాపకార్థం రాసి ఉంచుకోవటం; ఉ. టీప్. శిరోభూషణం, శ్రేష్ఠమైన.

< ఉ. టీప్.

టీవి రూ.చూ. తీవి. వి. 1. విలాసం. అచ్చ.రా.సుందర. 13; 2. టెక్కు, తెక్కు, నీటు, నిక్కు.

-టు ప్రత్య. కొన్ని ధాతువులకి వచ్చే కృత్ప్రత్యయం.

టుకిణి రూ.చూ. టుకినీ. వి కొలతబిళ్ళ.

టుకినీ రూ. టుకిణి, టుక్నీ. వి. కొలతబిళ్ళ.

హిం. టుక్‌డా, టుక్‌ది. టుక్కా; మరా. టుక.

టుక్కా వి. బేలుపుచ్చేమూట.

హిం. టుకా. టుక్కా, రొట్టెలో నాలుగోభాగం.

టుక్నీ రూ.చూ. టుకినీ. వి. కొలతబిళ్ళ.

టుంగిరి 1. విణ. కొంటెవాడు; 2. ఆగమిష్టుడు, పనికిమాలినవాడు.

టుబాకో రూ.చూ. టొబాకో. వి. పొగాకు.

టుమికి రూ.చూ. టూకి[1]. వి. టూకీ, క్లుప్తం, సంగ్రహం.

టుమిరి రూ.చూ. ట్రుమ్రీ. వి. ఒక హిందూస్థానీ సంగీత రచన.

ట్రుమ్రీ రూ. టుమిరి. వి. ఒక హిందూస్థానీ సంగీత రచన.

హిం. ట్రుమ్రీ. ఒక రకమైన సంగీత రచన.

< హిం. ట్రుమ్రీ.

టువాలు రూ.చూ. తువ్వాలు. వి. పాగ, తలకు చుట్టుకోటానికి నేసిన బట్ట.

టువిల్‌పేటు ని. నేతలో వచ్చే ఒకరకం డిజైను.

టూకి[1] రూ. టుమికి, టూకీ. వి. సంగ్రహం, సారం, టూకీ.

హిం. టూకా. ముక్క.

టూకించు స.క్రి. సంగ్రహించు, తగ్గించు, తక్కువలో తేల్చు. < టూకి[1] + -ఇంచు[3].

టూకి[2] వి. చెమ్మగా ఉండే కొండలోయల్లో రమారమి 30–40 అడుగుల ఎత్తు పెరిగే ఒక చెట్టు.

టూకీ రూ.చూ. టూకి[1]. వి. సంగ్రహం, ఉబుసంకం.

టూకీచేయు స.క్రి. సంగ్రహించు, టూకించు.

టూగుగుండు రూ.చూ. తూగుగుండు. వి. లాపీపనివాళ్ళు గోడలమట్టం సరిచూడటానికి వాడే పరికరం.

టూగ్గుండు రూ.చూ. టూగుగుండు. వి. లాపీపనివాళ్ళు గోడల మట్టం సరిచూడటానికి వాడే పరికరం,

టూపు వి. పట్టుదారం చుట్టే డబ్బా.

టూరిస్టు రూ. టూరిస్టు. వి. యాత్రికుడు, లేదా యాత్రిక. విణ. యాత్రా సంబంధమైన.

ఇం. *Tourist*. యాత్రికుడు లేదా యాత్రిక.

< ఇం. Tourist.

టూరిస్టు రూ.చూ. టూరిస్టు. వి. యాత్రికుడు లేదా యాత్రిక.

టెకీ వి. కూర్చారపోసే మనిషి నిలబడటానికి కట్టే మూడుకాళ్ళ పీట.

హిం. టెక్‌నా. సాయం తీసుకోటం; మరా. టేక(టేఁ).

ఆధారంపై ఉండటం; టెకూ. ఆధారం.

< మరా. టేకూ.

టెక్క[1] రూ.చూ. టెక్కియము. వి. జెండా, టెక్కెం.

టెక్క[2] రూ.చూ. టెక్కె[2]. వి. దిండు.

టెక్కెము రూ.చూ. టెక్కియము. వి. జెండా.

టెక్కి[1] చూ. టెక్కియము. వి. 1. ఒకరకం కుర్చీయ. ఆము. 6.6; 2. చిన్న చోపి; 3. జెండా.

టెక్కి[2] రూ.చూ. టెక్కె[2]. వి. ఆనుకుకట్ట, ఒరుగుడుగద్దె, అరు

గుకి ఒకవైపు ఆనుకోడానికి వసతిగా కట్టిన వంపుగాఉండే భాగం.

టెక్కియము రూ. టుక్కియము, టక్కెము, టక్కము, టెక్క[1], టెక్కము, టెక్కు[2], టెక్కె[1], టెక్కెము, టెక్యము, డెక్కి. వి. జెండా. ధ్వజం.కాశీ. 6.145.

క. తక్కె, టెక్కె, టెక్కియ, టేక్కె. జెండా, ధ్వజం; త. టుక్కియమ్, టుక్కియమ్, ఇటుక్కియమ్. జెండా, రథంమీద ఎగరవేసే ధ్వజం.

టెక్కిలి వి. టొమాటో.

క. తక్కాళి. టొమాటో; త. తక్కాళి. టొమాటో; మ. తక్కాళి. బ్రాజిల్ కొందల్లోని ఒకరకం చిన్న కాయ.

టెక్కు[1] చూ. తేకువ. రూ. టెక్కువ. వి. **1.** విలాసం, అందం, చక్కదనం. బసవ. 5.589; **2.** యౌవన సౌందర్యాదుల వల్ల కలిగిన గర్వం. కావ్యా. చూ. 6.16; **3.** విదం. కళా. 6.224; **4.** చక్కదనం. విజయ. 1.70: **5.** మల్ల విద్యా విశేషం; **6.** బెట్టుసరి.

హిం. టేక్. హఠం, పట్టుదల.

టెక్కులకత్తె వి. **1.** టెక్కులుకల స్త్రీ. విలాసవతి. ఉ. హరిశ్చ. 4.117; **2.** సీటుకత్తె. **టెక్కులాఁడి** వి. **1.** టెక్కులకత్తె. కువ.చ. 2.79; **2.** సీటుకత్తె; **3.** విలాసవతి. < టెక్కు[1] + -లు + -ఱఁడి. **టెక్కులాఁడు** విణ. టెక్కులుగలవాడైన. వి. సీటుకాడు, అందగాడు. < టెక్కు + -లు + -ఱఁడు. **టెక్కులుపోవు** స.క్రి. డాబు చేయు, డంబాలకు పోవు.

టెక్కు[2] రూ.చూ. టెక్కియము. వి. టెక్కెం, ధ్వజం. చంద్రాంగ. 5.125.

టెక్కువ రూ.చూ. టెక్కు[1]. వి. **1.** విలాసం. కళా. 8.234, బహుళా. 3.60; **2.** టెక్కు, సీటు, నిక్కు.

టెక్కె[1] రూ.చూ. టెక్కియము. వి. జండా.

టెక్కె[2] రూ. టెక్క[2], టెక్కి[2]. వి. తలగడ, దిండు, ఉపధానం.

టెక్కెపుగాము చూ. టెక్కెము.

టెక్కెము రూ.చూ. టెక్కియము. వి. జెండా, ధ్వజం. ఆం.భా. 2.221.

టెక్కెపుగాము వి. కేతుగ్రహం. **టెక్కెమెగుర(గొట్టు** స.క్రి. చంపు, గెలుచు. < టెక్కెము + ఎగురు + -అ[7] + కొట్టు[1].

టెక్కెమెగుర(గొట్టు చూ. టెక్కెము.

టెక్నాలజి వి. సాంకేతిక కళలకు సంబంధించిన శాస్త్రం.

ఇం. *Technology*. సాంకేతిక శాస్త్రం.

< ఇం. Technology.

టెక్నికల్ఎడ్యుకేషన్ వి. సాంకేతిక విద్య.

ఇం. *Technical education*. సాంకేతిక విద్య.

< ఇం. Technical education.

టెక్నిషియన్ వి. సాంకేతిక నిపుణుడు.

ఇం. *Technician*. సాంకేతిక నిపుణుడు.

< ఇం. Technician.

టెక్యము రూ.చూ. టెక్కియము. వి. ధ్వజం, జెండా. సాంబ. స్థా. 62.

టెక్సీ వి. ఆదుబాటయిన చాపిన పడుగు కిందికి దిగబడకుండా డోడ్డెలకు ఎత్తుపెట్టే కొయ్యపనిముట్టు.

ఇం. *Taxi*. టాక్సీమోటరుకు సంక్షిప్తరూపం.

టెక్స్ట్ వి. మూలగ్రంథం.

ఇం. *Text*. గ్రంథకర్త రచించిన మూలపాఠం, మూలం.

< ఇం. Text.

టెక్స్టైలు వి. నేసినవస్త్రం.

ఇం. *Textile*. నేతకు సంబంధించిన.

< ఇం. Textile.

టెంక చూ. టెంకి. వి. మామిడికాయ, తాటికాయ, మొ. వాటి విత్తనం.

టెంకపొదుగు వి. పెదల్పుగా గిన్నె మాదిరిగా ఉండే పొదుగు.

టెంకణము[1] రూ. టెంకనము, డెంకణము. వి. నమస్కారం. కార్తీక. 2.20.

టెంకణము[2] రూ.చూ తెంకణము. వి. దక్షిణదేశం.

టెంకనము రూ.చూ. టెంకణము[1]. వి. **1.** నమస్కారం, మొక్కు. ప్రబంధ. 880; **2.** టెంకణదేశం.

టెంకము రూ. టొంక. వి. **1.** బంగారం, ఇత్తడి మొ. లోహాల్ని అతకటానికి ఉపయోగించే లోహం, వెలిగారం; **2.** నాణెం, నిష్కం, పదహారు దబ్బుల బంగారు నాణెం. పి.శకు. 1.25; **3.** ఒక తూకపు కొలత.

సం. టుంక-. నాణెం, కత్తి, గడ్డపార.

< సం. టంక-.

టెంకాయ చూ. తెంకాయ. వి. కొబ్బరికాయ. దశకు. 6.86, దశా. 5.81.

క. తెంగు. కొబ్బరిచెట్టు; తెంగాయ్. కొబ్బరి; తు. తెంగు. కొబ్బరిచెట్టు; త. తెంకు, తెంకమ్, తెణి. తెట్టై. కొబ్బరిచెట్టు; తెంకాయ్. కొబ్బరికాయ; మ. తెన్ను. కొబ్బరిచెట్టు; తెన్నిన్‌కాయి. కొబ్బరికాయ; తెన్న, తేన్నా. కొబ్బరికాయ; కో. తెన్‌కాయ్. కొబ్బరికాయ, గరిటలా ఉపయోగించే కొబ్బరిచిప్ప; తొ. తొగొయ్. కొబ్బరికాయ; తొగొన్. కొబ్బరితాడు; తెగొయ్. గరిటలా ఉపయోగించే కొబ్బరిచిప్ప.

టెంకాయచెట్టు వి. నారికేళం, కొబ్బరిచెట్టు. ఆం.భా. 2.78. **టెంకాయవగులగొట్టినట్లు** అవ్య. నూటిగా, నిర్మొగమాటంగా, కుండపగులగొట్టినట్లు, కట్టివిరిచి పొయ్యిలో పెట్టినట్లు. **టెంకాయపాలు** వి. **1.** నారికేళంనీరు (కొబ్బరినీరు). సానందో. 1.18; **2.** కొబ్బరికాయలో గుంజు నలగకొట్టి తీసినరసం, కొబ్బరిపాలు. **టెంకాయపిచ్చికొండయను** అ.క్రి. భయభ్రాంతుడగు. **టెంకాయపీచు** వి. కొబ్బరిపీచు. **టెంకాయపురి** వి. కొబ్బరిపీచుతో తయారైన నార. **టెంకాయబురుసు** వి. కొబ్బరిమట్టను ఒకవైపు నలగగొట్టి తయారుచేసిన కుంచె. **టెంకాయబొచ్చె** వి. దాటిపై బద్దల్ని బిగించి వాటిమధ్య బోర్లించి కట్టిన చిప్ప. **టెంకాయల పండుగ** వి. వినాయకచవితి. వ్యు. కొబ్బరికాయలు పగలగొట్టే పండుగ. **టెంకాయలొట్టి** వి. చెంబులాగుండే మట్టిపాత్ర. **టెంకాయోర్చి** వి. మధ్యభాగం గుమ్మటంలాగుండి,

పైచిపర మొనదేలి ఉండే ఆర్చి. < టెంకాయ + ఆర్చి.

టెంకాయికోపార్చి వి. మధ్యభాగం గుమ్మటంలాగుండి, పైచివర మొనదేలి ఉండే ఆర్చి.

టెంకాయోర్చి చూ. టెంకాయ.

టెంకాయికోపార్చి చూ. టెంకాయ.

టెంకి రూ. టెంకియ, టెంకె, తెంకి. వి. **1.** స్థానం. ఉనికిపట్టు, భార. మౌ. 82, ఆం.భా. 2.13; **2.** గృహం. హర. 2.64, వేమన. 3.247; **3.** జలాశయం. గౌ. హరి. పూ. 1657, మను. 4.37; **4.** తాటాకులకు బెజ్జం వేసే సాధనం, కంటాణి; **5.** తలకుట్టుబద్ద; **6.** చిప్ప, కొబ్బరి పెంకు.

క. తెంక, తెంకు. దక్షిణం.

టెంకిపట్టు యా.చూ. తెంకిపట్టు. వి. **1.** ఉనికిపట్టు, స్థానం. ముకుంద. 2.20, అష్టమ. క. 1.11 పు. 252; **2.** ఇల్లు.

టెంకిపుల్ల వి. నేత నేసేటప్పుడు, అచ్చుకర్రలు నులువుగా లేవటానికి, మగ్గంమీద దారంతో అడ్డంగా వేలాడదీసిన కొయ్యపుల్ల. **టెంకిపెట్టుకొను** రూ.చూ. టెంకివెట్టుకొను. స.క్రి. ఉనికి పట్టుకావించుకొను. **టెంకివెట్టుకొను(-పెట్టుకొను)** రూ. టెంకిపెట్టుకొను. అ.క్రి. నివసించు, ఉండు. కాళ. 3.46.

టెంకియ రూ.చూ. టెంకి. వి. మాదిగవాడు బెజ్జంవేసే నూది, ఆరె.

టెంకిన వి. పొద్దుపొడుపు వువ్వు జాతికి చెందిన మొక్క.

టెంకె రూ.చూ. టెంకి. వి. **1.** మాదిగవాడు బెజ్జంవేసే నూది, ఆరె; **2.** సాలీలు గంజిపోసి పెట్టుకోవడానికి మూకుడులాగ చేసిన మట్టిపాత్ర; **3.** పణతకూ ఆరుకూ మధ్యనున్న పంపలోపలివైపు; **4.** బంధరాతి నుంచి పలకలని పొరల్ని చీల్చడానికి గుర్తుగా గీసిన గీతకు బయటవైపున నియమితాకారం లేని ఖండ భాగం, ఇనపగంప, ఇనుముతో చేసిన వెడల్పాటి పాత్ర.

టెండర్ వి. ఒక వస్తువును సరఫరా చేయడానికి తేదా పని చేయడానికి ఇచ్చే దరఖాస్తు.

ఇం. *Tender*. (సేవ, రాజీనామా మొ. వాటిని) సమర్పించు, ఇచ్చు, (డబ్బు మొ. వాటిని) పణంగా ఇచ్చు, ఒక వస్తువును సరఫరా చేయడానికి ఒప్పుకొని దరఖాస్తు ఇచ్చు.

< ఇం. Tender.

టెండరునోటిసు వి. వస్తువు సరఫరా చేయడానికి ఒప్పుకొనే దరఖాస్తుల కొరకు చేసే ప్రకటన. ఇం. *Tender Notice*. వస్తువు సరఫరా చేయడానికి ఒప్పుకొనే దరఖాస్తులకు హెచ్చరిక. < ఇం. Tender Notice.

టెండరుఫారము వి. టెండరు దరఖాస్తు ఫారం. ఇం. *Tender form*. ఒక వస్తువును సరఫరా చేయడానికి ఒప్పుకోవడానికి దరఖాస్తు చేసే ఫారం. < ఇం. Tender form.

టెన్నిసు వి. చుట్టూ ఆవరణ చేసి గట్టిపరచిన నేల ఉన్న క్రీడారంగంలో మధ్య అడ్డంగా కట్టిన వల మీదుగా రాకెట్లులతో బంతిని కొడుతూ ఇద్దరు, ముగ్గురు లేదా నలుగురు ఆడే ఒకరకం బంతి ఆట, టెన్నిను ఆట.

ఇం. *Tennis*. ఒకరకపు బంతి ఆట.

< ఇం. Tennis.

టెబిల్‌రుమాలు వి. ఒకరకం తలపాగ.

ఇం. *Table*. బల్ల.

హిం.ఉ రూమాల్. చిన్న వస్త్రం.

< ఇం. Table + ఉ. రూమాల్.

టెలిగ్రాఫు వి. తంతి ద్వారా వార్తల్ని, సంకేతాల్ని దూరస్థలాలకు ప్రసారం చేసే సాధనం.

ఇం. *Telegraph*. తంతిద్వారా వార్తల్ని, సంకేతాల్ని దూరస్థలాలకు ప్రసారం చేసే సాధనం.

< ఇం. Telegraph.

టెలిగ్రామ్ వి. తంతివార్త.

ఇం. *Telegram*. తంతి ద్వారా పంపే వర్తమానం, తంతివార్త.

< ఇం. Telegram.

టెలిఫోనంచు చూ. టెలిఫోను.

టెలిఫోను వి. దూరశ్రవణ యంత్రం.

ఇం. *Telephone*. దూరశ్రవణ యంత్రం.

< ఇం. Telephone.

టెలిఫోనంచు వి. టెలిఫోను మాదిరి డిజైనుచేసిన అంచు. < ఇం. Telephone + -అంచు[2]. **టెలిఫోనుఎక్సేంజి** వి. దూరశ్రవణ యంత్రవ్యవస్థ. ఇం. *Telephone exchange*. దూరశ్రవణ యంత్రాలద్వారా దూర భాషణ శ్రవణ సౌకర్యాన్ని కలిగించే వ్యవస్థ. < ఇం. Telephone exchange.

టెలివిజన్ వి. దూరదర్శిని.

ఇం. *Television*. దూరదర్శిని.

< ఇం. Television.

టెలిస్కోపు వి. దూరదర్శిని.

ఇం. *Telescope*. దూరంగా ఉన్న వస్తువుల్ని దగ్గరగాను, పెద్దదిగాను కనబడేటట్లు చేసే పరికరం, దూరదర్శిని, దుర్భిణి.

< ఇం. Telescope.

టెస్టర్ వి. విద్యుత్ ప్రసారాన్ని పరీక్షించే సాధనం.

ఇం. *Tester*. విద్యుత్ ప్రసారాన్ని పరీక్షించే సాధనం,

< ఇం. Tester.

టెస్టిమోనియల్ వి. యోగ్యతా పత్రం.

ఇం. *Testimonial*. (ఒకని శీలం, నడవడి, యోగ్యత, ఉద్యోగార్హతలు మొ. వాటిని గూర్చిన) ప్రమాణ పత్రం, యోగ్యతా పత్రం.

< ఇం. Testimonial.

టెస్టు వి. పరీక్ష.

ఇం. *Test*. సూక్ష్మ పరీక్ష, శోధన,

< ఇం. Test.

టేకా వి. దిండుపై ఆనుకోటం.

హిం. టేకా. ఆధారం, కుర్చుండే చోటు; మరా. టేకూ. ఆధారం.

<ఫిం. టేకా.

టేకి రూ.చూ. టేంకు. వి. గోదావరి అడవుల్లో పెరిగే పెద్ద ఆకులుకల కలపగా ఉపయోగపడే ఒకరకం చెట్టు.

టేకు రూ.చూ. టేంకు. వి. గోదావరి అడవుల్లో పెరిగే పెద్ద ఆకులుకల కలపగా ఉపయోగపడే ఒకరకం చెట్టు.

టేకుటాకు వి. టేకిచెట్టు ఆకు. <టేకు + ఆకు. **టేకుముక్క** వి. రంగు అద్దిన నూలు లడీలు పిండటానికి తగిలించే కొయ్య చెక్క. **టేకునన్నం** వి. ఒకరకం వడ్లు.

ట్రైంకరు వి. ద్రవపదార్థాల్ని తీసుకువెళ్ళే తొట్టి కలిగిన మోటారు వాహనం.

ఇం. *Tanker*. ద్రవపదార్థాల్ని తీసుకువెళ్ళే తొట్టి కలిగిన మోటారు వాహనం.

<ఇం. Tanker.

టేంకి రూ.చూ. టేంకు. వి. నీళ్ళు పోసుకొనే తొట్టి.

టేంకు రూ. టేంకి. వి. 1. చెరువు; 2. తుపాకులు అమర్చిన యుద్ధవాహనం.

ఇం. *Tank*. ద్రవం, వాయువు మొ. వాటిని నిలవ చేసే పెద్ద తొట్టి, రైలు ఇంజనుకు సంబంధించిన నీళ్ళకాగు, చెరువు, తటాకం, కొలను, తుపాకులు అమర్చిన యుద్ధ వాహనం.

<ఇం. Tank.

టేంకి రూ. డేంకి. వి. మత్స్య విశేషం, పొడుగుతోకగల ఒక జాతి చేప.

టేంకిచేపతోలు వి. కుంచె చెంపలు కుట్టే తోలు.

టేంకు రూ. టేకు[2], టేకి, టేకు, టేంకు. వి. టేకు, క్రకచపత్రం, గోదావరి అడవుల్లో పెరిగే ఒక చెట్టు (దీని కలప అనేక విధాలుగా ఉపయోగపడ్తుంది). హంస. 4.11, భక. 2.546 (Tectona grandis).

క. తేగు, తేగ, తేంగు; త. తేక్కు. టేకుచెట్టు; మ. తేకు; గోం. తేకనజా, టేకా; పర్జి. తేకనేరి. టేకుచెట్టు; కొలా. టెక్. టేకుకలప.

టేంకుదీవి వి. శాక ద్వీపం.

టేపన్ వి. గోడ కట్టేటప్పుడు మునుముందు పెంచుకోడానికి ఆనవాలుగా ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు పేర్చిన పెచ్చురాయి.

టేపిటిక చూ. టేపు.

టేపు వి. 1. గాడా; 2. లాడు; 3. కొలతల్ని గుర్తించిన రేపు లేక సుద్దచుట్ట; 4. రంగుజమిలి పోగులు పెట్టి నేసిన చిగురంచు.

టేపిటిక వి. సర్కారు ప్రమాణాల ప్రకారం సరైన కొలతల్లో ఉన్న పెద్ద ఇటుక. <ఇం. Tape + ఇటిక. **టేపుకూజా** వి. పంపుకూజ, పక్క భాగంలో కుళాయి అమర్చిన కూజా. <ఇం. టేప్ + కూజా. **టేపుబల్ల** వి. ఇటుక కొట్టడానికి వాడే వెడల్పయిన బల్ల. **టేపురాయి** వి. సున్నం, సిమెంటు పూతను సున్నబరచటానికి వాడేరాయి. **టేపురికార్డరు** వి. టేపులలో శబ్దాన్ని గ్రహించి మరల దానిని వినిపించగల యంత్రం.

ఇం. *Tape recorder*. టేపులలో శబ్దాన్ని గ్రహించి మరల దానిని వినిపించగల యంత్రం.

<ఇం. Tape recorder.

టేబిల్‌టెన్నిస్ వి. బల్లమీద ఆడే టెన్నిస్ ఆట.

ఇం. *Table tennis*. బల్లమీద ఆడే టెన్నిస్ ఆట.

<ఇం. Table tennis.

టేబులు వి. మేజా, బల్ల.

ఇం. *Table*. మేజా, బల్ల.

<ఇం. Table.

టేబుల్‌ఫేను వి. మేజాపై ఉంచే గాలి వీచే పరికరం.

ఇం. *Table fan*. మేజాపై ఉంచే గాలిపీచు పరికరం.

<ఇం. Table fan.

టేబుల్‌స్టోన్ వి. నగిషీరాయి.

ఇం. *Table*. రత్నోపరిభాగం; *Stone*. రాయి.

<ఇం. Table + ఇం. Stone.

టేమ్రాను రూ.చూ. తేమ్రాను[1]. వి. కొబ్బరి చెట్టు.

టేవు వి. మందటంలో ధ్వనికి అనుకరణం. ఉ.హరి. 5.26.

ట్రైక్సీ వి. అద్దెకారు.

ఇం. *Taxi*. మోటరు అమర్చిన అద్దెకారు.

<ఇం. Taxi.

ట్రైక్సు వి. పన్ను.

ఇం. *Tax*. పన్ను, సుంకం, కప్పం. ప్రభుత్వ పరిపాలనా నిర్వహణకై వ్యక్తుల మీద, ఆస్తిమీద, వ్యాపారం మీద విధించే పన్ను.

<ఇం. Tax.

ట్రై వి. చొక్కా మొద మెడకు అలంకారార్థం కట్టిన కట్టు.

ఇం. *Tie*. చొక్కా మొద మెడకు అలంకారార్థం కట్టిన కట్టు, తగిలించు, కట్టు, బంధించు, ముడివేయు.

<ఇం. Tie.

ట్రైటు విణ. బిగుతైన.

ఇం. *Tight*. బిగుతయిన, దగ్గరగాచేరిన.

<ఇం. Tight.

ట్రైంటేబులు వి. విద్యాసంస్థల పనివేళల్ని, రైళ్ళు మొ వాటి రాకపోకల్ని తెలిపే పట్టిక, కాలసూచిపట్టిక.

ఇం. *Time-table*. విద్యాసంస్థల పనివేళలు మొ. వాటిని తెలిపే పట్టిక, రైళ్ళ రాకపోకల్ని తెలిపే పట్టిక.

<ఇం. Time-table.

ట్రైనుదారం వి. పేనినదారం.

ఇం. *Twine*. పేనినదారం.

<ఇం. Twine + దారము.

ట్రైపిస్టు వి. ట్రైపుచేసే వ్యక్తి.

ఇం. *Typist*. ట్రైపుచేసే వ్యక్తి.

<ఇం. Typist.

ట్రైపు రూ. టయిపు. వి. అచ్చు, ముద్ర.

ఇం. *Type*. ఇంకొక వస్తువుకి లేదా వర్గానికి దృష్టాంతంగా చిహ్నంగా ప్రవక్తృసామ్యంగా లేదా విలక్షణ ప్రతికూలంగా ఉండే వ్యక్తి, వస్తువు, సంఘటన, అచ్చు, ముద్ర.

<ఇం. Type.

టైపురైటరు వి. అక్షరయోజన యంత్రం, టైపు చేయటానికి ఉపయోగించే యంత్రం.

ఇం. *Typewriter*. టైపుచేసే యంత్రం.

<ఇం. Typewriter.

టైఫాయిడు వి. నన్నిపాతజ్వరం.

ఇం. *Typhoid*. నన్నిపాత విషజ్వరం వంటిది.

<ఇం. Typhoid.

టైము రూ. టయిము. వి. వేళ, సమయం.

ఇం. *Time*. కాలం, వేళ, సమయం, అవకాశం, వ్యవధి, చరిత్రలో యుగం, నిర్ణీతకాలం, లభ్యమైనకాలం, సందర్భం, పర్యాయం.

<ఇం. Time.

టైమ్‌పీస్ వి. చిన్నగడియారం.

ఇం. *Time piece*. చిన్నగడియారం.

<ఇం. Time piece.

టైంబాంబు వి. ఒకస్థితిలో ఉంచిన తరువాత నిర్ణీతకాలానికి పేలే బాంబు.

ఇం. *Time-bomb*. సమయం నిర్ణయించబడిన బాంబు.

<ఇం. Time-bomb.

టైరు వి. కారు మొ. వాటి చక్రాలకు చుట్టూ వేసే రబ్బరు వలయం.

ఇం. *Tyre*. రబ్బరుచక్రం.

<ఇం. Tyre.

టైలరు రూ. టయిలరు. వి. కుట్టుపనివాడు, దర్జీ.

ఇం. *Tailor*. దర్జీ.

<ఇం. Tailor.

టొకరము వి. టొంపు, నింద.

హిం.ఉ. *టోకర్*. దెబ్బ.

<హిం. *టోకర్*.

టొకాయించిమాట్లాడు చూ. టొకాయించు.

టొకాయించు రూ.చూ. టకాయించు. స.క్రి. ఎగరగొట్టు, ఎదుర్కొను.

టొకాయించిమాట్లాడు స.క్రి. 1. ఎదిరించు; 2. తిరగబడిమాట్లాడు.

టొక్కు రూ.చూ. డొక్కు[1]. విణ. మునలిఅయిన.

టొక్కోడిగాడు చూ. టొక్కు. వి. ఒకరకం పక్షి.

టొంక రూ.చూ. టెంకము. వి. టంకం.

టొంకు వి. 1. పొరుపు. వీర.వి. 3.68; 2. వంకర. వీర.వి. 3.67; 3. వంపు. శకా. 3.30; 4. కరుకుదనం. విణ. నిమ్నోన్నతమైన.

త. *టొంకు*;

హిం. *టొంకా*. ఒడ్డు, కోణం; మరా. *టొంక*. కొన.

టొంగా వి. మొట్టికాయ.

హిం. *టోంక్*. దెబ్బ; *టోంక్‌నా*. గట్టిగా దెబ్బ కొట్టడం; మరా. *టోక(ణే)*. కొట్టు;

క. *టొంకాయిను*. కొట్టు.

<హిం. *టోంక్*.

టొపారము వి. ఇంటిపైకప్పు.

ప్రా. *టొప్పర-*. *టోపి*; మరా. *టొపరే*; క. *టొప్పర*. *టోపి*.

<ప్రా. *టొప్పర-*.

టొప్పి రూ. *టోపన్*, *టోపా*[2], *టోపి*, *టోపీ*, *తొప్పి*, *తోపి*. వి. టోపి, కుళ్ళాయి, పట్టు మొ. వాటితో చేసిన కిరీటం. ఉ.హరి. 4.166.

ప్రా. *టొపిఆ*, *టొప్పర-*. *టోపి*; హిం.ఉ.మరా. *టోపీ*;

క. *టొప్పి*, *టొప్పిగె*. *టోపి*; *టోపు*, *తొప్పగె*. *తోపి*; తు. *తొప్పి*, *టొప్పి*; మ. *తొప్పి*; కువి. *తోపి*; బ్రా. *టోప్*, *టోపీ*.

<ప్రా. *టోపిఆ*.

టొబాకో రూ. *టుబాకో*. వి. పొగాకు, తంబాకు.

ఇం. *Tobacco*. పొగాకు.

<ఇం. Tobacco.

టొమాటో రూ. టమాట, టమాటా, టమోట, టోమాట, తమాట, తమోట. వి. రామములగపండు, తక్కాళిపండు (Lycopersicum esculantum).

ఇం. *Tomato*. రామములగపండు.

<ఇం. Tomato.

మరా. డావ. క్రమం, సమయం.

డాష్‌ఇచ్చు స.క్రి. తీకొను.

ఇం. *Dash*. చిన్నాభిన్నంచేయు, విసరికొట్టు, తీకొట్టు, నీటితాకుడు ధ్వని, సాహసం, రాయకుండా వదలిపెట్టిన అక్షరాలు, బలంగా పనిచేసే శక్తి.

<ఇం. Dash + ఇచ్చు.

డి.ఇ.ఒ. వి. జిల్లా విద్యాశాఖాధికారి.

ఇం. *D.E.O. (District Educational Officer)*. జిల్లా విద్యాశాఖాధికారి.

<ఇం. D.E.O.

డి.ఎమ్.ఎస్. వి. వైద్యశాఖాధికారి.

ఇం. *D.M.S. (Director of Medical Services)*. వైద్యశాఖాధికారి.

<ఇం. D.M.S.

డి.ఎమ్.ఒ. వి. జిల్లా వైద్యశాఖాధికారి.

ఇం. *D.M.O. (District Medical Officer)*.

<ఇం. D.M.O.

డి.ఎమ్.కె. వి. తమిళనాడులో ప్రసిద్ధమైన ఒక ప్రాంతీయ రాజకీయ పక్షం.

ఇం. *D.M.K. (Dravida Munnetra Kazagam)*. తమిళనాడులో ప్రసిద్ధమైన ఒకప్రాంతీయ రాజకీయ పక్షం.

<ఇం. D.M.K.

డి.ఎమ్.కోర్టు వి. జిల్లా మునసబు న్యాయస్థానం.

ఇం. *D.M. Court (District Munsif Court)*. జిల్లా మునసబు న్యాయస్థానం.

<ఇం. D.M. Court.

డి.ఏ. వి. కరువు భత్యం.

ఇం. *D.A. (Dearness Allowance)*. కరువు భత్యం.

<ఇం. D.A.

డి.ఐ.జి. వి. ఒకానొక ఉపపర్యవేక్షక సర్వాధికారి.

ఇం. *D.I.G. (Deputy Inspector General)*. ఒకానొక ఉపపర్యవేక్షక సర్వాధికారి.

<ఇం. D.I.G.

డికాక్షన్ రూ. డికాషన్. వి. కాఫీపొడి తేయాకు మొ. వాటి మరగకాచిన సారం.

ఇం. *Decoction*. కషాయం, మరగ కాచి సారం తీయటం.

<ఇం. Decoction.

డికాషన్ రూ.చూ. డికాక్షన్. వి. కాఫీపొడి తేయాకు మొ. వాటి మరగకాచిన సారం.

డికిరీపంటి వి. సారాయి బట్టీలో గూనలోని ఊట సారాయిగా దిగడానికి వీలుగా కింద భూమిమీద పెట్టే మట్టిపాత్ర.

డిక్క రూ.చూ. డెక్క. వి. గొడ్ల కాలిగిట్ట.

డిక్కి వి. తలతో డీకొట్టటం, డీడిక్కి.

క. డిక్కా, డిక్కి, డీ, డీకు. తలతో డీకొట్టటం.

డిక్కీ వి. కారు వెనుక సామాన్లు పెట్టుకొనే అరలాంటిది.

ఇం. *Dickey*. గుర్రంబండి వెనక సౌకరు కూర్చునే పలక, టాక్సా ముందు కుట్టుకొనే గుడ్డ, గాడిద, ఒక రకం పిట్ట.

<ఇం. Dickey.

డిక్కు వి. ఒట్టువేసుకొని లేదా ప్రమాణంచేసి చెప్పటం.

ఇం. *Dick.* అపరాధ పరిశోధకుడు, ఒట్టువేసికొని లేదా ప్రమాణంచేసి చెప్పటం.

<ఇం. Dick .

డిక్టేషన్ రూ. డిక్టేషను. వి. ఆదేశం, అధికారంతో చెప్పేది.

ఇం. *Dictation.* ఆదేశం, అధికారంతో చెప్పేది, రాసేవాళ్ళకి చెప్పేది.

<ఇం. Dictation.

డిక్టేషను రూ.చూ. డిక్టేషన్. వి. ఆదేశం, రాసేవాళ్ళకు అధికారికంగా చెప్పేది.

డిక్రీ రూ. డిక్రీ. వి. **1.** తీపు ; **2.** నిర్ణయం ; **3.** ఆజ్ఞ.

ఇం. *Decree.* ఆజ్ఞ, శాసనం, అధికారికంగా ప్రకటిత మైనది. (రా రా న్యాయస్థానపు) తీర్పు.

<ఇం. Decree.

డిక్రీ రూ.చూ. డిక్రీ. వి. **1.** ఆజ్ఞ, శాసనం, అధికారికంగా ప్రకటితమైంది ; **2.** న్యాయస్థానపు తీర్పు.

డిక్లరేషన్ రూ. డిక్లరేషను. వి. ప్రకటన, తెలియచేయటం.

ఇం. *Declaration.* ప్రకటన, తెలియచేయటం, బయలుపరచటం.

<ఇం. Declaration.

డిక్లరేషను రూ.చూ. డిక్లరేషన్.

డిక్లేబుంగ చూ. డికరీపంటి. వి. సారాయి లట్టీలో గూనలో ఊట సారాయిగా దిగడానికి వీలుగా కింద భూమిమీద పెట్టే మట్టిపాత్ర.

డిక్లేరను అ.క్రి. ప్రకటితమగు.

ఇం. *Declare.* నిర్ణయించి చెప్పు, బహిరంగంగా ప్రకటించు, ట్రంపు చెప్పు.

<ఇం. Declare + అగు.

డిక్లేరుచేయు స.క్రి. బహిరంగంగా ప్రకటించు.

ఇం. *Declare.* నిర్ణయించి చెప్పు, ఒకని స్వాధీన మందున్న వస్తువుల్లో పన్ను విధించదగిన వానిని ప్రకటించు, ట్రంపు చెప్పు, బహిరంగంగా ప్రకటించు.

<ఇం. Declare + చేయు.

డిక్షనరీ రూ. డిక్షనీ. వి. నిఘంటువు, కోశం, పదాలకు అర్థాల్ని తెలిపే గ్రంథం.

ఇం. *Dictionary.* నిఘంటువు, కోశం, పదాలకు అర్థాల్ని తెలిపే గ్రంథం.

<ఇం. Dictionary.

డిగజాఱు చూ. డిగు.

డిగదాఁటు చూ. డిగు.

డిగనాడు చూ. డిగు.

డిగమఱుకు చూ. డిగు.

డిగ(గ్రావు చూ. డిగు.

డిగ(బడు చూ. డిగు.

డిగవిడుచు చూ. డిగు.

డిగిచు చూ.చూ. డిగ్గియ. వి. నడచి పోవటానికి మెట్లు ఏర్పరచిన బావి, నడబావి. హంస. 4.210.

డిగు రూ.చూ. డిగ్గు. స.క్రి. అవరోహణం చేయు, అవతరించు. భార.ద్రోణ. 3.381. అ.క్రి **1.** జారు. ఉ.హరి. 3.157 ; **2.** అవరోహణం చేయు, అవతరించు. శృం. నై. 2.54 ; **3.** కుంగు, కిందికి అణగు, దిగబడు. ఆము. 4.143 ; **4.** తగ్గిపోవు, పోవు. వసు. 6.99 ; **5.** విడియు, బసచేయు. కువ.చ. 2.108 ; **6.** సిద్ధమగు, సన్నద్ధమగు; **7.** దిగుమతి అగు, ఇతర స్థలంనుంచి వచ్చు.

డిగజాఱు రూ.చూ. డిగ్గజాఱు. అ.క్రి. కిందికి జారు. <డిగు + -అ[7] + జాఱు. **డిగదాఁటు** రూ.చూ. డిగ్గదాటు. అ.క్రి. దిగువకు దుముకు. <డిగు + -అ[7] + దాఁటు. **డిగనాడు** రూ.చూ. డిగ్గనాడు. స.క్రి. దిగనాడు, విడుచు, ఈనడించు. <డిగు + -అ[7] + ఆడు. **డిగమఱుకు** రూ.చూ. డిగ్గమఱుకు. అ.క్రి. దుముకు, కిందికి దూకు. <డిగు + -అ[7] + ఉఱుకు. **డిగ(గ్రావు** రూ.చూ. దిగ(గ్రావు. స.క్రి. **1.** విడచు, త్యజించు. ఉ.హరి. 6.183 ; **2.** అణచు. దశకు. 5.91. అ.క్రి. దిగు. <డిగు + -అ[7] + క్రావు. **డిగ(బడు** రూ.చూ. డిగ్గ(బడు. అ.క్రి. **1.** వేలాడు. భాగ. 10 పూ. 274 ; **2.** తూలు. ఉ.హరి. 4.269. <డిగు + -అ[7] + పడు. **డిగవిడుచు** రూ.చూ. డిగ్గవిడుచు. స.క్రి. వదలిపెట్టు. విడుచు. <డిగు + -అ[7] + విడుచు. **డిగించు** రూ. డిగ్గించు, దిగించు. స క్రి. దింపు, కిందికి చేర్చు. నిర్వ.రా. 9.8. <డిగు + -ఇంచు[3]. **డిగుచు** స.క్రి. డిగించు, డించు. **డిగుడు** రూ.చూ. డిగ్గుడు. వి. కిందిభాగం. **డిగువడు (-వడు)** రూ. డిగ్గుపడు, డిగ్గువడు. అ.క్రి. ఉపశమిల్లు, పోవు. భాస్క.రా. ఆరణ్య. 1.257.

డిగుడిగుడిక్కు వి. డిక్కు, డిగుడిగుడిక్కు అంటూ గొర్రెపోతుల్లాగా తలల్ని వాకిస్తూ బాలురు ఆడుకొనే ఆట. ధ్వన్యను. పండి.చ. 2.156.

డిగువ రూ.చూ. దిగువ. వి. కిందిభాగం. రం.రా.యు. 522 పు. 29 పం. విణ. కిందది.

డిగ్గజాఱు చూ. డిగ్గు.

డిగ్గదాఁటు చూ. డిగ్గు.

డిగ్గన చూ. డిగ్గు. రూ. డిగ్గున, దిగ్గన. క్రి.విణ. ద్రు. తటాలున. రం.రా.యు. 2973 పం. బహుళా. 5.26.

డిగ్గనాడు చూ. డిగ్గు.

డిగ్గనుఱుకు చూ. డిగ్గు.

డిగ్గ(గ్రావు చూ. డిగ్గు.

డిగ్గ(బడు చూ. డిగ్గు.

డిగ్గవిడుచు చూ. డిగ్గు.

డిగ్గి వి. **1.** అగ్ని ; **2.** ఆవు.

డిగ్గించు చూ. డిగ్గు.

డిగ్గియ చూ. డిగ్గు. రూ. డిగియ, దిగియ, దిగ్గియ. వి. లోనికి దిగి నీళ్ళు తెచ్చుకొనటానికి మెట్లు ఏర్పరచిన బావి, నడబావి. భార.శాంతి. 3.332.

సం. దీర్ఘికా. దిగుడుబావి ; ప్రా. డీర్ఘిఆ, దీహియా. మెట్లనుయ్యి ; అమా. దీహియా. లోతయిన బావి ; అ. దీఘీ. పెద్ద చెరువు, చిన్న సరస్సు ; దె. దిగి, దిఘి ;

ఒ. దిఘి- ; హిం. బేఘి, దిగ్గీ, దిగ్ఘీ.
< ప్రా. దిగ్ఘిఆ-.

డిగ్గిలి చూ. డిగ్గు.

డిగ్గు యా.దిగు, దిగు, దిగ్గు[1], దివు. వి. **1.** తక్కువతనం, క్షీణత్వం. నిర్వ.రా. 1.44 ; **2.** ఉరకటం, దిగటం, లేవటం మొ. వాటిలోని ధ్వనికి అనుకరణం. హర. 1.5. న.క్రి. **1.** పైనుండి కిందికి ప్రసరించు. కేయూర. 3.48, కాశీ. 2.211; **2.** అవతరణం చేయు, అవరోహించు. భాగ. 10 ఉ. 90, వరాహ. 1.3. అ.క్రి. **1.** సిద్ధమగు, సన్నద్ధమగు. భాస్క. రా.యు., 473 ; **2.** అవతరణం చేయు, అవరోహించు. శృం.నై. 2.35 ; **3.** తగ్గు, మందమగు. క్రీడా. 87 ; **4.** ఉపశమించు, పోవు. వరాహ. 12.61, సిం.ద్వా. 5.73 ; **5.** (సరకులు) అన్యస్థలంనుండి వచ్చు, దిగుమతి అగు. ఆము. 2.3; **6.** రాలు, పడు. ఆము. 4.90 ; **7.** దిగబడు, కుంగు. ఆము. 5.69 ; **8.** కిందికి వచ్చు. కకుత్స్థ. 3.62.

క. ఇఱి (ఇఱిద్). కిందికి దిగు, తగ్గు ; ఇఱికు. తగ్గించు, కిందకు దింపు ; త. ఇఱి (-వ్, -త్-). దిగు, పడు, తగ్గు; ఇఱిచ్చు, ఇఱిత్తు. తగ్గించు, కిందకు దింపు ; మ. ఇఱుక. పైనుంచి కిందకి దిగు; ఇఱిక్కు. తగ్గించు, కిందకు దింపు ; తొ. ఈక్స్. పైనుంచి కిందకి దిగు ; గోం. ముఱియామాం. డిగ్. పైనుంచి కిందకి దిగు (నంద్గాన్) ; డిక్. పడిపోవు ; కుఇ. దీవ, నిలిచిపోవు, దిగబడిపోవు ; కువి. లే. పడు; పర్జి. ఇడ్. పైనుంచి కిందకి దిగు; ఇడిక్పె; కొలా. దిగ్, దిగ్. పైనుంచి కిందకి దిగు ; కొ.గ. ఇడ్. పైనుంచి కిందకి దిగు.

మూ.ద.ద్రా. & మూ.మ.ద్రా. *ఇఱ్-ఇ, *ఇఱ్-క-.
< మూ.ద్రా. *ఈఱ్-.

డిగ్గజాఱు రూ. జిగజారు, డిగజాఱు, దిగజారు, దిగజాఱు. అ.క్రి. కిందికిజారు, దిగజారు. ఉ.హరి. 9.220. < డిగ్గు + -అ[7] + జాఱు. **డిగ్గదాటు** రూ. డిగదాటు, దిగ్గదాటు. అ.క్రి. దిగువకు దుముకు, కిందికి దాటు. భార.భీష్మ. 2.107. < డిగ్గు + -అ[7] + దాటు. **డిగ్గనాడు** రూ.చూ. దిగ్గనాడు. న.క్రి. దిగనాడు, విడుచు. < డిగ్గు + -అ[7] + ఆడు. **డిగ్గనుఱుకు** రూ. డిగనుఱుకు, దిగనుఱుకు. అ.క్రి. దిగువకు దుముకు, కిందికి దూకు. ఉ.హరి. 1.224. < డిగ్గు + -అ[7] + ఉఱుకు. **డిగ్గఁడ్రావు** రూ.చూ. దిగఁడ్రావు. స.క్రి. **1.** విడుచు, త్యజించు. భార.కర్ణ. 1.133 ; **2.** అణచు. ఉ.రా. 4.253. < డిగ్గు + -అ[7] + ట్రావు. **డిగ్గఁబడు** రూ. డిగఁబడు. అ.క్రి. **1.** తక్కువ పడు. కు.సం. 3.267 ; **2.** జారు. < డిగ్గు + -అ[7] + పడు. **డిగ్గవిడుచు** రూ. డిగవిడుచు, దిగవిడుచు. భార.విరా. 4.72. < డిగ్గు + -అ[1] + పిడుచు. **డిగ్గించు** రూ.చూ. డిగించు. న.క్రి. దింపు, కిందికి చేర్చు. భార.స్తోపి. 2.26. < డిగ్గు + -ఇంచు[3]. **డిగ్గిలి** వి. **1.** కింద, దిగువభాగం ; **2.** దిగుడు మెట్టు. **డిగ్గుడు** రూ. డిగుడు, దిగుడు[1], దిగ్గుడు. వి. దిగటం. పండి.చ. 5. 343. విణ. **1.** ఆనతమైన, పల్లమైన ; **2.** తక్కువ. **డిగ్గున** రూ.చూ. డిగ్గన. క్రి.విణ.ద్రు. తటాలున, శీఘ్రంగా. దశా. 2.129. **డిగ్గుపడు** రూ.చూ. డిగుపడు. అ.క్రి. తక్కువపడు, న్యూనమగు. యయా. 4.163. **డిగ్గువడు (-పడు)** రూ.చూ. డిగువడు. అ.క్రి. తక్కువపడు, న్యూనమగు.

డిగ్రి రూ.చూ. డిగ్రీ. వి. 1. విద్యాపట్టం ; **2.** ఉష్ణమాపికలోని ప్రమాణం.

డిగ్రీ రూ. డిగ్రి. వి. 1. విద్యాపట్టం ; **2.** ఉష్ణమాపికలోని ప్రమాణం.

ఇం. ***Degree***. మెట్టు, అంతస్తు, క్రమపరిణామంలోని దశ, సంఘంలో తరగతి, అధికారస్థాయి, విద్యాపట్టం లేదా గౌరవపట్టం, విశేషణాల సామాన్య తరతమ భావం, కోణాంశం, ఉష్ణాన్ని కొలిచే ప్రమాణం (యూనిట్).
< ఇం. Degree.

డింక వి. మరణం.

క. ఇఱికు, ఇఱిక్కు, ఇఱుకు. కిందికి దిగు, కిందికి వాలు : ద్రా. దడిన్‌గిన్, దడన్‌గిన్. దిగు. (వాహనాలనుంచి) కిందికి దిగు.

డింకకొట్టు అ.క్రి. పడవమునుగు. **డింకవేయు** అ.క్రి. **1.** చచ్చు. సారంగ. 1.107, ఆం.భా. 3.87 ; **2.** అణగు ; **3.** పరీక్షతప్పు ; **4.** డింకీకొట్టు.

డింకమల్లి వి. ఒకరకం మల్లి.

డింకాకొట్టు చూ. డింక. అ.క్రి. చచ్చు.

డింకి రూ. డింకి[1]. వి. **1.** పిల్లమొరం, సాములోని భేదం. ఆం.భా. 2.207 ; **2.** పందెపుకోడి.

క. డింక. సాములో పడిపోవటం ; డింకి ; త. టింకి.

డింకీ[1] రూ.చూ. డింక. వి. మల్ల విద్యావిశేషం, మొగ్గ, పిల్లమొరం.

డింకీకొట్టు అ.క్రి. **1.** చచ్చు ; **2.** పట్టీకొట్టు ; **3.** చేసే పనిలో తప్పుదారిని పడి మోసపోవు ; **4.** పరీక్ష మొ. వాటిలో తప్పు. **డింకీకోడి** వి. పందెపుకోడి, బెరసకోడి.

డింకీ[2] రూ.చూ. డిమ్కా. వి. గుమ్మెట, కూజా మాదిరిగా ఉండే మట్టిపాత్ర.

డింకు అ.క్రి. **1.** చచ్చు ; **2.** అణగు.

క. ఇఱికు, ఇఱిక్కు, ఇఱుకు. కిందికిదిగు, కిందికి వాలు ; ద్రా. దడిన్‌గిన్, దడన్‌గిన్. కిందికి దిగు, వాహనాదుల నుంచి కిందికి దిగు.

డింగిళ్లు చూ. గిడిగిళ్లు. వి.బ.వ. నమస్కారాలు, మొక్కులు.

డింగుడింగుచేయు స.క్రి. మితితప్పి వెచ్చించు. ధ్వన్యను.

డిజన్ రూ.చూ. డిజైను. వి. **1.** చెక్కరప్పని ; **2.** వస్త్రాదుల్లో వేసే చిత్రాదుల నమూనా.

డిజన్నేత రూ.చూ. డిజైను నేత. వి. బట్టమీద రకరకాల నమూనాలు పడేట్టు నేసిన నేత.

డిజిన్ రూ.చూ. డిజైను. వి. **1.** చెక్కడప్పని ; **2.** వస్త్రాదుల్లో వేసే చిత్రాదుల నమూనా.

డిజెన రూ.చూ. డిజైను. వి. **1.** చెక్కడప్పని ; **2.** వస్త్రాదుల్లో వేసే చిత్రాదుల నమూనా.

డిజెను రూ.చూ. డిజైను. వి. **1.** చెక్కడప్పని ; **2.** వస్త్రాదుల్లో వేసే చిత్రాదుల నమూనా.

డిజెన్తలుపు వి. మధ్యభాగం ఉబ్బెత్తుగా చేసి చట్రంలో

బిగించిన చెక్కల తలుపు.

డిజెన్తలుపు చూ. డిజైను.

డిజేన్ రూ.చూ. డిజైను. వి. 1. చెక్కడపని; 2. బట్టలో లతలాగ నేసిన నేత.

డిజేన్నేత రూ.చూ. డిజైను నేత. వి. బట్టమీద రక రకాల నమూనాలు పడేట్టు నేసిననేత.

డిజైన్ రూ.చూ. డిజైను. వి. 1. వస్త్రాదుల్లో వేసే చిత్రాదుల నమూనా; 2. చెక్కడపని.

డిజైన్తాపి వి. సన్నగా, పొడుగ్గా, లోలగా ఉండే రేకుగల చిన్న తాపి. **డిజైన్తొట్టి** వి. డిజైన్పెట్టి చేసిన పూలతొట్టి. **డిజైన్నాడె** రూ.చూ. డిజైనునాడె. వి. కమ్మిలో డిజైన్లు పడేట్టు నెయ్యటానికి వాడే నాడె. **డిజైన్నేత** రూ.చూ. డిజైను నేత. వి.బట్టమీద రకరకాల నమూనాలు పడేట్టు నేసిననేత.

డిజైనుసుర్రె వి. కమండలం ఆకారంలో ఉండే నీళ్ళ కూజా.

డించిపోవు చూ. డించు.

డించు చూ. డిగ్గు. రూ. దించు. స.క్రి. 1. విడుచు, త్యజించు. భార.విరా. 5.186, కాశీ. 2.75, భాగ. 10 పూ. 986; 2. దించు, కిందికిచేర్చు. భాస్క.రా.యు. 858, వసు. 6.12; 3. తగ్గించు. ఆము. 5.157; 4. పోగొట్టు. సారంగ. 2.237.

క. ఇలికు, ఇడికు, ఇఱుకు. కిందికి దింపు; ఇలుకిను. కిందికివాల్చు; త. ఇఱిచ్చు. దించు.

డించిపోవు స.క్రి. దిగవిడిచిపోవు.

డిటిన్యూ రూ.చూ. డిటెన్యూ. వి. నిర్బంధితుడు, విచారణ లేకుండ జైలులో ఉంచబడిన వ్యక్తి.

డిటెక్టివ్ వి. అపరాధ పరిశోధకుడు.

ఇం. *Detective.* అపరాధపరిశోధకుడు, ప్రత్యేక నేరాన్ని పరిశోధించడానికి నియమించబడిన పోలీసు అధికారి.

<ఇం. Detective.

డిటెక్షను వి. 1. దొంగల్ని కనిపెట్టటం, అపరాధ పరిశోధన; 2. పరిశోధన.

ఇం. *Detection.* కనిపెట్టటం, తెలుసుకోవటం.

<ఇం. Detection.

డిటెన్యూ రూ. డిటిన్యూ. వి. నిర్బంధితుడు, విచారణ లేకుండ జైలులో ఉంచబడిన వ్యక్తి.

ఇం. *Detenu.* నిర్బంధితుడు.

<ఇం. Detenu.

డిటెన్షను వి. నిర్బంధం.

ఇం. *Detention.* నిర్బంధం, నిలుపుదల చేయటం, లేదా చేయబడటం.

<ఇం. Detention.

డిటో వి. పైనచెప్పినదే.

ఇం. *Ditto.* పైనచెప్పినదే.

<ఇం. Ditto.

డిండి వి. నీరుకట్టె. ఇరుదలపాము, ఒకతెగ పెనుపాము.

సం. డుండుభ-. రెండుతలలపాము.

<సం. డుండుభ-.

డింద(జేయు చూ. డిందు.

డింద(బడు చూ. డిందు.

డిందించు చూ. డిందు.

డిందిపోవు చూ. డిందు.

డిందు చూ. డిగ్గు. అ.క్రి. 1. మొగ్గు. భార. ఆరణ్య. 3.235; 2. అడగు, లీనమగు. భార. అశ్వ. 2.10; 3. క్షీణించు. తగ్గిపోవు. మార్క. 1.168, భార. ఆరణ్య. 7.298; 4. అణగారు, కుంగు. మార్క. 6.83; 5. మునుగు. దశకు. 2.89; 6. నశించు. వాసి.రా. 4.96; 7. ఆరిపోవు. ఆము. 4.24; 8. సంభ్రమించు. తొట్రుపడు. పాండు. 2.190; 9. చచ్చు. ఉ.రా. 1.149. వి. అడకువ.

త. ఇఱి (-ఙ్-,-న్ర్-). తగ్గు, పడు; (ఇళి-త్ర్). తగ్గించు, కృశించు.

డింద(జేయు స.క్రి. నశింపచేయు. సీతారా. 2.150, <డిందు + -అ్ + చేయు. **డింద(బడు** అ.క్రి. మునుగు. కు.సం. 11.58. <డిందు + -అ్ + పడు. **డిందించు** స.క్రి. 1. ముంచు. హరి. పూ. 1.104; 2. నశింపచేయు. భాగ. 10 పూ. 1374. <డిందు + -ఇంచు[3]. **డిందిపోవు** అ.క్రి. రాకుండపోవు. హరి.పూ. 1.75. **డిందువడు** రూ. డిందువడు. అ.క్రి. 1. ఉపశమిల్లు. భార. ఉద్యో. 2.54; 2. పోవు. శృం.నై. 8.80; 3. కుదురుపడు, స్వస్థమగు. ప్రబోధ. 2.68; 4. దిమ్మపడు, మత్తుకొను. ఆం.భా. 3.116. **డిందువఱుచు** రూ. డిందువఱుచు. స.క్రి. 1. డిందువడచేయు, ఉపశమింపచేయు. భార. విరా. 4.178; 2. పోగొట్టు. మను. 3.97. **డిందువఱుచుకొను** స.క్రి. తగ్గించుకొను. **డిందుపాటు** వి. ఉపశాంతి, ఉపశమనం, కుదురుపాటు, స్వస్థత. విక్ర. 3 106. **డిందువడు(-పడు)** రూ.చూ. డిందువడు. అ.క్రి. 1. ఉపశమిల్లు; 2. కుదురుపడు; 3. మత్తుకొను; 4. పోవు. **డిందువఱుచు(-పఱుచు)** రూ.చూ. డిందువఱుచు. స.క్రి. 1. ఉపశమింపచేయు; 2. పోగొట్టు.

డిన్నరు వి. విందు భోజనం.

ఇం. *Dinner.* భోజనం, విందు.

<ఇం. Dinner.

డిపాజిట్ రూ.చూ. డిపోజిట్. వి. **1.** ధరావత్తు; **2.** బాంక్ మొ. వాటిలో దాచుకొనే సొమ్ము.

డిపార్టుమెంట్ రూ. డిపార్టుమెంటు. వి. ఒకవిభాగం, ఒకశాఖ.

ఇం. *Department.* ఒక విభాగం, శాఖ.

<ఇం. Department.

డిపార్టుమెంటు రూ చూ. డిపార్టుమెంట్. వి. ఒక విభాగం, ఒకశాఖ.

డి.పి.ఐ. వి. ఉన్నత విద్యాశాఖాధికారి.

ఇం. *D.P.I. (Director of Public Instructions).* ఉన్నత విద్యాశాఖాధికారి.

<ఇం. D.P.I.

డిపో వి. సరుకులుంచే శాల.

ఇం. *Depot.* పలు సరుకులుంచే శాల, సైనికుల్ని చేర్చుకొని శిక్షణ ఇచ్చే కేంద్రం, పరదేశాలకి పంపని సైనిక విభాగం, ఉగ్రాణం.

<ఇం. Depot.

డిపోజిట్ రూ. డిపాజిట్, డిపోజిట్టు, డిపోశెట్టు. వి. **1.** ధరావత్తు; **2.** బాంక్ మొ. వాటిలో దాచుకొనే సొమ్ము.

ఇం. *Deposit.* న్యాసం, బ్యాంకు మొ. వానిలో దాచడానికి ఇచ్చిన సొమ్ము, పేరుకొని గట్టిపడిన పొర, ధరావతు, నగదు జామీను, నిర్ణీతస్థలంలో ఉంచు, నిక్షేపించు.

<ఇం. Deposit.

డిపోజిట్టు రూ.చూ. డిపోజిట్. వి. **1.** ధరావత్తు, నగదు; **2.** బాంక్ మొ. వాటిలో దాచుకొనే సొమ్ము.

డిపోశెట్టు రూ.చూ. డిపోజిట్. వి. **1.** ధరావతు, నగదు; **2.** బాంక్ మొ. వాటిలో దాచుకొనే సొమ్ము.

డిప్ప రూ. దిప్ప, దిబ్బ. వి. **1.** అరటిచెట్టుపై పొర; **2.** పంపరపనస మొ. కాయల పైతొక్క; **3.** తలపై చిప్ప.

త. తిప్పి. చిప్ప.

డిప్పకాయ రూ.చూ. తిప్పకాయ, వి. **1.** తలపైకొట్టే దెబ్బ; **2.** సొరకాయబుర్ర; **3.** ఊరగాయ. విణ. అల్లరివాడు. **డిప్పకాయకొట్టు** స.క్రి. తలపైకొట్టు. **డిప్పతీయు** రూ. ఓప్పతీయు. స.క్రి. కుంచల తయారీలో పైన మందం తక్కువగా కింద లావుగాఉండేటట్లు తీర్చు.

డిప్యూటి రూ. డిప్యూటీ, డెప్యూటి, డెప్యూటీ. వి. తాత్కాలిక ప్రతినిధి.

ఇం. *Deputy.* ప్రతినిధిస్థానాపన్నుడు.

<ఇం. Deputy.

డిప్యూటీ రూ.చూ. డిప్యూటి. వి. తాత్కాలిక ప్రతినిధి.

డిప్లమా రూ.చూ. డిప్లొమా. వి. పట్టా, యోగ్యతాపత్రం.

డిప్లమాట్ రూ.చూ. డిప్లొమాట్. వి. **1.** రాజ్యం తరపున పంపబడే రాయబారి; **2.** రాజనీతిజ్ఞుడు.

డిప్లొమా రూ. డిప్లమా. వి. పట్టా, యోగ్యతాపత్రం.

ఇం. *Diploma.* పట్టా, యోగ్యతాపత్రం.

<ఇం. Diploma.

డిప్లొమాట్ రూ. డిప్లమాట్. వి. **1.** రాజ్యంతరపున పంపబడే రాయబారి; **2.** రాజనీతిజ్ఞుడు.

ఇం. *Diplomat.* రాజ్యం తరపున పంపబడే రాయబారి.

<ఇం. Diplomat.

డిఫరెన్సు వి. భేదం.

ఇం. *Difference.* భేదం, తేడా.

<ఇం. Difference.

డిఫైక్టు వి. లోపం, కొరత, దోషం, అవలక్షణం.

ఇం. *Defect.* లోపం, కొరత, న్యూనత, దోషం. అవలక్షణం, కళంకం.

<ఇం. Defect.

డిఫైన్‌డాంటు రూ. డిఫైండెంటు. వి. ప్రతివాది.

ఇం. *Defendant.* ప్రతివాది.

<ఇం. Defendant.

డిఫైండెంటు రూ.చూ. డిఫైన్‌డాంటు. వి. ప్రతివాది.

డిఫైన్సు వి. **1.** (ఆత్మ) రక్షణ; **2.** కాపుదల.

ఇం. *Defence.* ఆత్మరక్షణ, రక్షణ.

<ఇం. Defence.

డిబారు రూ.చూ. డీబారు. వి. బహిష్కరణ.

డిబారుచేయు రూ. డీబారుచేయు. స.క్రి. బహిష్కరించు.

ఇం. *Debar.* బహిష్కరించు, హక్కును తొలగించు, ప్రవేశాన్ని నిరోధించు.

< ఇం. Debar + చేయు.

డిబ్బి రూ.చూ. డిబ్బీ. వి. **1.** బరిణ; **2.** దబ్బి. ముడువు పాత్ర; **3.** పాక; **4.** దుకాణం; **5.** పిల్లలు డబ్బు దాచిపెట్టుకోడానికి ఉపయోగపడే చిన్న మట్టి బుడ్డి.

డిబ్బివేయు అ.క్రి. పందులో బెజ్జం పడేటట్లు ముక్కుతీయు.

డిబ్బీ రూ. డిబ్బి. వి. **1.** మూతకల చిన్న డబ్బా. కవిచ. సీ. 13; **2.** బరిణ; **3.** దబ్బి. ముడువు పాత్ర; **4.** పాక.

ఒ. డిబ్బా, డిబ్బీ. దబ్బా; హిం. డిబ్బా. మూతకల చిన్న డబ్బా; మరాఠీ. డబ్బీ; ఉ. డిబ్బీ. బరిణ.

<ఉ. డిబ్బీ.

డిబ్బు వి. కళావిహీనమైన చప్పుడు. ధ్వన్యను.

డిబ్బుటిబ్బు రూ.చూ. డిబ్బుడిబ్బు. వి. మొండేలు నేలపై పడేటప్పుడు కలిగే ధ్వనికి అనుకరణం.

డిబ్బుడిబ్బను చూ. డిబ్బుడిబ్బు.

డిబ్బుడిబ్బు రూ డిబ్బుటిబ్బు. వి. మొండేలు నేలపై పడే ఓప్పుడు కలిగే ధ్వనికి అనుకరణం. కు.సం. 11.155.

డిబ్బుడిబ్బను అ.క్రి. మొండేలు నేలపై పడేటప్పుడు కలిగే ధ్వనికి అనుకరణంచేయు.

డిబ్బెనము చూ. డిబ్బి. రూ. డిబ్బెము. వి. డిబ్బి, దబ్బి, బరిణి.

డిబ్బెము రూ.చూ. డిబ్బెనము. వి. డిబ్బి, దబ్బి, బరిణి.

డిమాండు రూ. డిమేండు. వి. **1.** అధికారంతో అడగటం; **2.** కోర్కె.

ఇం. *Demand.* అధికారంతో అడగటం, అవసరం, అడిగే వస్తువు.

< ఇం. Demand.

డిమాన్‌స్ట్రేటరు రూ. డెమాన్‌స్ట్రేటరు. వి. ప్రయోగ నిర్వహణలో సహాయకుడు.

ఇం. *Demonstrator.* ప్రయోగ నిర్వహణలో సహాయకుడు, బహిరంగ ప్రదర్శనలో పాల్గొనేవాడు.

< ఇం. Demonstrator.

డిమికి రూ.చూ. డిమ్కా. వి. గుమ్మెట, కూజా మాదిరి ఉండే మట్టి పాత్ర.

డిమికికుండ చూ. డిమ్కా. రూ. డిమికికుండ. వి. గుమ్మెట, కూజా మాదిరి ఉండే ఒక రకం వాద్యం.

డిమిడి రూ. డీవిడి. వి. మట్టిపైన మూసేదానికివాడే మట్టిమూత.

డిమేండు రూ.చూ. డిమాండు. వి. **1.** కోర్కె; **2.** అధికారంతో అడగటం.

డిమ్కి రూ.చూ. డిమ్కా. వి. గుమ్మెట, కూజా మాదిరి ఉండే మట్టి పాత్ర.

డిమ్కా రూ. డింకి[2], డిమికి, డిమ్కి, డ్రింకి, దిమ్మిక, దుమ్కి. వి. గుమ్మెట, కూజా మాదిరి ఉండే మట్టి పాత్ర.

మరా. టిమకీ. వాద్య విశేషం.

క. డీమకి. ఒక రకమైన వాద్యం.

< మరా. టిమకీ.

డింపల చూ. డాపల. వి. ఎడమవైపు.

డింపు చూ. డిగ్గు. రూ. దింవు. స.క్రి. **1.** అడచు, పోగొట్టు. ద్వి.భాగ. 11 స్కం; **2.** వేలాడటం, లంబనం.

డిమ్మరి రూ.చూ. త్రిమ్మరి. వి. దుష్టుడు, చెడుగు, చెనటి, భ్రాంతికలవాడు.

డిమ్మరితనము వి. దుష్టత్వం, చెడ్డతనం. భార. శాంతి. 6.208.

డిమ్మి రూ.చూ. డెమ్మి. వి. ఒక కాగితం సైజు.

డిమ్ము వి. కాంతి మందగించటం.

ఇం. *Dim.* కాంతి మందగించటం.

< ఇం. Dim.

డిల్ల[1] రూ.చూ. డిల్లము. వి. అధైర్యం, పిరికితనం, అష్టమ. క. 2.67 పు. 12 పం.

డిల్లగుడుచు (-కుడుచు) అ.క్రి. **1.** అధైర్యపడు. కాశింది. 2.120; **2.** వెరచు, బెదరు. **డిల్లచెడు** అ.క్రి. ధృతిచెడు, ధైర్యంపోవు. వేంక. పంచ. 3.346. **డిల్లదనము (-తనము)** వి. తెల్లబోవటం, వైవర్ణ్యం. కావ్యా. చూ. 2.59. **డిల్లవడు** అ.క్రి. **1.** అధైర్యంపడు, భయపడు. హరి.హూ. 6.9; **2.** వ్యాకులమగు, కలతనొందు. ఆం. భా. 3.100, నీలా. 3.30. **డిల్లపాటు** వి. **1.** అధైర్యం. భాస్క. రా. యు. 1048; **2.** వైవర్ణ్యం, తెల్లబోవటం. వేంక. పంచ. 4.351. **డిల్లపోవు** అ.క్రి. అధైర్యంపడు. ద్వి.శ.సా. 1.47 పు. 3 పం.

డిల్ల[2] వి. ఆటల్లో ముట్టుకోకూడదనటానికి పిల్లలు వాడే మాట.

డిల్లవెట్టు అ.క్రి. ఆటల్లో ముట్టుకోకూడదని చూపుడు వేలుమీద మధ్యవేలు పెట్టి చెప్పు.

డిల్లము రూ. టిల్ల[1], టిళ్ళ[1], డిల్ల[1], దిల్ల. విణ. **1.** నిస్సత్వం, బలంలేని. భార. ద్రోణ. 5.254; **2.** భయచుఃభాదుల చేత వ్యాకులమైన, విహ్వలమైన. భాస్క. రా. యు. 84, ఉ.హరి. 5.124. వి. **1.** వ్యాకులత, విహ్వలత. భోజరా. 2.194; **2.** బలం లేమి, నత్త్వహీనత. పద్మ. 3.143.

ప్రా. ఢిల్ల. శిథిలం; మరా. ఢిలా.

< ప్రా. ఢిల్ల.

డిల్లాయి వి. **1.** నాట్య విశేషం. పండి.చ. 5.378; **2.** అశ్వ శిక్షాభేదం. పి.శకు. 1.112.

ప్రా. ఢిల్ల. శిథిలం; హిం. ఢీలా; మరా. ఢీలా.

డిల్లీకూజా వి. తత్తెరకాయలాగా ఉండి, చేత్తో పట్టుకోడానికి వంకీ ఉన్న నీళ్ళ కూజా.

ప్రా. ఢిల్లీ. భారతదేశపు రాజధానీ నగరం.

< ప్రా. ఢిల్లీ + కూజా.

డిల్లీదర్బారు వి. ఒక రకం పెద్ద గడి చీర.

ప్రా. ఢిల్లీ. భారతదేశపు రాజధానీ నగరం.

< ప్రా. డిల్లీ + దర్బారు.

డిల్లీబోగాలు వి.బ.వ. ఒకజాతి సన్నవడ్లు.

ప్రా. ఢిల్లీ. భారతదేశపు రాజధానీ నగరం; సం. ప్రా. భోగ-. (విషయాల్ని) అనుభవించటం, విషయసేవ.

< ప్రా. డిల్లీ + ప్రా. భోగ- + -ము + -లు.

డిల్లు రూ.చూ. డీలు[1]. అ.క్రి. అధైర్యపడు, డీలుపడు.

డివల్‌డెస్కు వి. రెండు అరలున్న మేజాబల్ల.

ఇం. *Duel desk.* రెండుఅరలున్న మేజాబల్ల.

< ఇం. Duel desk.

డివిజన్ రూ.చూ. డివిజను. వి. **1.** విభజించడం; **2.** భాగహారం; **3.** ప్రాంతం.

డివిజను రూ. డివిజన్, డివిషను. వి. **1.** విభజించడం; **2.** భాగహారం; **3.** ప్రాంతం.

ఇం. *Division.* విభజించటం, విభజింపబడటం, పంపిణీ, పంపకం, అభిప్రాయ భేదం, భాగహారం వర్గీకరణం, సరిహద్దు.

< ఇం. Division.

డివిడెండు వి. వడ్డీ లేదా లాభం, లాభాల్లో వంతు.

ఇం. *Dividend.* విభాజ్యం, లాభాల్లో వంతు, దివాలాతీసిన వాని ఆస్తినుంచి బాకీదారుల్లో ఒక్కొక్కరికి వచ్చిన వంతు.

< ఇం. Dividend.

డివిషను రూ.చూ. డివిజను. వి. **1.** కొన్ని గ్రామాలు కలిసిన భాగం; **2.** విభజించటం; **3.** భాగహారం.

డివైడగు అ.క్రి. **1.** ముక్కగా ఏర్పడు; **2.** భాగించబడు.

ఇం. *Divide.* భాగించు, విభజించు.

< ఇం. Divide + అగు.

డివైడరు వి. విభాగిని.

ఇం. *Dividers.* విభజించేది.

< ఇం. Dividers. (అనుచిత విభాగం).

డివైడ్‌చేయు స.క్రి. **1.** భాగించు; **2.** సరిహద్దును ఏర్పరచు; **3.** ముక్కచేయు.

ఇం. *Divide.* భాగించు, విభజించు.

< ఇం. Divide + చేయు.

డివ్వడివ్వులులిఖించు న.క్రి. అనుకరించు. ధ్వన్యను.

డిశంబరు రూ.చూ. డిసెంబరు. వి. ఇంగ్లీషు నెలల్లో పన్నెండోది.

డిష్టయిని రూ.చూ. డెస్టిని. వి. విధి, అదృష్టం.

డిష్టరీ రూ.చూ. డిక్షనరీ. వి. నిఘంటువు, కోశం, పదాలకు అర్థాల్ని తెలిపే గ్రంథం.

డిసంబరు రూ.చూ. డిసెంబరు. వి. ఇంగ్లీషు నెలల్లో పన్నెండోది.

డిసీజు వి. రోగం, జబ్బు, తెగులు.

ఇం. *Disease*. జబ్బు, రోగం, మానసిక లేదా నైతిక దుగ్మత, తెగులు.

< ఇం. Disease.

డిసెంటు వి. అభిప్రాయ భేదం ప్రకటించటం.

ఇం. *Dissent*. అభిప్రాయ భేదం ప్రకటించటం.

< ఇం. Dissent.

డిసెంబరు రూ. డిశంబరు, డిసంబరు. వి. ఇంగ్లీషు నెలల్లో పన్నెండోది.

ఇం. *December*. ఇంగ్లీషు నెలల్లో పన్నెండోది.

< ఇం. December.

డిసైన్ రూ.చూ. డిజైను. వి. 1. కల్పన, యోచన; 2. నమూనా.

డిస్కషను వి. సంభాషణ.

ఇం. *Discussion*. సంభాషణ, చర్చ.

< ఇం. Discussion.

డిస్కస్ వి. బరువైన ఇనప చక్రం.

ఇం. *Discus*. బరువైన ఇనప చక్రం.

< ఇం. Discus.

డిస్కస్‌చేయు న.క్రి. తర్కించు, వాదించు, చర్చించు.

ఇం. *Discuss*. హేతువాదంచే పరిశీలించు, తర్కించు, వాదించు, చర్చించు.

< ఇం. Discuss + చేయు.

డిస్కు వి. బ్రైరు బిగించే ఇనప చక్రం.

ఇం. *Disc*.

< ఇం. Disc.

డిస్కౌంటు వి. ఇవ్వ వలసిన దాంట్లో కొంత తగ్గించటం.

ఇం. *Discount*. ఇవ్వవలసిన దాంట్లో కొంత తగ్గించటం.

< ఇం. Discount.

డిస్టంపరు వి. రకరకాల రంగులను నూనెల్లో కలిపి ఇళ్ళకు వాడే విధానం.

ఇం. *Distemper*. జాడ్యం, జబ్బు, రకరకాల రంగుల్ని నూనెల్లో కలిపి ఇళ్ళకు వాడే విధానం.

< ఇం. Distemper.

డిస్ట్రిక్టు వి. జిల్లా.

ఇం. *District*. జిల్లా.

< ఇం. District.

డిస్ట్రిబ్యూటరు వి. పంపకం చేసేవాడు, పంపిణీదారు.

ఇం. *Distributor*. పంపకం చేసేవాడు, పంపిణీదారు.

< ఇం. Distributor

డిస్పెన్సరి రూ. డిస్పెన్సరీ. వి. వైద్యశాల.

ఇం. *Dispensary*. మందుల్ని పంపిణీచేసేస్థలం.

< ఇం. Dispensary (అర్థవిపరి.).

డిస్పెన్సరీ రూ.చూ. డిస్పెన్సరి. వి. వైద్యశాల.

డీ రూ.చూ. దీ. అవ్య. 1. పందెగాళ్ళు పొట్టేళ్ళను పోట్లాడటానికి ప్రేరేపించే మాట; 2. బాల క్రీడా విశేషం; 3. యుద్ధప్రేరణం; 4. తలతో పొడవటం.

డీకొను రూ. చూ. దీకొను. న.క్రి. 1. పొట్టేళ్ళు పోరిలో ఒకదానితో ఒకటితాకు. భార. ఉద్యో. 2.13; 2. గొర్రెపోతుల ఆటలో డీడీ అంటూ బాలురు ఒకరికొకరు ఎదుర్కొను. పండి. చ. 2.153; 3. ఎదిరించు, మార్కొను. భాగ. 10 పూ. 1143; అ.క్రి. నంసిద్ధుడగు, పూనుకొను. విజయ. 1.1. క. ఇడకు. కొట్టు, మొట్టు, గుద్దు; తు. ఎఱంకుని. కొట్టు. తన్ను; త. ఇటు. ఢీకొను, ఒకడాన్నొకటి తాకు; ఇటూచు. మార్కొను, ఎదుర్కొను; మ. ఇటుయుక. ఢీకొను, నొక్కిపెట్టు, తగవు; ఇటిక్క. కొట్టు, ఢీకొను. **డీకొలుపు** రూ.చూ. డీకొలుపు. న.క్రి. 1. ఎదుర్కొనేటట్లుచేయు, కలియచేయు. సారంగ. 2.86; 2. పురికొల్పు, ప్రేరేపించు. బిల్హ. 3.78. **డీకొల్పు** రూ.చూ. డీకొలుపు. అ.క్రి. 1. పురికొల్పు, ప్రేరేపించు. హంస. 2.170; 2. ఎదుర్కొనేటట్లుచేయు, కలియచేయు. దశా. 4.184. **డీకోలు** చూ. డీకొను. రూ. చూ. దీకోలు. వి. డీకొనటం, కలియటం. **డీడిక్కలాడు** అ.క్రి. డీకొట్టు. **డీడిక్కులాడు** అ.క్రి. 1. ఒకటితో నొకటి కొట్టుకొను. రంగా. చ. 3.67; 2. పొట్టేళ్ళ పందెంలో వలె బాలురు 'డీడీడిక్కు' అంటూ ఒకరికొకరు తలలు కొట్టుకొను. < డీడిక్కు + -లు + ఆడు. **డీడిక్కులు** వి.బ.వ. పొట్టేళ్ళ ఆటలో బాలురు ఒకరికొకరు తలలు తాకించేటప్పుడు అనే మాట, పిల్లలు ఆటకై తలలు తాకించేటప్పటి మాట. **డీడీడిక్కు** వి. పిల్లలు ఆటకై తలలు తాకించేటప్పుడు అనే మాట.

డీకు చూ. డీ. రూ చూ. దీకు. వి. ప్రేరణ, పురికొల్పటం.

డీజన్ రూ.చూ. డిజైను. వి. 1. చెక్కడపని; 2. వస్త్రాదుల్లో వేసే చిత్రాదుల నమూనా.

డీజను రూ.చూ. డిజైను. వి. 1. చెక్కడపని; 2. వస్త్రాదుల్లో వేసే చిత్రాదుల నమూనా.

డీజిలు రూ. డీజెలు, డీసిలు, డీసెలు. వి. 1. బొగ్గుతోకాక తైలవిశేషంతో నడిచే రైలు; 2. రైలు, కారు మొ. వాహనాల్ని నడిపే తైలం.

ఇం. *Diesel*. ఆకస్మికమైన గాలి ఒత్తిడికి పుట్టిన వేడిచేత ఇంధనాన్ని మండించే నూనెయంత్రం (Dr. R. Diesal అనే ఆయన కనిపెట్టినది).

< ఇం, Diesel.

డీజెన్ రూ.చూ. డిజైను. వి. 1. చెక్కడపని; 2. వస్త్రాదుల్లో వేసే చిత్రాదుల నమూనా.

డీజెను రూ.చూ. డిజైను. వి. 1. చెక్కడపని; 2. వస్త్రాదుల్లో వేసే చిత్రాదుల నమూనా.

డీజెలు రూ.చూ. డీజిలు. వి. 1. బొగ్గుతోకాక తైలవిశేషంతో నడిచే రైలు ; 2. రైలు, కారు మొ. వాహనాల్ని నడిపే తైలం.

డీబారగు చూ. డీబారు.

డీబారు రూ. డిబారు. వి. బహిష్కరణ, ప్రవేశ నిరోధం.

ఇం. *Debar*. బహిష్కరించు, హక్కును తొలగించు, ప్రవేశాన్ని నిరోధించు.

<ఇం. Debar.

డీబారగు అ.క్రి. బహిష్కరించబడు. <డీబారు + అగు.

డీబారుచేయు రూ.చూ, డిబారుచేయు. స.క్రి. బహిష్కరించు, ప్రవేశాన్ని నిరోధించు.

డీబ్ని రూ. డేబ్ని. వి. చొప్పవామి (కుప్ప).

డీలక్సు విణ. మేలిరకమయిన. వి. మేలిరకమయిన బన్సు.

ఇం. *Deluxe*. మేలిరకం, భాగయుక్తమైన.

<ఇం. Deluxe.

డీలగు చూ. డీలు[1]

డీలపోవు చూ. డీలు[1].

డీలరు వి. వ్యాపారస్థుడు.

ఇం. *Dealer*. పేకముక్కలు పంచేవాళ్ళు, వ్యాపారస్థుడు.

<ఇం. Dealer.

డీలావడు అ.క్రి. 1. బలహీనమగు ; 2. వ్యర్థమగు ; 3. బాధపడు ; 4. మరణించు.

హిం. ఢీలా. శిథిలం.

<హిం. ఢీలా + పడు.

డీలించు చూ. డీలు[1].

డీలు[1] రూ. డిల్లు, తీలు, దీలు. విణ. దుర్బలమైన, సత్త్వహీనమైన, డిల్లం. ఆము. 4.105. అ.క్రి. డిల్లపడు, నిస్సారమగు.

సం. శిథిల-. జీర్ణమైన ; ప్రా. డిలా, డిల్ల. శిథిలం ; సిథిల, సిఢిల ; దే.ప్రా. ఢేల్ల ; పా. సిథిల, సిఢిల ; ఒ. ఢిలా ; హిం. ఢీలా ; గు. ఢీలు ; మరా. ఢిలా.

క. డీలి. ఆలస్యం, దుర్బలం ; డిళ్ళ, దిళ్ళ. ధైర్యహీనమైన, పటిష్ఠస్థితి ; డిళ్ళిసు. వ్యాకులత చెందు, వణుకు ; తు. డీలు. వదులైన ; డీల, డీలు. వదులైన.

హో.చూ.నే. ఢీలో. వదులైన, మందమైన.

<ప్రా. ఢిల్ల-.

డీలగు అ.క్రి. 1. తగ్గు. ఆం.భా. 3.88 ; 2. అడగు, వదులగు. <డీలు[1] + అగు. **డీలపోవు** అ.క్రి. 1. బలహీనమగు ; 2. వ్యర్థమగు ; 3. బాధపడు ; 4. మరణించు. **డీలించు** స.క్రి. నిస్సారంగా చేయు, తేలికపరచు, చులకన చేయు. నిర్వ.రా. 4.95. <డీలు + -ఇంచు[3]. **డీలుకొను** అ.క్రి. చెదరు, విక్షిప్తమగు. హర. 2.20. **డీలుపడు** రూ. డీలుపడు, డీల్పడు, డీల్వడు, దీలుపడు. అ.క్రి. 1. డిల్లపడు, బలహీనమగు, నిస్సత్వమగు. శృం.నై. 2.50 ; 2. మొక్కపోవు, కుంఠితమగు, విరుగు. శుక. 2.62, కృ.శకు.పీఠి. 29 ; 3. బాధపడు, పీడితమగు. ద్వి పరమ. వి. 1.22 ; 4. మరణించు. **డీలుపఱచు** రూ. డీలుపఱుచు, డీలువఱచు, డీలువఱుచు, డీల్పఱచు, డీల్వఱచు, డీల్వఱుచు. స.క్రి. తక్కువపరచు, కొరతపడచేయు. ఘటికా. 2.185. **డీలుపఱుచు** రూ.చూ. డీలుపఱచు. స.క్రి. తక్కువపరచు, కొరతపడచేయు. **డీలుపాటు** రూ. డీల్పాటు. వి. డీలుపడటం. శృం.నై. 7. ఆ. **డీలువడు(-వడు)** రూ.చూ. డీలుపడు. అ.క్రి. 1. డిల్లపడు. బలహీనమగు, నిస్సత్వమగు ; 2. మొక్కపోవు, కుంఠితమగు, విరుగు ; 3. బాధపడు, పీడితమగు ; 4. మరణించు. **డీలువఱచు (-పఱచు)** రూ.చూ. డీలుపఱచు. స.క్రి. తక్కువపరచు, కొరతపడచేయు. **డీలువఱుచు** రూ.చూ. డీలుపఱచు. స.క్రి. తక్కువపరచు, కొరతపడచేయు. **డీలుసేయు (-చేయు)** స.క్రి. తక్కువపరచు, కొరతపడచేయు. ఆము. 1.12. **డీల్పడు** రూ.చూ. డీలుపడు. అ.క్రి. 1. చచ్చు, మృతినొందు. ఆం.భా. 2.225 ; 2. కృశించు, కలగు, భీతిలు. <డీలు[1] + పడు. **డీల్పఱచు** రూ.చూ. డీలుపఱచు. స.క్రి. డిల్లపడచేయు. <డీలు[1] + పఱచు. **డీల్పాటు** రూ.చూ. డీలుపాటు. వి. డిల్లపడటం. <డీలు[1] + పాటు. **డీల్వడు** రూ.చూ. డీలుపడు. అ.క్రి. 1. చచ్చు, మృతినొందు ; 2. కృశించు, కలగు, భీతిలు. <డీలు[1] + పడు. **డీల్వఱచు** రూ.చూ. డీలుపఱచు. స.క్రి. తక్కువపరచు, కొరతపడచేయు. రాఘవ. 4.32. <డీలు[1] + పఱచు. **డీల్వఱుచు** రూ.చూ. డీలుపఱచు. స.క్రి. తక్కువపరచు, కొరతపడచేయు. <డీలు[1] + పఱుచు.

డీలు[2] వి. ఒప్పందం.

ఇం. *Deal*. వాణిజ్యపు ఒప్పందం, బేరం.

<ఇం. Deal.

డీల్పడు చూ. డీలు[1].

డీల్పఱచు చూ. డీలు[1].

డీల్పాటు చూ. డీలు[1].

డీల్వడు చూ. డీలు[1].

డీల్వఱచు చూ. డీలు[1].

డీల్వఱుచు చూ. డీలు[1].

డీసిలు రూ.చూ. డీజిలు. 1. బొగ్గుతోకాక తైలవిశేషంతో నడిచే రైలు ; 2. రైలు, కారు మొ. వాహనాల్ని నడిపే తైలం.

డీసిల్‌కారు రూ.చూ. డీసెల్‌కారు. వి. డీసిల్‌తో నడిచే రైలు లేదా కారు.

డీసెలు రూ.చూ. డీజిలు. వి. 1. బొగ్గుతోకాక తైలవిశేషంతో నడిచే రైలు ; 2. రైలు, కారు మొ. వాహనాల్ని నడిపే తైలం.

డీసెల్‌కారు రూ. డీసిల్‌కారు. వి. డీసెల్‌తో నడిచే రైలు లేదా కారు.

ఇం. *Diesel Car*. డీసెల్‌తో నడిచే రైలు లేదా కారు.

<ఇం. Diesel Car.

-డు[1] ప్రత్య. ప్రార్థనాద్యర్థక మధ్యమ పురుష ప్రత్యయం భాగ. 10 పూ. 493.

-డు[2] ప్రత్య. కృత్ప్రత్యయాల్లో ఒకటి. 1. భావార్థంలో వచ్చేది. భార.ఆది. 6.112 ; 2. కర్తర్థంలో వచ్చేది. భార. విరా. 1.291 ; 3. అధికరణార్థంలో వచ్చేది. ఉ.హరి. 6.37 ; 4. కర్మార్థంలో వచ్చేది. పాండు. 3.91 ; 5. కరణార్థంలో వచ్చేది.

-డు[3] ప్రత్య. ప్రా. ఆనంతర్యంలో ధాతువుకు వచ్చే ప్రత్యయం.

డుక్క వి. హుడుక్క, డుబుడక్క, ఉడుక.

నం. పులుడక్క. వాద్యవిశేషం; ప్రా. డుక్కా.

< ప్రా. డుక్కా.

డుక్కు అ.క్రి. **1.** దాగు, అణగియుండు. కాళ. 2.62; **2.** పడలు, వాచు. ప్రబంధ. 5.39.

నే. డుక్కు. నక్కియుండు, దాగియుండు; హిం. ఢుక్, నక్కి, ఒడగి.

డుగ్గీకుండ చూ. డుక్క. వి. చపలాకుంద, తాళాదిప్ప ఆకారంలో చేసిన వాద్యం.

డుంకి వి. మాది ఏసే కొయ్యుపనిముట్టు. ధ్వన్యను.

డుంకు అ.క్రి. **1.** దోచు, లొంగు, వశమగు. అట్టము. క. 1.59 పు. 26 పం.; **2.** చగ్గు. ఆం.దా. 3.22.

డుంగు అ.క్రి. **1.** వడకు. చలించు. భార.ఆది. 2.155; **2.** భయపడు. భార.ఆది. 5.21.

కుణ. డుంగు. ముడుచుకొను, పడలిపోవు, డూవ్వు.

డుపుడక్క రూ.చూ. డుబుడక్క. వి. హుడుక్క, ఉడుక అనే చర్మవాద్యం.

డుబాయించు స.క్రి. చెరచు, పాడుచేయు.

హిం. బరబాద్ నా. ముంచుటం; మరా. బుడబడణే. ముంచుగు, నాశమగు.

క. బుడబాయుచు. ముంచుగు.

< హిం. డుబా(నా)+-ఇంచు[3].

డుబుడక్క రూ. దలలరుక్క, దబుదక్కు, డుపుడక్క. వి. **1.** వాద్యవిశేషం. ఆము. 4.35; **2.** హుడుక్క, బుడుబుడక్క. ధ్వన్యను.

నం. పుబ్బ బుడక్కా. వాద్యవిశేషం; ప్రా. డుక్కా.

డుబుడక్కవాడు వి. సాయిల, సాయిలవాడు (రాబోయే మేలుకీళ్ళను చెబుతూ బిచ్చమెత్తుకొనేవాడు). చంద్రాంగ. 4.6, హంస. 2.27.

డుబ్రాజువడ్లు రూ.చూ. డుబ్రాజ్‌వడ్లు. వి.బ.వ. ఒక తెగముతక వడ్లు.

డుమ్మికొట్టు స.క్రి. **1.** తప్పుకొను; **2.** ద్రోహంచరగు.

నం. ద్రోహము. తిరుగు; ప్రా. ద్రోహో.

< ప్రా. డుము+కొట్టు.

డుయ్యి రూ. డూయు, డుయు, డుయ్యి, డూయు. స.క్రి. **1.** నడలించు. జార్చు. బసవ. 5.692 పం.; **2.** గుచ్చు, నాటు. రం.రా. ఉ. 52 పు. 8 పం.; **3.** లాగు, పైకి తీయు. ఉ.హరి. 3.27. అ.క్రి. **1.** (బాణాదులు) నాటిపెడలు. భాస్క.రా. యు. 669, ఉ. హరి. 3.27; **2.** తెగు, చిన్నముగు. వీర. వి. 4.146.

క. తుయు. తోయు, ఈడ్చు, దూచు; కుఇ. డుంజి.

డుస్సివైచు అ.క్రి. **1.** నాటు, గుచ్చు. వేంక. పంచ. 1.600; **2.** దూసివైచు; **3.** విడచు; **4.** దొర్లిపోవు.

డుళ్ళుచ్చి వి. **1.** యుద్ధానికి పిలవడానికి ఉపయోగించే మాట; **2.** ఆబోతుల్ని రెచ్చగొట్టటానికి ఉపయోగించే మాట; **3.** పిల్లలు గేలి చేసే మాట.

డులడుల వి. డుల్లటం, రాలటం, పడటం మొ. వాటిలోని ధ్వనికి అనుకరణం. రం.రా.యు. 413 పు. 26 పం.

డులిపించు చూ. డులుచు.

డులుచు రూ. డుల్చు, దులుచు. స.క్రి. **1.** రాల్చు, పడచేయు. కు.సం. 4.115, భార.విరా. 5.221; **2.** ఊడదీయు, ఊడ్చు. ఆము. 2.3; **3.** ఎడచేయు, పాపు. ఆము. 3.89; **4.** పోచేయు, పోగొట్టు.

కుఇ. డోప. కిందపడి ఉండు, పరుండు, ఒనుకొను; కొలా. డోల్. కిందపడి ఉండు.

డులిపించు రూ.చూ. డుల్పించు. స.క్రి. డులుచునట్లు చేయు, పడగొట్టచేయు, రాల్పచేయు.

డులుపు రూ. డుల్పు. స.క్రి. **1.** రాల్చు; **2.** దుమ్ము, తుడిపించు, దులుచు.

డుల్చు రూ.చూ. డులుచు. స.క్రి. **1.** ఎడచేయు, పాపు. శృం.నై. 7.81; **2.** పోవచేయు, పోగొట్టు. జైమిని భా. 1.45; **3.** ఊడదీయు, ఊడ్చు. రామలిం. శ. 30; **4.** రాల్చు. పడచేయు.

డుల్పించు చూ. డుల్పు.

డుల్పు రూ.చూ. డులుపు. స.క్రి. **1.** రాల్చు; **2.** దుమ్ము దులిపించు; **3.** డుల్చు, దులుచు, డులుచు, దులుపుట.

డుల్పించు రూ. డులిపించు. స.క్రి. డుల్లేటట్లుచేయు, పడగొట్టచేయు, రాల్పచేయు. చంపూరా. 2.76. < డుల్పు+-ఇంచు[3].

డుల్లు రూ. ములు, ములు. అ.క్రి. **1.** ఎడఅగు, పాయు. భార. భీష్మ. 1.204; **2.** రాలు, రాలిపోవు, పడు. భార.ద్రోణ. 1.132; **3.** పోవు, నశించు. మను. 2.11, హంస. 5.215; **4.** ఊడదీయు, ఊడ్చు.

పో.చూ. క. ఉళ్ళల్; త. ఉళ్ళల్; కుఇ. డుఱి. దొల్లు, ఎగిరిపడు; డుఱిఆచ. దొల్లు, ఎగిరిపడు.

డుల్లుగడ్డి వి. నురిపిళ్ళప్పుడు కళ్ళం అంచుకు పడ్డగడ్డి.

డుస్సివైచు చూ. డుయ్యి.

డూం రూ.చూ. డోము. వి. చెక్కకప్పుగల చిన్న కట్టడం.

డూకి రూ. డూకి. వి. కొయ్యముక్క.

డూడూ వి. గంగిరెద్దువాళ్ళు గంగిరెద్దును ఆడిస్తూ అనే మాట.

డూడూఅప్పన్న వి. గంగిరెద్దువలె అన్నిటికి తల ఊపే వాడు. **డూడూబసవన్న** వి. గంగిరెద్దువలె అన్నిటికి తల ఊపేవాడు.

డూప్లికేటు వి. నకలు, సరూప వస్తువుల్లో ఒకటి.

ఇం. *Duplicate*. రెండు నమ భాగాలుగా చున్న రెట్టింపు, నకలు.

< ఇం. Duplicate.

డూబ్రాజ్‌వడ్లు రూ. డుబ్రాజువడ్లు. వి.బ.వ. ఒకరకం ముతక వడ్లు.

డూము రూ.చూ. డోము. వి. ఇంటిపైన గుమ్మటంలాగా నిర్మించిన కట్టడం.

డూయు రూ.చూ. డుయ్యి. స.క్రి. **1.** నడలించు, జార్చు; **2.** గుచ్చు, నాటు; **3.** డుయ్యి. అ.క్రి. (బాణాదులు)

నాటివెడలు.

తూలుసు(టూపీ) వి. ఒకరకం తాపీ.

డెకరేషను వి. అలంకరణ.

ఇం. *Decoration.* అలంకరణ.

<ఇం. Decoration.

డెకాగ్రాము వి. మెట్రిక్‌లో ఒక తూకం, పది గ్రాముల తూకం.

ఇం. *Decagram.* మెట్రిక్‌లో ఒకతూకం.

<ఇం. Decagram.

డెకామీటరు వి. మెట్రిక్ కొలతలో ఒకభాగం, 10 మీటర్లు.

ఇం. *Decametre.* మెట్రిక్ కొలతలో ఒకభాగం.

<ఇం. Decametre.

డెకాలీటరు వి. మెట్రిక్ తూకంలో ఒకకొలత, 10 లీటర్లు.

ఇం. *Decalitre.* మెట్రిక్ తూకంలో ఒకకొలత.

<ఇం. Decalitre.

డెక్క చూ. డిక్క, డెక్కె. వి. ఖురం, గిట్ట, కాలికొనన జంటగా మొలిచే గట్టిగోరు. పాండు. 5.243.

కువి. డెక్క. గిట్ట.

డెక్కజడుపు వి. గొడ్ల కాలిగిట్టలలో పుట్టే వుండు, గాలికుంటు. **డెక్కపుచ్చు** వి. గొడ్ల కాలిగిట్టలలో పుట్టేపుండు, గాలికుంటు. **డెక్కొను**[1] అ.క్రి. నెలకొను, ఉండు. కు.సం. 5.168.

డెక్కలి వి. ఒకతెగ మాదిగ.

డెక్కి రూ.చూ. బెక్కియము. వి. వస్త్రమకుటభేదం, చవుతు.

డెక్కు వి. అర్ధగింత, నికోదం. స.క్రి. 1. అర్ధగించు, నివారించు; 2. చెక్కు, గొరుగు; 3. కంకులు కొయ్యడం.

డెక్కుకత్తి వి. మొద్దుకత్తి, మర్దుకత్తి. **డెక్కుపడు** అ.క్రి. గొంతుకు అడ్డుపడు. **డెక్కొను**[2] అ.క్రి. అర్ధంగాపడు, డెక్కుపడు. కు.సం. 5.162.

డెక్కె రూ.చూ. డెక్క. వి. గిట్ట.

డెక్కొను[1] చూ. డెక్క.

డెక్కొను[2] చూ. డెక్కు.

డెక్కు రూ.చూ. దక్కు. వి. 1. సొరుగులు కలిగి, కూర్చోడానికి పీఠంతో జతపరచిన బల్ల లేక పెట్టె; 2. వాలుగా ఉండే రాతబల్ల.

డెంకణము రూ.చూ. తెంకణము[1]. వి. నమస్కారం.

డెంకి చూ. దంగు. వి. కాలితో వడ్లుదంచే మరరోకలి.

ఒ. డెంకి. వడ్లను దంచే సాధనవిశేషం.

<ఒ. డెంక.

డెంగా విణ. పొడవయిన, నిడుపైన.

ఒ. డెంగా. పొడుగైన.

<ఒ. డెంగా.

డెజిగ్నేషన్ వి. పదవి లేదా హోదా పేరు.

ఇం. *Designation.* పదవికి నియోగించటం, పదవి లేదా హోదాపేరు.

<ఇం. Designation.

డెంటల్ విణ. దంతసంబంధమైన.

ఇం. *Dental.* దంతసంబంధమైన.

<ఇం. Dental.

డెంటిస్టు వి. దంతవైద్యుడు.

ఇం. *Dentist.* దంతాలను శుభ్రపరిచేవాడు, దంత చికిత్సకుడు.

<ఇం. Dentist.

డెంతిపుట్ట చూ. దొంతి. వి. ఒకవిధమైన పొదరుపుట్ట.

డెందపుఁదమ్మి చూ. డెందము.

డెందము రూ. దెందము. వి. రొమ్ము, వక్షఃస్థలం. భార. ఆది. 4.45; 2. హృదయం, మనస్సు. భార. ఆది. 4.103; 3. అభిప్రాయం. విక్ర. 1.122.

పో.చూ.సం. హృదయ-. గుండె, ఆత్మ, మనస్సు; మహా. ప్రా. హీఅయ; అప. హీఅడ. హృదయం, మనస్సు, రొమ్ము.

డెందపుఁదమ్మి వి. హృదయపద్మం. నీలా. 1.9. **డెందముకందఁజేయు** స.క్రి. మనస్సు నొప్పించు. **డెందముకరగు** అ.క్రి. హృదయం ద్రవించు. **డెందముచూలి** రూ.చూ. డెందమ్ముచూలి. వి. మన్మథుడు. **డెందముడిందుపఱుచుకొను** స.క్రి. మనసు దిటవుచేసికొను. **డెందముముల్లు** వి. గుండెగాలం. **డెందములోనికొట్టు** వి. హృదయశల్యం. **డెందమ్ముచూలి** రూ. డెందముచూలి. వి. మన్మథుడు, చిత్తజుడు. ఆం.భా. 1.45. **డెందానఁజేయిడినిద్రవోవు** ఆ.క్రి. నిశ్చింతగా నిద్రపోవు. ఆము. 4.261.

డెండమ్ముచూలి చూ. డెందము.

డెందానఁజేయిడినిద్రవోవు చూ. డెందము.

డెప్ప వి. 1. లోతు; 2. పాండిత్యం.

ఇం. *Depth.* లోతు, గాంభీర్యం.

<ఇం. Depth.

డెప్ప రూ.చూ. తెప్ప[3]. వి. కొండమీది సమమైనచోటు; నెత్తం, దిబ్బ.

డెప్పరము రూ.చూ. డెప్పరము. వి. 1. ఆపద. కు.సం. 8.160; 2. వడలటం. ఉ.హరి. 5.133. విణ. 1. ఆపత్కరమైన, విపత్తు కలిగించేది. భార. విరా. 1.92; 2. ఆశ్చర్యకరమైన. భార. విరా. 5.336; 3. దుస్సహమైన. భాస్క.రా.యు. 1267; 4. అశక్యమైన, దుష్కరమైన, చేయటానికి సాధ్యంకానిది. భోజరా. 4.323; 5. అధికమైన. ఆము. 5.104. క్రి.విణ. అధికంగా. ఆము. 6.122.

డెప్పరించు అ.క్రి. అశక్యమగు, అలవికాకుండు. **డెప్పరిలు** రూ.చూ. డెప్పరిల్లు. అ.క్రి. బాధపడు. **డెప్పరిల్లు** రూ. డెప్పరిలు. అ.క్రి. బాధపడు. **డెప్పటికము** రూ. డెప్పటికము. వి. ఆపత్కరత్వం, ఆపత్తు. కు. సం. 4.65.

డెప్పరించు చూ. డెప్పరము.

డెప్పరిలు చూ. డెప్పరము.

డెప్పరిల్లు చూ. డెప్పరము.

డెప్పటికము చూ. డెప్పరము.

డెప్పి రూ.చూ. తెప్ప[3]. వి. ఎత్తుచోటు, దిబ్బ, డెప్ప.

డెప్ప రూ.చూ. దెప్ప. స.క్రి. 1. దూరు, నిందించు; 2. చేసిన ఉపకారాన్ని పలుమార్లు చెప్పు, ఎత్తిపొడుచు.

డెప్పుడు రూ.చూ. దెప్పుడు. వి. ఎత్తిపొడుపు, అధిక్షేపం.

డెప్యూటి రూ.చూ. డిప్యూటీ. వి. తాత్కాలిక ప్రతినిధి.

డెప్యూటీ రూ.చూ. డిప్యూటి. వి. ప్రతినిధి.

డెబిట్టు వి. అక్కౌంటు పుస్తకంలో బాకీగా చూపిన పద్దు.

ఇం. *Debit*. అక్కౌంటు పుస్తకంలో బాకీగా చూపిన పద్దు, ఒకని పేరున ఖర్చురాయు.

<ఇం. Debit.

డెబ్బండ్రు చూ. డెబ్బది. సర్వ.బ.వ. డెబ్బదియొక్క మహాన్మహత్యర్థక రూపం, డెబ్భైమంది మనుషులు.

డెబ్బది రూ. డబ్భై, డెబ్భై. సర్వ.బొ. ఏడుపదులు. భార. ఆది. 1.53.

క. ఎలో పత్తు. డెబ్భై; కొడ. ఎళువది. డెబ్భై; తు. ఎళువది. డెబ్భై; ఎళ్ప. డెబ్భై; త. ఎఱు-పతు. డెబ్భై; ఏఱు. ఏడు; ఎఱమై. ఏడు; ఎఱు-పతు. డెబ్భై; ఎఱు-నూఱు. ఏడువందలు; ఎఱుమై. ఏడుజన్మలు; మ. ఏఱు. ఏడు; ఎఱు-పతు. డెబ్భై; ఏఱు-న్నూఱు. ఏడువందలు; ఎఱువర్. ఏడుగురు; గోం. ఏడుంగ్. ఏడు; ఎడ్డ- ఒక్కొక్కరికి ఏడు; కుఇ. ఒదణి. ఏడు; ఒదిపత్తు. గ్రోసుకు ఏడు రెట్లు (=1008); ఒడ్. ఏడు; ఒడ్డి. ఏడు వస్తువులు; కొలా. ఎడ్. ఏడు; ఎడ్‌గుర్, ఎడ్‌గుర్. ఏడుగురు.

డెబ్బదిపదకొండు రూ. డెబ్భైపదకొండు. విణ. అనేకం.

డెబ్భై రూ.చూ. డెబ్బది. వి. ఏడు పదులు, సప్తతి.

డెబ్భైపదకొండు రూ.చూ. డెబ్బది పదకొండు. విణ. అనేకం.

డెమాన్‌స్ట్రేటరు రూ.చూ. డిమాన్‌స్ట్రేటరు. వి. 1. ప్రయోగ నిర్వహణలో సహాయకుడు; 2. బహిరంగ ప్రదర్శనంలో పాల్గొనేవాడు.

డెమీ రూ.చూ. డెమ్మి. వి. ఒక కాగితం సైజు.

డెమ్మి రూ. డిమ్మి, డెమీ, డెమ్మీ. వి. ఒక కాగితం సైజు.

ఇం. *Demy*. ఒక కాగితం సైజు.

<ఇం. Demy.

డెమ్మీ రూ.చూ. డెమ్మి. వి. ఒక కాగితం సైజు.

డెయిలీ రూ.చూ. డైలి. వి. 1. రోజువారీ, దినదినం; 2. దినపత్రిక.

డెరిజా రూ.చూ. డేరా. వి. గుడారం.

డెరక్టరేటీ వి. 1. డైరెక్టరు పదవి; 2. పాలక వర్గం.

ఇం. *Directorate*. పాలక వర్గం, డైరక్టరు పదవి.

<ఇం. Directorate.

డెలిగేటు రూ. డేలిగేటు. వి. 1. నియుక్తుడు, సభకు పంపబడే ప్రతినిధి.

ఇం. *Delegate*. సభకు పంపబడే ప్రతినిధి.

<ఇం. Delegate.

డెలివరి రూ. డెలివరీ. వి. 1. ప్రసవం; 2. మాట్లాడే లేదా ఉపన్యసించే విధానం; 3. వస్తువుల అప్పగింత.

ఇం. *Delivery*. ప్రసవం, ఉపన్యసించే విధానం, అప్పగింత.

<ఇం. Delivery.

డెలివరీ రూ.చూ. డెలివరి. వి. 1. ప్రసవం; 2. ఉపన్యసించే విధానం; 3. వస్తువుల అప్పగింత.

డెల్టా వి. 1. నదుల పాయలమధ్య ఒబ్బవేసిన నేల; 2. ఏట ఆనకట్ట కింద సాగుబడి అయ్యే మాగాణి భూమి.

ఇం. *Delta*. నదీ ముఖద్వారంలోని త్రిభుజాకృతిగా ఉన్న భూభాగం.

<ఇం. Delta.

డెవలప్‌మెంటు వి. అభివృద్ధి.

ఇం. *Development*. పెరుగుదల, (చెట్లు మొ. వాటి) వృద్ధి, అభివృద్ధి.

<ఇం. Development.

డెసిగ్రాము వి. మెట్రిక్ తూకంలో ఒక కొలత, గ్రాములో పదోవంతు.

ఇం. *Decigram*. మెట్రిక్ తూకంలో ఒక కొలత.

<ఇం. Decigram.

డెసిమీటరు వి. మెట్రిక్ కొలతలో ఒక భాగం, మీటరులో పదో వంతు.

ఇం. *Decimetre*. మెట్రిక్ కొలతలో ఒక భాగం.

<ఇం. Decimetre.

డెసిలీటరు వి. మెట్రిక్ తూకంలో ఒక కొలత, లీటరులో పదో వంతు.

ఇం. *Decilitre*. మెట్రిక్ తూకంలో ఒక కొలత.

<ఇం. Decilitre.

డెసిషను వి. నిర్ణయం.

ఇం. *Decision*. (ప్రశ్న మొ. వాటి) పరిష్కారం, తుదినిర్ణయం, మనోనిశ్చయం, దృఢనిశ్చయం.

<ఇం. Decision.

డెస్కు రూ.చూ. డస్కు. వి. 1. పొరుగులు కలిగి, కూర్చోడానికి పీఠంతో జతపరచిన బల్ల లేక పెట్టె; 2. వాలుగా ఉండే రాతబల్ల.

డెస్టిని రూ. డిష్టయిని, డెస్టినీ. వి. విధి, అదృష్టం.

ఇం. *Destiny*. పూర్వ నిర్దిష్టం, పర్యవసానం, విధి, గతి, అదృష్టం.

<ఇం. Destiny.

డెస్టినీ రూ.చూ. డెస్టిని. వి. విధి, అదృష్టం.

డెస్సరు వి. వైద్యుడు.

ఇం. *Dresser*. శస్త్రవైద్యుడికి సహాయకుడుగా ఉండి గాయానికి పట్టీ వేసేవాడు.

<ఇం. Dresser.

డే వి. రోజు.

ఇం. *Day*. పగలు, ఒక రోజు.

<ఇం. Day.

డేకసా రూ.చూ. డేకసా. వి. 1. డేకనకుండ, మూతి వెడల్పుగా అంచు వాలినట్లుగా అడుగు చదరంగా పెద్దగా ఉండి రాగి అండా ఆకారంలో నిలువుగా ఉండే మట్టి పాత్ర; 2. ఇత్తడి, రాగి మొ. లోహాలతో చేసిన పెద్ద పాత్ర; 3. బకెట్టు.

డేకచ రూ.చూ. డేకసా. వి. 1. ఇత్తడి, రాగి మొ. వాటితో

చేసిన పెద్ద పాత్ర ; 2. బక్కెట్టు ; 3. దేకిసకుండ.

డేకిచా రూ.చూ. డేకిసా. వి. 1. ఇత్తడి, రాగి మొ. వాటితో చేసిన పెద్ద పాత్ర ; 2. బకెట్టు ; 3. దేకిసకుండ.

డేకిస రూ.చూ. డేకిసా. వి. 1. ఇత్తడి, రాగి మొ. వాటితో చేసిన పెద్ద పాత్ర ; 2. దేకిసకుండ, మూతి వెడల్పుగా అంచు వాలినట్లుగా అడుగు చదరంగా పెద్దగా ఉండి రాగి అండా ఆకారంలో నిలువుగా ఉండే మట్టి పాత్ర ; 3. బకెట్టు.

డేకిసపార రూ. డేకీసపార, డేక్సాపార, దేకిసపార, దేకీసపార. వి. గడ్డి మొ. వాటిని చెక్కడానికి వాడే ఒక రకం పార, బొరిగె.

డేకిసా రూ. డేకసా, డేకిచ, డేకిచా, డేకిస, డేకీస, డేక్సా, డేక్సీ, డేగిశా, డేగిస, డేగిసా, డేవిస, డేశా, దేకిచా, దేకిస, దేగీచ. వి. 1. ఇత్తడి, రాగి మొ. వాటితో చేసిన పెద్ద పాత్ర ; 2. బకెట్టు, కాగు, డేగిశా ; 3. బకెట్టు

హిం. డేగ్, డేగ్చి, దేగ్, దేగ్చా, దేగ్చి. వంట పాత్ర ; మరా. డేగ. ఒక పెద్ద వంట పాత్ర ; ఉ. దేగ్చా. చిన్న వంట పాత్ర, దేగ్ కంటె చిన్నది ; పార. దేగ్చా. వంట పాత్ర.

< ఉ. దేగ్చా.

డేకీచకుండ రూ.చూ. డేగిసకుండ. వి. మూతి వెడల్పుగా అంచు వాలినట్లుగా అడుగు చదరంగా పెద్దగా ఉండి రాగి అండా ఆకారంలో నిలువుగా ఉండే మట్టి పాత్ర.

డేకీస రూ.చూ. డేకిసా. వి. 1. ఇత్తడి. రాగి మొ. వాటితో చేసిన పెద్ద పాత్ర ; 2. దేకిసకుండ, మూతి వెడల్పుగా అంచు వాలినట్లుగా అడుగు చదరంగా పెద్దగా ఉండి రాగి అండా ఆకారంలో నిలువుగా ఉండే మట్టి పాత్ర ; 3. బకెట్టు.

డేకీసపార రూ.చూ. డేకినపార. వి. గడ్డి మొ. చెక్కడానికి వాడే ఒక రకం పార, బొరిగె.

డేక్సా రూ.చూ. డేకిసా. వి. 1. ఇత్తడి, రాగి మొ. వాటితో చేసిన పెద్ద పాత్ర ; 2. దేకిసకుండ, మూతి వెడల్పుగా అంచు వాలినట్లుగా అడుగు చదరంగా పెద్దగా ఉండి రాగి అండా ఆకారంలో నిలువుగా ఉండే మట్టి పాత్ర ; 3. బకెట్టు.

డేక్సాఅంచు వి. డేక్సాలకు పెట్టే అంచు. **డేక్సాపార** రూ.చూ. డేకినపార. వి. గడ్డి మొ. వాటిని చెక్కడానికి వాడే ఒకరకం పార, బొరిగె.

డేక్సీ రూ.చూ. డేకిసా. వి. 1. ఇత్తడి, రాగి మొ. వాటితో చేసిన పెద్దపాత్ర ; 2. దేకిసకుండ, మూతి వెడల్పుగా అంచు వాలినట్లుగా అడుగు చదరంగా పెద్దగా ఉండి రాగి అండా ఆకారంలో నిలువుగా ఉండే మట్టిపాత్ర ; 3. బకెట్టు.

డేగ వి. 1. శ్యేనం, సాధారణ పక్షుల్ని, కుందేలు మొ. అల్ప మృగాల్ని వేటాడే పక్షి. ఆము. 2.46 ; 2. శ్యేనభేదం. ఆం. భా. 2.90 ; 3. ఎరుపు, తెలుపు ఈకలు కలిగిన పందెపు కోడిపుంజు.

క. గిడగ, గిడిగి, గిడుగ. డేగ, డేగె. డేగ ; కొడ. కిడుచె. గద్ద, డేగ ; తు. గిడి ; గోం. డెగొ. గద్ద ; కువి. డేగ. గద్ద ; పర్జి. డెయ. డేగ.

డేగకళ్ళు వి.బ.వ. నిశితదృష్టి కలిగిన కళ్ళు. **డేగపదను** విణ. మితమయిన (డేగమితాహారం తింటుంది). సారంగ. 1.78. **డేగాట** వి. 1. పెళ్ళిలో అయిదోనాడు వధూవరుల్ని ఎత్తుకొని డేగలవలె ఆడేఆట, దండాడింపు, పెండ్లిలో ఐదవనాడు చేసే ఉత్సవం ; 2. పెంపుడు డేగ సాయంతో అడవి పక్షుల్ని వేటాడటం. < డేగ + ఆట.

డేగాట చూ. డేగ.

డేగిశా రూ.చూ. డేకిసా. వి. 1. డేకిచా, డేకిసా, సీళ్ళకాగు, రాగిబిండె ; 2. ధాన్యం నిలవ చేసుకొనే బాన ; 3. బకెట్టు.

డేగిస రూ.చూ. డేకిసా. వి. 1. పెద్దకాగు, ఇత్తడి, రాగి మొ. లోహాలతో చేసినపాత్ర ; 2. ధాన్యం నిలువ చేసుకొనే బాన.

డేగిసకుండ రూ. డేకీచకుండ, డ్రశాకుండ, దేకిచకుండ, దేశాకుండ. వి. మూతి వెడల్పుగా అంచు వాలినట్లుగా అడుగు చదరంగా పెద్దగా ఉండి రాగి అండా ఆకారంలో నిలువుగా ఉండే మట్టిపాత్ర.

డేగిసా రూ.చూ. డేకిసా. వి. 1. సీళ్ళు కాచే కాగు, ఇత్తడి మొ. లోహాలతో చేసిన పెద్దపాత్ర ; 2. ధాన్యం నిలవచేసుకొనే బాన.

డేంగి వి. దేవుని పూజలలో వాయించబడే నవనంది తాళాల్లో ఒకటి.

డేఁకి రూ.చూ. టేఁకి. వి. ఒకజాతి చేప.

డేఁకు రూ. డేఁగు, దేఁకు. అ.క్రి. పిర్రలతో జరుగు, పాకు.

మ. ఇఱియుక. పాకు. (చిన్నపిల్లలవలె) దోగాడు.

డేఁకుడు వి. పాకటం, డేకటం.

డేఁగు రూ.చూ. డేఁకు. అ.క్రి. దేకు, పిర్రలతో జరుగు.

డేఁగుర్ వి. జేగంట, జయఘంటిక.

డేచెక్క వి. చీర అంచులకు రంగు అద్దేటప్పుడు, అంచు మడతల్ని అదిమి పట్టటానికి వాడే కొయ్యపనిముట్టు.

డేంజరు వి. ఆపద, ప్రమాదం.

ఇం. *Danger*. ఆపద.

< ఇం. Danger.

డేటు వి. 1. తేది, తిథి ; 2. నిర్ణీత దినం.

ఇం. *Date*. తేది. తారీఖు.

< ఇం. Date.

డేనింగు రూ.చూ. డైనింగు. వి. భోజనం.

డేన్స్‌కుండ వి. నాట్యం నేర్చుకొనే పిల్లలు ఎగిరి తొక్కడానికి వీలుగా మట్టిపాకంలో కోడిగుడ్డు సొనమర్దించి చేసిన గట్టి కుండ.

ఇం. *Dance*. నాట్యం.

< ఇం. Dance + కుండ.

డేర రూ.చూ. డేరా. వి. గుడారం. వేంక. ఆం. మాన. 72.

డేరా రూ. డెరిజా, డేర, డేరిజా, ఢేరా, దేరిజ, దేరిజము, దేరిజా, దేరీజ, దేరీజు. వి. గుడారం. డేరా. రసిక. 3.141.

ఒ. డేరా, ఢేరా. గుడారం ; గు. డేరో ; మరా. డేరా.

గుడారం.

క. డెర, డేర.

<మరా. డేరా.

డేరాఎత్తివేయు అ.క్రి. ఆ ఊరినుంచి వలసపోవు. డేరా వేయు స.క్రి. దండుదెడలు, గుడారం వేయు, ఆక్రమించు.

డేరిజా రూ.చూ. డేరా. వి. గుడారం. రంగా. చ. 3.52.

డేలిగేటు రూ.చూ. డెలిగేటు. ప్ర. సభకు పంపబడే ప్రతినిధి.

డేవిస రూ.చూ. డేకిసా, వి. డేకినకుండ, మూతిదెడల్పుగా. లంచు వాలినట్లుగా అడుగు చదరంగా పెద్దగా ఉండి లండా ఆకారంలో నిలువుగా ఉండే మట్టి పాత్ర. రాగి గత్తడి మొ. లోహాలతో చేసిన పెద్దపాత్ర.

డేశా రూ.చూ. డేకిసా. వి. రాగి గత్తడి మొదలైన లోహాలతో చేసిన పెద్దపాత్ర, డేకినకుండ.

డేశాకుండ రూ.చూ. డేగిసకుండ. వి. డేకినకుండ. మూతి దెడల్పుగా లంచువాలినట్లుగా అడుగు చదరంగా పెద్దగా ఉండి రాగి లండా ఆకారంలో నిలువుగా ఉండే మట్టిపాత్ర. డేశాబిడత వి. రెండంచులుండే మట్టిపాత్ర.

డ్రేస్సు రూ.చూ. డ్రేస్సు. వి. నాట్యం.

డ్రేస్సు రూ. డ్రెస్సు. వి. నాట్యం.

ఇం. *Dance*. నృత్యం. నృత్యం చేయు.

<ఇం. Dance.

డ్రైజెస్టు వి జీర్ణం.

ఇం. *Digest*. జీర్ణించుకొను, పచ్చికించు.

<ఇం. Digest.

డ్రైటు వి. ఆహార విధానం, నియమితాహారం.

ఇం. *Diet*. ఆరోగ్యానికి గాని, శీఘ్రగాకాని ప్రత్యేకాహారం తనిపించు, ఆహారవిధానం.

<ఇం. Diet.

డ్రైనమెంటు రూ.చూ. డ్రైనమైటు. వి. రాళ్ళను పగలగొట్టటానికి వాడే ప్రేలుడు పదార్థం.

డ్రైనమైటు రూ.చూ. డ్రైనమెంటు. వి. రాళ్ళను పగలగొట్టటానికి వాడే ప్రేలుడు పదార్థం.

ఇం. *Dynamite*. శీఘ్రమైన ప్రేలుడు పదార్థం.

<ఇం. Dynamite.

డ్రైనమో వి. యంత్రశక్తిని విద్యుత్తుగా మార్చేయంత్రం.

ఇం. *Dynamo*. యంత్రశక్తిని విద్యుత్తుగా మార్చే యంత్రం.

<ఇం. Dynamo.

డ్రైనింగు రూ. డైనింగు. వి. భోజనం.

ఇం. *Dining*. భోజనం.

<ఇం. Dining.

డ్రైనింగుహాలు వి. భోజనాలశాల.

ఇం. *Dining hall*. భోజనాలు చేసేహాలు.

<ఇం. Dining hall.

డ్రైమండ్ రూ.చూ. డ్రైమండు. వి. 1. పుష్యరాగం, ప్రకాశించే రూపిరేణువు; 2. పేకలో డ్రైమండ్ చుక్కలుగల ముక్క; 3. దుప్పట్లకు అంచుల్లో అద్దేరంగు డిజైను.

డ్రైమండు రూ. డ్రైమండ్, డ్రైమన్, డ్రైమను, డ్రైమాండు, డ్రైమాన్, డ్రైమాను. వి. 1. దుప్పట్లకు అంచుల్లో అద్దేరంగు డిజైను; 2. వజ్రం; 3. పేకలో ఒక చుక్క.

ఇం. *Diamond*. వజ్రం. రవ్వ.

<ఇం. Diamond.

డ్రైమన్ రూ.చూ. డ్రైమండు. వి. 1. వజ్రం; 2. పేకల్లో ఒక చుక్క; 3. దుప్పట్లకు అంచుల్లో అద్దేరంగు డిజైను.

డ్రైమన్‌చుక్క(-చుక్క) రూ.చూ. డ్రైమను చుక్క. వి. అంచులో వేసే ఒకరకం డిజైను.

డ్రైమను రూ.చూ డ్రైమండు. వి. 1. వజ్రం; 2. పేకల్లో ఒక చుక్క; 3. దుప్పట్లకు అంచుల్లో అద్దేరంగు డిజైను.

డ్రైమనుచుక్క రూ. డ్రైమన్‌చుక్క. వి. అంచులో వేసే ఒకరకం డిజైను. డ్రైమనుబోర్డరు వి. డ్రైమనుచుక్క మాదిరి డిజైను వేసిన అంచు.

డ్రైమాండు రూ.చూ. డ్రైమండు. వి. 1. వజ్రం; 2. పేకలో ఒక చుక్క; 3. దుప్పట్లకు అంచుల్లో అద్దేరంగు డిజైను.

డ్రైమాండుపట్టు వి. కృత్రిమపుపట్టు. ఇం. *Diamond*. వజ్రం. <ఇం. Diamond+పట్టు.

డ్రైమాన్ రూ.చూ. డ్రైమండు. వి. 1. దుప్పట్లకు అంచుల్లో అద్దేరంగు డిజైను; 2. వజ్రం; 3. పేకలో ఒక చుక్క.

డ్రైమాన్‌ప్లేటు రూ.చూ. డ్రైమానుపేటు. వి. అంచులో వేసే ఒకరకం డిజైను. డ్రైమాన్‌సిల్కు వి. కృత్రిమపుపట్టు, మాయపట్టు.

డ్రైమాను రూ.చూ. డ్రైమండు. వి. 1. చీట్ల పేకలోని ఒకానొక ఎర్రని రంగు; 2. వజ్రం; 3. దుప్పట్లకు అంచుల్లో అద్దే రంగు డిజైను.

డ్రైమానుకాడు వి. కుచ్చుపుపైన, డ్రైమనుచుక్క ఆకారంలో కట్టినదారం. డ్రైమానుపేటు రూ. డ్రైమాన్‌ప్లేటు. వి. అంచులో వేసే ఒకరకం డిజైను.

డ్రైరీ[1] వి. దినచర్య రాసే పుస్తకం

ఇం. *Diary*. దినచర్య రాసే పుస్తకం.

<ఇం. Diary.

డ్రైరీ[2] వి. పాలకేంద్రం.

ఇం. *Dairy*. పాలకేంద్రం, పెన్న తయారు చేసే ప్రదేశం, పాలను నిలపచేసే సంస్థ.

<ఇం. Dairy.

డ్రైరీఫారం వి. పాలకేంద్రం.

ఇం. *Dairy farm*. పాలకేంద్రం.

<ఇం. Dai y farm.

డైరెక్టర్ వి. 1. చలనచిత్ర దర్శకుడు; 2. పరిపాలన మండలిలో దర్శకుడు; 3. సంపాదకుడు.

ఇం. *Director*. చలనచిత్ర దర్శకుడు, పరిపాలన మండలి పర్యవేక్షకుడు.

<ఇం. Director.

డైరెక్టు విణ. తిన్నని.

ఇం. *Direct*[1]. తిన్నని.

<ఇం. Direct[1].

డైరెక్టుచేయు స.క్రి. నిర్దేశించు.

ఇం. *Direct*.[2] చూపు. నిర్దేశించు.

< ఇం. Direct[2] + చేయు.

డైరెక్షను వి. నిర్దేశనం.

ఇం. *Direction.* ఉపదేశించటం, గురిచూడటం, నిర్వహించటం.

< ఇం. Direction.

డైల్ వి. ఐర్లండు శాసన సభ.

ఇం. *Dail.* ఐర్లండు శాసనసభ.

< ఇం. Dail.

డైలాగు వి. సంభాషణ.

ఇం. *Dialogue.* సంభాషణ.

< ఇం. Dialogue.

డైలి రూ. డయిలీ, డెయిలీ, డైలీ. వి. దినపత్రిక. క్రి.విణ. రోజువారీ, ప్రతిదినం.

ఇం. *Daily.* దినపత్రిక, రోజువారీ, ప్రతిదినం.

< ఇం. Daily.

డైలీ రూ.చూ. డైలి. వి. దినపత్రిక; క్రి.విణ. రోజువారీ, ప్రతిదినం.

డైలు రూ.చూ. డయలు. వి. గడియారంలోను, టెలిఫోను లోను, అంకెలుండే గుండ్రని భాగం.

డొకాయించు స.క్రి. బుకాయించు.

హిం. ఠోక్‌నా, ఠోఖ్‌నా. దోషాన్ని ఆరోపించు.

డొకారము వి. 1. కడుపు; 2. లోను, అంతరాళం.

క. డొక్కర, ఢొక్కర. బోలు.

డొకారము(జొచ్చు(-చొచ్చు) రూ. డొకారము సొచ్చు. అ.క్రి. 1. శరణుచొచ్చు. చంద్రాంగ. 1.13; 2. లోన చొచ్చు, లోపల ప్రవేశించు. పార్శ్వ. 5.207. **డొకారము సొచ్చు(-చొచ్చు)** రూ.చూ. డొకారము(జొచ్చు. అ.క్రి. 1. శరణుచొచ్చు. చంద్రాంగ. 4.270; 2. లోనచొచ్చు, లోపల ప్రవేశించు.

డొక్క రూ. దక్క[2]. వి. 1. ఒడలి ఎముకలగూడు, కంకాళం. భార.శాంతి. 3.284; 2. శరీరం, బొండి. భాగ. 6.136, వేమన. 1.167, నృసిం. 4.70; 3. ఉదరం, ఉదర పార్శ్వం. ఆము. 4.170, సీలా. 2.99; 4. కళేబరం, శవం. ఆం.భా. 2.134; 5. కొబ్బరికాయపై పేడు; 6. మరమగ్గం చట్రంలో పానుపుపట్టెకు ఒకవైపు బిగించిన చెక్కలగూడు; విణ. వృద్ధుడు, ముసలివాడు. ఆం.భా. 2.118.

క. డొక్కె. శరీరం; కుఇ. డకి. రొమ్ము, రొమ్ము ఎముక; డాకి. గుల్ల; కువి. డొకూక్క. అస్థిపంజరం, ఎముకలగూడు; పర్జీ. డోకి. తాబేలు బొరుసు.

డొక్కకమాను రూ. డొక్కుకమాను. వి. పళ్ళార్చి, పక్కభాగాలు వంపులొంపులుగా ఉండే ఆర్చి. **డొక్కచీల్చి డోలుకట్టు** స.క్రి. 1. దురుసుమాటలు మొ. వాటితో బెదిరించు; 2. శిక్షించు. **డొక్కతాడు** వి. కొబ్బరినార తాడు. **డొక్కబుట్ట** వి. తేగపారి వీడిన తాటివిత్తు. **డొక్కలు తేలు** అ.క్రి. చిక్కిపోవు. **డొక్కలోపెట్టుకొను** స.క్రి. 1. కడుపులో పెట్టుకొను; 2. రక్షించు. **డొక్కలోమెదలు** అ.క్రి. దురుసు మాటల్ని జ్ఞప్తిలో పెట్టుకొను. **డొక్కశుద్ధి** వి. చదువుకొని వుండటం, మంచి పాండిత్యం కలిగి వుండటం. సం. శుద్ధి-. పరిశుద్ధత. < డొక్క + సం. శుద్ధి-.

డొక్కర రూ.చూ. డొక్కరము. వి. కుస్తీపట్టు.

డొక్కరము రూ. డొక్కర. డొక్కెర, డొక్కెరము. వి. మల్ల బంధ విశేషం, ముప్పయిరెండు విన్నాణాల్లో ఒకటి. ఉ. హరి. 3.68.

సం. దుష్కర-. కఠినసాధ్యమైన; ప్రా. దుక్కర-, ఢొక్కర-; హిం. ఠోకర్. కొట్టడం; మరా. ఠోక(ణే). కొట్టు;

క. డొక్కర, డొక్కళ, ఢొక్కర. ప్రహారం.

< ప్రా. దోక్కర-.

డొక్కన వి. 1. ముప్పైరెండు విన్నాణాల్లో ఒకటి; 2. కుస్తీ పట్టు.

డొక్కసం రూ.చూ. దొగసం. వి. ఆరుబయట ఊడ్లెలకు చాపిన పడుగు కిందికి దిగబడకుండా ఎత్తుపెట్టే కొయ్యపనిముట్టు.

డొక్కి రూ.చూ. డొక్కు[2]. వి. కొయ్య (చిప్ప) గరిటె. అటక.

డొక్కు[1] రూ. టొక్కు. విణ. ముదిసిన. ఆం.భా. 2.119. అ.క్రి. ముదియు.

నే. ఢొక్కు. ముందుకువంగు; హిం. ఢోక్నా, ఝోక్నా. కిందకువంగు.

డొక్కు[2] రూ. డొక్కి, డొంకి[1]. వి. 1. శరీరం; 2. బాల్కనీ, ఇంటిముందు స్తంభాలమీద వేసిన కప్పు; 3. డబ్బా, రేకు మొ. వాటితో తయారుచేసిన పాత్ర.

క. డొక్కె, శరీరం.

